



కీర్తనలు
భక్తి,జ్ఞాన భజనలు,పాటలు
అన్నమాచార్యులవారి ఆధ్యాత్మ శృంగార సంకీర్తనలు- 1,2,3



సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజీ
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస, అమ్మ శారదాదేవి
గురు వివేకానంద
గురు సాయి బాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళస్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

http://www.new.dli.ernet.in



అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.



రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, ఐవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖


మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

అన్నమాచార్యులవారి

అధ్యాత్మ శృంగార సంకీర్తనలు

(స్వరసహితము)


ప్రథమ సంపుటము




స్వరరచన : 'కళాప్రవీణ' మంచాళ జగన్నాథరావు

సంపాదకులు : వాద్రేవు పురుషోత్తం

తిరుమల తిరుపతి దేవస్థానములవారి ప్రచురణ



SRI PADMAVATHI AMMAVARU



SRI VENKATESWARA SWAMIVARU

Not for sale
T. T. D. Press, Tirupati

తొలిపలుకు

శ్రీ వేంకటేశ్వరుని పరమ భక్తుడు, పదకవితా పితామహుడు తాళ్ళపాక అన్నమాచార్యుల వారి కీర్తనలను ధాతు మాతువులతో అందించే కృషిలో ఇదొక సరికొత్త ప్రయత్నం. సంకీర్తనాచార్యులుగా ముప్పది రెండువేలకు పైగా రచనలను రూపొందించి పాడిన వాగ్గేయ కారుడు అన్నమయ్య. వారి సంగీతం 'యీ విధంగా వుండి వుంటుంది' అని ఊహించి సాధ్యమైనంతవరకూ వారు ఉదహరించిన రాగములలోనే సంగీతపు వరుసలను కూర్చి, ప్రతికీర్తనకు అవతారికతో బాటుగా రాగలక్షణములను కూడా చేర్చడం ఒక విశిష్టమైన పద్ధతి. ఈ పద్ధతి కష్టసాధ్యమైనది. విద్వాంసులకు, ప్రారంభకులకు, అందుబాటులో ఉండేలాగున, స్వర లిపిని రూపొందించి, ఒక సమగ్రతను ఈ గ్రంథానికి సంతరించారు మంచాళ సోదరులు.

తాళ్ళపాక వారి వంశం సంగీత సాహిత్యాలకు నిలయం. అదొక అమూల్యమైన నిధి. ఒక రత్నభాండారం. ఆ భాండారంలో అమూల్యాలైన రత్నరాసులెన్నో అసంఖ్యాకంగా ఉన్నాయి. వాని నుండి శ్రీ మంచాళవారు ఈ సంపుటిలోనికి కొన్నింటిని మాత్రమే ఎన్నుకొన్నారు. ఈ కీర్తనలకు సంగీతాన్ని సమకూర్చి మన కందించిన 'కళాప్రవీణ' మంచాళ వారు సరస సంగీత సాహిత్యప్రియుల అభినందనలను అందుకొన్నారు.

ముప్పదిరెండువేల కీర్తనలలో 'తన స్వామి' శ్రీ వేంకటేశ్వరుని 'మన స్వామి'గా భావించి, భజించి, అనిర్వచనీయమైన రసానుభూతిని అనుభవించిన అన్నమయ్య ప్రతిపలుకు, మధుర భక్తిభావ భరిత మనడంలో సందేహం లేదు.

తాళ్ళపాక వారి చరిత్ర సమగ్రంగా వ్రాసిన డాక్టర్ వేటూరి ఆనందమూర్తిగారికి, సంగీత ప్రశస్తిని వ్రాసిన సంగీత విద్యాసాగర, గానసాహిత్య శిరోమణి శ్రీ ఆర్. ఆర్. కేశవ మూర్తిగారికి, 'వాగ్గేయకారులలో అన్నమయ్య స్థానం' అన్న అంశాన్ని గురించి విపులంగా వివరించిన 'కళాప్రపూర్ణ' శ్రీ బాలాంత్రపు రజనీకాంతరావుగారికి మా ధన్యవాదాలు.

పరంపరగా వెలువడే ఈ సంగీత కావ్యకుసుమాలను ఎవరెంతగా ఆదరించగలిగితే మా ప్రయత్నాలు అంతగా సఫలీకృత మవుతాయని మనవి. సెలవు.

పి. వి. ఆర్. కె. ప్రసాద్, ఐ. ఏ. ఎస్.
కార్యనిర్వహణాధికారి,
తిరుమల తిరుపతి దేవస్థానములు.

తాళ్ళపాకకవుల చరిత్ర - సంప్రదాయము

అన్నమయ్య

పరమ పురుషుని ఆకృతికి ప్రతికృతిగా తాళ్లపాక కవులు ఎత్తి నిలిపిన సంకీర్తన కళా మందిరమునకు అచ్చమైన మతము పునాది. సంస్కృతాంధ్రములు కట్టడపు శిలలు. శతక వచన సంకీర్తనాది సాహితీ ప్రక్రియలు సోపానములు. అందలి యారాధ్య దైవము శ్రీ వేంకటేశ్వర స్వామియే. ధర్మార్థ కామ మోక్షములు చతుర్విధ ప్రాకారములు మధుర కవితలు ద్వార వాకిళ్లు. సార్వజనీనము సార్వకాలికమునయిన ఉత్తమ భావసంపద తన్మందిర శ్రీ భండారము. ఆ కవులు తామే అర్చకులు. భక్తియే భగవత్ప్రసాదము. నృత్యగానములే స్వామికంగ రంగ భోగములు రసిక వర్యులే యాత్రికులు. ఇదియే వారి కవితాస్వరూపము.

గత పది వందలేండ్లలో వర్తిల్లిన ఆంధ్ర సాహిత్య చరిత్ర యొక్క గౌరవ భారము నత్యధికముగా తమ భుజస్కంధముల మీదనే మోసిన వారిలో పదునైదవ శతాబ్దిలో ప్రసిద్ధి కెక్కిన తాళ్లపాక కవి పుంగవులే ప్రముఖులు. ఆనాడు వాఙ్మయ రంగమున వారు సాధించక వదలిన ప్రక్రియలేదు. సాధించని నవ్యత కానరాదు. చేయని ప్రయోగమును లేదు, చెందని ప్రయోజనమును లేదు. మార్గకవితను మన్నించుచునే దేశి కవితను తీర్చిదిద్దినారు. పద రచనా ప్రక్రియకు పరికల్పకులై భక్తికి పట్టాభిషేకము గావించి స్వామివారి కూడిగము చేసినారు. సాహిత్యమును ప్రజల కందుబాటు లోనికి దెచ్చి పరువును బరువును గల ప్రజాకవులై వాసి కెక్కినారు. సాహిత్య నృత్య సంగీత విద్యల కాశ్రయ స్థానముగా సంకీర్తన రచనా ప్రక్రియ నొక సమాహార కళా స్వరూపముగా ఆవిష్కరించినారు. తాము ఆడి, పాడి తరించినారు. కన్నవారిని, విన్నవారిని తరతరాలు తరింప జేసినారు. 'నానాటి బతుకు నాటకమును' అన్ని కోణములందును తమ సంకీర్తన దర్పణమున బట్టి చూపి కానక కన్న కైవల్య శ్రీని ప్రతిఫలింప జేసినారు. తాళ్లపాక వారు పెక్కురొక కుటుంబముగా మని ఒక్క భావ సూత్రము మీదుగాచని, లోకము నకు మార్గదర్శకు లైనారు. ఆ తాళ్లపాక కవిపుంగవులలో ఆద్యుడు అన్నమాచార్యుడు. ప్రముఖులు తక్కిన పరివారము వారు.

'చిన్నన్న ద్విపద కెఱగును
పన్నుగ పెద తిరుమలయ్య పదమున కెఱగున్
మిన్నంది మొఱసె నరసిం
గన్న కవిత్వంబు పద్యగద్య శ్రేణిన్'

అని యీ పరివారమువారి ప్రతిభను తెనాలి రామకృష్ణ కవి ప్రస్తుతించినాడు. కాని పైయన్నిటి యందును అన్నమాచార్యునిదే అందె వేసిన చేయి. 'ప్రవిమల ద్విపద ప్రబంధ రూపమున నవముగా' ఆయన సంతరించిన రామాయణమును, 'సురలకు నరులకు సొరిది విన విన నరుదు తాళ్లపాక న్నమయ పదము లు'అని మన్నన కెక్కిన రీతిగా 'సరసత్వమున దాళసముఖముల్ గాగ పరమ తంత్రములు ముప్పది రెండువేలు' లెక్కకుదేలగా-పలికిన-పదములు ; వినుతికెక్కు-విధమున సకల భాషల యందును ఆయన చేసిన 'ప్రతిలేనినానా ప్రబంధములు' తన పరివారము వారికి ఉద్బోధకములై విఖ్యాతిని చేకూర్చి పెట్టినవి. అందుకే.

"శ్రుతులై శాస్త్రములై పురాణ కథలై సుజ్ఞాన సారంబులై
యతిలోకాగమ వీధులై విపుల మంత్రార్థంబులై నీతులై
కృతులై వేంకట శైల వల్లభ రతి క్రీడా రహస్యంబులై
నుతులై తాళ్లపాక అన్నయవచోనూత్న క్రియల్ చెన్నగున్"

అనిన యలనాటి చిన తిరుమల భావముతో శ్రుతి గలిపి నేటికిని మనమల్లే వాని నారాధించుట !

ఇప్పుడు తాళ్లపాక కవులను గూర్చిన చారిత్రక విషయ మించుక స్మరింతము.

సంగమ రాజుల పాలనముననే ప్రాభవము నందిన సాళువ నరసింహరాయని కాలము మొదలుకొని, యారవీటి రాజుల పలుకుబడితో నేలుబడి సాగించు కొనిన తుళువ సదాశివరాయల యంతము వరకును గలనడిమి కాలమున తిరుపతి క్షేత్రము మహోచ్ఛదశ ననుభవించినది. సరిగా ఆ దినములలోనే స్వామియనుగ్రహమున తిరుపతిలో తాళ్లపాక కుటుంబము వారు నెలకొని ఆ క్షేత్ర సౌభాగ్యమును పదివేల జిహ్వాలతో పాడియాడి లోకమునకు జాటినారు. తిరుపతి వేంకటేశ్వరస్వామివారి యనుగ్రహమున తాళ్లపాకవారి పేరు ప్రఖ్యాతు లతిశయించినట్లె తాళ్ళపాకవారి మూలముగను తిరుమలస్వామికి ప్రశస్తి యెక్కువైనది. అవినాభావ సంబధంమున వీరికి పరస్పరము కీర్తి హెచ్చినదనియే చెప్పవచ్చును. ఇంతవఱకు నెవ్వరు ఏ క్షేత్రమునకును చేయని సేవను తాళ్లపాకవారు తిరుపతికి చేసినారు. ఇంతవరకు నెచ్చటను నే కవి సంఘమును గాంచని ఖ్యాతివి వారు గాంచినారు. విజయనగర రాజులు వేంకటాచల క్షేత్రమునకు చేసిన సేవయంతయు నొకయెత్తు; తాళ్ళపాకవారు చేసిన దొక యెత్తు. సాళువ నరసింగరాయని సమకాలికుడుగా వర్తిల్లిన తాళ్లపాక అన్నమాచార్యుడు మొదలుకొని సదాశివరాయల తరువాతి కాలమువఱకును విఖ్యాతితో వర్థిల్లిన యీ వంశమువారు ఆంధ్రుల భాషా సాహిత్యములకు, సంగీతమునకును మాత్రమే కాదు మతమునకును, తిరుమల క్షేత్రమునకును గూడ విశేషమగు సేవగావించిరి. వారి సేవ నేటికిని అక్షర రూపమున తిరుపతిలో మనకు దర్శనీయమగుచున్నది.

తాళ్లపాకవారు నందవర వంశీకులు. వైదిక బ్రాహ్మణులు. ఋగ్వేదులు ఆశ్వలాయన సూత్రులు. భారద్వాజసగోత్రులు. పొత్తపినాటి సీమలోని తాళ్ళపాక గ్రామమున (తాళ్లపాక నేటి కడపజిల్లా రాజంపేట తాలూకాలోనున్నది) వర్తిల్లినవారు. వీరి జన్మస్థానము తాళ్లపాక గ్రామమే యైనప్పటికిని, ఈ వంశాంబుధికి చంద్రముడైన అన్నమాచార్యుని మొదలుకొని వీరందరును (క్రీ. శ. 15, 16 శతాబ్దులలో) తిరుమల తిరుపతులందే స్వామి సన్నిధిని స్థిరనివాస మేర్పరచుకొని అక్కడే కాలము గడపిరి. దేశమంతయు దిరిగి వైష్ణవమత ప్రచారము గావించిరి. స్మార్త బ్రాహ్మణులయినప్పటికిని ఆదివణ్శఠగోపయతుల శిష్యులై మతము పుచ్చుకొని వీరు వైష్ణవులైనారు. వైష్ణవ మతమునకును వేంకటాచల క్షేత్రమునకును ఎనలేని రీతిని కైంకర్య మొనర్చి ధన్యజీవనులయినారు. తాత్త్వికులై, వేంకటాద్రీశునకు పరమభక్తులై, సార్వజనీనమును, తాత్త్విక మతమును నగు విశిష్టాద్వైతమును లోకమున జాటుటకై దీక్షా కంకణులైనారు. తామనుభవించిన తన్మతాను భూతి వైశిష్ట్యమును పదిమందికి పంచిపెట్టుటకై తహతహ లాడినారు. సంగీత సాహిత్యములను సాధనములుగా గొని తత్త్వదృష్టితో మత సాహిత్య సంగీతములకు మేలు కలయికను చేకూర్చి కళాలక్ష్మి కందాలు దిద్దినారు. ప్రాత నెత్తిగి క్రొత్తను క్రొంగ్రొత్తగా నావిష్కరించినారు. అనుభవించి భూతమునందలి మాలిమిని తొలగించి లక్ష్యాలోకమున భావియందలి మేలిమిని వర్తమానమున మహనీయముగా సాధింప జాలినారు.

వీరశైవమత ప్రచారమునకై శక్తి సామర్థ్యముల నంకితము గావించుకొని సాహిత్యమునే సాధనముగా గొని క్రొంగ్రొత్త రీతులను వెలయించిన అలనాటి శైవకవుల నవ్యతయు, మతమన్నది నేత్రపట్టమై సాహితీ చంద్రాలోకనము గోల్పోయి అంధకారమున తడవులాడుకొనుచుండిన అక్షరాస్యులకు మహాకవిత్వ దీక్షావిధిబూని రసాలోకనము గల్పించిన తిక్కనగారి మనీషయు, తాళ్లపాకవారిలో అతిరమ్యముగ మేళవించిన వనవచ్చును. ఆంధ్ర సాహిత్య గౌరవ భారమును వారు కలసి మోసినంత ఈ కుటుంబము వారొక్కరొక్కరే మోసినారు. అందుకే ఆంధ్ర వాఙ్మయ ప్రపంచమున తాళ్లపాక వారికి విశిష్టమగు స్థానమున్న దనుట. తాళ్లపాక వారొక్కరుకారు పలువురు. వారును భిన్నులుకారు. ఒక్క కుటుంబము వారు. ఆ యొక్క కుటుంబమువారే పుత్రులు, పౌత్రులు, దౌహిత్రులు, పురుషులు, స్త్రీలు అందరు కలసి ఒక్క సంస్థగా చేరి కళారాధనము గావించుచు స్వామిసేవలో తరించినారు. క్రీ. శ. 15-16 శతాబ్దులలో వర్తిల్లి ప్రసిద్ధి జెందిన తాళ్ళపాకవారి వంశమున తాళ్ళపాక అన్నమాచార్యుడు (అన్నమయ్య, అన్నయాచార్యులు, అన్నయార్య మొ॥ నామాంతరములు) ఆయన భార్య తిమ్మక్క, ఇంకను, తాళ్ళపాక నరసింహకవి, తాళ్ళపాక పెద తిరుమలాచార్యులు, తాళ్ళపాక చిన తిరుమలయ్య, తాళ్ళపాక అన్నయ్య, తాళ్ళపాక పెద తిరువేంగళనాథుడు, తాళ్ళపాక చిన్నన్న, తాళ్ళపాక కోనేటి తిరువేంగళ నాధయ్య, తాళ్ళపాక తిరువేంగళప్ప ముఖ్యులు.

సుప్రసిద్ధులగు నీ తాళ్ళపాక వారిలో వంశఖ్యాతికి మూలపురుషుడగు అన్నమాచార్యుడు క్రీ. శ. 1424లో జన్మించినట్లు తెలియుచున్నది. అటుపై నీ తాళ్ళపాక వారిలో సుప్రసిద్ధ రచయితలగు వారి కాలమితిని స్పష్టముగా నెఱుగుటకు దగిన శాసనాధారములు కొన్ని క్రీ శ. 1553, 1559, 1564 సంవత్సరముల వఱకును కాననగుచున్నవి. ఆ మీద కూడ నీ వంశమువారు వర్ధిల్లి నేటికిని ఆంధ్రదేశమున విద్యా వివేకములతో వర్ధిల్లుచున్నారు. కాని రచయితలుగా విద్వాంసులుగా పేరుపొందిన తాళ్ళపాక వారిలో చినతిరుమలాచార్యుని తనయుడగు తిరువేంగళప్పయు, పెదతిరుమలాచార్యుని కుమారుడగు కోనేటి తిరువేంగళ నాథుడును గడపటివారుగా గ్రహింపవచ్చును. క్రీ. శ. 1564 సంవత్సరము వఱకును వీరి శాసనములు కాననగు చుండుటచేత అప్పటికిని మఱి కొంతకాలము తరువాత వఱకును (ఆశతాబ్ది యంతమువఱకు) గూడ స్వామిసేవయు సారస్వతారాధనము గావించుచు సంపదభి వృద్ధులతో వారు వర్ధిల్లియుందు రనదగును.

అనగా దాదాపు ఒకటిన్నర శతాబ్ది కాలము విజయనగరరాజుల పరిపాలనాకాలమున వీరు విఖ్యాతితో వెలసి వైష్ణవ మతమునకును ఆంధ్రభాషకును సంగీతకళకును నిరుపమానమగు సేవ గావించినారన్నమాట! మన దేశచరిత్రలో రాజకీయ మత సాంఘిక, భాషా సారస్వత రంగములలో స్వర్ణయుగమని ఖ్యాతిగాంచిన ఆ కాల ఖండముననే తాళ్ళపాకవారు వర్ధిల్లి ఆ గౌరవ భారము నెంతగానో తమ భుజస్కంధములపై మోసి యుందురనుట అతిశయోక్తి కాదు.

తాళ్ళపాకవారి సంకీర్తనపు రాగిరేకులలో ప్రారంభమున నీ శాసనాక్షరములు లిఖింప బడియున్నవి.

"స్వస్తిశ్రీ జయాభ్యుదయ శాలివాహన శక వరుషంబులు ౧౩౪౭ అగునేటి క్రోధి సంవత్సరమందు తాళ్ళపాక అన్నమాచార్యులు అవతరించిన పదారుయేండ్లకు తిరువేంగళ నాథుండు ప్రత్యక్షమైతేను అది మొదలుగాను శాలివాహన శక వరుషంబులు ౧౪౨౪ అగునేటి దుందుభి సంవత్సర ఫాల్గుణ బహుళ ౧౨ నిరుధానకు తిరువేంగళ నాథుని మీదను అంకితముగాను తాళ్ళపాక అన్నమాచార్యులు విన్నపము చేసిన శృంగార సంకీర్తనములు"

క్రీ. శ. 1424లో జన్మించిన అన్నమార్యులకు పదునారవయేట, అనగా క్రీ. శ 1440లో, స్వామి ప్రత్యక్షమయ్యెను. అది మొదలుగా సంకీర్తన రచన గావించుకొనుచు ప్రఖ్యాతిగాంచిన అన్నమయ్యగారి మహిమ విని టంగుటూరి పరిపాలకుడుగా, దండనాథుడుగా నుండిన సాళువ నరసింహరాయడు బహుశః క్రీ.శ 1450-60 ల నడుమ వారి స్నేహ మపేక్షించి యుండును. అన్నమాచార్యుని యాశీర్వాద బలమున నాతడు క్రమముగా విజయ పరంపర నంది విజయనగరాధీశుడై యుండును.

అన్నమయ్య క్రీ. శ. 1503లో నిర్యాణమందెను. అంతకు బూర్వమే అతడు, మనుమడగు చిన తిరుమలాచార్యునకు బ్రహ్మోపదేశము కావించెను. ఈ బ్రహ్మోపదేశానంతరము తాతగారు కొంతకాలము జీవించియుండినట్లు మనుమని సంకీర్తనలను బట్టి తెలియవచ్చుచున్నది, 1496–98 ప్రాంతముల చిన తిరుమలయ్య యుపనయనము జరిగినదనుకొన్నచో నాతని జన్మము 1488–90 ప్రాంతమగును. అప్పటికి చిన తిరుమలయ్య తండ్రి పెద తిరుమలయ్యకు 30 ఏండ్లనుకొన్నను ఆతని జన్మము 1458–60 ప్రాంతమగును. అనగా అన్నమయ్యకు 30 ఏండ్ల వయస్సు దాటిన పిదప ద్వితీయ సంతానమగు పెద తిరుమలయ్య కలిగినాడన్నమాట.

అన్నమయ్య నిర్యాణ సంవత్సర మాస దివసములు స్పష్టముగా నెరిగిన మనకు ఆతని జనన మాస నక్షత్రాదికమును గూర్చిన వివరములా రాగిరేకులందు లేకుండుట కొంత గొఱతయే గొల్పుచున్నది. అయినను ఆ లోపము ఇతర సాధనముల మూలమున తీరుచునేయున్నది. చిన్నన్న వ్రాసిన అన్నమాచార్య చరిత్ర మూలమున "చక్కని గ్రహము లుచ్చమున మూడలర, అనుపమ లగ్నంబునందు వైశాఖమున విశాఖను జగంబున నుల్లసిల్ల, జనియించె నన్నమాచార్యుండు–' అని యున్నది. వైశాఖమాసమున విశాఖా నక్షత్రమున అన్నమయ్యగారి జన్మ నక్షత్రోత్సవ కైంకర్యము జరుపబడుచుండినట్లు తిరుపతి శాసనము లందున్నది. వీనిని పరిశీలించి క్రీ. శ. 1424 క్రోధి వైశాఖమాసమున విశాఖా నక్షత్రమున అన్నమయ్య జన్మించినాడనవచ్చును. నిర్యాణము క్రీ శ. 1503 దుందుభినామ వత్సర ఫాల్గుణ బహుళ ద్వాదశినాడు. కావున నీతడు 79 ఏండ్లు జీవించినాడు. సాళ్వ నరసింహరాయనియు, తత్పుత్రుడు ఇమ్మడి నరసింహరాయనియు కాలమున వర్తిల్లినవాడు.

ఆలయ సంకీర్తనాచార్యులై పరమపదనివాసుని భక్తి శ్రద్ధలతో నర్చించినయట్టి తాళ్ళపాక వారిలో కొందరి శాసనములు మాత్రమే నేడు మనకు లభ్యములగుచున్నవి. ఈ వంశ విఖ్యాతికి మూలపురుషుడగు అన్నమాచార్యుని కుమారుడు పెద తిరుమలచార్యుని యొక్కయు, తద్వంశీకులు చిన తిరుమలాచార్య తిరువేంగళ నాథులయు శాసనములు దాదాపు పాతిక వరకు తిరుపతిలో నున్నవి ఇక తాళ్ళపాక వారి ప్రస్తావన గల శాసనములు విజయనగరరాజుల కాలమునకు చెందినవి మఱికొన్ని యున్నవి. వీనిని బట్టి విజయనగర రాజుల కాలమున తాళ్ళపాక వారెట్టి ప్రాభవమున వర్తిల్లిరో, స్వామివారి కెన్ని విధముల కైంకర్య మొనర్చిరో తెలియనగును.

వీరు కొన్ని కొన్ని గ్రామములను, కొంత సొమ్మును శ్రీభండారమున కనేక సందర్భములలో సమర్పించి, తన్మూలమున వివిధ కైంకర్యముల కేర్పాటులు గావించిరి కొన్ని నూతన నిర్మాణములను గావించిరి. కొన్నిటిని పునరుద్ధరించిరి. కొన్ని నూతనోత్సవముల నారంభించిరి. సంకీర్తన వాక్పూజలతో స్వామి నర్చించి "సంకీర్తన భండారము" నొకదానిని నెలకొల్పిరి ఆ వ్యవస్థ నిర్విఘ్నముగా సాగుటకై తగిన జాగ్రత్త వహించిరి. ఆత్మశుద్ధితో, భక్తి శ్రద్ధలతో వర్తిల్లి ఆచార్యపురుషులై శిష్యులను, అనుయాయులను గూర్చుకొని సుప్రసిద్ధులగు వారి సమకాలికుల కెందరికో మార్గదర్శకులైమనిరి.

తాళ్ళపాకవారు తిరుపతి క్షేత్రమునకు చెందిన సంకీర్తనాచార్యులు. ఆంధ్ర దేశమున శాస్త్రీయమగు సంకీర్తన సంప్రదాయ పద్ధతులకు మూల పురుషులు. విజయనగర ప్రభువుల మన్ననలంది సంకీర్తనవాక్పూజలతో స్వామినే అర్చించిన ఆచార్య పురుషులు. వారిలో క్రీ. శ. 1440 నుండి సంకీర్తన రచనకు బూనిన తాళ్ళపాక అన్నమాచార్యుడే ఆది పురుషుడు. ఆతడు జన్మించిన పదునారవ యేట స్వామి ప్రత్యక్షమయితేను అది మొదలుగా క్రీ. శ. 1503 నకు సరియగు దుందుభిఫాల్గుణ బహుళ ద్వాదశి వరకును దినమున కొక్క కీర్తనకేని తక్కువ కాకుండ తిరువేంగళనాథుని మీదను అంకితముగా శృంగార వైరాగ్య కీర్తనలను విన్నపము గావించెను. ముప్పది రెండు వేలకు పైగా నాతడు సంకీర్తనలను రచించెనట! తదుపరి తత్పుత్రులునట్లే బహుళ సంఖ్యలో సంకీర్త రచన గావించిరి. తొలుత వీరు తమ రచనలన్నియు తాళపత్రములందే లిఖించుకొని యుండి నప్పటికిని చెక్కుచెదరకుండ వానిని శాశ్వతముగా నుంచి కాపాడుటకై తరువాతి కాలమున వాని నెల్ల రాగి రేకులపై కెక్కించిరి. తిరుమల మీద స్వామివారి బంగారువాకిలికి సమీపమున నొక సంకీర్తన భండారమును నెలకొల్పి యందు వానిని సురక్షితముగా నుంచిరి. ఇట్లు అసంఖ్యాకములుగా నున్న వారి రచనల నెల్ల రాగి రేకులపై కెక్కించి, సంకీర్తన భాండాగార కార్య నిర్వహణమునకు వారొక చక్కని వ్యవస్థను కల్పించిన వివరములు మనకు తాళ్ళపాకవారి శాసనములలో క్రీ. శ. 1530 సం॥ననే తెలియనగుచున్నవి.

దాదాపు ఒకటిన్నర శతాబ్దికి పైగా తిరుపతిలో నెలకొని దీక్షా బద్ధకంకణులై యాంధ్రుల మత సాంస్కృతిక రంగములలో నూతనోత్తేజమును గల్పించిన తాళ్ళపాక వంశీకు లందరును విద్యావిశారదులే. ప్రాయికముగా నందరును కవి పండిత గాయకులే. వారిలో నొక్కొక్క రొకరిని మించి యొకరుగా బహు కృతులను రచించిరి. బహుళములగు సాహితీ ప్రక్రియలను సాధించిరి. తమకు బూర్వమున్న సాహితీ ప్రక్రియలనన్నిటి నాకళించుకొని యనుసరించి కవితారంగమున నూతన ప్రయోగములను గావించిరి. పూర్వ సాహితీ మార్గముల యథేచ్ఛావిహారము గావించి నవ్యమార్గముల నావిష్కరించిరి. అలనాటి సాహిత్యాకాశమున నీ తాళ్ళపాక కవి చంద్రులకు గల స్థానమెట్టిదో తెలిసికొనుటకు బహుసాహితీప్రక్రియలలో రచితములైన వారి కృతి బాహుళ్యమును గూర్చి తెలియుటవసరమే. తెలియవచ్చినంతవరకు చూడగా 15, 16 శతాబ్దులలో వర్ధిల్లిన తాళ్ళపాక వారివియు, వారి బంధుగులవియు రచనలు, సంకీర్తనములను వదలి, దాదాపు నలువది రెండు వరకు లెక్కకు తేలినవి. వానిలో నేటికి 20 కృతులకు పైగా ప్రకటితములు. మరికొన్ని కృతులలభ్యములు. ఇక తాళ్ళపాక వారి రచనలలో ప్రధానములైనవి, వారి సంకీర్తనములు. ఇవి అధ్యాత్మ శృంగార సంకీర్తనములని రెండు తెఱగులు. అన్నమాచార్యుడును, తత్పుత్రుడు పెద తిరుమలాచార్యుడును, తత్పుత్రుడు చిన తిరుమలాచార్యుడును మన మెరిగిననంతలో సంకీర్తన రచయితలుగా గుర్తింపనగుచున్నారు. వీరిలో అన్నమాచార్యుడొక్కడే "పరమతంత్రములు ముప్పది రెండువేలు" యోగ వైరాగ్య శృంగార మార్గములననుసరించి వ్రాసినట్లు చిన్నన్న వ్రాసిన అన్నమాచార్య చరిత్రమును బట్టి తెలియుచున్నది. అటుపై పెద చిన తిరుమలాచార్యులిక నెన్ని విరచించి యుండిరో ఆ వివరములు

తెలియరావు. కాని నేడు వానిలో కొన్ని మాత్రమే రాగి రేకులపై చెక్కబడి తిరుపతి దేవస్థానమున పదిల పరుపబడి కాననగుచున్నవి. మరి కొన్ని అహోబలము శ్రీ రంగాదులలో కూడ నున్నట్లు తెలియుచున్నది. వానిని కూడ తిరుగుపతి దేవస్థానమువారు సేకరించి క్రమముగ ప్రకటించుచున్నారు. ఏమైనను పై ముప్వురు రచయితలవి సంకీర్తనలు చెక్కబడిన రాగిరేకులే తిరుపతిలో నేడు మనకు 2600 వరకున్నవి. అనగా రేకునకారువంతున సంకీర్తనముల మొత్తము సంఖ్య దాదాపు పదునైదు పదునారు వేల నడుమనుండును. వానిలో దాదాపు మూడు వేలు అధ్యాత్మ కీర్తనలు. మిగిలినవి శృంగార కీర్తనలు. వీనిని బట్టి చూడ తాళ్ళపాకవారు సాహితీ ప్రక్రియలలో వైవిధ్యము సాధించుట మాత్రమే కాదు, కృతి బాహుళ్యమునందును అవధులు దాటిపోయినారనవలసి యున్నది.

తాళ్ళపాక వంశ విఖ్యాతికి మూల పురుషుడు అన్నమాచార్యుడు సంగీత సాహిత్యములం దసాధారణ పాండిత్యమును, సంస్కృతాంధ్రములందనితర సాధ్యమగు కవితా శక్తియు గలవాడు. 'హరికీర్తనాచార్యుడు'. 'పదకవితాపితామహుడు' పంచమాగ సార్వభౌముడు. ద్రావిడ వేదమును తెనుగు చేసినవాడు. వైష్ణవకావ్యములను, శతకములను, క్షేత్రమహాత్మ్యములను మాత్రమే కాక తన్మత ప్రచారమునకై నూతనముగా తెనుగున బదకవితకు దొడగిన వాడును. ముప్పది రెండు వేలకు పైగా నీతడు తిరువేంగళనాథ దేవుని పేర శృంగారాధ్యాత్మ కీర్తనలను రచించినాడు. అవి యెల్ల వైష్ణవ తత్త్వము ముల్లె గట్టిన ముత్యాలమూటలు.

తాళ్ళపాకవారి చరిత్ర — సంప్రదాయము — సమన్వయము

తాళ్ళపాక కవులను గూర్చిన మన యెఱుకకు తిరుపతి శాసనములును రాగిరేకుల లోని వారి సంకీర్తనలును, వారి ఇతర కృతులును, ఇటీవల (1949లో) లభ్యమై ప్రకటింపబడిన అన్నమాచార్య చరిత్ర ద్విపదయు ప్రధాన సాధనములు. ఇక గ్రంథస్థములైన విషయములు కొన్ని అనుస్యూతముగా వినవచ్చుచున్న ఇతిహాసములు మరికొన్ని ఇతర సాధనములు.

సమీక్షించి సత్యమరయు నుద్దేశ్యముతో గొన్నింటినిట నుదాహరించుచున్నాను.

1. సంప్రదాయ కథనము

పుదుకోట్టలో నుండిన పుణ్యపురుషులు శ్రీగోపాలకృష్ణ భాగవతారుగారి శిష్య కోటిలో నొకరగు శ్రీ పి. ఎల్. కృష్ణమూర్తి (హైదరాబాద్) గారు గురుముఖమున తాము విన్న వార్తలు వివరించుచు చెప్పిన విషయములలోని ముఖ్యాంశము లివి కొన్ని.

1.1. తాము అనుసరించుచున్న భజన సంప్రదాయ పద్ధతి తొలుత రూపు దిద్దుకొన్నది తాళ్ళపాక లోనే-తాళ్ళపాకవారి మూలముననే.

1.2. తాళ్ళపాకవారిలో అన్నమయ్య చిన్నమయ్య అని ఇరువురు ప్రసిద్ధులు. వీరిలో చిన్నమయ్య అనువారే భజన పద్ధతికి మూలపురుషులు.

1.3. చిన్నమయ్యకు కడుపులో శూలబాధ యుండెడిది. అది యాతనికి తిరుమల మీద యాలయమున గరుడగంభమువద్ద పొర్లు దండము పెట్టుటతో తొలగిపోయినది. అతడు గొప్ప భక్తుడై సంకీర్తన రచన గావించెను.

శ్రీ గోపాలకృష్ణ భాగవతారుగారి కుమారులును, తండ్రిగారి వలెనే భక్తిమయ జీవితమును గడుపుచు సంప్రదాయము ననువర్తించి పోషించుచున్నవారును, పుదుకోట్టై నివాసియునగు శ్రీ సంజీవి భాగవతారుగారి మూలమున విశదములైన విశేషములివి.

1.4. అన్నమయ్యగారు తన కీర్తనలలో శృంగారము నతిశయించి వర్ణించిన కారణమున అమ్మవారికి ఆగ్రహము కల్గినది. ఆ కారణమున శృంగారపద కవియగు అన్నమయ్యను

అనుగ్రహించుచున్న స్వామివారియెడ నమ్మవారు పరాఙ్ముఖి యాయెను. అప్పుడు స్వామివారు అమ్మవారికి ఆ భక్తుని తన్మయభావము నెరుక పఱచుటకై ఒక ఉపాయము పన్నిరి. అన్నమయ్య తిరుమల నధిరోహించు తరి మార్గమధ్యమున పంద్రెండడుగుల నిడివిగల పులి యొకటి అడ్డువచ్చి నిలిచినది. ఈ పులి యెవరోకాదు శ్రీనివాసుడే. శ్రీనివాసుని భక్తుడగు అన్నమయ్య తన్మయుడైయున్న కారణమున నాతనికా మూర్తిలో నొక క్రూరజంతువు కాక అనుగ్రహార్థము గైకొన్న దశావతార మూర్తులే దర్శనమైనవి. పరవశమున అన్నమయ్య

"వీడె నెలకొన్నాడు శ్రీ వేంకటగిరిమీద
అడుగో కొలువై యున్నాడు......" అను కీర్తనమును పాడిరి.

ఆ భక్తుని అలౌకిక భావనకు, తన్మయ జీవమునకు నచ్చెరువందిన అమ్మవారు అలుకతీరి, చేరవచ్చి భక్తుని దీవించినది.

1.5. వంశపారంపర్యముగా తామనుసరించుచున్న భజన సంప్రదాయమున డోలోత్సవమున, పవళింపుసేవ సందర్భమున పాడునట్టి పాటలలో నధిక భాగము తాళ్ళపాకవారివే.

'శరణాగత వత్సల'
'గద్దెమీద వేంచేసి'
'ఎంత లేదు వైభవం బిప్పుడు నీకు
చింతదీర పవ్వళించు శ్రీవేంకటాద్రిరాయ'
'దాచుకొన్నాడదిగో కాంతు డేకాంతముగ'

'నా మొఱాలకింపవే వేంకటరమణా' (రాగం-యదుకుల,కాంభోజి)
'పీడె నెలకొన్నాడు శ్రీ వేంకటగిరి మీద'

మొదలైనవి ప్రచారములోనున్న వీరి కీర్తనలలో కొన్ని.

'దీని భావము నీకే తెలుసురా - ఓ వేంకటేశ' అని నిగూడార్థముగల కీర్తన మొకటి కలదని కొన్ని పంక్తు లుదాహరించిరి. అది వారి ఏల పదమగునని అందలి గతిని బట్టి గుర్తించితిని.

1.6 మే నెల 28-29 తేదులలో పుదుక్కోటలో జరుగు కల్యాణోత్సవ సందర్భమున తాళ్ళపాకవారి పవళింపు పాటలు 30 సంపూర్ణముగ గానము చేయుట జరుగును.

1.7. శ్రీ గోపాలకృష్ణ భాగవతారుగారు సంప్రదాయము ననుసరించి పాడు నీ పాట లన్నింటిని మధురలోని ఆచార్య యస్, రామనాథన్ అను వారు స్వరసహితముగ లిఖించి యున్నారు. (వానిని సేకరించి ప్రకటించు యత్నము చేయదగును.)

1.8. శ్రీ గోపాలకృష్ణ భాగవతారుగారు ఉద్దవవారు. ములక నాటి తెలుగు బ్రాహ్మణులు. తల్లి వైపు వారు త్యాగరాజస్వామి వారి వంశము తోడి బాంధవ్యము గల వారు. వీరి మేనమామ వంశమువారు గొప్ప భాగవతులు శ్రీ వేంకటకృష్ణయ్య భాగవతారుగారు శ్రీ గోపాలకృష్ణ భాగవతారుగారి మేనబావ (మేనత్తకుమారుడు, అక్కగారి భర్తయు) గొప్ప భజనపరులు. వీరి పూర్వులు దాదాపు 350 సంవత్సరములకు పూర్వము గుంటూరు సీమ నుండి మేలట్టూరు చేరినట్లు వారి వంశ కథనము.

2. గ్రంథస్థ—చారిత్రక విషయము

2.1. శ్రీ సుబ్బరామ దీక్షితులవారు తమ సంగీత సంప్రదాయ ప్రదర్శినిలో తాళ్ళపాకము చిన్నయ్య గూర్చి యిట్లు వ్రాసిరి. "ఇతడు తెలుగు బ్రాహ్మణుడు. వేంకటాచలపతి భక్తుడు. తిరుపతిలో నుండినవాడు. వెంకటరమణ విషయమై భాగవత సంప్రదాయముగా వాడుకలో గల ఉత్సవ పద్ధతి నేర్పరచిన పుణ్యపురుషుడు. దానిలో తోడయము, మంగళము, శరణు, హెచ్చరిక, కీర్తనములు ధూపదీపాలంకార నైవేద్యాద్యుపచారముల కీర్తనములు, పవ్వళింపు దివ్యనామ సంకీర్తనములు, వసంతోత్సవ కీర్తనములు, స్వామిని మేలుకొలుపుటకై కీర్తనములు, ఇవి మొదలైనవి యణగి యున్నవి ఇవి గాక విడి కీర్తనములు గలవు. ఇతని భక్త్యతిశయము వలన మాటి మాటికి వెంకటరమణుడు ఇతనికి సాక్షాద్దర్శన మిచ్చి మాట్లాడినట్లు పెద్దలు జెప్పుచున్నారు. భజన పద్ధతికి యితడే మూల పురుషుడు. రామామాత్యులకు ముందటి వాడని చెప్పుచున్నారు."

2.2. ప్రథమాభ్యాస పుస్తకమున పుట 101లో శంకరాభరణము- ఆటతాళకీర్తన "శ్రీ హరి పాద తీర్థమె చెడని ముందు" అను దానిని, సంగీత సంప్రదాయ ప్రదర్శిని అనుబంధము B పుట 57లో కాంభోజిరాగం ఝంప తాళమున 'నా మొరాలింపవే అయ్యా వేంకటరమణ' అను మరియొక కీర్తనమును తాళపాకం చిన్నయ్యా రచనలుగా సుబ్బరామ దీక్షితులవారు వివరించిరి

2.3. తాళ్లపాకవారి కీర్తనము లందలి శృంగార మతిమనోజ్ఞమని మురిసి సాళ్వనరసింహరాయడు "కవులు విద్వాంసులు గాయకుల్ భూమిధవులు సామంతులు, దను జుట్టి కొలువనంగజ గురు మీద నభినవంబైన శృంగారయుత పదశ్రేణి బాడించి" దనిసినాడట.

(చూ. అన్నమా. చ. ద్విపద. 36)

2.4. అన్నమాచార్యుని శృంగార భావనకు అమ్మవారు నొచ్చుకొన్నట్లును పిదప నాతని భక్తి తాత్పర్యములు నచ్చి మెచ్చుకొన్నట్లును, సంప్రదాయ కథనము కదా ! ఇది యదార్థమే అనదగినట్లును, అమ్మవారి మాట ఎట్లున్నను సమకాలము వారలు కొందరు వీరి శృంగారము నీసడించినట్లు చారిత్రక గ్రంథస్థాధారములున్నవి.

గురురాజు చరిత్ర యందలి కథనమును మా సహాధ్యాయులు శ్రీ మహంతయ్యగారి తోడ్పాటుతో నిఱ్ఱెరిగితిని.

"లక్ష్మా భక్తుడు కంసాలి. ఆ వీరశైవుడు ఒక పర్యాయము శ్రీశైలమున కేగుచు గారలదిన్నెలో కమ్మరులతో వివాదమునకు దిగి, కాల్చిన యినుమును మూట గట్టి భుజాన వేసుకొని మహిమను ప్రదర్శించెను. రాచవట్టిగలోని వణిక్ శ్రేష్ఠులతో చర్చకు దిగి తన శక్తి నెరిగించెను. ఇల్లూరునందు గవిలింగమునకు నైవేద్యమొసగి శివభక్తులకు తన మహిమను చూపెను శైవుడగు గంగాధరు డను రాజును వీరశైవునిగా మార్చి, వాని శరీరము నుండి ప్రణవనాదమును వినిపింప జేసెను. పిదప నొక తావున తాళ్ళపాక అన్నమయ్యను, మఱి కొందరు వైష్ణవులను చూచుట తటస్థించెను. తన గురువగు యాగంటీశ్వరుడే అత్యధికుడనియు నితరదైవము లనిత్యులనియు లక్ష్మప్ప సుందర గీతములను చెప్పుచుండగా పన్నగాద్రిధ్వజాచార్యుడగుతాళ్ళ పాకన్నమయ్య శివుడె దైవతములందు కడు వృద్ధుడని పొగడు లక్ష్మప్ప గీతములలో సమున్నతమైన శృంగారరసము కానరాదని పలుకగా మాతాపితరుల విట శృంగారమును రచ్చకెక్కించునాతడు సత్పుత్రుడు కాడని వెల్లడించి, తిరుపతి తిమ్మప్పని చేతనే సత్యము పలికింతునని చెప్పి, అచ్యుతుని గుడి యందట్లు శివుడధికుడని పలికించి, అచట కూడిన వైష్ణవుల కచ్చెరువు గొలిపి వారి మన్నన లందుకొనెను"

శ్రీ సం. శి. భూసనూర మఠ ఎం. ఏ. గారు గురురాజు చరిత్ర (1950) పీఠికలో "ఆ.జేపి శివవైష్ణవాచార్య కన్నమయ్యనిగె" అని అన్నమయను కన్నమయ్యగా పేర్కొనుట సరికాదని గురురాజ చరిత్రను బట్టి తెలియుచున్నది.

ఈ లక్ష్మాభక్తుడు శైవ సంకీర్తనములు చెప్పినట్లు తెలియుచున్నది. ఏగంటి పదాల కర్తగా ప్రస్తుతుడీతడే యగుచో వీరికి గల స్పర్థను సూచించు నీ వృత్తాంతమును బట్టి తాళ్ళపాక వారు ఛాయా పహారుల నీసడించి చెప్పిన పదము వీరికే అన్వయించునేమో!

2.5. అన్నమయ్యయు, వయసున చిన్నవారైన పురందరదాసులును కలిసికొని పరస్పరము సంభావించుకొనిన చారిత్రక విషయమును చిన్నన్న అన్నమాచార్య చరిత్ర ద్విపదలో పేర్కొనెను. భక్తిమత ప్రచారమునకును, కర్నాటక సంగీత పద్ధతి రూపుదిద్దుకొనుటకును తదుపరి దాసదాసరి కూటములవారు గావించిన సమన్వయ కృషినిగూర్చి విజ్ఞులెరిగినదే!

పురందరదాసుల రచనగా ప్రసిద్ధివడసిన "కెరయనీరను కెరగెజల్లి" అను (మలహారి-త్రిపుట) ప్రారంభ గీతమును చదివి తాళ్ళపాకవారి "నీవే నేరవుకాని" అను కీర్తన చదువుడు.

దేశాక్షి : నీవే నేరవుగాని నిన్ను, బండించేము నేము
దైవమా నీకంటె నీ దాసులే నేర్పరులు ॥
వట్టి భక్తి నీ మీద వలుకువేసి నిన్ను
బట్టి తెచ్చి మదిలోన, బెట్టుకొంటిని
పుట్టెడు తులసి నీ పాదములపై బెట్టి
జట్టికొనిరి మోక్షము జాణలు నీ దాసులు ॥
నీవు నిర్మించినవి నీకె సమర్పణ సేసి
సోవల నీ కృపయెల్ల జూరగొంటిమి
భావించొక మ్రొక్కు మ్రొక్కి భారము నీపై వేసిరి
పావనపు నీ దాసులే పంతపు చతురులు ॥
చెరువుల నీళ్లుదెచ్చి చేరెడు నీపై జల్లి
వరము వడసితిమి వలసినట్టు
యిరవై శ్రీ వేంకటేశ యిటువంటి విద్యలనే
దరిచేరి మించిరి నీ దాసులే పో ఘనులు ॥

(అన్నమా. సం. 8–49)

మలహారి - త్రిపుట.

కెరయ (సరస్సు యొక్క), నీరను (నీటిని), కెరెగె (సరస్సులోనే), జల్లి (చల్లి), వరవ పడెదవ రంతె (వరములందిన వారివలె), కాణిరో (కానిపించండి), హరియు (శ్రీహరి యొక్క), కరుణదొళ (కరుణవల్ల) ఆదభాగ్యవ (కల్గిన భాగ్యమును), హరి సమర్పణె (ఆ హరికే సమర్పణ) మాడి (చేసి), బదుకిరో (బ్రతుకండి), నోడి బదుకిరొ (చూచి బ్రతుకండి)

(పురందర దాసు రచన చూ. గానకళాబోధిని)

సమన్వయ దృక్పథము భజన పద్ధతిలోని జీవముగా దోచుచున్నది. నేటికిని భజన గోష్ఠులలో పలుభాషలలోని కీర్తనలు పలువురి రచనలను కూర్చుకొని ఒక క్రమమున పాడుచుండుట పద్ధతిగా కానవచ్చుచున్నది. ఆనాటి సమన్వయ బీజమే నేటికిట్లంకురించి విస్తరిల్లినదని తలవ వచ్చును.

2.6. సంకీర్తన లక్షణమును అంధ్రీకరించిన వాడు చిన తిరుమలాచార్యుడు.

3. సంప్రదాయ ప్రదర్శనము

3.1. తిరుమల తిరుపతులందు కల్యాణోత్సవములను, జయంతి ఉత్సవము (నరసింహాజయంతి ఉట్ల పండుగలు ప్రఖ్యాతములు) లను ఆరంభించి యినుమడింపజేసిన వారు తాళ్ళపాకవారే.

3.2. దక్షిణభారతమున ఇటు తెలుగునాడు మొదలుకొని అటు తిరువనంత పురము కొనదాకను ప్రచారమున నున్న భజన కూటముల వారి గోష్ఠి కలాపములలో నృసింహ కృష్ణ జయంతులు ఆంజనేయోత్సవములు రాధా కళ్యాణాదులు పలువురు భక్తుల నాకర్షించినవిగను, మన సంస్కృతిని సంగీత సాహిత్య నృత్య విశేషములను ఆవిష్కరించినవిగను తోచుచున్నవి. ఇచ్చట (హైదరాబాదులో) రాధాకళ్యాణ కథాగాన ప్రదర్శనమును శ్రీ ఏ. ఎల్. కృష్ణమూర్తిగారు నిర్వహింపగను, తిరువనంతపురమున ఆంజనేయోత్సవమును శ్రీ రామస్వామి అయ్యంగారు శ్రీ కళ్యాణకృష్ణన్‌గారలు నిర్వహింపగను దర్శించి యానందించితిని (వీరందరును గోపాలకృష్ణ భాగవతారుగారి శిష్యులే). అందు వారు జయదేవుని అష్టపదులతో పాటు తాళ్ళపాకవారి కీర్తలములను కూడ నాలపించినారు. భజన గోష్ఠులలో నిట్టి కల్యాణ కథా ప్రదర్శనమునకును తాళ్ళపాక వారే ఆద్యులనియు స్ఫూర్తినిచ్చిన వారనియు నాకు తోచినది. తిరుమల తిరుపతులందు తాళ్ళపాకవారే కల్యాణోత్సవము లారంభించి నిర్వహించిన వారనుట శాసనోక్తి. కల్యాణ కథా సంబంధము గల కీర్తనములను, మంజరులను వారెన్నో రచించిరి. అన్నమయ్యగారికి తిరుమల శ్రీనివాసుడు అల్లుని వరుస- నేటి భజన గోష్ఠులందలి సీతాకల్యాణ రాధాకల్యాణ శ్రీనివాస కల్యాణాది కథా ప్రదర్శనమునకును తాళ్ళపాక వారి కాలముననే బీజావాపము జరిగినట్లు తలతును.

4. సమన్వయము

4.1. తాళ్ళపాక పద కవిత్రయమున అన్నమయ్య ఆద్యుడు. సుప్రసిద్ధుడు. అటు పిదప పెద తిరుమలయ్యదే ఆస్థానము. ఆతడు రెండవవాడగుటయు, సంకీర్తన భండారము నెలకొల్పి రేకులను చెక్కించియు, తండ్రిగారి తరువాత బహుళ సంకీర్తన రచన గావించిన వాడితడే అగుటయు నందుకు హేతువులు. క్రి శ. 1525-45 సం॥ల నడుమ రేకులను చెక్కించునాటికిని వీరిరువురే ప్రసిద్ధులు అందుకే. 'అ. చా' - 'తి. చా' సంకేతములు వారి

రేకులలో కానవచ్చినవి. చిన తిరుమలయ్య రచనలు క్రీ. శ. 1537 ప్రాంతములందు రేకుల కెక్కిన నాటికి ఈ తిరుమలాచార్యు లిరువురి రచనలను వేర్పరచి చూపుటకు "పె. తి. చా.", "చి. తి. చా." సంకేతము లేర్పడినవి. చిన తిరుమలాచార్యునిది రచనా బాహుళ్యమును బట్టియు, కాలమును బట్టియు తృతీయ స్థానమగును. ఇది యొక దృష్టి.

4.2. మఱియొక దృష్టి-అన్నమయ్య తర్వాత అతని కుమారుడగు పెద తిరుమలయ్యయు, మనుమడగు చిన తిరుమలయ్యయు బహుకాలము జీవించి సంకీర్తన ప్రచారము, మత ప్రచారము గావించినవారే. పెద తిరుమలయ్య (క్రీ. శ. 1454-1554) నిండుగా నూరేళ్లు జీవించి నట్లున్నాడు. చిన తిరుమలయ్యయు (క్రీ.శ. 1488-1562) దాదాపు 75 ఏండ్లు జీవించెను. క్రీ. శ. 1553-54 ప్రాంతములందు పెద, చిన తిరుమలయ్య లిరువురును చిన కంజీవరమున కొన్ని కైంకర్యములు జరపినట్లు తెలియుచున్నది.

4.3. కనుక తాళ్ళపాకవారిలో నానాట తండ్రి - కుమారులిరువురు (ఏ దృష్టిలోనైనను) ప్రసిద్ధి గాంచిన వారని తెలియనగును. ఒక దృష్టిలో అన్నమయ్య 'పెద్దయ్య' కుమారుడగు పెద తిరుమలయ్య 'చిన్నయ' కానోపును మఱియొక దృష్టిలో తిరుమలయ్య లిరువురిలో తండ్రి 'పెద్దయ్య' కాగా కుమారుడు 'చిన్నయ్య' కానోపు.

4.4. అందుకేనేమో సంప్రదాయమున అన్నమయ్య, చిన్నమయ్య అని వాడుక కలిగి యుండుట. లభించిన రాగిరేకుల మీది మూర్తులందును ఇరువురే కానవచ్చుచున్నారు.

వీరిలో 'చిన్నయ్య' యే, 'చిన్నమయ్య' యే దీక్షితులవారు పేర్కొన్న 'చిన్నయ్య' కాదగును. అనగా తిరుమలాచార్యు లిరువురిలో ఒకరు కాదగునన్నమాట. ఇప్పటి నా తలపు చిన్న తిరుమలయ్యయే 'చిన్నయ్య' అని :

5. చిన్నన్న – చిన్నయ్యలొకరగుదురా ?

పెద తిరుమలాచార్యుని కుమారు లైదుగురిలో ద్విపదకవిగా ప్రసిద్ధివడసిన చిన తిరువేంగళనాథుడు చిన్నన్న నామకుడొకడు కలడుగాని పదకర్తగా నుదహరింపబడిన 'చిన్నయ్య' అతడు కాడేమో అనిపించుచున్నది. శ్రీ ప్రభాకరశాస్త్రిగారిట్లు వ్రాసిరి "చిన్నన్న గాయకుడనుట కిక్కడ రాగిరేకులందుగాని గ్రంథములలోగాని యాధారములు గానరావు. చిన్నన్నకు అన్న, తండ్రి, తాత గొప్ప గాయకులుగాన యిటీవలివారు గ్రంథములనుబట్టి చిన్నన్ననే యెఱిగినవారు గాన వారి యోగ్యత నీతనికి చేర్చి చెప్పియుండవచ్చును. కాక యితడును గాయకుడేమో" (చూ. అ. చ. పీఠిక - పుట 95)

పోతే - శ్రీ రాళ్ళపల్లి అనంత కృష్ణశర్మగారిట్లు వ్రాసిరి. "చిన్నన్న సంకీర్తన రచన చేసినాడని నేను భావించుటకు అతనివని గాయక సంప్రదాయమున నిలచి నేటికి లభించు

రెండు కృతులాధారములని వెనుక సూచించితిని. (తాళ్ళపాక పాటలు : సం. పీఠిక, పు. 2) అవి యీ శతాబ్దిలో సుబ్బరామ దీక్షితులు రచించిన సంగీత సంప్రదాయ ప్రదర్శినియందున్నీ తములైనవి. (శ్రీ) హరిపాద తీర్థమే చెడని మందు 2. నా మొఱాలింపవే అయ్యా వెంకట రమణా. ఈ సందర్భమున తాళ్ళపాకవారి పదములు మరి రెండు నా దృష్టి కందినవి. కర్త నిర్దేశములేదు. చెన్నపురి వీణ రామానుజయ్యా అను పండితుడు 1912వ సంవత్సరమున రచించిన మద్రాసులో ప్రకటించిన సంగీత సర్వార్థసార సంగ్రహమునందు ఇవి కలవు. ఆ పుస్తక మిపుడు దుర్లభము గనుక ఆ పాటలు నశించి పోకుండుటకై యుద్ధరించుచున్నాను యథామూలముగ.

1. గౌళి పంతురాగం అటచాపుతాళం తాళ్ళపాకవారి పదము. "ఏ రీతి బొంకేవురా నా సామి......వేణంగిరాయా ! రారా ఏటికి సిగ్గులు నా సామి......"

2. కేదారగౌళ రాగము, ఝంపె తాళము
"భామ శృంగారించు భావమే యందము
కాముని రతిపాట కాంత కీలాగు ॥
పూవొకటి వికసించె పున్నమ చంద్రునివలె
పూమీద మరిరెండు పూలు బూసె
రెండు పూవుల నడుమ పూసె నొక పువ్వు
పూవుకింద ముప్పదిరెండు పూ మొగ్గలెత్తె"

3. 'ఎటువంటి రాజీకమే చెలియ నేడు
కటకటా యెందైన కంటిరా మీరు......'

(ఈ కృతులలో మొదటిది తాళ్ళపాక వారిది కాదేమో! వేంకటేశ ముద్ర దానికి లేదు. వేణంగి నిలయుని పేరున్నది. మరి తాళ్ళపాక వారి పాటలలో గౌళిపంతురాగము కానరాదు. తక్కినవి రెండు తాళ్ళపాక వారివి కావచ్చును.)

6. సమాధానము

తాళ్ళపాకవారందరును గాయకులనుటకు గ్రంథస్థాధారములును శిలా కుడ్య చిత్రములును సాక్ష్యమిచ్చుచున్నవి. కాని ద్విపదకవిగా ప్రసిద్ధుడగు 'చిన్నన్న' పదములు చెప్పెననుటకు తిరుపతిలో ఆధారములు లేవు. ఇక దీక్షితులవారు పేర్కొనిన 'చిన్నయ్యా' విషయమందుమా- అది 'చిన్నన్న'కు గాక చిన తిరుమలాచార్యునికే అన్వయించునని నేనిపుడు తలంచుచున్నాను

6.1. చిన తిరుమలయ్యాయే 'చిన్నయ్యా' అనుటకు హేతువులు 1. 2, 4. 4., లలో పేర్కొన్నవే.

6.2. చిన తిరుమలయ్య మంగళగిరిలో సంకీర్తన 'అరుళప్పాడు'న కేర్పాటు చేసినాడు. గుంటూరు మండలములో పాతనికి సంబంధముండినది. ద్రవిడ దేశమునకు వలస వెళ్ళిన నేటి భాగవతులు పూర్వము గుంటూరు సీమకు చెందినవారే. (1. 8.,)

కనుక గాయక సంప్రదాయమున చిన్నయ్య పేర నిలిచిన రెండు కీర్తనములును చిన తిరుమలయ్యవే కాదగునని నా తలంపు. అయితే నేడు లభించిన చిన తిరుమలాచార్యుని కీర్తనల (16వ సంపుటము)లో ఈ రెండు పాటలును కానరావు. పోతే '(శ్రీ)హరి పాదతీర్థమే' అను కీర్తనము అన్నమయ్య రచనగా అ. చ. పీఠిక (పు. 34) యం దుదాహృతము. పద కవిత్రయము వారి రచనలు పరస్పరము తారుమారుగా రేకులందే కానవచ్చుట మన మెరిగిన విషయమే. కనుక ఆ రెండు కీర్తనలును 16 సంపుటము 'చి. తి' కీర్తనలందు కానరానంత మాత్రమున అవి ఆతనివి కావని తలపనవసరములేదు.

6.3. '(శ్రీ)హరి పాద తీర్థమే చెడనిమందు' అను కీర్తనను బోలినదే మాళవి రాగమున "నూరవద్దు తాగవద్దు నోరు చేదుగావద్దు చేరువ నొకచోట సంజీవి వున్నదిదివో" (16–1–54) చిన తిరుమలాచార్యుని కీర్తనము గలదు.

6.4. ఇక గాయక సంప్రదాయమున నిలిచినవియు (శ్రీ) శర్మగారుదహరించినవియునగు కీర్తనలు రెండు కర్త నిర్దేశములేకున్నను చిన తిరుమలయ్య రచనలే అనిపించును. పలన రామాయణ భారత భాగవత కథా విషయముల నుపమించి సంకీర్తనలు రచించుటయు, సమస్యా పదములను, పొడుపు కథలను పొడుచుటయు చిన తిరుమలాచార్యుని రచనలలో గానవచ్చు నంశములే. (చూ. 16-1-1.,29, 43)

'కానీతేరా పొడుపుగతలు పొడవమని
అనవెట్టి నన్నేల అడ్డగించేవు
పూని నాకతలు నీకు బొందుగా దెలియకుంటే
పాని పట్టి నీవె నా బంట వయ్యేవా' (16-2-117)

చూ. మఱియు (16-2-88)

'భామ శృంగారించు' కీర్తనము కూడ నిట్టిదే. క్షేత్రజ్ఞులిట్టివి కొన్ని తర్వాతి కాలమున రచించినారు.

'ఎటువంటి రాజీకమే' అను కీర్తనము నేను 1958లో కాపీ చేయించి తెచ్చుకొన్న, తంజావూరు తాళపత్రప్రతిలో నానా విధ పదములు (వేంకటేశ్వర పదములు) అను గ్రంథమున తాళ్ళపాకవారి రచనగా కలదు. కాని అది (శ్రీ)రాగము జంపె తాళమున గలదు.

6 5. అన్నమయ్యగారి శృంగార కీర్తనమునందలి శృంగారమును గూర్చిన చర్చ సమకాలమున జరిగినదనుటకు సాంప్రదాయిక చారిత్రకాధారములు సంవందించుచున్నవి.

7. చర్చా సారము

7.1. తాళ్ళపాకం చిన్నయ్య—చిన తిరుమలాచార్యుడే.

7.2. అతడే ఉత్సవ పద్ధతికి జీవము పోసి భజన పద్ధతికి మూలపురుషుడైనాడు.

7.3. మంగళగిరిలో సంకీర్తన అరుళప్పాడునకు ఏర్పాటుచేసి కీర్తనల ప్రచారమునకు పాటుపడిన వాడితడే.

7.4. మంగాపురమున కల్యాణ వేంకటేశ్వరాలయమున జీర్ణోద్ధారణము గావించియు తాతగారి (అన్నమయ్య) విగ్రహమునచట ప్రతిష్ఠించియు జయంత్యుత్సవములను కల్యాణోత్సవములను పర్యవేక్షించి వానికి ప్రచారము గల్పించియు స్వరసహితమైన సంకీర్తన శిలా ఫలకములను చెక్కించియు, సంకీర్తన లక్షణము నాంధ్రీకరించియు ఘనత వహించిన చిన తిరుమలాచార్యుడే గాయక సంప్రదాయమున చిరకీర్తి నార్జించుకొన్న 'తాళ్ళపాక చిన్నయ్య'

7.5. తండ్రి తాతలు పోషించిన సమన్వయ మార్గమునే చిన తిరుమలాచార్యుడును పోషించెను. తాళ్ళపాక వారి దృక్పథము సమన్వయ సామరస్య మార్గముల ననుగమించినది.

* * *

బ్రదుకును పసిడి వీణగా పలికించిన విమల గాంధర్వము నాటి ఆ తాళ్ళపాక కవి శేఖరులది. దానిని భద్రపరచిన యోర్మి తిరుమల తిరుపతి దేవస్థానము వారిది. శిలా కుడ్యము లందును తామ్ర ఫలకములందును దాగి మూగవోయి యుండిన దాని యాకృతిని విస్పష్టముగా కనుల గట్టించి లయకు దెచ్చిన నేర్మి వేటూరి వారిది. ఎడద కరగించి శ్రుతికింపు గూర్చిన పేర్మి రాళ్ళపల్లి వారిది. అంతటను భాసించుచున్న కూర్మి ఆ శ్రీనివాసునిది. నేటి కిరీతి శ్రీ వేంకటేశ్వర వరప్రసాద లబ్ధమైన ప్రతిభా విశేషముతో నిట్లు స్వరపూజ కుద్యమించిన కిరీతి మంచాళ వారిది. స్వీకరింతము గాక !

'శ్రీనివాస్'
6/2 RT (New Vijayanagar Colony)
Hyderabad-500457

విధేయుడు
వేటూరి ఆనందమూర్తి
ఎం. ఎ. పి హెచ్. డి.
రీడర్, తెలుగుశాఖ, ఉస్మానియా విశ్వవిద్యాలయము.
హైదరాబాద్.

వాగ్గేయకారులలో అన్నమాచార్యుని స్థానము

తెలుగులో పద్యకవిత్వమునకు నన్నయభట్టారకుడు ఆద్యుడుగా ప్రశస్తిపొందినట్లే పదకవితకును దానిగానమునకును ఆద్యుడుగా ప్రవర్తిల్లిన అన్నమాచార్యులకు పదకవితా పితామహుడనే ప్రశస్తి లభించినది.

నన్నయభట్టారకునికి ముందు తెలుగులో పద్యకవిత లేదా అని గాని, అన్నమాచార్యులకు ముందు తెలుగులో పద కవిత లేదా అనిగాని అడిగితే ప్రత్యుత్తరము (కవిసమ్రాట్టు విశ్వనాథవారిశైలిలో) ఉండినదియును లేమనుకూడ అని చెప్పవలెను. లేదంటే వారిద్దరు ఆరీతులను స్వకపోలమునుండి కల్పించి పుట్టించినారా అనీ, ఉన్నదంటే, ముందే ఉండినప్పుడు వీరి కాద్యులనే పొగడ్త ఏవిధముగా సమంజసమూ అనీ ప్రశ్నలు పుట్టుట సహజము. ఈ రెండు పద్ధతుల కవితలయందును ఈ యిద్దరి ఆచార్యత్వసిద్ధికి తోడ్పడిన చారిత్రక సామాజిక సాంస్కృతిక పరిస్థితులలో చాల సామ్యమున్నది. ఈ రెండు పద్ధతులకును నడుమ తమలో తమకు చాల ప్రసిద్ధమైన వైరభావమూ, పద్యకవులకును పద్యకవితాభిమానులకును పద కవితపై కొంత ఈసడింపును కూడ సామాజిక పరిణామముతో సంభవించినవేను. ఈ పరిణామములో భాషాసాహిత్య పరిణామ పరిశీలకుల పౌర్వాపర్యవిచక్షణలో ఏ భాషలోనైనా పదకవితయే ముందు పుట్టుననియు, పద్యకవిత దానికి తరువాతి తోబుట్టువనియు సిద్ధాంతీకరించిన వాస్తవము.

పదకవిత రాగముతో కూడినపాట. ఇందులో మొదటి దశలో చాలభాషలలో రాగాన్వితమైన గద్యమే తొలిపాట. తల్లి బిడ్డని ముద్దాడేటప్పుడు

నా బంగారు కొండేడీ
నా వరాల పేరేడీ
నా మొహిరీల దండేడీ
నా పచ్చపూసల కుచ్చేడీ
నా అప్పుడుగాచిన వెన్నేదీ—ఇత్యాదిగా ముద్దులొలికే

గద్యఖండాలలో తల్లిరాగంతో కూడిన పాట (పదం) పుట్టుతోంది. ఇందులో లయ పాము మెలికలలాగ సాగును. అస్పష్టంగా ఆత్మీయుల కోసం శోకించేవారు, వారిగుణగణాలను వర్ణిస్తూ రాగాలుతీస్తూ, పద్యగణాలకు దొరకని గద్యఖండాలలో వాపోవడం గ్రామాలలో విని ఉంటాము ఆ వాపోతలలోకూడా పాట (పదం) పుట్టుతోంది. ఇట్టి పదాలలోకూడా లయ అస్పష్టము రాగం ఉత్కటంగా ఉంటుంది.

పదకవితలో తొలిదశ అంతర్లీనమయిన లయతోగాని, లయ లేకుండాగాని పాడుకొనే గద్యప్రబంధం. ఇక్కడ ప్రబంధం అనే పదము తెలుగు సాహిత్య చరిత్రలోని వర్ణనలతోకూడిన పద్యకావ్యమని కాక, సంగీత శాస్త్రజ్ఞులు సంగీత చారిత్రకులు నిర్వచించు పాడుకొనుట కనువయిన సాహిత్యబంధముగా తెలిసికోవలెను. సంగీత ప్రబంధములను గూర్చి చెప్పిన లక్షణ గ్రంథములన్నీ దాదాపు సంస్కృతములోనే ఉండినవి. వాటి అన్నిటిలోను భరతుని నాట్య శాస్త్రము మొట్టమొదటిది. నాట్యశాస్త్రము ప్రధానముగా నాటకములను, (రూపకములను) రంగస్థలమును, నృత్యమును అభినయమును గురించి విపులముగా వివరించి ఒకటి రెండధ్యాయ ములు సంగీతమునుగూర్చి చెప్పినది. ప్రబంధాధ్యాయములో గద్యప్రబంధ ప్రశంస కలదు. చూర్ణము లేక గద్యము:—

"వృత్తబద్ధము కానిదియు అక్షరసంఖ్యా నియమముకాని, గురు లఘు నివేశనియమము కాని లేనిదియు అర్థాపేక్షగల (రసములను అభివ్యక్తముచేసెడి) అక్షరములకూర్పు కలిగినదియును చూర్ణపద" మనబడును. అన్నమాచార్యులకు రెండువందలేండ్లకుముందు సింహాచలమున వెలసిన భక్తయోగి కృష్ణమాచార్యుడు ఈ చూర్ణపద లక్షణము ననుసరించే సింహగిరి నరహరి వచనములను సింహాచలస్వామి కంకితముగా రచించినాడు. ఈయన పాల్కురికి సోమనాథునికి సమకాలికుడు.

పదకవితలో మలిదశ లయాత్మకమై రాగబంధముతో కూడిన గేయము. ఇదికూడ పద్యకవితకంటె ముందరిదశయే! ఎందుకంటే పదకవితలోని భాషాబంధమునకు పాండిత్యమూ వ్యుత్పన్నతా అవశ్యకముకాదు. సామాన్య మానవుని సహజావేశమున పుట్టినది పదకవిత. సాహిత్య పరిణామములో ఛందః పరిపక్వము, అక్షరములలెక్క, గణనకువచ్చిన దశలో పద్య కవిత బయలుదేరుతుంది. ద్విపదభారతమునకు తాము వ్రాసిన పీఠికలో శ్రీ పింగళి గురుపాదు లేమన్నారో చదవండి :

"ఏ వాఙ్మయములోనైనను ఈ పదకవిత్వమే పద్యకవిత్వము కంటె ముందుపుట్టి పెరుగును. కాని ఛందోవ్యాకరణాదినియమనిష్కర్షతయు, శైలీప్రౌఢియు, ఇతివృత్తో దారతయు, విజ్ఞానాధాయకతయులోనగు నితర కవితా మహాంగముల సంతరించుకొని, నాగరకమై పద్యకవిత్వము ప్రౌఢసాహిత్యమను పేర విద్వల్లోకమున స్థిరప్రతిష్ఠ సంపాదించు కొనును. పదకవిత్వము ఎంత నిసర్గమధుర మయినను నిరాడంబరమయినను, ప్రౌఢవాఙ్మయమున స్థానమాసింపక, గాలిలోనేపుట్టి, గాలిలోనే సంచరించుచు పుట్టుకదార్ఢ్యమువలన కొంతకాలము సజీవమైయుండును. ఇదియే మనలో శుద్ధదేశికవిత్వ మనిపించుకొన్నశాఖ. దీనికిని సారస్వత ప్రతిష్ఠ సంపాదించి స్థిరత్వము నెలకొల్పుటకై పలు విధముల పాటుపడిన సంస్కర్తలే ద్విపద కావ్యకర్తలు.

... ... ఈ వాఙ్మయమునకు మూలపురుషుడు పాల్కురికి సోమనాథుడు. పద్యకావ్యపథము దిద్ది తీర్చుటలో నన్నయ యెట్టి ప్రథమాచార్యుడో ద్విపదకావ్యపథమును దిద్ది తీర్చుటలో సోమనాథు డట్టి యాచార్యుడు."

భాషాసారస్వతములు - దేశియను వ్యాసమున శ్రీ కోరాడ రామకృష్ణయ్యగారు "(సోమనాథాది) శివకవులు......అవలంబించిన పద్ధతులు, వ్రాసిన వ్రాతలు పూర్వము నుండియు వచ్చుచుండిన ప్రాచీనాంధ్ర కవితారీతులను సంప్రదాయములనే కొంతవరకైన సూచించుచున్నవనక తప్పదు. ...... సోమనాథుని రచనలనుబట్టి...... పురాణ కవితా మార్గమునుగాక సర్వసామాన్యమగు జానుదెనుగున దేశీయమగు ద్విపద కవితారచన ననుసరించిన వాడగుటచేతను నాతనిచే పేర్కొనబడిన కవితారీతులు కావ్యభేదములు మున్నగునవి నన్నయ్య కవితా పద్ధతికంటె ప్రాచీనములును భిన్నములునగు పురాతనాంధ్రదేశ కవితారీతులే యని మనము తలపవచ్చును."

పాల్కురికి సోమన తన పండితారాధ్య చరిత్రమున పండితారాధ్యుడు - పంచగద్దెలు, బసవగీతలు, శంకరగీతభాస్వత్పదావళి, ఆనందగీతములు మున్నగు గీత రచనలతో శివుని స్తుతించెనని వ్రాసెను పాల్కురికి సోముడే బసవేశ్వరునిమీద నాలుగైదు రకములు గద్యలను రచించెను. ఇవి అన్నీ తాళగంధులు. అంటే కృష్ణమాచార్యుని గద్యలవలె చూర్ణములు కావన్న మాట

పండితారాధ్యుడు వెలనాటి చోడు డనురాజు పిలుపున ఒక బౌద్ధగురువుతో వివాదమునకై రాజసభకు పోవునప్పుడతనివెంట శిష్యులూ భక్తులూ

"పదములు తుమ్మెద పదములు ప్రభాత
పదములు, శంకరపదముల్, నివాళి
పదములు, వెన్నెలపదములు, సంజ
వర్ణన, మరిగణవర్ణన పదములు
పాడుచు, నాడుచు" పోయిరట.

అంతేకాక, శ్రీశైలమున శివరాత్రికి మల్లికార్జున భక్తులు అరువత్తుమూవురు నాయన్మారుల (శివభక్తుల) చరితములను 'ఏలలు' పెట్టుచు పాడిరట. ఇంకను యక్షవిద్యాధరాదుల వేషములు ధరించి బహురూపముల నాడేవారు. అట్టి పాటలతో కూడిన ఆటలే యక్షగానములైనవి. "ఇందలి (యక్షగానములందలి) దేశీయచ్ఛందో రచనా భేదము లనేకము లిప్పటికిని పామర జనులు, ముసలమ్మలు పాడుకొను పాటలలో నిలిచియుండుటచే నివి ప్రాఙ్నన్నపార్య యుగము నుండియు మనకు సంక్రమించిన దేశీయాంధ్ర కవితావైభవమే యని గ్రహింపవలసియున్నది. ఈ పదములు, పాటలు, గీతములు, మొదలగునవే ఆంధ్రభాషాసారస్వత మహావృక్షమునకు తల్లి వేళ్ళు!" [కోరాడ]

ఇంతేకాక సోమనాథుడు కోలాటపు పాటలు, చాగుభళాలు, చప్పట్లుపెట్టి గునిసియాడు గొబ్బిపాటలు, 'జోసరచు' నప్పుడు పాడు జోలపాటలు ఇటువంటి పాటలను, వీధినాటకములు, బహురూపములు మున్నగు ఆటపాటలను వర్ణించడమే కాక సోమన తన కాలమునాటి ఆంధ్రదేశమున ప్రవర్తిల్లిన సంగీత శాస్త్రమునకు సంబంధించిన రాగములు శ్రుతులు, తాయములు, సాళగతాళగతులు, ఆళతులు మున్నగు దేశిసంగీత రీతులను వివరించినాడు.

సోమనాథున కించుక పూర్వుఁడైన నన్నిచోడుడు పేర్కొన్న దేశిగేయాలలో అంకమాలికలు, గౌడుగీతములు, దంపుడుపాటలు, ఊయలపాటలు, ఆళతులు ముఖ్యమైనవి.

దేశి కవితా మార్గదర్శులైన సోమనాథ నన్నెచోడుల నాటి దేశీయ గేయసంపదను స్మరించిన వెనుక ఆదికవియై చాళుక్య చక్రవర్తి యానతి చొప్పున ఆంధ్రావళి మోదముం బొరయ భారతామ్నాయమును మన కందించిన నన్నయ భట్టారకునకు ఈ దేశీయగేయ భాండారముపై ఎట్టి యాదరముండెనో తెలిసికొనుట అప్రస్తుతముకాదు. నన్నయకు ముందు చాళుక్యరాజుల శాసనములలో లభించిన సాక్ష్యమును బట్టి 5వ శతాబ్ద శాసనమున ద్విపదయు, తరువోజయు, ఆరవశతాబ్ద శాసనమున ద్విరదగతిరగడ, 9వ శతాబ్ద శాసనమున సీసపద్యము, ఆ వెంటనే యుద్ధమల్లుని శాసనమున మధ్యాక్కర - ఇవియన్నీ జాతీయములైన దేశి తెలుగు గేయచ్ఛందములే అని స్పష్టపడినది. నన్నయ భట్టారకుడు తనకాలమున రాజాస్థానము లందును పండిత పరిషత్తు లందును గల సంస్కృత భాషాప్రాభవమును బట్టి తన భారతాంధ్రీ కరణమున గల సంస్కృత వృత్తములను శార్దూల మత్తేభ చంపకోత్పల మాలాదికములను తెలుగు పద్యములుగా అవతరింపజేసియు, సీసములను, తేటగీతి, ఆటవెలదులను, తరువోజలను అక్కరలను కందములను సందర్భానుసారముగా సంస్కృతచ్ఛందో రూపాలతోపాటు పడుగు పేకగా ప్రయోగించినాడు. ఈ తెలుగు దేశిచ్ఛందములన్నీ కూడా గేయములుగా పాడదగినవే అవిన్నీ. వాటికి నన్నయ భట్టారకుడు పద్యగౌరమునిచ్చి పండిత పరిషత్తులలో వాటికి స్థానము కల్పించి వాటి గేయత్వములోని సహజ లయను కొంతవరకు పరిమితము చేసినాడు. కర్ణాటక దేశమున నేటికిని సాగుచుండు గమక సంప్రదాయ కావ్యగానములు, మన దేశములోని పౌరాణిక సంప్రదాయ కావ్య గానములు ఆనాటినుండి అనూచానముగా వస్తూండినవే కావడంచేత తెలుగు పద్యమునకు రాగయుక్తముగా పాడే సంప్రదాయం ఏర్పడింది. అయితే చాళుక్య రాజసభలో మంత్రి పురోహిత పండిత పౌరాణికులతోపాటు ప్రథమ పంక్తిలోగాక, వైణికగాయకులకు నర్తకులకు వంది మాగధులతో పాటును నటవిటాదులతోపాటును ఐదారు శ్రేణుల కవతలనే గౌరవస్థానము. పద్యకవితతో పోల్చినపుడు గేయకవిత గౌరవం కూడా ఆనాడు అంతమాత్రమే. ఈ విషయము నేనొక సభలో చెప్పినపుడు శ్రోతలలోనుండి ఆరుద్రగారు రాజరాజనరేంద్రుడు చెల్లవ్వ అనే గాయక నర్తకీ మణిని గౌరవించి యిచ్చిన దానశాసన మున్నట్లు చెప్పినారు. అయినా ఆమెకు నన్నయాదులతో ముందరి పంక్తిలేదనీ, నన్నయాదులను దర్శించినప్పటి భుడి వేషముతో కాక రాజామెను వేరు శృంగారవేషముతో కల్పికొనియుండుననీ చెప్పినాను,

కాకతీయుల పాలనా కాలంలోను, రెడ్డిరాజుల పాలనాకాలంలోను ద్విపదకావ్యముల రూపమున దేశికవితోద్యమముతోపాటు దేశి సంగీత నృత్యరీతుల పునరుజ్జీవమునకు దోహదము జరిగినది. జాయపసేనాని గణపతిదేవుని కొలువులో గజసైన్యాధ్యక్షుడయ్యు నృత్తరత్నావళి, గీత రత్నావళి గ్రంథాలను సంస్కృతములో వ్రాసినను వానిలో దేశినృత్య సంగీతములకే విపులముగ లక్షణము చెప్పినాడు. ఆ తరువాత రెడ్డిరాజులలో కుమారగిరి, పెదకోమటి వేముడు, వెలమరాజులలో సర్వజ్ఞ సింగమనీడు ఆ దోహదమును తమ లక్షణ గ్రంథములద్వారాను, భరత, శార్ఙ్గదేవుల ప్రాచీన లక్షణ గ్రంథాలకు వ్యాఖ్యానములద్వారాను ఇతోధికము చేసినారు.

క్రీ। శ॥ 5, 6 శతాబ్దులవరకు రాజాదరము, ప్రజాదరమును పొందిన జైనబౌద్ధములు' కొన్ని నైతిక దౌర్బల్యములకు లోనయి ఆచార్యత్రయము (శంకర రామానుజ మధ్వాచార్యులు) వల్లభాచార్యులు మున్నగువారివల్ల శైవవైష్ణవ (ద్వైతాద్వైత) ప్రాదుర్భావరూపేణ వైదికోపనిషద్రూపమైన సనాతనధర్మము తిరిగి పాదుకొనన నారంభించినది. ప్రాచీన దేవాలయముల పునరుద్ధరణము, నూతన దేవాలయ నిర్మాణములు కొనసాగినవి. రాజపోషణము, ప్రజల భక్తి శ్రద్ధలను చూరకొన్న ప్రసిద్ధక్షేత్రములలో శ్రీశైలము, దక్షారామము మున్నగు పంచారామ శైవక్షేత్రములు, తిరుపతి, మంగళగిరి, అహోబిలము, సింహాచలము, శ్రీకూర్మము మున్నగు వైష్ణవక్షేత్రములు శివ విష్ణు భక్తితత్వసిద్ధాంతముల ప్రచారమునకు పట్టుగొమ్మలయినవి.

ఈ యుగములో భారతదేశమును ముంచెత్తిన భక్తిప్రవాహపు మొదటితల్లు ద్రావిడ దేశమందలి ఆళ్వారులను వైష్ణవభక్తులయు. నాయన్మారులను శివభక్తులయు భక్తిగీతములద్వారా ప్రసరించినది. మద్రాసులోని మైలాపురమునందు కపాలీశ్వరుని కోవెలలో ఏటేటా జరుగు అరవత్తుమూవరతిరునాళ్లు పాల్కురికి సోమన బసవపురాణమున చెప్పిన అరువదిమూవురు శివ భక్తులను గూర్చినదే. నమ్మాళ్వార్, పెరియాళ్వార్, తొండరడిప్పొడియాళ్వారు గోదాదేవి లేక ఆండాళ్ అను పన్నిద్దరాళ్వారుల వైష్ణవభక్తి ప్రవాహము రామానుజాచార్యుల చక్రాంకిత దిగ్విజయ యాత్రతోసహా మన ఆంధ్రదేశమునుకూడ ముంచెత్తినది. సింహగిరి నరహరి వచనములను పాడిన కృష్ణమాచార్యులు యతిరాజ రామానుజులకు ఇంచుమించు సమకాలికుడైన లేదా ఆ ప్రభావమునకు ఒకటి ఇన్నూరేండ్ల లోపున లోనయినవాడిని సూచించు ఐతిహ్యము లుండినవి. ఆచార్యత్రయము తమ భక్తితత్త్వ ప్రచారమును ప్రధానముగా తమ సంస్కృత రచనల ద్వారాను, పైగా ద్రావిడప్రబంధముల (నాలాయిరం) ద్వారాను సాగించిరి.

పశ్చిమ చాళుక్యరాజులలో సోమేశ్వరుడు మున్నగువారు రాజకుమారుల విద్యా పరిణతికొరకు వ్రాసిన సంస్కృతగ్రంథాలలో, ఏలలు, ధవళములు, చర్చరులు (జాజరులు) చిందులు, ఏకతాళములు, శరభలీలలు మొదలగు దేశిరచనలనుగూర్చి చెప్పినారు. అయితే వీర మాహేశ్వరులయిన బసవేశ్వరుడు, అక్కమహాదేవి, లోకసంగ్రహమునకు చెప్పినవి, భక్తి పారవశ్యముతో భగవంతునియెడల సతిపతిభావముతో చెప్పినవి అయిన వచనములు శైవ ప్రచారముతోపాటు ఆంధ్రదేశ భక్తకవులనుగూడ ప్రభావితము చేసినవి కన్నడ గేయకారులలో

శివగేయ తత్పరుడైన నిజగుణ శివయోగి, మధ్వయోగియైన శ్రీపాదరాయలు మన అన్నమాచార్యులకు కించిత్పూర్వులు.

రాధాకృష్ణ ప్రేమతత్త్వమును సంగీత నృత్యముల కవలంబనీయమైన సంపూర్ణ గేయకావ్యముగా రచించి, పూరీజగన్నాథ దేవాలయము, శ్రీకూర్మవిష్ణ్వాలయములు కేంద్రములుగా ఉత్కల వంగ మిథిలదేశములనేకాక, దక్షిణమున ఆంధ్రమునుండి కేరళరాజ్యము వరకు ప్రభావితము చేసిన భక్తియోగి, నాయికానాయక భావవిభావానుభవముల అతిరమ్య చిత్రణను అత్యంత ప్రామాణికుడుగా ఆలంకారికులచే మెప్పుగొన్న సంస్కృతకవి జయదేవుడు నన్నయ భట్టారకునకు ఇంచుమించు సమకాలికుడు. భాగవతపురాణమందలి కృష్ణగోపీ ప్రణయతత్త్వ ప్రచారము రామానుజాచార్యులతోగాని, కొంచమటో ఇటోగాని, తొలుత ఆంధ్రదేశీయుడే అయిన వల్లభాచార్యులద్వారా ఉత్తరభారత దేశమును ప్రభావితముచేసి, మధుర, బృందావన, ద్వారకలకు పుణ్యక్షేత్రములుగా ప్రాముఖ్యమిచ్చినది. వ్రజభాషలో (హిందీ) కృష్ణభక్తి యాలంబనముగా కొన్నివందల కీర్తనములు రచించి, తన గేయములను గానము చేయునపుడు బాలకృష్ణుని దివ్యసుందర విగ్రహముల నర్తించుచుండినట్లు ప్రసిద్ధిని పొందిన మహాభక్తుడు సూర్ దాసునకు దీక్షనిచ్చిన గురువు వల్లభాచార్యులే! ఈయన ప్రాయశః అన్నమాచార్యులకు అధమము ఏబది ఏండ్లు అద్యతనుడే! జన్మతః ఆంధ్రదేశీయుడైన వల్లభాచార్యుడు ఉత్తరాదిని అందును గుజరాతులో ఆచార్యపీఠము స్థాపించినాడు. ఈనాటికి ఈ పీఠమునకు చెందిన గురువులు తెలుగుదేశము నుండియే వధువుల నేరికొందురు. వారికి వివాహము వర్జితము కాదు. లీలాశుకుడుగాను బిల్వమంగళుడుగాను (ఆంధ్రదేశమున చింతామణి వేశ్యనుగూర్చిన నాటకములో) ప్రఖ్యాతుడైన భక్తయోగి కూడ ఉత్కల మహారాష్ట్రములను ఆంధ్ర కర్నాటకములను దక్షిణమున కేరళవరకును ఈ భక్తుడు మా దేశీయుడే అనిపించునంతటి మహిమాన్వితుడైనవాడు, ఆయన శ్లోకమొకటి :

యం శైవాస్సముపాసతే శివ ఇతి బ్రహ్మేతి వేదాంతినో
బౌద్ధాబుద్ధ ఇతి ప్రమాణపటవః కర్తేతి నైయాయికాః !
అర్హన్నిత్యథ జైనశాసనరతాః కర్మేతి మీమాంసకాః
సోఽయం నో విదధాతు వాంఛితఫలం శ్రీదేవకీనందనః ॥

క్రీస్తుశకాదిలోనో కించిత్పూర్వమో ప్రతిష్ఠాపన పొంది, ద్రావిడ దేశపు తొల్కాప్పియం, సంగమకాలకవుల స్తుతులనుపొంది పొయిఘైయాళ్వారుచేతను, పేయాళ్వారు చేతను హరిహరమూర్తిగను, కొందరితర భక్తులచేత ఇళంగుమరణ్ గాను కీర్తితుడై, విశిష్టాద్వైతాచార్యుడైన రామానుజాచార్యులచేత శ్రీమహావిష్ణు ప్రతిమూర్తిగా ప్రకటితుడైన తిరుమల శ్రీనివాసు వేంకటేశ్వరుడు పై బిల్వమంగళసంస్తుతికి నాటినుండి నేటివరకును అక్షరాలా సాక్షీభూతుడు.

నారాయణసూరి అక్కమాంబలకు ఆ దేవుని వరప్రసాదమున జన్మించిన మన అన్నమయ్యా కూడా తన పదునారవయేట తిరుమలను చేరుకొని స్వామికి సంకీర్తనల ద్వారా కైంకర్యముచేయ నారంభించిన తొలిదశలో చెప్పిన ఒక సంకీర్తనయందు ఇట్టి సంభావనమే కన్పించును.

ఎంతమాత్రమున నెవ్వరు దలచిన నంతమాత్రమే నీవు
అంతరాంతరములెంచి చూడ పిండంతె నిప్పటియన్నట్లు ॥
కొలుతురు మిము వైష్ణవులు కూరిమి తో విష్ణుండని
పలుకుదురు మిము వేదాంతులు పరబ్రహ్మమనుచు ॥
తలతురు మిము శైవులు తగిన భక్తులను శివుడనుచు
అలరి పొగడుదురు కాపాలికులాది భైరవుడనుచు ॥
సరినెన్నుదురు శాక్తేయులు శక్తిరూపు నీవనుచు
దరిసెనముల మిము నానా విధులను తలపులకొలదుల భజింతురు
శ్రీ వేంకటాపతి నీవైతే చేకొనియున్న దైవమని
ఈవలనే నీ శరణనియెద నిదియే పరతత్వముకు ॥

అన్నమాచార్యులకు సంస్కృతాంధ్రములలో పండితుడైన తండ్రి నారాయణసూరి నుండి ఉభయభాషలలోను తగినంత వాల్లభ్యము లభించెనని ఆయన రచించిన తొలి సంకీర్తనములే చాటగలవు. సంస్కృతములోనను, ఆంధ్రములోనను కావ్యములు ధారాళముగా చెప్పగల శక్తి కూడ ఆ వరప్రసాదకి కలిగినట్లు ఆయన కర్తృత్వమున వెలువడిన శతకములు— ఇత్యాది గ్రంథములనుబట్టి స్పష్టము ఆయన సంకీర్తన రచనములే తన జీవితక్రియాకలాపముగా స్వీకరించుటకు పనిచేసిన కారణములను ఉద్బోధకములను తెలియవలెనంటే అతడు షోడశవర్ష వర్ధమానుడగుచుండునాటి సాహిత్యసంగీత వ్యాసంగములెట్టివో పరిశీలింపవగును.

ఆ నాటికి సంగమరాజులలో ఇమ్మడి దేవరాయల ఆస్థానము సంస్కృతాంధ్ర కర్నాటక ద్రావిడ కవిపండితులతోడను రాయబయకారులతోడను పాండిత్యస్పర్ధలతోను ప్రఖ్యాతమైయుండెను. రెడ్డిరాజుల విద్యాధికారియైన శ్రీనాథకవిరాజు కవితాపాండిత్య ప్రదర్శనముచేసి, అరుణగిరినాథడిండిముడను దాక్షిణాత్యసంస్కృత పండితునోడించి, కవిసార్వభౌమబిరుదమును, దీనారటంకాల కనకాభిషేకమును పొందినది అన్నమయ్యా పదునారేడ్ల వయసుననుండగా! అంతకు ఒక శతాబ్దము ముందు జరిగిన గాథగా చెప్పుకొనదగినది. రాయబకారుడును, శార్ఙ్గదేవుని సంగీతరత్నాకరమునకు కళానిధియను వ్యాఖ్యానము రచించిన చతురకల్లినాథపండితుడు ఇమ్మడి దేవరాయని ఆస్థానవిద్వాంసుడే రాజసభలలో సంగీతవిద్యా ప్రదర్శనములలో రసహీనములు, రాజస్తుతులు అర్థహీనములైన తేనకపాటకములతో (తరానా తిల్లానాలవలె) కూడిన ధ్రువపదగానములలో (నేటి రాగం తానం పల్లవి వంటివి)

స్పర్ధలు జరుగుచుండెడివి. లక్షణగ్రంథములు సంస్కృతములోనే రచించిరి. వాటి లక్ష్యములు సంస్కృతభాషలో ఉండినవే గౌరవబహుమానపాత్రములు. తత్సమకాలికుడైన రాచకొండ వెలమరాజు సర్వజ్ఞసింగమనీడు రసార్ణవసుధాకరమను అలంకారగ్రంథమును శార్ఙ్గదేవుని సంగీత రత్నాకరమునకు సుధానిధియను వ్యాఖ్యానమును రత్నపాంచాలికయను నాటకమును సంస్కృతమునందే రచించెను. శ్రీనాథుడా రాజు సన్మానమును కూడ పొందినవాడు. చాటువులలో ద్విపదకవితను ఒకచోట దూషించిన శ్రీనాథుడే రాజపోషణ కోల్పోయిన వెనుక పల్నాటి వీరచరిత ద్విపదలో వ్రాసి దేశినాయకులకు గురువైనాడు. రెడ్డిరాజులుగాని, వెలమరాజులు గాని, విజయనగరరాజులుగాని వసంతోత్సవములు జరుపుచుండినట్లు వారి కంకితములైన ప్రబంధములలో మనకు కనబడును. వాటిలో పేరణి, గొండ్లి, కోలాటము, గొబ్బి, చిందువంటి దేశినృత్యగానములు ప్రదర్శితములయ్యేవి.

దైవక్షేత్రములలో బ్రహ్మోత్సవములు, వసంతోత్సవముల వంటివి, నిత్యోత్సవములు జరుగుట ఆనాడు నిత్యకృత్యముగానుండెను.

రాజాస్థానము లాధారముగా రాజనర్తకులు, దేవాలయములనంటిపెట్టుకొని దేవదాసీ నర్తకులు అక్కడా ఇక్కడా ఆయా ఉత్సవాలలో రాజులకు, పండితులకు ఆదరపాత్రము లయిన సంస్కృత రచనలతో రాజాస్థానములందును, ఊరును పేరునులేని దేశికవుల గేయ రచనలను దేవోత్సవాలందును, జాతరలందును ప్రదర్శించెడివారు. రాజాస్థానములందలి రచనలలో అందరకు అర్థముకాని సంస్కృతమో లేదా, ఏ ఇతివృత్తమును లేక రాజస్తుతి బిరుదములతోకూడిన సలాము, పరాకుశబ్దములవంటి ఢేంకీ, ఝోంబడ, ప్రబంధములు ప్రదర్శించెడివారు. రాజనర్తకులను దేవదాసీలను వదలివేసి, తమ నటబృందము నిస్త్రీకముగా నుండవలెననియు, స్త్రీ పాత్రములనుకూడ పురుషులే ధరింపవలెననియు నిర్దేశించి, యక్షగానముల ద్వారా శృంగార, భక్తిరసముల పోషించు ప్రదర్శనములద్వారా కృష్ణభక్తి ప్రచారము చేసిన వారిలో కూచిపూడివారి గురువైన సిద్ధేంద్రయోగియు, ఆయనకు గురువుకాని, శిష్యుడుగాని లేదా ఆయనతో అనన్యుడుగాని అయి ఉండునని నేను ఊహించిన కృష్ణలీలాతరంగిణీ సంస్కృత యక్షగానకర్త శ్రీ శివనారాయణతీర్థులూ, ఆయన దక్షిణమున తంజావూరుకు వలసపోయిన వెనుక ఆయన మార్గమునే అనుసరించి తెలుగు యక్షగానములు రచించి ప్రదర్శించుచు నేటికిని వారసులమగన్న మేలటూరి భాగవతులును అతి ముఖ్యులని చెప్పవలెను.

అమేయమూ అపూర్వమూ అయిన సర్జనశక్తి, కళాశిల్పదృష్టి, రసభావస్పందన కలిగిన మన అన్నమయ్య తల్లి ఉగ్గుపెట్టిననాడు బాలకునిగా తన్ను అలరించిన దేశిపాటలలోను తాళ్లపాక, ఊరుటూరు, మండెముపల్లి మున్నగు గ్రామములలోని జాతరలలో పల్లెటూరి జనము ప్రదర్శించు బయలాటలలోను యక్షగానములలోను తాను విన్న దేశిగేయరీతులలోను ఎంతయో కొలలేని తీపి తోచినది. ఆ తీపి అక్షరబద్ధము చేయుటకే తాను వరప్రసాదియై జన్మించినట్లు చిన్ననాడే తనకే తెలియని ఒక ఆవేశము పూనియుండును. ఆ విధముగా తాను తన చుట్టూ

వినబడుచుండెడి రాగములలో తాళగతులలో ఆ దేశిగేయ రీతులలో పాటలను కూనిరాగములలో పాడుకొన మొదలిడినాడు. తల్లిదండ్రులును, అన్నవదినెలును తనకు ఒప్పగించిన ఇంటిపనులు పొలముపనులు ఆ కూనిరాగములకు ప్రతిబంధకములుగా ఉండేవి ఎందుకని? అవి వట్టి కూనిరాగములు కావు తమ ఇలవేలుపైన వేంకటేశ్వరునిపై (త్యాగయ్యకువలెనే) తల్లిపూజామందిర సన్నివేశములలోనే తనలో అంకురారోపణ జరిగిన భక్తి బీజములు నానాటికి దోహదము చెందినవి. ఒకనాడు ఇంటివారి పశువులను వదలిపెట్టి తిరుపతి కొండకు ఆయనను అశరీర శక్తివలె లాగుకొనిపోయినది. సెలయేరుగా ప్రారంభించిన సంకీర్తన రచన నదయై, మహానదియై, వెల్లువయై విస్తృత జలపాతముగా వర్ధిల్లినది ఆయనను సంకీర్తన పితామహునిగా చేసినది.

ఇట్టి సంకీర్తనములు కోవెల తోటలోను, రాజు కొలువులోను ఇదివరకు ఎవ్వరూ పాడలేదు. ఇవి దేశీయములైన ప్రజల మాతృభాషలోనివి. పండుగలలోను, తిరునాళ్ళలోను, వినబడే పాటలలో కనబడే శిల్పలోపముగాని, భాషా దౌర్బల్యముగాని చౌకబారుతనముగాని వీనిలో లేవు. ఇవి పల్లెజనమునకును, పట్టణవాసులకును కూడా, కోవెల వైదికులకు, రాజసభాసదులకు కూడ పండితపామరుల కిరువురకును తమ సొంత కాణాచియనే భావమును కలిగించి మెప్పు పొందవలెనంటే వీటికొక లక్షణము తయారుచేయవలెను. పండితులౌనని తలల నూపుటకును, తదితరులు ఆ విధమైన కళాసృష్టి ననుసరించుటకును లక్షణమును చేయవలెను. ఆది భరతుడు మొదలుకొని, మతంగుడు మున్నగు ఆయా యుగముల సంగీతలక్షణ కర్తలు పాట లేక పదము లేక గీతి ఏల అనుదానికి ఏ విధముగా లక్షణము చెప్పిరో అదే విధమున చెప్పవలెను. సంస్కృతమునైన, ప్రాకృతమునైన, దేశభాషనైన పదము రచింపవచ్చునని దానికి రాజాస్థానములలో సాహిత్య గౌరవమూ సంగీత సభామర్యాదా, ఆలయములలో, తిరునాళ్లలో దైవపూజార్హతా సంకీర్తన ప్రశస్తి అప్పుడుగాని లభింపదు - అనితోచి అన్నమాచార్యుడు సంస్కృతమున సంకీర్తన లక్షణము రచించెను. ఇప్పుడు మనకు ఈ గ్రంథము లభింపకపోయినను ఆయన మనుమడు చినతిరుమలయ్య చేసిన ఆంధ్రీకరణముద్వారా ఆయన చెప్పినదంతయు మనకు దొరకుచున్నది.

సాహిత్యపరులయిన ఛందోగ్రంథకర్తలు లక్షణము చెప్పిన రగడలు, ద్విపదలు, షట్పదులువంటి దేశిఛ్ఛందోరీతులలోని మాత్రాగణముల లెక్కలతో కూర్పుతో అన్నమయ్య గేయముల ఛందోవిశిష్టతను కొలవ యత్నించి లాభములేదు. తన నాటికి ప్రచారములో నుండిన (పామరజన వ్యవహారములోని) గేయ రీతులను, సాహిత్యపరుల ఛందోరీతులను మించిపోయి సాగినది - ఆయన గేయ ఫణితుల సృష్టి. పంక్తియంతయు అక్షరములతో నిండిన రగడల కంటె - అన్నమయ్య గేయములలోని గానానుకూలతయు శబ్దగుచ్ఛముల నడుమ రాగానుకూల విశ్రాంతులు తాళములో ఉసిలో అందుకొను అందములూ అనేకము!

నాట్యశాలలో దేశిపద్ధతిని గానముచేసే 'మొగవరి' అను ఏకధాతు ప్రబంధమును గురించి అన్నమయ్య సంకీర్తన లక్షణమున చెప్పినాడు. పాటలో రెండు పంక్తులో నాలుగో ఎనిమిదో పంక్తుల సాహిత్యముండి, ఆ ఒక్కొక్క పంక్తినీ ఒకే రాగవరుసలో పాడే గేయం ఏకధాతు ప్రబంధం. అటులే ద్విధాతు ప్రబంధం రెండు పంక్తుల సాహిత్యంలో ఒక పంక్తిలో రాగం ఆరోహిగా సాగితే రెండో పంక్తిలో అవరోహిగా పూర్తి అవుతుంది. త్రిధాతు ప్రబంధములోని పల్లవిలోని ఒక విన్యాసముతో సాగి అనుపల్లవికి తద్భిన్నముగాను, చరణము అను మరి రెండు పంక్తుల సాహిత్యమునకు రాగవరుస ఆ రెండు విన్యాసముల కలగలుపుగా సాగి పల్లవితో తిరిగి తిరిగి ముగింప వీలుగానుండును ధాతువుల-రాగవిన్యాస విభాగములు మూడే అయినను మాతు నిర్మాణములో చరణములుగా సాగురవి రెండు పంక్తుల విభాగములుగా గాని, నాలుగు పంక్తుల విభాగములుగా గాని సాగుట సామాన్యము.

సంకీర్తన లక్షణములో అన్నమయ్య తెలుగు దేశిగేయముల వివిధ రీతులను గూర్చి చెప్పుచు (చినతిరుమలయ్య అనువాదమున)

> "సరగున్ వృత్తము జాతియంతయు చతుష్పాదద్విపాదాకృతిన్
> వరసంకీర్తనముల్ తదాకృతులనే వర్తించు మానంబుతో
> దరువుల్, జక్కులరేకు, లేలలును, నిద్ధంబైన గొబ్బిళ్ళు, భా
> సుర వాక్యంబులు, చందమామ పదముల్ శోభిల్లునందంబులై"

అని వ్రాసినాడు.

అంటే ఉత్సాహ, సుగంధి, మత్తకోకిల, పంచచామరము, కవిరాజ విరాజితము, క్రౌంచపదమువంటి గేయశుద్ధిగల లయాత్మక సంస్కృత వృత్తములును, కందములవంటి జాతి చ్ఛందస్సులూ సంకీర్తనముల కుపయోగ్యములనియు, అవికాక దేశితెలుగు గేయరీతులలో దరువులు, జక్కులరేకులు, ఏలలూ, గొబ్బిళ్ళూ, చందమామ పదములు మున్నగువానిని యక్ష గానములలో ప్రయోగింపదగుననియు చెప్పినాడు. వీటికి రెండేసి పాదములుండవలెనని తరువాతి పద్యము చెప్పును ;

> దరువు వాక్యంబు, అర్ధచంద్రిక పదంబు
> ఏలపాటయు గొబ్బిళ్ళు నింపులైన
> చందమామ పదంబులు జగతి పాద
> యుగళముగ బహుజన సంప్రయుక్తిబరగు !

ఆ తరువాత ఈ గేయములలో ప్రయోగింపదగిన భాషను గురించి

పురుషోక్తి సంస్కృతంబును
తరుణీవాక్యమున ప్రాకృతము నీచవధూ
పరిభాష నితరభాషలు
పరగినక్రియ నుచితభాష పదముల చెల్లున్.

సంస్కృతనాటకాలలో పురుషులకు సంస్కృతము, స్త్రీలకు ప్రాకృతము, నీచస్త్రీ పాత్రాదులకు అపభ్రంశము మొదలైన ఇతర ప్రాకృతములను వాడియుండినట్లు, యక్షగానముల లోని దరువులలోను శృంగారకీర్తనలలోను పురుషపాత్రలకు గ్రాంథికమును, స్త్రీపాత్రలకు మృదువైన గ్రామ్యభాషను, చెంచులు, ఎరుకులు మొదలయిన ఆటవిక పాత్రలకు వారికి సహజమైన మిశ్రితములయిన యాసభాషను వాడవలెనని శాసించెను. ఆయన పదాలలో పురుషుడెప్పుడూ శ్రీవేంకటేశ్వరుడే కనుక ఆయనకు గ్రాంథికమే వెంకన్నయినా తిమ్మన్నయినా కృష్ణుడైనా ఆయనయే. ఆయనతో సంవాదముచేసే గోపికలకు, చెంచెతలకు మిశ్రితమాండలికాలు అలమేలుమంగా, లక్ష్మి మున్నగు స్వీయా, సామాన్య, పరకీయా నాయికలకు వారి వారి పాత్రలకుచితమైన యాసతోకూడిన జానుతెలుగు!

ఏలపదము లక్షణమిట్లు నిర్వచించెను :—

"నాయకాహ్వానపూర్వమై నయముగలిగి
మ్లేచ్ఛపరిభాషదగి రాగమిశితమైన
'యేలపాట' పదంబునా నిలజెలంగు
మహిత నాయకసంబుద్ధి మహితమగుచు"

ఇటీవల (మార్చి 78లో) శ్రీ శ్రీనివాసులుశెట్టిగారి కూర్పుద్వారా ప్రకటితమయిన అన్నమయ్య సంకీర్తన సంపుటిలోని ఒక ఏల :

మేడలెక్కి నిన్నుచూచి, కూడేననే యాసతోడ
వాడుదేరి ఉస్సురంటిరా (ఓ) వేంకటేశ
యాడనుంటివిందాకానురా!
పిక్కటిల్లు చన్నులపై, చొక్కపు నీ వుంగరము
గక్కననేసద్దుకొందురా, (ఓ) వేంకటేశ
లక్కవలె ముద్రలంటెరా!

నే నెరిగిన యాలపాటలందచ్చముగా నిదే ఛందము. నాయక సంబోధనమునకు 'ఓ' చేర్చినా పాటకు అందమే.

అన్నమయ్యగాని, ఆయన కుమారుడు పెదతిరుమలయ్యగాని, మనుమడు చిన తిరుమలయ్యగాని శృంగార సంకీర్తనములు, అధ్యాత్మ సంకీర్తనములతోపాటు ఇతర గ్రంథములు కూడ—పద్య కావ్యములను ద్విపదకావ్యములను రచించిరి. వీరి అధ్యాత్మపదములకు వైరాగ్య పదములను వ్యవహారముండినను వీరు జీవితమునుండి 'హాయిదొలగిపొయ్యే' వైరాగ్యమునూ సన్యాసమును స్వీకరింపలేదు, బోధింపనూలేదు. వీరి శృంగార సంకీర్తనములు కేవలూహాజనితములుగాగాని, అలంకారసూత్రలక్ష్యప్రాయములు మాత్రముగా గాని తీసికొనరాదు. అన్నమాచార్యునే తీసికొని పరిశీలింతము. ఆయనకు పదునారేండ్లు దాటిన వెంటనే భక్తిలోను సంకీర్తన పరతలోను నీతడే తోవపట్టిపోవునో అను భయముచేతనో యేమో అక్కలమ్మ, తిరుమలమ్మ అను ఇద్దరక్కచెల్లెండ్ర నొకేసారి పెండ్లిచేసి ఆయనను తొడ్తోనే దక్షిణనాయకుని చేసి వైచినారు తన తలిదండ్రులు. ఆయన సంకీర్తనపరత మొక్కవోలేదు. ఇతోధికదోహదమే జరిగినది. అధ్యాత్మ సంకీర్తనములకంటె శృంగార సంకీర్తనములే యిను మిక్కిలిగా ఆయన రచించుట కిది కారణము కాదనడానికి వీలుకనిపించదు. నరపతిస్తుతి తాను చేయుటయందు పరాఙ్ముడేకాని ఆయన తన సంకీర్తనములయెడలను, శ్రీ వేంకటేశ్వరభక్తి ప్రచారము నెడలను భక్తిగౌరవములతో తన్ను గురువుగా కొలచిన సందర్భమున నరపతులస్తుతి తాను కైకొనుటయందు పరాఙ్ముఖుడు కాలేదనుటకు మొదట టంగుటూరు పాలకుడయిన సాళ్వ నరసింగరాయని గౌరవమునకు పాత్రుడయి, ఆయన భక్తిగౌరవములు పొందుటయే తారుకాణ! ఆ తరువాత పెనుగొండ పాలకుడయిన శ్రీ నరసింగరాయలన్నమాచార్యులకు రాజగురుపీఠమే ఇచ్చుటయు, తన్ను నాయకునిగా చేసి కీర్తనల రచింపుమనగా నాయన తిరస్కరించుటయు, శృంఖలాబద్ధుడగుటయు, కారాగారమున అన్నమయ్యగారి సంకీర్తన మహిమచేతనే (సంకెలబెట్టినవేళ) ఆయన శృంఖలా విముక్తుడగుటయు ఈ గాథ అంతయు ఆయన చరిత్రమున ప్రసిద్ధమయినదే కదా! సరే! రాజుకోలు వాయనకు స్వాధీనము. తానున్నచోటను, తిరిగిన క్షేత్రములందును దేవళముల కొలువులన్నియును ఆయన సంకీర్తనములకు పరవశములే కదా! ఆనాడు రాజనర్తకలకేమి, దేవదాసినులకేమి కొదువలేదే! ఆయన శృంగారసంకీర్తనలకు, సంవాదగీతులకు, ఉత్సవ సంప్రదాయకీర్తనలకు, నిత్యసంకీర్తన సేవలకు, ప్రభాతసేవనుంచి ఏకాంతసేవ వరకు వారి పదములకు సాభినయముగా నర్తనముసేయని శిష్యురాండ్రెవరైనా మిగిలియుందురా అని తోచును. తామరాకుపై నీటిబిందువులై జీవితము నంటిపెట్టుకొని యుండుటలోని ఆయన వైరాగ్యతత్త్వము కాని అధ్యాత్మతత్త్వము కాని ఇవియే! తలిదండ్రుల శృంగారమును వర్ణింతురాయని ఏ లక్ష్మీభక్తుడో విమర్శించిన విమర్శించుగాక! కాళిదాసమహాకవి నాటినుండి ఏ కవిగాని, ఏ శిల్పిగాని, ఏ కళాజీవిగాని, భారతీయుడైనగాని సనాతన శిల్పసంప్రదాయమిదే కదా. దేవాలయ శిల్పముల మాట ఏమి? భారతీయ సనాతన శిల్ప కళాసాహిత్యప్రామాణిక సంప్రదాయముల ననుసరించి శ్లీలాశ్లీలముల నంటని హద్దు ఇదీ అని మా సిద్ధాంతము. (This is what I call the limit of ancient Indian Permissiveness in art and literature).

గార్లపాటి లక్ష్మన్నగారి యాగంటివారి ఏలలనే యాగంటీశ్వరపదములు అన్నమయ్య పదములకు పూర్వపువని శ్రీపాద గోపాలకృష్ణమూర్తిగారును, శ్రీ యల్లంపల్లి శరభయ్యగారును అభిప్రాయపడినారు గాని, భాషాబంధమునుబట్టి అవి సమకాలికములో ఇటీవలివో కావలెనని మా ఆంధ్రవాగ్గేయకార చరిత్రమున మేము చెప్పిన దానినే సమర్థించి, శ్రీ వేటూరి ఆనంద మూర్తిగారు ఒక కన్నడ గ్రంథమున నీ యిరువురు సమకాలికులయినట్లును, శివవైష్ణవ పారమ్యమునుగూర్చి వివాదమునకు ఢీకొనినట్లును, అందు లక్ష్మీభక్తుడే (స్వర్ణకారుడైన లక్ష్మయగారే) శివపారమ్యమును స్థాపించినట్లును ఒక శైవగ్రంథమున వ్రాసియున్నట్లు తమ పరిశీలన గ్రంథము ద్వితీయ సంపుటిలో చెప్పినారు. ఈ విధముగ ఏకపక్షనిర్ణయ మెప్పుడును పక్షపాతరహితము కాదు. చివరికి ఆ పాటలను ఈ పాటలను పరిశీలించి చేసిన మా నిర్ణయమునే మా సోదరులు ఆనందులు సమర్థించినారు

ఈ సంకీర్తనాచార్యుడు, పదకవితామార్గదర్శి, తమ తరువాతి సంగీతసాహిత్యపరులకు నాలుగుత్రోవలు దిద్దినట్లు మేము మా వ్యాసములలో పలుసార్లు చెప్పినాము. ఈయన శృంగార కీర్తనపంక్తి క్షేత్రయాది పదకర్తలకు మార్గమును చదునుచేసినాడు. ఈయన అధ్యాత్మ సంకీర్తన ధోరణి అధ్యాత్మరామాయణ కీర్తనలకు, భద్రాచల రామదాస సంకీర్తనలకు, దేశములోని అసంఖ్యాకములైన దేవాలయ మూలవిరట్టులకు నిత్యకైంకర్యమునకు గాను సంకీర్తన రచయితలగు వాగ్గేయకారులకు దారితీసినవి. ఈయన దారిచూపిన వెనుకనే, కందుకూరి రుద్రయ్య తరువాతి కవులు, తంజావూరి కవులు వీధినాటకమాత్రముగా ప్రదర్శితమగుచుండిన యక్షగానములకు సాహిత్యగౌరవము కలుగునట్లు స్వీకరించి రచింపనారభించిరి. నాలుగవదారి లక్షణగ్రంథరచనము స్వరమేళకళానిధికర్త రామామాత్యులూ, సంగీతసుధ రచించిన గోవింద దీక్షితులూ చతుర్దండిప్రకాశికా నిర్మాత వేంకటమఖి వీరెవ్వరూ ఆ దారిని స్మరింపలేదు. ఆయన వేంకటేశ్వరుడే నాయకుడుగా స్వామికే అంకితముగా కూర్చిన రచనలలో ఎన్ని విధముల ఇతివృత్తములు? అలంకారశాస్త్రములో చెప్పిన నాయికానాయక భేదములన్నియు కలిపినా ఈయన చూపినన్ని నాయికానాయక భేదములను, అవస్థాభేదములను పూర్తిగా కప్పినట్లేనా?

స్త్రీపాత్రములు పాడుకొనేవి, పురుష పాత్రములు పాడుకొనేవి, సంవాదగీతలు, శిశులీలాపదాలు (బాలకృష్ణలీలలు) స్వామివారి వేరు వేరు దైనందిన సేవకులకు బ్రహ్మోత్సవ గరుడోత్సవాదులకు, ఉత్సవానంతరం, విచ్చేసినవేళ్ళలకు వీడ్కోలుపులు, ఎన్నో తాత్త్విక కీర్తనలు, లౌకిక వ్యవహార చర్చలు, రాజకీయ సాంఘిక విమర్శలు నీతి నియమాలు, ఏలలు, జాజరలు, వెన్నెలపదాలు, లాలిపాటలు, శోభనాలు, మేలుకొలుపులు, దంపుళ్ళు, నలుగులు, కూగూగులు, చాంగుభళాలు, తందానలు, ఉల్లోనేరేళ్లు ఇత్యాదులుగా అన్నమయ్యనోట తెలుగుపాట విశ్వరూపము తాల్చినపుడు ఆయనను మహాకవి అనుటకు వితర్కమెందుకు?

బహమనీ రాజ్యపుసుల్తానులు విజయనగర రాజులతో కయ్యములు వియ్యము కూడ చేసిన ఘట్టములు చరిత్రలో నడచుచుండిన రోజులవి. అంతొక యుద్ధమిమ్మడిదేవరాయలపై ఒక

సుల్తాను నడిపించిన కారణము కవ్వాలీ పాడే భక్తగాయక బృందమును విజయనగర చక్రవర్తి సరిగా గౌరవించక పోవడమే అంతకుముందు గజనీ ఘోరీల దండయాత్రలో ఉత్తరభారత సంగీతములో కలిగిన మార్పులు దక్షిణభారతమును నేమాత్రము కదపలేదని కొందరు సంగీత చరిత్రకారులు ఊహించుకొనుటకద్దు. అల్లావుద్దీన్ ఖిల్జీసేనాని మాలిక్కాఫుర్, మహమ్మద్‌బిన్ (పిచ్చి) తుగ్లకూ, ఆ లోపమును తీర్చి, దేవగిరి మొదలయిన దక్కను రాజ్యములను, హొయిసలులను నాశము చేసినారు విజయనగర సామ్రాజ్యోద్భవమే ఆ తళ్లునుండి తేరుకొనుట. ప్రతిష్ఠాపన యశస్సుపొందిన విద్యానాథుడు తన కాలమునాటి సంగీతమును జాతిమతవివక్షలేకుండా పరిశీలించి అప్పటికి ప్రయోగ సంగీతపద్ధతులనుబట్టియే తన సంగీతసారమను లక్షణ గ్రంథమును రచించెను. హెజ్జజ్జి యను పారశీక రాగము విద్యారణ్యులనాటినుండియు దక్షిణభారతమున ప్రచారముపొందినట్టిది; అన్నమయ్యగారు వాడిన నూరు నూటయేబది రాగములలోను చేరినది.

పదకవితాపితామహుడైన అన్నమాచార్యులకు కర్నాటక సంగీత పితామహుడైన పురందరదాసులు సమకాలికుడును వయసులో కొంచెము పిన్నయును. వారిరువుర సమావేశమును గూర్చి మనుమడు తిరుమలాచార్యుడు తాను వ్రాసిన (తాతగారి) అన్నమాచార్య చరిత్రమున వర్ణించెను. ఈ తిరుమలాచార్యుడును, పురందరదాసును తోడ్పడగా అచ్యుత దేవరాయలు నేటి కర్నాటక సంగీత ప్రాథమికపాఠ సరళికి అంకురారోపణ చేసినట్లు సంగీత పరిణామ వేత్తలు ఊహింపవచ్చునని సోదరుడు ఆనందమూర్తి వ్రాసినారు.

మన సాహిత్య విమర్శకులు సామాన్యముగా గేయకవిని కవియనుటకే సంకోచింతురు. మహాకవియను టెక్కడిది. రవీంద్రనాథఠాకూరు మౌలికముగా వంగభాషలో గేయకవియే, గాయకుడు కూడను. ఆయన రచనలు కొన్ని మాత్రము ఎంచి ఆంగ్లీకరించి పంపగా వాటినిబట్టి ఆయనకు నోబెల్ మహుమతియిచ్చి విశ్వకవి పదమిచ్చినారు. ఆయన నేమాత్రము తగ్గించుటకు కాదుగాని, ఆయనకంటె ఎక్కుడుగా తెలుగుదేశపు జీవితమును, తెలుగు జీవితపు ఆట పాటలను సుఖదుఃఖాదికములను తెలుగు పడుచుల ఆశలను స్వప్నములను, వలపు ఒద్దికలను తెలుగు ప్రేమికుని శృంగార వీరత్వమును కూలంకషముగా ప్రదర్శించిన వాగ్గేయకారుడైన మహాకవి మహాగేయకవి అన్నమాచార్యుడు. అన్నమాచార్యుడు నారుపోయని తెలుగు గేయ క్షేత్రమున క్షేత్రయ్య పదోద్యానముగాని, త్యాగరాజ కీర్తనా బృందావనముగాని ప్రభవించెడివికావు అంటే ఎంతమాత్రము అతిశయోక్తి కాదు.

మా సోదరుడు విఖ్యాత సంగీత విద్వాంసుడు కళాప్రవీణ మంచాళ జగన్నాధరావు గత ఇరవైఐదు సంవత్సరాలుగా ఆకాశవాణి ప్రసారాలలో భక్తిరంజని, సంగీత రూపకాలు,

సంచికాకార్యక్రమాలు మొదలుకొని అనేక రకాలుగా అన్నమాచార్యులవారి అధ్యాత్మ, శృంగార సంకీర్తనలకు వరుసలు కట్టి ప్రచారంలోనికి తెచ్చిన కీర్తనలతోపాటు అప్పుడప్పుడు వెలువడుతున్న క్రొత్త సంపుటాలనుండి కొన్ని క్రొత్త కీర్తనలను పరి స్వరపరచి యివన్నీ యీ సంపుటిలో చేర్చి సర్వాంగ సుందరంగా అచ్చొత్తించగలగడం చేత అతడు అశేష సంగీతాభిమానుల, సంగీత విద్వాంసుల అమేయమైన కృతజ్ఞతకు పాత్రుడు కాగలుగుతున్నాడు. అతనిని హృదయపూర్వకంగా ఆశీర్వదిస్తున్నాను.

బాలాంత్రపు రజనీకాంతరావు.
Special Officer,
SRI VENKATESWARA KALAPEETHAM
TIRUMALA TIRUPATHI DEVASTHANAM
TIRUPATHI

9, J. O. QUARTERS
TIRUPATI

ప్రస్తావన

శ్రీ వేంకటేశ్వరునికి ప్రియభక్తులైన తాళ్ళపాక వారిని గురించి సుమారు 30 ఏండ్ల క్రిందట తొలిసారిగా విని, వారి రచనలలో గల విశేషములను తెలుసుకొన ప్రయత్నించితిని. తిరుమల తిరుపతి దేవస్థానముల వారు, తాళ్ళపాక వారి రచనలను రాగిరేకుల నుండి ఉద్ధరించి గ్రంథములుగా వెలువరించుటకు పూనుకొనిరనియు, ఒకటి రెండు భాగములు అచ్చైనవనియు తెలిసినది. అప్పటి నుండి దేవస్థానములవారు ప్రకటించుచున్న గ్రంథముల యందలి గీతములు అనువగు రీతిని స్వరపరచి ఆయా సందర్భములలో ఆకాశవాణి నుండి ప్రసారము చేయుచు అన్నమయ్యవారి ప్రతిభావైభవముల నర్థము చేసుకొనుటకు ప్రయత్నములు చేయుచునే యుంటిని

తొలిసారిగా అన్నమయ్యవారిని గురించి బ్రహ్మశ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రిగారు, శ్రీ విస్సా అప్పారావు పంతులుగారు చెప్పుకొనుచున్న విశేషములను విన్న తరువాత నాలో ఒక విచిత్రమైన భావము కలిగినది. నేను మహానుభావులైన క్షేత్రజ్ఞుల వారి పదములు సుమారు 150 వరకు అధ్యయనము చేసి యుండుటచే అన్నమయ్యవారికి కొంచెము తరువాతి వారగు క్షేత్రజ్ఞులపై అన్నమయ్య సంగీత ప్రభావము తప్పక ప్రసరించి యుండునేమో నను భావము నాకు కలిగినది.

లోకపు వ్యవహారమును గమనించినచో విదితమగుచున్న ఒక విషయము యీ భావనకు పునాది యైనది. సంగీతము శ్రవ్య విద్య. ఇప్పటికిని పాతకాలపువారు సంగీతమును చెప్పుకొంటిమనియే యనుచుందురు. గురుముఖత వేదములను వల్లెవేయు విధముగనే సంగీతమును కూడ గురుశిష్య పరంపరలోనే అధ్యయనము చేయుట పరిపాటి. మహానుభావులైన వాగ్గేయ కారులు అప్పుడప్పుడు ఉద్భవించుచుండుటయు, కొత్త కొత్త రచనలు రూపొందించుటయు, వాటిని వారి శిష్యులకు చెప్పుచుండుటయు సంప్రదాయముగా మనకు తెలియుచునే యున్నది.

అట్లే క్షేత్రజ్ఞులకు ముందు దేశము నందెంతో ప్రచారములోనున్న తాళ్ళపాక వారి రచనలు క్షేత్రజ్ఞులును అభ్యసించి యుండువచ్చుననియు, వారి సంగీత సాహిత్యముల ప్రభావము వీరిపైనను ప్రసరించి యుండుననియు, భావించుటలో, ఆక్షేపణము కనబడుటలేదు. రాగ స్వరూపములు రచనల యందు సుస్పష్టముగా నుండుచు వాటిని విని విని గమక వరికాదునా, స్వర సందర్భములను తెలుసుకొని తరువాతి వారు ఆ రాగములయందు రచనలు చెప్పుచుండగ వలెను గదా! దీనికి ఉదాహరణలు కోకొల్లలు. తెలుసుకొన కుతూహలము గలిగిన వారికి యిన్నియు తెలియుచునే యున్నవి.

సుమారు 300 ఏండ్లకు ముందు విద్వాంసులు సంగీతమును శాస్త్రముగా రూపొందించి, లక్షణములను స్థిరపరచి, రాగముల వ్యవస్థను తీర్చిదిద్దుటకు కొంత గట్టి ప్రయత్నమును చేసియున్నారు. దాని ఫలితమే 72 మేళకర్తల వ్యవస్థ. ఒక స్థాయి యందు గల 12 స్థూల స్వరములను పూర్వాంగ ఉత్తరాంగములుగా విడదీసి వీనికి శుద్ధ వికృతి నామములను ఏర్పరచి, మేళకర్తలను సృష్టించినారు. ఇందు ఒక విచిత్రమైన, పోకడ వారేల పోవలసివచ్చినది, అను విషయమును గమనించవలసి యున్నది. ఆనాటికి శృతుల వ్యవస్థ కొంత ప్రచారములో నుండి, స్థూల స్వరూపములలోనికి ఒదగని గాంధార, ధైవతములు; రిషభ, నిషాదములు వాడుక యందుండుట వలన, చతుశృతి రిషభమునకు శుద్ధ గాంధార స్థానము; సాధారణ గాంధారమునకు షట్శృతి రిషభస్థానము, అట్లే చతుశృతి ధైవతమునకు శుద్ధ నిషాద స్థానము, కైశికి నిషాదమునకు షట్శృతి ధైవతస్థానము కల్పించి, 12 స్వరములకు పదునారు నామములు ఏర్పరచి, మేళకర్తలను రూపొందించి యుండవచ్చునని తోచుచున్నది.

లెక్కలను కట్టి చూచుకొనుటకిది యెంతో సులభముగా కనబడుచున్న పద్ధతియే యైనను, సూక్ష్మగ్రాహ్యములగు కొన్ని స్వరముల రూపములు మారిపోయి అట్టి స్వరములు గల రాగములు అంతరించక తప్పలేదు. పన్నెండు స్వరముల యందు నిబంధించబడిన శృతి ప్రమాణములు గల కొన్ని స్వరములు వాటి రూపములను నిలుపుకొనజాలక మేళకర్త పద్ధతిలో పాడునపుడు వినుటకు ఇంపుసొంపులు లేక, అట్టి స్వరములు గల రాగములు లుప్తము లైనవి. ప్రచార బాహుళ్యమున నిలిచిన కొన్ని రాగములు యింకను మనకు వినబడుచునే యున్నవి. ఆహిరి, అసావేరి, తోడి, వరాళి, సైంధవి, హుసేని మొదలగు రాగములిట్టివే! వీనిని గ్రంథముల యందు పొందుపరచిన విజ్ఞులు "ఈ రాగములను గురుముఖతః అభ్యసించి తెలుసుకొనవలెనే గాని, వ్రాసిన దానిని చూచి పాడుకొన గూడదు." అని వ్రాయుచునే యున్నారు. ఇంకను 72 మేళకర్తల పరిధిలోనికి రాని రాగములను భాషాంగములని ఒక తరగతి నేర్పరచి శాస్త్రజ్ఞులు వీటికొక స్థానము కల్పింపక తప్పలేదు. ఇట్టివే భైరవి, ముఖారి, ఆనంద భైరవి, ద్విజావంతి, మంగళకైశిక, దేవగాంధారి, కాంభోజి, బిలహరి, నీలాంబరి, అఠాణా మొదలైనవి. వీనిని కూడ గురుముఖతః తెలుసుకొనక తప్పుటలేదు.

మరి కొన్ని రాగములు అతి చిన్న సంచార భేదములు గలిగి యుండుట వలన వాని యందు బలమైనవి నిలిచి సూక్ష్మముగా గ్రహించి పాడుకొనవలసిన రాగములు కాలగర్భమున గలసిపోవుచున్నవి. ఇట్టివే నీలాంబరి, సామంతం. నీలాంబరి యందు కైశికి నిషాదము భాషాంగ స్వరముగా వచ్చును. సామంతము నందదియే షట్శృతి ధైవతముగా వచ్చును గనుక సామంతము మరుగునపడి నీలాంబరి మనకు మిగిలినది. అట్లే దేశాక్షి, బిలహరి రాగములు కూడ. దేశాక్షి యందు కాకలి నిషాదము మాత్రమే అవరోహణమున నున్నది. బిలహరి యందు దానికి తోడు 'ద ని ద పా' అన్న కైశికి నిషాదప్రయోగము భాషాంగ రూపమును కనబరచుచున్నది గనుక బిలహరి నిలిచియున్నది, దేశాక్షి లుప్తమైపోయినది. మంగళకైశిక వంటి

మధురాతి మధురములైన రాగములెన్నియో! వాటిని 15వ మేళకర్తయగు మాయామాళవ గౌళకు సంధానించుట వలన స్వస్వరూపములను నిలుపుకొనలేక పిష్యమగుచున్నవి. నిజమునకు తోడి మనము పాడుచున్నాము, వినుచున్నాము. బలమైన సాంప్రదాయపు వినికి యుండుట వలననే ఈ రాగమును మనము నిలుపుకొన గలిగితిమి. ఆచార్యులిచ్చిన స్వరస్థానములలో తోడి పాడినచో ఎట్లుండును? పాపము, ఇట్లే అనేక రాగముల స్వరూపములు దిష్టిబొమ్మలవలె ఆరోహణావరోహణ మాత్రములుగానే నిలిచిపోయినవి. దీనికి ఇంకొక బలవత్తరమగు కారణము గూడ కలదేమో! ఈ రాగముల యందు స్వరములు, స్వరసందర్భములు తెలుసుకొనదగు రచనాస్వరూపములు గూడ లుప్తములై పోయినవి. అది కూడ వీటి అంతర్ధానమునకు కారణము కావచ్చును.

క్షేత్రజ్ఞుల కాలము నాటికి ఎంతో చక్కటి స్వరూపములను దిద్దుకొన్న రాగములు భైరవి, శంకరాభరణము, శ్రీ, మధ్యమావతి, ఆనందభైరవి, వరాళి, అఠాణా, నీలాంబరి, బిలహరి, సైంధవి, తోడి,ఆహిరి, సౌరాష్ట్రి,దేవగాంధారి, శహాన, వసంతభైరవి, హిందోళ, కాపి, అసావేరి, సావేరి, మోహన,కల్యాణి, పున్నాగవరాళి ఘంట, ధన్యాసి, కాంభోజి, నాదనామక్రియ, సురటి, కేదారగౌళ, కన్నడ, కానడ, కురంజి, నవరోజు, పంతువరాళి, సారంగ, ఎగడ, యదుకుల కాంభోజి, ద్విరఘావంతి, బౌళి, ముఖారి మంగళకైశిక, ఫరజు, వంటివి నేటికిని అదే విధముగా పాడబడుచున్నవి. వాటి వాటి స్వరూపములను పోగొట్టుకొనకుండ దినదినము నూతన రచనాలంకారములను సంతరించుకొనుచు నిలిచియున్నవి. క్షేత్రజ్ఞులు పాడిన సింధూర తిలక, ఖండె, గౌరిపంతు, సామంతం, మారువ మొదలైన కొన్ని రాగములు అచ్చటచ్చట ఉండియు లేనట్లున్నవి. ఇవి గాక మహానుభావులైన త్యాగరాజస్వామివారు పాడి, సృష్టించిన అనేక రాగములు నేడు మనకు వాడుకలోనున్నవి. వీరందరికి పూర్వులైన అన్నమయ్యవారు పాడిన రాగములలో కొన్ని నేటికిని, సుబ్బరామ దీక్షితులవారు లక్షణములను పొందుపరచి, వారి సంగీత సంప్రదాయ ప్రదర్శినియందు భద్రపరచుటచే, వీని స్వరూపము లిట్లుండునని మనము తెలుసుకొనుటకు కొంత అవకాశము లభించుచున్నది. త్యాగరాజస్వామి, దీక్షితులవారు ఇట్టి వాటిలో కొన్ని రాగములయందు రచనలు వెలయించి అవి వాడుకనుండి తొలగకుండ కాపాడినారు. నిజమునకు శుద్ధవసంతము, పూర్వగౌళ మొదలగు శంకరాభరణ జన్యరాగములలో యిప్పటి లక్షణకారులు చెప్పిన విధమును పరిశీలించినచో అతి చిన్నిదాటు స్వరసంచార భేదములుతప్ప, ఇవన్నియు శంకరాభరణమువలెనే స్ఫురించుచున్నవి. ఇట్లే మాళవగౌళ జన్యములగు గుండక్రియ, సాళంగనాట, మొదలగునవి ప్రత్యేకములగు స్వరూపములు అంతగా విడమరచుకొనుటకు వలనుగాని స్థితియందున్నవి.

అన్నమయ్యవారు పాడిన తెలుగు కాంభోజి, కొండమలహరి, ద్రావిడభైరవి. దేశాళం, ఆహాలి, అమరసింధు, ముఖారిపంతు, రాయగౌళ, నారణి, శుద్ధరామక్రియ, సౌరాష్ట్రి గుజ్జరివంటి రాగముల స్వరూపములు, ఆరోహణావరోహణ మాత్రములుగానైనను గానవచ్చుట

లేదు. మోహన, కల్యాణి, ఆనందభైరవి, హరికాంభోజి, ఖరహరప్రియ వంటి రాగములు అన్నమయ్య కాలమునందు వాడుకలోలేవా ? ఉండియుండినచో వాటికి యింకేవైన పేర్లుండెడివేమో ? ఇది యొక సమస్యగా నిలచియున్నది. కన్నడగౌళ, గౌళ, రీతిగౌళ, నాట, ఆరభి, లలిత, వసంత, ఫలమంజరి (పళవంజరం) హిందోళ వసంతం మొదలగు కొన్ని రాగములు ఇప్పటికినీ మనకు వాడుకయందు కనబడుచున్నవి. కాని యీ రాగములలో ప్రసిద్ధులగు వాగ్గేయకారుల రచనలు ఒకటి రెండు మాత్రమే అచ్చటచ్చట వినబడుచున్నవి. ఈ స్వరూపములు ఆనాడును ఇట్లే యున్నవా ? ఇది నిర్ధారించుట సులభసాధ్యము కాదు.

ఈనాడు మనము వినుచున్న హిందోళ కొందరు చతుశ్శ్రుతి ధైవతముతో చెప్పియున్నారు. మరికొందరు శుద్ధధైవముతో చెప్పియున్నారు. సుబ్బరామ దీక్షితులవారు సంప్రదాయ ప్రదర్శిని యందు, పొందుపరచిన లక్షణములను ప్రచారములోనున్న కొన్ని రాగములు వాడుకలో మార్పులను సంతరించుకొనుచున్నవి. ఇవి యెప్పుడు, ఎట్లు, యెవరివలన జరిగినవో చెప్పుటకు ఆధారములు కానరావు. రీతిగౌళ నేడు 22వ మేళమగు ఖరహరప్రియ జన్యము. దీక్షితులవారి సంప్రదాయమున ఇది 20వ మేళమగు నారీ రీతిగౌళ. ఇట్లే ఖరహరప్రియ, హరి కాంభోజి అనురాగముల ప్రసక్తి వారి సంప్రదాయమున లేనేలేదు. వీటికి పూర్వస్వరూపముల నెవ్వరును, ఎచ్చటను చెప్పకుండుటయు, త్యాగరాజస్వామివారే యీ రాగములలో అనేకము లగు రచనలు చెప్పి, వీని జన్యములుగా ఎన్నో రాగములను పాడి యుండుటచే ఈ రెండు మేళకర్తలను వారే సృష్టించినారనియు, తరువాత తరములవారు భావించవలసి వచ్చుచున్నది

పన్నెండు స్వరముల యందు అసంఖ్యాకములగు రాగములుద్భవించుటకవకాశము లెట్లున్నవో తెలియని, తెలుసుకొనలేనివారు కాదు గదా మన పూర్వులు! మనము నేడు పాడుకొనుచున్న అనేక రాగములు వారికిని తెలిసియే యుండవలెను. పేర్లు కాలక్రమమున మారిపోయి మనము గుర్తించుటకు వలనుగాకున్నదేమో! ప్రపంచము నందలి సంగీత పద్ధతులలో అతి ప్రాచీనముగా కనబడుచున్న మోహన, తాళ్లపాక వారి రచనలయందు కాన వచ్చుటలేదు. ఇది బహుశః ఆబాలి, అమరసింధులలో ఏదైన కావచ్చునేమో! అట్లే శంకరాభరణము ఎంతో విస్తృతముగా కనబడుచున్న తాళ్లపాకవారి రచనలలో కళ్యాణి కనబడుటలేదు. దీనికిని వేరొక పేరేదైన నుండెడిదేమో! దేశాళమను పేరు గల రాగము దొరకుటలేదు. దీనిని సైంధవిగా ఊహించి అందమైన రచన లెన్నిటినో ఎంచుకొని స్వరపరచుట జరిగినది.

ఇట్లే బౌళిరామక్రియ యనునది ఆరోహణమునందు బౌళియు, అవరోహణమునందు రామక్రియయు జతచేసి ఊహించుకొంటిని. ఆహిరినాట అనురాగమునకు తచ్చూరు సింగరా చార్యులవారు ఆరోహణావరోహణములు, జనకరాగము చెప్పియున్నారు. దానిని అట్లే గ్రహించడమైనది. తెలుగు కాంభోజియే యదుకుల కాంభోజియనియు, ద్రావిడ భైరవియే ఆనందభైరవియనియు ఊహించుటలో తప్పేమియు లేదేమో! ఇక మలహరి, కొండమ్మలహరి

అనునవి భేదములేని ఒకే స్వరూపములాయని యోచింప వలసియున్నది. సామరాగమునకు తచ్ఛాస్త్రరువారు లక్షణములు చెప్పియున్నారు కాని కొన్ని కీర్తనలను మాత్రము నేడు వాడుక యందున్న సామరాగమునందు స్వరపరచడమైనది.

దేశి యను రాగము నేటికిని ఉత్తరదేశము నందు ప్రచారమునందున్నది. ఈ రాగమున గల రచనలను అట్లే స్వరపరచితిని. దేశాక్షి, సామంతము అను రాగములలోని రచనలు అట్లే పొందుపరచితిని. ఆహిరి, సౌరాష్ట్రి, కాంభోజి, ముఖారి, నీలాంబరి మొదలగునవి నాటికీ, నేటికీ ఇంచుమించు ఒకే స్వరూపముతో నున్నట్లు నమ్ముటకు క్షేత్రజ్ఞుల వారి పదములే ఆధారములు. రచనల ఆధారములు అంతగా కనబడక పోయినను పాడి, గుండక్రియ, మలహరి, హిజ్జిజి, వేళావళి, సామవరాళి, గుజ్జరి, మంగళకైశిక మొదలగు రాగముల స్వరూపమును చేతనైనంతవరకు ఊహించి అయ్యవారి రచనలను స్వరపరచితిని.

అన్నమయ్య వారి అసంఖ్యాకములైన రచనల యందు కొట్టవచ్చినట్లు కనబడుచున్న ఒక విషయమును చెప్పుకొనక తప్పదు. కొన్ని రచనలు జానపద సంగీతపు పోకడలలోను, కొన్ని నేడు మనము వినుచున్న క్షేత్రజ్ఞుల పదములవలె విలంబకాలమునకు అనువైనవిగాను, కొన్ని కేవలము సుగమ, భక్తిసంగీత ఛాయలలో పాడుకొనుటకనువైనవి గాను, యింకను ఎన్నియో రచనా వైవిధ్యములతో కనబడుచున్నవి. వీని యందు ఆయా వర్గములకు సరియైన విధముగా సాహిత్యభావమునెరిగి స్వరపరచుట న్యాయమని నమ్ముచున్నాను, గనుక అట్లే చేయుటకు ప్రయత్నించితిని. రాగిరేకులపై గల యీ రచనలకు రాగములు వారే నిర్ణయించు కొన్నారు. తాళములను మాత్రము సూచించలేదు. కనుక సాహిత్యము నందలి మాటలను లాగుడు, పీకుడు లేకుండునట్లు తాళములనూహించి అమర్చుకున్నాను. రాగములను మాత్రము యథాతథముగ ఉంచుటకే ప్రయత్నములు జరిగినవి. ఏలననగా వాగ్గేయకారులు సూచించిన రాగములయందలి స్వరసందర్భములను కొన్నిటినైనను మనము పొందగలుగుదుమేమో యనునది నా యత్యాశయే కావచ్చును.

శుద్ధదేశి, నారాయణి, బలహంస, దేవక్రియ, ఫలమంజరి, మాళవి, ఛాయానాట, మాళవశ్రీ, నాగవరాళి, హిందోళ వసంతం, భూపాల, బంగాళ, కురంజి మొదలగు రాగముల లోని రచనలు ఇప్పుడు వాడుకయందున్న రాగలక్షణములను గమనించియు, పూర్వుల గ్రంథముల యందు వారు చెప్పిన లక్షణములు పరిశీలించియు, స్వరసందర్భములనేర్పరచి, వరుసలు కట్టుటకు ప్రయత్నించితిని. ఇందు భూపాలము, నారాయణి, బలహంస అనునవి సకృత్తుగా నైనను మనము వినుచున్నాము. దేవక్రియ అను పేరుతో దీక్షితుల వారి సంప్రదాయమున వాడుకయందున్నదియు, శుద్ధ సావేరి యని త్యాగరాజ స్వామివారి సంప్రదాయమునందున్న దియు ఒకే స్వరములు కలిగియుండుట వలన దేవక్రియను యిట్లే గ్రహించితిని. ఇదే దేవక్రియకు ఇతర ఆచార్యులు వేరుగా లక్షణములు చెప్పియున్నారు. కాని, మనకు సుమారు రెండు మూడు వందల ఏండ్ల క్రిందటి సంప్రదాయమును నిర్ధారితముగా తెలియజేసిన దీక్షితులవారి

పద్ధతిని అనుసరించి దేవక్రియను తీసుకొనట న్యాయమేమో యని తోచినది. భూపాళమనునది బౌళి స్వరములనే పాడి కొందరు చెప్పుచున్నారు. భూపాళము తోడి జన్యము. బౌళి మాయామాళవగౌళ జన్యము. ఇట్లు పాడుటయు సంప్రదాయజ్ఞులు చేయుచున్న పనియే గనుక ఇందలి రచనలను యిదే పద్ధతిన స్వరపరచితిని.

సుమారు 32 వేలకు పైగా రచనలు దొరకిన వని మనము వినుచున్న తాళ్ళపాకవారి రచనలు యిప్పటికే కొన్ని వేలకు పైగా గ్రంధ రూపమున కనబడుచున్నవి. ఈ మహా సముద్రమునందు నాకు దొరికినని అతి స్వల్పములే కావచ్చును. భావనా బలముగలవారు ఇంకను తనుకు దోచినన్ని గేయములను వరుసలు కట్టుకొని పాడుకొననచ్చును గదా! ఇచ్చట ఒక విషయము చెప్పుట భావ్యమని తోచుచున్నది. సంప్రదాయములను పరిరక్షించుకొనుచు మహానుభావుల రచనలను వాని యందే యిముడ్చుకొనుచు, మనవి యనుకొని గర్వింపదగు విషయములను, మన తరువాతి తరముల వారికి అందించవలసిన గురుతర బాధ్యత మన యందే గలదు. అన్నమయ్యవారి రచనల యందు శృంగారము కొంచె మధికముగా నున్నట్లు ఈనాడు మనకు తోచవచ్చును, కనుక నేటి కాలమాన పరిస్థితులకు అనువుగా ఎవరైనను పాడుకొనుటకు, ఎట్టి సంకోచమును పడవలసిన అవుసరము కలుగని విధముగా పదములను ఎంచుకొనుట జరిగినది. నేడు మూడు, నాలుగు చరణములు గల పాటలను సాధారణముగా పాడుట లేదు. అట్టి పాటలలో ఒక్క చరణమును మాత్రమే పాడుకొని ముగించుచున్నాము. కనుక యీ స్వరపరచిన రచనల యందును ఒక చరణమును పాడుకొనుటకు ఎట్టి ఇబ్బందియు ఉండదని భావించుచున్నాను.

ఆధ్యాత్మ సంకీర్తనలలోని అన్ని చరణములును పాడుకొనవచ్చును గదా! క్షేత్రజ్ఞుల వారి పదములయందలి సాహిత్యములు గమనించినచో అన్నమయ్యవారి భావ చిత్రములనేకములు యథాతథముగాను, చిన్న చిన్న మార్పులతోను మనకు కనబడుచుండుట గమనార్హము. అట్టి యెడ సంగీతపు పోకడలు మాత్రమేల యుండకూడదు?

నేడు సంగీతమునకు పరమావధిసభ. నాడు సంగీతమునకు పరమావధి ఆలయము. నేడు సంగీతమునందు సాహిత్యమునకు గల స్థానము అతితక్కువ యనియే చెప్పుకొనవలెను. నాడు సంగీతమునకు స్థానము తక్కువ సాహిత్యమునకు విలువలు హెచ్చు. అట్లుండనిచో అన్ని వేల రచనలు వచ్చియుండెడివి కావేమో! నేటి సంగీతమునందు రచనకు ప్రాధాన్యత తక్కువై, అందు సంగతులు, నెరవు, స్వరకల్పన, ఆలాపనలు చేసుకొనుట ఎక్కువగానున్నది. ఇది తప్పు కాదు. ఈనాటి యభిరుచి యిది. ఆనాడు భగవంతుని యెడగల తను మనోభావములను గాని, ఆ స్వామియందు తమకుగల భక్తిని గాని వ్యక్తముచేయుచు గానము చేయుటయే ప్రధానము. నేడు శ్రోతలకు కావలసిన విధముగా ఆటపాటలను చూపి మెప్పించవలసిన బాధ్యత కళాకారులకు సంక్రమించినది. ఇందుకు కారణము, శ్రోతలు రుసుము చెల్లించి తమకు కావలసిన ఆనందమును

కొనుగోలు చేయుచున్నారు. నాడు భగవంతుని మెప్పించుటకు శాయశక్తుల భక్తుడైన కళాకారుడు ప్రయత్నించుట అతని బాధ్యత. అందుకుగాను అతడే రుసుమునూ ఆశించి యెరుగడు. కనుక నాటి సంగీతమును నేటి సంగీతముతో పోల్చుట భావ్యముగాదు. కాని యీ నాటివారి యభిరుచులకు తగిన విధముగా కొంతయైనను మార్పులు, చేర్పులు చేసుకొని ప్రాచీనుల రచనలను ప్రచారము నందుంచుకొనుట న్యాయము. అన్నమయ్యవారి రచనలయందును అక్కడక్కడ నెరవులు, స్వరములు వేసుకొనుటకు చోట్లు దొరకకపోవు. త్యాగరాజస్వామివారి రచనలు నేడు మనకు దొరకినవి సుమారు 650 వరకు నున్నవి. వీటిలో మనకు యీ నాటి కళాకారులు వినిపించుచున్నవి, సుమారు ఒకటి రెండు వందలు మాత్రమే. అయ్యవారి రచనలలో గల దివ్యనామ సంకీర్తనలు, ఉత్సవ సంప్రదాయ కీర్తనలు, నౌకాచరిత్ర, ప్రహ్లాద భక్తవిజయము వంటి సంగీత రూపకముల యందలి కీర్తనలు మనకు అతి తక్కువగానే వినబడుచున్నవి. ఇందుకు కారణము యీ రచనలయందు నెరవులు, స్వరములు మొదలగు సాము, గరిడీలకు అంతగా తావులేక పోవుటయే.

అట్లే భద్రగిరి రామదాసులవారి రచనలు బొత్తిగా నేటి విద్వాంసులకు పనికివచ్చుట లేదు. ఇక నారాయణతీర్థులవారి తరంగములు సంగతియు, మునిపల్లె సుబ్రహ్మణ్యకవి అధ్యాత్మ రామాయణ కీర్తనల సంగతియు వేరుగ చెప్పవలెనా!

ఒకప్పుడు అభినయము, సంగీతము, సాహిత్యము త్రివేణివలె ప్రవహించుచుండెడివి. కనుకనే క్షేత్రజ్ఞుల వంటి పదకర్తలు పదములను వ్రాసి మధుర భక్తి భావముతో ఆడించి పాడించి ఆనందించెడివారు. ఆనాడు శ్రోతలలో కూడ కొంత పరిజ్ఞానము, రసజ్ఞత యుండియుండవలెను. లేనిచో అట్టి రచనలుద్భవించుటకును, ప్రచారము నందుండుటకును కొంచెము మాత్రముగానైనను యీనాడు మనకు దొరకుటకును, అవకాశమే లేదు. అట్లే అన్నమయ్య రచనలను పాడి, ఆడి ఆనందించెడివారు నాడు లేకున్నచో వారి యీ రచనా భండారమును రాగిరేకులపై వ్రాసి నిలబెట్టుకొనుటకు ప్రయత్నము జరిగియుండెడిదే కాదేమో! భక్తిభావము మాత్రము శ్రోతల యందు చోటుచేసుకున్న రోజులలో నుద్భవించిన రామదాసు, నారాయణతీర్థులు, త్యాగరాజస్వామి మున్నగువారి రచనలు నేటికిని మనకు కొన్నియైన మిగిలియుండుట మన యదృష్టము! ఇందుకు కారణము సంగీత తపస్వులగువారు శ్రోతల అభిరుచులతో పనిలేక తమకు తాము ఆనందించుచు పూర్వులైన మహానుభావుల రచనలు పాడుకొనుచుండుటయే కావచ్చును.

ఏ మతము నందైనను, ఏ దేశము నందైనను ఏ భాషయందైనను తమ పూర్వులు సృష్టించి యిచ్చిన కళాసంపదల సంప్రదాయములను పోగొట్టుకొనుట జరుగదు. కనుక ఒకప్పుడు కొన్ని వందల సంవత్సరములు తెలుగువారి భాష, సంస్కృతి, సంప్రదాయములు నిలిపి తీర్చిదిద్దిన ప్రాచీన వాగ్గేయకారుల రచనలు పోయినవి పోను మిగిలిన వాటినైనను కాపాడుకొని భావితరములవారికందించుట మన కర్తవ్యము.

అన్నమయ్య, సంకీర్తన లక్షణములను 5, 6 వందల ఏండ్లకు పూర్వము చెప్పియున్నారు. ఆ లక్షణములలో ఏకధాతుకము, ద్విధాతుకము, త్రిధాతుకము, చతుర్ధాతుకము, పంచధాతుకము అనునవి కనబడుచున్నవి. యతిప్రాసలు భావవిస్తరణములు ఏ నియమములకు లోబడియుండవలెనను విషయములు నేటికిని దక్షిణాదిని గల అన్ని భాషలవారును పాటించుచున్నారు. ఇంకను ఇతర ప్రాంతీయ భాషలలో వెదకి చూచిన అన్నమాచార్యులవారి ప్రభావము మనకు కనబడవచ్చునేమో. అన్నమయ్యవారి సమకాలీనులైన పురందరదాసులవారి రచనలు కొన్నియైనను మనకు వినబడుచున్నవి. అట్లే తమిళ, మళయాళ భాషలయందు అయ్యవారి సమకాలీనులైన వాగ్గేయకారుల రచనలు ఎవరైన పరిశోధించినచో తాళ్ళపాకవారి రాగ రాగిణులు, సంగీతపు పోకడలు మొదలైనవి దొరుకునేమో !

తాళ్ళపాక పెద్ద తిరుమలాచార్యులు, చిన తిరుమలాచార్యులు (పెద్దన్న, చిన్నన్న గారలు) వారి కీర్తనలు కొన్ని అక్కడక్కడ అందమైనవి దొరకినప్పుడు స్వరపరచి యుంచుట జరిగినది. వానిని కూడ ఈ సంపుటములలో చేర్చి ప్రచురించడమైనది.

ఇందు పాడుకొనుటకు సులభముగా నుండునని తాళపు గుర్తులు ఏడు మాత్రలు గల త్రిపుట, మిశ్రచాపు వచ్చినప్పుడు విళంబముగా పాడుకొనుటకు వీలగు రచనలకు మూడు, నాలుగు (3 । 4 ॥)గాను, మధ్యమకాలము అంతకు కొంచెము దురితముగాను పాడుకొనదగిన రచనలకు ఏడుమాత్రలకు (7 ॥) ఒక ఆవర్తముగాను చూపడమైనది. ఇట్లే ఐదు క్రియల కురు ఝంపె లేక ఝంపె తాళమునకు కూడ 2 । 3 ॥ లేదా 5 ॥ గాను చూపడమైనది. చతురశ్ర జాతిరూపకమును, త్రిశ్రజాతి లఘువును చూపించవలసినచోట కాలప్రమాణము ననుసరించి (2 । 4 ॥)గాను (6 ॥)గాను చూపుట జరిగినది. ఆయాకాల ప్రమాణములనను సరించి లెక్కించుకొని అవుసరమైనచోట సర్దుబాటుచేసికొన ప్రార్థన.

తాళ్ళపాకవారి రచనలయందు పల్లవి వంటి దొకటియు, అనుపల్లవి లేక పల్లవినను సరించిన రెండవ ఖండమును కనబడుచున్నవి. సంగతులు కూర్చుకొనుటకును అవకాశములున్న చోట విద్వాంసులు, రాగభావమును సాహిత్యభావమును గుర్తించి సంగతులు వేసుకొనవచ్చును. ఇట్టి యుద్గ్రంథములు ప్రచురించునప్పుడు స్థలాభావమును మనసునందుంచుకొనక తప్పదు. ఐనను కొన్ని రచనలయందు అక్కడక్కడ సంగతులు చూపుటయు, జరిగినది. అట్లే తమ తమ భావనాబలమునకు తగిన రీతిని సంగతులను గాయకులు సృష్టించుకొనుట తప్పుకాదుగదా !

ఈ సంపుటములలో అధ్యాత్మ శృంగార సంకీర్తనములు కలసియేయున్నవి. శృంగార సంకీర్తనముల సంఖ్య అధికముగనే యున్నది. అతి విలంబు కాలమున పాడబడుచున్న క్షేత్రజ్ఞులవారి పదములు నానాటికిని లుప్తములై పోవుచున్నవి. అన్నమయ్యవారి పదములు కొంచెము మధ్యమకాలమునుండి విలంబకాలమువైపు మొగ్గుచూపి యందముగా వుండుట వలన వీనికే యెక్కువగా ఎంచుకొనుట జరిగినది. అధ్యాత్మ సంకీర్తనలు మధ్యమకాలమున నుండి,

కృతులు, కీర్తనలవలె పాడుకొనదగినవియై యున్నవి. వీనిని యథాశక్తిగా నిందు కొన్నిటిని పొందుపరచితిని.

తాళ్ళపాక వారి సంకీర్తన భండారమును వివరముగా పరిశీలించుటకు పిలువబడిన తొలి రోజులలో కొన్ని రచనలు జనరంజకముగా చేయుటకుగాను బిలాస్ ఖనీతోడి, దర్బారీకానడ దేశి మొదలైన రాగములలో పాడించుట జరిగినది. ఇట్టివి యిప్పటికిని ప్రచారమునందు వినబడుచు నా ప్రయత్న సాఫల్యానికి నిదర్శనములుగా నిలచియున్నవి తరువాత అన్నమయ్య సూచించిన రాగములలోనే వారి రచనలు స్వరపరచుట న్యాయమని తోచినది. అప్పటినుండి యట్లె స్వరపరచుట జరిగినది. అన్నమయ్య కాలమునాటికి కర్నాటక సంగీతము, హిందూస్తానీ సంగీతము అని మన మీనాడు చెప్పుకొనుచున్న పద్ధతులింత ప్రస్ఫుటముగా నేర్పడియుండక పోవచ్చునని భావించెడి వారిలో నేనొకడను. అందుచే తొలుత ప్రచారమునందు నిలబడిన రచనలకు మాత్రము ఫణతులు, రాగములు అట్లే యుంచితిని.

కీర్తనల క్రింద, అది ఏ సంపుటములోనిదో, ఎన్నవ సంఖ్యగల కీర్తనయో పునః పరిశీలనకు అనువుగా గుర్తించుట జరిగినది. ఇట్టి గుర్తులులేని రచనలు డా॥ వేటూరి ఆనంద మూర్తిగారు తంజావూరు సరస్వతీమహాల్ లైబ్రరీ నుండి సంపాదించినవిగా గుర్తించు కొందురుగాక.

ఇట్టి పనిని చేయుటకు తిరుమల తిరుపతి దేవస్థానములవారు, ప్రభుత్వ సంస్థలు పూనుకొనవలెనే కాని జీవనోపాధికై వేరు వేరు మార్గములలో పాటుపడుచుండెడి వ్యక్తులకు వలను కాదు. విషయమునందు గల భక్తి ప్రపత్తులకు లోనై కొంత కొంత, కొందరు చేసినను అది సమగ్రముగా రూపొందుటకు అవకాశములు తక్కువ

ఇటువంటి ఉద్గ్రంథమును వ్రాయుటకు ఎన్నియో విధములగు సహాయములు చేకూర వలసి యుండును. అదియును నావంటి వానికి, ఇటువంటి సహాయములు అధికముగనే అవసర మగును. వ్రాయుట, చదువుట చేయలేని వాడనగుటచే నాకు గ్రంథములు చదివి వినిపించుట యందు, అవసరమైన విషయములు వేర్పరచి వేరొక చోట వ్రాసియుంచుట, నేను పాడి, చెప్పినవి చెప్పినట్లు వ్రాయుట, ఒకరు వ్రాసినవి వేరొకరు చదివి సరియగు పాఠమును రూపొందించుట మొదలగుపనులెన్నియో చేయవలసి వచ్చినది. ఇందుకొరకు అమూల్యమైన తమ సమయమును ఈ మహాత్కార్యమునకు వినియోగించుటకు సంకోచములేక యీ పనులను సమగ్రమగు దృష్టితో, దీక్షతో తీర్చిదిద్దుటకు పూనుకొనిన చిరంజీవులు అనేకులను పద్మావతీ సహితుడగు శ్రీ వేంకటేశ్వరుడు ఆశీర్వదించి, ఆయురారోగ్య, సౌభాగ్యములను ప్రసాదించుగాక యని దీవించుచున్నాను.

చిరంజీవి సౌభాగ్యవతులు ముప్పవరపు శాంత, నా తమ్ముని కుమార్తె జోగులాంబ, నా కుమార్తె సుబ్బలక్ష్మి యీ గ్రంథమును వ్రాయుటకు నన్ను ప్రోద్బలముచేసి 'మీరు వ్రాయజాలకున్నచో మేమే మీరుచెప్పిన విధముగా వ్రాసెద'మని బలవంతముగా ప్రారంభింపజేసి సుమారు రెండు మూడువందలకు పైగా రచనల వ్రాతపని పూర్తిచేసినారు. కుమారి కోతి శశిరేఖ తక్కిన రచనలు నాకు చదివి వినిపించి, స్వరపరచుటకు ఎంచుకొనిన వానిని వేర్పరచి, స్వర సాహిత్యములు, అవతారికలు రాగలక్షణములను వ్రాసి గ్రంథ సంకలనమునందు తోడ్పడినది.

ప్రస్తావన వ్రాయుటకు తోడ్పడినది కుమారి వల్లూరి వరలక్ష్మి. ఇందలి రచనలు అప్పుడప్పుడు పాడి వినిపించగా వినియు, ప్రచురితములై నాకు అందుబాటులో లేని తాళ్ళపాక వారి గ్రంథములనిచ్చియు, తమ అమూల్యాభిప్రాయములందించియు, కోరినంతనే తాళ్ళపాక కవుల చరిత్ర సమగ్రముగా వ్రాసియిచ్చియు డాక్టరు వేటూరి ఆనంద మూర్తిగారు సహాయపడిరి నేను వ్రాసిన యవతారికలను సరిచూసి వానికి వన్నెలు దిద్దుటలోని తనయనుభవమును సమయమును వెచ్చించి చిరంజీవి 'కళాప్రపూర్ణ' రావూరి భరద్వాజ (శతాధికగ్రంథకర్త) సహాయపడినారు. కోరినంతనే నాయందవ్యాజకరుణతో సంగీత ప్రశస్తిని వ్రాసి సంగీత విద్యా సాగర గాన సాహిత్య శిరోమణి శ్రీ ఆర్. ఆర్. కేశవమూర్తి (బెంగుళూరు) గారు నన్ను ఉత్సాహ పరిచినారు, వారికి నా కృతజ్ఞతలు, నా భ్రాతృసమానులు తి. తి. దేవస్థానముల వారి కళాపీఠమునకు ప్రత్యేకాధికారి అయిన 'కళాప్రపూర్ణ' శ్రీ బాలాంత్రపు రజనీకాంతరావుగారు వాగ్గేయకారులలో అన్నమాచార్యులవారి స్థానం అన్న అంశాన్ని గురించి విపులంగా వ్రాసి నన్ను ప్రోత్సహించినారు. వారికి నా హృదయపూర్వక నమస్కారములు

బాల్యము నుండియు అన్ని విధముల నాకు సర్వస్వమై నా వ్యాపకముల యందు నీడవలెనుండి, వ్రాయుట, చదువుట నేర్వని నాకు కన్నులు, చేతులు తానేయై, సర్వాంగ సుందరములుగా నా గ్రంథములు, రచనలు తీర్చిదిద్దుట యందు నిష్ణాతుడై యున్న నా సోదరుడు చిరంజీవి వాడ్రేవు పురుషోత్తమునిపై పద్మావతీ నాథుడగు శ్రీ వేంకటేశ్వరుని కరుణా కటాక్షములు ఎల్లప్పుడును ప్రసరింప వలెనని ఆశీర్వదించుచున్నాను.

సర్వాంగ సుందరముగ తాళ్ళపాక వారి రచనలు స్వరసహితముగ ముద్రించుటకు పూనుకొనిన నా సంకల్పమును నిజము చేయుటకు అభయహస్తమిచ్చిన తి. తి దేవస్థానముల ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు శ్రీ పి. వి. ఆర్. కె. ప్రసాద్ I. A. S. గారికి; తి. తి. దే. సంపాదకులకు, P. R. O. గారికి, ఈ గ్రంథమును ఎంతో ఆకర్షణీయముగ ముద్రించి అందించుట యందు శ్రద్ధాభక్తులు చూపియు, వ్యాపార సరళిలో అడ్డువచ్చెడి అలస్యములను రాకుండ అతి తక్కువ సమయములో ముద్రణాకార్యమును పూర్తి చేసిన నాట్యకళ ప్రెస్ వారికి ఇటువంటి మహాత్కార్యములను శతాధికముగా జరిపించగల శక్తిని, పద్మావతీ సమేతుడగు శ్రీ వేంకటేశ్వరుడు ప్రసాదించుగాక !

నా శక్త్యానుసార మీ గ్రంథమును రూపొందించితిని. అక్కడక్కడ దోసగులు ఉండ వచ్చును. తద్జ్ఞులు వానిని నాకెరిగించినచో, మలిముద్రణమున సవరించుకొన గలనని మనవి చేయుచూ, మీ నుండి సెలవు తీసికొనుచున్నాను.

భవదీయ

మంచాళ జగన్నాధరావు

శాస్త్రీయ సంగీత కార్యక్రమ ప్రయోక్త

ఆకాశవాణి-హైదరాబాదు—4.

సంగీత ప్రశస్తి

పద కవితాపితామహుడని వినుతికెక్కిన తాళ్ళపాక అన్నమాచార్యులవారు 15వ శతాబ్దమున ఆంధ్రదేశమున నుండెడి వారు. వీరు కర్నాటక సంగీత పితామహులు వాగ్గేయ కారులునునైన పురందర దాసుల వారికి సమకాలికులు. అన్నమయ్య గొప్ప సంస్కృత పండితులు. భక్తాగ్రేసరులు. తమ అమేయ మేధా సంపత్తి చేత తిరుమల తిరుపతిలో వేంకటేశ్వరస్వామి వారి ఆలయములో ప్రధాన సంకీర్తనాచార్యులుగా ఆయన జీవించిరి. అప్రతిమాన మేధాసంపత్తి గలిగిన అన్నమయ్య తాళ్ళపాక వాగ్గేయకారులలో గొప్పవాడు.

13, 14 శతాబ్దాలలో నాలుగు వేదాలకు ప్రతీకలుగా శ్రీ వైష్ణవాళ్వారులు నాలాయిర ప్రబంధాలను సృష్టించారు. అన్నమాచార్యుల వారు యీ నాలాయిరం ప్రబంధాల వంటివిగా 32, 000 పదాలను రచించి, గానం చేశారని ప్రతీతి. ప్రపత్తి సిద్ధాంతంలోని సారాంశాన్ని తెలుపుతూ పై ప్రబంధాలకు ప్రతీకలుగా వీరి పదాలు వెలిశాయి. అన్నమయ్య వారి ఆరాధ్య దైవం శ్రీ వేంకటేశ్వరస్వామి. వేంకటేశముద్రాంకితములైన వీరి కీర్తనలు, పదాలు, సంకీర్తనలుగా ఆనాడు వ్యవహరింపబడుతూ వుండేవి. కాని కాల క్రమేణా వాటికి ఆ పేరు మాసిపోయింది.

సుప్రభాతం, అర్చన, నిత్యభోగం, కళ్యాణము, శయనము; గరుడోత్సవము, రథోత్సవము, తెప్పోత్సవము, బ్రహ్మోత్సవము మొదలుగా గల అన్ని సందర్భములలోను పాడిదగిన కీర్తనలను అన్నమయ్య వారు గానం చేశారు. అన్నమయ్య వారి కీర్తనలన్ని రాగిరేకుల మీద చెక్కింపబడి తిరుమల తిరుపతి దేవాలయంలో భద్రపరుపబడినవి ; యీ నాటికీ చూడవచ్చును అన్నమయ్య వారి కీర్తనలలో పల్లవి చరణములు మాత్రమే యుండును. పల్లవి చరణములకు మధ్య అనుపల్లవి మనకు కనబడదు. శ్రీ పురందరదాసుల వారి రచనలలో పల్లవి, అనుపల్లవి, చరణం మనకు కనబడతాయి. గనుకనే ఇది అన్నమయ్య వారి పద్ధతికి తరువాత వచ్చిన మార్పు అని భావించవచ్చును. అన్నమయ్య వారి కాలమున ఆయా వేళల యందు, ఆయా సందర్భములకు అనువగు కీర్తనలను గానము చేయుట జరిగెడిది. క్రమేపీ ఆ పద్ధతి అంతరించినదనే చెప్పాలి.

ఆంధ్రదేశములోను, తమిళనాడులోను అన్నమయ్య వారి కీర్తనలను భజనకూటము లలో పాడు సంప్రదాయం చాలా కాలం వరకూ నిలిచి యుండెడిది, కాని తరువాత ఆ సంప్రదాయము కూడ అరుదైపోయినది.

శిష్యులకు కర్ణ పరంపరగా బోధించే పద్ధతిని పాడబడే యీ కీర్తనలు దురదృష్ట వశాత్తూ స్వరపరచి భద్రపరుపని కారణాన, అక్కడా అక్కడా కర్ణాకర్ణిగా దక్షిణాది ప్రాంతాలలో వినబడే అరుదుగా ఛాయా మాత్రములైన రూపాలు తప్ప, ఆనాటి సంగీత వరుసల యొక్క మూల స్వరూపం ఇల్లా వుండేది అని ఊహించడం కష్ట సాధ్యమే. ఆనాటి వాగ్గేయకారులు తోడి, సామవరాళి, భూపాల, ధన్యాసి, ఆహిరి, నాగవరాళి, హెజ్జజ్జి, మాళవి, గౌళ, గుండక్రియ, మంగళకైశిక మలహరి, పూరబి, వసంత, పాడి, నాదనామక్రియ, గుండక్రియ, సింధురామక్రియ, గుజ్జరి, సావేరి, సాళంగనాట వంటి రాగాలను విస్తృతంగా వాడారు.

చాలా రాగములలో యీనాడు మనము పాడు పద్ధతికి, ఆనాడు పాడియుండెడి పద్ధతికి చాల వ్యత్యాసమున్నది. ఆ మార్పులను, చేర్పులను గుర్తించి పరిశీలించుట అసాధ్యము. కొన్ని నామమాత్రముగానే మిగిలియున్నవి. మరి కొన్నిటి స్వరూపమే మారిపోయినది. అంతే కాక ఆనాడు సంగీతమునకు సంబంధించిన శాస్త్ర విషయములు నిర్దుష్ట రూపమును సంతరించుకొనలేదు, సంగీత పారిభాషిక పదజాలము మితము. 72 మేళకర్తల పద్ధతి ఆవిర్భవించునాటికి అందుబాటులోనున్న అపూర్వ సంగీత శాస్త్రసంపదను, 14, 15 శతాబ్దములలోనే ఆ విధంగా తీర్చిదిద్దడానికి అవకాశములు లేవేమో! సూక్ష్మంగా చెప్పాలంటే అన్నమయ్య కాలంలో పాడే సంగీతపు వరుసలు యివి అని నిరూపించడానికి ఆధారాలు స్వరపరుపబడిన కీర్తనల రూపంలో మనకు యిప్పుడు లభ్యం కావు. ఇట్టి పరిస్థితులలో 'అన్నమాచార్యులవారి అధ్యాత్మ శృంగార సంకీర్తనలు' అన్న శీర్షిక క్రింద అన్నమయ్య వారి రచనలకు సంగీతము కూర్చి, స్వరసహితముగా ప్రచురిస్తున్న ఉభయగాయనాచార్య శ్రీ మంచాళజగన్నాథరావు గారి యీ బృహత్ పథకం ఎంతో కాలంగా ఎదురు చూస్తున్న ఆశయసిద్ధికి తోడ్పడమే కాక, ఆనాటి సంగీత రీతులు యీ విధంగా ఉండియుండవచ్చును అని తెలుసుకోవడానికి ఎంతో సహాయపడతాయి.

ఈ గ్రంథాన్ని అభినందిస్తూ మూడు మాటలు వ్రాయడానికి నాకీ అపూర్వ అవకాశం కలగడం ఒక అదృష్టంగా భావిస్తున్నారు, ఇటీవల కొద్ది సంవత్సరాలుగా బాహ్యదృష్టి కోల్పోయినా, శ్రీ మంచాళ వారు యిటువంటి అద్భుతమైన గ్రంథాన్ని రూపొందించడానికి వారికి పాతకాలపు గురుకుల పద్ధతిలో మంచి శిక్షణ, అంతకుమించిన జ్ఞానోపార్జనాకాంక్ష, అద్వితీయమైన మనోబలము యివన్నీ దోహదం చేశాయి. మౌలికమైన సృజనాశక్తి, ధైర్య స్థైర్యాలతో కూడిన యిటువంటి బృహత్ పథకాన్ని చేపట్టడానికి వారికి ప్రేరణ, గతంలో సంగీత ప్రపంచానికి గ్రంథ రూపంగా వారందించిన భజనలు, తరంగాలు, కీర్తనలు, లలిత గేయాలు, కృతులు, పదాలు మొదలైన వివిధ సంగీత రీతులే కావచ్చును. అన్నమాచార్యుల

వారి అపూర్వ కీర్తనలను సంగీతంతో మేళవించి భావితరాల వారికి యిలాంటి గ్రంథాల ద్వారా అందించడం, వాటిని ప్రచారంలోనికి తేవడం శ్రీ మంచాళవారికి శాశ్వత కీర్తిని ఆర్జించగలవని పూర్తిగా విశ్వసిస్తున్నారు.

'శ్రీవిద్య'
1048, II క్రాస్‌రోడ్డు
శ్రీపురం, బెంగుళూరు–21

ఆర్. ఆర్. కేశవమూర్తి

విషయ సూచిక

అవతారిక :

ఇందు శ్రీమన్నారాయణుని ప్రస్తుతించుచు అయ్యవారు, ఆ దేవుని గుణ గణములను చెప్పుకొనుచు 'నారదాది మునుల గాన మాధురులకు చొక్కెడి ఓ దేవా! నీవు కలియుగము నందలి జనులకు కల్పతరువు వలె శేషాచలము నందు నెలకొని యున్నావు. వేదములను ఉద్ధరించినావు. యాదవ కులమునందు పుట్టినావు. నీవు నాద ప్రియుడవు. నీకు నా నమస్సులు'. అని కొనియాడుచున్నారు.

రాగ లక్షణము :

తోడి. ఇప్పుడు యిది బిలాస్ ఖానీ **తోడి** యని వ్యవహరింపబడుచున్నది. నిజమునకు **తోడి** రాగమును దేశీయ రాగములలోనిదిగా కర్నాటక సంగీతజ్ఞులు పేర్కొనియున్నారు. కాని **తోడి** తన దేశీయతను కోల్పోయి కర్నాటక గమక వరికాదులను పూర్తిగా సంతరించుకొని ఇప్పుడు మనము పాడుచున్న రూపమును దాల్చినదేమోయని తోచుచున్నది. ఏలననగా **తోడి** స్వరము లే కలిగి ఇప్పటికీని తన ప్రత్యేకతను నిలుపుకొనుచు ఉత్తర దేశీయుల సంగీత పద్ధతియందు విన వచ్చుచున్న యీ బిలాస్ ఖానీ **తోడి**యే కర్నాటక సంగీతము నందలి **తోడి** రాగమునకు పూర్వ రూపమైనచో కావచ్చును. ఇప్పటికినీ కొందరు ప్రాచీన విద్వాంసులు **తోడి** రాగమున గాంధార, ధైవత, నిషాదములను నియత స్థానములందు పట్టుచు పాడుచుండుట కలదు. అట్లు పాడినచో అది బిలాస్ ఖానీ **తోడి**కి చాల దగ్గరగనే యున్నట్లు వినబడుచుండును. ఈ రచన యందలి సాహిత్యమును గమనించి దీనిని యీ రాగమునందే స్వరపరచుట జరిగినది. ఇది జన ప్రియమయి, ప్రచారమునకు వచ్చినది గనుక అట్లే యుంచుట జరిగినది.

ఆరోహణ : స రి గ ప ద ని సా

అవరోహణ : స ని ద మ గ రి గ స

ఖిలాన్ ఖనీ తోడి – ఆది

ప. నారాయణతే నమో నమో
నారద సన్నుత నమో నమో ॥

చ. మురహార భవహార ముకుంద మాధవ
గరుడ గమన పంకజ నాభా
పరమ పురుష భవ బంధ విమోచన
నరమృగ శరీర నమో నమో ॥ ॥ నారాయణతే ॥

జలధి శయన రవి చంద్ర విలోచన
జలరుహా భవనుత చరణయుగా
బలి బంధన గోప వధూవల్లభ
నలినోదరతే నమో నమో ॥ ॥ నారాయణతే ॥

ఆదిదేవ సకలాగమ పూజిత
యాదవ కుల మోహనరూపా
వేదోద్ధర శ్రీవేంకటనాయక
నాద ప్రియతే నమో నమో ॥ ॥ నారాయణతే ॥

ప. స రి గా | రి స రి ని || న సా రి | మా - - ||
నా - రా | య ణ తే - || న మో న | మో - - ||

గ ప ద ని | ద మ గ రి || గ రీ ని | సా - - ||
నా - ర ద | స - న్నుత || న మో న | మో - - || ॥ నారాయణతే ॥

చ. ప ప ద ని | ద మ గ రి || గ రీ ని | స రి మ మ ||
ము ర హా ర | భ ర హా ర || ము కుం ద | మా - ధ వ ||

గ ప ద స | స స సా || రి గ రి ని | సా - - ||
గ రు డ గ | మ న పం || క జ నా - | భా - - ||

౩.

ప ద స రి̇ | గ̇ గ̇ గ̇ గ̇ || రీ̇ ని ని | స̇ రి̇ మ మ ||
ప ర మ పు | రు ష భ వ || బం ధ వి | మో - చ న ||

గ̇ గ̇ రి̇ రి̇ | ని దా మ || గ గా రి | సా - - ||
న ర మృ గ | శ రీ ర || న మో న | మో - - || ॥ నారాయణతే ॥

అవతారిక :

"నీవు నాకు చేసుకొన్న మగడవు, నన్నేలినది గొప్పా? మనసిచ్చి లాలించి మన్నించేది కావలెను గాని నాకు ఆశలు గొలిపి రాకుండ నుందువా? ఇచ్చిన మాటలు నిలబెట్టుకొని నన్నానందింపజేయుట పౌరుషముగాని, నీవు నన్ను చేరి కూడినను, నా కైవసమైయుండుట నాకు కావలెను. నీ చనవులిచ్చిన అంతే చాలును." అని నాయిక తన నాథుడగు శ్రీ వేంకటేశ్వరునితో విన్నవించు కొనుచున్నది.

రాగ లక్షణము :

తోడి ప్రాచీన రక్తిరాగములలో నొకటి. కొందరు లక్షణకారులు దీనిని దేశీయ రాగమని చెప్పియున్నారు. కాని ఇది కొన్నివందల యేండ్లనుండి కర్నాటక సంప్రదాయములలో ఇమిడిపోయి తన దేశీయ లక్షణములను పూర్తిగా వదలుకొని నట్లున్నది. మహా సముద్రమువంటి గంభీర సంచార సందర్భములుగల ఈ రాగమునందు తాళ్ళపాక వారినుండి నేటివరకు ఎందరో వాగ్గేయకారులు రచనలు చేసియున్నారు. ఇందలి గమక వరికాదులు, స్వరలిపి విధానములకు అతీతములై ఆహిరి, సైంధవి, హుస్సేని, నీలాంబరి వంటి రాగములవలె గురుముఖత అభ్యసింప వలసి యున్నవి. ఇందు ముఖ్యముగా క్షేత్రజ్ఞులవారి పదములయందుగల రాగభావములు ప్రాచీనములై తాళ్ళపాకవారి రచనలయందలి ఛాయలు ఇంకను కానవచ్చునని తోచుచున్నది. ఇది ఇప్పటి వాడుక ప్రకారము 72 మేళకర్తలలో ఎనిమిదవదిగా గుర్తింపబడుచున్నది. సంపూర్ణ సంపూర్ణము. దీనిని హనుమత్తోడి యని వ్యవహరించుటయు కలదు.

తోడి—త్రిపుట

ప. మెచ్చితిమి నిన్నును మేలు వాడవౌదువు
నిచ్చలు మా కన్నిటాను నీవే గురిగాక ||

చ. చేసుకొన్న మగడవు చేకొనక మానేవా
వాసితోడ రక్షించేదే వైపుగాక
ఆస గొలిపినవాడ వట్టే రాక మానేవా
బాస దప్పకుండేదే పంతముగాక || || మెచ్చి ||

ప్రియమైనవిభుడవు బెరయక మా సేవా
క్రియతో మన్నించుటే కీరితిగాక
నియతమైనవాడవు నెట్టుకొనక మా సేవా
జయముగా నేలుటే సంగతి గాక || || మెచ్చి ||

శ్రీవేంకటేశుడవు చేరి కూడక మా సేవా
కైవసమై వుండినదే ఘనత గాక
యీవల నన్నేలితివి ఇచ్ఛగించక మా సేవా
యేవల్లా జన విచ్చుటే యెక్కుడుగాక || || మెచ్చి ||

శృం : 19-54

ప. - - ప | ద ప ప మ గా || గ రి రీ స | రి స నీ సా ||
- - మె | చ్చి - - - తి || మి - - - | ని - - న్ను ||

- - ద ని | సా సా - రి || గా - | మ గ మా పా ||
- - మే - | లు వా - - || డ - | వౌ - - దు ||

ద ప ప మ గ మ | ప ద ని ద మ || ద పా దా - | నీ సా ||
వు - - - ని - | చ్చ - - లు - || మా - క - | న్ని టా ||

సా గ మ | ప ద ని ద మ || ప మ గ రి స రి | గా మా ||
ను నీ - | వే - - - గు రి || గా - - - - - - | కా - ||

ద ప ప మ ప | ద ప ప మ గా || గ రి రీ స | రి స నీ సా ||
- - - - మె | చ్చి - - - తి || మి - - - | ని - - - న్ను ||

చ. - - మ | మా ద ప ప మ || గా - | గ రి రీ సా - ని ||
- - చే | సు కో - - - || న్న - | మ - గ డ - - ||

సా ధ ని | స స సా || స రి గా | మా మా ||
వు చే - | కొ న క || మా - - | నే వా ||

- - గ మ | నీ ని ద || ద ని సా రి స ని ద | పా ద ప మా ప మ గ రి ||
- - వా - | సి తో - || ఉ - ర - - - - - | డిం - - - - - చే - ||

సా స రి | గ మ ప ద ని ద || మ పా | పా - - ||
దే వై - | పు - - - - - || గా - | క - - ||

- - స | సా రి స ని ద || పా మ పా - | ప గ మా ద ప ||
- - ఆ | స గో - లి - || పి - న - | వా - - డ - ||

దా ద ని | సా స రి గా || రి సా | స ని పా ద ని ||
వు అ - | ట్టే రా - - || క - | మా - - నే - ||

సా ద ని | సా స రి గా || రి సా | స ని పా ద ని ||
వా శా - | స త - - || ప్ప క | యుం - దే ||

సా గ మ | ప ద ని స సా రి స ని ద || పా ద ప మా ప మ గ రి | స రి గ మా ||
దే వం - | త - - - ము - - - - - || గా - - - - - - - - | కా - - - ||

ద ప ప మ ప | ద ప ప మ గా || గ రి రి స | రి స నీ సా ||
- - - - మె | చ్చి - - - తి || మి - - - | ని - - న్ను ||

అవతారిక :

ఇందు నాయిక ఖండిత. తన కోపమును వ్యంగ్యముగా వ్యక్తము చేయక స్పష్టమగు మాటలలో "నీకు ఆపెయందు మమతలున్నచో నీ వద్దనే యుంచుకొనుము. మాకేల చెప్పెదవు? ఆపె నీకు కంచము పొత్తు సొంతయైనచో అగుగాక. నాకేల? నీ కిష్టమైనచో ఆపె పుట్టములే కట్టుకొనుము. గోడ గడిగినచో కుప్ప పడినట్లున్నది నీచేతలు. దప్పికలిగినచో నీరు త్రాగుదురు గాని నేయి త్రాగుదురా?" అని నాయకుడగు శ్రీ వేంకటేశ్వరుడు తనయందు ఇష్టము కలిగి రాగా వచ్చియు ఇంకొకతెను మెచ్చుటలు సహించక దెప్పి పొడుచుచున్నది.

తోడి—రూపకం

మరిగిన నీకేకాక మాకేలరా
తెరమఱగింతే నీవు తీసివేయనేలరా || పల్లవి ||

ఆడకురా నాముందర ఆకెగుణగుణాలు సారె
గోడ గడుగ నసలే కుప్పవడీని
వోడక నీ కితవైతే వుట్టి గట్టు కుందు గాని
నూడు బంటుతో బలాలు చూపి చెప్పనేలరా || మరి ||

ఎంచకురా ఆకెపొందు యెక్కుడుగా నాయెదుట
యొంచబోతే మంచము కిందింతా నుయ్యే
కంచముపొత్తు గలిగితే కలవెల్లా నితవుగా —
నించుకా జలిలేకున్నా నెందగాయనేలరా || మరి ||

కప్పకురా ఆకె చీర గట్టుకొంటి వదె నీవు
వుప్పాలికి యినుమడౌ నొద్దికై తేను
యిప్పుడె శ్రీవేంకటేశ యిటునన్ను గూడితివి
దప్పికి నీరే కాక తగనీ నెయ్యేలరా || మరి ||

శృం : 25-515

ప. - ప ప ద ప మా || ద ప ప మ గ గ రీ సా ||
- మ రి గి న నీ || తే - - - కా - - క ||

సా - ని ధ ని ధ ని || సా - - - - ||
మా - - కే - - ల || రా - - - - ||

- గ మా ద మ - ద ని || సా రి స నీ సా ||
- తె ర మ ఱ గిం - || తే నీ - - వు ||

- ప ద సీ ద ని స ని ద మ || గ మ ద మ గ రి సా స రి ||
- తీ - సి వే - - - య - || నే - - - ల - రా - - ||

గ మ ప ప ద ప మా || ద ప ప మ గ గ రీ సా ||
- - మ ర గి న నీ || కే - - - కా - - క ||

చ. - ద ద ద ప ద నీ || ద ని స ని ద మ గ మ ||
- ఆ ధ కు రా - - || నా - - - ము - ద ర ||

- స రి గ మ పా ద ప ప మ || గా గ రి రీ సా ||
- ఆ - కె గు ణ - - ము - || లు సా - - రె ||

- స రి గ మ ప ద ప || మ మ గ మా మా ||
- గో - ద గ డు గ - || న స - లే - ||

- మ ప ద ని స ని ద మా || పా - - - - ||
- కు ప్ప - వ - డి - - || ని - - - - ||

- గ మ ద మ ద || ని ద నీ సా ||
- వో ద క నీ - || కి త వై తే ||

\- స̇ రి̇ గ̇ రి̇ ని స̇ రి̇ స̇ ద ని || స̇ ని ద ప ద ని సా స̇ ||
\- వు - ట్టి - గ - - - ట్టు - || కుం - - - దు - గా ని ||

\- స̇ రి̇ గా̇ మ̇ || గా̇ ప̇ మ̇ గ̇ గ̇ రి̇ స̇ ||
\- సూ డు బం టు || తో బ - లా - - లు ||

\- ద ని సా స రి̇ స̇ ని ద ప || ద ప ప మ గ గ రి స స రి ||
\-చూ - - పి - చె - - ప్ప || నే - - - - - - ల ర - - ||

గ మ ప ప ద ప మా || ద ప ప మ గ గ రీ సా ||
\- - మ ర గి న ని || కే - - - కా - - క ||

అవతారిక :

ఇందు నాయిక ముగ్ధ. ఆమెను గురించి 'నాయకుడగు శ్రీ వేంకటేశ్వరునకు నెలత మనసులో నిండు వలపున్నది. కన్నులలో తరి తీపులున్నవి. పెదవులపై చిరునవ్వులున్నవి. ఆమె మాటలయందు ఆసలెన్నో యున్నవి. ఆమె నీసొమ్మై యున్నది. ఈమెను గురించి నీకేమి చెప్పుదుము? మా అలమేలుమంగను అనుగ్రహించి ఏలుకొనవయ్యా!' అని చెలులు స్వామికి నివేదించుచున్నారు.

రాగ లక్షణము :

సామవరాళి ప్రాచీన రాగము. ఇది ఇప్పటి వాడుక ప్రకారము 1వ మేళకర్తయగు గానమూర్తి జన్యము. స రి మ ప ద ని స | స ని ద ప మ గ రి స అనునవి ఆరోహణావరోహణములు. మేళకర్తల ఆవిర్భావమునకు పూర్వమే ఎంతో ప్రచారమునందున్న యీ రాగము తన పేరునందే ఇముడ్చుకొన్న వరాళి స్వరూపమును 'ప మ గా' అనునప్పుడు 'స రి గా' అనునప్పుడు చూపించుకొను చున్నది. ఇంత అందమైన రాగమునందు ఇతర వాగ్గేయకారుల రచనలు దొరకకుండుట చిత్రముగనే యున్నది.

సామవరాళి—రూపకం

ఏమని విన్నవించేము యిట్టె కనుగొనవయ్యా
మోమున జేతులలోన మొక్కులున్నవి || పల్లవి ||

నెలత మనసులోన నిండువలపులున్నవి
నెలవి నవ్వులలోన సిగ్గు లున్నవి
తలిరుమోవి మీద తరి తీపులున్నవి
కలువ కన్నులలోన కాంతులున్నవి || ఏమని ||

అంగన మాటలలోన నడియాస లున్నవి
రంగగు చన్నులపై కరగు లున్నవి
అంగపు సేవలలో బ్రియముల్లెల్లా నున్నవి
సింగారంపు గొప్పుమీద సేసలున్నవి || ఏమని ||

కప్పి యలమేలుమంగ కౌగిట నీ మేనున్నది
చిప్పిల జెక్కులమీద చిహ్నాలున్నవి
యిప్పుడె శ్రీ వేంకటేశ యిద్దరును గూడితిరి
నెప్పున నీకె వేల నీ వుంగర మున్నది || ఏమని ||

రేం : 25-93

ప. పా ద ప మ మ || ప మ గా గ రి రీ సా ||
ఏ మ ని వి న్న || విం - - చే - - ము ||

స రి రి స స ని స రి || మ మ పా ద ప ప మ ||
ఇ - ట్టే - - - క ను || గో న వ య్యా - - - ||

ప ద స స నీ || ద ప ద ప ప మ పా ||
మో - ము న చే || తు ల లో - - - నా ||

ప ద ప మ మ మ గ గ || గ రి రీ సా - రి మా ||
మొ - - క్కు లు - - న్న || వి - - - - - - || || ఏమని ||

చ. రి మ ప ప ద ద || ద ప పా ప మ గా రి స ||
నె ల త మ న సు || లో - - న - నిం డు - ||

స ని ధ ఫ ధ సా రి || మా - - - - ||
వ - ల - పు లు న్న || వి - - - - ||

స రి మా పా || ద ప ప మ పా - ద సా ||
నె ల వి న || వ్వు - ల - లో - - న ||

స ని ప ద ద ప ప మ ప ద || పా - - - - ||
సి - - గ్గు లు - - - న్న - || వి - - - - ||

ప ద స స రి మ మ || మ గ గా రి స ||
త లి రు మో - - వి || మీ - ద త రి ||

స ని ప ద ద ప ప మ ప ద || సా - - - - ||
తీ - - పు లు - - - న్న - || వి - - - - ||

స రి గా గ రి రీ || స ని ద ప దా ||
క లు వా క - - || న్న ల లో - నా ||

ద ప మ మ ప మ గ గ || గ రి రీ స రి స రి మా ||
కాం - - డు లు - - న్న || వి - - - - - - - ||

|| ఏమని ||

అవతారిక :

ఇందలి నాయిక విరహోత్కంఠిత. శ్రీ వేంకటేశ్వరునకు, తన విరహమును చెప్పుమని చెలికత్తెను వేడుకొనుచున్నది. చెక్కిట చేయిచేర్చి నాధుని మక్కువలు తలచి తలచి నిట్టూర్పుచు సాత్విక భావములతో నిద్దుర లేక తానెట్లు పతిరాకకై వేచియున్నదో చెప్పుకొనుచున్నది.

రాగ లక్షణము :

భూపాళ రాగము ప్రాచీనరక్తి రాగములలో నొకటి. ఇది ఇప్పటి వాడుక ప్రకారము 8వ మేళమగు హనుమత్తోడి జన్యము. స రి గ ప ద స । స ద ప గ రి స అనునవి ఆరోహణావరోహణములు. దీనిని కొందరు మాయామాళవగౌళ జన్యముగా పాడుచుండుటయు కలదు. కాని రేవగుప్తి, బౌళి మున్నగు రాగములు 15వ మేళ జన్యములుగా వాడుకయందుండుటవలన అట్లే పాడినచో భూపాళకు ప్రత్యేకించబడిన రాగస్వరూపము ఏర్పడదు. దీనిని లక్షణకారులందరూ 8వ మేళజన్యమనియే చెప్పియున్నారు. ఇందు ప్రాచీన వాగ్గేయకారుల రచనలు అచ్చటచ్చట కానవచ్చుచున్నవి. సంప్రదాయము నెరిగిన విద్వాంసులు తోడి జన్యముగానే పాడుచున్నారు.

భూపాళం — త్రిపుట

ఏమని విన్నవించేనే యిక దనతో నేను
నేమాన వచ్చెగా నన్ను జిత్తగింపు మనవే || పల్లవి ||

మక్కువ దనపై నా మతి తలపోతలకు
చెక్కుపై నిడుకొన్న నాచెయ్యే సాక్షి
అక్కరతో విరహపు టసు రుసురులకును
ముక్కున బెట్టిన నా ముత్తెమే సాక్షి || ఏమని||

తన్ను బాసి నిద్రలేక తగవేగించి నందుకు
కన్నుల నుండిన యట్టి కాటుకే సాక్షి
వున్నతపు గోరికల నుమ్మగిలినందుకు
పన్నీటి చెమటల పయ్యదే సాక్షి || ఏమని ||

నిబ్బరపు బరపుపై నే బొరలాడినందుకు
గుబ్బల గంధపు బేంట్లగురు (తు) లే సాక్షి
పబ్బ యలమేల్మంగపతి శ్రీ వేంకటేశుడు
ఇందు అయ్యవారు (శ్రీ) వేంకటేశ్వరుని కొన్ని విచిత్రములగు సందేహములను తీర్చుమని అడుగుచున్నారు. "పంచేంద్రియములతో పాటు పుట్టిన ఈ శరీరమును, ఇంద్రియముల నుండి వేరు చేయుట యెట్లు? ఒక దాని వెనుక ఒకటి పెంపొందించుచు, పోషించుకొనుచు వచ్చిన ఆశలను మనసు నుండి ఎట్లు దూరము చేయుట? నీటియందు నివసించు చేపలను నీరు వదలి పొమ్మనుట యెట్లు? తల్లి నుండి బిడ్డలను వేరు చేయుట యెట్లు? నాకు తెలియకున్న దయ్యా! నా మనసునందే పరమాత్మవై నీవు వెలుగుచు నుండగా నాకు పాపములెట్లు తగులును? ఇదంతయు విచిత్రముగా నున్న" దని చెప్పుకొనుచున్నారు.

మలహరి—ఆది

దేవ యీ తగవు దీర్చవయ్యా
వేవేలకు నిది విన్నపమయ్యా ॥ పల్లవి ॥

తనువున బొడమిన తతి నింద్రియములు
పొనిగి యెక్కడికి బోవునయా
పెనగి తల్లికడ బిడ్డలు భువిలో
యెనగొని యెక్కడి కేగుదురయ్యా ॥ దేవ ॥

పొదుగుచు మనమున బొడమిన యాసలు
అదన నెక్కడికి నరుగునయా
వొదుగుచు జలముల నుండు మత్స్యములు
పదపడి యేగలి బాసీనయ్యా ॥ దేవ ॥

లలి నొకటొకటికి లంకెలునివే
అలరుచు నేమని యందు నయా
బలు (శ్రీ) వేంకటపతి నా యాత్మను
గలిగితి వెక్కడి కలుషములయ్యా ॥ దేవ ॥

౹౹ : 5—260

ప. మా ప ద సా ద ద | ప మ గ రి | మా పా ||
దే వా - యీా త గ | వు దీ - ర్చ | వ య్యా ||

మా పా ద ద ప ప | మా ప ప | ద ద పా ||
వే వే ల కు ని ది | వి న్న ప | మ - య్యా || ||దేవా||

చ. స రి మ మ గ గ రి రి | స రి గా | రి రి రి స ||
త ను వు న బొ డ మి న | త తి నిం | ద్రి య ము లు ||

స రి మ మా ప వ మ | మ ప ద ద | పా - - ||
పొ స గి యె క్క డి కి | పో - వు న | యా - - ||

ద స స స రి రి రి స | స ద ద స | స రి రి ||
పె న గి త - ల్లి క డ | బి - డ్డ లు | భు వి లో ||

స స రి గ రి రి స స | ద ద ప మ | పా పా ||
యె న గొ ని యె - క్క డ | కే - గు దు | ర య్యా || ||దేవా||

అవతారిక :

"పక్వమునకు వచ్చిరాని స్థితియందున్న మనసునకు నిలకడ లేకున్నది. పదికోట్ల జన్మముల యందు చేసిన పాపములైనను క్షణములో పోగొట్టగల శక్తిగల శ్రీ వేంకటనాథుని చేరినను నిశ్చలుడను కాలేకున్నాను. సంసారకూపముల యందు పడి పొరలెడి జీవులు శరణనిన త్రుటిలో ముక్తిని ప్రసాదించగల వాడగు వేంకట విభుని చేరియు, కొలువ లేకున్నాను" అని అయ్యవారు చెప్పుకొనుచున్నారు.

మలహరి — రూపకం

పండియు బండదు చిత్తము పరిభవమెడయదు కాంతుల
యెండలనే కాగితి మిక నేలాగో కానీ ॥ పల్లవి ॥

పదిగోట్లు జన్మంబుల బాయని కర్మపు బాట్లు
వదలక వొక విషయములో వడి దీరుచు నితడు
చెదరని నిజదాసులకును శ్రీహరి మాకిపు డ తక
హృదయము నిలువదు చంచల మేలాగో కాని ॥ పండియు ॥

కూపపు బహు నరకంబుల కోట్ల సంఖ్యల బొరలేటి
పాపములొక నిముషములో బాపగ గలడితడు
కాపాడగ దలచిన యా కమలాపతినే మీతని
యేపున గని మనలేమిక నేలాగో కాని ॥ పండియు ॥

జడిగొని యెన్నడు బాయని సంసారపు బంధంబుల
విడుమని వొక నిముషములో విడిపించును యితడు
కడు గొలిచిన వారికి వేంకటపతి నే మీతని
నెడయక కొలువగ లేమిక నేలాగో కాని ॥ పండియు ॥

అ : 5–177

ప. పా ద ద పా || ప మ గా రి స || స రి ప మ గ గ ||
పం డి యు పం || డ దు చి త్త ము || ప రి భ వ మె డ ||

రి రి సా స స || స ధ స స రీ || గా రి రి స రి ||
య దు కాం తు ల || యెం - డ ల నే || కా గి తి మి క ||

మా గా రీ || మా పా - - ||
నే లా గో || కా నీ - - || ||పండియు||

చ. ప ధ పా ప మ || గా రీ స స || స రి మ మ పా ||
ప ది కో టు ల || జ న్మం బు ల || ఖా - య ని క ||

మ ప దా పా || మ ప ద స̇ స̇ స̇ || స̇ స̇ రి̇ రి̇ సా̇ ||
ర్మ పు ఖా ట్లు || వ ద ల క వో క || ని మి ష ము లో ||

స̇ స̇ రి̇ స̇ ద ప || మ మ పా - - || ప ద స̇ స̇ స̇ రి̇ ||
ప డి దీ - రు చు || ని త డు - - || చె ద ర ని ని జ ||

రి̇ మ గ̇ గ̇ రి̇ రి̇ || స̇ రి̇ మ మ గా || రి̇ రి̇ సా̇ స̇ స̇ ||
దా - సు ల కు ను || శ్రీ - హ రి మా || కి పు డం త క ||

మ ప ద స̇ ద ద || మ ప ద ద ప ప || మ గ రి మ పా ||
హృ ద య ము ని లు || వ దు చం - చ ల || మే - లా - గో ||

దా పా - - ||
కా నీ - - || ||పండియు||

అవతారిక :

"నాధుని యందు నీకు ప్రేమ యుండితే అన్నియు నీకే ఇష్టములగును. నీవు ఆ ప్రేమను కనబరచునప్పుడు కొసరి కొసరి మాటాడుట, అతని భావములను చెప్పించుకొనుట, నీవు కొంచెము చేవిడుట, అతనిచే తక్కినది చేయించుట, మొదలగునవి నేర్చుకొని, అతని వలన ఆనందమును పొందవే. నా మాట మన్నించితివి గనుక నాయకుడగు శ్రీ వేంకటేశ్వరుడు నిన్నేలినాడు," అని చెలికత్తె నాయికను మెచ్చుకొనుచున్నది.

రాగ లక్షణం :

పూరభి అని తాళ్ళపాక వారి రచనలయందు కనబడుచున్న రాగమే పూర్వియై యుండునని తోచుచున్నది. పూర్వి భాషాంగముగా కొందరు చెప్పియున్నారు. పూర్వి యిప్పుడు ఉత్తర హిందుస్తానమున ప్రచారములోనున్నది. ఇందు రెండు మధ్యమములు వచ్చుచుండుట వలన ఇది భాషాంగము. స రి గ మ ద ప ద ని స । స ని ద ప మ గ మ గ రి స । అనునవి ఆరోహణావరోహణములు. ఇందు ఇతర వాగ్గేయకారుల రచనలు ప్రచారమునందు కనబడుటలేదు. దీనిని ఇప్పటి వాడుక ప్రకారము 15వ మేళమగు మాయామాళవగౌళ జన్యముగా కొందరు చెప్పియున్నారు. కర్నాటక సంగీత గమక వరికాదులతో పాడి చూచినచో రాజ స్వరూపము కొంత వరకు అవగాహన మగుటకు వీలన్నది. ఇందు 'ప మ గా' అనునప్పుడు ప్రతి మధ్యమమును విడిగా 'మ గ రి స' అనునప్పుడు శుద్ధ మధ్యమము పలుకుచున్నవి.

పూరభి—రూపకం

వెగ్గళించ జూచితేను వేసటలౌను అందు
వెగ్గళ మైతే వలపు వెల్లి విరిసీని ॥ పల్లవి ॥

సగము మాటాడవే వో సతి నీ వాతనిచేత
సగముదెలిసి కొనే జాడ యెట్టిదో
తగులు గొంత చూపవే తరవాత నాతనికి
దగులు గలిగితేను తమకించీనిపుడు ॥ వెగ్గళించ ॥

మొదల గొంత నవ్వవే మోహానకు నీ కతడు
మొదలు దుదా గలితే ముంచి నవ్వీని
యెదురు చూడవే మొక మెదురుకట్ల దాను
యెదురు చూచీ రతికి నితవు గలితేను ॥ వెగ్గళించ ॥

చేయి చాచవే నీవు (శ్రీ) వేంకటేశుడు రేడో
చేయి వట్టి తీసి నీ సిగ్గు వాసీని
యీ యడనుండి కూడితి విన్నిటా నా మాట విని
యీ యెడనే ఆతడు నిన్నిదివో మన్నించె ॥ వెగ్గళించ ॥

శృం : 19–536

ప. - స రి గా మ ॥ ద ని సా స ని దా పా ప మ ॥ గ మ ని ని దా పా ప మ ॥
- వె గ్గ ళిం చి ॥ చూ - - చి - తే - ను - ॥ వే - స - ట లా - - ॥

గ మ గా రి స ॥ - సా స ని ధ నీ ॥ స రి స రి గా - - ॥
- - ను అం దు ॥ - వె గ్గ - ళ మై ॥ తే - - - - - - ॥

గ మ ద ని స ని ద ని ద ప ॥ ప మ గ మ గా రి స ॥
వ - ల - పు - వె - - ల్లి ॥ వి - రి - సీ ని - ॥ ॥వెగ్గళించి॥

చ. ప ద ప పా ప మ ॥ గా మ గ రి స ॥ స రి గా మా ॥
స గ ము మా - - ॥ టా డ వే వో - ॥ స తి నీ వా ॥

ద ప దా ని ని దా పా ॥ - ప మ గా మ గ రి ॥ గ రి స రి గా మ ॥
త - ని చెం - - త ॥ - స గ ము తె లి సి ॥ కొ - నే - జా డ ॥

ని ని దా పా ప మ పా ॥ - - - - - - - ॥
ఫ - - - ట్టి - ద్దో ॥ - - - - - - - ॥

- ప మ గ మ దా ని ॥ సా స ని సా - ॥ స ఠి గా మ గ ॥
- త గు లు - కొం త ॥ చూ ప - వే - ॥ త రు వా - త ॥

ఠి స ని ద ని ని సా ॥ - స స సా స ని స ఠి స ని ॥
నా - - - త ని కి ॥ - త గు లు క - లి - గి - ॥

ద ని స ఠి స ని ద పా ॥ పా ప మ గ మ గా ॥
తే ని - - - - - ను ॥ త మ - కిం - చి ॥

ని ని ద ప మ గ మ గ రి స ॥
ని - ప్పు - - - డు - - - ॥ ||
॥వెగ్గళించి॥

అవతారిక :

శ్రీ వేంకటనాథుని సర్వేశ్వరత్త్వమును, భూ నభోంత రాళముల నిండియున్న విశ్వరూపమును తలంచుకొనుచు అయ్యవారు ఆ మహానుభావునకు శరణని చెప్పుకొనుచున్నారు.

రాగ లక్షణం :

వసంతరాగము ప్రాచీనము. ఇప్పటి వాడుక ప్రకారము 15వ మేళమగు మాయా మాళవగౌళజన్యము. రి స గ మ ద ని స । సా ని ద ని ద మ గ మ ప మ గ రి స అనునవి ఆరోహణావరోహణములు. సంగీత సంప్రదాయ ప్రదర్శినియందును, పూర్వాచార్యులును చెప్పియున్నారు. సర్వకళాకోవిదుడును, మహానుభావుడును యగు రామరాజ భూషణుడు పంచమ ప్రయోగమును చెప్పియున్నారు. ఐనను వాడుకయందు 'గ మ ద మ' అను ప్రయోగమే తప్ప, పంచమ ప్రయోగము వినబడుట లేదు. 'పూర్వ వసంత' అను నొక రాగము ఉత్తర హిందుస్థానమున వాడుకయందున్నట్లు తెలియుచున్నది. ఇది నేడు మనము పాడుకొనుచున్న వసంత వలె నున్నది. అన్నమయ్య వారి రచనలు యిందే స్వర పరుపబడినవి.

వసంత—ఆది

ఇతర మెరగ గతి యిదియె శరణ్యము
సతత పూర్ణునికి శరణ్యము ॥ పల్లవి ॥

సర్వ లోకముల సామై కాచిన
సర్వేశ్వరునకు శరణ్యము
ఉర్వికి మింటికి నొక్కటై పెరిగిన
సార్వభౌమునకు శరణ్యము ॥ ఇతర ॥

శ్రీకాంత నురము చెంగట నిలిపిన
సాకారునకును శరణ్యము
పై కొని వెలిగెటి పరం జ్యోతియై (యా)
సౌకుమారునకును శరణ్యము ॥ ఇతర ॥

తగ నిహపరములు దాసుల కొసగెటి
జగదీశ్వరునకు శరణ్యము
నగు (శ్రీ) వేంకట నాథుడ నీకు
సగుణ మూర్తి యిదె శరణ్యము || ఇతర ||

అ : 11–81

ప. స మ గ మ ద ద ద మ | గ గ మ గ | రి స ని ||
ఇ త ర మె ర గ గ తి | యి ది యె శ | ర ణ్యా ము ||

స రి స ని స ని ధ ధ | ని సా ని | సా - - ||
స త త పూ - ర్ణ ని కి | శ ర ణ్య | ము - - || ||ఇతర||

చ. దా ద ద ద మ గ మ | దా ద మ | మ గ మ మ ||
స్వ ర్గ లో - క ము ల | పా లై - | కా - చి న ||

స మ మ గ మ ద ద మ | గ మ గ మ | దా - - ||
స - ర్వే - శ్వ రు న కు | శ ర - ణ్య | ము - - ||

ద మ ద ద నీ ద ద | నీ స స | రి రి స స ||
ఉ - ర్వి కి మిం టి కి | నొ క్క ట | చె రి గి న ||

సా ని దా ద ద మ | గ మ గ రి | సా - - ||
సా ర్వ భౌ ము న కు | శ - ర ణ్య | ము - - || ||ఇతర||

అవతారిక :

"జనన మరణముల సందడి యందు తిరుగు లాడుచుండెడి జీవులు హరి స్మరణమును పట్టుకొమ్మను మరచి యేమరినచో ఇంకేమి గలదు ? సూర్య చంద్రులకు ఉదయాస్తమయములు నిర్ణీతములై నడుచుచునే యున్నవి. అద్దమునందలి నీడల వంటివగు జగద్వ్యాపారము లలో తగిలి యేమర వద్దు సుమీ ! లోపల, బయట నిండియున్న ఆ శ్రీహరి, వేంకటపతి, ఆతనిని మరువక కడతేరు మార్గమును వదలక సాధించు" మని తన మనసునకు, చెప్పుకొనుచున్నట్లు అయ్యవారందరికీ బోధించుచున్నారు.

వసంత — ఆది

మఱచితి మంటే మరి లేదు
తఱితో దలచవో దైవపు (ము) మనసా || పల్లవి ||

పుట్టుచు నున్నది పోవుచు నున్నది
పట్టపు జీవుల ప్రపంచము
నట్టనడుమనే నరహరి నామము
గుట్టున దలచవో గొనకొని మనసా || మఱచితి ||

పొద్దు వొడుచునదె పొద్దు గుంకునదె
తిద్దిన జగముల దిన దినము
అద్దపు నీడల యంతర్యామిని
వొద్దనె తలచెనొ నరవో (తలచవో వొనరగ) మనసా || మఱచితి ||

లోపల వెలుపల లోగొని వున్నది
శ్రీపతి మహిమల సృష్టి యిదే
యేపున శ్రీ వేంకటేశ్వరు డితడే
ధాపన్ని నమ్మిచు దలచవో మనసా || మఱచితి ||

అ : 11–117

ప. స గ మ గ మా దా | మ గ మా | దా - - ||
మ ఱ చి తి మం శే | మ రి తే | దు - - ||

ద ని సఁ ని సఁ రిఁ సఁ ని | దా మ మ | గ రి సా ||
త ఱి తో - ద ల చ వా | దై వ ము | మ న సా || ॥మఱచితి॥

చ. మా మ గ గ రి రి స | స ప స గ | మా మ మ ||
పు ట్టు చు ను - న్న ది | పో - వు చు | ను న్న ది ||

మ గ మ మ దా మ మ | గ మ ద ద | దా - - ||
ప - ట్ట పు జీ వు ల | ప్ర పం - చ | ము - - ||

దా మ ద ద ని దా | ద మ ద ని | సాఁ సఁ సఁ ||
న ట్ట న డు మ నే | శ్రీ - హ రి | నా మ ము ||

సఁ ని సఁ గఁ రిఁ సఁ ని ద | మ ద మ గ | రి రి సా ||
గు - ట్టు న ద ల చ వా | గొ న కొ ని | మ న సా || ॥మఱచితి॥

అవతారిక :

"శ్రీ కాంతుడగు వేంకటనాథుడు కలియుగమునందు జీవులకు కొంగు బంగారమై శేషగిరి యందున్నాడు. ఈతని వైభవములే ముజ్జగముల యందలి ముదములు, ఆమోదములు. ఈతని ఆనందములే లోకముల యునికి, మనికి, వేదములను రక్షించుటకు మత్స్యమై, అమృతమును దేవతలకు ఇచ్చుటకు కూర్మమై, దైత్యులను సంహరించుటకు వరాహమై, ప్రహ్లాదుని రక్షించుటకు నారసింహుడై, బలి నణచుటకు వామనుడై, గర్వోద్ధతులైన దుష్ట క్షత్రియుల బారి నుండి శిష్టులను కాపాడుటకు పరశురాముడై, అనాథులను కాచుటకు సీతారాముడై, భూమి భారమును తొలగించుటకు శ్రీ కృష్ణుడై, లోకములయందు సుఖ శాంతులను నెలకొల్పుటకును, ధర్మమును కాపాడుటకును, ఆయా సమయముల యందు అవతరించి ఆనందించెడి ఆ పరమాత్ముని విభవమే యిది" యని అయ్యవారు శ్రీనివాసుని వైభవములను కొనియాడుచున్నారు.

రాగ లక్షణము :

పాడి ప్రాచీన రాగము. స రి మ ప ద ప ని స । స ని ప ద ప మ రి స అనునవి ఆరోహణావరోహణములు. ఇప్పటి వాడుక ప్రకారము ఇది 15వ మేళమగు మాయామాళవ గౌళ జన్యము. ఇందు ఆధునికుల రచనలు కానవచ్చుటలేదు. తాళ్ళపాకవారి రచన లనేకములు గలవు. ఒకప్పుడిది బహుళ ప్రచారమున గల రక్తి రాగములలో నొకటియేమో!

పాడి — ఆది

అందరి బ్రదుకులు నాతనివే
కందువెల్ల శ్రీకాంతు నిదే ॥ పల్లవి ॥

వేమరు జదివెడి విప్రుల వేదము
సోము (మ) కవైరి యశో విభవం
శ్రీమించు నమరుల జీవనమెల్ల సు
ధామ ధనుని సంతత కరుణే ॥ అందరి ॥

హితవగు నిలలో సిసుఖమెల్లను, దితి సుత దమనుడు దెచ్చినదే
తతి తల్లి దండ్రి తానై కాచిన, రతి ప్రహ్లాద వరదుని కృపే ॥ అందరి ॥

అలరిన యమరేంద్రాదుల బ్రదుకులు, బలి బంధను కృప బరగినవే
బలసి మునుల యాపదలు వాపుటకు, బలునృప భంజను పరిణతలే || అందరి ||

పూని యనాథుల పొందుగ గాచిన, జానకీ విభుని సరసతలే
నానా భూ భరణంబులు నందుని, సూనుడు చేసిన సుకృతములే || అందరి ||

తలకొని ధర్మము తానై నిలుపుట, కలుష విదూరుని గర్వములే
నిలిచి లోకములు నిలిపిన ఘనుడగు, కలి యుగమున వేంకటపతివే ! || అందరి ||

అ : 11–123(ii)

ప. ప మ ప ప ద ద ప ప | ప మ ప మ | మ రి రీ ||
అం - ద రి బ్ర తు కు లు | నా - త ని | వే - - ||
రి స రి మ మ ప ప మ | పా ద ద | పా - - ||
కం - దు వె - ల్ల శ్రీ - | కాం తు ని | దే - - || ||అందరి||

చ. ప మ ప ప ద ద ప ప | ప మ ప ప | ద ద ప ప ||
వే - మ రు చ ది వె డి | వి - ప్రు ల | వే - ద ము ||

ప ద ప ని స స స ని | స స రి రి | సా - - ||
సో - ము క వై - రి య | శో - వి భ | వం - - ||

స రి మ మ రి రి స స | స ని స రి | రి స స ని ||
శ్రీ - మిం చు న మ రు ల | జీ - వ న | మె - ల్ల సు ||

ప స స ని ప ద ప మ | ప ద ప మ | రి మ పా ||
ధా - మ ధ ను ని సం - | త త క రు | జే - - || ||అందరి||

అవతారిక :

విరహోత్కంఠిత యగు నాయికను వర్ణించుచు 'నీవు ప్రత్యక్షమై ఆమెకు వరమీవయ్యా. నీ యందలి విరహముచే తాప మధికమై నిట్టూర్పులు విడచుచు, నీ కూటముల తలపులు మనసు నిండి, కన్ను లరమోడ్చి, నులి వెచ్చని విరహమున, జడలు కట్టిన కురులతో అదనెరుగక, నిరాహారియై నీ తలపుల పులకరింతలో వనవాసమును చేయుచు నివ్వెరపాటున మౌనియై తపము చేయుచున్నది. ఈమెను కరుణించవయ్యా" అని చెలి నాయకుడగు శ్రీ వేంకటేశ్వరునకు విన్నవించుచున్నది.

పాడి—ఝంపె

ఇదివో యింతట వరంబీవయ్యా
కదిసి ప్రత్యక్షంబు గావయ్యా చెలికి ॥ పల్లవి ॥

తరుణి నిను బెడబాసి తపము శాయగ దొడగె
విరహంపు నులిగరుల విరి జడలతో
అరమోడ్పు కనుగొనల ఆనందముల తోడ
బరువైన నిట్టూర్పు పవనము తోడ ॥ ఇదివో ॥

ముదిత నిను దలపోసి మునిమార్గమున జెలగె
మొదల నివ్వెరపాటు మోనంబుతో
వదలని పులగముల వనవాసములతోడ
అదనెరగని నిరాహారంబుతోడ ॥ ఇదివో ॥

ఉవిద నీతో గూడి యోగంబు సాధించె
వివరంబు తోడ శ్రీ వేంకటేశ
నవకమగు రతుల నానా విధంబులతోడ
కవగూడి యున్న చిరకాలంబుతోడ ॥ ఇదివో ॥

శృం : 13—290

ప. సరిమపా | దపనిసా || రిరిసనిపదపమపద | పా పమరిస ||
ఇదివో ఇం | తటివరం || బీ - - - వ - - - - - | య్యా - - - - ||

సనిపదప | నీ సా రి || మా పదపమప | సనిపదపమరిస ||
కదిసిప్ర - | త్యక్షంబు || గా వ - - - య్య | చె - లి - కి - - - ||
||ఇదివో||

చ. పదపదద | పదదపపమమ ||
తరుణినిను | బెడబా - - - సి ||

రిమపపా దపపమ | రిరిసనిస ||
తపముసే - - - - | యగదొడగె ||

పధప నిస | రిససనిసరి ||
విరహాం - బు | నులికు - రుల ||

సరిమమమ | పా దపపమపా - ||
విరిజడల | తో - - - - - - - ||

వదపా పమ | వద పనిస ||
అరమోడ్పు - | కనుగొనల ||

సరిమా మా పమరిరి | ససనిసాస ||
ఆ - - నం - - - ద | ముల - తోడ ||

- పనిస రిరి | రిరిరీరి ||
- బరువై - న | ని - ట్టూర్పు ||

సనిపదపమ | పా పమరిస ||
ప - వనముల | తోడ - - - ||
||ఇదివో||

అవతారిక :

వేంకటపతి సన్నిధి నుండి వచ్చిన చెలులు పద్మావతీదేవికి విభుని వినయములు వర్ణించుచు "దేవీ ! స్వామి నీకు దాసుడట. నీ పనుపులను చేయు కింకరుడట, నీవు తన కడ లేకుండుటచే అహిపతి శయనంబు బహు తాపంబగుచు, తాను బహు వేదనలకు పట్టుపడుచున్నాడట. ఇవిగోనమ్మా, అతని రహస్యపు లేఖలు" అని చెప్పుచున్నారని అయ్యవారు శ్రీనివాసుని విరహమును వివరించుచున్నారు.

పాడి—ఆది

విభుని వినయములు వినవమ్మా నిను
నభయం బడిగే నయ్యో తాను ॥ పల్లవి ॥

రహస్యమున శ్రీరమణుడు పంపిన
విహారణ లేకలు వినవమ్మా
అహిపతి శయనంబతి తాపంబై
బహు వేదన కగపడెనట తాను ॥ విభుని ॥

ఆదిమ పతి నీయడుగుల కెరగిన
వేదాంత రచన వినవమ్మా
నీ దయ గానక నిమిషమె యుగమై
ఖేదంబున నలగేనట తాను ॥ విభుని ॥

కింకరుడట నీ కినుక సేతలకు
వేంకట పతి గతి వినవమ్మా
సంకె లేక నీ చనవున జగములు
కొంక కిపుడె చేకొనెనట తాను ॥ విభుని ॥

శృం : 12—307

ప. - మ పా ద ద ద ప మ రి రి స | స ని ఫ ధ ఫ ని | సా - రి మ మ ||
- వి భు ని వి - న - య ము లు | వి - న - వ - | మ్మా - - ని ను ||

- ప దా ప నీ స ని సా | స ని ప ద ప మ రి స | స రి మ ప దా ||
- అ భ యం - బ డి గీ | న - - - యో్యా - - - | తా - - - ను ||
॥విభుని॥

చ. ప దా ద ద ద దా | - ప దా ప మా | రీ రి స ||
ర హా స్య ము న శ్రీ | - ర మ ణు డు | పం పి న ||

- స రీ మ మా పా ద ద ప మ | మ ప ద ద ప మ | రి స రి మ పా ||
- వి హా ర ణ శే ఖ - లు - | వి న వ - - - | మ్మా - - - - ||

- ప దా ప నీ సా స ని సా | స రి మా రీ | రి స నీ సా ||
- అ హి ప తి శ య - నం | బ - తి తా | వం - - బై ||

- ప దా ప నీ స ని స స | స ని ప ద ప మ రి స | స రి మ ప దా ||
- బ హు వే - ద న క గ | ప - డె - న - ట - | తా - - - ను || ॥విభుని॥

అవతారిక :

శ్రీహరిని ఆదిదేవునిగా చెప్పుచు అవయవములయందు శిరస్సు, ఇంద్రియములయందు మనస్సు, గుణము లన్నిటియందు పరమజ్ఞానము యెట్లు ముఖ్యములగుచున్నవో, అట్లే మంత్రములన్నిటి యందలి సారమును శ్రీ వేంకటేశ్వరుని నామమునందే యున్నదని అన్నమయ్యవారు చెప్పుచున్నారు.

రాగ లక్షణము :

ఈ బౌళి రాగము ప్రాచీన రక్తి రాగములలో నొకటి. దీనిని పూర్వాచార్యులు ఘనరాగ ఉత్తర పంచకమున చేర్చియున్నారు. ఇది మాయా మాళవగౌళజన్యముగా యిప్పటి గ్రంథకర్తలు వ్రాసియున్నారు. ఆరోహణ- స రి గ ప ద స, అవరోహణ- స ని ద ప గ రి స అని యుండుటచే ఇది 51వ మేళమయిన కామవర్ధని జన్యమనినను అనవచ్చును ఉత్తర దేశస్థులు ఇదే ఆరోహణావరోహణములు గల రాగమును 'త్రివేణి' యందురు. తాళ్లపాక వారి రచనల యందు యీ రాగము కొంచెమధికముగనే కనబడుచున్నది. దీనికి సన్నిహితములగు మాయామాళవగౌళ జన్యములును అగు రాగములు ఇప్పుడు వాడుక యందు లేనివి ఎన్నియో వీరి రచనలయందు కనబడుచున్నవి.

బౌళి—ఆది.

వెదకిన నిదియే వేదార్థము
మొదలు తుదలు హరిమూలంబు ॥ పల్లవి ॥

మునుకొని అవయవములు యెన్నైనా
పనివడి శిరసే ప్రధానము
యెనలేని సురలు యెందరు గలిగిన
మునుపటి హరియే మూలంబు ॥ వెదకిన ॥

మోవని యింద్రియములు యెన్నైనా
భావపు మనసే ప్రధానము
యీవల మతములు యెన్ని కలిగినా
మూవురలో హరి మూలంబు ॥ వెదకిన ॥

యెరవగు గుణములు యెన్ని కలిగినా
పరమ జ్ఞానము ప్రధానము
యిరవుగ శ్రీ వేంకటేశ్వరు నామమె
సరవి మంత్రముల సారంబు ॥ వెదకిన ॥

అ : 11–141(i)

ప. గ ప ప ద ద స స ని | ని ద ద ప | ప ద పా ||
వె ద కి న ని ది యే - | వే - దా - | - ర్థ ము ||

గ ప ప ద ప ప గ రి | గ ప గ రి | సా - - ||
మొ ద లు తు ద లు హ రి | మూ - లం - | బు - - || ॥వెదకిన॥

చ. గ ప ప ప ప ద ద ప | ప గ గ ప | పా ద ప ||
ము ను కొ ని అ వ య వ | ము లు ఎ - | న్నై నా - ||

ప ప ద ప ప ప గ రి | గ రి రి | సా - - ||
ప ని వ డి శి ర సే - | ప్ర ధా న | ము - - ||

ప గ ప ప ప ద ద ప | ద స స రి | రి స స స ||
ఎ న లే - ని సు ర లు | ఎం - ద రు | క లి గి న ||

స రి గ ప గ రి సా | స ని ప ద | స ని ద ప ||
ము ను ప టి హ రి యే | మూ - లం - | బు - - - || ॥వెదకిన॥

అవతారిక :

నాయిక శ్రీ వేంకటేశ్వరుడగు తన నాయకునితో సల్లాపములాడుచు "సృష్టి యందలి వైచిత్ర్యము నేమనవచ్చునో! కొందరికి కొన్ని హితవులై ఆనందము కలిగించునవియై యుండగా, కొందరికి బాధలను కలిగించునవిగా నున్నవి. కర్పూరము విరహులకు బాధ కలిగించును. పుష్పములలోకెల్ల రాజువంటిదగు చంపకమునకు భ్రమరములు తొలగిపోవును. చందమామను చూచి కమలములు తలలు వంచుకొనును. ఇట్లే కామినుల నవ్వులు, జంకెనలు, సిగ్గు పడుటలు వంటివి నాయకులకు ఆనందముతో కూడిన తియ్యని బాధను కలిగించును. నీవు గనుక నేనంగీకరించి పొందితిని సుమా!" అని గోముగా చెప్పుకొనుచున్నది.

ఇందు అన్నమయ్యవారు చమత్కారములగు నుపమానములతో రాత్రి యంతయు తన ప్రియునితో నాయిక గడిపినట్లు సూచించుటకో యనునట్లు ప్రాతఃకాలోచితమగు బౌళి రాగమున ఈ పదమును పాడుకొన్నారు.

బౌళి—త్రిపుట

ఏమని చెప్పగవచ్చు యింతా నీ భాగ్యమే
వేమారునెంచి చూచితే వింతలై నిలుచును ॥ పల్లవి ॥

ధరలో కప్పుర మందరికి జల్లనై యుండు
విరహులకై తేను వేడై యుండును.
తరుణులకు నవ్వులు తగ వినోదమైయుండు
కెరలించి నీకవే వెంగములై పరగును ॥ ఏమని ॥

ఇమ్ముల సంపంగి పూవులిందరి కితవై యుండు
తుమ్మెదల కై తేనే దొరయకుండు
కొమ్మలకు జంకెనలు కోరి సింగారాలై యుండు
వుమ్మడి నీకై తే మర్మా లొరయుచుండును ॥ ఏమని ॥

భూమికెల్లా జందమామ పొసగించు వేడుకలు
తామరలకై తేనే తలవంపులు
కామించి శ్రీ వేంకటేశ గక్కన నన్నేలితివి
యీమేలు నీకై తేను యియ్యకోలై యుండను (?,) ॥ ఏమని ॥

శృం : 13-150

ప. - - సరి | గా పా || గ పా ద ని ద | పా గ రి ||
- - ఏ - | మ ని || చె ప్ప - - - | గ వ - ||

సా గ | పా - ద సా || స ని ద ని దా | పా గ రి || సా
చ్చు యిం | తా - - నీ || భా - - - - | గ్య మే - || -

- - ప ద | సా సా || రి స రి గా స | రీ రీ ||
- - వే - | మా రు || ఎం - - చి - | చూ చి ||

రీ స | స ని పా ద ప || ప గ ద ప ద ప | గ ప గ రి సా ||
తే విం | త - - లై - || ని - లు - - - | చు - - - ను || ॥ఏమని॥

చ. - - స రి | గా గా || గ ప ద ప గ ప | గ రి రీ సా ||
- - భూ మి | కె ల్ల || చం - ద - - - | మా - - మ ||

- - స రి | సా స ని ధా || ప ధ సా | స రి స రి గా గా ||
- - పొ స | గిం చు - - || వే - డు | క - - - - లు ||

- - గ ప | దా సా || స ని ద ని దా | పా పా ||
- - తా మ | ర ల || కై - - - - | తే నే ||

గ రి స రి గా | ప గ దా పా || - - ప గ | పా దా ||
త ల వం - - | పు - - లు || - - కా - | మించి ||

ప ద సా | స గ రీ రి || రీ గ ప | గ రి స రి గా గ రి రీ ||
శ్రీ - వేం | క - - టే || శ గ - | కృ - - - - న - - ||

స సా | స ని ద ప దా || - - ప ద | సా సా ||
న న్నే | లి - తి - వి || - - యూ - | మే లు ||

రి స రి గా స | రీ రీ || రీ స | స ని పా ద ప ||
నీ - - కై - | తే ను || - యి | య్యా - - కో - ||

ప గ ద ప ద ప | గ ప గ రి సా ||
లై - యుం - - - | డు - - - ను ||

॥పమని॥

అవతారిక :

జీవికి కలుగు సుఖ దుఃఖములు, తుది మొదలు లేని పుట్టుట, గిట్టుటలు మొదలగు వాటికి తాను బాధ్యుడ ననుకొనుట తక్క, నిజమునకు ఇవి యన్నియు శ్రీ వేంకటేశ్వరుని లీలలేయని తెలుసుకొను జ్ఞానము పొందుటకు ప్రయత్నించుటయే సార్థకత యగునని అన్నమయ్య వారు చెప్పుచున్నారు

బౌళి — ఝంపె

ఏది తుద దీని కేది మొదలు
పాదు కొను హరి మాయ బరగు జీవునికి ॥ పల్లవి ॥

ఎన్ని బాధలు తనకు నెన్ని లంపటములు
యెన్ని వేదనలు మరి యెన్ని దుఃఖములు
ఎన్ని పరితాపంబు లెన్ని తలపోతలు
ఎన్ని చూచిన మరియు నెన్నైన గలవు ॥ ఏది తుద ॥

ఎన్ని కొలువులు దనకు నెన్ని యనుచరణలు
ఎన్ని యాసలు మరియు నెన్ని మోహములు
ఎన్ని గర్వములు దనకెన్ని దైన్యంబులివి
ఇన్నియును దలప మరి యెన్నైన గలవు ॥ ఏది తుద ॥

ఎన్నిటికి జింతించు నెన్నిటికి హర్షించు
నెన్నిటికి సాధించు నెన్నిటికి దిరుగు
ఇన్నియును దిరువేంకటేశులీలలు గాగ
నెన్ని చూచినను దానెవ్వడును గాడు ॥ ఏది తుద ॥

అ : 11–(ii) 36

ప. ప ద స స రి ॥ సా స సా ॥ రి గ రి సా ॥
ఏ - ది తు ద ॥ దీ ని కే ॥ ది మొ ద లు ॥

సా ఠి గ ఠి ॥ స స స నిద ॥ పపదపగ ॥
పాదుకొను ॥ హరిమా - య ॥ బరగుజీ - ॥

పదపా - ॥
పునికి - ॥ ॥ పదితుద ॥

చ. పా ద పా ॥ దపదపద ॥ పా ద పా ॥
ఎన్ని జా ॥ ధలుతనకు ॥ నెన్నిలం ॥

దపప గా ॥ గా ప పద ॥ దనిదదప ॥
పటములు ॥ ఎన్ని వే - ॥ దనలుమరి ॥

పా ద పా ॥ ప గ పా - ॥ పా ద ద సే ॥
ఎన్ని దుః ॥ ఖములు - ॥ ఎన్ని పరి ॥

ఠి స సా ఠి ॥ సా ఠి గ పే ॥ గా ఠి సా ॥
తా - పంబు ॥ లెన్నితల ॥ పోతలు ॥

సా ఠి స ని ॥ దదపపగ ॥ గా పా ప ॥
ఎన్ని చూ - ॥ చినమరియు ॥ నెన్నైన ॥

దనిదపా ॥ గా ప దప ॥ గరిసరిగా ॥
గలవు - ॥ ఎన్నై - న ॥ గలవు - - ॥ ॥ పదితుద ॥

అవతారిక :

"పద్మావతీదేవి పెదవులపై గల కస్తూరి గురుతులు, కనుకొలనుల యందలి కెంపుల తళుకులు, చెక్కులపై జారెడు చిరు చెమటలు మొదలగునవి గమనించిన చెలులు ఎకసక్కెము లాడుచు గద్దరి తిరువేంకట పతికి, ఆమె వ్రాసిన లేఖలా! అతని హృదయమున ఆమె నాటిన చూపులు వెనుకకు తీసుకొనగా అంటిన నెత్తుటి మరకలా! అతని కరుణా కటాక్షము తనపై ప్రసరింపగా పారవశ్యమున ప్రవహించిన ఆనందామృత ప్రవాహములా అని వేడుకగా మాటలాడుకొనుచున్నా" రని అయ్యవారు చెప్పుచున్నారు.

రాగ లక్షణం :

నాదనామక్రియరాగము ప్రాచీనము. ని స రి గ మ ప దా - ద ప మ గ రి స నీ ఆరోహణావరోహణములు కలిగియున్నను మధ్యస్థాయి యందలి నిషాదమును కొంచెముగా స్పర్శించెడి సంగతులను కలిగియున్నది. 'ప ని ద పా' అను ప్రయోగమున కించిత్ కైశికి నిషాదము కూడ వేయుట వైణికుల సంప్రదాయము గనుక దీనిని భాషాంగమనియే చెప్పుకొన వలెను. ఇది యిప్పటి మాయామాళవగౌళ మేళజన్యము. వెంకటముఖి సంప్రదాయమున ఈ రాగమును సంపూర్ణ సంపూర్ణముగా యెంచి మాయామాళవగౌళ మేళమునకును దీనికిని అంతగా భేదము లేదేమోనని తోచుచున్నట్లుగా చెప్పియున్నారు. క్షేత్రజ్ఞుని పదమునందు కనబరచిన రాగస్వరూపమే ఇప్పుడును వాడుకలోనున్నది. ఇందు పదములయందుగల రాగ స్వరూపము నిషాదాంత్యముగనే కనబడుచున్నది.

నాదనామక్రియ - చతురశ్రఏక

ఏమొకో చిగురు టధరమున యెడచెడ గస్తురినిండెను
భామిని విభునకు వ్రాసిన పత్రిక కాదు గదా		॥ పల్లవి ॥

కలికి చకోరాక్షికి గడ కన్నులు గెంపై తోచిన
చెలువం బిప్పుడిదేమో చింతింపరె చెలులు
నలువున ప్రాణేశ్వరుపై నాటిన యాకొన చూపులు
నిలువున బెరుకగ నంటిన నెత్తురు గాదుగదా		॥ ఏమొకో ॥

పడతికి చనుగవ మెఱుగులు పై పై బయ్యెద వెలుపల
కడుమించిన విధమేమో కనుగొనరే చెలులు
ఉడుగని వేడుకతో బ్రియుడొత్తిన నఖశశిరేఖలు
వెడలగ వేసవికాలపు వెన్నెల గాదు గదా ॥ ఏమొకో ॥

ముద్దియ చెక్కుల కెలకుల ముత్యపు జల్లుల చేర్పుల
వొద్దికలాగు లివేమో వూహింపరె చెలులు
గద్దరి తిరువేంకటపతి కామిని వదనాంబుజమున
అద్దిన సురతపు జెమటల అందము గాదు గదా ॥ ఏమొకో ॥

శృం : 12–82

ప. - స స స స రి స ని | ని స స రి | రి స స స ||
- ఏ మొ కో చి గు రు ట | ధ ర ము న | యె డ నె డ ||

- రి ప మ గా రి స | - ని ని ని | స స రి రి ||
- క స్తు రి నిం డె ను | - భా మి ని | వి భు న కు ||

సా రి ప ప మ గ రి | గ మ గా రి రి | సా - - ||
వ్రా సి న ప - త్రి క | కా - - దు గ | దా - - ||

సా స రి గ మ గా రి రి | సా - - | - - - - ||
ఓ హో - కా - - దు గ | దా - - | - - - - || ॥ఏమొకో॥

చ. - మ మ మ మ మా మా | గ మ ప ద | పా ప మ ||
- క లి కి చ కో రా | క్షి కి క డ | క న్ను లు ||

పా దా పా ప మ | ప ప దా | పా ప మ ||
కెం పై తో చి న | చె లు వం | బి ప్పు డు ||

గా రీ సా స రి | స ని స రి | గా - - ||

దే మో చిం తిం - | వ రె చె లు | లు - - ||

- మ మ మ మ మా మా | గ గ మా ప మ | గా మ గ రి రి ||

- న లు వు న ప్రా ణే | శ్వ రు పై - - | నా - - టి న ||

గా మా ప మ గా మ గ రి రి | - స స స స | స రి స ని ||

యా కొ న - చూ - - పు లు | - ని లు వు న | పె రు క గ ||

సా రి ప ప మ గ రి | గా మ గ రి రి | సా - - ||

నం - టి న నె త్తు రు | కా - - దు గ | దా - - ||

నీ స రి గా మ గ రి రి | సా - - | - - - - ||

ఓ హో - కా - - దు గ | దా - - | - - - - ||

॥ఏమొకొా॥

అవతారిక :

ఇందు లక్ష్మీ నారాయణులగు నాయికా నాయకులను చూచి ఆనంద పరవశులై చెలులు "పున్నమి వెన్నెల, పూవుల వాసన వలెనున్నది మీ జోడు, పాలజలనిధిపై తేట బంగారు లోపల వన్నె వలె నున్నది మీ కలయిక, మన్మథుని పుట్టినిల్లు ఆపె నీ యురముపై నున్న సోయగమును చూచి ఏమని మెచ్చగలము! అందరిని కన్నతల్లి, ఆది మూలము అగు మీరు యిందు శ్రీ వేంకటేశ్వరుడు అలమేలు మంగలై అవతరించి మమ్మేలు చున్నారు" అని అయ్యవారు అనుచున్నారు.

నాదనామక్రియ — రూపకం

దేవర వైతి విన్నిటా దేవులాయె నాపె నీకు
ఆవల మిమ్మిద్దరి నేమని పొగడేమయ్యా ॥ పల్లవి ॥

పున్నమ వెన్నెల జోడు పూవులలోని వాసన
ఉన్నతిమీరి నీ వురమెక్కెను.
మన్నన సంపదరాశి మదనుని పుట్టినిల్లు
వన్నెతో నీకు రాణివాసమాయను ॥ దేవర ॥

పాలజలనిధి తేట బంగారు లోపలికళ
కీలితముగా నీ కెంగేలు వట్టెను.
మేలుకో సాకారము మించులోకము భాగ్యము
తాలిమితో నీకు మూలధనమాయను ॥ దేవర ॥

అందరిని గన్నతల్లి ఆది మూలమైన లక్ష్మి
కందువ నీ ముంజేతి కంకణమాయెను
యిందునె శ్రీ వేంకటేశ యీపె సర్వమోహనము
కందువాయ నిన్ను గూడె (డి) కలిమెల్లా మెచ్చె ॥ దేవర ॥

శ్లోం : 13—8

ప. సా - రి | గ రి సా || రి స | స స ని సా ||
దే - - | వ ర వై || తి వి | - న్ని - టా ||

- స రి | మ మా మ || గ మ ప ద | ప మ గ మ ప మ గ రి ||
- దే - | వు లా యె || నీ - - - | పె - నీ - - - కు - ||

మ గ | మ పా ప మ || ద ప | ద ని ద ప ||
ఆ - | వ లా - - || మి - | మ్మి - ద్ద రి ||

మా | మ గ మ పా ప మ || ద ద ప మ | గ మ ప మ గ రి సా ||
నే | మ - ని పొ గ - || దే - - - | మ - - - - - య్య || ||దేవర||

చ. - మ | మ మా ద ప ప || ప ప మ గ | గ రి గా మా ||
- పు | న్న మ - - వె || న్నె - ల - | లో - - డు ||

- మ | మ మ గ ప మ గ రి || స ని సా | - రి గ రి గా ||
- పు | వ్వు ల - లో - - - || ని - వా | - - స - నా ||

- స | రి స రి స నీ || సా - రి | గ రి గా ||
- ఉ | న్న తి మీ - - || రి - - | నీ - - ||

మ ప | ప ప మ గ మా ప ద || పా | - - - - ||
యు ర | మె - - - - క్కె - || ను | - - - - ||

- గ | మ ప దా || ప ద | ని ప దా ||
- మ | న్న న సం || ప ద | రా - సి ||

మ ద | ప ద ని ప || ద మ | ప గ మా ||
మ ద | ను ని వు - || ట్టి ని | - - ల్లు ||

- మ | మ మా మ || గ మ ప | మ మ ప ద ద ||
- వ | న్నె తో - || నీ - - | కు రా - - ణి ||

మ ప | మ గా మ || ద ద ప మ | గ మ ప మ గ రి సా ||
వా - | స మా య || ను - - - | - - - - - - - ||

సా - రి | గ రి సా || రి స | స స ని సా ||
దే - - | వ ర వై || తి వి | న్ని - - టా || ॥దేవర॥

అవతారిక :

ఇందు నాయకుని చేతలను దెప్పిపొడుచుచు 'చెలి నీ తలనే పొద్దు పొడిచెనా. నీ వంటి వారు లోకమునం దెందరో కలరు. ఈల కూరలో వుప్పు చాలదని ఇల్లాలిని వేధించువారు లేరా! అట్లే యున్నవి నీ చేతలు' అని శ్రీ వేంకటేశ్వరునకు ఎకసక్కెముగా హెచ్చరించుచున్నది. ఇందు ఆనాటి సామెతలు కొన్ని అయ్యవారు చెప్పియున్నారు.

నాదనామక్రియ—రూపకం

నీ తలనే వేగెనా నిన్ను దూర బనిలేదు
జాతి బుల్ల దీగెలకు సారెనలుగుదురు ॥ పల్లవి ॥

తియ్యని మాటలెపో తెలువ మోవిచాడేది
కయ్యమడిచి వూరకే కారమ నేవు
అయ్యరో నీవే కాదు అలి నొల్లనివారు
వొయ్యనె యీలకూరకు వుప్పు చాలదందురు ॥ నీ తలనే ॥

చల్లని చూపులెపో సతి కన్నుల జల్లేవి
వొల్లని వాడవై అవే వుడుకనేవు
మెల్లనె నీవు కాదు మేలు మేలు అంటే నీళ్ళు
బల్లిదులైన వారు పాటి గంప దెత్తురు ॥ నీ తలనే ॥

కూరిమి కౌగిలేకా కొమ్మ నిన్ను గూడినది
బీరాల నీ వేమిటికో బిగువనేవు
యీ రీతి శ్రీ వేంకటేశ యేకమైతి వితరులు
మేర మీరే వారి గంటే మిక్కిలి లోనౌదురు ॥ నీ తలనే ॥

శృం : 13—50

ప. ప రి | ప మ గా || రి స | రి గా - ||
నీ - | త ల నే || వే - | గె నా - ||

మ గ | మ పా మ || ద ప | ద మ పా ||
ని - | న్ను దూ ర || ప ని | లే - దు ||

మా | మ మా మ || గ మ | ద ప దా ||
జా | తి పు ల్ల || తీ - | గె ల కు ||

మ ప | మ గ రి గ || ప మ గ రి | సా - - ||
సా - | రె న లు గు || దు - - - | రు - - || || నీ తలనే ||

చ. - ప | ప పా - || ప మ ప | ద ప మా ||
- తి | య్య ని - || మా - - | ట లె పో ||

గ మ | ప ప మ గ రి || స రి | గ రి గా ||
తె రు | వ మో - - పి || నా - | డే - ది ||

సా | రి స స ని || సా | రి గా - ||
క | య్య మ డి చి || వూ | ర కే - ||

గ మ | ద ద ప మ గ రి || ప మ గ రి | సా - - ||
కా - | ర - మ - నే - || - - - - | వు - - ||

- గ | మ పా ప మ || ప ద ని | - ప ద ప ||
- అ | య్య రో నీ - || వే - - | - కా - దు ||

పా | ద ప మా ప మ || గ రి | గా మా ||
ఆ | లి - నో ల్ల - || ని - | వా రు ||

- మ | మ మ మా || మ మ గ | మ ద ప దా ||
- వో | య్యొ నె యీ || ల కూ - | - ర - కు ||

- ప | ద పా ప మ || గ మ ప ద | ప మ గ మ ప మ గ రి ||
- వు | వ్వు చా ల - || దం - - - | దు - రు - - - - - ||

స రి | ప మ గా || రి స | రి గా - ||
నీ - | త ల నే || వే - | గె నా - || ॥ నీ తలనే ॥

అవతారిక :

"చరాచరమయమగు సృష్టియంతయును నిండియున్న దేవరు? వేరు వేరు నామములతో వెలసియున్న యీ దేవతలందరును ఎవరు? అవాఙ్మానస గోచరుడవైన నీ వొక్క చోటనే యుందువనుకొన్నాను. సర్వజ్ఞుడై సంచరించు వాడెవ్వడు? జీవాత్మల వెంట పరమాత్ముడవై నీవున్నా వనుకొనినచో జగన్నాటక సూత్రమును త్రిప్పుచున్న వారెవ్వరు? విశ్వపరిపూర్ణులము, దైవములము అని చెప్పుకొనుచున్న వీరందరును యెవరు? శ్రీ వేంకటాద్రి యందు స్థిరమై నీ వుండగా యిది యంతయు యెట్లు జరుగుచున్నది?- ఈ మాయారహస్యమును విశదీకరింపుమయ్యా!" అని అయ్యవారు వేంకటాధీశ్వరుని ప్రార్థించుచున్నారు.

నాదనామక్రియ — చాపు

ఈ సుర లీమును లీచరాచరములు
ఈ సకలమంతయు నిదియెవ్వరు ॥ పల్లవి ॥

ఎన్నిక నామములిటు నీవై యుండగ
ఇన్ని నామముల వారిది యెవ్వరు
ఉన్న చోటనే నీ వుండు చుండగ మరి
యిన్నిటా దిరుగు వారిది యెవ్వరు ॥ ఈ సుర ॥

ఒక్క రూపై నీవు వుండుచుండుగ మరి
తక్కిన యీ రూపములు తామెవ్వరు
ఇక్కడ నక్కడ నీవు యిటు ఆత్మలలో నుండ
మక్కువ నుండు వారు మరి యెవ్వరు ! ॥ ఈ సుర ॥

శ్రీ వేంకటాద్రిపై చెలగి నీ వుండగా
దైవంబులను వారు తామెవ్వరు
కావలసిన చోట కలిగి నీ వుండగా
ఈ విశ్వపరిపూర్ణ లిది యెవ్వరూ ॥ ఈ సుర ॥

ప. స్ని - | స స స రి || గ గా | రీ సా ||
యీా - | సు ర ళీ - || ము ను | లీ చ ||

స్ని స | స స స రి || రి మా | మ మ ప మ ||
రా చ | ర ము లు - || యీా - | స క ల - ||

గా మ | గా రి రి || గా రి | సా - - ||
మం త | యు ని ది || యె వ్వ | రు - - || ॥ యీా సురళీ ॥

చ. రి మ మ | మా మా || గ మా | ప ద పా ||
ఎ - న్ని | క నా || మ ము | లి టు నీ ||

మా ప | పా ప మ || మ ద ద | దా ద ప ||
వై - | యుం డ గ || యి - న్ని | నా మ ము ||

పా మ | గా మ మ || పా ద | పా - - ||
ల - | వా రి ది || యె వ్వ | రు - - ||

మ ద ద | దా ద ప || పా మ | గా రీ ||
వు - న్న | చో ట నె || నీ - | వుం డ ||

గా మ | పా మ గ || రీ రి | సా ని ని ||
గా - | మ రి - || యి న్ని | టా తి రు ||

సా రి | గా రి రి || గా రి | సా - - ||
గు - | వా రి ది || యె వ్వ | రు - - || ॥ యీా సురళీ ॥

అవతారిక :

"ఇరువదియైదు తత్త్వములు గల యీ దేహమున నుండెడి జీవాత్మ తన చెంతనే గల పరమాత్మను గుర్తింపనేరక అణువు మొదలు బ్రహ్మపర్యంతము నిండియున్న అతని యునికిని తెలుసుకొనలేక వెదకులాడుచు, దేవదేవుడగు వేంకటనాథుని సేవకులకు ఇది యంతయు జగన్నాటక సూత్రధారి యాడెడి నాటకమేనని తెలియును. ఈ తెరమరుగు తెలియనివారికే" నని అయ్యవారు చెప్పుచున్నారు.

రాగ లక్షణం :

గుండక్రియ ప్రాచీనరాగములలో నొకటి. ఇది ఇప్పటి వాడుక ప్రకారము 15వ మేళమగు మాయామాళవగౌళజన్యము. అవరోహణమునందు స ద ని ప ద మ ప మ గ రి స-ఆరోహణమునందు సంపూర్ణము కలిగిన యీ రాగమును పూర్వాచార్యులు ప్రథమ యామమున గానము చేయదగినదని చెప్పియున్నారు. అన్నమయ్యవారి తరువాత, మేళకర్తలు పుట్టి సంపూర్ణ సంపూర్ణమగు మాయామాళవగౌళ ప్రచారమునకు వచ్చి, వక్ర సంపూర్ణమగు యీ రాగము మరుగున పడిన దేమోనని తోచుచున్నది. ఇందు ఇటీవలి వారివి ఒకటి రెండు రచనలు తప్ప కానవచ్చుట లేదు. ఇది అయ్యవారి కాలమున ఎక్కువగా ప్రచారమునందున్నట్లున్నది. ఇందు తాళ్ళపాకవారి రచనలెన్నియో గలవు.

గుండక్రియ — ఆది

తెలియని వారికి దెరమరుగు
తెలిసిన వారికి దిష్టం బిదియే ॥ పల్లవి ॥

కన్నుల యెదుటను గాంచిన జగమిది
పన్నిన ప్రకృతియు బ్రహ్మమునే
యిన్నిట నుండగ నిదిగాదని వారి
గన్నచోట వెదకగ బోనేలా ॥ తెలియని ॥

అగపడి యిరువదియైదై జీవుని
దగిలిన వెల్లా దత్త్వములే
నగవుల నిదియును నమ్మగజాలక
పగటున దమలో భ్రమయగ నేలా ॥ తెలియని ॥

అంతరంగుడును సర్వావతారము
నింతయు (శ్రీ) వేంకటేశ్వరుడే
చెంతల నీతని సేవకులకు మరి
దొంతి కర్మముల తొడసిన నేలా ॥ తెలియని ॥

అ : 11, i,–28

ప. స రి మ మ గ గ రి రి | స రి గ స | రీ - - ||
తె లి య ని వా - రి కి | తె ర మ రు | గు - - ||

ప మ ప ని స ని స రి | స ని ప ద | ప మ పా ||
తె లి సి న వా - రి కి | ది - ష్టం - | బ ది యే || ॥ తెలియని ॥

చ. ప మ ప ప ని ని స స | స ని స స | రి రి స స ||
క - న్నుల యె దు ట ను | కాం - చి న | జ గ మి ది ||

స రి మ మ గ గ రి రి | గ గ రి రి | సా - - ||
ప - న్ని న ప్ర కృ తి యు | బ్ర - హ్మా ను | నే - - ||

స ని స రి రి స స స | స ని స రి | రి స స ని ||
యి - న్ని ట నుం - డ గ | న ది గా - | ద ని హా రి ||

ప ని స స రి స స ని | ప ద ప మ | గ రి సా ||
గ - న్న చో - ట వె ద | క గ బో - | నే - ల || ॥ తెలియని ॥

అవతారిక :

"మనసును నిశ్చలముగా నుంచుకొనుట యను యోగమును సాధించిన వారు యోగులు. ఈ యనుభవమునందలి ఆనందము వారికే తెలియును. నిద్రయందు అవయవము లన్నియు తమ పనులను వదలి ఎట్లు నిశ్చలముగా నుండునో అట్లే పరమాత్మునిపై భారమునుంచి, చింతలను త్యజించిన వారికి భవ బంధములు తొలగిన ఆనందము కలుగుచున్నది. గతమునందు తాను పొందిన యనుభవములను తలచుకొని మానవులు సుఖదుఃఖములను మానసికముగా యెట్లు పొందుచున్నారో అట్లే పరమాత్ముని సాన్నిధ్యమును భావించుకొని, ఆ శ్రీహరి సన్నిధియందలి ఆనందమును పొందవచ్చును కదా! ఇట్లే జీవులు భావనా ప్రపంచమునందు ప్రయత్నించి తాము యెత్తిన అసంఖ్యాకములగు జన్మప లయందలి యనుభవములను యెట్లు పొందుచున్నారో యట్లే పరమాత్మునియందు లగ్నమనస్కులై, శ్రీ వేంకటనాథుని సేవించుట యందు గల ఆనందమును గ్రహించుకొని చింతలను దూరము చేసుకొని నిశ్చలత్వములోని పరమానందమును పొందుటకు ప్రయత్నించ వచ్చును కదా?" అని అయ్యవారు చెప్పుచున్నారు.

గుండక్రియ—ఆది

నిశ్చింతము పరమం సుఖమను మాటే నిజము నిజము తెలియరుగాని
ఆశ్చర్యంబిది పరమయోగులకు ననుభవులకు దృష్టాంతము సుండీ ॥ పల్లవి ॥

కర చరణాదులు గల చైతన్యము గక్కున జానువుపై నుండి
సరుగన సడిలిన నిద్రామందము సమకూడీ నరుల కటువలెనే
పరమాత్మునిపై సకలోద్యోగవు (గో) పాయంబులు దాదిగవిడిచి
ధరదానుండిన బ్రహ్మానందము తను దానే పైకొను జుండీ ॥ నిశ్చింతము ॥

ఉన్నతి దానొక దేశము లోపల నుండి క్రితము చూచిన నవియెల్లా
అన్నిదేశములు నటుదల పోసిన యంతకు గోచరమైనట్లు
ఎన్నగ బూర్వజ్ఞానంబున సర్వేశ్వరుడగు హరి దలచినను
సన్నిధియగు సుజ్ఞానానందము సత్యము సత్యంబదిసుండీ ॥ నిశ్చింతము ॥

ననిచిన ప్రపంచ కల్పములలో నానావిధముల జంతువులు
తనదా జూడగ రాని రూపులద్దములోపల గన్నట్లు
ఘనుడగు శ్రీ వేంకటపతి రూపము గక్కన నెదుటనె సేవించి
అనయము తనుదా సంతసించుట్లే యాత్మానందంబిది సుండీ ॥ నిశ్చింతము ॥

అ : 11 (1)–22

ప. మా - మా - ప ద ద ప మ | మ గ మా ప మ | గ స రీ ||
ని - శ్చిం - తం ప ర మం - | సు ఖ మ ను - | మా - శే ||

- స నీ ఫ ఫా స ని స రి | గ రి గా | మ - - ||
- ని జ ము ని జ ము తె లి | య రు గా | నీ - - ||

ప ద నీ స రీ స ని | స స రి గ | మ గ రి స ||
ఆ - శ్చ ర్యం - బి ది | ప ర మ యో | - గు ల కు ||

ని ని స స ని ని పా | ద ప ప మ | గ రి గ మ ||
న ను భ వు ల కు దృ | ష్టాం - త ము | సుం - డీ - || ॥నిశ్చింతము॥

చ. మ మ మ మ గ మ గ రి | స రి స ని | స రి గ గ ||
క ర చ ర ణా - దు లు | గ ల చై - | త - న్య ము ||

మా మ మ గా రి రి | స ని స రి | సా సా ||
గ్ర క్క న పా ను పు | పై - నుం - | డి - ||

ని ని స స రి రి స ని | స రి గా | మా మ మ ||
స ర గు న స డ లి న | ని - ద్రా | మం ద ము ||

స రి గా మా మ గ | మ ప ప ద | పా - - ||
స మ కూ డి న రు | ల కె ట్టు ల | నే - - ||

మ మ పా ద ద పా | మ మ పా | దా ని ని ||
ప ర మా త్మ ని పై | స క లో | ద్యో గ వు ||

సా రీ గ గ రీ | స ని స రి | సా - - ||
పా యం బు లు దా | ది గ వి డి | చీ - - ||

ని ని సా రీ స ని | స రి స ని | ప ద ప మ ||
ధ ర దా నుం డి న | బ్ర - హ్మా - | నం - ద ము ||

ప ద ప ని స ని ప ద | ప మ గ రి | గా - - ||
క్క ను ధా - నే - పై - | కొ ను జు - - | డి - - || ॥నిశ్చింతము॥

అవతారిక :

'వారికు ప్రాయములు, కాయములు యిచ్చి, అన్నలు, తమ్ములు, భార్యాబిడ్డలు మొదలగు రూపములలో బంధములు పన్నియుంచితివి. కాని నిజమునకు నీ వొక్కడివే నా వాడవు. ఈ చుట్టములు పక్కములు, సుఖములు, దుఃఖములు నాకు వలదు ఇందిరా రమణా! ఇది యంతయు నీ మాయ! తల్లి దండ్రులు, అన్నదమ్ములు మొదలగు వేషములు వేయించితివి. నా చేతను తప్పులను చేయించితివి. ఏది యేమైనను ఇవి యన్నియు నీ చేతలని నమ్మిన నాకు నీవు దక్క వేరేమియు వలదు.' అని అయ్యవారు లోక వ్యాపారమంతయు శ్రీ వేంకటేశ్వరుని మాయా విలాసములతో కూడిన ఒక నాటకమని వర్ణించుచున్నారు.

రాగ లక్షణం :

గుజ్జరి ప్రాచీన రాగములలో నొకటి. ఇది యిప్పటి వాడుక ప్రకారము 15వ మేళమగు మాయామాళవగౌళజన్యముగా చెప్పుకొనవలెను. కాని యీ రాగ స్వరూపమును గమనించినచో మాళవగౌళకు పూర్వమే ఇది అత్యంత ప్రధానమగు రాగములలో నొకటిగా నున్నట్లు తోచుచున్నది. సంపూర్ణ సంపూర్ణములుగా నుండినను కొన్ని వక్ర సంచార ప్రయోగముల వలన రాగములు వేరు వేరు పేర్లతో గుర్తింపబడుచున్నట్లు ప్రాచీనుల వ్రాతల వలన తెలియుచున్నది. స రి గ మ ప ద ని స - స ద ని ప మ గ రి స అని ఒకరును, స ని స ద ని ప ద మ ప మ గ రి స అని ఒకరును చెప్పి ఇందు గల గీతకీర్తనాదులను గమనించి ఆరోహణావరోహణములు తెలుసుకొనవలెనని చెప్పియుండుటచే, ఈ రాగమును అధ్యయనము చేయుటకు కొంత ఇబ్బంది కలుగును. ఐనను ఇందు మనకు దగ్గరి వారగు త్యాగరాజస్వామివారి కీర్తనలు గమనించినచో రాగస్వరూపము కొంత విశదమగును.

గుజ్జరి — చాపు

పాయ మంటా ముది మంటా బహురూపము యిక
నే నెడ గాచెదు మము నిందిరారమణ ॥ పల్లవి ॥

అన్నలంటా తమ్ములంటా ఆండ్లంటా బిడ్డలంటా
పన్నుకొని తిరిగేరు బహురూపాలు
ఎన్నిక దినములలో నెవ్వరికి నేనేమి గల
రిన్నిటికి నీవే నాకు నిందిరా రమణ ॥ ప్రాయము ॥

చుట్టమంటా పక్కమంటా సుఖమ్మంటా దుఃఖమంటా
పట్టులేక తెచ్చుకొన్న బహురూపము
వట్టి వెతల బడి వాడు దేరేను
ఎట్టు సేసినను జేయు మిందిరా రమణ ॥ పాయము ॥

తల్లులంటా దండ్రులంటా తప్పులంటా నొప్పులంటా
బల్లిదుల జేయలేని బహురూపాలు
వెల్లిగొన్న కృపతోడి వేంకటేశుడ నాకు
నెల్లనాడు నీవే కల విందిరా రమణ ॥ పాయము ॥

అ : 11(2)55

ప. పా ద | దా ప మ || గ మా | గా రీ ||
పా య | మం టా _ || ము ది | మం టా ||

మ గ మ | పా ప మ || గ రీ | సా సా ||
బ హు - | రూ - - || ప ము | యిం కా ||

నీ సి | సా స రి || గ మా | గా రీ || గా మ | గా రి రి || సా - | - - - - ||
ఏ యె | డ గా - || చె దు | మ మ్మ || యిం ది | రా ర మ || ణా - | - - - - ||
॥ పాయ ॥

చ. మా మ | మా మ గ || మా ప | పా ప మ ||
అ న్న | లం టా - || త మ్మ | లం టా - ||

మ దా | దా ద ప || ప మ ప | పా పా ||
ఆం - | డ్లం టా - || బి - డ్డ | లం టా ||

మా ప | ప ద ద ప || దా ని | స స స రి ||
ప న్న | కొ ని తి రు || గే రు | బ హు రూ - ||

రి సా | సా సా || సా రి | గా రి రి || స సా | స ని సా ||
ప్రా - | లు - || ఎ న్ని | క ది న || ము ల | లో - - ||

స రి ని | స ద ని ప || ద మ ప | గ మ ప ప ||
నె - వ్వ | రి కి నే - || నే - - | మి - గ ల ||

మ ద ద | ద ప ప మ || మ ప మ | గా రీ ||
ది - న్ని | టి కి నీ - || వే - - | నా కు ||

గా మ | గా రి రి || సా - | - - - - ||
యిం ది | రా ర మ || ణా - | - - - - || ॥ పాయ ॥

అవతారిక :

ఇందు 'ఋణాను బంధ రూపమున మానవులు బంధితులు కాకుండునట్లు చేసుకొను'డని చెప్పుటకు అయ్యవారు కొన్ని యుదాహరణలు యిచ్చియున్నారు. "అప్పులేని సంసారము, తప్పులెన్నుచు, తగ్గింపబడని జీతము, కంతలు లేకుండ నుండెడి గుడిశె, చింతలు లేని మనసుతో త్రాగుటకు అంబలి, తిరుగుబోతు కాని తరుణి, వింత వింత అడ్డంకులతో నుండెడి సంపద, ఇతరులచే తిట్లు తినకుండెడి బ్రతుకు, అవుసరము లేని వారిచే తాకబడక శుచిగా నుండెడి కూడు, రట్టు కాకుండ నుండెడి గుట్టు గల జీవితము, శుష్కప్రియములకన్న ఇచ్చినంత దానము, 'ఈతకాయ యిచ్చి తాటికాయ పుచ్చుకొను' సామెత వంటి మేలు, రంపపు కోతల వంటి కోరిక- ఇటువంటి వాటియందు చిక్కుకొనక తృప్తి గలిగి వేంకటాచలపతియందు లగ్నమైన మనసుతో జీవించుట మానవులకు సుఖ మనుచున్నారు.

ఇందు అయ్యవారు వాడిన వాక్యము లొక్కొక్కటియు సామెతల రూపమున వారి కాలమునందు వాడుక యందుండి యుండవచ్చును. ఇందలి సామెతలు ఇప్పటికిని మనకు వినబడుచునేయున్నవి.

గుజ్జరి—తిశ్రఏక

అప్పులేని సంసారమైన పాతే చాలును
తప్పు లేని జీతమొక్క తారమైన జాలు ॥ పల్లవి ॥

కంత లేని గుడి సొక్క గంపంతయిన జాలు
చింతలేని యంబలొక్క చేరెడే చాలు
జంతగాని తరుణి యే జాతైన నదె చాలు
వింత లేని సంపదొక్క వీసమే చాలు ॥ అప్పు ॥

తిట్టు లేని బ్రదు కొక్క దిన మైన నది చాలు
ముట్టు లేని కూడొక్క ముద్దెడే చాలు
గుట్టు చెడి మను కంటె కొంచెపు మేలైన జాలు
వట్టి జాలి బ్రదుకంటె వచ్చినంతే చాలు ॥ అప్పు ॥

లంపట పడని మేలు లవలేశమే చాలు
రొంపి కంబమౌకంటె రోయుటే చాలు
రంపపు గోరికకంటె రతి వేంకట పతి
పంపున నాతని జేరే భవమే చాలు ॥ అప్పు ॥

అ : 11(2)–48

ప. గా మ పా ద | పా పా ప మ || గా మ పా ద | పా - పా - ||
అ ప్పు లే ని | సం సా ర - || మై న పా టే | చా - లు - ||

పా ద పా మ | గా మ గా రి || గా మ గా రి | సా - సా - ||
త ప్పు లే ని | జీ త మొ క్క || తా ర మై న | చా - లు - || ॥అప్పు॥

చ. మా మ మా మ | గ మ పా పా || మ ద దా దా | ద ప పా పా ||
కం త లే ని | గు డి సొ క్క || గం - పం తై | నా - చా లు ||

మా ప దా ని | సా స సా ని || సా రి రి గా | రీ - సా - ||
చిం త లే ని | అం బ లొ క్క || చే రె డే - | చా - లు - ||

సా రి గా రి | స స రి సా ని || సా రి గ రీ | స స సా సా ||
జిం త గా ని | త రు ణి యే - || జా తై - న | న దె చా లు ||

సా రి సా ని | సా ద నీ ప || దా మ పా గ | మా ద పా - ||
విం త లే ని | సం ప దొ క్క || పీ న మే - | చా - లు - || ॥అప్పు॥

అవతారిక :

మానవులు సాధించవలసిన పరమావధి నిన్ను శరణు వేడుటయే! వారు పొందదగిన యోగము, నీ యందు మనసును లగ్నము చేయుటే! చరా చర మయమగు సృష్టి యందంతటను నీవే యనియు, నీ యందే సృష్టియున్నదనియు, జీవులను వారి శరీరములును నీ యధీనమునందే యున్నవనియు నీవే మాయను సృష్టించినను, మాయ యందు జారవని, అణువుకన్న చిన్నవైయె బ్రహ్మముకన్న యెక్కువై పూసలలో దారము వలె నున్న నీవే తన యందు గల పరమాత్మవని జీవాత్మ తెలుసుకొనుటయే వేదాంతమనియు, ఆత్మకు లోపల, బయట ఉండెడి నీ యునికియే వైకుంఠమనియు, యీ ఆనందమును తెలిసి నిన్ను భజించెడి వారమగు మమ్మ కాపాడుమని పరమ సత్యమును, వేదసారమును అగు పరమాత్మ తత్త్వమును ఇందు అయ్యవారు చెప్పుచున్నారు.

గుజ్జరి — ఆది

ప. ద ప ద మ ప గ మ గ | పా మ గ | రి స స ||
హా రి హా రి ని ను స క | లాం త - | ర్యా మి వి ||

సా రి గ గ మ ప మ | మ ద దా | పా - - ||
ఆ త్మ ద ల చు శే - | యో - గం | బు - - ||

మ మ మా మ మ మా | గ మ ప ద | ప మ గా ||
శ ర ణా గ త ర | క్షా - మ ణి | ని - న్నే ||

మ గ మ ద ప మ గా | గ గ రి రి | సా - - ||
శ ర ణ ని యె డి దే | తు ది ప ద | ము - - || ॥ హారి ॥

చ. స రి రీ రి రీ | స రి గ మ | గ రి రి స ||
నీ - యం దే యీా | స చ రా - | చ ర ము ను ||

స్రీ స స రీ స రి | గా మ గ | - రి రి స ||
నీ వె చ రా చ ర | మం దు ని | - త్య ము ను ||

సా రి గ గా గ రి | రి మ మ ప | గా మ మ ||
పా య క వుం డు ట | గ ని త ల | పో యు ట ||

గ గ మా పా ప మ | మ ద దా | పా - - ||
ప ర మా ర్థం బు ల | సా - రం | బు - - ||

మా ప ప దా ని ని | సని స ద | ని ప ద ప ||
కా య ము జీ వు డు | నీ - య ధీ | - న మై - ||

మ మ ప ప ద ద ని ని | ప ప ద ద | నీ స స ||
క లు గ గ ప్ర కృ తి యు | బు రు షు డా | - ని టు ||

స రి గ మ గా రి రి | స రి గ గ | రి రి స స ||
మా - య అముంతువు | మా - యకు | జో రవని ||

స ని స ద ని ప ద మ | పా మ గ | రి రి సా ||
మతిదలపో - యుట | సుజ్ఞా - | నం - బు || ॥ హరి ॥

అవతారిక :

ఎచట నుండియో ఇచటికి వచ్చి తిరిగి యెచటికో పోయెడి ఈ జీవునకు అశాశ్వతమగు ఇందును అందును పరమాత్మ యొక్కడే శాశ్వతముగా పొందదగినవాడు అని చెప్పుచు 'భవకూపములో పడి బాధ పడుచున్నప్పుడు సన్నిహితుడగు బంధువు యితడే! స్వర్గనరకముల యందు ఈతని చేతనే త్రిప్పబడుచుందుము గనుక ఇతనినే దిక్కని నమ్మినచో యిక కష్టములుండవని, పశు పక్షి, మృగాదులయందు జన్మించి నోరెత్తి బాధలను చెప్పుకొనలేక తనను తాను తన కంటె బలవంతుల బారి నుండి రక్షించుకొనలేక, దుఃఖములు బాధలు పొందుచుండెడి వేళ దిక్కై, మనలను కాపాడెడి వాడితడేనని, మానవ జన్మమెత్తినను శిశువుగా వృద్ధుడుగా ఇతరుల దయాధర్మములకు తలయొగ్గి యుండవలసిన నాడును, కామ సుఖములలో చొక్కమై మరచిన సమయముల యందును, యీవల నావల సర్వమునకును దిక్కని నమ్మిన ఇతడు నన్ను చేరదీసి కాపాడుచున్నాడు. మరువక శ్రీ వేంకటేశ్వరుని సేవించుట మంచిది— అని తన మనసునకు చెప్పుకొనుచున్నట్లు అయ్యవారు లోకులకు విశదీకరించుచున్నారు.

గుజ్జరి—ఆది

ఇతరము లన్నియు నడు మంత్రములే యెంచి చూచినను యింతాను
హితవగు బందుగు డీశ్వరుడొకడే యీతని మరవకు మీ జీవాత్మ ॥ పల్లవి ॥

భవ కూపంబుల బడలెడి నాడు పాయని బంధువు డితడొకడే
దివి స్వర్గంబును దేలెడినాడు తిరుగబాయకె (డె) పుడితడొకడే
నవ నరకంబుల నలగెడినాడు నటనల బాయ డితడొకడే
యివల నవల హృదయేశుడు విష్ణుడు యీతని మరవకు మీ జీవాత్మ ॥ ఇతర ॥

పశు మృగాదుల వొడలెత్తినప్పుడు పాయని బందుగు డితడొకడే
విశదపు దుఃఖపు వేళలనైనా విడువని బంధుగు డితడొకడే
శిశువైనప్పుడు వృద్ధైనపుడు చిత్తపు బందుగు డితడొకడే
దశావతారపు విష్ణుడొకడె యీతడని తలచు మీ జీవాత్మా ॥ ఇతర ॥

భావజ కేలిని జొక్కినప్పుడు ప్రాణబంధువు డితడొకడే
యీవల నావల నిహపరములలో నిన్నిటి బంధువు డితడొకడే
దైవము దానని శరణనియెదు నను దగ్గరికాచెను యితడొకడే
శ్రీ వేంకటగిరి నాయకు డితడే చేరి భజించుము జీవాత్మ ॥ఇతర॥

అ : 11(1)-104

ప. స ని స ద ని ప ద మ । ప ప మ గ । మ మ పా ॥
ఇ త ర ము ల - న్ని యు । న డు మం - । త్ర ము లే ॥

మా గ మా ప ద మ । మ ప ద ని । సా - - ॥
యెం చి చూ చి న ను । యిం - తా - । ను - - ॥

స రి గ మ గా రి రి । స రి గ గ । రి రి సా ॥
హి త వ గు బం దు గు । డీ - శ్వ రు । డొ క డే ॥

స ని స ద ని ప ద మ । పా మ ప । ద ని సా ॥
యీ - త ని మ ర వ కు । మీ జీ - । వా - త్మ ॥ ॥ ఇతర ॥

చ. ద ద దా పా ప మ । మ ప ప మ । గా మా ॥
భ వ కూ పం బు ల । బ డ వె డి । వా డూ ॥

గా మ మ పా ప మ । మ ప ద ద । పా - - ॥
పా య ని బం ధు వు । డి త డొ క । డే - - ॥

మ మ మా మా మ మ । మ గ మ ద । పా ప మ ॥
ది వి స్వ ర్గం బు ను । దే - లె డి । నా డు - ॥

మ గ మ మ ద ప ప మ । గ గ రి రి । సా - - ॥
తి రు గ బా - య వె పు । డి త డొ క । డే - - ॥

స రి గ మ పా ప మ । ప ద ని ని । సా సా ॥
న వ న ర కం బు ల । న ల గె డి । నా డూ ॥

స̇ ని స̇ ద ని ప ద మ । ప ప ద ని । సా̇ - - ॥
న ట న ల జా - య డు । ఇ త డొ క । డే - - ॥

స̇ రి̇ గ̇ మ̇ గ̇ గ̇ రి̇ రి̇ । సా̇ రి̇ స̇ । ని స̇ స̇ ॥
యు వ ల న వ లహ్లా ద । యే శు డు । వి ష్ణు డు ॥

స̇ రి̇ స̇ ద ని ప ద ప । పా మ ప । ద ని సా̇ ॥
యీ - త ని మ ర వ కు । మీ జీ - । వా - త్మ ॥

॥ ఇతర ॥

అవతారిక :

"వర్మాపై దయ పుట్టి మమ్మేలితివి. మేలిమి గల దెల్ల మెరిసెను. అందము, జాణ తనము గలిగిన మా చేయి పై నాయెను. మాకు చనవులిచ్చితివి. ఓ వేంకటేశ్వరుడా రావయ్యా మావద్దకు." అని రూప గర్వితులగు సుందరీమణులు స్వామిని ప్రార్థించుచున్నారు.

రాగ లక్షణం :

సింధు రామక్రియ ఇప్పటి వాడుక ప్రకారము 15వ మేళమగు మాయామాళవగౌళ జన్యముగా వినబడుచున్నది. ప్రాచీన లక్షణకారులు దీనిని 45వ మేళమగు శివ పంతువరాళి జన్యమని చెప్పుచున్నారు. కాని యిందు రచనలు మాత్రము కానవచ్చుటలేదు. 15వ మేళ జన్యముగా నున్న సింధురామక్రియ యందు త్యాగరాజస్వామి వారి కీర్తనలు ఒకటి రెండు కనబడుచున్నవి గనుక యిట్లే తాళ్ళపాక వారి రచనలు స్వరపరుచుట జరిగినది.

స గ మ ప ద ని స ఆరోహణ
స ని ప ద ప మ గ రి గ స అవరోహణ

సింధురామక్రియ — త్రిపుట

మేలు గలంతాను మెరసేను
తాలిమితో నిట్టే మా దండకు రావయ్యా ॥ పల్లవి ॥

మన సొక్కటాయ నింక మామాట వింటివి
నన్నుపై నా సెలవికి నవ్వు వచ్చెను
చెనక గానే నాకు చేయి మీదాయ నేడు
తనిసితిమింకాను మా దండకు రావయ్యా ॥ మేలు ॥

చలమెల్ల నీడేరె చనవు మాకిచ్చితివి
కళలు నా మోమున గడునిండెను
కొలువులో నుండగానే కూటములు దైవారె
తలకొని యిపుడు మా దండకు రావయ్యా ॥ మేలు ॥

నిండెను సంతోసము నెమ్మది నన్నేలితివి
మెండుగ (శ్రీ) వేంకటేశ మెచ్చితి నిన్ను
పండు మోవి తేనె తోనె ఫలమొందె రతులెల్లా
దండియై యున్నాడవు మా దండకు రావయ్యా ! ॥ మేలు ॥

శృం : 19–123

ప. - - స ని | సా గా || మ ప మా - గ | మా పా ||
- - మే - | లు గ || లం - - - - | తా ను ||

- - ద ద | పా - మ గ మ ప ద || ప మ గ మ ప మ | గా రి గ ||
- - మె - | ర - - సే - - - || - - - - - - - | ను - - ||

సా గ మ | ప ద ని సా || స ని సా రి స ని స | స ని ప ద పా ||
- తా - | లి - - మి || తో - - - - - - - | ని - - - ట్టే ||

పా స ని | ప ద ప మ పా || గ మ ప ద ప మ | గ రి గా || సా
మా దం - | డ - - - కు || రా - - - - - - | వ - య్యా || - ॥ మేలు ॥

చ. - - ప ద | పా పా || ప మ గ మ ప ద | ప మ గ రి గా ||
- - మ న | సొ క్క || టా - - - య - | నిం - - - కా ||

మా గ మ | పా ద ప ప మ గా || స ని ధ ధ ప | ధ ని సా ||
- మా - | నూ - - - - - ట || విం - - - - | టి - వి ||

- - స గ | మా పా || ప ద ని ప ద మ | ప ప మ గ మా ||
- - న ను | పై నా || నె - - ల - - | వి - - - కి ||

- - గ మ | పా ని ద ని సా స ని || ప ద మ ప గ మ | పా పా ||
- - న - | వ్వ - - - - - - - || వ - - - - - | చ్చె ను ||

- - గ మ | పా ద ని || సా - | సా రి స ని సా ||
- - చె న | క గా - || నే - | నా - - - కు ||

సా స గ | మా గ రి గా || స సా రి స ని | సా సా ||
- చే - | యి మీ - - || దా - - - యె | నే డు ||

- - స గ | మ గ స రి సా || స ని స ప ద వ | ద ని సా ||
- - త ని | సి - - - తి || మిం - - కా - - | ను - మా ||

- - స ని | ప ద ప మ పా || గ మ ప ద ప మ | గ రి సా ||
- - దం - | డ - - - కు || రా - - - - - | వ - య్యా ||

సా స ని | సా గా ||
- మే లు | గ లం ||

అవతారిక :

నాయిక ముగ్ధ, స్వాధీనపతిక, ఆమె చిలిపి చేతలను మందలించుచు 'నీవు జాణవు, తెలివైనదానవు నీ కన్న అనుభవము గల దాననైన నా మాటలు వింటివా నీ నాథుడు ఇంకను నీకు పరవశుడై యుండును నీవు చిలిపి చేతలు మాని ఆతని కిష్టములు, అనుకూలములునగు పనులను జేసి ఆనందింప జేయుము.' అని చెలికత్తె బుద్ధులు గరపుచున్నది. ఇందు ఓర్పు, నేర్పు, సిగ్గు యెగ్గు లెన్నని తనను, మొదలగు మంచి గుణములు గల నాయిక నాయకుని యెట్లు వశపరుచుకొనగలదో అయ్యవారు హృద్యంగముగా చెప్పియున్నారు.

సింధురామక్రియ — రూపకం

యింకనైన రావే యిదే వచ్చె రమణుడు
మంకు లేకుండితేను నీ మగడిట్టె మెచ్చును ॥ పల్లవి ॥

సిగ్గు గల దానికి చెల్లును పంతము లెల్లా
యెగ్గు పట్టని దానికి నెనయు బొందు
వొగ్గి వినయపు దాని కొనగూడు వేడుకలు
వెగ్గళించక నా బుద్ధి వింటె బతి మెచ్చునే ॥ యింక ॥

వోరిచి వున్న దానికి వొద్దికా జుట్టరికము
నేరిచిన దానికి నిండు సిరులు
మేరతో నవ్వేదానికి మిక్కుటమౌ రాజసము
యీ రీతి నా బుద్ధి వింటే నీ విభుడు మెచ్చునే ॥ యింక ॥

గుట్టున నున్న దానికి గుణము లోజకువచ్చు
దిట్టయైన దానికి తేకువ గల్గు
నెట్టన శ్రీ వేంకటేశ నిలయుడు నిన్ను నేలె
యిట్టినా బుద్ధి వింటే నీతడింకా మెచ్చునే ॥ యింక ॥

రేకు : 18—268

అ. - ప । గ మా ప ॥ ద ప మా । పా - - ॥
- ఇం । క నై న ॥ రా - - । వే - - ॥

స స ని । ప ద పా - మ ॥ గ మ ప ద । ప మ గ మ గ రి గా ॥
ఇ దె - । వ - చ్చె - - ॥ ర - మ - । - - ణు - - - డు ॥

- మ । ప పా ద ప మ గ మ ॥ ప ద । ప ని సా ॥
- మం । కు తే - - - - కుం ॥ డి తే । - ను నీ ॥

సా స ని । ప ద పా ॥ గ మ ప ద । ప మ గ మ గ రి గా ॥
మ గ - । డి - ట్టె ॥ మె - - - । - - చ్చు - - - ను ॥ ॥ ఇంక ॥

చ. - మ గ । మ ప పా ॥ ప ద ని । ప ద మ ప ॥
- గు - । ట్టు న ను ॥ న్న - - । దా - ని కి ॥

- గ మ । గ సా స ని ॥ ప ధ । ప ధ ని సా ॥
- గు ణ । ము లో జ - ॥ కు - । న చ్చు - ను ॥

- గ । మ పా ద ॥ ప ద ని ద । ప మ ప ప మ గ మా ॥
- ది । ట్ట యె న ॥ దా - - ని । - - కి - - - - ॥

గ మ ప మ । గ రి గా - ॥ స గ । మ పా - ॥
తే - - - । కు - వ - ॥ క - । ట్టు ను - ॥

- ప । ద ప ని ॥ సా । స ని స గ గ ॥
- నె । ట్ట న ద్రి ॥ వేం । క - టే - శ ॥

- గ మ । - గ రి గా ॥ ప మ గ । మ గ స స ॥
- ని ల । - యు - డు ॥ ని - - । న్ను సే - రె ॥

- సం । సం సాం సం ని ॥ ప ద । ప ద ని సాం ॥
- ఇ । ట్టి నా - - ॥ బు - । ద్ధి విం - చే ॥

- సం ని । ప ద ప మ ॥ గ మ ప ద । ప మ గ మ గ రి గా ॥
- నీ - । త డిం కా - ॥ మె - - - । - - చ్చు - - - నే ॥ ॥ ఇంక ॥

అవతారిక :

"నేను ఆతని చిన్నెలు చేతలు చూచి మేల మాడుకొనగా, నీవు ఇవన్నియు నాతనికి చెప్పి, నాపై కోపము తెప్పించి, పుణ్యము కట్టుకొనుచున్నావు ఇంకను ఆతనికి బుద్ధులు చెప్పి నాపై మనసు విరచుటకు చూచుచున్నావు." అని చెలిమికత్తెను దెప్పి నాయిక కోపగించుకొనుచున్నది.

రాగ లక్షణము :

సావేరి పూర్వ ప్రసిద్ధములగు రక్తి రాగములలో నొకటి. ఇది మేళకర్తల ఆవిర్భావమునకు ముందు నుండియు వాడుకయందున్న రక్తిరాగము. ఐనను ఇప్పటి వాడుక ప్రకారము 15వ మేళమగు మాయామాళవగౌళ జన్యముగా చెప్పుకొనుచున్నాము. స రి మ ప ద స । స ని ద ప మ గ రి స అనునవి ఆరోహణావరోహణములు. తారస్థాయి యందు స రి ప మ గ రి సా అను ప్రయోగము గలదా అనియు, 'స ని స' మ గ మ అను ప్రయోగములు కలవా అనియు, విద్వాంసుల మధ్య వాదోపవాదములు గలవు. కాని ఇప్పుడు లభ్యమగుచున్న రచనలలో ప్రాచీనములగు క్షేత్రజ్ఞులవారి పదములలో ఇట్టి ప్రయోగములు గలవు. కనుక వాటిని పాటించినచో తప్పేమియు లేదు. ఆరోహణావరోహణములపై ఆధారపడక రాగచ్ఛాయలను గమక వరికాదులను తెలిసి పాడుకొన దగిన అఠాణా, ఆహిరి, సైంధవి, హుసేని వంటి రాగములలో నిదియొకటి అని తెలిసికొనినచో ఇట్టి వాదోపవాదములకు తావుండదు.

సావేరి — త్రిపుట

కానీవమ్మా యీ పుణ్యము గట్టుకోవమ్మా
పూని యాతని కెంతేసి బుద్ధులు చెప్పేవు ॥ పల్లవి ॥

నే నాతడు రాకుండగా నేరము లెంచిన వెల్లా
కానుకగా బట్టితివి కాంతునికి
మేనిపై మచ్చము చూచి మెల్లనే నే నవ్వితేను
నిక్కిగా నాతని ఫలంతము రేచేవు ॥ కానీ ॥

తక్కి వుండిన యాతని దప్పులు వట్టినవెల్లా
దక్కున బోసి చూపితి వాతనికి
వెక్కసపు జెమటకు వెంగెము నేనాడితేను
వక్కణ చెప్పె (ప్రియ) తనికి వాసి పుట్టించేవు ॥ కానీ ॥

దిమ్మలై రై తిరుగగా నేదిట్లు దిట్టినవెల్లా
అమ్మరో పూసగుచ్చి నట్లప్పగించితి
వుమ్మడి (శ్రీ) వేంకటేశు డొనగూడి నన్ను నంటె
ఇమ్ములనిది చెప్పుమనె (నియె) మ్మెలు సేసేవు ॥ కానీ ॥

శృం : 19—581

ప. - - స రి । పా - మ గ స ॥ రీ - । సా స ని ఫా ॥
- - కా - । నీ - - వ - ॥ మ్మా - । యీ పు - - ॥

ధ స స రి । పా - మ ద ప ॥ మ ప ద సా - । ని ద ప మ గ రి ॥
ణ్య ము క - । ట్టు - - కో - ॥ వ - - - - । మ్మా - - - - - - ॥

సా మ ప । దా సా ॥ సా రి గా స । రీ సా ॥
- పూ - । ని యా ॥ త - ని - । కేం తే ॥

సా ప ద । స ని ద పా ॥ మ ప ద ద ని మ । గ రి సా ॥
సి బు - । ద్దు - - లు ॥ చె - - - - - - । ప్పే - వు ॥ ॥కానీ॥

చ. - - ద । పా ప ప ॥ ద ద పా - మ । గ స రీ ॥
- - నే । నా త డు ॥ రా - - - - - । కుం - డ ॥

సా స రి । ప మ గా రి ॥ సా స । స ని పా ధా ॥
గా నే - । ర - - ము ॥ లెం చి । న - - ధ ॥

సా స రి । మ మ మా ॥ మ ప మ గ స । రి మా ॥
ల్లా కా - । ను క గా ॥ బ ట్టి - - - । తి వి ॥

- - స రి । మ ప ద ని ని ప ద ॥ పా ప మ । పా దా ॥
- - కాం - । తు - - - - - - ని ॥ కి మే - । నీ పై ॥

స సా । సా రి స ని ప దా ॥ సా ప ద । స రి గ రి స ॥
మ చ్చ । ము - - - - చూ ॥ చి మె - । - - ల్లె - నే ॥

రి సా । స ని పా దా ॥ సా స రి । ప మ గా రి ॥
నే న । ప్పి - - తే ॥ ను దా - । ని - - కి ॥

సా స । స ని పా దా ॥ పా మ । ప ద స ని ద ప ॥
గా నా । త - - ని ॥ పం త । ము - - - రే - ॥

మ ప ద సా - । ని ద ప మ గ రి ॥ సా స రి । పా - మ గ స ॥
చే - - - - । వు - - - - - ॥ - కా - । నీ - - వ - ॥

అవతారిక :

"స్త్రీ యం దనురాగము గలిగి నీవే నా ప్రాణపతివని నమ్మియున్న దానను. పెదవులపై యిచ్చకములు పలికి నవ్వుతాల మాటలాడి నన్ను మైమరపింపకు. చనవరివై ఊడిగాలు చేసి ముచ్చట లాడి నన్ను మభ్యపెట్టకు. ఓ శ్రీ వేంకటేశ్వరుడా! నీకు పలిన అలమేలు మంగనై యున్నదానను. నీవే యోచించి తగవులు బెట్టక నీ తరుణినగు నన్ను పలుకొనుము," అని అమ్మవారు స్వామివారికి విన్నవించుకొనుచున్నారు.

సావేరి—రూపకం

వేవేలకు నీకు నీవే విచారించి మన్నించు
భావించె యెన్నడును బాయకుమీ నన్నును ॥ పల్లవి ॥

చిగురుమోవి మాటలు చిత్తాన బట్టినా
నగు తానాడిన వల్లా నమ్మికయ్యీనా
మొగివిచ్చని నా లోని మోహము చూతువు గాని
తగవుల బెట్టకు మీ తరుణి నే నీకు ॥ వే వేలకు ॥

మునుకొన్న వినయాలు ముచ్చటలు దెలిపినా
చనవరి వూడిగాలు చవి లేచీనా
అనువైన నా తగులాయము లెంతువు గాని
పెనగించు కొనకు మీ ప్రియురాల నేను ॥ వే వేలకు ॥

జవ్వనపు మదములు నందిమాటలాడీనా
కువ్వలైన గుణములు కొంగు వట్టీనా
యివ్వల శ్రీ వేంకటేశ ఇటు నన్ను గూడితివి
మవ్వమైన అలమేలు మంగ జుమీ నేను ॥ వే వేలకు ॥

శృం : 19—241

ప. - స రి | మా మ మ || ప దా ద | ప మ గా - రి సా ||
- వే - | వే ల కు || నీ - కు | - - నీ - వే - ||

ప ధ | - సా రి || మా | - ప మ గ రి స రి ||
వి చా | - రిం చి || మ | - న్నిం - - - చు - - ||

స రి | మ ప ద ప దా || ప ద మా | ప ద సా ||
భా - | విం - - - చి || ఎ - - | న్న డు ను ||

ప ద సా | స ని దా ప మ || ప ద మా | గ రి సా ||
బా - - | య - కు మీ - || న - - | - న్ను ను || ||వే వేలకు||

చ. - మ మ | మ మా మ || ప ద ప మ | గ గ రీ సా ||
- చి గు | రు మో వి || మా - - - | ట - - లు ||

- స రి | పా - మ ద ద || మ ప ద స | ని ద ప ద మ పా - ||
- చి - | త్తా - - - న || బ - - - | - - ట్టి - - నా - ||

- మ మ | మా మ మ || ప ద ప మ | గా రి స ||
- న గు | తా నా - || డి - న - | వ ల్లా - ||

- స రి | మా ప మ దా || మ ప ద స | ని ద ప ద మ పా - ||
- న - | మ్మి క - య్యా || - - - - | - - నా - - - - ||

- ప మ | ప ద స స || స రి గ | రి స రీ ||
- మొ గి | వి - చ్చ ని || నా - - | లో - ని ||

- స రి | ప మ గా || రి రి | సా సా ||
- మో - | హ ము చూ || తు వు | గా నీ ||

- ప ద | - గ రీ సా || స ని పా | దా మ ప దా ||
- త గ | - వు ల బె || ట్ట - కు | మీ - - - ||

ప ద | సా స ని దా || ప మ ప ద | - ప మ గ స రీ ||
త రు | ణి నే - - || నీ - - - | - కు - - - - || ||వే వేలకు||

అవతారిక :

ఇందు నాయిక జాణ, నాయకుని యందు గల తన యనురాగమును తలచునో యనుచు తనయందు ప్రేమ గలిగి వచ్చిన అతనిని దండింపనేలయని చెలులకు చెప్పుచున్నది. ఊహాగల వారికి ఉపమానములు తోచును. ఇష్టమైన వారి పొందు ఇంపేయగును. మనసు కలిసితే మాటలన్నియు చవులే యగును. ఇట్లు నా యందు కరుణ గలిగి వచ్చిన స్వామిని వెగటులాడి వంచించి నొప్పింపనేల అని వక్కాణించు చున్నది.

సావేరి — రూపకం

తన చిత్తము వచ్చితే తానే కరుణించీ గాక
ఘనుడైన రమణుని గక్కసించ నేటికి ॥ పల్లవి ॥

వూహా గల వారికి నుపములు దోచును
దాహమణచే వారికి దప్పి(దే) దీరును
మోహాము గల వారికి మునుకొను సంతోసము
వోహో రిత్తవారికి నోడబాటు లేటికి ॥ తన ॥

మనసు వచ్చినప్పుడు మాట లెల్లా జవులౌను
తనిసి వున్నయప్పుడు తాలిమినిండు
ననిచిన యప్పుడు నవ్వులు తానే వచ్చు
పనిలేని యప్పుడు పచారించ నేటికి ॥ తన ॥

కూటములు గలిగితే గుణములు చక్కనౌను
పాటించి పొంద గలిగితే బంత మీడేరు
యీటున (శ్రీ) వేంకటేశు డిదివో నన్ను నేలె
మేటామేటి రతులలో మెఱయగ నేటికి ॥ తన ॥

శృం : 18—168

ప. - ప ద | పా పా ప మ || గా | రి స రీ ||
- త న | చి త్త ము - || వ | చ్చి తే - ||

- మ ప | ద సా - స ని దా || పా | ప మ ద ద ప మ గ రి ||
- తా - | నే - - క - రు || ణిం | చీ - గా - - - - - - ||

మ ప ద | సా సా || స స రి | గ స రీ ||
క ఘ ను | డై న || ర మ - | ణు - ని ||

గ గ రి స | ని ద రి స ని ద ప మ || ప ద స | - ని ద ప మ గ రి ||
గ - - - | క్క - - సిం - - - చ - || నే - - | - టి - - - కి - || ||తన||

చ. - ప | ద ప పా - మ || ద ప | ద ప దా ||
- పూ | హా గ ల - - || వా - | రి - కి ||

- మ మ | మా ప ద ప మ గ స || రి స | రి మా - ||
- వు ప | మ లు - - - - - - || తో - | చు ను - ||

- స రి | మ మ మా || ప ద ప మ | గా రి స ||
- దా - | హా మ ణ || చే - - - | వా రి కి ||

- స రి | మా పా ప మ || దా | పా - - ||
- ద - | ప్పి దే - - || రు | ను - - ||

- ప ద | స సా స || స రి గ | స రి స స ||
- మో - | హా ము గ || ల - - | వా - రి కి ||

స రి ప మ | గ రి సా || స ని దా | మ ద సా ||
ము - ను - | కొ ను సం || తో - - | - స ము ||

ప ద | స రి గ రి || స స | స ని పా ద ద ||
వా - | హో - రి త్త || వా - | - - - రి కి ||

గ గ రి స | ని ద రి స ని ద ప మ || ద ద ప మ | గ రి స రి మా ||
నో - డ - | - - జా - - - టు - || లే - - - | టి - కే - - || ||తన||

అవతారిక :

"ఒకరినొకరు విడువరాని తమకముతో చూచుకొనుచు ముచ్చటల నాడుకొనుచు నుండెడి ఓ వేంకటేశ్వరుడా! నీకును అలమేలు మంగమ్మకును గల అనురాగపు సంపదలు ఎవరికిని తెలుసుకొనుటకు వలనుపడదు" అని చెలిమికత్తెలు అమ్మవారికిని స్వామికిని సేవలు చేయుచు ఆడుకొనుచున్నారు.

రాగ లక్షణం :

గౌళ ఘనరాగ పూర్వపంచకమునందు రెండవది. ఇది ప్రాచీనరాగములలో నొకటి. ఇందలి స్వర సముదాయము శృంగార పదములకు ఒదుగునట్లు నప్పించుట అతి కష్టము, మధ్యకాల, దురిత కాలములలో తప్ప ఈ రాగమును నేడు మనము వినుచుండుట లేదు. అభినయ ప్రధానములగు పదములు ఇందు విళంబకాలమున పాడినచో ఎట్లుండునో! ఇట్టి రస సృష్టి చేసిన తాళ్ళపాక వారికి జేజేలు!

స రి గ మ రి మ ప ని స ।

స ని ప మ రి గ మ రి స । అనునవి ఆరోహణావరోహణములు.

ఇది ఇప్పటి వాడుక ప్రకారము 15వ మేళకర్త మాయామాళవగౌళ జన్యము.

గౌళ—త్రిపుట

ఏమేమి మర్మములో ఇద్దరికే తెలుసును
వేమారు బులకలతో విఱ్ఱవీగేరు ॥ పల్లవి ॥

నిలువు గొప్పల తోడ నీవు నాకె మాటలాడి
సెలవుల నవ్వులతో చిమ్మిరేగేరు
కొలదికి గలువలు కొప్పుల నుండి జారగ
మెలుపున మిమ్ము మీరే మెచ్చుకొనేరు ॥ ఏమేమి ॥

నందడించే సొమ్ములతో సరసము లాడుకొంటా
కందువ సిగ్గులతోడ గడుమించేరు
గందపు లప్పలు మేన గల గల పై రాలగ
విందులుగ నొండొరులు వేడుకల మించేరు ॥ ఏమేమి ॥

తెమ్మెలతో (శ్రీ) వేంకటేశ యలమేల్మంగతో
పుమ్మడి రతుల నసురుసు రనేరు
దొమ్మి చెమట మేనుల దొట తొట వడియగా
చిమ్ముచును ముత్తేల సేసలు చల్లేరు || ఏమేమి ||

శ్రృం : 19–108

ప. - - ప | ప మ గ మ రీ || స ని పా | ని ని సా ||
- - ఏ | మే - - - మి || మ - - | ర్మ ము లో ||

- - ధ ని | స రి రీ || సా ని స రి స | రీ రి ||
- - ఇ - | ద్ద రి కీ || తె లు - - - | సు ను ||

- - రి మ | పా నీ || స స ని ప | ని స రి స రీ ||
- - వే - | మా రు || పు ల - - | క - ల - తో ||

రీ స | స ని ప ప మ || రి గ మ రి - | స ని ధ ని స రి ||
- వి | జ్జి - - పి - || గే - - - - - | - - - రు - - ||

సా - | - - - - ||
- - | - - - - || || ఏ మేమి ||

చ. - - ప ప | పా పా || ప మ గ మ | రి రి సా ||
- - ని లు | వు గో || వ్వు - ల - | తో - డ ||

- - ప | నీ సా || రీ మ | పా నీ ||
- - నీ | పు నా || కే మా | ట లా ||

పా స ని | పా వ మ || ప ని సా రి స ని స | రీ రీ ||
డి సె ల | వు ల - || న - వ్వు - - - - | ల తో ||

- - స రి | ప మ గ మ రీ || స ని ప ని స రి | సా సా ||
- - చి - | మ్మి - - - రే || గే - - - - - | రు - ||

- - ప ని | సా సా || రి రి సా స ని | స స ని ప ని ని ప మ ||
- - కో ల | ది కి || క - లు - - | వ - - - లు - - - ||

పా రి మ | పా ని సా || సా రి స ని స రీ | సా సా ||
- కో - | ప్పు - ల || నుం - - డి - - | జా ర ||

సా ప ని | సా సా || స ని పా | ప మ పా ||
గా మె లు | పు న || మి - మ్ము | మీ - రే ||

- - రి మ | ప ని స రి స ని ప మ || రి గ మ రీ - | స ని పా ని స రీ ||
- - మె - | చ్చు - - - కో - - - || నే - - - - | - - - - - - ||

సా ప | ప మ గ మ రీ ||
రు ఏ | మే - - - మి ||

అవతారిక :

ఇందలి నాయిక బాల ముగ్ధ. తన భావములను చనువు గల నాయకునితో చెప్పుకొనును "ఏమియు నెరుగని నన్ను తెచ్చి ఒకటొకటియే నేరిపి నాకు ఆశలు కల్పించితివి. మా యింటికి వచ్చి నన్ను కూడితివి. చిన్నతనము నుండి నాచే సేవలు చేయించుకొంటివి. ఇప్పుడు నన్ను దూరముచేసితి వేని అపకీర్తిని నేను భరింపలేను. నా యాశలు రక్షించుటయే నీకు పుణ్యము సుమీ" అని నాయకుడగు (శ్రీ) వేంకటేశ్వరునితో చెప్పుకొనుచున్నది.

గౌళ—రూపకం

ఒసరించి యేమిటికి నోపినట్టి దాన గాను
ఆసల రక్షించు పుణ్యమదే సుమ్మీ యికను ॥ పల్లవి ॥

ఊరకున్న నన్ను దెచ్చి వొకటొకటే నేరిపి
యీ రీతినె చనవిచ్చి యింత సేసితి
నేరుపు నేరా లెంచవు నీవు గాచే వాడవే
గోరపెట్టి విరహాన గుమ్మకుమీ నన్నును ॥ ఓస ॥

చిన్ననాడే నన్ను దెచ్చి సేవలు సేయించుకొని
యిన్నిటా బెద్దరికాన యింత సేసితి
వన్నెలు యెప్పుడు సేసేవే వలపు నే నెరుగుదు
వున్న మాయలకు నన్ను వొడ్డకుమీ యికను ॥ ఓస ॥

మా యింటికి విచ్చేసి మంతనాన నమ్మికిచ్చి
యీ యెడనే నన్ను గూడి యింతసేసితి
పాయపు (శ్రీ) వేంకటేశ బదికించే దెఱగనా
చాయల అపకీర్తికి చాల సుమ్మీ యికను ॥ ఓస ॥

శ్లో : 18—86

ప. - స | రి సా స ని || స ని ఫా | ని స రి స రీ ||
- ఓ | స రిం చి - || ఏ - - | మి - టి - కి ||

- రి | గ మా రి || ప మ గ | మ రీ స ||
- ఓ | పి న ట్టి || దా - - | న గా ను ||

- రి | మ పా మ || పా | స ని సా రి ||
- ఆ | స ల ర || ఉిం | చు - పు ణ్య ||

స ని ప | - మ రి గ మా || రి రి | సా - - ||
ము - దే | - సు మ్మి - - || ఇ క | ను - - || || ఓసరించి ||

చ. - రి | రి రీ రి || ప మ గ | మ రీ స ||
- ఊ | ర కు న్న || న - - | న్న తె చ్చి ||

- స | రి స ని ఫ || నీ | సా రి స రి రి ||
- ఒ | క్క టొ - క్క || టే | నే - - రి పి ||

- స రి | మా ప మ || ప స ని | పా మా ||
- ఈ - | రీ తి నె || చ న - | పి చ్చి ||

- రి | మ ధ ని ప మ రి గ || మ రి | సా - - ||
- ఇం | త జే - - - - - || - సి | తి - - ||

- స రి | మ పా మ || పా | ప ని స స ||
- నే - | రు పు నే || రా | వెం - చ వు ||

- రీ | రీ రీ - || రీ గ మా | రీ రీ సీ సీ ||
- నీ | వు గా - || చే - - | వా - డ వే ||

- సీ | రీ సా ని || ప ని | సీ రీ సీ ని సా ||
- గో | ర పె ట్టి || వి ర | హా - - - న ||

స రీ స ని | ప ని స రి స ని పా || ప మ రి గ | మ రి సా ||
ఖు - - - | మ్మ్ర - ఖు - మీ - - || న - - - | న్నున ను - || ||ఓసరించి||

అవతారిక :

నీవు బొంకదలచినచో యెన్నియైనను చెప్పవచ్చును. కాని నీ మొగము చూచినచో నాకు నీవు అబద్ధము లాడుచుంటివనియు, వానిని నిజములవలె ఒప్పించుటకు ప్రయత్నించుచుంటివనియు తెలిసిపోయి నవ్వు వచ్చుచున్నది, ఇంక యీ నటనలు చాలించి మా యింటికి రావయ్యా, నేను సేయు ఉపచారములు గైకొనవయ్యా, ఇప్పటికే అలసిపోయితివి, ఆకు మడుపులందుకొని పవళించవయ్యా" అని ప్రౌఢ, జాణయగు నాయిక నాయకుడగు శ్రీ వేంకటేశ్వరునితో ముచ్చటలాడుచున్నది.

రాగ లక్షణం :

సాళంగ నాట ప్రాచీనరాగములలో నొకటి. ఇందు శృంగార రస ప్రధానములగు పదములు చెప్పిన ఘనత తాళ్ళపాక వారిదే. ఘనరాగములు, గంభీరములగు నడకలతో నుండి స్వర సంచారములయందు మహావేగముగా పరుగులిడు సెలయేళ్ళ వలె నుండుట సహజము. అట్లే పెద్దలును చెప్పియున్నారు. ఇందు లలితములగు మనో భావములను వ్యక్త పరుచుట కొంత కష్టసాధ్యమగు పనియే. సాళంగనాట 15వ మేళమగు మాయామాళవగౌళ జన్యము. స రి మ ప ద స । స ని ప ద ప మ గ రి స అనునవి ఆరోహణావరోహణములు. సావేరి మొదలగు సన్నిహితరాగముల నుండి దీనిని వేరు పరుచుకొను గమక వరికాదుల ప్రయోగములు అధ్యయనము చేయవలసి యుండుటవలననేమో, ఇందు తరువాతి వాగ్గేయకారులు రచనలు చేసినట్లు కనబడదు.

సాళంగనాట — రూపకం

నాకు నీ మొగము చూచి నవ్వు వచ్చీని
కాకు సేయ కికనైన గతి గూడవయ్యా ॥ పల్లవి ॥

పలుకులెన్ని గలవు పాటించి బొంకకపో(బో)తే
అలరీనా నీ వంటి అందగానికి
చలము సాధించితివి చక్కనాయ బనువెల్ల
వెలయ మా యింటి కిక విచ్చేయవయ్యా ॥ నాకు ॥

ఆనలెనైన గలవు అటమటించే నంటే
యీనె పాన నీ వంటి యెమ్మెకానికి
నీ నేర్పు లీడేరె నిన్ను నిందరు మెచ్చిరి
వీనుల చల్ల నాయను వీడె మిందవయ్య ॥ నాకు ॥

వోడ బాసైన గద్దు వోపిక గలిగితేను
విడువక నీ వంటి వేసదారికి
తోడ బడ గూడితివి దొమ్మితో శ్రీ వేంకటేశ
బడలితివి రతుల బవ్వళించవయ్యా ॥ నాకు ॥

రేం : 17–428

ప. - స । రి మ ప ద ప ద ॥ స ని । ప ద ప మ ॥
- నా । కు నీ - - - - ॥ మొ గ । ము చూ - చి ॥

- ప । ద ప పా - మ ॥ ప మ గ రి । ప మ గ రి సా ॥
- న । వ్వు వ చ్చి - - ॥ ని - - - । - - - - - ॥

- స । స రి స ని ప ధ ॥ ప స ని । స రి సా ॥
- కా । కు - సే - - య ॥ కి క - । నై - నా ॥

రి మ । ప ద ప మ ప ద ॥ స ని ప ద । ప మ గ రి సా ॥
గ తి । గూ - - - - డ ॥ వ - - - । - - - - - య్యా ॥ ॥నాకు॥

చ. - మ మ । మ మ మా ॥ ప ద ప మ । ప మ గ రి సా ॥
- ప లు । కు లె న్ని ॥ గ - ల - । - - - - - వు ॥

- స । స ని ఫ ధ ఫ ॥ స స ని । స రి సా ॥
- పా । టం - - చి బొం ॥ క క - । బో - తే ॥

- స రి । మా ప మ గ రి ॥ స రి మ । - పా ద ॥
- అ ల । రి నా - - - ॥ నీ - - । - వం టి ॥

స నిప । ద ప మ గ రి మ ॥ పా । - - - - ॥
యం - - । ద గా - - - ని ॥ కి । - - - - ॥

- ద మ । ప ద సా ॥ స రి మ గ । రి స రి గా ॥
- చ ల । ము సా - ॥ ధిం - - - । చి - తి వి ॥

- స రి । ప మ గ రి స రి గా ॥ రి రి । సా సా ॥
- చ - । క్క - నా - - - య ॥ ప ను । తె ల్ల ॥

- ప ద । సా సా ॥ స రి స ని । ప ద ప ప ॥
- వె ల । య మా ॥ యుం - - - । - టి కి ని ॥

- మ । ప ద సా ॥ స ని ప ద । ప మ గ రి సా ॥
- వి । చ్చే - య ॥ వ - - - । - - - - యా ॥ ॥నాకు॥

అవతారిక :

నాయికా నాయకుల భావముల నెరిగిన నెరజాణలగు సఖులు వెంకటరమణునితో "మా సఖి నిన్ను తిట్టినదని పాదములతో తన్నినదని జడతో కొట్టినదని, నీ యెదనెక్కినదని యేమేమో సిగ్గువిడిచి చెప్పుచున్నావు. ఆమెను గయ్యాళియనుచున్నావు. సర్వజ్ఞుడవు సరసుడవునగు నీకు అగ్గలపు మోహమున చెలి చేయు ఇట్టి చేతలయందలి భావములు తెలియవా ? ఆమె నిన్నేలుటకే కదా ఇట్టిపనులు చేయుటయని స్వామికి విన్నవించుచున్నారు." అని అయ్యవారు చెప్పుచున్నారు

రాగ లక్షణం :

సౌరాష్ట్రి రాగము ప్రాచీనము. ఇందు రెండు నిషాదములు వచ్చుచుండుట వలన ఇది భాషాంగము 'ని సా ని' అనునప్పుడు కాకలి నిషాదమును 'ద నీ ద పా' అనునప్పుడు కైశిక నిషాదమును పలికించుట సంప్రదాయము ఇందలి ధైవతములన్నియు చతుశ్శ్రుతి ధైవతములే. గనుక దీనిని వాడుకలో చక్రవాకజన్యమని చెప్పుట యుచితము.

వెంకటమఖి సంప్రదాయమున దీనిని మాయామాళవగౌళ జన్యముగానే చెప్పియున్నారు. సరిగమపమదనిస । సనిదనిదపమగరిస అనునవి ఆరోహణావరోహణములు. ఇది రక్తిరాగము. నిజమునకు సూర్యకాంతము (17) జన్యమా, చక్రవాకం (16) జన్యమా అనునది వివాదాస్పదమగు విషయము. మాయామాళవగౌళ జన్యమనుటకు అవకాశమే యిప్పుడు కనబడకున్నది. ఏలననగా ఇందు చతుశ్శ్రుతి ధైవతము మాత్రమే పలుకుచున్నది. కైశికి, కాకలి నిషాదములు రెండును సమముగానే వచ్చుచున్నవి. గనుక దీనిని 16–17 మేళకర్తలలో దేని జన్యమన్నను అనవచ్చును.

సౌరాష్ట్రి—ఝంప

అయ్యయో వెంకటారమణా ఆడుకొందురా చెలిని
గయ్యాళి యని సారె కాకు సేతు రటరా ॥ పల్లవి ॥

సిగ్గు పడక చెప్పేవు చెలి నిన్ను ధిట్టే నని
దిగ్గున వలపుల తిట్టు దీవెనే గాదా
యెగ్గులెన్న వచ్చేవు యింతి జెడ గొట్టె నని
అగ్గలంపు మోహమున కది గుర్తు కాదా ॥ అయ్యయో ॥

పలుమారు దూరేవు పాదమున తన్నెనని
పొలతినను గూడుటకు అదె పొత్తు గాదా
కొలదెరుగ కాడేవు కొనగోర జీరెనని
వలపు నిలుపుటకదే వారకము గాదా ॥ అయ్యయో ॥

పట్టి పట్టి పెనగేవు పంటికొద్ది నొక్కెనని
వెట్ట తీర మోవి తేనె విందు అది గాదా
యిట్టె అలమేల్మంగ యెదనెక్కెనంటాపు
యెట్టైన వేంకటరమణ యేలుటకె కాదా ॥ అయ్యయో ॥

ప. సా రి గ మ । పా ద స ద ప ॥ మ గ రీ - । సా రి స ని ॥
అ య్య యో - । వెం క - టా - ॥ ర మ ణా - । ఆ డు కొం - ॥

ధా ధ స ని । స రి సా - ॥ ద ని సా రి । స ని దా ప ॥
దు రా - - । చె లి ని - ॥ గ - య్యాళి । య ని సా రె ॥

ద స ద పా । మ గ రి సా ॥
కా - కు సే । తు ర ట రా ॥ ॥అయ్యయో॥

చ. గ మ ప ద ని । దా పా మ ॥ గ మ పా మ । గా రి స ని ॥
సి గ్గు ప డ క । చె ప్పే వు ॥ చె లి ని న్ను । ది ట్టె న ని ॥

స రి స ని ధ । స ని రీ రి ॥ గా మ ప మ । దా దా ప ॥
ది గ్గు న వ ల । పు ల తి ట్టు ॥ దే వె నే - । కా దా - ॥

ద ని సా ని । సా రి స రి ॥ సా రి మ గ । రీ స స ని ॥
యె గ్గు లె న్న । వ చ్చే - వు ॥ యిం తి బె డ । గొ ట్టె న ని ॥

ద ని సా రి । స ని ద ప మ ॥ గ మ పా మ । మ గ రీ సా - ॥
అ గ్గ లం పు । మో - హ ము న ॥ క ధి గు ర్తు । కా - - దా - ॥ ॥అయ్యయో॥

అవతారిక :

"ఇందలి నాయిక రూప గర్విత, ప్రౌఢ, స్వాధీన పతిక, తాను పతిని దైవము వలె చూచుకొనునట. అతని మనసునకు నచ్చిన రీతిని మాటలాడునట తనకు కోపము వచ్చినను, జాణ తనమున అతనిని మందలించి యదుపులోనుంచుకొనునట. నాయకుడేదైనను తనకు ఇష్టములేని పనిచేసి పట్టుబడినను యీమె తేట చూపులనే చూసి తెలుసుకొనునట. తన మీద వలపున నాతడే రావలెనట. బలవంతమున రప్పించుకొనదట ఈమె సరసురాలు గనుక కోపాలు తాపాలు మాని తళుకు నవ్వులతో తన నాథుని వలపించుకొనగల సమర్థురాలు అని అయ్యవారు చెప్పుచున్నారు.

సౌరాష్ట్రి—చాపు

పతి మాత్రమా నా పాలి దైవమతడే
అతనికి యిచ్చకములే ఆదే నింతే గాక ॥ పల్లవి ॥

నీటున తానే అన్నియు నేరవలే నింతే
మాటలాడ వచ్చునా మగవానినీ
తేలు చూపులనే తెలుసుకో వలె గాక
తాటించి జంకించ తగునా యిల్లాలికి ॥ పతి ॥

వలపులనే నా వద్దికి రావలెగాక
యెలయించ వచ్చునా యేలిన వానిని
తళుకు నవ్వులనె దయ రేచ వలె గాక
చల పట్టి దగునా సరసురాలికి నీ ॥ పతి ॥

ప - - గ మ | పా - ప మ || దా - | ద సా ని స రి స రి ||
- - ప తి | మా - త్ర - || మా - | నా - - పా - - - ||

సా - | స ని ద ప || మ గ గ | ప మ గ రి సా ||
లి - | దై - వ - || మ త - | డే - - - - ||

- - స రి | సా సా || స స ని ధ | స ని రీ ||
- - అ త | ని కి || యి చ్చ - - | క ము తే ||

- - గ మ | ద ప ప మ || మ గ ప మ గ మ | మ గ రీ సా ||
- - ఆ - | డే - నిం - || తే - - - - - - | గా - - క || ||పల్లవి||

చ. - - గ మ | ద ప ప మ || మా ప దా ప | మా మ గ ||
- - నీ - | టు - న - || తా - - - | నే - - ||

మా గ | ప మ గ రి రీ || - - రి | సా స ని ధా ||
అ - | న్ని - - - యు || - - నే | ర వ - - ||

ధ స ని | సా రి స రీ || - - స | రీ గా ||
తే - - | నిం - - తే || - - మా | ట లా ||

- మా | గా మా || పా - | ద ప మ గ రి స ||
- డ | వ చ్చు || నా - | మ - - - గ - ||

మ గ మ గ మ | పా - - ||
వా - - - ని | నీ - - || ||పల్లవి||

- - ద | ద స ని సా || రి సా | సా రి స రి స రి స ||
- - తే | ట - - మా || పు ల | నే - - - - - - ||

రీ స రి | రి మ గ రి స || సా ని దా ప | మా - గ రీ ||
- తెలు | సు - - కో - || వ - లె - | గా - - క ||

- - స రి | సా స ని ధా || ధ స ని | సా రి స రి స రి స ||
- - ణా - | టిం చీ - - || జం - - | కిం - - చ - - - ||

రీ గ మ | ద ప ప మ || మ గ ప మ గ మ | మ గ రీ సా ||
- త గు | నా - యి - || ల్లా - - - - - | లి - - కీ || ||పతి||

అవతారిక :

ఇందు ద్వంద్వములగు విషయములను తీర్చినట్లు చెప్పుచు "ఊరు లేని పొలిమేర, పేరులేని బ్రతుకు, గారవింపబడని ప్రేమ, విరహవేదనలేని పొందు, యెండలేని నీడ, తమకము లేని తాలిమి, అర్థభావములు ఒక్కటిగా నుండని రచన, మెప్పులేని చోట మేలు, చనవులేని చోట మంచి మాటలు, హెచ్చించుకొనలేని ప్రియము, కలియుటకు కోరిక లేని నాటి అందములు, తనను మురిపించని వానితో చెలిమి, అడ్డు అపులు లేక కలుసుకొనగల కూటమిని ప్రసాదించిన వేంకటాద్రివిభుని వంటి నాయకుడు లేని వేడుకలు యేలనే" అని ప్రౌఢ, రూపగర్విత యగు నాయిక చెలికత్తెతో పలుకుచున్నట్లు అయ్యవారు చెప్పుచున్నారు.

ఇట్టి యుదాహరణలను యేర్చికూర్చిన యందము, చమత్కారము తాళ్ళపాకవారికే చెల్లినట్లు తోచుచున్నది,

సౌరాష్ట్ర — త్రిపుట

ఊరు లేని పొలిమేర పేరు పెంపు లేని బ్రదుకు
గారవంబు లేని ప్రియము కదియనేటికె ॥ పల్లవి ॥

ఉండరాని విరహవేదన వుండని సురత సుఖమేల
యెండ లేని నాటి నీడ యేమి సేయనే
దండి గలుగు తమక మనేటి దండలేని తాలిమేల
రెండు నొకటి గాని రచన ప్రియము లేటికే ॥ వూరు ॥

మెచ్చులేని చోట నెంత మేలు గలిగి నేమి కెలవు
మచ్చిక లేని చోట మంచి మాట లేటికి
పెచ్చు పెరుగ లేని చోట ప్రియము గలిగి యేమి ఫలము
ఇచ్చలేని నాటి సొబగు లేమి సేయనే ॥ వూరు ॥

బొంకు లేని చెలిమి గాని బొంకులేల మనసులోన
శంక లేక కదియలేని చనవులేటికె
కొంకు గొసరులేని మంచి కూట మలరనిట్లు గూడి
వేంకటాద్రి విభుడు లేని వేడుకేటికే ॥ వూరు ॥

అ : 3-55

ప. - - రి | సా - రి గా || మా - | పా - మ మ గ మా ||
- - ఊ | రు - - లే || ని - | పో - - లి - - ||

ద పా | దా ద ని || సా రీ | సా స ని దా ||
మే - | ర పే - || రు పెం | పు లే - - ||

ద ని ద పా - | ప మ గ మ రీ ||
ని - - - - | బ్ర - తు - కు ||

- - రి | సా స ని ధా || ధ నీ ధ పా | ధా - ని సా ||
- - గా | ర వం - - || బు - - - | లే - - ని ||

రీ గ మ | ప ద ని ద ప మ గ రి || ప మ గ రీ - | సా - ని ధ ని || సా
- ప్రి య | ము - - - క - - - || ది - య - - | నే - - - టి || కే

||ఊరు||

చ. - - ప | పా - మ మ గ మా || మ గ రి స | స స ని ధా ||
. - - బొం | కు - - లే - - || ని - - - | చె లి - మి ||

ద సా - ని | సా - - || - - గ మ | ద ప ప మ ||
గా - - - | ని - - || - - బొం - | కు - లే - ||

మ గ మ గ | రి రి సా - ని || ద సా - ని | సా - - ||
ల - - - | మ న సు - - || లో - - - | న - - ||

- - రి | స రి గ మ || పా ప మ | ద ప దా ||
- - శం | క - లే - || క - - | క ది య ||

- - రి | సా - ని ధ ప || పా మ దా ప | ప మ గ రి సా ||
- - తే | ని - - చ న || వు - తే - | టి - - - కే ||

- - ద | ప మ గ మ ద ప || దా - | రీ సా ||
- - కొం | కు - - - కొ స || రు - | లే ని ||

సా రి గ | రి స సా సా || స ని దా | రి స రీ ||
మం - - | చి - - - || కూ - ట | మ ల ర ||

సా రి గ | రి స సా సా || - - స రి | గ మ గ స రి ||
ని ట్ల - | గూ - - డి || - - వెం క | టా - - - ద్రి ||

రి స ని ద | రి స రీ || స ని దా | ని ద పా ద ప మా ||
వి భు - డు | లే - ని || వే - - | డు - - కే - - ||

ప మ గ మ గ రి | సా - - ||
టి - - - - - | కే - - ||

||ఊరు||

అవతారిక :

ఇందలి నాయిక రూపగర్విత స్వాధీన పతిక ఈమె. చేతలకు పరవశుడైన నాయకుడు 'కాటుక కన్నులతో నన్ను బెదరించకు. ఆ వేడికి తాళలేక నా వెన్నెలమోము నవ్వులను విసరుదును. నీవు కిన్నెర మీటులవంటి చేతితో నన్ను గిలిగింతలు పెట్టకు. నా ధైర్యమును వెదజల్లుదును. నీవు సగము సగము మాటలాడి నాకు మత్తెక్కించకుము. మోవి తేనెలతో నీ పెదవుల కదలిక లాపివైతును. నీవు సరసాలు విరసాలు వెదజల్లినచో నా వినయాలు పలికించి మెప్పించెదను' అని పొలయలుకలు పోయిన నాయికను సరసోక్తులతో మెప్పించి నాయకుడగు శ్రీ వేంకటనాథుడు అనునయించుచున్నాడు.

ఇందలి 'చెరుసగము మాటలాడి' అను వాక్యము తెలుసుకొనియే 'అరసొంపు మాటలాడే వానికి' అని క్షేత్రజ్ఞులవారు చెప్పుకున్నారో యేమో!

సౌరాష్ట్ర—రూపకం

నేనొకటి సేయగాను నీ వొకటి సేయకువే
మానిని నీ చేతలకు మారు మలసెను ॥ పల్లవి ॥

కన్నుల కాటుక తోడ కసరకువే నా
వెన్నెల మోము నవ్వుల విసిరేను
కిన్నెర మీటుల గిలిగించకు వేనా
సన్నపు ధైర్యము వెదజల్లేను ॥ నేనొకటి ॥

చెరుసగము మాటలు పై జిమ్మకువే నీకు
యిరవైన మోవితేనె లిచ్చేను
సరసాల విరసాల సాధించకువే నా
మెరవడి వినయాల మెప్పించేను ॥ నే నొకటి ॥

పానుపుపై నన్ను గూడి భ్రమయించుకువే కాన
గానే గోర దారుకాణించేను
అని శ్రీ వేంకటేశుడ నలయించకువే
పూని పట్టి నిన్ను నిట్టె బుజ్జగించేను ॥ నే నొకటి ॥

శృం : 26—89

ప. మ గ ః | ద ప దా || ప మ | మ గ రి సా ||
నే - - | నొ క టి || సే య | గా - - ను ||

మ గ మ | ద ప దా || ద ని స రి | స ని ద ని ద ప ||
నీ - - | వొ క టి || సే - - - | య - కు - వే - ||

మ గ మ | ద ప ప మ గ రి || స ని ధా | ని స రి సా ||
మా - - | ని స నీ - - - || చే - - | త - ల కు ||

స రి గ మ | ప మ గ మ దా || ద ని స రి | స ని ద ని ద ప ||
మా - - - | రు - మ - ల || సే - - - | - - ను - - - ||

||నే నొకటి||

చ. స ద | ప దా - || ప మ | ప మ గ రి సా ||
క న్ను | ల కా - || టి కి | తో - - - డ ||

స ని ధా | సా స ని సా || - - - | - - ప మ గ రి ||
క - స | ర కు - వే || - - - | - - నా - - - ||

- స | ద ప దా || పా ప మ | గ మ మ గ రి ||
- వె | న్నె ల మో || ము న - | - వ్వు ల - - ||

స రి | గ మ ప ద ని ద ప మ || పా - | - - - - ||
వి సి | రే - - - - - - - || ను - | - - - - ||

- ద | ని స సా || ని స రి స | ని స రి స రి ||
- కి | న్నె ర మీ || - - - - | - - టు - ల ||

గ మ | మ గ రి స ని || ద ప | ద ని స రి సా ||
గి లి | గిం - - చ కు || వే - | - - - - - నా ||

- ద | ని స̇ సా || స̇ రి̇ స̇ ని | ద స̇ ద ప ద ద ప మ ||
- స | న్న పు ధై || ర్య - ము - | వె - ద - చ - - - ||

గ మ గ రి | స రి స ని̣ ధ ని̣ స రి || గ మ ప మ | గా - - ||
త్తే - - - | - - - - - - - - || - - - - | ను - - || ॥నే నొకటి॥

రాగ క్షలణం :

శ్రీవేంకటాచలపతి యగు శ్రీనివాసుని యందు ఆ స్వామి మున్ను గైకొన్న యవతారములను కూడ దర్శించి, స్తుతించి ఆయా అవతారముల యందు స్వామి కాపాడిన భక్తులను, హరిదాసులను తలచుకొని ఆనందించుట జరుగుచునే యుండును. ప్రహ్లాద వరదుడగు నరశింహస్వామిని శ్రీ వేంకటేశ్వరుని యందు దర్శించి అయ్యవారు పాడుకొన్నటువంటి రచన యేయిది. ఇందు స్వామిని కీర్తించి అయ్యవారు ఆనందించుచున్నారు.

రాగ లక్షణం :

లలిత ప్రాచీనరాగములలో నొకటి. దీనిని 17వ మేళమగు సూర్యకాంతమునకు జన్యముగా పాడుకొనుట వాడుకలోనున్న పద్ధతి. ఒకే విధమగు ఆరోహణావరోహణములు కలిగియుండుటవలన వసంత రాగమును కూడ ఈ 17వ మేళజన్యముగానే చెప్పెడి వారును కలరు. కాని శుద్ధ ధైవతముతో స్వతంత్రముగా ఒప్పుచుండెడి వసంత, చతుశ్శృతి ధైవతముతో ప్రత్యేకముగా కనబడుచున్న లలిత రాగమును వేరు వేరుగా పాడుకొని ఆనందించెడు అవకాశమును పోగొట్టుకొనవలసిన యవుసరము కానరాదు. ఈ రెంటికినీ ప్రాచీన సంప్రదాయములుండనేయున్నవి లలితకు స గ మ ద ని స । స ని ద మ గ రి స అనునవి ఆరోహణావరోహణములు. ఇప్పుడు వాడుక యందుగల 72 మేళములలో 17వది యగు సూర్యకాంతమునకు ఇది జన్యము. ఇట్లే స గ మ ద ని స । స ని ద మ గ రి స అను ఆరోహణావరోహణములు గలిగి 15వ మేళమగు మాయామాళవ గౌళ జన్యముగా వసంతమును నేడు వాడుచున్నారు.

అన్నమయ్యవారి రచనలు 17వ మేళమగు సూర్యకాంత జన్యముగా నుండెడి లలిత యందే స్వరపరుప బడినవి.

లలిత — ఆది

కంటి మినేడిదె గరుడాచలపతి
యింటి వేలుపగు యీశ్వరుడితడు ॥ పల్లవి ॥

శ్రీ నరశింహుడు చిన్మయకాంతుడు
దానవాంతకుడు దయానిధి
నానా మహిమల నమ్మిన వారిని
పూనుక కాచే పోషకుడితడు ॥ కంటి ॥

దేవాదిదేవుడు దినకర తేజుడు
జీవాంత రంగుడు శ్రీవిభుడు
దైవశిఖామణి తలచిన వారిని
సేవలు గొని కాచే విభుడితడు ॥ కంటి ॥

పరమమూర్తి హరి ప్రహ్లాద వరదుడు
కరుణానిధి బుధ కల్పకము
పరగు శ్రీ వేంకటపతి తన దాసుల
నరుదుగ గాచేయనఘుండితడు ॥ కంటి ॥

అ : 11—209

ప. - గ మా ద దా నీ ద మ । - గ గా మా - । మ గ సా రి స ॥
- కం - టి మి నే డి దె । - గ రు డా - । చ - ల ప తి ॥

- పా ని ధా - ధ ని స స । - స గా మ దా । మ మ మా ॥
- యిం టి వే _ - లు ప గు । - ఈ - శ్వ రు । డి త డు ॥ ॥కంటిమి॥

చ. - మ మా గ గా రి రి స స । _ ని నీ ధ ధా । ని ని స స ॥
- శ్రీ - న ర సిం _ హు డు । - చి _ న్మ య । కాం - తు డు ॥

- ధ నీ స సా గ రి స ని । స ద మ మ । గా - - ॥
- దా - న వాం - త కు డు । ద యా - ని । ధి - - ॥

- గ గా మ మా ద ద ని ని । - సం సా రిం రీం । సం సం ని ని ॥
- నా - నా _ మ హి మ ల । - న - మ్మి న । వా - రి ని ॥

- ద దా ని నీ ద ద మ మ । - ద దా మ మా । మ గ రీ సా ॥
- పూ - ను క కా - చే - । - పో _ ష కు । డి - త డే ॥ ॥కంటిమి॥

అవతారిక :

నానా విధములగు సంసార బంధములలో పడి తిరుగుడు పడువారికి చిత్తజగురుడగు వేంకటనాథుని నామమే దివ్యౌషధము. పరి పరి విధములగు బాధలు దేహ ధారులకు కలుగు చుండుటయు కలుగు గదా! 'నీవే తప్ప నితః పరం బెరుగ'నని హరి పాద తీర్థమును సేవించుట వలన సుఖము లభించును. పశ్చాత్తాపముతో భగవన్నామము చేయుచు, స్వామిని నమ్మికొన్న వారికి పాపముల బంధములు, పుట్టుట గిట్టుటుల వంటి కష్టములన్నియు దూరమగునని అయ్యవారు ఇందు శ్రీనివాసుని భక్తపరాధీనతను కొనియాడుచున్నారు.

లలిత—ఆది

అన్నిటికి నిదె పరమౌషధము
వెన్నుని నామము విమలౌషధము ॥ పల్లవి ॥

చిత్త శాంతికిని శ్రీపతి నామమె
హత్తిన నిజ దివ్యౌషధము
మొత్తపు బంధ విమోచనంబునకు
చిత్తజ గురుడే సిద్ధౌషధము ॥ అన్నిటి ॥

పరి పరి విధముల భవరోగములకు
హరి పాద జలమె యౌషధము
దురిత కర్మముల దొలగించుటకును
మురహరు పూజే ముఖ్యౌషధము ॥ అన్నిటి ॥

యిల నిహ పరముల నిందిరా విభుని
నలరి భజింపుటె యౌషధము
కలిగిన శ్రీ వేంకటపతి శరణమె
నిలిచిన మాకిది నిత్యౌషధము ॥ అన్నిటి ॥

అ : 11—63

ప. సా స ని ద ద ద మ | గ మ గ రి | సా - - ||
అ న్ని టి కి దె ప ర | మౌ - ష ధ | ము - - ||

సా స ని̣ స̣ మ మ గ | గ మ ద మ | ద ద నీ ||
వె న్ను ని నా - మ మె | వి మ లౌ - | ష ధ ము || ||అన్నిటి||

చ. ద ద ద : మ మ మ మ | గ గ మ మ | గ గ రి రి ||
యి ల ని హా ప ర ము ల | యిం - ది రా | - వి భు ని ||

స స మ గ మ మ ద మ | ద ద ని ని | సా - - ||
న ల రి భ జిం - పు టె | యౌ - ష ధ | ము - - ||

స̇ స̇ స̇ మ గ గ రి̇ రి̇ | స̇ స̇ రి̇ స̇ | స̇ ని ద ద ||
క లి గి న శ్రీ - వేం - | క ట ప తి | శ ర ణ మె ||

ద ద స̇ ని ద ని ద మ | గ రి స స | గ మ ద ని ||
ని లి చి న మా - కి ది | ని - త్యౌ - | ష ధ ము - || ||అన్నిటి||

అవతారిక :

సృష్టి యందు జరుగుచుండెడి వ్యాపారములన్నిటియందును, మనోవాక్, కాయ. కర్మలతో శ్రీహరిని తలచి ఆ జగన్నాటక సూత్రధారుని లీలలే ఇవి యన్నియు అని తెలుసు కొనిన వారికి ఇహ పరములను గెలుచుట యొక లెక్కా! వారే యోగులు, సిద్ధులు, మహానుభావులు అగుదురు— అని సర్వాత్మకుడగు శ్రీహరిని కొలిచెడి భక్తుల మహిమలను అయ్యవారు ఇందు గానము చేయుచున్నారు.

లలిత — ఆది

కన్నులెదుటిదే ఘన వైకుంఠము
వెన్నుని గొలిచిన విజ్ఞానికిని ॥ పల్లవి ॥

తలచిన దెల్లా తత్వ రహస్యమె
తెలిసిన యోగికి దిన దినము
పలికిన దెల్లా పరమ మంత్రములె
ఫలియించిన హరి భక్తునికి ॥ కన్ను ॥

పట్టిన దెల్లా బ్రహ్మాత్మకమే
పుట్టును గెలిచిన పుణ్యునికి
మెట్టిన దెల్లా మిన్నేటి నిధులె
అట్టడి తెగువ మెఱయు వానికిని ॥ కన్ను ॥

వినినవి యెల్లా వేదాంతములే
ఘనుడగు శరణాగతునికిని
యెనసిన శ్రీ వేంకటేశుడె యింతా
కొనకెక్కిన నిజకోవిదునికిని ॥ కన్ను ॥

ప. సా స మ మ మ మా | గ మ దా | ద మ మ మ ||
క న్ను లె దు టి దే | ఘ న వై | కుం - ఠ ము ||

దా స నిదదమమ | గా మా | గ రి స ని ||
వె న్ను ని గో లి చి న | వి జ్ఞా | ని కి ని - || || కన్ను ||

చ. ద ని స ని ద ద మా | గా మ మ | గ గ రి స ||
పి ని న వి యె - ల్లా | వే దాం - | త ము లే - ||

ధ ని స స మ గ మ మ | గ మ ద మ | దా - - ||
ఘ ను డ గు శ ర ణా - | గ తు ని కి | నీ - - ||

ద ని స ని స గ రి స | ని ని స ని | ద ద మ ద ||
యె న సి న శ్రీ - వేం క | టే - శు డె | యిం - తా - ||

ద ని స రి స ని ద మ | గ మ గ రి | సా సా ||
కొ న కె - క్కి న ని జ | కో - వి దు | ని కి || || కన్ను ||

అవతారిక :

అన్నమయ్య వారిని నారదాది మునులవలె మహా భక్తునిగను, వేదాంత విషయములను వెన్నునిపై పాడుకొనిన కోవిదునిగను గాన కళా విశారదుడగు సంకీర్తనాచార్యునిగను యీ రచనయందు పెదతిరుమలయ్య వారో, చిన తిరుమలయ్య వారో, కీర్తించుకొన్నారు !

లలిత — ఝంపె

శరణంటి మాతని సంబంధమున జేసి
మరిగించి మము నేలి మన్నించవే ॥ పల్లవి ॥

సకల వేదములు సంకీర్తనలు చేసి
ప్రకటించి నిను బాడి పావనుడైన
అకలంకుడు తాళ్ళపాకన్నమాచార్యుల
వెకలియై యేలిన శ్రీ వేంకటనిలయ ॥ శరణంటి ॥

నారదాది సనకస నందనాదులవలె
వేరుపడి నిన్ను బాడి పెద్దలైనట్టి
ఆ రీతి దాళ్ళపాకన్నమాచార్యుల
చేరి యేలిన యట్టి శ్రీ వెంకటనిలయ ॥ శరణంటి ॥

సామవేద సామగాన సప్తస్వరములను
ధామునతో నీ సతి నిన్ను బాడిన యట్టి
ఆము కొన్న తాళ్ళపాకన్న మాచార్యుల
వేమరు మెచ్చిన శ్రీ వెంకటనిలయ ॥ శరణంటి ॥

శృం : 6–24

ప. మ మ మ గ రి రి । సా రి సా ॥ స ని ధా సా ని । స రి సా స ॥
శ ర ణం - - టి । మా త ని ॥ సం - - బం ధ । ము న జే సి ॥

గ మ దా మ । ద ని సా స ని ॥ ద ని దా మ । గా రి సా ॥
మ రి గిం చి । మ ము నే లి - ॥ మ - న్నిం చ । వే - - ॥ ॥శరణంటి॥

చ. మ మ మ మ గ | రి స స స ని̣ || ధ ధ ని స రి | స స స స స ||
సా మ వే - ద | సా మ గా - న || స - ప్త - స్వ | ర ము ల ను - ||

స స మ గ మ | ద ద ద మ మ || మ గ మ ద ద | స̇ ని స̇ స̇ స̇ ||
బా - ము తో - | నీ - స తి ని || ని - న్ను బా - | డి న య - ట్టి ||

స̇ ని స̇ మ̇ గ̇ | రి̇ స̇ స̇ స̇ ని || ద ద మ ద ద | ని స̇ రి̇ స̇ స̇ ||
ఆ - ము కొ న్న | తా - ళ్ల పా - || క - న్న మా - | చా - ర్యు ల - ||

ద ని స̇ స̇ ని | ద ద మ మ గ || గ మ ద ద మ | గ రి సా స ||
వే - మ రు - | మె చ్చి న శ్రీ - || వెం - క టా - | ని ల యా - ||

||శరణంటి||

అవతారిక :

శ్రీ వేంకటేశ్వరునిలో అహోబిలమునందు వెలసిన శ్రీ నారసింహుని దర్శించి నరసింహస్వామిగా భక్తజనులను రక్షించుటకు స్వామి చేసిన లీలలను పొగడుచు భక్తజన మందారుడని అయ్యవారు కొనియాడుచున్నారు.

లలిత—ఆది

ఈతని మహిమలు యెంతని చెప్పెద
చేతుల మొక్కెద జెలగుచు నేను ॥ పల్లవి ॥

శ్రీ నరసింహుడు చిన్మయ మూరితి
నానా విధకర నఖరుడు
దారుణ దైత్య విదారుడు విష్ణువు
తానకమగు మా దైవంబితడు ॥ ఈతని ॥

అహో బలేశుడు ఆదిమ పురుషుడు
బహు దేవతా సార్వభౌముడు
సహజానందుడు సర్వ రక్షకుడు
యిహ పరములొసగు యేలిక యితడు ॥ ఈతని ॥

కేవలుడగు సుగ్రీవ నృసింహుడు
భావించ సుజనపాలకుడు
శ్రీ వేంకటేశుడు చిత్తజ జనకుడు
వే వేలకు నిలువేలుపు యితడు ॥ ఈతని ॥

అ : 11—282

ప. గ మ ద ద ని ని ద ద | మా గ గ | రి రి స స ||
యీ - త ని మ హి మ లు | యెం త ని | చె - ప్పె ద ||

గ మ ద ద ద ని ద మ | గ మ గ రి | సా సా ||
చే - తు ల మొ - క్కె ద | చె ల గు చు | నే ను || ||ఈతని||

చ. నీ సఀ ని దా ద మ | గా మ మ | గ రి రి స ||
శ్రీ న ర సిం హు డు | చి న్మ య | మూ - ర్తి ||

ని ని స స గ గ మ మ | గ మ ద మ | దా - - ||
నా - నా - వి ధ క ర | న ఖ రు - | డు - - ||

గ గ మ మ ద ద మ మ | ద ద ని ని | సఀ సఀ సఀ సఀ ||
దా - రు ణ దై - త్య వి | దా - రు డు | వి - ష్ణు వు ||

సఀ ని సఀ మ గ రిఀ సఀ స | ని సఀ ని ద | ద మ గ గ ||
శా - న క మ గు మా - | దై - వం - | బి త డు - || ||ఈతని||

అవతారిక :

"ప్రాణవునకు మనసు ముఖ్యమైనది. ఇదియే సంయోగ వియోగములకు సంసార బంధములకును కారణమగుచున్నది. ప్రేమలు, కోపతాపములు, పరితాపములు, మొదలగు గుణములతో సతమతమగుచున్న మాకు మీ కొలుపులు జేయుటకు బుద్ధులు కలుగునా ? నీ మాయలలో పడి మోక్ష సాధనకు నిన్ను కొలుచుటకు తెలివి కలుగక యున్నది కదా !" యని అయ్యవారు ఈ కీర్తనము నందు (శ్రీ) వేంకటేశ్వరునకు విన్నవించుకొనుచున్నారు.

రాగ లక్షణం :

భైరవి రాగము అతి ప్రాచీనము. భాషాంగము. రక్తిరాగము. 'ప ద ని సా' అనునప్పుడు చతుశ్శ్రుతిధైవతము 'స ని ద పా' అనునప్పుడు శుద్ధధైవతము పలుకును. ఇది సంపూర్ణ సంపూర్ణము. వెంకటమఖి సంప్రదాయమున గల భైరవికిని, క్షేత్రజ్ఞుల వారి పదములలో గల భైరవికిని పెద్ద తేడాలు లేవు. గంభీర ప్రకృతి గల యీ రాగము, ప్రాచీనుల కాలము నుండి నేటి వరకు ఇంచు మించు ఒకే విధముగా కనబడుచున్న రాగములలో నొకటి.

భైరవి—ఆది

ఒక్కటి కొకటి వియోగములు
యిక్కడ మా బుద్ధు లెక్కడ గొలుపు ॥ పల్లవి ॥

పాయపు (వు) మతిలో బలువగు నాసలు
కాయము భువిలో గలదాకా
ఆయము సంసారమందుకు మూలము
యే యుపా (య) ములు యెక్కడ గొలుపు ॥ ఒక్కటి ॥

మానదు కోపము మతి చంచలమును
కాని కర్మమిది గల దాకా
ఆనిన మనసే యందుకు మూలము
యే నేరుపులిక నెక్కడ గొలుపు ॥ ఒక్కటి ॥

అందదు మోతుం బవ్వల నివ్వల
గందువ నిను మతి గను దాకా
అందితి శ్రీ వేంకటాధిప నీ కృప
యెందలి మాయలు యెక్కడ గొలుపు || ఒక్కటి ||

అ : 11–154

ప. పా ద ప మ గ రి ని̣ । సా రి గ । మా - - ||
ఒ క్క టి కొ క టి వి । యో గ ము । లు - - ||

సా రి గ మా - పా - మా । గ రి స ని̣ । స రి గ మ ||
యి క్క డ మా - బు - ద్ధు । తె - క్క డ । గొ లు పు లు || ||ఒక్కటి||

చ. మా ప ప ద ప మా । గ రి గ స । రి గ మ మ ||
పా య పు మ తి లో । బ లు వ గు । నా - స లు ||

రీ గ మ ప ప ద ప । ద మ ప ద । పా - - ||
కా య ము భు వి లో - । గ ల దా - । కా - - ||

ప ద ని ద నీ - సా - సా । రీ గ రి̇ । స̇ ని ద ప ||
ఆ - య ము సం - సా - ర । మం దు కు । మూ - ల ము ||

ప గ̇ రి̇ స̇ స̇ ని ద ప । పా మ గ । రి రి స స ||
ఏ - యు పా - య ము లు । ఎ క్క డ । కొ లు పు లు || ||ఒక్కటి||

అవతారిక :

వైష్ణవ మతాచార్యులలో నొకరగు శఠ గోప మునీంద్రులను కీర్తించుచు "వీరు నిరతము శ్రీ రంగనాధులను, కంచి వరదరాజస్వాములను, అహోబిల నృసింహులను, శ్రీ వేంకటనాధులను సేవించుచు మోక్ష మార్గమును శిష్యుల కుపదేశించుచు, భక్తజనులకు మార్గదర్శకులుగా నుండి వైష్ణవ సంప్రదాయములను స్థిరముగా శ్రీరంగపుర, కంచి, అహోబిలము, వెంకటాద్రి క్షేత్రములందు ప్రచారముచేసి నెలకొల్పిరి" అని అయ్యవారు ఈ రచన యందు చెప్పుచున్నారు.

భైరవి_ఆది

చూడుడిందరికి సులభుడు హరి
తోడు నీడయగు దొరముని యితడు ॥ పల్లవి ॥

కైవల్యమునకు గనకపు తాపల
త్రోవై శ్రుతులకు దుది పదమై
పావన కైక రూపంబై విరజకు
నావై యున్నాడిదె యితడు ॥ చూడు ॥

కాపాడగ లోకములకు సుజ్ఞాన
దీపమై జగతికి దేజమై
పాపా లడపగ భయ పయోధులకు
దేపై యున్నాడదె యితడు ॥ చూడు ॥

కరుణానిధి రంగపతి గాంచీ
నరునకు వేంకటగిరి పతికి
నిరతి నహోబల నృకేసరికి ద
త్పరుడగు శఠగోప (ం) ముని యితడు ॥ చూడు ॥

అ : 11–51

ప. సా - స రీ గ రి | సా రి రి | గ మ ప ప ||
చూ - డు డిం ద రి | కీ సు ల | ఘు ఘు హా రి ||

ప ద ప మ ప మ గ రి | గ మ ప మ | గ రి స ని ||
తో - డు నీ - డ య గు | దొ ర ము ని | యి త డు - || ||చూడు||

చ. మా మా గ రి గ స | రి రి గ గ | మా మ మ ||
కై వ ల్య ము న కు | క న క పు | తా ప ల ||

పా ద ప ప మ ప మ | గ రి గ మ | పా - - ||
శ్రో త్రై - శ్రు తు ల కు | తు ది ప ద | మై - - ||

ద ని సం రిం సం సం సం ని | ని ద ద ప | ప మ ప ప ||
పా - వ న మొ క రూ - | పం - బై - | వి ర జ కు ||

పా సం ని ద ప మ గ | రి రి స ని | సా - - ||
నా వై - యు - న్నా - | డి దె యి త | డూ - - || ||చూడు||

అవతారిక :

"సంసారము సముద్రము వంటిది, యముని నోరు వంటిది. చమురు దీసిన దివ్వె వంటిది. యుద్ధము నందలి యునికి వంటిది. సమయించు పెనుతెవులు వంటిది. సందు గొందులు తిరుగుట వంటిది. చలువ లోపల వేడి వంటిది. బంగారు నీరు పూత పూసిన వస్తువు వంటిది. చందురుని వృద్ధి క్షయములవలె నుండెడిది. ఐనను యీ సంసారము తిరు వేంకటనాథుని దాసులైనవారికి అతి సుకరము ఆనందకరముగా పరిణమించుచున్నదని త్రికరణ శుద్ధిగా స్వామిని నమ్మినవారికి సంసార భయముండ" దని అయ్యవారు చెప్పుచున్నారు.

భైరవి—ఝంపె

సడి బెట్టె గటకటా సంసారము చూడ
జడధిలోపలి యీత సంసారము ॥ పల్లవి ॥

జమునోరిలో బ్రదుకు సంసారము చూడ
చమురు దీసిన దివ్వె సంసారము
సమయించు బెనుదెవులు సంసారము చూడ
సమరంబులో నునికి సంసారము ॥ సడి ॥

సంది గట్టిన తాడు సంసారము చూడ
సంది కంతల త్రోవ సంసారము
చందురుని జీవనము సంసారము చూడ
చంద మేవలె నుండు సంసారము ॥ సడి ॥

చలువ లోపలి వేడి సంసారము చూడ
జల పూత బంగారు సంసారము
ఇలలోన దిరువేంకటేశ నీ దాసులకు
చలువలకు గడు జలువ సంసారము ॥ సడి ॥

ప. రి గ మా మ | ప ప ద ప మ || నీ దా ద | పా ప ద మ ప ||
న డి బె ట్టి | క ట క టా - || సం సా ర | ము చూ - - డ ||

1 ద ని స స ని | ని ద ప మ ప || మ గ రీ రి | సా - - - ||
జ ల ధి లో - | ప లి యా - త || సం - సా ర | ము - - - ||

2 ద ని స గ రి రి స | ని ని ద ప మ ప ద ని సా || స ని ద ప మ గ రి రి | సా - - - ||
జ ల ధి లో - - - | ప - లి - యా - - - త || సం - - - సా - - ర | ము - - - ||
|| నడి ||

చ. ప ప పా ద | పా ద మ మ || పా ద ద ని | సా సా స ||
జ ము నో రి | లో బ్ర తు కు || సం సా - ర | ము చూ డ ||

రి గ రి సా | స ని ద ప ప || పా ద ద మ | పా - - - ||
చ ము రు దీ | సి న ది - వ్వె || సం సా - ర | ము - - - ||

ద ని సా స | స ని ని ద ప || పా ప ద మ | పా పా ప ||
న మ యిం చు | బె ను దె వు లు || సం సా - ర | ము చూ డ ||

ప ప ద ని స | స ని ద ప ప || మ గ రీ ని | సా - - - ||
స మ రం - బు | లో - ను ని కి || సం - సా ర | ము - - - || || నడి ||

అవతారిక :

విరహోత్కంఠిత యగు నాయిక పలుకక, శ్రీ వేంకటనాథుని తలపులయందు నిలుపుకొని వసంత శోభవలె నుండిన తన యందమునకు తగిన రీతిని యుండని విధముగని చెలులాడు కొనుచున్న చందమును అయ్యవారు హృద్యంగముగా ఇందు వర్ణించి యున్నారు.

భైరవి — త్రిపుట

కోవిల పలుకుదు కొమ్మావి లతల
దైవిక మిదివో తలక్రిందాయె ॥ పల్లవి ॥

యిటువంటి యినుండిదె యెండలు గాశీ
పటుగతి గిరుల సఖము లందు
అటువలెం గప్పిన యంధకారమిదె
నిటల పుటలుకల నికములాయె ॥ కోవిల ॥

వెగటునం దోటల వెన్నెలు గాసి
వొగింగలువ కొలంకు లుబ్బంగను
అగపడి అటువలెనై నం జెలిని
మొగమునం గోరుము ముచ్చటలాయె ॥ కోవిల ॥

గోరిది నలుగడలం జుక్కలుగాసి
నరుదుగ నే నిట్లయినను
తిరువేంకటగిరి దేవుని కౌగిట
కరుణమన్మథ గ్రహణంబాయె ॥ కోవిల ॥

శ్రేం : 8—44

ప.   - - స | స గ రీ || రీ గ మ ప ద | పా ప మ పా ||
- - కో | వి - ల || ప లు - - - | క - - దు ||

- - ద ని | సా రి స ని ని ద ప || మ గ మా ని ప మ గ | రీ సా ||
- - క్రొ - | మ్మా - - - - - - వి || ల - త - - - - - | ల - ||

- - స రి | సా - ధ ని ధ || ధ స ని సా - | రీ - గ గ రి రి స ||
- - దై - | వి - - క - || మి - - ది - | వో - - - - - - - ||

రీ రి గ | మ ప ద ప ని ని ద ప || ప మ పా | ద ప మ గ రీ || సా
- త ల | కిం - - - దా - - - || యే - - | - - - - - || - ||కోవిల||

చ.   - - ప ద | ని ద ద ప || ప మ పా | ప ప మ గ రీ ||
- - గొ రి | ది - న లు || గ - డ | లం - - - - ||

సా స | స ని ని ధ ని || సా - | రీ గ మ గ రి రి స ||
- జ | క్క - - - లు || గా - | సి - - - - - - ||

రీ రి గ | మా పా || పా మ దా - | దా రి స నీ ని ద దా ||
- అ రు | దు గ || నే - ని - | జ్లై - - - న - - ||

పా ప ద | ని ద ద ప || పా ద ని | ద ప ప మ పా ||
ను తి రు | వెం - క - || ట - - | గి - - - రి ||

ప ద ప ద నీ | సా - ని సా || సా రి స స ని దా | నీ సా ||
దే - - - - | వు - - ని || క్షా - - - - - - | గి టి ||

- - ప ప | గ ṙ ṙ స రీ || సా ని రీ స | గ ṙ ṙ స ని ని ద ప ||
- - క రు | ణ - - - మ || న్మ - - - | ధ - - - గ్ర - - - ||

ద ని సా - ప | ద ప ప మ పా || మ గ ప మ ద ప | ప మ గా రి || సా
హా - - - - | ణం - - - - || బా - - - - - | యె - - - || -

||కోవిల||

అవతారిక :

ఖండిత నాయిక తన నాయకుని చేష్టలను తెలుసుకొన్నదియై ఆతనిని దండించుచు "నీవు నన్ను కలకాలము మోసగింపలేవు. ఇప్పుడు నీ ప్రాభవము వెలుగుచున్నది గనుక వేరు వేరు యింతులను వెంటనిడుకొని ఆనందించుచున్నావు. నీ చేతలకు సంతసించితిని" అని అయ్యవారు గేయ రూపమున నాయిక వాక్కులను చెప్పుచున్నారు.

భైరవి—చాపు

కాలమెల్లా మోసపోవు (ము) కానియ్యి రాకల
కాలమెల్లా జరపేవు కానియ్యరా ॥ పల్లవి ॥

ఎడపుల జవ్వనపు టింతి నొకతె గూడి
కడలనే తిరిగేవు కానియ్యరా
మెడగట్టు కొకతెకు మేలువాడవై నీవు
కడవ బోంకేవు నాతో కానియ్యరా ॥ కాల ॥

బంగారు మెరుగుచాయ పడతి నొకతెగూడి
కంగనాడేవు నాతో కానియ్యరా
అంగన నొకతె వెన కమర దాచుకొని ఛొ
క్కంగ జేసి ముద్దాడేవు కానియ్యరా ॥ కాల ॥

సంపద గలాపె గూడి సరసము లాడుచు
కంపులే పూసేవు కానియ్యరా
పెంపర లాడుచు నీవెంట నొకతె రాగా
కంపించకు వేంకటేశ కానియ్యరా ॥ కాల ॥

శ్రృం : 12–51

ప. పా మ । పా దా ॥ దా ని । సా సా ॥
కా ల । మె ల్లా ॥ మో స । పో వు ॥

సా ని । ని ద దా ॥ పా - । పా పా ॥
కా - । ని - య్య ॥ రా - । క ల ॥

ధా ని । సా స ని ॥ ని ధా । పా పా ॥
కా ల । మె ల్ల - ॥ జ రి । పే వు ॥

మ ద రి । గ రి రీ ॥ సా - । సా - - ॥
కా - - । ని - య్య ॥ రా - । - - - ॥ ॥కాలమెల్ల॥

చ. ప పా । పా పా ॥ పా ద । ద ప ప మ ॥
ఎ డ । పు ల ॥ జ - । వ్వ న పు - ॥

పా ప । పా పా ॥ ద నీ । సా సా ॥
టిం - । తి నొ ॥ క్క తె । గూ డి ॥

రి గ రి । సా సా ॥ స స ని । ని ద ద ప ॥
క డ - । ల నే ॥ తి రి - । గే - వు - ॥

ప ద ప । ధా నీ ॥ సా - । - - - - ॥
కా - - । ని య్య ॥ రా - । - - - - ॥

రి రీ । గ రి సా ॥ స రి స । ని ద నీ ॥
మె డ । గ - ట్టు ॥ కొ క - । తె - కు ॥

సా ని । ని ద ద ప ॥ ప మా । పా పా ॥
మే లు । వా - డ - ॥ వై - । నీ వు ॥

ప పా । ధా నీ ॥ సా ని । ని ద ద ప ॥
క డ । వ బొం ॥ కే వు । నా - తో - ॥

పా - । మ గ రీ ॥ సా - । - - - - ॥
కా - । ని - య్య ॥ రా - । - - - - ॥ ॥కాలమెల్ల॥

అవతారిక :

నాయకునితో ప్రణయ కలహములాడి కోపగించుకొనియున్న చెలిని జూచి "నీకెంత గుణము కలిగినను, ఎంత సౌందర్యము కలిగినను ఏమి లాభము? తిరు వేంకటేశ్వరుడగు నాధుని మనసు కరగించి మురిపెములు చూపి మ్రొక్కి చేసుకొని ఆతని కౌగిలియందు అణగి మణిగి సుఖమనుభవించవలెనే గాని ఎన్ని యున్నను ఆడదానికి ఆనందము ఎట్లు కల్గునే" అని నాయికను చెలికత్తె మందలించ, నాధుని వశపరచుకొను విధానములను బోధించుచున్నది.

భైరవి—రూపకం

ఏటిపొందు యేటిగుణము యేటి సౌరుపతికి మనసు
నాటుకొనగ జేయలేని నటన లేటికే ॥ పల్లవి ॥

చూపు చూపు తారుకాణ చూపులోని నగవులెల్ల
చూపి పులకరించలేని సొబగు లేటికే
యేపురేగి కోరికలకు యెత్తుసేసి మీద మీద
తాపమంద జేయలేని తనువు లేటికే ॥ ఏటి ॥

కదిసినపుడె మేను మఱచి కౌగిలించినట్టి చేయి
వదలి కన్ను ముయ్యలేని వలపులేటికే
తుదలనైన చెమట గముల తొప్పదోగి మోహారతుల
సదమదముగ దనుపలేని చనవు లేటికే ॥ ఏటి ॥

దేహధారి యైన ఫలము తెలిసి వేంకటాద్రి విభుని
మోహ మంద జేయలేని మురిప మేటికే
ఊహదలచి తమకమంది వొకరి కొకరు యిట్ల నేడు
సాహసించ్చి కళలయ్యకున్న జన్మ మేటికే ॥ ఏటి ॥

శృం : 4—178

ప. స గ | రి గా మ || పా | ద ప ప మ ||
ఏ - | టి పొం దు || ఏ | టి గు ణ ము ||

ప ద | ప ధా ని || స స | ని ని ద ప ||
ఏ - | టి సౌ రు || ప తి | కి మ న సు ||

ప గ | రి స ని స || ప ద | ప ప మ ప ||
నా - | టు కొ న గ || జే - | య లే - ని ||

ప ద | ప ద ని స || సా రి స ని | ద ని సా ||
న ట | న లే - టి || కే - - - | - ఆ హా ||

ప ప | స ని ద ప మ గ రి || సా | ని సా - ||
న ట | న - లే - - - టి || కే | - - - || ||ఏటి||

చ. ప ద | ప మా గ || ప మ గ | రి గ రి స ||
దే - | హా ధా రి || యై - - | న ఫ ల ము ||

స గ రి | ని సా స || స గ రి | గ మ మ ప ||
కే - లి | సి వేం క || టా - - | ద్రి వి భు ని ||

ప గ | రి స ని స || ప ద | ప ప మ ప ||
మో - | హా మం - ద || జే - | య లే - ని ||

ప ద | ప దా ని || సా | - సా రి స ని ద ||
ము రి | ప మే టి || కే | - - - - - - ||

స స | - ప ద ప || దా | ని సా - ||
ఆ హా | - ము రి ప || మే | టి కే - ||

ద ని | స̇ స̇ రి̇ స̇ || రి̇ గ̇ | మ గా రి̇ ||
ఊ - | హా ద ల చి || త మ | క మం ది ||

ప స̇ | ని రి̇ స̇ స̇ || నీ | ద పా ప ||
ఒ క | రి కొ క రు || యి | ట్లు నే డు ||

పా | ప స̇ ని స̇ || ప ద | ప మ గ రి ||
సా | హా సిం - చి || క ల | య కు - న్న ||

రి గ | మ పా ద ప మ గ || రీ | - స సా ||
జ - | న్మ మే - - - టి || కే | - ఆ హా ||

సా రి̇ స̇ ని̣ | ధ నీ̣ రి || సా | - - - - ||
జ - - - | న్మ మే టి || కే | - - - - || ||పటి||

అవతారిక :

శ్రీరామచంద్రుని కొనియాడుచున్న అన్నమాచార్యులవారు ఎన్నియో కీర్తనలు చెప్పియున్నారు. ఇందు తాటక, రావణ సంహారముల వృత్తాంతము చెప్పుచు 'నీవు శ్రీ వేంకటేశ్వరుడవై వెలసి యున్నను రామావతారమందు భార్గవ రాముని ఓడించి శివ ధనుర్భంగమును గావించి అయోధ్యాపురమున రాజువై ప్రజలను పాలించి విలసిల్లినావు సుమా' అని కొనియాడుచున్నారు.

రాగ లక్షణం :

రాగములు ఒక్కొక్కప్పుడు ఒక్కొక్క పేరుతో వ్యవహరింపబడు చుండెడివేమో అని భావింపవలసియున్నది. ఏలననగా కొన్ని రాగముల స్వరూపములు నేడు కర్నాటక సంగీత వాఙ్మయమునందు కానవచ్చుటలేదు. వీటికి పేర్లు మారినవో లేక ఇతర వాగ్గేయకారులు రచనలు చేయక విడిచినందువలన మనకు వాడుకయందు వినబడుటలేదో తెలియదు. ఇప్పుడీ దర్బారీకానడ అను పేరుతో వ్యవహరింపబడుచున్న యీ రాగము స రి గా మ ప దా ని స ∣ స ని ప మ గ మ రి స అను ఆరోహణావరోహణములు గలిగి, నట భైరవి జన్యముగా చెప్పుకొనవలసి యున్నది. ఈ రాగముయొక్క ఇప్పటి పేరు దర్బారీ కానడ. ఇట్లే అయ్యవారు వాడిన తెలుగు కాంబోది, ద్రావిడ భైరవి, కొండమలహరి, నారణి, దేశాళము మొదలగు రాగముల స్వరూపములుగాని, ఆరోహణావరోహణములుగాని కానవచ్చుట లేదు. ఆ యా రాగములయందలి సాహిత్యములలో అందమైనవి ఏరుకొని వేరు వేరు రాగములలో సంగీత రచనలు చేసుకొనక తప్పుటలేదు.

దర్బారీ కానడ — ఝంపె

రాజీవ నేత్రాయ రాఘవాయ నమో
సౌజన్య నిలయాయ జానకీశాయ ॥ ॥ పల్లవి ॥

దశరథ తనూజాయ తాటక దమనాయ
కుశిక సంభవ యజ్ఞ గోపనాయ
పశుపతి మహా దనుర్భంజనాయ నమో
విశద భార్గవ రామ విజయ కరణాయ । ॥ రాజీవ ॥

భరిత ధర్మాయ శూర్పణ ఖాంగ హారణాయ
ఖర దూషణాది రిపు ఖండనాయ
తరణి సంభవ సైన్య రక్షకాయ నమో
నిరుపమ మహా వారినిధి బంధనాయ ‖ రాజీవ ‖

హత రావణాయ సంయమి నాథ వరదాయ
అతులిత అయోధ్యపురాధి పాయ
హితకర శ్రీ వేంకటేశ్వరాయ నమో
వితత వావిలి పాటి వీర రామాయ ‖ రాజీవ ‖

అ : 7—89

ప. రి ని సా స | రి స రీ రి || రి ప ప మ గ మ | రి రి సా - ||
రా - జీ వ | నే - త్రా య || రా - ఘ వా - - | య న మో - ||

మ ప దా ద | ని ని సా ప || మ ప ని ప మ గ మ | రీ సా - ||
సౌ - జ న్య | ని ల యా య || జా - న - కీ - - | నా య - || ||రాజీవ||

చ. రి రి రి రి రి | గ మ రీ స || పా - మ గ | గ మ రీ స ||
ద శ ర థ త | నూ - జా య || తా - ట క | ద మ నా య ||

మ మ మ పా | ద ద ని ప ప || సా ని ప మ గ గ మ | రీ - - - ||
కు శి క సం | భ వ య - జ్ఞ || గో ప - నా - - - | య - - - ||

మ మ ప ప ప | దా ని సా || సా స సా | రి ని సా ||
ప శు ప తి మ | హా ధ ను || ర్భం జ నా | య న మో ||

రి రి రి గ మ | రి రి సా స || మ ప ని ప మ గ గ మ | రీ పా - ||
వి శ ద భా - | ర్గ వ రా మ || వి జ య - క - ర - | ణా య - ||
||రాజీవ||

అవతారిక :

"నీ యందు నాకు గల చనవు చేత నీపై నాకు గల అనురాగము చేత నీతో పెనగులాడుచు వాగ్వాదములు చేయుచు చిలిపి చేష్టలతో నిన్ను విసిగించియుందును. హద్దులు దాటిన దాననియు హెచ్చు తగ్గులు తెలియని దాననియు, మంకుతనము గల దాననియు భావించక నన్ను మన్నింపవయ్యా, నీకు మ్రొక్కుచున్నాను." అని నాయకుడగు శ్రీ వేంకటేశ్వరుని వేడుకొనుచున్నది.

రాగ లక్షణం ;

వసంతవరాళి ప్రాచీనరాగములలో నొకటి. ఇందు తాళ్ళపాక వారి రచనలు తరువాత తిరిగి ఇతర వాగ్గేయకారులు రచనలు చేసినట్లు కనబడదు. ఇది యిప్పటి వాడుక ప్రకారము 20వ మేళమగు-నట భైరవి జన్యము గనుక ఆరోహణము నందు చతుశ్రుతి ధైవతము, అవరోహణము నందు శుద్ధ ధైవతములు కలిగి యిది భాషాంగముగా రూపొందుచున్నది. స రి మ ప ద స । స ని ద ప గ రి స అనునవి ఆరోహణా వరోహణములు ఇందు కొన్ని తాళ్ళపాక వారి రచనలు పాడి చూచి రాగ స్వరూప స్వభావములను గుర్తెరుగ వలసియుండును.

వసంత వరాళి—త్రిపుట

అన్నిటికి నెలవుగా నిధివో మొక్కే నేను
మన్నించు మింతట నన్ను మంకు నే నెరుగను ॥ పల్లవి ॥

చనవు గలదు గాన సరివెనగితి నీతో
యెనసి చన్నులొత్తుట యెరగనైతి
నను మన్నింతువు గాన నవ్వులెల్ల నవ్వితిని
మనసుకు వెంగమౌత మరి నే నెఱుగను ॥ అన్నిటికి ॥

మచ్చిక గలదు గాన మాటలెల్లా నాడితిని
యెచ్చు కుందులగుట నే నెఱగనైతి
యిచ్చగింతువు గనక యిట్టే పాదము దొక్కితి
ని (న) చ్చలాన మితిమీఱుటని యెంచనైతిని ॥ అన్నిటికి ॥

సేస వెట్టితివి గాన చేతులు చాచితి నీపై
యీ సిగ్గులు రేగుట నే నెఱగనైతి
రాసి కెక్కించితి గాన రతుల జొక్కించితిని
ఆసల (శ్రీ) వేంకటేశ అలయిక చూడను ॥ అన్నిటికి ॥

శ్రృం : 19-399

ప. - - రి । మ మ పా ॥ ప ద సా । స ని నీ ద ప ॥
- - అ । న్ని టి కి ॥ నె - ల । వు - - గా - ॥

పా స రి । మా గ రి ॥ స రి మా గ రి । స రి గ రి రీ గ స ॥
- ని ది । వో (మొ - ॥ క్కే - - - - । నే - - - ను - - ॥

సా ఫ ధ । స రి మ గ రి ॥ సా రి । మా ప ని ద ॥
- మ - । న్నిం - - చు - ॥ మిం త । టా న - - ॥

పా స । స ని స ని ద ప ॥ గ రి మా । గ రి గ రి సా ॥
న్న మం । కు - - - నే - ॥ నె - రు । గ - - - ను ॥ ॥అన్నిటికి॥

చ. - - మ । మా ప ద పా ॥ గ రి గ రి మా । గ రి సా ॥
- - మ । చ్చి క - - ॥ గ - ల - దు । గా - న ॥

- - ని ధ । ఫ ధ ఫ ధ సా ॥ స రి స రి మా । మ గ రీ రి స ॥
- - మా - । ట - - - లె ॥ ల్ల - - - - । నా - - డి తి ॥

సా ఫ ధ । స రి మా గ రి ॥ స రీ । మా పా ॥
ని యె - । చ్చు - - కుం - ॥ దు ల । గు ట ॥

ని ద ప మ ప ద । సా సా రి స నీ ॥ ద ప ద మ । పా - - ॥
నే - - - నె ఱ । గ నై - - - ॥ తి - - - । - - - ॥

- - మ । మా పా ప ద ॥ స సా । సా రి స నీ ద ప దా ॥
- - ఇ । చ్చ గిం - - ॥ తు వు । గ - - - న - - ॥

సా ప । ప రి మా గ రి ॥ సా గ రి రి స । స ని ని ద ద ప దా ॥
క ఇ । ట్టే - - పా - ॥ ద ము - - - । త్రో - - - క్కి - - ॥

సా ప ద । సా రి రి స ని ॥ సా - । స ని స ని ద ప ॥
తి ని - । చ్చు లా - - - ॥ న - । మి - - - తి - ॥

పా రి మ । ప ద స ని ని ॥ ద ప ని ద పా । గ రి మా గ రి ॥
- మీ - । ఱు - - టని ॥ యెం - చ - - । - - - నై - ॥

ప ప రి । మ మ పా ॥
తి ని అ । న్ని టి కి ॥

అవతారిక :

ఇందు నాయిక నాయకుని యందు గల దక్షిణ నాయకత్వమును తెలియజెప్పుచు "నీవు గొల్లెతలను ఏలిన వాడవు, పదునారువేల కన్నియలను పాలించిన వాడవు. నీకు యెందరో దేవేరులు గలరు. వారికి వారి యందమునకు యెందును సరిరాని నన్ను సరస నుంచుకొని లాలించితివి. ఇది నీ అనురాగమునకు తగి యున్నను మనసునందు నాకు మాత్రము నేను నీకు తగిన దాననా యను భావము కలుగజేయుచున్నది." అని గోముగా నాయకుడగు శ్రీ వేంకటేశ్వరునితో చెప్పుకొనుచున్నది.

వసంత వరాళి — రూపకం

పరగ నే జేసినట్టి భాగ్యము గాక
సరస నీ దేవుళ్ళలో చక్కని దాననా ॥ పల్లవి ॥

మన్నించి నీవు నను మాటలాడించేవు గాక
యెన్నిక నీ సతులలో నేమి జాతి
అన్నిటా నేరుపరివై యాదరించేవు గాక
కన్నెలు పదారు వేలకంటె దొడ్డదాననా ॥ పరగ ॥

యెల్లగా నాచే విడె మిప్పించుకొనేవు గాక
తొల్లిటి కాంతలకంటె దొరనా నేను
మెల్లనె నా చన్నుల మీద జేయి వేసేవు గాక
గొల్లెతలకంటె నే నెక్కుడు దాననా ॥ పరగ ॥

ననుపున గూడి నన్ను నవ్వు నవ్వించేవు గాక
చనవరి కాంతల సరి వత్తునా
యెనసితివి శ్రీ వేంకటేశ నన్ను నింతలోనె
మనెడి వారికంటె మలసేటి దాననా ॥ పరగ ॥

ప. రి మ | పా ద ప ప మ పా || గ రి | మ మ గ రి సా ||
ప ర | గ - - నే - - || జేసి | న - - - ట్టి ||

స రి గ రి | రి స ని ధ ఫ ధ || సా | - - - - ||
భా - - - | గ్య - ము - గా - || క | - - - - ||

రి మ | ప పా ద ప మ ప || ప ద సా | స ని ని ద పా ||
స ర | స నీ - - - - || దే - - | వు - ల - లో ||

- గ | రి స రి || మ మ గ రి | గ సా - ||
- చ | క్క ని దా || - - న - | నా - - ||

||పరగ||

చ. - రి మ | పా ద ప || ప ద సా | స స ని ద పా ||
- మ - | న్నిం చి - || నీ - వు | న - - - న్న ||

- రి | మ ప ని ద ప || ప మ పా | గ గ రి రి స ||
- మా | ట లా - - డిం || చే - - | వు గా - - క ||

- ఫ ధ | సా రి గ రి రి స || రి మ | ప ప ని ద ప ||
- ఎ - | న్ని కా - - - - || నీ - | స తు - ల - ||

మ ప | రి గ రి స || రి మ | ప ద ప ద పా ||
లో - | - నే - మి || బా - | - - - - తి ||

- ప ద | సా సా || రి గ రి రి స | రి గ రి గ రి ||
- లి - | న్ని టా || నే - - - - | ర్వా - రి వై - ||

- రి స | రి మ ప గ రి || స ని ద | ప ద స స ||
- ఆ - | ద రిం - - - || చే - - | వు గా - క ||

- ప ద | స̇ సా̇ స̇ || గ̇ రి̇ స̇ ని | ద ప ద స̇ స̇ ||
- క - | న్నెలు ప || దా - - - | రు - వే - ల ||

స̇ ని ద | ప ద మ ప || గ రి | గ గ రి రి స స ||
క - - | న్న దో - డ్డ || దా - | న నా - - - - ||

||పరగ||

అవతారిక :

ఇందు నాయిక విరహోత్క, ఈమెకు ఓరిమి చాలకద్దు. నాయకుని యందు తనకు గల ప్రేమను చెలులతో చెప్పుకొనగా వారి మాటలు విని తనను ఏలిన నాయకునితో "నీ యంత నీవు వచ్చితివా ఇప్పుడు ఆనలు పెట్టు కొనుచున్నావు కాని, నీకు నా యందు నిక్కముగా దయ యున్నదా, సేవలు సేసి నీ మనసు కరగించి నేనే పైకొని నిన్ను ఆనందింప జేసితిని గాని నీ యంత నీకు నాయందు కరుణగలిగినదా" అని సూటిగా నాయకుని అడుగుచున్నది. నిజమునకు బెట్టు చేసి నాడే గాని శ్రీ వేంకటేశ్వరునకు ఈమె యందు అనురాగము లేదనుటకు వీలున్నదా !

వసంత వరాళి — రూపకం

ఆనలేల పెట్టుకొనే వప్పటి నాతో
దానికేమి దోసమూ తగినంతే కాక ॥ పల్లవి ॥

చెలిచే చిలిపించగ చేర వచ్చితివి గాక
వలచి నీ యంత (వత) నీవే వచ్చితివా
వెలలేక మోహించి విడువలేనే గాక
కల నీ గుణమే తొల్లి కన్నది గాదా ॥ ఆనలేల ॥

సేవలు నే జేయగాను చిత్తముగరగె గాక
కావించి నీ యంత నీవే కరగితివా
యీవల గూళనై నేనె యిట్టె పైకొందు గాక
చేవ గలంతే కాక సేసి పెట్ట వచ్చునా ॥ ఆనలేల ॥

దండ నేనే వుండగాను దయదలచితి గాక
గుండె గరగి నీ యంత గూడితివా
నిండిన శ్రీ వేంకటేశ నీకు నాకు బోదు గాక
వెండియు నీతో విన్నవించ గురి యున్నదా ॥ ఆనలేల ॥

రేకు : 17–876

ప. - స గ । రి సా స ॥ రి । మ ప దా ॥
- ఆ - । న తే ల ॥ పె । ట్టు కొ నే ॥

ప ప ద । సా స ని ద ప ॥ మ ప । - గ రి స ॥
- వ - । - ప్ప - టి - ॥ నా - । - తో - - ॥

- ప । ద సా స ॥ రి గ రి స । ని ద పా ద ॥
- దా । ని కే మి ॥ దో - - - । స - మా - ॥

స ని । ద ప ప ద నీ ॥ ప ద మ । ప గ రి స ॥
త గి । నం - తే - - ॥ గా - - । - క - - ॥ ॥అనతేల॥

చ. - రి మ । మా మ మ ॥ ప ద । నీ ద మ ॥
- చె లి । చే పి లి ॥ పిం - । చ గ - ॥

- ప । ద మ ప ప ॥ గ రి । స రి మా ॥
- చే । ర వ - చ్చి ॥ తి వి । గా - క ॥

- రి మ । మా ప ద నీ ॥ ద ప । ద సా - ॥
- వ ల । చి నీ - - ॥ యం - । త నీ - ॥

స స ని । ద ప ద మ ॥ పా । - - - - ॥
వే - - । వ - చ్చి తి ॥ వా । - - - - ॥

- ప । ద సా స ॥ స రి మ ప । గ రి రీ ॥
- వె । ల తే క ॥ మో - - - । ఘిం - చి ॥

- గ రి । స స ని ద ప దా ॥ సా । సా - - ॥
- వి డు । వ తే - - - నే ॥ గా । కా - - ॥

- ప ద । సా స స ॥ స రి గా । సా సా ॥
- క ల । నీ గుణ ॥ మే - - । తొ ల్లి ॥

స ని । ద ప ద మ ॥ పా । - గ రి స ॥
క - । న్న ది - - ॥ గా । - ద - - ॥ ॥అనతేల॥

అవతారిక :

ఇందలి నాయిక జాణ, చమత్కారముగా తన నాయకుని చేతలు చెప్పకూడనివి అనుచునే చెలిమిక త్తెకు చెప్పుచు "ఎంతమన్నించెనమ్మా నాస్వామిలోకమందెచ్చటను ఇటువంటి ప్రేమ లుండవుసుమా" అని యాడుకొనుచున్నది. ఇందు అయ్యవారు సూచించిన శృంగారము అనన్య సామాన్యము.

రాగ లక్షణం :

నాగగాంధారి ప్రాచీనరాగములలో నొకటి. మేళకర్తల అవిర్భావమునకు పూర్వమే కొన్ని రాగములు స్వతంత్రములకు స్వరూపములను సంతరించుకొని యున్నవి. మేళకర్తలు వెలసిన తరువాత ఈ రాగములకు జనకరాగములుగా ఆయా మేళకర్తలను పేర్కొని లక్షణకారులు చెప్పకొనియున్నారు. నారీరీతిగౌళస్థానమున నటభైరవి నిర్ణయింపబడినది. నాగగాంధారి నటభైరవి జన్యముగా ఇప్పుడు వినబడుచున్నది. ఇందు ఇతర వాగ్గేయకారుల రచనలంతగా కనబడుటలేదు. తాళ్ళపాక వారి రచనలు తగుమాత్రముగా నున్నవి.

స రి మ గ మ ప ద ని స । స ని ద ప మ గ రి స అనునవి ఆరోహణావరోహణములు.

ఇది భైరవి జన్యమైనను ఇందు చతురశ్రుతి ధైవత ప్రయోగములు లేవు.

నాగగాంధారి — రూపకం

ఎంత మన్నించెనే నన్ను నితడు నేడు
వింతలు లోకానకెల్లా వెగ్గళము లే ॥ పల్లవి ॥

యేకతాన దా బెట్టిన వెటువంటివో అనలు
వాకుచ్చేనంటే నా వసము గాదే
చేకొని యప్పుడు నాకు జెప్పినట్టి ప్రియములు
దాకొని రట్టు సేయగ దగవు గాదే ॥ ఎంత ॥

తానే మా యింటికి వచ్చి తగనిచ్చిన యీవులు
పానిపట్టి యెక్కడా జూపగరానివే
నానా విధముల నాతో నవ్వినట్టి నవ్వులు
ఘానకమై మతిలోన దాచ వలెనే ॥ ఎంత ॥

యిప్పుడే (శ్రీ) వేంకటేశు డెనసిన కూటములు
చిప్పిలి నామైనుండగ సిగ్గులయ్యీనే
ముప్పిరి నా మీద నిట్టే ముంచినట్టి మోహములు
వొప్పుగా నాజవ్వనాన కుంకుమాయెనే ॥ ఎంత ॥

శ్లోం : 19-637

ప. - స | రి మా మ గ || గ రి రి స | రీ మ మ ||
- ఎం | త మ న్నిం - || - - చె - | నే న న్ను ||

పా ని ద | ద ప ప మ పా || మ గ గ రి | మా మ గ గ రి ||
ఇ త - | - - - - డు || నే - - - | - డు - - - ||

- మ | ప ని ద ప మ || ప ద ని స | ని సా స ||
- విం | త లు - లో - || కా - - - | ని కె ల్లా ||

రి గ మ గ | రి స ని ద ప మ || ప ద ని స | - - ని ద ప మ గ రి ||
వె - - - | - - గ్గ - ళ ము || లే - - - | - - - - - - - - ||

స స | రి మా మ గ || గ రి రి స | రీ మ మ ||
ఎ ం | త మ న్నిం - || - - చే - | నే న న్ను ||

చ. - మ | మ పా ద ప మా ప మ గ రి || స రి మా | గ రి రి స స ||
- ఏ | క తా - - - - - న - || తా - - | బె - - ట్టి న ||

- రి మ | పా ద ప ప మ || ప ద ని స | సా ని ద పా ||
- వె టు | వం ఛి - వో - || ఆ - - - | - న - లు ||

- మ | మా మ గ గ రి || స రి మం | గ రి రి సా ||
- వా | కు చ్చే - - - || నం - - | శే - - నా ||

ని ధ ప ధ | నీ స రి మ గ రీ || రీ రి ని | సా - - ||
వ - శ - | ము గా - - - - || - - - | దే - - ||

- మా | ప ద ని సం ని ద ప మ || మ గ రి | మ పా ప ||
- చే | కొ - - - ని - - - || అ - ప్పు | డు నా కు ||

- ప | ప ద ప ప మ మా || ప ప ద | ని సా - ||
- చె | ప్పి న - - - ట్టి || ప్రి య - | ము లు - ||

- సం | రిం సం రిం మా || గం రిం | సా - ని సం సం ||
- దా | కొ ని - - || ర ట్టు | సే - - య గ ||

గం రిం సం ని | ద పా మ || ప ద ని సం | - - ని ద ప మ గ రి ||
త - గ - | వు గా - || దు - - - | - - - - - - - - ||

స స | రి మా మ గ || గ రి రి స | రీ మ మ ||
- ఎం | త మ న్నిం- || - - చె - | నే న న్న ||

అవతారిక :

జిఅవులు బెట్టి నన్ను భ్రమియింపకు. నీ మాటలు, నీ చేతలు నాకు తెలుసు. నీవు చనవిచ్చి మాటాడితే చిరునవ్వులు నవ్వితే నాకు మోహము మితిమీరు చుండును. కుండెడు పాలను తోడుబెట్టుటకు ఇంత చల్ల చాలదా ? అట్లే ప్రియమైన ఒక చిన్న చేత నాలోని మోహమును ఉబికింప జేయును. జఅవులు బెట్టకుమీ నా సామి" అని ప్రేమోత్కంఠితయగు నాయిక నాయకుడగు శ్రీ వేంకటేశ్వరుని వేడుకొనుచున్నది. ఇందలి యరుమానములు అతి మనోజ్ఞములు.

రాగ లక్షణం ;

హిందోళవసంతం ఇప్పటి వాడుక ప్రకారము 20వ మేళమగు నటభైరవి జన్యము స గ మ ప ద ని స । స ని ద మ ప మ గ స అనునవి ఆరోహణావరోహణములు. ఇది ప్రాచీన ప్రసిద్ధములగు రక్తిరాగములలో నొకటి. ఇందు క్షేత్రజ్ఞులును, ఇటీవలి వారైన త్యాగరాజస్వామి, ముద్దుస్వామి దీక్షితులు మున్నగు వాగ్గేయకారులును రచనలను చెప్పి యున్నారు. ఇందు 'ద ని ద స' 'మ ప ద ని స' అను ప్రయోగములును వచ్చుచుండుట కద్దు. క్షేత్రజ్ఞుని పదములయందు ఇట్టి ప్రయోగములు కలవు.

హిందోళ వసంతం—త్రిపుట

ఎఱుగదు నీ సుద్దు లేమి చెప్పేవు
జఅవుల బెట్టితే చలము రేగిని ॥ పల్లవి ॥

వంచి చల్లని నీళ్లేకావా కొచ్చిపారేవి
మంచి నీ మాటలే కావా మరగించేవి
కొంచి నీవు నను వేడుకొనకంత సారెసారె
యెంచ నా చెక్కుల గోళ్ళింతలో నాటేని ॥ ఎఱుగదు ॥

ఇసుమంత చల్లే కాదా ఇన్నిపాలూ జేరించేది
పసని నీ నవ్వే కాదా భ్రమయించేది
ముసరి నా చన్నులివి ముట్టి యూనవెట్టకు
వైస నీ గట్టి చేతుల్లు కసుగందించీని ॥ ఎఱుగదు ॥

మాగితే కాయ కాదా మంచి ఫలమయ్యేది
కాగిట నీ పొందే కాదా కరగించేది
చేగదేర నేలితివి శ్రీ వేంకటేశ నన్ను
రేగి రేగి కొసరకు రెట్టించీ వలపు || ఎఱుగదు ||

శ్రృం : 19–380

ప. - - స గ | మా గా || గ మ పా | మా గా ||
- - ఎ ఱు | గ దు || నీ - - | సు ద్దు ||

సా గ మ | ప ద నీ ద మ || పా - | ప మ గా గ స ||
లు ప - | మ - - ని - || చె - | ప్పే - - వు - ||

సా గ మ | ప ద నీ ద మ || దా - స నీ | సా సా ||
- జ ర | పు - - ల - || బె - ట్టి - | తే - ||

- - ని స ని స | నీ - ద ద మ || మ ప మ ప మా - గ | గ మ గ మ గ స ||
- - చ - ల - | ము - - రే - || గీ - - - - - - | ని - - - - - ||
||ఎఱుగదు||

చ. ప పా | ప ద నీ ద మ || గ మా | గ స గా ||
మం చి | చ - - ల్లి ని || నీ రే | కా - ద ||

- - గ మ | పా మా || గ ప మ గ | గ స సా ||
- - కొ - | చ్చి పా || రే - - - | వి - - ||

సా ఫ ధ | ని ధ సా || సా గ | మా గ స ||
- మం - | చి - నీ || మా ట | లే గా - ||

గా గ మ | ప ద ని స ని ద మా || ప మ గా గ స | గ మ పా ||
దా మ ర | గిం - - - - - - - || చే - - - - | - - వి ||

- - ప ద | నీ ద ద మ || పా ప ద | ని ద సా ||
- - కోం - | చి - నీ - || వు న - | న్ను - వే ||

సా ని స | గ గ సా || గ స ని ద దా | నీ సా ||
డు కొ న | కం - తా || సా - రె - - | సా రె ||

- - ని | సా గా || మా - | గా సా - ని ||
- - ఎం | చి నా || చె - | క్కు ల - - ||

సా ని స | గ గ సా ని స నీ స సి || దా ని స ని ద మ | మ ప మ ప మ గ మ గ మ గ
గో ష్ఠిం - | త - - లో - - - - || నా - - - - - | చే - - - - - - - - -

సా స గ | మా గా ||
నీ ఎ ఱు | గ దు ||

అవతారిక :

ఇందలి నాయిక మానవతి, శీలవతి గనుక నాయకుని దయను కాంక్షించుచు అతనికై వేచియుండుట తప్ప తనవంటి వారికి వేరు త్రోవలేదని చెప్పుకొనుచు మునుపటి 'సుద్దులను తలచుకొని ఇప్పుడు తగవులాడుకొందునా కన్నెనగు నాకు అతడే పతిదేవు'డనుచున్నది.

హిందోళ వసంతం — ఝంపె

యేలే నాకు వేగిరము యింక నేమిటికి చింత
తాలిమి నాతడే నాకు దక్కి వుండే గాకా ॥ పల్లవి ॥

ప్రియమెంత గలిగిన బిగువక వత్తురా
నయముగల దంటాను నవ్వవచ్చునా
క్రియ యెఱిగిన యట్టి కిమ్ముల యిల్లాలికి
దయ గల దాకా పతి దగులుట గాకా ॥ యేలే ॥

బలిమెంత గలిగినా బైకొనగవచ్చునా
చలమీడేరీ నంటాను జంకింతురా
కుల కాంతలకు దమ గుణముతోనే పతి
తలపులో మెలగుటే తగ వింతేకాక ॥ యేలే ॥

మన్నించి యెంత గూడినా మందెమేలము చెల్లునా
మున్నిటి సుద్దులు నేడు మొనసేతురా
యన్నిటా శ్రీ వేంకటేశు డిప్పుడిట్టే నన్ను గూడె
కన్నెనైన నాకితడే గతి యంట గాకా ॥ యేలే ॥

శృం : 18–27

ప. గ మ పా మ | గ మ ప మ గ గ స ||
యేలే నా కు | వే - - - గి ర ము ||

స ని ద ని స ని ధ | ని స గా మ ||
ఇం క నే - - - మి | టి కి చిం త ||

- ద ని స స ని ద । ని ద మ ప మ ||
- తొ - లి మి - న । త డు నా - కు ||

- గ మ ప మ । గా ప మ గ స ||
- ద క్కి యుం - । డి నా - - - || || యేల ||

చ. - మ మ మా మ । గ స గ మా ||
- ప్రి య మెం త । క లి గి నా ||

- స గ మ ప ద ని । దా మ పా ||
- పి లు వ కా - - । వ త్తు రా ||

- మ మ మ మ మ । ప ప మ గ మ మ గ స గ గ ||
- న య ము గ ల । దం - - - టా - - - ను - ||

స ని స గ మా ప ద ని స । ని ద మ పా ||
- - న - వ్వు వ - - - । - - చ్చు నా ||

- మ పా మ ధ ని । స ని ద నీ స ||
- క్రి య యె రి గి । న - - య ట్టి ||

- ద ని స స స । గా మ గా ||
- కి - మ్మొ ల యి । ల్లా లి కి ||

- స నిదని సా గ గ | స నిస స నిద నినిదమ ||
- దయగ - ల దా - | - - కా - - - వ - తి - ||

పదనిదమ | పపమగ మ మ గ స స ||
త గు లు ట - | గా - - - - - - - క ||

|| యేల ||

అవతారిక :

ఇందు విరహోత్కయగు నాయికను 'నీ పతి రాలేదని భ్రమసి చందురుని మలయపవనుని, పూమొగ్గలను, కోయిల పలుకులను నీవు దూరుచున్నావు. కాని అవియన్నియు నీ యందే గలవు గదా. పాలసముద్రమునందు పవ్వళించి యున్ననాడు నీ మోము నీడ నీటి యందు పడి చందురుడైనాడు. నీ యూర్పుగాలి గంధపు కొండలను తాకి తిరిగి వచ్చుచుండుటచే అది మలయపవనమైనది. నీ పలుకులు వనముల యందు ప్రతిధ్వనించి కోవెల పలుకులవలె వినిపించుచున్నవి. నీ వక్షసౌందర్యములే పూమొగ్గలవలె వసంతమున పొడచూపుచున్నవి. నీకు ఇవి యన్నియు ఎట్లున్నను, అవి యన్నియు నీలోనే వున్నవి కదమ్మా అని సఖి నాయికను ఊరడించుచున్నది. ఈ నాయిక సౌందర్యమును వర్ణించుచు అయ్యవారు జలధికన్యకా సౌభాగ్యమును చెప్పుచున్నారా — అనిపించుచుచున్నది.

హిందోళ వసంతము — రూపకం

పతిమీది తమకాన భ్రమసితి వింతే నీవు
అతివరో వెఱపేలే ఆపే నీవు గావా ॥ పల్లవి ॥

చందురుడితడు గాడే సతి నీ నెమ్మోముగాని
పొంది నీ నీడ జలధి బొడచూపెను
మందానిలుడు గాడె మగువ నీ పూర్పుగాని
గందపు గొండ దాకి కమ్మరానే తెంచెను ॥ పతి ॥

కోవిల కూతలు గావె కొమ్మ నీ యెలుగు గాని
యీవల ప్రతిధ్వనులై యెగసె వనానను
పూవుల మొగ్గలు గావె పూప నీ చన్నులు గాని
తావుల వసంత మాడ దలలెత్తె బొదల ॥ పతి ॥

చిక్కుల మరుడు గాడె శ్రీ వేంకటేశుడు గాని
తక్కి నీ మనసు చూచి దగ్గరె భావమున
యిక్కువ లంటికూడితి రిద్దరూ బానుపు మీద
మొక్కుగాదు మోపుగాని ముంచి నీపై వేసెను ॥ పతి ॥

శృం : 26—48

ప. స గ | మా పా || ప మ గ స | గా మా ||
ప తి | మీ ది || త - మ - | కా న ||

గ మ | ప మ గా || ప మ గ స | ని̣ ధ̣ నీ̣ సా ||
భ్ర మ | సి తి విం || తే - - - | నీ - - వు ||

గ మ | ద ని సా || స̇ ని దా | నీ సా ||
అ తి | వ - రో || వె - ర | పే ల ||

స̇ ని ద మ | దా మా || గ మ ప మ | గ మ ప మ గా ||
అ - వి - | నీ వే || గా - - - | - - - - దా || || పతి ||

చ. దా | ద ద మ మ || గ మ ప మ | గ స గా ||
చం | దు రు డి త || దే - - - | గా - డే ||

స గ | స ని̣ ధ̣ ని̣ || స గ | మ మా ప మ గ మ ||
స తి | నీ - వె - || మో్మ - | ము గా - - - ని ||

మా ప మ గ | మ ప ద మ || ద ని సా | స̇ ని ద ద మ ||
పొం - - - | ది నీ - - || నీ - - | డె - జ ల ధి ||

గ మ | పా ప మ గా || సా | - - - - ||
పొ డ | చూ - - పె || ను | - - - - ||

ద మ | దా ని ని || స̇ ని దా | నీ సా̇ ||
మం - | దా ని లు || డు - - | గా డే ||

స̇ గ̇ | మ̇ గా̇ - || గా̇ ప̇ మ̇ గ̇ స̇ | ని సా̇ స̇ ||
మ గు | వ నీ - || వూ - - - - | రూ్ప గా ని ||

ద ని | స స సా || స గ మ గ | సా నీ ||
గం - | ద పు కొం || డ - - - | తా కి ||

ద ని స గ | మ గ ని స ని ద || ద ని ద | మ ప మ గా ||
క్ర - - - | మ్మ - రా - నే - || తెం - - | చె ను - - || || పతి ||

అవతారిక :

ఈ కీర్తనయందు తిరువేంకటాధిపుని దేవదేవోత్తముడు పరిపూర్ణుడు అచ్యుతుడు. అభవుడు అని కొనియాడుచు, బాలకృష్ణుడై పూతకి చనుబాలు త్రాగుట యశోదచే రోటికి కట్టబడి రెండు మద్దిచెట్లను విరచుట మొదలగు పనులు చేయుట ఒక లెక్కా! సముద్రములన్నియు ఒక్కటియైయున్నప్పుడు మఱ్ఱాకుపై సంతోషముగా పవ్వళించిన బాలుడు యితడేకదా! అనేకములగు బ్రహ్మాండ భాండములను తనకుక్షిలో నుంచుకొన్న వాడితడే కదా! ఇతడు శరణాగతులను రక్షించువాడని వీనిని కొనియాడవలసి వచ్చుచున్నదని అన్నమయ్యవారు చెప్పుచున్నారు.

ఈ కీర్తనయందుగల కొన్ని వాక్యములు గమనార్హములు. ఎల్లజలధులు మిగిలి, అనగా సముద్రములు హద్దులు దాటి అని అర్థమును స్ఫురింపజేయుటకు యీ మాట అందముగా అమరినది. ఇందుకడు పెక్కు బ్రహ్మాండ కటకములు సుడివడిన అమనప్పుడు వినువీధి యందలి నక్షత్రమండలములన్నియు మన కన్నులముందు తిరుగుచున్నట్లు భ్రమకలుగు చున్నది. ఇందు ఒకచో 'నిన్ను' అని వేంకటేశ్వరుని సంబోధించుటయు, వేరొకచో 'ఇతడ'ని చెప్పుట మనకు చెప్పుచున్నారా యనునట్లు స్ఫురింపజేయుచున్నది. వేంకటాచలపతివద్ద తానుండి అచటగల భక్తులకు స్వామిని చూపుచు చెప్పిన రచన యేమోనని తోచుచున్నది.

రాగ లక్షణం :

శ్రీరాగము పూర్వప్రసిద్ధములైన ఘనరాగములలో నొకటి. దీనిని వెంకటమఖి సంప్రదాయమున 22వ మేళముగా చెప్పుకొనుచున్నారు. ఇప్పటి 22వ మేళమగు ఖరహరప్రియ జన్యముగా దీనిని చెప్పుకొనవలసియున్నది. 'ప ద నీ' అను ప్రయోగము అక్కడక్కడ వచ్చునని పూర్వాచార్యులమతము. మేళకర్తలు పుట్టుటకు పూర్వమే ఈ రాగము ప్రసిద్ధమైయున్నట్లు తోచుచున్నది. సంపూర్ణ సంపూర్ణములుగానుండని రాగములు మేళకర్తలుగా ఎట్లు ఏర్పరుపబడినవో తెలియని కొన్ని రాగములిట్టివి యింకను కలవు. గంభీరమగు ప్రకృతిగల యీ రాగమును లలితములు, మృదుమధురములునగు భావములను వ్యక్తపరచుటకు అన్నమయ్య వాడియున్నారు. వీరి తరువాత క్షేత్రజ్ఞులు కూడ పదములు చెప్పియున్నారు.

శ్రీ—ఝంపె

ఈతడే హరుడు యీతడే యజుడు
ఈతనికి నీ చేతలెంత ఘనమటుగాక ॥ పల్లవి ॥

కడు బెక్కు బ్రహ్మాండ కటకములు సుడివడిన
కడుపులో నిడుకొన్న ఘనుడు
వెడలి పూతకి చంటివిషము దాగినయంత
వడిదనకు నేమాయ వట్టి బూమెలు గాక || ఈతడే ||

ఎల్లజలధుల మిగిలి యేకమై వచ్చినపు
డుల్లసిల్లుచు నీతడుండు
మల్లాడి యొక రెండు మద్దులు విరచినట్టి
బల్లిదుడవని నిన్ను బరిణమింతురు గాక || ఈతడే ||

తిరువేంకటేశ్వరుడు దేవదేవోత్తముడు
పరిపూర్ణుడచ్యుతుడభవుడు
శరణాగతుల రక్షణసేయు (వా) డనుమాటి (?)
గురుతుగా దలపోసి కొనియాడగావలసె || ఈతడే ||

అ : 11–47

ప. ప ని స | ఠి గ ఠ || స ని | సా - || మా | ప ప ని ||
ఈ - - | త డే - || హా రు | డు - || ఈ | త డే - ||

ప మ | రి - || ని స | రి గ రి || సా | స ని స ||
య జు | డు - || ఈ - | త ని కి || ఈ | చే - త ||

మ రి | మ మ ప || ని ని | పా మ ||
వెం - | త ఘ న || మ టు | గా క || || ఈతడే ||

చ. మ రి | మా మ || పా | పా మ ||
క డు | బె క్కు || బ్ర | హ్మాం డ ||

ప మ | ప ప ప || ని ని | ప ప మ ||
క ట | క ము లు || సు డి | వ డి న ||

రి మ | ప ప ని || ప మ | రి గ ||
క డు | పు లో - || ని డు | కొ న్న ||

రి రి | సా - || - - | - - - ||
ఘ ను | డు - || - - | - - - ||

రి మ | ప పా || ని ని | పా మ ||
వె డ | లి పూ || త కి | చం టి ||

ప ని సా | రిఁ గఁ రిఁ || సఁ ని | సాఁ సఁ ||
- వి ష | ము గో - || లి న | యం త ||

ప ని | సఁ సఁ ని || ని ప | పా మ ||
వ డి | త న కు || నే - | మా య ||

రి గ | రి సా || రి మ | పా మ ||
వ - | ట్టి బూ || మె లు | గా క ||

|| ఈతడే ||

అవతారిక :

పోతన గారి భాగవతంలో "కమలాక్షునర్చించు కరములు కరములు." అన్న పద్యాన్ని చదివి ఆగ్రహించని వారుండరు. అటువంటి భావాన్నే గేయరూపంలో అన్నమయ్య వారు చెప్పేరు.

నోరు తెరచి వెకిలిగా నవ్వుట, ఇతరులను, అర్హతలేని వారిని వేడుకొనుట చేయునే గాని, శ్రీహరిని కీర్తించినచో అనంతములగు సంపదలు గలుగవా ? అల్లే, కనబడిన వారందరికీ మ్రొక్కులిడుచు, అడుగ గూడని వారిని యాచించుటకు వెనుకాడని చేతులు, సమయమును వృథా చేయక హరిని పూజించవుకాని పూజించినచో కొదువలుండునా !

పరి పరి విధముల పరుగులిడు మనసు భగవంతుడగు శ్రీ వేంకటేశ్వరునిపై నిలువదు గాని నిలిచినచో ముక్తియను సంపద కలుగదా ! జీవుడు ఇట్లు నడుచుకొనక చెడిపోవుచున్నాడని అన్నమయ్యవారు చెప్పుకొనుచున్నారు.

శ్రీ — ఝుంపె

కనుగొనగ జీవునికె నగవు గాక యెరిగినను
అనవరత విభవంబులప్పుడే రావా ॥ పల్లవి ॥

విసుగ కెవ్వరికైన వేడనేర్చిన నోరు
దెసలకును బలుమారు దెరచునోరు
వసుధా కళత్రు దడవదు గాక తడవినను
యెసగ గోరికలు తనకిప్పుడే రావా ॥ కనుగొన ॥

మునమంది యెవ్వరికి మ్రొక్కనేర్చిన చేయి
పొదిగి యధముల నడుగ బూను చేయి
అదన హరి బూజసేయదుగాక చేసినను
యెదురెదర గోరికలు యిప్పుడే రావా ॥ కనుగొన ॥

ఎడ నుకేమిటికైన దమకమందెడి మనసు
అడరి యేమిటికైన నలయుమనసు
వడి వేంకటేశు గొలువదుగాక కొలిచినను
భక్తి బడినె చెడని సంపదలిట్లు రావా ॥ కనుగొన ॥

అ 11–107

ప. పమప పప || షనిపపప ||
కనుగొనగ || జీ - వుడెర ||

పమపా ప || ప నిపపమ ||
గడుగా క || యెరిగినసు ||

రిమ పనిపమరీ || రిగరీ స ||
అనవ - శ - త || విభవంబు ||

సమరిమపా || నినిమాపా - ||
ల - - ప్పు డే || రా - - వా - || || కనుగొనగ ||

చ. పనిసా రిగరి || సనిససస ||
వి - సుగకె - || వ్వరినై - న ||

పనిసా రిగరి || సససనిస ||
వే - - డనే - || ర్చిననో - రు ||

పపపపప || పని ప పమ ||
దెసలకును || పలుమా - రు ||

పపప సనిని || సా - - - ||
తెరచునో - - || ఽ - - - ||

పగరీ స || నినిని పమ ||
వసుధాక || ళ - త్రుదడ ||

పనిసా ని || మపనినిప ||
ళ్లదుగా క || దఢవినను ||

ప ని సఀ ని రిఀ సఀ ని || ప మ రి గ రి సా ||
యె స గ కో - - - || రి క లు త - న ||

రీ గ రి స ని౽ సా రి మ || ప ని ని పా ||
కి - - - - ప్పు డే - || రా - వా - ||

|| కనుగొనగ ||

అవతారిక :

ఈ రచన యందు విరహార్తులగు జనుల నుద్దేశించి, విచిత్రములగు నుపమానములతో మలయమారుతము, వెన్నెలలు, కోయిలలు, తుమ్మెదలు, పుష్పములు, ఆమని, చిలుకలు మొదలగునవి వారినెట్లు బాధించుచున్నవో చెప్పుచు, తిరువేంకటాధిపుని దయ వారికి తనివారదాయె అని అన్నమయ్య అనుచున్నారు.

ఇచట గమనించదగిన విషయమేమనగా ఈనాడు భావకవిత్వమని చెప్పుకొనుచు గీతములు వ్రాయుచున్న కొందరి రచనలకు ప్రాచీనులగు తాళ్ళపాక వారి యిట్టి రచనలు మూలములేమోయని తోచుచున్నది ఇందు 'కోవిల నోరు పెడతటికి పోవుట' అనగా వెనుకకు తిరిగి పోవుట, కీరములు గూటబడుట, చంచరీకములకు చావు కలుగుట, పంచబాణుడగు మన్మధునికి బాధలు కలుగుట, మంచునునుగాలిని పెనుబాము తినుట, చిగురాకు కులమునకు చేటుగలుగుట, ఆమనిపై పిడుగుపడుట వంటివి జరుగవు కదా! జరిగినచో విరహులకు హాయి కలుగును. ఇట్టి విచిత్రభావములను గీత రూపమున మొదట చెప్పిన ఘనత అన్నమయ్యవారిదే నేమో!

శ్రీ—ఝంపె

కటకటా విరహులెక్కడ బ్రదుక గల వారు
కుటిలంపు కీరములు గూట బడవాయె ॥ పల్లవి ॥

పంచ బాణునకు నాపద లెందులేవాయ
మంచుకిరణము లతని మదమణగదాయ
పెంచు కోవిల నోరు పెడతటికి బోదాయ
చంచరీకములకును జావు లేదాయ ॥ కటకటా ॥

చిగురాకు కులమునకు చేటెందు లేదాయ
పగటు నునుగాలి బెనుబాము దినదాయ
సొగసు కమ్మని విరుల చొప్పణగి పోదాయ
బిగువు నామని మీద బిడుగు వడదాయ ॥ కటకటా ॥

తిరు వేంకటా చలాధిపుని కరుణారసము
తరుణులకు నందరికి దైవాఅదాయ
పరివోని సురత సంపదల దెప్పల దేలి
వర్ధ వధూత్తతికి పరవశము లేదాయ ॥ కటకటా ॥

రేకు : 4—92

ప. - రి మ పా ని ని ప మ || రి గ రి సా ||
- క ట క టా - - - || వి ర వా లె ||

ధ ని సా రి గ రి స ని || ని ప నీ సా ప ||
కృ - డ బ్ర తు - క - || గ - ల వా రు ||

- రి మ పా ప || ని ని ప మ ప ప ప ||
- కు టి లం పు || కీ - - - ర ము లు ||

- ని స రీ గ రి స ని పా || పా ని ప మా ప మ రీ గ రి స స ||
- గూ - ట - - బ - డ || వా - - - - - - - - - - య || ||కటకటా||

చ. - మ మ మా || ప ని ప మ రి గ రి ||
- పం చ బా || ణు - న - కు నా - ||

ధ ని సా రీ గ రి స స || రి మ పా ప ||
ప - ద లెం - - - డు || లే - వా య ||

- మ మ మ రి మా || ప ప ని ని ప మ ప ||
- మం చు కి - ర || ణ ము ల - త - ని ||

ప ని సా రీ గ రి స ని పా || ని ని మా పా - ||
మ - ద మ - - ణ - చ || వా - - య - ||

- గ రి స ని ప ని సా || రీ గ రి స రి గ రి గా ||
- ప్రేం - చు - కో - కో || వి ళ - నో - - - రు ||

- ని స రి మ ప మ రీ || గ రి రీ సా స ||
- పె డ త - టి - కి || పో - - దా య ||

- ని ని స రి మ రి || రి గ రి స ని ప ని ||
- చంచ రీ - - - || క ము - ల - కు ను ||

- ని స రీ గ రి స ని పా || పా ని ప మా ప మ రీ గ రి స స ||
- చా - వు - - లే - - || దా - - - - - - - - - య || ||కటకటా||

అవతారిక :

ఇందునాయిక కలహాంతరిత, స్వాధీనపతిక. జాణ. తన నాథుని దక్షిణ నాయకత్వ మును చక్కగా నెరిగినది: గనుక "నీవు నా చెంత నుండిన నిన్నెవరైనా ఎత్తిపొడుపు మాటలాడేరా, నీ చేతలకు నవ్వేరా. నిన్ను నే నెరుగుదును. కాని వొట్టు పెట్టుకొని కన్నులతో నసత్యములాడి నన్ను మభ్యపరుప జూచుచున్నావు, నీకి పాట్లేల వచ్చినవో తెలుసా. నన్ను బాసి కొంచెపుభామల పొందుల కాశించి తిరుగుచున్నావు గనుక ఇప్పటికైనా నీ దయ వచ్చి మా యింటికి దయచేసి మన్నించి నన్ను గూడితివి. కానీలే. కానివారలు ఆడుకొన్నది యిక తలచనేల" అని కోపమున చెప్పగలిగినన్ని విధములుగా చెప్పి నాయకుడగు శ్రీ వేంకటేశ్వరుని యూరడించుచున్నది.

శ్రీ—రూపకం

నన్ను బాసి వుండనేల నాయాలకు రానేల
వున్నట్లానె వుంటే వొరసేరా నిన్ను ॥పల్లవి॥

కాంతల దిట్టగ నేలకాని కాని వొట్లేల
యింతటి నీ గుణము నే నెఱగనిదా
పంతవుసాకిరు లేల పతితారుకాణ లేల
వంతున నా వద్ద నుంటే వచ్చినా నిందలు ॥నన్ను॥

పదరికోపించ నేల బాసలు సేయగ లేల
కదిసి నీ మోహము నే గన్నదె కాదా
వదరు బెదరు వెండ వాదులడువుగ నేల
అదన నా వద్ద నుంటే ఆడేరా నిన్నును ॥నన్ను॥

నే నెంతైనా నమ్మనంటా నీకెయలుక వేల
కానీవేరా యిన్నియు నే గన్నవె కావా
పూని శ్రీ వేంకటేశుడ వొడబరచి కూడితి
నేను నీవూ నిట్టె వుంటే నే డనేరా నిన్ననూ ॥నన్ను॥

శృం : 17–186

వ. - రి | గ గ రి రి స || రి | మ పా ప ||
- న | న్ను బా - - సి || వుం | డ నే ల ||

- రి మ | ప ని స ని ప మ || పా - మ | రి గ రి స ||
నా - | యా - - - ల కు || రా - - | - నే - ల ||

- రి | సా సా || రి స ని ధ | నీ సా ||
- వు | న్న ట్లా || నే - - - | వుం టే ||

- ని స | రి మ ప మ రి || - - | గ రి సా ||
- వా ర | సే - - - రా || - - | ని - న్ను || ||నన్ను||

చ. - ప | ప పా మ || ప మ | రి గ రీ ||
- కాం | త ల తొ || ట్టగ | నే - ల ||

- ధ ని | స రి గ రి స || రీ - ధ | సా సా ||
- కా - | ని కా - - ని || వా - - | ల్లే ల ||

- రి | మ పా - || ని ని ప మ | రి గ రీ ||
- ఇం | త టి - || నీ - - - | గు ణ ము ||

గ రి రి స | రి మ ప మ || పా | - - - ||
నే - - - | నె ఱ గ ని || దా | - - - ||

- ప | ప ని ని మ ప || ని ప | నీ సా ||
- వం | త పు - - సా || కి రు | తే ల ||

- గ రి | సా రీ || రి స ని ప | ని సా స ||
- ప తి | తా రు || కా - - - | ణ లే ల ||

- ని | స రి మ రి || గ రి రీ | స స ని పా ని ||
- వం | తు న - నా || వ - - | ద్ద నుం - - ఔ ||

- రి మ | ప ని స ని ప మ || పా - మ | రి గ రి స ||
- వ - | చ్చి - - - నా - || - - - | నిం - ద లు || ||నన్ను||

అవతారిక :

"శ్రీహరి యగు శ్రీ వేంకటేశ్వరుని యురము నందుండి ఆయనకు సంసార సుఖము లిచ్చుచు కౌగిలియందు కరగించుచు మన్మథుని కన్నతల్లియు, సింగారములకు పుట్టినిల్లును, హరికి తాళి గట్టిన యిల్లాలును పరమాత్ముడగు నాతనికి భావములయందు మసలుచుండెడి కీలుబొమ్మ, ఆతని కొంగుబంగారము సరసములకు సముద్రము వంటిదగు ఈమెకు హారతులెత్తరే" అని చెలిమికత్తెలు అలమేలుమంగకును ఆ వేంకటేశ్వరునకును మంగళములు పాడుచున్నారు.

శ్రీ—రూపకం

ఎత్తరే ఆరతులీపె కింతులాల
హత్తెను శ్రీ వేంకటేశు కలమేలు మంగ ॥పల్లవి॥

హరి వురముపై సొమ్ము అరతగట్టిన తాళి
సరిలేని దేవుని సంసార ఫలము
సిరులకు బుట్టినిల్లు సింగారములనిత్తు
మెరుగుబోడి యలమేలుమంగ ॥ఎత్తరే॥

పరమాత్మునికి నాత్మభావములో కీలుబొమ్మ
కెరలుచు నితడు భోగించే మేడ
సరసపు సముద్రము సతమైన కొంగుపైడి
అరిది సంపదలది యలమేలు మంగ ॥ఎత్తరే॥

శ్రీ వేంకటేశునిదేవి చిత్తజుని గన్నతల్లి
యీ విభుని కౌగిటిలో యేచిన కళ
బూవపు పెండ్లి మేలుపొందిన నిధానము
ఆవలనీవల నీపె యలమేలు మంగ ॥ఎత్తరే॥

ప. రీ । మ ప ని ని ॥ ప మ రి । గ రి సా ॥
ఎ । త్త రే - - ॥ ఆ - - । ర తు లు ॥

ని స । ని ని ఫ ని ॥ స రి గ । రి రి సా ।
ఈ - । పె కిం - తు ॥ లా - - । - ల - ॥

రి మ । రి మ పా ॥ ప ని । ప నీ స ॥
హా - । త్తె ను శ్రీ ॥ వేం - । క టే శు ॥

ని రి । సా - ని ప వ ॥ ప మ రీ । గ రి సా ॥
క ల । మే - - - లు ॥ మం - - । గ - కు ॥ ॥ఎ త్త రే॥

చ. మా । ప మ రీ ॥ గ రి । సా సా ॥
శ్రీ । వెం క టే ॥ శు ని । దే వి ॥

ని స । రీ గ రి సా ॥ స ని ఫ । ని ని సా ॥
చి త్త । జు - - ని ॥ గ - న్న । త - ల్లి ॥

ని స । రీ గ రి సా ॥ రి మ । రి మ పా ॥
యీా - । వి భు - ని ॥ కా - । గి టి లో ॥

ప మ । ప వ ని స ని ప మ ॥ పా । - - - - ॥
హే - । చి న - - - క - ॥ శా । - - - - ॥

ని స । రీ గ రి సా ॥ రి మ ప మ । రి గ రీ ॥
బూ - । వ పు - పెం ॥ డ్లి - - - । మే - లు ॥

సా రి స ని । ప ని ని మ ప ॥ ని ప । ని ని సా ॥
పాం - - - । ది న - - ని ॥ ధా - । - న ము ॥

ని స । రిం గం రిం సా ॥ ని ప । ని మ పా ॥
ఆ - । వ ల - నీ ॥ వ ల । నీ - పె ॥

రి మ । ప ని స ని ప మ ॥ రి గ । రి రి సా ॥
య ల । మే - - - - లు ॥ మం - । - - గ ॥ ॥ఎత్తరే॥

అవతారిక :

'వరూకు వెలుపల లోపల శ్రీ వేంకటేశ్వరుడవైన ఓ విష్ణుమూరితీ నీవే నిండి యున్నావు. బూటకపు వలపులు మాపైన చల్లి మమ్ములను ఏమార్చ జూచుచున్నట్లును, వెనుకొని మమ్ములను పట్టుచున్నట్లును నటనలు చేయుట చాలును. మా యందు కరుణ యుంచి ఆశతీరునట్లు మాతో మాటలాడుమయ్యా !' అని నాయకి చెప్పుచున్నట్లు అన్నమయ్య వారు చెప్పుకొన్నారు.

ఇందలి సాహిత్యము గమనించినచో ఇది జానపద గేయమువలె పాడగట్టుచున్నది. శ్రీరాగమునందు ప్రయత్నించినచో జానపద గేయములు పాడుకొనుటకు అనువైన స్వర సందర్భములు ఇట్లుండవలెనని తోచుచున్నది.

శ్రీ—తిశ్రగతి ఆది

వెట్టి వలపు చల్లకు విష్ణుమూరితినాతో
వెట్టి దేర మాటాడు విష్ణుమూరితి ॥పల్లవి॥

వినయము సేసేవు విష్ణుమూరితి నీవు
వెనకటి వాడవే కా విష్ణుమూరితి
వినవయ్యా మా మాట విష్ణుమూరితి మమ్ము
వెనుకొని పట్టకుమీ విష్ణుమూరితి ॥వెట్టి॥

వెరవుగల వాడవు విష్ణుమూరితి నేడు
వెరగైతి నిన్ను జూచి విష్ణుమూరితి
విరివాయె నీ మాయలు విష్ణుమూరితి నాకు
విరులిచ్చే వప్పటికి విష్ణుమూరితి ॥వెట్టి॥

వెలసె నీ సేతలెల్లా విష్ణుమూరితి మా
వెలుపలలోన నీవే విష్ణుమూరితి
వెలలేని శ్రీ వేంకట విష్ణుమూరితి కూడి
విలసిల్లితివి నాతో విష్ణుమూరితి ॥వెట్టి॥

ప. రి మ మ ప ప । పా ప పా మ ॥ రి మ మ ప మ ।
వె ట్టి వ ల పు । చ ల్ల కు - ॥ వి ష్ణు ము రి తి ॥

రి గ రి సా - ॥ స ని స రి గ రి । సా సా స రి ॥
నా - - తో - ॥ వె - ట్ట దీ - ర । మా టా డు - ॥

నీ స సా స । సా - - - - - ॥
వి ష్ణు మూ రి । తీ - - - - - ॥ ॥వెట్టి॥

చ. మ మ మ పా ప । ప ని ని ప ప మ ॥
వి న యు మూ - । సే - సే - వు - ॥

మా మ పా ప । ప నీ పా మ ॥
వి ష్ణు మూ రి । తి - ని వు ॥

మ మ ప పా ప । ప ని ని ప ప మ ॥
వె న క టి - । వా - డ వె కా - ॥

పా ని నీ స । సా - - - - ॥
వి ష్ణు మూ ర । తీ - - - - ॥

ని ని సా గ గ రీ । సా నీ పా ॥
వి న వ య్యా - - । నా మా ట ॥

పా ని పా మ । పా మ రి స ॥
వి ష్ణు మూ రి । తీ - వం ము్మ ॥

ని ని స రి గ రి । స స స స రి ॥
వె ను కొ నీ - - । ప - ట్ట కు మీ ॥

నీ స సా స । సా - - - - ॥
వి ష్ణు మూ రి । తీ - - - - ॥ ॥వెట్టి॥

అవతారిక :

పరమాత్ముని యందు విశ్వాసంబు గలుగుటయు నొక యదృష్టమే. పాపపు చింతల యందును, కొరగాని పనులయందును మానవులు భ్రమసి పరిభ్రమించు చుందురు గాని పుణ్య కార్యముల యందును, దేవదేవుని యందును మనసు నిల్పియుంచుకొనుటకు సమర్థులు కాజాలరు గదా! కుమ్మరి ఒక యేడు కష్టపడి తయారుచేసిన సామాగ్రిని గుదియ ఒక్క వ్రేటున పగుల గొట్టగలదు. అట్లే ప్రాణులు పాపములు చేసినను హరిని తలచి శరణు జొచ్చినచో గొర్రెల మందలోనికి పులిచొచ్చి బెదరవేసినట్లుండును. కొండలవంటి పాపములు చేసినను వానిపై పిడుగులు పడినట్లు చేయగల సామర్థ్యము తిరువేంకటాధిపుని నామము తలచుటలోనే కలదుకదా! కనుక ప్రాణులు (శ్రీ) హరిని శరణువేడి బ్రతుకులు వెళ్ళదీసుకొనుట మంచిదని అన్నమయ్యవారు ఈ రచనయందు చెప్పుచున్నారు.

శ్రీ—త్రిపుట

ఈ విశ్వాసంబు ఎవ్వరికి దొప దిది
పావనుల హృదయమున బ్రభవించు గాని ॥పల్లవి॥

ఇమ్మైన పాపంబు లెన్నివలసిన ప్రాణి
సమ్మతంబున జేయ జాలుగాకేమి
కుమ్మరికి నొకయేడు గుదియకొక నాడౌను
నమ్మితలచిన విష్ణునామంబు చేత ॥ఈవి॥

కొదలేని దురితములు కొండలు గోట్లును
చెదరకెపుడు బ్రాణి చేయు గాకేమి?
పొదరి గొటియలలోన పులి చొచ్చినట్లౌను
హృదయంబు హరిమీద నుండినంతటను ॥ఈవి॥

సరిలేని దుష్కర్మ సంఘములు రాసులై
పెరగ జేయుచు బ్రాణి పెంచు గాకేమి?
బెరసి కొండలమీద బిడుగు బడ్డట్లౌను
తిరువేంకటాచలాధిపుని దలచినను ॥ఈవి॥

ప. సా - । రీ గ రీ స సా ॥ స ని రీ సా ని । ని ప నీ ॥
ఈ - । వి - - - స్వా ॥ సం - - - - । బు - - ॥

ప గ రి । స ౧ సా ॥ స ని ప ని । సా సా ॥
ఎ - వ్వ । రి - కి ॥ దో - - ప । ది ది ॥

పా - । ప ని స ని పా ॥ ప మ ప । రి గ రి స ॥
పా - । వ - ను - ల ॥ హృ ద - । య ము న - ॥

ని స రి గ రి సా । రీ మా ॥ ప మ రి గ రి స । రి మ ప ని స రి గ రి ॥
ప్ర - భ - - - । విం చు ॥ గా - - - - - । ని - - - - - - - - ॥ ॥యా॥

చ. - - రి । మా ప ని ప మ ॥ రి గ రి । స రి సా ॥
- - యి । మ్మై నా - - - ॥ పా - - । పం - బు ॥

- - ని స । రీ గ రీ స స స ॥ స ని ని ధ । నీ ధా ॥
- - తె - । న్ని - - - వ ల ॥ సి - న - । ప్రా ణి ॥

- - ధ ని । స రి గా రి స ॥ రి రి ని । సా సా ॥
- - స - । మ్మ - - తం - ॥ బు న - । జే య ॥

- - రి । మా రి మ ॥ పా - । ని ని మా పా ॥
- - జా । లు గా - ॥ గా - । కే - - మి ॥

- - ప ని । సా రీ ॥ స రి గ రీ - । గా గా ॥
- - కు - । మ్మ రి ॥ కొ - క - - । యే డు ॥

- - గ రి । సా స ని పా ॥ నీ - । సా సా ॥
- - గు ది । య్య కొ - క ॥ నా - । ఢా ను ॥

- - ప గ । త్రీ స ని ॥ ని పా । పా - మ రీ ॥
- - న - । మ్మితల ॥ చి - । వి - - ష్ణు ॥

గ రి స । రీ మా ॥ ప మ రి గ రి స । రి మ ప ని స రి గ రి ॥
నా - - । మంబు ॥ చే - - - - - । త - - - - - - - ॥ ॥యా॥

అవతారిక :

"ప్రాణవునకు మనసు అన్నిటికిని మూలమగు చున్నది. పంచేంద్రియములకు చాటుగానుండి చూపులతో ఆశలు పెంచుకొని సతమతమై ఆపదలన్నిటిని పైన వేసుకొను చున్నది. తలపులయందు తగులాటములు పెంచుకొని వలపుల వలలలో చిక్కుకొని అలసటలకు లోనగుచున్నది. తిరువేంకట నాథుని చేతలే యివి యన్నియునని ఆతనిని దూరి ఆ దేవదేవుని కోపమునకు గురియై ఆతని కరుణకై కన్నీరుకార్చి అలమటించుచున్నది. కనుక మనసును నిశ్చలముగా నుంచుకొనుటకు ప్రయత్నించుటయే భవబంధములనుండి విముక్తిపొంది, ముక్తిని సాధించుటకు మార్గమగుచున్నది. మంచి చెడ్డలకు మూలము మనసే,"నని అయ్యవారు చెప్పుచున్నారు.

రాగ లక్షణం :

కన్నడగౌళ ప్రాచీనరాగము. ఇప్పటి వాడుక ప్రకారము 22వ మేళమగు ఖరహరప్రియ జన్యము. మేళకర్తల పుట్టు పూర్వోత్తరమునకు ముందే ప్రచారమునకు వచ్చియున్న రక్తిరాగములలో కన్నడగౌళ యొకటి. మేళకర్తలు యేర్పడినపిదప ఇట్టి రాగములకు జనకరాగములు నిర్ణయింపబడినట్లు తోచుచున్నది. ఇటీవలి వాగ్గేయకారులుకూడ యీ రాగమునందు రచనలు చేసియున్నారు.

స రి గ మ ప ని స — స ని ద ప మ గ స అనునవి ఆరోహణావరోహణములు

కన్నడగౌళ—త్రిపుట

మనసు తనపాలింటి మమకార భూతమై
అనయంబు నిన్నిటికి నాధార మాయ ॥పల్లవి॥

చూపులాసల దగిలి సుఖియించ బోయినను
పైపైనె తలపులో పరితాప మాయ
తాపంబుం బరవశము తనువు సొగసిన మఱియు
నాపదల కన్నిటికి నది మూల మాయ ॥మనసు॥

అవతారిక :

"పూర్వకర్మ ఫలమని యొక వంక చెప్పుచు, నిదియంతయు దైవకృతంబని మరి యొక వంక చెప్పుచు సౌఖ్యము లనుభవించుటకు పూనుకొందురు. సుఖదుఃఖముల పరంపరల యందు పడి పొరలాడెడి సంసారములు ప్రాణులకెట్లు కలుగుచున్నవో! ఆశలు నిరాశలు మోహాపేక్షలు మొదలగు విషయములు నిజమునై శాశ్వతమునై యుండునను భ్రమకలుగుచునే యుండును. కాంతాకనకంబులు, కోరికలు, సుఖములు మంచి చెడ్డల యందు కాయము శాశ్వతమని పొరలాడుచుండుటలు తప్పవుగదా! ఇట్టి భవపాశముల యందు బంధింపబడి సత మగుట కన్న దేవదేవుడగు తిరువేంకటనాధుని సేవించి, తరించి నిజమగు నానందమును పొందుటకు జీవులు ప్రయత్నించిన శాశ్వతమగు సుఖము కలుగును గదా!" అని కాయపు వికారములను కష్టసుఖముల దొంతరలను, ఆశనిరాశల అటమటింపులను అయ్యవారు చెప్పుచు భగవంతుని యందు బుద్ధిని లగ్నము చేయుటలో గల ఆనందమును వివరించుచున్నారు.

కన్నడ గౌళ—చాపు

దైవకృతంబట చేతట తన కర్మాధీనం బట
కావలసిన సౌఖ్యంబులు కలుగక మానీనా ॥ పల్లవి ॥

ఎక్కడి దుఃఖ పరంపరలెక్కడి సంసారంబులు
యెక్కడి జన్మము ప్రాణులకేలా కలిగినది
యెక్కడి మోహవిడంబన మెక్కడి యాశాబద్ధ (ంధ)ము
యెక్కడి కెక్కడ నిజమై యివి దానుండేనా ॥ దైవ ॥

ఈ కాంతలు నీ ద్రవ్యము లీ కన్నుల వెడయాసలు
యీ కోరిక లీ తలపులు యిట్టే వుండేనా
యీ కాయం బస్థిరమన కే దుర్దశలకు లోనై
యీ కల్మషముల బొరలగ నివి గడతేరీనా ॥ దైవ ॥

దేవ శిఖామణి తిరుమలదేవుని కృపగల చిత్తము
పావనమై దురితంబుల బాయక మానీనా
ఆ విభుకరుణా రసమున నతడే నను మన్నించిన
ఆ వేడుక లీ వేడుక లాసలు సేసీనా ॥ దైవ ॥

అ : 11-13 (ii)

అ. రి గా | మా మా || పా - | పా మా ||
దై - | వ కృ || తం - | బ ట ||

ప నీ | సా సా || ని దా | పా మా ||
చే - | త ట || త న | క ర్మ ||

పా - | మా మ గ || గ సా | - - - - ||
ధీ - | నం బ - || ట - | - - - - ||

ని సా | రి గ మ గ || గ సా | రీ గ గ ||
కా - | వ ల సి న || సౌ - | ఖ్య బు లు ||

మ మ ప | ప ని స ని || ద మా | పా - - ||
క లు గ | క - మా - || నీ - | న - - || ||దైవ||

చ. పా ప | పా పా || పా ప | మా పా ||
ఎ క్క | డి దుః || ఖ - | ప రం ||

ప నీ | ని ద ద మ || పా మ | మ గ సా || రీ గ | మా - - ||
ప ర | తె - క్క డి || సం - | సా - - || రం బు | లు - - ||

రీ గ | మా మా || ప పా | పా ప మ ||
ఎ క్క | డి జ || న్మ ము | ప్రా ణు ల ||

పా - | నీ స స || ని నీ | సా - - ||
కే - | ళా క లి || గి న | దీ - - ||

పా ని | సా సా || ని సా | సా స స ||
యె క్క | డి మో || హా వి | డం బ న ||

రి గ | మా గా || రి గ స | సా స స || పా ని | సా సా ||
యె క్క | డి యా || శా - - | బం ధ ము || ఎ క్క | డి కె ||

సṡ స ని | సṡ ని ద మ || ప పా | ని ద మా ||
క్కడ - | ని జ మై - || యి వి | తా - - ||

పా మ | గా సా ||
నుం - | డీ నా ||

||దై వ||

అవతారిక :

"ప్రేమోద్వేగమున మీరిద్దరూ ఒకటైయైనారు. మమ్ము నీ వద్దికి రాయబార మంపి, వేరొక త్రోవను ఆమెయే పరుగిడి వచ్చినది. ఆమె వ్రాసి యిచ్చిన లేఖలు నీకు ఆమెయే చదివి వినిపించునోయేమో! ఇట్లు వచ్చిన ఆమెను చనవిచ్చి నీవును ఆదరించితివి. మీ యిద్దరికిని సరివలపులాయె! మాతో పనియేమి," అని చెలులు తిరువేంకట నాథుని అలమేలు మంగా దేవిని ఎకసెక్కము లాడుచున్నారు.

కన్నడ గౌళ—ఝంపె

ఎడమాట లికనేల యిద్దరును గూడితిరి
ఆడరి జవ్వన పాయ మాపలేక వచ్చెను ॥ పల్లవి ॥

చెమటలు గారగాను చిరునెరులు దూలగ
తమ కాన నీ వద్దికి దానే వచ్చెను
మము నీ వద్దికి నంపి మనసు నిలుపలేక
ప్రమదాన నిట్టె పెద్ద పరువున వచ్చెను ॥ ఎడ ॥

కొప్పు గడు వీడగాను కుచములు గదలగ
నప్పసము నీ వద్దికి నాపె వచ్చెను
యిప్పుడే కమ్మలు వ్రాసి యిట్టె మాచేతికి నిచ్చి
చప్పుడుగా దానే యీడ చదువగ వచ్చెను ॥ఎడ ॥

నడవు దడబడగ నలి బోకముడి వీడ
పడతి నీ వెంట బానుపుపైకి వచ్చెను
యెడమిచ్చి శ్రీ వేంకటేశ యింతి గూడితివి
జడియని రతుల నీ సరి వచ్చెను ॥ ఎడ ॥

శృం : 20—71

ప. - ని స రి గ మ మ | రి గ మ గ సా స ||
- ఎ డ మా - - ట | లి - క - నే ల ||

1. - రి గ మ ప స ని | ని ద ద ప ప మ మ గ గ స ||
- యి - ద్ద రు ను - | గూ - - - డి - తి - రి - ||

2. - ప ని స స | ని ద ద ప ప మ మ గ గ స ||
- యి ద్ద రు ను | గూ - - - డి - తి - రి - ||

- ని ద ప ద ప మా | ప ని సా స ||
- అ డ రి జ - - | వ్వ న పా య ||

- రి గ మా రి మ గ గ | సా ని ద ద ప మా రి మ || గ స
- మా - ప లే - - - | క వ - - - చ్చె ను - || - -

చ. ప ప ని ద ద ప మా | రి గ మా రి మ గ గ సా ||
చె మ ట - లు - - | గా - ర గ - - - ను ||

ని స రి గ మా గ స | రి రి గ మా మా ||
చి రు నె - రు లు - | దూ ల - గ - ||

ప ని ద ద ప మ మ | రి మ గ గ స రి గ ||
త మ - కా - - న | నీ - - - వ ద్ది కి ||

ని స రి గ మా | ప స ని ద పా ||
దా - నే - - | వ - - చ్చె ను ||

రి గ మా మ | గ స రి గ మా మ ||
మ ము నీ వ | ద్ది కి నం - - పి ||

రి గ మ పా | ని స ని ని ద ప మ ||
మ న సు ని | ల్వ - గ - లే - క ||

- ని ద పా ద ప మా | ప ని సా స ||
- ప్ర మ దా - - న | ని ల్చి పె ద్ద ||

- రి గ మా రి మ గ గ | సా ని ద ప మ రి మ గ గ || గ స
- ప - రు వు - న - | వ - - చ్చె ను - - - - || - - ||ఎడ||

అవతారిక :

ఇందలి నాయిక ఖండిత. ఈమె నాయకుడు తన సవతులతో చేసివచ్చిన పనులన్నీ చూచినట్లే చెప్పుచు ఆమె చిగురుమోవిపై చిందులాడిన పలుకులు వింటివికదా, ఆమె మ్రొక్కుల నందుకొన్నావుగదా, ఆమె కనుబొమల జంకెనలకు జడిసితివా! ఏమైననేమి, నీవు చేసి వచ్చిన పనులు అందరకిని తెలిసినవే, నన్నేలితివి, యింతే చాలునని దెప్పి పొడుచు చున్నది.

రాగలక్షణం :

మనోహరి ప్రాచీన రాగము. తాళ్ళపాక వారి రచనల తరువాత ఇందు త్యాగరాజ స్వామివారిది ఒకే ఒక్క కీర్తన కనబడుచున్నది. నిజమునకు అతి మనోహరమైన ఈ రాగము నందు వాగ్గేయకారులు రచనలు ఏల చేయక వదలినారో తెలియదు. ఇది యిప్పటి వాడుక ప్రకారము 22వ మేళమగు ఖరహరప్రియ జన్యము.

స గ రి గ మ ప ద స । స ద ప మ గ రి స అనునవి ఆరోహణావరోహణములుగా త్యాగరాజస్వామివారి కీర్తనమునందు కనబడుచున్నది. లక్షణకారుల గ్రంథముల యందు ఈ రాగమును గురించిన చర్చయే లేదు.

మనోహరి — త్రిపుట

ఎఱగమి చేసుకొనే విదేమోయి నే
మెఱిగిన పనులే యిన్నియును నోయీ ॥ పల్లవి ॥

చిగురుమోవి మీద జిప్పిలేటి మాటలు
వెగటు లేకాపె చేత వింటివా వోయి
మొగము చూచితేను మొక్కేటి మొక్కులు
అగడుగా గంటివా అదియును నోయి ॥ ఎఱగమి ॥

కందువతో నీకు జేసే కనుగొన సన్నలు
చెందనీ విప్పుడే చూచితివా వోయి
అందమై సెలవుల నానుకొన్న నవ్వులు
చిందినవే నీవు తెలిసితివా వోయీ ॥ ఎఱగమి ॥

పొలుపైన రతులలో బొమ్మల జంకెనలవి
కొలది మీరగ నియ్యకొంటివా వోయి
యెలమి శ్రీ వేంకటేశ యేలితివి నన్ను నిట్టె
కలసి యాపె గుట్టులు కంటివా వోయీ ॥ ఎఱగవి ॥

శృం : 19–173

ప. - - ప ప | పా పా || ప మ ప ద సా | ద ప మ రి గ రి ||
- - ఎ ఱ | గ మి || చే - - సు - | కొ - - - నే - ||

సా ధ | సా స గ రి గ || మా - | పా - - ||
వి - | దే మో - - - || యి - | - - - ||

మా ప ద | సా సా || స గ రి గ మా | గ రి రీ సా ||
నే మె ఱి | గి న || ప - ను - - | లే - - - ||

- - ప ద | సా ద ప || పా ద స ద ప మ రి | గ రి రీ స గ రి గ ||
- - యి - | న్ని యు - || నో - - - - - - - | - - - యి - - - ||

మా ప ప | పా పా ||
- ఎ ఱ | గ మి ||

చ. - - ప ప | పా పా || మ ప దా ప | ప ప మ రి గ రి ||
- - చి గు | రు మో || వి - - - | మీ - - - ద - ||

సా ధ | సా స గ రి గ || మా - | ప మ రి గ రి ||
- జి | ప్పి లే - - - || టి - | మా - - ట - ||

సా స గ | రి గ మ పా || పా ద ప మా | పా దా ||
లు వె గ | టు - - లే || కా - - - | పె చే ||

సాం మ | పా ద స ద ప మ రి గా || గ రి రీ | సా - - ||
త విం | టి - - - - - వా - - || వో - - | యి - - ||

- - పా ద స | ద ప ప పా ద ప మా || ప ద ప | దా సా ||
- - మొ గ - | ము - - చూ - - - || చి - - | తే ను ||

సా స గ | రి గ మ రి గ రి రీ || సా గ రి సా - ద | సా సా ||
- మొ - | క్కి - - - టి - - || మొ - - - - - | కు్కు లు ||

- - ప ద | స గ రి గ స రి సా || సా - ద ద రి సా | ద ప పా ద ప మ ||
- - అ గ | డు - - - గా - - || గం - - - - - | టి - వా - - - ||

పా రి మ | ప ద సా ద ప || ప ప మా - రి | గ రి గ రి రీ ||
- ఆ ది | యు - - ను - || నో - - - - | యి - - - - ||

సా ప ప | పా పా ||
- ఎ ఱ | గ మి ||

అవతారిక :

ఇందలి నాయిక సిగ్గుల భరిణె. ఈమె తన నాయకుని యందు తనకు గల వలపులను చెలులతో "పదిమందితోను అతడు చేయు పనులకు సిగ్గగుచున్నదమ్మా! నే నూరకున్నను అతడు చెనకినన్ను కవ్వించి లాలించి యెడ బరచు కొనుచున్నాడు. ఇది చూచెడి వారికెట్లుం డును? నేను ఎదురాడరాదు ఆడినచో అతని మోము వాడి చిన్నబుచ్చుకొనును. ఏమి చేయవలె నమ్మా?" అని చెప్పుకొనుచున్నది.

రాగ లక్షణం :

సైంధవి ప్రాచీనరాగము. భాషాంగము. ని స రి గ మ ప ద ని - ని ద ప మ గ రి స ని ధ - అనునవి ఆరోహణావరోహణములు. ఇది యిప్పటి 22వ మేళమగు ఖరహరప్రియ జన్యము. 'పాదపమా' - 'పాదమా' అనునప్పుడు శుద్ధధైవతమును, 'పామా' అనునప్పుడు అంతరగాంధారచ్ఛాయ గల మధ్యమమును పలికించుట సంప్రదాయము. 'రి ని సా రి గ మా -' 'రీ గ మ రి గ సా' అనునవి తరచువచ్చు ప్రయోగములు. వెంకటమఖి సంప్రదాయమున సంపూర్ణముగా ఈ రాగమును చెప్పినప్పటికిని, క్షేత్రజ్ఞుని పదములలో మాత్రము మధ్యస్థాయి నిషాదమువరకు, మంద్రస్థాయి ధైవతము వరకు మాత్రమే సంచారములు కనబడుచున్నవి. నే స్వరపరచిన యీ శృంగారపదము కూడ అదే స్థాయిలలో చేయడమైనది. ఇది రక్తిరాగము.

సైంధవి—రూపకం

మాను మన్నా మానడు మాటి మాటికి
పోనిమ్మని వూరకున్నా బొడవెక్కెగదవే ॥ పల్లవి ॥

ఆడరాదు తనకెదురంటే ననీ గాక
వాడుదేరిన మోమేల వచ్చె దనకు
వోడక యిందుకుదోడు వూరకుండనీడు నన్ను
యీడుగాని మాట్ల దీసి యెచ్చరించీ గదవే ॥ మాను ॥

తలవంచకుండరాదు తన చేతిబాధ నేడు
చిలుకుగోళ్ళ నెత్తి సిగ్గు వడడు
నిలువబెట్టుచు తననిజమే నెరపవచ్చి
యెలమి నిందరు నవ్వేదెఱగడు గదవే ॥ మాను ॥

గుట్టు నేసుకుండనీడు కుమ్మరించి వలపులు
యెట్టివాడు యిందాకా నేడ నుండెనే
వొట్టుక (శ్రీ) వేంకటాద్రి నుండి వచ్చి నన్ను గూడె
పట్టిన చలముతోడ బంత మిచ్చి గదవే ॥ మాను ॥

శ్రు౦ : 26—15

ప స ని స రీ గ || మా ప మ గ రీ - || ని స రి గ మా ప మ ||
మా - ను ను న్నా || మా - - న డు - || మా - టి - మా - న్న ||

గ రి గ రి సా || ప ప పా ప మ || ప ద ని ని ద ద ప ||
టి - - - కి || పో - ని మ్మ ని || వూ - ర కు - - - ||

మ గ మా ప మ || గ రి సా - - ||
పొ డ వె క్కి - || గ ద వే - - ||

చ. రీ గ మా ప మ || గ రి గ రి సా || ని స రి గ మా ప మ ||
ఆ డ రా దు - || త న కె దు రు || అం - - టీ న ని - ||

గ రి గ రి సా || రీ గ మా మ || ప ద ప ద ని ద నీ ||
గా - - - క || వా డు దే రి || న - మో - - - ము ||

ద ని ద ప ద ప || మ గ మా - - || పా ప ప మా ||
ఫ - ల వ - చ్చె || త న కు - - || వో డ క యిం ||

ప ద ప ద ని ద సి || ప ని ద మా మ || గ రి గ మా మ ||
దు కు తో - - - డు || వూ - ర కం డ || నీ - డు న న్న ||

సా స పా ప || ప ని ప మా మ ||
యీా డు గా ని || మా - ట దీ సి ||

రి గ మ మా ప మ గ రి || గ రి సా - - ||
యె - చ్చ రిం - - చీ - || గ ద వే - - ||

అవతారిక :

ఇందరి నాయిక స్వీయ, ముగ్ధ. ఈమె నాథుని విరహము నందుండియు ఆ విరహ బాధలను పండుగలుగా భావించి తన ప్రియుడగు శ్రీ వేంకటేశ్వరుని రాకకై ఎదురుచూచు చున్నదని ఆమె చెలి నాయకునితో చమత్కారముగా చెప్పుచున్నది. "ఆమె నిన్ను గురించిన కథలు వినుటయందు చెవుల పండుగ సేయుచున్నది. రాత్రియంతయు నీకై తలచి పరితపించు టలో జాగరముండి శివరాత్రి పండుగ జరుపుకొన్నది. దీపమువలె ప్రకాశించి దీపావళి పండుగ జరుపుకొన్నది. మేడపైనుండి నిన్నుచూచి మొదటిసారి మీ యిరువురి కలయికను ఊహించు కొని ఉగాది పండుగ చేసుకొన్నది. నీ పలుకులను, చేతలను తలచుకొని ఇట్లే పండుగలు జరుపు కొనుచున్న మా చెలి లక్ష్మీదేవి పండుగను కూడ జరుపుకొన్నది సుమా" అని చెప్పుచు అతనితో తమ చెలిని కరుణించమని వేడుకొనుచున్నారు.

సైంధవి—ఝంపె

పెను బండుగలు సేసి పిలిపించె నిన్నమాపె
పెనగీ జిత్తపు చింత పెనులంపటముల ॥ పల్లవి ॥

చెవుల బండుగ సేసె చెలి నీ సుద్దులు విని
నవకపు వేడుక నిన్నటి మాపె
తివిరి వేగు దాకా దీపావళి పండుగసేసె
జవకట్టి నిను బాసి జాగరాలను ॥ పెను ॥

కన్నులపండుగ సేసె కలికి మేడపైనుండి
నిన్ను దప్ప కిట్టె చూచి నిన్నమాపె
వున్నతి నొక నిమిష ముగాదిపండుగ సేసె
తన్నుదానె తనలోని తమకానను ॥ పెను ॥

నిచ్చ పండుగలు సేసె నీతోడి మాటలనె
నెచ్చెలి యల్లంత నుండి నిన్నమాపె
పచ్చిగా లక్ష్మీదేవి పండుగలు సేసె నిదె
యిచ్చకుడ శ్రీ వేంకటేశ నిన్నుగూడెను ॥ పెను ॥

రేకు : 17–184

ప. ని స రి గ మా ప మ | మ గ రీ గ రి స ||
పెను బం - - డు - | గ - లు సే - సి ||

ని స గ రి స | గ రి రి ని సా స ||
పి లి పిం - చె | ని - న్న - మా పె ||

స ప పా ప | ప ప మ గ మా మ ||
పెన గి ది | త్త - పు - చిం త ||

రి గ మా మ గ రీ స | గ రి రి ని సా ||
పె - ను లం - - ప | ట - ము - ల || ||పెను||

చ. - రి గ మా మ గ రీ | రి మ గ రి సా స ||
- చె వు ల పం - - | డు - గ - చే సి ||

- ని స రీ గ రి స | గ రి రి ని స సా ||
- చె లి నీ - - సు | ద్దు - లు - వి ని ||

- రి గ మా మా ప మ గ రి | గ రి రి స రి గా ||
- న వ క పు - - - - | వే - - - ముక ||

- రి గ మా పా - మ | పా పా - ||
- ని - న్న టి - - | మా పె - ||

- రి గ మా పా | ద ద ప ద ని ద ని ||
- తి వి రి వే | కు వ దా - - - కా ||

- ని ద పా ద ప మా | మ గ గ రి ప మ గ రి స ||
- ధ్రీ - పా వ శీ ఫం | డు - - - షే - - - నె ||

- రి గ మా పా ద ప | మ గ ప మ గ రి గ గ ||
- జ వ క ట్టి - - | ని - ను - బా - - సి ||

- రి గ మా మ గ రీ | గ రి సా - ||
- జా - గ రా - - | - ల ను - || ||పెను||

అవతారిక ;

సర్వేశ్వరుడగు శ్రీ వేంకటేశ్వరుడు తలచిన వారికి కొంగుబంగారమగు దైవము. ఇంద్రాదులకు వైభవములును, ఆర్తులగు భక్తులకు కష్టములు దీర్చి కాపాడుటయును, తన యందు ప్రేమభావముతో నారాధించెడి వారికి ఆనందనిధియును ముగ్గురు వేల్పులకు మూలమును యీతడే! ఇతడు అలమేలుమంగకు మగడై వేంకటాద్రియందు వెలసి శ్రీ వేంకటేశ్వరుడై యున్నాడు. అని అయ్యవారు ఆ స్వామి వైభవములను కొనియాడుచున్నారు,

సైంధవి — ఆది

ఇతడొకడే సర్వేశ్వరుడు
సితకమలాక్షుడు శ్రీ వేంకటేశుడు ॥ పల్లవి ॥

పరమ యోగులకు భావ నిధానము
అరయ నింద్రాదుల కైశ్వర్యము
గరిమ గొల్లెతల కౌగిట సౌఖ్యము
సిరులొసగేటి యీ శ్రీ వేంకటేశుడు ॥ ఇత ॥

కలికి యశోదకు కన్నమానికము
తలచిన కరికిని తగు దిక్కు-
అల ద్రౌపదికిని యాపద్బంధుడు
చెలరేగిన యీ శ్రీ వేంకటేశుడు ॥ ఇత ॥

తగిలిన మునులకు తపము సత్ఫలము
ముగురు వేల్పులకు మూల మితడే
ఒగి నలమేల్మంగ కొనరిన పతియై (యితడు)
జిగిమించిన యీ శ్రీ వేంకటేశుడు ॥ ఇత ॥

అ : 11–2

ప. ని స రి గ మా ప మ | గ రి గ రి | సా - - ||
ఇ త డొ క డే వ - | ర్వే - శ్వ రు | డు - - ||

స ప ప ప పా ప మ | ప ద నీ ద ప | మ గ రి స ||
సి త క మ లా తు డు | శ్రీ - - వెం క | టే - శు డు || ||ఇత||

చ. రి గ రి సా స గ రీ రి ని స | రి గ మ రి | రి మ గా రి రి ||
ప ర మ యో గు - - ల - కు | భా - వ ని | ధా - - న ము ||

స ప ప ప ప ప మా గ రి | ని స రి గ మా | గ రి రి స ||
అ ర య నిం ద్రా - - దు ల | కై - - - - | శ్వ - ర్య ము ||

ప ద ని ద పా ద ప మ రి | రి గ మ రి | రి మ గా రి రి ||
గ రి మ - గొ ల్లె - త ల | కౌ - గి ట | సౌ - - ఖ్య ము ||

స ప ప ప ప ప ప మ | ప ద నీ ద ప | మ గ రి స ||
సి రు లొ స గే టి యా - | శ్రీ - - వెం క | టే - శు డు || ||ఇత||

అవతారిక :

విరహార్తయగు నాయికను ఊరడించుచు "ప్రియము కలిగితేను నీ ప్రియుడే వచ్చును. వలపులిచ్చితేను వాడిక్కడి కేలరాడు? మాటలు కలిపితేను మనసులు కలియును. శ్రీ వేంకటేశ్వరుడు నిన్నేలుటకు తానే వచ్చును. చింతింపకు" మని చెలికత్తె చెప్పుచున్నది.

రాగ లక్షణం ;

హిందోళం ప్రాచీన ప్రసిద్ధ రాగములలో నొకటి. ఇది యిప్పటి వాడుక ప్రకారము 20వ మేళమగు భైరవి జన్యముగా నున్నది. కాని కొందరు 22వ మేళమగు ఖరహరప్రియ జన్యముగా కూడ పాడుచుందురు. 'ప్రాచీనమగు పాఠము ఇది' అని నిర్ణయించుటకు వీలుకాకున్నది. నిజమునకు దీనిని చతుశ్శ్రుతి ధైవతముతో పాడినచో ఒక సొంపు కనబడుచున్నది. ప్రాచీనులు బహుశః ఇట్లే పాడియుందురేమోనని తోచుచున్నది. 'హిందుస్తానీ సంగీతపు ప్రభావములు కర్ణాటక సంగీతమున ప్రసరించిన కాలము నుండియు ఈ రాగము మార్పుచెందినదా?' అను ప్రశ్నకు సమాధానము దొరకుటలేదు. తాళ్ళపాకవారి తరువాత దీనిని ఇటీవలి వాగ్గేయకారులు పాడియున్నారు. కాని మధ్యకాలపు రచయితల రచనలు ఇందు కానరాకుండుట వలన ఎట్టి నిర్ణయములును చేయుటకు వలను పడకున్నది. ఇందలి తాళ్ళపాక వారి రచనలు 22వ మేళ జన్యముగా పాడుకొనదగిన హిందోళ రాగమునందే స్వరపరుపబడినవి. స గ మ ద ని స - స ని ద మ గ స అనునవి ఆరోహణావరోహణములు. చతుశ్శ్రుతి ధైవతముతో ఈ హిందోళ రాగమును పాడెడు పద్ధతి క్షేత్రజ్ఞుల పదములందు కానవచ్చుచున్నది.

హిందోళ — త్రిపుట

చెలియరో నీ వేల చింతించేవే
వలెనంటే నీ విభుడు వచ్చీ దా నీడకే ॥ పల్లవి ॥

వలపు గలిగితేను వాడికలూ దానే వచ్చు
తలపు గలిగితేను తమి రేగును
పిలుపు గలిగితేను ప్రియములూ బెనగొను
చెలిమి గలిగితేను చేతలూ నీడేరును ॥ చెలియ ॥

మాటలు గలిగితేను మనసులూ సమ్మతించు
కూటమి గలిగితేను కోరిక నిండు
చోటుగలిగిన చోట పొలపులు నింపౌను
సూటియై రాక గలిగితే సులభమే భోగము ॥ చెలియ ॥

నసువు గలిగితేను నవ్వులు చందమౌను
చనవుగలిగితేను చవియౌ మోవి
యెనసీ శ్రీ వేంకటేశు డింతలోనే వచ్చి నిన్ను
తనివి గలిగితేను దక్కె నేర్పులెల్లనూ ॥ చెలియ ॥

శృం : 18 : 326

ప. - - మ మ | మా గా || స స ని ధ ని | సా సా ||
- - చె లి | య రో || నీ - - - - | వే ల ||

- - ధ ని | సా గ గ స || గ మ గ గా - | మా గ మ గ స ||
- - చిం - | తిం చే - - || వే - - - - | - - - - - ||

గా గ మ | దా ని ద మా || ద ని సా - ని | స స సా ||
వ లె | నం టే - - || నీ - - - - | వి భు డు ||

- - గ | సా ని స ని ద || ని ని ద మ | గ మ గ స గా ||
వ | చ్చి దా - - - || నీ - - - | డ - - - కే || ॥చెలియ॥

చ. మా గ మ | దా ని స ని ద || మా - | గ స గా ||
- వ ల | పు గ - లి - || గి - | తే - - ||

మా గ మ | గ గ సా || ని ధ నీ | సా గా ||
ను వా - | డి క లూ || తా - నే | వ - ||

మా గ మ | దా ని స ని ద || మా - | గ స గా ||
చ్చు త ల | పు గ - - లి || గి - | తే - - ||

మా గ మ | గ గ సా || ని ధ నీ | సా గా ||
ను త - | మి - రే || గు - - | ను - ||

మా గ మ | దా ని స ని ద || ద ద మ | దా ద ని సా - ని ||
- - పి లు | పు గ - లి - || గి - - | తే - - - - - ||

సా ని స | గ గ సా మ గ సా || ని స ని ద ని | నీ సా ||
ను ప్రి య | ము - - లూ - - || బె - న - - | గొ ను ||

సా స స | సా ని స ని ద || ద మా | గ గ మా ||
- - చె లి | మి క - లి - || గి - | తే - ను ||

- - గ మ | ద ని స ని . . ద మ || గ మా గా - | గ స గా ||
- - చే త | త - - - లు - - - || సి - - - | డే - - ||

మా మ మ | మా గా ||
రు చె లి | య రో ||

॥చెలియ॥

అవతారిక :

"నీకు నాయందు గల మోహామును యెట్లు చెప్పుకొందును? నీవు ఎదుట నుండగానే వేవేల మాటలాడెదను. వలపు చేతలను నీ యెదుటనే చేసి ఆనందించెదను. నాకు నీ చనవులు నేర్పులు కావలెను కాని వేరెద్దియు వలదు." అని నాయిక నాయకునితో విన్నవించుకొనుచున్నది.

రాగ లక్షణం :

రీతిగౌళ ఒకప్పుడు 20వ మేళకర్తగా భావించబడుచుండెడిది కాని, వక్ర సంపూర్ణమగు దీనిని తరువాతి కాలమున మేళముగ భావింపక 22వ మేళమగు ఖరహరప్రియ జన్యములలో నొకటిగా వాడుకయందు ప్రచారమునకు తెచ్చియున్నారు. ఘనరాగ ఉత్తర పంచకము నందు గల రాగములలో నిదియొకటి. ఇందు సకృత్తుగా శుద్ధధైవతమున పలికించెడి సంప్రదాయ మున్నదట గాని ఇప్పుడు వాడుకయందు ఇది కనబడదు. తాళ్ళపాక వారే యీ రాగము నందు శృంగార పదములు చెప్పియున్నారు. తరువాతి పదకర్తలెవ్వరును యీ రాగమునందు పదములు చెప్పినట్లులేదు స గ రి గ మ ని ని స | స ని ద ప ద ని ద మ గ రి స అనునవి ఆరోహణావరోహణములు.

రీతిగౌళ — రూపకం

దగ్గర నీ వున్నప్పుడే తలచ గాని
సిగ్గున నేకతవేళ జింతింతురా ॥ పల్లవి ॥

నీవే కావలె గాక నిచ్చ నే నాడే మాటకు
వే వేలైనా నోరుతురా వే రొకరు
తావున నే నొకవేళ తలపోసి చూచుకొని
కావిరి నా లోలోనే కరగుదురా ॥ దగ్గర ॥

నీ మనసే కావలె నే సొలసే సొలపుల
వోమి విరుగకుండునా వుండ బోటిది
ఆ మేలు నాకు నాకె అప్పటప్పటి కెంచుక
వేమరు దల పూచుక వెర గౌదురా ॥ దగ్గర ॥

నీ నేరుపే కావలె నే బిగిసేయందు కెల్లా
పూనుక మరొకరైతే పొందుగూడునా
నే నిట్టె శ్రీ వేంకటేశ నీ నా రతి నేడు చూచి
నానగా గలకాలము నవ్వుకొందురా ॥ దగ్గర ॥

రేకు: 18-44

ప. - స గ రి సా | సా రి స ని ధ నీ స ని ||
- ద గ్గ ర నీ | వు - - - - - న్న ప్పు డె ||

స గ రి గా మ | - ప ని ద మా ||
త ల చ గా ని | - సి గ్గు న నే ||

గ రి గా మా | గ మ పా ప మ గ రి స ని ||
క త వే ళ | చిం - - తిం - - - తు ర || ॥దగ్గర॥

చ. - మ మా గ రి | ని స గ గ మా ||
- నీ వే కా - | వ లె గా - క ||

మా ప మ గ రి గ మ | - ప ని ద మా ||
- - - - - - ని చ్చ | - నే నా - డే ||

గ రి గ రి సా | - స సా ని ధ ||
మా - - ట కు | - వే వే లై - ||

నీ స స గ రి | గ మ పా ప మ గ రి గ స ||
నా నో రు తు రా | వే - - రొ - క - రు - ||

- గ మ నీ ద మ | గ మ నీ ని ప ||
- తా - వు న - | నే - నొ క - ||

నీ సా - - | - ని స గ రి సా ||
వే ళ - - | - త ల పో - సి ||

ని ప ని ని సా | - స స స ని ద ||
చూ - చు కొ ని | - కా వి రి నా - ||

ద ప ద ని ద మా | గ మ పా ప మ గ రి గ స ||
లో - - లో - నే | క - ర గు - దు - రా - ||

||దగ్గర||

అవతారిక :

ఇందలి నాయిక చతుర, ప్రౌఢ, పరకీయ. ఈమె నాయకుని చేతలు తనకు సమ్మతమై తాను అట్టి పనులు చేయుటకు రాలేదనియు, నాయకుడగు శ్రీ వేంకటేశ్వరునకు సేవలు చేయుటకు మాత్రమే వచ్చితిననియు, తన్ను నెపముతో తాకి ఆనందించి కలసిన నాయకుడు వెరపు నటించగా నీతో కలకాలము ఇట్లే యుండెదననియు 'వెలవకుమయ్యా నీ చేతలకు ఎదురాడనేరక ఇట్లుంటిగాని, నీ పొందులు శాశ్వతముగా సంపాదించుకొనగలుగు నంతటి గొప్పదాననా? ఇప్పటికి ఇంతేచాలు' నని మర్మగర్భితములగు మాటలతో స్వామికి చెప్పుచున్నది.

రీతిగౌళ — త్రిపుట

వెలవకు వయ్యా నిన్ను వే సరించను
కలుకు లాడగ నేను గబ్బిదాననా ॥ పల్లవి ॥

మోము చూడగా నీకు మొక్కితి నింతేకాని
కామించి యేపనులకు గాదు సుమ్మీ
చేముంచి యాపె నీ చేయి పట్టుకుండగాను
వేమరు నే నాసపడ వెట్టిదాననా ॥ వెలవక ॥

గక్కన చేలు వేయగ కై దండ యిచ్చితి గాని
లెక్కసేయ నంత పనిలేదు సుమ్మీ
మక్కళించి మక్కళించి మాటలాపె యాడగాను
యిక్కడ నీసేవ సేయ నెడ్డ దాననా ॥ వెలవకు ॥

బడలి రాగా నీకు పాదము లొత్తితి గాని
యెడసి నందుకు బంత మీయ జుమ్మీ
అడరి శ్రీ వేంకటేశ అట్టె నన్ను నేలితివి
కొడిమె లింకా నెంచ గొల్లదాననా ॥ వెలవకు ॥

శృం : 18—18

ప. - - ప ప । పా ని ద ద మ ॥ మ గా రీ - । రి గ రి సా ॥
- - వె ఱ । వ - - కు - ॥ వ - య్యాా - । ని - - న్ను ॥

- - ని । స గ గ మ ॥ మా - । ప మ గ రి గా ॥
- - వే । స - రిం - ॥ చ - । ను - - - - - ॥

మా ని ద । ద మ మ ని నీ ॥ స సా - ని । సా సా ॥
- క రు । కు - లా - - ॥ డ గ - - । నే ను ॥

- - ని ద । ప ద నీ ద మ ॥ మ మ గ రి । గా ప మ గ రి ॥ గ మ
- - గ - । బ్బ - - దా - ॥ న - - - । నా - - - - ॥ - - ॥వెఱవకు॥

చ. - - ప । పా మా ॥ గ రీ । రి గ రీ సా ॥
- - మో । ము చూ ॥ డ గా । నీ - - కు ॥

- - ని స । గ రి స సా ॥ ని ధా । నీ సా ॥
- - మొ - । క్కి - - తి ॥ నిం తే । గా నీ ॥

- - ని । సా స గ గా ॥ మా - । మ ప ప మ మ గ రీ ॥
- - కా । మిం చి - - ॥ యే - । ప - ను - ల - - ॥

గా స । గ రి గ మ ॥ పా - । - - - - ॥
కు గా । దు - సు - ॥ మ్మి - । - - - - ॥

- - ని ద । మా మ గ రీ ॥ గా - । మా మా ॥
- - చే - । ముం చి - - ॥ యా - । పె నీ ॥

- - గ మ । నీ ద మ ॥ ని నీ । సా సా ॥
- - చె య్యి । ప ట్టు - ॥ కుం డ । గా ను ॥

- - ని స । గ రి సా సా ॥ ని ద ప ద । ని స ని ద మా ॥
- - వే - । మ - రు నే ॥ నా - - స । ప - - - డ ॥

- - గ మ । పా ని ద మా ॥ మ మ గ రి । గా ప మ గ రి ॥
- - వె - । ట్టి - - దా ॥ న - - - । నా - - - - ॥ ॥వెలవకు॥

అవతారిక :

ఇందు నాయిక తన నాయకుని చెంత నుండి నప్పుడు అతనిని "నీవు యెవతెనో చెంత నిడుకొని లాలించుచున్నప్పుడు చూచితిని ఎవ్వరయ్యా ఆమె? నీపై ప్రేమ జల్లుచు, నీతో చనవులు నెరపుచున్నది. నీ సరస కూర్చుండి విడెమిచ్చి మక్కువలు చూపుచున్నది. ఆమెను నీ వంటితివా లేదా?" అని అడుగుచున్నది.

రాగ లక్షణం :

మాళవశ్రీ ఇప్పటి వాడుక ప్రకారము 22వ మేళమగు ఖరహరప్రియ జన్యము ప్రాచీనరాగము. ఇందు ముద్దుస్వామి దీక్షితులవారు, త్యాగరాజస్వామివారు చేసిన రచనలు ఒకటి రెండు కానవచ్చుచున్నవి. దీక్షితులవారి రచనయందు గల రాగస్వరూపము నిశ్చితమై, మనోజ్ఞముగా కనబడుచున్నది. దీనిని ఆధారముగా నుంచుకొని తాళ్ళపాకవారి రచనల నూహించుటకు ప్రయత్నము జరిగినది. ఇంత మనోజ్ఞమగు రాగమునందు ఇతరులెవ్వరును రచనలేల చెప్పలేదు ? లేక చెప్పినను లభింపకుండుట ఆశ్చర్యమే. స గ గ మ ప ని ని స । ని ని ద ప మ ప ని ద మ మ గ స అనునవి ఆరోహణావరోహణములు. అయినను ఈ రాగమును మధ్యస్థాయి గాంధారము, తారస్థాయి పంచమము వరకు పాడుట పద్ధతియని తోచుచున్నది. అనగా దీనిని కురంజి, పున్నాగవరాళి మొదలగు రాగములవలె మధ్యమ శృతియందు పాడుకొనవలసి యుండును.

మాళవ శ్రీ—ఆది

కంటిమి కొత్తలు గొన్ని కన్నుల పండుగ గాను
అంటితివో లేదో నాతో నానతీవయ్యా ॥ పల్లవి ॥

చనవరి మాటలు సారెకు నీతో నాడి
చెనకి నెవ్వతో కాని చెలి నిన్ను
తనివోని యాసలతో తగులు విరితనాన
పెనగులాడుతా నీపై ప్రేమను చల్లిని ॥ కంటిమి ॥

సందడి దా నేమానో సరసనే కూచుండి
అంది విడే లియ్యవచ్చి నప్పటి నీకు
మందె మేళాలు సేసుక మలసి సొలసి నవ్వి
సందు సుడి ధనమోపి చౌలు చూపీని ॥ కంటిమి ॥

పచ్చిదేర నాడా నీడా పంచల బొలసుకొంటా
యెచ్చరిక తేలసేసీ నేమీ యీాపె
యిచ్చట (శ్రీ) వేంకటేశ యేలితివి నన్ను నేడు
నచ్చుకొట్టుతా గొంత నవ్వగ లాచీని ॥ కంటిమి ॥

శృం : 24-4

ప - మ మా మ గ గ స । స ని ని ధ । నీ సా ॥
- కం టి మి - కొ త్త । - - లు - । కొ న్ని ॥

- స స స ని ధ ధ ని ఫా । మ ప ని ద । నీ సా ॥
- క న్ను - - - ల - పం । డు - గ - । గా ను ॥

- స ని సా గా మా । పా మా । ప మ గ మా ॥
- అం - టి తి వో । తే దో । నా - - తో ॥

- గ మ పా మా గా । ప మ గ గ స । స ని ధ ని సా ॥
- నా - న తి వ । - - - య్యా - । - - - - - ॥ ॥కంటిమి॥

చ. - స స సా సా - ని దా - ని । సా - ని దా ని స । ని ని పా ॥
- చ న వ రి - - మా - - । - - - ట - - । లు - - ॥

- మ పా నీ ని ద । నీ సా - ని । సా - - ॥
- సా రె కు నీ - । తో నా - - । డి - - ॥

- ని ని సా గా మా । పా - మ గా । ప మ గా గ స ।
- చె న కీ నె వ్వ । తో - - - । కా - - ని - ॥

సా - ని ద ని పా నీ । సా - - । - - - - - ॥
ఛె - - లి - ని - । న్ను - - । - - - - - ॥

- ప ప పా ని ద ద మా । ప మ గ మా । పా - - ॥
- త ని వో ని - - యా । స - - ల । తో - - ॥

- మ ప నీ ని ద ని ప । నీ సా - ని । సా - - ॥
- త గు లు వి - రి - । త నా - - । న - - ॥

- ని ని సా గా మా । పా మా - గ । మా - - ॥
- పె న గు లా డు । తా నీ - - । పై - - ॥

- గ మ పా మా గా । ప మ గా గ స । స ని ద ని సా ॥
- ప్రే - మ చ - । ల్లీ - - - - । ని - - - - ॥ ॥కంటిమి॥

అవతారిక :

ఇందు నాయిక యగు అలవేలుమంగ దయాగుణమున నేర్పరి తనమున నాథుడగు శ్రీ వేంకటేశ్వరుని యందు ఆమెకు గల చనవు స్వాతంత్ర్యము, ప్రేమ మొదలగు విషయము లను కొనియాడుచు 'ఆడువారి కందరికి ఇటువంటి గుణములు నేర్పుటకు నీవే తగుదువు.' అని సఖులు అమ్మవారిని కొనియాడుచున్నారు.

రాగ లక్షణం :

ఫలమంజరి ప్రాచీన రాగములలో నొకటి. ఇది యిప్పటి వాడుక ప్రకారము 22వ మేళమగు ఖరహరప్రియ జన్యము.

స గ మ ద స ; స ని ద ప మ గ మ రి స అనునవి ఆరోహణావరోహణములు. దీనికి దగ్గరగా కానడరాగము కలదు. ఇందుగల సంచారములు తెలుసుకొనుటకు త్యాగరాజ స్వామివారివి రెండు కీర్తనలు మాత్రమే వినబడుచున్నవి. ఒకప్పుడిదియు మంచి ప్రచారమున నున్న రాగమే కాని ఇందు ఇతర వాగ్గేయకారుల రచనలు దొరకుటలేదు. దీనిని పళవంజరము అనుటయు కలదు.

పళవంజరము—త్రిపుట

మేలుమేలు యిదే బుద్ధి మెలతల కెల్లాను
నీ లీల లన్నియు మాకు నేరుపగదే ॥ పల్లవి ॥

పతికి నిచ్చకమాడి భావము గరగించేవు
కతకారి వవుదువే కలికి
అతి వినయాలు చూపి అట్టే సేవలు సేసేవు
చతురతలెల్లా నేర్చి జాణ వైతివే ॥ మేలు ॥

సెలవి నవ్వులు నవ్వి చేతికి వీడెమిచ్చేవు
వలపించ నోపుదువే వనిత
నిలువు గొలువు సేసి నెట్టన దమి రేచేవు
పలుకు బంతములకు బంతకత్తె వవుదువే ॥ మేలు ॥

యిచ్చట (శ్రీ) వేంకటేశు నెదపై నెలకొంటివి
మెచ్చులాడివే అలమేలుమంగా
అచ్చముగ మమ్ము నేలుమని యప్పణిచ్చితివి
కచ్చుపెట్టి నీవు దయగల దాన వవుదువే ॥ మేలు ॥

శృం : 18-184

ప. - - ద స నిదప మా ॥ ప ప మ గ మ రీ సా ॥
- - మే లు - - - మే ॥ లు యి - దే - బు ట్టి ॥

- - ధ స గా మా ॥ ద స ని ద ప మ గ మా రి స ॥
- - మె ల త ల ॥ కె - - - - ల్లొ - - - - ॥

గ మ ద సా గా ॥ మా మ గ మా రీ ॥
ను - నీ లీ ల ॥ ల న్ని - యు మా ॥

సా ద స ని ద ప మా ॥ ప గ మ ప గ మ రి స గా ॥ మా
కు నే రు - - - ప ॥ గ - - - - - దే - - ॥ - ॥ మేలు ॥

చ. - - గ మ దా ని ద ప మ ॥ ప మ గ మ రీ సా ॥
- - ప తి కి ని - - - ॥ చ్చు - క - మా డి ॥

- - ధ స గా మా ॥ మ మా ప మ గ మ రీ సా ॥
- - భా - వ ము ॥ గ ర - - - - గిం చే ॥

సా గ స గా మ గ మా ॥ ద స ని ద ప మా - గ మా ॥
పు క త కా రి - - ॥ వౌ - - - - దు - - వు ॥

- - ప మ గ మా రీ ॥ - - గ మ ద స స ని ద ప ॥
తే - క లి - - కి ॥ - - అ తి వి న యా - - - ॥

మ గ మా దా సా ॥ - - ద స గా మా ॥
లు - - చూ పి ॥ - - - అ ట్టే సే ॥

మా మ గ మా రీ సా ॥ - - మ ద స మ గ గ రి రి స ॥
వ లు - సే సే పు ॥ - - చ తు ర త - - - తె - ॥

స ని ద ప మా దా సా ॥ - - ద స ని ద ప మా ॥
- - - - ల్లా నే ర్చి ॥ - - జా ణ - - - వై ॥

ప మ గ మ రి స గా ॥
- - - - తి - వే ॥

॥ మేలు ॥

అవతారిక :

ఇందు తన వంటి సతులను అనేకులను యేలుచు ఆనందించుచున్న దక్షిణ నాయకుని యందు మోహమును విడువలేక నాయిక తన నాయకుని చేతలను తలచుకొనుచు ఆతనిని 'యేల నీవిట్లు చేసితి'వని అడిగెడి వారెవ్వరమ్మా ? అని చెలిమికత్తెతో చెప్పుచున్నది.

రాగ లక్షణం :

శుద్ధదేశి ఇప్పటి వాడుక ప్రకారము 22వ మేళమగు ఖరహరప్రియ జన్యము. ఇందు త్యాగరాజస్వామి వారి కీర్తన ఒకటి మాత్రము కనబడుచున్నది.

స గ రి గ స రి గ మ ప మ ని ద ప ని స । స ని ద ప మ రి మ గ రి స । అను వక్ర సంపూర్ణముగ ఈ రాగము మా గురువులు చెప్పియున్నారు. రాగసంచారములు రచన యందు గమనించి గుర్తించుకొనవలసి యున్నది. ఇందు తాళ్ళపాకవారి రచనలు కనబడుచుండు టచే ఒకప్పుడు ప్రచారము నందుండి క్రమముగా లుప్తమైపోయిన రాగములలో నిదియు నొకటియై యుండును.

శుద్ధదేశి—త్రిపుట

ఇచ్చకు రాలను నేను యిన్నిటా దన పట్టుకు
వచ్చి వచ్చి తనతోను వాదించే వారెవ్వరే ॥ పల్లవి ॥

మొదల సిగ్గు విడిచి మోహించిన వారికి
యెదుట నెవ్వరున్నా నే మాయనే
పొదిగి యాపెకు దాను పూవులు ముడిచీ నిట్టే
వదలక వొద్దనేటి వారెవ్వరే ॥ఇచ్చ ॥

వెరవు తోడుత రతి వేడుకనున్న వారికి
యెరవును మొఱగును యేడదే మరి
అరుదుగ నాపెకు నాకు మడిచిచ్చీ దాను
వరుస నిందుకు నవ్వేవారెవ్వరే ॥ ఇచ్చ ॥

చింతలన్నియు విడిచి సేసవెట్టే వారికి
యింతులలో నౌగాములు యికనేడవే
చెంతనుండి తానే కూడె శ్రీ వేంకటేశుడు నన్ను
వంతువిందు కడిగేటి వారెవ్వరే ॥ ఇచ్చు ॥

ళ్ళం : 19—20

ప. సా స । రి గ మా ॥ ప మా । గ రి రి స ॥
ఇ చ్చు । కు - రా ॥ ల ను । నే - ను - ॥

స ని ధ ని । సా రి గ ॥ మా గ । రి గ రి రి స ॥
ఇ - - న్ని । ట చ ల ॥ ప ట్టి । కు - - - - ॥

సా ప । పా మా ॥ పా ని ద ద ప । మ రి గ రి ॥
వ చ్చి । వ చ్చి ॥ త న - - - । తో - ను - ॥

ధ ని సా । రి గ మా ॥ గ రి । సా - - ॥
వా - దిం । చే - వా ॥ రె వ్వ । రే - - ॥ ॥ ఇచ్చుకు ॥

చ. ప ప ప । పా పా ॥ మ మ రి । గ రి రి స ॥
మొ ద ల । సి గ్గు ॥ వి డి - । చి - - - ॥

ధ ని సా । గ రి సా ॥ స గ రి గ మా । పా - - ॥
మో - హిం । చి - న ॥ వా - - - రి । కి - - ॥

మ మా । ని ద ని ప ॥ ప ద మ । పా పా ॥
యొ దు । డ - నె వ్వ ॥ రు - - । నా్న - ॥

ప ని ద ని । సా సా ॥ ని ని స । రి గ మా ॥
నే - మా - । య నే ॥ పొ ది గి । యా - పె ॥

గ॑ రీ॑ । సా॑ సా ॥ సా స । గ॑ రి॑ రి॑ స॑ ని ధ ॥
కు - । తా ను ॥ పూ పు । లు - - - ము డి ॥

ప ని ద ని । సా సా ॥ ప ని ద । నీ సా ॥
చీ - - - । ని ష్టే ॥ వ ద ల । క వో ॥

గ॑ రి॑ రి॑ స॑ స॑ ని । ని ద ద ప మా ॥ రి గ మా గ । రీ గ రి రి స ॥
ద్ద - నే - టి - । వా - - - - ॥ రె - - వ్వ । రే - - - - ॥ ॥ఇచ్చకు॥

అవతారిక :

ఇందు నాయికా నాయకులు ఏకాంతపు చేతలను, పలుకులను వర్ణించుచు 'నీవేల కోపించుకొనెదవయ్యా, మీ చేతలు చెలులే చూచి చెప్పవలెనా? ఏకాంతమునందు నీతో ఆమె చెప్పిన సరసోక్తులు చిలుకలు విని వల్లె వేయుచున్నవి. మీరిరువురు మోవి యానుకొనుటలు చూచి పావురములు పట్టుదలతో అభ్యాసము చేయుచున్నవి మీ కూటముల యందు అలివేలు మంగ ఆనందముతో పాడిన పాటలు కోవెలలు పాడుకొనుచు పరవశించుచున్నవి. చిలుకలు, పావురములు, కోవెలలు నేర్చిన విద్యలు ప్రదర్శించుచుండగా యెవరైనను చూడవచ్చును, వినవచ్చును గదా. నీ చెలులందరును అట్లు చేసినచో నీ కేలనయ్యా అలుక?' అని చెలిమి కత్తెలు నాయకుని మందలించుచున్నారు.

రాగ లక్షణం :

దేశి ఉత్తర భారతీయ సంగీతమునందు ఇప్పటికిని వాడుకయందు కలదు. ఇది దక్షిణ భారతీయ సంగీతమునందు లుప్తమైపోయినట్లు కనబడుచున్నది. హిందూస్తానీ పద్ధతి యందు దేశి, దేష్ అను రెండు రాగములు విభిన్న ప్రకృతులతో నేటికిని వాడుకయందున్నవి. ఇందు దేశి అనునది 22వ మేళమగు ఖరహరప్రియ జన్యముగా చెప్పుకొనవలసియున్నది.

స రి మ ప ని మ ప స । స ని స మ ప గా రి స । అనునవి ఆరోహణావరోహణ ములు. ఇందు స్వరములను జారుప్తో స్వాభావికములైన స్థానములయందే పలికించుచు పాడినచో రాగస్వరూపము స్పష్టమగును. గమకములు కర్నాటక సంగీత పద్ధతియందువలె ప్రయోగించి నచో రాగస్వరూపము ఏర్పడదు. ఇందు ఆరోహణావరోహణములు నామమాత్రమే గాని రాగ సందర్భములయందు స్వరముల కూర్పులు గమనించి పాడుకొనవలసి యుండును. ఇట్టి రాగములు కర్నాటక సంగీతమునందు అఠాణా, ఆహిరి వంటివి ప్రాచీన స్వరూపములతో మనకు కనబడుచునే యున్నవి.

దేశి — ఝంపె

ఊరకే దూరేపుగాక వొద్దనున్న వారిని
సారె సారె నీ వేల జంకించేవయ్యా ॥ పల్లవి ॥

మరగించి మరగును (న) మాటలాకె యాడగాను
గరిమ బంజరాల చిలుకలు నేర్చెను
సారిది నీ కామినులు సుద్దులెల్లాను వినిరి
ఇరవై నీ చెలికత్తె లేమిసేయరయ్య ॥ ఊరకే ॥

మోవితేనె చెలియ నీ మోవికి నందియ్యగాను
పావురాలు నేరుచుక వచ్చి సేసెను
యీవ లావలానున్న ఇంతులెల్లా దెరిసిరి
వావిరి నూడిగముల వారేల చెప్పేరయ్యా ॥ ఊరకే ॥

అలమేలు మంగ నీపై నటు పాటలు వాడగా
యెలమి గోవిల నేర్చె నీ పాటలు
కలసిన మీకూటమి కాంతలెల్లా నెరిగిరి
మెలగి శ్రీ వేంకటేశ మేమేమి సేతుమయ్యా ॥ ఊరకే ॥

శృం : 24–319

ప. - మ ప సా ॥ స రి ని స ప ॥ ద మ పా - । - ప ద మ ప ॥
- ఊ ర కే ॥ దూ - రే - వు ॥ గా - నీ ని । - వ ద్ద ను - ॥

గా రి మ । పా - - - ॥ - స రి పా వ । ప ద మ ప ప ॥
న్న వా రి । నీ - - - ॥ - సా రె సా రె । నీ - వే - ల ॥

గ గ రి రి । సా - - - ॥
జం కిం చే వ । య్యా - - - ॥ ॥ ఊరకే ॥

చ. - రి మ పా ప । ప ని మ పా ॥ ప ద మ ప ప । గ గ రి స ॥
- మ ర గిం చి । మ గు రు న ॥ మా ట లా - కె । యా డ గా ను ॥

- స స రి ని స । ఫ ధ మ ఫా ॥ - స స రి పా । గా గ రి ॥
- గ రి మ బం - । జ రా - ల ॥ - చి లు క లు । నే ర్చె ను ॥

- ప ప ద మ ప । సా రీ ని స ॥ - ని స రి ప । గా రి రి స ॥
- సౌ రి ది నీ - । కా మి ను లు ॥ - సు ద్దు లె - । ల్లా వి ని రి ॥

- మ ప సా స । స రి ని స స ॥ ప ద మ పా । గా రీ స ॥
- ఆ ర వై నీ । చె లి క - త్తె ॥ లే - మి సే । య ర య్యా ॥ ॥ఊరకే॥

అవతారిక :

ఇందు అలమేలు మంగ విభుడు ఆమెతో బువ్వలాడుచున్నాడని అయ్యవారు ద్రష్ట గనుక దర్శించి ఆనందముతో లక్ష్మీనారాయణుల అన్యోన్యతలను, ఆనంద పారవశ్యములను, అప్పటి వారి చేతలను చెలుల వాక్కులుగా గేయరూపమున వర్ణించుచున్నారు. బువ్వంబంతి పాటలని తెలుగువారి యిండ్లలో ఈనాటికిని వివాహముల యందు వధూవరులను ఒకే కంచమున భుజియింపచేయుచు పాడుకొనుట కలదు. ఈ పాటలు సాధారణముగా మధ్యమావతి రాగము నందుండుటయు పెద్దలైనవారికి తెలిసి యుండవచ్చును.

రాగ లక్షణం :

మధ్యమావతి ప్రాచీన రక్తిరాగములలో నొకటి. దీనిని భాషాంగమని కొందరు లక్షణకారులు చెప్పుకొన్నారు. కాని భాషాంగ లక్షణము లిప్పుడీ రాగమున కానవచ్చుటలేదు. ఇది 22వ మేళ జన్యముగా కనబడుచున్నది. స రి మ ప ని స । స ని ప మ రి స అనునవి ఆరోహణావరోహణములు. ఇందు ప్రాచీన వాగ్గేయకారుల రచనలనేకములు గలవు. సుమారు మూడునాలుగు వందల యేండ్ల క్రిందటివగు రచనల యందును, ఈ రాగస్వరూపము ఇప్పు డున్నట్లే కనబడుచున్నది. దీనిని మధుమాతి సారంగ్ అని ఉత్తరాది సంగీతము నందు చెప్పుదురు,

మధ్యమావతి—రూపకం

ఎటువంటి వేడుకలో ఇద్దరికి మీద మీద
ఘటన వెన్నెలపులుగము లాడేరదివో ॥ పల్లవి ॥

చిత్తజుని గన్నతల్లి సిగ్గుపడు తానే పతి—
పొత్తున గూచుండె బెద్ద బువ్వానను
యిత్తల నాయకుడును యెడమిచ్చి తొడదొడ—
నొత్తుక కూచుండి మేను లొరసీ నదివో ॥ ఎటు ॥

శిరసువంచుకొని చిమ్మ జూపుతో నింతి
పురుషుడిచ్చే కడి పుచ్చుకొనీ
సరసములాడుకొంటా చవిచెప్పుతా నతడు
సరిగజ్జాయపు మోవి సారె నిచ్చీ నదివో ॥ ఎటు ॥

కప్పిన కుచగిరులు కానరాగా మూసుకొంటా
నప్పటి దవ్వుల కూర లందీ జెలి
అప్పుడె శ్రీ వేంకటేశు డాయాలకే చేచాచె
దెప్పరపు గందువల దేలించెనదివో ॥ ఎటు ॥

శృం : 26-21

ప. రి మ । పా ని ప ప మ ॥ మా ప మ । రి రి సా ॥
ఎ టు । పం - - టి - ॥ వే - - । డు క లో ॥

ని స । రీ మ రి రి స ॥ స ని పా । నీ సా ॥
యి - । ద్ద రి - కి - ॥ మీ - ద । మీ ద ॥

ని స । రీ రి స ॥ రీ ప మ । రి రి స స ॥
ఘ ట । న వె - ॥ న్నె ల - । పు లు గ మ ॥

రి మ । ప ని ప మ ప ని ॥ సా - ని । ప ని ప మ రి మ రి స ॥
లా - । దే - - - ర ది ॥ గో - - । - - - - - - - - ॥ ॥ఎటు॥

చ. ప ప । ప ని స ని పా ॥ మ మ । ప ని ప మ రీ ॥
చి త్త । జు - - - ని ॥ గ న్న । త - - - ల్లి ॥

ని స । రి స రీ ॥ ప మ రీ । రి స సా ॥
సి గ్గు । వ - డు ॥ తా - నె । ప - తి ॥

ని స । ని ప ని స ॥ రి ప । రీ - - ॥
పొ త్తు । న - గూ - ॥ చుం - । దే - - ॥

ని స । రి స రి మ ॥ ప మ । పా - - ॥
బె ద్ద । బు వ్వ - - ॥ - న । ను - - ॥

మ ప | నిపనీ || స స | రి స రీ ||
యి త్త | ల - నా || యకు | డు - ను ||

ని స | రి మ ప మ రీ || రి స ని ప | నీ సా ||
ఎ డ | మి - - - చ్చి || తొ - డ - | తో డ ||

ప రి | సా రి మ రి స || రి స ని ప | ని సా స ||
నొ త్తు | క - - కూ - || ద్యం - - - | డె మే ను ||

ప ని స ని | ప మ ప ని || సా - ని | ప ని ప మ రి మ రి స ||
లొ - ర - | సి - న ది || వో - - | - - - - - రి - - ||

||ఎటు||

అవతారిక :

ఈ పదము నందలి నాయిక స్వీయ, దివ్య, విరహోత్కంఠిత. నాయకుడగు శ్రీనివాసుని యందు పద్మావతీ దేవికి గల అనురాగమును వర్ణించుచు ఈమె పరమ యోగివలె ఏకాగ్ర చిత్తయై స్వామిని ధ్యానించు చున్నట్లున్నది. ఈమెకు మోహాపేక్షలుగాని, ఇతర చింతలుగాని యున్నట్లులేవు. నిశ్చలమనస్కురాలై స్వామిని ధ్యానించుటయందు పరవశతను పొంది పరతత్వ భావముతో పరమయోగినివలె నున్నది. 'అహా! ఇదిగాక సౌభాగ్యము, ఇదిగాక తపము యిక నొకటి కలదా ఏమి వైభవము' అని అయ్యవారు కొనియాడుచున్నారు. జీవాత్మలు పరమాత్మునికై చేయు ఇట్టి తపమే మధుర భక్తియని ఆచార్యులు చెప్పియున్నారు.

రాగ లక్షణం :

ఈ ముఖారి రాగము అతి ప్రాచీనము. ఇప్పటి వాడుక ప్రకారము 22వ మేళమగు ఖరహరప్రియ జన్యముగా చెప్పుకొనవచ్చును. ఆరోహణమున చతుశ్శ్రుతి ధైవతమును, అవరోహణమున శుద్ధధైవతము వచ్చుట పరిపాటి. 'స ని ద మా' 'ప ని ద మా – ప ద మా' అను సందర్భములలో అవరోహణమేయైనను చతుశ్శ్రుతి ధైవతమే పలుకును. వెంకటమఖి సంప్రదాయమున చెప్పిన ముఖారియు, క్షేత్రజ్ఞుని పదములలోని ముఖారియు ఇంచుమించుగా ఒకటిగా నేయున్నవి భాషాంగస్వరము శుద్ధధైవతమైనచో ఖరహరప్రియ జన్యముగను చెప్పుకొనుటకు అవకాశము కలుగుచున్నది. వెంకటమఖి సంప్రదాయమున ఈ రాగము నారీ రీతి గౌళ జన్యము. ఇటువంటి రాగములకు జనకరాగములు నిర్ణయించుటకు పాటింపదగిన ఒక నియమమున్నది. సకృత్తుగా వచ్చి, భాషాంగ స్వరూపమును నిర్ణయించుటకు మాత్రము తోడ్పడు స్వరమును వదలి అన్యస్వరములను గమనించి జనకరాగమును నిర్ణయించవలెను. ఈ నియమము చెప్పుటకు సులభముగానే యున్నది. కాని నిర్ణయము చేయుటకు దిగినప్పుడు మాత్రము కష్టముగానున్నది. కారణము ముఖారి రాగము నందలి రెండు ధైవతములును, ప్రత్యేకములయిన ఒదుగులు, బరువులు మొదలగు వాటితో రాగస్వరూపమును నిర్ణయించునవిగాను, ఇది ఎక్కువగావచ్చును, ఇది తక్కువగావచ్చును అని చెప్పుటకు వీలులేకుండగను వుండుట వలన వెంకటమఖియు, ఆధునికులును కూడా సరిగానే చెప్పినారని అనక తప్పదు, కాని ఇంకొక్క సంప్రదాయమున్నది. ఇటువంటివే గాక ఔడవ, షాడవములైన కొన్ని రాగములకు జనక నిర్ణయము చేయునప్పుడు 72 మేళకర్తలలో ఒకటి నుండి ప్రారంభించి ముందుగా ఏ మేళకర్తకు యీ రాగను అన్వయించుటకు వీలుగలదో ఆ మేళకర్త జన్యమని చెప్పవచ్చునను మతము కూడ ఒకటి యున్నది. ఏదియెట్లున్నను ముఖారి చతుశ్శ్రుతి ధైవతముతో ఎక్కువగా రాగ స్వరూపమును వ్యక్తము చేయునదిగా ఒప్పుచున్నది.

ముఖారి — ఝంపె

ఇది గాక సౌభాగ్య మిదిగాక తపము మఱి
యిది గాక వైభవం బిక నొకటి కలదా ॥ పల్లవి ॥

అతివ జన్మము సఫలమై పరమ యోగి వలె
నితర మోహాపేక్ష లిన్నియును విడిచె
సతి కోరికలు మహా శాంతమై యిదె చూడ
సతత విజ్ఞాన వాసన వోలె నుండె ॥ ఇది ॥

తరుణి హృదయము కృతార్థత బొంది పిభుమీది
పరవశానంద సంపదకు నిరవాయ
సరసి జానన మనోజయమంది యింతలో
సరిలేక మనసు నిశ్చల భావమాయ ॥ ఇది ॥

శ్రీ వేంకటేశ్వరుని జింతించి పరతత్వ
భావంబు నిజము గాబట్టె జెలి యాత్మ
దేవోత్తముని కృపాధీనురాలై యిపుడు
లావణ్యవతికి నుల్లంబు దిరమాయ ॥ ఇది ॥

శృం : 12—17

ప. పదసా సఁ | సని దా ద ప ప || ప మ ప మ ప ద ప ||
యిదిగా క | సౌ - - భా - గ్య || మి - ది - గా - క ||

ప మ మ గ రి రి స || స ని ధ సా స | రీ మ ప మ గ రి ||
త - ప - ము మ రి || యి - ది గా క | వై భ - వ - ం ||

రి స రి మ ప | ప సఁ ని ని ద ద మ ||
బి క నొ క టి | క ల - దా - - - || ॥ఇదిగాక॥

2. ప ద సఁ రిఁ గఁ రిఁ పఁ మఁ | గఁ రిఁ సఁ రిఁ సఁ ని ద ప ||
యి దిగా - - - క - | సౌ - - - భా - - గ్య ||

మ ప ద ప సఁ ని ద ప | ప ప మ గ రి రి స ||
మి - ది - గా - - క | త - ప - ము మ రి ||

3. ప ద సఁ రిఁ గఁ రిఁ పఁ మఁ | గఁ రిఁ సఁ రిఁ సఁ ని ద ప ||
యి ది గా - - - క - | సౌ - - - భా - - గ్య ||

మ ప ద ప స ని ద ప మ గ | రీ మా ప మ గ రి స ||
మి - ది - గా - - - క - | త ప - - ము మ రి ||

చ. రి మ ప ప ద ప | ప మ గ రి స || రీ ప మ గ రి స | రీ గ స స స స ||
అ తి వ జ - - | న్మ ము స ఫ ల || మై ప - ర - మ | యో - - గి వ లె ||

స ని ధ స రీ | మా గ రి స || రీ మ ప స ని | ని ద దా పా - ||
ని - త ర మో | హ పే - క్ష || ల న్ని యు ను - | వి - డ చీ - ||

ప ద సఁ రిఁ గఁ రిఁ పఁ మఁ | గఁ రిఁ సఁ సా ||
స తి క్రో - - - రి - | క లు మ హ ||

సఁ రిఁ గఁ రిఁ రిఁ సఁ సఁ ని దా | ద ప ప ద మ మ ||
శాం - - - త - మై - - | యి దె చూ - - డ ||

రి మ ప ద ప | ప మ గ రీ ||
స త త వి - | జ్ఞా - న వా ||

రి స రీ మ | ప సఁ ని ని ద ద మ || ప ద సా సఁ | సఁ ని దా ద ప ప ||
స న్యా సె | ముం - - ధే - - - || ఇ ది గా క | సౌ - - భా - గ్య ||

అవతారిక :

అనేక జన్మములనుండి చేయుచున్న పాపపుణ్యముల ఫలితములిప్పు డనుభవించు చున్నాను. ఇదియంతయు వేయి నామముల వెన్నుని మాయయే అని తెలిసి యింకను పాపముల పొంత కేల పోవలెను. ఆతనిని మదిలో నుంచుకొని వాని నామము నాలుకపై నుంచుకొని హరిదాసుడనై ఒలుకులు కులుకులు గల చంచలమగు సుఖములనొల్లక నుండెదనని అయ్యవారు ఈ రచన యందు చెప్పియున్నారు

ముఖారి — ఆది

నగవులు నిజమని నమ్మేదా
వొగినడియాసలు వొద్దనవే ॥పల్లవి॥

తొల్లిటి కర్మము దొంతుల నుండగ
చెల్లబోయిక జేసేదా
యెల్ల లోకములు యేలేటి దేవుడ
వొల్ల నొల్లనిక నొద్దనవే ॥ నగవులు ॥

పోయిన జన్మము పొరుగులనుండగ
చీయనక యిందు జెలగేదా
వేయినామముల వెన్నుడమాయలు
ఓ యయ్య యింక నొద్దనవే ॥ నగవులు ॥

నలి నీ నామము నాలికనుండగ
తలకొని యితరము దడవేదా
బలు శ్రీ వేంకటపతి నిన్నుగొలిచి
వొలుకు జంచలము లొద్దనవే ॥ నగవులు ॥

అ : 11–58

ప. రి మ ప ప ప ప ద ప | ప మ ప మ | గ రి గ స ||
న గ వు లు ని జ మ ని | న - మ్మే - | దా - వో గి ||

స రి గ రి ప మ గ రి | రి స సా | - - స స ||
అ డి యా - స లు ఒ - | ద్ద న వే | - - వో గి ||

స రి గ రి | ప మ గ రి | రి స సా | - - - - ||
న డి యా - | స లు ఒ - | ద్ద న వే | - - - - || ॥నగవులు॥

చ. ప ప ద ప ప మ గ రి | రి స రి రి | ప మ గ రి రి స ||
న లి నీ - నా - మ ము | నా - లి క | నుం - - - డ గ ||

మ రి మ ప ప ని ద మ | ప స̇ ని ని ద ద | సా̇ - - ||
త ల కొ ని యి త ర ము | ద డ - వే - - | దా - - ||

ప ని ద స̇ రి̇ గ̇ రి̇ | రి̇ స̇ రి̇ ప̇ మ̇ | గ̇ రి̇ రి̇ స̇ ||
బ లు శ్రీ - వేం క ట | ప తి ని ను - | గొ లి చి - ||

ప ద స̇ స̇ ని ద ప ప | ప మ గ రి | రి స సా ||
ఒ లు కు చం - చ ల ము | లో - ద్ద న | వే - - || ॥నగవులు॥

అవతారిక :

వనితల ముందు వదరుబోతై తిరుగుట, తన లోతుపాతు లెరిగిన వారికడ గొప్పలు చెప్పుకొనుట, వాదములకొరకై ఇతరుల మంచిని పాడుచేసి సంతసించెడి బుద్ధి కలుగుట, దేనినీ ఎవ్వరినీ నమ్మని అనుమానపు బ్రతుకు కలుగుట భగవంతుడగు శ్రీ వేంకటేశ్వరుని అర్చించి నమ్మి, కొలువ కుండుట, మొదలగువన్నియు రోతకలిగించెడి పాతకపు బ్రతుకులని చెప్పుచూ మనసులు కలియని స్త్రీ పురుషుల కలయిక వంటి ఇట్టి రోతలు కలుగ కుండునట్లు, భవసంహారుడైన వేంకటనాథుని వేడుకొనుటయే శరణ్యమని అయ్యవారు ఈ రచన యందు చెప్పుచున్నారు.

ముఖారి — ఆది

అనుమానపు బ్రదుకది రోతా తన
మన సెనయని కూటమి మటి రోతా ॥ పల్లవి ॥

అపకీర్తుల బడి ఆడికె లోనై
అపవాది యాట అది రోతా
ఉపమ గెలిచెనని యొరు లెఱుచుటలు
విపరీతపు గుణ విధమొక రోతా ॥ అను ॥

తన గుట్టెల్లా నెఱిగిన వారి ముందట
తన యెమ్మెలు చెప్పుకొనుట రోతా
వనితల ముందట వదరుచు వదరుచు
కనుగవ గానని గర్వము రోతా ॥ అను ॥

భువి హరి గతియని బుద్ధి దలంచని
యవమానపు మనసది రోతా
భవసంహారుడై పరగు వెంకటపతి
నవిరళముగ గొలువని దదిరోతా ॥ అను ॥

శృం : 5–26

ప. ప ద ని ద స̇ స̇ స̇ స̇ | స̇ రి̇ గ̇ రి̇ | సా̇ ని ద ||
అ ను మా - న పు బ్ర తు | క ది రో - | తా త న ||

మ మ ప ప ద ప మా | గ రి స రి | మా పా ||
మ న సె న య ని కూ | ట మి మ రి | రో తా || ||అనుమానపు||

చ. ప ద ని ద ద ప ప ప | ప మ ప ప | ద ప ప ప ||
భు వి హా రి గ తి య ని | బు - ద్ధి త | ల - చ ని ||

మ మ ప ద ప మ ప మ | గ రి మా | పా - - ||
అ వ మా - న పు మ న | స ది రో | తా - - ||

ప ద ప ద స̇ స̇ స̇ స̇ | స̇ రి̇ రి̇ మ̇ | గ̇ రి̇ స̇ స̇ ||
భ వ సం - హా రు డై - | ప ర గు వేం | క ట ప తి ||

ప ద స̇ స̇ ని̇ ద ప ప | మ గ రి స | రి మ పా ||
అ వి ర ళ ము గ గో లు | వ ని ద ది | రో - తా || ||అనుమానపు||

అవతారిక :

ఇందు నాయిక ముగ్ధ, స్వాధీనపతిక. ఈమె తన ముద్దరాలితనముతో నాయకుడగు శ్రీ వేంకటేశ్వరునకు కోపము తెప్పించునో యేమోనను భయమున ఆమె చెలి "చలముమాని నాధుని మనసు రంజింపజేసి ఆనందించవలెనుగాని, ఓ అలమేలు మంగా! నీవు కోపించుకొని యుండుట తగదు. వెనుకటి విషయములను ప్రస్తావించి నాధుని మనసు నొప్పింపరాదు. పీడెములందుకొని ఆతనిని అలరించి కూడుట నీకు మేలగునమ్మా! అని చెప్పుచున్నది.

రాగ లక్షణం :

వేళావళి ప్రాచీన రక్తి రాగములలో నొకటి. ఇప్పటి వాడుక ప్రకారము 23వ మేళమగు గౌరీమనోహరి జన్యము. స రి గ మ ప ద స । స ని ద ప మ గ రి స । అనునవి ఆరోహణావరోహణములు. ఇందు ప్రాచీన వాగ్గేయకారుల రచనలు అచ్చటచ్చట కనబడుచున్నవి. దీక్షితులవారి సంప్రదాయమైన 23వ మేళకర్తకు గౌరి వేళావళి అనుటయు కలదు.

వేళావళి—ఆది

ఏమిటికి జలము యెందాక
నాముల తోడుత నగవే యికను ॥ పల్లవి ॥

బలుము లేమిటికి బచరించేవే
వలచిన దానవు వనితవు
సొలయుచు రమణుని సోదింతురటే
అలరి ఇచ్చకములాడుట గాక ॥ ఏమిటికి ॥

తగవులబెట్టగ తగునటవే యిక
మగనితోడ పలుమరు నిపుడు
అగడుసేతురా అతని నింతేసి
చిగురు మోవొసగి చెలగుట గాక ॥ ఏమిటికి ॥

కూడిన వేళను గుట్టు సేతురా
యీడనె శ్రీ వేంకటేశునెడ
ఆడకు వెంగెము లలమేల్మంగవు
పీడెములందుక వెలయుట గాక ॥ ఏమిటికి ॥

శృం : 25—19

ప. - రి గా మ పా మ గ రి స | స ని ధా సా | రి గ మ గ గ రి రి స ||
- ఏ - మి టి కి చ ల ము | యెం - - దా | క - - - - - - - - ||

- రి గా మ పా పా ద ప | స ని ద ప మ రి | గ రి రి స ||
- నా - ము ల తో డు త | న - గ - వే - | యి క ను - || ||ఏమిటికిని||

చ. - రి గ మ మ గ రి రి స | స ని ధా సా | రి గ రీ ||
- బ లు ము లే - మి టి కి | ప - చ రిం | చే - వే ||

- స గా రి గా మ రి గ రి | స రి రి గ మా | పా - - ||
- వ ల చి న దా - న వు | వ ని త - - | వు - - ||

- ద పా మ పా దా స ని ద ద | స గ రి గ మ రి | గ రి సా ||
- సొ ల యు చు ర మ - ణు ని | సో - - - దిం - | తు ర చే ||

- గ రి స స సా స ని ద ప | స ని ద ప మ రి | గ రి రి స ||
- అ ల రి ఇ - చ్చ - క ము | లా - - - డు ట | గా - క - || ||ఏమిటికి||

అవతారిక :

ఇందు నాయకుని అన్యాయత్త చిత్తమును గుర్తించిన నాయిక "మనసెందున్నదో చెప్పుము ? నీవెవతెకై ఎదురు చూచుచుంటివో చెప్పుము ? ఇప్పుడే ఆమెను నీదరికి తెచ్చి పొందున గూర్తును" అని నాయకునకు చెప్పుచు, యథాలాపముగ తన్నుగలసిన ఆతని మనసునకు ఆనందము కలిగింతునని చెప్పుచున్నది.

రాగ లక్షణం :

నట్ట నారాయణి ప్రాచీనరాగము ఇప్పటి వాడుక ప్రకారము 28వ మేళమగు హరికాంభోజి జన్యము. అయినను దీనికి వెంకటమఖి సంప్రదాయమున గల ఆరోహణావరోహణములు ఇతర గ్రంథకర్తలు చెప్పిన వాటికి వేరువేరుగా నుండి భిన్న ప్రకృతులు గల రెండు రాగ స్వరూపములు కనబడుచున్నవి. వెంకటమఖి సంప్రదాయమున స రి గ స రి మ ద స । స ద ప మ గ రి స అనియు, ఇతరుల సంప్రదాయమున స రి గ మ ద ని ద స । స ని ద ప మ గ మ రి స అనియు ఉండుట వలన, ఇందు రెండవ సంప్రదాయమునే స్వీకరించి స్వరపరచడమైనది. మొదటి రాగస్వరూపము చాలవరకు సామ మొదలగు కొన్ని రాగముల ఛాయ లెక్కువగా నుండి యీ రాగము యొక్క ప్రత్యేకత స్పష్టముగా నేర్పడదను భావమున విడువబడినది.

నట్టనారాయణి—రూపకం

కల్లగాదు నీవు మాకు గలిగితే జాలు
తొల్లిటి ఇంతినే యింకా దోడుక వచ్చేను ॥ పల్లవి ॥

తగిలి నీ వెదుటను తలవంచకుండగాను
నగితేను మొగమెత్తి నన్ను జూచేవు
మగువ నెవ్వతె నీవు మనసున దలచేవో
బెగడ కానతీవయ్యా పిలిచి తెచ్చేను ॥ కల్ల ॥

యెక్కడికో నీ విప్పుడెదురులు చూడగాను
మొక్కితే వేడుకొని నా చెక్కు నొక్కేవు
అక్కడ నెవ్వతె మీది ఆస నీకు నున్నదో
తక్క కానతీవయ్యా దండకు దెచ్చేను ॥ కల్ల ॥

యెందుకో నీపాయము మీదెత్తుకొని వుండగాను
అంది నిన్నుగూడితే నన్నాదరించేవు
ముందు శ్రీ వేంకటేశ నీ మోహమెందు నుండునో
యిందే అనతీవయ్యా యింటికి దెచ్చేను ॥ కల్ల ॥

శృం: 19–165

ప. - మ ద ని ద స ॥ స ద ని ప ప ప ప మ గ మ ॥
- క ల్ల గా - దు ॥ నీ - - - వు మా - - - కు ॥

- గ మా రి సా స రి ॥ స ని ని ధ సా - - ॥
- గ లి గి తే ను - ॥ చా - - - లు - - ॥

- స రి గ మ ప ప మ ॥ ని ద ని ద సా ॥
- తో - ల్లి టి ఇం - - ॥ తి నే ఇం - కా ॥

ని ద ప మ గ మ రి గ మ పా ॥ గ మ రీ సా - - ॥
తో - - - డు గా - - వ - - ॥ చ్చే - - ను - - ॥ ॥కల్ల॥

చ. - ప ప పా మ గ మ రి ॥ గ మ పా - మ పా ॥
- త గి లి నీ - - - ॥ వె దు ట - - ను ॥

- గ మ ద ని ద స ॥ - స ని దా పా ॥
- త ల వం - చు కుం ॥ - డ - గా ను ॥

- ని ద పా - మ గ మ ॥ స రి గ గ మ రి రి స ॥
- న గి తే - - ౙ ను ॥ మొ - గ - - మె - త్తి ॥

స ని ధ స రి గ మ ప గ మ ॥ రి రి సా - - ॥
న - - న్ను జూ - - - చే - ॥ - - వు - - ॥

- ప ప ప ప మ గ మ || రి గ మా పా ||
- మ గు వ నె - వ్వ తె || నీ - - వు ||

- గ మ ద స̇ ని ని ద స̇ || ద స̇ స̇ రి̇ మ̇ గ̇ రీ̇ ||
- మ న సు న - - - - || ద ల చే - - - వో ||

- స̇ రి̇ గ̇ మ̇ రీ̇ సా || సా రి̇ స̇ ని ద సా సా ||
- చె గ డ - కా న || తీ - - - - వ య్య ||

గ మ ద ని దా స̇ ని ని ద ప మ || ని ద ప మ గ మ రి రి స ||
పి - లి - చి తె - - - - - - || చ్చె - - - - - ను - - || ||కల్ల||

అవతారిక :

చెలికత్తెలు నాయకుని మందలించుచు, చనవులిచ్చి, విడనాడుటయు తగునా నీ కిష్టములేనిచో మొదటనే వలదనరాదా, నీ చేతలు దైవమైనను మెచ్చవలదా, ఇట్లు చేసినచో నిన్నెవరు నమ్మెదురు అని యనుచున్నారు.

నారాయణి—త్రిపుట

ఎట్టి వేగిరకాడవు యేమయ్యా నీవు
మిట్టిపడి దయ్యమైనా మెచ్చవద్దా నిన్నును ॥ పల్లవి ॥

చలమరివాడవు చనవేల యిచ్చితివి
వలవగనాడే నీవు వద్దనరాదా
యెలయించి పూరివారి నింతసేయ వ్రతమా
నలువంక నింకా నిన్ను నమ్మవద్దా చెలులు ॥ ఎట్టి ॥

కడు బంతగాడవు కదిసేల నవ్వితివి
తడవకుమని దయదలచరాదా
పడచుల దెచ్చియింత పచ్చిసేయ దగవా
తొడిబడి నిల్లైతే దోసమైనా ముట్టదా ॥ ఎట్టి ॥

బిగిసేటి వాడవు ప్రియము చెప్పగనేల
పగటున నాకె నొడబరచరాదా
నిగిడి శ్రీ వేంకటేశ నీవే యీపె నేలితివి
మొగచాటు వలెనా నీ మోహమునకు గడమా ॥ ఎట్టి ॥

రేకు : 19—479

ప   - - రి | మా పా || ద సా | ని ద ప మ రీ ||
- - ఎ | ట్టి వే || గి ర | కా - - - డ ||

సా రి మ | రీ సా || రి స ని̣ ధ సా | రి మ ప ద ని ద ప మ ||
వు యే - | మ య్యా || - - నీ - - | వు - - - - - - - - ||

రి స రి మ | పా ద స̇ || ద స̇ రి̇ మ̇ | రి̇ స̇ ని ద ||
- - మి - | ట్టి ప డి || ద - య్యా - | మై - నా - ||

పా ప ద | సా రి̇ స̇ ని ద || ప మ ప ద ని ద | ప ద ప మ రీ ||
- మె - | చ్చ వ - - - || ద్వా - - - - - | ని - న్ను - ను || ||ఎట్టి||

చ.   - - రి ర | మా మా || రి మ రి స ని̣ ధ | సా సా ||
- - చ ల | ప రి || వా - - - - - - | డ వు ||

- - రి మ | పా పా || ని ద ప మ రి స | రి మ పా ||
- - చ న | వే ల || యి - - చ్చి - - | తి - వి ||

- - రి స | ని̣ ధ ఫ̣ ధ సా || రీ - మా - | ప మ రి స రీ ||
- - వ ల | వ - - - గ || నా - డే - | నీ - - - వు ||

- - రి మ | ప ద సా ని ద పా || ని ద ప మ రి స | రి మ పా ||
- - వ - | ద్ద - - న - - || రా - - - - - - | - - దా ||

- - ప ద | సా సా || రీ - మా - | రీ సా ||
- - యొ ల | యిం చి || పూ - రి - | వా రి ||

సా పద | స రి మా రి స || ద సా | ని ద పా ||
నిం - - | త - - సే - || య - | వ్రత మా ||

- - ప ద | సా సా || ని ద ప ద | పా పా ||
- - న లు | వం క || నిం - కా - | ని న్ను ||

పా రి మ | ప ద సా ని ద పా || ని ద ప మ ప మ | రి రి సా ||
- న - | మ్మ - - వ - - || ద్గా - - - - - | చె లు లు || ॥ఎట్టి॥

అవతారిక :

ఇందు శ్రీ వేంకటేశ్వరుని మహిమాతిశయములను వర్ణింపుచు, ఆతడు ఎన్నియో వాహనములపై సవారి చేసి ఎందరెందరినో సంరక్షించి వేంకటాద్రిపై భక్తులను రక్షించుటకు వెలసి, పల్లకినెక్కి ఇందిరను పెండ్లాడి ఊరేగుచున్నాడని అయ్యవారు చెప్పుచున్నారు.

రాగ లక్షణం :

మాళవి ప్రసిద్ధములగు ప్రాచీన రక్తి రాగములలో నొకటి. ఇది యిప్పటి వాడుక ప్రకారము 28వ మేళమగు హరికాంభోజి జన్యము. ఇందు త్యాగరాజస్వామివారి రచన యొక్కటి తప్ప ప్రాచీనుల రచనలు కానవచ్చుట లేదు, శృంగార పదములు అసలున్నటు తెలియవచ్చుట లేదు.

ఆరోహణ : స రి గ మ ప మ ద ని స

అవరోహణ : స ని ద ని ప మ గ మ రి స

మాళవి—రూపకం

ఎట్టు నేరిచితివయ్య యిన్ని వాహనములెక్క
గట్టిగా నిందుకే హరి మెచ్చే మయ్యా ॥ పల్లవి ॥

గరుడుని మీద నెక్కి గమనించితివి నాడు
అరుదైన పారిజాత హరణానకు
గరిమతో రథమెక్కి కదలితి వల్లనాడు
సౌరిది బ్రాహ్మణ పడుచుల నుద్ధరించను ॥ ఎట్టు ॥

చక్కగా గుబేరుని పుష్పక మెక్కి కదలితివి
మక్కువ సీతాదేవి మరలించను
తక్కక వాయుజు నెక్కి దాడి వెడలితివి నాడు
చొక్కపు వానరుల పౌజులు చూడను ॥ ఎట్టు ॥

కొట్టగొన నీవు రాతి గుబ్బముసెక్కి తోలితి—
వట్టియెడ నధర్మము నడచగను
మెట్టుక శ్రీ వేంకటాద్రి మీద బల్లకి యెక్కితి—
పిట్టె యిందిర గూడి యేగు పెండ్లి యేగను ॥ ఎట్టు ॥

శృం : 26—105

ప. స స స ని ద ని పా ॥ ప మ గ మ రి సా ॥
ఎ ట్టు నే - - - రి ॥ చి - తి - వ య్య ॥

రి గ మ ప పా ॥ ప మ గ మ రి రి సా ॥
యి న్ని వా - హా ॥ న - ము - లె - క్క ॥

రి గ మ ప పా ॥ ప మ ద ద దా ॥
గ ట్టి గా - నిం ॥ దు కే హా - రి ॥

మ ద ద ని స సా ॥ స ని ద ని పా - - ॥
క డు మె - - చ్చే ॥ మ - - - య్యా - - ॥ ॥ఎట్టు॥

చ. రి గ మ ప పా ॥ ప మ గ మ రి రి సా ॥
గ రు డు - ని ॥ మీ - ద - - నెక్కి ॥

స స స ని ధ ని ధా ॥ ధ ని సా సా ॥
గ మ నిం - - - చి ॥ తి వి నా డు ॥

రి గ మ ప పా ॥ ప మ దా దా ॥
అ రు దై - న ॥ పా రి జా త ॥

ద స స ని ద ని పా ॥ పా ప మ పా - - ॥
హా ర ణా - - - - ॥ - - న కు - - ॥

ప మ ద ని సా || స ని దా నీ సా ||
గ రి మ - తో || ర - థ మె క్క ||

రి గ మా రి ర స స || స ని ద ని పా - - ||
క - ద లి తి వ ల్లి || నా - - - డు - - ||

మ ద ద ని సా స || స ని ద ని ప ప ప ప ||
సౌ రి ది - బ్రా హ్మ || ణ - - - ప డు చు ల ||

ప మ గ మ రి రి || స రి గ మ ప మ ద ని సా ||
ను ద్ధ రిం - చ - || ను - - - - - - - - ||

||ఎట్టు||

అవతారిక :

ఇందు విచిత్రములగు ప్రాపంచిక విషయములను భగవంతుని లీలలతో ఉపమించుచు అయ్యవారు సాధారణమగు జ్ఞానము గల వారికిని సులభముగా అర్థమగునట్లు "ఎండలో కష్ట పడిన వారికి నీడ, చేదు మ్రింగిన వారికి తీపి, కష్టమనుభవించిన వారికి సుఖము, యిట్లే చెడు నెరిగిన వారికి మంచి తెలుసుకొను జ్ఞానము ఆనందము తెలియు''నని ఇతర దైవములను మ్రొక్కి తమయాసలు తీరక జీవులు అటమటించి నప్పుడే శ్రీ వేంకటేశ్వరుడు తన సన్నిధికి వారిని చేర్చుకొని వారికి ముక్తిని ప్రసాదించునని చెప్పుచున్నారు.

మాళవి—ఘుంఫె

ఇందుకొఱకె యిందఱును నిట్లయిరి
కిందుపడి మఱికాని గెలుపెఱుగ రాదు ॥పల్లవి॥

అటమటపు వేడుకల నలయించి మఱికదా
ఘటియించు బరము తటుకన దైవము
ఇటుసేయ నీశ్వరుని కీసుగలదా లేదు
కుటిల మతి గని కాని గుణి గానరాదు ॥ఇందు॥

బెండుపడ నవగతుల బెనగించి మఱికదా
కొండనుచు బర మొసంగును దైవము
బండుసేయగ వారికి బంతమా యటుగాదు
యెండ దాకక నీడ హిత వెఱగరాదు ॥ఇందు॥

మునుప వేల్పుల కెల్ల మ్రొక్కించి మఱికదా
తన భక్తి యొసగు నంతట దైవము
ఘన వేంకటేశునకు గపటమా అటుగాదు
తినక చేదును దీపు తెలియనే రాదు ॥ఇందు॥

ప   రి గ మ ప మ | దా - - - || మ ద ని స ని | ద ని ప ప ప ||
ఇం - దు కొ అ | కే - - - || యిం - ద ఉ ను | ని - ట్ల యి రి ||

మ ద ని స ని | ద ని పా మ || రి గ మ ప మ | గ మ రి సా ||
కిం - దు ప డి | మ ఱి కా ని || గె లు పె రు గ | రా - దు - || ||ఇందు||

చ.   ద ని ప ప మ | గ మ రి రి రి || స స ని̣ ధ̣ ని̣ | స స ని̣ సా ||
అ ట మ ట పు | వే - డు క ల || న ల యిం - చి | మ ఱి క దా ||

రి రి గా మ | ప ప మ గ మ || రి రి గా మ | పా - - - ||
ఘ టి యిం చు | ప ర ము త టు || క న దై వ | ము - - - ||

ప మ దా ని | సా స̇ స̇ స̇ || రి̇ గ̇ మ̇ రి̇ రి̇ | సా ని ద ని ||
ఇ టు సే య | నీ శ్వ రు ని || కీ - సు గ ల | దా - లే దు ||

మ ద నీ̇ ,స స̇ | ని ద ని ప మ || రి గ మ ప మ | గ మ రి సా ||
కు టి ల మ తి | గ ని కా - ని || గు ణి గా -. న | రా - దు - || ||ఇందు||

అవతారిక :

ఇందలి నాయక ముగ్ధ, ఈమె విరహ తాపమును చెలులు స్వామికి నివేదించు చున్నారు. ఈమెకు శ్రీ వేంకటేశ్వరుడగు తన నాయకుని పేరు తలంచినంతనే సిగ్గులు పొడమునట అతని రూపమును చిత్రించుకొని కనుల కద్దుకొని, తలయూచుచు ముద్దిడి, విరహార్తయై కన్నీరు నించునట! ఈమెకు స్వామి నామాంకితములగు ముద్రలు కనబడినంతనే కండ్ల కద్దుకొని భక్తి తత్పరతతో తన్మయురాలగునట. అలమేలు మంగాదేవి ఆనంద పారవశ్యమును అయ్యవారు ఎంతో హృద్యంగా ఈ రచన యందు వర్ణించియున్నారు.

రాగ లక్షణం :

కాంభోజి అతి ప్రాచీనమైన రక్తి రాగములలో నొకటి. ఇది భాషాంగము. 'సనిపదసా' అను సందర్భమున పలుకు కాకలినిషాద స్వరమే ఇందలి భాషాంగ స్వరము. ఈ రాగము ఇప్పటి 28వ మేళమగు హరి కాంభోజి జన్యము. నిజమునకు హరికాంభోజి కన్న ఎంతో ప్రాచీనమైనది కాంభోజి. వెంకటమఖి సంప్రదాయమున చెప్పిన కాంభోజియు క్షేత్రజ్ఞుని పదముల యందలి కాంభోజియు ఒకే విధముగ నున్నవి. తెనుగున గల కొన్ని కావ్యములలో ఈ రాగ ప్రసక్తి గలదు.

16వ శతాబ్దపు, సంగీత సాహిత్య భరత శాస్త్రకోవిదుడును, మహాకవియు, శ్రీకృష్ణదేవరాయల వారి అష్టదిగ్గజములలో నొకడును నగు రామరాజ భూషణుడు తన వసు చరిత్రయను మహాప్రబంధము నందలి ఒక పద్యమున—

> "ఆ జాబిల్లి వెలుంగు వెల్లికల డాయన్ లేక రాకానిశా
> రాజశ్రీ సఖమైన మోమున పటాగ్రంబెత్తి, యెగ్గెత్తియా
> రాజీవానన యేడ్చె, కిన్నర వధూ రాజత్ కరాంభోజ కాం
> భోజీమేళ విపంచికారవ సుధాపూరంబు తోరంబుగన్"

అని కాంభోజి రాగమును, కరుణ, విరహ భావములను వ్యక్తము చేయుటకు చక్కగా ఉపయోగించునని తన యభిప్రాయమును చెప్పినాడు.

కాంభోజి — ఝంపె

ఎటు వంటి మోహామో యింతి కిదిగో నేడు
తటుకున నిను పేర్కొని తనకు తనె సిగ్గు పడు ॥పల్లవి॥

అప్పటి కప్పటికి నీ ముద్రికలు అట్టెకన్నుల నొత్తుకొనును
తప్పకను నీ మాటలే మదిని తలచి తలయూచున్ను
చొప్పడెడు నీ రూపమే వ్రాసుకొ చూచి మ్రొక్కి ముద్దాడును
కప్పిన తమిని తానె కన్నీరు లోలోన నించును ॥ఎటు॥

గ్రక్కున నిన్ను కనుగొంటె కడుతానె పైకొనును
అక్కరతో నిన్ను దగ్గరున్నప్పుడట్టెతా వరగును
చక్కనీ అలమేలు మంగ సరగున శ్రీ వేంకటేశ్వర
చిక్కనీ కౌగిటిలోన చిత్రమే పరవశమౌను ॥ఎటు॥

ప. స రి గా మ | పా ద ని ద || ప ద స ని ద | ప మ గ రి స ||
ఎ టు వం టి | మో హా మో - || యిం తి - కి ది | గో - నే - డు ||

స రి గ మ రి | గ సా స స || స ని ధ ధ ధ | సా స స స ||
త టు కు న ని | ను పే ర్కొ ని || త న కు త నె | సి గ్గు ప డు || ॥ఎటు॥

చ. పా ద ని ద | ప ద ప మ గ || గా మ గ మ ప మ | పా ద సా ||
అ ప్ప ట - | ప్ప టి కి నీ - || ము - - ద్రి క లు | అ ట్టె క ||

ని ద పా ద | ని ద పా - || పా ద ప ద | సా స ని ద ప ||
న్ను ల నొ త్తు | కొ ను చు - || త ప్ప క ను | నీ మా - - ట ||

మ ప ద ని ద | ప మ గ స రి || గా మ పా | పా ద ప ద ||
లే - మ ది ని | త ల చి త ల || యూ చు న్ను | చొ ప్ప డె డు ||

సా రి̇ స రి̇ | రి̇ గ̇ మ̇ గ̇ స̇ రి̇ గ̇ రి̇ మ̇ గ̇ || సా ని ద ప | పా ద మ గ ||
నీ రూ - ప | మే - - - వ్రా - - - సు - || క చూ - చి | మ్రొక్కి ము - ||

పా ద సా | - - - - - || ప ద స̇ రి̇ స | ని ద పా మ ||
ద్దా డు ను | - - - - - - || క - ప్పి న త | మి ని తా నె ||

ప ద సా ని ద | మ ప దా ని ద ప ప || ప మ గా గ రి సా | - - - - ||
క - న్నీ రు - | లో - లో - - - న || నిం - - చు - ను | - - - - || ఎటు ||

అవతారిక :

ఇందలి నాయిక మానవతి, ఖండిత, చతుర. నాయకునితో "నీ కిష్టమైనను లేకున్నను మన పొందులు తప్పవాయెను. (శ్రీ) వేంకటేశ్వరుడా నీ ఎబ్బెట్టు చేష్టలను ఇంకనైనా మాన రాదా? నీ దేహమెల్ల చెమటలతో నిండినది. నన్ను చూచిన నీ సంతసపు పులకలు వెల్లడిగా తెలియవచ్చు చున్నవి. నటనలు చాలించి నాతో సుఖముండరాదా?" అని స్పష్టమగు మాటలతో నాతనిని హెచ్చరించు చున్నది.

కాంభోజి—రూపకం

అందుకేమి దోసమా నే మంతేసి కోపముగాక
నింద వేసుకోనేల నిన్ను జూడరాదా ? ॥పల్లవి॥

చిక్కని నవ్వులు నవ్వి చెక్కులెల్లా జెమరించె
చక్కనివాడ వౌదువు చాలించరాదా
మొక్కలపు మాట లాడి మోవియెల్లా బొక్కెనిదె
మిక్కిలి జాణ వౌదువు మేర నుండరాదా ? ॥అందు॥

తేరకొన నన్ను జూచి దేహమెల్లా బులకించె
తారుకాణలాయ నిక దలగ రాదా
గారవించ జెయివేసి కరగె నీ చిత్తమెల్లా
తేరెదేరె నీ మోహము తెలుసుకోరాదా ? ॥అందు॥

పానుపు మీదికి వచ్చి పక్కన నీ కొప్పు వీడె
మానవింకా బంతములు మన్నించరాదా ?
కోనేటి (శ్రీ) వేంకటేశ కూడితివి నన్ను నిట్టె
మానరాని పొందులాయ మమ్ము మెచ్చరాదా ? ॥అందు॥

రేం : 26—136

ప. స రి గ మ రి గ సా || స ని ఫా ధా సా ||
అం దు కే - - - మి || దో - స మా నే ||

స ని ఫా ధ స రీ || గ స రీ రీ ||
మం - - తే సి కో || ప ము గా క ||

గ మ పా ద ప || ద స ద సా ని దా ||
నిం ద వే సు - || కో - నే - - ల ||

గ మ ప ద ని ద మ ప ద ప || ప మ గా మ గ రీ సా ||
ని న్ను జూ - - - డ - - - || రా - - - - - దా || ||అందు||

మ ప దా ని ద ద ప || ద స ద సా ని దా ||
చి క్క ని న - - - || వ్వు లు న - - వ్వ ||

మ ప దా ని ద పా || మ ప ప ప మ గ మా ||
చె క్కు లె - - ల్లా || జె మ గ - - - చె ||

మ గ పా దా || సా ని ద ప మ ||
చ క్క ని వా || డ వౌ - దు వు ||

గ స రీ గా || మా పా - - ||
వా - లిం చ || రా దా - - ||

మ గ ప ద సా || స రి గ స రి రీ ||
మొ క్క ల - వు || మా - ట లా - డి ||

స రి గ మ గ రి సా || స ద రి స గ రి స ని ద ప ||
మి క్కి లి - - - జా || ణ - - - వౌ - - - దు వు ||

గ మ ప ద సా || స ని దా ని ద పా ప మ గ రి ||
మే ర నుం - డ || రా - - - - - దా - - - || ||అందు||

అవతారిక :

నాయిక ప్రౌఢ. పలుకకనే తన భావములను చెలులకు ఎరిగింపగలజాణ. అనుకూలుడగు యీమె పతి వేంకటనాథుని రాకకు తడబాయ ననితత్తర పడుచు తన చేష్టలయందు బింకమును చూపుచు చెలులను అదలించు చున్న స్వామి యేలు కొనుటయు, వారి సంతోషమును, అయ్యవారు యీ పదము నందు వర్ణించుచున్నారు.

కాంభోజి — త్రిపుట

చెలియ మోహము చూడ రమ్మా
చెలియ మోహము నేడు చెలుల కగ్గలమాయ ॥పల్లవి॥

చిత్త మాతనిమీద చేయి చెలియ మీద
కొత్తైన గమనంబు కొనవేళ్ల మీద
తత్తరపు దాపంబు తను వల్లి మీద
చిత్తరపు గోపంబు ప్రియ సతుల మీద ॥చెలియ॥

అలపులును సొలపులును అంగజుని మీద
తలపంత యెడలేక దైవంబు మీద
పలుకులును బంతములు ప్రాణంబుమీద
తెలుపులును తెగువలును దీమసము మీద ॥చెలియ॥

ఇంపు సొంపులు వేంకటేశ్వరుని మీద
గుంపైన చందురులు కుచయుగము మీద
కెంపు గనుగవ చూపు గిలిగింత మీద
దంపతుల పరిణతులు తమకంబు మీద ॥చెలియ॥

శృం : 4-181

ప. - - ని ద | పా - ద ప ప మ గ || మ పా | దా ని ద ద ప ||
- - చె లి | య - - మో - - - || హ ము | చూ డ - - - ||

ద ప - దా - | సా - - || - - ప ద | సా - ద రి స ని ద ||
ర - - - - | మ్మా - - || - - ఓ - | - - - య - - - ||

ద ప ద ప | దా సా || స రి స | స రి గ మ గ రి గా ||
మ్మా - చె లి | య మో || హా ము - | నే - - - డు - - ||

స స స ద | రి స నీ ద ప || మ ప దా ని ద పా | ప ప మ గ మా ||
చె లు - - | ల - - క - || గ్గ - ల - - - | మా - - - - ||

పా ని ద | పా - ద ప ప మ గ || మ పా | దా ని ద ద ప ||
య చె లి | య - - మో - - - || హ ము | చూ డ - - - ||

చ. - - ప | ప ప మ గ మా || ప పా | దా ని ద ద ప ||
- - చి | త్త - - - మా || త ని | మీ ద - - - ||

ద ప ప ద | సా స స ని ద || ద పా దా - | ని ద దా పా ||
- - చే - | యి చె - - - || లి - య - | మీ - - దా ||

- - ప | ప ప మ గ మా || మ ద ప ప మ గ | మ గ రి సా ||
- - కొ | త్తె - - - న || గ - మ - - - | నం - - బు ||

- - స ప | ప ప మ గ మా || ద ప మ ప దా | పా - - ||
- - కొ న | గో - - - ళ్ల || మీ - - - - | ద - - ||

- - ప | ప ప మ గ మా || పా - | దా ని ద ద ప ||
- - త | త్త - - - ర || పు - | తా పం - - - ||

దా ప ద । సా సా ॥ స ని ప దా - । సా - - ॥
ఋ త ను । వ ల్లి ॥ మీ - - - - । ద - - ॥

- - ద ప । దా సా ॥ స రి స । స రి గ మ గ రి గా ॥
- - చి - । త్త ర ॥ పు - - । కో - - - వం - - ॥

సా స ద । రి స నీ ద ప ॥ మ ప దా ని ద పా । ప ప మ గ మా ॥ పా
ఋ - - । ప్రి - - య - ॥ స తు ల - - - । మీ - - - - ॥ ద ॥చెలియ॥

అవతారిక :

ఇందలి నాయిక ప్రౌఢ. చమత్కారముగా నాయకుని యందు కనబడుచున్న దోషము లను ఎత్తి చూపుచు వాని నెరుగనట్లు మన్నించెదనని మెప్పులు పలుకుచు తన యింటికి వచ్చినదే గొప్పయని భావించి అవకాశమును జార విడిపించుకొనక అతనిని లాలించి, మెప్పించి, ఆనందించుచు చేసెదనని పలుకుచున్నది.

కాంభోజి — రూపకం

ఏల మఱుగున నుండే విటు రా రాదా
మేలిమి విభుడవని మెత్తు నిన్నును ॥పల్లవి॥

జిగి నీ మోవి మీదటి చిల్లర చేతులు చూచి
నగుదుగాని నిన్నెన్నడు దూరను
నిగిడిన నీ మేని నిండు జెమటలు చూచి
తగునందుగాని మరి తమకించను ॥ఏల॥

చెక్కులపై నిండుకొన్న చిన్ని పులకలు చూచి
మొక్కుదుగాని కోపమున దిట్టను
అక్కడనుండి వచ్చిన అసురుసురులు చూచి
చొక్కుదుగాని నిన్ను సొలశాడను ॥ఏల॥

గుట్టుతో నాకె గూడిన గురుతులన్నియు జూచి
యిట్టె పొగడుదుగాని యేమీ నన్ను
అట్టై శ్రీ వేంకటేశ మీఱగ నన్ను నేలితివి
పట్టి పాలారుతుగాని వచ్చిసేయను ॥ఏల॥

రేకు : 19-183

ప. ప ద సా - - ॥ స ని దా ని ద పా ॥
ఏ - ల - - ॥ మ - అ గు న నుం ॥

ని ద ద ప మ గ పా ॥ దా సా ని ద ప మ ॥
డే - - - వి టు రా ॥ రా దా - - - - ॥

ప ద స రీ - ॥ స రి గ మ రి గ ॥
మే - లి మి - ॥ వి భు డ వ ని - ॥

స రి గ సా స ద ॥ రి స ని ద పా ని ద ద ప మ గ ॥
మె - త్తు ని న్ను - ॥ను - - - - - - - - - - - ॥ ॥ఏల॥

చ. - ద ని దా ని ద ద ప ॥ ద దా రి స ని ద పా ॥
- జి గి నీ మో - - - ॥ వి మీ - - - ద టి ॥

- మ ప ని ద ప ప మ గ ॥ మ ప ద ప దా ॥
- చి - ల్ల - ర - చే - ॥ త లు చూ - చి ॥

- గ మ ప ప ద స స ॥ స ని దా ని ద పా ప మ గా ॥
- న గు దు గా - - ని ॥ ని - - న్నె - - న్న - డు ॥

మ గ రీ ప మ గ రి సా ॥ స ఫ ధా సా - - ॥
దూ - - - - - - - ॥ - - ర ను - - ॥

- గ మ ప ద ద ప ॥ దా ని ని ద పా వ ॥
- ని గి డి న నీ - ॥ మే ని నిం - - డు ॥

ప మ గా ప ద స ద ॥ సా - - - - ॥
చె - మ ట లు చూ - ॥ చి - - - - ॥

- స రి గ స రీ ॥ ప మ గ రి సా స స ॥
- త గు నం - దు ॥ గా - - - ని మ రి ॥

స రి గ మ రి గ సా స ద ॥ రి స ని ద పా ని ద ద ప మ గ ॥
త - మ - కిం - - చ - ॥ - - - - - ను - - - - - ॥

ప ద సా - - ॥
ప - ల - - ॥

అవతారిక :

ఇందు "వేదమాతయైన పరాశక్తి నీకు శ్రీ మహాలక్ష్మి. జలధి కన్యయగు అమ్మ వారిని ప్రసాదించి ఆమె హృదయ కమలంబునందు నిన్ను నిలిపినది. ఆ సిరి తన కన్నుల చింతామణులు నీపై కురిపించి నిన్నలరింప చేసి తన అభయ హస్తమున నీ చేయి పట్టుకొన్నది. నిన్ను తన సర్వాంగములతోను ముంచి ఆనందపరచి నీయుర మెక్కినది" అని అయ్యవారు చెప్పు చున్నారు. దేవి ప్రసాదమును చెప్పుచు ఆదిశక్తియే సర్వమునకు మూలమని ఈ రచన యందు అన్నమయ్య సూచించు చున్నట్లున్నది.

రాగ లక్షణం :

శంకరాభరణము ప్రాచీన మేళము. సర్వగమక వరికాదులతోనొప్పుచు అత్యంత మనో హరముగా నుండెడి రక్తి రాగములలో నొకటి. సంపూర్ణ సంపూర్ణము. వెంకటముఖి సంప్ర దాయముననను యిదే విధముగ చెప్పియున్నారు. మేళకర్తల ఆవిర్భావమునకు పూర్వము నుండియే ప్రసిద్ధములగు రాగములలోనిది యొకటి. ప్రస్తుతము వాడుక ప్రకారము 29వ మేళకర్త.

శంకరాభరణం — ఆది

అలుకలు చెల్లవు హరి పురుషోత్తమ
నలి నిందిర నీతో నవ్వినది ॥పల్లవి॥

ఆదిలక్ష్మి మోహన కమలంబున
వేద మాత నిన్ను వేసినది
ఆదెస నీపై నభయహస్తమును
సాదరమున గడు జాచినది ॥అలుకలు॥

సిరి దన కన్నుల చింతామణులను
పోరి నీపై దిగ బోసినది
వరద హస్తమున వలచెయి పట్టుక
అరుదుగ నిను మాటాడించినది ॥అలుకలు॥

జలధి కన్య తన సర్వాంగంబుల
బిలిచి నిన్ను నిటు పెనగినది
అలమేలుమంగ (శ్రీ) వేంకటాధిప నిను రతి-
నెలమి నీ వుర (రం) బెక్కినది ॥అలుకలు॥

శ్రృం : 26-6

ప. - గ మా ప మా గ రి స స । - స రి స నీ । స ధ నీ స స ॥
- అ లు క లు చె - ల్ల వు । - హ రి పు రు । షో - - త్త మ ॥

- స పా మ గా మ రి గ స । స రి గ మ । పా గ రి సా ॥
- న లి నిం - ది ర నీ తో । న - వ్వి న । ది - - - ॥ ॥అలుకలు॥

చ. - ప ప పా ప మ గ । మ రి గ స । రి గ గ ॥
- ఆ ది ల క్ష్మి మో - । హ న క మ । లం బు న ॥

- మ గ మా పా ప ద ప । గ మ పా ప ద నీ । సా - - ॥
- వే - ద మా త ని ను । వే - - సి - న । దీ - - ॥

- స రి గ సా రి గా । మ గ రి స । ద ని స స ॥
- ఆ - దె స నీ పై । అ భ య హ । - స్త ము ను ॥

- మ పా ద నీ స రి గ మ గ రి స ని । ద రి స ని ద ప । ప మ గ రి గ రి సా ॥
- సా - ద ర ము - న - గ - డు - । చా - - - చి న । ది - - - - - - ॥

॥అలుకలు॥

అవతారిక :

ఇందలి నాయిక విరహోత్కంఠిత, ముగ్ధ, దివ్య. ఈమె చెలులతో "ఘనుడైన అతడే నానాయకుడు. వేరెవ్వరు నాకు దిక్కు? ఏలనన్ను కలసి నాడోనమ్మా, నాపైన వలపు లేకున్నదా, కన్నులు వానలాయ, దేహమువత్తియాయ. చిత్తము అలసెను. చెక్కులు చెమరించెను. ప్రాయము బైకొనెను. పోయిన పోనీయని మీరందరు ఊరకున్నారు. ఎవరైన ఆతనికి బోధించరాదా?" అని చెప్పుకొను చున్నది.

శంకరాభరణం—ఝంపె

ఘనుడు దానేకాక కలరా నాకు దిక్కు
అనరమ్మ చెలులార ఆతనితో మీరు ॥పల్లవి॥

చిత్తము నలసెను చెక్కు చెమరించెను
కొత్తగాగ దనరాక కోరి కోరి
వత్తియాయ దేహము వానలాయ గన్నీళ్లు
తత్తరపు బతికేల దయ పుట్టదో ॥ఘనుడు॥

తాలిమెందో దాగెను తలపోత రేగెను
ఆలకించి తన అడియాసల జిక్కి
తీలుపడె నూరుపులు దిష్టమాయ వెరగులు
యీలాగు నన్ను మన్నించే దిక నెన్నడో ॥ఘనుడు॥

పాయము బైకొనెను భావము దాకొనెను
ఆయముతో నన్నుగూడి అంటగాను
యీ యెడ శ్రీవేంకటేశు డింత సేసి నన్నుగూడె
పోయిన బోనీ కెవ్వరు బోధించరో ॥ఘనుడు॥

శృం ; 26-108

ప. గ మ ద పా మ । గా - రి సా - ని స ॥ ధ ని స రి స । రి మ గా రి ॥
ఘ ను డు తా - । నే - - కా - - క ॥ క ల రా - - । నా కు ది క్కు ॥

గ మ ప ద ప । ప ద ని సా స ని ॥ ద ప మ గ రి । ప మ గ రి సా - ॥
అ న ర - మ్మ । చె - లు లా ర - ॥ ఆ త ని తో - । మీ - - - రు - ॥ఘనుడు॥

చ. గ మ ప ద ని ప । ద ప మ గా ॥
చి త్త ము - - - । న ల సె ను ॥

మ ద ప పా - మ । గ మ రి రి సా ॥
చె క్కు చె మ - - । రిం - - చె ను ॥

స స ని ధ ని సా స ని । స రి గ మ గ మ ॥
కొ త్త - గా - - గ - । ద - న రా - క ॥

గ రి గ మ పా - మ । పా - - - ॥
కో - - రి కో - - । రి - - - ॥

స స ని ద ని పా । ద ప మ గ మ పా ॥
వ త్తి - యా - య । దే - - - హ ము ॥

స స ని స రి గ మ గ రి । స ని ద ని సా ॥
వా న - లా - - - యె - । క - - న్ని ళ్లు ॥

ప ప ప గ రి స ని । స ద నీ సా స ॥
త త్త ర పు - - - । బ - తి కే ల ॥

గ మ ప ద మ ప గ మ రి గ । స రి ప మ గ రి సా ॥
ద య పు - - - ట్ట - దో - । - - - - - - - - ॥ ॥ఘనుడు॥

అవతారిక :

ఇందలి నాయిక ముగ్ధ, ప్రేమోత్కంఠిత. ఈమెకు నాధుని యందు గల మక్కువ చెప్పుకొనుచు, "నిన్ను తప్పుపట్ట తగదు నీ గుణములు తెలిసియు అలమేలుమంగ నగునేను నీ ప్రేమ దాక్షిణ్యమును అర్థించి నీకు ఊడిగములు చేసి సంతోషపరచుటకు ప్రయత్నించు చుంటిని. ఏది యెట్లైనను నీ దయవచ్చి నీవేలవలెగాదా" అని దక్షిణ నాయకుడగు నాతని గుణము లను చెప్పుచు శ్రీ వేంకటేశ్వరుని కృపకు పాత్రురాలగు చున్నది.

రాగ లక్షణం :

కురంజి ప్రాచీన రక్తిరాగములలో నొకటి. ఇది ధైవతాంత్యములగు రాగముల యందలిది. ఇదు 'ని స రి గ మ ప', 'ద ప మ గ రి స ని' అనునవి ఆరోహణావరోహణములుగా చెప్పబడి యున్నను క్రింది పంచమమును, 'స ని నీ ధ' అని పట్టుట వాడుక యందుగలదు. దీనిని నవరోజు రాగముతో వేరు పరచుట లక్ష్య జ్ఞానము గలవారి నుండి తెలుసు కొనవలసి యుండును. ఇది యిప్పటి వాడుక ప్రకారము 29వ మేళమగు శంకరాభరణ జన్యము. ప్రయోగ ములు, స్వర సందర్భములు, గమక వరికాదులు మాత్రమే రాగములను గుర్తించుటకు ఆధారము లుగా నుండెడి రోజులలో, జనించినవియైన కొన్ని రక్తిరాగములకు ఆధారములు అందలి ప్రాచీన రచనలు మాత్రమే!

కురంజి — రూపకం

ఎప్పటి వాడవె కావా యెరుగుదుము
తప్పులు పట్టగ నిన్ను దగదయ్యమాకును ॥పల్లవి॥

చనవు సేసుక నే నీసరి నిలుచుందుగాక
మనసిచ్చి నీవు నాతో మాటలాడేవా
వనిత లిదెరగరు వడి వేగె కోనందురు
అనుమానమెల్ల బాసె నంపవయ్య మమ్మును ॥ఎప్పటి॥

వూరకైనా నేనే వట్టి వూడిగాలు సేతు గాక
మేరతో నీవు గొంతైన మెచ్చ బొయ్యేవా
నేరమెల్ల దీర నేడునిన్ను ముదలకించితి
ఘోర నోప నీతోను ఘోవయ్య చాలును ॥ఎప్పటి॥

నంటున నీతో నేనే నవ్వులు నవ్వుదు గాక
జంటయై నీ వట్టె సరసము లాడేవా
అంటిని శ్రీ వేంకటేశ అలమేలుమంగ నేను
యింటికి వచ్చి కూడితి వేల నయ్యనన్నునూ ॥ఎప్పటి॥

ప. రి రి మ గా సా ॥ ని స గ రి స ని నీ ని ఫ ॥
ఎ ప్ప - టి వా ॥ డ - పు - కా - - వా - ॥

ఫా స ని స రి రి స ॥ గ మ ప ప ద పా మ ॥
యె రు - గు దు ము - ॥ త - ప్పు లు ప - - ॥

ప మ మ గ మ గా రి గ రి రి స ॥ స ని సా మ గ గ రి ॥
ట్ట - గ - ని - - న్ను - - - ॥ త గ ద - - య్యా - ॥

స ని సా సా ॥ - - - - - - ॥
మా - కు ను ॥ - - - - - - ॥ ॥ఎప్పటి॥

చ. స స స ని స గ రి ॥ రి స స ని నీ ని ఫ ॥
నం టు న నీ - - - ॥ తో - నే - - నే - ॥

ఫా - ని సా స రి స రి గ స ॥ రి రి మ గ గ రి సా ॥
న - - వ్వు లు - న - - - ॥ వ్వు దు గా - - - క ॥

సా పా - మ గా మ ప ॥ గా మ రి గ మ ప ప ॥
జం టై - - నీ - - ॥ వ ట్టె - స ర స ము ॥

మా ప ద పా ॥ మా మ మ మా ॥
లా డే - వా ॥ అం టి ని శ్రీ ॥

మ ద పా ప ప మ గ మా || రి రి మ గ గ రి ||
వెం - క శే - - - శ || అల మే - లు మం ||

స ని స రి గ స రి || సా సా స ని స ధ ||
గ ను సే - - - ను || యిం టి కి - వ చ్చి ||

ప మ గా మ ప మ గ ప మ || గ ప మ గ రి మ గ రి సా ||
కూ - డి తి వి ప - ల - || న - య్యా - న - న్ను - ను || ॥ఎప్పటి॥

అవతారిక :

ఈ పదము నందలి నాయికా నాయకులను చూచి ఆనందించుచున్న చెలికత్తెలు "మీ యిరువురికి సరి తూగుచున్నది. మీ జాణతనములు చాలించి యెడ మాటలు కట్టిపెట్టుడు. మంకు తనములు మానితే విరహమునందలి మన్మథుని ములుకులు విరులుగానే మారును. మనసులు కలసియున్నప్పుడు చిలుకల పలుకులును ఇంపగును. సరసములు చెల్లితే జంకించుటలు కూడ ఆనందమునే యిచ్చును. ఇంక అలుకలు మాని మీరిద్దరు సంతోషమున నుండరే" యని చెప్పుచు ఆనంద నిలయ వాసుడగు శ్రీ వేంకటేశ్వరుని, అమ్మవారిని కొనియాడు చున్నారు.

కురంజి — త్రిపుట

అతడిదె నీవిదె అన్నిటాను జాణలు
యేతుల నింకానేలే యెడ మాటలు ॥పల్లవి॥

అంకెకు రా నేరిచితే అలుకలైనా సుఖమే
మంకుదనా లుడిగిన మానినులకు
సంకె దీరితే మరుని శరములెల్లా విరులే
యింకనైనా మామాట లియ్యకొనరే ॥అతడిదె॥

విన నేరిచిన జాలు విరహమైనా సుఖమే
మనసు దెలిసినట్టి మగువలకు
చెనకి లాలించితేను చిలుకలు మాటలాడు
చలములు మాని యిక సమ్మతించరే ॥అతడిదె॥

సరసము నేరిచితే జంకెనలైనా సుఖమే
తరి తీపు లెరిగిన తరుణులకు
యిరవై శ్రీ వేంకటేశుడిదివో నిన్నిటగూడె
యెరపులు మరి యేల యెనసుండరే ॥అతడిదె॥

ప. - - మ గ | సా - ని సా - ని || సా రి గ సా | రి రీ ||
- - అ త | డి - - దే - - || నీ - - - | వి దే ||

- - మ గ | మా పా - మ || గా - | గ మ గా రి గ రీ ||
- - అ - | న్ని టా - - || ను - | జా - - ణ - - ||

సా స | సా సా || స ని ని ధ | నీ సా ||
లు యే | తు ల || నిం - కా - | నే తే ||

- - స | పా ప ప మ గ || గ రి రి మ రీ | సా సా ||
- - యె | డ మా - - - || ట - - - - - | లు - || ||అతడిదే||

చ. - - ని | సా సా || - - ని స | రీ గ రి స ని సా ||
- - అం | కె కు || - - రా - | నే - - - - ర్చు ||

రీ ధ ని | స రి గ స || స రి రి | మ గ సా ||
తే అ లు | క - లై - || నా - - | సు ఖ మే ||

సా మ గ | సా - ని సా - రి || గ సా | రి రి గా ||
- మం - | కు - - ద - - || నా - | లు డి గి ||

మా గ మ | పా ప ప మ గ || గా మ గ మ రి | రి రీ ||
న మా గ | ని ను - - - || ల - - - - - | గా - ||

- - స | సా సా || ని స రి స | రి రి గ స ||
- - సం | కె ధీ || రి - తే - | షు ర్గు ని - ||

రీ స ప | ప ప మ గ గా మ రి || గ రి ప మ గ రి | స స సా ||
- శ ర | ము - - - లె - - || ల్లా - - - - - | వి రు తే ||

- - స | పా ప ప మ గ || గ ప మ గ మ రి | గా మా ||
- - యిం | క నై - - - || నా - - - - - | మా మా ||

పా గ | మా మ ద పా || ప ప మ గ మ | పా గ రి || సా
ట లి | య్యా కొ - - || న - - - - | శే - - || - ॥అతడిదే॥

అవతారిక ;

ఇందు అలమేలు మంగతో అలరియున్న వేంకటనాథుని సన్నిహిత వర్తులైన చెలులు "ఈతనికి కప్పురపు కాపు పెట్టిన సొగసు. పాలకడలి యందు పవ్వళింపగా నంటిన మేలి మీగడ తరకలవలె కానవచ్చు చున్నది. పుణుగు జవ్వాదులు 'వ్రేపల్లె యందు రాసక్రీడలలో ఈతడు గడపిన రాత్రుల చీకటులా? అనుసట్లున్నవి. అలమేలు మంగనురము నందు ధరించిన ఈతడు నిలువెల్ల సిరులతో కనబడు చున్నాడు. వీరి సొగసులిట్లుండక వేరెట్లుండును?,, అని తమలో తాము ఆనందించుచున్నారు. ఇది పెద తిరుమలాచార్యుల వారి రచన.

రాగ లక్షణం :

ప్రాచీన రాగములకు ఆరోహణావరోహణములు అంత నిర్దుష్టముగా కనబడవు. అట్టి రాగములలో శుద్ధవసంత మొకటి. దీనిని ఇప్పటి వాడుక యందు గల మేళ కర్తలలో 29వ దగు శంకరాభరణ జన్యముగా చెప్పియున్నారు. కాని శంకరాభరణము నుండి దీనిని వేరు చేయుట కొంచెము కష్టసాధ్యమే! ఇతరుల రచనలు యీ రాగము నందు కాన వచ్చుటలేదు. బహుశః శంకరాభరణము నుండి దీనిని విడదీయుట అనావశ్యము, అసాధ్యము అని యితర వాగ్గేయకారులు తలచి వుండవచ్చునని తోచుచున్నది, వక్రములగు కొన్ని దాటు స్వర ప్రయోగములను గమనించి రాగ భావమును పోషించు కొనవలెను. స రి గ మ ప ద ని స | స ని ద మ ప మ గ రి స అనునవి ఆరోహణావరోహణములు.

శుద్ధ వసంతం—రూపకం

ఎన్నిమహిమల వాడే యీ దేవుడు
కన్నుల పండువ లెల్లా గదిసి నట్లుండెను ॥పల్లవి॥

పోలింప కప్పుర కాపు పురుషోత్తమునికి
యేలీలనుండునని యెంచి చూచితే
పాల జలనిధిలోన బవ్వళింపగా మేన
మేలిమి మీగడంటిన మెలుపుతో నుండెను ॥ఎన్ని॥

తట్టు పుణుగు కాపుదైవ శిఖామణికి
యెట్టుండెనని మఱి యెంచి చూచితే
చిట్టకాన రేపల్లెలో జేసిన రాస క్రీడల
నట్టే రాత్రులు మేన నంటి నట్టుండెను ॥ఎన్ని॥

అలమేల్మంగతోడనట్టె సొమ్ము ధరించగా
యెలమి శ్రీ వేంకటేశు నెంచి చూచితే
కలిమిగల యీ కాంత కౌగిట బెనగగాను
నిలువెల్లా సిరులయి నిండినయట్లుండెనూ ॥ఎన్ని॥

శృం : 23–507

ప. - స ‌। ని ద ద మ ॥ ద ప । మ గ గ రి ॥
- ఎ । న్ని మ హి మ ॥ లు - । గ ల వా - ॥

సా । - - సా ॥ ధ ని । స ని సా ॥
డే । - - ఈ ॥ దే - । - వు డు ॥

- స । రి గ మ గ ॥ రి రి । గ మ పా ॥
- క । న్ను ల వం - ॥ డు వ । లె - ల్ల ॥

- గ । మ ప ద ని సా ॥ స రి ని స । ద ని ప ద మ ప ద ని ॥
- క । ద సి న - - ॥ ట్టుం - - - । డె - - - ను - - - ॥ ॥ఎన్ని॥

చ. - గ । గా మ గ ॥ రి గ । రి సా స ॥
- పో । లిం ప - ॥ క ప్పు । ర కా పు ॥

ధ ని । సా - రి గ స ॥ రి గ । మా - - ॥
వు రు । షో - - త్త - ॥ ము ని । కి - - ॥

- గ । మపాప ॥ దమ । పగమా ॥
- ఏ । - లీ ల ॥ నుం - । డునని ॥

పగ । మ రి గ స ॥ రీ । గ మ పా ॥
ఎంచి । చిచూ - చి ॥ తే । - - - ॥

- పద । ని స రి స ॥ రీ । గ మ గా ॥
- ప్లా - । ల జ ల - ॥ ధి । లో - - ॥

గ మ గ । రి గ రి సా ॥ స ద ని । సా - - ॥
ప - వ్వ । శిం - - ప ॥ మే - - । న - - ॥

- స । స ని స రి గ మ ॥ గ రి స ని । ద మ పా ॥
- మే । లిమి - - మీ - ॥ గ - డం - । - టి న ॥

మ ప ద ని । స ని ద మ పా ॥ ప మ మ గ । గ రి స రి గ మ ప ద ॥ ని
మె - - - । లు - పు - తో ॥ నుం - - - । డె - ను - - - - - ॥ - ॥ఎన్ని॥

అవతారిక :

వేంకటగిరినాధుడు తొల్లి రక్షించిన భక్తుల చరిత్రలను కొన్నిటిని చెప్పుకొనుచు, ఆ స్వామిని అనంతుడవని కీర్తించుచు, నీవు ఎదుటి నిధానమవై యున్నను తెలిసికొని జీవులు కొలువ వలెనుగదా యను భావమును, అన్నమయ్యవారు వ్యక్తపరచు చున్నారు. ఇందు అయ్యవారు ఉదహరించిన భక్తుల చరిత్రలు యిప్పుడు ప్రచారమునందు ఉన్నట్లు తోచదు.

శుద్ధ వసంతం—ఆది

ఎదుటి నిధానమవెటు చూచిన నీ
వదె వేంకటగిరి యనంతుడా ॥పల్లవి॥

సొగిసి భాద్రపద శుద్ధ చతుర్దశి
తగువేడుక నిందరు గొలువ
పగటు సంపదలు బహుళ మొసగు నీ
వగు వేంకగగిరి యనంతుడా ॥ఎదుటి॥

తొలుత సుశీలకు దుశ్శీలవలన
వెలయ సంపదల విముఖుడవై
వలెనిన కొలిచిన వడిగాచిన మా
యల వేంకటగిరి యనంతుడా ॥ఎదుటి॥

కరుణ గాచితివి కౌండిన్యునిమును
పరగిన వృద్ధ బ్రాహ్మణుడవై
దొరవులు మావులు ధృవముగ గాచిన
హరి వేంకటగిరి యనంతుడా ॥ఎదుటి॥

అ : 11(2)–132

ప. స స ని̣ ని̣ సా రి స | రి గ మ గ | రి రి స ని̣ ||
ఎ దు టి ని ధా న ము | వె టు చూ - | వి న నీ - ||

స రి రి స రి గ గ రి | మ గా రి | సా - - ||
వ ది వేం - క ట గి రి | య నం తు | డా - - ||

రీ గా మ ప ద ద | మ గా రి | సా - - ||
ఓ వేం క ట గి రి | య నం తు | డా - - || ॥ఎదుటి॥

చ. మ గ మ ప ప ద ద ద | ప ద ని స | దా ద మ ||
సొా గి సి భా - ద్ర ప ద | శు - ద్ధ చ | తు ర్ద శి ||

మ ప ప ద మ మ గ గ | రి స రి మ | గా - - ||
త గు వే - డు క నిం - | ద రు గో లు | వ - - ||

గ మ ప ప ద ద ద ద | ప ద ని స | స ని స స ||
ప గ టు సం - ప ద లు | బ హు ళ ము | స గు ని ధి ||

రి గ మ గ రి రి స ని | ద ద ని ని | సా - - ||
వ గు వేం - క ట గి రి | య నం - తు | డా - - ||

రీ గా మ ప ద ద | మ గా రి | సా - - ||
ఓ వేం క ట గి రి | య నం తు | డా - - || ॥ఎదుటి॥

అవతారిక :

"ఎన్ని చదివినను, ఇతరుల అనుభవములు చూచినను, పుట్టుట గిట్టుటల యందు గల సుఖదుఃఖములను తెలుసుకొనినను వైరాగ్యము మనసునందు నాటదు. ఆసలుడుగవు, భ్రమలు తొలగవు. తనలో గల దైవమునే తెలియరు, నీ కొరకై వెదకు చుందురు. నీవే యెదుటి నిధానమవై యున్నావు. ఇకనైనను నీ యందు లగ్నమనస్కులమై యుండగలమేమో లేదో !" అను భావమును అన్నమయ్య వారు యీ రచన యందు చెప్పుకొన్నారు.

శుద్ధ వసంతం — ఆది

ఏమని చెప్పేద నిటమీద హరీ
శ్రీమంతుడ నిను జేరితి మిది వో		పల్లవి॥

వినుచున్నారము వెనుకటి పాట్లు
కనుచున్నారము కలగేటి వారల
దినదిన భావము తెలిసీ దెలియదు
మనసున భయ మిసు మంతయు లేదు		॥ఏమని॥

భువి నెరుగుదుమిదె పుట్టెడిదెసలను
తవిలి మరణములు దలచెదమట్లనె
వివరపు టాసలు విడిచీ విడువవు
నవమగు విరక్తి నాటదు వోయి		॥ఏమని॥

చదివెదమిదివో సకల శాస్త్రములు
వెదకెద మిదె శ్రీ వేంకటేశనిను
మదిలో నుండగ మరచి వుంటి మిదె
యెదుట గంటిమిక యేలాపనులు		॥ఏమని॥

ప.　గ మ ప మ గా గ రి | గ రి స ని̣ | ధ̣ ని̣ సా ||
ఏ - మ ని చె ప్పె ద | ని ట మీ - | ద హా రీ ||

స రి గ̇ మ ప ద ని స̇ | స̇ ని ద మ | ప మ గ రి ||
శ్రీ - మం - తు డ ని ను | జే - రి తి | మి ది వో - || ॥ఏమని॥

చ.　స రి గ గ గ మ ప ప | గ మ ప ప | ద ని సా ||
వి ను చు - న్నా - ర ము | వె ను క టి | పా - ట్లు ||

ని ని స̇ స̇ రీ̇ రి̇ స̇ | రి̇ గ̇ మ̇ గ̇ | రి̇ రి̇ స̇ స̇ ||
క ను చు - న్నా ర ము | క ల గె టి | వా - ర ల ||

ని ని స̇ స̇ స̇ గ̇ రీ̇ స̇ స̇ | ని ని స̇ ద | ని ని స̇ స̇ ||
ది న ది న భా - - వ ము | తె లి సీ - | తె లి య దు ||

స రి గ మ ప ద ని స̇ | స̇ ని ద మ | ప మ గ రి ||
మ న సు న భ య మి సు | మం - త య్యు | తే - దు - || ॥ఏమని॥

అవతారిక :

ఇందు నాయకుని గుణములను స్వభావమును తెలిసినదగు నాయిక స్వామి "మీ గుణములు మాకిదివరకే తెలుసును. అన్నియు తెలిసే నిన్ను వలచి యున్నాము. నీ నవ్వులు నీ పలుకులు నీ చేతలు నీ చూపులకు ముందు; మేము చేయుపనులు మా మాటలు మా కోపములు ఎక్కువా? ఎందరు యెట్టి బుద్ధి చెప్పినా చనవిచ్చి సందిట నుంచుకొన్న నీ కౌగిటి పలుబడిని మరువ కలమా? నీతో పొందులు తప్ప నిందలు వేయగలమా?" అని నాయకుని అనురాగమునకు మురియుచు అతని దక్షిణ నాయకత్వమును నాయిక కొనియాడు చున్నది.

రాగ లక్షణం :

ఆరభి ప్రాచీన ఘనరాగములలో నొకటి. ఇందు శృంగార రసమునకు తావున్నదా అనిపించు రాగ స్వరూపము నేడు మనకు కనబడుచున్నది. ఇప్పటి వాడుక ప్రకారము ఇది 29వ మేళమగు శంకరాభరణ జన్యము. స రి మ ప ద స । స ని ద ప మ గ రి స అనునవి ఆరోహణావరోహణములు. ఇందు పూర్వాచార్యుల రచనలు అనేకము కనబడుచున్నవి. మతభేదములు లేక ఒకే విధమగు స్వరూపము కలిగియున్న ప్రాచీనరాగములలో నిది యొకటి.

ఆరభి — త్రిపుట

తొల్లి నేమెరుగుదుము తోడి బడ నీ సుద్దులు
కల్లగాదు నిన్నప్పటి గరిసించ నేటికి ॥పల్లవి॥

యేతున నీవాడే మాటలిన్నియును డెల్లివచ్చె
యీతల మాకోపమిక నెందుకెక్కును
జాతితో నీ నవ్వేనవ్వు సరివచ్చె మామీదను
నీతి చెప్పి పెనగగ నీతో నేల ఇకను ॥తొల్లి॥

పట్టిన నీ చలములు పంతములకెల్లా నెక్కె
ఇట్టే నే వేడుకొనిన నేడకెక్కును
రట్టు సేసే నీవుద్దండాలిట్టే ఇంతటానిండె
నెట్టుకొని భాషడుగ నీతో నేల ఇకను ॥తొల్లి॥

కందువ నీకూటమి కౌగిటికి గురుతాయ
యిందరు జెప్పే బుద్ధులేడ కెక్కను
సందిట శ్రీవేంకటేశ చనవిచ్చి కూడితివి
నిందలు వేయును నాడ నీతోనేల ఇకను ॥తొల్లి॥

రేకు: 19-535

ప. - - రి | సా సా || స స ని ధ | రి స రీ ||
- - తొ | ల్లి నే || మె రు - - | గు దు ము ||

- - రి మ | ప ప పా || ద ప మా - గ | రి రి సా ||
- - తొ డి | బ డ నీ || సు - - - - | ద్దు - లు ||

- - ద | పా ద ప మ గ || రి ద ప | దా స స ||
- - క | ల్లా గా - - - || దు ని - | న్న ప్ప టి ||

స ని ద రి | స ని ద ద ప || మ ప ద స ద ప | మ గ రి రి ||
గ - రి - | సిం - చ - - || నే - - - - - | టి - - కి || ॥తొల్లి॥

చ - - ద | పా పా || పా - | ద ప మ గ రీ ||
- - కం | దు వ || నీ - | కూ - - - ట ||

సా రి | స స సా || స స ని ధ | రి స రీ ||
మి కౌ | గి టి కి || గు రు - - | తా - య ||

- - రి | మ గ రి స రీ || రి మ పా | ప ద పా ||
- - యిం | ద - - - రు || చె - ప్పే | బు - ద్ధు ||

మ ప ద రి స ని | ద ద పా || ద ప మ గ రి మ | పా - - ||
లే - డ - - - | కె - - || కుగ్గ - - - - - | ను - - ||

- - స | స ని ద రి స || రి రి మ గ | రి స రీ ||
- - సం | ది - టశ్రీ - || వేం క - - | టే - శ ||

- - స రి | మ గ రి పా || స ని ద ద | సా సా ||
- - చ న | వి - - చ్చి || కూ - డి - | తి వి ||

- - ద | పా ద ప మ గ || రి ద ప | దా సా ||
- - నిం | ద లు - - - || వే యు దు | నా డ ||

స ని ద రి | స ని ద ద ప || మ ప ద స ద ప | మ గ రి రి ||
నీ - తో - | నే - - ల - || ఇ - క - - - | ను - - - ||

సా రి | సా సా ||
- తా | ల్లి నే ||

అవతారిక :

"స్త్రీవుయెంత వలచినను ఆతనిని రట్టుసేయదగునా? దొరతనపుమగవాడు దొడ్డతనమును అలుసుగా భావించి సిగ్గులు విడిచి పైకొని పరవశమును చూపదగునా? నీ చేతలకు ఆతనిని చూచి అందరునవ్వు చున్నారు." అని చెలి నాయికను మందలించుచున్నది.

రాగ లక్షణం :

పూర్వగౌళ ప్రాచీన రాగములలో నొకటి. కాని శంకరాభరణ జన్యమైనను, సంచార సందర్భములలో ఇతర రాగములలో కలసి పోవుచుండుట వలననేమో ఇది ప్రచారము నుండి జరిగిపోయినదని తోచుచున్నది. ఇట్లే కొన్ని ప్రాచీన రాగముల యందు రసవంతములగు రచనలు రాగస్వరూపమును కనబరచుటకు లేకుండుట వలన ఆరాగము లిప్పుడు వాడుకయందు లేకుండ పోయినవి. ఇది యిప్పటి వాడుకప్రకారము 29వ మేళమగు శంకరాభరణ జన్యము.

ఆరోహణ : స గ రి గ స రి మ ప ద ని స

అవరోహణ : సఁ ని ద ప మ గ రి స

పూర్వగౌళ — త్రిపుట

నలువంక సతులెల్ల నవ్వేరాతని
యెలమి నింతేసి బాయిట వేయదగునా ॥పల్లవి॥

ఘనుడైన మగవాని గాంత లెంతవలచిన
చెనకి కడు బచ్చిగ జేయదగునా
పెనగుచు నాతడు తప్పించుకొనగానే నీవు
కనుపట్ట మోవిమీద గంటి సేయదగునా ॥నలు॥

దొరతనపు విభుని దొయ్యాలులెంత మీఱిన
సిరుల గొల్వున గాకు సేయదగునా
పొరసియాతడు నిన్ను బొమ్మల జంకించ గానే
తొరలించి సంగడి పొందులు చూపదగునా ॥నలు॥

శ్రీ వేంకటేశ్వరుని జెలులెంతా సోద్యమైన
సేవసేసి సిగ్గువడ చేయదగునా
యీవల నాతడు నిన్ను నెనసి మెప్పించగానే
ఆవటపు రతులను అలయించదగునా ||నలు||

శృం: 19–141

ప. - - స రి | గ స రీ || స సా - ధ | సా సా ||
- - న లు | వం - క || స తు - - | లె ల్ల ||

- - స రి | మ ప ద పా || ప ద నీ స రి స | స ని ద ప ప మ గ రి ||
- - న - | వ్వే - - - || రా - - - - - | త - - - ని - - - ||

- గ స | రి మ పా పా ద ప మా || ప ద ప | ప ద ని సా ||
- - - | యె ల మి నిం - - - || తే - - | సి - - జా ||

స స రి గ | స రి సా || ప ద ని స రి స | స ని ద ప ప మ గ రి ||
యి ట - - | వే - య || త - గు - - - | నా - - - - - - - ||

గ స స రి | గ స రీ ||
- - న లు | వం - క ||

చ. - - ప ప | పా పా || మ గ స రి గ | స రి సా ||
- - ఘ ను | డై న || మ - గ - - | వా - ని ||

- - స ద | ప మ ద ని స || స రి గ స | రి రి మా ||
- - కాం - | త - - లెం - || త - - - | వ ల చి ||

పా స రి | మ ప ద ద ప || ప ప మ గ గ రి | గ స రీ ||
న చె న | కి - - క డు || ప - - - చ్చి - | గ - - ||

- - రి మ | ప ద ని స ద ప || పా ద ప మా | పా - - ||
- - చే - | య - - - త - || గు - - - | నా - - ||

- - ṡ ద | ప మ దా ని స̇ || స̇ రి̇ గ̇ స̇ | రీ రీ ||
- - పె న | గు - - చు - || నా - - - | త డు ||

- - స̇ రి̇ | ప̇ మ గా గ̇ రి̇ గా || స̇ సా | స̇ ద నీ సా ||
- - త - | ప్పిం - - చు - కొ || న గా | నే - - నీ ||

సా రి మ | పా పా ద ప మా || ప ద ప | ప ద నీ సా ||
పు క ను | ప ట్టి - - - || మో - వి | మీ - - ద ||

- - స̇ రి̇ | గ̇ స̇ రి̇ స̇ || ప ద ని స̇ రి̇ స̇ | స̇ ని ద ప ప మ గ రి ||
- - గం - | టి - సే - || య - - - - - | ద - - - గు - - - ||

గ స స రి | గ స రీ ||
నా - న లు | వం - క ||

అవతారిక :

ఇతర దేవేరులతో ముచ్చటించుచున్న శ్రీ వేంకటేశ్వరుని చూచిన చెలులు "దక్షిణ నాయకుడవైన నీవు ఒక్కొక్కరితోను ఒద్దికగా చనవులు చూపుచు వారిని లాలించి, ఆదరించి అనుభవించి ఆనందిపజేయుచున్న విధములు చూడ చూడ మాకు వింతలగు చున్నవయ్యా!" యని స్వామిని కొనియాడుచున్నారు.

రాగ లక్షణం :

నీలాంబరి ప్రాచీన రక్తిరాగములలో నొకటి. ఇది యిప్పటి వాడుక ప్రకారము ఇరువది తొమ్మిదవ మేళమగు ధీర శంకరాభరణ జన్యము. 'ప ని ద ని ప' అను ప్రయోగమున కైశికి నిషాదము పలుకు చున్నది. అదియే భాషాంగ స్వరము. కొందరు లక్షణ కారులు దీనిని 28వ మేళమగు హరి కాంభోజి జన్యమనియు చెప్పియున్నారు. అది న్యాయము కాదు. ఇందు కాకలి నిషాద ప్రయోగము ప్రధానముగానుండి సకృత్తుగా కైశికి నిషాదము పలుకుచుండుట వలన ఇది 29వ మేళకర్త జన్యమనుటయే ఉచితముగా తోచుచున్నది. విలంబ కాలమున దీర్ఘములగు స్వరములను ఒదుగులతో పలికించు కొనుచు ప్రస్తరించినప్పుడే యీరాగ చ్ఛాయలు ఒప్పి నిండుదనము నిచ్చు చున్నది. స రి గ మ ప ద ప ని స । స ని ద ని ప మ గ రి గ స అనునవి ఆరోహణావరోహణములు. కొన్ని ప్రాచీన రాగములు ఆరోహణావరోహణ ములపైనను జనక రాగములపైనను అంతగా ఆధార పడక కొన్ని స్వతంత్రములగు సంచార సందర్భములు కలిగి శోభించుచుండుట కర్నాటక సంగీతమునందు పరిపాటి. బేగడ, నీలాంబరి, ఆనందభైరవి, అఠాణా, దేవగాంధారి మొదలగు రాగములు ఇటువంటికోవకు చెందినవి.

నీలాంబరి—త్రిపుట

ఎంతవేడుకో నీకు యీాపె మీదను
వింతలెల్లా జూచి మాకు వెరగయ్యీనిపుడు ॥పల్లవి॥

ప్రియ (ప్రేమ)మున నీ తోడ ప్రియురాలు మాటాడగ
ఆముకొని వినేవు నీ వప్పట నుండి
గోమున నే పొద్దు నీకు గొలువులు సేయగాను
భామట్టనుండి యిట్టె సంతోసించేవు ॥ఎంత॥

అప్పటికిని బాగాలిచ్చి ఆకు మడిచియ్యగాను
వుప్పతిల్లు గళలతో నుబ్బేవు నీవు
చిప్పిలగ నిన్ను జూచి సెలవుల నవ్వగాను
చెప్పరాని తమకాన జిమ్మిరేగేవు ॥ఎంత॥

నేరుపు లెల్లా మెరసి నీకు బాదా లొత్తగాను
బోరున నీ నిలువెల్ల బులకించేవు
యీరీతి శ్రీవేంకటేశ యేలితివి నీదేవుల
గారవపు రతులను గడు జొక్కేవు ॥ఎంత॥

శ్రు : 24-10

ప. - - గ మ | పా ప ప మ గ || గా రి గా - | మ గ గ రి గా ||
- - ఎం - | త వే - - - || డు - కో - | నీ - - - కు ||

సా స | సా స ని ధ ని || సా రి గా మ | పా - గ మా ||
- యీా | పె మీ - - - || ద - - - | ను - - - ||

మా గ మ | పా ప ద నీ || సా స ని | దా నీ ||
- విం - | త తె - - || ల్ల చూ - | చి మా ||

పా గ మ | పా ని ద దా ని ప || ప ప మ గ రి గ | మ ప మ గ గ రి గా ||
కు వె ర | గ య్యా - - - - || ని - - - - - | పు - - - డు - - ||

సా గ మ | పా ప ప మ గ ||
- ఎం - | త వే - - - ||

చ. - - గ మ | పా ప ప మ గ || గ రి గా | మ ప మ గ గ రి గా ||
- - ప్రి య | ము న - - - || నీ - - | తో - - - - - - ||

సా స స | స ని ధ ని సా || స రి గ మ ప మ | గా మ గ గా మ గ ||
డ ప్రియు | రా - - - లు || మా - - - - - - | టా - - డ - - ||

మా గ మ | పా ప స || స స ని ద ని | పా ప ప మ గ ||
గా అ - | ము కొ ని || వి - - - - - | నే వు - - - ||

మా మ గ | రి గ మ ప ని ని ద ప || మ గ రి గ మ ప | మ గ గ రి గా ||
- సీ - | వ - - - ప్పు - టి - || నుం - - - - - - | - - - - - డి ||

సా సీ | సా సా || సా - సా - | స ని ని ద నీ ||
- గో | ము న || నే - ప్రొ - | ద్దు - - - నీ ||

పా గ మ | పా ని ప ప మ ప మ || ప సా సా - | స ని ద ని సా ||
కు కొ లు | వు - - లు - - - || చే - య - | గా - - - ను ||

- - స ని | స రి గ స || సా - సా ని | స ద నీ సా ||
- - జా - | మ - ట - || నుం - డి - | ఇ - - ట్టే ||

సా గ మ | పా స ని ద ని సా - ద || ప ప మ గ రి గ | మ ప మ గ గ రి గా ||
- స - | తో - - - - - - - - || సిం - - - - - - | చే - - - - - - ||

సా గ మ | పా ప ప మ గ ||
వు ఎం - | త వే - - - ||

అవతారిక :

ఈ పదమునందలి నాయిక రూపగర్వితి, ప్రౌఢ, స్వాధీనపతిక. ఈమె సౌభాగ్యమును కొనియాడుచు "అద్దములవంటి నునుపులు గల నీ చెక్కులపై చిరునవ్వులు చూచి తిరిగి తిరిగి నీ నాథుడు నీతో మాటలాడుచున్నాడు. నీ మొగము నందలి కవళికలు గమనించి నీ మాటకు జవదాటకున్నాడు. నీవు ప్రియములైన మాటలు పెక్కులు చెప్పుచున్నప్పుడు రెప్పలార్పక నిన్నుచూచి ఆనందించుచున్నాడు. లక్కవంటి నీ విలాసపు పొందులు విడువజాలడు. వేడుకతో నీవు విడెమియ్యగా నిన్ను కూడిన శ్రీ వేంకటేశ్వరుడు నిన్ను యురమెక్కించుకొని ఇక దింపజాలడు సుమా!" యని ఆదిలక్ష్మియగు అలమేలుమంగా దేవినిగా తమ చెలిని భావించి మెచ్చుకొనుచున్నాడు.

నీలాంబరి — త్రిపుట

ఎంత భ్రమల బెట్టేవే ఇతని నీవు
దొంతుల నీ యానలు త్రోయజాలడు ॥ పల్లవి ॥

జిగి చెక్కుచేత నీవు చిరునవ్వు నవ్వగానె
మగిడి మగిడి పతి మాటలాడీని
మొగముచూచి నీవు ముంచి యాసలియ్యగానె
తగిలి నీ మాట లిట్టె దాటజాలడు ॥ ఎంత ॥

పెక్కు విధముల నీవు ప్రియములు చెప్పగానె
అక్కరితో రెప్పలు వేయక చూచీని
లక్కవలె గరచి విలాసాలు నీవు చూపగ
వెక్కసపు నీ పొందు విడువగజాలడు ॥ ఎంత ॥

వేడుక తోడుత నిట్టె విడెము నీకియ్యగానె
కూడి శ్రీ వేంకటేశుడు గోరనొత్తీని
యేడ జూచినాను నీవే ఇచ్ఛకములాడగానే
జాడ నురమెక్కించి దించగ జాలడు ॥ ఎంత ॥

శృం : 27–236

ప - - గ మ | పా ని ప ప ప మ గ || రి గ మ ప మ గ | రి గ మ గ గ రి గా ||
- - ఎం - | త - - భ్ర - మ - || ల - - - - - - | బె - - - ట్టే - - ||

సా స | స ని ధ ని సా || స రి గ మ రి గ | గా మ గ గా మ గ ||
వే - | ఇ త - - ని || నీ - - - - - | వు - - - - - ||

- - గ మ | పా ద ని ద ని సా || సౕ ని ద ని స ని | ని ప ప ప మ గ ||
- - దొం - | తు - - - - ల || నీ - - - - - | యా - న - - - ||

మా రి గ | మ ప ని ని ద ప మ గ || రి గ మ ప మ గ | రి గ మ గ గ రి గా || సా
లు త్రో - | య - - - జా - - - || ల - - - - - | డు - - - - - - || -
|ఎంత||

చ. - - ప ప | పా పా - మ || గ మ పా ని ప | ప ప మ గ మా ||
- - జి గి | చె క్కు - - || చే - త - - | నీ - - - వు ||

మా రి గ | మా ని ప ప ప ప మ గ || రి గ మ ప మ గ | రీ గా ||
- ఛి రు | న - - - వ్వు - - - || న - వ్వు - - - | గా నె ||

- - స స | స ని ధ ని ప ప || పా గ గ మ గ | గ రి గా మా ||
- - మ గి | డి - - - మ - || గి - డి - - | ప - - తి ||

మా గ మ | ప స స స ని ద || ద ని ప | పా పా ||
- మా - | ట - లా - - - || డీ - - | ని - ||

- - స స | సా సా || సా - | స ద నీ సా ||
- - మొ గ | ము జూ || చి - | నీ - - వు ||

- - స ని | స రి గ స || సా - సా - | స ద నీ సా ||
- - ముం - | చి - యా - || స - లి - | య్య - - గా ||

సా ప స | సా సా - ని || ని ద నీ స రి స ని | ని ప పా ||
నె త గి | లి నీ - - || మా - ట - - - - | లి - ట్టె ||

- - గ మ | పా ద ని ద ని సా స రి || ద స ద ప | ప ప మ గ గ రి సా || సా
- - దా - | ట - - - - జా - - || ల - - - | డు - - - - - - || -

||ఎంత||

అవతారిక :

ఇందునాయిక ముగ్ధ స్వీయ గనుక, చెలులు నాయకుడగు శ్రీ వేంకటేశ్వరునితో "నీవు చేసిన ప్రియములకు మారుసేయక మోమాటపడి యూరకున్నదని మా చెలిపై నేరముల నెంచెదవా? సరసుడవటు నీవు చెయ్యిబట్టి దగిచి ఆమెకు విడెమియ్యరాదా? ఆమెను కౌగిట నదిమి లాలించ రాదా? ఆమెసిగ్గులను అడ్డుచెప్పుటగా నెంచక మన్నించి ఆదరించవలె గాని మాపుదాక మాతో ఎన్ని చెప్పినను ఏమున్నది?" యని చెప్పుచు తమ చెలి చేతలను సమర్థించు కొనుచున్నారు.

రాగ లక్షణం :

సామ ప్రాచీన రక్తిరాగములలో నొకటి. ఇది యిప్పటి వాడుక ప్రకారము 28వ మేళమగు హరికాంభోజి జన్యమనియు చెప్పి యున్నారు. ఇది నిషాద వర్జ్యమగు రాగముగనుక ఎట్లైనను అనవచ్చును. కాని ఇందు సంగతుల కూర్పు స్వరముల స్వభావములు పరిశీలించినచో ఇది శంకరాభరణ జన్యమనుటయే యుచితముగా తోచుచున్నది. ఇందు తాళ్లపాకవారి తరువాత త్యాగరాజస్వామి, దీక్షితులవారు తప్ప వేరొకరు రచనలు చేసినట్లు కనబడదు. స రి మ ప ద స । స ద ప మ గ రి స అనునవి ఆరోహణావరోహణములు. 'స రి మ గ రి మ ప' 'రి ప మ ప', 'మ ద స', 'ద రి స' 'ప స ద ప', 'మ గ గ రి' వంటి ప్రయోగములు ఇందు రక్తిని కలిగించుచున్నవి.

సామ — రూపకం

మాతోనేమి చెప్పేవు మాపు దాకాను
యీతరవాతనే నీవు యియ్యవయ్య చనవు ॥పల్లవి॥

అనరాదు గాక నిన్ను ఆపె యెదుటనే నీవు
ననిచి వేరొకతెతో నవ్వ నేటికి
మనసిచ్చి యందుకుగా మాటలాడదాయ నేమో
పెనగి చేపట్టి తీసి పెట్టవయ్య విడెము ॥మాతో॥

అట్టుసేయ రాదుగాక నెట్టవ సతి చెలితో
నట్టె నీవు జూజము లాడ వచ్చునా
ఇట్టె యిందుకు గానే ఇంటిలోనే వున్నదేమో
గుట్టున వద్ద గూచుండి కూడవయ్య కౌగిట ॥మాతో॥

తప్పు మోపరాదుగాక తరుణి నిట్టె కూడి
కప్పులు దేరగ మోవి గంటిసేతురా
చిప్పిలి యిందుకు గాను సిగ్గుపడి వున్నదేమో
అప్పటి శ్రీవేంకటేశ చెప్పవయ్య ప్రియము ॥మాటో॥

రేం : 25-124

ప. - ప | పా ద ప మ గ || గ స | రి స రీ ||
- మా | టో సే - మి - || చె - | ప్పే - వు ||

- స ధ | సా స రి ప మ || మ గ గ రి | రి స రీ ||
- మా - | పు దా - - - || కా - - - | ను - - ||

- సా | - రి మ పా || ద ప | దా సా ||
- యీ | - త రు వా || త నే | నీ వు ||

- ప ద | స స ద ద ప || ప మ మ గ | గ రి రి స రీ ||
- ఇ - | య్యా వ - - య్య || చ న - - | వు - - - - || ॥మాటో॥

చ. - మ | మ మా మ || మ ప ద మ | ప మ మ గ గ రి రీ ||
- త | ప్పు మో ప || రా - - - | దు - గా - - - క ||

- స రి | మా మ గ గ రి రీ || సా రి ధ | సా - - ||
- త రు | ణి ని - - - ట్టె || కూ - - | డి - - ||

- ధ | స స రీ || స రి మా | మ గ గ రి రీ ||
- క | ప్పు లు దే || ర - గ | మో - - - వి ||

- రి స | రీ రి మ ప మ || పా | - - - - ||
- గం - | టి సే - - తు || రా | - - - - ||

- ద | ద ద ద ప || ప మ ప | దా సా ||
- చి | ప్పి లి ఇం - || దు - కు | గా ను ||

- స̇ రి̇ | స̇ రి̇ మ గ గ రి̇ || స̇ రి̇ గ | స̇ రి̇ స̇ స̇ ||
- సి - | గ్గు - వ - డి - || యు - - | న్న దే - మో ||

- ద | స̇ సా స̇ || వ ద రి̇ స̇ | స̇ ద ద ప ప ||
- అ | ప్ప టి (శ్రీ) || వేం - - - | క - శే - శ ||

- ప | ప ద సా ద ప || ప మ మ గ | గ రి రి స రి ||
- చె | ప్ప వ - య్యా - || ప్రి - య - | ము - - - - || ॥మాంతో॥

అవతారిక :

ప్రతుకు నందు ఆశను వదలియుండక వాచవులకు తవిలి వంచనములకు లోనై వెతల బడు సిగ్గులేనిదగు మనసును గురించి చెప్పుచు "ఆశలకు అంతరంగమున చోటెంతైనా గలదట. విరతికి వీసమంతైన చోటు లేదట. తనకు సంసారమున ఎందరైన గలరు గాని ఒక్కరును మోక్ష మియ్య జాలరట. కామోపభోగములకు ప్రొద్దుగలదు గాని హరిదలచుటకు వేళలేదట బుద్ధి లేని లంపటపు పనులకు ప్రొద్దెంతైనా కలదు. మోక్షకారకములగు పనులు చేయుటకు వేళ లేదుట ఇతరులకు చెప్పుటకు జ్ఞానముకలదు గాని తానాచరించుటకు ఆత్మజ్ఞానము లేదట. మనసునందు గల పరమాత్ముడగు శ్రీ వేంకటేశ్వరుడు రక్షించెనుగాని లేకున్నచో యీ పాపము లకు నిష్కృతి గలదా !" అని అయ్యవారు తమను తాముద్దేశించి చెప్పుకొనుచున్నారు.

రాగ లక్షణం :

బిలహరిరాగము ప్రాచీనము. భాషాంగము, రక్తిరాగము. స రి గ ప ద స స ని ద ని ద ప మ గ రి స। అనునవి ఆరోహణములు. ఇప్పటి వాడుక ప్రకారము యిది 29వ మేళమగు శంకరాభరణ జన్యమని చెప్పుకొనవలెను. 'ప ని ద పా' – 'గ ప ద ని ద పా' మొదలగు ప్రయోగములలో కైశికి నిషాదము పలుకుచున్నది. వెంకటమఖి సంప్రదాయ మందును ఇట్లే చెప్పియున్నారు. క్షేత్రజ్ఞుల పదములందును బిలహరి ఇట్లే యున్నది.

బిలహరి—తిశ్రఏక

ఛీ ఛీ ఓ బదుకా సిగ్గులేని బదుకా
వాచవికీ బతిమాలి వడబడ్డ బదుకా ॥ పల్లవి ॥

ఆసలకు జోటుకద్దు అంతరంగాన నెంతైనా
వీసమంతా జోటులేదు విరతికిని
యీసున సంసారమున కెందరైనగలరు
వోసరించి మోక్షమియ్య నొక్కరు లేరు ॥ ఛీఛీ ॥

భోగించ వేళగద్దు పొద్దు వోడుపుగుకుంను
వేగమే హరిదలచ వేళ లేదు
వోగులలంపటమున కోపికెంతైనా గద్దు
యోగపు సత్కర్మానకోక యింతలేదూ ॥ ఛీఛీ ॥

యెదుట ప్రపంచాన కెరుకెంతైనా గద్దు
యిది వోయాత్మజ్ఞాన మించుకాలేదు
మది శ్రీ వేంకటేశుడు మమ్ముమెచ్చి కాచెగాని
పదరి నా వేరములు పాప మటి లేరూ ॥ ఛీఛీ ॥

అ : 5–292

ప సా రీ గా । ప ప దా - - ॥ దా ఠీ సా ని । ద ప దా - - ॥
ఛీ ఛీ ఓ । బ్రతు కా - - ॥ సి గ్గు లే ని । బ్రతు కా - - ॥

స రి స ని ద ప । ప ప ద ప పా ॥ ప ద ప మ గ రి । స ని ధా సా ॥
వా - చ వి కీ - । బ్రతిమా - లి ॥ వం - చ ప - డ్డ । బ్రతు కా - ॥ ఛీఛీ ॥

చ. దా ని ద పా । ప ద ప మ గ రి ॥ గ ప పా మ గ । రి గ పా పా ॥
ఆ స ల కు । చో - టు క - ద్దు ॥ అం త రం గా న । నెం - తై నా ॥

మ గ ప ప ద ప । ద స స సా ని ॥ ద ప ద ద సా । రీ గ మ గ రి ॥
వీ - స మం - త । చో - టు లే దు ॥ వి ర తి కి ని । యీా సు న సం - ॥

సా ని ద ప ద । ద రి స ని ద ప ॥ ద ద ద ప పా । - - - - - - - ॥
సా ర ము న - । కెం ద రై - నా - ॥ గ ల రు - - । - - - - - - - ॥

ప ద రి సా ని । ద ని ద పా ప ॥ ద ప మ గ గ రి । సా - - - - ॥
ఓ - స రిం చి । మో - క్ష మి య్యా ॥ ఒ - క్క రు లే - । రు - - - - ॥ ॥ ఛీఛీ ॥

అవతారిక :

ఈ కీర్తనమున శేషాచలనాథుని కృపాకటాక్షము వలన ఆ దేవ దేవుని వైభవము లను అలంకారాదులను పరమ యోగీంద్రులు తమ హృదయమున నిలుపుకొని పూజించిన పాదాంబుజములను గగన గంగ మొదలగు పుణ్యతీర్థములను, కోవిదులు కొనియాడెడి కోనేటిని దర్శించి ఆనంద జలధిలో నోలలాడుచు అయ్యవారు తాము చూచినవి కన్నులకు కట్టినట్లు మనకు చెప్పియున్నారు.

రాగ లక్షణం :

దేశాక్షి ప్రాచీనములగు ప్రసిద్ధ రాగములలో నొకటి. ఇప్పటి వాడుక ప్రకారము అది 29వ మేళమగు శంకరాభరణ జన్యము. స రి గ ప ద స | స ని ద ప మ గ రి స । ఆరోహ ణావరోహణములు. ప్రాచీన రాగములలో కొన్ని కాలక్రమమున మరుగుపడి వాటికి సన్నిహిత ములుగా నుండిన కొన్ని ఇతర రాగములు ప్రచారమునకు ఎక్కువగా వచ్చుట జరుగుచున్న ఒక సత్యము. ఉదాహరణకు స ని ద ని ద ప అనునప్పుడు కైశికినిషాద ప్రయోగము గలిగి బిలహరి యను పేరుతో భాషాంగమై యుండిన రాగము దేశాక్షిని ప్రక్కకు నెట్టినది. ఇట్లే సామంతమును కేదారము; యీ కేదారమును నీలాంబరి; ప్రక్కకు నెట్టివేయుట జరిగినది. ఇటువంటి రాగములు కర్నాటక సంగీతమున ఎన్నియో కలవు ఇప్పటికిని దేశాక్షి రాగస్వరూ పమును తెలియజేయుటకు మహానుభావులైన పురందర దాసులవారి గీతమొకటి ఆధారముగా నున్నది. ఇంకను కొన్ని గ్రంథముల యందు శైలదేశాక్షి, నారాయణ దేశాక్షి మొదలగు రాగములు కనబడుచున్నవి గాని దేశాక్షి రాగమునకు వీటికిని సంబంధము కనబడుట లేదు.

దేశాక్షి—ఝంపె

కంటి నఖిలాండ (తతి) కర్తనధికుని గంటి
కంటి నఘములు వీడుకొంటి నిజమూర్తిగంటి ॥ పల్లవి ॥

మహనీయ ఘన ఫణామణుల శైలము గంటి
బహు విభవముల మంటపములు గంటి
సహజ నవరత్న కాంచన వేదికలు గంటి
రహి వహించిన గోపురంబులవె కంటి ॥ కంటి ॥

పావనంబైన పాపవినాశనము గంటి
కైవశంబగు గగన గంగ గంటి
దైవికపు బుణ్య తీర్థములెల్ల బొడగంటి
కోవిదులు గొనియాడు కోనేరి గంటి ॥ కంటి ॥

పరమ యోగీంద్రులకు భావగోచరమైన
సరిలేని పాదాంబుజములు గంటి
తిరమైన గిరిచూపు దివ్య హస్తము గంటి
తిరువేంకటాచలాధిపు జూడగంటి ॥ కంటి ॥

అ : 11(2)–58

ప. ప గ ప ద రి । స నిదదప ॥ ప గ ప ద రి । స ని ద ద ప ॥
కం - టి న ఖి । లాం - డ ప తి ॥ క - ర్త న ధి । కు ని గం - టి ॥

గా ప మ గ । రి స రి గ ॥
కం టి న ఘ । ము ల వీ డు ॥

పా మ గ రి । గా ప దా ॥ సా - - - । - - - - - - ॥
కొం టి ని జ । మూ ర్తి గం ॥ టి - - - । - - - - - - ॥ ॥ కంటి ॥

చ. గ ప దా ద । ద ప మ గ రి ॥ గ గ ప దా । స ని దా ప ॥
మ హో నీ య । ఘ న ఫ ణా - ॥ మ ణు ల శై । ల ము గం టి ॥

గ ప ద ద ద । స స స ని ద ॥ ద ప ద ద స । సా - - - ॥
బ హు వి భ ద । ము ల మం - ట ॥ ప ము ల గం - । టీ - - - ॥

స రి గ మ గ । రి స ని ద ప ॥ ప ద ద రి స । ని ని దా ప ॥
స హ జ న వ । ర - త్న కాం - ॥ చ న వే - ది । క ల గం టి ॥

ప ద స స ని । ద ప మ గ రి ॥ స రి గ ప ప । దా సా - ॥
ర థ హ వ హిం - । ఛి న గో - పు ॥ రం - బు ల వె । గం టి - ॥ ॥ కంటి ॥

అవతారిక :

"జీవులు సుఖము లను కొని సూదుల మూటల వంటి కష్టములను పైన వేసుకొని తిరుగాడుచున్నారు. ఈ కష్టములు యెప్పుడు పోవును, ఎట్లుపోవును? సుఖదుఃఖములకు అతీతుడై మనలను ఉద్ధరింపగలవాడు వేంకట నాథుడున్నాడని తెలుసుకొనవలెను గదా!" అని అయ్యవారు ప్రాపంచిక బంధములలో పడి తన్నుకొనుచున్నవారి నుద్దేశించి హెచ్చరించు చున్నారు.

దేశాక్షి—ఆది

అప్పుల వారే అందరును
కప్పగ దిప్పగ గర్తలు వేరీ ॥ పల్లవి ॥

ఎక్కడ జూచిన నీ ప్రపంచమున
జిక్కులు సిలుగులు జింతలునే
దిక్కెవ్వరు యీ లేదీపులలో
దిక్కు ముక్కులకు దేవుడె కాక ॥ అప్పుల ॥

యేది దలంచిన నే కాలంబును
సూదుల మూటల సుఖము లివి
కాదన నౌనన గడ గనిపించగ
పోదికాడు తలపున గల డొకడే ॥ అప్పుల ॥

ఎన్నడు వీడీ నెప్పుడు చాసీ
బన్నిన తమ తమ బంధములు
ఉన్నతి సేయగ వొప్పులు నెరపగ
వెన్నుడు వేంకట విభుడే కలడు ॥ అప్పుల ॥

అ : 11 (8)–15

ప. గా ప ప మ గ గ రి । స ని ని ద । సా - - ॥
అ ప్పు ల వా _ రే - । అం - ద రు । ను - - ॥

స రి గ గ పా ద ద । స రి స ని । ద ద ద ప ॥
క - ప్ప గ ది ప్ప గ । గ - ర్త లు । వే - రి - ॥ ॥అప్పుల॥

చ. మ గ ప ప ప ద ద ప । ద స ని ద । ప ప ప ప ॥
ఎ - క్క డ జూ - చి న । నీ - ప్ర పం । - చ ము న ॥

ద ద స ని ద ద ద ప । ప ద ద రి । సా - - ॥
జి - క్కు లు సి లు గు లు । జిం - త లు । నే - - ॥

స ద స రి గ మ గ రి । స స ని ని । ద ప ద ద ॥
ది - క్కె - వ్వ రు యీా - । తీ - దీ - । పు ల లో _ ॥

ద రి స స ని ద ద ప । ద ప మ గ । రి స రి ॥
ది - క్కు ము - క్కు ల కు । దే - వు డె । గా - క ॥ ॥అప్పుల॥

అవతారిక :

ఇందు ముగ్ధ యగు నాయిక చేష్టలను నాయకుడగు శ్రీ వేంకటేశ్వరునకు విన్న వించుచు "నీకథలు మాచెలి యేమేమి విన్నదో తెలియదు. నీయందు మోహపరవశయై యున్నది. ఈమె బాల. నీవు నవ్వగా తనను హేళన చేయుచుంటివని కనుబొమలచే జంకించుచున్నది. నీవు చేయివేయగా వలదని ఆనలు బెట్టుచున్నది. కాని ఈమెకు నీయందుగల మనసును నీ వెరుగుదువు గనుక లాలించి ఆదరించు చుంటివి." అని చెలి విన్నవించుచున్నది.

రాగ లక్షణం :

దేవగాంధారి ప్రాచీనరాగము. భాషాంగము. ఈ రాగమునందు 'ని సా ని' అనునప్పుడు కాకలినిషాదము 'ద నీ ద' అనునప్పుడు కైశికి నిషాదము పలుకు చుండుటచే ఇది 28వ మేళ జన్యమా, 29వ మేళ జన్యమా అనుసందేహము లక్షణకారులకు కలుగుచునే యున్నది. ఇందు తరుచుగా కాకలినిషాదమే పలుకుచుండుట వలన ధీరశంకరాభరణ జన్యముగా చెప్పి కైశికినిషాదమును భాషాంగ స్వరముగా నిర్ణయించుట న్యాయము. వెంకటమఖి సంప్రదాయమునను యీ విధముగనే చెప్పియున్నారు. ఇది రక్తిరాగము. స రి గ రి మ ప ద ని స । స ని ద నీ ద ప మ గ రి స అనునవి ఆరోహణావరోహణములు.

దేవగాంధారి—ఆది

ఏమని వినెనో యిటునీ సరితలు
తామర విసురుచు దాకించీని ॥పల్లవి॥

యీలాగున నీ వింటికి రాగా
వాలుక చూపులు వంచీ జెలి
ఆలరివై మాటాడక మునుపే
కోలుముందుగా గొనరీని ॥ఏమని॥

ననుపున నీవిటు నవ్వులు నవ్వగ
కినియుచు గడు జంకించీని
చనవున బైజేయి చాచక మునుపే
ఘనగుచు నానలు వెట్టీని ॥ఏమని॥

గక్కన నీ విటు కౌఁగిలించగా
అక్కజపు రతుల నలసేని
యిక్కువ శ్రీవేంకటేశ మునుపనే
చెక్కులునొక్కుచు జెనకేని ॥ఏమని॥

రే॰ : 25–69

ప. - ద నీ స సా స ని దా ని ద పా । - ప ప మ ప ద ప । మా మ గ రి రి ॥
- ఏ - మ ని వి - నె నో - - । - ఇ టు - నీ - - । స రి - త లు ॥

- స స ని ధ ధా ని స రి స రి రి । మా మ గ రి రి । మ ప ద ప దా ॥
- తా - - మ ర వి - స - రు చు । తా - - కిం - । చీ - - - ని ॥ ॥ఏమని॥

చ. - ద ని ద పా - పా ద ప మ గ రి । - స రి గ సా । రి స సా ॥
- యీ - - లా - గు న - నీ - - । - విం - టి కి । రా - గా ॥

- సా ని ధ దా ని స రి స రి రి । గ మ మ గ రి । రి స రి రి ॥
- వా - లు క చూ - - - పు లు । వం - చీ - - । చె - లి - ॥

- పా మ ద దా ని స స ని దా । ని స రి స రి రి । గ మ గ రి ॥
- అ ల రి - వై - మా - - । టా - - - డ క । ము ను పే - ॥

- సా - స సా స ని దా । పా ద ప మా - గ । రి మ ప దా ॥
- కో - లు ముం దు - గా । కొ న - రి - - । నీ - - - ॥ ॥ఏమని॥

అవతారిక

ఇందు "పురుషోత్తముడవైన నీవు జీవాత్మలగు గొల్లెతలకు పురుషోత్తముడవైతివి సమస్త జీవరాసులయందును నిండియున్న నిన్ను పొగడుటకును, దెగడుటకును రసవంతములగు పలుకులెక్కడ నున్నవి? ఎట్లునుతించినను అవి నీరసములే అగును. శ్రీ వేంకటేశ్వరుడవై మమ్మేల నేలితివి. ఇంక నిన్ను దూరుటకు ఏమున్నది? మాకామిత ఫలము లీడేరినవి." అని ఆస్వామికి సన్నిహితులగు కొలువరి కత్తెలు కొనియాడుచున్నారు.

దేవగాంధారి — చతురశ్రఏక

ఏమని దూరే మెందాకా నిను
కామిత ఫలములు గలిగెను మాకు ॥పల్లవి॥

పలుకు లేమిటికి బలుమారు
అలర నీరసము లాయ నిక
కొలది మీరి రచె గొల్లెతలు
మలసి వారలకు మగడవు నీవు ॥ఏమని॥

తడవ నేమిటికి తతిగొనుచు
చిడుముడి నీ సేత చెల్లెనిక
అడరిరి పెండ్లికి నచ్చరలు
యెడయక వారల నేలితివి ॥ఏమని॥

వెంగెము లేటికి వెక్కసమై
కంగుదేరమము గలసితివి
యింగిత మెఱిగిన యిల్లాండ్లము
చెంగట గూడితి శ్రీవేంకటేశ ॥ఏమని॥

రేకు : 24—588

ప మ ప ద ని సా సా - ని ॥ దా ద నీ ద పా ప ప ॥
ఏ - మ ని దూ రే - - ॥ మిం దా - - కా ని ను ॥

ప మ పా ద ప మ గ గ రి ॥ రి స రి గ సం రి సా ॥
కా - మి త - ఫ ల ము లు ॥ క లి గె ను నూ - కు ॥ ॥ఏమని॥

చ. రి రి రి ని ద ప ప ॥ మ గ గ రి రీ - - ॥
ప లు కు తే - మి టి ॥ ప లు మా - రు - - ॥

రి రి రి గ మ గ గ రి ॥ రి స రి గ స రి సా ॥
అ ల రి నీ - ర స ము ॥ లా - యె ని క - - ॥

మ ప ద సా సం సం ని ద ॥ ద ని సం రి̇ సం రీ̇ - - ॥
కొ బ డి మీ రి ర - దె ॥ గో - - ల్లె త లు - - ॥

రి̇ రి̇ రి̇ గ̇ మ̇ గ̇ గ̇ రి̇ ॥ రి̇ సం రి̇ గ̇ సం రి̇ సా̇ ॥
మ ల సి వా - ర ల కు ॥ మ గ డ వు నీ - వు ॥ ॥ఏమని॥

అవతారిక :

ఇందు అయ్యవారు "ఇతరుల దోషముల నెంచుచు తన తప్పుల నెరుగక సంచరించెడి వారిని హెచ్చరించుచు, గుణ దోషము లెన్నుటకు ఎవ్వరికి స్వతంత్ర్యములేదు గదా శ్రీహరికి తప్ప! మనము జీవులందరును పరమాత్మని ప్రతిరూపములే అను పరమసత్యమును గ్రహించుకొనక వారను వీరను భేదమును పాటించి చెడిపోవుచున్నాము. శ్రీవేంకటనాథుని కృప కలుగుట వలన గదా ఇట్టి అజ్ఞానముబాయును." ఇది తాళ్లపాక చినతిరుమలాచార్యులవారి రచన.

దేవగాంధారి—ఝంపె

నేరిచెవ్వడు బ్రదికె నేరక యెవ్వడు చెడె
భారకుడందరికి శ్రీపతి యింతెకాక ॥పల్లవి॥

ఒక్కరి నేరములైతె నూరకె వెదక జూచే
నక్కటా నాగుణదోషా లవియెంచను
వొక్కపై విచారించితే వోరులేమి తానేమి
అక్కడ నిక్కడ గురి హరి యింతెకాక ॥నేరి॥

దట్టించి వొక్కరినైతె తప్పులెంచ జూచేను
అట్టె నాయపరాధాల కాజ్ఞయేదో
నెట్టన దలపోసితే నేనేమి పరులేమి
గట్టిగా స్వతంత్రుడు శ్రీకాంతుడింతెకాకా ॥నేరి॥

వూరకె వొక్కరినైతె వొచ్చములు వట్టేను
కారుకమ్మినట్టి నా కల్ల లెంచను
గారవించి శ్రీ వేంకటనాథుడు నన్ను
సారెకు రక్షించగాను జయ మాయగాకా ॥నేరి॥

ప. - ప ప ప మ | ద ద ని స స || స ని ద ద ద ని ద | ప ప ప ప మ గ రి ||

- నే ది చె - | వ్వ డు బ్ర ది కె || నే - - ర కె - - | వ్వ డు చె - డె - - ||

రి రి రి గ మ | గ రి రి రీ || స రి సా స ని | ధా ని స రీ ||

భా ర కు డం - | ద రి కి శ్రీ || ప తి యిం తే - | గా కా - - || ||నేరి||

చ. - ప ప ప ప ద ని ద | మ ప ద ప మ గ రి రి ||

- ఒ క్క రి నే - - - | ర - ము - లై - - తె ||

- స రి గ స రి | స స ని ధా స || - స రి రి రీ | గ మ గ రి రి ||

- వూ - ర కె వె | ద కి - జూ చె || - అ క్క - టా | గు ణ దో - ష ||

- రి స రీ మ | పా - - - || - ప ప పా ప మ | దా ద ని స రి ||

- ల వి యొం చ | ను - - - || - వొ క్క లై వి - | చా రిం - చి తే ||

రి రి గ మ మ | గ రి రి రి రి || - స రి గ స రి | స స ని ద ని ద ద ||

వొ రు లే - మి | తా - నే - మి || - అ - క్క డ ని | - క్క - డ గు - రి ||

మ ప ద ని స ని ద ని ద ప | మ గ రీ స రీ || - ప ప ప మ | ద ద ని స స ||

హ - రి - యిం - - - తే | గా - - - క || - నే రి చె - | వ్వ డు బ్ర ది కె ||

అవతారిక :

కాలము, అడ్డుకట్టుటకు వలనుగాని ప్రవాహామువలె జరజర జరిగిపోవు చున్నది. అనవసరములును, అసందర్భములు నగు వాక్కులతో నోరును, చేయగూడని చేతలతో చేతులును చెడి, అంతులేని కోరికలచే సతమతమగు మనసునకు రోతకలిగించు రోతయై శరీరము పాడగుచున్నది. అక్కరకు రాని తక్కువ వారలను పొగడుటయందు నిమగ్నమైన జీవమును, దానికి సరియగు ఫలమునే పొందుచున్నది. అదియెట్లనిన కుక్కకాటుకు చెప్పుదెబ్బవలె నున్నది. తిరువేంకటనాథుని తలచి పూజించి తరించని వారికి దిక్కెక్కడున్నదని అన్నమయ్యవారు యీకీర్తనము నందు చెప్పుచున్నారు.

రాగ లక్షణం :

అతిప్రాచీనమైన రాగములలో సామంతం ఒకటి. ఇప్పటివాడుక ప్రకారము ఇది 30వ మేళమగు నాగాభరణము జన్యము. స రి గ మ ప ని స। స ని ద ని ప మ గ రి స అనునవి ఆరోహణావరోహణములు. ఐనను 'ప ద ని స' అనుప్రయోగము అచ్చటచ్చట కాన వచ్చుచున్నది. షట్శృతి ధైవతమును, చతుశృతిధైవతమునందు అదిమిపట్టి పలుకుట వైణికుల సంప్రదాయము. నీలాంబరి రాగమునుండి దీనిని వేరు చేయుట కొంత కష్టమే. పదమునందలి సంచారములు గమనించి రాగస్వరూపమును తెలుసుకొనవలసి యున్నది. ఈ సామంతము, కొండమలహరి, గుమ్మకాంభోజి, దేశాక్షి మొదలగు కొన్ని రాగములతో పాటు 16వ శతాబ్దము తరువాత మరుగుపడి పోయినట్లే తోచుచున్నది. పదకవితాపితామహులు తాళ్లపాక అన్నమయ్య వారి రచనలు ఈ రాగమునం దెన్నియోగలవు.

సామంతము — త్రిశ్రలఘువు

పోయె బోయె గాలమెల్ల పూట పూటకు
చేయినోరు నోడాయె చెల్లబో యీ రోతలు ॥పల్లవి॥

తిప్పన తొప్పన కేతుదేవన బావనగన్ను
పప్పన బొప్పన గారి బాడి పాడి
కుప్పలు దెప్పలునైన కోరికెలు మతిలోన
యెప్పుడు బాయక పోయె నెన్నిలేవు రోతలు ॥పోయె॥

కాచన పోచన మాచు కల్లప బొల్లప మల్లు
బాచన దేచనగారి బాడి పాడి
యేచిన పర సుఖము నిహామును లేకపోయె
చీ చీ విరిగితిమి చెప్పనేల రోతలు ॥పోయె॥

బుక్కన తిక్కన చెల్లు బూమన కామన పేరి
బక్కల నిందరి నోర బాడి పాడి
యెక్కువైన తిరువేంకటేశుని దలచలేక
కుక్కకాటు జెప్పుటా(చే) పైకూడెనిన్ని రోతలు ॥పోయె॥

రా: 11(3)–77

ప. మ గ మ పా మ | పా ద పా మ || మ గ మ పా ద | దా - పా - ||
పో - యె పో యె | కా ల మె ల్ల || పూ - ట పూ ట | కు - - - ||

పా ద ద ప మ | పా మ మ గ మ || పా మ గ గ రి | స గ మ పా - ||
చే యి నో - రు | నో - డా - యె || చె ల్లె బో - యీ | రో - త లు - ||పోయె||

చ. మా మ గ మా | ప మ ప ప పా || పా ద ద పా | ప మ ప ప పా ||
తి ప్ప న తొ | ప్ప న కే - తు || దే వ న బా | వ న గ - న్న ||

గా మ మ పా | ద ద ప ప నీ || సా సా రి | సా - - - - ||
ప ప్ప న చొ | ప్ప న గా - రి || పా డి పా | డి - - - - ||

సా రి రి గా | మ గ రి రి రీ || సా స ని ని ద | ని ని స స స న ||
కు ప్ప లు దె | ప్ప లు నై - న || కో రి కె లు - | మ తి లో - న - ||

పా స ని పా | ప మ మ గ మా || పా మ గా రి | సా రి గా - ||
కె ప్పు డు చా | య కు పో - యె || నె న్ని లే వు | రో త లు - || ||పోయె||

అవతారిక :

పరమాత్మని అవతార విశేషములను సూచనా మాత్రముగా చెప్పుకొనుచు, లను కష్టముల యందాదుకొనెడి చేతిని కొనియాడుచు, ఆ స్వామి మహిమలు ఈ కీర్త పాడుచున్నారు. ఇందు భూదేవిని ఉద్ధరించుట, మంధరగిరిని మోయుట, బలి చక్ర అణచుట, వేదములను వెలికితీసి, హలమును ధరించుట మొదలైనవి ఆయా యవతా యందలి భగవంతుని చేతలను అన్నమయ్య చెప్పుచున్నారు.

సామంతము — త్రిపుట

ఇందరికి నభయంబులిచ్చు చేయి
కందువగు మంచి బంగారు చేయి ॥ పల్లవి ॥

వెలలేని వేదములు వెదకి తెచ్చిన చేయి
చిలుకు గుబ్బలి కింద చేర్చు చేయి
కలికియగు భూకాంత కౌగిలించిన చేయి
వలనైన కొనగోళ్ళ వాడి చేయి ॥ ఇందరికి ॥

తనివోక బలిచేత దానమడిగిన చేయి
ఒనరంగ భూదాన మొసగు చేయి
మొనసి జలనిధి యమ్ముమొనకు దెచ్చిన చేయి
ఎనయ నాగేలు ధరియించు చేయి ॥ ఇందరికి ॥

పురసతుల మానములు పొల్లసేసిన చేయి
తురగంబు బరపెడి దొడ్డ చేయి
తిరువేంకటాచలాధీశుడై మోక్షంబు
తెరువు ప్రాణుల కెల్ల దెలిపెడి చేయి ॥ ఇందరికి ॥

ప. మ గ మ ప పా | ప ని స స స ని || సా రి రి గా | గ సా సా - ||
యిం - ద రి కీ | న భ యం - బు - || లి చ్చు చే - | యి - - - ||

ని ద ని స స ని | పా ద పా మ || గా రి రి సా | సా - - - - ||
కం - దు వ గు - | మం చి బం - || గా రు చే - | యి - - - - || ||యిందరికి||

చ. మ గ మ మ పా | ప మ గ గ గ గ || గ రి గ గ మ గ | గ రి స స సా ||
వె ల లే - ని | వే - ద ము లు - || వె ద కి - తె - | చ్చి న చే - యి ||

మ గ మ మ పా | ప ప ప ప ప మ || పా స స నీ | సా - - - - ||
చి లు కు - గు | బ్బ ల క్రిం - ద - || జే ర్చు - చే | యి - - - - ||

స ని స స రీ | గా స స సా || స ని స స రీ | గ గ గ స సా ||
క వి కి య గు | భూ కాం - త || కౌ - గి లిం - | చి న చే - యి ||

ద ని స స స ని | ప ద ప ప ప మ || గ మ గ గ గ రి | సా - - - - ||
వ ల నై - న - | కొ న గో - ళ్ల - || వా - డి - చే - | యి - - - - ||
||యిందరికి||

అవతారిక :

నాయిక విరహోత్కంఠిత, ముగ్ధ. తన మనోభావములను చెలులకు కూడ చెప్పుకొన జాలనంతటి సిగ్గరి. తమంత తామే తెలుసుకొని శ్రీ కాంతుడగు శ్రీ వేంకటేశ్వరునకు చెలులు పోయి విన్నవించు కొనుచున్నారు.

ఇందు యథాసందర్భముగా అన్నమయ్యవారు సూచించిన విరహ గీతాలాపనల విధానము హృద్యంగముగా నున్నది. ఆమెకిన్నెర మీటుచు పలుచ నెలుగున నాయకుని గురించి పాడుకొను చున్నదని యనుటలో ఆనాటి కళాసౌకుమార్యములు, వైదుష్యములు సూచనా మాత్రముగా చెప్పుచున్నారని అని తోచుచున్నది.

సామంతము — ఝంపె

ఎటువంటి మోహమో యెట్టి తమకమొ కాని
తటుకనను దేహమంతయు నులిచె జెలియ ॥ పల్లవి ॥

పలుకు దేనెలగొసరి పసిడి కిన్నెర మీటి
పలచ నెలుగున నిన్ను బాడి పాడి
కలికి కన్నీరు బంగారు పయ్యెద నొలుక
తలయూచి తనలోనె తలవంచు జెలియ ॥ ఎటు ॥

పడతి నీవును దాను పవళించు పరపుపై
పొడము పరితాపమున బొరలి పొరలి
జడిగొన్న జవ్వాది జారు చెమటల దోగి
యుడుకు నూరుపుల నసురుసు రాయె జెలియ ॥ ఎటు ॥

తావి చల్లెడి మోము దమ్మిగడు వికసించె
లో వెలితి నవ్వులను లోగి లోగి
శ్రీ వేంకటేశ లక్ష్మీకాంతనిను గలసి
యీ వైభవములందె నిదివో చెలియ ॥ ఎటు ॥

రేకు : 4-101

ప. - - స ని | సా రీ గా || మా ప ద పా | ప మ మా గా మ గ రి రి ||
- - ఎటు | వం - టి || మో - - - | హ - - మో - - - - ||

గా సా | స ని సా పా || పా - గ మ గ | గ రి గా సా ||
ఎ - | ట్టి - త మ || క - - మో - | కా - - ని ||

- - ప ప | ప ప మ గ మా పా || పా ద ప ప స | సా స ని స ద నీ సా ||
- - తటు | కు - - - న ను || దే - - - - | హ - - మం - - త ||

సా - రీ సా - ని | పా ద ప ప గ మా || రి గ మ ప | మ గ రి రి గా || సా
- - - యు - - | మ - - ర - చె || చె - లి - | - - - - - య || -
||ఎటువంటి||

చ. - - సా | సా - ని సా - రి గ స || రీ రీ | సా - రి గ స రీ ||
- - తా | వి - - చ - - - - || ల్లె డి | మో - - - - ము ||

గా మ గ గా మ గ | మా పా ద ప ప మ || మ మ గ రి | గా సా సా ||
ద - - - - - | మ్మి క - - డు - || వి - క - | సిం - చె ||

- - గ మ | పా పా మా || ప స స ని ని ద | స ని ని ప మ గ ||
- - లో - | వె లి తి || న - - - - - | వ్వు - ల - ను - ||

మ గ గ రి | గా మా ప ద పా - మ || పా - - | - - - - - - ||
లో - గి - | లో గి - - - - - || - - - | - - - - - - ||

- - పా ద ప | ప ప మ గ మా మా || పా ద ప ప స | సా - ని సా - - ||
- - శ్రీ - - | వేం - - - - క || శే - - - - | శ - - ల - - ||

సా - రి̇ గ̇ స̇ | రీ̇ - - రీ̇ || గ̇ రి̇ మ̇ గ̇ | గ̇ రి̇ సా సా ||
శ్రీ - - - - | కాం - - త || ని - ను - | గ - ల సి ||

- - ప ప | ప ప మ గ మా పా || పా ద ప ప స̇ | సా స̇ ని స̇ ద నీ సా ||
- - యీ - | వై - - - - భ || వ - - ము - | లం - - - - - దె ||

సా - రి̇ సా - ని | పా ద ప మ గ మా || రి గ మ ప | మ గ రి రి గా || సా
ని - - - - - | ది - - వో - - || చె - - - | లి - - - య || -

||ఎటువంటి||

అవతారిక :

నాగరికత విరిసిన నాటినుండి అనేకములగు మతములు, ఆచారములు, పాప పుణ్యముల నిర్వచనములు, దైవ భేదములు, పుట్టుచునే యున్నవి. వీటి ప్రభావము ఆనాడెట్లున్నదో అన్నమయ్య వారి యీ రచనలో కొంత ప్రతిఫలించుచున్నది. సమస్త వికారములకు మూలకారణమగు మనసును అదుపునందుంచుకొని, తన ఇష్ట దైవమును తలచుకొనుచు జీవించుటలో, తప్ప ఆనందము వేరొకచోట లేదని అయ్యవారు చెప్పుచున్నారు.

సామంతము—ఆది

ఇతరము లన్నియు నేమిటికి ?
మతి చంచలమే మానుట పరము ॥ పల్లవి ॥

ఎక్కడి సురపుర మెక్కడి వైభవ
మెక్కడివిన్నియు నేమిటికి
ఇక్కడనే పరహితమును బుణ్యము
గక్కున జేయగ గల దిహపరము ॥ ఇతరము ॥

ఎవ్వరు చుట్టము లెవ్వరు బంధువు
లెవ్వరిందరును నేమిటికి ?
రవ్వగు లక్ష్మీరమణుని దలపుచు
యివ్వల దాసుఖియించుట పరము ॥ ఇతరము ॥

ఎందరు దైవము లెందరు వేల్పులు
యెంద రిందరును నేమిటికి ?
కందువెఱిగి వేంకటగిరి రమణుని
చిందులేక కొలిచిన దిహపరము ॥ ఇతరము ॥

ప. రి రి గ గ మ మ ప మ | గ రి మ గ | మా - - ||
ఇ త ర ము ల - న్ని యు | నే - మి టి | కి - - ||

రి గ మ గ రి రి సా | స ని స రి | రి స స ని ||
మ తి చం - చ ల మే | మా - ను ట | ప ర ము - || ||ఇతరము||

చ. దా ద ద ప ప ప మ | గా రి రి | గా మ మ ||
ఎ క్క డి సు ర పు ర | మె క్క డి | వై భ వ ||

గా మ మ పా ప మ | గ మ ప ద | పా - - ||
మె క్క డి వి న్ని యు | నే - మి కి | కి - - ||

మ ప ద ప ని ని స స | రి రి గ గ | మ గ రి రి ||
ఇ - క్క డ నే - ప ర | హి త ము ను | బు - ణ్య ము ||

సా స ని ని ప ప మ | మ గ గ రి | రి స ని స ||
గ క్కు న జే - య గ | గ ల ది హ | ప ర ము - || ||ఇతరము||

అవతారిక :

అన్ని జీవుల యందును పరమాత్ముడున్నాడనుట, మతము లన్నియు పరమాత్ముని కల్పితములే యనుట, దేవత లందరును, దేవదేవుని యంశ గల వారే యనుట పరమ సత్యములే! కాదు అనరాదు. ఐనను నా మనసు మాత్రము శ్రీ వేంకటేశ్వరుని కొలుచుట యందే నమ్మక ముంచుకొన్నది.'' అని లోకము నందలి దైవభేదములను, పలు విధములగు నమ్మికలను చెప్పుచు అన్నమయ్యవారు తాము నమ్మినది దేవదేవుడైనను, ఇతరులను నిందించుటను, తప్పనుటయు, సామరస్యభావమును చక్కగా యీ రచనయందు చెప్పియున్నారు.

సామంతం — ఆది

ఏమనవచ్చును గొందరి కింపౌ బులుసులు దీపులు
సోమరి తనమున నిన్నిట జొరదీ నా తలపు ॥ పల్లవి ॥

పదిలంబుగ సర్వాత్మక భావము దలచిన పిమ్మట
ముదమున నెవ్వరి జూచిన మొక్కక పోరాదు
వదలక యిన్నిటను శ్రీవల్లభుడున్నాడుండిన
హృదయము చంచల మన్నిట నెరయదు నా మనసు ॥ ఏమన ॥

ఎక్కడ జూచిన ప్రాణులకిన్నియు నాచారములే
చిక్కక యిన్నియు గైకొని చేయక పోరాదు
మక్కువ నిన్నియు శ్రీహరి మతములె కానీ అయినా
ఒక్కటియే చాలును నా కొడబడ వితరములు ॥ ఏమన ॥

ఏ రీతులనటు చూచిన నిందరు బలుదైవములే
కూరిమి నందరి నటువలె గొలువక పోరాదు
ధారుణి వేంకటపతి చేతలు ఇవి యైనా గాని
కోరిక నాకిత్తడే మరి కోరగ కోరగ లిన్నియును ॥ ఏమన ॥

ప. గ మ ప ద ద ప ప మ । గ మ ప ద । ద ప ప మ ॥
ఏ - మ న వ - చ్చు ను । గొం - ద రి । కిం - పో - ॥

మ గ గ రి గా మ మ । రి గ మ ప । ద ద ప మ ॥
పు లు సు లు తీ పు లు । పో - మ రి । త న ము న ॥

గ రి గ మ ప మ మ గ । గ రి గ గ । గ స సా ॥
ని - న్ని ట జొ ర దీ - । నా - త ల । పు - - ॥ ॥ఏమన॥

చ. ప ప మా గ గ సా । ని ని ధ ధ । ని ని స స ॥
ప ది లం బు గ స । ర్వా - త్మ క । భా - వ ము ॥

గ గ స స రి గ మ మ । రి గ మ ప । పా ప మ ॥
ద ల చి న పి - మ్మ ట । ము ద ము న । నె వ్వ రి ॥

మ గ గ రి గా మ మ । ప మ మ ద । ద పా - ॥
జూ - చి న నెు క్క క । పో - రా - । దు - - ॥

మ గ మ ప ద ప ని స । ది గా । మ గ గ రి ॥
వ ద ల క యి - న్ని ట । ను శ్రీ । వ - ల్ల భు ॥

సా ని ద ని సా స । ప స స ని । ని ప ప మ ॥
డు న్నా - డుం డి న । హృ ద య ము । చం - చ ల ॥

మ గ గ రి రి గ మ ప । మ గ రి రి । గ స సా ॥
మి - న్ని ట నె ర య దు । నా - మ న । సు - - ॥ ॥ఏమన॥

అవతారిక :

సిగ్గుల భరిణ యగు నాయికను ఆయత్తపరచుచు చెలిమి కత్తెలు "కోరికలు కొత్తవై యున్నప్పుడు ఏల సిగ్గుపడెదవమ్మా? వెనుకటి వేడుకలు మనసున నుండగా నిట్టూర్పు లేలనమ్మా? నాధుని కౌగిటి యందు కరగిన నీ మోము వికసించగలదు రమణుని కడకు రావమ్మా!" యని అమ్మవారగు అలమేలు మంగను కాబోలు వేడుచున్నారు. ఈమె ముగ్ధ స్వాధీనపతిక.

సామంతం — ఆది

రమణుని కడ కిటు రావమ్మా
జమళి ముచ్చటలు చవులై నిలిచె ॥ పల్లవి ॥

కొత్త కోరికలు కొనలు సాగగా
చిత్తము నిండెను సిగ్గెల్లా
పొత్తుల వలపులు పొగువోయగా
హత్తిన పులకలు అంగము నిండె ॥ రమణుని ॥

తొక్కిన తమకము దొంతుల నుండగ
ముక్కిన నూర్పులు ముసరుకొనె
చిక్కిన నవ్వులు చెలవుల దొలకగ
చొక్కపు చెమటలు సోనలు గురిసె ॥ రమణుని ॥

కందువైన రతి కౌగిట నుండగ
విందుల నెమ్మోము వికసించె
యిందె శ్రీ వేంకటేశుడు గలసెను
అంది మోవి తేనియలు దయివారె ॥ రమణుని ॥

శ్లో : 27—57

ప.　- గ మా ప మా గ రి స ని । ధ స ని స ధ నీ । సా - - ॥
- ర మ ణు ని క డ కిటు । రా - - వ - - । మ్మా - - ॥

1.　- ధ సా ని స రి గ స రి । గ మ ప ద ద పా మ । మ గ గ రి సా ॥
- జ మ ళి ము - చ్చ ట లు । చ - వు - లై - - । ని - లి - చె ॥

2.　- ధ సా ని స రి గ మ ప మ గ రి గ మ ।
- జ మ ళి ము - - - చ్చ - ట - లు - ।

ప ని స ని ప ద ప మ । గ మ గ రి స రి స ॥
చ - వు - లై - - - । ని - లి - చె - - ॥　　॥రమణుని॥

చ.　- ప ప ద పా ప మ గ మ రీ । గ మ ప ద ప మ గ మ । ప మ గ రి సా ॥
- కో త్త - కో రి - క - లు । కో - న - లు - సా - । - - గ - గా ॥

- ప స స ని స రి గ స రి రి । - గా మ ద ప మ । పా - - ॥
- చి త్త ము - నిం - - - డె ను । - సి గ్గె - - - । ల్లా - - ॥

- ప స స ని స ద నీ స స । స రి గ మ గ రి స ని । ద ని సా ॥
- పొ త్తు ల - వ - ల పు లు । పో - - - గు - వో - । - య గా ॥

- స స స ని స ద ని స రి స ని । ప ద ప మ గ మ గ రి । స రి గ సా ॥
- వా త్తి న - పు - ల క - లు - । అం - - - గ - ము - । నిం - - డె ॥
॥రమణుని॥

అవతారిక :

ఇందు వేంకటశైల విభుని గరుడోత్సవమును అయ్యవారు కొనియాడుచున్నారు. రాక్షస సంహారమునకు వెడలుచున్న హరి, గరుడా రూఢుడై నప్పుడు, భూ నభోంతరాళములు దద్దరిల్లినవట. దిక్కులు పిక్కటిల్లినవట. శత్రువుల గుండెలు అదిరినవట. అయ్యవారు ఆ స్వామి ప్రతాపమును ఈ విధముగ కొనియాడుచున్నారు.

రాగ లక్షణం ;

నాటరాగము ప్రాచీనము. ఇప్పటి వాడుక ప్రకారము 36వ మేళకర్త, 'ఆదినాట అంత్యసురటి' అను లోకోక్తి యెప్పటి నుండి వాడుకయైనదో తెలియదు గాని ప్రాచీనమగు యీ రాగమునందు రచనలు, రాగప్రశంస 5, 6 శతాబ్దముల నుండియు కానవచ్చుచున్నవి.

పెద్దనామాత్యుని మను చరిత్రమందు నాట, దేశాక్షి రాగముల ప్రసక్తి కనబడు చున్నది ఇట్లే ఘనరాగములలో నొకటి యగు నాట అన్నమాచార్యులవారి కాలమున గూడ ఇప్పుడు వాడుక యందున్నట్లే యుండి యుండవచ్చునని భావించవచ్చును. అంతర గాంధారకాకలి నిషాదములు, షట్శృతి రిషభ దైవతములు కలిగి ప్రతి స్వరమునకును అందములగు స్వరసందర్భముల ఆవర్తి కలిగి గంభీర ప్రకృతి గలిగిన రక్తిరాగములలో ఇది యొకటి.

నాట — ఆది

ఇటు గరుడుని నీ వెక్కినను
పట పట దిక్కులు బగ్గన బగిలె ॥ పల్లవి ॥

ఎగసిన గరుడని ఏపున ధాయని
జిగి దొలక చబుకు చేసినను
నిగమాంతంబులు నిగమ సంఘములు
గగనము జగములు గడగడ వడకె ॥ ఇటు ॥

బిరుసుగ గరుడని పేరెము దోలుచు
బెరసి నీవు గోపించినను
సరుస నఖిలములు జర్జరితములై
తిరుపున నలుగడ దిరదిర దిరిగె ॥ ఇటు ॥

పల్లించిన నీ పసిడి గరుడనిని
కెల్లువ నీ వెక్కినయప్పుడు
ఝల్లనె రాక్షస సమితి నీ మహిమ
వెల్లి మునుగుదురు వెంకటరమణా ॥ ఇటు ॥

అ : 11(3)–26

ప. మ మ ప ప ద ద ప మ | పా ని ని | సా - - ||
ఇ టు గ రు డు ని నీ - | వె క్క న | ను - - ||

రి స రి స రీ స ని | స ని స రి | స ని ప మ ||
ప ట ప ట ది క్కు లు | బ - గ్గ న | బ గి లే - || ॥ఇటు॥

చ. మ మ మ మ రి రి రి రి | స స స స | ని ని స స ||
ఎ గ సి న గ రు డు ని | ప - పు న | ధా - య ని ||

ని ని స స స స గ మ | గ మ ప ద | పా - - ||
జి గి దొ ల క చ బు కు | జే - సి న | ను - - ||

మ గ మా పా ద ప | ని ని ని స | స స స స ||
ని గ మాం తం బు లు | ని గ మ సం | - ఘ ము లు ||

గ గ మ మ రి రి స స | ని ని ద ద | ప ప మా ||
గ గ న ము జ గ ము లు | గ డ గ డ | వ డ కే || ॥ఇటు॥

అవతారిక :

ప్రౌానవతి యగు నాయిక – తనకోపమును పోగొట్టుటకు, నాయకుడగు శ్రీ వేంకటేశ్వరుడు చేసెడి చేతలకు ఆనందించుచున్నను, వానిని దోసములుగా చెలికి వర్ణించుచు "నేను అలసి నిద్రించెడు వేళ నన్నేల రమ్మనును? మౌనముతో నేనింటనుండగా పలుమారు నన్నేల పలకరించేను? పనివడినే సన్నిధికి పోగా, నా కొంగేల బట్టేను? నాయాసలు వానిపై నున్నవా?" అని చెప్పుకొనుచున్నది.

నాట—రూపకం

అప్పటి కప్పుడే కాక ఆస లింతేలే
కప్పురమే గనమైతే కాయమున కితవా ॥పల్లవి॥

అలసి నిద్రించ బోతే ఆడ కేలరమ్మనీనే
వలసి నప్పుడే (డు) నేనే వచ్చే గాక
బలు దొర దానైతే బతుకనీ మాకేం
బలిమి బిసుక బోతే పసురౌబో విరులు ॥అప్పటి॥

ఇంతనే మోనాన నుంటే యేలమాటాడించీనే
పంతము చెల్లిన మీద బలికే గాక
అంత జాణ దానైతే అవుగాక మాకేమి
చెంత గడుగరచితే జేదౌబో తేనెలు ॥అప్పటి॥

యెదురుగా రాగానే యేలకొంగు వట్టీనే
కొదదీర దన తోనే గూడే గాక
అదన శ్రీవేంకటేశుడైతే దానౌ గాక
వెదకి నన్ను మన్నించె విరివపు బనులు ॥అప్పటి॥

శృం : 26—141

ప. గ మ పా ప మ || గ మ ప మ రీ సా ||
అ ప్ప టి క - || ప్పు - డే - కా క ||

ని స ధా ఫా || ని స రి స స రి రీ ||
ఆ స లిం తే || లే - - - - - - ||

గ మ పా ద ప ప మ గ మ || పా స ని ని ద నీ సా ||
క ప్పు ర - - మే - - - || గ న - మై - - తే ||

పా స ని పా ద ప ప మ ప మ || గ మ ప మ రీ సా ||
కా య - ము - - న - - - || కి - త - వా - || ||అప్పటి||

చ. గ మ పా ద ప మా || మ గ ప మ రీ సా ||
అ ల సి - - ని || ద్రిం - చ - బో తే ||

స ని సా రి స స ని || స ని ధ ని సా సా ||
ఆ డ కే - - ల - || ర - మ్మ - నీ నే ||

స ని సా రీ || గ మ పా మా ||
ప ల సి న || ప్పు డే నే నే ||

గ మ ప ని స ని ప మ || పా - - - - ||
వ - చ్చే - - - గా - || క - - - - ||

స ని పా ద ప ప మ గ మ || పా స ని స ద నీ సా ||
బ లు దొ - - రా - - - || దా - - నై - - తే ||

స̇ ని స̇ రి̇ గ̇ మా̇ || రీ̇ స̇ ని సా̇ ||
బ తు క - - నీ || మా కే - మి ||

ప స̇ స̇ ని స̇ రి̇ రి̇ సా̇ || ని స̇ రి̇ స̇ రి̇ - - ||
బ లి మి బి - సు - క || బో - - - తే - - ||

ప సి̇ స̇ ని ద ని పా - మ || ప మ గ మ రి సా ||
ప స రు - బో - - - - || వి - రు - లు - || ||అప్పటి||

అవతారిక :

పైపై మెరుగులకు నెలవులగు విభవములను, కష్టములను వెనుక దాచుకొని, వచ్చు సుఖములను, పలుపాట్లకు లోనై సంపాదించుకొను అమృతమును, అనుక్షణము ఇబ్బందులు పడుచుండెడి వగటి జీవితమును, ఇతరులకు దుఃఖములు గలిగించెడి తలపులతో గూడిన జన్మమును నాకేల ? పేదరికమును, సుఖదుఃఖములకతీతమైన నిశ్చలమును కలిగిన పాటి గంజియును భూమి యందు పుట్టకుండుటయును, తెలివిని కోల్పోయి నిద్రించుటయును సుఖములని తోచు చున్నవి. ఈ తెలిసీ తెలియని తనమునందు హరిదాసులను నమ్ముట నీ పదములను శరణనుటతప్ప వేరుగతి లేదు" అని శ్రీవేంకటనాథునికి అయ్యవారు చెప్పుకొనుచున్నారు.

రాగ లక్షణం :

వరాళిరాగము ప్రాచీనము ఇప్పటి వాడుకలో గల మేళకర్తల యందు 39వ మేళముగా చెప్పియున్నారు. ఇందలి స్వర సంచారములు గమనించినచో నిది ప్రాచీనకాలమున నుండిన ఒక భాషాంగరాగమని తోచుచున్నది. ఫలననగా 'స గ రి గ మ ప' అనునప్పుడు చతుశ్శ్రుతి రిషభము పలుకుచున్నది. తిరిగి అవరోహణమునందు 'ప మ గా రి స' అనునప్పుడు శుద్ధ గాంధారముగా చతుశ్శ్రుతి రిషభస్థానమునందు కంపితముతో సాధారణ గాంధారమును స్పృశించుచు దిగుచున్నది. అనుభవజ్ఞులైన చాలమంది పెద్దలకు ఇది తెలియజేసినపుడు వారును, ఇటు వలెనే అభిప్రాయపడినారు. వెంకటమఖి సంప్రదాయమున చెప్పిన జాలివరాళి రాగలక్షణములలో 'స గ రి గ మ పా', 'ప మ గా రి స-' అను ప్రయోగములు ముఖ్యములని చెప్పియున్నారు. ఈ రాగము ప్రసిద్ధములైన ఘనరాగములలో నొకటి.

స గ రి గ మ ప ద ని స । స ని ద ప మ గా రి స అనునవి ఆరోహణావరోహణములు.

వరాళి — ఆది

ఎరిగీ నెరగదు యేమి సేతు మఱి
హరిదాస్యం బదియే సుఖము ॥పల్లవి॥

వెతల బొరలే ఘన విభవము కంటే
అతిపేదరిక మది సుఖము
గతి నెరవుల సింగారము కంటెను
సత మగు తన నిచ్చలమే సుఖము ॥ఎరిగీ॥

పలు బాముల బడు పగలిటికంటే
తెలిసి నిద్రించు రాతిరి సుఖము
అలమట గడించు నమృతము కంటే
కలపాటి తనకు గంజే సుఖము ॥ఎరిగీ॥

పరపీడలొనగు భవమున కంటే
ధర బొడమని చందము సుఖము
గరిమల శ్రీవేంకటపతి నీకే
శరణనియెడి నాజన్మమె సుఖము ॥ఎరిగీ॥

అ : 11(1)–160

ప. గ గ గ రి రి స స స | స గ గ గ | రి రి రి స ||
యె రి గీ - యె రు గ దు | నే - మి సే | - తు మ తి ||

స ని గ రి ప మ ప మ | గా రి రి | సా - - ||
హ రి దా - స్యం - బ ది | యే సు ఖ | ము - - || ॥యెరిగీ॥

చ. ప ప ప ప ప ద ప మ | గ గ ప మ | గా రి స ||
వె త ల బొ ర లె ఘ న | వి భ వ ము | కం - టే ||

స స స ని స స గ రి | గ మ ప ద | పా - - ||
అ తి శ్లే - ద రి క మ్మ | - ది సు ఖ | ము - - ||

ప ద ప మ ప ద ప ద | స ని స రి | రి స స స ||
గ తి నె ర వు ల క్ష్యం - | గా - ర ము | కం - టె ను ||

ప ద ని స ని ద ప మ | ని ద ప మ | గ రి సా ||
స త మ గు త న ని - | చ్చ ల మే - | సు ఖ ము || ॥యెరిగీ॥

అవతారిక :

ఈ పదము నందలి నాయిక స్వాధీన పతిక, జాణతనములు నేర్చిన ప్రౌఢ నాయకుని ఎట్లు వశపరచుకొని తనకు కావలసిన విధముగా నడిపించుకొనవలెనో తెలిసిన తెలివరి. తన చెలితో "మనకు నేరుపే యుండవలె గాని మనము చెప్పినట్లెల్ల విభుడు వినును మనము దగ్గర నుండవలె గాని ఏ పని చెప్పినను విభుడు వెనదీయునా? చెయ్యివలెనే గాని విభుడైన వేంకటేశ్వరుడు ఇమ్మనిన వెల్ల ఇవ్వకుండునా?" అని రూపగర్వితయగు ఈమె చెప్పుకొనుచు సంతోషించుచున్నది.

వరాళి — త్రిపుట

తరుణి నీతో వీడు తానే మనీనే
గెరసుదాటక మరి కిందుపడు టరుదా? ॥ పల్లవి ॥

నేరుపే వలె గాని నెలతకు, విభుడు
యేరీతి నీవు చెప్పినట్లెల్లా జేయడా?
గారవించవలె గాని, కనుసన్నలనె వాని—
తీరుకు దిద్దుకు లోనై తిరమవు టరుదా? ॥ తరుణి ॥

అండ నుండవలె గాని ఆడుజాతికి; విభుడు
వుండనుండ యెందుకైనా వొడిగట్టడా?
మెండుకొనవలె గాని, మించివారి వలలకు
తండు మోడై చిక్కుకొని తలవంచుటరుదా? ॥ తరుణి ॥

చేయి చాచవలె గాని శ్రీ వేంకటేశుడు, నాకు
పాయపు రతుల గూడి పంతమియ్యడా?
యీ యెడ నన్ను నేలె యింతేసి కావలెగాని
దాయిదండై నా పాలి దైవ మౌటరుదా? ॥ తరుణి ॥

శృం : 27–71

ప. - - ప ద | పా పా - మ || గ మ పా ద ప ప మ | గ గ రీ సా ||
- - త రు | ణి నీ - - || తో - - - - - - | వీ - - డు ||

- - స ని | సా గ రి గా || గ మ పా ద ప ప మ | గ గ రీ సా ||
- - తా - | నే - - మ || నీ - - - - - - | నే - - - ||

2 - - మ మ | ప ద స ని ద ద ప మ || గ గ ప ప ద మ | గ గ రీ సా ||
- - త రు | ణి - - - నీ - - - || తో - - - - - - | వీ - - డు ||

- - స ని | సా గ రి గా || గ మ పా ద ప ప మ | గ గ రీ సా ||
- - తా - | నే - - మ || నీ - - - - - - | నే - - - ||

- - స ని | దా పా ద ని ద ప మా || ద మా దా - | నీ సా ||
- - గె ర | సు దా - - - - - - || ట - క - | మ రి ||

- - ద ని | సా రి ని దా ప మ || ప ద మ గా - | గ రి రీ సా || గ రి గ మ ||
- - కిం - | దు - - ప - - || ఢు - - ట - | రు - - దా || - - - - ||

||తరుణి||

చ. - - రి | సా స ని స ని || స గ రి గా - | మా పా ||
- - నే | రు పే - - - || వ - - లె - | గా ని ||

- - గ మ | పా ద మ గా || గ రి రీ - | సా - - ||
- - నె ల | త - - కు || వి - భు - | డు - - ||

- - గ గ | మ ప ద ప ద ని స ని || ప ద ని ద ప మా | గా మా ||
- - ఏ - | రీ - - - తి - - - || నీ - వు - - - | చె ప్పి ||

పా ద మ | గా గ రి రీ || స ని ద ద గా | గ రి రీ సా ||
న - - | ఝెల్లా - - || చే - - - - | య - - ఢా ||

- - ప మ | దా నీ || స ని ద ద గా | గ రి రీ సా ||
- - గా - | ర విం || చ - - వ - | లె - - గా ||

సా గ రి | గా ప మ గ గ రీ || సా రి గ రి స నీ | సా సా ||
ని క ను | స - - న్న - - || ల - - నె - - | వా రి ||

- - స | సా స రి నీ || ద ని సా రి ని | ద ప ద ప మా ||
- - తీ | రు కు - - || ది - ద్దు - - | కు - లో - - ||

పా గ గ | ప మ ద ప స ని రి స || పా ద ని ద ప మా | గ గ రీ సా ||
నై తి - | ర - - - మ - వు - || ట - - రు - - | దా - - - ||

గ రి గ మ ||
- - - - ||

||తరుణి||

అవతారిక :

ప్రతి పరాధీన యగు నాయిక ప్రౌఢ; గడచిన యనుభవములను జ్ఞప్తికి తెచ్చుచు తటస్థుడైన నాయకుని ఎకసెక్కముగా తనతో ఆనందించిన విధములను తలపించుచు "నేను నీకు కనుమరగైన పిదప నీవు చింతించెదవులే" అనుచు "నీ వంటి నాయకుని పొందిన యువిదకు మరుని వలన భయములేదు. విరహార్తయై తనువును వదలినను భాగ్యమేయగును" అని తన విరహమును స్వామికి నివేదించుచు విన్నవించుకొనుచున్నదని అయ్యవారు చెప్పుచున్నారు.

వరాళి — త్రిపుట

నీకు వలచిన సతికి నెగులుగలదా మీద
నీ కరుణ మఱవ కింతియ చాలును ॥ పల్లవి ॥

నీ వంటి చతురునకు నిక్కంబుగా వలచి
జీవంబు విడిచినా నేగిగలదా?
భావముల నిను దలచి పడతి యిట్లాయెనని
ఆ వేళ నను దలచు మంతే చాలు ॥ నీకు ॥

తగిలి నిను జూసి సంతాప దావాగ్ని నిటు
నొగిలి నానాకిందు నొప్పిగలదా?
పగ దేర మరుని పూబాణముల దెగిన పొం
దుగ నప్పుడైన వగతువుగా నీవు ॥ నీకు ॥

కూరుముల నిటు నిన్ను గూడిన లతాంగికిని
వేఱె యిక మరు చేతి వెఱపు గలదా?
సారమతి వేంకటేశ్వర నన్ను నలయించి
యీ రీతి నైన జన విత్తుగా నీవు ॥ నీకు ॥

శ్లోం : 4—79

ప. - - ద | పా ప మ ప మ || ప ద ని ద ప మ | గ గ రి సా ||
- - నీ | కు వ - ల - || చి - - న - - | స - తి కి ||

- - స రి | సా స ని స ని || స గ రి గా - | మా పా ||
- - నె గు | లు గ - ల - || దా - - - - | మీ ద ||

- - గ గ | మ ప దా || ద మా దా - | నీ సా ||
- - నీ - | క రు ణ || మ - అ - | వ కు ||

- - గ గ | రి స రీ || ద ని స రి నీ | ద ద ప మ గ గ రి స || గ రి గ మ
- - ఇం - | తి - య || చా - - - - | లు - - - ను - - - || - - - - ||నీకు||

చ. - - గ | గా గా || గ రి రి సా | సా స ని సా || సా స ని | సా గ రి గా ||
- - నీ | వం టి || చ - తు - | రు - - న || కు ని - | కృం - - బు ||

గా - పా మ | ప మ దా పా || - - గ | గా గా || గ రి రి సా | సా స ని సా ||
గా - - - | వ - ల చి || - - జీ | వం బు || వి - డ - | చి - - నా ||

- - గ రి | గ మ పా ప మ || ప ద ని స రి స ని ద | పా - - ||
- - సే - | గి - గ ల - || దా - - - - - - - | - - - ||

- - గ | గ గ గా || గ రి రీ స | సా స ని సా || - - స రి | సా సా - ని ||
- - భా | వ ము ల || ని - ను - | ద ల - చి || - - ప డ | తి యి - - ||

ద మా దా - | నీ సా || - - గ గ | మ ప దా || ద మా దా - | సా స ని సా ||
ట్లా - యె - | న ని || - - ఆ - | వే - ళ || న - ను - | ద ల - చు ||

- - గ గ | రి స నీ || ద ని స రి నీ | ద ద ప మ గ గ రి స || గ రి గ మ ||
- - మం - | తే - - || చా - - - - | లు - - - న్ను - - - || - - - - ||

||నీకు||

అవతారిక :

ఇందు నాయిక ప్రౌఢ, స్వాధీన పతిక. ఈమెకు నాయకుని చేష్టలన్నియు విదితములై యుండినను ఏమియుననక ఆతని యందు మక్కువ చూపుచు, సందర్భమును తెలుసుకొని "నీవు నా నాథుడవు, నీతో ఎప్పుడైన ఎకసెక్కములాడి నిన్ను నొప్పించితినా? నీ తప్పులు పట్టి నిలదీసి అడిగితినా? నిన్ను హెచ్చరించి ఎత్తుగడలేమైన ఎత్తితినా? చెలుల ముందర నీపై నిందలు మోపి ఆడుకొంటినా? వీనులార నీ సుద్దులన్ని వినుచున్నను కనుబొమలెత్తి నిన్నెప్పుడైన కసరుకొంటినా? వులికిపడి చిన్నబోయి, సిగ్గుపడి బాసలు చేయుచు తడబాటుపడుచున్నావు నన్ను నవ్వులాడుచున్నావు. ఇందుకు నేనేమి సేతునయ్యా?" అని నాయకుడగు శ్రీ వేంకటేశ్వరునకు చెప్పుచు తన మంచితనమును తానే ఎంచి చూపుచున్నది.

వరాళి—రూపకం

ఇందుకు నేనేమి సేతు ఇది నీకే తెలుసును
విందు వలె లోలో వట్టి విచారాలు సేసేవు ॥ పల్లవి ॥

యెన్నడైనా నే నిన్ను యెగసక్కె మాడుదునా
కొన్నేసి నీవే గడించుకొందువు గాక
పన్ని నిన్ను నే దప్పులు పట్టితినా యిటు తొల్లి
వున్నట్టే వుండి నీవే వులికి పడేవు ॥ ఇందు ॥

యెచ్చరించి నే నేమైనా యేతువ లెత్తితినా
వచ్చి దేర నీవే సిగ్గుపడేవు గాక
నెచ్చెలుల ముందరను నీపై నింద మోపితినా
బచ్చెన మాటల నీవే బాసలు సేసేవు ॥ ఇందు ॥

పూని పట్టి యెప్పుడైనా బొమ్మల జంకించితినా
ఆనుక నీవే వెరగందేవు గాక
వీనుల నీ సుద్దులెల్లా విననా శ్రీ వేంకటేశ
నానాటికి నిన్ను నేలి నవ్వుల నవ్వేవు ॥ ఇందు ॥

రేకు : 25—206

ప - ప ప ద పా - మ || గా గ రి స || స రి స ని స గ రి || గ మ ప పా - ||
- ఇం దు కు నే - - || నే మి సే తు || ఇ ది నీ - కే - - || తె లు సు ను - ||

- ప ద ని సా || స ని ద పా - మ గ మ ||
- విం దు వ తె || లో - - లో - - వ ట్టి ||

పా మ ప ద ప దా మ ప || గా గ రి రి సా ||
వి చా - - - రా - లు || సే సే - - వు || ||ఇందుకు||

చ. - ప ద పా ప మ || గా గ రి రి సా || - స రి సా సా - ని || గా గ రి రి సా ||
- ఎ న్న డై నా - || నే ని - - న్ను || - ఎ గ స క్కె - - || మా డు - దు నా ||

- రి సా - ని సా || స గ రి గ గా గ ||
- కొ న్నే - - సి || నీ - వే గ డిం చు ||

పా - మ పా ద ని ద ప మా || పా - - - - ||
కొం - - దు వు - గా - - || క - - - - ||

- స స ని ద ప మ || ద మ దా ని స ||
- ప న్ని - ని - న్ను || నే - త ప్పు లు ||

స స స ని గా - || గ రి రి సా - ని సా ||
ప ట్టి తి - నా - || యి - టు తో - - ల్లి ||

- ప ద నీ సా || స ని ద ప ద ప మ ప ||
- వు - న్న ట్టే || వుం - - డి నీ - - వే ||

గ గ మ మ ప ద ని స || ని ద ప మ గ గ రి సా ||
వు లి కి ప డే - - - || - - - - - - - - వు || ||ఇందుకు||

అవతారిక :

ఈ పదము నందలి నాయిక జాణ. ఈమె చేయు చేతలను నాయకుడగు శ్రీ వేంకటేశ్వరుడు తెలియని వాని వలె నాయిక చెలికత్తెలకు చెప్పగా వీరి యందొకతె "పువ్వులతో వేయుట, పుప్పొడులు చల్లుట, జవ్వనపు సతులు చేయు సహజములగు చేతలు కావా? కలసి నవ్వులాడుకొన్నవే కదా వలపులు! నానాట ఇది తెలుసుకొనలేనిచో నిన్ను కూళ యనదాలోకము. చక్కని వారగు కాంతలు తమనాధుల మక్కువలను శోధించరా ? కాంతలకు దక్కి నాథులుండిననేకదా సుఖములు. అట్లుగాక పెనగులాడిన ఎడ్డెతనము మించదా ? సరసపు టింతులకు కరుణించుట, కూడుటలు సహజములే కదా ! ఇట్టిచేతలు నీకును ఇంపులే కదా! ఓ శ్రీ వేంకటేశ్వరుడా ! ఆమె ఇట్లు చేయకున్న మంకు తనమని నీవేయనుకొందువు. ఇవి అన్నియు నీ వెరుగనివాడవా ? మాతో నేలనయ్యా చెప్పెదవు ? అని తమ నాయిక యగు అలమేలుమంగ చేతలను వివరించి మెచ్చుకొనుచున్నది.

వరాళి—రూపకం

నీ వెఱగవా ఇది నెర జాణవు
యీవల మాతో నీవే యెందాకా జెప్పేవు ॥పల్లవి॥

పువ్వుల గొని వేసేది పుప్పొడిపై జల్లేది
జవ్వనపు సతులకు సాజమే యది
నవ్వేసేసు కొంటేనే నా సును వలపులెల్ల
చివ్వన గోపించుకొంటే చేరు గూళ తనము ॥నీవెఱగవా॥

మక్కువలు చూపేది మనసు సోదించేది
చక్కని కాంతలకును సాజమే యది
దక్కిలోనై వుండితేనే తతిగొను గూటములు
మిక్కిలి పెనగబోతే మించు నెడ్డతనము ॥నీవెఱగవా॥

కరుణించి చూచేది కాగిలించి కూడేది
సరసపు టింతులకు సాజమే యది
నిరతి శ్రీ వేంకటేశ నీకు నివే యింపులౌను
వరుస నిట్లు గాకుంటే వచ్చు మంకు దనము ॥నీవెఱగవా॥

శ్లోం : 27—257

ప. సా స ని । సా గ రి గా ॥ పా ప మ పా ప ద పా ॥
నీ - - । వె ల _ గ ॥ వా - - యి - - ది ॥

గ మ ప ద । ని స ని ద పా ప మ ॥ గా । గ రి రీ సా ॥
నె - ర - । - - జా - - - _ ॥ ణ । వు - - - ॥

పా । ప మ ద ప ద ॥ స ని ద । ని సా - ॥
యీ । వ - ల - - ॥ మా - - । - తోం - ॥

స రి ని । ద ప మా ॥ ప ద మ । గ రి సా ॥
యెం - - । దా - కా ॥ చె - - । ప్పే - వు ॥ ॥నీ వెలగవా॥

చ. - స । స ని ద ప ద మ ॥ ప మ గ మ । ప ద మా పా ॥
- పు । వ్వు - ల గో _ ని ॥ వే - - - । సే _ - ది ॥

- గ । మ ప దా ॥ స ని ద మ । ద ని సా ॥
- పు । ప్పొ డి పై ॥ జ - - - । ల్లే - ది ॥

- స । సా - ని గ గ ॥ ప మ గా । గ రి రీ సా ॥
- జ । వ్వ - - న పు ॥ స - తు । ల - - కు ॥

స ని ద ని । ద ప మ ప ద ప ద ని ॥ సా । సా - - ॥
సా - - - । జ - మే - - - - - - ॥ య । ది - - ॥

- స । రి సా స ని ॥ ద ని సా । రి ని ద ప మ ॥
- న । వ్వు నే ను - ॥ కొం - ళ్లే । - - - - - ॥

- గ । మ ప ద ప ॥ ద ని । సా సా ॥
- నా । ను ను వ ల ॥ పు - । లె ల్ల ॥

- ప । ప ప ప ద మా ॥ దా - ద । స ని దా - ప ప మ ॥
- చి । వ్వ న కో - - ॥ పిం - చు । - - కొం - ఛే - - ॥

గ మ ప ద । ని స రి స ని ద ప మ ॥ గ గ రి । సా - - ॥
చే - - - । రు - గూ - - - ళ - ॥ త - న । ము - - ॥ ॥నీవెఱగవా॥

అవతారిక :

"పరమాత్ముడగు శ్రీహరిని కోరి సేవింపని వారసురులని, ఆతనిని నమ్మిచెడినవారు లేరని, జీవులకు పరమ సత్యమగు ఈ విషయమును ఎలుగెత్తి చాటుచున్నారు. దిశల యందును సమస్త వస్తువుల యందును నిండి యున్న ఈతనిని పరాశక్తియగు పార్వతి కుతించుచున్నది. ఈతడే బ్రహ్మకు కన్నతండ్రి. మనలను రక్షించుటకు ఈతడే వేంకటాద్రి యందు వెలసి యున్నాడు సుమా! ఇది పరమ రహస్యమైనను జీవుల మేలుకోరి నేను చాటించుచున్నా"నని అయ్యవారు చెప్పుచున్నారు.

రాగ లక్షణం :

రామక్రియ ప్రాచీనములగు రక్తిరాగములలో నొకటి. మేళకర్తల యవతరణమునకు పూర్వము నుండి ప్రసిద్ధముగా నుండిన యీ రామక్రియను లాక్షణికులు 51వ మేళమునకు జన్యముగాను, కొందరు కాశి రామక్రియ అను పేరుతో 51వ మేళముగను చెప్పియున్నారు. సంపూర్ణమగు కామవర్ధని మేళమునకు జన్యముగా ఇప్పుడు దీనిని గుర్తించి వక్రసంపూర్ణముగా పాడుట ప్రచారములోనున్నది. స గ రి గ మ ప ద ని స । స ని ద ని ద ప మ గ రి గ రి స అని ఆరోహణావరోహణము లిట్లున్నను, దాని యందు సంపూర్ణ సంచారములు వచ్చుటయు కలదని కొందరు పెద్దల మతము. దీనిని కాశిరామక్రియ యని వెంకటమఖి 51 మేళముగా చెప్పియున్నను, ఇందు గల వక్రసంచార దాటుస్వర ప్రయోగములను విశేష ప్రయోగములు గాను రక్తిగల స్వర సందర్భములు గాను చెప్పియుండుట వలన ప్రాచీన రాగమగు రామక్రియనే కాశిరామక్రియగా చెప్పుకున్నారేమోనని తోచుచున్నది. దీనినే కామవర్ధని, పంతువరాళి అను పేర్లతో పిలుచుటయు కలదు.

రామక్రియ — ఆది

చాటెద నిదియే సత్యము సుండో
చేటు లేదీతని సేవించినను ॥పల్లవి॥

హరినొల్లని వారసురలు సుండో
సురలీతని దాసులు సుండో
పరమాత్ముడితడే ప్రాణము సుండో
మఱుగక మఱచిన మఱి వేదికను ॥చాటెద॥

వేద రక్షకుడు విష్ణుడు సుండో
సోధించె శుకుడచ్చుగ సుండో
ఆదిబ్రహ్మ గన్నాతడు సుండో
యేదెస వెదకిన నితడే ఘనుడు ॥చాలెద॥

యిహపర మొసగను యీతడె సుండో
వహించుతించె బార్వతి సుండో
రహస్య మిదివో రహి (శ్రీ) వెంకట
మహీధరంబున మనికై నిలిచె ॥చాలెద॥

అ : 6_164

ప. మ గ మ ప గ రి సా | స రి స ని | స రి గా ||
చా - లె ద ని ది యే | స - త్య ము | సుం - డో ||

పా ద నీ స రి స | ని ద ప మ | గ రి సా ||
చే టు లే ది త ని | సే - విం - | చి న ను || ॥చాలెద॥

చ. ప ప పా ప ద ప మ | ప ద ప మ | ప ద ప మ ||
హ రి నొ ల్ల ని వా - | ర సు రు లు | సుం - డో - ||

ప ద ని ని స స స ని | ద ప ద ని | సా సా ||
సు ర లీ - త ని దా - | సు లు సుం - | డో - ||

స రి గ గ రి రి స స | స రి స ని | ద ని స స ||
ప ర మా - త్మ డి త డె | ప్రా - ణ ము | సుం - డో - ||

ప ద ని స ని ద ప మ | ప ద ప మ | గ రి సా ||
మ రు గ క మ ర చి న | మ రి లే - | ది క ను || ॥చాలెద॥

అవతారిక :

"భగవంతుడగు శ్రీ వేంకటనాథుని తత్త్వమును తెలుసుకొని భజింపలేనివారు తపము, జపము, దానము వంటి పుణ్యకార్యము లెన్ని జేసినను వ్యర్థములనియు, శ్రీహరిని సేవించుట తరించుకొరకే"ననియు అయ్యవారు చెప్పుచున్నారు.

రామక్రియ—ఆది

వెలయు నిన్నియును వృథా వృథా
తలపున శ్రీహరి దడసినను ॥పల్లవి॥

ఎడయని పుణ్యము లెన్నియైనా
విడువక చేయుట వృథా వృథా
బడి బడి నే శ్రీ పతి నాత్మలో
దడవక యితరము దడవినను ॥వెలయు॥

ఎరవుల తపముల నెంతైనా
విర విర వీగుట వృథా వృథా
హరి నచ్యుతు బరమాత్మునిని
మరిగి తలచక మఱచినను ॥వెలయు॥

దైవము నెఱగక తమకమున
వే వేలైన వృథా వృథా
శ్రీ వేంకటగిరి చెలువు నిని
సేవించక మతి జెదరినను ॥వెలయు॥

అ : 11 (3)–18

ప. ప ప ద ప ప ప ప మ | గ గ రి రి | గా - - ||
వె ల యు ని - న్ని యు ను | వృ థా - వృ | థా - - ||

గ గ ని ద ప మ గ రి | స రి స ని | సా - - ||
త ల పు న (శ్రీ) - హ రి | ద డ సి న | ను - - || ॥వెలయు॥

చ. మ మ గ గ రి రి స స | ని ని స రి | గా - - ||
ఎ డ య ని పు - ణ్య ము | లె న్ని యై - | నా - - ||

గ మ ప ప ప ద ప మ | గ మా ప | పా - - ||
వి డు వ క సే - యు ట | వృ థా వృ | థా - - ||

ప ద ప ద నీ ని ని | స రి గ రి | స ని సా ||
బ డి బ డి నే (శ్రీ) - | ప తి నా - | - త్మ లో ||

స స రి స ని ని స ని | ద ద ని ద | పా - - ||
ద డ వ క యి త ర ము | ద డ వి న | ను - - || ॥వెలయు॥

అవతారిక :

ఇందు 'స్వర్గానికి వెళ్ళినా ఏకులు వడకుట తప్పలేదు' అను లోకోక్తిని అయ్యవారు తమ అనుభవముతో ఎత్తి చూపి "హరి సర్వోన్నతుడగు దేవుడు. శ్రీ వేంకటేశ్వరుడై శేషాచల మను కలియుగ వైకుంఠము నందు వేం చేసి యుండగా జీవులు ఆ స్వామిని సేవించి, తరించక, దుర్మదమున కల్పవృక్షమును నరికి కాడిగుంజగా పెట్టుకొన్న రీతిని ఆ దేవుని క్షుద్రము లగు తమ కోరికలను తీర్చుమని వేడుకొని చెడిపోవుచున్నా"రని అయ్యవారు యీ కీర్తనము నందు చెప్పుచున్నారు.

రామక్రియ—రూపకం

అక్కటా లోకోన్నతుడు హరి జేరి యిట్లయితి
యెక్కువ స్వర్గానికెక్కి యేకులు వడుకుటా ॥పల్లవి॥

హరికి మొక్కిన మొక్కు లల్ప సుఖమునకు
వెరవెఱుగక తావెచ్చ పెట్టుటా
గరిమి గొండంతపైడి కకగూరకు మూఢ
నరుడు విలువ యిచ్చి సరిగొను కొనుటా ॥అక్కటా॥

తలచే హరి మంత్రము తన భోగములకై
సెలవు సేసికొని తా వెనటియవుట
పులి బందివేట వోయి పూరేడు బట్టి తెచ్చి
ములుచ మానవుడు ముద మందుటా ॥అక్కటా॥

శ్రీ వేంకటేశ్వరుని సేవించి యితరులచే
భావించి యిప్పించుమని పని గొనుటా
కావించి కల్పవృక్షము గాడి గుంజగా చాతి
ఆవల దుర్మద దేహి అజ్ఞాని యవుటా ॥అక్కటా॥

అ : 21-71

ప.   స రి | గా గా ప మ || గా | గ రి సా ||
అక్క | టా లో - - || కో | న్న తు డు ||

స రి | సా స ని || స రి | గ రి గా ||
హా రి | జే రి - || ఇ - | ట్లయి తి ||

గ ప | ప ద స ని || ద ప | ద పా మ ||
ఎక్కు | వ - స్వ - || గ్గా - | ని కె క్క ||

గా | ప మ గ గ రి || స స | రి గా - ||
ఏ | కు - లు - - || వ డ | కు టా - ||

||అక్కటా||

చ.   - ప ద | ని ద దా || ప ద | ప ప ప మ ||
- శ్రీ - | వేం - క || టే - | శ్వ రు ని - ||

- గ ప | ప ద నీ || ద ప | ద ప ప మ ||
- సే - | విం చి - || ఇ త | రు ల చే - ||

- స రి | గా ప మ గ || ప మ గ | గ రి సా ||
- భా - | విం చి - ఇ || ప్పిం - - | చు మ ని ||

స ని | స రి గ రి || గా | - - - - ||
ప ని | గో - ను - || టా | - - - - ||

- గ మ | పా ద ప || దా | నీ స స ||
- కా - | విం చ క || ల్ప | వృ క్ష ము ||

స రి | గా గ రి || గ మ ప మ | గ రి గా గ ||
కా దె | గు జ - || గా - - - | - - బా తి ||

- సఁ | సఁ సాఁ సఁ ని || సఁ గఁ రీఁ | సాఁ - ని ద ప ||
- ఆ | వ ల దు - || ర్మ - ద | దే - - హి - ||

- ప మ | గ మ ప ద సఁ ని చా || ప మ గ మ | గ రి సా ||
- అ - | జ్ఞా - - - - - ని || య - వు - | - - టా ||

స రి | గా గా ప మ || గా | గ రి సా ||
అ క్క | టా లో - - || కో | న్న తు డు || ॥అక్కటా॥

అవతారిక :

నాయకుని చేష్టలను సిగ్గుగా భావించిన చెలి, చెంతకు రాగా ఆమెను లాలించి మన్నించవలెను గాని నీ విట్లుండుట తగునా? అని మెత్తని మాటలతో మందలించుచున్నది.

రాగ లక్షణం :

బౌళి రామక్రియ అనునది ప్రాచీన రాగములలో నొకటి కావచ్చును. ఇందు యితర వాగ్గేయకారుల రచనలు కానరాకుండుటవలన ఇప్పుడు లుప్తమై పోయినట్లే భావించబడుచున్నది. కాని బౌళి రామక్రియ అను పేరు నందు సూచించబడినట్లు ఆరోహణమున బౌళి, అవరోహణ మున రామక్రియ యుంచి ప్రయత్నించినచో ఇది యొక కొత్త, అందమైన రెండు రాగముల మేళవింపువలె స్ఫురింపజేయుచున్నది. స రి గ ప ద స । స ని స ద ప మ గ రి స రి గ అను నవి ఆరోహణావరోహణములు. ఇందు సంచారములు ప్రయోగములు పాడి అనుభవ పూర్వ కముగా తెలుసుకొనవలసి యుండును. ఇది యిప్పటి 51వ మేళమగు కామవర్ధని లేక కాశిరామ క్రియ జన్యము.

బౌళిరామక్రియ — చాపు

అందరు నెఱిగినవే అన్ని పనులు
అందియ్యరాదా వీడె మంత సిగ్గులేటికి ? ॥పల్లవి॥

చిప్పిలి చెమట నీరు చెక్కుల వెంటాగారగా
చెప్పరాని వూడిగాలు సేసీనాపె
దప్పిదేరే మోవితోడ దగదొట్టి మాటలాడీ
గప్పురమై నా నీరాదా కడుసిగ్గులేటికి? ॥అందరు॥

పెనుదురు మట్టే వీడి పిక్కలవెంటా జారగా
పెనగి నిన్ను విలచీ ప్రియురాలు
నినుపు నిట్టూర్పులతో నిలుచుండి నవ్వు నవ్వీ
యెనసి విసరరాదా యింకా సిగ్గులేటికి ? ॥అందరు॥

పూసిన కస్తూరి పూత పొడి పొడి యైరాలగ
ఆసల నలమేల్మంగ అలమీ నిన్ను
యీసులేక శ్రీ వేంకటేశ యేలితివి మమ్ము
జేసుకొన్న పతి వింతే సిగ్గుపడ నేటికి ? ॥అందరు॥

రేకు : 19—513

ప - - ప | ప మ గ గ రి || స సా | ని స రి స రీ ||
- - అం | ద - - రు - || నె టి | గి - న - వే ||

- - స రి | గ రి గ గ || పా - | - - ప మ గ రి ||
- - అ - | న్ని - ప ను || లు - | - - - - - - ||

స రి గా ప | ప మ గ గ ద ప || దా - సా - | సా సా ||
- - - అం | దీ - - య - - || రా - దా - | వి డే ||

సా స రి | గ రి సా || స ని ద ని ద | పా ప మ గ రి ||
ము అం - | త - సి || గ్గ - - - - | లే టి - - - ||

స రి గా ప | ప మ గ గ రి ||
కి - - అం | ద - - రు - ||

చ. - - ప | పా పా || ప మ గ మ గ | రీ సా ||
- - చి | ప్పి లి || చె - మ - - | ట నీ ||

స ని ధా ఫ ధ | సా సా || స రి గా గ రి | గా దా ||
రు - - చె - | క్కు ల || వెం - - ట - | జా రా ||

పా స రి | గా పా || ప పా | పా ద ప మ గ ద ప ||
గా చె - | ప్ప రా || ని యూ | డి - - - - గా - ||

దా ప ద | సా - - || స ని ద ని ద | పా - - ||
లు చే - | సీ - - || నా - - - - | పే - - ||

- - ప ద | సా స రి గ రి || గా స రి | గా ప మ గ రి రీ ||
- - ధ - | ప్పి దే - - - || రే మో - | వి - - తో - - ||

సా స రి | గా ప మ గ రి రీ || సా - సా - | ని స రి స రీ ||
డ ద గ | దొ - - ట్టి - - || మా - టా - | లా - - - డ ||

సా స | స ని ద ద ని దా || పా ప మ | గ ప దా ||
- గ | ప్పు - - ర - - || మై - - | నీ - రా ||

సా స ని | ద ని ద పా || పా ద ప మ గ దా | పా ప మ గ రి ||
దా క డు | సి - - గ్గు || తే - - - - - | టి కీ - - - ||

స రి గా ||
- - - ||

||అందరు||

అవతారిక :

ఇందు ఆమె నాయకుడగు శ్రీవేంకటేశ్వరునిపై అలిగి ముంగోపమున ఒట్టు పెట్టుకొన్నదట. అందుచే తానే యాతని కడకు పోజాలదట. నాయకుడు చెలులచే లేకల నంపి "నాకు తాను మొక్కితినని కబురంపినాడు తానే యిటకు రావచ్చు కదా! నిజముగ వలపులు కలిగినచో ఏది చేసినను చెల్లునుగదా!" అని స్వామియందలి మోహమును తనవారితో చెప్పుకొనుచున్నది.

బౌళిరామక్రియ — రూపకం

అన్నిటా ఘనుడు దాను అందుకేటిదే
వున్నట్టె చెప్పగదరే వూరకుండ నేలా ? ॥పల్లవి॥

చెలుల దా నంపినాడు చెంత నే రాకుండగాను
అలిగి వుందాన దొల్లె అందుకేటిదే ?
కలగి ముంగోపమున కాని వొట్టు వెట్టుకొంటి
పిలిపించ రాదు నాకు పిన్న దాననేను ॥అన్నిటా॥

ముంచి లేక లంపినాడు మొక్కితి నే నన్నాడు
యెంచితే నెంతయిన గద్దు యే మందునే ?
పంచుక యిందరిలోన బంత మెల్ల నాడుకొంటి
అంచలనాకు రారాదు ఆట దాన నేను ॥అన్నిటా॥

సంగడి గూడు చున్నాడు చనవెల్ల నిచ్చినాడు
యెంగిలి మో వడిగిని యేమందునే
సంగతై శ్రీవేంకటేశ్వరు డిట్టె నన్ను గూడె
చెంగట మెచ్చగ రాదు సిగ్గు తోడినేను ॥అన్నిటా॥

శ్లో : 17—232

ప. - గ । పా దా ॥ ప మ । గ రి స రి ॥
- అ । న్ని టా ॥ ఘు ను । డు తా - ను ॥

- గ । ప ద సా స ని దా ॥ ద ని దా । పా - - ॥
- అం । దు - - కే - - ॥ - - టి । దే - - ॥

- ప ద । సా సా ॥ స ని ప । ద ప ప మ ॥
- వు - । న్న ట్టే ॥ చె - - । ప్ప గ ద రే ॥

గా । ప ద స ని ద ॥ ప మ గ ప । గ రి సా ॥
వూ । ర కుం - - డ ॥ నే - - - । - - ల ॥ ॥అన్నిటా॥

చ. - ప ద । పా ద ప ద ప ద ప ॥ ప మ గా । ప మ గ రి రి స ॥
- చె లు । ల తా - - - - - - ॥ నం - - । పి - నా - - డు ॥

- స । రి స ని ప ధ ॥ స రి । గ రి గా గ ॥
- చెం । త నే - రా - ॥ కుం - । డ - గా ను ॥

- గ ప । పా దా ॥ ప ద । స స స ని దా ॥
- అ లి । గి వుం ॥ దా - । న డొ - - ల్లె ॥

- గ । ప ద ని ద ద ॥ పా । - - - - ॥
- అం । దు కే - - టి ॥ దే । - - - - - ॥

- ప ద । సా స రి ॥ గ రి । స రి గా ॥
- క ళి । గి ము్ం - ॥ గో - । ప ము న ॥

- గ౹ ప మ గ ꠱ ꠱ స ॥ స ని ప ౹ ద సా స ॥
- కా ౹ ని - వొ - - ట్టు ॥ జె - - ౹ ట్టుకొంటి ॥

- స రి ౹ సా సా ॥ స ని ప ౹ ద పా మ ॥
- పి లి ౹ పిం చ ॥ రా - దు ౹ - నా కు ॥

- గ ౹ ప ద స ని ద ॥ ప మ గ ప ౹ గ రి సా ॥
- పి ౹ న్న దా - - న ॥ నే - - - ౹ - - ను ॥ ॥అన్నిటా॥

అవతారిక :

ఇందు "చిత్తజ జనని, కలిమికాంత, జలధికన్య, కమలా రమణియగు అలమేలు మంటను, శ్రీ వేంకటనాధుడు, జలధిశాయి, కమలాక్షుడు" అని స్వామివారిని అందమగు మాటలతో పిలుచుకొనుచు అయ్యవారు మంగళమును పాడుకొను చున్నారు.

రామక్రియ — ఆది

మరలి మరలి జయ మంగళము
సొరిది నిచ్చలును శుభమంగళము ॥పల్లవి॥

కమలా రమణికి గమలాక్షునకును
మమతల జయ జయ మంగళము
అమర జనని కిని అమరవంద్యునకు
సుముహూర్తముతో శుభమంగళము ॥మరలి॥

జలధి కన్యకును జలధి శాయికిని
మలయుచును శుభ మంగళము
కలిమి కాంత కాకలికి విభునికిని
సుళువుల యారతి శుభ మంగళము ॥మరలి॥

చిత్తజు తల్లికి శ్రీ వేంకటపతికి
మత్తిల్లిన జయం మంగళము
యిత్తల నత్తల యిరువుర కౌగిటి
బొత్తుల రతులకు శుభ మంగళము ॥మరలి॥

అ : 5—273

ప. - ద సా ని దా ప మ గ రి । గా - మ । పా ద ప ॥
- మ ర లి మ ర లి జ య । మం - గ । ళం - - ॥

- ప దా ప ద ని స స రి । స ని ద ని స రి । సా ని ద పా ॥
- సొ రి ది ని - చ్చ లు ను । శు భ మం - - - । గ - - ళం ॥

చ. - గ మా పా - ద ప మ ప । ద ని సా స ని దా । పా ని ద పా ప మ ॥
- క మ లా - ర మ ణి కి । క - మ లా - - । ఘ న - కు ను - ॥

- గ మా ప మా గ రి స రి । గా - మ । పా - - ॥
- మ మ త ల జయ జయ । మం - గ । ళం - - ॥

- ప దా ప ద ని స̇ రి స̇ । స̇ రి̇ గ̇ ప̇ । గ̇ రి̇ స̇ స̇ ॥
- అ మ ర జ న ని కి ని । అ మ ర వం । - ద్యు న కు ॥

- ద నీ సా - ని ద ప మ । గ రి గా । - మ పా ॥
- సు ము హూ - ర్త ము తో - । శు భ మం । - గ ళం ॥ ॥మరలి॥

— సమాప్తము —

అనుబంధము

రాగముల పట్టిక

సంఖ్య	రాగము	మేళకర్త	ఆరోహణ	అవరోహణ
1.	సామవరాళి	3	స రి మ ప ద ని స̇	స ని ద ప మ గ రి స
2.	బిలాస్‌ఖనీ తోడి	8	స రి గ ప ద ని స̇	స̇ ని ద మ గ రి గ స
3.	తోడి	8	స రి గ మ ప ద ని స̇	స̇ ని ద ప మ గ రి స
4.	భూపాళం	8	స రి గ ప ద స̇	స̇ ద ప గ రి స
5.	ధన్యాసి	8	స గ మ ప ని స̇	స̇ ని ద ప మ గ రి స
6.	ఆహిరి	8	స రి స గ మ ప ద ని స̇	స̇ ని దా ప మ గ రి స
7.	నాగవరాళి	8	స రి గ మ ప మ ద ని స̇	స̇ ని ద మ ప గ మ గ రి స
8.	హెజ్జజ్జి	13	స రి గ మ ప ద స̇	స̇ ని ద ప మ గ రి స
9.	మాళవిగౌళ	15	స రి గ మ ప ద ని స̇	స̇ ని ద ప మ గ రి స
10.	మంగళకైశిక	15	స రి గ మ ప మ ద ని స̇	స̇ ని ద ప మ గ రి స
11.	మలహరి	15	స రి మ ప ద స̇	స̇ ద ప మ గ రి స
12.	పూరవి	15	స రి గ మ ద ప ద ని స̇	స̇ ని ద ప మ గ మ గ రి స
13.	వసంత	15	రి స గ మ ద ని స̇	సా ని ద ని ద మ గ మ ప మ గ రి స
14.	పాడి	15	స రి మ ప ద ప ని స̇	స̇ ని ప ద ప మ రి స
15.	బౌళి	15	స రి గ ప ద స̇	స̇ ని ద ప గ రి స
16.	నాదనామక్రియ	15	ని̣ స రి గ మ ప దా	ద ప మ గ రి స ని̣
17.	గుండక్రియ	15	స రి గ మ ప ద ని స̇	స̇ ద ని ప ద మ ప మ గ రి స
18.	గుజ్జరి	15	స రి గ మ ప ద ని స̇	స̇ ద ని ప మ గ రి స
19.	సింధురామక్రియ	15	స గ మ ప ద ని స̇	స̇ ని ప ద ప మ గ రి గ స
20.	సావేరి	15	స రి మ ప ద స̇	స̇ ని ద ప మ గ రి స
21.	గౌళ	15	స రి గ మ రి మ ప ని స̇	స̇ ని ప మ రి గ మ రి స

సంఖ్య	రాగము	మేళకర్త	ఆరోహణ	అవరోహణ
22.	సాళంగ నాట	15	స రి మ ప ద స̇	స̇ ని ప ద ప మ గ రి స
23.	సౌరాష్ట్రి	17	స రి గ మ ప ద ని స̇	స̇ ని దా ప మ గ రి స
24.	లలిత	17	స గ మ ద ని స̇	స̇ ని ద మ గ రి స
25.	భైరవి	20	స గ రి గ మ ప ద ని స̇	స̇ ని ద ప మ గ రి స
26.	దర్బారి కానడ	20	స రి గా మ ప దా ని స̇	స̇ ని ప మ గ మ రి స
27.	వసంత వరాళి	20	స రి మ ప ద స̇	స ని ద ప గ రి స
28.	నాగ గాంధారి	20	స రి మ గ మ ప ద ని స̇	స̇ ని ద ప మ గ రి స
29.	హిందోళ వసంతం	20	స గ మ ప ద ని స̇	స̇ ని ద మ ప మ గ స
30.	శ్రీ	22	స రి మ ప ని స̇	స̇ ని ప ద ని ప మ రి గ రి స
31.	కన్నడ గౌళ	22	స రి గ మ ప ని స̇	స̇ ని ద ప మ గ స
32.	మనోహరి	22	స గ రి గ మ ప ద స̇	స̇ ద ప మ గ రి స
33.	సైంధవి	22	ని̣ స రి గ మ ప ద ని	ని ద ప మ గ రి స ని̣ ధ̣
34.	హిందోళ	22	స గ మ ద ని స̇	స̇ ని ద మ గ స
35.	రీతిగౌళ	22	స గ రి గ మ ని ని స̇	స̇ ని ద ప ద ని ద మ గ రి స
36.	మాళవశ్రీ	22	స గ గ మ ప ని ని స̇	స̇ ని ద ప మ ప ని మ మ గ ప
37.	పళమంజరం (ఫలమంజరి)	22	స గ మ ద స̇	స̇ ని ద ప మ గ మ రి స
88.	శుద్ధ దేశి	22	స గ రి గ స రి గ మ ప మ ని ద ప ని స̇	స̇ ని ద ప మ రి మ గ రి స
39.	దేశి	22	స రి మ ప ని మ ప స̇	స̇ ని స మ ప గా రి స
40.	మధ్యమావతి	22	స రి మ ప ని స̇	స̇ ని ప మ రి స
41.	ముఖారి	22	స రి మ ప ద ని ద స̇	స̇ ని ద ప మ గ రి స
42.	వేళావళి	23	స రి గ మ ప ద స̇	స̇ ని ద ప మ గ రి స
43.	నట్ట నారాయణి	28	స రి గ మ ద ని ద స̇	స̇ ని ద ప మ గ మ రి స
44.	నారాయణి	28	స రి మ ప ద స̇	స̇ ని ద మ రి స
45.	మాళవి	28	స రి గ మ ప మ ద ని స̇	స̇ ని ద ని ప మ గ మ రి స
46.	కాంభోజి	28	స రి గ మ ప ద స̇	స̇ ని ద ప మ గ రి స
47.	శంకరాభరణం	29	స రి గ మ ప ద ని స̇	స̇ ని ద ప మ గ రి స

సంఖ్య	రాగము	మేళకర్త	ఆరోహణ	అవరోహణ
48.	క రంజి	29	ని̣ స రి గ మ ప	ద ప మ గ రి స ని̣
49.	శుద్ధ వసంతం	29	స రి గ మ ప ద ని స̇	స̇ ని ద మ ప మ గ రి స
50.	ఆరభి	29	స రి మ ప ద స̇	స̇ ని ద ప మ గ రి స
51.	పూర్వగౌళ	29	స గ రి గ స రి మ ప ద ని స̇	స̇ ని ద ప మ గ రి స
52.	నీలాంబరి	29	స రి గ మ ప ద ప ని స̇	స̇ ని ద ని ప గ రి గ స
53.	సామ	29	స రి మ ప ద స̇	స̇ ద ప మ గ రె స
54.	బిలహరి	29	స రి గ ప ద స̇	స̇ ని ద ని ద ప మ గ రి స
55.	దేశాక్షి	29	స రి గ ప ద స̇	స̇ ని ద ప మ గ రి స
56	దేవ గాంధారి	29	స రి గ రి మ ప ద ని స̇	స̇ ని ద ని ద ప మ గ రి స
57.	సామంతం	30	స రి గ మ ప ని స̇	స̇ ని ద ని ప మ గ రి స
58.	నాట	36	స రి గ మ ప ద ని స̇	స̇ ని ప మ రి స
59.	వరాళి	39	స గ రి గ మ ప ద ని స̇	స̇ ని ద ప మ గా రి స
60.	రామక్రియ	51	స గ రి గ మ ప ద ని స̇	స̇ ని ద ని ద ప మ గ రి గ రి స
61.	జౌళి రామక్రియ	51	స రి గ ప ధ స̇	స̇ ని స̇ ద ప మ గ రి స రి గ

అన్నమాచార్యులవారి

అధ్యాత్మ శృంగార సంకీర్తనలు

(స్వరసహితము)


ద్వితీయ సంపుటము



స్వరరచన: 'కళాప్రవీణ' మంచాళ జగన్నాథరావు

సంపాదకులు: వాడ్రేవు పురుషోత్తం

తిరుమల తిరుపతి దేవస్థానములవారి ప్రచురణ



SRI PADMAVATHI AMMAVARU



SRI VENKATESWARA SWAMIVARU

తొలి పలుకు

శ్రీ వేంకటేశ్వరుని పరమ భక్తుడు, పదకవితా పితామహుడు తాళ్ళపాక అన్నమాచార్యుల వారి కీర్తనలను ధాతు మాతువులతో అందించే కృషిలో ఇదొక సరికొత్త ప్రయత్నం. సంకీర్తనాచార్యులుగా ముప్పది రెండువేలకు పైగా రచనలను రూపొందించి పాడిన వాగ్గేయకారుడు అన్నమయ్య. వారి సంగీతం 'యీ విధంగా వుండి వుంటుంది' అని ఊహించి సాధ్యమైనంతవరకూ వారు ఉదహరించిన రాగములలోనే సంగీతపు వరుసలను కూర్చి, ప్రతికీర్తనకు అవతారికతో బాటుగా రాగలక్షణములను కూడా చేర్చడం ఒక విశిష్టమైన పద్ధతి. ఈ పద్ధతి కష్టసాధ్యమైనది. విద్వాంసులకు, ప్రారంభకులకు, అందుబాటులో ఉండేలాగున, స్వర లిపిని రూపొందించి, ఒక సమగ్రతను ఈ గ్రంథానికి సంతరించారు మంచాళ సోదరులు.

తాళ్ళపాక వారి వంశం సంగీత సాహిత్యాలకు నిలయం. అదొక అమూల్యమైన నిధి. ఒక రత్నభాండారం. ఆ భాండారంలో అమూల్యాలైన రత్నరాసులెన్నో అసంఖ్యాకంగా ఉన్నాయి. వాని నుండి శ్రీ మంచాళవారు ఈ సంపుటిలోనికి కొన్నింటిని మాత్రమే ఎన్నుకొన్నారు. ఈ కీర్తనలకు సంగీతాన్ని సమకూర్చి మన కందించిన 'కళాప్రవీణ' మంచాళ వారు సరస సంగీత సాహిత్యప్రియుల అభినందనలను అందుకొన్నారు.

ముప్పదిరెండువేల కీర్తనలలో 'తన స్వామి' శ్రీ వేంకటేశ్వరుని 'మన స్వామి'గా భావించి, భజించి, అనిర్వచనీయమైన రసానుభూతిని అనుభవించిన అన్నమయ్య ప్రతిపలుకు, మధుర భక్తిభావ భరిత మనడంలో సందేహం లేదు.

తాళ్ళపాక వారి చరిత్ర సమగ్రంగా వ్రాసిన డాక్టర్ వేటూరి ఆనందమూర్తిగారికి, సంగీత ప్రశస్తిని వ్రాసిన సంగీత విద్యాసాగర, గానసాహిత్య శిరోమణి శ్రీ ఆర్. ఆర్. కేశవమూర్తిగారికి, 'వాగ్గేయకారులలో అన్నమయ్య స్థానం' అన్న అంశాన్ని గురించి విపులంగా వివరించిన 'కళాప్రపూర్ణ' శ్రీ బాలాంత్రపు రజనీకాంతరావుగారికి మా ధన్యవాదాలు.

పరంపరగా వెలువడే ఈ సంగీత కావ్యకుసుమాలను ఎవరెంతగా ఆదరించగలిగితే మా ప్రయత్నాలు అంతగా సఫలీకృత మవుతాయని మనవి. సెలవు.

పి. వి. ఆర్. కె. ప్రసాద్, ఐ. ఏ. ఎస్.
కార్యనిర్వహణాధికారి,
తిరుమల తిరుపతి దేవస్థానములు.

తాళ్ళపాకకవుల చరిత్ర - సంప్రదాయము

అన్నమయ్య

పరమ పురుషుని ఆకృతికి ప్రకృతిగా తాళ్ళపాక కవులు ఎత్తి నిలిపిన సంకీర్తన కళా మందిరమునకు అచ్చమైన మతము పునాది. సంస్కృతాంధ్రములు కట్టడపు శిలలు శతక వచన సంకీర్తనాది సాహితీ ప్రక్రియలు సోపానములు. అందలి యారాధ్య దైవము శ్రీ వేంకటేశ్వర స్వామియే. ధర్మార్థ కామ మోక్షములు చతుర్విధ ప్రాకారములు మధుర కవితలు ద్వార వాకిళ్లు సార్వజనీనము స్వాకాలికమునయిన ఉత్తమ భావసంపద తన్మందిర శ్రీ భండారము ఆ కవులు తామే అర్చకులు. భక్తియే భగవత్ప్రసాదము. నృత్యగానములే స్వామికంగ రంగ భోగములు రసిక వర్యులే యాత్రికులు ఇదియే వారి కవితాస్వరూపము.

గత పది వందలేండ్లలో వర్తిల్లిన ఆంధ్ర సాహిత్య చరిత్ర యొక్క గౌరవ భారము నత్యధికముగా తమ భుజస్కంధముల మీదనే మోసిన వారిలో పదునైదవ శతాబ్దిలో ప్రసిద్ధి కెక్కిన తాళ్ళపాక కవి పుంగవులే ప్రముఖులు. ఆనాడు వాఙ్మయ రంగమున వారు సాధించక వదలిన ప్రక్రియలేదు. సాధించని నవ్యత కానరాదు. చేయని ప్రయోగమును లేదు, చెందని ప్రయోజనమును లేదు. మార్గకవితను మన్నించుచునే దేశి కవితను తీర్చిదిద్దినారు. పద రచనా ప్రక్రియకు పరికల్పకులై భక్తికి పట్టాభిషేకము గావించి స్వామివారి కూడిగము చేసినారు. సాహిత్యమును ప్రజల కందుబాటు లోనికి దెచ్చి పరువును బరువును గల ప్రజాకవులై వాసి కెక్కినారు. సాహిత్య నృత్య సంగీత విద్యల కాశ్రయ స్థానముగా సంకీర్తన రచనా ప్రక్రియ నొక సమాహార కళా స్వరూపముగా ఆవిష్కరించినారు. తాము ఆడి, పాడి తరించినారు. కన్నవారిని, విన్నవారిని తరతరాలు తరింప జేసినారు 'నానాటి బతుకు నాటకమును' అన్ని కోణములందును తమ సంకీర్తన దర్పణమున బట్టి చూపి కానక కన్న కైవల్య శ్రీని ప్రతిఫలింప జేసినారు. తాళ్ళపాక వారు పెక్కురొక కుటుంబముగా మని ఒక్క భావసూత్రము మీదుగాచని, లోకము నకు మార్గదర్శకులైనారు. ఆ తాళ్ళపాక కవిపుంగవులలో ఆద్యుడు అన్నమాచార్యుడు. ప్రముఖులు తక్కిన పరివారము వారు.

'చిన్నన్న ద్విపద కెఱగును
పన్నుగ పెద తిరుమలయ్య పదమున కెఱగున్
మిన్నంది మొఱసె నరసిం
గన్న కవిత్వంబు పద్యగద్య శ్రేణిన్'

తాళ్ళపాకవారు నందవర వంశీకులు. వైదిక బ్రహ్మణులు. ఋగ్వేదులు ఆశ్వలాయన సూత్రులు. భారద్వాజసగోత్రులు. పొత్తపినాటి సీమలోని తాళ్ళపాక గ్రామమున (తాళ్ళపాక నేటి కడపజిల్లా రాజంపేట తాలూకాలోనున్నది) వర్తిల్లినవారు. వీరి జన్మస్థానము తాళ్ళపాక గ్రామమే యైనప్పటికిని, ఈ వంశాంబుధికి చంద్రముడైన అన్నమాచార్యుని మొదలుకొని వీరందరును (క్రీ. శ 15, 16 శతాబ్దులలో) తిరుమల తిరుపతులందే స్వామి సన్నిధిని స్థిరనివాస మేర్పరచుకొని అక్కడే కాలము గడపిరి. దేశమంతయు దిరిగి వైష్ణవమత ప్రచారము గావించిరి. స్మార్త బ్రాహ్మణులయినప్పటికిని అదివణ్‌శఠగోపయతుల శిష్యులై మతము పుచ్చుకొని వీరు వైష్ణవులైనారు. వైష్ణవ మతమునకును వేంకటాచలం క్షేత్రమునకును ఎనలేని రీతిని కైంకర్య మొనర్చి ధన్యజీవనులయినారు. తాత్త్వికులై, వేంకటాద్రీశునకు పరమభక్తులై, సార్వజనీనమును, తాత్త్విక మతమును నగు విశిష్టాద్వైతమును లోకమును జాటుటకై దీక్షా కంకణులైనారు. తామనుభవించిన తన్మతాను భూతి వైశిష్ట్యమును పదిమందికి పంచిపెట్టుటకై తహతహ లాడినారు. సంగీత సాహిత్యములను సాధనములుగా గొని తత్త్వదృష్టితో మత సాహిత్య సంగీతములకు మేలు కలయికను చేకూర్చి కళాలక్ష్మి కందాలు దిద్దినారు. ప్రాత నెఱిగి క్రొత్తను క్రొంగ్రొత్తగా నావిష్కరించినారు. అనుభవించి భూతమునందలి మాలిమిని తొలగించి లక్ష్యాలోకమున భావియందలి మేలిమిని వర్తమానమున మహనీయముగా సాధింప జాలినారు.

వీరశైవమత ప్రచారమునకై శక్తి సామర్థ్యముల నంకితము గావించుకొని సాహిత్యమునే సాధనముగా గొని క్రొంగ్రొత్త రీతులను వెలయించిన అలనాటి శైవకవుల నవ్యతయు, మతమన్నది నేత్రపట్టమై సాహితీ చంద్రాలోకనము గోల్పోయి అంధకారమున తడవులాడుకొనుచుండిన అక్షరాస్యులకు మహాకవిత్వ దీక్షావిభిబాని రసాలోకనము గల్పించిన తిక్కనగారి మనీషయు, తాళ్ళపాకవారిలో అతిరమ్యముగ మేళవించిన వనవచ్చును. ఆంధ్ర సాహిత్య గౌరవ భారమును వారు కలసి మోసినంత ఈ కుటుంబము వారొక్కరొక్కరే మోసినారు. అందుకే ఆంధ్ర వాఙ్మయ ప్రపంచమున తాళ్ళపాక వారికి విశిష్టమగు స్థానమున్న దనుట. తాళ్ళపాక వారొక్కరుకారు పలువురు. వారును భిన్నులు కారు. ఒక్క కుటుంబము వారు ఆ యొక్క కుటుంబమువారే పుత్రులు, పౌత్రులు. దౌహిత్రులు, పురుషులు, స్త్రీలు అందరు కలసి ఒక్క సంస్థగా చేరి కళారాధనము గావించుచు స్వామిసేవలో తరించినారు. క్రీ. శ. 15–16 శతాబ్దులలో వర్తిల్లి ప్రసిద్ధి చెందిన తాళ్ళపాకవారి వంశమున తాళ్ళపాక అన్నమాచార్యుడు (అన్నమయ్య. అన్నయాచార్యులు, అన్నయార్య మొ॥ నామాంతరములు) ఆయన భార్య తిమ్మక్క, ఇంకను, తాళ్ళపాక నరసింహకవి, తాళ్ళపాక పెదతిరుమలాచార్యులు, తాళ్ళపాక చిన తిరుమలయ్య, తాళ్ళపాక అన్నయ్య, తాళ్ళపాక పెదతిరువేంగళనాథుడు, తాళ్ళపాక చిన్నన్న, తాళ్ళపాక కోనేటి తిరువేంగళ నాథయ్య, తాళ్ళపాక తిరువేంగళప్ప ముఖ్యులు,

సుప్రసిద్ధులగు నీ తాళ్ళపాక వారిలో వంశఖ్యాతికి మూలపురుషుడగు అన్నమాచార్యుడు క్రీ. శ. 1424లో జన్మించినట్లు తెలియుచున్నది. అటుపై నీ తాళ్ళపాక వారిలో సుప్రసిద్ధ రచయితలగు వారి కాలమితిని స్పష్టముగా నెఱుగుటకు దగిన శాసనాధారములు కొన్ని క్రీ. శ. 1553, 1559, 1564 సంవత్సరముల వఱకును కాననగుచున్నవి. ఆ మీద కూడ నీ వంశమువారు వర్ధిల్లి నేటికిని ఆంధ్రదేశమున విద్యా వివేకములతో వర్ధిల్లుచున్నారు. కాని రచయితలుగా విద్వాంసులుగా పేరుపొందిన తాళ్ళపాక వారిలో చినతిరుమలాచార్యుని తనయుడగు తిరువేంగళప్పయు, పెదతిరుమలాచ్యాని కుమారుడగు కోనేటి తిరువేంగళనాథుడును గడపటివారుగా గ్రహింపవచ్చును. క్రీ. శ. 1564 సంవత్సరము వఱకును వీరి శాసనములు కాననగు చుండుటచేత అప్పటికిని మఱి కొంతకాలము తరువాత వఱకును (అశతాబ్ది యంతమువఱకు) గూడ స్వామిసేవయు సారస్వతారాధనము గావించుచు సంపదభివృద్ధులతో వారు వర్ధిల్లియుండు రనదగును.

అనగా దాదాపు ఒకటిన్నర శతాబ్ది కాలము విజయనగరరాజుల పరిపాలనా కాలమున వీరు విఖ్యాతితో వెలసి వైష్ణవ మతమునకు ఆంధ్రభాషకును సంగీతకళకును నిరుపమానమగు సేవ గావించినారన్నమాట ! మన దేశ చరిత్రలో రాజకీయ మత సాంఘిక, భాషా సారస్వత రంగములలో స్వర్ణయుగమని ఖ్యాతిగాంచిన ఆ కాల ఖండముననే తాళ్ళపాకవారు వర్ధిల్లి ఆ గౌరవ భారము నెంతగానో తమ భుజస్కంధములపై మోసి యుందురనుట అతిశయోక్తి కాదు.

తాళ్ళపాకవారి సంకీర్తనపు రాగిరేకులలో ప్రారంభమున నీ శాసనాక్షరములు లిఖింపబడియున్నవి.

“స్వస్తిశ్రీ జయాభ్యుదయ శాలివాహన శక వరుషంబులు ౧౩౪౬ అగునేటి క్రోధి సంవత్సరమందు తాళ్ళపాక అన్నమాచార్యులు అవతరించిన పదారుయేండ్లకు తిరువేంగళనాథుండు ప్రత్యక్షమైతేను అది మొదలుగాను శాలివాహన శక వరుషంబులు ౧౪౨౪ అగునేటి దుందుభి సంవత్సర ఫాల్గుణ బహుళ ౧౨ నిరుధానకు తిరువేంగళ నాథుని మీదను అంకితముగాను తాళ్ళపాక అన్నమాచార్యులు విన్నపము చేసిన శృంగార సంకీర్తనములు”

క్రీ. శ. 1424లో జన్మించిన అన్నమాచార్యులకు పదునారవయేట, అనగా క్రీ.శ. 1440లో, స్వామి ప్రత్యక్షమాయెను. అది మొదలుగా సంకీర్తన రచన గావించుకొనుచు ప్రఖ్యాతిగాంచిన అన్నమయ్యగారి మహిమ విని టంగుటూరి పరిపాలకుడుగా, దండనాధుడుగా నుండిన సాళువ నరసింహరాయడు బహుశః క్రీ.శ. 1450-60ల నడుమ వారి స్నేహమపేక్షించి యుండును. అన్నమాచార్యుని యాశీర్వాద బలమున నాతడు క్రమముగా విజయ పరంపర నంది విజయనగరాధీశుడై యుండును,

అన్నమయ్య క్రీ. శ. 1503లో నిర్యాణమందెను. అంతకు బూర్వమే అతడు, మనుమడగు చిన తిరుమలాచార్యునకు బ్రహ్మోపదేశము కావించెను. ఈ బ్రహ్మోపదేశానంతరము తాతగారు కొంతకాలము జీవించియుండినట్లు మనుమని సంకీర్తనలను బట్టి తెలియవచ్చుచున్నది. 1496-98 ప్రాంతముల చిన తిరుమలయ్య యుపనయనము జరిగినదనుకొన్నచో నాతని జన్మము 1488-90 ప్రాంతమగును. అప్పటికి చిన తిరుమలయ్య తండ్రి పెద తిరుమలయ్యకు 30 ఏండ్లనుకొన్నను అతని జన్మము 1458-60 ప్రాంతమగును. అనగా అన్నమయ్యకు 30 ఏండ్ల వయస్సు దాటిన పిదప ద్వితీయ సంతానమగు పెద తిరుమలయ్య కలిగినాడన్నమాట.

అన్నమయ్య నిర్యాణ సంవత్సర మాస దినములు స్పష్టముగా నెరిగిన మనకు అతని జనన మాస నక్షత్రాదికమును గూర్చిన వివరములా రాగిరేకులందు లేకుండుట కొంత కొఱతయే గొల్పుచున్నది. అయినను ఆ లోపము ఇతర సాధనముల మూలమున తీరుచునేయున్నది. చిన్నన్న వ్రాసిన అన్నమాచార్య చరిత్ర మూలమున "వక్కని గ్రహము లుచ్చమున మూడలర. అనుపమ లగ్నంబునందు వైశాఖమున విశాఖను జగంబున నుల్లసిల్ల, జనియించె నన్నమాచార్యుండు—' అని యున్నది. వైశాఖమాసమున విశాఖా నక్షత్రమున అన్నమయ్యగారి జన్మ నక్షత్రోత్సవ కైంకర్యము జరుపబడుచుండినట్లు తిరుపతి శాసనము లందున్నది. వీనిని పరిశీలించి క్రీ శ. 1424 క్రోధి వైశాఖమాసమున విశాఖా నక్షత్రమున అన్నమయ్య జన్మించినాడనవచ్చును. నిర్యాణము క్రీ శ. 1503 దుందుభినామ వత్సర ఫాల్గున బహుళ ద్వాదశినాడు. కావున నీతడు 79 ఏండ్లు జీవించినాడు. సాళ్వ నరసింహరాయనియు, తత్పుత్రుడు ఇమ్మడి నరసింహరాయనియు కాలమున వర్తిల్లినవాడు.

ఆలయ సంకీర్తనాచార్యులై పరమపదనివాసుని భక్తి శ్రద్ధలతో నర్చించినయట్టి తాళ్ళపాక వారిలో కొందరి శాసనములు మాత్రమే నేడు మనకు లభ్యములగుచున్నవి. ఈ వంశ విఖ్యాతికి మూలపురుషుడగు అన్నమాచార్యుని కుమారుడు పెద తిరుమలచార్యుని యొక్కయు, తద్వంశీకులు చిన తిరుమలాచార్య తిరువేంగళ నాథులయు శాసనములు దాదాపు పాతిక వరకు తిరుపతిలో నున్నవి. ఇక తాళ్ళపాక వారి ప్రస్తావన గల శాసనములు విజయనగర రాజుల కాలమునకు చెందినవి మఱికొన్ని యున్నవి. వీనిని బట్టి విజయనగర రాజుల కాలమున తాళ్ళపాక వారెట్టి ప్రాభవమున వర్తిల్లిరో, స్వామివారి కెన్ని విధముల కైంకర్య మొనర్చిరో తెలియనగును

వీరు కొన్ని కొన్ని గ్రామములను, కొంత సొమ్మును శ్రీభండారమున కనేక సందర్భములలో సమర్పించి, తన్మూలమున వివిధ కైంకర్యముల కేర్పాటులు గావించిరి కొన్ని నూతన నిర్మాణములను గావించిరి. కొన్నిటిని పునరుద్ధరించిరి. కొన్ని నూతనోత్సవముల నారంభించిరి. సంకీర్తన పాకూపాజలతో స్వామి నర్చించి "సంకీర్తన భండారము" నొకదానిని నెలకొల్పిరి. ఆ వ్యవస్థ నిర్విఘ్నముగా సాగుటకై తగిన జాగ్రత్త వహించిరి. ఆత్మశుద్ధితో, భక్తిశ్రద్ధలతో వర్తిల్లి ఆచార్యపురుషులై శిష్యులను, అనుయాయులను గూర్చుకొని సుప్రసిద్ధులగు వారి సమకాలికుల కెందరికో మార్గదర్శకులై మనిరి.

1.2. తాళ్ళపాకవారిలో అన్నమయ్య చిన్నమయ్య అని ఇరువురు ప్రసిద్ధులు వీరిలో చిన్నమయ్య అనువారే భజన పద్ధతికి మూలపురుషులు.

1.3. చిన్నమయ్యకు కడుపులో శూలబాధ యుండెడిది. అది యాతనికి తిరుమల మీద యాలయమున గరుడగంభమువద్ద పొర్లు దండము పెట్టుటతో తొలగిపోయినది. అతడు గొప్ప భక్తుడై సంకీర్తన రచన గావించెను.

శ్రీ గోపాలకృష్ణ భాగవతారుగారి కుమారులును, తండ్రిగారి వలెనే భక్తిమయ జీవితమును గడుపుచు సంప్రదాయము ననువర్తించి పోషించుచున్నవారును, పుదుకోట్టై నివాసియునగు శ్రీ సంజీవి భాగవతారుగారి మూలమున విశదములైన విశేషములివి.

1.4. అన్నమయ్యగారు తన కీర్తనలలో శృంగారము నతిశయించి వర్ణించిన కారణమున అమ్మవారికి ఆగ్రహము కల్గినది. ఆ కారణమున శృంగారపద కవియగు అన్నమయ్యను

అనుగ్రహించుచున్న స్వామివారియెడ నమ్మవారు పరాఙ్ముఖ యాయెను. అప్పుడు స్వామివారు అమ్మవారికి ఆ భక్తుని తన్మయభావము నెరుక పఱచుటకై ఒక ఉపాయము పన్నిరి. అన్నమయ్య తిరుమల నధిరోహించు తరి మార్గమధ్యమున పండ్రెడడుగుల నిడివిగల పులి యొకటి అడ్డువచ్చి నిలిచినది. ఈ పులి యెవరోకాదు శ్రీనివాసుడే. శ్రీనివాసుని భక్తుడగు అన్నమయ్య తన్మయుడై యున్న కారణమున నాతనికా మూర్తిలో నొక క్రూరజంతువు కాక అనుగ్రహార్థము గైకొన్న దశావతార మూర్తులే దర్శనమైనవి. పరవశమున అన్నమయ్య.

"వీడె నెలకొన్నాడు శ్రీ వేంకటగిరిమీద
అడుగో కొలువై యున్నాడు......" అను కీర్తనమును పాడిరి.

ఆ భక్తుని అలౌకిక భావనకు, తన్మయ జీవమునకు నచ్చెరువందిన అమ్మవారు అలుకతీరి చేరవచ్చి భక్తుని దీవించినది

1.5. వంశపారంపర్యముగా తామనుసరించుచున్న భజన సంప్రదాయమున డోలోత్సవమున, పవళింపు సేవ సందర్భమున పాడునట్టి పాటలలో నధిక భాగము తాళ్ళపాకవారివే.

'శరణాగత వత్సల'
'గద్దెమీద వేంచేసి'
'ఎంత లేదు వైభవం బిప్పుడు నీకు
చింతదీర పవ్వళించు శ్రీ వేంకటాద్రిరాయ'
'దాచుకొన్నాడదిగో కాంతు దేకాంతముగ'

'నా మొఱాలకింపవే వేంకటరమణా' (రాగం—యదుకుల కాంబోజి)

'వీజె నెలకొన్నాడు శ్రీ వేంకటగిరి మీద'
మొదలైనవి ప్రచారములోనున్న వీరి కీర్తనలలో కొన్ని.

'దీని భావము నీకే తెలుసురా — ఓ వేంకటేశ' అని నిగూఢార్థముగల కీర్తన మొకటి కలదని కొన్ని పంక్తులుదాహరించిరి. అది వారి ఏల పదమగునని అందలి గతిని బట్టి గుర్తించితిని.

1.6. మే నెల 28—29 తేదులలో పుదుక్కోటలో జరుగు కల్యాణోత్సవ సందర్భమున తాళ్ళపాకవారి పవళింపు పాటలు 30 సంపూర్ణముగ గానము చేయుట జరుగును.

1.7. శ్రీ గోపాలకృష్ణ భాగవతారుగారు సంప్రదాయము ననుసరించి పాడు నీ పాటలన్నింటిని మధురలోని ఆచార్య యస్, రామనాథన్ అను వారు స్వరసహితముగ లిఖించి యున్నారు. (వానిని సేకరించి ప్రకటించు యత్నము చేయదగును)

1.8. శ్రీ గోపాలకృష్ణ భాగవతారుగారు ఉద్దవవారు. ములక నాటి తెలుగు బ్రాహ్మణులు. తల్లి వైపు వారు త్యాగరాజస్వామి వారి వంశము తోడి బాంధవ్యము గలవారు. వీరి మేనమామ వంశమువారు గొప్ప భాగవతులు శ్రీ వేంకటకృష్ణయ్య భాగవతారుగారు శ్రీ గోపాలకృష్ణ భాగవతారుగారి మేనబావ (మేనత్తకుమారుడు, అక్కగారి భర్తయు) గొప్ప భజనపరులు. వీరి పూర్వులు దాదాపు 150 సంవత్సరములకు పూర్వము గుంటూరు సీమ నుండి మేలట్టూరు చేరినట్లు వారి వంశ కథనము.

2. గ్రంథస్థ—చారిత్రక విషయము

2.1. శ్రీ సుబ్బరామ దీక్షితులవారు తమ సంగీత సంప్రదాయ ప్రదర్శినిలో తాళపాకము చిన్నయ్య గూర్చి యిట్లు వ్రాసిరి "ఇతడు తెలుగు బ్రాహ్మణుడు. వేంకటాచలపతి భక్తుడు, తిరుపతిలో నుండినవాడు. వెంకటరమణ విషయమై భాగవత సంప్రదాయముగా వాడుకలో గల ఉత్సవ పద్ధతి నేర్పరచిన పుణ్యపురుషుడు. దానిలో తోడయము, మంగళము, శరణు, హెచ్చరిక, కీర్తనములు ధూపదీపాలంకారనైవేద్యాద్యుపచారముల కీర్తనములు, పవ్వళింపు దివ్యనామ సంకీర్తనములు, వసంతోత్సవ కీర్తనములు, స్వామిని మేలుకొలుపుటకై కీర్తనములు, ఇవి మొదలైనవి యణగి యున్నవి ఇవి గాక విడి కీర్తనములు గలవు. ఇతని భక్త్యతిశయము వలన మాటిమాటికి వెంకటరమణుడు ఇతనికి సాక్షాద్దర్శన మిచ్చి మాట్లాడినట్లు పెద్దలు జెప్పుచున్నారు. భజన పద్ధతికి యితడే మూల పురుషుడు. రామామాత్యులకు ముందటి వాడని చెప్పుచున్నారు॥"

2.2. ప్రథమాభ్యాస పుస్తకమున పుట 101లో శంకరాభరణము— అటతాళకీర్తన "శ్రీహరి పాద తీర్థమై చెడని మున్దు" అను దానిని, సంగీత సంప్రదాయ ప్రదర్శిని అనుబంధము B పుట 57లో కాంభోజిరాగం ఝంప తాళమున 'నా మొరాలింపవే అయ్యా వేంకటరమణ' అను మరియొక కీర్తనమును తాళపాకం చిన్నయ్య రచనలుగా సుబ్బరామ దీక్షితులవారు వివరించిరి.

2.3. తాళ్లపాకవారి కీర్తనము లందలి శృంగార మతిమనోజ్ఞమని మురిసి సాళ్వనరసింహరాయడు "కవులు విద్వాంసులు గాయకుల్ భూమిధవులు సామంతులు, దను జుట్టి కొలువనంగను గురు మీద నభినవంబైన శృంగార యుత పదశ్రేణి బాడించి" దనిపినాడట.

(చూ. అన్నమా. చ. ద్విపద. 36)

2.4. అన్నమాచార్యుని శృంగార భావనకు అమ్మవారు నొచ్చుకొన్నట్లును పిదప నాతని భక్తి తాత్పర్యములు నచ్చి మెచ్చుకొన్నట్లును, సంప్రదాయ కథనము కదా! ఇది యదార్థమే అనదగినట్లును, అమ్మవారి మాట ఎట్లున్నను సమకాలము వారలు కొందరు వీరి శృంగారము నీసడించినట్లు చారిత్రక గ్రంథస్థాధారములున్నవి.

గురురాజు చరిత్ర యందలి కథనమును మా సహాధ్యాయులు శ్రీ మహాంతయ్యగారి తోడ్పాటుతో నిట్లెరిగితిని.

"లక్కమ్మ భక్తుడు కంసాలి. ఆ వీరశైవుడు ఒక పర్యాయము శ్రీశైలమున కేగుచు గారలదిన్నెలో కమ్మరులతో వివాదమునకు దిగి, కాల్చిన యినుమును మూటగట్టి భుజాన వేసుకొని మహిమను ప్రదర్శించెను. రాచవట్టిగలోని వణిక్ శ్రేష్ఠులతో చర్చకు దిగి తన శక్తి నెరిగించెను. విల్లూరునందు గవిలింగమునకు నైవేద్యమొసగి శివభక్తులకు తన మహిమను చూపెను. శైవుడగు గంగాధరుడను రాజును వీరశైవునిగామార్చి, వాని శరీరము నుండి ప్రణవనాదమును వినిపింపజేసెను. పిదప నొక తావున తాళ్ళపాక అన్నమయ్యను, మఱి కొందరు వైష్ణవులను చూచుట తటస్థించెను. తన గురువగు యాగంటీశ్వరుడే అత్యధికుడనియు నితరదైవము లనిత్యులనియు లక్కమ్మప్ప సుందర గీతములను చెప్పుచుండగా పన్నగారిధ్వజాచార్యుడగు తాళ్ళపాకన్నమయ్య శివుడె దైవతములందు కదు వృద్ధుడని పొగడు లక్కమ్మప్ప గీతములలో సమున్నతమైన శృంగారరసము కానరాదని పలుకగా మాతాపితరుల విట శృంగారమును రచ్చకెక్కించునాతడు సత్పుత్రుడు కాడని వెల్లడించి, తిరుపతి తిమ్మప్పని చేతనే సత్యము పలికింతునని చెప్పి, అచ్యుతిని గుడి యందట్లు శివుడధికుడని పలికించి, అచట కూడిన వైష్ణవుల కచ్చేరువు గొలిపి వారి మన్నన లందుకొనెను"

శ్రీ సం. శి. భూసనూరమఠ ఎం. ఏ. గారు గురురాజు చరిత్ర (1950) పీఠికలో "ఆక్షేపి శివవైష్ణవాచార్య కన్నమయ్యనిగె" అని అన్నమయను కన్నమయ్యగా పేర్కొనుట సరికాదని గురురాజ చరిత్రను బట్టి తెలియుచున్నది.

ఈ లక్ష్మాభక్తుడు శైవ సంకీర్తనములు చెప్పినట్లు తెలియుచున్నది. ఏగంటి పదాల కర్తగా ప్రస్తుతుడీతడే యగుచో వీరికి గల స్పర్థను సూచించు నీ వృత్తాంతమును బట్టి తాళ్ళపాక వారు ఛాయా పహారుల నీసడించి చెప్పిన పదము వీరికే అన్వయించునేమో !

2.5. అన్నమయ్యయు, వయసున చిన్నవారైన పురందరదాసులును కలిసికొని పరస్పరము సంభావించుకొనిన చారిత్రక విషయమును చిన్నన్న అన్నమాచార్య చరిత్ర ద్విపదలో పేర్కొనెను. భక్తిమత ప్రచారమునకును, కర్ణాటక సంగీత పద్ధతి రూపుదిద్దుకొనుటకును తదుపరి దాసదాసరి కూటములవారు గావించిన సమన్వయ కృషినిగూర్చి విజ్ఞులెరిగినదే

పురందరదాసుల రచనగా ప్రసిద్ధివడసిన "కెరయనీరను కెరగెజల్లి" అను (మలహారి-త్రిపుట) ప్రారంభ గీతమును చదివి తాళ్ళపాకవారి "నీవే నేరవుకాని" అను కీర్తన చదువుడు.

దేశాక్షి : నీవే నేరవుగాని నిన్ను, బండించేము నేము
దైవమా నీ కంటె నీ దాసులే నేర్పరులు ॥
వట్టి భక్తి నీ మీద వళుకు వేసి నిన్ను
బట్టి తెచ్చి మదిలోన, బెట్టుకొంటిని
పుట్టెడు తులసి నీ పాదములపై బెట్టి
జట్టికొనిరి మోక్షము జాణలు నీ దాసులు ॥
నీవు నిర్మించినవి నీకె సమర్పణ సేసి
సోవల నీ కృపయెల్ల జూరగొంటిమి
భావించొక మ్రొక్కు మ్రొక్కి భారము నీపై వేసిరి
పావనపు నీ దాసులే పంతపు చతురులు ॥
చెరువుల నీళ్లుదెచ్చి చేరెడు నీపై జల్లి
వరము వడసితిమి వలసినట్టు
యిరవై శ్రీ వేంకటేశ యిటువంటి విద్యలనే
దరిచేరి మించిరి నీ దాసులే పో ఘనులు ॥
(అన్నమా. సం. 8-49)

మలహారి — త్రిపుట.

కెరయ (సరస్సు యొక్క). నీరను (నీటిని). కెరెగె (సరస్సులోనే), జల్లి (చల్లి) వరవ పడెదవరంతె (వరములందిన వారివలె), కాణిరో (కానిపించండి), హరియు (శ్రీహరి యొక్క), కరుణదొళ (కరుణవల్ల) ఆదభాగ్యవ (కల్గిన భాగ్యమును), హరి సమర్పణె (ఆ హరి సమర్పణ) మాడి (చేసి), బదుకిరో (బ్రతుకండి), నోడి బదుకిరో (చూచి బ్రతుకండి)

(పురందర దాసు రచన చూ. గానకళాబోధిని

సమన్వయ దృక్పథము భజన పద్ధతిలోని జీవనుగా దోచుచున్నది. నేటికిని భజన గోష్ఠులలో పలుభాషలలోని కీర్తనలు పలువురి రచనలను కూర్చుకొని ఒక క్రమమున పాడుచుండుట పద్ధతిగా కానవచ్చుచున్నది. ఆనాటి సమన్వయ బీజమే నేటికిట్లంకురించి విస్తరిల్లినదని తలవ వచ్చును.

2.6. సంకీర్తన లక్షణమును ఆంధ్రీకరించిన వాడు చిన తిరుమలాచార్యుడు.

3. సంప్రదాయ ప్రదర్శనము

3.1. తిరుమల తిరుపతులందు కల్యాణోత్సవములను, జయంతి ఉత్సవము (నరసింహజయంతి ఉట్ల పండుగలు ప్రఖ్యాతములు) లను ఆరంభించి యినుమడింపజేసిన వారు తాళ్ళపాకవారే.

3.2. దక్షిణభారతమున ఇటు తెలుగునాడు మొదలుకొని అటు తిరువనంత పురము కొనదాకను ప్రచారమున నున్న భజన కూటముల వారి గోష్ఠి కలాపములలో నృసింహ కృష్ణ జయంతులు ఆంజనేయోత్సవములు రాధా కళ్యాణాదులు పలువురు భక్తుల నాకర్షించినవిగను, మన సంస్కృతిని సంగీత సాహిత్య నృత్య విశేషములను అవిష్కరించినవిగను తోచుచున్నవి. ఇచ్చట (హైదరాబాదులో) రాధాకళ్యాణ కథాగాన ప్రదర్శనమును శ్రీ ఏ. ఎల్. కృష్ణమూర్తిగారు నిర్వహింపగను, తిరువనంతపురమున ఆంజనేయోత్సవమును శ్రీ రామస్వామి అయ్యంగారు శ్రీ కళ్యాణకృష్ణన్‌గారలు నిర్వహింపగను దర్శించి యానందించితిని (వీరందరును గోపాలకృష్ణ భాగవతారుగారి శిష్యులే). అందు వారు జయదేవుని అష్టపదులతో పాటు తాళ్ళపాకవారి కీర్తలములను కూడ నాలపించినారు. భజన గోష్ఠులలో నిట్టి కల్యాణ కథా ప్రదర్శనమునకును తాళ్ళపాక వారే ఆద్యులనియు స్ఫూర్తినిచ్చిన వారనియు నాకు తోచినది. తిరుమల తిరుపతులందు తాళ్ళపాకవారే కల్యాణోత్సవము లారంభించి నిర్వహించిన వారనుట శాసనోక్తి, కల్యాణ కథా సంబంధము గల కీర్తనములను, మంజరులను వారెన్నో రచించిరి. అన్నమయ్యగారికి తిరుమల శ్రీనివాసుడు అల్లుని వరుస— నేటి భజన గోష్ఠులందలి సీతాకల్యాణ రాధాకల్యాణ శ్రీనివాస కల్యాణాది కథా ప్రదర్శనమునకును తాళ్ళపాక వారి కాలముననే బీజావాపము జరిగినట్లు తలతును.

4. సమన్వయము

4.1. తాళ్ళపాక పద కవిత్రయమున అన్నమయ్య ఆద్యుడు. సుప్రసిద్ధుడు. అటు పిదప పెద తిరుమలయ్యదే ఆస్థానము. అతడు రెండవవాడగుటయు. సంకీర్తన భండారము నెలకొల్పి రేకులను చెక్కించియు, తండ్రిగారి తరువాత బహుళ సంకీర్తన రచన గావించిన వాడీతడే అగుటయు నందుకు హేతువులు. క్రీ. శ. 1525–45 సం॥ల నడుమ రేకులను జెక్కించునాటికిని వీరిరువురే ప్రసిద్ధులు అందుకే 'అ. చా' – 'తి. చా' సంకేతములు వారి

రేకులలో కానవచ్చినవి. చిన తిరుమలయ్య రచనలు క్రీ. శ. 1537 ప్రాంతములందు రేకుల కెక్కిన నాటికి ఈ తిరుమలాచార్యు లిరువురి రచనలను నేర్పరచి చూపుటకు "పె. తి. చా.," "చి. తి. చా." సంకేతము లేర్పడినవి చిన తిరుమలాచార్యునిది రచనా బాహుళ్యమును బట్టియు, కాలమును బట్టియు తృతీయ స్థానమగును. ఇది యొక దృష్టి.

4.2. మఱియొక దృష్టి-అన్నమయ్య తర్వాత అతని కుమారుడగు పెద తిరుమలయ్యయు. మనుమడగు చిన తిరుమలయ్యయు బహుకాలము జీడించి సంకీర్తన ప్రచారము, మత ప్రచారము గావించినవారే. పెద తిరుమలయ్య (క్రీ. శ. 1454-1554) నిండుగా నూరేళ్లు జీవించి నట్లున్నాడు. చిన తిరుమలయ్యయు (క్రీ.శ. 1488-1562) దాదాపు 75 ఏండ్లు జీవించెను. క్రీ. శ. 1553-54 ప్రాంతములందు పెద, చిన తిరుమలయ్య లిరువురును చిన కంజీవరమున కొన్ని కైంకర్యములు జరపినట్లు తెలియుచున్నది.

4.3 కనుక తాళ్ళపాకవారిలో నానాట తండ్రి-కుమారులిరువురు (ఏదృష్టిలోనైనను) ప్రసిద్ధి గాంచిన వారని తెలియనగును. ఒక దృష్టిలో అన్నమయ్య 'పెద్దయ్య' కుమారుడగు పెద తిరుమలయ్య 'చిన్నయ' కానోపును మఱియొక దృష్టిలో తిరుమలయ్య లిరువురిలో తండ్రి 'పెద్దయ్య' కాగా కుమారుడు 'చిన్నయ్య' కానోపు.

4.4 అందుకేనేమో సంప్రదాయమున అన్నమయ్య, చిన్నమయ్య అని వాడుక కలిగి యుండుట లభించిన రాగిరేకుల మీది మూర్తులందును ఇరువురే కానవచ్చుచున్నారు.

పీరిలో 'చిన్నయ్య' యే, 'చిన్నమయ్య' యే దీక్షితులవారు పేర్కొన్న 'చిన్నయ్య' కాదగును. అనగా తిరుమలాచార్యు లిరువురిలో ఒకరు కాదగునన్నమాట. ఇప్పటి నా తలపు చిన్న తిరుమలయ్యయే 'చిన్నయ్య' అని :

5. చిన్నన్న-చిన్నయ్యలొక రగుదురా ?

పెద తిరుమలాచార్యుని కుమారు లైదుగురిలో ద్విపదకవిగా ప్రసిద్ధివడసిన చిన తిరువేంగళనాథుడు చిన్నన్న నామకుడొకడు కలడుగాని పదకర్తగా నుదహరింపబడిన 'చిన్నయ్య' అతడు కాడేమో అనిపించుచున్నది. శ్రీప్రభాకరశాస్త్రిగారిట్లు వ్రాసిరి "చిన్నన్న గాయకుడనుట కిక్కడ రాగిరేకులందుగాని గ్రంథములలోగాని యాధారములు గానరావు. చిన్నన్నకు అన్న, తండ్రి, తాత గొప్ప గాయకులుగాన యిటీవలివారు గ్రంథములనుబట్టి చిన్నన్ననే మెఱిగినవారు గాన వారి యోగ్యత నితనికి చేర్చి చెప్పియుండవచ్చును. కాక యితడును గాయకుడేమో" (చూ. అ చ. పీఠిక — పుట 95)

పోతే — శ్రీ రాళ్ళపల్లి అనంత కృష్ణశర్మగారిట్లు వ్రాసిరి "చిన్నన్న సంకీర్తన రచన చేసినాడని నేను భావించుటకు అతనివని గాయక సంప్రదాయమున నిలిచి నేటికి లభించు

రెండు కృతులాధారములని వెనుక సూచించితిని. (తాళ్ళపాక పాటలు : సం. పీఠిక, పు 2) అవి 19వ శతాబ్దిలో సుబ్బరామ దీక్షితులు రచించిన సంగీత సంప్రదాయ ప్రదర్శినియం దున్నితములైనవి శ్రీ హరిపాద తీర్థమే చెడని మందు 2 నా మొఱాలింపవే అయ్యా వెంకట రమణా. ఈ సందర్భమున తాళ్ళపాక వారి పదములు మరి రెండు నా దృష్టికందినవి. కర్తృ నిర్దేశములేదు చెన్నపురి వీణ రామానుజయ్య అను పండితుడు 1912వ సంవత్సరమున రచించిన మద్రాసులో ప్రకటించిన సంగీత సర్వార్థసార సంగ్రహమునందు ఇవి కలవు. ఆ పుస్తక మిపుడు దుర్లభము గనుక ఆ పాటలు నశించి పోకుండుటకై యుద్ధరించుచున్నాను యథామూలముగ.

1. గౌళిపంతురాగం అటచాపుతాళం తాళ్ళపాకవారి పదము, "ఏ రీతి బొంకేవురా నాసామి...... వేఙంగిరాయా ! రారా ఏటికి సిగ్గులు నా సామి......"

2. కేదారగౌళ రాగము, ఝంపె తాళము
"భామ శృంగారించు భావమే యందము
కాముని రతిపాట కాంత కీలాగు ॥
పూవొకటి వికసించె పున్నమ చంద్రునివలె
పూమీద మరిరెండు పూలు బూసె
రెండు పూవుల నడుమ పూసె నొక పువ్వు
పూవుకింద ముప్పదిరెండు పూ మొగ్గలెత్తె"

3. 'ఎటువంటి రాజీకమే చెలియ నేడు
కటకటా యెందైన కంటిరా మీరు......

(ఈకృతులలో మొదటిది తాళ్ళపాక వారిది కాదేమో ! వేంకటేశ ముద్ర దానికి లేదు. వేఙంగిని లయుని పేరున్నది. మరి తాళ్లపాక వారి పాటలలో గౌళిపంతురాగము కానరాదు. తక్కినవి రెండు తాళ్లపాక వారివి కావచ్చును)

6. సమాధానము

తాళ్లపాకవారందరును గాయకులనుటకు గ్రంథస్థాధారములును శిలా కుడ్య చిత్రము లును సాక్ష్యమిచ్చుచున్నవి. కాని ద్విపదకవిగా ప్రసిద్ధుడగు 'చిన్నన్న' పదములు చెప్పెననుటకు తిరుపతిలో ఆధారములు లేవు. ఇక దీక్షితులవారు పేర్కొనిన 'చిన్నయ్య' విషయమందుమా— అది 'చిన్నన్న'కు గాక చిన తిరుమలాచార్యునికే అన్వయించునని నేనిపుడు తలంచుచున్నాను

6.1. చిన తిరుమలయ్యయే 'చిన్నయ్య' అనుటకు హేతువులు 1. 2. 4. 4., లిలో పేర్కొన్నవే.

6.2. చిన తిరుమలయ్య మంగళగిరిలో సంకీర్తన 'అరుళప్పాడు'న కేర్పాటు చేసినాడు. గుంటూరు మండలములో నాతనికి సంబంధముండినది. ద్రవిడ దేశమునకు వలస వెళ్ళిన నేటి భాగవతులు పూర్వము గుంటూరు సీమకు చెందినవారే. (1.6.,)

కనుక గాయక సంప్రదాయమున చిన్నయ్య పేర నిలిచిన రెండు కీర్తనములును చిన తిరుమలయ్యవే కాదగునని నా తలంపు. అయితే నేడు లభించిన చిన తిరుమలాచార్యుని కీర్తనల (16వ సంపుటము)లో ఈ రెండు పాటలును కానరావు పోతే 'శ్రీహరి పాదతీర్థమె' అను కీర్తనము అన్నమయ్య రచనగా అ. చ. పీఠిక (పు. 34) యందుదాహృతము, పద కవిత్రయము వారి రచనలు పరస్పరము తారుమారుగా రేకులందే కానవచ్చుట మన మెరిగిన విషయమే. కనుక ఆ రెండు కీర్తనలును 16 సంపుటము 'చి.తి' కీర్తనలందు కానరానంత మాత్రమున అవి అతనివి కావని తలవనవసరములేదు.

6.3. 'శ్రీహరి పాద తీర్థమే చెడనిమందు' అను కీర్తనను బోలినదే మాళవి రాగమున "నూరవద్దు తాగవద్దు నోరు చేదుగావద్దు చేరువ నొకచోట సంజీవి వున్నదిదివో" (16-1-54) చిన తిరుమలాచార్యుని కీర్తనము గలదు.

6.4. ఇక గాయక సంప్రదాయమున నిలిచినవియు శ్రీ శర్మగారుదహరించినవియునగు కీర్తనలు రెండు కర్త నిర్దేశములేకున్నను చిన తిరుమలయ్య రచనలే అనిపించును. ఏలన రామాయణ భారత భాగవత కథా విషయముల నుపమించి సంకీర్తనలు రచించుటయు, సమస్యా పదములను. పొడుపు కథలను పొడుచుటయు చిన తిరుమలాచార్యుని రచనలలో గానవచ్చు నంశములే (చూ. 16-1-1 ,29, 43)

> 'కానీలేరా పొడుపుగతలు పొడవమని
> ఆనవెట్టి నన్నేల అడ్డగించేవు
> పూని నాకతలు నీకు బొందుగా దెలియకుంటే
> పాని పట్టి నీవె నా బంట వయ్యేవా' (16–2–88)
> చూ, మఱియు (16–2–11)

'భామ శృంగారించు' కీర్తనము కూడ నిట్టిదే. క్షేత్రజ్ఞులిట్టివి కొన్ని తర్వాతి కాలమున రచించినారు,

'ఎటువంటి రాజీకమే' అను కీర్తనము నేను 1958లో కాపీ చేయించి తెచ్చుకొన్న తంజావూరు తాళపత్రప్రతిలో నానా విధ పదములు (వేంకటేశ్వర పదములు) అను గ్రంథమున తాళ్ళపాకవారి రచనగా కలదు. కాని అది శ్రీరాగము జంపె తాళమున గలదు.

6.5. అన్నమయ్యగారి శృంగార కీర్తనమునందలి శృంగారమునను గూర్చిన చర్చ సమకాలమున జరిగినదనుటకు సాంప్రదాయిక చారిత్రకాధారములు సంవదించుచున్నవి.

7. చర్చా సారము

7.1. తాళ్ళపాకం చిన్నయ్య-చిన తిరుమలాచార్యుడే.

7.2. అతడే ఉత్సవ పద్ధతికి జీవము పోసి భజన పద్ధతికి మూలపురుషుడైనాడు.

7.3. మంగళగిరిలో సంకీర్తన అరుళప్పాడునకు ఏర్పాటుచేసి కీర్తనల ప్రచారమునకు పాటుపడిన వాడితడే.

7.4. మంగాపురమున కల్యాణ వేంకటేశ్వరాలయమున జీర్ణోద్ధారణము గావించియు తాతగారి (అన్నమయ్య) విగ్రహమునచట ప్రతిష్ఠించియు జయంతులుత్సవములను కల్యాణోత్సవములను పర్యవేక్షించి వానికి ప్రచారము గల్పించియు స్వరసహితమైన సంకీర్తన శిలాఫలకములను చెక్కించియు, సంకీర్తన లక్షణము నాంధ్రీకరించియు ఘనత వహించిన చిన తిరుమలాచార్యుడే గాయక సంప్రదాయమున చిరకీర్తి నార్జించుకొన్న 'తాళ్ళపాక చిన్నయ్య'

7.5. తండ్రి తాతలు పోషించిన సమన్వయ మార్గమునే చిన తిరుమలాచార్యుడును పోషించెను. తాళ్ళపాక వారి దృక్పథము సమన్వయ సామరస్య మార్గముల ననుగమించినది.

* * *

బ్రదుకును పసిడి వీణగా పలికించిన విమల గాంధర్వము నాటి ఆ తాళ్ళపాక కవిశేఖరులది. దానిని భద్రపరచిన యోర్మి తిరుమల తిరుపతి దేవస్థానము వారిది. శిలా కుడ్యములందును తామ్ర ఫలకమందును దాగి మూగవోయి యుండిన దాని యాకృతిని విస్పష్టముగా కనుల గట్టించి లయకు తెచ్చిన నేర్మి వేటూరి వారిది. ఎడద కరగించి శ్రుతికింపు గూర్చిన పేర్మి రాళ్ళపల్లి వారిది. అంతటను భాసించుచున్న కూర్మి ఆ శ్రీనివాసునిది. నేటి కిరీతి శ్రీ వేంకటేశ్వర వరప్రసాద లబ్ధమైన ప్రతిభా విశేషముతో నిట్లు స్వరపూజ కుద్యమించిన కిరితి మంచాళ వారిది. స్వీకరింతము గాక !

'శ్రీనివాస్'
6/2 RT (New Vijayanagar Colony)
Hyderabad-500457

విధేయుడు
వేటూరి ఆనందమూర్తి
ఎం. ఎ. పి. హెచ్. డి.
రీడర్, తెలుగుశాఖ, ఉస్మానియా విశ్వవిద్యాలయము.
హైదరాబాద్.

వాగ్గేయకారులలో అన్నమాచార్యుని స్థానము

తెలుగులో పద్యకవిత్వమునకు నన్నయభట్టారకుడు ఆద్యుడుగా ప్రశస్తిపొందినట్లే పదకవితకును, దానిగానమునకును ఆద్యుడుగా ప్రవర్తిల్లిన అన్నమాచార్యులకు పదకవితా పితామహుడనే ప్రశస్తి లభించినది.

నన్నయభట్టారకునికి ముందు తెలుగులో పద్యకవిత లేదా అని గాని, అన్నమాచార్యులకు ముందు తెలుగులో పద కవిత లేదా అనిగాని అడిగితే ప్రత్యుత్తరము (కవిసామ్రాట్టు విశ్వనాథవారిశైలిలో) ఉండినదియును లేదునుకూడ అని చెప్పవలెను. లేదంటే వారిద్దరు ఆరీతులను స్వకపోలమునుండి కల్పించి పుట్టించినారా అనీ, ఉన్నదంటే, ముందే ఉండినప్పుడు వీరి కాద్యులనే పొగడ్త ఏ విధముగా సమంజసమూ అనీ ప్రశ్నలు పుట్టుట సహజము. ఈ రెండు పద్ధతుల కవితలయందును ఈ యిద్దరి ఆచార్యత్వసిద్ధికి తోడ్పడిన చారిత్రక సామాజిక సాంస్కృతిక పరిస్థితులలో చాల సామ్యమున్నది. ఈ రెండు పద్ధతులకును నడుమ తమలో తమకు చాల ప్రసిద్ధమైన వైరభావమూ, పద్యకవులకును పద్యకవితాభిమానులకును పద కవితపై కొంత ఈసడింపును కూడ సామాజిక పరిణామముతో సంభవించినవేను. ఈ పరిణామములో భాషాసాహిత్య పరిణామ పరిశీలకుల పౌర్వాపర్యవిచక్షణలో ఏ భాషలోనైనా పదకవితయే ముందు పుట్టుననియు, పద్యకవిత దానికి తరువాతి తోబుట్టువనియు సిద్ధాంతీకరించిన వాస్తవము.

పదకవిత రాగముతో కూడినపాట. ఇందులో మొదటి దశలో చాలభాషలలో రాగాన్వితమైన గద్యమే తొలిపాట. తల్లి బిడ్డని ముద్దాడేటప్పుడు.

నా బంగారు కొండేడీ
నా వరాల పేరేడీ
నా మొహిరీల దండేడీ
నా పచ్చపూసల కుచ్చేడీ
నా అప్పుడు గాచిన వెన్నేదీ—ఇత్యాదిగా ముద్దులొలికే

గద్యఖండాలలో తల్లి రాగంతో కూడిన పాట (పదం) పుట్టుతోంది. ఇందులో లయ పాము మెలికలలాగ సాగును. అస్పష్టంగా ఆత్మీయుల కోసం శోకించేవారు, వారిగుణగణాలను వర్ణిస్తూ రాగాలుతీస్తూ, పద్యగణాలకు దొరకని గద్యఖండాలలో వాపోవడం గ్రామాలలో విని ఉంటాము. ఆ వాపోతలలోకూడా పాట (పదం) పుట్టుతోంది. ఇట్టి పదాలలోకూడా లయ అస్పష్టము రాగం ఉత్కటంగా ఉంటుంది.

పదకవితలో తొలిదశ అంతర్లీనమయిన లయతోగాని, లయ లేకుండాగాని పాడుకొనే గద్యప్రబంధం. ఇక్కడ ప్రబంధం అనే పదము తెలుగు సాహిత్య చరిత్రలోని వర్ణనలతోకూడిన పద్యకావ్యమని కాక, సంగీత శాస్త్రజ్ఞులు సంగీత చారిత్రకులు నిర్వచించు పాడుకొనుట కనువయిన సాహిత్యబంధముగా తెలిసికోవలెను. సంగీత ప్రబంధములను గూర్చి చెప్పిన లక్షణ గ్రంథములన్ని దాదాపు సంస్కృతములోనే ఉండినవి. వాటి అన్నిటిలోను భరతుని నాట్య శాస్త్రము మొట్టమొదటిది. నాట్యశాస్త్రము ప్రధానముగా నాటకములను, (రూపకములను) రంగస్థలమును, నృత్యమును అభినయమును గురించి విపులముగా వివరించి ఒకటి రెండధ్యాయ ములు సంగీతమునుగూర్చి చెప్పినది. ప్రబంధాధ్యాయములో గద్యప్రబంధ ప్రశంస కలదు. చూర్ణము లేక గద్యము :—

"వృత్తబద్ధము కానిదియు అక్షరసంఖ్యా నియమముకాని, గురులఘు నివేశనియమము కాని లేనిదియు అర్థాపేక్షగల (రసములను అభివ్యక్తముచేసెడి) అక్షరములకూర్పు కలిగినదియును చూర్ణపద" మనబడును. అన్నమాచార్యులకు రెండువందలేండ్లకుముందు సింహాచలమున వెలసిన భక్తయోగి కృష్ణమాచార్యుడు ఈ చూర్ణపద లక్షణము ననుసరించే సింహగిరి నరహరి వచనములను సింహాచలస్వామి కంకితముగా రచించినాడు. ఈయన పాల్కురికి సోమనాథునికి సమకాలికుడు.

పదకవితలో మలిదశ లయాత్మకమై రాగబంధముతో కూడిన గేయము. ఇదికూడ పద్యకవితకంటె ముందరిదశయే! ఎందుకంటే పదకవితలోని భాషాబంధమునకు పాండిత్యమూ వ్యుత్పన్నతా ఆవశ్యకముకాదు. సామాన్య మానవుని సహజావేశమున పుట్టినది పదకవిత. సాహిత్య పరిణామములో ఛందః పరిపక్వము, అక్షరములలెక్క గణనకువచ్చిన దశలో పద్య కవిత బయలుదేరుతుంది. ద్విపదభారతమునకు తాము వ్రాసిన పీఠికలో శ్రీ పింగళి గురుపాదు లేమన్నారో చదవండి :

"ఏ వాఙ్మయములోనైనను ఈ పదకవిత్వమే పద్యకవిత్వము కంటె ముందుపుట్టి పెరుగును. కాని ఛందోవ్యాకరణాదినియమనిష్కర్షతయు, శైలీప్రౌఢియు, ఇతివృత్తో దారతయు, విజ్ఞానాధాయకతయులోనగు నితర కవితా మహాంగముల సంతరించుకొని, నాగరకమై పద్యకవిత్వము ప్రౌఢసాహిత్యమను పేర విద్వల్లోకమున స్థిరప్రతిష్ఠ సంపాదించు కొనును. పదకవిత్వము ఎంత నిసర్గమధురమయినను నిరాడంబరమయినను, ప్రౌఢవాఙ్మయమున స్థానమాసింపక, గాలిలోనేపుట్టి, గాలిలోనే సంచరించుచు పుట్టుకదార్ఢ్యమువలన కొంతకాలము సజీవమైయుండును. ఇదియే మనలో శుద్ధదేశికవిత్వ మనిపించుకొన్నశాఖ. దీనికిని సారస్వత ప్రతిష్ఠ సంపాదించి స్థిరత్వము నెలకొల్పుటకై పలు విధముల పాటుపడిన సంస్కర్తలే ద్విపద కావ్యకర్తలు.

... ... ఈ వాఙ్మయమునకు మూలపురుషుడు పాల్కురికి సోమనాథుడు. పద్యకావ్య పథము దిద్ది తీర్చుటలో నన్నయ యెట్టి ప్రథమాచార్యుడో ద్విపదకావ్యపథమును దిద్ది తీర్చుటలో సోమనాథు డట్టి యాచార్యుడు"

భాషాసారస్వతములు - దేశియను వ్యాసమున శ్రీ కోరాడ రామకృష్ణయ్యగారు "(సోమనాథాది) శివకవులు......అవలంబించిన పద్ధతులు, వ్రాసిన వ్రాతలు పూర్వము నుండియు వచ్చుచుండిన ప్రాచీనాంధ్ర కవితారీతులను సంప్రదాయములనే కొంతవరకైన సూచించుచున్న వనక తప్పదు, ... సోమనాథుని రచనలనుబట్టి...... పురాణ కవితా మార్గమునుగాక సర్వసామాన్యమగు జానుదెనుగున దేశీయమగు ద్విపద కవితారచన ననుసరించిన వాడగుట చేతను నాతనిచే పేర్కొనబడిన కవితారీతులు కావ్యభేదములు మున్నగునవి నన్నయ్య కవితా పద్ధతికంటె ప్రాచీనములును భిన్నములునగు పురాతనాంధ్రదేశ కవితారీతులే యని మనము తలవవచ్చును."

పాల్కురికి సోమన తన పండితారాధ్య చరిత్రమున పండితారాధ్యుడు — పంచగద్దెలు' బసవగీతలు, శంకరగీతభాస్వత్ప్రదావళి, ఆనందగీతములు మున్నగు గీత రచనలతో శివుని స్తుతించెనని వ్రాసెను పాల్కురికి సోముడే బసవేశ్వరునిమీద నాలుగైదు రకములు గద్యలను రచించెను. ఇవి యన్నీ తాళగంధులు. అంటే కృష్ణమాచార్యుని గద్యలవలె చూర్ణములు కావన్న మాట.

పండితారాధ్యుడు వెలనాటి చోడు డనురాజు పిలుపున ఒక బౌద్ధగురువుతో వివాదమునకై రాజసభకు పోవునప్పుడతనివెంట శిష్యులూ భక్తులూ

"పదములు తుమ్మెద పదములు ప్రభాత
పదములు, శంకరపదముల్, నివాళి
పదయులు, వెన్నెలపదములు, సంజ
వర్ణన, మరిగణవర్ణన పదములు
పాడుచు, నాడుచు" పోయిరట.

అంతేకాక, శ్రీశైలమున శివరాత్రికి మల్లికార్జున భక్తులు అరువత్తుమూవురు నాయన్మారుల (శివభక్తుల) చరితములను 'ఏలలు' పెట్టుచు పాడిరట. ఇంకను యక్షవిద్యాధరాదుల వేషములు ధరించి బహురూపముల నాడేవారు. అట్టి పాటలతో కూడిన ఆటలే యక్షగానములైనవి. "ఇందలి (యక్షగానములందలి) దేశీయచ్ఛందో రచనా భేదము లనేకము లిప్పటికిని పామర జనులు, ముసలమ్మలు పాడుకొను పాటలలో నిలిచియుండుటచే నివి ప్రాఙ్నన్నపార్య యుగము నుండియు మనకు సంక్రమించిన దేశీయాంధ్ర కవితావైభవమే యని గ్రహింపవలసియున్నది. ఈ పదములు, పాటలు, గీతములు, మొదలగునవే ఆంధ్రభాషాసారస్వత మహావృక్షమునకు తల్లి వేళ్ళు!"

[కోరాడ]

అంతేకాక సోమనాథుడు కోలాటపు పాటలు, చాగుభళాలు, చప్పట్లుపెట్టి గునిసియాడు గొబ్బిపాటలు, 'జోసరచు' నప్పుడు పాడు జోలపాటలు ఇటువంటి పాటలను, వీధినాటకములు, బహురూపములు మున్నగు ఆటపాటలను వర్ణించడమే కాక సోమన తన కాలమునాటి ఆంధ్రదేశమున ప్రవర్తిల్లిన సంగీత శాస్త్రమునకు సంబంధించిన రాగములు శ్రుతులు, ఠాయములు, సాళగతాళగతులు, అళతులు మున్నగు దేశిసంగీత రీతులను వివరించినాడు.

సోమనాథున కించుక పూర్వుడైన నన్నిచోడుడు పేర్కొన్న దేశిగేయాలలో అంకమాలికలు, గౌడుగీతములు, దంపుడుపాటలు, ఊయలపాటలు, అళతులు ముఖ్యమైనవి.

దేశి కవితా మార్గదర్శులైన సోమనాథ నన్నెచోడుల నాటి దేశీయ గేయసంపదను స్మరించిన వెనుక ఆదికవియై చాళుక్య చక్రవర్తి యానతి చొప్పున ఆంధ్రావళి మోదముం బొరయ భారతామ్నాయమును మన కందించిన నన్నయ భట్టారకునకు ఈ దేశీయగేయ భాండారముపై ఎట్టి యాదరముండెనో తెలిసికొనుట అప్రస్తుతముకాదు. నన్నయకు ముందు చాళుక్యరాజుల శాసనములలో లభించిన సాక్ష్యమునుబట్టి 6వ శతాబ్ద శాసనమున ద్విపదయు, తరువోజయు, ఆరవశతాబ్ద శాసనమున ద్విరదగతిరగడ, 9వ శతాబ్దమున సీసపద్యము, ఆ వెంటనే యుద్ధమల్లుని శాసనమున మధ్యాక్కర – ఇవియన్నీ జాతీయములైన దేశి తెలుగు గేయచ్ఛందములే అని స్పష్టపడినది. నన్నయ భట్టారకుడు తనకాలమున రాజాస్థానము లందును పండిత పరిషత్తులందును గల సంస్కృత భాషాప్రాభవమును బట్టి తన భారతాంధ్రీ కరణమున గల సంస్కృత వృత్తములను శార్దూల మత్తేభ చంపకోత్పల మాలాదికములను తెలుగు పద్యములుగా అవతరింపజేసియు, సీసములను, తేటగీతి, అటవెలదులను, తరువోజలను అక్కరలను కందములను సందర్భానుసారముగా సంస్కృతచ్ఛందో రూపాలతోపాటు పడుగు పేకగా ప్రయోగించినాడు. ఈ తెలుగు దేశిచ్ఛందములన్నీ కూడా గేయములుగా పాడదగినవే అవిన్నీ, వాటికి నన్నయ భట్టారకుడు పద్యగౌరమునిచ్చి పండిత పరిషత్తులలో వాటికి స్థానము కల్పించి వాటి గేయత్వములోని సహజ లయను కొంతవరకు పరిమితము చేసినాడు. కర్ణాటకదేశమున నేటికిని సాగుచుండు గమక సంప్రదాయ కావ్యగానములు. మన దేశములోని పౌరాణిక సంప్రదాయకావ్య గానములు ఆనాటినుండి అనూచానముగా వస్తూండినవే కావడంచేత తెలుగు పద్యమునకు రాగయుక్తముగా పాడే సంప్రదాయం ఏర్పడింది. అయితే చాళుక్య రాజసభలో మంత్రి పురోహిత పండిత పౌరాణికులతోపాటు ప్రథమ పంక్తిలోగాక, వైణికగాయకులకు నర్తకులకు వంది మాగధులతో పాటును నటవిటాదులతోపాటును ఐదారుశ్రేణుల కవతలనే గౌరవస్థానము. పద్యకవితతో పోల్చినపుడు గేయకవిత గౌరవం కూడా ఆనాడు అంతమాత్రమే. ఈ విషయము నేనొక సభలో చెప్పినపుడు శ్రోతలలోనుండి అరుద్రగారు రాజరాజనరేంద్రుడు చెల్లవ్వ అనే గాయక నర్తకీ మణిని గౌరవించి యిచ్చిన దానశాసన మున్నట్లు చెప్పినారు. అయినా ఆమెకు నన్నయాదులతో ముందరి ఏక పంక్తి లేదనీ, నన్నయాదులను దర్శించినప్పటి మడి వేషముతో కాక రాజామెను వేరు శృంగారవేషముతో కలిసికొనియుండుననీ చెప్పినాను.

కాకతీయుల పాలనాకాలంలోను, రెడ్డిరాజుల పాలనాకాలంలోను ద్విపదకావ్యముల రూపమున దేశికవితోద్యమముతోపాటు దేశి సంగీత నృత్యరీతుల పునరుజ్జీవమునకు దోహదము జరిగినది. జాయపసేనాని గణపతిదేవుని కొలువులో గజసైన్యాధ్యక్షుడయ్యి నృత్తరత్నావళి, గీత రత్నావళి గ్రంథాలను సంస్కృతములో వ్రాసినను వానిలో దేశినృత్య సంగీతములకే విపులముగ లక్షణము చెప్పినాడు. ఆ తరువాత రెడ్డిరాజులలో కుమారగిరి, పెదకోమటి వేముడు, వెలమరాజులలో సర్వజ్ఞ సింగమనీడు ఆ దోహదమును తమలక్షణ గ్రంథములద్వారాను, భరత, శార్ఙ్గదేవుల ప్రాచీన లక్షణ గ్రంథాలకు వ్యాఖ్యానములద్వారాను ఇతోధికము చేసినారు.

క్రీ.శ॥ 5, 6 శతాబ్దులవరకు రాజాదరము, ప్రజాదరమునుపొందిన జైనబౌద్ధములు, కొన్ని నైతిక దౌర్బల్యములకు లోనయి ఆచార్యత్రయము (శంకర రామానుజ మధ్వాచార్యులు) వల్లభాచార్యులు మున్నగువారివల్ల శైవవైష్ణవ (ద్వైతాద్వైత) ప్రాదుర్భావరూపేణ వైదికోప నిషద్రూపమైన సనాతనధర్మము తిరిగి పాదుకొన నారంభించినది. ప్రాచీన దేవాలయముల పునరుద్ధరణము, నూతన దేవాలయ నిర్మాణములు కొనసాగినవి. రాజపోషణము, ప్రజల భక్తి శ్రద్ధలను చూరకొన్న ప్రసిద్ధక్షేత్రములలో శ్రీశైలము, దక్షారామము మున్నగు పంచారామ శైవక్షేత్రములు, తిరుపతి, మంగళగిరి, అహోబిలము, సింహాచలము, శ్రీకూర్మము మున్నగు వైష్ణవక్షేత్రములు శివ విష్ణు భక్తితత్వసిద్ధాంతముల ప్రచారమునకు పట్టుగొమ్మలయినవి.

ఈ యుగములో భారతదేశమును ముంచెత్తిన భక్తిప్రవాహపు మొదటితల్లి ద్రావిడ దేశమందలి ఆళ్వారులను వైష్ణవభక్తులయు, నాయన్మారులను శివభక్తులయు భక్తిగీతములద్వారా ప్రసరించినది. మద్రాసులోని మైలాపురమునందు కపాలీశ్వరుని కోవెలలో ఏటేటా జరుగు అరవత్తుమూవరతిరుణాళ్లు పాల్కురికి సోమన బసవపురాణమున చెప్పిన అరువదిమూవురు శివ భక్తులను గూర్చినదే. నమ్మాళ్వార్, పెరియాళ్వార్, తొండరడిప్పొడియాళ్వారు గోదాదేవి లేక ఆండాళ్ అను పన్నిద్దరాళ్వారుల వైష్ణవభక్తి ప్రవాహము రామానుజాచార్యుల చక్రాంకిత దిగ్విజయ యాత్రతోసహా మన ఆంధ్రదేశమునుకూడ ముంచెత్తినది. సింహగిరి నరహరి వచనములను పాడిన కృష్ణమాచార్యులు యతిరాజ రామానుజులకు ఇంచుమించు సమకాలికుడైన లేదా ఆప్రభావమునకు ఒకటి ఇప్పూరేండ్ల లోపున లోనయిన వాడిని సూచించు ఐతిహ్యము లుండినవి. ఆచార్యత్రయము తమ భక్తితత్త్వ ప్రచారమును ప్రధానముగా తమ సంస్కృత రచనల ద్వారాను, పైగా ద్రావిడప్రబంధముల (నాలాయిరం) ద్వారాను సాగించిరి.

పశ్చిమ చాళుక్యరాజులలో సోమేశ్వరుడు మున్నగువారు రాజకుమారుల విద్యా పరిణతికొరకు వ్రాసిన సంస్కృతగ్రంథాలలో, ఏలలు, ధవళములు, చర్చరులు (జాజరులు) చిందులు, ఏకతాళములు, శరభలీలలు మొదలగు దేశిరచనలను గూర్చి చెప్పినారు. అయితే వీర మాహేశ్వరులయిన బసవేశ్వరుడు, అక్కమహాదేవి, లోకసంగ్రహమునకు చెప్పినవీ, భక్తి పారవశ్యముతో భగవంతునియెడల సతిపతిభావముతో చెప్పినవీ అయిన వచనములు శైవ ప్రచారముతోపాటు ఆంధ్రదేశభక్తకవులనుగూడ ప్రభావితము చేసినవి కన్నడ గేయకారులలో

శివగేయ తత్పరుడైన నిజగుణ శివయోగి, మధ్వయోగియైన శ్రీపాదరాయలు మన అన్నమాచార్యులకు కించిత్పూర్వులు.

రాధాకృష్ణ ప్రేమతత్త్వమును సంగీత నృత్యముల కవలంబనీయమైన సంపూర్ణ గేయకావ్యముగా రచించి, పూరీజగన్నాథ దేవాలయము, శ్రీకూర్మవిష్ణ్వాలయములు కేంద్రములుగా ఉత్కల వంగ మిధిలదేశములనేకాక. దక్షిణమున ఆంధ్రమునుండి కేరళరాజ్యము వరకు ప్రభావితము చేసిన భక్తయోగి, నాయికానాయక భావవిభావానుభవముల అతిరమ్యచిత్రణకు అత్యంత ప్రామాణికుడుగా అలంకారికులచే మెప్పుగొన్న సంస్కృతకవి జయదేవుడు నన్నయ భట్టారకునకు ఇంచుమించు సమకాలికుడు. భాగవతపురాణమందలి కృష్ణగోపీ ప్రణయతత్త్వ ప్రచారము రామానుజాచార్యులతోగాని, కొంచమటో ఇటోగాని, తొలుత ఆంధ్రదేశీయుడే అయిన వల్లభాచార్యునిద్వారా ఉత్తరభారత దేశమును ప్రభావితముచేసి, మధుర, బృందావన, ద్వారకలకు పుణ్యక్షేత్రములుగా ప్రాముఖ్యమిచ్చినది. వ్రజభాషలో (హిందీ) కృష్ణభక్తి యాలంబనముగా కొన్నివందల కీర్తనములు రచించి, తన గేయములను గానము చేయునపుడు బాలకృష్ణుని దివ్యసుందర విగ్రహముల నర్తించుచుండినట్లు ప్రసిద్ధిని పొందిన మహాభక్తుడు సూర్‌దాసునకు దీక్షనిచ్చిన గురువు వల్లభాచార్యులే ! ఈయన ప్రాయశః అన్నమాచార్యులకు అధమము ఏబది ఏండ్లు అద్యతనుడే ! జన్మతః ఆంధ్రదేశీయుడైన వల్లభాచార్యుడు ఉత్తరాదిని అందును గుజరాతులో ఆచార్యపీఠము స్థాపించినాడు. ఈనాటికి ఈ పీఠమునకు చెందిన గురువులు తెలుగుదేశము నుండియే వధువుల నేరికొందురు. వారికి వివాహము వర్జితము కాదు. లీలాశుకుడుగాను బిల్వమంగళుడుగాను (ఆంధ్రదేశమున చింతామణి వేశ్యనుగూర్చిన నాటకములో) ప్రఖ్యాతుడైన భక్తయోగి కూడ ఉత్కల మహారాష్ట్రములను ఆంధ్ర కర్నాటకములను దక్షిణమున కేరళవరకును ఈ భక్తుడు మా దేశీయుడే అనిపించునంతటి మహిమాన్వితుడైనవాడు, ఆయన శ్లోకమొకటి :

యం శైవాస్సముపాసతే శివ ఇతి బ్రహ్మేతి వేదాంతినో
బౌద్ధాబుద్ధ ఇతి ప్రమాణపటవః కర్తేతి నైయాయికాః !
అర్హన్నిత్యథ జైనశాసనరతాః కర్మేతి మీమాంసకాః
సోఽయం నో విదధాతు వాంఛితఫలం శ్రీదేవకీనందనః ॥

క్రీస్తుశకాదిలోనో కించిత్పూర్వమో ప్రతిష్ఠాపన పొంది. ద్రావిడ దేశపు తొల్కాప్పియం, సంగమకాలకవుల స్తుతులనుపొంది పొయిగైయాళ్వారు చేతను, పేయాళ్వారు చేతను హరిహరమూర్తిగను, కొందరితర భక్తులచేత ఇళంగుమరగన్‌గాను కీర్తితుడై, విశిష్టాద్వైతాచార్యుడైన రామానుజాచార్యులచేత శ్రీమహావిష్ణు ప్రతిమూర్తిగా ప్రకటితుడైన తిరుమల శ్రీనివాసు వేంకటేశ్వరుడుపై బిల్వమంగళసంస్తుతికి నాటినుండి నేటివరకును అక్షరాలా సాక్షీభూతుడు.

నారాయణసూరి అక్కమాంబలకు ఆ దేవుని వరప్రసాదమున జన్మించిన మన అన్నమయ్య కూడా తన పదునారవయేట తిరుమలను చేరుకొని స్వామికి సంకీర్తనల ద్వారా కైంకర్యముచేయ నారంభించిన తొలిదశలో చెప్పిన ఒక సంకీర్తనయందు ఇట్టి సంభావనమే కన్పించును.

ఎంతమాత్రమున నెవ్వరుదలిచిన నంతమాత్రమే నీవు
అంతరాంతరములెంచే చూడ పిండంతె నిప్పటియన్నట్లు ॥
కొలుతురు మిము వైష్ణవులు కూరిమితో విష్ణుండని
పలుకుదురు మిము వేదాంతులు పరబ్రహ్మమనుచు ॥
తలతురు మిము శైవులు తగిన భక్తులను శివుడనుచు
అలరి పొగడుదురు కాపాలికులాది భైరవుడనుచు ॥
సరినెన్నుదురు శాక్తేయులు శక్తిరూపు నీవనుచు
దరిసెనముల మిము నానా విధులను తలపులకొలదుల భరింతురు
శ్రీ వేంకటాపతి నీవైతే చేకొనిఉన్న దైవమని
ఈవలనే నీ శరణనియెద నిదియే పరతత్వముకు ॥

అన్నమాచార్యులకు సంస్కృతాంధ్రములలో పండితుడైన తండ్రి నారాయణసూరి నుండి ఉభయభాషలలోను తగినంత వాల్లభ్యము లభించెనని ఆయన రచించిన తొలి సంకీర్తనములే చాటగలవు. సంస్కృతములోనను, ఆంధ్రములోనను కావ్యములు ధారాళముగా చెప్పగల శక్తి కూడ ఆ వరప్రసాదికి కలిగినట్లు ఆయన కర్తృత్వమున వెలువడిన శతకములు-ఇత్యాది గ్రంథములనుబట్టి స్పష్టము. ఆయన సంకీర్తన రచనములే తన జీవితక్రియాకలాపముగా స్వీకరించుటకు పనిచేసిన కారణములను ఉద్బోధకములను తెలియవలెనంటే అతడు షోడశవర్ష వర్ధమానుడగుచుండునాటి సాహిత్యసంగీత వ్యాసంగములెట్టివో పరిశీలింపదగును.

ఆ నాటికి సంగమరాజులలో ఇమ్మడి దేవరాయల ఆస్థానము సంస్కృతాంధ్ర కర్ణాటక ద్రావిడ కవిపండితులతోడను రాయబయకారులతోడను పాండిత్యస్పర్ధలతోను ప్రఖ్యాతమైయుండెను. రెడ్డిరాజుల విద్యాధికారియైన శ్రీనాథకవిరాజు కవితాపాండిత్య ప్రదర్శనముచేసి, అరుణగిరినాథడిండిముడను దాక్షిణాత్యసంస్కృత పండితునోడించి, కవిసార్వభౌమబిరుదమును, దీనారటంకాల కనకాభిషేకమును పొందినది అన్నమయ్య పదునారేండ్ల వయసుననుండగా ! అంతకు ఒక దశాబ్దము ముందు జరిగిన గాథగా చెప్పుకొనదగినది. రాయబకారుడును, శార్ఙ్గదేవుని సంగీతరత్నాకరమునకు కళానిధియను వ్యాఖ్యానము రచించిన చతురకల్లినాథపండితుడు ఇమ్మడి దేవరాయని ఆస్థానవిద్వాంసుడే రాజసభలలో సంగీతవిద్యా ప్రదర్శనములలో రసహీనములు, రాజస్తుతులు అర్థహీనములైన తేనకపాటకములతో (తరానా తిల్లానాలవలె) కూడిన ధ్రువపదగానములలో (నేటి రాగం తానం పల్లవి వంటివి)

స్పర్ధలు జరుగుచుండెడివి. లక్షణగ్రంథములు సంస్కృతములోనే రచించిరి. వాటి లక్ష్యములు సంస్కృతభాషలో ఉండినవే గౌరవబహుమానపాత్రములు. తత్సమకాలికుడైన రాచకొండ వెలమరాజు సర్వజ్ఞసింగమనీడు రసార్ణవసుధాకరమను అలంకారగ్రంథమును శార్ఙ్గదేవుని సంగీత రత్నాకరమునకు సుధానిధియను వ్యాఖ్యానమును రత్నపాంచాలికయను నాటకమును సంస్కృతముననే రచించెను. శ్రీనాథుడా రాజు సన్మానమునుకూడ పొందినవాడు. చాటువులలో ద్విపదకవితను ఒకచోట దూషించిన శ్రీనాథుడే రాజపోషణ కోల్పోయిన వెనుక పల్నాటి వీరచరిత ద్విపదలో వ్రాసి దేశినాయకులకు గురువైనాడు. రెడ్డిరాజులుగాని, వెలమరాజులు గాని, విజయనగరరాజులుగాని వసంతోత్సవములు జరుపుచుండినట్లు వారి కంకితములైన ప్రబంధములలో మనకు కనబడును. వాటిలో పేరణి. గొండ్లి, కోలాటము, గొబ్బి, చిందువంటి దేశినృత్యగానములు ప్రదర్శితములయ్యేవి.

దైవక్షేత్రములలో బ్రహ్మోత్సవములు, వసంతోత్సవముల వంటివి, నిత్యోత్సవములు జరుగుట ఆనాడు నిత్యకృత్యముగానుండెను.

రాజాస్థానము లాధారముగా రాజనర్తకులు, దేవాలయములనంటిపెట్టుకొని దేవదాసీ నర్తకులు అక్కడా ఇక్కడా ఆయా ఉత్సవాలలో రాజులకు, పండితులకు ఆదరపాత్రము లయిన సంస్కృత రచనలతో రాజాస్థానములందును, ఊరును పేరుసులేని దేశికవుల గేయ రచనలను దేవోత్సవాలందును, జాతరలందును ప్రదర్శించేవారు. రాజాస్థానములందలి రచనలలో అందరకు అర్థముకాని సంస్కృతమో లేదా, ఏ ఇతివృత్తమును లేక రాజస్తుతి బిరుదముతోకూడిన సలాము, పరాకుశబ్దములవంటి ఢేంకి, ఝంబడ, ప్రబంధములు ప్రదర్శించెడివారు. రాజనర్తకులను దేవదాసీలను వదలివేసి, తమ నటబృందము నిస్త్రీకముగా నుండవలెననియు, స్త్రీపాత్రములనుకూడ పురుషులే ధరింపవలెననియు నిర్దేశించి, యక్షగానముల ద్వారా శృంగార, భక్తిరసముల పోషించు ప్రదర్శనములద్వారా కృష్ణభక్తి ప్రచారము చేసిన వారిలో కూచిపూడివారి గురువైన సిద్ధేంద్రయోగియు, ఆయనకు గురువుకాని, శిష్యుడుగాని లేదా ఆయనతో అనన్యుడుగాని అయి ఉండునని నేను ఊహించిన కృష్ణలీలాతరంగిణీ సంస్కృత యక్షగానకర్త శ్రీ శివనారాయణతీర్థులూ, ఆయన దక్షిణమున తంజావూరుకు వలసపోయిన వెనుక ఆయన మార్గమునే అనుసరించి తెలుగు యక్షగానములు రచించి ప్రదర్శించుచు నేటికని వారసులనుగన్న మేలటూరి భాగవతులును అతి ముఖ్యులని చెప్పవలెను.

అమేయమూ అపూర్వమూ అయిన సర్జనశక్తి, కళాశిల్పదృష్టి, రసభావస్పందన కలిగిన మన అన్నమయ్య తల్లి ఉగ్గుపెట్టిననాడు బాలకునిగా తన్ను అలరించిన దేశిపాటలలోను తాళ్ళపాక, ఊరుటూరు, మండెముపల్లి మున్నగు గ్రామములలోని జాతరులలో పల్లెటూరి జనము ప్రదర్శించు బయలాటలలోను యక్షగానములలోను తాను విన్న దేశిగేయరీతులలోను ఎంతయో కొలలేని తీపి తోచినది. అ తీపి అక్షరబద్ధము చేయుటకే తాను వరప్రసాదియై జన్మించినట్లు చిన్ననాడే తనకే తెలియని ఒక ఆవేశము పూనియుండును. ఆ విధముగా తాను తన చుట్టూ

వినబడుచుండెడి రాగములలో తాళగతులలో ఆ దేశిగేయ రీతులలో పాటలను కూనిరాగములలో పాడుకొనమొదలిడినాడు. తల్లిదండ్రులును, అన్నవదినెలును తనకు బెత్తాయించిన ఇంటిపనులు పొలముపనులు ఆ కూనిరాగములకు ప్రతిబంధకములుగా ఉండేవి ఎందుకని? అవి వట్టి కూనిరాగములు కావు తమ ఇలవేలుపైన వేంకటేశ్వరునిపై (త్యాగయ్యకు వలెనే) తల్లిపూజా మందిర సన్నివేశములలోనే తనలో అంకురారోపణ జరిగిన భక్తి బీజములు నానాటికి దోహదము చెందినవి. ఒకనాడు ఇంటివారి పశువులను వదలిపెట్టి తిరుపతి కొండకు ఆయనను అశరీర శక్తివలె లాగుకొనిపోయినది. సెలయేరుగా ప్రారంభించిన సంకీర్తన రచన నదియై, మహానదియై, వెల్లువగ్రొత్తె విస్తృత జలపాతముగా వర్ధిల్లినది ఆయనను సంకీర్తన పితామహునిగా చేసినది.

ఇట్టి సంకీర్తనములు కోవెల తోటలోను, రాజు కొలువులోను ఇదివరకు ఎవ్వరూ పాడలేదు. ఇవి దేశీయులైన ప్రజల మాతృభాషలోనివి. పరసలలోను, తిరునాళ్ళలోను, వినబడే పాటలలో కనబడే శిల్పలోపముగాని, భాషా దౌర్బల్యముగాని చౌకబారుతనముగాని వీనిలో లేదు. ఇవి పల్లీజనమునకును, పట్టణవాసులకునుకూడా, కోవెల త్రైర్థికులకూ, రాజసభాసదులకు కూడ పండితపామరుల కిరువురకును తమ సొంత కాణాచియనే భావమును కలిగించి మెప్పు పొందవలెనంటే వీటికొక లక్షణము తయారుచేయవలెను. పండితులౌనని తలల నూపుటకును, తదితరులు ఆ విధమైన కళాసృష్టి ననుసరించుటకును లక్షణమును చేయవలెను. అది భరతుడు మొదలుకొని, మతంగుడు మున్నగు ఆయా యుగముల సంగీతలక్షణ కర్తలు పాట లేక పదము లేక గీతి ఏల అనుదానికి ఏ విధముగా లక్షణము చెప్పిరో అదే విధమున చెప్పవలెను. సంస్కృతమునవైన, ప్రాకృతమునవైన, దేశభాషవైన పదము రచింపవచ్చునని దానికి రాజాస్థానములలో సాహిత్య గౌరవమూ సంగీత సభామర్యాదా, ఆలయములలో, తిరునాళ్ళలో దైవపూజార్హతా సంకీర్తన ప్రశస్తి అప్పుడుగాని లభింపదు - అనితోచి అన్నమాచార్యుడు సంస్కృతమున సంకీర్తన లక్షణము రచించెను. ఇప్పుడు మనకు ఈ గ్రంథము లభింపకపోయినను ఆయన మనుమడు చినతిరుమలయ్య చేసిన ఆంధ్రీకరణముద్వారా ఆయన చెప్పినదంతయు మనకు దొరుకుచున్నది.

సాహిత్యపరులయిన ఛందో గ్రంథకర్తలు లక్షణము చెప్పిన రగడలు, ద్విపదలు, షట్పదులువంటి దేశి ఛంధోరీతులలోని మాత్రాగణముల లెక్కలతో కూర్పుతో అన్నమయ్య గేయముల ఛందో విశిష్టతను కొలవ యత్నించి లాభములేదు. తన నాటికి ప్రచారములో నుండిన (పామరజన వ్యవహారములోని) గేయ రీతులను, సాహిత్యపరుల ఛందోరీతులను మించి పోయిసాగినది — ఆయన గేయ ఫణితుల సృష్టి. పంక్తియంతయు అక్షరములతో నిండిన రగడల కంటె - అన్నమయ్య గేయములలోని గానానుకూలతయు శబ్దగుచ్ఛముల నడుమ రాగానుకూల విశ్రాంతులు తాళములో ఉసిలో అందుకొను అందములూ అనేకము!

నాట్యశాలలో దేశిపద్ధతిని గానముచేసే 'ఝొంగవరి' అను ఏకధాతు ప్రబంధమును గురించి అన్నమయ్య సంకీర్తన లక్షణమున చెప్పినాడు. పాటలో రెండు పంక్తులో నాలుగో ఎనిమిదో పంక్తుల సాహిత్యముండి, ఆ ఒక్కొక్క పంక్తినీ ఒకే రాగవరుసలో పాడే గేయం ఏకధాతు ప్రబంధం. అటులే ద్విధాతు ప్రబంధం రెండు పంక్తుల సాహిత్యంలో ఒక పంక్తిలో రాగం ఆరోహిగా సాగితే రెండో పంక్తిలో అవరోహిగా పూర్తి అవుతుంది. త్రిధాతు ప్రబంధములోని పల్లవిలోని ఒక విన్యాసముతోసాగి అనుపల్లవికి తద్భిన్నముగాను, చరణము అను మరి రెండు పంక్తుల సాహిత్యమునకు రాగవరుస ఆ రెండు విన్యాసముల కలగలుపుగాసాగి పల్లవితో తిరిగి తిరిగి ముగింప వీలుగానుండును. ధాతువులు-రాగవిన్యాస విభాగములు మూడే అయినను మాతు నిర్మాణములో చరణములుగా సాగునవి రెండు పంక్తుల విభాగములుగా గాని, నాలుగు పంక్తుల విభాగములుగాగాని సాగుట సామాన్యము.

సంకీర్తన లక్షణములో అన్నమయ్య తెలుగు దేశిగేయముల వివిధ రీతులను గూర్చి చెప్పుచు (చినతిరుమలయ్య అనువాదమున)

"పరగున్ వృత్తము జాతియంతయు చతుష్పాదద్విపాదాకృతిన్
వరసంకీర్తనముల్ తదాకృతులనే వర్తించు మానంబుతో
దరువుల్, జక్కులరేకు, ఏలలును, నిద్దంబైన గొబ్బిళ్ళు, భా
సుర వాక్యంబులు, చందమామ పదముల్ శోభిల్లునందంబులై"

అని వ్రాసినాడు.

అంటే ఉత్సాహ, సుగంధి. మత్తకోకిల, పంచచామరము, కవిరాజ విరాజితము, క్రౌంచపదమువంటి గేయశుద్ధిగల లయాత్మక సంస్కృత వృత్తములును, కందములవంటి జాతిచ్ఛందస్సులూ సంకీర్తనముల కుపయోగ్యములనియు, అవికాక దేశితెలుగు గేయరీతులలో దరువులు, జక్కులరేకులు, ఏలలూ, గొబ్బిళ్ళూ, చందమామ పదములు మున్నగువానిని యక్షగానములలో ప్రయోగింపదగుననియు చెప్పినాడు. వీటికి రెండేసి పాదములుండవలెనని తరువాతి పద్యము చెప్పును.;

దరువు వ్యాంబు, అర్ధచంద్రిక పదంబు
ఏలపాటయు గొబ్బిళ్ళు నింపులైన
చందమామ పదంబులు జగతి పాద
యుగళముగ బహుజన సంప్రయుక్తి బరగు!

ఆ తరువాత ఈ గేయములలో ప్రయోగింపదగిన భాషను గురించి

పురుషోక్తి సంస్కృతంబును
తరుణీవాక్యమున ప్రాకృతము నీచవధూ
పరిభాష నితరభాషలు
పరగినక్రియ నుచితభాష పదముల చెల్లున్.

సంస్కృత నాటకాలలో పురుషులకు సంస్కృతము, స్త్రీలకు ప్రాకృతము నీచస్త్రీ పాత్రాదులకు అపభ్రంశము మొదలైన ఇతర ప్రాకృతములను వాడియుండునట్లు, యక్షగానముల లోని దరువులలోను శృంగారములలోను పురుషపాత్రలకు గ్రాంథికమును, స్త్రీపాత్రలకు మృదువైన గ్రామ్యభాషను, చెంచులు, ఎరుకులు, మొదలయిన ఆటవిక పాత్రలకు వారికి సహజ మైన మిశ్రితములయిన యాసభాషను వాడవలెనని శాసించెను. ఆయన పదాలలో పురుషు డెప్పుడూ శ్రీవేంకటేశ్వరుడే కనుక ఆయనకు గ్రాంథికమే వెంకన్నయినా తిమ్మన్నయినా కృష్ణుడైనా ఆయనయే. ఆయనతో సంవాదముచేసే గోపికలకు, చెంచెతలకు మిశ్రితమండలికాలు అలమేలుమంగా, లక్ష్మమ్మన్నగు స్వీయా, సామాన్య, పరకీయా నాయికలకు వారి వారి పాత్రలకుచితమైన యాసతోకూడిన జానుతెనుగు !

ఏలపదము లక్షణమిట్లు నిర్వచించెను :—

"నాయకాహ్వానపూర్వమై నయముగలిగి
మ్లేచ్ఛపరిభాషదగి రాగమిళితమైన
'యేలపాట' పదంబునా నిలజెలంగు
మహిత నాయకసంబుద్ది మహితమగుచు''

ఇటీవల (మార్చి 78లో) శ్రీశ్రీనివాసులుశెట్టిగారి కూర్పుద్వారా ప్రకటితమయిన అన్నమయ్య సంకీర్తనల సంపుటిలోని ఒక ఏల :

మేడలెక్కి నిన్నుజూచి, కూడేననే యాసతోడ
వాడుదేరి ఉస్సురంటిరా (ఓ) వేంకటేశ
యాడనుంటివిందాకానురా !
పిక్కటిల్లు చన్నులపై, చొక్కపు నీ వుంగరము
గక్కననేనద్దుకొందురా, (ఓ) వేంకటేశ
లక్కవలె ముద్రలంటెరా !

నే నెరిగిన యాలపాటలందచ్చముగా నిదే చందము. నాయక సంబోధనమునకు 'ఓ' చేర్చినా పాటకు అందమే.

అన్నమయ్యకాని, ఆయన కుమారుడు పెదతిరుమలయ్యకాని, మనుమడు చిన తిరుమలయ్యకాని శృంగార సంకీర్తనములు, అధ్యాత్మ సంకీర్తనములతోపాటు ఇతర గ్రంథములు కూడా-పద్యకావ్యములను ద్విపదకావ్యములను రచించిరి. వీరి అధ్యాత్మపదములకు వైరాగ్య పదములను వ్యవహారముండినను వీరు జీవితమునుండి 'పోయిదొలగిపోయ్యే' వైరాగ్యమునూ సన్న్యాసమును స్వీకరింపలేదు. బోధింపనూలేదు. వీరి శృంగార సంకీర్తనములు కేవలూహాజనిత ములుగాగాని, అలంకారసూత్రలక్ష్యప్రాయములు మాత్రముగాగాని తీసికొనరాదు. అన్నమా చార్యునే తీసుకొని పరిశీలింతము. ఆయనకు పదునారేండ్లు దాటిన వెంటనే భక్తిలోను సంకీర్తన పరతలోను నీతడే తోవపట్టిపోవునో అను భయముచేతనో ఏమేమో అక్కలమ్మ, తిరుమలమ్మ అను ఇద్దరక్కచెల్లెండ్ర నొకేసారి పెండ్లిచేసి అయనను తోడ్తోనే దక్షిణనాయకుని చేసి వైచినారు తన తలిదండ్రులు, ఆయన సంకీర్తనపరత మొక్కవోలేదు. ఇతోధికదోహదమే జరిగినది. అధ్యాత్మ సంకీర్తనములకంటే శృంగార సంకీర్తనములే యిసుమిక్కిలిగా ఆయన రచించుట కిది కారణము కాదనడానికి వీలుకనిపించదు. నరపతిస్తుతి తాను చేయుటయందు పరాఙ్ముఖుడేకాని అయన తన సంకీర్తనములయెడలను, శ్రీ వేంకటేశ్వరభక్తి ప్రచారము నెడలను భక్తిగౌరవములతో తన్ను గురువుగా కొలచిన సందర్భమున నరపతులస్తుతి తాను కైకొనుటయందు పరాఙ్ముఖుడు కాలేదనుటకు మొదట టంగుటూరు పాలకుడయిన సాళ్వ నరసింగరాయని గౌరవమునకు పాత్రుడయి, ఆయన భక్తిగౌరవములు పొందుటయే తారుకాణ! ఆ తరువాత పెనుగొండ పాలకుడయిన శ్రీ నరసింగరాయలన్నమాచార్యులకు రాజగురుపీఠమే ఇచ్చుటయు, తన్ను నాయకునిగా చేసి కీర్తనల రచింపుమనగా నాయన తిరస్కరించుటయు, శృంఖలాబద్ధుడగుటయు, కారాగారమున అన్నమయ్యగారి సంకీర్తన మహిమచేతనే (సంకెలబెట్టినవేళ) ఆయన శృంఖలా విముక్తుడగుటయు ఈ గాథ అంతయు ఆయన చరిత్రమున ప్రసిద్ధమయినదే కదా! సరే! రాజుకొలు వాయనకు స్వాధీనము. తానున్నచోటను, తిరిగిన క్షేత్రములందును దేవళముల కొలువులన్నియును ఆయన సంకీర్తనములకు పరవశములే కదా! ఆనాడు రాజనర్తకులకేమి, దేవదాసినులకేమి కొదువలేదే! ఆయన శృంగారసంకీర్తనలకు, సంవాదగీతులకు, ఉత్సవ సంప్రదాయకీర్తనలకు, నిత్యసంకీర్తన సేవలకు, ప్రభాతసేవనుంచి ఏకాంతసేవ వరకు వారి పదములకు సాభినయముగా నర్తనముసేయని శిష్యురాండ్రెవరైనా మిగిలియుందురా అని తోచును. తామరాకుపై నీటిబిందువులై జీవితము నంటిపెట్టుకొని యుండుటలోని ఆయన వైరాగ్యతత్త్వము కాని అధ్యాత్మతత్త్వము కాని ఇదియే! తలిదండ్రుల శృంగారమును వర్ణింతురాయని ఏ లక్ష్మీభక్తుడో విమర్శించిన విమర్శించు గాక! కాళిదాసమహాకవి నాటినుండి ఏ కవిగాని, ఏ శిల్పిగాని, ఏ కళాజీవిగాని, భారతీయుడైనగాని సనాతన శిల్పసంప్రదాయమిదే కదా. దేవాలయ శిల్పముల మాట ఏమి! భారతీయ సనాతన శిల్ప కళాసాహిత్యప్రమాణిక సంప్రదాయముల ననుసరించి శ్లీలదుశ్శీలముల నటని హద్దు ఇదే అని మా సిద్ధాంతము. (This is what I call the limit of ancient Indian Permissiveness in art and literature).

గార్గపాటి లక్ష్మన్నగారి యాగంటివారి ఏలలనే యాగంటీశ్వరపదములు అన్నమయ్య పదములకు పూర్వపువని శ్రీపాదగోపాలకృష్ణమూర్తిగారును, శ్రీ యల్లంపల్లి శరభయ్యగారును అభిప్రాయపడినారు గాని, భాషాబంధమునుబట్టి అవి సమకాలికములో ఇటీవలివో కావలెనని మా ఆంధ్రవాగ్గేయకార చరిత్రమున మేము చెప్పిన దానినే సమర్థించి, శ్రీ వేటూరి ఆనంద మూర్తిగారు ఒక కన్నడ గ్రంథమున నీ యిరువురు సమకాలికులయినట్లును, శివవైష్ణవ పారమ్యమును గూర్చి వివాదమునకు ఢీకొనినట్లును, అందు లక్ష్మీభక్తుడే (స్వర్ణకారుడైన లక్ష్మయగారే, శివపారమ్యమును స్థాపించినట్లును ఒక శైవగ్రంథమున వ్రాసియున్నట్లు తమ పరిశీలన గ్రంథము ద్వితీయ సంపుటిలో చెప్పినారు. ఈ విధముగ ఏకపక్షనిర్ణయ మెప్పుడును పక్షపాతరహితము కాదు. చివరికి ఆ పాటలను ఈ పాటలను పరిశీలించి చేసిన మా నిర్ణయమునే మా సోదరులు ఆనందులు సమర్థించినారు.

ఈ సంకీర్తనాచార్యుడు, పదకవితామార్గదర్శి, తమ తరువాతి సంగీతసాహిత్యపరులకు నాలుగుత్రోవలు దిద్దినట్లు మేము మా వ్యాసములలో పలుసార్లు చెప్పినాము. ఈయన శృంగార కీర్తనపక్కి క్షేత్రయాది పదకర్తలకు మార్గమును చదునుచేసినాడు ఈయన అధ్యాత్మ సంకీర్తన ధోరణి అధ్యాత్మరామాయణ కీర్తనలకు, భద్రాచల రామదాస సంకీర్తనలకు, దేశములోని అసంఖ్యాకములైన దేవాలయ మూలవిరాట్టులకు నిత్యకైంకర్యమునకు గాను సంకీర్తన రచయితలగు వాగ్గేయకారులకు దారితీసినవి. ఈయన దారిచూపిన వెనుకనే. కందుకూరి రుద్రయ్య తరువాతి కవులు, తంజావూరి కవులు వీధినాటకమాత్రముగా ప్రదర్శితమగుచుండిన యక్షగానములకు సాహిత్య గౌరవము కలుగునట్లు స్వీకరించి రచింపనారభించిరి. నాలుగవదారి లక్షణగ్రంథరచనము స్వరమేళకళానిధికర్త రామామాత్యులూ. సంగితసుధ రచించిన గోవింద దీక్షితులూ చతుర్దండిప్రకాశికా నిర్మాత వేంకటమఖి వీరెవ్వరూ ఆ దారిని స్మరింపలేదు. ఆయన వేంకటేశ్వరుడే నాయకుడుగా స్వామికే అంకితముగా కూర్చిన రచనలలో ఎన్నివిధముల ఇతివృత్తములు ? అలంకారశాస్త్రములో చెప్పిన నాయికానాయక భేదములన్నియు కలిపినా ఈయన చూపినన్ని నాయికానాయక భేదములను, అవస్థాభేదములను పూర్తిగా కప్పినట్లేనా ?

స్త్రీపాత్రములు పాడుకొనేవి, పురుష పాత్రములు పాడుకొనేవి, సంవాదగీతలు, శిశులీలాపదాలు (బాలకృష్ణలీలలు) స్వామివారి వేరు వేరు దైనందిన సేవకులకు బ్రహ్మోత్సవ గరుడోత్సవాదులకు, ఉత్సవానంతరం, విచ్చేసినవేల్పులకు వీడ్కోలుపులు, ఎన్నో తాత్త్వికకీర్తనలు. లౌకిక వ్యవహార చర్చలు, రాజకీయ సాంఘిక విమర్శలు నీతి నియమాలు, ఏలలు. జాజరలు. వెన్నెలపదాలు, లాలిపాటలు, శోభనాలు, మేలుకొలుపులు, దంపుళ్ళు, నలుగులు, కూగూగులు, చాంగుభళాలు, తందానలు, అల్లోనేరేళ్లు అత్యాదులుగా అన్నమయ్యనోట తెలుగుపాట విశ్వరూపము తాల్చినపుడు ఆయనను మహాకవి అనుటకు వితర్కమెందుకు ?

బహామనీ రాజ్యపుసుల్తానులు విజయనగర రాజులతో కయ్యములు వియ్యములు కూడ చేసిన ఘట్టములు చరిత్రలో నడచుచుండిన రోజులవి. అందొక యుద్ధమిమ్మడిదేవరాయలపై ఒక

సుల్తాను నడిపించిన కారణము కవ్వాలీ పాడే భక్తగాయక బృందమును విజయనగర చక్రవర్తి సరిగా గౌరవించక పోవడమే. అంతకు ముందు గజనీ ఘోరీల దండయాత్రలో ఉత్తరభారత సంగీతములో కలిగిన మార్పులు దక్షిణభారతము నేమాత్రము కదపలేదని కొందరు సంగీత చరిత్ర కారులు ఊహించుకొనుటకద్దు. అల్లావుద్దీన్ ఖిల్జీసేనాని మాలిక్కాఫుర్, మహమ్మద్ బిన్ (పిచ్చి) తుగ్లకూ, ఆ లోపమును తీర్చి, దేవగిరి మొదలయిన దక్కను రాజ్యములను, హోయిసలులను నాశము చేసినారు. విజయనగర సామ్రాజ్యోద్భవమే ఆ తట్టునుండి తేరుకొనుట. ప్రతిష్ఠాపన యశస్సుపొందిన విద్యానాథుడు తన కాలము నాటి సంగీతమును జాతిమతవివక్షలేకుండా పరిశీలించి అప్పటికి ప్రయోగ సంగీతపద్ధతులనుబట్టియే తన సంగీతసారమను లక్షణ గ్రంథమును రచించెను. హెజ్జజ్జి యను పారశీక రాగము విద్యారణ్యులనాటినుండియు దక్షిణభారతమున ప్రచారముపొంది నట్టిది; అన్నమయ్యగారు వాడిన నూరు నూటయేబది రాగములలోను చేరినది.

పదకవితాపితామహుడైన అన్నమాచార్యులకు కర్నాటక సంగీత పితామహుడైన పురందరదాసులు సమకాలికుడును వయసులో కొంచెము పిన్నయును. వారిరువుర సమావేశమును గూర్చి మనుమడు తిరుమలాచార్యుడు తాను వ్రాసిన (తాతగారి) అన్నమాచార్య చరిత్రమున వర్ణించెను. ఈ తిరుమలాచార్యుడును, పురందరదాసును తోడ్పడగా అచ్యుత దేవరాయలు నేటి కర్నాటక సంగీత ప్రాథమికపాఠ సరళికి అంకురారోపణ చేసినట్లు సంగీత పరిణామ వేత్తలు ఊహింపవచ్చునని సోదరుడు ఆనందమూర్తి వ్రాసినారు.

మన సాహిత్య విమర్శకులు సామాన్యముగా గేయకవిని కవియనుటకే సంకోచింతురు. మహాకవియను టెక్కడిది. రవీంద్రనాథఠాకూరు మౌలికముగా వంగభాషలో గేయకవియే. గాయకుడు కూడను. ఆయన రచనలు కొన్ని మాత్రము ఎంచి ఆంగ్లీకరించి పంపగా వాటినిబట్టి ఆయనకు నోబెల్ బహుమతియిచ్చి విశ్వకవి పదమిచ్చినారు, ఆయన నేమాత్రము తగ్గించుటకు కాదుగాని, ఆయనకంటె ఎక్కుడుగా తెలుగుదేశపు జీవితమును, తెలుగు జీవితపు ఆట పాటలను సుఖదుఃఖాదికములను తెలుగు పడుచుల ఆశలను స్వప్నములను. వలపు ఒద్దికలను తెలుగు ప్రేమికుని శృంగార వీరత్వమును కూలంకషముగా ప్రదర్శించిన వాగ్గేయకారుడైన మహాకవీ మహాగేయకవీ అన్నమాచార్యుడు. అన్నమాచార్యుడు నారుపోయని తెలుగు గేయ క్షేత్రమున క్షేత్రయ్య పదోద్యానముగాని, త్యాగరాజ కీర్తనాబృందావనముగాని ప్రభవించెడివికావు అంటే ఎంతమాత్రము అతిశయోక్తి కాదు.

మా సోదరుడు విఖ్యాత సంగీత విద్వాంసుడు కళాప్రపీణ మంచాళ జగన్నాధరావు గత ఇరవైఐదు సంవత్సరాలుగా ఆకాశవాణి ప్రసారాలలో భక్తిరంజని, సంగీత రూపకాలు,

సంచికాకార్యక్రమాలు మొదలుకొని అనేక రకాలుగా అన్నమాచార్యులవారి ఆధ్యాత్మ, శృంగార సంకీర్తనలకు వరుస కట్టి ప్రచారంలోనికి తెచ్చిన కీర్తనలతోపాటు అప్పుడప్పుడు వెలువడుతున్న క్రొత్త సంపుటాలనుండి కొన్ని క్రొత్త కీర్తనలను ఏరి స్వరపరచి యివన్నీ యీ సంపుటిలో చేర్చి సర్వాంగ సుందరంగా అచ్చొత్తించగలగడం చేత అతడు అశేష సంగీతాభిమానుల, సంగీత విద్వాంసుల అమేయమైన కృతజ్ఞతకు పాత్రుడు కాగలుగుతున్నాడు అతనిని హృదయపూర్వకంగా ఆశీర్వదిస్తున్నాను.

బాలాంత్రపు రజనీకాంతరావు,

9, J. O. QUARTERS
TIRUPATI

Special Officer,
SRI VENKATESWARA KALAPEETHAM
TIRUMALA TIRUPATHI DEVASTHANAM
TIRUPATHI

ప్రస్తావన

శ్రీ వేంకటేశ్వరునికి ప్రియభక్తులైన తాళ్ళపాక వారిని గురించి సుమారు 30 పండ్ల క్రిందట తొలిసారిగా విని, వారి రచనలలో గల విశేషములను తెలుసుకొన ప్రయత్నించితిని. తిరుమల తిరుపతి దేవస్థానముల వారు, తాళ్ళపాక వారి రచనలను రాగిరేకుల నుండి ఉద్ధరించి గ్రంథములుగా వెలువరించుటకు పూనుకొని రనియు, ఒకటి రెండు భాగములు అచ్చైనవనియు తెలిసినది. అప్పటి నుండి దేవస్థానములవారు ప్రకటించుచున్న గ్రంథముల యందలి గీతములు అనువగు రీతిని స్వరపరచి ఆయా సందర్భములలో ఆకాశవాణి నుండి ప్రసారము చేయుచు అన్నమయ్యవారి ప్రతిభావైభవముల నర్థము చేసుకొనుటకు ప్రయత్నములు చేయుచునే యుంటిని.

తొలిసారిగా అన్నమయ్య వారిని గురించి బ్రహ్మశ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రిగారు, శ్రీ విస్సా అప్పారావు పంతులుగారు చెప్పుకొనుచున్న విశేషములను విన్న తరువాత నాలో ఒక విచిత్రమైన భావము కలిగినది నేను మహానుభావులైన క్షేత్రజ్ఞుల వారి పదములు సుమారు 150 వరకు అధ్యయనము చేసి యుండుటచే అన్నమయ్యవారికి కొంచెము తరువాతి వారగు క్షేత్రజ్ఞులపై అన్నమయ్య సంగీత ప్రభావము తప్పక ప్రసరించి యుండునేమో నను భావము నాకు కలిగినది.

లోకపు వ్యవహారమును గమనించినచో విదితమగుచున్న ఒక విషయము యీ భావనకు పునాది యైనది, సంగీతము శ్రవ్య విద్య. ఇప్పటికిని పాతకాలపువారు సంగీతమును చెప్పుకొంటిమనియె యనుచుందురు. గురుముఖత వేదములను వల్లెవేయు విధముగనే సంగీతమును కూడ గురుశిష్య పరంపరలోనే అధ్యయనము చేయుట పరిపాటి. మహానుభావులైన వాగ్గేయ కారులు అప్పుడప్పుడు ఉద్భవించుచుండుటయు, క్రొత్త క్రొత్త రచనలు రూపొందించుటయు, వాటిని వారి శిష్యులకు చెప్పుచుండుటయు సంప్రదాయముగా మనకు తెలియుచునే యున్నది.

అట్లే క్షేత్రజ్ఞులకు ముందు దేశము నందెంతో ప్రచారములోనున్న తాళ్ళపాక వారి రచనలు క్షేత్రజ్ఞులును అభ్యసించి యుండువచ్చునవియు, వారి సంగీత సాహిత్యముల ప్రభావము వీరిపైనను ప్రసరించి యుండననియు, భావించుటతో, ఆక్షేపణము కనబడుటలేదు. రాగ స్వరూపములు రచనల యందు సుస్పష్టముగా నుండును. వాటిని విని గమక వరికాదులను, స్వర సందర్భములను తెలుసుకొని తరువాతి వారు ఆ రాగములయందు రచనలు చెప్పుట జరుగ వలెను గదా! దీనికి ఉదాహరణలు కోకొల్లలు. తెలుసుకొన కుతూహలము గలిగిన వారి కవి యన్నియు తెలియుచునే యున్నవి.

సుమారు 800 ఏండ్లకు ముందు విద్వాంసులు సంగీతమును శాస్త్రముగా రూపొందించి, లక్షణములను స్థిరపరచి, రాగముల వ్యవస్థను తీర్చిదిద్దుటకు కొంత గట్టి ప్రయత్నమును చేసి యున్నారు. దాని ఫలితమే 72 మేళకర్తల వ్యవస్థ. ఒక స్థాయి యందు గల 12 స్థూల స్వరములను పూర్వాంగ ఉత్తరాంగములుగా విడదీసి వీనికి శుద్ధ వికృతి నామములను ఏర్పరచి, మేళకర్తలను సృష్టించినారు. ఇందు ఒక పవిత్రమైన, పోకడ వాతేల పోవలసివచ్చినది, అను విషయమును గమనించవలసియున్నది. అనాటికి శృతుల వ్యవస్థ కొంత ప్రచారములో నుండి, స్థూల స్వరూపములలోనికి ఒదగని గాంధార, ధైవతములు; రిషభ, నిషాదములు వాడుక యందుండుట వలన, చతుశ్శృతి రిషభమునకు శుద్ధ గాంధార స్థానము: సాధారణ గాంధారమునకు షట్శృతి రిషభస్థానము, అట్లే చతుశ్శృతి ధైవతమునకు శుద్ధ నిషాద స్థానము, కైశికి నిషాదమునకు షట్శృతి ధైవతస్థానము కల్పించి, 12 స్వరములకు పదునారు నామములు ఏర్పరచి, మేళకర్తలను రూపొందించి యుండవచ్చునని తోచుచున్నది.

లెక్కలను కట్టి చూచుకొనుటకిది యెంతో సులభముగా కనబడుచున్న పద్ధతియే యైనను, సూక్ష్మగ్రాహ్యములగు కొన్ని స్వరముల రూపములు మాసిపోయి అట్టి స్వరములు గల రాగములు అంతరించక తప్పలేదు. పన్నెండు స్వరముల యందు నిబంధించబడిన శృతి ప్రమాణములు గల కొన్ని స్వరములు వాటి రూపములను నిలుపుకొనజాలక మేళకర్త పద్ధతిలో పాడునపుడు వినుటకు ఇంపుసొంపులు లేక, అట్టి స్వరములు గల రాగములు లుప్తములైనవి. ప్రచార బాహుళ్యమున నిలిచిన కొన్ని రాగములు యింకను మనకు వినబడుచునే యున్నవి. అహిరి, అసావేరి, తోడి, వరాళి, సైంధవి, హుసేని మొదలగు రాగములిట్టివే! వీనిని గ్రంథముల యందు పొందుపరచిన విజ్ఞులు "ఈ రాగములను గురుముఖతః అభ్యసించి తెలుసుకొనవలెనే గాని, వ్రాసిన దానిని చూచి పాడుకొన గూడదు." అని వ్రాయుచునే యున్నారు. ఇంకను 72 మేళకర్తల పరిధిలోనికి రాని రాగములను భాషాంగములని ఒక తరగతి నేర్పరచి శాస్త్రజ్ఞులు వీటికొక స్థానము కల్పించక తప్పలేదు. ఇట్టివే భైరవి, ముఖారి, ఆనంద భైరవి, ద్విజావంతి, మంగళకైశిక, దేవగాంధారి, కాంభోజి, బిలహరి, నీలాంబరి, అఠాణా మొదలైనవి. వీనిని కూడ గురుముఖతః తెలుసుకొనక తప్పుటలేదు.

మరి కొన్ని రాగములు అతి చిన్న సంచార భేదములు గలిగి యుండుట వలన వాని యందు బలమైనవి నిలిచి సూక్ష్మముగా గ్రహించి పాడుకొనవలసిన రాగములు కాలగర్భమున గలసిపోవుచున్నవి. ఇట్టివే నీలాంబరి, సామంతం. నీలాంబరి యందు కైశికి నిషాదము భాషాంగ స్వరముగా వచ్చును, సామంతము నందదియే షట్శృతి ధైవతముగా వచ్చును గనుక సామంతము మరగునపడి నీలాంబరి మనకు మిగిలినది. అట్లే దేశాక్షి బిలహరి రాగములు కూడ. దేశాక్షి యందు కాకలి నిషాదము మాత్రమే అవరోహణమున నున్నది. బిలహరి యందు దానికి తోడు 'ద ని ద పా' అన్న కైశికి నిషాదప్రయోగము భాషాంగ రూపమును కనబరచు చున్నది గనుక బిలహరి నిలిచియున్నది, దేశాక్షి లుప్తమైపోయినది. మంగళకైశిక వంటి

మధురాతి మధురములైన రాగములెన్నియో! వాటిని 15వ మేళకర్తయగు మాయామాళవ గౌళకు సంధానించుట వలన స్వస్వరూపములను నిలుపుకొనలేక పష్యమగుచున్నవి. నిజమునకు తోడి మనము పాడుచున్నాము, వినుచున్నాము. బలమైన సాంప్రదాయపు పినికి యుండుట వలననే ఈ రాగమును మనము నిలుపుకొన గలిగితిమి. ఆచార్యులిచ్చిన స్వరస్థానములలో తోడి పాడినచో ఎట్లుండును? పాపము, ఇట్లే అనేక రాగముల స్వరూపములు దిష్టిబొమ్మలవలె ఆరోహణావరోహణ మాత్రములుగానే నిలిచిపోయినవి. దీనికి ఇంకొక బలవత్తరమగు కారణము గూడ కలదేమో! ఈ రాగముల యందు స్వరములు, స్వరసందర్భములు తెలుసుకొనదగు రచనాస్వరూపములు గూడ లుప్తములై పోయినవి. అది కూడ వీటి అంతర్ధానమునకు కారణము కావచ్చును.

క్షేత్రజ్ఞుల కాలము నాటికి ఎంతో చక్కటి స్వరూపములను దిద్దుకొన్న రాగములు భైరవి, శంకరాభరణము, శ్రీ, మధ్యమావతి, ఆనందభైరవి, వరాళి అఠాణా, నీలాంబరి, బిలహరి, సైంధవి, తోడి, ఆహిరి, సౌరాష్ట్ర, దేవగాంధారి, శహాన, వసంతభైరవి, హిందోళ, కాపి, అసావేరి,సావేరి, మోహన, కల్యాణి, పున్నాగవరాళి ఘంట, ధన్యాసి, కాంభోజి, నాదనామక్రియ, సురటి, కేదారగౌళ, కన్నడ, కానడ, కురంజి, నవరోజు, ఋతువరాళి, సారంగ, బేగడ, యదుకుల కాంభోజి, ద్విజావంతి, బౌళి, ముఖారి మంగళకైశిక, ఫరజు, వంటివి నేటికిని అదే విధముగా పాడబడుచున్నవి. వాటి వాటి స్వరూపములను పోగొట్టుకొనకుండ దినదినము నూతన రచనాలంకారములను సంతరించుకొనుచు నిలిచియున్నవి. క్షేత్రజ్ఞులు పాడిన సింధూర తిలక, ఖండె, గౌరిపంతు, సామంతం, మారువ మొదలైన కొన్ని రాగములు అచ్చటచ్చట ఉండియు లేనట్లున్నవి. ఇవిగాక మహానుభావులైన త్యాగరాజస్వామివారు పాడి, సృష్టించిన అనేక రాగములు నేడు మనకు వాడుకలోనున్నవి. వీరందరికి పూర్వులైన అన్నమయ్యవారు వాడిన రాగములలో కొన్ని నేటికిని, సుబ్బరామ దీక్షితులవారు లక్షణములను పొందుపరచి, వారి సంగీత సంప్రదాయ ప్రదర్శినియందు భద్రపరచుటచే, వీని స్వరూపము లిట్లుండునని మనము తెలుసుకొనుటకు కొంత అవకాశము లభించుచున్నది. త్యాగరాజస్వామి, దీక్షితులవారు ఇట్టి వాటిలో కొన్ని రాగములయందు రచనలు వెలయించి అవి వాడుకనుండి తొలగకుండ కాపాడినారు. నిజమునకు శుద్ధవసంతము, పూర్వగౌళ మొదలగు శంకరాభరణ జన్యరాగములలో యిప్పటి లక్షణకారులు చెప్పిన విధమును పరిశీలించినచో అతి చిన్నిదాటు స్వరసంచార భేదములుతప్ప, ఇవన్నియు శంకరాభరణమువలెనే స్ఫురించుచున్నవి. ఇట్లె మాళవగౌళ జన్యములగు గుండక్రియ, సాళంగనాట, మొదలగువవి ప్రత్యేకములగు స్వరూపములు అంతగా విడమరచుకొనుటకు వలనుగాని స్థితియందున్నవి.

అన్నమయ్యవారు వాడిన తెలుగు కాంభోజి, కొండమలహారి, ద్రావిడభైరవి. దేశాళం, ఆహాలి, అమరసింధు, ముఖారిపంతు, రాయగౌళ, నారణి, శుద్ధరామక్రియ, సౌరాష్ట్ర గుజ్జరివంటి రాగముల స్వరూపములు, ఆరోహణావరోహణ మాత్రములుగానైనను గానవచ్చుట

లేదు. మోహన, కళ్యాణి, ఆనందభైరవి, హరికాంభోజి. ఖరహరప్రియ వంటిరాగములు అన్నమయ్య కాలమునందు వాడుకలో లేవా? ఉండియుండినచో వాటికి యింకేవైన పేర్లుండెడివేమో? ఇది యొక సమస్యగ నిలచియున్నది. కన్నడగౌళ, గౌళ, రీతిగౌళ, నాట, ఆరభి, లలిత, వసంత, ఫలమంజరి (పళవంజరం) హిందోళ వసంతం మొదలగు కొన్ని రాగములు ఇప్పటికినీ మనకు వాడుకయందు కనబడుచున్నవి. కాని యీ రాగములలో ప్రసిద్ధులగు వాగ్గేయకారుల రచనలు ఒకటి రెండు మాత్రమే అచ్చటచ్చట వినబడుచున్నవి. ఈ స్వరూపములు ఆనాడును ఇట్లే యున్నవా? ఇది నిర్ధారించుట సులభసాధ్యము కాదు.

ఈనాడు మనము వినుచున్న హిందోళ కొందరు చతుశ్శృతి ధైవతముతో చెప్పియున్నారు. మరికొందరు శుద్ధధైవముతో చెప్పియున్నారు. సుబ్బరామ దీక్షితులవారు సంప్రదాయ ప్రదర్శిని యందు, పొందుపరచిన లక్షణములను ప్రచారములోనున్న కొన్ని రాగములు వాడుకలో మార్పులను సంతరించుకొనుచున్నవి. ఇవి యెప్పుడు, ఎట్లు, యెవరివలన జరిగినవో చెప్పుటకు ఆధారములు కానరావు. రీతిగౌళ నేడు 22వ మేళమగు ఖరహరప్రియ జన్యము. దీక్షితులవారి సంప్రదాయమున ఇది 20వ మేళమగు నారీ రీతిగౌళ. ఇట్లే ఖరహరప్రియ, హరి కాంభోజి అను రాగముల ప్రసక్తి వారి సంప్రదాయమున లేనేలేదు. వీటికి పూర్వస్వరూపముల నెవ్వరును, ఎచ్చటను చెప్పకుండుటయు, త్యాగరాజస్వామివారే యీ రాగములలో అనేకము లగు రచనలు చెప్పి, వీని జన్యములుగా ఎన్నో రాగములను పాడి యుండుటచే ఈ రెండు మేళకర్తలను వారే సృష్టించినారనియు, తరువాత తరములవారు భావించవలసి వచ్చుచున్నది.

పన్నెండు స్వరముల యందు అసంఖ్యాకములగు రాగములుద్భవించుటకవకాశము లెట్లున్నవో తెలియని, తెలుసుకొనలేనివారు కాదు గదా మన పూర్వులు! మనము నేడు పాడుకొనుచున్న అనేక రాగములు వారికిని తెలిసియే యుండవలెను. పేర్లు కాలక్రమమున మారిపోయి మనము గుర్తించుటకు వలనుగాకున్నదేమో! ప్రపంచము నందలి సంగీత పద్ధతులలో అతి ప్రాచీనముగా కనబడుచున్న మోహన, తాళ్లపాక వారి రచనలయందు కాన వచ్చుటలేదు. ఇది బహుళః ఆహిరి, అమరసిధులో ఏదైన కావచ్చునేమో! అట్లే శంకరాభరణము ఎంతో విస్తృతముగా కనబడుచున్న తాళ్లపాకవారి రచనలలో కళ్యాణి కనబడుటలేదు దీనికిని వేరొక పేరేదైన నుండెడిదేమో! దేశాళమను పేరు గల రాగము దొరకుటలేదు. దీనిని సైంధవిగా ఊహించి అందమైన రచన లెన్నిటినో ఎంచుకొని స్వరపరచుట జరిగినది.

ఇట్లే బౌళిరామక్రియ యనునది ఆరోహణమునందు బౌళియు, అవరోహణమునందు రామక్రియయు జతచేసి ఊహించుకొంటిని ఆహిరినాట అను రాగమునకు తచ్చూరు సింగరా చార్యులవారు ఆరోహణావరోహణములు, జనక రాగము చెప్పియున్నారు. దానిని అట్లే గ్రహించడమైనది. తెలుగు కాంభోజి మే యుదుకుల కాంభోజియనియు, ద్రావిడ భైరవియే ఆనందభైరవియనియు ఊహించుటలో తప్పేమియు లేదేమో! ఇక మలహారి కొండమలహారి

అనునవి భేదములేని ఒకే స్వరూపములాయని యోచింప వలసియున్నది సోమరాగమునకు తచ్చూరువారు లక్షణములు చెప్పియున్నారు. కాని కొన్ని కీర్తనలను మాత్రము నేడు వాడుక యందున్న సామరాగమునందు స్వరపరచడమైనది.

దేశి యను రాగము నేటికిని ఉత్తరదేశమునందు ప్రచారమునందున్నది. ఈ రాగమున గల రచనలను అట్లే స్వరపరచితిని. దేశాక్షి, సామంతము అను రాగములలోని రచనలు అట్లే పొందుపరచితిని. ఆహిరి, సౌరాష్ట్రి, కాంభోజి, ముఖారి, నీలాంబరి మొదలగునవి నాటికీ, నేటికీ ఇంచుమించు ఒకే స్వరూపముతో నున్నట్లు నమ్ముటకు క్షేత్రజ్ఞుల వారి పదములే ఆధారములు. రచనల ఆధారములు అంతగా కనబడక పోయినను పాడి. గుండక్రియ, మలహరి, హెజ్జజ్జి, వేళావళి, సామనరాళి, గుజ్జరి, మంగళకైశిక మొదలగు రాగముల స్వరూపమును చేతనైనంతవరకు ఊహించి అయ్యవారి రచనలను స్వరపరచితిని

అన్నమయ్యవారి అసంఖ్యాకములైన రచనల యందు కొట్టవచ్చినట్లు కనబడుచున్న ఒక విషయమును చెప్పకొనక తప్పదు. కొన్ని రచనలు జానపద సంగీతపు పోకడలలోను, కొన్ని నేడు మనము వినుచున్న క్షేత్రజ్ఞుల పదములవలె విలంబకాలమునకు అనువైనవిగాను, కొన్ని కేవలము సుగమ, భక్తిసంగీత ఛాయలలో పాడుకొనుటకనువైనవి గాను, యింకను ఎన్నియో రచనా వైవిధ్యములతో కనబడుచున్నవి. వీని యందు ఆయా వర్గములకు సరియైన విధముగా సాహిత్యభావమునెరిగి స్వరపరచుట న్యాయమని నమ్ముచున్నాను, గనుక అట్లే చేయుటకు ప్రయత్నించితిని. రాగిరేకులపై గల యీ రచనలకు రాగములు వారే నిర్ణయించుకొన్నారు. తాళములను మాత్రము సూచించలేదు. కనుక సాహిత్యము నందలి మాటలను లాగుడు, పీకుడు లేకుండునట్లు తాళములనూహించి అమర్చుకున్నాను. రాగములను మాత్రము యథాతథముగ ఉంచుటకే ప్రయత్నములు జరిగినవి. ఏలననగా వాగ్గేయకారులు సూచించిన రాగములయందలి స్వరసందర్భములను కొన్నిటినైనను మనము పొందగలుగుదుమేమో యనునది నా యత్యాశయే కావచ్చును.

శుద్ధదేశి, నారాయణి, బలహంస, దేవక్రియ, ఫలమంజరి, మాళవి, ఛాయానాట, మాళవశ్రీ, నాగవరాళి, హిందోళ వసంతం, భూపాల, బంగాళ, కురంజి మొదలగు రాగముల లోని రచనలు ఇప్పుడు వాడుకయందున్న రాగలక్షణములను గమనించియు, పూర్వుల గ్రంథముల యందు వారు చెప్పిన లక్షణములు పరిశీలించియు, స్వరసందర్భముల నేర్పరచి, వరుసలు కట్టుటకు ప్రయత్నించితిని ఇందు భూపాలము, నారాయణి, బలహంస అనునవి సకృత్తుగానైనను మనము వినుచున్నాము. దేవక్రియ అను పేరుతో దీక్షితుల వారి సంప్రదాయమున వాడుకయందున్నదియు, శుద్ధ సావేరి యని త్యాగరాజ స్వామివారి సంప్రదాయమునందున్నదియు ఒకే స్వరములు కలిగియుండుట వలన దేవక్రియను యిట్లే గ్రహించితిని. ఇదే దేవక్రియకు ఇతర ఆచార్యులు వేరుగా లక్షణములు చెప్పియున్నారు.. కాని, మనకు సుమారు రెండు మూడు వందల ఏండ్ల క్రిందటి సంప్రదాయమును నిర్ధారితముగా తెలియజేసిన దీక్షితులవారి

పద్ధతిని అనుసరించి దేవక్రియను తీసుకొనుట న్యాయమేమో యని తోచినది. భూపాళమనునది బౌళి స్వరములనే పాడి కొందరు చెప్పుచున్నారు. భూపాళము తోడి జన్యము. బౌళి మాయామాళవగౌళ జన్యము. ఇట్లు పాడుటయు సంప్రదాయజ్ఞులు చేయుచున్న పనియే గనుక ఇందలి రచనలను యిదే పద్ధతిన స్వరపరచితిని.

సుమారు 32 వేలకు పైగా రచనలు దొరికిన వని మనము వినుచున్న పాళ్ళపాకవారి రచనలు యిప్పటికే కొన్ని వేలకు పైగా గ్రంధ రూపమున కనబడుచున్నవి. ఈ మహా సముద్రమునందు నాకు దొరికినవి అతి స్వల్పములే కావచ్చును. భావనా బలముగలవారు ఇంకను తమకు దోచినన్ని గేయములను వరుసలు కట్టుకొని పాడుకొనవచ్చును గదా ! ఇచ్చట ఒక విషయము చెప్పుట భావ్యమని తోచుచున్నది. సంప్రదాయములను పరిరక్షించుకొనుచు మహానుభావుల రచనలను వాని యందే యిముడ్చుకొనుచు, మనవి యనుకొని గర్వింపదగు విషయములను, మన తరువాత తరముల వారికి అందించవలసిన గురుతర బాధ్యత మన యందే గలదు. అన్నమయ్యావారి రచనల యందు శృంగారము కొంచె మధికముగా నున్నట్లు ఈనాడు మనకు తోచవచ్చును. కనుక నేటి కాలమాన పరిస్థితులకు అనువుగా ఎవరైనను పాడుకొనుటకు, ఎట్టి సంకోచమును పడవలసిన అవుసరము కలుగని విధముగా పదములను ఎంచుకొనుట జరిగినది. నేడు మూడు, నాలుగు చరణములు గల పాటలను సాధారణముగా పాడుట లేదు. అట్టి పాటలలో ఒక్క చరణమును మాత్రమే పాడుకొని ముగించుచున్నాము. కనుక యీ స్వరపరచిన రచనల యందును ఒక చరణమును పాడుకొనుటకు ఎట్టి ఇబ్బందియు ఉండదని భావించుచున్నాను.

ధ్యాత్మ సంకీర్తనలలోని అన్ని చరణములును పాడుకొనవచ్చును గదా ! క్షేత్రజ్ఞుల వారి పదములయందలి సాహిత్యములు గమనించినచో అన్నమయ్యావారి భావ చిత్రములనేకములు యథాతథముగాను, చిన్న చిన్న మార్పులతోను మనకు కనబడుచుండుట గమనార్హము. అట్టి యెడ సంగీతపు పోకడలు మాత్రమేల యుండకూడదు ?

నేడు సంగీతమునకు పరమావధిసభ. నాడు సంగీతమునకు పరమావధి ఆలయము. నేడు సంగీతమునందు సాహిత్యమునకు గల స్థానము అతితక్కువ యనియే చెప్పుకొనవలెను. నాడు సంగీతమునకు స్థానము తక్కువ సాహిత్యమునకు విలువలు హెచ్చు. అట్లుండనిచో అన్ని వేల రచనలు వచ్చియుండెడివి కావేమో ! నేటి సంగీతమునందు రచనకు ప్రాధాన్యత తక్కువై, అందు సంగతులు, నెరవు, స్వరకల్పన, ఆలాపనలు చేసుకొనుట ఎక్కువగానున్నది. ఇది తప్పు కాదు ఈనాటి యభిరుచి యిది. ఆనాడు భగవంతుని యెడగల తను మనోభావములను గాని, ఆ స్వామియందు తమకుగల భక్తిని గాని వ్యక్తముచేయుచు గానము చేయుటయే ప్రధానము. నేడు శ్రోతలకు కావలసినవిధముగా ఆటపాటలను చూపి మెప్పించవలసిన బాధ్యత కళాకారులకు సంక్రమించినది. ఇందుకు కారణము, శ్రోతలు రుసుము చెల్లించి తమకు కావలసిన ఆనందమును

కొనుగోలు చేయుచున్నారు. నాడు భగవంతుని మెప్పించుటకు శాయశక్తుల భక్తుడైన కళాకారుడు ప్రయత్నించుట అతని బాధ్యత. అందుకుగాను అతడే రుసుమునూ ఆశించి యెరుగడు. కనుక నాటి సంగీతమును నేటి సంగీతముతో పోల్చుట భావ్యముగాదు. కాని యీనాటివారి యభిరుచులకు తగిన విధముగా కొంతయైనను మార్పులు, చేర్పులు చేసుకొని ప్రాచీనుల రచనలను ప్రచారము నందుంచుకొనుట న్యాయము. అన్నమయ్యవారి రచనలయందును అక్కడక్కడ నెరవులు, స్వరములు వేసుకొనుటకు చోట్లు దొరకకపోవు త్యాగరాజస్వామివారి రచనలు నేడు మనకు దొరికినవి సుమారు 650 వరకు నున్నవి. వీటిలో మనకు యీనాటి కళాకారులు వినిపించుచున్నవి. సుమారు ఒకటి' రెండు వందలు మాత్రమే. అయ్యవారి రచనలలో గల దివ్యనామ సంకీర్తనలు, ఉత్సవ సంప్రదాయ కీర్తనలు, నౌకాచరిత్ర, ప్రహ్లాద భక్తివిజయము వంటి సంగీత రూపకముల యందలి కీర్తనలు మనకు అతి తక్కువగానే వినబడు చున్నవి. ఇందుకు కారణము యీ రచనలయందు నెరవులు, స్వరములు మొదలగు సాము, గరిడీలకు అంతగా తావులేక పోవుటయే.

అట్లే భద్రగిరి రామదాసులవారి రచనలు బొత్తిగా నేటి విద్వాంసులకు పనికివచ్చుట లేదు. ఇక నారాయణతీర్థులవారి తరంగములు సంగతియు, మునిపల్లె సుబ్రహ్మణ్యకవి అధ్యాత్మ రామాయణ కీర్తనల సంగతియు వేరుగ చెప్పవలెనా !

ఒకప్పుడు అభినయము, సంగీతము, సాహిత్యము త్రివేణివలె ప్రవహించుచుండెడివి. కనుకనే క్షేత్రజ్ఞుల వంటి పదకర్తలు పదములను వ్రాసి మధుర భక్తిభావముతో ఆడించి పాడించి ఆనందించెడివారు. ఆనాడు శ్రోతలలో కూడ కొంత పరిజ్ఞానము, రసజ్ఞత యుండియుండవలెను. లేనిచో అట్టిరచనలుద్భవించుటకును, ప్రచారమునందుండుటకును కొంచెము మాత్రముగానైనను యీనాడు మనకు దొరకుటకును, అవకాశమేలేదు అట్లే అన్నమయ్యరచనలను పాడి, ఆడి ఆనందించెడివారు నాడు లేకున్నచో వారి యీరచనా భండారమును రాగిరేకులపై వ్రాసి నిలబెట్టుకొనుటకు ప్రయత్నము జరిగియుండెడిదే కాదేమో ! భక్తిభావను మాత్రము శ్రోతల యందు చోటుచేసుకున్న రోజులలో నుద్భవించిన రామదాసు, నారాయణతీర్థులు, త్యాగరాజ స్వామి మున్నగువారి రచనలు నేటికిని మనకు కొన్నియైన మిగిలియుండుట మన యదృష్టము ! ఇందుకు కారణము సంగీత తపస్వులగువారు శ్రోతల అభిరుచులతో పనిలేక తమకు తాము ఆనందించుచు పూర్వులైన మహానుభావుల రచనలు పాడుకొనుచుండుటయే కావచ్చును.

ఏ మతము నందైనను, ఏదేశము నందైనను ఏ భాషయందైనను తమ పూర్వులు సృష్టించి యిచ్చిన కళాసంపదల సంప్రదాయములను పోగొట్టుకొనుట జరుగదు. కనుక ఒకప్పుడు కొన్నివందల సంవత్సరములు తెలుగువారి భాష, సంస్కృతి, సంప్రదాయములు నిలిపి తీర్చిదిద్దిన ప్రాచీన వాగ్గేయకారుల రచనలు పోయినవి పోను మిగిలిన వాటినైనను కాపాడుకొని భావితరములవారి కందించుట మన కర్తవ్యము.

అన్నమయ్య, సంకీర్తన లక్షణములను 5, 6 వందల ఏండ్లకు పూర్వము చెప్పి యున్నారు. ఆ లక్షణములలో ఏకధాతుకము, ద్విధాతుకము, త్రిధాతుకము, చతుర్ధాతుకము, పంచధాతుకము అనునవి కనబడుచున్నవి. యతిప్రాసలు భావవిస్తరణలు ఏ నియమములకు లోబడియుండవలెనను విషయములు నేటికిని దక్షిణాదిని గల అన్ని భాషలవారును పాటించు చున్నారు ఇంకను ఇతర ప్రాంతీయ భాషలలో వెదకి చూచిన అన్నమాచార్యులవారి ప్రభావము మనకు కనబడవచ్చునేమో అన్నమయ్యవారి సమకాలీకులైన పురందరదాసులవారి రచనలు కొన్నియైనను మనకు వినపడుచున్నవి. అట్లే తమిళ, మళయాళ భాషలయందు అయ్యవారి సమకాలీనులైన వాగ్గేయకారుల రచనలు ఎవరైన పరిశోధించినచో తాళ్ళపాకవారి రాగ రాగిణులు, సంగీతపు పోకడలు మొదలైనవి దొరుకునేమో !

తాళ్ళపాక పెద్ద తిరుమలాచార్యులు, చిన తిరుమలాచార్యులు (పెద్దన్న, చిన్నన్న గారలు) వారి కీర్తనలు కొన్ని అక్కడక్కడ అందమైనవి దొరకినప్పుడు స్వరపరచి యుంచుట జరిగినది. వానిని కూడ ఈ సంపుటములలో చేర్చి ప్రచురించడమైనది.

ఇందు పాడుకొనుటకు సులభముగా నుండునని తాళపు గుర్తులు ఏడు మాత్రలు గల త్రిపుట, మిశ్రచాపు వచ్చినప్పుడు విళంబముగా పాడుకొనుటకు వీలగు రచనలకు మూడు, నాలుగు (3 । 4 ॥) గాను, మధ్యమకాలము అంతకు కొంచెము దురితముగాను పాడుకొనదగిన రచనలకు ఏడుమాత్రలకు (7 ॥) ఒక ఆవర్తముగాను చూపడమైనది. ఇట్లే ఐదు క్రియల కురుఝుంపె లేక ఝుంపె తాళమునకు కూడ 2 । 3 ॥ లేదా 5 ॥ గాను చూపడమైనది. చతురశ్ర జాతిరూపకమును, తిశ్రజాతి లఘువును చూపించవలసినచోట కాలప్రమాణము ననుసరించి (2 । 4 ॥) గాను (6 ॥)గాను చూపుట జరిగినది. ఆయాకాల ప్రమాణములనను సరించి లెక్కించుకొని అవుసరమైనచోట సర్దుబాటుచేసికొన ప్రార్థన.

తాళ్ళపాకవారి రచనలయందు పల్లవి వంటి దొకటియు, అనుపల్లవి లేక పల్లవినను సరించిన రెండవ ఖండమును కనబడుచున్నవి, సంగతులు కూర్చుకొనుటకును అవకాశములున్న చోట విద్వాంసులు, రాగభావమును సాహిత్యభావమును గుర్తించి సంగతులు వేసుకొనవచ్చును ఇట్టి యుద్గ్రంథములు ప్రచురించునప్పుడు స్థలాభావమును మనసునందుంచుకొనక తప్పదు. ఐనను కొన్ని రచనలయందు అక్కడక్కడ సంగతులు చూపుటయు, జరిగినది. అట్లే తమ తమ భావనాబలమునకు తగిన రీతిని సంగతులను గాయకులు సృష్టించుకొనుట తప్పుకాదుగదా !

ఈ సంపుటములలో అధ్యాత్మ శృంగార సంకీర్తనములు కలసియేయున్నవి. శృంగార సంకీర్తనముల సంఖ్య అధికముగనే యున్నది. అతి విలంబు కాలమున పాడబడుచున్న క్షేత్రజ్ఞులవారి పదములు నానాటికిని లుప్తములై పోవుచున్నవి. అన్నమయ్యవారి పదములు కొంచెము మధ్యమకాలమునుండి విలంబకాలమువైపు మొగ్గుచూపి యందముగా వుండుట వలన వీనికే యెక్కువగా ఎంచుకొనుట జరిగినది. అధ్యాత్మ సంకీర్తనలు మధ్యమకాలమున నుండి,

కృతులు, కీర్తనలవలె పాడుకొనదగినవియై యున్నవి. వీనిని యథాశక్తిగా నిందు కొన్నిటిని పొందుపరచితిని.

తాళ్ళపాకవారి సంకీర్తన భండారమును వివరముగా పరిశీలించుటకు వీలుపడని తొలి రోజులలో కొన్ని రచనలు జనరంజకముగా చేయుటకుగాను బిలాస్ ఖనీతోడి, దర్బారికానడ దేశ మొదలైన రాగములలో పాడించుట జరిగినది. ఇట్టివి యిప్పటికిని ప్రచారమునందు వినబడుచు నా ప్రయత్న సాఫల్యానికి నిదర్శనములుగా నిలచియున్నవి. తరువాత అన్నమయ్య సూచించిన రాగములలోనే వారి రచనలు స్వరపరచుట న్యాయమని తోచినది. అప్పటినుండి యట్లె స్వరపరచుట జరిగినది. అన్నమయ్య కాలమునాటికి కర్నాటక సంగీతము హిందుస్తానీ సంగీతము అని మన మీనాడు చెప్పుకొనుచున్న పద్ధతులింత ప్రస్ఫుటముగా నేర్పడియుండక పోవచ్చునని భావించెడి వారిలో నేనొకడను. అందుచే తొలుత ప్రచారమునందు నిలబడిన రచనలకు మాత్రము ఫణతులు, రాగములు అట్లే యుంచితిని.

కీర్తనల క్రింద, అది ఏ సంపుటములోనిదో, ఎన్నవ సంఖ్యగల కీర్తనయో పునః పరిశీలనకు అనువుగా గుర్తించుట జరిగినది. ఇట్టి గుర్తులులేని రచనలు డా॥ వేటూరి ఆనంద మూర్తిగారు తంజావూరు సరస్వతీమహల్ లైబ్రరీ నుండి సంపాదించినవిగా గుర్తించు కొందురుగాక.

ఇట్టి పనిని చేయుటకు తిరుమల తిరుపతి దేవస్థానములవారు, ప్రభుత్వ సంస్థలు పూనుకొనవలెనే కాని జీవనోపాధికై వేరు వేరు మార్గములలో పాటుపడుచుండెడి వ్యక్తులకు వలను కాదు. విషయమునందు గల భక్తి ప్రపత్తులకు లోనై కొంత కొంత, కొందరు చేసినను అది సమగ్రముగా రూపొందుటకు అవకాశములు తక్కువ.

ఇటువంటి ఉద్గ్రంథమును వ్రాయుటకు ఎన్నియో విధములగు సహాయములు చేకూర వలసి యుండును. అదియును నావంటి వానికి, ఇటువంటి సహాయములు అధికముగనే అవుసర మగును. వ్రాయుట, చదువుట చేయలేని వాడనగుటచే నాకు గ్రంథములు చదివి వినిపించుట యందు, అవసరమైన విషయములు వేర్పరచి వేరొక చోట వ్రాసియుంచుట, నేను పాడి చెప్పినవి చెప్పినట్లు వ్రాయుట, ఒకరు వ్రాసినవి వేరొకరు చదివి సరియగు పాఠమును రూపొందించుట మొదలగుపనులెన్నియో చేయవలసి వచ్చినది. ఇందుకొరకు అమూల్యమైన తమ సమయమును ఈ మహత్కార్యమునకు వినియోగించుటకు సంకోచములేక యీ పనులను సమగ్రమగు దృష్టితో, దీక్షతో తీర్చిదిద్దుటకు పూనుకొనిన చిరంజీవులు అనేకులను పద్మావతీ సహితుడగు శ్రీ వేంకటేశ్వరుడు ఆశీర్వదించి, ఆయురారోగ్య, సౌభాగ్యములను ప్రసాదించుగాక యని దీవించుచున్నాను.

నా గ్రంధములను నిజమునకు వ్రాయుట చదువుట యనునవి నేను స్వయముగా చేయగల సమర్ధతను పోగొట్టుకొనిన పిదపనే రూపొందించవలసి వచ్చెను. ఈ పనియందు త్రికరణ శుద్ధిగా చిరంజీవి సౌభాగ్యవతులగు విద్యార్థినులు ఎందరో ఎన్నియో విధముల సహాయములను చేసియున్నారు. వీరిని పద్మావతీ నాధుడగు శ్రీ వేంకటరమణుడు సుఖసంతోషములతో నుంచును గాక. ముఖ్యముగా నేను సగర్వసంతోషములతో చెప్పకొనవలసినవారు చి. సౌ. ముప్పవరపు శాంతకుమారి, చి. సౌ. నండూరి జోగులాంబ, (నా తమ్ముని కుమార్తె), చి. సౌ. గాదె సుబ్బలక్ష్మి (నా కుమార్తె) వీరు ముగ్గురును తాము నిత్యము వినుచున్న సంగీతమును కొంత వరకైన తరువాతి తరముల వారికి అందించుటకు మార్గము గ్రంధరూపమున నాచే స్వరరచన చేయించి మహానుభావులైన వాగ్గేయకారుల రచనారత్నములను వ్రాతయందు నిలుపవలెనని సంకల్పించి, మీరు వ్రాయజాలకున్నచో మాకు చెప్పి వ్రాయించుటకైనను పూనుకొనుడని బల వంతముగా నాచే వ్రాయించుటకు ప్రారంభించిన తత్ఫలితముగా ఆంధ్రప్రదేశ్ సంగీతనాటక అకాడమీవారు ముద్రించిన 'క్షేత్రయ్యపదములు' (స్వరసహితముగా), 'రామదాసు కీర్తనలు' (స్వరసహితముగా) అను గ్రంధములు వెలుగుచూచినవి. తాళ్ళపాక వారి రచనలు సుమారు యిరు వది ముప్పది ఏండ్లనుండి స్వరపరచుచునే యున్నాను. అడిగిన వారికి పాఠము చెప్పుచునూ యున్నాను గనుక నావద్ద ఎన్నియో రచనలు స్వరసహితములుగా నుండియే యున్నవి. వానికి తోడు క్రొత్తగా వెలువడిన తి. తి. దేవస్థానములవారి సాహిత్యసంకలనములు సంపాదించుకొని వానియందు దొరికిన క్రొత్తరచనలను రాగములను చదివించుకొని ఎంచుకొని ఈ గ్రంధముల యందు క్రమబద్ధముగా సంకలనము చేయుట జరిగినది. ఇట్లు చేయుటయందు తమ అమూల్య మగు కాలమును ఇట్టి మంచిపనికై వినియోగించి నాకు తోడ్పడిన చిరంజీవులలో చి.సౌ. కోతి శశిరేఖ, చి. సౌ. బి కె. మల్లేశ్వరి, చి సౌ. వి. హైమవతులను అమ్మవారగు అలమేలుమంగ, స్వామివారగు తిరుమలనాధుడు అయ్యవారగు అన్నమాచార్యులవారు తమ కృపాదృష్టులతో దీవెనలతో ఎల్లప్పుడు సుఖసంతోషములతో నుంచుదురుగాక యని ప్రార్థించుచున్నాను. నిజము నకు యింతవరకు ముద్రింపబడిన యిరువదియేడు సంపుటముల యందలి అన్నమయ్యవారి రచనలు ఈ చిరంజీవులు నాకు చదివి వినిపించగా అందలి విషయ విమర్శనలను జరిపి ఎంచుకొనినవే ఈ సంపుటముల యందలి స్వరసహితములగు రచనలు. ఇట్లే ఈ బాలికలు యింకను ఎన్నియో యిట్టి సంపుటములుగా వెలువడవలసిన త్యాగరాజుస్వామి వారి కీర్తనలు, నారాయణ తీర్థులవారి తరంగములు, ఇతర వాగ్గేయకారుల భక్తిరచనలు మొదలగునవి ముద్రణకు కావలసినట్లు తీర్చిదిద్దుటలో తోడ్పడినారు. ఇవియు తిరువేంకటనాధుని అనుగ్రహము కలిగినచో అమ్మవారి కృపాకటాక్షముండినచో వెలుగు చూడగలవేమో.

ప్రస్తావన వ్రాయుటకు తోడ్పడినది, కుమారి వల్లూరి వరలక్ష్మి. ఇందలి రచనలు అప్పుడప్పుడు పాడి వినిపించగా వినియు, ప్రచురితములై నాకు అందుబాటులో లేని తాళ్ళపాక వారి గ్రంధములనిచ్చియు, తమ అమూల్యాభిప్రాయములందించియు, కోరినంతనే తాళ్ళపాక

కవుల చరిత్ర సమగ్రముగా వ్రాసియిచ్చియు డాక్టరు వేటూరి ఆనందమూర్తిగారు సహాయపడిరి నేను వ్రాసిన యవతారికలను సరిచూసి వానికి వన్నెలు దిద్దుటలో తనయనుభవమును సమయమును వెచ్చించి చిరంజీవి 'కళాప్రపూర్ణ' రాపూరి భరద్వాజ (శతాధికగ్రంధకర్త) సహాయపడినారు. కోరినంతనే నాయందవ్యాజకరుణతో సంగీతప్రశస్తిని వ్రాసి మహామహోపాధ్యాయశ్రీ ఈమని శంకరశాస్త్రిగారు నన్ను ఉత్సాహపరచినారు, వారికినాకృతజ్ఞతలు. నాభాతృ సమానులు తి. తి. దేవస్థానముల వారి కళాపీఠమునకు ప్రత్యేకాధికారి అయిన 'కళాప్రపూర్ణ' శ్రీ బాలాంత్రపు రజనీకాంతరావు గారు వాగ్గేయకారులలో అన్నమాచార్యులవారి స్థానం అన్న అంశాన్ని గురించి విపులంగా వ్రాసి నన్ను ప్రోత్సహించినారు. వారికి నా హృదయపూర్వక నమస్కారములు.

బాల్యము నుండియు అన్ని విధముల నాకు సర్వస్వమై నా వ్యాపకముల యందు నీడవలెనుండి, వ్రాయుట, చదువుట నేర్వని నాకు కన్నులు, చేతులు తానేయై, సర్వాంగ సుందరములుగా నా గ్రంధములు, రచనలు తీర్చిదిద్దుట యందు నిష్ణాతుడై యున్న నా సోదరుడు చిరంజీవి వాడ్రేవు పురుషోత్తమునిపై పద్మావతీ నాధుడగు శ్రీ వేంకటేశ్వరుని కరుణా కటాక్షములు ఎల్లప్పుడును ప్రసరింప వలెనని ఆశీర్వదించుచున్నాను.

సర్వాంగ సుందరముగ తాళ్ళపాక వారి రచనలు స్వరసహితముగ ముద్రించుటకు పూనుకొనిన నా సంకల్పమును నిజము చేయుటకు అభయహస్తమిచ్చిన తి. తి దేవస్థానముల ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు శ్రీ పి.వి.ఆర్.కె. ప్రసాద్ I. A. S. గారికి ; తి. తి. దే. సంపాదకులకు, P. R. O. గారికి, ఈ గ్రంధమును ఎంతో ఆకర్షణీయముగ ముద్రించి అందించుట యందు శ్రద్ధాభక్తులు చూపియు, వ్యాపార సరళిలో అడ్డువచ్చెడి ఆలస్యములను రాకుండ అతి తక్కువ సమయములో ముద్రణాకార్యమును పూర్తిచేసిన నాట్యకళప్రెస్ వారికి ఇటువంటి మహా కార్యములను శతాధికముగా జరిపించగల శక్తిని, పద్మావతీ సమేతుడగు శ్రీ వేంకటేశ్వరుడు ప్రసాదించుగాక !

నా శక్త్యానుసార మీ గ్రంధమును రూపొందించితిని. అక్కడక్కడ దొసగులు ఉండ వచ్చును. తద్‌జ్ఞులు వానిని నాకెరిగించినచో, మలిముద్రణమున సవరించుకొన గలనని మనవి చేయుచూ,మీ నుండి సెలవు తీసికొనుచున్నాను.

భవదీయ

మంచాళ జగన్నాధరావు

శాస్త్రీయ సంగీత కార్యక్రమ ప్రయోక్త

ఆకాశవాణి–హైదరాబాదు–4,

సంగీత ప్రశస్తి

15, 16 శతాబ్దులలో తిరుమల తిరుపతులందు స్వామి సన్నిధిని నివాస మేర్పరచుకొని దేశమంతయు తిరిగి వైష్ణవ మత ప్రచారము గావిస్తూ, సంగీత సాహిత్యములను సాధనములుగా గొని 32 వేలకు పైగా యోగ, వైరాగ్య, శృంగార సంకీర్తనలను వ్రాసిన తాళ్ళపాక వంశ ఖ్యాతికి మూలపురుషుడు అన్నమాచార్యులవారు. హరికీర్తనాచార్యుడు, పదకవితా పితామహుడు అయిన అన్నమాచార్యులవారు సంకీర్తనలను మాత్రమేకాక అనేక ఇతర గ్రంథాలను కూడా రచించినారు.

ఇన్నివేల కీర్తనలను రచించి, పాడి, వాటిని రాగి రేకులపై వ్రాయించి భద్రపరచిన తాళ్ళపాక వారి కాలము నాటి సంగీత ఫణతులు, పాడే పద్ధతి, కనీసం ఆనాడు ప్రచారంలో వుండి వున్న రాగాల స్వరూపాలైనా మనకు యీనాడు అందుబాటులో లేవంటే నిజంగా అది మన దురదృష్టమనే చెప్పుకోవాలి అట్లని "అన్నమయ్యవారి రచనలు సంగీత బద్ధములుకావు" అనగలమా! ఈ సంకీర్తనాచార్యుడు, పదకవితా మార్గదర్శి తమ తరువాతి సంగీత సాహిత్య పరులకు నాలుగు త్రోవలు దిద్దినట్లు విదితమవుతోంది. శృంగార సంకీర్తనల వరవడి క్షేత్రజ్ఞుల వంటి పదకర్తలకు మార్గదర్శకమైనది. ఈయన అధ్యాత్మ సంకీర్తనల సరళి అధ్యాత్మ రామాయణ కీర్తనలకు, భద్రాచల రామదాసు కీర్తనలకు మాత్రమేకాక అనేక సంగీత రచయితలగు వాగ్గేయకారులకు దారితీసినవి. ఈయన చూపిన మార్గముననే కందుకూరి రుద్రయ్య తరువాతి కవులు వీధి నాటకము మాత్రముగా చూపబడుచున్న యక్షగానములకు సాహిత్య గౌరవము కలుగునట్లు రూపొందించనారభించిరి. అట్లే లక్షణ గ్రంథములను వ్రాయుటకు రామామాత్యులు గోవింద దీక్షితులు, వేంకట మఖి వంటి ప్రముఖ లక్షణకారులకు వీరు మార్గదర్శకులైనారు. తాళ్ళపాక వారందరును గాయకులనుటకు గ్రంథస్థాధారములు, శిలాకుడ్య చిత్రములు, సాక్ష్య మిచ్చుచున్నవి.

అన్నమాచార్యుల వారి కీర్తనల సంఖ్య వేలలో నుండగా రాగిరేకులపై సూచించ బడిన రాగాలు సుమారు 70 వరకు మాత్రమే కనిపిస్తున్నాయి. వీటిలో యీనాటికీ ప్రచారంలోవున్న భూపాళం, ధన్యాసి, ఆహిరి, మలహరి, వసంత, పాడి, బౌళి, నాదనామక్రియ, గుండక్రియ, సావేరి, గౌళ, సౌరాష్ట్రి, లలిత, భైరవి, వసంతవరాళి, నాగగాంధారి, హిందోళ వసంత, శ్రీ, కన్నడగౌళ, హిందోళ, రీతిగౌళ, మధ్యమావతి, ముఖారి, నారాయణి, కాంభోజి, శంకరాభరణం, కురంజి, ఆరభి, నీలాంబరి, సామ, బిలహరి, దేవగాంధారి, సామంతం, నాట, వరాళి, రామక్రియ వంటి రాగాలు చాలా వున్నాయి. ఇవికాక కొండమలహరి, తెలుగు కాంబోది, గుజ్జరి, పళవంజరం (బహుశః ఫలమంజరి కావచ్చు) శుద్ధదేశి, శుద్ధవసంతం, సామవరాళి, బౌళి రామక్రియ వంటి అపురూప రాగాలలో కూడా యెన్నో కీర్తనలున్నాయి.

'అంతటి మహామహావులైన అన్నమాచార్యుల వారిని ప్రతిభావంతులైన వాగ్గేయకారుల కోవకు చెందిన వారుగా గుర్తించి వారి కీర్తనలను ప్రచారమునకు తీసుకురావడానికి ఏ మార్గం అవలంబించాలి,' అన్నది యిప్పటి సమస్య. ఒక గొప్ప సుగుణం యేమిటంటే, అన్ని వేల కీర్తనలను వ్రాసిన అన్నమాచార్యుల వారి రచనలలో వైవిధ్యం అపారం. ప్రచురితమైన సుమారు 14 వేల కీర్తనలను పరిశీలిస్తే, సామాన్యమైన సులభ సంగీత బాణీలను కూర్చుకొని, యిప్పుడు మనం వింటూన్న లలిత సంగీతంలాగ పాడుకోవడానికి అనువైనవీ, జానపద బాణీలలో స్వరపరచి పాడుకోడానికి అనువైనవీ, భజనకూటములలో బృందగానాలుగా పాడుకోడానికి అనువైనవీ, చిన్న చిన్న కీర్తనలుగా పాడుకోవడానికి వీలైనవీ, విలంబకాలములో తమ తమ సంగీత ప్రతిభను ప్రదర్శిస్తూ విశృంఖలంగా విన్యాసాలు చేస్తూ పాడుకోదగినవీ, పదసాంప్రదాయంలో విలంబంగా పాడుకోదగినవి కోకొల్లలుగా ఉన్నాయి. అయితే సంగీత బాణీలు కూర్చేవారి సంగీత జ్ఞాన పరిపక్వతనుబట్టి ఆయా సంగీత రీతులకు అనువైన కీర్తనలను ఎంపిక చేసుకొని వరుసలు కట్టి పాడుకోవడం సమంజసం.

అన్నమాచార్యుల వారిని వాగ్గేయకారుల కోవలో గుర్తించడానికి, వారి కీర్తనలలో అనువైన సాహిత్యాలను ఎన్నుకొని, వాటికి ఉదాత్తమైన బాణీలను కూర్చి సంగీత విద్వాంసులకు, విద్యార్థులకు అందిస్తే ప్రచారంలోకి తప్పకుండా వస్తాయి. క్షేత్రయ్య పదాలు, రామదాసు కీర్తనలు, అధ్యాత్మ రామాయణ కీర్తనలు వంటి అమూల్యములైన గ్రంథాలను ఇదివరలో వెలువరించి, ఆనాడు ప్రచారంలో వున్న రాగ స్వరూపాలను, సంగీత పద్ధతులను క్షుణ్ణంగా పరిశోధించిన శ్రీ మంచాళ జగన్నాథరావుగారు యీ మహత్కార్యానికి పూనుకొనడం శ్లాఘనీయమైనది వారు స్వరపరచిన పద్ధతి సులభగ్రాహ్యము. ప్రతి కీర్తనకు అవతారిక ద్వారా ఆ కీర్తనలోని ప్రధానాంశాన్ని, అంతరార్థాన్ని చక్కగా వివరించడం పాడుకొనే వారికి యెంతో సహకరించే విధంగా వున్నది. రాగ లక్షణాలను విపులంగా, నిష్కర్షగా చర్చించి సంగీత విద్యార్థులకు యెంతో మేలుకూర్చి, ఈ గ్రంథానికి ఒక విశిష్ట స్థానాన్ని ఆపాదించారు మంచాళవారు.

ఈ కీర్తనలను ప్రచారం చేయడానికీ,ఇటువంటి అనేక గ్రంథాలను సంగీత ప్రపంచానికి అందించడానికీ, శ్రీ మంచాళ వారికి అవకాశం, ఆయురారోగ్యములు ప్రసాదించమని శ్రీ వేంకటేశ్వరస్వామిని ప్రార్థిస్తున్నాను.

ఈమని శంకరశాస్త్రి

MAHAMAHOPADHYAYA EMANI SANKARASASTRY
Chief Producer, Music (Karnatic)
ALL INDIA RADIO

NEW DELHI
30-10-1980

విషయసూచిక

అవతారిక :

దక్షిణ నాయకుడగు శ్రీ వేంకటేశ్వరునితో "నీవు నాకు పెండ్లాడిన మగడవు. నీ యందే నేను నా ఆశలన్నియు నిలుపుకొన్నాను. నీవు నా వద్దనుండగా ఎవతెయో వచ్చి నీతో మేలములాడుచు వావులు నెరపుచు నీ దేవేతివలె లోనికి వచ్చి నీ చెంతనున్నది. నీవు నన్నేలితివి. ఈమె యెవరో నీ కెప్పటి చుట్టమో చిత్తగించవయ్యా" అని నాయకుడగు శ్రీ వేంకటేశ్వరస్వామితో నాయికయగు అలవేలుమంగ విన్నవించుచున్నది.

రాగ లక్షణము :

సామవరాళి ప్రాచీన రాగము. ఇది ఇప్పటి వాడుక ప్రకారము మూడవ మేళకర్తయగు గాన మూర్తిజన్యము. స రి మ ప ద స | స ని ద ప మ గ రి స అనునవి ఆరోహణావరోహణములు మేళకర్తల ఆవిర్భావమునకు పూర్వమే ఎంతో ప్రచారమునందున్న యీ రాగము తన పేరునందే ఇముడ్చుకున్న వరాళి స్వరూపమును 'ప మ గా' అనునప్పుడు, 'స రి గా' అనునప్పుడు చూపించుకొనుచున్నది. ఇంత అందమగు రాగమునందు ఇతర వాగ్గేయకారుల రచనలు దొరకకుండుట కొంత విచిత్రముగనే యున్నది. ఇది భాషాంగము. 'స రి మ ప' అనునప్పుడు చతుశ్శృతి రిషభము, 'ప మ గా' అనునప్పుడు శుద్ధగాంధారమును కలిగి పూర్వాంగమున అసావేరి వలె ధ్వనించును.

సామవరాళి — ఆది

ఎన్నటి చుట్టమో యాకె నెఱుగ నేను
అన్నిటా నే నే నీకు నాలనంటా నుందును ॥ఎన్నటి॥

నెలత యెవ్వతో కాని నిన్ను బొడగనవచ్చె
చెలప చెమటలతో సిగ్గులతోడ
చెలుల చెప్పు మరుచు జేరి వాకిటనున్నది
తొలుత నీ వాపె మోము తొంగి చూడవయ్యా ॥ఎన్నటి॥

వావి నీకేమౌనో కాని, వలపుల మాటలాడీ
వే వేగ దురుము జార విరులరాల
దేవులవలె దలుపుదెరచి లోనికేతెంచె ;
భావించి యాపెగురుతు పరికించవయ్యా ॥ఎన్నటి॥

యెంత పనికోగాని యేకతము గద్దనిని
సంతోసాలు గడునిండ జవులురేగ
యింతలో శ్రీ వేంకటేశ యే నలమేలుమంగను
చెంత నన్నేలితి వాకె జిత్తగించవయ్యా ॥ఎన్నటి॥

శ్రృం : 24-264

ప. - ప ద సా సా నీ | ద ప పా | ద ప ప మ పా ||
- ఎ - న్న టి చు | ట్ట - మో | యా - - - కె ||

- మ మ పా ద ప ప మ గా | ప మ గా గ రి రీ | సా - - ||
- నె ల గ నే - - - - | - - - - - - | ను - - ||

- ప ధ సా సా సా | రీ మ గ స రి గ రి | గా - - ||
- అ - న్ని టా నే | నె నీ - కు - - - | - - - ||

- ప మ పా - ద సా - ని ద ప | మ ప ద ప ప మ గా | గ రి రీ సా ||
- నా - ల - - నం - - టా - | నుం - - - - - - - | దు - - ను ||ఎన్నటి||

చ. - ప ద పా పా మా | పా ద ప ప మ గా | గ రి రీ సా ||
- నె ల త ఎ వ్వ | తో - - గా - - | - - - ని ||

- స రి సా స ని ధా ప ధ | సా రీ మ రి | ప మ గ రి సా ||
- ని న్ను బొ - - - డ - | గ న - - | వ - - - చ్చె ||

- రి మ మా పా ద ప ప మ ప మ | మ గ మా పా | ప ప ప మ పా ||
- చె ల ప చె - - మ - - - | ట - - ల | తో - - - - ||

- ప ద సా స ని దా పా ద ప | ప మ ప మ మ గ మా | పా - - ||
- సి - గ్గు ల - - తో - - | - - - - - - - - | డ - - ||

- రి మ పా ద ప దా | స̇ ని దా ప ద | సా - - ||
- చె లు ల జె - ప్పు | మ - - ను - | చు - - ||

- రి̇ మ రి̇ మ గా̇ గ̇ రి̇ రీ̇ | సా స̇ ని ద ప | దా సా ||
- జే - రి - వా కి - - | ట ను - - - | న్న ది ||

- ప ద సా సా - రి̇ గ̇ రి̇ | సా రి̇ స̇ ని | ద ప ద ప ప మ ||
- తొ లు త నీ - - వా | పె మో - - | - - ము - - - ||

మ రి మ పా - ద స̇ - దా పా ద ప | ప మ ప మ గా | ప మ గ రి సా ||
- తో - గి - - చూ - - డ - - | వ - - - య్యా | - - - - - ||

||ఎన్నటి||

అవతారిక :

తిరువేంకటనాథునికి అనాదినుండియు పవళింపు సేవలు, మేలుకొలుపులు, సుప్రభాతములు, ఇంకను ఆయా వేళలయందు ఆ స్వామికి హెచ్చరికలు చేయుచు, భక్తులు పాటలు పాడుకొను అలవాటు వచ్చుచున్నది. అన్నమయ్యవారుకూడ ఎన్నో మేలు కొలుపులు, జోలలు, హెచ్చరికలు, ప్రభాతగీతికలు పాడుకొన్నారు. ఈ గీతమునందు స్వామి దర్శనమునకై దేవతలు, ఋషులు మొదలగువారు నిలిచియున్నారనియు, దేవకామినులు వింత వింతలగు రాగ తాళములలో నిన్ను గూర్చి విరహపు గీతములు పాడుచున్నారనియు, తామర రేకులవంటి కన్నులు తెరిచి మొదట క్షీర సముద్ర రాజతనయయగు అలవేలుమంగ మోమును చూచి ఆ కరుణార్ద్ర దృష్టులను భక్తులపై ప్రసరింపజేయుమని అయ్యవారు చెప్పుకొనుచున్నారు.

రాగలక్షణము :

భూపాళ ప్రాచీన రక్తి రాగములలో నొకటి. ఇది యిప్పటి వాడుక ప్రకారము 8వ మేళమగు హనుమత్తోడి జన్యము. స రి గ ప ద స | స ద ప గ రి స | అనునవి ఆరోహణావరోహణములు. దీనిని కొందరు మాయామాళవగౌళ జన్యముగా పాడు చుండుటయు కలదు. కాని రేవగుప్తి, బౌళి మున్నగు రాగములు 15వ మేళ జన్యములుగా వాడుకలో ఉండుటవలన అట్లే పాడినచో భూపాళకు ప్రత్యేకించబడిన రాగస్వరూపము ఏర్పడదు. దీనిని లక్షణకారులందరూ 8వ మేళ జన్యమనియే చెప్పియున్నారు. ఇందు ప్రాచీన వాగ్గేయ కారుల రచనలు అచ్చుటచ్చుకాన వచ్చు చున్నవి, సంప్రదాయము నెఱిగిన విద్వాంసులు తోడి జన్యముగానే పాడుచున్నారు.

భూపాళ — త్రిశ్రఏక

విన్నపాలు వినవలె వింత వింతలు
పన్నగపు దోమతెరపై కెత్తవేలయ్యా ॥పల్లవి॥

తెల్లవారె జామెక్కె దేవతలు మునులు
అల్లనల్ల నంతనింత నదివో వారె
చల్లని తమ్మిరేకుల సారస్యపు గన్నులు
మెల్ల మెల్లనె విచ్చి మేలుకొన వేలయ్యా ॥విన్నపాలు॥

గరుడ కిన్నర యక్ష కామినులు గములై
విరహపు గీతముల వింత తాళాల
పరి పరి విధములంబాడేరు రాగాలనిన్నదివో
సిరి మొగము దెరచి చిత్తగించవేలయ్యా ॥విన్నపాలు॥

పొంకపు శేషాదులు తుంబురు నారదాదులు
పంకజ భవాదులు నీపాదాలు చేరి
అంకెల నున్నారు లేచి అలమేలు మంగను
వేంకటేశుడా రెప్పలు విచ్చి చూచిరావయ్యా ॥విన్నపాలు॥

అ: 4–18

ప. సా రి సా స | ద ద ద పా - ||
వి న్న పా లు | వి న వ లే - ||

పా ద పా గ | పా - - - - ||
విం త విం త | లు - - - - ||

ప గ ప ప పా | పా ద ద ద ప ||
ప - న్న గ పు | దో మ తె ర - ||

ప గ పా దా | సా - స సా ||
పై - కె త్త | నే - ల య్యా || ||విన్నపాలు||

చ. పా ద దా ద | దా దా దా ||
తె ల్ల వా రె | జా మె క్కె ||

ప గ ప ప దా | ద సా దా ||
దే - వ త లు | ము ను లు ||

గ ప ప ద దా | ద ద ద ప ప గ ||
అ - ల్లి - న | ల్లి న నం - త - ||

గ ప ప ద ద ద | స స ద ద దా ||
నిం - త - న ది | వో - వా - రె ||

పా ద ప దా | సా స స స స ||
చ ల్ల ని త | మ్మి రే - కు లు ||

సా రి గ గా | రి రి సా - ||
సా ర స పు | క న్ను లు - ||

సా రి సా - | ద ద పా పా ||
మె ల్ల మె - | ల్ల న వి చ్చి ||

గా ప ప ప ద | ద సా సా - ||
మే లు కొ న - | వ - య్యా - ||

||చిన్నపాలు||

అవతారిక :

ఇందలి నాయిక జాణ, ప్రౌఢ. నాయకుని చేతలు తన కిష్టము లేనివైనను అతడున్న తీరును తాను స్పష్టముగా తెలుసుకొన్నదైనను "నిలువెల్ల నీరగుచుంటివి. పెదవులు పిప్పిగట్టుకొని పోయినవి. వీధులెల్లా తిరిగి వచ్చినట్లున్నావు. మనసు కలిగి యున్నట్లున్నది. అలపు దీర విశ్రమించరాదా, వీడె మందు కొనరాదా, పాదము లొత్తించు కొనరాదా, జూదమాడి మనసు రంజింప జేసుకోరాదా, శయ్యపై పవ్వళించరాదా, నన్నేలిన ఓ శ్రీ వేంకటేశ్వరుడా నీవేమైనను చేయవచ్చుగాని సవతులతు మాత్రము నా యింటికి తేవద్దు సుమీ నాకు ఓపరాని కోపము వచ్చును" అని లాలనగా బుజ్జగించి తన కోరికలు తీర్చు కొనుచున్నది.

భూపాళ — రూపకం

అలపు దీర్చుకోరాదా అన్నీ నయ్యీ గాని
నిలువెల్లా జెమరించి నీళ్లు గారీని ॥అలపు॥

వీడె మందు కొనరాదా వెనక విచ్చేతుగాని
బీడై నీకె మోమ్మావి పిప్పి గట్టెను
చూడ రాదా మమ్ము గొంత చొక్కి కన్ను మూతుగాని
ఆడ నీడా నుమ్మదాకి యలపు దేరీని ॥అలపు॥

పాద మొత్తించు కోరాదా ప్రక్కన నవ్వుదు గాని
వీధులెల్లా దిరుగాడి ఒసిగినది
జూదమైనా నాడరాదా సొంట్లు సోదెంతు గాని
ఆది గొని కోరికలు అంకెకు దీసీని ॥అలపు॥

పవళించి వుండ రాదా పానుపుపై నికనైనా
జవళి బులకలు మై జడిసీని
యివల శ్రీ వేంకటేశ యిట్టె నన్ను గూడితివి
సవతుల దేకుమీ చలమెక్కీని ॥అలపు॥

శృ : 26—38

ప. పదపగారి || సరిగా గరిరిసా ||
అలపుదీర్చు || కో - - రా - - దా ||

గపదాసా || దపగరిగా ||
అన్నినయ్యా || గా - - - ని ||

సరిగా గరిగా || గపదపగరిగా ||
నిలువెల్లాం - - || చె - మ - రిం - చే ||

సరిగపదపగా || గరిగరిసా ||
నీ - ళ్లు - - - గా || రీ - - - ని || ||అలపు||

చ. గపద పదా || పగపదసా || దపదపగా || గ పదపగరిసా ||
వీడెమం - దు || కొనరా - దా || వెనక - వి || చ్చే - తు - గా - ని ||

స రిగా గ రిరీ || సధ సా సా || సరిగా పద || దపపా - - ||
చూడరాదా - - || కె - మ్మోవి || పిప్పిగ ట్టె - || నీ - - - - ||

స రిగా గరిసరి || గా ప గగ రిరీ సా ||
చూడరాదా - - - || ముమ్మ - కొం - - త ||

సా రి స సదసదపా దప || ప దప దరిసా ||
చొక్క - క - - - న్న - - || మూ - తు గా - ని ||

పదసరిగా గరిరీ || సా రి సదపదా ||
ఆడనీ - - డ - - || సుమ్మ - దా - కి ||

పగపదపగరి || సా - - - - ||
అలపుదీ - రే - || ని - - - - || ||అలపు||

అవతారిక :

'శ్రీనివాసుడు తన్ను విడిడి కోపముతో వెడలిన పద్మావతీ దేవిని తలచుకొనుచు, తన యందలి ప్రేమను ఆమె వెల్లడించిన విధములను తిరిగి తిరిగి ఊహించుచు ఆమెను తన సన్నిధి నుండి దూరము చేసిన విధిని దూరుచు యెట్లామెను చేరగలుగుదునోయని పరితపించు చున్నాడు' అని అయ్యవారు చెప్పుచున్నారు.

రాగ లక్షణం :

ధన్యాసి ప్రాచీన రాగము, ఇప్పటి పద్ధతి ప్రకారము ఇది 8వ మేళకర్త యగు తోడి జన్యము. స గ మ ప ని స | స ని ద ప మ గ రి స అనునవి ఆరోహణావరోహణములు. పూర్వుల రచనలు, భక్తి రస ప్రధాన ములగు కీర్తనలు ఈ రాగమునందెన్నో కలవు.

ధన్యాసి—ఆది

తలచిన హృదయము ఝల్లను తరుణీ మణి వోయ్యారము
కలిగీనా యిక నొకపరి కన్నుల జూడగను ॥పల్లవి॥

మోమరవాంచీ పాదాంగుట మున నేలనొయ్యన వ్రాయుచును
కోమలి కన్నీ రెడ గ్రక్కుచు
వేమరు నాదెస జూచిటు
వీడ్కొన నొల్లని భావము ॥తలచిన॥

చెక్కిట చేయిడి అలసత చే వదనము కడువాడగ
వెక్కస మగు డగ్గుత్తిక వేడుక నణపుచును
అక్కర తీరగ నాతో నాడిన సొలపుల మాటలు
యెక్కడ పొగులుదు ధైర్యం బేగతి నిలుపుదును ॥తలచిన॥

ప. స గ మ ప ప ప ప మ | ప ని స స | స గ రి స ||
త ల చి న హృ ద య ము | ఝు - ల్ల ను | త రు ణీ - ||

రి ని సా ని ద ప మ | ప ని సా రి స | స ని స ని ద ప ||
మ ణి వో య్యా - ర ము | క లి గే - - | నా - - - యి క ||

ప మ గ మ ప ని ద ప | ప మ గ రి | సా - - ||
నొ క ప రి క - న్నుల | జూ - డ గ | ను - - ||

సా మ గ గ మ ప ని ద ప | ప మ గా రి రి | సా - - ||
ఓ - - హో - క - న్నుల | జూ - - డ గ | ను - - || ||తలచిన||

చ. ప ని ని ని ని ద ప మ | పా నీ | స స స స ||
మో - మ ర వాం - చీ - | పా దాం | గు ట ము న ||

ప ని ని ని ద ప ప మ | పా ని స ని ద | పా - - ||
నే - ల నో - య్యా న - | ప్రా యు - చు - | ను - - ||

ప ని స స స గ రి స | రి ని స స | ని ద పా ని ని ||
కో - మ లి క - న్ని - | రె డ రె డ | గ్ర - - ష్క చు ||

ప ని సా మ గ గ రి రి స | స గ రి స | స రి నీ స స ||
వే - మ రు - నా - దె స | జూ - చి టు | పి - - డ్కొ న ||

ప ని స రి సా రి ని ద ప | ప ని స స | ని ద పా ||
నో - ల్ల ని భా - - వ ము | ఏ - మ ని | త ల పో ||

ప మ గ మ ప ని ద ప | ప మ గా రి రి | సా - - ||
యు దు వి ధి నే - మ ని | మా - - రు దు | ను - - ||

సా మ గ గ మ ప ని ద ప | ప మ గా రి రి | సా - - ||
ఆ - - వి ధి నే - మ ని | గూ - - రు దు | ను - - || ||తలచిన||

అవతారిక :

ఈ పదము నందు నాయకుడగు శ్రీ వేంకటేశ్వరుని దక్షిణ నాయకత్వమును వ్యంగ్యముగా చెప్పుచు "ఆమె నిన్ను చనవుతో మోముచూచి మాటలాడ బోయిన నీవేల ఆమెను లాలింప నేరక మోము వంచి యులికి పడుచున్నావు ? నాతో చుట్టరికమును నెరపుకొని ఆమె నిన్ను గూడితే నీవేల మొక్కుచున్నావు. నీ యందలి కళ లన్నియు ఆమె గమనించినను మనసు నందుంచు కొనక మంకు తనములు లేక నిన్ను చేరిన ఆదరింపవద్దా ?" అని చెలికత్తె వినయముతో స్వామికి విన్న వించుచున్నది.

ధన్యాసి—రూపకం

నీ కేల భయము నీకు నీకే అ(యు)లి కేవు
చే కొన్న నీ చేత లందు జెరిగున్న వా ॥పల్లవి॥

చనవు సేసుక ఆపె సారె నీ మోము చూచితే
చెనక జాలక యేల సిగ్గు వడేవు
కనుగొన బోతే నందు కళలింతే వుండే నవి
వెనుకొని కాంత లెల్లా వేలు కాడేరా ॥నీ కేల॥

మచ్చిక చేసుక ఆపె మాటలు నిన్నాడించితే
కొచ్చి కొచ్చి నీ వేల కొంక జూచేవు
కచ్చు పెట్టి తోచేవి కల్లని జములేకాక
అచ్చమై పొందిన సతులంటు కున్నారా ॥నీ కేల॥

చుట్టము సేసుక యింతి సొరిది నిన్ను గూడితే
యిట్టె శ్రీ వేంకటేశ నీవేల మొక్కేవు
గుట్టు నను కొనగోళ్ల గురుతులుండీ గాక
ముట్టిన కాంతలు మేన మూగుకున్నారా ॥నీ కేల॥

శృం : 27—121

ప. స గ మా పా || ని స ని ద పా - - ||
నీ - కే ల || భ - య - ము - - ||

ప ని సా రి ని సా || ని ద ప మ గ రి స ని సా ||
నీ కు నీ - - కే || అ - లి - కే - - - వు ||

2\. స గ మా పా || ని ప స ని రి స ని ద ని ద పా ||
నీ - కే ల || భ - య - ము - - - - - - ||

ప ని స గ రి స ని స ప ప || ని ద ప మ గ రి స ని స ప ||
నీ - - - కు - నీ - - కే || అ - లి - కే - - - వు - ||

మా మ మ మా || ప ని ద ప ప మ గ రి సా ||
చే కొ న్న నీ || చే - త - లం - - - డు ||

ప ని స గ మా || పా - - - - ||
- - - - - || - - - - - || ||నీ కేల||

చ. - మ మ మ మా మ || గా ప మ గ రి సా ||
- చ ను వు సే సు || క ఆ - - - పె ||

- స గ రి గ రి ని సా || ని ధ ప ధ నీ స స ||
- సా - రె - నీ - మో || ము - - - చూ చి తే ||

- ప ని సా స గ మా ప మ గా || ప మ గ రి సా రి ని సా ||
- చె న క జా - - - - ల || క - - - యే - - ల ||

- స గ మా ప పా || ని స ని ద పా - - ||
- సి - గ్గు వ డే || - - - - వు - - ||

- ప గ మా ప పా || నీ సా సా ||
- క ను గొ న బో || తే నం దు ||

- ప ని సా - గ ರಿ స || సా రి ని సా స స ||
- క ళ లిం - - తే - || వు - - డీ న వి ||

స గ మ ప మ గ రి స || సా రి ని సా సా ||
వె ను కొ - ని - కాం - || త - - లె ల్ల ||

ప ని స రి స రి ని స ని ద పా || మ ప మ గ మ గ ప మ గ రి సా ||
వే - - - లు - కా - - - - || డే - - - - - రా - - - - || ||నీకేల||

అవతారిక :

ఇదంలి నాయక రూప గర్వితా, మానవతి, స్వాధీనరతిక, ఈమెనాథుడు తనకు వలచి దాసుడై యున్నాడని బిగువులు పోవుచుండగా చూచి చెలులు "పంతములు నీకు మంటలోనే కలుగుచున్నవి నీ చింతలు చేతిలో గల చెక్కులయందే యున్నవి. దోసములాడిన వింతలు నీ నివ్వెరగులలోనే యున్నవి. మాటలు మాని నవ్వులు లేక యున్న నీ పెదవులపై బిగువులు తెలియుచున్నవి. ఎట్టి పనులకైనను తెగువరివని నీ కన్నులు తెలుపుచున్నవి. నీ ఆగడము లన్నియు పొలయలుకలే చెప్పుచున్నవి. ఇక ఎకసెక్కెములాడక నీ నాథుడు సంతసించునట్లు ఆనందముగా నుండవే, నిన్ను వలచుట అతని దోసమా" అని మందలించు చున్నారు.

ధన్యాసి — రూపకం

వలచుటే దోసమా వనిత నీ కాతడు
నలువంక మరియేటి నవ్వులు నవ్వవే ॥పల్లవి॥

పంతమెల్ల నీ మాటపట్టు లోననే వున్నది
చింతలెల్ల నీ చెక్కుచేత నున్నవి
వింత లిన్నియును నీ నివ్వెరగులతో నున్నవి
యెంత కెంత పతినింకా యేటికి దూరేవే ॥వలచుటే॥

బిగువెల్ల నిపుడు నీ పెదవులపై నున్నది
తెగువలు నీ కన్నుల తేట నున్నవి
అగడింతా నీ పొలయలుకలలో నున్నది
యెగసక్కె లాతని నేటికి నాడేవే ॥వలచుటే॥

గబ్బి తనమెల్లాను నీ కౌగిటిలోనే వున్నది
నిబ్బరము నీ వుండేటి నీటులో నున్నది
అబ్బురమై శ్రీ వేంకటాధీశుడు నిన్ను గూడె
వుబ్బున నీతనికెంత వొరటులు చూపేవే ॥వలచుటే॥

శ్లో : 27–183

ప. ప ని సా స ని రి స ని ద || ప ని సా - - ||
వ ల చు చే - దో - - - || - స మా - - ||

- ప ని స రి స ని సా ని ద ప మ || గ రి స ని సా స గ మా ||
- వ - ని - త - - సీ - - - || ఽ - త - డు - - - ||

స మ మా ప మ గ స్గా || ప ని నీ స ని ద పా ||
న లు వం - - - క || మ రి యే - - - టి ||

ప ని స మ గ రి స || సా రి ని సా - - ||
న - వ్వు లు - న - || వ్వే - - వే - - || ||వలచుచే||

చ. - స రి స నీ - ద ప || ద మ పా ప || - గ మ ప ని స రి ని స ||
- వం - త మె - - ల్ల || నీ - మా ట || - వ ట్టు లో - - - న - ||

ని ద పా నీ స స || - ప ని సా ని || రి స ని ద ప మ పా ||
నే - - పు న్న ది || - చిం త లె ల్ల || నీ - - - చె - క్కు ||

ప మ గ గ ప మ గ రి రీ || సా - - - - ||
చే - - త ను - - - న్న || వి - - - - ||

- ప ని స స గ మ మ || పా ని ప ప మ గా - - ||
- విం - త లి - - న్ని || యు - - ను - సి - - ||

- స గ మా ప ని స ని ద || పా ప మ పా - ||
- ని - వ్వే ర గు - ల - || ను న్న - ది - ||

- స గ మా పా ప || నీ ని స ని ద పా పా ||
- యెం - త కెం త || ప లి - నిం - - ఽ ||

- గ మా ప నీ స ని గా || గ రి రీ సా - - ||
- యే - టి కి దూ - - || రే - - వే - - || ||వలచుచే||

అవతారిక :

సహజ సౌందర్యవతి యగు నాయిక స్వాధీన పతిక. ఈమె సౌందర్యమును చమత్కార ముగా వర్ణించుచు "అలంకారములతో పని యేమని, అందముగా తయారైన ముత్యమునకు మెరుగు పెట్టుట యేల? ఘనమగు నీ కొప్పునకు చేమంతులేల? అద్దము వంటి నీ చెక్కులకు అరవిరి పూతలేల? చంద్రుని వంటి నీ మోమునకు కస్తూరి యేల? అనుకూలుడగు నాయకుడైన శ్రీ వేంకటాధీశుని కౌగిలి యందు నీ యందమును నీనే చూచుకొన వచ్చును. అద్ద మెందులకే;" యని చెలులు చెప్పు చున్నట్లు అన్నమయ్యవారు చెప్పుచున్నారు.

రాగలక్షణము :

ఆహిరి రాగము అతి ప్రాచీనము. వెంకటమఖి సంప్రదాయమున నారీ రీతి గౌళ జన్యముగాను, భాషాంగముగాను, ప్రతి మధ్యమము తప్ప తక్కిన స్వరములన్నియు పలుకునది గాను వివరించి యున్నారు. కాని యిప్పటి వాడుక ప్రకారము వకుళాభరణము జన్యముగా నుండి 'ని ద ని స' అను సందర్భమున చతుశ్శృతి ధైవతమును, 'స గ స' అనునప్పుడు సాధారణ గాంధారమును పలుకుచు భాషాంగముగా యీ రాగము ఒప్పు చున్నది. దీనిని పూర్వాచార్యులు 8వ మేళముగా చెప్పి యున్నారు. ఇందలి గమక వరికాదులు గురు ముఖమున అభ్యసించి పాడు కొనవలెను. ఇందు గల స్వరముల యందు నొక్కు, జారు, కంపితము పలుకువిధము కొంచెము కష్ట సాధ్యము. 'ని ద ని స' అనునప్పుడు మాత్రమే చతు శ్శృతి ధైవతము పలుకును. 'ద ని ద ప' అనునప్పుడు శుద్ధ ధైవతమే పలుకును. 'స గ మ ప' అను ప్రయోగము తరచు వచ్చును. స గ స ని అనునప్పుడు సాధారణ గాంధారము ఛాయా మాత్రముగా తోచును.

ఆహిరి — ఆది

మూసిన ముత్యాని కేల మెరంగులు
ఆసల చిత్తానికేల అల వోకలు ॥పల్లవి॥

కందులేని మోము కేల కస్తూరి
చిందని కొప్పున కేల శీమంతులు
మందయాన కేల మట్టెల మోత
గంధ మేలె పై పై కమ్మని నీమేనికి ॥మూసిన॥

ఖారపు గుబ్బల కేలపయ్యా దాని
ఓరపు జూపుల కేల పెడమోము
జీరల బుజాల కేల చెమట లూని
గోరంట గోళ్ల కేల కాన వాళ్లు ॥మూసిన॥

ముద్దుల మాటల కేల ముదము లూని
యద్దంపు జెక్కుల కేల
అర విరి వొద్దిక మాటల కేల వూర్పులు నీకు
నడ్డ మేల తిరు వేంకటాద్రీశుంగూడి ॥మూసిన॥

శృం : 3–73

ప. పా పదని సా ని | దని స రి | స నిదప ||
మూ సి న ము త్యా ని | కే - లే - | మె రు గు లు ||

స గ మ ప ద నీ ద | ప మ గ మ | గ స రి స ||
ఆ - స లు చి త్తా ని | కే లె య ల | వో - క లు || ||మూసిన||

చ. సా - రి స ని ద ని స స | స ని ని ప | ద ప ప మ ||
కం - దు లే ని మో - - ము | కే - లే - | క - స్తు రి ||

పా - ద ని సా ని ద ప | ప మ గ మ | మ గ సా రి స ||
చిం - ద ని కొ ప్పు కే - | లే - చే - | మం - - తు లు ||

పా - ద ని స స స స ని | ద ని స రి | స ని ద ప ||
మం - ద యా న ము న కే లె | మ - ప్పై ల | మ్రో - - త ||

పా - ద ప మ గ మ గ రి | స గ మ ప | ప మ గ మ ||
గం - ధ మే లె పై - పై ని | క - మ్మ ని | మే - ని కి ||

ప ద ని స స సా ని | ద ని స రి స రి | ని సా - ||
మ్మూ - సి న ము త్యా ని | కే - - - - - | లే - - || ||మూసిన||

అవతారిక :

ఇందలి నాయిక రూప గర్విత, ప్రౌఢ, స్వాధీనపతిక, ఈమెకు నాథుని వలపిం వెంట వెంట త్రిప్పుకొనుట తెలియును, తనపై వలపు గల ప్రియుని విరహార్తునిగా చే వయ్యారము లొలికించుచు మురిపించుట ఈమెకు వేడుక, ఆమె చేతలకు చెలులు వెరగు పడు 'ఇట్టి పనుల వలన నీకేమి వొరిగినదే చంద్రవంకా!' యని మందలించు చున్నారని అయ్యవా చెప్పుచున్నారు.

ఇందు అయ్యవారు వాడిన పదముల సొగసు, అనుభవైక వేద్యము. ఆహిరి రాగ అందములు ఆ పదముల కలయికలో పూవులకు తావులవలె సుందరముగ అమరుట గమనార్హమ

ఆహిరి — ఝంపె

విరహాన బడలెను విభుడు యిందా కాను
పురుషార్థ మిందు వంక బొందే దేమే ॥పల్లవి॥

కంతుని దీపమవై ఘనుని భ్రమ యించేవు
పొంత నిందు వంక నేమి పుణ్యమే నీకు
పంత మున వలపించి పలుమారు నలిగేవు
యెంత లాభము గలిగె నిందు వంక నీకు ॥విర॥

చెఱకు సింగిణివై చెలువుని నేచేవు
గుటిగా నెంత ధనము గూడెనే నీకు
వెఱగు వడుచు నీవు వెంట వెంట దిప్పేవు
నెఱ దొరతన మెంత నేర్చితివె నీవు ॥విర॥

పూవుల గాలమవై పురుషుని దగిలేవు
వేవే యెంత రాజ్యమేలితిదె నీవు
యీ వల శ్రీ వేంకటేశు డితడిట్టె నిన్నుగూడె
కైవశమై యెంత కొడిగట్టితివె నీవు ॥విర॥

శృం: 20—83

ప. ప ద నీ స | ని ప ద పా || మ గ మా పా ద ద ప మ | గ మా గ స రి స ||
1. వి ర హా న | వె డ లె ను || వి - భు డు యిం - - - | దా - - క ను - ||

2. ప ద నీ స | రి రి స ని ద ని స రి స ని ||
వి ర హా న | వె - డ - లె - ను - - - ||

ని ప దా ప మ గ మ ప ద | ప మ గ మ గ స రి స ||
వి - భు డు - యిం - - - | దా - - - క - ను - ||

స ప ప ప మ గ మా | గ మ ప ద నీ ప || ద ని సా ని | ని ప దా పా - ||
పు రు షా - - - ర్థ | మిం దు వం - - క || పొం - దే - | దే - - మే - ||
||విరహాన||

చ. పా ద ప మ | గ మ ప మ గ || స గ మ ప ద | ని ప ద ప ప ||
పూ పు ల - | గా - ల మై - || పు రు షు ని - | త గి లే - వు ||

ప ద ని సా | ని ప ద ప మ || గా మ ప ప | ద ని దా పా - ||
వే - వే - | ఎం త రా - జ్య || మే లి తి వి | నీ - - వు - ||

ని ద ని స స | సా రి స నీ ని || స మ గ స రి స | రి ని సా స ||
ఈ - వ ల శ్రీ | వేం క - టే శు || డి త - డి - ట్టై | ని న్ను గూ డె ||

సా రి స ని ని ప | ద ప ప ప మ ||
కై - - వ శ - | మై - ఎం - త ||

1. గ మ గ రి స | గ మ పా మ ||
కొ డి గ - ట్టి | తి వె నీ వు ||

2. గ మ ప ద ప మ గ మ ప ద | ప మ గ రి స గ మ ప ||
కొ - డి - గ - - - ట్టి - | తి - వె - నీ - - వు ||

అవతారిక :

ఇందు నాయిక విరహోత్కంఠిత. పారవశ్యమున నాయకుడు శ్రీ వేంకటేశ్వరు సన్నిధికి రాగా "నీ మనసెట్టున్నదో, నేను నీకై పరితపించి నీరాకకై వేచి యున్న దాన నిన్ను చూచినంతనే పరవశనౌదును. నీతో రహస్యములు ముచ్చటించుకొను వరకు వే పాటును అణచు కొనజాలని దానను. నీవు నన్ను కవ్వించి కౌగిట చేర్చువరకు కరగి ఆర పడు చుందును. నీ మేను సోకినంతనే పులకించి పోవుదును. నిన్ను విడువ జాలకున్నాను స్వా ఏమి సేయుదును" అని తన నాధునితో చెప్పుకొను చున్నది.

రాగలక్షణము :

నాగవరాళి 8వ మేళమగు హనుమతోడి జన్యమని లక్షణ కారులు చెప్పి యున్నా ఇది మంద్రధైవతము నుండి, మధ్యస్థాయి నిషాదము వరకు సంచారములు కలిగి యుం రాగమని కొందరి మతము. తారస్థాయి సంచారములు ఉండినట్లు కొందరి మతము. గ తారస్థాయి సంచారములు సందర్భాను సారముగ అన్నమయ్య వారి పదములు స్వరపరచుట చేర్చడమైనది. విలంబ కాలమున స్వరములను నియతస్థానముల యందు తగు మాత్రపు గ వరి కాదులతో పట్టునపుడు రాగ స్వరూపము వ్యక్తమరు చున్నది. స రి గ మ ప మ ద ని స ని ద మ ప గ రి స ఆరోహణావరోహణములు.

నాగవరాళి—రూపకం

ఎట్టున్నదో నీ మనసు యేమి సేతురా
యెట్ట నెదుట బాయలే నేమి సేతురా ॥పల్లవి॥

చూచు దాకా వేగిరింత సొంపుగా విభుడ నీతో
దాచి మాటాడిన దాక దమకింతును
చే చేత దమకింతు చేరువ దాకా నిట్లనె
యేచి తమకమే నిండె నేమి సేతురా ॥ఎట్టు॥

అట్టె నీ చెనకులకు నాసగింతు దని వోక
ముట్టి యాసగింతు నీ మోవి తేనెకు
గట్టిగా నంతటి మీద కౌగిటికి నా సగింతు
యెట్లైనా నాసలే నిండె నేమి సేతురా ॥ఎట్టు॥

ఆదిన నీమే నంటి అట్టె పరవశ మవుదు
వదలక కూడి పరవశ మవుదును
పొదలి (శ్రీ) వేంకటేశ పొందితివి నన్ను నిట్టె
యెదిరించె బరవశా లేమి సేతురా ॥ఎట్టు॥

శ్రుం: 17–165

ప. - సరిగా గరిరీ ॥ సారినిసా ॥
- ఎ - ట్టున్న - దో ॥ నీమనసు ॥

- పదనిసనిదమా ॥ పగమా - - ॥
- ఏ - మి - - - సే ॥ - తురా - - ॥

- పమదనిసస ॥ సరిగరిసానిసరిసనీ ॥
- ఎ - ట్ట నెదుట ॥ చా - - - య లే - - - ను ॥

దనిసనిదామపగ ॥ మా - గరిసా ॥
ఏ - - - మి సే - తు ॥ రా - - - - ॥ ॥ఎట్టు॥

చ. - గ గ గా గ ॥ గరిరీగగరిరీస ॥
- చూచుదాక ॥ వే - - గిరిం - - త ॥

- దనిసాసారిసనిదనీ ॥ సరిగామా ॥
- సొం - పుగా - - - - వి ॥ ఖుడనీ తో ॥

- పప్పప పా ॥ దనిదమపగమా ॥
- దాచిమాటా ॥ డి - న - దా - కా ॥

- సరిగరిగమ ॥ పా - - - - ॥
- తమకిం - - తు ॥ను - - - - ॥

ద ని సా స ని ద మ || ప గ మ ని దా ||
చే చే త - - - || త మ కిం - తు ||

- ద ని స స స రి గ మ || గా గ రి రి స స ||
- చే - రు వ దా - - - || కా ని - - ట్ల నె ||

- ప మ ద ని స స || స రి గ రి సా ని స రి స నీ ||
- యే - చి త మ క || మే - - - - నిం - - - డె ||

ద ని స ని దా మ ప గ || మా - గ రి సా ||
నే - - - మి సే - తు || రా - - - - ||

||ఎట్టు||

అవతారిక :

ఈ పదమునందు ముగ్ధ వలె నటించుచున్న జాణయగు ప్రౌఢ నాయిక ఏమియు నెరుగని దాని వలె నన్నియు తెలిసిన ఈమె నాయకుని "నీ విప్పుడు నవ్వుచు నవ్వుచు నవ్వుట మాని జడియుచున్నావు. మాటలు చెప్పుచు చెప్పుచు మానుచున్నావు. నన్ను ముట్టి ముట్టి చూచు చున్నావు ఏల? జవ్వని యెవ్వతెయైన సన్నలు చేసి తన సౌందర్యమును చూపి నిన్ను మైమరుప జేసినదా? ఆనలు బెట్టి అడ్డులు బెట్టి భయపడుచున్నావేల? మన మిద్దరమే కదా యిక్కడ నున్నది" అని లాలించి యడుగుచున్నది.

రాగలక్షణము :

హెజ్జజ్జి ప్రాచీన రాగములలో నొకటి స రి గ మ ప ద స । స ని ద ప మ గ రి స అను షాడవ సంపూర్ణములగు ఆరోహణావరోహణములు గలిగి యున్నను క్రింది పంచమము నుండి పై స్థాయి షడ్జమము వరకు మాత్రమే వాడుట సంప్రదాయమని తెలియుచున్నది. దీనిని గేయ హెజ్జజ్జి అనియు చెప్పుట కద్దు సంపూర్ణ సంపూర్ణముగ నుండినచో ఇది పదమూడవ మేళమగును. రాగముల జన్య జనకముల ఏర్పాట్లు రాక పూర్వము ఎన్నో అందమైన స్వర సందర్భములు గల రాగములుండెడి వనియు, వీనిని జన్య జనకములను పరిధులలోనికి తెచ్చి బిగించి నప్పుడు వాని అందములు స్వరస్వరూపములు మార్పులు చెంది పాడుటకును, వినుటకును అనువు గాని కటువరి తనము వచ్చి ఎన్నియో రాగము లంతరించినవని కొందరు లక్షణకారుల యభిప్రాయము. పరిశీలనతో గమనించినచో వారి యభిప్రాయముతో ఏకీభవించక తప్పదు. హెజ్జజ్జి యందలి నిషాదము శుద్ధ నిషాదము కన్న హెచ్చు పలికి రాగస్వరూపమును వ్యక్తము చేయుచున్నది. దీనిని శుద్ధ నిషాదముగ పట్టినచో అపస్వరమువలె తోచును. శుద్ధ నిషాదమును ఎంత హెచ్చుగా పట్ట వలెను అనునది సంప్రదాయము నెరిగిన గురువుల వల్లనే ఎరుగ వలసి యున్నది. ఇట్లే గుమ్మ కాంభోజి, ఆహిరి, సామంతం, మొదలగు రాగములలో వచ్చు స్వరములు షట్శ్రుతులు, చతుశ్శృలు, శుద్ధములు అని చెప్పుట వలన, వ్రాయుట మాత్రముననే ప్రయోజన ముండదు. అవి సూచన మాత్రముగానే గ్రహించి గురుముఖత అభ్యసించినచో శ్రవ్యవిద్యయగు సంగీతము నందలి మాధుర్యములు తెలియును, సంప్రదాయములు నిలుచును.

హెజ్జజ్జి — త్రిశ్రగతి

మాపు దాకా రేపకాడ మాటకు మాటాడ గాను
యేపున దెగని పనికేల పెట్టే వాన ॥పల్లవి॥

నవ్వి నవ్వి మానేవు నడుమ నడుమ నీవు
జవ్వని యెవ్వతేమైనా సన్న సేసెనా
వువ్విళ్లూర నీనిజము వొరసి చూచే నింతే
యెవ్వరిందుకు గురయ్యే రేల పెట్టే వాన ॥మాపు॥

చెప్పి చెప్పి కొంకేవు సిగ్గులు వడుతా నీవు
వుప్పటించ నీడ నెవ్వరున్నారు నీకు
రెప్పలెత్తి చూచి నిన్ను రేచి వెదకే నింతే
యెప్పటి వాడవే నీవు యేల పెట్టే వాన ॥మాపు॥

ముట్టి ముట్టి చూచేవు మొరగి నాకుచములు
యిట్టె యెవ్వతెవైనా యీడు వచ్చెనా
నెట్టన శ్రీ వేంకటేశ నిరతి మెచ్చిణి నింతే
యెట్ట కేల కైన పని కేల పెట్టే వాన ॥మాపు॥

శృం : 27—92

ప సా రి గ గ రి । సా ని ధ ప ధ ॥
మా పు దా - క । రే ప కా - డ ॥

స మ మ మ మ ప । గ మ గ రీ స ॥
మా - ట కు మా - । టా - డ గా ను ॥

స ద ద దా - । ప ద సా ని ని ॥
యే - పు న - । లె గ ని ప ని ॥

ద ప ద ప మా । ప మ గా రీ ॥
కే - ల - పె । ట్టే - వా న ॥ ॥మాపు॥

చ. పా ద పా మ । ప మ గా రీ ॥
న వ్వి న వ్వి । మా - నే వు ॥

స రి మ గ గ రి । స రి గ రి గా - ॥
న డు మ న డు మ । నీ - - - వు - ॥

మ గ మ ప పా । ప ద ని ద ద ప ॥
జ - వ్వ ని యె । వ్వ - తె యై - నా ॥

ప ద స నీ ద । పా - - - - ॥ ప దా సా రి । గా రి రి సా ॥
స - న్న సే సె । నా - - - - ॥ వు వ్వి ళ్ళూ ర । నీ ని జ ము ॥

స రి మ మ మా ప మ । గ గా మ గ రి సా ॥
వా ర సి చూ చే - - । నిం - - - తే - ॥

స రి గ రి స రి స । ని నీ ద ద ప ॥
యె - వ్వ - రిం దు కు । గు ర య్యే - రే ॥

మ ప ద ద ప ద ప । మా ప మ గా మ గ రి స ॥
- - - ల పె ట్టే - । వా - - - - - - న ॥ ॥మాపు॥

అవతారిక :

ఈ పదము నందలి నాయిక స్వాధీన పతిక. ఈమెకు స్వప్నముల యందుకూడ స్వామి సాక్షాత్కరించి సంతోషమును కలిగించు చున్నట్లుండునట. ఆయానందమును నాధుడు నీ కడకు వచ్చినపుడు "నిన్న రేయి నా కలలో నీ దివ్యమంగళ విగ్రహమును చూచితిని. అదియిట్లున్నదని చెప్పుటకు నాకు సిగ్గగు చున్నది. నీవు నాతో ఆడిన ఆ కలలోని పలుకులు గ్రమ్మర చెప్పు కొనుటకు వలనుగా కున్నది. నీతో మంతనము లాడినట్లు నిన్ను మనసు దీర కలసినట్లు అనుభవమైనది గాని అది చెప్పుటకు వచ్చిగా నుండునేమో? ఓ శ్రీ వేంకటేశ్వరుడా, నీమోవి యానినట్లును, ఎన్నెన్నో చేతలు నీతో చేసినట్లునది. నీవు నా యందు స్థిరమై యున్నావు. అదే చాలునాకు. నేను చెప్పినది నీకు తార్కాణలో కాదో" అని స్వామికి తన యంతఃకరణమును వివరించి తన తాదాత్మికతను తెలుపు కొనుచున్నది.

హిజ్జిజి — త్రిపుట

అది నీకు దారుకాణ అవునో కాదో కాని
కదిసి చెప్పగ బోతే కతలయ్యీ గాని ॥పల్లవి॥

కలలోన నీ రూపు కన్నుల గన్నట్లయ్యీ
చెలగి ఆ సుద్ది చెప్ప జింతయ్యీ గాని
వెలయ నీ పలుకులు వీనుల విన్నట్లయ్యీ
సెలవి గమ్మర జెప్ప సిగ్గయ్యీ గాని ॥అది॥

మంతనాన నీతో మాటలాడినట్లయ్యీ
అంతట జూచితే వెరగయ్యీ గాని
కంతు సమరతి నిన్ను గాగిలించినట్లయ్యీ
వంతాన నేమని నాను వచ్చిదేరీ గాని ॥అది॥

సరుస నీమోవి తేనె చవిగొన్న అట్లనయ్యీ
వొరసి చూపబోతే గోరొత్తీ గాని
ఇరవయిన శ్రీ వేంకటేశ నీవు ద్రిష్టముగా
సరుగ గూడిన నదె చాలా యగాని ॥అది॥

శృ : 27–442

ప. ప ప ద | పా ప మ || గ మ పా - మ | మ గ రీ సా ||
అ ది - | నీ కు - || తా - రు - - | కా - - ణ ||

స ని ని ధ | ఫా - ధ సా || స రి గా గ రి | గా మా ||
అ - వు - | నో - - - || కా - దో - - | గా ని ||

ప దా | సా సా రి స నీ || ద పా | ద ప ప మ పా ||
క ది | సి చె - - - || న్ప గ | బో - - - తే ||

మ మా | మ గ రీ స రి || గ మ గా గ రి | గ మ పా ||
క త | ల - - య్యా - || గా - - - - | ని - - || ||అది||

చ. ప ద ని ద | దా పా || మా ప మ గా | మా పా ||
క ల ల - | లో న || నీ - - - | రూ పు ||

గ మ ప ద ప మ | గ మ ప మ గ మ గ రి || గ మ ప ద స ని | ని ద దా పా ||
క - న్ను - - - | ల - - - గ - - - || న్న - - - - - | ట్ల - - య్యా ||

పా ప మ గా | ప మ గా రి స || ఫ ధ ని ధ | ఫ ధ సా ||
చె ల - గి | అ - - సుద్ది || చె - - వ్వ | జిం - త ||

స రి గ మ ప ద | ప మ గ మ పా ||
య్యా - - - - - | గా - - - ని ||

ప ద ని ద | పా ప ద సా || స ని ద ద | పా - మ పా ||
వె - ల య | నీ - - - || ప - - లు | కు - - లు ||

ప ద స̇ స̇ | స̇ రి̇ గ̇ గ̇ రి̇ || స̇ రి̇ గ̇ మ̇ ప̇ మ̇ | గ̇ రి̇ రీ̇ సా̇ ||
వీ - - ను | అ - - వి - || న్న - - - - - | ట్ల - - య్యో ||

స̇ రి̇ గ̇ రి̇ | రీ̇ సా̇ || సా̇ - ని ని ద | ద ప పా ||
సె - ల - | వి గ్ర || మ్మ - - ర - | జె - ప్ప ||

గ మ ప ద సీ | ద ప ప మ || ప మ గ రి సా | స రి గ మ పా ||
సి - గ్గ - - | య్యో - - - || గా - - - - | ని - - - - || ||అది||

అవతారిక :

ఇందలి నాయిక దివ్య. ఈమె పతియెడ బాటును సహించనిది. నాథుని చేతలకు అలుగని స్వభావము కలది. 'నీవు నా కడకు రానప్పుడు నేనేమో అనుకొంటిని. నాపై ప్రేమచే నీవు వచ్చితివి కదా. ఇక నేల ఆలస్యములు, ఇందవయ్య పిడెము. నీవు, నీ గుణములు గుట్టుతో నున్నపుడు నాకు వెరపు లాయెను. నీవు యూరకే ఉన్నందుకు నేను కోపముతో బిగిసితిని. పరికించి చూచితే నీవు నేను ఒకటే' అని స్వామి యందలి తాదాత్మ్య తను చెప్పుకొనుచు విడె మందించుచున్నది.

ఇందు అయ్యవారు మధుర భక్తికి మూలమగు జీవాత్మ పరమాత్మ తత్త్వమును నాయికా నాయకుల యందు ఆరోపించి ద్రష్టలు గనుక చూచి తరించి మనకు గేయ రూపమున చెప్పు చున్నారేమో అనిపించు చున్నది.

రాగలక్షము :

మాయా మాళవ గౌళ యిప్పటి వాడుక ప్రకారము 15వ మేళ కర్త. సంపూర్ణ సంపూర్ణము. ఇది సుమారు మూడు నాలుగు వందల ఏండ్ల నుండి వాడుకలో నున్నట్లు తెలియు చున్నది. ఇప్పటి సంగీతాభ్యాసమునకు ప్రథమ సూత్రములుగా నిలిచిన సరళి, జంట, అలంకారములు అనునవి శ్రీ పురందర దాసులవారు ఏర్పరచిన వని విజ్ఞుల అభిప్రాయము. ఇందుగల రచనలు కొలది మాత్రమే మనకు యీనాడు లభ్యమయిన చక్కటి స్వర సందర్భములతో ప్రత్యేక వ్యక్తిత్వము గల యీ రాగము ప్రాచీనము.

మాయా మాళవగౌళ—రూపకం

అప్పటి కప్పుడే కాక అంత యేటికి
యెప్పుడూ మనకు బోదు ఇందవయ్య పిడెము ॥పల్లవి॥

తక్కి మాటున నున్నంత తడవు నిను దూరితి
నిక్కి చూడ బోతేను నీవే నేను
కక్కసించ నిక నిన్ను కడు నానవెట్ట కిక
యిక్కువలు గరగేను ఇందవయ్య పిడెము ॥అప్పటి॥

గుట్టుతో నూర కుండగా గుణము వెరపు లాయ
నెట్టు కొని మాటాడితే నీవే నేను
పెట్టను రట్ల నిన్ను పెనగకు మిక నీవు
ఇట్టే నీ మాటలు వింటి నిందవయ్య విడెము ॥అప్పటి॥

అరయ దూరకున్నందు కటునిట్టు బిగిసితి
నేరిచి పొందు సేసితే నీవే నేను
కోరి శ్రీ వేంకటేశుడ కూడితి మిద్దరమును
యీ రీతి జాయ కుందము ఇందవయ్య విడెము ॥అప్పటి॥

శ్రృం : 27–4

ప. మ గ మ ద ప ద ॥ మ ప మ గ రీ సా ॥
1. అ - ప్ప టి క - ॥ ప్పు డె గా - - క ॥

రి స ని స స రి గ రి ॥ గా మా - - ॥
అం - - త యే - - టి ॥ కి - - - ॥

2. మ గ మ ద ప ద ॥ మ ప మ గ రీ సా ॥
అ - ప్ప టి కి - ॥ ప్పు డె గా - - క ॥

రి స ని స స రి గ రి ॥ గ మ ప ద ని సఀ ని ద ప మ గ మ ॥
అం - - త యే - - టి ॥ కి - - - - - - - - - - - - ॥

3. మ గ మ ద ప ద ॥ మ ప మ గ రీ స రి గా ॥
అ - ప్ప టి కి - ॥ ప్పు డె గా - - క - - ॥

గ మ ద ప ద ని సఀ ని ॥ ని సఀ రిఀ సఀ ని ద ప మ గ రి గా ॥
అం - - త యే - - టి ॥ కీ - - - - - - - - - - - ॥

మ ద ప ద మ పా ॥ ద ప ద నీ స ॥
యె - - ప్పు డూ - ॥ మ న కు బో దు ॥

1. స రిఀ ని ద ప ద మా గ రి ॥ స రి గా గ మ ప ద ॥
ఇం - ద - వ - - య్య - ॥ వి డె ము - - - - ॥

2. ని స ṙి గ ṙి స ని స ని ద ప మ ॥ గ రి స రి గా గ మ ప ద ॥
ఇం - - - ద - వ - - - య్యా - ॥ వి - డె - ము - - - - - ॥

3. మ గ మ స ని దా ప మ ॥ గ రి సా - - ॥
ఇం - ద వ - - య్యా - ॥ వి డె ము - - ॥ ॥అప్పటి॥

చ. - ప ద పా - ద పా ॥ ప మ గ మ ప మ గ స రి స ॥
- త క్కి మా - టు న ॥ ను - - - న్నం - - - - త ॥

స ని స రి స ని దా ని ని ॥ సా - రి గ రి గా ॥
త - డ - వు - - ని ను ॥ దూ - - - రి తి ॥

- గ మ ప ద ని స ని ద ॥ పా ద మ పా ప గ మా ॥
- ని క్కి చూ - - - డ - ॥ బో - - తే - - ను ॥

మ గ మా స ని దా ప మ ॥ ప మ గ రి సా - - ॥
నీ - - వే - - - - ॥ సే - - - ను - - ॥

- మ గ మా ద ప ద ॥ ని ని దా సా సా ॥ స ṙి గ మ ప మ గ ṙి స ṙి ॥
- క - క్క సిం - చ ॥ ని - క ని న్ను ॥ క - డు - నా - - - - న ॥

గ గ రీ గ గ రీ సా ॥ మ ద ప ద మ పా ॥
వె - - ట్ట - కి క ॥ యి - - క్కు వ లు ॥

ద ప ద నీ స ॥ మ గ మ స ని దా ప మ ॥
క ర - గే ను ॥ ఇం - ద వ - - య్యా - ॥

గ రి సా - - ॥
వి డె ము - - ॥ ॥అప్పటి॥

అవతారిక :

ఇందు నాయిక మానవతి. విరహోత్కంఠిత, దక్షిణ నాయకుడగు తన నాథుడు తన వద్దకి రావలసిన నాడు రాలేదని వగచుచు చెలితో "కలువ పువ్వులకు చంద్రుని రాక దిన, దినము ఎవ్వరైనా నెరిగింతురటే ? ఆమని రాక ప్రతివత్సరము కోయిలకు ఎవరు చెప్పుదురే ? అట్లే పంతెరిగి నాపై మనసు కలిగి నాథుడు రావలెగాని వినికి సేయుటయేలనే ?" అని చెప్పు కొనుచు వగచు చున్నది. ఇందు అయ్యవారు చూపిన ఉపమానములు కవి సమయములే ఐనను హృద్యంగముగా పొందిక కలిగి యున్నవి. 'నిలువుకు నీడ ఎవరు చెప్పుదురు' అన్న వాక్యమును ఈ గేయము నందు పొందు పరచిన కవి ద్రష్టగాక మరెవ్వరు !

రాగలక్షణము :

మంగళ కైశిక రాగము భాషాంగము. రెండు మధ్యమములును సందర్భాను సారముగ నిందు వచ్చును. వేంకటమఖి సంప్రదాయమున చ్యుత పంచమ మధ్యమము ఈ రాగమున చెప్పినను, ఏలనో దీనిని భాషా గమన లేదు. మాయా మాళవగౌళ జన్యముగా ఇప్పుడు దీనిని పరిగణింప వలసి యున్నది. అతి ప్రాచీనమగు ఈ మంగళ కైశిక 72 మేళ కర్తల పద్ధతి రాక మునుపే ఎంతో ప్రచారమున నున్నది.

స రి గ మ ప మ ద ని సా - స ని ద ప మ గ రి సా అను ఆరోహణావరోహణ ములు కలిగి యున్నను, 'గ మ మ² మా మ² గ రి సా' 'స ని గ మా' - 'మ గ ద ప స ని రి స' అనునవి విశేష ప్రయోగములుగా గుర్తించు కొన వలయును. మేళ కర్తల పద్ధతికి పూర్వముండిన రాగములు చాల వరకు ఆరోహణావరోహణముపై ననే గాక కొన్ని ముఖ్య మైన స్వర సందర్భములు గల రాగపు ఛాయల తోనే ఎక్కువగా గుర్తించబడు చుండెడివేమో నని అను కొన వలసి యున్నది. ఇందుకు మంగళ కైశిక, ఆహిరి, ఘంట, సైంధవి, నవరోజు, మారువ, ద్విజావంతి, గౌరిపంతు, మొదలగు రాగముల స్వరూపములే మనకు ఉదాహరణములు.

మంగళ కైశిక — ఆది

మనసుకు మనసే మర్మము గాక

వినికి వలె దనకు విన్న వించ గలనా ॥పల్లవి॥

తలుపులో తమకము తానె యెరగడట
యెలమిదన్ను గొసరె నేలె నాకూ
కలిమి జంద్రుని రాక కలువ పువ్వులకును
తెలిపిరా యెవ్వరైన దిన దినమునకు ॥మనసుకు॥

తప్పక వరు సెరిగి తానె విచ్చేయడట
యిప్పుడు విలువ నంప నేలె నాకూ
వుప్పతిల్లు గోవిలకు నొగి వసంత కాలము
చెప్పుదురా యెవ్వరైన జెలగి యేటేటను ॥మనసుకు॥

దగ్గరి వచ్చిన వాడు తానె యెరుగు గక
యెగ్గు సిగ్గులిటు దీర్చ నేలె నాకు
అగ్గమై (శ్రీ) వేంకటేశు డాదరించి నిన్ను గూడె
నిగ్గు నిలువుకు నీడ నేర్పిరా యితరులు ॥మనసుకు॥

శృం : 15–27

ప. స రి గ మ ద ప దా । స ని ద మ । ప గ మా ।
మ న సు కు మ న సే । మ - ర్మ ము । గా - క ।

రి గ మ మ మ గ రి గ । మ మ మ గ । రి రి సా ॥
వి ని కి వ లె త న కు । వి న్న విం చ । గ ల నా ॥

2. స రి గ మ ద మ గ మ ద ని సా । స ని స రి స రి ని స । ద ని ప ద మ ప గ మ ॥
మ న సు కు మ - న - సే - - । మ - - - ర్మ - ము - । గా - - - క - - - ॥

రి గ మ మ మ గ రి గ । మా స ని ద మ । గ రి సా ॥
వి ని కి వ లె త న కు । వి న్న - విం చ । గ ల నా ॥ ॥మనసుకు॥

చ. ప ద ప ద మ ప గ మ । గ మా మ । మ గ రి స ॥
త ల పు లో త మ క ము । తా నె యె । రు గ డ ట ॥

స ని ధ ధ రి స రి గ రి । గ మ మ మ । మ గ రి సా ॥
ఎ - ల మిత - న్ను గొ స । రె నే - డె । నా - - కూ ॥

గ మ ద ప దా ద ప । ద ని స రి । రి స నీ సా ॥
క లి మి — — జం — । ద్రు ని రా — । — — — క ॥

స రి గ మ మ మ గ మ మ మ గ మ గ రి । స ని స రి । రి స నీ సా ॥
క — లు — — — వ — — — — — పు — । వ్వు — ల — । కు — — ను ॥

స ని స రి స ని ద మ । ప మ గ మ ద ప ద ని । సా — — ॥
తె లి పి రా — — యె వ్వ । రై — — — — — — — । నా — — ॥

స రి నీ ని స దా ద ని పా ప ద మా । మ ప గా గ మ రీ । ప మ గ రి సా ॥
ది — న ది — న ము — — — — — । న — — — — — । కు — — — — ॥

॥మనసుకు॥

అవతారిక :

ఇందలి నాయిక దివ్య. ఈమెకు తన నాథుడేమి చేసినను సరియే నట. అతనిని దూరుట తాను సహించలే దట. కనుకనే పాలముంచినను, నీట ముంచినను, నగనీ, తెగడనీ, యేగించనీ, రేగించనీ, తన కేమియు అభ్యంతరము లేదని చెలులకు చెప్పి, వారు నాయకుడగు శ్రీ వేంకటేశ్వరునిపై కోపించి అనరాని మాట లనకూడదని హెచ్చరించుచున్నట్లుగా అన్నమయ్యవారు చెప్పుచున్నారు.

మంగళ కైశిక — త్రిశ్రపేట

సారె దూర జాలనూ చలముల కోపనూ
చేరితి మా చనవోలి చెన్నుని భ్రమలను ॥పల్లవి॥

యీడకు బిలుపించెను యేమిసేయు మనీనే
వోడక తన యెదుట నున్నదానను
పాడితో నీట ముంచనీ పాలముంచనీ తాను
వాడు దన వలపుల వలకు లోనైతిని ॥సారె॥

మాట నన్ను నాడించెను మనసెట్టు దెలిసీనే
యేటికైనా నియ్యకొంటి నదివో నేను
నాటి మాట చెల్లించీనా నగనీ తెగడనీ
మేటి పాయము తనకే మీదుగా నెత్తితిని ॥సారె॥

కాగిట నన్ను నించెను కళ దాకె నిక నేలే
దాగక తనకు నిట్టె దక్కితి నేను
వీగక శ్రీ వేంకటాద్రి విభుడు దా నన్నుగూడె
యేగించనీ రేగించనీ యురమైతి నేను ॥సారె॥

శృం : 26–149

ప. మా మ మా గ | రి గ రి సా - || స రి స మ గ మ | దా మ గ మ మ ||
సా రె దూ ర | జా - ల ను - || చ ల ము ల - - | కో ప ను - - ||

ద ని సં సం సం ని | ద ని ద ద మా || మ గ మ మ మ మ | గ గ రి సా - ||
చే - రి తి మా - | చ న వో - లి || చె - న్న ని - - | భ్ర మ ల ను - ||

||సా రె

చ. మ గ మ ద ప ద | మ ప గ మా - || రి గ మ మ గ రి | మ గ రి సా - ||
యీా - డ పి లి పిం | - చె - ను - || ఏ - మి సే - యు | మ నీ - నే - ||

స ని̣ ధ̣ ధ̣ స ని̣ | రి స రీ - - || మ గ మ ద ప ద | పా - - - - ||
వో - డ క త న | యెదు ట - - || ను - న్న దా - న | ను - - - - ||

మ గ ద ప ద ద | సం ని ద నీ - || సాం రిం సాం ని | ద ని సాం సాం ||
పా - డి తో నీ ట | ముం - చ నీ - || పా ల ముం చ | నీ - తా ను ||

సం మం గం రిం సాం | సం ని ద సం ని సాం ||
వా - డు ద న | వ - ల పు ల - ||

సం ని ద ని సం రిం సం ని దా | మ గ మ మా గ రి గ రి సా ||
వ - ల - - - కు - - | లో - - నై తి - - - ని || ||సా రె||

అవతారిక :

"నీవు గొల్ల భామలను పలుకొంటివి. రుక్మిణీదేవిని రాచ మర్యాద ననుసరించి అపహరించుకు వచ్చి వివాహ మాడితివి. వారి వరుసలను యే భామలను పలుకొనుచుంటివా? పదియారు వేల కన్యలను వరించునప్పుడేమి చూచితివి? వెలినవ్వులు నవ్వుచు మా వంక నదేపనిగా చూచెదవేల. నీవే పులి వెందల? రంగనాధుడవని మాకు తెలుసు ఓ వేంకటేశ్వరుడా వంకల నొత్తక ఎదుటన నున్న మమ్ము పలుకొనవయ్యా!" అని తమకాంతుని వేడుకొనుచున్నారు కొందరు కాంతలు.

రాగ లక్షణము :

మలహరి ప్రాచీన రక్తిరాగములలో నొకటి. దీనినే 'కొండ మలహారి' అనుటయు కద్దేమో! ఇది యిప్పటి వాడుక ప్రకారము 15వ మేళమగు మాయా మాళవగౌళ జన్యము.

ఆరోహణ : స రి మ ప ద స

అవరోహణము : స ద ప మ గ రి స

ఈ రాగమునందు దీక్షితులవారి కృతులు ఒకటి రెండును, పురందరదాసులవారి ప్రారంభగీతములు కొన్నియు, తప్ప ఇతర వాగ్గేయకారుల రచనలు కానవచ్చుట లేదు. చక్కటి రక్తిరాగమగు దీనిని ప్రారంభదశ యందు, విద్యార్థులకు విసుగు వచ్చునంతవరకు పాడించుటయే కారణమై యుండునని తోచుచున్నది. తాళ్ళపాకవారి రచనలు మాత్రము ఇందు ఎక్కువగనే కనబడుచుండుట వలన, వారి కాలములో ఇది మంచి ప్రచారము నందుండిన రాగములలో ఒకటి అని అనుకొనవలసి యున్నది.

మలహరి—రూపకం

ఇంక నేల వెరపు యెదుటనే వున్నారము
వంక లొత్తకిక మఱి వద్దు వద్దు ఇపుడు ॥పల్లవి॥

వావులు నీ కెంచ నేల వాడల గొల్లెతలకు
దేవరవు గావా తెలిసినదే
యీవలమావంక నిట్టె యేమి చూచేవు తప్పక
మోవనాడితి మిదివో మొదలనే నేము ॥ఇంక॥

చందాలు చెప్పగనేల సతి నెత్తుక వచ్చితి
విందుకు రాజవు గావా యెరిగినదే
దిందుపడి మమ్మునేల తిట్టేవు పెదవులను
నిందవేసితి మిదివో నిన్నె నే నేము ॥ఇంక॥

వెలి నవ్వేల పదారువేల పెండ్లాడితివి
బలిమికాడవు గావా భావించినదే
చెలగి పులివిందల శ్రీ రంగదేవుడవని
కలసితిమిదె శ్రీ వేంకటరాయ నేము ॥ఇంక॥

శ్రు: 20—15

ప. - స రి | మా పా ద ప ప మ గ రి || స ఫ ధ | సా - - ||
- ఇం - | క నే - - - - ల - || వె - ర | పు - - ||

- స రి | మ ప ద ప ద సి || ద ప మా | ప మ గా రి స ||
- యె దు | ట నే - - - - || వు - - | న్నా - - ర ము ||

- స రి | మా ప ద ప ద || స ప | ధ మ మా ||
- వం - | క లో - - - || త్తు కి | క మ ఛి ||

ప ద సా | ప ద ప మ || పా ద ప మా ప మ | గ గ రి సా ||
వ - - | ద్దు వ - ద్దు || ఇ - - - - - | పు - - డు || ||ఇంక||

చ. - స రి | గ రి సా || ధ ఫ | ద సా స ||
- వా - | వు లు నీ || కెం - | చ నే ల ||

- స రి | మా మా || ప ద ప మ | గ రి స రి గ రి ||
- వా - | డ ల || గో - - - | ల్లె - త - ల కు ||

- మ | మ ప ద ప మ ప || ప ద సా | ప ద ప దా ||
- దే | వ ర - - - వు || గా - - | వా - - - ||

మ ప | ద ప మా || ప మ గ రి | సా - - ||
తె లి | సి న దే || - - - - | - - - ||

- మ | ప ద సా || స రి గ | స రి స రి ||
- యీ | వ ల మా || వం - - | క ని - ట్టె ||

- స | రి మ గా || రి స రి | గ రి సా ||
- యే | మి చూ సే || వు త - | - వ్వ క ||

స రి గ | రి సా - || ద ప | మ ప దా ||
మో - - | వ నా - || డి తి | మి ది వో ||

రి మ ప ద | ప ద సా ప || ద ద ప మ | ప ప మ గ రి గ రి స ||
మొ - ద - | ల - నే - || నే - - - | - - - - ము - - - || ||౩౦౪||

అవతారిక :

ఇందు నాయిక తన నాధునితో యనెడి మాటలు, తనుచేసిన చేతలు చెప్పుకొనుచు అవి చూచి ఆ మాటలు విని సవతులు ఈర్ష్యపడుచున్నారని అనుచున్నది.

మలహరి — ఆది

పొత్తుల మగడవు పొరుగున నుండగ
తత్తరమింతేసి తమకేలయ్యా ॥పల్లవి॥

యేపున నీ మోము యిటు నే జూచిన
చూపు లాపెమై చురుకనెను
ఆపొద్దు నీతో నాడిన మాటల
తీపులు దనకటు తిన జేదాయ ॥పొత్తుల॥

నడుమ నే నీతో నవ్విన వెన్నెల
కడనాపెకు జీకటులాయ
చిడుముడి నే నిను జెనకిన సరసము
వెడ వెడ దన కవి విరసములాయ ॥పొత్తుల॥

వెస నా మోవులవిందు నీ కిడిన
పసిగొని నాపెకు బగలాయ
యెసగిన శ్రీ వేంకటేశ మమ్మిద్దరి
గొసరికూడితివి గురి దనకాయ ॥పొత్తుల॥

శృం : 22-391

ప. - ప ప ద ద ప ప మ మ గ గ రి | - స రి ప మ | గా రి స ||
- పొ త్తు ల మ - గ - డ - వు - | - పొ రు గు న | నుం డ గ ||

- ధ స రి మా - గా - రీ | మ మ ప ద | ద ప ప మ పా ||
- త త్త ర మిం - తే - సి | త మ కే - | - - ల - య్యా || ||పొత్తుల||

చ.   - మ ప ద సా - సా - సా | మ మ ప ద | సా స̇ స̇ ||

- యే పు న నీ - మో - ము | ఇ టు నే - | చూ చి న ||

- ప ద స̇ ప ద ప మా | ప ద ప మ గ రి స రి | మ ప ద మ పా ||

- చూ - పు లా - పె మై | చు - ర్రు - క - నె - | ను - - - - ||

- స̇ రి̇ మ మ ప మ మ గ గ రి̇ రీ̇ | స̇ రి̇ మ మ ప మ | మ గ గ రి̇ రీ̇ ||

- ఆ - పొ ద్దు నీ - - - తో - - | నా - డి న మా - | - - ట - లు ||

- స̇ రీ̇ గ రీ̇ స̇ ద ప ద | మ ప ద ద ప మ | గ రి స రి మా ||

- తీ - పు లు త న క టు | తి న జే - - - | దా - - - య || ||పొత్తుల||

అవతారిక :

"పంచేంద్రియముల వ్యాపారములలో మనసునకు భ్రమకలిగింపజేసెడి యునికి లేనులతో నున్నది యీ ప్రపంచము. కనులు మూసినచో సర్వము శూన్యము. కనులు తెరువగనే కనబడుచున్న యీ ప్రపంచము కలదనుకొనుటయా, లేదనుకొనుటయా? మనసు నందు తలచినంతనే విషయములు సన్నిహితములగును. పుట్టినప్పుడును పోవునప్పుడును ప్రాణికి స్పృహ యుండనే యుండదు. శ్రీ వేంకటేశ్వరుని ఆత్మయందు నిలుపుకొని ఇతరములన్నియు మరచినచో యీ మాయా బంధములు తొలగును," అని అయ్యవారు చెప్పుచున్నారు. అనాది నుండియు పుట్టుచు, గిట్టుచు సంచరించుచున్న ప్రాణికి ఇదియే కర్తవ్యమని వారి భావము.

రాగ లక్షణము :

పాడి ప్రాచీన రాగము. స రి మ ప ద ని స | స ని ప ద ప మ రి స అనునవి ఆరోహణావరోహణములు. ఇప్పటి వాడుక ప్రకారము ఇది 15వ మేళమగు మాయా మాళవ గౌళ జన్యము. ఇందు ఆధునికుల రచనలు కానవచ్చుట లేదు. తాళ్లపాక వారి రచనలనేకములు గలవు. ఒకప్పుడిది బహుళ ప్రచారమున గల రక్తి రాగములలో నొకటి యేమో !

పాడి — ఝంపె

తొల్లి కలవే యివియు తొల్లి తాను గలడే
కల్ల యునుగాదు కడు నిజము గాదు ॥పల్లవి॥

కనుదెరచి నంతనే కలుగు నీ జగము
కనుమూసి నంతనే కడు శూన్యమౌను
కనురెప్ప మరుగుననె కలిమియును లేమియును
తన మనో భావనల తగిలి తోచీని ॥తొల్లి॥

తలచినంతనె యెంత దవ్వైన గాన్పించు
తలపు మరచిన మదికి దట్టమౌదమము
పొలసి మతి మరుగుననె పుట్టుటలు బోవుటలు
పలుచంచల వికార భావ మీగుణము ॥తొల్లి॥

ముందు తా కలిగితే మూడు లోకములు గల
మెందు దా లేకుంటె నేమియును లేదు
అంది శ్రీ వేంకటేశు నాత్మలో ననె పీడె
కందువల నీతని సంకల్ప మీ పనులు ॥తొల్లి॥

అ : 10-73

ప.　సా ని̣ స స | రి స స స స || సా ని̣ సా | రీ మ మ మ ||
తొ° ల్లి క ల | వే - యు వి యు || తొ° ల్లి తాం | ను క ల డె ||

పా ద ద ప | పా మ మ మ || మ ప మ రీ | సా - - - ||
క ల్ల యు ను | కా దు క డు || ని జ ము గా | దు - - - || ||తొ°ల్లి||

చ.　మ మ మ మ మ | మ ప ద ద ప ||
త ల చి నం - | త నె యెం - త ||

ప మ మ ప మ | రి రి సా స ||
ద - వ్వై - న | గా - న్పిం చు ||

స రి రి మ మ | మ ప ప ప మ ||
త ల పు మ ర | చి న మ ది కి ||

మ ప ప ద ద | ద ప పా - ||
ద - ట్ట మౌ - | త మ ము - ||

మ మ ప ప ప | ద ద ప ప మ ||
పొ ల సి మ తి | మ రు గు న నె ||

ప ప ని స̇ స̇ | రి̇ రి̇ స̇ స̇ స̇ ||
పు - ట్టు ట లు | బో - వు ట లు ||

ప ని స̇ స̇ ని | ప ప ద ప మ ||
ప లు చం - చ | ల వి కా - ర ||

ప ప మ మ రి | రి స సా - ||
భా = వ మీ = | గు ణ ము = || ||తొ°ల్లి||

అవతారిక :

పంచేంద్రియములనుద్దేశించి "నాలుకయందు శ్రీహరి నామమున్నది, గనుక, రుచులకు, దుర్భాషలకు తావులేదనియు, చక్రాంకితములు గల భుజములు శ్రీపతిని నిలుపుకొన్న మనసునకు దుష్టచింతలకు తావేది ? అల్లే విష్ణుకథలను వినెడి వీనులును, శ్రీహరి నామమును అలముకొన్న శరీరమును కలదు. కోపతాపాది గుణములారా! దూరముగ పొండు" అని వేంకటనాథుని తలపు నందలి పారవశ్యమును గురించి అయ్యవారు చెప్పుచున్నారు.

పాడి — ఆది

ఇందు నుండి మీ కెడలేదు
నందడి సేయక చనరో మీరు ॥పల్లవి॥

నాలుక శ్రీహరి నామం బున్నది
తూలుచు బారరొ దురితములు
చాలి భుజంబున చక్రంబున్న
తారిమి భవబంధములటు దలరో ॥ఇందు॥

అంతర్యామై హరి వున్నాడిదె
చింతలు వాయరొ చిత్తమున
వింతలు జెవులను విష్ణుకథలివిగో
పొంత గర్మములు పోరో మీరు ॥ఇందు॥

కావయి శ్రీ వేంకటపతి పేరిదె
నాపై నున్నది నయమునను
కోప(పు) కామాది గుణములాల మీ
రేపున కడ గడ నెందైన బోరో ॥ఇందు॥

అ. 11(2)–161

ప.   ప ప ద ద ప ప ప మ | మ మ ప ద | పా - - ||
ఇం - దు నుం - డ మీ - | కె డ లే - | దు - - ||

మా ప ద పా ప మ | రి రి సా | రి మ పా ||
సం ద డి సేయ క | చ న రో | మీ - రు || ||ఇందు||

చ.   స రి మ మ రి రి స స | ప మ రి స | రి మ ప ప ||
నా - లు క (శ్రీ) - హ రి | నా - మం - | బు - న్న ది ||

ప ద ప ని స̇ ని స̇ స̇ | రి మ ప ని | సా̇ - - ||
తూ - లు చు బా - ర రె | దు రి త ము | లు - - ||

స̇ రి̇ మ̇ మ̇ రి̇ రి̇ స̇ స̇ | స̇ రి̇ మ̇ మ̇ | రి̇ రి̇ స̇ స̇ ||
చా - లి భు జం - బు న | చ - క్ర - | బు - న్న ది ||

స̇ ని ప ద ప మ రి స | స రి మ మ | ప ప ప మ ||
తా - లి మి భ వ బం - | ధ ము ల టు | తొ ల గ రొ || ||ఇందు||

అవతారిక :

"పాప పుణ్యముల హద్దులు నాకు తెలియవు. త్రిసంధ్యల యందును అనుభవించెడి భోగముల యందును, పుట్టక మునుపును, పుట్టిన తరువాతను, జాగ్రథ సుషుప్తి స్వప్నావస్థల యందును, మనోవాక్కాయ కర్మల యందును నిన్నే శరణుబొచ్చి యున్నాను. జగత్తునందు నిండియున్న ఓ వేంకటేశ్వరా! నీకు నమస్సులు," అని అయ్యవారు చెప్పుచున్నారు.

పాడి — ఆది

పాప పుణ్యముల పక్వ మిదెరుగను
నా పాలిటి హరి నమో నమో ॥పల్లవి॥

మానస వాచక కర్మంబుల
తానకముగ నీ దాసుడను
పూని త్రిసంధ్యల భోగ భాగ్యముల
నానా గతులను నమో నమో ॥పాప॥

వలనుగ జాగ్ర స్వత్స్వప్న సుషుప్తుల
ఇలలో నీ కే(ని) హితభటుడ
వెలుపల లోపల వేళావేళల
నలి నాథ నీకె నమో నమో ॥పాప॥

పుట్టుక తొలుతను పుట్టిన మీదట
అట్టె నీ శరణా గతుడ
గట్టిగ శ్రీ వేంకటపతి నీకృప
నట్ట నడుమైతి నమో నమో ॥పాప॥

అ : 10_100

ప. పా ద ప ప ప ప మ | ప ద ప మ | రి రి స స ||
పా ప పు - ణ్య ము లు | ప - క్వ మి | దె రు గ ను ||

1. రి మ మా ప మ రి రి స స | స ౕ ని | స రి స రి ||
నా - పా - - లి టి హా రి | న మో న | మో - - - ||

2. రి మ మా ప మ మ రి రి స | ని సా స | సా - - ||
నా - పా - - లి టి హా రి | న మో న | మో - - || ||పాప||

చ. మ ప పా ని ని స స | స ని స రి | రి స స స ||
మ న సా వా - చ క | మ త క - | ర్మం - బు లు ||

స ని స రి స ని ప మ | ప ద ప ని | సా - - ||
తా - న క ము గ నీ - | దా - సు డ | ను - - ||

రి రి మ మ రి రి స స | ప ద ప ని | ని స స ని ||
పూ - ని త్రి సం - ధ్య ల | భో - గ భా | - గ్య ము ల ||

స రి స ని ద ద ప మ | ప మా రి | సా - - ||
నా - నా - గ తు ల ను | న మో న | మో - - || ||పాప||

అవతారిక :

ముగ్ధ మనోహర మగు ఈ పదము నందలి గాయిక తన చెలికత్తెతో నాం చేష్టలను "తాను రమ్మని పిలువనంపలే దట. కాని వచ్చిన తలుపు తెరచినదట. మాట లేదటగాని చిరునవ్వులు చిందించినదట. సిగ్గుపడి దూరముగనే యున్నదట. ముందు యాతనిని కౌగిలించుకొనలే దట. కాని విడెమందించిన దట. ఈమె తనను నేరుపరిగాను జాణగాను భావించుకొన దట. తన హావ భావములు తెలుసుకొని ఆనందించలేదా?" అలమేలుమంగ యగు ఈమె (శ్రీ) వేంకటేశ్వరుని చేతలను చెప్పుకొనుచున్నది.

పాడి — తిశ్రఏక

నేరుపరి ననుకోను నెరజాణ ననుకోను
యీ రీతి నా హావ భావా లింతెఱ గడా ॥పల్లవి॥

మలసి తనతో నేను మాటలాడనని దూరి
నెలవుల నవ్వితేనే నేన మాటలే
పిలిపించనని తాను బిగువులు నెర పీని
తలుపు దెరచి తేనే తగుసన్న గాదా ॥నేరు॥

దగ్గర గూచుండనంటా తమకించి నంతలోనె
సిగ్గువడి వుండితేనే చేరి వుండుటే
వొగ్గి తన్ను జూడనంటా వొరట్లు వట్టిని
అగ్గమై యెదుట నుంటే అన్నియును గాదా ॥నేరు॥

ముందు కౌగిలించనంటా మొనలెల్ల జూపిని
ఇందమని విడె మిచ్చుటిదియే అది
అందపు (శ్రీ) వేంకటేశు డలమేలుమంగ నేను
పొందితి మిద్దర మివి పోదులెల్లా గావా ॥నేరు॥

రేకు : 27—9

ప. పా ద ప మా । ప మ రీ సా ॥ స ని̣ ధ̣ ధ̣ ధా̣ । స ని̣ సా రీ ॥
సే రు వ ౯ । న ను కో ను ॥ నె ర జా - ణ । న ను కో ను ॥

స రి మా పా । ద ప నీ సా ॥ స̇ ని ప ద ప మ । రి స రి మా - ॥
యీ - రీ తి । నా - హొ వ ॥ భా - వా - లిం । తె ర గ డా - ॥ ॥నేరు॥

చ. రి మ పా ద ప మ మ । పా ద ప మ రి సా ॥ స రి సా - ని̣ సా । ధ̣ ధ̣ ధ̣ ని̣ సా ॥
మ ల సి - - త న । తో - - నే - ను ॥ మా ట లా - - డ । న ని దూ - రి ॥

స రి మ మ మా । పా ద ప మా మా ॥ ప ద ప ని స̇ ని । ప ద పా - - ॥
సె ల వు ల న । వ్వి - - తే నే ॥ సే న మా - - ట । లే - - - - ॥

రి మ పా పా ద ప ప మ । ప ని సా సా రి̇ స̇ స̇ ని సా ॥
పి లి పిం చ - - - - । న ని తా ను - - - - - ॥

స̇ రి̇ మా స̇ రి̇ సా । స̇ ని ప ద ప మ ప ని సా - - ॥
బి - గు వు - లు । నె - ర - పి - - - ని - - ॥

స̇ రి మ మ స̇ రి̇ రి̇ । స̇ రి̇ స̇ ని ప ద ప మ ॥
త - లు పు దె ర చి । తే - - నే త - గు - ॥

రి మ రి మ ప మ ప ద ప ని సా । స̇ ని ప ద ప మ రి స ని̣ స రి మ ॥
స - - - న్న - కా - - - - । దా - - - - - - - - - - - - ॥ ॥నేరు॥

అవతారిక :

ఈ పదము నందలి నాయిక ముగ్ధ. ఈమెకు నేర్పులు చెప్పుచు "తమకించినప్పుడే కూడుటకు సమయమాయెను. సుముఖుడుగా నున్నప్పుడే మాటలాడుటకు వేళాయెను చెమరింపులు కలిగినపుడే నీకు ప్రియమైన చేతలకు లోనౌటలు, నిన్ను కలయజూచినప్పుడే నీ వాతనిని లోబరచుకొనటకదను. నీ వెంట నాతడు వచ్చినప్పుడే నీ మోవికి విందులు, అతడు నిన్నంటినప్పుడే నీ కోరిక లీడేరు. నీవు సమ్మతించినప్పుడే కౌగిలి సుఖములు నీకు. ఓయమ్మా యింకా యెందులకే ఈ గోలతనము?" అని తమ యేలికసాని యగు అలమేలుమంగను ఆయత్తపరచుచున్నారు చెలులు.

పాడి — త్రిశ్రఏక

వేళ గాదు సిగ్గులకు విచ్చన విడింతే కాని
గోలతన మిపుడేలే కొంగుపట్టీ నతడు ॥పల్లవి॥

తమకించి నపుడే తతియాయ రతులకు
సుముఖుడై నపుడే సూటి మాటకు
చెమరించినపుడే చేతల కెల్లాలోను
కొమరె వేల లోగేవే కొంగువట్టీ నతడు ॥వేళ॥

అంట జూచినపుడే అదనట్టే నవ్వులకు
వెంట వచ్చినపుడే విందు మోవికి
నంటు సేసుకున్నప్పుడే నయము కోరికలకు
దంటవు యేల కొంకేవే దక్కగొనీ నతడు ॥వేళ॥

ఆయము లంటినప్పుడే అనువు నీ పంతాలకు
చాయ సేసుకొన్నపుడే చవి కౌగిలి
యీ యెడ నలమేల్మంగ ఇదిగో శ్రీ వేంకటేశు-
న్డోయమ్మ కూడితివి నీ వోడి వట్టె నతడు ॥వేళ॥

రేకు : 27-153

ప. సా రి̇ సా ని । పా ద ప ప మ ॥ పా ద ప స̇ ని । సా రి̇ సా ని ॥
వే ళ కాదు । సి గ్గు ల కు - ॥ వి చ్చ న వి డిం । తే - గా ని ॥

సా రి̇ స̇ స̇ ని । పా ద పా మ ॥ రీ మ ప ప ని । స̇ రి̇ సా - - ॥
గో ల త న - । మి పు డే లే ॥ కొం గు ప ట్టీ - । న త డు - - ॥ ॥వేళ॥

చ. స రి ప మ రీ । స రి సా - - ॥ స ని̣ ఫ̣ ధ̣ ఫ̣ ని̣ । స రి ని̣ సా - ॥
త మ కిం - చి । న పు డే - - ॥ త తి యా - య - । ర తు ల కు - ॥

స రి మ రి మ ప । మ ప ద ప ద ప ॥ ప ద ప మ ప మ । రి స రి మా - ॥
సు ము ఖు డై - - । న - పు - డే - ॥ సూ - టి మా - - । ట - - కు - ॥

రి మ ప ద ప ని । స̇ ని ప ద ప మ ॥ రి మ ప ని స̇ రి̇ । రి̇ స̇ నీ సా సా ॥
చె మ రిం - చి - । న - పు - డే - ॥ చే - త ల కె - । ల్లా - - లో ను ॥

స̇ రి̇ మ స̇ రి̇ స̇ । ని స̇ ని ప ద ప ॥ మ రి మ ప ప ని । స̇ రి̇ సా - - ॥
కొ మ రె వే - ల । లో - గే వే - - ॥ కొం - గు వ ట్టీ - । న త డు - - ॥వేళ॥

అవతారిక :

మానవునికి సుఖమునిచ్చునవిగా తోచినను, ఎండమావుల వంటివైన చూపు, తలపు, స్పర్శ వంటి వాటిని, యెంతో చక్కటి ఉపమానములతో ఈ రచన యందు చెప్పియున్నారు. నిడువైన కనుచూపు నీడనేయున్న యెండయట, తెలివి తక్కువ ఊహాలు-అనగా బుద్ధిమానిన చింత, పోని యూరికి తెరువట; ఇట్లే ఉదహరించుచు తీపు లోపలి తీపు (శ్రీ) వేంకటేశ్వరుని కరుణయనియు, కోరదగిన, తెలియదగిన, పొందదగిన యీ విషయమునందు తమ చూపు నిలిపి పరికించి చూచిన తెలియవచ్చుగదా యీ సుఖమనియు అనుచున్నారు.

రాగ లక్షణము :

ఈ బౌళి రాగము ప్రాచీన రక్తిరాగములలో నొకటి. దీనిని పూర్వాచార్యులు ఘనరాగ ఉత్తర పంచకమున చేర్చియున్నారు. దీనిని మాయామాళవగౌళ జన్యముగా యిప్పటి గ్రంథకర్తలు పేర్కొనియున్నారు. ఆరోహణ స రి గ ప ద స । అవరోహణ—స ని ద ప గ రి స అని యుండుటచే ఇది 51వ మేళమయిన కామవర్ధని జన్యమనియును అనవచ్చును. ఉత్తరదేశస్థుల ఇదే ఆరోహణావరోహణములు గల రాగమును 'త్రివేణి' యందురు. తాళ్ళపాకవారి రచనల యందు ఈ రాగము కొంచెము అధికముగనే కనబడుచున్నది. దీనికి సన్నిహితములగు మాయామాళవగౌళ జన్యరాగములు, ఇప్పుడు వాడుకలో లేనివి ఎన్నియో వీరి రచనల యందు ఎక్కువగా కనబడుచున్నవి.

బౌళి — త్రిపుట

చూడరెవ్వరు దీని సోద్యంబు పరికించి
చూడ జూడగ గాని సుఖమెఱగరాదు ॥పల్లవి॥

ఎడతెగని మమత వేయగరాని పెను మోపు
కడలేని యాస చీకటి దవ్వుకొనుట
నిడివైన కనుచూపు నీడనుండిన యెండ
వడ్డి చెడ్డన్ని తమ్ముకంబు వట్టి తాపంబు ॥చూడ॥

బుద్ధిమానిన చింత పోనియూరికి తెరువు
పొద్దువోవని వలపు, పొట్ట పొంకంబు
ఎద్దు బట్టిన సివం జెఱుక మాలిన ప్రియము
ఒద్దిక విహారంబు లుబ్బ గవణంబు ॥చూడ॥

తీపులోపలి తీపు తిరువేంకటేశ్వరుని
చూపు తను బొడగనని చూపులో చూపు
ఆపదలువాయు నెయ్యపు దలపులి(లో?)తలపు
రూపైన రుచిలోని రుచివివేకంబు ॥చూడ॥

11(2)–30

ప. - - గ | పా ద ప || ద సా | సా సా ||
- - చూ | డ రె - || వ్వ రు | దీ ని ||

- - స రి | గా గ రి || రి సా | సా సా ||
- - చో - | ద్యం బు - || ప రి | కిం చి ||

- - ప ద | సా స ని || ని దా | ద ప పా ||
- - చూ - | డ చూ - || డ గ | గా - ని ||

- - గ గ | ప ప ద ప || గ రి | స స రి గా ||
- - సు ఖ | మె అ గ - || రా - | దు - - - || ॥చూడ॥

చ. - - ప ద | ద ద ద ప || ప పా | పా ప గ ||
- - ఎ డ | తె గ ని - || మ ను | త వే - ||

ప ప ద | దా ద ప || ప పా | పా పా ||
య గ - | రా ని - || పె ను | మో పు ||

- - గ ప | దా సా || స ని దా | దా పా ||
- - క డ | లే ని || యా - - | స చీ ||

ప̇ ప గ | పా ద ప || గ రి | సా - - ||
క టి - | త్రవ్వ - || కొ ను | ట - - ||

- - గ గ | పా దా || స̇ స̇ రి̇ | గా̇ గా̇ ||
- - ని డి | వై న || క ను - | మా వు ||

- - స̇ రి̇ | గ̇ ప̇ గ̇ రి̇ || రి̇ సా̇ | సా̇ సా̇ ||
- - నీ డ | డ - ను౦ - || డి న | యొ౦ డ ||

- - స̇ స̇ | రి̇ స̇ స̇ ని || ద ద ప | పా పా ||
- - వ డి | చె డ ని - || త మ - | క౦ బు ||

- - గ | పా ద ప గ రి || స స రి | గా గా ||
- - వ | ట్టి - - తా - || ప౦ - - | బు - || ||చూ౦డ||

అవతారిక :

ఇందు శ్రీ వేంకట నాథుడు సృష్టియందలి సమస్త జీవులయందును తానే నిండి యున్నాడని తెలుపుటకు పోతన గారి భాగవతమున ప్రహ్లాద చరిత్ర యందు చెప్పినట్లు "ఇందు గలడందు లేడని సందేహమువలదు చక్రి సర్వోపగతుం డెందెందు వెదకి చూచిన యందందే గలడు"—అనునట్లు సామాన్యులకు సహితము భగవతీ స్వరూపము తెలియునట్లు నిత్య జీవితములో మనకు మంచి చెడ్డల యనుభవములను కలిగించుచు మనచుట్టూ తిరుగు జీవుల యన్నిటి యందును స్వామిని దర్శించి అన్నమయ్యవారు ఆనందించుచున్నారు.

బౌళి — త్రిపుట

ఎండగాని నీడగాని యేమైన గాని
కొండలరాయడే మా కుల దైవము ॥పల్లవి॥

తేలుగాని పాముగాని దేవ పట్టయిన గాని
గాలిగాని ధూళిగాని కాని యేమైనా
కాలకూట విషమైన గ్రక్కున మ్రింగిన నాటి
నీల వర్ణుడే మా నిజదైవము ॥ఎండ॥

చీమగాని దోమగాని చెలది యేమైన గాని
గాముగాని నాముగాని కాని యేమైనా
పాముల నన్నిటి మ్రింగే బలుతేజిపై నున్న
ధూమకేతువే మాకు దొర దైవము ॥ఎండ॥

పిల్లిగాని నల్లిగాని పిన్న యెలుకైన గాని
కల్లగాని పొల్లగాని కాని యేమైనా
బల్లిదుడై వేంకటాద్రిపైనున్న యాతడే మ
మ్మెల్ల కాలమును నేలే యింటి దైవము ॥ఎండ॥

ప. గా గ పా ప | పా ద దా ప || గా ప ప ప ద | పా - పా - ||
ఎం డ గా ని | నీ డ గా ని || ఏ దై - నా - | గా - ని - ||

గా ప ద స̇ ని | ద ద పా పా || గ ప గా రీ | సా - - - - ||
కొం డ ల రా - | య డె మా కు || కు ల దై వ | ము - - - - || ॥ఎండ॥

చ. ప గ గ గ ప ప | ప ద ద ద ప ప ||
తే - లు గా - ని | పా - ము గా - ని ||

ప గ గా పా | ప ద ద ప పా ||
తే నె ప ట్టై | నా - గా - ని ||

గా ప పా ద | ధ̇ స̇ స̇ సా̇ స̇ ||
గా లి గా ని | ధూ - ళి గా ని ||

సా̇ రి̇ రి̇ సా̇ | సా̇ - సా̇ - ||
కా ని యే - | మై - నా - ||

సా̇ రి̇ రి̇ గ̇ గ̇ | గ̇ రి̇ రి̇ స̇ సా̇ ||
కా ల కూ - ట | వి ష మై - నా ||

సా̇ రి̇ గ̇ గా̇ | రి̇ రి̇ స̇ స̇ సా̇ ||
గ్ర క్కు న మ్రిం | గి న నా - టి ||

సా̇ రి̇ సా̇ ని | ద పా పా - ||
నీ ల వ ర్ణు | డే - మా - ||

గ ప గా రీ | సా - సా - ||
ని జ దై వ | ము - - - || ॥ఎండ॥

అవతారిక :

నాయకుడగు శ్రీ వేంకటేశ్వరుని దూతికవచ్చి నాయకుని దర్శించి, ''పున్నమ వెన్నెలవంటిదియు, నిత్యనూతన మైనదియు, పండిన పండట్లున్న నీ వలపులును, నిండిన నీ జవ్వనమును, తీపులగు నీ మోవి తేనెలును తలచి నాధుడు నిన్నుకూడనున్నాడు'' అని విన్నవించుచున్నది.

బౌళి—రూపకం

వలచిన పతి వాడే వచ్చినదాన నే నిదె
తలపులు దలపులు తారు కాణ లెన్నడే ॥పల్లవి॥

పుచ్చ బుచ్చ బున్నమలు పోలతి నీ నవ్వులు
యిచ్చట నీపతి జూచేదిక నెన్నడే
నిచ్చ నిచ్చ గొత్తలాయ నెలత నీ జవ్వనము
మెచ్చి మెచ్చి ఆతనితో మేలమాడు టెన్నడే ।వలచిన॥

పండ పండ నట్లాయ వాడిక నీ వలపు
నిండిన పతి కౌగిట నించు టెన్నడే
వుండ నుండ నొగరాయపువిద నీ జంకెనలు
అండ నాతనికి వినయాలు సేయుటెన్నడే ॥వలచిన॥

తిన దిన దీపులాయ తెరవ నీ మోవి జున్ను
పొనిగి శ్రీ వేంకటేశు పొందు లెన్నడే
ననిచి యీతడే నేడు నయముల నిన్ను గూడె
మనికి మీ లోలోన మందలించు టెన్నడే ॥వలచిన॥

శృం : 26—99

ప. స రి గ పా ద ప గా ॥ ప గ ద ప దా ॥
వ ల చి నా - - - ॥ ప తి వా - డే ॥

గ ప దా సా రి స || స ని దా పా ద ప గ రి ||
వ చ్చి న దా - - || న - - నే - - వి దె ||

ప ద పా ద గ పా || ప ద పా ద గ పా ||
త ల పు - - లు || త ల పు - - లు ||

గ ప ద ప గా || గ రి రీ రి సా - ||
తా రు కా - ణ || లె - - న్న డో - || ||వలచిన||

చ. స రి గా గా || గ ప దా దా || గ ప ద ప గ రి || సా రి గా - ||
పు చ్చ పు చ్చ || పు న్న మ లు || పొ ల తి - నీ - || న వ్వు లు - ||

గ ప దా సా || స ని దా ని ద పా || పా ద ప గ రి గా || పా - - - - ||
యి చ్చ ట నీ || ప - తి చూ - చే || ది క - నె - న్న || డే - - - - ||

ప గ పా దా || స స సా - రి గా || గ ప గ రి సా || స ని ప దా సా ||
ని చ్చ ని చ్చ || కొ త్త లా - - య || నె ల త - నీ || జ - వ్వ న ము ||

ప ద స రి గ రి సా || స రి స ని ద ప దా ||
మె చ్చి మె - - - చ్చి || ఆ - త - ని - తో ||

గ ప ప ద ని ద ద ప || గ ప ద ప గ రి సా ||
మే ల మా - - - డు - || కొ - - - న్న - డే || ||వలచిన||

అవతారిక :

"నీవు ఏమిచేసినా, ఏమిచెప్పినా, తిట్టినా దీవించినా, నా మనసునందు నాకు బాధ ఇంతైనను కలుగదు. నీవు నా పతివి. నీవేమి అనుటకైనను చెల్లును. కాని నీవు ప్రేమతో తెచ్చుకొన్న నా సవతులు ఎంత తియ్యగా తేనె లొలుకబోయుచు ఏమియన్నను, మర్మములు నాటి, వారి పలుకులు బాధ కలిగించుచున్నవి. నా సవతుల నయగారాలు నాకు ఈటె పోటుల వలె నున్నవి. నా సవతులముందు నీ వేమియు చేయవలదు," అని మానవతియు, స్వీయయునగు నాయిక, నాయకుడగు శ్రీ వేంకటేశ్వరుని వేడుకొనుచున్నది.

బౌళి—రూపకం

నే నెంత చిన్నదైనా నీకే సులభము గాని
పూని నా సరివారికి బొడవే సుమ్మీ ॥పల్లవి॥

యిచ్చకపు పతివి నీ వే మన్నా నితవే నాకు
కొచ్చి కొచ్చి తిట్టి నాను కోపమున్నదా
తెచ్చుకొన్న నీ సతులు తేనె మాటాడినాను
మచ్చరములై పెరిగి మర్మములు నాటురా ॥నేనెంత॥

నీటున ప్రాణవిభుడ నీవేమి సేసినా
వాటమై మొక్కుదు గాక వాసి వట్టేనా
పాటకపు సవతులు నయగారాలు సేసినా
యీటెల పోట్లే కాక యింత కోపేనా ॥నేనెంత॥

చేరినన్ను నేలినట్టి శ్రీ వేంకటేశ నీవు
యేరీతి నుండినాను యెర వున్నదా
సారెకు నీవు ముట్టిన సవతులు వద్దనున్నా
నీరసమె రేగు గాని యీయకోలు గాదురా ॥నేనెంత॥

రేకు : 17-213

ప. - గ పా దా || సా స ని ద ప ద ||
- నే నెం త || చి న్న - నై - న ||

- గ ప ద స ని ద ప || గ ప ద ప గ ప గ రి సా ||
- నీ కే - - - సు ల || భ - ము - గా - - - ని ||

- స రి గా గ రి || గ ప పా ద ప గ ప ||
- పూ - ని నా - || స రి వా - - రి కి ||

- ప ద స రి గ రి స ని దా || పా ద ప గ ప గ రి స రి ||
- పో ద వే - - - - - - - || సు - - - - - - మ్మి - || ||నేనెంత||

చ. - ప ద ప దా || ద ద ప గ పా పా ద ప గ రి ||
- యి చ్చు క పు || ప - తి - వి నీ - - - - ||

స స రి గా గ రి || గ ప ద సా రి స ని ద పా ||
- వే - మ న్నా - || ని త వే నా - - - - కు ||

- గ ప ప దా || పా ద ప గ ప గ రి స || - స రి గ రి గ || పా - - - - ||
- కొ చ్చి కొ చ్చి || తి ట్టి - నా - - - ను || - కో ప ము - న్న || దా - - - - ||

- గ ప ద సా || సా స రి గ రి గా ||
- తె చ్చు కొ న్న || నీ - - స తు లు ||

- గ ప గ రి సా || స ని ప ద సా స ||
- తే - నె ల మా || టా - - డి నా ను ||

\- సం రిం సం రీ̣ || సం ని ప ద సం సా ||
\- మ చ్చ ర ము || తై - - పె రి గి ||

\- ప ద సం రిం గ రిం సం ని దా || పా ద ప గ ప గ రి స రి ||
\- మ - ర్మ - ము - - - లు || నా - - టు - - - రా - ||

\- గ పా దా || షా సం ని ద ప ద ||
\- నే నెం త || చి న్న - - నై నా || ||నేనెంత||

అవతారిక :

స్వామిని తేరుపై నుంచి మేళతాళములతోను, ఆటపాటలతోను రథోత్సవములను దేవాలయము లన్నిటి యందును చేయుట ఒక ప్రాచీనమగు ఆచారము. స్వామిని పరివేష్టించి కొలిచియుండెడి భక్తులు ఆ వైభవమును కొనియాడుచు గానము చేయుచుండుటయు వాడుక. ఇది అటువంటి సందర్భములలో అన్నమయ్యవారు పాడిన రచన కావచ్చును.

బౌళి—ఝంపె

దేవ దేవోత్తముని తిరుతేరు
దేవతలు గొలువగా తిరు తేరు ॥పల్లవి॥

తిరువీధు లేగీని తిరుతేరు
తిరుపు గొన్నట్లాను తిరుతేరు
తెరలించె దనుజుల దిరుతేరు
తిరిగె దిక్కులనెల్ల తిరుతేరు ॥దేవ॥

ధిక్కరించీ మోతల దిరుతేరు
దిక్కరి కుంభా లదర దిరుతేరు
తిక్కు ముత్తేల కుచ్చుల తిరుతేరు
తెక్కుల బ్రతాపించీ తిరుతేరు ॥దేవ॥

తిరిచె గలకలెల్ల దిరుతేరు
ధీర గరుడవాహపు దిరుతేరు
చేరి యలమేలుమంగతో శ్రీ వేంకటేశ్వరుని
తీరున నెలకొన్నట్టి తిరుతేరు ॥దేవ॥

అ : 11(1)–24

ప. ప గ గ గ ప | పా ప ప ద | ప ద ద స ని | ద ప ద గా ||
దే - వ దే - | వో త్త ము ని | తి రు తే - - | రు - - - ||

గా ప ప ద | ప ద ప గ ప | గ రి రి స | సా - - - ||
దే వ త లు | కొ లు వ గా - | తి రు తే - | రు - - - || ||దేవ||

చ. ప గ పా ప | పా ద ప ద | ప ద ద సా | సా - - - ||
తి రు వీ ధు | లే గి - ని | తి రు తే - | రు - - - ||

స స రి గ ప | గా రి స | స రి రి స | సా - - - - ||
తి రు పు గో - | న్న ట్లా ను | తి రు తే - | రు - - - - ||

ప ద సా స | స రి స ని ద | ప ద పా - | ద ప ద గా ||
తె ర లిం చె | ద ను జు ల ను | తి రు తే - | రు - - - ||

ప గ ప దా | స ని ద ప ప | గ ప గ రి | సా - - - ||
తి రి గె ది | క్కు ల నె - ల్ల | తి రు తే - | రు - - - || ||దేవ||

అవతారిక :

ఈ పదము నందలి నాయిక ప్రౌఢ. ఈమె నాథుని చేతలకు యిష్ట పడిన దైనను తన చెలితో "నాథుడు నన్ను ఆశలతో బెట్టి కొంత ప్రొద్దు, నాకు బాసలు చేసి కొంత ప్రొద్దు పోగొట్టుచున్నాడు. ఈసు దీర నన్ను మన్నించకున్నాడు. ఇట్లే నా వయసు పోవునో యేమో? నా మోమును చూచుచు మొక్కులాడుచు కొంత ప్రొద్దు జరపుచున్నాడే ! ప్రణయ కలహపు మాటలు కొన్నిటితో ప్రొద్దు పోగొట్టి తెల్లవార్చుచున్నాడే ? శ్రీ వేంకటేశ్వరుని చేతలను ఎవరికి చెప్పుకొందునే? నా సంతోష మెట్టిదేరునే? గతమునందలి కూటములు తలచుకొని తనిసితిని. ఇక తాళిమి తప్పి వచ్చెడి సంతోషములు ఎన్నడో కదా?'' అని చెప్పుకొనుచున్నది.

మేచ బౌళి—త్రిపుట

తనిసితి నన్నిటాను తాలిమే మేలిమాయ
యెనసిన సంతసము లిక నెన్నడే ॥పల్లవి॥

ఆసలనే కొంతవద్దు అంగమంటి కొంతవొద్దు
బాసజేసి కొంతవొద్దు భ్రమయించెను
వాసికి సరసమాడ వయసు వోయీనేమో
యీసు దీర మన్నించే దిక నెన్నడే ॥తనిసితి॥

మోము చూపి కొంత వొద్దు మొక్కులాడి కొంతవొద్దు
నాముదేర నవ్వి కొంత నాలి సేసెను
ఆమని గుంటెన మాట లాడగానే తెల్లవారె
యీ మేర నన్నుగూడే దిక నెన్నడే ॥తనిసితి॥

చేయి వేసి కొంత వొద్దు సేసవెట్టి కొంతవొద్దు
యీ యెడ గాగిట గూడె నీ పొద్దు
పాయపు శ్రీ వేంకటాద్రిపతి కింతా సెలవాయ
యే యెడ జొక్కుదు గాక యిక నెన్నడే ॥తనిసితి॥

శ్లో : 27—441

ప.　- - ప ద | సా - ని దా || ప ద ని ద ప గ | పా పా ||
- - త ని | సి - - తి || న - - న్ని - - | టా ను ||

- - గ | పా - ద ని ద ప || గా - ప ద ప | గ రి సా ||
- - తా | లి - - - మే - || మే - లి - - | సూ - య ||

- - ప ద | సా స రి గ రి || గా పా ద ప | గ రి స రి ||
- - యె న | సి - - న - || సు త - - | స - ము - ||

గా గ ప | దా స ని దా || పా - | - - - - ||
- లి క | నె - - న్న || దే - | - - - - ||　||తనిసితి||

చ.　- - ద | ద ద దా || ప ద ప గ ప గ | గ రి రి సా ||
- - ఆ | స ల నే || కొం - - త - - | వ - - ద్దు ||

- - ప ధ | సా స రి || గ రి గా - | పా పా ||
- - అం - | గ మం టి || కొం - త - | వ ద్దు ||

- - ద | దా దా || ప ద ని ద ప గ | ప ద గా పా ||
- - బా | స జే || సి - - కొం - - | త - - వో ||

పా ప ద | సా స ని ద || ద ని దా | పా - - ||
ద్దు భ్ర మ | యు - - చె || ను - - | - - - ||

- - ప ద | స స రి గ రి || స రి గా ప గ | గ రి రీ సా ||
- - ఛా - | సి - - కి - || స ర స - - | మా - - డ ||

సా స రి | సా స ని దా || పా ద ప ద గ | పా - ద సా ||
- వ య | సు వో - - || యీ - - - - | నే - - మో ||

- - స రి | గ ప గ రి సా || సా సా రి గ రి స | స ని దా ప ద గా పా ||
- - యీ - | సు - - - దీ || ర - - - - - | మ - - న్నిం - - చే ||

- - గ ప | ద స స ని దా || పా ద ని ద ప గ రి | స రి స రి గా ||
- - ది క | నె - న్న - - || - - - - - - - - | జే - - - చే || ||తనిసితి||

అవతారిక :

"జానెడు పొట్టను నింపుకొనుటకు పడరాని పాట్లు మానవులు పడుచున్నారు కదా! ఇతరులు మేలు చూచి ఓర్వలేకుండుట, పరులకు కష్టములు కలిగించు పనులు చేయుట, తాను చదివిన చదువుల యందలి మంచిని యితరులకు చెప్పకుండుట, ఆశలకు లోనైన మనసుతో చవుల వెంబడి పడి తిరుగుట, భగవంతుని సేవలకు వినియోగపడని ధనములను సంపాదించి విర్రవీగుట, శ్రీ వేంకటేశ్వరుని కొలువునకు పోజాలక తెలివిమాలిన త్రోవలను పోవు దొరతనములు కలుగుట–ఇవి యన్నియు దేహధారులకు పొట్ట నింపుట కొరకే గాని, భవబంధములు తొలగించు కొనుటకు కావు" అని అయ్యవారు ఉదర పోషణార్థమై సంచరించు మానవులనుద్దేశించి పరిత పించుచున్నారు.

రాగ లక్షణము :

గుండక్రియ ప్రాచీన రాగములలో నొకటి. ఇది యిప్పటి వాడుక ప్రకారము 15వ మేళమగు మాయా మాళవగౌళ జన్యము. అవరోహణము నందు స ద ని ప ద మ ప మ గ రి స — ఆరోహణము నందు సంపూర్ణము కలిగి యీ రాగమును పూర్వాచార్యులు ప్రథమ యామమున గానము చేయదగినదని చెప్పియున్నారు. అన్నమయ్యవారి తరువాత, మేళకర్తలు పుట్టి సంపూర్ణ సంపూర్ణమగు మాయా మాళవగౌళ ప్రచారమునకు వచ్చి, వక్ర సంపూర్ణమగు యీ రాగము మరుగునపడిన దేమోనని తోచుచున్నది. ఇందు ఇటీవలి వారివి ఒకటి రెండు రచనలు తప్ప కానవచ్చుట లేదు. ఇది అయ్యవారి కాలమున ఎక్కువగా ప్రచారము నందున్నట్లు తోచుచున్నది. ఇందు తాళ్లపాక వారి రచన లెన్నియో గలవు.

గుండక్రియ — ఝంపె

కడుపెంత తా గుడుచు కుడుపెంత దీనికై
పడని పాట్ల నెల్ల పడి పొరల నేలా ? ॥పల్లవి॥

పరుల మనసునకు నాపదలు గలుగగ జేయు
పరితాపకరమైన బ్రతు కేలా ?
సొరిది నితరుల మేలు చూచి సైపగలేక
తిరుగుచుండేటి కష్టదేహ మిది యేలా ? ॥కడు॥

యెడిరి కెప్పుడు జేము హితమెల్లదన దనుచు
చదివి చెప్పని యట్టి చదువేలా ?
పొది గొన్న యాసలో బుంగుడై సతతంబు
సదమదంబై పడయు చవులు దరకేలా ? ॥కడు॥

శ్రీ వేంకటేశ్వరుని సేవారతికి గాక
జీవన భ్రాంతి బడు సిరులేలా ?
దేవోత్తముని నాత్మదెలియ నొల్లక పెక్కు
త్రోవ లేగిన దేహి దొరతనం బేలా ? ॥కడు॥

అ. 5–205

ప. స రి మా మ । పా ప ప మ ॥ ప ని సా స̇ । రీ̇ రి̇ స̇ ని ॥
క డు పెం త । దా గు డు చు ॥ కు డు పెం త । దీ ని కై - ॥

ప ని స̇ స̇ ని । ప ద పా మ ॥ ప ద ప ప మ । గ రి సా - ॥
ప డ ని పా - । టు ల నె ల్ల ॥ ప డి పొ ర ల । నే - లా - ॥ ॥కడు॥

చ. మ మ ప ప ద । ద ప ప ప మ ॥ మ మ ప ప ద । ద ప ప ప మ ॥
ప రు ల మ న । సు న కు నా - ॥ ప ద లు క లు । గ గ జే - య ॥

ప ద పా ని । స̇ ని స̇ స̇ స̇ ॥ స̇ స̇ స̇ రి̇ రి̇ । రి̇ స̇ సా̇ - ॥
ప రి తా ప । క ర మై - న ॥ బ్ర తు కే - । లా - - - ॥

స̇ స̇ రి̇ మ̇ గ̇ । రి̇ రి̇ స̇ స̇ స̇ ॥ స̇ స̇ రి̇ మ̇ గ̇ । రి̇ రి̇ స̇ స̇ స̇ ॥
సొ రి ది ని త । రు ల మే - లు ॥ సూ - చి సై - । ప గ లే - ని ॥

ప ప ని సా । స̇ రి̇ స̇ స̇ ని ॥ ప ద ప మ గ । రి రి సా - ॥
తి రు గు చుం । డె డి క - ష్ట ॥ దే - హ ము ది । యే - లా - ॥ ॥కడు॥

అవతారిక :

జగత్తంతయు దేవదేవుని మాయామయమైనది, ఇది వట్టి బూటకము నాటకము శరీరమునందలి జీవునికి కోటి విద్యలు కూటికొరకు మాత్రమే, ధనసంపాదనలు భోగములకు మాత్రమే, చదివిన చదువులలో తానెవరో తెలిసిన ఘనునికి వేంకటనాథుని మాయలు లీలలుగానే తోచుననియు హరిదాసులు కందురనియు అయ్యవారు చెప్పుచున్నారు.

గుండక్రియ — ఆది

నాటక మింతా నవ్వులకే
పూటకు బూటకు బయలై పోవు ||పల్లవి||

కోటి విద్యలును గూటి కొరకె పో
చాటున మెలగేటి శరీరికి
తేటల నాకలి దీరిన పిమ్మట
పాటుకు బాటే బయలై పోవు ||నాటక||

మెఱసేటి దెల్లా మెఱుతల కొరకే
చెఱల దేహముల జీవునికి
ఆఱు మగవుల సుఖమందిన పిమ్మట
మెఱుగుకు మెఱుగే మొయిలై పోవు ||నాటక||

అన్ని చదువులును నాతని కొరకే
సన్నెరిగిన సుజ్ఞానికిని
యిన్నిట శ్రీ వేంకటేశు దాసునికి
వెన్నెల మాయలు విడివడి పోవు ||నాటక||

ప. ప మ ప ని సా సా | స̇ ని స̇ రి̇ | సా - - ||
నా - ట క మం తా | న - వ్వు ల | కే - - ||

స̇ రి̇ మ̇ గ̇ రి̇ రి̇ స̇ ని | స ని ప ద | ప మ పా ||
పూ - ట కు బూ - ట కు | పొ - ల్లయి | పో - వు || ||నాటక||

చ. పా ద ద ప ప ప మ | పా ద ద | ప ప ప మ ||
కో టి వి - ద్య లు ను | గూ టి కో | అ కె పో - ||

మ ప ద ద ప మ గ రి | రి మా మ | పా - - ||
చా - టు న మె ల గే టి | శ రీ రి | కి - - ||

ప మ ప ప ని ని స̇ స̇ | రీ̇ రి̇ మ̇ | గా̇ రి̇ రి̇ ||
తే - ట ల నా - క లి | దీ రి న | పి మ్మ ట ||

స̇ రి̇ స̇ ని ప ని సా | ప ద ప మ | గ రి మా ||
పా - టు కు పా - టే | బ య లై - | పో - వు || ||నాటక||

అవతారిక :

ఇందలి నాయిక పరకీయ. జాణ. ఈమెకు జూద మాడు నేర్పుకలదు. తనను చేర లంతేసి కన్నులతో నాయకుడగు శ్రీ వేంకటేశ్వరుడు చెంగలించు చున్నాడట. తనను జూద మాడుటకు పిలువగా భయస్తురాలివలె "అత్త మామలు గల వారము. వట్టి పందెములు వద్దు. రేఖ రేఖ వేయగలిగితే ఆడవచ్చు" అంటుంది. ఈమెకు తన గెలుపునందెంత నమ్మక మున్నదో "సత్యభామతో నాడి నీ వోడి ఆమె పాదములకు నీవు మ్రొక్కితివి. అట్లే ఓడినచో నాకును మ్రొక్కవలెను సుమా! మేము పేదవారము. మావంటి మీద సొమ్ములుండ నియ్యవా, పోనీతే నీవు గెలిచినచో నా పాదములంటి బంగారు మట్టెలు తీసుకో" అనుచున్న యీామె ఎంత పేదరాలో తెలియుచున్నది గదా! శ్రీ వేంకటపతి ఈమెను కూడినదట ఇకచాలు. కర్పూర తాంబూలమిచ్చి పంపవయ్యా" అని ఈ ఖండిత పలుకుచున్నదని అయ్యవారు చెప్పుచున్నారు.

రాగ లక్షణము :

సావేరి పూర్వ ప్రసిద్ధములగు రక్తిరాగములలో నొకటి. ఇది మేళకర్తల ఆవిర్భావ మునకు ముందునుండియు వాడుక యందున్న రక్తిరాగము ఐనను ఇప్పటి వాడుక ప్రకారము 15వ మేళమగు మాయామాళవగౌళ జన్యముగా చెప్పుకొనుచున్నాము. స రి మ ప ద స । స ని ద ప మ గ రి స అనునవి ఆరోహ ణావరోహణములు. తారస్థాయి యందు స రి ప మ గ రి సా అను ప్రయోగము గలదా యనియు, స ని స, మ గ మ అనుప్రయోగ ములు కలవా అనియు, విద్వాంసుల మధ్య వాదోపవాదములు గలవు. కాని యిప్పుడు లభ్యమగుచున్న రచనలలో, ప్రాచీనములగు క్షేత్రజ్ఞులవారి పదములలో ఇట్టి ప్రయోగములు గలవు. కనుక వాటిని పాటించినచో తప్పేమియు లేదు. ఆరోహ ణావరోహణములపై ఆధార పడక రాగచ్ఛాయలను కనుక వరికాదులను తెలిసి పాడుకొనదగిన అఠాణా, ఆహిరి, సైంధవి, హుసేని వంటి రాగములలో నిదియొకటి యని తెలుసుకొనినచో ఇట్టి వాదోపవాదములకు తావుండదు.

సావేరి — త్రిపుట

ఊరకే పోనియ్యరా నన్నుద్దండాన
చేర లంతేసి కన్ను జెంగలించే విప్పుడు ॥పల్లవి॥

టూదమూడ బిలిచేవు చూపులనే జంకించేవు
పేద వారి మేన సొమ్ము పెట్ట నియ్యవా !
కేదమున నోడి గెలిచితి నంటూ నా
పాద మంటి తీసుకోరా బంగారు మట్టెలు ॥ఊర కే॥

నెత్తమూడ బిలిచేవు నెఱ రాచె నంటూను
అత్తమామ గల వార మదేమిరా !
ఒత్తి విన్న వించ లేము ఓడితేరు నీకు నాకు
రిత్తమాట వద్దు రేఖ రేఖ పందెమూ ! ॥ఊర కే॥

సొక్కటాలు నిన్న నాడి సోలి సత్యభామకు
మ్రొక్కితివి నేడు నాకు మ్రొక్కవలెగా !
చక్కని వేంకటపతిస్వామి నన్నుం గూడితివి
మొక్కెద కర్పూర తాంబూల మీరా చాలును ॥ఊర కే॥

శ్రృం : 4-163

ప. - - ప ద | పా పా - మ || గా రి | స రి ప మ గ రి ||
- - ఊ - | ర కే - - || పో - | ని - - - - య్య ||

సా - | స స ని ధ ధా || సా స రి | మా ప మ గ స ||
రా - | న - - - న్న || - ఉ - | ద్దం డా - - - ||

రి ప మ | దా సా || సా స రి | గ స రి రి ||
న చే - | ర లం || తే - - | సి - క ను ||

రి స రి | సా స ని ద ద || మ ప దా | ప మ గ రి సా - రి || మా
ల జెం - | గ లిం - - - || చే - - | వి - - - పు - - || డు ॥ఊర కే॥

చ. - స రి | మా గా || స రి గ స | రీ సా ||
- పొ క్కు | టా ల || ని - న్న - | నా డి ||

- స రి | స ని ధా || స రి గ స | రీ రీ ||
- సో లి | స - త్య || భా - - - | మ కు ||

స రి ప మ గ | రి రి సా || - - స రి | మా పా - మ ||
మ్రొ - - - - | క్కి తి వి || - - నే - | డు నా - - ||

ద ప ప మ | గా రీ || పా మ దా - | పా - - ||
కు - - - | మ్రొ క్క || వ - లె - | గా - - ||

- - ప మ | దా సా || సా - | స ని పా దా ||
- - చ - | క్క ని || వేం - | క - - ట ||

ప దా | సా - రీ గా || స రి ప మ గా | రి రి స స ||
ప తి | స్వా - - మి || న - న్ను - - | గూ - డి తి ||

సా ప ద | స రి గా రీ || సా - | స ని పా దా ||
వి మ్రొ - | క్కె - - ద || క - | ర్యా - - ర ||

పాం ద మ | గ స రీ || సా స ని | ధా స రి || ప మ
తాం - - | బూ - ల || మీ - - | ర చా - || లు ను ||ఊర కే||

అవతారిక :

ఇందు నారాయణుడగు శ్రీ వేంకటేశ్వరుని మోహిని యవతారపు లీలలను చెప్పుకొనుచు అయ్యవారు, "లక్షిమమ్మ యగు అలమేలుమంగదేవి సౌందర్య, సౌకుమార్య, సౌభాగ్య లక్షణములను చూచి అట్టివి తనకును అనుభవమునకు వచ్చుటకు, స్వామి యీ అవతారము నెత్తినాడో, లేక ఆమెతో తాదాత్మ్యతను పొందుటకు మోహినియైనాడేమో, ఆమెకు సఖియై కలిసిమెలసి యుండుటకు యిట్టి రూపు ధరించినాడేమో! పాపము, ఆతనికి ఆ యవతారము నందు పతి దొరకనే లేదు గనుకనే ఆ సౌందర్య, సౌకుమార్యముల నక్లే యుంచుకొని తిరుమల యందు శ్రీ వేంకటేశ్వరుడై వెలసి యున్నాడు." అని అలమేలుమంగా నాథుడగు దేవుని రూపును, అమ్మవారి సౌందర్యమును హృద్యంగముగా కొనియాడుచున్నారు అయ్యవారు. ఇట్లగుట దోసముగాదనియు అన్యోన్యత గలిగిన సతీపతులకు, ఇట్టి భావములు చేతలు లోక సామాన్యములేనని అయ్యవారు చెప్పుచున్నారు.

సావేరి—త్రిపుట

అందుకేమి దోసమా అయితే నేమి
కందువై లోకములోన గలదే కాదా ॥పల్లవి॥

వలచి యిందిరాదేవి వన్నెలు జక్కదనాలు
తలపులో నే పొద్దూ దలపోయగా
సలిగె తోడుత నాపె సారూప్య మందినట్టు
నలువై గోవిందుడే నారాయణి యాయను ॥అందు॥

బాలకియై లక్షిమమ్మ పైపై సిగ్గువడగా
తేలించి యాపె మనసు తెలియ బూని
చాలా వేడుక నాకె సకియ యుండిసటు
ఆలికిగా భువన మోహనరూప యాయను ॥అందు॥

యెడయ కింతులలో మేలెల్లా దెలియబూని
కడగి యాడురూపము గైకొని చూచి
బడినె తనకు నెందూ బతిలేనివాడు గాన
కడ గోవిందుడే శ్రీ వెంకటనాథు డాయను ॥అందు॥

శృం : 16(2)—119

(ఇది తాళ్ళపాక చిన తిరుమలాచార్యులవారి రచన)

అ. - - ప ద | పా - మ గ స || రి - | స ని ధ ధా ||
- - అం - | దు - - కే - || మి - | దో - - స ||

సా - | స రి మా || మా - | ప మ గ రి స రి మ ప ||
మా - | అ యి తే || నే - | మి - - - - - - - ||

దా మ ప | ద రి సా || స రి స రి మా | గ రి సా ||
- కం - | దు - వై || లో - - - - | క ము లో ||

సా రి స ని ప ద | మ ప ద రి || సా - | ని ద ప మ గ రి స రి || మా
న - - - - - | గ ల దే - || కా - | దా - - - - - - - || - ||అందు||

చ. - - స రి | మా మా ప మ గ రి || స రి గ రి | రి ప మ గ రి సా ||
- - యె డ | య కిం - - - - || తు - ల - | లో - - - - - ||

- రి మా - | పా ద ప ప మ || స రి మ మ ద ని | ద మ గ రి ||
- మే - - | తెల్లా - - - || దె - లి . - - | య - బూ - ||

సా స రి | గ స రీ || - సా స ని ప | దా సా ||
ని క డ | గి - యా || - దు రూం - - | ప ము ||

- - ప ద | స రి స రి మా || మా ప మ గ రి మ | పా - - ||
- - గై - | కొ - - - ని || చూ - - - - - | చి - - ||

- - స రి | మా మా ప మ గ రి || స రి గ రి | రి ప మ గ రి సా ||
- - బ డి | నె త - - - - || న - కు - | నెం - - - - దూ ||

- - రి మ | పా ద ప ప మ || స రి మ ప ద ని | ద మ పా ||
- - ప తి | లే ని - - - || వా - డు - - - | గా - న ||

- - మ ప | ద రి సా || స రి స రి మా | గ రి సా ||
- - క డ | గో - విం || దు - డే - - | శ్రీ - వెం ||

సా రి స ని ప ద | మ ప ద రి || సా - | ని ద ప మ గ రి స రి || మా
క - - ట - - | నా - ధు - || డా - | య - - - - - - - - || ను ||౨ందు||

అవతారిక :

లక్ష్మీనారాయణులగు నాయికా నాయకులను, వారియందు గల సామ్య సౌందర్యములను వర్ణించుచు అన్నమయ్యవారు, "నీలవర్ణుడవు నీవు నీలకుంతలి ఆమె. పీతాంబరుడవు నీవు. బంగరుమేని చాయ ఆమె. పాలసముద్రము నందు నీ వుండునది. ఆమె ఆ సముద్రమునకు బిడ్డ వావులు వరుసలు, వన్నెలు చిన్నెలు అన్నియు మీకు తగియున్నవి. కల్యాణయోగమును లక్ష్మీనారాయణయు సిద్ధికల్గుచున్నవి. శీఘ్రమున మాకు శోభనతాంబూలము లియ్యరాదా" అని అమ్మవారిని, స్వామివారిని మేలము లాడుచున్నారు.

రాగ లక్షము :

గౌళఘనరాగ పూర్వపంచకము నందు రెండవది. ఇది ప్రాచీన రాగములలో నొకటి. ఇందల స్వరసముదాయము శృంగార పదములకు ఒదుగునట్లు నప్పించుట అతి కష్టము. మధ్యమ, దురితకాలములలో తప్ప, యీ రాగమును నేడు మనము వినుచుండుట లేదు. అభినయ ప్రధానములగు పదములు ఇందు విళంబకాలమున పాడినచో ఎట్లుండునో! ఇట్టి సృష్టిచేసిన తాళ్ళపాక వారికి జేజేలు!

స రి గ మ రి మ ప ని స : ఆరోహణ

సని ప మ రి గ మ రి స : అవరోహణ

ఇది యిప్పటి వాడుక ప్రకారము 15వ మేళకర్త మాయామాళవగౌళ జన్యము.

గౌళ—రూపకం

ఎట్టు గూడె జెండ్లి యోగ మిద్దరికి నీవేళ
అట్టు లక్ష్మీనారాయణ యోగము ॥పల్లవి॥

నెలత కమలవాసి నీవు కమలాక్షుడవు
పొలతి నీకు గూడె పొంతనాలు
వలుద చక్రవాకాలు వనితకు చాలు నీకు
ఘొలమి చక్రాయుధుడ విద్దరికి దగును ॥ఎట్టు॥

తరుణి నీలకుంతలి (ల) తగునీల వర్ణుడవు
సరుస మీకే తగు సమ్మంధము
నిరతి హేమ వర్ణకె నీవు పీతాంబరుడవు
సరవి నిద్దరి కొక్క జాతియ్యము ॥ఎట్టు॥

పాలవెల్లి బుట్టె నాకె పాలవెల్లి యిల్లు నీకు
మేలు మేలు యిద్దరికి మేనవావి
యీా లీల (శ్రీ) వేంకటేశ యింతి నీవు గూడితివి
సోలి మాకు బెట్టరాదా సోబన విడేలు ॥ఎట్టు॥

శృం : 26-201

ప. స స ని స రి స రీ || సా స ని పా - ని ప మ మా ||
ఎ ట్టు గూ - - - డె || బెం డ్లి - యో - - గ - - ||

రి మ ప ని స ని పా మ గ మా || రీ గ మ రి రి సా ||
మి - ద్ద - రి - - కి - - || నీ - - వే - శ ||

స స ని ఫా ని స రి స || రీ ప మ గ మ రి రి ||
అ ట్టె - ల క్ష్మీ - - - || నా రా - - - - య ణ ||

మ ప ని స రీ - - || స ని ప మ రి స రి మ ప ని ||
యో - - - - - - - || గ - - - ము - - - - - - || ||ఎట్టు||

చ. మ మ ప ని ప మ మ గ మా || రి గ మ గ రి రి సా ||
పా ల వె - - - ల్లి - - || బు - ట్టె - నా - కె ||

స ని పా ని స రి స రీ || ప మ గ మ రి రి సా ||
పా - ల వె - - - ల్లి || ఇ - ల్లు - నీ - కు ||

స రి మా పా || ప ని స̇ రి̇ ని స̇ పా ||
మే లు మే లు || యి ద్ద రి - - - కి ||

మ ప ని ప ప మ గ మ రి మ || పా - - - - ||
మే - న - వా - - - - - || ని - - - - ||

ప మ పా పా స̇ ని సా || ని స̇ రి̇ స రి̇ రి̇ సా ||
యీ - లి ల - - (శ్రీ) || వేం - క - టే - శ ||

ప మ గ మ రి̇ గ మా రీ || రి̇ స ని ప ని స రీ సా ||
యిం - తి - నీ - - వు || గూ - - - డి - తి వి ||

స̇ రి̇ స̇ ని ప ని స̇ రి̇ స̇ ని పా || మ ప ని ప ప మ గ మ రీ ||
సో - లి - మా - - - కు - - || పె - ట్టి - రా - - - దా ||

స రి స ని̣ ప̣ ని̣ స రి స ని̣ స రి || ప మ గ మ రి స రి మా ప నీ ||
సో - భ - న - - - - - - - || వి - - - - - డే - లు - || ||ఎట్టు||

అవతారిక :

జ్ఞాణయగు నాయిక నుద్దేశించి ఆమె చెలి, "నయములు కలుగుట ప్రియములు కలుగుట, మొగమొగములు చూచుకొనుట, తగవులు నెరపుకొనుట, వంటివి ఎన్ని చేసినను ఇవి యన్నియు నాయకుడగు శ్రీ వేంకటేశ్వరునికి మోహమును పెంచుటకే కదా! ఆనందము, పొలయుక తీరినవెనుక పెంపొందును కదే. అందుకే కదా విభుడు నీ యింట నెలకొన్నాడు. సరసముల సరసములెరిగిన దీనవు సుమా నీవు" యని చెప్పుకొనుచున్నది.

గౌళ-రూపకం

ఇందుకేనా విభుడు నీ యింట నెలకొన్నాడు
కందు వెలుగుదువు యీ కత నీవే నేర్తువే ॥పల్లవి॥

నయమెంత గలిగినా నవుపులకే మేలు
ప్రియమెంత గలిగినా పెనపులకే మేలు
జయమెంత గలిగినా చనవులకే మేలు
క్రియ లెఱుగుదువు యీ కీలు నీవే నేర్తువే ॥ఇందుకే॥

మొగమెంత చూచినా మొహానకే మూలము
తగవెంత నెరపినా తగులుకే మూలము
నగవెంత గలిగినాను నమ్మికలకు మూలము
పగ లెరుగుదువు యీ పాడి నీవే నేర్తువే ॥ఇందుకే॥

వూడిగ మెంతసేసినా వొద్దికలకే దాపు
వేడుకెంత నిలిపినా విఱ్ఱవీగుటకే చాపు
కూడితి విన్ని చందాల కోరిక శ్రీ వేంకటేశు
జాడెఱుగుదువు సరసము సరసము నీవే నేర్తువు ॥ఇందుకే॥

శ్లో : 27-126

ప.　ప మ మ గ మా రీ || రి గ మా రి సా స ని ||
ఇం దు కే - - కా || నె - ల కొ న్నా డు - ||

స రి స ని సా || స ని ధా ని స రి స రీ ||
వి భు డు నీ - || యిం - ట నె - ల - కొ ||

ప మ గ మ రీ సా || రి మ పా స ని ప మ ||
న్నా - - - - డు || కం దు వె రు - గు దు ||

ప ని సా స ని సా రి స || ప ని స రి స ని పా మ ||
వు - - యీా - - క త || నీ - - - - - వే - ||

రి గ మా రి రి సా ||
నే - - ర్తు - వే ||　　||ఇందుకేకా||

చ.　రి స రీ రీ || రి స ని ధ నీ సా || ధ ని స రి ప మ గ మ రీ ||
న య మెం త || గ - లి - గి నా || న - ను - పు - ల - కే ||

రి స నీ సా సా || స రి మా పా || పా ని పా మా ||
మే - - లు - || ప్రి య మెం త || గ లి - గి నా ||

రి మ ప ని ప మ గ మ రీ || రి స నీ సా - - ||
పె - న - పు - ల - కే || మే - - లు - - ||

రి మ పా నీ || స స ని స రి రి స సా ||
జ య మెం త || గ లి - గి - నా - - ||

రి గ మా రి రి స స || రి స ని ప ని స రీ సా ||
చ - న వు ల కే - || మే - - - - - - లు ||

రి గ మా రి రి స స || రి స ని ప ని స రి స రీ ||
క్రి - య తె లు గు దు || వు - - - యా - - - - ||

ప ని సా రి ని స ని పా ప మ || ప మ గ మ రి రి సా ||
కీ - లు - - నీ - - షే - || నే - - - ర్తు - వే || ||ఇం దు

అవతారిక :

ఇందు నాయిక స్వాధీనపతిక, ప్రౌఢ. నాథుని చిత్తమును తనయందు నిలుపుకొను నేర్పరితనమామెకు కలదు. నాయకుడగు శ్రీ వేంకటేశ్వరునితో "నీకు వలపిన విధము లన్నియు నేర్చినది సుమా మా అలివేలుమంగ! నీవు యీమెయందు తప్పులెంచుటకు వలను గాదు. ఇట్టి మా నాయికను ఏలుకొనవయ్యా శ్రీ వేంకటేశ్వరుడా!" అని చెలులు స్వామికి విన్నవించుచున్నారు.

రాగ లక్షణము :

సాళంగనాట ప్రాచీన ఘన రాగములలో నొకటి. ఇందు శృంగార రస ప్రధానములగు పదములు చెప్పిన ఘనత తాళ్ళపాక వారిదే! ఘనరాగములు, గంభీరములగు నడకలతో నుండి, స్వరసంచారములయందు మహా వేగముగ పరుగులిడు సెలయేళ్ళవలె నుండుట సహజము. అట్లే పెద్దలును చెప్పియున్నారు. ఇందు లలితములగు మనో భావములను వ్యక్తపరచుట కొంత కష్టసాధ్యమగు పనియే! సాళంగనాట 15వ మేళమగు మాయా మాళవగౌళ జన్యము. స రి మ ప ద స । స ని ప ద ప మ గ రి స అనునవి ఆరోహణావరోహణములు. సావేరి మొదలగు సన్నిహిత రాగములనుండి దీనిని వేరుపరచుకొను, గమకవరికాదుల ప్రయోగములు అధ్యయనము చేయవలసి యుండుట వలననేమో ఇందు తరువాతి వాగ్గేయకారులు రచనలు చేసినట్లు కనబడదు.

సాళంగనాట — రూపకం

అన్నిటా నేరుపరిగా అలవేలుమంగ నీకు
చిన్ని చిన్ని ముద్దులనే విడిపించెను ॥పల్లవి॥

చనవు మెరసి నిన్ను సారె సారె బేరుకొని
మనసు దనియ నాపె మాటలాడెను
కను సన్న చూపులనె కప్పుర విడెములిచ్చి
తనువు దనియ నీపై దలబాలు వోసెను ॥అన్ని॥

పన్నగడల తోడనే పానుపు చేరువనే
కన్నుల దనియగ దగ్గరి నిల్చెను
మన్ననలు దై వార మచ్చికలు పెడరేచి
విన్న వీనులు దనియ విన్నపాలు సేసెను ॥అన్ని॥

మాగిన మోవి యిచ్చి మనసు గరచి యిట్టే
కాగిలి దనియ నీకు గప్పె బయ్యెద
వీగక శ్రీ వేంకటేశ వెలది గూడితి విట్టె
రాగి వయసు దనియ రతికేలి సేసెను ॥అన్ని॥

రేం : 14–89

ప. సా రి సా ని || పా ప ద ప మ || రి మ ప ద పా || మ గ రి సా ||
అ న్ని టా - || నే రు ప రి గా || అ ల మే - లు || మం గ నీ కు ||

స రి సా స ని || ప ద ప ని సా || స రి మ ప దా || ద ప ప మ ప ద ప ని ||
చి న్ని చి న్ని - || ము ద్దు ల - తో || సి గ్గు వి డి పిం || చే - - - - - ను - ||
||అన్నిటా||

చ. మ మ మా ప ద ప మ || గ రి ప మ గ రి సా ||
చ న వు మె - ర - || సి - ని - - - న్ను ||

స రి సా - ని ప ధ || ప ని స రి సా ||
సా రె సా - - రె - || చేరు గొ - ని ||

స రి మా ప మ గ రి || స రి గా రి స నీ సా ||
మ న సు - - ద ని || య - - నా - - పె ||

స రి మా పా || ద ప ప మ ప ద ప ద పా ||
మూ - టా లా || డే - - - - - - - ను ||

రి మ ప ద పా || మ గ ప స ని సా ||
క ను స - న్న || చూ - - పు ల నె ||

స రి మ గ రీ || స రి గా రి రి సా ||
క ప్పు ర - వి || డె - ము లి - చ్చి ||

ప ద ప ని స ని || సా రి గ రి స నీ సా ||
త ను వు - ద ని || య - - నీ - - పై ||

స రి మ ప దా || ద ప ప మ ప ద ప ని ||
ద ల ఝాం - లు || పో - - - - సె ను - || ||అన్ని||

అవతారిక :

ఇందు నాయికా నాయకులగు శ్రీ అలవేలుమంగ, శ్రీ వేంకటేశ్వరుల అమరికలు ఆనందములు వైభవములు కొనియాడుచు, "మాయమ్మకు నీ యురము సింహాసనము, నీ హారములే ఆమెకు సింగారపు దండలు, తోరణ కంభములవలెనున్నవి నీ హస్తములే, నీ తులసిదండలు పచ్చతోరణములు, నీ కౌస్తుభమణియే మించుటద్దము, నీ సొబగులే ఆమెకు నిండిన కానుకలు, కప్పములు, నీ కూరిమలే ఆమెకు సిరులు, నీ విచ్చేడి మోవి తేనెలే విందులు, నీ భోగములే వేడుకలు. ఇట్లు మా చెలికి నీ సర్వస్వమే యొక సామ్రాజ్య వైభవమై యున్నది" అని కీర్తించుచున్నారు.

సాళంగనాట — త్రిశ్రఏక

పట్టము గట్టితి వింక బ్రతుకరయ్యా
చిట్టకాలు లేవు మీకు శ్రీ వేంకటేశుడా ॥పల్లవి॥

అలమేలు మంగకు సింహ్వా(హా)సనము నీ వురము
కలిత హారములే సింగారపు దండలు
తొలకు నీ హస్తములే తోరణ గంభములు
చెలి రాజ్యమే నీవు శ్రీ వేంకటేశుడా ॥పట్టము॥

పరగు తులసిదండ పచ్చతోరణ మాపెకు
మెరుగు గౌస్తుభమణి మించుటద్దము
గరిమ నీ సొబగులు కప్పములు గానికలు
సిరులు నీ కూరిములు శ్రీ వేంకటేశుడా ॥పట్టము॥

సంతతమైన విందులు సారె నీ మోవి తేనెలు
వింత రతి భోగములు వినోదాలు
కొంత నియ్యారును బొద్దు కుంచెయు గాళాజి
చెంతలనన్నీ సమరె శ్రీ వేంకటేశుడా పట్టము

శ్రృం : 27—152

ప. మా ప ప దా | ప ప మా గా || రి స రి మా ప | గా - రి స రి ||
ప ట్ట ము గ | ట్టి తి విం క || బ్ర తు క ర - | య్యా - - - - ||

రి మ ప ద ప | స ని స ప ద ప || మా ప ద ప ద | గా రి సా - ||
చి ట్ట కా - లు | తే - వు మీ - కు || శ్రీ వేం - క - | టే శు డా - || ||పట్టము||

చ. ద ద దా దా | ప ద పా మా || ప ప ద ప మ గ | రి స రి మ మా ||
అ ల మే లు | మం - గ కు || సిం - హా స న ము | నీ - వు ర ము ||

స రి మా మ మ | ప మ గా - - || రి స రి మ ప ప | ప ద మ పా - ||
క లి త హా ర ము | లే - - - - || సిం - గా - ర పు | దం - డ లు - ||

ప ద ప మ గ రి | స రి మ ప దా || ప ద ప స̇ ని స̇ | రి̇ రి̇ స̇ ని సా ||
తొ ల కు - నీ - | హా - స్త ము లే || తో - ర ణ - - | గం - భ ము లే ||

- స̇ రి̇ మ̇ గా̇ రి̇ | స̇ రి̇ గ̇ రి̇ సా̇ స̇ || స̇ ని ప ద ప మ | గ రి స రి మా - ||
- చె లి - రా జ్య | మే - - - నీ వు || శ్రీ - వేం - క - | టే - - శు డా - ||
||పట్టము||

అవతారిక :

అంతర్యామి యగు పరమాత్మునితో 'నేను' 'నే' నను భావముతో అలమటించి అలసితిని స్వామీ! కోరిన కోర్కెలు తీరవు. పాపపుణ్యములు బాయవు. జనుల మధ్య తిరుగాడుచు కష్టసుఖములను పంచుకొనక తప్పదు. మనసున నిండిన మైలలు వదలవు. వేంకటేశ్వరుడా! ఇట్టి విషయ పరంపరల యందు నే నిక పొరలాడలేను. నా యంతరాత్మవగు నిన్నే శరణు వేడుచు, నన్నుద్ధరింపుమని వేడుచున్నాను" అని అయ్యవారు ఇందు చెప్పుచున్నారు.

రాగ లక్షణము :

లలిత అతి ప్రాచీనమగు రాగములలో నొకటి. దీనిని 17వ మేళమగు సూర్యకాంతమునకు జన్యముగా పాడుకొనుట వాడుకలో నున్న పద్ధతి. ఒకే విధముగా ఆరోహణావరోహణములు కలిగి యులడుట వలన, వసంతరాగమును కూడ ఈ 17వ మేళ జన్యముగనే చెప్పెడివారును కలరు. కాని శుద్ధధైవతముతో స్వతంత్రముగా యొప్పుచుండెడి వసంత, చతుశ్శ్రుతి ధైవతముతో ప్రత్యేకముగా కనబడుచున్న లలిత రాగమును, వేరువేరుగా పాడుకొని ఆనందించెడు అవకాశమును పోగొట్టుకొనవలసిన యవుసరము కానరాదు. ఈ రెంటికినీ ప్రాచీన సంప్రదాయము లుండనే యున్నవి. లలితకు స గ మ ద ని స । స ని ద మ గ రి స అనునవి ఆరోహణావరోహణములు. ఇప్పుడు వాడుక యందుగల 72 మేళములలో 17వది యగు సూర్యకాంతమునకు ఇది జన్యము. ఇట్లే స గ మ ద ని స । స ని ద మ గ రి స అను ఆరోహణావరోహణములు గలిగి 15వ మేళమగు మాయామాళవగౌళ జన్యముగా వసంత నేడు వాడుకలో నున్నది.

అన్నమయ్య వారి రచనలు 17వ మేళమగు సూర్యకాంత జన్యముగా నుండెడి లలిత యందే స్వర పరుపబడినవి.

లలిత — ఆది

అంతర్యామీ అలసితి సొలసితి
ఇంతట నీ శరణిదె చొచ్చితిని ॥పల్లవి॥

కోరిన కోర్కులు కోయనికట్లు
తీరవునీవవి తెంచక
భారపు పగ్గాలు పాపపుణ్యములు
నేరుపుల బోనీవు నీవు వద్దనక ॥అంత॥

జనుల సంగముల జక్క రోగములు
విను విడువవు నీవు విడిపించక
వినయపు దైన్యము విడువని కర్మము
చనదది నీవిటు సంతపరచక ॥అం త॥

మదిలో చింతలు మయిలలు మణుగులు
వదలవు నీవని వద్దనక
యెదుటనె శ్రీ వేంకటేశ్వర నీవదె
అదన గాచితివి అట్టిట్టనక ॥అంత॥

అ : 11-167

ప. - సా - సా - స ని ద ని ద మ । - గ మా ద మా । మ గ సా రి స ॥
- అం - త - ర్యా - - - మి వి । - అ ల సి తి । సొ - ల సి తి ॥

- స మా గ మా దా ద మ । - ద నీ స రీ । రీ స నీ సా ॥
- యిం - త ట నీ శ ర । - ణి దె జొ - । చ్చి - తి నీ ॥ ॥అంత॥

చ. - మ మా మా - ద మ గ స రి స । - స రి స నీ । స ధ నీ స స ॥
- మ ది లో - చిం - - - త లు । - మ యి ల లు । మ - డు గు లు ॥

- స మా గ మా ద మ ద ని । స రి స ని ద ని ద మ । గ మ గ రి సా ॥
- వ ద ల వు నీ - వ ని । వ - - - ద్ద - న - । క - - - - ॥

- ద మా గ మా ద ని స ని । స రి గ మ గ రి స ని । స ద నీ స స ॥
- ఎ దు ట నె శ్రీ - వేం క । టే - - - శ్వ - రు - । నీ - - వ దె ॥

- స నీ ద ద ని ద మ గ మ । ద ని స రి స ని ద మ । గ మ గ రి స మ గ మ ॥
- అ ద ను గా - - చి తి వి । అ - - - ట్టి - - - । ట్ట - న - క - - - ॥

ద ని
- - ॥అంత॥

అవతారిక :

సూర్యచంద్రుల ఉదయాస్తమయములను చూచుచునే యున్నాము పుట్టుటలు, గిట్టుటలు, సంసారమునందలి అనుభవములు, వ్యవహారములు జరుగుచునే యున్నవి. అర్థార్జన కొరకు అడుగనివి, చేయనివి, తిరుగనివి లేనే లేవు మరణము, రోగము, ముదిమి అనుభయ ములతో నిండియున్న దేహమును మోసుకొని అధికులమని విర్రవీగుచునే యున్నాము. ఇప్పుడు వేంకటపతి సన్నిహితులమై వెనుకటి విధముగు మరచి హరిదాసులమై తరించు చున్నామని అన్నమయ్యవారు అనుచున్నారు.

పాప భీతి కలిగి అనిత్యమగు దేహమును నమ్మి చెడక భగవద్భక్తిని పొంది తరించుట జీవులకు కర్తవ్యమని అయ్యవారి బోధ.

లలిత — ఆది

అతడే యెరుగును మము బుట్టించిన యంతరాత్మయగు నీశ్వరుడు
అతికీనతుకదు చిత్తశాంతి యిదె ఆత్మవిహారంబిక నేదో ॥పల్లవి॥

కనుచున్నారము సూర్యచంద్రులకు ఘన వుదయాస్తమయములు
వినుచున్నారము తొల్లిటివారల విశ్వములోపలి కథలెల్లా
మనుచున్నారము నానాటికి మాయల సంసారములోన
తనిసీ దనియము తెలిసీ దెలియము తరువాతి పనులిక నేవో ॥అతడే॥

తిరిగెదమిదివో ఆసలనాసల దిక్కుల నర్థార్జన కొరకు
పొరలెదమిదివో పుణ్యపాపముల భోగములందే మత్తులమై
పెరిగెద మిదివో చచ్చెడి పుట్టెడి భీతిగలుగు దేహములోనే
విరసము లెరగము మరచీ మరవము వెనకటి కాలము విధియేదో ॥అతడే॥

అల్లెనారము హరినుతిచే నాలిడి (డిబోవక) గురు వసుమతిని
పట్టినారమిదె భక్తిమార్గమిదె (మును) బలువగు విజ్ఞానముచేత
గట్టిగ (శ్రీ) వెంకటపతి శరణని కంటిమిదివో మోక్షము తెరువు
నుట్టీముట్టము పట్టీపట్టము ముందటి కైంకర్యం బేదో ॥అతడే॥

అ :11—147

ప. స మ గ మ గ రి రి స | స ని̣ ని̣ ధ | నీ̣ స స ||
అ త డే - యె రు గు ను | మ ము ఖు - | ట్టిం చి న ||

సా ని̣ సా రి స ని̣ | ని̣ ధ స ని̣ | సా - - ||
అం త రా త్మ యగు | నీ - శ్వ రు | డు - - ||

స గ గా గ మ మ మ | గా మ మ | ద ద ద మ ||
అ తి కీ న తు క దు | చి త్త శాం | - తి యి దె ||

మ గ మ ద మ గ గ రి | స ని̣ ధ̣ ని | సా - - ||
ఆ - త్మ వి హా - రం - | బి క నే - | దో - - || ||అతడే||

చ. గ గ మ మ గ గ రి రి | స స రి స | స ని̣ ధ ధ ||
అ - ల్లై - నా - ర ము - | హ రి ను తి | చే - నా - ||

ధ ధ స ని̣ స రి స ని̣ | స స రి రి | సా - - ||
అ డి గు రు వ ను మ తి | నీ - - - | - - - ||

ప గ గ గ గ మ మ మ | గ గ మ మ | ద ద ద మ ||
ప - ట్టి నా - ర మి దె | భ - క్తి మా | - ర్గ మి దె ||

గ గ మ మ గ గ రి రి | స స మ గ | మా - - ||
బ లు వ గు వి - జ్ఞా - | న ము చే - | త - - ||

గ గ మ మ దా ద ద | ద ని ని ని | ద ద ద ద ||
గ - ట్టి గ (శ్రీ) వెం - | క ట ప తి | శ ర ణ ని ||

గా మ మ ద ద ద మ | ద ద ని ని | సా - - ||
కం టి మి ది వో మో - | క్ష ము తె రు | వు - - ||

సఀ ని సఀ సఀ మ గ రిఀ సఀ | ని ని సా | ని ని ద ద ||
ము - ట్టీ - ము - ట్ట ము | ప - ట్టీ | ప - ట్ట ము ||

ని ని సఀ సఀ ని ద ద మ | గ మ గ రి | సా - - ||
ముం - ద టి కైం - క - | ర్యం - బే - | దో - - || ||అతడే||

అవతారిక :

అశాశ్వతములగు బంధములలో తగులుకొని మానవులు అలమటించు చుందురు. ఇతరులు తినుచుండుట చూచి, పరుల భోగ భాగ్యములను చూచి, రూప సౌందర్యాదులను గాంచి, స్పర్శసుఖాదుల నాశించి, దుఃఖములను కొనితెచ్చుకొందురు. వారి వారికి కలిగినంత వారి వారి దేహములు అనుభవములు నుండగా, తృప్తి నొందక, శ్రీహరిదాసులై తరించక, ఇంద్రియములకు దాసులై ఏల తిరుగుచుందురు? హరిదాసులను ఇంద్రియము లేమియును చేయజాలవు కదా !" అని అన్నమయ్యవారు చెప్పుచున్నారు.

లలిత — రూపకం

పని వడి యింద్రియాలే పరువులు వెట్టు గానీ
ఎడయని చుట్టరికా లెవ్వరికీ లేవు ॥పల్లవి॥

వన్నె సతుల రూపులు వారి వద్దనె నుండగా
కన్నుల జూచే వారికి కళ రేగును
ఎన్ని వారి గుణా లెడ మాటలాడ గాను
విన్నవారికి వూరకేను వేడుకలు బుట్టు ॥పని॥

అంతా నింతా గమ్మవిరులు అంగళ్ళలో నుండగా
సంత వార లూరకే వాసన గొందురు
బంతి వారి కంచాలలో, పలురుచు లుండగాను
వింత వార లందుకు గా వెస నోరుదురు ॥పని॥

వెరవిడి దేహాలు వేరె వుండగాను
సురతాన సోకితేనే చొక్కుదురు
ఇరవై శ్రీ వేంకటేశు యిన్నిటికీ సూత్రధారి
నరి నితని దాసులు జడియ రిందుకును! ॥పని॥

ప. స ని స రీ రి || సా ని దా ద || గ గ మ దా మ ||
ప ని వ డి - || యిం ద్రి యా లె || ప రు వు లు - ||

గా రి సా ని || స మ గ మా మ || ద ద ని దా మ ||
వె ట్టు గా ని || ఎ డ య నీ - || చు ట్ట రి కా లు ||

మ గ మ దా - || స ని స రి సా ||
ఎ వ రి కీ - || లే - - - వు || ||పని||

చ. స మ గ మా - || దా ద ద మ మ | ద స ని దా మ || మ గ మా మా - - ||
వె ర వి డి - || దే - హా - లు | వే - రె వుం డ || గా - - ను - - ||

గ మ దా ద మ || దా ని సా ని | ద మ ద ని స రి || రి స నీ సా - - ||
సు ర తా - న || సో కి తే నె | చొ - క్కు దు రు - || - - - - - - ||

స మ గా రీ - || స ని దా ని స | ని స ని ద ద ని || దా మ గా మ ||
యి ర వై (శ్రీ) - || వేం క టే శు డు | ఇ - న్ని టి కి - || సూ త్ర ధా రి ||

స మ గ రి సా || స ని ధ ని సా - | స మ గ మ ద మ || ద ని స రి స ని ||
న రి ని త నీ || దా - - సు లు - | జ డి య రిం - దు || కు - - - - ను ||
||పని||

అవతారిక :

శ్రీ వేంకటేశ్వరుని అలంకార శోభను వర్ణించుచు సహజములగు సౌందర్యము లన్నియు స్వామికి కై కేసిన సేతలముందు దిగదుడుపులాయెనని ఉపమాలంకారమును అత్యంత సుందరముగ నుపయోగించుచు అయ్యవారు, ముత్యముల వానలు కురిసినట్లు మజ్జనము చేయించిరనియు, తెల్లని మేఘములు చుట్టుకొన్నట్లు కప్పురములు జల్లిరనియు, నీలపు దట్టు పుణుగు లలది రనియు, అది నీలపు మణుల పేరులు స్వామికి చుట్టినట్లున్నదనియు, మెరపు తీగెవలెనుండునట్లు సొమ్ములెన్నిటినో అలంకరించిరనియు, నవ రత్నములు రాసులు పోసినట్లు పుష్పహారములను అమర్చిరనియు, ఇన్నిటికి మించినదగు అలమేలుమంగను ఉరమునందు బెట్టిరనియు చెప్పుచు, కన్నుల పండువైన ఆ స్వామి సౌందర్యమును వర్ణించుచున్నారు.

లలిత — రూపకం

మహిమెల్ల దొప్పదోగె మజ్జనవేళ
సహజ శృంగారాలు జడిసె శ్రీపతికి ॥పల్లవి॥

ముత్తెల వానలెల్ల ముంచి కురిసిన యట్టు
హత్తి పన్నీట జలకమాయ హరికి
తత్తరాన దెల్ల మొయిలు తను బొదిగిన యటు
కొత్తగా గప్పుర కాపు గుప్పిరి దేవునికి ॥మహి॥

నీలపు చేరులెల్లా నిండా గట్టిన యట్టు
తేల దట్టు పుణుగు మెత్తిరి పతికి
అలరు మెరుగు దీగె లలము కొనిన యట్టు
కోలు ముందై సొమ్ములెల్లా గుప్పిరి విష్ణునికి ॥మహి॥

పెక్కు నవ రత్నములు పెద్ద రాసి వోసినట్టు
యెక్కువ దండలు గట్టిరి మూరితికి
వొక్కట నలమేలుమంగ నురమున గట్టిరిదె
చిక్కని నవ్వులు మించె శ్రీ వేంకటేశునకు! ॥మహి॥

శృం : 23-531

(ఇది పెద తిరుమలాచార్యులవారి రచన)

ప. గ మ దా మా ॥ గా మ గా రి ॥ సా ని ధ స ని ॥

మ హి మె ల్లా ॥ దొ ప్ప దో గె ॥ మ జ్జె న - - ॥

స గ రి సా - ॥ గ మ దా ద మ ॥ ద ని సా స ని ॥

వే - - శా - ॥ స హో జ శ్ర్యం - ॥ గా - రా లు - ॥

ద ని ద మ గ మ ॥ గ రి స రి గా ॥

జ డి సె - (శ్రీ) - ॥ ప తి కి - - ॥ ॥మహి॥

చ. సా సా స ని ॥ దా ని దా మ ॥ గ మ దా ద మ ॥ ద ని సా సా ॥

ము త్తే ల - ॥ వా న తె ల్ల ॥ ముం - చి కు రి ॥ సి ని య ట్టు ॥

ని స గ గ మ గ ॥ రి స రి స స ని ॥ దా మ ద నీ ॥ సా - - - - ॥

హా - త్రి ప - - ॥ స్ని - ట జ ల క ॥ పూ య హా రి ॥ కే - - - - ॥

సా గ రీ స ॥ నీ రి స స ని ॥ ద ద ని ని ద మ ॥ ద ని ద దా - ॥

త త్త రా న ॥ తె ల్ల మొ యి లు ॥ త ను పొ ది గి న ॥ య - టు - - ॥

మా స ని దా ॥ ని ద మా మా ॥ గా మ మ గా ॥ రి రి స రి గా ॥

కొ త్త గ క ॥ ప్పు ర కా పు ॥ గు ప్పిం ం దే ॥ వు ని కి - - ॥ ॥మహి॥

అవతారిక :

ఇందలి నాయిక విరహోత్కంఠిత. ఈమె చేష్టలను నాయకునికి చెప్పుచు "నీవు లేకున్న మా చెలి మాటలే యాడదు. విడెములే యొల్లదు. నిద్దురేపోదు. ఆమె యౌవనమెల్ల మీదుకట్టి నీకై తపస్సు చేయుచున్నది. ఓ శ్రీ వేంకటేశ్వరుడా ఆమెను పలుకొనరావయ్యా!" అని సఖి వివరించుచున్నది.

లలిత — రూపకం

ఎంత మీదు కట్టెనో యింతి నీకు జవ్వనము
కాంతుడ వేమి సేసితో కానుకలంపె చెలి ॥పల్లవి॥

నిద్దరించవలసినా నీ కాగటనే కాని
వొద్ద నిన్ను బాసి వొంటినొల్లదు చెలి
కొద్దిగా మాటాడినాను కోరి నీతోనే కాని
ముద్దరించి పరులతో మోసమే చెలి ॥ఎంత॥

ఆరగించవలసినా అటు నీ పొత్తునగాని
వూరకే వేరైయితే నొల్లదు చెలి
సారె విడెమిచ్చినాను సగమాకు నీ కియ్యక
చేరి వేరే తమ్ములము చేయదు చెలి ॥ఎంత॥

కొమ్మ పయ్యద గప్పినా గూడ నీతోగాని
వుమ్మడి దనంతనైతే నొల్లదు చెలి
యిమ్ముల శ్రీ వేంకటేశ యింతలో గూడితిగాని
బమ్మర వెట్టినా నీకు బాయదు చెలి! ॥ఎంత

రేం : 26—144

ప. స రీ సా స ని || ద ని దా మా || గ మ మ గ రీ సా ||
ఎం త మీ దు - || క - ట్టై నో || యిం తి నీ - - కు ||

స ని స రి రి స సా ||
జ వ్వ న - ము - - ||

ధ ని స రి స ని || స మ గా మ మ || ద ని స రీ స ని ద మ ||
కాం తు డ - వే - || మి - సే సి తో || కా ను క - - - లం - ||

గ మ ద మ ద ని సా ||
పె - - - జె - లి || ||ఎంత||

చ. ద స ని దా మా || గ మ మ గ రీ సా || స ని ధా సా - ని స స ||
ని ద్ద - రిం చ || వ ల సి - - నా || నీ - - కా - - గి ట ||

మ గ మ ద మ మా || గ మ దా ద మ || ద ని స రీ స ని ||
నే - - కా - ని || వొ ద్ద ని న్ను - || బా సి వొం - టి - ||

ద మ ద స ని రీ || సా - - - - ||
నో - ల్ల దు - చె || లి - - - - ||

స మ గా రీ || స ని స రి స స || ద ని స రీ స ని || ద మ గ మ దా ||
కొ ద్ది గా మా || టా - - - డి న || కో రి ని - తో - || నే - కా - ని ||

గ మ ద ని స రీ స ని ద మ || గ మ ద మ గ రి సా ||
ము ద్ది రిం - - - చి - - - || ప - రు - ల - తో ||

ధ ని సా స గ మా గ మ దా || గ మ ద ని స రీ స ని ద మ ద ని ||
మ్లో - స ఖే - - - - - || చె - లి - - - - - - - - - || ||ఎంత||

అవతారిక :

ఇందు ముగ్ధ, విరహోత్కంఠిత యగు నాయిక చేష్టలను చెలులు నాయకునికి విన్నవించుచున్నారు. "ఆమెను ఆరగింపజేయు సఖి భోజనమిడగా, పరాకున నుండి ఆమె చెలిపై యొరగినదట! కప్పురపు విడెమియ్యగా, కడకంటనైన చూడదట. తొలగిన కొంగునైన సరిచేసుకొనదట! ఈమె చేష్టలకు అర్థములు తెలిసిన ఓ (శ్రీ) వేంకటేశ్వరా! నీ పాదములపై ఒట్టిడుకొని చెప్పుచున్నాము. ఈమెను పాలించుటకు నీవే దిక్కు!" అనుచున్నారని అయ్యవారు చెప్పుచున్నారు.

రాగ లక్షణము :

భైరవి రాగము అతి ప్రాచీనము. భాషాంగము. రక్తిరాగము. 'ప ద ని సా' అనునప్పుడు చతుశ్శ్రుతి ధైవతము, 'స ని ద పా' అనునప్పుడు శుద్ధధైవతము పలుకును. ఇది సంపూర్ణ సంపూర్ణము. వెంకటమఖి సంప్రదాయమున గల భైరవికిని, క్షేత్రజ్ఞులవారి పదములలో గల భైరవికిని, పెద్ద తేడాలు లేవు. గంభీర ప్రకృతి గల యీ రాగము ప్రాచీనుల కాలము నుండి నేటివరకును ఇంచుమించు ఒకే విధముగా కనబడుచున్నది.

భైరవి — త్రిపుట

వనిత భాగ్యంబు దేవర చిత్తము మాకుం
బనిగాదు యింక నీ పాదంబులాన ॥పల్లవి॥

అడబాల సతి బోన మారగించు మటంచు
బడి బడి నీ కడు విన్నపము సేయంగ
వుడుగని పరాకున వుండి నెచ్చెలి మీద
బడలి వొరగినది నీ పాదంబులాన ॥వనిత॥

అడపంబు సతి వీడె మవధరింపు మటంచు
అడరి కప్పురపుం బలుకందియ్యగా
కడ కంటం జూడదిదే కాంతాళమో మరపో
పడతి యిప్పుడు నీ పాదంబులాన ॥వనిత॥

ఆలవట్టము విసరు అతివలను వలదనదు
పాలిండ్లపై కొంగు సవరించదు
యేలాగానో వేంకటేశ నీ విపు డిట్టె
పాలించకున్న నీ పాదంబులాన ॥వనిత॥

శ్రుం : 3—23

ప. - - గ రి | సా - ని సా || రీ - | గ రి రి స రీ ||
1. - - వ ని | త - - భా || గ్యం - | బు - - - దే ||

గ రి రి స రి గ | మా పా ద ప || మ గ రి | గ రి రీ సా ||
- - - - వ ర | చి త్ర - - || ము - - | మా - - కు ||

2. - - గ రి | సా - ని సా || మ రి ప మ ద ప | మ గా రి రీ ||
- - వ ని | త - - భా || గ్యం - - - - - | బు - - దే ||

గ రి రి స రి గ | మ ప ద ప ని ని ద ప || ప ప మ గ రీ | గ రి రీ సా ||
- - - - వ ర | చి - - - త్ర - - - || ము - - - - - | మా - - కు ||

3. - - గ రి | సా - ని సా || మ రి ప మ ద ప | మ గా రి రీ ||
- - వ ని | త - - భా || గ్యం - - - - - | బు - - దే ||

గ రి రి స రి గ | మ ప ద ప ద ని స రి || స ని సా - ప | ప ప మ గ రీ ||
- - - - వ ర | చి - - - త్ర - ము - || - - మా - - | కు - - - - ||

4. సా గ రి | సా - ని సా || రి గ మ ప ద ప | మ ప ద ని సా ||
- వ ని | త - - భా || గ్యం - - - - - | బు - - - దే ||

సా రి స స నీ ద గ రి | స ని సా పా - ద ద ప మా ||
- - - - - - వ ర | చి - - త్ర - - - - - ||

పా - ద ద ని స ప | ప ప మ గ రీ ||
ము - - - - - - - | మా - - - కు ||

సా స రి | సా - ధ ధ స ని ధ || ని సా రీ - | గ రి గ మ పా ||
- ప ని | గా - - దు - - - || యిం - క - | నీ - - - - ||

- - ద ని | సా రి స ని స స ప || ప ప మ గ రి స | రీ - ని సా ||
- - పా - | ద ం - - - - బు || లా - - - - - - | - - - న || ||వనిత||

చ. - - రి గ | మా ప ద నీ || ద పా | ప ద మ పా ||
- - ఆ - | ల వ - - || ట్ట ము | వి - స రు ||

- - ద ప | మ గ రీ || సా గ రీ ని | స స సా ||
- - అ తి | వ ల ను || వ - ల - | ద న దు ||

- - స రి | సా - ధ స నీ ధ || ధ స ని సా - | రీ - గ గ రి రి స ||
- - పా - | లిం - - డ్ల - - || పై - - - - | కొం - - గు - - - ||

రి స రి గ | మా పా ద ప || ప దా ద ప మ | పా - - ||
- - న వ | రిం - - - || చ - - - - | దు - - ||

- - ద | పా ద ప ప మ || పా - | పా - ద నీ ||
- - ఏ | లా గా - - - || నో - | వేం - - క ||

దా - నీ - | స స ని సా || స ని ద ప | ప ద మ పా ||
టే - శ - | - - - నీ || వి వు - - | డి - - ట్టె ||

— - ప | గ ṙi ṙi స ṙī || ṙī ప ṁ మ గా ṙi | సా - ని సా ||
— - పా | లిం - - - చ || కు - - - - - | న్న - - నీ ||

— - ప | స ని సా పా ద ప || స ని ద ప మ గ | రీ సా ||
— - పా | దం - - బు - - || లా - - - - - | - న || ||వనిత||

అవతారిక :

స్వాధీన పతికయు, రూప గర్వితయు, సంగీతము, కవిత్వము మొదలగు కళల యందు విదుషియునగు నాయికను పొగడుచు, "ఆమె కిన్నెర వాయించు చున్నది. నీపై పాటలు పాడుచున్నది. అద్దములో తన సౌందర్యమును చూచుకొని మురియు చున్నది. నీవు విచ్చేసితివి. నిన్ను జూచి కిన్నెరమీటుటను ఆపి, నీపై ఆమె పాడుచున్న పాటలకు నీ వద్ద మడుగగా నవ్వుచు మోమటు త్రిప్పుకొన్నది. ఇక మీద పనులు నీవు చూచుకొనవయ్యా!" అని చెలులు ఆ దివ్య దంపతులను మేలమాడుచు నాయకుడగు (శ్రీ) వేంకటేశ్వరునకు విన్నవించుచున్నారు.

భైరవి—ఝంపె

ఇట మీది కడ మెల్లా నిక నీవు దీర్చవయ్యా
పటుకున జెలి నీకు జాలుపెట్టీ నిదిగో ॥పల్లవి॥

నెలత మంచముపై కిన్నెర వాయించి వాయించి
తలకొని నీవు రాగా దలవంచెను
నొలసి చెలులతోడ సుద్దులు దా జెప్పి చెప్పి
చెలగి నీ మోము చూచి సిగ్గు వడీ నిదిగో ॥ఇట॥

పడతి నీ మీది పాట పాడి పాడి అర్థము నీ
వడిగితే నవ్వలి మోమై నవ్వీని
అడి యాలముల రూపు అద్దములో జూచి చూచి
కడు నీవు కొంగు వట్టగా భ్రమసీని ॥ఇట॥

సతి యేకతాన నుండి జవ్వాది పూసి పూసి
రతి నీవు గూడగా సరస మాడీని
ఇతవైన (శ్రీ) వేంకటేశ నీ వాపె గూడగా
పతి చూచి యిప్పుడిట్టె పకక్కన నవ్వీని. ॥ఇట॥

శృం : 26—95

ప. గ రి సా స | స ని రి స నీ ద || ప మ పా ప | ప ద నీ స ||
ఇ ట మీ ద | క డ ల - మె ల్ల || ని క నీ వు | తీ ర్చ వ య్య ||

ప ప గ రి రి స | స ని ని రి స ని దా ప ||
ఏ టు కు - - న | చె - లి - నీ - - కు ||

ప ప మ గ రీ రి స | రి స ని స రి గ మ ప ద ని ||
పా - - - లు పె - | ట్టి - - - ని - ది - వో - || ||ఇట||

చ. ప ద ప పా | ప ద ద ప ప మ మ || ప మ మ ని ని | ద ప ద మ ప ||
ప డ తి నీ | మీ ది పా - - - ట || పా డి పా - డి | అ ర్థ ము - నీ ||

గ మ ప పా ద ప | ప ప మ గ రి రి స ||
వ డి గి తే - - | న - వ్వు - లి మో - ||

రి ని స రి గ మ | పా - - - ||
మై - - న - వ్వి | ని - - - ||

ప మ పా ద | ని ద ని సా స ||
అ డి యా ల | ము - ల రూ పు ||

ద ని స రి స | రి మ గ రి సా స ||
అ ద్ద ము లో - | చూ - చి - చూ చి ||

ప ప గ రి రి స రీ | స స ని రి స ని ద ||
క డు నీ - - - వు | కొం గు - వ - - ట్ట ||

పా ప ప మ గ రీ | రి స ని స రి గ మ ప ద ని ||
గా ఢ - మ - సీ | నీ - - - - - - - - - || ||ఇట||

అవతారిక :

ఇందలి నాయిక ప్రేమోత్కంఠిత. నాయకునియందు తనకు గల మక్కువను చెప్పుకొనుచు, "నీవు పరుసవేది వంటి వాడవు. నీ మహిమలు పొగడ గలనా? నీ నవ్వులు చూసినంతనే నా మనసు నందలి చీకట్లు మాయమగుచున్నవి. నీ చేయి సోకినంతనే నాయందుగల వలపులు పండుచున్నవి. నీ చూపులకు నా యందలి జవ్వనము పొంగులు వారుచున్నది. నీవు దయతో నన్నేలి నప్పుడు మన్మథ సామ్రాజ్యమే నాకు దొరకినట్లున్నది," అని నాయకుడగు శ్రీ వేంకటేశ్వరునికి ప్రేమతో విన్నవించుచున్నది

రాగ లక్షణము :

నాగగాంధారి ప్రాచీన రాగములలో నొకటి. మేళకర్తల ఆవిర్భావమునకు పూర్వమే కొన్ని రాగములు స్వతంత్రములగు స్వరూపములను సంతరించుకొని యున్నవి. మేళకర్తలు వెలసిన తరువాత ఈ రాగములకు జనక రాగములుగా ఆయా మేళకర్తలను పేర్కొని, లక్షణకారులు చెప్పుకొని యున్నారు. నారీరీతిగౌళ స్థానమున నటభైరవి నిర్ణయింపబడినది. నాగ గాంధారి–నటభైరవి జన్యముగా ఇప్పుడు వినబడుచున్నది. ఇందు యితర వాగ్గేయకారుల రచనలంతగా కనబడుటలేదు. తాళ్ళపాకవారి రచనలు తగు మాత్రముగా నున్నవి. స రి మ గ మ ప ద ని స । స ని ద ప మ గ రి స అనునవి ఆరోహ ణావరోహణములు.

నాగగాంధారి—రూపకం

ఇదివో నీ మహిమలు యేమని పొగడే మయ్యా
కదిసితేనే యినుము కనకమై మించెను ॥పల్లవి॥

నెలవి నీవు నవ్వితే చిత్తము చీకటి వాసె
వెలసెను నాలోని వేడుక లెల్లా
చెలిమిసేసి నాపై జేయి నీవు వేసి తేను
బలిమితో వలపుల పంటలెల్లా బండెను ॥ఇదివో॥

తప్పక నీవు చూచితే తనువుపై కాక మాని
వుప్పతిల్లె జవ్వనము వుదుటునను
కొప్పు దువ్వి నీవు నన్ను గొనగోరు సోకించితే
కుప్పళించి తమకపు కొటారులు నిండెను ॥ఇదివో॥

చేరి నీవు పలికితే సిగ్గులు మూలకొదిగి
కారుకమ్మె నెమ్మోమున కళలన్నియు
యీ రీతి (శ్రీ) వేంకటేశ ఇన్నిటా నన్నేలితివి
సారె నాకిట్టె మదన సామ్రాజ్యము వెచ్చెను. ॥ఇదివో॥

శృ : 25–246

ప. - రి మ పా ని ద పా || ప ద ని స ని ద మా పా ||
- ఇ ది వో నీ - - || మ - హి - మ - - లు ||

రి మ ప ద ప మ పా గ రి || స రి మా గ రి గా సా ||
ఏ - - - మ - ని పొ గ || డే - - మ - - య్యా ||

మ ప ద ప ద సా స || రి ని సా - - ||
క ది సి తే - - సే || ఇ ను ము - - ||

స రి మా గ రి సా || ని స ని ద ప మ రి మ గ రి సా ||
క - న క - మై || మిం - - - చె - ను - - - - || ॥ఇదివో॥

చ. - మ మ మ మా మ || ప ద మ ప మ గ రి స ||
- సె ల వి నీ వు || న - - వ్వి తే - - - ||

- స స ని ధ ఫ ధ ని స || రి మ మ గ రి రి స ||
- చి త్త ము - చీ - - - || క టి వా - - - సె ||

- స రి మ మా ప మ గ రి || స రి మా ప ద ప ద మ ప ||
- వె ల సె ను - - - - - || నా - - లో - - - - ని ||

మ ప ద ని స ని ద పా ద మ || పా - - - - ||
వే - - - డు - క లె - - || ల్లా - - - - ||

- మ ప ని నీ స ని ద ప || మ గ రి మ పా ప ||
- చె లి మి చే - - - సి || నా - - - పై - ||

- రి మ ప ని ద పా ప మ || ప ద సా స ని సా స ||
- జే - యి నీ - - వు - || వే - - సి - తే ను ||

- స స రి స రి మా ప మ గ రి || స రి ని సా - ||
- బ లి మి తో - - - - - - || వ ల పు ల - ||

- ప ద స రి గ రి స ని ద ప || మ ప ద ప స ని ద ప మ గ రి స ||
- పం - ట - - - లె - ల్లా - || బం - - - డె - - - - - ను - || ॥ఇదివో॥

అవతారిక :

అతి సులభమగు నానుడులతో కొండ కోనేటిపతి యగు శ్రీ వేంకటేశ్వరుని కొలిచి, పుట్టుట గిట్టుట వంటి వగు ఆపదలు పోగొట్టు కొనుటకు ప్రయత్నించవలెను గాని, క్షణికములగు సుఖముల నాశించి దుఃఖములను పెంచుకొను చున్నాడే జీవుడు" అని అన్నమయ్యవారు చెప్పుచున్నారు.

రాగ లక్షణం :

శ్రీ రాగము పూర్వ ప్రసిద్ధములైన ఘనరాగములలో నొకటి. దీనిని వెంకటమఖి సంప్రదాయమున 22వ మేళముగా చెప్పుకొన్నారు. ఇప్పటి 22వ మేళమగు ఖరహరప్రియ జన్యముగా దీనిని చెప్పుకొనవలసియున్నది. 'ప ద నీ' అను ప్రయోగము అక్కడక్కడ వచ్చునని పూర్వాచార్యుల మతము. మేళకర్తలు పుట్టుటకు పూర్వమే, యీ రాగము ప్రసిద్ధమై యున్నట్లు తోచుచున్నది. సంపూర్ణ సంపూర్ణములుగా నుండని రాగములు మేళకర్తలుగా ఎట్లు ఏర్పరుపబడినవో తెలియని కొన్ని రాగములిట్టివి యింకను కలవు. గంభీర ప్రకృతిగల ఈ రాగ మును లలితములు, మృదు మధురములు నగు భావనములను వ్యక్తపరచుటకు అన్నమయ్యవాడి యున్నారు. వీరి తరువాత క్షేత్రజ్ఞులు కూడా యీ రాగమున పదములు చెప్పియున్నారు.

శ్రీ — చాపు

కూడు వండుట గంజి కొరకా — తనకు
వేడుకలు గల సుఖము వెదుకుటకు గాక ॥పల్లవి॥

కుప్ప నురుచుట కసవు కొరకా — తనువు
గొప్ప యవుటిది మదము కొరకా
ఒప్పయిన వేడుకల నొరసి మనసు
నెప్పునకు రా దివియ నేరవలె గాక ॥కూడు॥

కొలుచు దంచుట పొట్ట కొరకా తా
గులజుడై మూఢుడౌ కొరకా
తలపోసి యిన్నిట దగిలి — మీదు
తెలిసి సుఖ దుఃముల దెలియవలెగాక. ॥కూడు॥

కొండ దవ్వుట యెలుక కొరకా — తా
గొండ యెక్కుట దిగుట కొరకా
కొండ(ల) కోనేటిపతి గొలిచి — తనకు
నిండి నాపదపెల్ల నీగవలె గాక ॥కూడు॥

అ : 11(2)—19

ప. మ రీ । మా మా ॥ ప ప ని । పా ప మ ॥
కూ - । డు వం ॥ డు - ట । గం జి ॥

రి గా । రీ - - ॥ స నీ । సా - - ॥
కొ ర । కా - - ॥ త న । కు - - ॥

ని సా । స ని సా ॥ ని సా । గ రి సా ॥
వే - । డు క లు ॥ గ ల । సు ఖ ము ॥

మ రి మ । ప ని ప మ ॥ రి గ రి । సా - - ॥
వె ద కు । ట . కు - ॥ గా - - । క - - ॥ ॥కూడు॥

చ. పా ని । ని ని ప మ ॥ మ మ ప । ప ప పా ॥
కు ప్పు । ను రు చు ట ॥ క స వు । కొ ర కా ॥

- - - । స ని ప మ ॥ పా ని । ని ని ప మ ॥
- - - । త ను వు - ॥ గొ ప్ప । య వు టి ది ॥

ప ని స । స స సా ॥ ి సా । మా మా ॥
మ ద ము । కొ ర కా ॥ ఒ ప్పై । న వే ॥

రి రి గ । రి రి సా ॥ - - - । ని ని సా ॥
డు క ల । నొ ర సి ॥ - - - । మ న సు ॥

నీ స । స ని పా ॥ ప ని ప । మా ప మ ॥
నె ప్పు । న కు రా ॥ ది వి య । నే ర వ ॥

రి గ రి । సా సా ॥
లె - - । గా క ॥ ॥కూడు॥

అవతారిక :

నల్లనివాడైన వేంకటాచలపతిని నీలమణి ప్రభలతో పోల్చుచు, యాదవుల కులమున వసుదేవుని యింట పుట్టినప్పుడును, యీ దేవుడు నల్లనివాడై యున్నాడు. ఇక్ష్వాకు వంశమున శ్రీరాముడై జన్మించినప్పుడును ఈతడు నల్లని వాడుగనే యున్నాడని స్వామిని చమత్కారముగా అన్నమయ్యవారు వర్ణించుచున్నారు.

శ్రీ—ఝుంపె

సకల సందేహమై జరుగుచున్నది యొకటి
ప్రకటింప జీవమో బ్రహ్మమో కాని ॥పల్లవి॥

వసుదేవు జఠరమను వర నిధికి జంద్రుడై
అసమాన గతి బొడమినా డీతడు
వసుధ జంద్రుడు నీలవర్ణుడేటికి నాయ
కసరెత్తి నునుగందు గలయ గొనబోలు ॥సకల॥

ఇన వంశమున లోకహిత కల్పభూజమై
అనఘుడై జనియించి నాడీతడు
ననుపైన సురతరువు నల్ల నేటికి నాయ
పెనుగొమ్మలో చేగ పెరిగి రాబోలు ॥సకల॥

తిరు వేంకటాద్రిపై దెలియ జింతామణై
అరిదివలె బొడ చూపినాడీతడు
గరిమెనది యిపుడు చీకటి వర్ణమేలాయ
హరి నీలమణుల ప్రభ లిమి కొనబోలు. ॥సకల॥

అ : 11(2)—120

ప. ప ని । స̇ స̇ ని ॥ ని ప । ప ప మ ॥ ప ని । స̇ రీ̇ ॥ గ̇ రి̇ । స̇ స̇ స̇ ॥
స క । ల సం - ॥ దే - । హ మై - ॥ జ రు । గు చు ॥ న్న ది । యొ క టి ॥

1. ప ని । సా̇ స̇ ॥ సా̇ । రి̇ రి̇ ని ॥ నీ । స̇ ని ప ॥ ని ని మా । పా - ॥
ప్ర క । టిం ప ॥ జీ । వ మో - ॥ బ్ర । హ్మ మో - ॥ గా - - । ని - ॥

2. ప ని । స̇ రి̇ గ̇ రి̇ ॥ ని స̇ రీ̇ । ని రి̇ స̇ ని పా ॥
ప్ర క । టిం - - ప ॥ జీ - - । వ - మో - - ॥

ప ని స̇ ని । పా మా - రి ॥ గ రి రి స । రి మ పా ॥
బ్ర - - - । హ్మ మో - - ॥ గా - - - । ని - - ॥ ॥సకల॥

చ. ని ని । నీ ని ॥ ప ప । ని ని ప మ ॥
వ సు । దే వు ॥ జ ఠ । ర - మ ను ॥

రి మ । ప ప ని సా̇ ॥ స̇ ని పా । ప ప మ ॥
వ న । ని ధి - కి ॥ చం - - । ద్రు డై - ॥

మ మ । పా మ ॥ రి రి । గ రి స ॥ రీ । మా మ ॥ పా । పా - ॥
అ స । మా న ॥ గ తి । బొ డ మి ॥ నా । డీ త ॥ డు । - - ॥

మ మ । మ పా ॥ ని ని । ప ప మ ॥ మ మ । మ ప మ ॥ ని ని । పా ప ॥
వ సు । ధ చం ॥ ద్రు డు । నీ - ల ॥ వ - । ర్ణు డే - ॥ టి కి । నా య ॥

ప ని । స̇ రి̇ గ̇ రి̇ మా̇ ॥ రి̇ గ̇ । రీ̇ స̇ ॥ ని స̇ । రి̇ రి̇ స̇ ని ప ॥ నీ । సా̇ - ॥
క స । రె - - - త్తి ॥ ను ను । గం దు ॥ గ ల । య గొ - న - ॥ బో । లు - ॥
॥సకల॥

అవతారిక :

పరమాత్ముడవగు నిన్ను తెలుసుకొనుట అందరికిని సాధ్యము కాదు. ఎటువంటి వారికి నిను తెలుసుకొనదగు జ్ఞానము కలుగుననగా, నిరత సత్యవ్రతులు, నియమ నిష్టాపరులు, నారీ కటాక్షములకు లోనుగాని వారును, భోగ భాగ్యములకు పరవశించనివారును, యోగ నిష్ఠా గరిష్ఠులును, భాగవత సేవా నిరతులును, భక్త జనులును, వేద వేదాంగ కోవిదులును, నీ యునికి, నీ పలుకు, నీ రూపము, నీ సన్నిధి తెలుసుకొనగలరుగాని - ఇతరులకు అది యెట్లు సాధ్యపడునని శ్రీ వేంకటేశ్వరునకు అయ్యవారు విన్నవించుకొనుచున్నారు.

శ్రీ — ఝుంపె

ఇతరులకు నిను నెఱుగ దరమా ?
సతత సత్యవ్రతులు సంపూర్ణ మోహ విర
హితు లెఱుగుదురు నిను నిందిరా రమణా ॥పల్లవి॥

నారీ కటాక్ష పటు నారాచ భయ రహిత
శూరు లెఱుగుదురు నిను జూచేటి చూపు
ఘోర సంసార సంకుల పరిచ్ఛేదులగు
ధీరు లెరుగుదురు నీ దివ్య విగ్రహము ॥ఇత॥

రాగభోగ విదూర రంజితాత్ములు మహా
భాగు లెఱుగుదురు నిను బ్రణుతించు విధము
ఆగమోక్త ప్రకారాభి గమ్యులు మహా
యోగు లెఱుగుదురు నీ వుండేటి వునికి ॥ఇత॥

పరమ భాగవత పద పద్మ సేవా నిజా
భరణు లెఱుగుదురు నీ పలికేటి పలుకు
పరగు నిత్యానంద పరిపూర్ణ మానస
స్థిరు లెఱుగుదురు నిను దిరు వేంకటేశ. ॥ఇత॥

ప. - ప మా రి గ రి || ని స రీ గ రి స ని ఫ ఫ ||
1. - ఇ త రు ల కు || ని - ను - - నె - ఱ గ ||

ని స రీ మ రి మ రి || గ రి సా - ||
త ర మా - - - - || త ర మా - ||

2. - ప మా రి గ రి || ని స రీ గ రి స ని ఫ ఫ ||
- ఇ త రు ల కు || - ని ను - - నె - ఱ గ ||

ని స రి మ ప ని స ని ప మ | రి గ రీ సా - ||
త - ర - మా - - - - - | త ర మా - - ||

3. - ప మా రి గ రి || ని స రీ గ రి స ని ఫ ఫ ||
- ఇ త రు ల కు || ని - ను - - నె - రు గ ||

ని స రి మ ప ని నీ పా || స ని ప మ రి గ రి స ||
త - ర - మా - - - || త - ర - మా - - - ||

రి గ రి ని స రీ గ రి || స ని ఫ ని స రి ||
స త త స - - - - || త్యా - - వ్రతు లు ||

రి మ పా ప మ || ప ని స రి గ రి స ||
సం - పూ ర్ణ - || మో - - - హా వి ర ||

స ని ని రి స ని పా ప మ || రి గ రీ స ||
హి - తు - లె - రు గు - || దు రు ని ను ||

ప ని స రి గ రి స రి ని స || ప ని మ ప రి గ రి స రి మ ||
ఇం - - - ధి - తా - - - || ర - ఘు - ణా - - - - - || ||ఇత||

చ. - ని సా రి గ రి || సా స ని స స ||
- నా - రీ - క || టా క్ష - ప టు ||

- ని సా రి గ రి || స ని పా ని స స ||
- నా - రా - చ || భ - య ర హి త ||

రీ మ ప ప || ని ని ప మ ప ప ప ||
శూ రు లె రు || గు - దు - రు ని ను ||

ప మ రీ గ రి రి స ని స || రి మ పా - ||
చూ - - చే - - - టి - || చూ - పు - ||

- మ మ పా || ప ని స ని ప ప ప మ ||
- ఘో ర సం || సా - - - ర స ం - - ||

మ మ ప పా || ప ని స ని ప ప మ ||
కు ల ప రి || చ్ఛే - - - దు ల గు ||

- ప ని సా రీ గ రి || స ని ప ని సా ||
- ధీ - రు లె రు - || గు - దు రు నీ ||

- ప ని స రి ప మ రీ || గ రి రీ సా - ||
- ది - వ్య - వి - - || గ్ర - హా ము - || ||౩౬||

అవతారిక :

ఈ పదము నందలి నాయిక విరహోత్కంఠిత, ముగ్ధ. ఈమె వెఱగు పడుట, కన్నీరు కార్చుట, తలయూచుట, మొదలగు చేష్టల వలన, నాయకుని యందు తనకు గల మోహమును సూచించు చున్నదే గాని, చెలులతో వాగ్రూపమున ఏమియు చెప్పకున్నది. వారును ఈమె భావముల నూహించి నాయకునితో చెప్పకొనుచున్నారు.

ఇందలి వాక్యముల తీరు, భావముల సొగసు, తెలిసి యానందించగల చిత్రకారుడే యున్నచో ఈ పదమే ఒక అద్భుతమగు వివిధ వర్ణచిత్ర సముచ్చయ మగునేమో యనిపించు చున్నది.

శ్రీ—ఝంపె

తెలియ దెవ్వరికిని దేవ దేవేశ యీ
నెలత భావ బెల్ల నీ వెఱుగు దికనూ ||పల్లవి||

నిలుచు దలయూచు గన్నీరు వాలిక గోళ్ళ
జినుకు నివ్వెఱగుపడు జింతించును
పులకించు నలయు దలపోయు నిను జిత్తమున
నిలుపు నంగన విధము నీ వెఱుగు దికను ||తెలియ||

కమలంబు చెక్కుతో గదియించు నెన్నుదుట
చెమట బయ్యెద దుడుచు సెలవి నగును
తమకంపు గోరికలు తరుణి యిదె నిను జూసి
నిమిష మోర్వగలేదు నీ వెఱుగు దికను ||తెలియ||

వెక్కసపు నును దురుము వెడవ దలనేరదు
చిక్కుదేరగ గొంత సిగ్గు వడును
ఇక్కువల దిరువేంకటేశ నిను గూడె నిదె
నిక్క మీచెలి వగల నీ వెఱుగు దికనూ ! ||తెలియ||

శృం : 4—72

ప. - రి మ | ప ప మ రి || గ రి | స నీ || - ధ ని | స రి గ రి || సా | స ని సా ||
- తె లి | య దె - - || వ్వ రి | కి ని || - దే - | వ దే - - || వే | శ - యీ ||

- రి మ | ప ప మ రి || గ గ రి స | రి మ ప ప ||
- నె ల | త భా - - || వం - - - | బె - - ల్లి ||

1. ప ని స | స ని ప మ || రి గ | రి సా ||
నీ - - | వె - ఱు గు || ది క | ను - ||

2. ప ని స రి | గ రి స ని ప మ || రి గ | రి సా ||
నీ - - - | వె - రు - గు - || ది క | ను - || ||తెలియ||

చ. - రి మ | ప ప ప || ని ని ప మ | ప పా - మ ||
- ని లు | చు త ల || యీూ - - - | చు క - - ||

రి మ | ప ని ని ప మ || రి గ | రి స స ||
స్ని - | రు వా - - - || లి క | గో - ళ్ల ||

- రి గ | రి సా || స ని ధా | ని స స ||
- జి ను | కు ని || వ్వో - అ | గు ప డు ||

రి గ రి స | రి మ పా ప మ || పా | - - - ||
చిం - - - | తిం - - చు - || ను | - - - ||

- ప ప | పా ని ని ప మ || ప ని | స రి గ రి ||
- వు ల | కిం - - చు - || న ల | యు త ల - ||

సా | సं ని ప || నీ | సं సं సं ||
పో | యు ని ను || చి | త్త ము న ||

- గं రिं | సं సా || సं ని పా | ని సं ని సं ||
- ని లు | పు నం || గ - న | వి ధ - ము ||

ప ని సं రिं | గं రिं సं ని ప మ || రి గ | రి సా ||
నీ - - - | వె - లు - గు - || ది క | ను - ||

||తెలియ||

అవతారిక :

ఈ పదము నందలి నాయిక ప్రౌఢ, స్వాధీ పతిక. నాయకుని పట్ల కోపమును నటించుచు, తన సౌందర్యాతిశయమున ఆతనిని యెట్లు స్వాధీనుని చేసుకొని తన వెనువెంట త్రిప్పుకొనగలదో చెప్పుకొనుచు ఆనందించు చున్నది.

శ్రీ — ఝుంపె

తనివి దీరక నన్ను తమకమున నెంతేని
చెనకేవు వద్దు నీ చిత్తమిక వోరి ॥పల్లవి॥

దంటవై నాచేత దలపించు కొనగ దొర
కొంటి వింక నిది నీకు కొలది బడునా
నటున నా ప్రియము నాటిలను నిన్ను నా
వెంట ద్రిప్పక నిన్ను విడుతునా వోరి ॥తనివి॥

గబ్బివై నావాలు గనుగొనల నవ్వులకు
సుబ్బేవు నీవు నీ వొడబడికల
నిబ్బరపు నా వలపు నెలకొన్నయపుడేని
అబ్బురంబగు గర్వమణచనా వోరి ॥తనివి॥

మెట్టుకొని నీవు నా మెఱుగు బయ్యెద చెఱగు
పట్టేవు నీకు నీ పరిణామమా
గట్టివై కడితివి తిరువేంకటేశ్వరుడ
యిట్టట్టు నిన్ను బోనిత్తునా వోరి ! ॥తనివి॥

శృం : 4-38

వ. - ప మ పా ప ని సా || రీ గ రి సా స | - గ రి సా స రి || స ని పా నీ స ||
- త ని వి తీ - - || ర క - స న్ను | - త మ కా న - || నె - - తే ని ||

- ప ని స రి గ రి || స ని ని రి స ని సీ ప ||
- చె న కే - - వు || వ - - - ద్దు - నీ - ||

- మ మ పా ని ని || ప మ రి గ రి స రి || మ
- చి త్త మి క - || నో - - - - - రి || - ||తని||

చ. - మ మ పా - మ || రి గ రి స స | - గ రి సా స రి || స ని ఫా ని స స ||
- దం ట వై - - || నా - చే - త | - వ ల పిం చు - || కొ - న గ దొ ర ||

- ఫ ని స రి గ రి || రి స నీ స | రి మ ప ని ని ప మ || పా - - - ||
- కొం - టి విం క - || ని ది నీ కు | కొ ల ది బ - డు - || నా - - - ||

- ప మ పా ప ని సా || రీ గ రి స స స ||
- నం - టు న - - || నా - - ప్రి య ము ||

- గ రి సా స రి || స ని పా ని సా ||
- నా - టి ల ను || ని - - న్ను నా ||

- ప ని స రి గ రి || స ని ని రి స ని ని ప ||
- వెం - ట - ద్రి - || ప్పు - క - ని - - న్ను ||

- మ మ మ పా ని ని || ప మ గ రి రి స రి ||
- వి డు తు నా , - || ఓ - - - - - రి || ||తనివి||

అవతారిక :

ఇందలి నాయిక ప్రేమోత్కంఠిత. "ఇంత వలపు గల దానను. నాకు కోపము లేటికే? అతడు దగ్గరకు రాగానే అన్నియు మరచి పరవశమగుదును. కన్నులతో జంకించెదను ఆతనిని కౌగిలింపక మానుదునా? అతడు చేరువైనప్పుడు నా సిగ్గులన్నియు మాయ మగును. ఇటువంటి దానను నన్నేలిన నా నాధునికి నా గుణములు తెలియవా"? అని తన మనోభావములను చెలికి చెప్పుకొనుచున్నది.

రాగ లక్షణము :

కన్నడ గౌళ ప్రాచీన రాగము. ఇప్పటి వాడుక ప్రకారము ఇది 22వ మేళమగు ఖరహరప్రియ జన్యము. మేళకర్తల పుట్టుపూర్వోత్తరమునకు ముందే ప్రచారమునకు వచ్చియున్న రక్తిరాగములలో కన్నడగౌళ యొకటి. మేళకర్తలు ఏర్పడిన పిదప ఇట్టి రాగములకు జనక రాగములు నిర్ణయింపబడినట్లు తోచుచున్నది. ఇటీవలి వాగ్గేయకారులు కూడ యీ రాగము నందు రచనలు చేసి యున్నారు.

ఆరోహణ : స రి గ మ ప ని స

అవరోహణ : స ని ద ప మ గ స

కన్నడగౌళ—రూపకం

ఇటువంటి దాన నాకేటి యలుకే
గట కట తా రాగా గా దనేనా నేను? ॥పల్లవి॥

మాటలాడ కుండు గాని, మనసు లోపల నైతే
నాటినది తన మీద నా చిత్తము
కాటుక కన్నుల జూచి కసరుదుగాని నేను
వాటపు వలపు మీద వంతుబో లోలోనే ॥ఇటు॥

దగ్గరి రాకుందుగాని, తా నన్ను నంటినప్పుడే
వెగ్గళించి సిగ్గులెల్లా వీడ గలవే
యెగ్గు వట్టి వుందుగాని, యేపాటి నవ్వించినాను
అగ్గలపు సరసము లాడుదుబో నేను ॥ఇటు॥

నివ్వోగ గందితి గాని, నేడు నన్ను గూడ గాను
పవ్వళించి నప్పుడే పో పరవశము
యివ్వల శ్రీ వేంకటేశుడేగ తమాయ నాతోను
జవ్వన భారము చేత జడిసీ బోతనువు! ॥ఇటు॥

శృం : 25– 366

ప. - గ మ పా ప మ || - ని ద ప ని సా ||
- ఇ టు వం - టి || - దా - - - న ||

- స ని ని ద ద ప ప మ మ గ || గ స రి గ మా - - ||
- నా - కే - - - టి - _ - || య - లు - కే - - ||

- రి గ మ పా - || ని ద ద ప మా మ గ మా ||
- క ట క ట - || తా - - - రా - - గా ||

- ని స రి గ మా || ప మ గ గ స సా ||
- కా ద నే - - || నా - - నే - ను || ||ఇటు||

చ. - మ గ మ పా ప || మ గ ప మ గ గ స స ||
- మా - ట లా డ || కుం - - - డు గా - ని ||

- ని ధ ఫ ఫ ని ఫ || నీ సా సా ||
- మ న సు లో - ప || ల నై తే ||

- ఫ ని స రి గ మ మ || గ స రి గ మా ||
- నా - టి న - - ది || త న మీ - ద ||

- ప ని సా ని ద పా ప మ || పా - - - - ||
- నా - - చి - - త్త - || ము - - - - ||

- ప నిపనీ || సా సని సా సం ||
- కాటుకక || న్నులు - జూచి ||

రి రి గ మ మ గ ప మ గా || సా నిసనిదపా ||
కస - రు దు - గా - - || ని నే - - - ను ||

- ప ని స రి గ మ గ స || రి గ స స ని స ని ద ప ||
- వా - టపు - - - - || వ - ల పు మీ - - - ద ||

- ప ని సా స ని ని ద ద ప || స ని ని ద ద ప ప మ మ గ గ స ||
- వం - తు బో - - - - - || లో - - - లో - - - నే - - - || ||ఇటు||

అవతారిక :

ఇందలి నాయిక విరహోత్క. నాయకుని చేతలకు తానెంత వ్యధ చెందెనను ఆతనిని బాయలేని ప్రేమచే, "నీవెంత చేసినను ఎట్లు చేసినను యౌవనవంతురాలనగు నేను నిన్ను బాయగలనా? ఇల్లాలినైన నాయందు నీ కరుణయుండుటయే నాకు చాలునులే! నిన్ను మాటలని దెప్పుటకు నాకు వశమా?" అని నాయకుడగు శ్రీ వేంకటేశ్వరునకు చెప్పుకొనుచు ఆతని కరుణకు అర్థించుచున్నది.

కన్నడగౌళ—రూపకం

లోకపు నీ చేతలకు లోనేకాదా
నీకు మారుకొని యుండ నేరుపా నాకు ? ॥పల్లవి॥

వుడివోని జవ్వనము వొడిగట్టుకొని నీతో
పడిబెట్టి యలుగగ సంగతే నాకు
చిడిముడి కోరికలు చిత్తములో నుండగాను
తడిసి నిన్ను బాయగ తగునా నాకు ? ॥లోకపు॥

వుప్పతిల్లు జన్నులు వురమున మోచుకొని
చిప్పిలనీ నేరాలెంచ జెల్లునా నాకు
ముప్పిరి మొగమోటలు మోముమీద నుండగాను
అప్పుడే నిన్నణకించ నసువా నాకు ? ॥లోకపు॥

నించుకొన్న జవ్వనము నిలువున బెట్టుకొని
చెండసేసి పెనగగ సరవే నాకు
అండనే శ్రీ వేంకటేశ అంతలో నన్నేలితివి
అందుకాచి దూర దగ నవునా నాకు ? ॥లోకపు॥

శ్లో : 23—218

(ఇది పెదతిరుమలాచార్యులవారి రచన.)

ప. - రి గ । మ మ గ గ స ॥ ని ధ ప । ని ని సా ॥
- లో - । క పు - నీ - ॥ చే - - । త ల కు ॥

ని స । రి గ మా గా ॥ సా । - - - - - ॥
లో - । నే - - కా ॥ దా । - - - - - ॥

- స । స స ని ని ధ ॥ ధ ని పా । ని ని సా ।
- నీ । కు మా - - రు ॥ కొ - ని । యుం - డ ।

రి గ మా । మ గ మా - ॥ ప మ గా । ప మ గా సా ॥
నే - - । రు - పా - ॥ నా - - । - - - కు ॥ ॥లోకపు॥

చ. - ప ప । ప పా - ॥ మా । రి గ మా ॥
- పు డి । వో ని - ॥ చి । వ్వ న ము ॥

- రి గ । మా పా ॥ ని ద ద ప । మా మ గ మా ॥
- వా డి । గ ట్టు ॥ కొ - ని - । నీ - - తో ॥

- ని స । రి గ మా ॥ ప ప । ని ప నీ ॥
- స డి । బె - ట్టి ॥ య లు । గ - గ ॥

- స । సా ని ద పా ॥ నీ । సా - - ॥
- సం । గ తే - - ॥ నా । కు - - ॥

- ని స । రి - గ మా ॥ రి గ మా । మ గ గా సా ॥
- చి డి । ము - - డి ॥ కో - - । రి - క లు ॥

- సఀ । సఀ సఀ సాఀ ॥ గఀ సఀ ని ద । ప నీ సఀ ॥
- చి । త్తము లో ॥ నుం - - - । డ గా ను ॥

- ప ని । సఀ సాఀ సఀ ॥ ని స ని । ద పా ప ॥
- తడి । సి ని న్ను ॥ జా - - । య గ - ॥

మ ప । సఀ ని ని ద ద ప ప మ ॥ రి గ మా । గ గ సా ॥
త గు । నా - - - - - - - ॥ నా - - । - - కు ॥ ॥లోకపు॥

అవతారిక :

ఇది నాయిక ముగ్ధ మానవతి. ఈమెను చెలి, "అతడు నీ కడకు వచ్చి విడె మియ్యగా ఏల వద్దందువే? ఉంగరములు మొదలగు ఆభరణములు ఇయ్యగా నీవు అలుకతేల చూపెదవే? నిన్ను కౌగిట నలమి కప్పురపు బాగాలు కొరికియ్యగా గైకొనక అలయింతురా? అతని వలపు చేతలను తెలుసుకొని ఆనందముతో ఒడబాటును చూపక వట్టి ముద్దరాలవలె నీ వేల యుందువే? పట్టపు దేవులలో మేటివైన ఓ అలమేలుమంగా! అతని చేతల కియ్యకొని ఆనందించవమ్మా!" అని బుజ్జగించి, లాలించి చెప్పుచున్నది.

రాగ లక్షణము :

మనోహరి ప్రాచీన రాగము. తాళ్ళపాకవారి రచనల తరువాత ఇందు త్యాగరాజ స్వామివారి ఒక్క కీర్తనయే కనబడుచున్నది. నిజమునకు అతి మనోహరమైన ఈ రాగమునందు వాగ్గేయకారులు రచనలు చేయక యెందుకు వదలినారో తెలియదు. ఇది యిప్పటి వాడుక ప్రకారము 22వ మేళమగు ఖరహరప్రియ జన్యము. స రి గ మ ప ద స | స ద ప మ గ రి స అనునవి ఆరోహణావరోహణములుగా త్యాగరాజస్వామి కీర్తనమునందు కనబడుచున్నవి. లక్షణకారుల గ్రంథములయందు ఈ రాగమును గురించిన చర్చ ఇంతవరకును కనిపించుటలేదు.

మనోహరి—ఝంపె

అలమేలు మంగవు నీ వన్నిటా నేరుపరివి
చలము లేటికి నిక సమ్మతించవే ! ॥పల్లవి॥

విడియము చేతికిచ్చి విభుడు వేడుక పడి
వొడి వట్టి పెనగగా నొద్దనకువే
వుడి వోని వేడుకతో నుంగరము చేతికిచ్చి
యెడయక వేడుకొనగా నియ్యకొనవే ! ॥అల॥

చిప్పిలు వలపు తోడ చెక్కులు నొక్కుచు మోవి-
గప్పుర మందియ్యగాను కాదనకువే
కొప్పు దువ్వి బుజ్జగించి కొసరి మాటలాడి
అప్పసము నవ్వగాను అట్టె కానిమ్మనవే ! ॥అల॥

యిచ్చగించి శ్రీ వేంకటేశ్వరుడు నిన్ను గూడి
మచ్చిక గాగిలించగాను మారాడకువే
పచ్చడము మీద గప్పి పట్టుపు దేవుల జేసి
నిచ్చలాన నేలుకొనె నీవూ గైకొనవే ! ॥అల॥

శృం : 25-31

ప. - ప మ పా ద । సా స స ద స ॥ - ప ద స స ద ప మ । రి గ గ రి రి స ॥
- అ ల మే లు । మం గ వు - నీ ॥ - వ - న్ని టా - - - । నే రు ప - రి ది ॥

- స ద స గ రి రి స । రి గ మ గ గ రి రి స ॥
- చ ల ము లే - - - । టి - కి - నిం - - క ॥

- రి గ మా పా ద స । దా ప మ పా - ॥
- స - మ్మ తిం - - । - చ - వే - ॥ ॥అలమేలు॥

చ. - రి గ మా పా - మ । మ రి గా గ రి రి స ॥
- వి డి య ము - - । చే - తి కి - - చ్చి ॥

- గ రి స స ధ స । స గ రి గ గ రి రి ॥
- వి భు డు వే - - । డు - క ప డి - - ॥

- ప మ పా ద । ప ద సా ద ప మ గ రి ॥
- పొ డి వ ట్టి । పె - న గ గా - - - ॥

స గ రి గ మ ప మ । పా - - - ॥ - ప ద సా రి । స గ రి గ గ రి రి ॥
వొ - - - ద్ద న కు । వే - - - ॥ - వు డి వో ని । వే - డు క తో - - ॥

- రి గ మా మ రి గ । గ రి రి సా స ॥
- ము్ం - గ ర - ము । చే - తి కి చ్చి ॥

- ప ద సం రీం గం ఠి రి సం । ద ప మ గ రి ॥
- యె డ య క - - - - । వే డు కో న గ ॥

స గ రి గ మా గ రి । సా గ రి గ మ పా ॥
ని - - - య్యా కో న । వే - - - - - ॥ ॥అలమేలు॥

అవతారిక :

ఇందలి నాయిక విరహోత్కంఠిత, స్వీయ, ముగ్ధ. ఈమెకు ఉపచారములు చేయుచు చెలికత్తెలు, "ఏమిమందులు వేసినను ఈమెకు సుఖము చేకూరదు. చిత్తజగురుడగు ఈమె నాథుని గొనివచ్చి ఆతనితో చికిత్స చేయించిననే ఈమె సుఖపడగలదు. మగువలకు వలపు తాపములయందు మగడుగాక మరేమి మందు గలదు?" అని ఎకసెక్కములాడుచు ఆమెను మేలమాడుచున్నారు.

రాగ లక్షము :

సైంధవి ప్రాచీన రాగము. భాషాంగము. ని స రి గ మ ప ద – ని ద ప గ రి స ని ధ అనునవి ఆరోహణావరోహణములు. ఇది యిప్పటి 22వ మేళమగు ఖరహరప్రియ జన్యము. 'పా ద ప మా' – 'పా ద మా' అనునప్పుడు శుద్ధధైవతమును 'పా మా' అనునప్పుడు అంతర గాంధారచ్ఛాయగల శుద్ధ మధ్యమమును పలికించుట సంప్రదాయము. 'రి ని సా రి గ మా' 'రి గ మ రి గ సా' అనునవి తరచుగా వచ్చు ప్రయోగములు. వెంకటమఖి సంప్రదాయమున సంపూర్ణముగా యీ రాగము చెప్పబడి యున్నది. కాని వాడుకయందు నిషాదాంత్యముగనే కనబడుచున్నది. 'దేశాళం' అని తాళ్ళపాకవారి రచనలలో కనబడుచున్న రాగమునకు స్వరూపము తెలియవచ్చుటలేదు. కాని యీ రాగమునందలి రచనలు కొన్ని మనోజ్ఞములుగా నుండుటచే వీటిని సైంధవి రాగమున స్వరపరచడమైనది. సైంధవి రాగమునందు తాళ్ళపాక వారికి ఒక వంద సంవత్సరముల తరువాతి వాగ్గేయకారులైన క్షేత్రజ్ఞులవారి రచనలు కనబడుచున్నవి. దీనికి తాళ్ళపాకవారి కాలమునందు పేరేది యున్నదో తెలియుటలేదు. కాని ఇది ప్రాచీన రాగమనుట మాత్రము తథ్యము.

సైంధవి—తిశ్రఏక

ఏమి మందు గద్దె యింతులాల యీ
రామకు దిరుపతి రాముడే మందు ||పల్లవి||

వెలసెటి విరహాన వేగేటి యింతికి
చెలియలాల మనమేమి సేతమే
చలి వేడి వలపుల చవిగన్న యీపెకు
ఫలపించిన తవ వరుడే మందు ||ఏమి||

పొది గొన్న తమకాన బొరలెటి కాంతకు
చెదరక మనమేమి సేతమే
పుదుటు గోరికల నొనరెటి యీాపెకు
మదిలోపలి తన మగడే మందు ॥ఏమి॥

పొల్ల వోని యాస బొరలెటి మగువకు
చెల్లబో మనమేమి సేతమే
కొల్లగా రతి నింతిగూడినా డీపెకు
నల్లని (శ్రీ) వేంకట నాథుడే మందు ! ॥ఏమి॥

శృ : 16(2)–108

(ఇది తాళ్ళపాక చిన తిరుమలాచార్యులవారి రచన)

ప. ని స రీ రి గ । మా గ రి సా ॥ సా స గ రి ని । సా - సా - ॥
ఏ - మి మం - । దు క - ద్దె ॥ ఇం తు లా - - । ల - యీా - ॥

సా పా పా । ప ప ని ద మా ॥ గ మ పా మా । గ రి సా - - ॥
రా మా కు । తి రు ప - తి ॥ రా - ము డే । మం - దు - - ॥ ॥ఏమి॥

చ. రి గ మా గ రి । స స రి ని సా ॥ ని స రి గ మా । గ రి గ రీ - ॥
వె ల సె టి - । వి ర హా - న ॥ వే - గె - టి । యిం - తి కి - ॥

స ప పా ని ద । ద మ మ గ రీ ॥ ని స రి గ మా ప మ । గ రి గ రి సా ॥
చె లి య లా - । ల - మ - న ॥ మే - మి - సే - - । - - - త మే ॥

స ప పా పా । ప ప ని ద మా ॥ ప ద ప ద ని ద నీ । ద ప మ గ రీ ॥
చ లి వే డి । వ ల పు - ల ॥ చ వి గ - - - న్న । యీా - పె - కు ॥

స ప పా పా ద ప । మ రి గ రి రీ ॥ ని స రి - గ మా । గ రి గ రి సా ॥
వ ల్లిం చి - - । న - త - న ॥ వ రు డే - - - । మం - - - దు ॥ ॥ఏమి॥

అవతారిక :

తినుటయు, తిరుగుటయు, పాప పుణ్యములు చేయుటయు, కంపులు ఇంపులు, కలవి, లేనివి ఊహించుటయు తప్ప వేరొక విధములేని యీ శరీరము కంతల బొంతవలె జీవుడు మోసి కొని తిరుగుచున్నాడే కాని, ముక్తిమార్గమును తెలుసుకొనలేకున్నాడు. శ్రీ వేంకటపతిని నమ్మి కొలిచిన వారికి జ్ఞానము, సుఖము మొదలగునవన్నియు కలుగుచున్నవి కదా అని అయ్యవారు యీ రచనయందు చెప్పుచున్నారు.

ఈ రచన 3౩౫వ రేకునను కలదు. అందు దీని రాగము 'దేసి', దేశాళం యొక్క లక్షణములుగాని సంపూర్ణ స్వరూపము గాని లభ్యముకానందున దీనిని, ఇతర దేశాళ రాగ రచనలను సైంధవిలో స్వరపరచడమైనది.

సైంధవి — ఆది

ఎన్నాళ్ళున్నా నిట్టె కదా
విన్నని వెరగులె వేడుకలాయ ॥పల్లవి॥

భువి నెట్టున్నా బోయేదే కా
చవులకు జవియగు శరీరము
ధ్రువమని యీ సుఖ దుఃఖ రోగములు
భవముల కిదియే బంధము లాయ ॥ఎన్నా॥

ఎంత వొరలినా నిదే తాగద
కంతల కంతల కాయమిది
బొంత దగులుచుక బొరలగ బొరలగ
సంత కూటములె సరసము లాయ ॥ఎన్నా॥

కైవుసేసినా ఘనమౌనే కా
పాపము బుణ్యము బైపైనే
యీ పుట్టుగునకు ఈ వెంకటపతి
దీపించగ బెను దెరు వొకటాయ! ॥ఎన్నా॥

అ : 11(2)–59

ప. ణ్ సా సా స ణ్ | సా రి గ | రీ - - ||
ఎన్నా ళ్లు న్నా - | ని ట్టై క | దా - - ||

మా ప ప ద ప ప మ | గ రి గ స | రి ణ్ సా ||
వి న్న ని వె ర గు లె | వే - డు క | లా - య || ||ఎన్నా||

చ. స ప పా పా ప మ | ప ని ని ద | ద ప పా ||
భు వి నె ట్టు న్నా - | బో - యే - | దే - కా ||

మ మ ప ప ద ప మ మ | గ రీ గ | మా - - ||
చ వు ల కు చ వి య గు | శ రీ ర | ము - - ||

ప ని ని ద ద ప ప ప | ప మ ప మ | మ గ రి స ||
ధ్రు వ మ ని యీ - సు ఖ | దుః - ఖ రో | - గ ము లు ||

ణ్ ణ్ స స రి గ మా | గ రి గ స | రి ణ్ సా ||
భ వ ము ల కి ది యే | బం - ద ము | లా - యె || ||ఎన్నా||

అవతారిక :

ఇందు నాయిక ప్రౌఢ. ఈమె "నేనేమి చేసినను, ఎట్లు చేసినను నీవు ప్రానువలె నిశ్చలుడవై యున్నావు కారణమేమి? నాకడ వేసాలు వేసిన నీకత లెల్ల నేనే పైకొని కూడిన యప్పుడు బైటపడినది." అని నాయకుని మందలించుచున్నది. ఇందు అయ్యవారు అనన్య సామాన్యమైన శృంగార సౌరభములను సరసమైన పదములతో చిత్రించినారు.

సైంధవి — చాపు

మీద మీద వలపెక్కె మేలు మేలోయి
చీదర రేచేవు నన్ను చెల్లు లేవోయి ॥పల్లవి॥

నిద్దురో నివ్వెరగో నేనేమో చెప్పగాను
వొద్దనుండే వూ కొనవు వోయి మేలోయి
పెద్దరికమో బీరమో బెట్టి వీడె మడిగితే
కద్దనవు లేదనవు గర్వమేలోయి ॥మీద॥

కాకలో వీకలో కడు నేను నవ్వినను
మాకు వలె నున్నాడవు మతక మౌనోయి
వేకమో వెరపో వేగనే జేయి వేసితే
కేకరించి ములిగేవు గేలి యేలోయి ॥మీద॥

ఆసలో వాసులో అండ నేను నిలుచుంటే
మేసుల గాగలించేవు మెస్తిలేవోయి
జాసతో శ్రీవేంకటేశ పంతాన నన్ను గూడితి
వేసము లెల్లా దీరె నింతలాయ నోయి! ॥మీద॥

శృం : 26—91

ప. ప పా | ప మ గ రి || గ రీ | సా సా ||
మీ ద | మీ - ద - || వ ల | పె క్కె ||

ని సా | రి గ మా ప మ || గ రీ | గ రి సా ||
మే లు | మే - లో - - || - యి | - - - ||

ని సా | రి గ మ రి || గ రీ | గ రి రి స సా ||
చీ ద | ర - రే - || చే వు | న - - - న్ను ||

ని సా | రి గ మా || పా - | ప మ గ రి గ మ పా ||
చె ల్లు | లే - వో || యి - | - - - - - - - || ॥మీద॥

చ. - - మ | మా మా || ద ప ప మ గ | రి రి సా ||
- - ని | ద్దు రో || ని - - - - | వ్వె ర గో ||

- - ని | సా రీ || రి గ మా - రి | గ రి రీ ||
- - నే | నే మొ || చె - ప్ప - - | గా - ను ||

- - స | పా ప మ || గ రీ | గ రి స స ||
- - వ | ద్ద నుం - || డే - | వు - కొ న ||

స గ రి ని | సా సా || రి - గ మ | పా పా ||
వు - - - | వో యి || మే - - - | లో యి ||

- - ప | పా ప మ || ప ద ని ద నీ | ని ద పా పా ||
- - పె | ద్ద రి క || మో - - - - | చే - - ర ||

మా రి గ | మా పా ద ప || ఘ మ రి | గ రి రీ ||
మో జె - | ట్టి పీ డె - || మ డి గి | తే - - ||

- - స | ప మ ప ద ని ద || నీ ని ద | ద ప మ రి గ రి ||
- - క | ద్ద న వు - - - || - లే - | ద - - - న - ||

రీ ని | సా రి గ || మా ప మ గ రి | సా స రి గ మ ||
వు గ | ర్వ మే - || లో - - - - | - యి - - - || ॥మీద॥

అవతారిక :

ఈ పదము నందలి నాయిక మానవతి. నాయకుడగు శ్రీ వేంకటేశ్వరుని చిలిపి చేతలకు ఓర్వక, "నీవు వేయు పథకములు నాకు తెలియవా? ఇందరు సతులను ఒడబరచి వారిని వేధించనేల? ఊరకే యుండరాదా? మగువలను ఏలి గుంపులుగా జేసి తలలు వంచుకొనునట్లు చేయుట నీకు తగునా? ఊరకే యుండలేవా? నన్ను వేడుకొని నాతో నానందించి పువ్వులను వేసెదవేలా? నీకు పొద్దుపోక నీ కూరిమి సతులకు పోరులు పెట్టి ఆనందించుటయేనా నీ పని?" అని నాయకుని మందలించు చున్నది.

సైంధవి (దేశాళం)—రూపకం

ఇంతేసి మతకాలు నే నెఱగనివా
పొంత నుండి నవ్వేవు పొద్దు వోదానీకు ॥పల్లవి॥

తారుకాణ లంతేసేల తగవు నడపరాదా
గారాపు నీ వెఱగని కల్ల వున్నదా
కూరిమి సతులమూక కూరిచి తలవంచేవు
పోరులేల పెట్టేవు పొద్దు వోదానీకు ॥ఇంతే॥

వొడ బరచగనేల వూరకే వుండగరాదా
తడవితిమా నీ వింతయు నేరవా
కడగడ లటుదొక్కి కమ్మి నన్ను వేడుకొంటా
బుడికేవు నన్ను నీవు పొద్దు వోదా నీకు ॥ఇంతే॥

నివ్వెరగందగ నేల నిచ్చలాన నుండరాదా
జవ్వనపు నా చేత నీసలిగె కాదా
యివ్వల శ్రీ వేంకటేశ యిట్టె నిన్ను గూడితివి
పువ్వులనేల వేసేవు పొద్దు వోదా నీకు? ॥ఇంతే॥

శృం : 27—81

ప. ని స రి గ మా ప మ || గ రి గ రి సా ||
ఇం = తే - సి - - || మ త కా - లు ||

గ రి ని స రి గ || మా - - - - ||
నే - నె ఱ గ ని || వా - - - - ||

ప ద ప ద ని ద నీ || ని ద ద ప మా ||
పొం త నుం - - - డి || న - వ్వే - వు ||

రి గ మా పా ద ప || మా ప మ గ రి సా ||
పొ ద్దు వో దా - - || నీ - - - - కు || (ఇం తేసి)

చ. ప ప పా పా || మా ప మ గ రి సా ||
తా రు కా ణ || లం తే - సే - ల ||

ని స రి గ మా ప మ || గ రి గ రి సా ||
త గ వు న డ - - || ప - రా - దా ||

ప ద ప ద ని ద నీ || ని ద ద ప ప మ ||
గా - రా - - - వు || నీ - నె ఱ గ ని ||

రి గ మ ప పా ద ప || మా ప మ గ రి సా ||
క - ల్లి - వు - - || న్న - - - - దా ||

ప ప పా ప ప || మా ప మ గ రి సా ||
కూ రి మి స తు || ల - - మూ - క ||

ని స రి గ మా ప మ || గ రి గ రి సా ||
కూ రి చి - త ల - || వం - చే - వు ||

ప ద ప ద ని ద నీ || ని ద ద ప ప మ ||
పో రు తే - - - ల || పె - ట్టే - వు - ||

రి గ మ ప పా ద ప || మా ప మ గ రి సా ||
పొ ద్దు వో - దా - - || నీ - - - - కు ||

||ఇం తేసి||

అవతారిక :

ఇందలి నాయిక జాణ, ఖండిత. ఈమె నాధునితో "నీవు కావలెనన్న నేను వద్దంటినా? నిన్నేమైన గద్దింపులతో అడ్డుకుంటినా? నీ గుణములనేమైన దిద్దుటకు ప్రయత్నించితినా? నీ వద్ద నేనెట్లుండినను యుండితిని గాక, చలముతో నిన్నేమైన సాధింపవచ్చితినా? ఉన్నవి లేనివి కల్పించి తారుకాణలేమైన బెట్టితినా? అవ్వలయేమైన అనుకొని నవ్వుకొన్నానేమోగాని, నిలువునా నిన్ను ఏమైన అని నొప్పించితినా? పంతములాడి వంతులు వేసుకొని నిన్నేమైన భంగపరుప జూచితినా! నీవు నాకెంత చనవిచ్చినా ఇచ్చెదవు గాక నీ వెరుగవా? ఊరకున్నవారితో వూరే ఓపదు సుమా!" అని తన నాధుడగు శ్రీ వేంకటేశ్వరుని కల్లబొల్లి మాటలను ఖండించి చెప్పుచున్నది,

సైంధవి (దేశాళం)—తిశ్రఏక

ఊరకున్న వారితోడ వూరునోప దెలుగవా
చేరినాతో సుద్దులెల్లా జెప్పేవు గాక

- బె | ట్టి న నీ || పై - - - | సే - స లు ||

సా ప రి | గ స రీ || గా - | మ గ గ రి ||
- శి ర | ను - పై || నిం - | డె - నా - ||

రీ గ | మ ప ప ప మ గ || గ రి రి మ రీ | సా - - ||
- చిం | దె - నా - - - || నీ - - - - | వై - - ||

- - స ప | ప ప మ గ గా ప మ గ రి || మ గా మా - | పా పా ||
- - అరు | దై - - - (ు) - - - - - || వేం - క - | టే శ ||

- - మ గ | మా ప ద పా ప ప మ గ || రి గా మా గ | రీ రీ ||
- - అ ల | మే - - - లు - - - || మం - గ - | యీా కె ||

రీ మ గ | మ ద పా || ప ప మ గా - | గా మ రి రీ ||
- గ రి | మ - ని || న్ను - - - - | గూ - - డి ||

- - స ని | సా స రి గ మ || పా - | గ రి స ని || సా ని | సా సా ||
- - గ - | ద్దె పై - - - || గూ - | చు - న్న - || ది అం | గ న ||

అవతారిక :

ఇందు కోపోత్కంఠితయగు నాయికను చెలులు మందలించుచున్నారు. "అతని తప్పేమియులేదు. అతడు కొలువుండి యుండుట నేరమా ? నీతో చనవున నుండి సరసమాడుట నేరమా ? వాకిలి తెరిచి అతనిని పిలిచి ఆదరించరాదా !" అని దగ్గరి వారగు చెలులు తరచి తరచి నాయికకు చెప్పుచున్నారు.

కురంజి—రూపకం

దండనున్న చెలుల మిందరము సాక్షి
నిండు దొర యీతనికి నేరమేమి లేదు ! ॥పల్లవి॥

వట్టి చలములుమాని వాకిలి దెరవరాదా
యిట్టె విభుడు వచ్చి యీడనున్నాడు
వొట్టినట్టు కొలువై వుండిన దొక్కటేకాని
నెట్టన నితని వల్ల నేరమేమీ లేదు ! ॥దండ॥

దిచ్చరి కోపము మాని తెర దియ్యరాదా
చొచ్చి వచ్చి రమణుడు చూచీ నిదే
అచ్చముగ సరసము లాడిన దొక్కటే కాని
నిచ్చలు నితని వల్ల నేరమేమీ లేదు ! ॥దండ॥

పంతపు వేసాలు మాని పయ్యెద దెడలించరాదా
చెంత శ్రీ వేంకటేశుడు చేయిచాచీని
యింతలోన నిన్నుగూడె నిదియొక్కటే గాని
నింతము సేసలితని నేరమేమీ లేదు ! ॥దండ॥

శృం : 19–49

ప. రి మ గ సా స || - ని స రి సా ని || - ధ స ని సా రి || గ స రీ - - ||
దం - డ ను న్న || - చె లు ల మిం - || - ద ర ము సా - || శి - - - - ||

- స రి గ మా || పా ప ప మ గ మా ||
- నిం డు దొ ర || యా త - ని - కి ||

- రి మ గ సా స || స ని నీ సా ప మ గ రి || స రి మ గ సా స ||
- నే - ర మే మి || లే - - దు - - - - - || - దం - డ ను న్న ||

చ. - స స స స స || ని స గ రి రి స సా స ని నీ ||
- వ ట్టి చ ల ము || లు - - - మా - - ని - - ||

- ధ స సా ని స స || రి రి గ స సా || - ని సా రి రి || గ స రీ గా ||
- వా - కి లి - తె || ర వ రా - దా || - యి ట్టె వి భు || డు - వ చ్చి ||

- గ మా పా || గ మ రీ సా - - ||
- యా డ ను || న్నా - - డు - - ||

- ప పా ప మ గా || గ మ రీ మ గ మా ||
- వొ ట్టి న - - || ట్టు - - కొ లు వై ||

- ప ప ప ప మ గా || మ ద ప మ గ రి ||
- వుం డి న దొ - క్క || చే - కా - ని - ||

- మ గ మ గ మ || పా - మ గా - రి రీ ||
- నె ట్ట న ని త || ని - - వ - - ల్లి ||

- ధ స ని స రి గ స || రీ సా - - || - రి మ గ సా స ||
- నే - ర మే - - మీ || లేదు - - || - దం - డ ను న్న ||

అవతారిక :

ఇందు బాలకృష్ణుని చేతలను తల్లి యశోదమ్మకు చెప్పుచు, తమలో తాము ఆనందించుచు గోపికలు గానము చేయుచున్నట్లు అయ్యవారు చెప్పుచున్నారు.

ఇందు ఉద్ధగిరి యను క్షేత్రమును పేర్కొన్నారేమోనని తోచుచున్నది. బిళ్ళగోళ్ళు, సముద్ర బిళ్ళలు, పుట్టచెండులు, సిరిసింగన వత్తి, అను ఆటల పేర్లను చెప్పియున్నారు. వీటిలో ఏవైన ఆటలిప్పుడు మనబాలురు ఆడుచున్నారో యేమో !

రాగ లక్షణం :

ఒకప్పుడు యీ దేవక్రియ రాగము మంచి ప్రచారమున యుండి యుండవచ్చును. ఇది ప్రాచీన రాగము. దీనికే తరువాతి కాలమున 'శుద్ధ సావేరి' యను పేరువచ్చినట్లు తోచుచున్నది. దీక్షితులవారి సంప్రదాయమున ఇంకను దీనిని 'దేవక్రియ' యనియే చెప్పియున్నారు.

స రి మ ప ద స   ఆరోహణము

స ద ప మ రి స   అవరోహణము

ఇది యే పేరుతో పిలువ బడినను 29వ మేళమగు శంకరాభరణ జన్యముగానే వాడుక యందున్నది.

దేవక్రియ—త్రిశ్రఏక

విచ్చన విడిచె యాడీ వీడె కృష్ణుడు
వొచ్చము లేనివాడు వుద్దగిరి కృష్ణుడు !   ॥పల్లవి॥

గల్లు గల్లు మనగాను గజ్జెలు నందెల తోడ
బిల్లగోట్లాడీని పిన్న కృష్ణుడు
కెల్లురేగి వీధులను గేరి పుట్ట చెండులాడీ
బల్లిదుడు గదవమ్మ బాలకృష్ణుడు !   ॥విచ్చన॥

తమితోడ గోపాలులు తాను గూడి ముంగిటను
సముద్ర బిల్ల లాడీ సాధుకృష్ణుడు
చెమటలుగార సిరిసింగన వత్తియాడీ
గుమితాన వీడేయమ్మా గోపాలకృష్ణుడు ॥విచ్చన॥

వుదుటున జారి సారి వుద్ద గచ్చకాయలాడీ
ముదము దొలకగాను ముద్దు కృష్ణుడు
అదివో శ్రీ వేంకటేశుడాట లెల్లా దానెయాడీ
పదివేలు చందాల శ్రీపతియైన కృష్ణుడు ॥విచ్చన॥

అ : 10-172

ప. దా సా రి స దా । ప మ ప పా పా ॥ మ ద ప మ రి స । రి మ పా - - ॥
వి చ్చ - - న । వి డి నెయా డీ ॥ వీ - డె - కృ - । ష్ణ - డు - - ॥

మా ప ద పా । పా ద ప మ రీ స ॥ స ధ స రి మా । పా ద పా - ॥
వొ చ్చ - ము । లే - - ని వా డు ॥ వు - ద్ద గి రి । కృ ష్ణ డు - ॥ విచ్చన ॥

చ. దా ద దా ద । పా ద ప మా మ ॥ రి మ రి స నీ । మ మ పా పా ॥
గ ల్లు గ ల్లు । మ న - గా నె ॥ గ - జ్జె లు అం । దె ల తో డ ॥

దా స పా ద । మా ప రి మ ॥ స ధ స మ రి మ । పా - - - - ॥
బి ల్ల గో - । ట్లా - డీ ని ॥ పి - న్న కృ - ష్ణ । డు - - - - ॥

ప మ ప స ద స । రీ మ స రీ ॥ రీ మ సా రి । దా స పా ద ॥
పె - ల్లు రే - గి । వీ ధు ల ను ॥ గే రి పు ట్ల । చెం డు లా డీ ॥

ప మ ప ద సా రి స । ద ప ద రి సా ॥ స ద స మ రి మ । పా - - - - ॥
బ ల్లి దు ఢు - - - । గ ద వ - మ్మా ॥ బా - ల కృ - ష్ణ । డు - - - - ॥
॥విచ్చన॥

అవతారిక :

ఇందు 'మానవులు చేయు సర్వ కర్మములును పరమాత్ముడగు శ్రీ వేంకటేశ్వరుని లీలలే. దానములు, తపములు, మోసములు, జ్ఞానములు, జపములు వినుతులు, వేదాధ్యయనములు, ఉపవాసాది దినములు దుటయు, తీర్థయాత్రలు చేయుటలు, ఘనమగు పుణ్యములు చేయుటయు, చదువులు చదువుటయు, యోగాభ్యాసాదులను జేయు ఫలము యివన్నియు మానవులకు భగవంతుడగు శ్రీ వేంకటేశ్వరుని కృపాకటాక్షమే. ఇవి యన్నియు నిజమునకు ఆతనికే చెందుచున్నవి' అని అయ్యవారు చెప్పుచున్నారు.

రాగ లక్షణము :

బంగాళ ప్రాచీన రాగము. ఇందు అన్నమయ్యవారి రచనలు అక్కడక్కడ ఉన్నను, వారి తరువాతి వారైన క్షేత్రజ్ఞులు, రామదాసు, నారాయణ తీర్థులు, మొదలైన వారి రచనలు దొరకుటలేదు. ఇటీవలి వారైన త్యాగరాజస్వామివారి రచనలు ఒకటిరెండు యిప్పుడు వాడుక యందున్నవి. రాగస్వరూపమును ఈ రచనల వలననే తెలుసుకొనుటకు వీలున్నది. ఇది యిప్పుడు 29వ మేళమగు శంకరాభరణ జన్యముగా వాడుచున్నారు.

స రి గ మ ప ద ప స : ఆరోహణము.

స ని ప మ గ మ రి స : అవరోహణము.

'ప ద ప ని స' అను ప్రయోగమును కనబడుచున్నది. దీనిని ఇప్పుడు వాడుక యందు వినబడు చున్న పూర్ణచంద్రిక, జనరంజని మొదలగు రాగముల నుండి వేరుచేసి అభ్యసించుట కొంత కష్ట సాధ్యమే.

బంగాళ—త్రిపుట

భావించి తెలుసుకొంటే భాగ్యఫలము
ఆవలీవలి ఫలము లంగజ జనకుడె ॥పల్లవి॥

దానములలో ఫలము, తపములలో ఫలము
మోసములలో ఫలము ముకుందుడె
జ్ఞానములలో ఫలము జపములలో ఫలము
నానా ఫలములును నారాయణుడె ॥భావించి॥

వినుతులలో ఫలము వేదములలో ఫలము
మనసులోని ఫలము మాధవుడె
దినములలో ఫలము తీర్థయాత్రల ఫలము
ఘన పుణ్యముల ఫలము కరుణాకరుడె ॥భావించి॥

సతత యోగఫలము చదువులలో ఫలము
అతిశయోన్నత ఫలము యచ్యుతుడె
యతులలోని ఫలము జితకామిత ఫలము
క్షితి మోక్షము ఫలము శ్రీవేంకటేశుడె ॥భావించి॥

అ: 10–291

ప. సా రి | గా మా || ప ప మ | రీ సా ||
భా - | విం చి || తె లు సు | కొం టే ||

స ని ధ | ని స రీ || గ మ ప మ రీ | సా - - ||
భా - గ్య | ఫ ల ము || - - - - - | - - ||

పా ప | ప మ గ మ రి స || రి గ మ | పా ద ప ||
ఆ వ | లీ - - - వ లి || ఫ ల ము | లం గ జ ||

ప స ని | సా - - || స ని ప మ గ మ | రీ సా ||
జ న కు | డే - - || - - - - - - - | - - || ||భావించి||

చ. స రి గ | మ ప పా || ప మ గ మ | రీ - - ||
దా - న | ము ల లో || ఫ - ల - | ము - - ||

స ని ధ | ని స రీ || గ మ ప మ గ మ | రీ సా ||
త ప ము | ల - లో || ఫ ల - - - | ము - ||

పా ప | ప మ ప మ రీ || స రి గ మ ప ద | పా - - ||
మో న | ము - ల - లో || ఫ - ల - - - | ము - - ||

ప స ని | ప మ రీ || గ మ ప మ గ మ | రీ సా ||
ము కుం - | దు - డే || - - - - - - | - - ||

గ మ ప | ద ప పా || ప స ని | సా - - ||
జ్ఞా - న | ము ల లో || ఫ ల - | ము - - ||

స రి గ | గ మ రీ || స ని పా | సా - - ||
జ ప ము | ల - లో || ఫ - ల | ము - - ||

పా - | సా స ని || ప స ని | పా - - ||
నా - | నా ఫ ల || ము లు - | ను - - ||

స ని ప మ గ మ | రీ రీ || గ మ పా - ద | ప మ రీ సా ||
నా - రా - - - | య ణు || డే - - - - | - - - - || ||భావించి||

అవతారిక :

ఇందు కోరికలను పూర్తిగా అనుభవించి విడిచెదమనుకొను వారిని మనసునందుంచుకొని అట్టివారికి తృప్తి యెట్లు కలుగును, వారెట్లు మృగతృష్ణలను విడువగలరని అన్నమయ్యవారు చెప్పుచున్నారు. కోరికలు తీరని దాహము వంటివని వారి భావము.

రాగ లక్షణం :

ప్రాచీనములగు రాగములకు ఆరోహణావరోహణ క్రమము అంత నిష్కర్షగా కనబడదు. అట్టి రాగములలో శుద్ధవసంత మొకటి. దీనిని యిప్పటి వాడుక యందు గల మేళకర్తలలో 29వ దగు శంకరాభరణ జన్యముగా చెప్పియున్నారు. కాని శంకరాభరణము నుండి దీనిని వేరు చేయుట కొంచెము కష్టసాధ్యమే. ఇతరుల రచనలు యీ రాగమునందు కానవచ్చుటలేదు. బహుశ; శంకరాభరణము నుండి దీనిని విడదీయుట నావశ్యము, అసాధ్యము అని ఇతర వాగ్గేయకారులు తలచి యుండవచ్చునని తోచుచున్నది. వక్రములగు కొన్ని దాటు స్వరప్రయోగములను గమనించి రాగభావమును పోషించు కొనవలెను.

ఆరోహణ : స రి గ మ ప ద ని స.

అవరోహణ : స ని ద మ ప మ గ రి స.

శుద్ధవసంతం – ఝంపె

కడలుడిపి నీ రాడగా దలంచు వారలకు
కడలేని మనసు నకు గడమ యెక్కడిది ॥పల్లవి॥

దాహమణగిన వెనక తత్వ మెరిగెదనన్న
దాహమేలణంగు తాతత్వమే మెఱుంగు
దేహంబుగలయన్ని దినములకు బదార్థ
మోహమేలుడుగు దాముదమేల కలుగు ॥కడలు॥

ముందరెరిగిన వెనుక మొదలు మఱచెదనన్న
ముందరే మెరుంగు దా మొదలేల మఱచు
అందముగ దిరు వేంకటాద్రీశు మన్ననల
కందు వెరిగిన మేలు కలనైన లేదు ||కడలు||

అ: 2-215

ప. ప ప | ద ద మ || ప ప | ద ద మ || పా | ద ద మ || గా | రి రి స ||
క డ | లు డి పి || నీ - | రా - డ || గా | ద ల చు || వా | ర ల కు ||

ని ని | సా స || రి రి | గ గ రి || స రి | గ గా || మ గ | మా - ||
క డ | లే ని || మ న | సు న కు || గ డ | మ య్యో || క్క డి | ది - ||
||కడలుడిపి||

చ. ప ద | ద ద మ || ప ద | ద ద మ || పా | ద ద మ || గ గ | రి రి స ||
దా - | హా మ ణ || గి న | వె న క || త | త్వ మె రి || గె ద | న - న్న ||

స ని | స స రి || గ గ | స రి || గా | మ మ ప || ద మ | పా - ||
దా - | హా మే - || ల ణ | గు తా || త | త్వ మే - || మె రు | గు - ||

రి గ | మ గ మ || గ మ | పా ప || మ ప | ద ద ద || దా | నీ ని ||
దే - | హం - బు || గ ల | య న్ని || ది న | ము ల కు || ప | దా ర్థ ||

ని స | రి రి స || స రి | గ గ రి || మ గ | సా ని || ద ని | సా - ||
మో - | హా మే - || లు డు | గు తా - || ము ద | మే ల || గ లు | గు - ||
||కడలుడిపి||

అవతారిక :

ఇందు దక్షిణ నాయకుడగు శ్రీ వేంకటేశ్వరుని కృష్ణావతారపు కథలు జ్ఞాపకము చేయుచు "స్వామీ నీవు కోరి రాక్షస వివాహము చేసుకొన్నావు. రుక్మిణీదేవి యున్నది. చనవు లిచ్చి నిన్ను మన్నించి నీచే మన్నింపబడిన సత్యభామ యున్నది. నీవు కోరి యేలుకొన్న 16 వేల మంది గోపికలు, రాచకన్యలు ఇంకను గోపికలు, ఇందరుగాక నీకు రాజవీధిలో గంధములు, పుష్పమాలికలు మొదలగునవి తమ మనసుతో నిచ్చి ఆదరించిన కుబ్జ మొదలగు వారున్నారు. ఇందరు సతులను లాలించి ఏలిన నీకు నేను కావలసి వచ్చితినా ఇది నిజమగు ప్రేమయా లేక నాతో నవ్వులాటలా" అని నాయకునడుగు చున్నది. ఈమె యందు నాయకుడగు శ్రీ వేంకటేశ్వరుని అనుగ్రహము పూర్తిగా ఉన్నట్లు తోచు చున్నది.

శుద్ధ వసంతం — రూపకం

నేనెంత నీవెంత నిక్కమా యిది
కానీ లేరా యిది యొక్క కాకు నేనే జాడలా ॥పల్లవి॥

కోరివేడి తగిలిన గోపసతు లుండగాను
అరయ నా కొంగు పట్టే వలసతినా
మేరతో బెండ్లాడిన రుక్మిణిదేవి వుండగాను
యేరా నాతో నవ్వేవు యెగసక్కెమా ॥నేనెంత॥

చనవిచ్చి మన్నించిన సత్యభామ వుండగాను
చెనకేవు నే నీకు జిక్కితినా
పనివడి తెచ్చుకొన్న పదారువే లుండగాను
నను జెక్కు నొక్కేవు నాటకములా ॥నేనెంత॥

గంద మిచ్చి మెప్పించిన కలికి యొకతె యుండ
అంది నన్ను గాగిలించే వాగడములా
కందున శ్రీ వేంకటేశ కలసితి విటు నన్ను
చిందేవు మోహము నాపై చిత్తమింత వచ్చెనా ॥నేనెంత॥

శృం : 17—271

ప. గా మ గ గ రి గ రి సా || ని రి స ని స ధ నీ సా ||
నే - - నెం - - - త || నీ - - - వెం - - త ||

- స రి గా || మ గ గ రి స రి ||
- ని క్కె మా || - - - - యి ది ||

- గ మ పా ప ద ని || సా ని రి స ని స ద ని ||
- కా - నీ తే - - || రా యి - ది - యొ - క్క ||

- స సి ద మ పా || ద మ ప గ మ రి ||
- కా - కు - సే || సే - జా - డ లా || ||నేనెంత||

చ. - ద ద పా ద || ప ద ని ప దా || - మ ప మ గ మ || రి గ మ పా ప ||
- కో రి వే డి || త గి లి న - || - గో ప స తు లుం || - - డ గా ను ||

- గ మ ప ప ద ద || ని ప ద ని సా || ని రి స ని స ద నీ సా ||
- అ ర య నా - - || కొం - గు ప ట్టే || వ - ల - స - తి నా ||

స రి గ స రి || గా మ గ రీ | రి మ గ గ రి సా || స ద నీ సా సా ||
మే ర తో - బెం || ల్గా డి వ రు | క్రి - ణీ దే - వి || యుం - డ గా ను ||

- మ పా ప ద నీ || స రి స ని ద మ పా ||
- యే రా నా - తో || న - - - వ్వే - వు ||

ద మ ప గ మ రి ||
యె గ సె క్క - మా || ||నేనెంత||

అవతారిక :

అమాయకురాలైన నాయిక నాయకునితో తనకు పొందు సమకూర్చుమని చెలికత్తెను వేడుకొనుచు అతడు నిన్ను గమనించి నీ మనవి యాలకించి అభయమిచ్చు వరకు విడువక సేవించి కొనియాడి కొలిచి, నీ జాణతన మంతయు కనుబరచి నాపై కరుణ కలుగునట్లు చేయవలెను సుమా అని లాలించి చెప్పుచున్నది.

రాగలక్షణం :

ఆరభి ప్రాచీన ఘన రాగములలో నొకటి. ఇందు శృంగార రసమునకు తావున్నదా అనిపించు రాగస్వరూపము మాత్రమే నేడు మనకు కనబడు చున్నది. ఇప్పటి వాడుక ప్రకారము ఇది 29వ మేళమగు శంకరాభరణ జన్యము.

ఆరోహణము : స రి మ ప ద స

అవరోహణము : స ని ద ప మ గ రి స.

ఇందు పూర్వాచార్యుల రచనలనేకములు కనబడు చున్నవి. మత భేదములు లేక ఒకే విధమగు స్వరూపము కలిగియున్న ప్రాచీన రాగములలో నిది యొకటి.

ఆరభి—త్రిపుట

చెలియా నాకు నీవు సేసే వుపకారముది
వెలలేని గుణముల వేడుకకాడతడు ॥పల్లవి॥

వచ్చిన దాకా నీవు వద్దనే కాచుకుండు
మెచ్చిన దాకా గొలువు మిగులాను
ఇచ్చగించి నందాకా నింపుగ సేవలు సేయు
అచ్చపు బొందులు సేయుమాతనికి నాకును ॥చెలియా॥

సమ్మతించి నందాక సారె విన్నపాలు సేయు
నెమ్మది బత్తైన దాకా నేర్పులు చూపు
కొమ్మని యిచ్చిన దాకా గుట్టున జేయెత్తి మొక్కు
యిమ్ముల బొందులు సేయు మిద్దరికి నీవు ॥చెలియా॥

నవ్వినదాకా నీవు ననుపు లెల్లా జేయు
మివ్వలి మోమైన దాకా నింపులు చల్లు
రవ్వగా శ్రీ వేంకటరాయడిదే నన్ను గూడె
మవ్వపు బొందులు సేయు మాకు నీ వెప్పుడును

శృం : 19-22

ప. - - ద రి | సా స ని దా || ద పా | ద ప మ గ రి ||
- - చె లి | యా నా - - || కు - | నీ - - - వు ||

- - స | రి రి ప మ గ || రి స | స ని ధా సా ||
- - సే | సే వు - వ - || కా ర | మి - - ది ||

- - రి మ | పా దా || సా స ని దా | రి స రీ ||
- - వె ల | లే నీ || గు ణ - - | ము - ల ||

- - స రి | మ గ రీ సా || స ని దా | ప మ పా ||
- - వే - | డు - - క || కా - - | డ త డు || ||చెలియా||

చ. - - రి | ద ప పా || పా - | పా ద ప మ గ ||
- - వ | చ్చి - న || దా - | కా నీ - - - ||

రీ స | రి రి ప మ గ || రీ రి | స ని ధా సా ||
వు వ | ద్ద నే - - - || కా చుం | - - - డు ||

- - స | స ని ధా ధా || సా - | రి స రీ ||
- - మె | చ్చి - - న || దా - | కా - - ||

రి ప మ గ రీ | రీ రి స || స రి ధ | సా - - ||
కొ - లు - - | వు మి గు || లా - - | ను - - ||

- - రి | ద ప పా || పా - | పా ద ప మ గ ||
- - ఇ | చ్చ - గిం || చి - | నం దా - - - ||

రీ స | రీ రి ప మ గ || రీ రి | స నిఽ ధా సా ||
క ఇం | పు గ - - - || సే వ | లు - - సే ||

సా రి మ | పా పా || ద ప మ ప ద ప | దా సా ||
య అ - | చ్చ పు || పొం - దు - - - | లు సే ||

రీ స రి | మ గ రీ సా || స ని దా | ద ప మ పా ||
యు మ - | త - - నీ || కి - - | నా - - కు ||

పా ద రి | సా స ని దా ||
ను చె లి | యా నా - - ||

అవతారిక :

నీవు నాయకుడైన శ్రీ వేంకటేశ్వరునితో నవ్వుచు నయగారములు చూపి సరసము లాడి మరగియుండి, అతని ఇచ్చ వచ్చినట్లు వెల్లచేసి మర్మములు చూపి మనసు రంజింపవలెను గాని రట్టు చేసికొని రభస చేసుకొందుకటవే, అట్లుండిన అతనికి ప్రియము లెట్లు పుట్టునే అని చెలిమికత్తె నాయికను మందలించుచున్నది.

రాగలక్షణం :

నీలాంబరి ప్రాచీన రక్తి రాగములలో నొకటి. ఇది యిప్పటి వాడుక ప్రకారము ఇరవై తొమ్మిదవ మేళమగు ధీరశంకరాభరణ జన్యము. 'ప ని ద ని ప' అను ప్రయోగమున కైశికి నిషాదము పలుకుచున్నది. అదియే భాషాంగ స్వరము. కొందరు లక్షణకారులు దీనిని 28వ మేళమగు హరికాంభోజి జన్యమనియూ చెప్పియున్నారు. అది న్యాయము కాదు. ఇందు కాకలి నిషాద ప్రయోగము ప్రధానముగా నుండి సకృత్తుగా కైశికి నిషాదము పలుకుచుండుట వలన ఇది 29వ మేళకర్త జన్యమనుటయే ఉచితముగా తోచుచున్నది. విలంబకాలమున దీర్ఘములగు స్వరములను ఒదుగులతో పలికించుకొనుచు ప్రస్తరించునప్పుడే ఈ రాగచ్ఛాయలు ఒప్పి నిండుదనము నిచ్చుచున్నది.

ఆరోహణ : స రి గ మ ప ద ప ని స

అవరోహణ : స ని ద ని ప మ గ రి గ స ।

కొన్ని ప్రాచీన రాగములు ఆరోహణావరోహణముల పైనను జనక రాగముల పైనను అంతగా ఆధారపడక కొన్ని స్వతంత్రములగు సంచార సందర్భములు కలిగి శోభించుచుండుట కర్నాటక సంగీతము నందు పరిపాటి, బేగడ, నీలాంబరి, ఆనందభైరవి. అఠాణా, దేవగాంధారి మొదలగు రాగములు ఇటువంటి కోవకు చెందినవి.

నీలాంబరి — త్రిపుట

నవ్వవే యెక్కడి సుద్ది నయముగా నతనితో
రవ్వలు చేసుకొంటేను రావు కెక్కదా ॥పల్లవి॥

సరసములాడగానే చనవులెల్ల బుట్టుగాక
యెరవులు చేసుకొంటే నెనసుండునా
మరిగి వుండగానే మనసు లెనసు గాక
వొరటులు చూపితేను వొడబాటు గలదా ॥నవ్వే॥

ఇచ్చకాలు సేయగానే ఇంపులు రేగుకాక
మచ్చరాన బెనగితే మట్టు పడునా
మచ్చికలు చూపగానే మర్మములు సోకుగాక
పచ్చిగా గాతాళించితే భావాలు గరగునా ॥నవ్వే॥

చుట్టరికాన మించితే సులభమౌగాక మేలు
అట్టులు చేసుకొంటే మఱగు సేయవచ్చునా
ఇట్టే (శ్రీ) వేంకటేశు డెనసె దానే నిన్ను
గుట్టులు చూపకుండితే కొంకుదేరునా ॥నవ్వే॥

శృం : 19—53

ప. - - గ మ | పా - ద ప ప మ గ || రి గ మ ప మ గ | గ రి గా సా ||
- - న - | వ్వ - - వే - - - - || యొ - క్క - - - | డి - - సు ||

సా స ని | స ధ నీ సా || సా ప ప ప మ గా - | గా మ గ గ రి గా మా ||
ద్ది న య | ము - - గా || న - త - - - - | ని - - - - - తో ||

- - గ మ | పా పా ద ప మ || పా స స ని ద ని | స ని ద ని పా ||
- - ర - | వ్వ లు - - - || చే - - - - - | కొం - - - టే ||

పా గ మ | పా ద ని ద ని పా || మ గ రి గ మ ప | మ గ గ రి గా ||
ను రా - | పు - - - - కె || క్క - - - - - - | - - - - - దా || నవ్వే||

చ. - - | ప ప | పా ని ప ప ప మ గ || గ రి గా మ ప మ గ | గ రి గా గ స ||
- - | స ర | స - - ము - - - || లా - - డ - - - | గా - - నే - ||

స్రా స స | సా స ధ ని || సా స | పా ప ప మ గ ||
- చ న | వు లె - - || ల్లు బు | ట్టుగా - - - ||

మా గ మ | పా ప ప మ గ || గ రి గా మ ప మ గ | గ రి గా సా ||
క యొ ర | వు లు - - - || చే - - సు - - - | కొం - - టే ||

సా స ప । ప ప మ గ రి గ మ ప ।। స స ద ప మ గ । గ రి గ సా ।।
- నె - । న - - - సు ం - - ।। - - - - - - - । డు - - నా ।।

- - స స । సా - స ।। సా - । స ద నీ సా ।।
- - మ ర । గి - వుం ।। డ - । గా - - నే ।।

- - స ని । స రి గ స ।। సా - । స ద నీ సా ।।
- - మ న । సు - లె న ।। సు - । గా - - క ।।

- - గ మ । పా పా ।। ప సా సా ని । స ద నీ పా ।।
- - వొ ర । టు లు ।। చూ - పి - । తే - - ను ।।

- - గ మ । పా ద ని ద ని స ద ।। మ ప మ గ రి గ । మ ప మ గ గ రి గా ।।
- - వొ డ । వా - - - - - - టు ।। గ - - - - - - । ల - - - - - - - ।।

సా గ మ । పా - ద ప ప మ గ ।।
దా న - । వ్వ - - వే - - - ।।

అవతారిక :

"నేను స్వామికి లోబడి యౌవనము నిచ్చుకొన్నాను. గనుకనే నాతని దానను. ఇంకా గొణుగుటలు, సణుగుటలు, కోరికలు, వాడబడికలు ఇవన్నియు ఎందులకు, అతని కిష్టమైనపుడు నన్నేలు కొనవచ్చును అట్లు పలుకొనుచునే యున్నాడు. ఎన్నడైనా వేరుమాట నేనాడితినా ? ఊరకుండుమనవే, జవ్వనపు బరువులు మోయుచున్న దానను, గనుక అతనితో జగడములాడ నేరను" అని నాయిక తన చెలితో చెప్పినా నాయకునికి కబురంపు చున్నది.

రాగలక్షణం :

సామ ప్రాచీన రక్తి రాగములలో నొకటి ఇది యిప్పటి వాడుక ప్రకారము 29వ మేళమగు ధీర శంకరాభరణ జన్యము. కాని కొందరు 28వ మేళమగు హరికాంభోజి జన్యమనియు చెప్పియున్నారు. ఇది నిషాద వర్జ్యమగు రాగము గనుక ఎల్లైనను అనవచ్చును. కాని, ఇందుగల సంగతుల కూర్పు, స్వరముల స్వభావములు పరిశీలించినచో ఇది శంకరాభరణ జన్యమనుటయే న్యాయమని తోచుచున్నది. ఇందు తాళ్లపాక వారి తరువాత దీక్షితులవారు, త్యాగరాజస్వామి తప్ప పేరొకరు రచనలు చేసినట్లు కనబడదు.

ఆరోహణ : స రి మ ప ద స

అవరోహణ : స ద ప మ గ రి స.

'స రి మ గ రి మ ప', 'రి ప మ ప', 'మ ద స', ద రి స, 'ప స ద ప', 'మ గ గ రి', వ టి ప్రయోగములు రక్తిని కలిగించుచున్నవి.

సామ — త్రిపుట

ఊరకుండు మనవే వాడబాటులిక నేలే
కోరికలు గోరుకొంటా గొణగే గాని ॥పల్లవి॥

అగ పడితిమి తొల్లే ఆయను తన పొందు
యెగసెక్కె లాడక తానిక నెన్నడే
జగడించ నోపము జవ్వనము మోచుకొని
మొగము చూచి చూచి మూలిగే గాని ॥ఊరకుండు॥

సేవలెల్లా జేసేము చెల్లుబడి గలవాడు
యీ వలనవ్వులు నవ్వకిక నెన్నడే
చేపట్టి తియ్యనేల సిగ్గులుపై వేసుకొని
దేవరంటా మొక్కుకొంటా దీవించే గాక ॥ఊరకుండు॥

కూడితిమి కాగిటను గురుతు చన్నుల నంటె
యీడనే ప్రియాలు సేయకిక నెన్నడే
జోడై శ్రీవేంకటేశ (శు) చుట్టరికపు దనాన
మేడెపు రతులలోన మెచ్చేము గాక ॥ఊరకుండు॥

శ్రుం : 20–7

ప. - - ధ । సా రీ ॥ మా - । మ గ గ రి రి స ॥
- - ఊ । ర కుం ॥ డు - । మ - - - న - ॥

రీ రి మ । పా - ద స ద ప ॥ మ మ గ గ రి । స రి గ స రి ॥
వే వొ డ । బా - - - - టు ॥ లి క - - - । నే - - తే - ॥

ధ స ప మ । ద ద సా ॥ ॥ స రి ప మ మ గ । గ రి గా రి ॥
- - కొ - । రి క లు ॥ ॥ కో - రు - - - । కొం - - టా ॥

- - ప స । ద రీ సా ద ప ॥ పా ద స ద ప మా । మ మ గ రి స రి గా ॥
- - గొ - । ణ - - గే - ॥ గా - - - - - - । ని - - - - - - ॥

॥ఊరకుండు॥

చ. - - మ మ । మ మ మా ॥ మ ప ద మ । మ మ గ రి రి స ॥
- - అ - । ప డి తి ॥ మి - - - । తో - - - ల్లే - ॥

రీ స ధ । సా రీ ॥ స రి ప మ మ గ । గ రి గా రీ ॥
- ఆ - । య ను ॥ త - న - - - । ఘొం - - దు ॥

రి స రి మ । పా పా ॥ ప ద సా । ద ద పా ॥
- - యె గ । సె క్కే ॥ లా - - । డ - క ॥

- - రి మ । ప ద సా ద ద ॥ పా - । మ మ గ రి రి ॥
- - తా - । ని - - క - ॥ నె - । న్న - - - డే ॥

- - ప మ । దా సా ॥ సం రిం గ సం । రీం రీం ॥
- - జ గ । డిం ప ॥ నో - - - । ప ము ॥

- - సం రిం । పం మం మం గం గం రిం రిం సం ॥ సం రిం గం సం । రిం సం ద ప ॥
- - జ - । వ్వ - - - న - ము - ॥ మో - - చు । కొ - ని - ॥

దా ప స । ద రిం సా ద ప ॥ పా ద ప మ ప । ప ద సా ॥
- మొ - । గ - - ము - ॥ చూ - - - చి । చూ - చి ॥

- - రి మ । పా ద సం ద ప మా ॥ మ మ గ రి రి । స రి గా స రి ॥
- - మూ - । - - - - - లి ॥ గే - - - - । గా - - - - ॥

సా ధ । సా రీ ॥ మా
ని ఊ । ర కుం ॥ డు

అవతారిక :

"వటురూపుడగు వామనుని సౌందర్యమును వర్ణించుచు "హేమ కౌపీనమును ధరించి గొడుగు, కర్ర, కమండలము, అజినము, మొదలగునవి గైకొని, బలిచక్రవర్తిని దాన మడుగుటకు వచ్చిన యాత్రి విక్రముడు" వేంకటగిరి యందు నివసించి శ్రీ వేంకటేశ్వరుని రూపమున విరాజిల్లుచు లోకములకు శుభములను చేకూర్చుచున్నాడు" అని అయ్యవారు చెప్పుచున్నారు.

రాగ లక్షణం :

బిలహరి రాగము ప్రాచీనము. భాషాంగము, రక్తిరాగము. ఇప్పటి వాడుక ప్రకారము ఇది 29వ మేళమగు ధీరశంకరాభరణ జన్యమని చెప్పుకొనవలెను. 'ప ని ద పా'– 'గ ప ద ని పా' మొదలగు ప్రయోగములలో కైశికి నిషాదము పలుకుచున్నది. వెంకటమఖి సంప్రదాయమందును యిట్లే చెప్పియున్నారు.

ఆరోహణ : స రి గ ప ద స

అవరోహణ : స ని ద ని ద ప మ గ రి స ।

బిలహరి—ఆది

పృథుల హేమ కౌపీన ధరః
ప్రథిత వటుర్మేబలం పాతు ! ॥పల్లవి॥

సూపా సప్తః శుచిస్సులభః
కోప విదూరః కులాధికః
పాప భంజనః పరాత్పరోయం
గోపా లోమే గుణం పాతు ! ॥పృథుల॥

తరుణః ఛత్రీ దండ కమండలు
ధరః పవిత్రీ దయాపరః
సురాణాం సంస్తుతి మనోహరః
స్థిరస్సుధీర్మే ధృతిం పాతు ! ॥పృథుల॥

త్రివిక్రమః శ్రీ తిరువేంకటగిరి
నివాసోయం నిరంతరం
ప్రవిమల మస్సృణ కబళ ప్రియోమే
దివా నిశాయాం ధియం పాతు ! ॥పృథుల॥

అ : 11(2)–72

ప. ప మ గ ప దా స స ని | ద ప మ గ | రి గ రి ||
పృ - థు ల హే మ కా - | పీ - న ధ | రం - - ||

స ని ధ ధ సా రి | గ ప ద స ని ద ప | మ గ రి గ రి రి ||
ప్ర థి త వ టు ర్మే | బ లం - - - - - | పా - - - - తు || ||పృథుల||

2. ప మ గ ప దా స ప ద స రి | గ మ గ రి స ని ద ప | ద ప మ గ రి గా రి ||
పృ - థు ల హే మ కా - - - | పీ - - - న - ధ - | రం - - - - - - ||

చ. ద దా ద దా ద ప మ గ | గ రి గా పా | ద ప మ గ రి రి ||
త్రి వి క్ర మః శ్రీ - - - | తి - రు వేం | క - ట - గి రి ||

స స ని ధ ధ సా రి | స రి గా గ రి గా | పా - - ||
ని వా - - - సో యం | ని - రం - - త | రం - - ||

స రి గ రి గ ప ద ప | ద సా స ని | ద ప దా ||
ప్ర వి మ ల మ శృ ణ క | బ ళ ప్రి - | యో - మే ||

ద దా గ రి సా - ని ద ప | గా ప ద స ని ద ప | మ గ రి గ రి రి ||
ది వా ని - శా - - యాం - | ధి యం - - - - - | పా - - - - తు ||
||పృథుల||

అవతారిక :

నాయిక సౌందర్యమును ఉత్ప్రేక్షాలంకారములతో వర్ణించుచు ఆమె లావణ్యము సముద్రము వంటిదనియు, దాని నుపాంగించుటకు ముఖచంద్రుడుద్భవించెననియు, మన్మథుడను విషమునకు విరుగుడుగా ఆమె అధరామృతము జనియించెననియు, ఇట్లే భవజలధి యనెడు పాలసముద్రమున లక్ష్మివలె ఆమె యవతరించినదనియు. శ్రీ వేంకటేశ్వరుడు ఆ మహా సౌందర్య రాశిని యేలుకొని ధన్యుడైనాడనియు అయ్యవారు యీ పదమునందు వర్ణించి యున్నారు.

రాగ లక్షణం :

దేశాక్షి ప్రాచీనములగు ప్రసిద్ధ రాగములలో నొకటి. ఇప్పటి వాడుక ప్రకారము ఇది 29వ మేళమగు ధీరశంకరాభరణ జన్యము. ప్రాచీన రాగములలో కొన్ని కాలక్రమమున మరుగుపడి వాటికి సన్నిహితములుగా నుండిన కొన్ని ఇతర రాగములు ప్రచారమునకు ఎక్కువగా వచ్చుట జరుగుచున్న ఒక సత్యము. ఉదాహరణకు 'స ని ద ని ద ప అనునప్పుడు కైశికి నిషాదపు ప్రయోగము కలిగి బిలహరియను పేరుతో భాషాంగముగా ఉండిన రాగము దేశాక్షిని ప్రక్కకు నెట్టినది. ఇట్లే సామంతమును కేదారము, ఈ కేదారమును నీలాంబరి ప్రక్కకు నెట్టివేయుట జరిగినది. ఇటువంటి రాగములు కర్నాటక సంగీతమున ఎన్నియోగలవు. ఇప్పటికిని దేశాక్షి రాగస్వరూపమును తెలియజేయుటకు మహానుభావులైన పురందర దాసుల వారి గీతమొక్కటి ఆధారముగా నున్నది. ఇంకను కొన్ని గ్రంథములయందు శైలదేశాక్షి, నారాయణ దేశాక్షి మొదలగు రాగములు కనబడుచున్నవిగాని, దేశాక్షి రాగమునకును, వీటికిని నామ సారూప్యము తప్ప, ఇతర సంబంధములు కనబడుటలేదు.

ఆరోహణ : స రి గ ప ద స

అవరోహణ : స ని ద ప మ గ రి స ।

దేశాక్షి — ఝంపె.

అటువంటి వైభవము లమర- జేసిన దైవ

మిట్టువంటి భోగ- బు లిన్నియును జేసి ! ॥పల్ల వి॥

జలజాక్షి లావణ్య జలధినుప్పొంగింప
నలివేణి ముఖచంద్రు డభ్యుదయ మాయె
కలికి వలరాయడను కాలకూటంబుతో
దలకొన్న యధరామృతంబు జన్మించె ! ॥అటువంటి॥

వనిత సౌభాగ్యంబు వనధిలోపల దోచె
గొనకొన్న గుబ్బలైన కుచపర్వతములు
తనివోని కోరికల తగు తురంగములతో
ననువైన విరహ బడబానలము గలిగె ! ॥అటువంటి॥

భామయవ్వన మనెడి పాలజలనిధిలోన
వామాక్షి యైన యవ్వన లక్ష్మి గలిగె
యీ మంచి తిరువేంకటేశ్వరుం డిందులో
ప్రేమమున సుఖియించి పెంపొందగలిగె !

శృం : 4—164

ప. - ద రి సా స ని || ప ద స ని ద ప ప ||
- అ టు వం టి - || వై - - - భ వ ము ||

- మ గ పా ప ప మ గ || గ రి గా పా ద ||
- ల మ ర చే - - - || సి - న దై వ ||

- ద రి సా స ని || ప ద స ని ద ప ప ||
- మి టు వం టి - || యో - - - గం - బు ||

ద ప మ గ ప ద స || స ని ని ద ద సా ||
లి - - - న్నియు ను || జే - - - సి - || ||అటువంటి||

చ. - గ ప దా ద || ద ప మ గ గ రి గ రి ||
- జ ల జా క్షి || లా - - - వ - ణ్య - ||

- గ ప ద సా || స ని ని ద ప ప ద ప ||
- బి ల ధి ను || ప్రా - - - గిం - - ప ||

- గ ప పా ద ప || ద ప మ గ గ రి గ రి సా ||
- అ లి వే ణి - || ము - ఖ - చం - - - ద్రు ||

స ని ధా స రి గ || మ గ రి గ పా - ||
డ - - భ్యు ద య || మా - - - యె - ||

- మ గ ప ద స || స ని ని ద ద ప ద ||
- క లి కి వ ల || రా - - - య డ ను ||

- ప ద స రి గ మ గ రి || స ని ప ద స సా ||
- కా - ల - కూ - - - || టం - - - బు తో ||

- ద రి సా స ని || ప ద స ని ద ప ప ||
- త ల కొ న్న - || య - ధ - రా - మృ ||

ద ప మ గ ప ద స || స ని ని ద ప ద సా ||
తం - - - బు జ - || నిం - - - చె - ను || ||అటువంటి||

అవతారిక :

ఇది నాయకుడగు శ్రీ వేంకటేశ్వరుని సేవలు చేయించుకొనుచు ఆనందించెడి విధమును చెప్పుచు "జలకములాడునిప్పుడును, కప్పురపు కాపు పెట్టించుకొనునప్పుడును, పువ్వులు ముడిపించుకొనునప్పుడును, పునుగు జవ్వాదులు అలదుకొనునప్పుడును నీవు అలమేలు మంగను ఆదరించి పలుకులాడుచు, సేవలు చేయించుకొనుట నీ కలవాటే కదా, ఆమెను పెండ్లాడేవేళ కొలువులోనివారు చేయు వినతులు నీకు సొంపులే కదా" అని చెలులు ఎకసెక్కెములాడు చున్నారు.

దేశాక్షి — ఆది

కంటిమయ్యా నీ చేతలు కన్నులపండుగ గాను
పెంటలైన ముచ్చటలే ప్రియమునీకు ! ॥పల్లవి॥

మంతన మాడేటివేళ మజ్జన మాడేటివేళ
ఇంతితోడి సరసము లింపులు నీకు
అంతలో గప్పుర కాపు అవధరంచేటివేళ
సంతతపు వసంతము చవులు నీకు ! ॥కంటి॥

పొందుల వేళల దట్టు పుణుగు పూసేటివేళ
ఇందుముఖి తోడిమాట లితవు నీకు
చెందమ్మి పూవుదండలు సింగారించుకొనే వేళ
విందుల మోవి యీవులు వేడుక నీకు ! ॥కంటి॥

సొలసి నవ్వేటి వేళ సొమ్ము లిడుకొనే వేళ
అలమేల్మంగ కూటమి అనువు నీకు
యెలమి శ్రీ వేంకటేశ ఇద్దరు పెండ్లాడే వేళ
కొలువులోని మొక్కులు కొసరు నీకు ! ॥కంటి॥

శృం : 25–136

ప. - స సా ః ని ద ప | ద ప మ గ | గ రి సా ||
- కం టి మ - య్యా - | నీ - చే - | త - లు ||

- స రి గ ప మ గ గ రి | స ని ధ ఫ | ధా సా ||
- క - న్ను - ల - పం - | డు - గ - | గా ను ||

- స రి గా పా ద ప | ప మ గా గ రి | రి స రీ ||
- పెం - ట లై న - | ము - - - చ్చ | ట - లే ||

- గ ప దా సా - - | స ని ని ద ద ప దా | సా - - ||
- ప్రి య ము నీ - - | - - - - - - - | కు - - || ||కంటి||

చ. - ప పా పా ప మ గా | గ రి గా పా | ద ప పా ||
- మం త న మా - - | డే - - టి | వే - శ ||

- గ ప ద స ని ద ప పా | ద ప ప మః గా | గ రి రీ సా ||
- మ జ్జ - - - న - మా | డే - టి - - | వే - - శ ||

- స స ని ధా సా రీ | గ స రీ | గా పా ||
- ఇం తి - - తో డి | స ర స | ము లు ||

- మ గ పా - ద సా - ని ద ప | ద ప మ గ రి స రి గ | పా - - ||
- ఇం - పు - - లు - - నీ - | - - - - - - - - - | కు - - ||

- ద దా దా ప ద స ని | ప ద పా | ద ప మ గ పా ||
- అం త లో క - - - | ప్పు - ర | కా - - - పు ||

- మ గ పా - ద సా సా | స ని ని ద ద ప దా | సా - - ||
- అ వ ధ - - రిం చే | టి - - - వే - - | శ - - ||

- స రి̇ గ̇ ప̇ మ̇ గ̇ రి̇ మ గ̇ రి̇ సా | గ̇ రి̇ సా స ని̣ | ద ప దా ||
- పం - త - - - త - - - పు | వ - సం - - | - త ము ||

- ప ప ద ప ప మ గా గ రి సా | స ని̣ ధా సా | రి గ ప ద సా ||
- చ పు లు - - నీ - - - - | - - - కు | - - - - - || ||కంటి||

అవతారిక :

శ్రీ వేంకటేశ్వరుల అనుగ్రహమును పొందిన నాయికల అదృష్టమును కొనియాడుచు, సతీపతులకు మన్మథు డొక్కడే సాక్షి, గురువు. అన్యోన్యత కలిగిన వారికి అన్యులతో పనిలేదు. మనసులు కలిసిన వారికి అడ్డు అపులు, ఎగ్గుసిగ్గులు, హెచ్చుతగ్గులు, ఉచితానుచితములు, పిన్న పెద్ద తారతమ్యములు వుండవు. మన్మథుడు వారిని ఆటలాడించునని అయ్యవారు లోక వ్యవహారమును దృష్టియందుంచుకొని యీ పదము పాడినట్లు తోచుచున్నది.

దేశాక్షి — తిశ్రగతి రూపకం

ఇతరు లేమెరుగుదు రేమని చెప్పగ వచ్చు
పతులకు సతులకు భావజుడే సాక్షి ! ॥పల్లవి॥

తలపు గలిగితేను దవ్వులేమి చేరువేమి
అలరు సమ్మతించితె నడ్డాకలేమి
కొలది మీరినప్పుడు కొంచమేమి దొడ్డయేమి
సెలవిచ్చి యేకతాన జేసినది చేత ! ॥ఇతరు॥

యిచ్చకమె కలిగితే యెక్కువేమి తక్కువేమి
హెచ్చిన మోహములకు నెగ్గు సిగ్గేది
పచ్చియైన పనులకు పాడియాల పంతమేల
చెచ్చెర దమకు దాము చెప్పినది మాట ! ॥ఇతరు॥

అన్నిటా నొక్కటియైతే నైన దేమి కానిదేమి
యెన్నికల కెక్కితేను యీడు జోడేది
వున్నతి శ్రీ వేంకటేశు డొనగూడె నేర్పులివి
కన్నెలు దా గూడిన గతులే సంగతులు ! ॥ఇతరు॥

శృం : 17—26

ప.　స రి గ పా ప ॥ ప మ గ రి　రి గ రి ॥
1.　ఇ త రు　లే - ॥ మె - రు గు దు రు - ॥

గ ప ద ప మ గ రి ॥ స　స స ధ ధ సా ॥
ప - - మ ని చె - ॥ ప్ప గ - వ - చ్చు ॥

2.　స రి గ ప ద స ని ద ప ॥ ద ప మ గ రి　రి గ రి ॥
ఇ త రు లే - - - - - ॥ మె - రు - గు దు రు - ॥

గ ప ద ప మ గ రి ॥ స స ని ధా సా ॥
ప - - మ ని చె - ॥ ప్ప గ -　వ చ్చు ॥

స రి గ ప ద ప ॥ ద స స ని ద ప ద ప ॥
ప తు ల కు - - ॥ స తు ల - కు - - - ॥

సా స ని ద ప ద ప ॥ ద ప మ గ గ రి గ రి ॥
భా వ - జు - డే - ॥ సా - - - డీ - - - ॥　　॥ఇతరులే॥

చ.　దా ద ద దా ॥　ద ప మ గ　రి రి గ రి ॥
అ న్ని టా నో ॥ క్క - టి - యై - తే - ॥

స రి గ పా ప ॥　ద స ని దా ప ॥
ఐ - న దే మి ॥ కా - ని దే మి ॥

ప మ గ ప ద సా ॥ ప ద స ని　ద ప మ గ గ రి సా ॥
ఎ - - న్ని క ల ॥ కె - - - క్కి - తే - - - ను ॥

స　రి గ స రి సా ॥ స ని ని ధ ధ ధ సా - ॥
యీ - - డు జో - ॥ డే - - - - - - ది - ॥

దా ద ద ద ప మ గ ॥ స రి గ రి గ ప ప ॥
వున్న తి శ్రీ - - - ॥ వేం - - క టే - శు ॥

ప మ గ ప ద సా ॥ సని ని ద ద ప ద సా ॥
డొ - న గూ - డె ॥ నే - - - ర్పు - లి వే ॥

సరి గ ప మ గ గ రి సా ॥ స ని ని ద ప ప ద రీ ॥
క - - - న్నె - లు - తా ॥ గూ - - - - - డి న ॥

సా స ని ద రి స ని ద ప ॥ ద ప మ గ రి రి గ రి ॥
గ తు - లే - - - సం - ॥ గ - తు - లు - - - ॥

॥ఇతరులే॥

అవతారిక :

పంచ మహా పాతకముల బారి పడ్డ చిత్తము దంచి దాచి చెప్పినాను తాకి వంగినా! అంటే తప్పు త్రోవల బట్టిన మనసు త్రిప్పుకొనుట అసాధ్యమని అయ్యవారి భావము. దీనిని. వేపమానుకు పాలుపోసి పెంచినను చేదుపోదు, కుక్క తోకయెట్లు కట్టివుంచినను చక్కబడదు. తేలును యెంత ప్రేమతో దాచుకొన్నను కుట్టక మానదు – వంటి ఉదాహరణలు చెప్పుచు శ్రీ వేంకటేశ్వరుని కృపగలిగిన వారికి తప్ప భవబంధములు వీడునని అయ్యవారు చెప్పుచున్నారు.

'వేరులేని మహిమల శ్రీ వేంకట విభుని కృప' యనుటలో పరబ్రహ్మ స్వరూపుడగు భగవంతుడు ఆద్యంతములు లేని వాడని యెంతో చక్కగా చిన్నమాటలలో సూచించినారు. ఇందు వారిచ్చిన యుదాహరణములు నిత్యము మన కళ్ళముందు కానవచ్చునవియే ఇవి మనసునకు చక్కని గుణపాఠములకు నేర్పుచున్నవి.

రాగ లక్షణము :

దేవగాంధారి ప్రాచీన రాగము. భాషాంగము. ఈ రాగమునందు 'ని సా ని' అనునప్పుడు కాకలి నిషాదము 'ద నీ ద' అనునప్పుడు కైశికి నిషాదము పలుకుచుండుటచే ఇది 28వ మేళ జన్యమూ 29వ మేళ జన్యమూ అను సందేహము లక్షణకారులకు కలుగుచునే యున్నది. ఇందు తరచుగ కాకలి నిషాదమే పలుకుచుండుట వలన ధీరశంకరాభరణ జన్యముగా చెప్పి కైశికి నిషాదమును భాషాంగ స్వరముగా నిర్ణయించుట న్యాయము. వెంకటమఖి సంప్రదాయమున యీ విధముగనే చెప్పియున్నారు. ఇది రక్తిరాగము. స రి గ మ ప ద ని స, స నీ ద ప మ గ రి స అనునవి ఆరోహణావరోహణములు.

దేవగాంధారి—త్రిశ్రఏక

భారమైన వేపమాను పాలు వోసి పెంచినాను
తీరని చేదేకాక తియ్యనుండీనా! ॥పల్లవి॥

పాయదీసి కుక్కతోక బద్దలు వెట్టి బిగిసి
చాయ కెంత గట్టినాను చక్కనుండీనా
కాయపు వికార మిది కలకాలము జెప్పినా
పోయిన పోకలే కాక బుద్ధి వినీనా ॥భారమైన॥

ముంచి ముంచి నీటిలోన మూలనానబెట్టుకొన్నా
మించిన గొడ్డలి నేడు మెత్తనయ్యానా
పంచమహా పాతకాల బారి బడ్డ చిత్తమిది
దంచి దంచి చెప్పినాను తాకి వంగీనా ! ॥భారమైన॥

కూరిమితో దేలుదెచ్చి కోకలోన బెట్టుకొన్నా
సారె సారె గుట్టుగాక చక్కనుండీనా
వేరులేని మహిమల వేంకట విభుని కృప
ఘోరమైన ఆస మేలుకోర సోకీనా ! ॥భారమైన॥

అ : 5–190

ప. రీ రి గా మ । గా రి రీ రి ॥ స రి గ స రి స । సా స ని ధా ధ ॥
భా ర మై న । వే ప మా ను ॥ పా - లు పో - సి । పెం చి - నా ను ॥

ని స రి రి మ ప । దా ద నీ ద పా ॥ పా ద ప మ మ గ । గ రీ రీ ॥
తీ - ర ని చే - । దే కా - - నీ ॥ తీ య - నుం డీ - । నా - - ॥

స రి గ స రి స । సా - - - - ॥
తీ - య నుం డి - । నా - - - - ॥ ॥భారమైన॥

చ. ద ని ద పా ప । మా గ రీ రి ॥ రి రి మ పా ప । ద ద ని సా స ॥
పా - య తీ సి । కు క్క తో క ॥ బ ద్ద లు వె ట్టి । బి గి సి నా ను ॥

రీ రి గా మ । గా రి రీ రి ॥ స రి గ స రి స । స రి స సా - ॥
చా య కెం త । క ట్టి నా ను ॥ చ - క్క నుం డి - । నా - - - - ॥

స రి గ స రి స । సా - - - - ॥ దా ని సా స । స ని ద ద ని ద పా ॥
చ - క్క నుం డి - । నా - - - - ॥ కా య పు వి । కా - - ర మి - ది ॥

పా - మ ప ప పా ద ప । మ గ గ రి రీ ॥ స రి గ స రి స । సా - - - - ॥
ఘో - - యి న ఘో - - । క లె గా - క్ ॥ బు - ద్ధి వి నీ - । నా - - - - ॥
॥భారమైన॥

అవతారిక :

ఇది అనురాగవతియు ప్రౌఢయును అగు నాయిక "నీ యందు గల మక్కువచే నిన్ను పైకొనినను, ప్రేమతో సరసము లాడినను, అనురాగముతో నేమిచెప్పినను, చేసినను-నేను జాణనని, హద్దులు మీరుచున్న దాననని అనుకొనబోయ్యేవు. ఎప్పుడు ఏ పనులయందు ఎట్లు మెలగవలెనో నీవే నేరుపరాదా?" అని వ్యంగ్యముగా నాయకుడగు శ్రీ వేంకటేశ్వరునకు విన్నపము చేయుచున్నది.

దేవగాంధారి—ఆది

దేవర గుణములు దెలియవు
నీవే మాకును నేరుప వయ్యా! ॥పల్లవి॥

వదలక నీతో వాసికి బెనగిన
యెదుటనె నీ మన సెట్టుండునో
కదిసి నీరతికి గడు దమకించిన
యిది వేసాలని యెంతువో నీవు ॥దేవర॥

చెనకగ నీ యెడ సిగ్గులు నెరపిన
పనులవి యేమని భావింతువో
ననిచి నీ యెదుట నవ్వులు నవ్విన
తనివి లేనిదని తగ నాడుదువో! ॥దేవర॥

కూడుచు నిన్నిటి గుబ్బల నొత్తిన
వోడ దనుచు గో రూదుదువో
యీడనె శ్రీ వేంకటేశ యేలితివి
ఫీడెమిచ్చితే వెరగందుదువో! ॥దేవర॥

రేకు : 25-4

ప. పా - మ ద ద ని స స స । స ని ద ద నీ ద । పా - - ॥
దే - - వ ర గు ణ ము లు । తె - లి య - - । వు - - ॥

ప ద ని ద మ ప ద ప మ గ గ రి । రి స రి మ । పా - - ॥
నీ - - - వే - - - మా - కు - । తె లు ప వ । య్యా - - ॥ ॥దేవర॥

చ. - రి రి ని ద పా ద ప మ గ రీ । స రి గా స రి । స ని ధా స స ॥
- వ ద ల క నీ - - తో - - । వా - - సి కి । బె - న గి న ॥

- స నీ ధ ధా ని స రి రి । మ ప ద ని సా రి స । ని ద ని ద పా ॥
- యె దు ట నే నీ - మ న । సె ౹ ట్టుం - ౹ - - । - - డు - నో ॥

- స సాం ని ద ప మ ద స స ని । ద ద ద ని సా । రి స రి రి ॥
- క ది సి - నీ - ర తి కి - । క డు త - మ । కిం - చి న ॥

స రి గ స రి స ని దా ని ద పా । ద ప మ గ రి రి । మా పా ॥
ఇ - ది వే - సా - - ల - ని । యెం - - - తు వో । నీ వు ॥ ॥దేవర॥

అవతారిక :

ఇందలి నాయిక గడుసరి, ప్రౌఢ, స్వాధీనపతిక. నాయకునితో "నయగారములతో నన్ను చేకొంటివే, ఇక సూటిమాటికి ప్రియములేం చెప్పేదవు? క్రియ లన్నియు నీకు తెలుసు. అందుకే కేలు చాచుచున్నావు. నీ యీ చేతలకు సంతసించియే నేను నీ దాననైతిని. చలములు గలవాడవైనను నాకు సత్తమైయున్నావు బలిములు ఏల? నీకు కలకాలము కైవశమైయున్నాను. నా భావములను తెలిసిన వాడవు. ఇది అంతయు దైవికమే కాబోలు. వే వేలకు నీకు వెల్ల విరినైతిని. నీ పనులకు ఇయ్యకొంటిని కదా ఇంతా మేలే" అనుచున్నది.

రాగ లక్షణం :

ఆహిరినాట 29వ మేళమగు ధీరశంకరాభరణ జన్యము. వక్రషాడవము. **ఇందు** పూర్వుల రచనలు కానవచ్చుటలేదు. తాళ్ళపాక వారి కాలమున ప్రసిద్ధమై యుండవచ్చును.

స మ గ మ ప ద ని స : ఆరోహణము

స ని ప ద ని ప మ గ స : అవరోహణము

ఇందు స్వరములు సందర్భములు ఆరోహణావరోహణములను దృష్టి యందుంచుకొని ప్రస్తరించుకొనినచో, ఇదియు సొంపగు శంకరాభరణ జనరాగములలో నొకటిగాచేరును.

ఆహిరి **నాట** — ఝంపె

ఇయ్యకొంటి నీ పనులు ఇంతా మేలే
చెయ్యి మీదాయ నాకు సిరులేమి జాతి ! ॥వెల్లవి॥

నయగారి **వాడవు** నాకు నీవు గలవు
ప్రియములేమి గడమ పెక్కుమారులు
క్రియ లెఱుగుదువు కేలు చాచేవు నా మీద
నియ్యకొన నిండుకే నీ యాలనైతిని ! ॥ఇయ్య॥

చలపాది వాడవు సతమై వున్నాడవు
చిలిమి గేమి గడమ పైపై నేడు
వలపించ నేరుతువు వంచేపు నాపై ననపు
కలకాలమును నీకు నైవశమైతిని ! ॥ఇయ్య॥

శ్రీ వేంకటేశుడవు చేరి నన్నుగూడితివి
దైవిక మేమి గడమ తగులాయను
భావ మెఱుగుదువు వచ్చిగా నన్వేవు నాతో
పై వేలక ను నీకే పెల్లివిరి యైతిని ! ॥ఇయ్య॥

శృం : 27–342

ప. గ మ పా గ | మ గ స స స || స ని॒ ఫా ధ ని॒ సా | స మ గ మ పా ||
1. ఇ య్య కొం టి | నీ - వ ను లు || ఇ ం - - - - | మే - - - లే ||

2. స ని ప ద ని ప ప | ప గ మా గ స స ||
ఇ - య్య - కొం - టి | నీ - - వ ను లు ||

స ని॒ ఫా ధ ని॒ సా | స మ గ మ పా ||
ఇం - - తా - - | మే - - - లే ||

స మ గ మ పా | ద ప గ మ ప ద ని స ||
చె - య్య - మీ | దా - యె - నా - - కు ||

గ మ గ స ని స ని ద పా | స ని ప ద ని పా ||
సి - రు - - లే - - మి | బా - - - - తి || ॥ఇయ్య॥

చ. - స మ గ మ పా ప గ | మ గ గా గ సా ||
- న య్యు గా - - రి - | వా - - డ వు ||

స ని ధ ఫ ఫ ధ నీ ఫ | ఫ స ని సా - ||
నా - కు - నీ - - వు | గ ల - వు - ||

- ఫ ధ నీ సా | స ని సా స స || స మ మ గ గా మ | ప గ మా పా - ||
- ప్రియ ము లే | మి - గ డ మ || పె కు్క మా - - రు | లు - - - - ||

- గ మ ప ద నీ ప | ద ప పా - || ప ద నీ స స స ని | స ద ని సా స ||
- క్రియ లె - రు గు | దు - వు - || కే - లు చా చే వు - | నా - - మీ ద ||

- స మ గ మ గ స | స ని ద ప ద ని సా - ||
- ని య తా - _ న | నిం = =.- దు - కే - ||

స మ గ మ ప ద నీ ప | స ని ద ప ద ని పా ||
నీ - - -యా - - - ల | నై - - - తి - ని || ||ఇయ్య||

అవతారిక :

మనసునకుగల చంచలత్వమును పోగొట్టుకొనలేక అలమటించుట యెట్లున్నదనగా చక్కని పతిని బాసిపోయిన యిల్లాలివలెను, కామధేనువును వదలి యెద్దును పితుకుట వలెను యున్నది. సత్యమును పలుకుటకు నోరియ్యగా అసత్యమును మాత్రము పలుకుట, శ్రీ వేంకటేశ్వరుని వంటి దేవుని సేవించక తదితర క్షుద్రదేవతల నుపాసించుట వంటి పనులు చేసినచో మోక్షమెట్లు కలుగును? గద్దరి జీవునకు యెట్లు చెప్పినను తెలియకున్నదే!" అని అయ్యవారు చెప్పుచున్నారు.

రాగ లక్షణము :

అతి ప్రాచీనమైన రాగములలో సామంతం ఒకటి. ఇప్పటి వాడుక ప్రకారము 30వ మేళమగు నాగాభరణ జన్యము. స రి గ మ ప స । స ని ద ని ప మ గ రి స అనునవి ఆరోహణావరోహణములు. ఐనను 'ప ద ని స' అను ప్రయోగము అచ్చటచ్చట కానవచ్చుచున్నది. షట్శ్రుతి ధైవతమును, చతుశ్శ్రుతి ధైవతమునందు అదిమి పట్టి పలుకుట సంప్రదాయము. నీలాంబరి రాగము నుండి దీనిని వేరుచేయుట కొంత కష్టమే! పదము నందలి సంచారములు గమనించి రాగస్వరూపమును తెలుసుకొనవలసియున్నది. ఈ సామంతము కొండమలహరి, గుమ్మకాంభోజి, దేశాక్షి మొదలగు కొన్ని రాగములతోపాటు 16వ శతాబ్దము తరువాత మరుగు పడిపోయినట్లే తోచుచున్నది. పదకవితాపితామహులు తాళ్ళపాక అన్నమయ్యవారి రచనలు ఈ రాగమునం దెన్నియో గలవు.

సామంతం — ఝంపె

గద్దరి జీవుడు కామధేనువు మాని
యెద్దు బిదుక బొచ్చె నేది దెరగు ! ॥పల్లవి॥

మట మాయముల దనమనసె చంచలమంది
ఇటునటు దిరిగిన నేది దెరగు
కట కట వూరేలు కర్తే దొంగల గూడి
యెటువలె జేసిన నేది దెరగు ! ॥గద్దరి॥

కల్లలాడగ జొచ్చె గలుషపుమతి సత్య
మిల్లు వెడలగొట్టె నేది దెరగు
చెల్లబో నోరే చేదుమేయగ జొచ్చె
నెల్లవారికి నింక నేది దెరగు ! ॥గద్దరి॥

తియ్యని వెంకటాధిపు బాసి పరసేవ
కియ్యకొనెడి జిత్తమేది దెరగు
అయ్యో చక్కని బతినాలు విడిచిపోయి
యెయ్యెడ దిరిగిన నేది దెరగు ? ॥గద్దరి॥

అ: 11–65

ప. సా ని సా | రి రి గ సా || ని ద ని స ని | ప మ గా మ ||
గ ద్ద రి | జీ - వు డు || కా - మ ధే - | ను వు మా ని ||

మ గ రి గ మ | ప ద పా మ || పా ని స ని | సా - - - ||
యె - ద్దు బి దు | క - జొ చ్చె || నే ది తె ర | గు - - - || ॥గద్దరి॥

చ. మ గ మ ప మ | గ గ రి స రి || ని స రి రి స | రి రి గా గ ||
మ టు మా - య | ము ల త న - || మ న సె చం - | చ ల మం ది ||

మ మ మ మా | ద ప మ గ రి || గ రి గ మ మ | పా - - - ||
ఇ టు న టు | ది రి గి - న || నే - ది తె ర | గు - - - ||

మ మ మ మా | ద ప ప మ మ || గ మ ప ద ప | ని ని సా స ||
క ట క ట | పూ - రే - లు || క - ర్తే దొం - | గ ల గూ డి ||

ని స రి రి స | రి గ మ గ రి | సా ని ద ని | సా - - - ||
యె టు వ లె - | జే - సి న - | నే ది తె ర | గు - - - || ॥గద్దరి॥

అవతారిక :

ముగ్ధయగు నాయిక అలుకలు దీర్చుటకు వేంకటనాథుడు రాగా, ఆస్వామికి నాయిక యగు అలమేలుమంగ సౌందర్యమును, అలంకారములను, ఆహ్వానములుగా మన్మథు డేర్పరచినాడని చమత్కారముగా, అమ్మవారి సొగసును, అన్నమయ్యవారు ఇందు వర్ణించి యున్నారు.

సామంతం — ఝంపె

ఎట్టు దొరికెనె చెలియ యిద్దరికి నిటువంటి
పట్టి నిలుపగరాని బరువైన వలపు ! ॥పల్లవి॥

నిడివి తమకములచే నిట్టూర్పులివె నీకు
అడియాస తమకంబు లాతనికిని
కడలేని వేదనల కన్నీళ్ళివే నీకు
అడలు బరితాపంబు లాతనికిని ! ॥ఎట్టు॥

గుబురైన యతనిపై గోరాట లదె నీకు
అరుదైన ప్రియమాన మాతనికిని
పురిగొన్న విరహమున బొరలాటలవె నీకు
అరమరపు బరవశము లాతనికిని ! ॥ఎట్టు॥

ఎనసి యాతనిరాక కెదురు చూచుట నీకు
అనుకూలుడై కలయు టాతనికిని
అనయంబు తిరువేంకటాధీశుడిదె నీకు
అనుభవన కెల్ల నీ వాతనికిని ! ॥ఎట్టు॥

రేకు : 4–79

అ. - ప ద ప ప ప మ గ | గ రి గా మ ప మ గ గ స ||
- ఎ ట్టు - దొ రి - | కె - సె చె - లి - య - ||

- సా స ని స రి | గ మ ప ప మ గ మా ||
- యి ద్ద - రి కి | ని టు వం - - - టి ||

- గ మ పా ద ప | ప ని స ని సా స ||
- ప ట్టి ని లు - | ప - గ - రా ని ||

- ప స స ని పా ప మ | మ గ రి గ మ ప మ గ మా ||
- బ రు వై - - న - | వ - ల - పు - - - - || ||ఎట్టు||

చ. - స స సా స స | స ని ద ని స ని పా ||
- ని డి వి త మ | క - ము - ల - చే ||

- గ మ పా ద ప ప మ | మ గ రి గ మ ప గ మ ||
- ని - ట్టూ - - ర్పు - | లి - వె - సి - - కు ||

- ప స స ని ద ని స రి | స ని ప ద ప ప మ గ మా ||
- అ డి యా - - - స - | త - మ - కం - - - బు ||

రి గ మ ప మ గ గ రి గ రి | గా సా - ||
లా - - - త - ని - కి - | ని - - ||

- గ మ పా ద ప మ గ మా | సా స ని స ద నీ సా ||
- క డ తే - - - - ని | వే - - ద - న ల ||

- స ని స రి గ మ గా | రీ గా స ||
- క - న్ని - - - ళ్ళ | వే నీ కు ||

- ప స సా స ని ద ని | స రి స ని పా ప మ ||
- అ డ లు ప - రి - | తా - - - పం బు - ||

మ గ రి గ మ ప మ గ గ రి | గా సా - ||
లా - - - త - ని - కి - | ని - - ||

॥ఎట్టు॥

అవతారిక :

ఇందు నాయకుని విరహమును వర్ణింపుచు, "విరహతాపమును భరింపలేక వేగుచున్న నాకు చెలి ఊర్పులు, ఆమె సరసములు, ఆ దేవి నెయ్యములు, మొదలగునవి ఇప్పుడు వలయును గాని చలువమందులు మీ రెన్ని చేసినను నా తాపము తీరునా? ఆమె చెక్కుటద్దములందు నన్ను చూచుకొని ఆనందించెడు వేళ మాకు సముహూర్తరే!" అని చెలులకు నాయకుడు శ్రీ వేంకటేశ్వరుడు చెప్పుకొనుచున్నాడు.

సామంతం — తిశ్ర రూపకం

నీరువట్టు గొన్న వేళ నేయి మందవుగా
కూరిమి మమ్మిద్దరిని గూరుచరే చెలులు ! ॥పల్లవి॥

నెలత చెక్కులే నాకు నిలువుటద్దములు
అలరుల తావి వూర్పులాల వట్టాలు
సెలవుల నగవులే చేతికిచ్చే కప్పురాలు
చలిమందు లిక నన్ని జాలునే నాకు ! ॥నీరు॥

వనిత మాటలే నాకు వలరాచ మంత్రాలు
నినుపు జెమటలే పన్నీటి సోనలు
ఘనమైన సరసాలే గంధపు కస్తూరి పూత
యెనలేని వుపచారా లివియేలే నాకు ! ॥నీరు॥

సతి తోడి పానుపే చంద్రకాంతపు వేది
యితవుగ గూడించితి రిందరూ మమ్ము
రతుల శ్రీ వేంకటాద్రి రాయడ నేనిది వో
మితి మీర నూచకురే మేలాయ బనులు ! ॥నీరు॥

ప. సా స ని ని ద ని | సా స ని పా ప మ ||
నీ రు - వ - ట్టు | కొ న్న - పే శ - ||

గ మ పా ద ప ప మ | మ గ రి గ మ గ సా ||
నే - యి - - మ్ము - | ద ద వు నా - - - ||

స ప ప ప మ గ మా | మ గ గ రి గ మ సా ||
కూ - రి - మి - మ | మ్మి - - - ద్ద రి నీ ||

గ రి గ మ ప ద ప | ప స ని సా - - ||
కూ - - రు చ రే - | చె లు - లు - - || ||నీరు||

చ. ప ప పా ద ప మా | గా గ రి గా మా ||
నె ల త - - చె | కు క్కె - నా కు ||

స ప ప మ గా గ మ రీ | మ రి సా - - ||
ని లు వు - - ట - - | ద్వా - లు - - ||

సా స ని స ధ నీ సా | స ప ప ప మ గ మా ||
అ ల - రు - - ల | తా వి వూ - - - ర్పు ||

గ రి గా మా పా ద ప | పా - - - - ||
లా - ల వ ట్టా - - | లు - - - - ||

మ గ మా పా ద ప | ప స ని స ద నీ సా ||
సె - ల వు ల - | న గ - వు - - లే ||

స రి గా గా మ గ గ రి గ రి | స స ని స ద నీ సా ||
చే - తి కి - - చ్చే - - - | క ప్పు - రా - - లు ||

స స ని స ద నీ స రి స ని | పా ద ప ప ప మ గ మా ||
చ లి - మం - - దు - - - | లి క - న - - - స్ని ||

గ రి గా మ గ గ స | రి గ మ గ మా పా ||
చా - లు నే - నా - | కు - - - - - || ||నిరు||

అవతారిక :

శ్రీకృష్ణ దేవుని లీలలను వర్ణించుచు, "అతడు దేవదేవుడు, ఆదిదేవుడు, జగములన్నిటిని ఉదరమున నుంచుకొనినవాడు, ఒక్క అడుగున భూమినంతటిని ఆక్రమించుకొన్నవాడు. పదహారువేల మంది స్త్రీలకు ఎవరిమట్టుకు వారికి తన ఆరాధ్య దైవమగు పతిదేవుడే అనుభావము కలిగించి పలుకున్న జగన్నాటక సూత్రధారి. ఏడుకొండలపైన వెలసి జీవులకు మోక్షమార్గమును చూరవిడిచిన శ్రీ వేంకటేశ్వరుడు" అని స్వామిని కొనియాడుచున్నారు.

సామంతం — తిశ్ర ఏక

ఆదిదేవుం డనంగ మొదల నవతరించి జలధి సొచ్చి
వేదములును శాస్త్రములును వెదకి తెచ్చె నితండు ! ॥పల్లవి॥

వాలి తిరుగునట్టి దైత్యవరుల మోహవతులనెల్ల
మూలమూలం ద్రోసి ముసుగుపాలు సేసె నితండు
వేలసంఖ్యలైన సతుల వేడుక లలరంజేసి వొంటి
నాలిమగని రీతిఁగూడి యనుభవించె నితండు ! ॥ఆది॥

కడుపులోని జగములెల్లం గదలకుండం గాపరేచి
పడకనొక్క మనసుతోడం బవ్వళించె నితండు
అడుగు క్రింద లోకమెల్ల నడంచదలంచి గఱుతుమీర
పొడవు వెరిగి మిన్నుజలము పొడిచి తెచ్చె నితండు ! ॥ఆది॥

కొండెవయసునాడు మంచి గోపసతుల మనసులెల్ల
ఆడికెలకు నోపి కొల్లలాడి బ్రదికె నితండు
వేడుకలర వేంకటాద్రి వెలసి భూతకోటి దన్నుం
జూడుం డనుచు మోక్షపదము చూరవిడిచె నితండు ! ॥ఆది॥

అ : 2–309

ప. సా స సా ని̣ | స స రి స స ని̣ || స స రి రి రి | గ గ రి సా రి ||
ఆ ది దే వు | డ నం గ ఘు ద ల || న వ త రిం చి | జ ల ధి సొ చ్చి ||

గా మ ప ప మ | గా మ గ గ రి || స స రి సా ని̣ | ని̣ ధ ని̣ సా - ||
వే ద ము ల ను | శా స్త్ర ము ల ను || వె ద కి తె చ్చె | ని తం - డు - || ||ఆది||

చ. పా ద ప ప మ | గా మః గ గ రి || గ గ మ గ గ రి | గ గ మ పా ప ||
వా లి తి రు గు | న ట్టి దై - త్య || వ రు ల మో - హ | వ తు ల నె ల్ల ||

ప స̇ స̇ సా ని | పా ద ప ప మ || గా మ గా రి | గా మ పా - ||
మూ - ల మూ లం | ద్రో సి ము సు గు || పా లు సే సె | ని తం డు - ||

సా̇ ని సా̇ ని | గా̇ మ̇ గ̇ గ̇ రి̇ || సా̇ స̇ స̇ స̇ ని | ని ద ని సా స̇ ||
వే ల సం ఖ్య | నై న స తు ల || వే డు క ల ల | రం జే సి యొం టి ||

ప స̇ స̇ స̇ స̇ ని | పా ద పా మ || గ గ మ గా రి | సా ని̣ సా - ||
యా - లి మ గ ని | రీ తిం గూ డి || య ను భ విం చె | ని తం డు - || ||ఆది||

అవతారిక :

పొట్ట కొరకై మనము పడుచున్న పాట్లను చిన్న చిన్న మాటలతో అన్నమయ్య వారు ఈ రచన యందు ఎత్తిచూపినారు. దొరలగు బ్రహ్మాదులు చదివిన చదువులు, కృత యుగాదుల యందు వెనుకటివారు చదివిన చదువులు నిన్ను తెలుసుకొనుటకు చేయు ప్రయత్నములని తెలియుచున్నవి. నేటి చదువులు నిన్ను మరచుటకును, నీవే లేవనుటకును, తెలివి హీనములగు వ్యాత్తులను చేసుకొనుచు కడుపులు నింపుకొనుటకును పనికివచ్చునవిగా నున్న వని యనుచున్నారు.

సామంతం — ఆది

నాటికి నాడే నా చదువు
మాటలాడుచును మఱచేటి చదువు! ॥పల్లవి॥

ఎనయ నీతని నెఱుంగుటకే పో
వెనక వారు చదివిన చదువు
మనసున నీతని మఱచుటకే పో
పనివడి యిప్పటి ప్రౌఢల చదువు ! ॥నాటికి॥

తెలిసి యితనినే తెలియుటకే పో
తొలుత గృతయుగాదుల చదువు
కలిగిన యీతని గాదననే పో
కలియుగంబులో గలిగిన చదువు ! ॥నాటికి॥

పరమని వేంకటపతి గనుటకే పో
దొరలగు బ్రహ్మాదుల చదువు
సిరుల నితని మఱచెడి కొఱకే పో
విరసపు జీవుల విద్యల చదువు ! ॥నాటికి॥

అ : 2-91

ప. గ మ ప ని స ని సా | స ని ద ని | పా - - ||
నా - టి కి నా - డే | నా - చ దు | వు - - ||

మ గ మ ప ద ప మ గ | మ ప మ గ | రి గ మా ||
మా - ట లా - డు చు ను | మ ఱి చే టి | చ దు వు || ||నాటికి||

చ. మ గ మ ప ద ప ప మ | మ గ మ ప | ద ద ప మ ||
ప ర మ ని వేం - క ట | ప తి గ ను | ట కె పో - ||

గ మ ప ప ప మ గ రి | గ మ ప మ | మా - - ||
దొ ర ల గు బ్ర - హ్మా - | దు ల చ దు | వు - - ||

గ మ ప ప ద ద ప మ | ద ని స ని | సా సా ||
సి రు ల ని త ని మ ఱ | చె డి కో ఱ | కే పో ||

స రి రి గ గ స స స | స ని ని ప | మ గ మా ||
వి ర స పు జీ - వు ల | వి - ద్యా ల | చ దు వు || ||నాటికి||

అవతారిక :

కలియుగ ప్రభావమును అనుభవించిన భక్తులందరును కలిపురుషుని వైపరీత్యములను వారి వారికి తోచిన విధముగ చెప్పుకొనియున్నారు. అన్నమయ్యవారు చెప్పిన విధము చూచి నచో వెన్నవంటి పదార్థములయందు కూడ కలగలుపులు వారికాలము నాటికే ప్రబలియున్నట్లు తోచుచున్నది. ఇంకను అవుసరములేని విషయముల యందు మమతలును, జ్ఞానవంతములగు కావలసిన విషయములయందు మరపులును, బుద్ధి హీనములగు పనులయందు త్వరపడుటలు, మంచి పనులు చేయుటయందు కొరకులును కలిగించుచు, మానవులమగు మా తెలివి హీనతలను ఎక్కువ చేయుచున్న ఓ కలియుగమా! పైన శ్రీ వేంకటగిరినాథుని భక్తులు వైష్ణవాచార్యు లున్నారని ఎరుగవా? ఆ స్వామి భక్తుల కృప ఎవరికి గలదో వారిని నీవేమీ చేయలేవు సుమీ! అని ఆ కలికాలమును హెచ్చరించుచున్నారు.

సామంతం—చాపు

కలిలోని సుఖమే కలియుగమా వెన్న
కలిలో నెక్కడిదే కలియుగమా ॥పల్లవి॥

కడిగడి గండమై కాలము గడపేవు
కడుగంగడుగ రొంపి కలియుగమా
బడలి రే వాపవు పరమేదో చూపవు
గడిచి దీయును నీవు కలియుగమా ॥కలిలోని॥

కరపేవు కఱతలే మఱపేవు మమతలే
కరకఱ విడువవు కలియుగమా
తెరచి మఱగితే తెరువేల మూసేవు
గరుసిల దాచేవో కలియుగమా ॥కలిలోని॥

కానిదే మెచ్చేవు కష్టాలె యిచ్చేవు
కానిలే కానిలే కలియుగమా
పైనిదే వేంకటపతి దాసులుండగ
కానవా నీవిద్దేమి కలియుగమా ॥కలిలోని॥

అ : 2-118

ప.　స స ని | ద ని సా || స స ని | పా - - ||
క లి - | లో - ని || సు ఖ - | మే - - ||

మ మ గ | గ రి గా || మా - | పా పా ||
క లి - | యు - గ || మా - | వె న్న ||

గ మా | పా ప మ || ప స ని | సా స స ||
క లి | లో నె - || క్క డి - | దే క లి ||

రి గా | సా - - ||
యు గ | మా - - ||　||కలి||

చ.　ప ద ద | దా పా || మ పా | మా గ రి ||
క డి గ | డి గం || డ మై | కా ల ము ||

గ మా | పా పా || ప ప మ | గ రి గ మ ||
గ డ | పే వు || క డు గం | గ డు గ గ ||

పా మ | గ రి స ని || సా - | - - - - ||
రొం పి | క లి యు గ || మా - | - - - - ||

గ మ ప | ప ద ద ద || ప ప మ | ప ని సా ||
బ డ లి | రే - వా - || ప వు - | ప ర మే ||

సా ని | ద ని స స || రి గ రి | మ గ రి స ||
దొ - | చూ - ప వు || గ డి చి | - దీ యు ను ||

ని స ని | పా ప మ || ప ప ని | సా - - ||
నీ - వు | క లి - || యు గ - | మ - - ||　||కలి||

అవతారిక :

ఇందు మానవుల తక్కువ తనమును విన్నవించుకొనుచు "నేను నిన్నెరుగని వాడను. నీవు నన్నెరుగుదువు. నరుడను నేను, నారాయణుడవు నీవు. కఠిన చిత్తుడను నేను. కరుణా సముద్రుడవు నీవు. నేను శక్తిహీనుడను. నీవో సర్వశక్తిమయుడవు. ప్రభువగు ఓ శ్రీ వేంకటేశ్వరుడా! నేను నీ సంకీర్తనా పరుడను. ఇట్టి నన్ను కాపాడుటకు నీవుగాక వేరెవరున్నారు?" అని అయ్యవారు పరమాత్మునికి విన్నవించు కొనుచున్నారు.

సామంతం—ఝంపె

నీయంత వాడనా నేను నేరము లే మెంచేవు
యీ యెడ నిరుహేతుక కృప జూడు నన్నును ! ॥పల్లవి॥

నిరతి నిన్నెఱుగను నీవు నన్నెఱుగుదువు
ధర యాచకుడ నేను దాతవు నీవు
వరుస నీచుడ నేను వైకుంఠపతివి నీవ
నరుడ నేను నీవు నారాయణుడవు ! ॥నీయంత॥

సారె నఽసుడ నేను సర్వశక్తివి నీవు
ధీరుడవు నీ వతి దీనుడ నేను
కారుణ్య మూర్తివి నీవు కఠిన చిత్తుడ నేను
మేరతో నీ వేలికవు మీ దాసుడ నేను ! ॥నీయంత॥

జనక శీలుడ నేను జనకుడవు నీవు
ఘనవేదాంత నిధివి కర్మిని నేను
అనిశము శ్రీ వేంకటా చలేంద్రుడవు నీవు
ఘనుల నీ సంకీర్తన పరుఢ నేను ! ॥నీయంత॥

అ : 21–309

ప. - స సా స ని | ప ని స ని ప ప మ ||
- నీ యం త - | వా - - - - డ నా ||

మ గ రి గ మ ప ద ప ప మ | గా - - - ||
నే - - - - - - - - - - | ను - - - ||

- గ రి గ మ ప | పా ద ప మ గ గ రి గ మ గ ||
- నే - ర ము - | లే - - - - - - - - - ||

గ రి గ గ సా | స ని స రి గ మ పా ||
మెం - చే - - | వు - - - - - - ||

- గ మ పా పా ద ప | పా స ని స సా ||
- యీ - యె డ ని - | ర్హే - - తు క ||

- స రి గ మ గ రి స ని | ద ని స ని ద ని స ప ||
- కృ ప జూ - - - డు - | న - - - న్నూ - ను - || ||నీయంత||

చ. - గ మ పా ప ప మ గ | గ రి గ మ గ గ స ||
- ని ర తి ని - - - | న్నె - ఱు - గ ను - ||

- స స సా | స ని ధ ని స స స || - స ని సా ప | ప ప మ గ మా మ ||
- నీ వు న | న్నె - రు - గు దు వు || - ధ ర యా చ | కు - డ - నే ను ||

- గ రి గ మ ప | పా ద ప పా - ||
- దా - త వు - | నీ - - వు - ||

- ప ప ద ప ప ప మ గ | మ ప స ని స ||
- వ రు ష - నీ - - - | చు డ నే - ను ||

- స̇ ని స̇ రి̇ గ̇ మ గ̇ | రి̇ రి̇ గ̇ గ̇ స̇ స̇ ||
- వై - కుం - - - ఠ | ప తి వి నీ - వు ||

- ప స̇ సా̇ స̇ ని ద ని | ని సా̇ ని ని ప ప ||
- న రు డ నే - - - | ను - నీ - - వు ||

- గ మ పా ద ప ప మ | మ గ రి గ మ పా ||
- నా - రా - - య - | ణు - డ - పు - ||

||నీయంత||

అవతారిక :

"జీవుడు ధనవంతులగు వారి యిండ్ల వాకిండ్లు కాచుటయు, ఇతరుల రాజ్యములను ఏలుటకు ప్రయత్నించుటయు, అందమగు స్త్రీల రూపములను ఊహించు కొనుటయు, సుఖ భోగములయందు తగిలి యుండుటయు, సంసారము నందు చేవతేరి బలియుటయు, కావరమును కలిగించు సంపదలు కోరి యుండుటయు చేయనేల? తనయాత్మ వాకిలిని కాచుకొని తన మనో రాజ్యము నేలు కొనుచు, చిత్తము నందు గల తన నిజ రూపమును ఊహించు కొనుచు, సంజ్ఞాన మను భోగమును అనుభవించుచు భావమునందు భక్తియను ఆనందమున బలియుచు శ్రీ వేంకటేశ్వరుని సేవకోరి యుండరాదా? అక్కరలేని పనులకు పోయి చింతలకు చిక్కి అలయు చున్నాడే!" అని అయ్యవారు ఆత్మవిమర్శ చేసుకొను చున్నట్లు చెప్పుకొనుచున్నారు.

సామంతం—త్రిశ్రఏక

అందులోనె వున్నావాడు ఆది మూరితి
అందరాని పదవియైన నందిచ్చు నతడు ! ॥పల్లవి॥

ఘనుల యిండ్ల వాకిళ్లు కావ బోయ్యే జీవుడా
కని నీ యాత్మ వాకిలి కావరాదా
యెనసి పరుల రాజ్య మేలబోయ్యే జీవుడా
అనిశము నీ మనో రాజ్యము నేలరాదా ! ॥అందు॥

చెలుల రూపము లెల్ల చింతించే జీవుడా
చెలగి నీ రూప మేదో చింతించ రాదా
కెలన సుఖములు భోగించేటి జీవుడా
పొలసి సుజ్ఞానము భోగించ రాదా ! ॥అందు॥

చేవ సంసారాన బలిసిన యట్టి జీవుడా
భావపు టానందాన బలియ రాదా
కోవరపు సంపదల కోరేటి జీవుడా
శ్రీ వేంకటేశుని సేవగోర రాదా ! ॥అందు

అ : 21—133

(ఇది పెద తిరుమలాచార్యులవారి రచన)

ప. పా ని సా ని | పా ద పా మ || గా రి గా మ | పా - - - - ||
అం దు లో నె | వు న్న వా డు || ఆ ది మూ ర్తి | తి - - - - ||

గా మ పా ప | ప ద ప మా గ || రి గ మా గ | రి గ సా ||
అం ద రా ని | ప ద వి యై న || అం ది యి చ్చు | నా త డు || ||అందులోనె||

చ. గ మ పా పా | మ గ రి గ మా || గ రి గా మా | గ రి గ సా - ||
ఘ ను లిం డ్ల | వా - కి - ళ్లు || కా వ బో య్యే | జీ - వు డా - ||

ప స స ని సా | గ రి గా మా || గ మ ప ని ప మ | గ మ పా - - ||
క ని నీ - - | యా - త్మ వా || కి లి కా - వ - | రా - వా - - ||

ప ద ప మ గ మ | పా ద ప నీ || స రి గా మ గ | రి రి గా సా ||
యె న సి - ప రు | ల రా - జ్య || మే ల బో య్యే - | జీ వు డా - ||

ప స స ని సా | ప ద ప మ పా || మ గ గ రి గా | స రి గ మ పా ||
అ ని శ - ము | నీ - మ - నో || రా - జ్య - ము | నే ల రా - దా ||

పా ని సా ని | పా ద పా మ ||
అం దు లో నె | వు న్న వా డు ||

అవతారిక :

ఇందు నాయిక యగు శ్రీ మహాలక్ష్మిని వర్ణించుచు "ఈమె పాల సముద్రము నుండి పుట్టినది. మోము చంద్ర బింబమువలె నున్నదనినచో ఆశ్చర్యమేమి యున్నది! చంద్రుడు ఆమె తోడబుట్టిన వాడే కదా! చిరునవ్వు అమృతము వలె నున్నది. చిత్రమేమున్నది; అమృతము ఆమె పుట్టినింటి ధనమే కదా! ఇంకను ఆమె గుణములు పాలసముద్రమును బోలి యున్నవి. ఆ సముద్రుని కూతురే గదా, యీామె కనులు గండు మీనుల వలె నున్నవి. అవియు ఆమె సొత్తేకదా! ఆమె పాదములు కల్పతరువు చివురుల బోలి యున్నవి. ఆ తరువెక్కడిది? ఆమె యింటిదే కదా! ఈమె శ్రీ వేంకటేశ్వరుని పెండ్లాడి అతని సరసతలును సంపాదించు కొన్నది, చూడరమ్మా చెలులాల యీామె చక్కదనము!" అని చెలికత్తెలు తమలో తాము ఆ లక్ష్మీనారాయణులను నాయికా నాయకులుగా భావించి యానందిదచుచున్నారు.

సామంతం — తిశ్రఏక

చూడరమ్మా చెలులాల సుదతి చక్కదనాలు
కూడుకొన్న పతి కాంతి గురులే పోలెను ! ॥పల్లవి॥

మొగము చందురు బోలె ముంచిన యీా యిందిరకు
తగిన తోడ బుట్టుగా (నా) తడే కనక
నగ నమృతము బోలె నలి నాటి కదియును
తగిన పుట్టిన యింటి ధనమే కనక ॥చూడ॥

సతి గుణ మింతాను సముద్రమునే పోలె
తతి నాత డీకెకు తండ్రి గనక
మితిగా గన్నులు గండు మీనముల బోలె నవి
గతి గూడి తమ వారి కడవే కనక! ॥చూడ॥

తరుణి పాదాలు కల్పతరువు చిగురు బోలె
పరగగ దనవెను బల మంటాను
గరిమ శ్రీ వేంకటేశు గైకొని పెండ్లాడి యీామె
సరవు లాతని బోలె సరసుడంటాను! ॥చూడ॥

శ్రృం : 26—197

ప. ప స ని పా మ || గ మ పా ద ప మ గ ||
చూ - డ ర మ్మ || చె లు లా - - ల - ||

రి మ గ రి స సా - ని || స ధ ని స స రి గ మ ||
సు ద తి చ - క్క - - || ద - నా - లు - - - ||

ప ద ప మ గ మ గ రి || గ మ పా పా ||
కూ - - డు కొ - - న్న || ప తి కాం తి ||

ప ద ని సా - - || ద ని స రి స ని ద ని పా ||
గు - రు లే - - || పొ - - - - - - లె - ను || ||చూడ||

చ. ప ప ద ప మ గ మ || గ రి గ మ పా - ||
మొ గ - ము చం దు రు || బో - - - లె - ||

మ గ మ ప పా ద ప మ గ || గ రి గ మ గ రి గ స ||
ముం - చి న యూ - - - - || యిం - ది ర కు - - - ||

ప స స ని స రి స || స రి గ మ గ రి గ స ||
త గి న - తో - డ || బు - - ట్టు గా - - - ||

స రి గ మ పా - || స ని ప మ గ రి గ మ పా ||
నా - - తి డే - || గ - ను - - - - - క ||

గ మ ప ప ప ద ప || గ మ ప ని స రి స స ని ||
న గ న మృ త - ము || బో - - - లె - న లి - ||

స రి గా గ మ గ రి రి || గ స సా - - ||
నా - - ఊ - - క ది || యు - ను - - ||

సం సం ని ద ని సం రిం సం ని పా || పా ద ప ప మ మ గ గ రి గా ||
త గి - న - - - పు - ట్టి || న - - యిం - టి - ధ - న ||

రి గ మ ప ద ప ప మ మ గ గ రి || స ని̣ సా స రి గ మ ||
మే - - - క - న - - - - - || క - - - - - - || ||చూడ||

అవతారిక :

ఈ పదము నందు నాయిక యగు ఇందిర సౌందర్యమును, సంరంభములను చెప్పు చున్నారు. "ఈమె సౌందర్యమును మన్మథుడను రాజు నీలపు కురులను తోరణములు, స్వేదబిందువులను ముత్యాల ముగ్గులు, చింతాలతల యందు గుబాళించు పరిమళములును, శ్రీ వేంకట విభుని యందు గల ప్రేమయును భోజనము లమరించి పొలయలుకలను చవులు చేసి మదనుడు నాయకుని రాకకై అమరించిన విడిది వలె నుంచినాడు" అనివిరహోత్కంఠిత యగు అమ్మవారిని అన్నమయ్యవారు వర్ణించుచున్నారు.

సామంతం — ఆది

విరహపు రాజిదె విడిదికి రాగా
సిరుల జేసెనిదె సింగారములూ ! ॥పల్లవి॥

నెలత నుదుటిపై నీలపు గురులనె
తొలుతనె కట్టెను దోరణము
మొలక చెమటలనె ముత్యపు ముగ్గులు
అలరిచె మదనుండదె చెలిమేన! ॥విరహపు॥

దట్టముగా జింతాలతనే వడి
బెట్టె చప్పరము పెనగొనగ
పట్టిన మై తావుల పరిమళములు
కట్టించెను చెంగట వలరాజు! ॥విరహపు

విందగు వేంకట విభుని ప్రేమచే
బొందుగ బెట్టెను బోనాలు
ఇందు వదనకీ యిందిరా విభుని
కందు దేర నలుకలు చవి చేసె! ॥విరహపు॥

శృం : 4—71

ప. - స రీ గ మా గ రి మ గ గ రి సా | - స రి స నీ | స ని ధ ని స స ||
- వి ర హా పు రా - - - జీ - దె | - వి డి ది కి | రా - - - గా - ||

- స రీ గ మా ప మ గ మ | ప సం సం ని ద ని | సా స ని పా ప మ || గ రి
- సి రు ల చే - సె ని దె | సిం - గా - - - | ర - - ము - - || లు -
||విరహపు||

చ. - ప పా మ గా మ మ ప ప | ప సం సం ని | ద ని సం సం ||
- నె ల త ను దు టి పై - | నీ - ల పు | కు రు ల నె ||

- సం రీ సం నీ సం ద ని స సం | సం ని ని ప ద ప ప మ | ప మ మ గ మా ||
- తొ లు త నె క - . ట్టె ను | తో - - - ర - ణ ము | - - - - - ||

- స రీ గ మా గ రి గ మ గ రి సా | - స రి స నీ | స ధ నీ స స ||
- మొ ల క చె మ - ట - ల - నె | - ము - త్యా పు | ముు - - గ్గు లు ||

- స రీ గ మా ప మ గ మ | ప సం సం ని ద ని | సా సం ని పా ప మ || గ రి
- అ ల రిం చే మ ద నుం - | డ దె చె - లి - | మే - - న - - || - -
||విరహపు||

అవతారిక :

'క్రోధమును వదలి కాంతా కనకముల యందు విరక్తుడై తన గురునాధుని యానతి మేరకు నడచుచు, శ్రీహరిని నమ్మిన వానికి మోక్షము కలుగుటలో ఆశ్చర్యము లేదు. ఇట్టి మార్గమును అనుసరించగల ధృడమగు మనసు గలుగుట ముఖ్యము గదా!' అని అన్నమయ్య వారు యీ రచన యందు చెప్పు చున్నారు.

సామంతం—ఆది

వెనక ముందరికి బెద్దల కెల్లను వివరపు సమ్మతి యీ వెరవు
వెను కొని తన గురు నాధుని యనుమతి వేదోక్తంబగునీ తెరువు! ॥పల్లవి॥

కనకా సక్తుడు గాకుండుట మది కైవల్యమునకు నొక తెరువు
వనితల భ్రమలను వల (ల) దగులని వైకుంఠమునకు నొక తెరువు
మును కోపము బెడ బాసిన మతి మోక్షంబునకును నొక తెరువు
యెనసి యిందుపై హరి దలచిన మతి యిన్నిటి కెక్కుడు యీ తెరువు! ॥వెనక॥

నిరతి విషయముల నణచిన ధృడ మతి నిశ్శ్రేయసమున కొక తెరువు
విరతి తోడ నెలవైన మతి విభవపు బరమున కొక తెరువు
వెరవున నిందరి మీదటి సమమతి విష్ణులోకమున కొక తెరువు
యిరవెరి గంతట హరి నమ్మిన మతి యిన్నిటి కెక్కుడు యీ తెరువు! ॥వెనక॥

పన్నిన కోరిక తెగ గోసిన మతి పరమ పదమునకు నొక తెరువు
వున్న విచారము లుడిగించిన మతి వున్నత పదమున కొక తెరువు
సన్నుతి భగవద్దాసుల దాస్యమె చలమతి ముక్తికి నొక తెరువు
యిన్నిట శ్రీ వేంకట పతి శరణమె హితమతి నెక్కుడు యీ తెరువు! ॥వెనక॥

అ: 11 (i)–137

ప. స స ని స స ప ప మ | గా గ రి | రి స స ని ||
వెన క ముం - ద రి కి | పె ద్ద ల | కె - ల్ల ను ||

స రి గ మ ప మ గ రి | గ రి స ని | సా - - ||
వి వ ర పు స - మ్మ తి | యీ - వె ర | వు - - ||

మ గ మ ప స ని స స | స గ రి స ని | ద ని స స ||
వె ను కొ ని త న గు రు | నా - - ధు ని | య ను మ తి ||

ప స స ని ని ప ప మ | గ రి స ని | సా - - ||
వే - దో - క్తం - బ గు | నీ - తె రు | వు - - || ||వెనుక||

చ. గ మ ప మ గ రి స స | ని ధ ని స | రి రి స స ||
క న కా - స - క్తు డు | గా - కుం - | డు ట మ ది ||

స ప ప మ గ రి రి స | స రి రి గ | గ స సా ||
కై - వ ల్యం - - బు న | కొ క తె రు | వు - - ||

గ మ ప ద ప మ గ రి | గ మ ప ద | ప మ గ రి ||
వ ని త ల భ్ర మ ల ను | వ ల ద గు | ల ని మ ది ||

గ మ ప స ని ప ప మ | గ రి గ మ | పా - - ||
వై - కుం - ఠ ము న కు | నొ క తె రు | వు - - ||

మ గ మ మ ప ప ప ప | ప స స ని | ద ని స స ||
ము ను కో - పం - బు న | ఎ డ బా - | సి స మ తి ||

రి గ మ గ రి రి స స | ని ని ద ని | సా - - ||
మో - క్షం - బు న కు ను | నొ క తె రు | వు - - ||

మ గ మ ప ప మ పా | ప స స ని | ని ప ప మ ||
యె న ని యిం - దు పై | హ రి ద ల | చి న మ తి ||

గ మ పా ద ప ప మ గ రి | స ని ధ ని | సా - - ||
యి - న్ని టి - కె - క్కు డు | యీ - తె రు | వు - - || ||వెనక||

అవతారిక :

కోనేటి రాయడైన అప్పుడు దొర ఏమి చేసినను చేయగలడు, ఏమి చెప్పినను చెప్పగలడు. దొరల అధికారము లిట్లుండునని నాకేమి తెలియును? బొండు మల్లెల దండలు మంచి ముత్తెముల సొమ్ములు నా మెడను బెట్టి కొండల రాయడు కోనేటి దరిని సుద్దుల తేలించి నన్నేలినాడు. ఆతడు చెప్పిన మాటలు చెప్పరానివి సుమా అని నోరు నొక్కుకొనుచు అమాయకురాలగు నాయిక చెలమిక త్తెకు చెప్పుచున్నది.

రాగ లక్షణం :

భోగ చ్ఛాయానాట అనునది ప్రాచీన రాగము. దీనిని ఛాయనాట అనుటయు కలదు. ఇది షాడవ వక్ర సంపూర్ణము. ఇప్పటి వాడుక ప్రకారము 34వ మేళమగు వాగధీశ్వరి జన్యము.

ఆరోహణ : స రి గ మ ప ని స

అవరోహణ : స ని ద ని ప మ రి స

'ప స ని ప' అనునది విశేష ప్రయోగము. ఈ రాగము నందు ఒకటి రెండు త్యాగరాజ స్వామి వారి రచనలు తప్ప నరి యెవ్వరి రచనలు కాన వచ్చుట లేదు. నిజమునకు చాలా రాగములకు చిన్న చిన్న మార్పులతో కొత్త కొత్త స్వరూపము లేర్పడి అంతకు ముందున్న రాగములు నామావశిష్టములై పోయినవో యేమోనని యనిపించు చున్నది. నీలాంబరి, సామంతం, కేదార యీ మూడింటి యందును గల వ్యత్యాసములు వ్రాత యందు చూపుట, అంత సులభము కాదు. అట్లే దేశాక్షి, బిలహరియును, రక్తి భాగమును పరిశీలించినచో రాగము నందు విహరించుట తెలియకనో యేమో మనకు కొన్ని రాగములు రక్తి నివ్వవు. అంత మాత్రమున ఒకప్పుడు ఎంతో ప్రచారములోనుండిన ఆ రాగములను రక్తి హీనము లనజాలము కదా!

ఛాయానీట — త్రిపుట

ఎఱుగనైతి నిందాకా నేటిదో యంటానుంటి
నెఱి దొరలనాడిన్ని నేనే మందు నికను ! ||పల్లవి||

కొండలలో నెలకొన్న కోన చెన్నరాయడిదే
బొండు మల్లెల వేసెనే పూచి నన్నును
పండు ముత్తేల సొమ్ములప్పటి నా మెడ జెట్టి
దుండగము సేసె నేమందు నేనికను ! ॥ఎలుగ॥

గొప్పయైన యేటిదరి గోన చెన్న రాయడిదే
దప్పికి గప్పురదుంపె దరుణి చేత
చెప్పరాని మాటలెల్ల జెవిలో దానే చెప్పి
దుప్పటి గప్పి నేమందు నేనికను ! ॥ఎలుగ॥

గుటితో శ్రీ వేంకటాద్రి కోన చెన్న రాయడిదే
చెరుగు పట్టి ప్రియాలు చెప్పికూడెను
జఱయుచు వచ్చి వచ్చి చనవు లెల్లా నొసగి
మెఱసి తొరల నాడి మఱే మందు నికను ! ॥ఎలుగ॥

శృం : 19–530

ప. - - స ని । ద ని పా - మ ॥ గ మ ప ని ప ప । మ మ రి రి సా ॥
- - ఎ లు । గ - నై - తి ॥ నిం - - - - - - । దా - - - క ॥

- - సా । స ని ధ ని ఫా ॥ ని సా । రి గ మ ॥
- - నే । టి - - - దో ॥ యం - । టా నుం - ॥

పా గ మ । పా ని ప ప ని సా ॥ రి గ మా ప మ రి రి । సా సా ॥
టి నె టి । దొ ర - ల - - ॥ నా - డీ - - - - - । ని నే ॥

- - ప ని । స ని ద ని పా ॥ గ మ ప మా - । రి స రి గ మ ॥
- - నే - । మం - - - దు ॥ ని - - క - । ను - - - - ॥ ॥ఎలుగ॥

చ. పా ప । పా ప మ ॥ గ మ ప మా - । రి రి సా - ని ॥
- కొం । డ ల - ॥ లో - - - - । నె ల కో - - ॥

సా సా । స ని ధ ని ధా ॥ ని సా । రి గా ॥
న్న కో । న - - - చె ॥ న్న రా । య డి ॥

మా గ మ । ప ని ప మ గ మ ప మ ॥ రి రి స । రి స స ని ని ధ నీ ॥
దే బొం - । డు - - - మ - - - ॥ ల్లె ల - । వే - - - నె - - ॥

పా ని స । రి గ మా మ గ రి గ ॥ మా ప మ గ మ ప మ । పా - - ॥
నే పూ - । చి - - న - - - ॥ న్ను - - - - - - । ను - - ॥

- - గ మ । పా ని ప ప మ గ మ ॥ ప ని ప ప స ని । స రి సా ॥
- - పం - । డు - - ము - - - ॥ త్తే ల - ల - - । నొ - మ్ము ॥

సా రి గ । మా ప మ మ రి రి స ॥ స ని ని ద ని ప । నీ సా ॥
ల ప్ప టి । నా - - - - మె డ ॥ బె - - - - - । - ట్టి ॥

- - ని స । రి రి సా ని స నీ ॥ దా ని పా - । సా సా - ని ॥
- - దుం । డ - - గ - - ॥ ము - - - । సే సె - - ॥

- - ప ని । స ని ద ని సా ॥ గ మ ప మా - ।
- - నే - । మం - - - దు ॥ నే - ని క - ।

రి స రి గ మ ॥ పా స ని । ద ని పా - మ ॥
ను - - - - ॥ - ఎ ఱు । గ - నై - తి ॥ ॥ఎఱుగ॥

అవతారిక :

శ్రీ వేంకటనాథుని సేవించువారికి కలుగు లాభములను చెప్పుచు "గంప వంటి శరీరపు కొంప నుండి శాశ్వతముగా విముక్తిని పొందుటయు, ఆశపాశములయందు చిక్కువడి అటమటించుటలు మానుటయు, చవులకు దాస్యము చేసెడి నోటితో వేంకటాద్రి విభుని నామము తలచుటయు, ఆ స్వామి భక్తులను సేవించుటయు వంటి భాగ్యములు కలిగినచో అంతకన్న కోరదగిన లాభముండదు సుమా!" అని అయ్యవారు బోధించుచున్నారు.

రాగ లక్షణము :

నాటరాగము ప్రాచీనము. ఇప్పటి వాడుక ప్రకారము 36వ మేళకర్త. 'ఆదినాట అంత్యసురటి' అను లోకోక్తి యెప్పటినుండి వాడుకయైనదో తెలియదు గాని, ప్రాచీనమగు యీ రాగమునందు రచనలు, రాగప్రశంస 5, 6 శతాబ్దముల నుండియు కానవచ్చుచున్నది.

పెద్దనామాత్యుని మనుచరిత్ర యందు నాట, దేశాక్షి రాగముల ప్రసక్తి కనబడుచున్నది. ఇట్లే ఘనరాగములలో నొకటియగు నాట అన్నమాచార్యుల వారి కాలమున గూడ ఇప్పటి వాడుక యందున్నట్లే యుండి యుండవచ్చునని భావించవచ్చును. అంతరగాంధార కాకలి నిషాదములు, షట్శ్రుతిరిషభ ధైవతములు కలిగి ప్రతి స్వరమునకును అందముగా స్వర సందర్భముల ఆవర్తి కలిగి గంభీర ప్రకృతి గలిగిన రక్తిరాగములలో నిది నొకటి.

నాట — ఆది

లంకె లూడుటే లాభము-యీ
కింకరులను నలగెడి కంకెలను ! ॥పల్లవి॥

జంపుల జంపక సరుగన జాసేటి
లంపటమే పో లాభము
కంప మోపుతో గనలి శరీరపు
కొంపలోన వేగుట్ల కంకెలను ! ॥లంకె॥

ఈవల నావల నేచేటి యాసల
లావు దిగుటె పో లాభము
ఏవ గింతలకు నిరవగు నరకపు
కోవులబడి మునుగుట కంటెను ! ।లం కె।

తివిరి వేంకటాధిపు దాసుల కృప
లవలేశమె పో లాభము
చవులని నోరికి సకలము దినితిని
భవ కూపంబుల బడుకంటెను ! ॥లం కె॥

అ : 11(8)–68

ప. మ గ మ ప ప ద ప మ । మ గ మ రి । స ని సా ॥
లం - కె లూ - డు శే - । లా - భ ము । యా - - ॥

స ని స గ మ ప ప మ । గ మ ప ద । ప మ పా ॥
కిం - క రు ల ను న ల । గె డి కం - । టె - ను ॥ ॥లం కె॥

చ. మ గ మ ప పా ప ప । రి రి మ మ । రి రి స స ॥
జం - పు లు జం ప క । న ర గు న । బా - సే టి ॥

స ని స స రి రి స స । గ మ ప మ । పా మా ॥
లం - ప ట మే - పో - । లా - - భ । ము పో ॥

గ మ ప ద పా - - । - - - - । - - - - ॥
లా - - భ ము - - । - - - - । - - - - ॥

మ గ మ ప ప మ గ మ । ప ప ని ని । సా స స ॥
కం - ప మో - పు తో - । గ న లి శ । రీ ర పు ॥

స ని స రి రి స స ని । ప మ రి స । రి గ మా ॥
క్రొం - ప ళ్లో - న ఛే - । గు ట క్రం - । చే - ను ॥ ॥లం కె॥

అవతారిక :

ఇందు శ్రీ వేంకటేశ్వరుని యందు కృతయుగము నందలి శ్రీ రామచంద్రుని యవతార విశేషములను చూచుచు, ఆ శ్రీరామచంద్రుడు చేసిన ఘనకార్యములను కొన్నిటిని పేర్కొనుచు, భక్తి పారవశ్యమున అయ్యవారు రామాయణ కథాగానమును చేయుచున్నారు.

నాట—ఆది

రాముడు లోకాభిరాముడందరికి రక్షకు డీతని దెలిసి కొలువరో
కామిత ఫలదుడు చరాచరములకు గర్తయైన సర్వేశ్వరుడితడు ! ॥పల్లవి॥

తలప దశరథుని తనయుడట తానె తారక బ్రహ్మమట
వెలయ మానుషపు వేషమట వెగటు హరువిల్లు విరిచెనట
అలరగ తానొక రాజట పాదాన నహల్య శాపము మాన్పెనట
పొలవక దైవిక మానుషలీలలు చూపుచు మెరసీ జూడరో యితడు ! ॥రాముడు॥

జగతి వసిష్ఠుని శిష్యుడట జటాయువుకు మోక్షమిచ్చెనట
అగచరులే తనసేనలట అంబుధి కొండల గట్టెనట
మగువ కొరకుగానట కమలాసను మనుమని రావణు జంపెనట
తగలౌకిక వైదికములు నొక్కట తానొనరించీ జూడరో యితడు ! ॥రాముడు॥

వెస నమరుల వరమడిగెనట విభీషణ పట్టము గట్టెనట
యెసగ నయోధ్యకు నేలికట యింద్రాదులకు గొలువిచ్చెనట
పొసగ శ్రీ వేంకటగిరి నివాసమట భువనము లుదరంబున ధరించెనట
సుసరపు సూక్ష్మాధికములు తనందు జూపుచునున్నాడు చూడరో యితడు !
॥రాముడు॥

అ : 10–277

ప. గ మ ప ద ప పా మ । గ మ ప మ । రి రి స ని ॥
రా - ము డు లో కా భి । రా - ము డం । - ద రి కి ॥

స ని స స మ గ మ మ । ప స ని ప । ప ప మా ॥
ర - క్ష కు డీ - త ని । దె లి సి కొ । లు వ రో ॥

ప మ ప ప ద ద ప మ । ప సా ని । స మ రి స ॥
కా - మి త ఫ ల దు డు । చ రా చ । ర ము ల కు ॥

స ని స రి రి స స ని । ద ని స ని । పా - - ॥
క - ర్త యై - న స - । ర్వే - శ్వ రు । డు - - ॥ ॥రాముడు॥

చ. మ గ మ ప ప ద ప మ । ప ని స ని । సా - - ॥
త ల ప ద శ ర థు ని । త న యు డ । ట - - ॥

స మ గ మా ప మ రి । రి స ని । సా - - ॥
తా - న తా - ర క । బ్ర హ్మ మ । ట - - ॥

స ని స రి రి స స । ని స రి స । రి - - ॥
వె ల య మా ను ష పు । వే - ష మ । ట - - ॥

స ని స ద ని సా ని ప । ద ప మా । పా - - ॥
వె గ టు హా ర వి ల్లు వి । రి చె న । ట - - ॥

ప ని స ని ప ద ప మ । గ మ ప ద । ప పా మ ॥
అ ల ర గ తా - నొ క । రా - జ ట । పా దా న ॥

గ మా ప మ మ రి స । రి రి స ని । సా - - ॥
ఇ హ ల్య శా - ప ము । బా - పె న । ట్ల - - ॥

స మ గ మ రి రి స స । ద ద ప మ । పా ప ప ॥
సొ ల వ క దై - వి క । మా - ను ష । లీ ల లు ॥

రి̇ రి̇ స ని ద ని సా । స ని ప మ । రి రి సా ॥
చూ - పు చు మె ర సీ । జూ - డ రొ । యి త డు ॥ ॥రాముడు॥

అవతారిక :

ప్రహ్లాద వరదుడగు అహోబల నారసింహుని రూపమును కొనియాడుచు — నీవు ఇంత భయంకరముగ నుండినప్పుడు దానవులు భయపడియుందురు. కాని నీ భక్తులైన ప్రహ్లాదాదులు నిన్నుజూచి యేమనుకొన్నారోయని తిరువేంకటనాధుని యందు శ్రీ నారసింహుని చూచుకొనుచు, అయ్యవారు కీర్తించుచున్నారు.

నాట — ఆది

ఘోర విదారణ నారసింహా నీ
వీ రూపముతో నెట్లుండితివో ! ॥పల్లవి॥

ఉడికెడి కోపపు టూర్పుల గొండలు
పొడి పొడియై నభమున కెగయ
బెడిదపు రవమున పిడుగులు దొరుగగ
ఎడనెడ నీవపు డెట్లుండితివో ! ॥ఘోర॥

కాలా నలములు గక్కుచు నయన
జ్వాలల నిప్పులు చల్లుచును
ఫాలాక్షముతో బ్రహ్మాండ కోట్ల
కేలికవై నీవెటులుండితివో ! ॥ఘోర॥

గుటగుట రవములు కుత్తిక గులుకుచు
గిటగిట బండ్లు గీటుచును
తటతట బెదవులు దవడలు వణకగ
ఇటువలె నీ వపుడెట్లుండితివో ! ॥ఘోర॥

గోళ్ళ మెఱుగుల కొంకుల పెద పెద
వేళ్ళ దిక్కులు వెదకుచును
నీళ్ళ తీగెలు వీగుడగ నోర ను
చ్చిళ్ళు గమ్మగ నెట్లుండితివో ! ॥ఘోర॥

హిరణ్యకశిపుని నేపడచి భయం
కర రూపముతో గను మెరసి
తిరువేంకటగిరి దేవుడ నీవిక
యిరవుకొన్న నాడెట్లుండితివో ! ||ఘోర||

అ : 11(3)-2

ప. గ మ ప మ రి రి స స | స ని స రి | రి రి సా ||
ఘో - ర వి దా - ర ణ | నా - ర సిం | - హా నీ ||

స ని స రి మ గ మా | గ మ ప మ | ద ద పా ||
వీ - రూ - ప ము తో | నె - ట్లుం - | డి తి వో || ||ఘోర||

చ. ద ద ద ద ద ప ప మ | గ మ ప మ | రి రి స స ||
ఉ డి కె డి కో - ప పు | టూ - ర్పు ల | గొం - డ లు ||

స ని స స రి రి స స | గ మ ప మ | పా - - ||
పొ డి పొ డి యై - న భ | ము న కె గ | య - - ||

ని ని స స రి రి రి స | ని ని స స | రి రి స స ||
బె డి ద పు ర వ ము న | పి డు గు లు | దొ రు గ గ ||

ప స స ని ప ద ప మ | రి రి సా | రి గ మా ||
ఎ డ నె డ నీ - వ పు | డె టు లుం | డి తి వో || ||ఘోర||

అవతారిక :

"వేంకట నాధుని తెలుసుకొనుట యనునది కష్టసాధ్యము. ఈతడు సామాన్యులకు త్రిమూర్తులలో నొక్కడుగా తోచును. శివబ్రహ్మాదులకు పరమాత్మునిగనే తోచును. ఈతని మహిమలను వర్ణించుట కెవరికిని తరముగాదు" అని తిరువేంకటనాధుని మహిమలను అయ్యవారు కీర్తించున్నారు.

నాట—ఆది

తెలిసినం దెలియండు తెలియని వారలు
దొలగుండు బ్రహ్మాదులె యెరుంగుదురు ! ॥పల్లవి॥

వరదం డఖిల దేవతలకు వంద్యుడు
గరదుం డసురలకు గంటకుండు
పరమాత్ముం డంబుజ భవ శివాదులకు
బరులకెల్ల మువ్వురిలో నొకండు ! ॥తెలిసి॥

దేవుండు సనకాది మునులకును బర
దైవ మఖిల వేదములకును
కైవల్యమొసంగు ఘన నిధి విధికి
మహావిధి జడులకు యాదవకులుండు ! ॥తెలిసి॥

ఆద్యుం డచలుండు మహాభూత మితం డ
భేద్యుం డసాధ్యుండు భీకరుండు
సద్యః ఫలదుండు సకల మునులకును
వేద్యుం డితండెవో వేంకట విభుడు ! ॥తెలిసి॥

అ : 2—302

ప. స ని స గ మ ప ప మ | గ మ ప ద | పా ప మ ||
తె లి సి న తె లి య దు | తె లి య ని | వా ర లు ||

గ మ ప ద పా ప మ | రి రి మ మ | రి రి సా ||
తొ ల గు డు బ్ర హ్మా - | దు లె యె రు | గు దు రు || ||తెలిసి||

చ. మ గ మ ప ప ప ప మ | గ మ ప ద | ప ప ప మ ||
వ ర దు డ ఖి ల దే - | వ త ల కు | వం - ద్యు డు ||

గ మ ప ప మ రి రి స | గ మ ప ద | పా - - ||
గ ర డు డ సు రు ల కు | కం - ట కు | డు ఽ - ||

మ గ మ మ ప ద ద ప | మ గ మ ప | ప ని స స ||
ప ర మా - త్మ డం బు జ | భ వ శి వా | ఽ దు ల కు ||

స ని స రి రి స స ని | ప ని స ని | ప మ రి స ||
ప రు ల కె ఽ ల్ల ము - | వ్వు రి లో - | నొ క డు ఽ || ||తెలిసి||

అవతారిక :

ప్రపంచమున జీవులు పుట్టుచున్నవి, పోవుచున్నవి. బ్రహ్మ, ఇంద్రాది దేవతలు భోగములు, మంచిచెడ్డలు, సుఖదుఃఖములు ఎన్నియో కలుగుచునే యున్నవి. సూర్య చంద్రాదులు దివారాత్రములను కలిగించుచు భూమిని చుట్టి వచ్చుచునే యున్నారు. అనంత మగు కాలప్రవాహమున నెడతెరిపి లేకుండ నడచుచున్న ఈ నాటకమునకు తుదిమొదలులేదు. నడిపించెడి మాయకు విసుగు యనుగు లేదు. జీవులకు పరమాత్ముడగు శ్రీ వేంకటేశ్వరుని యందు గలిగెడి భక్తిభావమే ముక్తిని ప్రసాదింపగలదు. అది కలుగనిచో పరిభ్రమించెడి ఈ చక్రము నందు తిరుగుట తప్పదని అయ్యవారు ఈ కీర్తనమున చెప్పుకొన్నారు.

నాట — ఆది

అనాది జగములు అనాది దేవుడు
వినోదములు గని విసుకదు మాయ ! ॥పల్లవి॥

పుట్టేటి జీవులు పోయిన జీవులు
వొట్టిన జీవులు వున్నారు
చుట్టేరు దినములు సూర్యచంద్రాదులు
తెట్ట దెరువునసె తెగడు కాలము ! ॥అనాది॥

కలదు బ్రహ్మయును కలరింద్రాదులు
కల వనేకములు కార్యములు
ఫలభోగంబులు పైపై నున్నవి
కలియు గర్మము గడవగ లేదూ ! ॥అనాది॥

శ్రీ వేంకటేశుడు చిత్తములో పీడె
భావములోపల భక్తి యిదే
భావించి బ్రదుకుట ప్రపన్నులు వీరిదె
యేవల జూచిన యిహమే పరము ! ॥అనాది॥

అ : 21-107

ప.　ప సా ని ప ప ప మ | గ మా ప | మ రి రి స ||
అ నా ది జ గ ము లు | అ నా ది | దే - వు డు ||

ఫ సా ని స స రి మ | ని స గ మ | ప మ ప - ||
వి నో ద ము లు గ ని | వి సు క దు | మా - యా - || ||అనాది||

చ.　ప పా ప మ గ మ ప | మా మ మ | రి స గ మ ||
పు ట్టే టి జీ - వు లు | పో యి న | జీ - వు లు ||

పా ద ప మా ప మ | రి స గ మ | పా - - ||
వొ ట్టి న జీ వు లు | వు - న్నా - | రు - - ||

ప సా ని స స రి స | ని స రి స | రి స స ||
చు ట్టే రు ది న ము లు | సూ - ర్య చం | ద్రా దు లు ||

పా స ని ప ప ప మ | రి రి స గ | - మ పా ||
తె ట్ట తె ర వు న నె | తె గ డు కా | - ల ము ||

ప సా ని ప ప ప మ | గ మా ప | మ రి రి స ||
అ నా ది జ గ ము లు | అ నా ది | దే - వు డు || ||అనాది||

అవతారిక :

ఇందు అయ్యవారు "ఓ వేంకటగిరి నాధుడా! నీవు అనేకములగు అవతారములెత్తు చుందువు. ఎన్నియో లీలలు చూపించుచుందువు. నీ మాయలు, నీ నటనలు అన్నియు నీకే తెలియవలెను గాని వేరొకరికి తెలుసుకొనట వశమా? నీ దాసులైనవారికి నీవు వరాలిచ్చి కాపాడుచుందువుగాని నిన్ను తెలుసుకొని తరించగల వారెవరున్నారు?" అని అనుచున్నారు.

నాట — త్రిపుట

ఎన్ని చేత లెన్ని గుణాలెన్ని భావాలు! ॥పల్లవి॥

యేమి లీలలు నటియించే వేమయ్య దేవుడా
భూమిలో జీవులనెల్ల బుట్టించుచు
ప్రేమతో మాటలాడే పిన్నవాడవూ గావు
నీ మహిమను (మ) లిన్నియూ నీకె తెలుసు! ॥ఎన్ని॥

యెంతని పరదుకొనే విందిరా నాధుడా
అంతరంగముల నుండె అందరిలోన
వింతలు లేవు నీకు వెట్టివాడవు గావు
యింతేసి విచారాలు యివి నీకె తెలుసు! ॥ఎన్ని॥

చెలగి వరాలిచ్చేవు శ్రీ వేంకట నాధుడా
తలకక నిన్ను గొల్చే దాసులకు
అలరి నీవై తేను ఆ శకుడవూ గావు
నెలవైన నీ సుద్దులు నీకె తెలుసు! ॥ఎన్ని॥

ప. గా మ పా మ | గా మ రి రి స || స ని స ని ధ ధ ధ | ని స రి స రీ ||
ఎ న్ని చే త | లె న్ని గు ణా - || లె - - న్ని భా - - | వా - - - లు ||

గ మ ప ని పా | స ని స రీ సా ||
యి - న్నే - సి | నీ - మ హి మ ||

ప ని స ని ప మ గ మ | గ మ ప మ రి స రీ ||
లి - వి - నీ - కే - | తె - లు - సు - - || ||ఎని౨||

చ. గ మ పా ప ద ప | ప మ గ మ ప ద ప మ రి స ||
యే మి లీ ల - లు | న - టి - యిం - - - చే - ||

ని స ని స రి స రీ | గ మ ప మ రి రి సా ||
వే - మ - - - య్యా | దే - - - - వు డా ||

స ని ధా ధా స ని సా | ని స రి స స రి రీ ||
భూ - మి లో - - జీ | వు - ల - నె - ల్ల ||

గ మ ప ద ప మ రి రి | సా - - - - ||
పు - ట్టిం - - - - పు | చు - - - - ||

ప ప ప మ గ మ పా | ప స స ని ద ని సా ||
ప్రే మ తో - - - - | మా ట లా - - - దే ||

స ని సా స గ గా మా | రి స సా సా ||
పి - న్న వా - డ వు | గా - వు - ||

స స స ని ద ని సా - ని | ప ప ప మ గ మ పా - మ ||
నీ మ హి - - - మ - - | లి న్ని యు - - - ను - - ||

గ మ ప ని స ని ప మ గ మ ప మ | రి రి సా - ||
నీ - కె - - - - - తె - లు - | సు - - - ||

గా మ పా మ | గా మ రి రి స ||
ఎ న్ని చే త | లె న్ని గు ణా - ||

అవతారిక :

నీవు లోకము తీరెరుగని వాడవా? నిన్ను పెండ్లాడిన నేను నీ చెంత నుండగా గొల్లభామల నాశించి కొంచె పడుచున్నావు. నీకు చేతులెత్తి మ్రొక్కెడిదాననన్ను, నన్ను కాదని పెడమోము వారిని పొందజూచెదవు. ఇది, తియ్యని పంచదార వుండగా కష్టసాధ్యములైన నిమ్మపండ్ల నాశించెడి విధముగానున్నది. లోకము తీరే యిది. నీ పాపము కాదయ్యా" అని స్వాధీనపతికయగు నాయిక నాయకుని మందలించుచున్నది.

నాట — త్రిపుట

నీ పాపమే కాదు ఇది నిండిన లోకము జాడ
పైపై వచ్చిన వలపు పాటించ రెవ్వరును ! ॥పల్లవి॥

అట్టే మంచిమాటలాడే అతివ బాతి పడగ
చిట్టకములాడే యింతి జెనకేవు
అట్టే కాదా పంచదార అండనెంత వుండినాను
పట్టి పెనగేటి నిమ్మపంటికి నోరూరును ! ॥నీపాపమే॥

చేతులెత్తి మొక్కేటి చెలి గాచుకుండగాను
ఆతలిమోమైన వారి కాసపడేవు
జాతితో బాలపండ్లు సంగడినే వుండగాను
ఘాత బెరిగే బూరుగు గాయల్లు చూపట్టును ! ॥నీపాపమే॥

నెట్టన పెండ్లాడిన నేనే నీ కుండగాను
అట్టు గొల్లెతలచే నాఅడి బొందితి
ఇట్టే నిన్ను గూడితివి యిందాకా శ్రీ వేంకటేశ
వొట్టితే పాలును జల్లా నొక్కరీతి నుండును ! ॥నీపాపమే॥

రేకు : 19—483

అ. ; - గ | మా ప మ || గా ప మ | రి సా ||
- - నీ | పా ప మె || కా దు - | ఇ ది ||

; - ప | స ని ధ ని సా || సా ప | మా మ గ రి గ ||
; ; నిం | డి ; - - న || లో క | ము జా - - - ||

మా గ మ | పా ద ప ప స || స ని ద ని స | స ని ని పా ||
ద పై - | పై ; ; వ - || చ్చి - న - - | వ ; ల పు ||

; - ప | ద ద ప మ ప ప మ గ || గ మ ప ద ప మ | రి సా ||
- - పా | టిం - - - చ - ; - || రె - వ్వ - - - | రు ను || ||నీ పాపమే||

చ. - ; ప | పా ప మ || గా ప మ | రి సా ||
- - అ | ట్టే మం చి || మా ట - | లా డే ||

- - ధ ని | సా రి రి సా || స ని స గ | మ ప పా ||
- - అ - | తి వ - - || బా ; ; తి | ప డ గ ||

; - ప | పా ద ప ప మ || గ మా పా మ | రి సా ||
- - చి | ట్ట క - ము ; || లా - డే - | యిం తి ||

ప స ని స మ గ | మ ప దా పా || - - ప | ప మ గ మ ప ప ||
చె - - న - - | కే - - వు || ; ; అ | ట్టే ; - - కా దా ||

ప సా సా - | ని స రి రి సా ||
పం - చ ; | దా ; ; - ర ||

; ; స మ | మ రి రి స || ని సా స రి | స స సా ||
; ; అం ; | ద నెం - - || త - యుం - | డి న ను ||

- స | ఠి ఠి స స ని ద ని || సా స ని | పా పా ||
- - ప | ట్టి - - పె - న - || గే టి - | ని మ్మ ||

- - గ మ | పా ద ద ప మ ||
- - పం - | టి కి - - - ||

గ మ ప ని స ని | ప మ రి రి స || సా గ | మా ప మ ||
నో - - . - - | రూ - రు . - || ను నీ | పా ప మే || ||నీపాపమే||

అవతారిక :

ఇందు శ్రీ వేంకటేశ్వరుని నరసింహావతారపు చేతలను తలచుకొనుచు "కొండలనక నదులనక మోహాతిశయమున పరుగులు వారుచు వచ్చి అమ్మవారి, సన్నిధిని అలంకరించితివి. ఎంతవారికైనను మోహము ఇట్లుండును కాబోలు." అని స్వామియందు తనకు గల చనువుతో అయ్యవారు ఎకసెక్కము లాడుచున్నారు.

నాట — త్రిశ్ర ఏక

అన్నిటా జాణ వౌదువు ఓభశేశ్వర
యెన్ని చూచుకొంటేను ఇట్టుండు మోహము ! ॥పల్లవి॥

మూరు గొండలపై నుండి మగువ బాయగ లేక
కోరివచ్చితి విందిర గుడిలోనికి
ఆరితేరిన దేవుడ వగ్గళ్లురుకుదురా
యేరీతి వారికైనా నిట్టుండు మోహము ! ॥అన్నిటా॥

నడుమను భవనాశినది వారుచుండగాను
కడు దాటి వచ్చితివి కాంత యింటికి
వడి బారగా నేరిది వత్తురా సాహసమున
యెడయ కెవ్వరికైనా నిట్టుండు మోహము ! ॥అన్నిటా॥

యెదురు గద్దెలనెక్కి యెక్కుడు తమకమున
కదిసి కూచుంటి వింతిగద్దె మీదను
పొదిగి శ్రీ వేంకటేశ పూచిమేర మీరుదురా
యెదలో నెవ్వరికైనా నిట్టుండు మోహము ! ॥అన్నిటా॥

శృం: 22-17

ప. మ గ మ పా మ | మ గ మ రి స | స ని̣ స ని̣ ధ̣ ని | సా - - - - ||
అ - న్ని టా - | జా - ణ వౌ - | ఓ - భ ళే - శ్వ | రా - - - - ||

ప ని స̇ సా ని | ప ద ద ప ప మ | గ మ పా మా | రీ రి సా - ||
ఎె - న్ని చూ చు | కొం - చే - ను - | ఇ - ట్టుం డు | మో హ ము - ||
||అన్నిటా||

చ. మ గ మా ప మ | గ మ ప ని సా | స̇ మ̇ మ̇ గ̇ మ̇ ప̇ | మ̇ రి̇ రీ̇ సా ||
మా రు గొం డ ల | పై - - నుం డి | మ గు వ వ - జా | య గ లే క ||

స̇ ని సా రి̇ రి̇ | సా స̇ ని ద ని | స̇ ని ప మ గ మ | పా ని సా - ||
కో రి వ చ్చితి | విం ది ర గు డి | లో - - - - - | - ని కి - ||

ద ని సా స̇ ని | ప ద పా మా | గ మ ప ని స̇ రి̇ | సా - - - - ||
ఆ రి తే రి న | దే - వు డ | వ గ్గ ళ్లు రు కు దు | రా - - - - ||

ప ని సా స̇ ని | ప ద పా మా | గ మ పా ప మ | రీ రి సా - ||
యే - రీ తి - | వా రి కై నా | ని ట్టుం - డు | మో హ ము - ||అన్నిటా||

అవతారిక :

ఇందు మనువులు వశిష్టాది మహర్షులు, ధృవాది భక్తులు, మున్ననుసరించిన వైష్ణవ మతము యొక్క గొప్పదనమును గూర్చి చెప్పుచు "భయములన్నిటిని వదలి నిర్భయముగా వైష్ణవుల మార్గము ననుసరించి ముక్తిని సాధించుకొను" డని యీ మార్గమును శ్రీ వేంకటపతియే మనకు అనుసరించ దగినదని చెప్పినట్లు అయ్యవారు వక్కాణించుచున్నారు.

రాగలక్షణం :

వరాళి రాగము ప్రాచీనము. ఇప్పటి వాడుకలోగల మేళకర్తల యందు 39వ మేళముగా దీనిని చెప్పియున్నారు. ఇందలి స్వర సంచారములు గమనించినచో ఇది ప్రాచీన కాలమున నుండిన ఒక భాషాంగరాగమని తోచుచున్నది. ఏలననగా 'స గ రి మ ప' అనునప్పుడు చతుశ్శృతి రిషభము పలుకుచున్నది. తిరిగి అవరోహణమునందు 'ప మ గా రి స' అనునప్పుడు శుద్ధ గాంధారముగా చతుశ్శృతి రిషభ స్థానమునందు కంపితముతో సాధారణ గాంధారమును స్పృశించుచు దిగుచున్నది. అనుభవజ్ఞులైన చాలమంది పెద్దలకు నేనిది చెప్పగా వారును నావలెనే అభిప్రాయపడినారు. వెంకటమఖి సంప్రదాయమున చెప్పిన ధాలివరాళి రాగలక్షణములలో చెప్పిన 'స గ రి గ మ పా' 'ప మ గా రి స' అనుప్రయోగములు ముఖ్యములని చెప్పియున్నారు. ఈ రాగము ప్రసిద్ధములైన ఘనరాగములలో నొకటి.

స గ రి గ మ ప ద ని స॥ స ని ద ప మ గా రి స అనునవి ఆరోహణావరోహణములు.

వరాళి — ఆది

నడవరో జడియక నవ్యమార్గమిది
మడుగది వైష్ణవ మార్గమిది ! ॥నడవరో॥

ఘన శుకముఖ్యులు గన్న మార్గమిది
జనకాదుల నిశ్చల మార్గమిది
సనత్కుమారుడు జరపు మార్గమిది
మనువుల వైష్ణవ మార్గమిది ! ॥నడవరో॥

నలుగడ వసిష్ఠు నడుచు మార్గమిది
యిల వేద వ్యాసుల మార్గం బిది
బలిమిగలుగు ధృవపట్టపు మార్గము
మలసిన వైష్ణవ మార్గమిది !

పరమ మార్గంబిదె ప్రపంచ మార్గము
గురు మార్గంబిదె గోప్యమిదే
గరిమెల శ్రీ వేంకటపతి మాకును
మరిపెను వైష్ణవ మార్గమిదే ! ॥నడవరో॥

అ : 11–13ల

ప. ప ద ని స̇ ని ని ద ప | ప మ గ గ | - రి రి స ||
న డ వ రో జ డి య క | న - వ్య మా | - ర్గ మి ది ||

స ని̣ గ గ ప మ ద ద | ప మ ద స̇ | సా - - ||
మ ఞు గ ది వై - ష్ణ వ | మా - ర్గ మి | దీ - - || ||నడవరో||

చ. ప మ ప ద పా ప మ | పా మ గ | - రి స స ||
ఘ న శు క ము ఖ్యు లు | క న్న మా | - ర్గ మి ది ||

స ని̣ స గ రి గ మ మ | ప ద ప మ | గ మ పా ||
జ న కా - దు ల ని - | శ్చ ల మా - | ర్గ మి ది ||

ప ప మ ప దా ని ని | స̇ స̇ ని స̇ | గ̇ రి̇ స̇ స̇ ||
స న - త్కు మా రు డు | జ ర పు మా | - ర్గ మి ది ||

ప ద ని స̇ ని̇ ద ప | ప మ ద ని | సా̇ - - ||
మ ను వు ల వై ష్ణ వ | మా - ర్గ మి | దీ - - || ||నడవరో||

అవతారిక :

ఈ పదము నందలి నాయిక ప్రౌఢ, శాంత స్వభావిక. తన చెలిమి కత్తెతో "అభిప్రాయములు గలసిన వారి మధ్య నవ్వులాట లుండక మానవు. మనసులు కలిసిన వారిమధ్య తగులాటములు తప్పవు. చనువులు హెచ్చైన కొలది సరసములును హెచ్చుగానే యుండును. సతీపతులు తమలో తాము ముచ్చటలాడకుండ జరుగదుగదా! మొగమాటములు గలచోట యొకరిపై యొకరు అనుచుకొనుటలును నుండవు. దంపతుల మధ్య పగలేని యప్పుడు పంతములును పనికిరావు. నాపై తప్పుల నెంచుచున్నాడు. నాధుడగు శ్రీ వేంకటేశ్వరుడు కొంకుకొసగులు లేని కూటములు గల మా యిద్దరిలో నొకరు పాటించి మ్రొక్కితే రెండవవారు సమ్మతింప వలదా! ఇప్పుడు ఏకాంతము దొరకినది, నా భాగ్యమెట్లుండునో"? అని అమ్మవారు చెప్పుకొనుచున్నదని అన్నమయ్యవారు పాడుకొనుచున్నారు.

వరాళి — ఝుంపె

ఏకతంబాయ నిదె యిద్దరికి నొకచోట
యేకొలది బడునో వలపే మందునే! ॥పల్లవి॥

ననుపు గలవారికిని నవ్వకుండగ రాదు
మనసు లెనసిన తగులు మానరాదు
చనవు వెగ్గళమైన సరసముల కొదలేదు
తనివి దీరదు విభుడు తనకునే నెదురా! ॥ఏకత॥

మగలకును సతులకును మాటలాడక పోదు
మొగమాట గలచోట మొరగరాదు
పగలేని తావుకును పంతంబు పనిలేదు
తగవులెంచీనతడు తనకు నేనెదురా! ॥ఏకత॥

కూటములు గల యపుడు కొంకు గొసరే లేదు
పాటించి మొక్కగా బదర దగదు
యీటుతో శ్రీ వేంకటేశుడిటు నను గలసి
తాటించి పొగడీని తనకు నేనెదురా! ॥ఏకత॥

శృం : 13–15

ప. పా ద ని ద ప ప మ || గా రి స స ని ||
ఏ క - తం - - - || జా య ని దె - ||

స ని ధా గ గ గ || ప మ పా ద ని ద పా - ||
యి - - ద్ద రి కి || నో - క చో - - ట - ||

ద ప మా ద ద ద || సం ని ద ప ద ని సం సం ||
యే - - కొ ల ది || బ - డు - నో - వ ల ||

స ని దా ద గ రిం || సా - ని ద ప ప మ గ మ ||
పే - - మం . దు || నే - - - - - - - - - || ||ఏకత||

2. ప ద ని సం రిం సం ని ద ప మ || గ గ ప మ ద ప ప మ గ రి ||
ఏ - - - క - తం - - - || జా - - - య - ని - దె - ||

చ. - ప ద పా ప ద ప మ || గా ప మ గ గ రి స ||
- న ను పు గ - ల - || వా - - రి - కి ని ||

- సా స ని స రి స ని || ధ ఫ ధ ని సా స ||
- న వ్వ - కుం - - - || డ - గ - రా దు ||

- స గ రీ గ మ || పా ద ని ద ప పా ప మ ||
- మ న సు లె న || సి న - త - గు లు - ||

ప ద ని సం రిం సం ని ద ప మ || పా - - - ||
మా - - - న - రా - - - || దు - - - ||

- స రి స ని ద ప మా || ద ని సా స ||
- చ న వు - వె - - || గ్గ ళ మై న ||

- స ని స గ రి గ ప మ || గ గ రీ సా స ||
- స ర స - ము - ల - || కొ - ద లే దు ||

- స స స ని ద ని స రి || స ని దా ప ప ప మ ||
- త ని వి - తీ - - - || ర - డు వి భు డు - ||

గ గ ప మ ద ప ని ద ప మ || గ గ రి సా - ||
త - న - కు - నే - - - || నె - దు రా - ||

||ఏకత||

అవతారిక :

జీవులకు కామాదులగు గుణములను నిగ్రహించుకొనుడని చెప్పుచు "నీ తలపు కామాతురమై యుంచుకొన్నట్లున్నావు గనుకనే నీకు నాలుగు చేతులున్నను చాలవాయె. ఇరువురు సతుల మధ్య ఇరకాట పడవలసి వచ్చినది. ఇదిగాక పదునారు వేలమంది గోపికలను కలసి ఆనందించుటకు ఒక్కొక్కరికి ఒక్కొక్క రూపమున నుండవలసి వచ్చినది. ఒక్కొక్కసారి మారుమొగము వెట్టుట, గోళ్ళు నిడివిగా నుంచుకొనుట మొదలగున వన్నియు నీకామాతురత్వమునకు చిహ్నములే! చిరుభోగమునకు అలవడిన నీవు తిరువేంకటాధీశ్వరునిగా నుండవలసి వచ్చినది. నీవు సంసార బద్ధుడవు గనుక సృష్టియందలి జీవాత్మలన్నిటి (స్త్రీల) యందును పరమాత్మవై (పరమపురుషుడవై) నిలువ వలసి వచ్చినది" అని అయ్యవారు మధుర భక్తి తత్త్వమును అత్యంత మనోహరముగా ఇందు చిత్రించుచున్నారు.

వరాళి — ఝంపె

తలపు కామాతురత్వము మీద నలవడిన
నిలనెట్టి వారైన నేలాగుగారు ! ॥పల్లవి॥

ఒలి నిరువురు సతుల నాలింగనము సేయ
లోలుండటుగాన నాలుగు చేతులాయె
వేలసంఖ్యలు సతుల వేడుకల రమియింప
జాలుపడెంగాన రూపములు పెక్కాయె ! ॥తలపు॥

పొలయలుక కూటముల భోగి దానటుగాక
మలసి యొక్కొక వేళ మారుమొగమాయె !
లలితలావణ్య లీలావిగ్రహముగాన
కొలది వెట్టగ రాని గోళ్ళు నిడు పాయె ॥తలపు॥

చిర భోగ సౌఖ్యముల చెందననుభవిగాన
చిరు వేంకటాచలా ధీశ్వరుండాయె
పరగ సంసార సంపదకు బద్ధుండుగాన
అరుదుగా సకలాంత రాత్మకుండాయె ! ॥తలపు॥

అ : 2—105

ప. ప ప ద ప మ | గా రి సా || స రి సా ని | గ రి గ మ ప ||
త ల పు కా - | మా తు ర || త్వ ము మీ ద | న ల వ డి న ||

ప ద నీ సా | స ని ద ప మ || ప మ గ గ రి | స ని సా - ||
ని ల వె ట్టి | వా - రై - న || నే - లా - గు | కా - రు - ||

2. గ గ మ ప ద ని ద ప ప మ | గ గ రి సా - ||
ఏ - - - లా - - - గు - | కా - - రు - ||

3. ప ద ని స రి స ని ద ప మ | గ గ రి సా - ||
ఏ - - - లా - - - గు - | కా - - రు - || ||తలపు||

చ. పా ద ప ప | ప మ గ గ రి || స రి స స ని | గ గ మా ప ||
ఒ లి ని రు | పు రి స తు ల || నా - లిం - గ | న ము సే య ||

పా ద స ని | ద ప మ ప మ || గ గ మా ప | ద ద పా - ||
లో లు డ ట | గా - న నా - || లు గు చే తు | లా - యె - ||

ప మ ప దా | ని ని స స స || స ని స గ గ | రి రి సా ని ||
వే - ల సం | ఖ్య లు స తు ల || వే - డు క ల | ర మి యిం ప ||

ప ద ని స స | ని ని ద ప మ || ప ప మ గా | గ రి రి సా - ||
బా - లు ప డె | గా - న రూ - || ప ము లు పె | క్కా - - యె - || ||తలపు||

అవతారిక :

"ఐహికములగు కామాదులకు లోనైన మనసు పెనగు లాడుట తప్ప ఇహమునందేమి యున్నది? నిజమునకు వత్తియందు నూనెవంటిది, విత్తుమీది పొల్లువంటిదె, ఆకాశమునందుగల శూన్యమువంటిది. పొత్తులు, చంచలములగు విభవములు, అశాశ్వతములగు సంసార బంధములు వీటియందు పొరలాడు దేహధారికి శ్రీహరి కరుణా కటాక్షము కలిగిన మోక్షము లభించు చున్నది. అది కలుగకున్న ఇన్ని యున్నను సుఖము లేదుకదా" అని అయ్యవారు చెప్పుచున్నారు.

వరాళి — ఝంపె

ఏమి గలదిందు నెంత పెనంగిన వృథా
కాముకపు మనసునకు కడ మొదలులేదు ! ॥పల్లవి॥

వత్తిలోపలి నూనె వంటిది జీవనము
విత్తు మీదట పొల్లువిధము దేహంబు
భక్తి సేయుట యేమి పాసిపోవుట యేమి
సొత్తుల సుఖంబులకు పొరలుటలుగాక ! ॥ఏమి॥

ఆకాశపాకాశ మరుదైన కూటంబు
లోకరంజకము తమలోని సమ్మతము
చాకి మణుగుల జాడ చంచలపు సంపదలు
చేకొనిన నేమి యివి చెదిరినను నేమి ! ॥ఏమి॥

గాదె బోసిన కొలుచు కర్మి సంసారంబు
వేడి విడువని కూడు వెడమాయె బ్రదుకు
వేదనల నెడతెగుట వేంకటేశ్వరు కృపా
మోదంబు వడసినను మోక్షంబుగనుట ! ॥ఏమి॥

అ : 2—313

ప. సా ని̣ స గ | గ రి రి సా || పా ప ప మ | గ గ రి సా ||
ఏ మి గ ల | దిం - దు లో || ఎం త పె న | గి న వృ థా ||

ప ద ని స̇ స̇ | ని స̇ ని ద ప || ప మ గ గ రి | స ని̣ సా - ||
కా - ము క పు | మ న సు న కు || క డ ఘు ద లు | లే - దు - || ||ఏమి||

చ. సా స̇ ః ని | ద ప ద మ మ || ప మ ప దా | స̇ ని స̇ స̇ స̇ ||
వ త్తి లో - | ప లి నూ - సె || వం - టి దీ | జీ - వ న ము ||

సా స̇ సా̇ | ని ద ప ద మ || ప మ ప దా | స̇ ని సా స̇ ||
వి త్తు మీ | ద టి పో - ల్లు || వి ధ ము దే | హం - బు - ||

స̇ ని స̇ గా̇ | రి̇ స̇ సా ని || సా ని స̇ గ̇ | రి̇ రి̇ సా ని ||
భ - క్తి సే | యు ట యే మి || పా సి పో - | పు ట యే మి ||

ప ద ని స̇ స̇ | స̇ ని ద ప మ || ప మ గ గ రి | స ని̣ సా ||
సొ - త్తు ల సు | ఖం - బు ల కు || దొ ర లు ట లు | గా - క || ||ఏమి||

అవతారిక :

ఈ పదము నందలి నాయిక ప్రేమోత్కంఠిత. మర్మ గర్భితముగా నాయకునికి తన మనో భావములు వ్యక్త పరచుచు "నా వలపును ఎట్లు చెప్పుకొందును ! ఇది మొయిలు వలె నాడును. ముద్దు సేయరాదు. ఇది బయలు వలె విశాలముగా నుండును. ఇట్టి వలపునకు అదుపులు లేవు ఇది నేరిచిన వారి సొమ్ము. ఈ విషయమును తెలుసుకొన వలెనే గాని నన్ను కవ్వించుట దేనికి! పాలవలె పొంగెడి మనసు అణగదు గదా ! ఇది గాలివలె పరుగు లిడుచునే యుండును. ఇది గెలుచుటకు సాధ్యమా ? లోలోపల నన్ను ఇంత తరచి చూచుట న్యాయమా ! పరువంపు వయసు వెన్నెలై కాచుండునా ఇది యొక వింతయా ! వసంత ఋతువనునది యెల్ల వేళల నిలచునా ? (శ్రీ) వేంకటేశ్వరుని కృప రాను రాను చవి పుట్టించు చున్నది సుమీ! వేరు మాటలేల నా వలపు ఇసుక పాతర వంటిది. రసికుడవగు నీవు నన్ను రవ్వ చేయుదువా! అని చెప్పుకొను చున్నది.

ఇందు అతి లలితములైన పదములతో నాయిక భావములను అయ్యవారు వ్యక్త పరచి యున్నారు. అవి సంగీత సాహిత్యముల యందును అభినయాది విద్యలయందును ఆరి తేరిన వారికి అనుభవైక వేద్యములు.

వరాళి—త్రిపుట

ఇసుక పాతర యిందు కేది కడగురుతు
రసికుడ నన్ను నింత రవ్వ శాయ నేటికి ! ॥పల్లవి॥

బయలు వలె నుండును పట్టరాదు వలపు
మొయిలు వలె నుండును ముద్ద శాయరాదు
నియతము లేదిందుకు నేరిచిన వారి సొమ్ము
క్రియ యెరుంగుటా నన్ను గెరలించ నేటికి ! ॥ఇసుక॥

గాలివలె పారుచుండు కానరాదు మనసు
పాలవలె పొంగుచుండు పక్కన నణగదు
యేలీలా గెలువ రాదు యెక్కి-తే యేనుగ గుజ్జు
లోలోనె మమ్ము నింత లోచి చూడ నేటికి ! ॥ఇసుక॥

వెన్నెలే కాయుచు నుండు వింతగాదు వయసు
అన్నిటా వసంత రుతువై యుండ బోదు
వున్నతి శ్రీ వేంకటేశుడుండ నుండ జవి బుట్టు (ట్ట)
మన్నించె యింక మారు మాటలాడ నేటికి ! ||ఇసుక||

శృం : 13–222

ప. - - ప ద | పా ప మ గా || గ రి రీ - | సా సా ||
- - ఇ సు | క పా - - || త - ర - | యం దు ||

- - స ని | దా గ గ || ప మ పా - ద | ని స రి స ని ద ప మ ||
- - కే ది | - క డ || గు - రు - - | తు - - - - - - - - ||

దా ప మ | దా - ని సా || రి సా | రి స ని సా ||
- ర సి | కు - - డ || న - | న్ని ం - త ||

సా గ | గా గ రి రీ || స ని సా రి గ రి స | స ని ద ని ద ప ప మ || దా
- ర | వ్య శా - - || య - - - - - - - | నే - - - టి - కి - || కి
||ఇసుక||

చ. - - గ గ | గా గా || గ రి రీ - | రి సా ||
- - వె న్నె | లే కా || యు - చు - | నుం డు ||

సా ప ద | పా పా ప మ || గ గ మ ప ద ప | ప మ గా గ రి రీ ||
- విం త | గా దు - - || వ - య - - - | సు - - - - - ||

సా గ గ | మ ప ద ప ద ని సా || సా స ని ద ని | దా - పా ప మ ||
- అ - | న్ని - - - టా - - || వ సం - - - | త - రు తు - ||

పా గ | మా ప ద పా ద ని ద ప ప మ || గా - | గ రి రీ సా ||
వై యుం | డ - - - - - - - - - - || బో - | దు - - - ||

- - ప | పా ద ప ప మ || గ మా | ప ద ని ప ||
- - వు | న్న తి - - - || (శ్రీ) వేం | క - టే - ||

ద ద స రి | సా సా - ని || ద ప మ దా - | నీ సా ||
శు డు ం డ | నుం డ - - || జ - - వి - | బు ట్ట ||

- - ప మ | దా - ని సా || రి సా | రి స నీ సా ||
- - మ - | న్నిం - - చె || యుం క | మా - - రు ||

సా గ | గా గ రి రీ || స ని సా రి గ రి స | స ని ద ని ద ప ప మ || దా
- మా | ట లా - - || డ - - - - - - - | నే - - - టి - - - || కి

||ఇసుక||

అవతారిక :

ఇందలి నాయిక ముగ్ధ. ఈమె తనకు పతియందుగల వలపులను దెలియజేయుచు చెలికత్తెలచే కబురు లంపుట, ఆతనిని దర్శించినపుడు అనురాగపు చేష్టలు చేయుట, మొదలగు పనుల వలన తన ప్రేమను నాయకునికి తెలియబరచుచు ఆవేదన పడుచున్నదని, ఇట్టి తమ చెలి కడకు నీవు విచ్చేయకూడదా అని నాయకునికి చెలి విన్నవించుచున్నది.

వరాళి — ఝంపె

విచ్చేయరాదా వెలది కడకు నీవు
యిచ్చ నాసపడు వారి నెలయించదగునా ! ॥పల్లవి॥

నిలిచి నిలిచి నీకు నిక్కి యెదురు చూచీని
వలచిన పతి నీవు వచ్చేవంటా
మలసి మలసి నీ మాటలే ఆలకించీని
యెలమి నేమని యానతిత్తువో యనుచు ! ॥విచ్చేయ॥

చిమ్మి చిమ్మి నీ యింటికి చేతులే చాచీని
తెమ్మల ఆసన్న నీవు తెలుతు వంటా
కుమ్మరించి గుట్టుమాని నవ్వీని
పమ్మినీవు తన కొంగు పట్టుదువో యనుచు ॥విచ్చేయ॥

పూచి పూచి నీ వద్దికి పొలతుల నంపీని
యేచక నీ విప్పుడిట్టె యేలుదు వంటా
రేచి రేచి వలపుల రేసువాయ గూడితివి
దాచెను శ్రీ వేంకటేశ తమక మేలనుచు ! ॥విచ్చేయ॥

రేకు : 26—187

ప, - ప సా స ని | స గ రి గా - || ప ప ప మ ప ద ప మ | గా గ రి రీ స ||

- వి చ్చే య - | రా - - దా - || వె ల ది - క - డ - | కు నీ - - వు ||

- ప ద పా ప మ | ద ప ద ని స || - స ని ద ప పా ప మ | గ గ రి సా - ||

- యి చ్చ నా న - | ప డు వా - రి || - తె ల యిం - - చ - | ద - గు నా - ||

||విచ్చేయ||

చ. - ప ప ప ప ద ప మ | గా గ రి రీ స || - స రి స ని ని | స ధ నీ సా స ||

- ని లి చి ని - లి - | చి నీ - - కు || - నిక్క యె దు రు | చూ - - చీ ని ||

- స గ రి గ మ | పా ద ని ద ప ప మ ||

- వ ల చి న - | స తి - నీ - - వు ||

- ప ద ని స రి స ని ద | ప గ మా పా ||

- వ - చ్చే - - - - - | వం - - టా ||

- ప ద ప మ ప ద | ని స సా స ని || గా గ రి రీ స | స ని ద నీ స ||

- మ ల సి - మ ల | సి నీ మా ట - || లే ఆ - - - ల | కిం - - చీ ని ||

- స స స ని స రి స ని | పా ద ని ద ప పా ప మ ||

- యె ల మి - నే - - - | మ ని - యా - - వ - ||

గ ప మ ద ప ప మ గా | గ రి రీ సా - ||

తి - - త్తు - వో - - | య - ను చు - || ||విచ్చేయ||

అవతారిక :

వయ్యారమగు పదములతో, అందముగా అలమేలు మంగ విరహమును అయ్యవారు ఈ పదమునందు వర్ణించుచు, పరస్పర విరుద్ధములగు విషయముల పొత్తు. పొందికలను ఉదాహరణలుగా వాడుకొన్నారు. "ఈమె నవ్వుచునే కోపించుకొనుచున్నదట. ఆమె ప్రణయ కోపము అందముగా నున్నదట. తెలిసినతనమునందలి ఆశ్చర్యముతో కూడిన కోపము వలన మొగమున మెరుపులు గలిగి, అలుకలు చెదరి, చీకట్లు క్రమ్మినట్లున్నదట. నాయకునిపై తన బలమగు భావములను చూపుచున్నను, అందు కొంచెమగు భయము కనబడుచున్నదట. ఆమె చెలిమిలో కొంత వెగటున్నదట! ఆమె యురముల దిగువ నడుము, కలిమి లోపలి లేమివలె నున్నదట. ఇది యెట్లున్నదనగా నిడువు లోపలి కురుచ, నీడ లోపలి యెండ, మడుగు లోపలి మైల వలె నున్నదట. అతి వేగమగు భావములు గల యీమె తిరు వేంకటాధిపుని కౌగిటి యందు నలిగి, అలిగి, యానందించుచున్న"దని అయ్యవారు చెప్పుచున్నారు.

వరాళి — ఝంపె

ఇప్పుడిటు విభుజూసి యింతలోనె నేడు
తప్పు లోపలి తప్పు దైవమా చెలికి! ॥పల్లవి॥

నగవు లోపలి యలపు నంపైన పొలయలుక
పగటు లోపలి వెరగు పచ్చివేడి
మొగము కాంతుల మెఱుపు ముంచు నలుకల చెదరు
పగలు చీకట్లాయె బాపురా చెలికి! ॥ఇప్పు॥

బలిమి లోపలి భయము పలుకుదేనెల కసరు
చెలిమి లోపలి చేదు చింత చెలికి
బలుపు కుచములలోని బట్టబయలగు నడుము
కలిమి లోపలి లేమి కట కటా చెలికి! ॥ఇప్పు॥

నిడుపు లోపలి కురుచ నీడ లోపలి యెండ
వడి మంచి తరువు విడువని తమకము
కడు వేంకటేశ్వరుని కౌగిటను పరవశము
మడుగు లోపలి మైల మాన దీ చెలికి! ॥ఇప్పు॥

శృం : 4—70

ప. - స స రి స స న్ని | సా గ రి గా గ ||
- ఇప్పు - డిటు - | వి భు - డా సి ||

- ప ప ప మ గ | గ గ రి సా స ||
- యింతలో - - | న - నె నే డు ||

- స స స ని దా | ప ప ద పా ప మ ||
- తప్పులో - - | ప లి - త ప్పు - ||

- గ గ మ ప ద ని | ద ప మ గ గ రి స ||
- దై వ మా - - - | - - - - చె లి కి || ||ఇప్పు||

చ. - ప ప ప ప మ గా | గ గ రి న స స ||
- నిడు పులో - - | ప - లి కు రు చ ||

- స న్ని ధా గ గ రి | రి స సా స ||
- నీ - డలో - - | ప లి యొం డ ||

- స న్ని స గ గ | గ మ ప ద ప || ద ని స స వి దా | పా - - - ||
- వ డి మం - చి | త రు వు వి డు || వ ని త మ - క | ము - - - ||

- ప ద పా ప మ | ప ద ని స స ని || - స ని స గ గ | గ రి స స స ని ||
- క డు వేం క - | టే - శ్వ రు ని - || - కౌ - గి ట ను | ప ర వ శ ము - ||

- స స సా స ని దా | ప ద పా ప మ ||
- మ డు గు లో - - | ప లి మై ల - ||

- గ గ మ ప ద ని | ద ప మ గ గ గ రి స ||
- ఘ్నా న దీ - - - | - - - - చె - లి కి || ||ఇప్పు||

అవతారిక :

ప్రహ్లాద రక్షణమునకై నీవు నరసింహావతారమును ఎత్తితివి. అహోబిలము, వేదాద్రి మొదలగు పుణ్యక్షేత్రములలో నవనారసింహుల రూపమున నీవు వెలసి యుండగా శ్రీ మహాలక్ష్మి ఆయాస్థలములయందు నిన్ననుసరించి నీ మనసునకు ఆనందము కలుగునట్లు వేరువేరు రూపములతో నీ ప్రక్కన ఒనరియున్నది.'' అని అన్నమయ్యవారు లక్ష్మీనరసింహులను అలమేలుమంగ వేంకటనాథుల రూపమున జూచుచు కొనియాడుచున్నారు.

రాగ లక్షణం :

రామక్రియ ప్రాచీన రాగములలో నొకటి. ఇప్పుడు ఇది 51వ మేళమగు కామవర్ధని బిన్యముగా లక్షణకారులు చెప్పుచున్నారు. కాని నిజమునకు ఇదియే కాశిరామక్రియ అను నామాంతరముగల 51 మేళకర్తయే యేమో ననిపించును. ఒకప్పుడు వేలకొలది రచనలతో నిండి అఖండ గౌతమివలె సంగీత ప్రపంచమున సవాహినులై ప్రవహించిన ఇటువంటి రాగములు ఇప్పుడు లుప్తమగుటకు గ్రంథస్థము చేసి ఉంచిన లక్షణములలో పొరపాటుండి యుండవచ్చును. ఉదాహరణకు కామవర్ధని ఎప్పుడు పలకాశిరామక్రియయైనదో, తిరిగి అదే పంతువరాళి ఏప్పుడైనదో, ఎందులకైనదో, చెప్పుటకు వలను పడకున్నది. ఇట్లే శ్రీ వేంకటనాథుని అవతారములవలె వస్తువొకటియైనను కొన్ని రాగములు పేర్లు మార్చుకొనుచున్నవోయేమో ! ఇందు రామక్రియను కాశిరామక్రియగానే వ్యవహరించడమైనది గనుక ఇది సంపూర్ణ సంపూర్ణము.

స రి గ మ ప ద ని స । స ని స ద ప మ ద మ గ రి స అనునవి ఆరోహణావరోహణములు.

రామక్రియ—తిశ్రగతి రూపకం

అటుచూడు సతినేర్పు లవుభళిళ
అట మటములు గావు అవుభళిళ ॥పల్లవి॥

యెదురు గొండల మీద నెక్కినట్టి లకిమమ్మ
అది వోసి తొడ యెక్కెనౌ భళిళ
వుదుటున నంతలోనే వురముపై నెలకొని
అదిమీ జన్నులు నిమ్మనౌ భళిళ ! ॥అటు॥

ముంగోపముతోడను మొక్కలీడవైన నిన్ను
నంగన గద్దెపై బెట్టె నౌ భళేళ
కంగక వేదాద్రి నిన్ను గరుడాద్రికి దీసె
అంగా లంటె నింటిలోన నౌ భళేళ ! ॥అటు॥

చేరి నీవు నవ నారసింహరూపులై తే జెలి
ఆ రీతుల నిన్ను గోడె నౌ భళేళ
గారవాన నీవు (శ్రీ) వేంకటపుముపై నుండగాను
అరసి రతి మెప్పించె నౌ భళేళ ! ॥అటు॥

శృం : 19–471

ప. స గ మా పా ॥ ప ద పా ప మ ॥ గా ప మ గా రి ॥ స ని స రి స ని ॥
అటు చూ డు ॥ స తి నే ర్పు - ॥ లౌ భ - లే శా ॥ అ ట మ ట ము లు ॥

ద ప మ పా - ॥ గా ప మ గా రి ॥ సా - - - - ॥
గా - - వు - ॥ అవు భ - ళా - ॥ శా - - - - ॥ ॥అటు చూడు॥

చ. పా ద పా మ ॥ గ మ గ రి సా ॥ సా రి సా ని ॥ స రి గ రి గ గ ॥
చే రి నీ వు ॥ న వ నా - ర ॥ సిం హ రూ పు ॥ లై - తే - జె లి ॥

ప మ ప ద స ని ॥ పా ద పా మ ॥ గ రి గ గ ప మ ॥ పా - - - - ॥
ఆ - రీ - తు ల ॥ ని న్ను గూ డె ॥ నౌ - భ ళే - - ॥ ళ - - - - ॥

గ ప మ పా ద ॥ స ని సా గ రి ॥ స ని స ద ని ప ॥ దా ని సా - ॥
గా - ర వా న ॥ నీ - వు (శ్రీ) వెం ॥ క ట ము పై - - ॥ నుం డ గా - ॥

స ని స రి స ని ॥ స ని ప ద ప మ ॥
అ ర సి - ర తి ॥ మె - ప్పిం - చె ను ॥

గా ప మ గా రి ॥ సా - - - - ॥ స గ మా పా ॥
అవు భ - ళే - ॥ శా - - - - ॥ అటు చూ డు ॥

అవతారిక :

ఇందలి నాయిక దివ్య. ఈమెకు పతిప్రేమ మాత్రమే కావలెను. నాయకునితో "నాగుట్టు బట్ట బయలు చేయకు, నేనునీపై అలుగలేను. నిన్ను మాటలనలేను. నీ కోరికలకు నియ్యకొన కుండలేను. నీ చల్లని చూపు, నీ ప్రియమగు వాక్కు నాకు చాలును." అని తన వినయశీలతను చెప్పుకొను చున్నది.

ఈమె పరకీయ కావచ్చునేమో గాని భావముల యందు దివ్యత్వమును కనబరచు చున్నది. గనుక పరకీయ లక్షణములు కనబరచు వాక్యములు ఒక్కటియు అనలేదు. గనుక ఈమెను దివ్యయని నిర్ధారించ వలసి వచ్చినది.

రామక్రియ — రూపకం

గుట్టు తోడి బ్రదుకు కోక కొలదైన జాలురా
గట్టిగా నీవు మన్నించే కరుణే చాలురా ! ॥పల్లవి॥

మొదల నలుగలేను ముంచి నీకు మొక్కలేను
కదిసి యున్న పెద్దరికమే చాలురా
పెదవుల దిట్టలేను పెంచి పంత మియ్యలేను
అదన నీవు నవ్విన ఆపాటే చాలురా ! ॥గుట్టు॥

బిగిసి యుండగలేను ప్రియము చెప్పగలేను
మొగము చూడగలిగే ముచ్చటే చాలురా
తగవులు చెప్పలేను తగ నిచ్చలాడలేను
తగువైన వావులతో తత్తరాలే చాలురా ! ॥గుట్టు॥

అటు పరాకు గాలేను అనవెట్టు కోలేను
యిటు నిన్ను గూడితి నాకిది చాలురా
ఘటన శ్రీ వేంకటేశ కరగించి మానలేను
తటుకున నీకు నాకు దక్కినదే చాలును ! ॥గుట్టు॥

శృం : 26–124

ప. ప మ గా ప మ || గ రి సా స రి నీ || స రి గ రి గా || ప మ పా పా ||
గు ట్టు తో డి - || బ్రదు కో క - - || కొ ల దై - న || చా - లు రా ||

గ మ పా ద ప || ద ని స ని రి స || స ని స ద ని ప || ద మ ప గ మా ||
గ ట్టి గా నీ వు || మ - న్నిం - చే - || క రు ణే - చా - || - లు రా - - ||
||గుట్టు||

చ. స రి గా ప మ || గ మ గ రి సా || స రి సా రి స నీ || స రి గ రి గా ||
మొ ద ల న లు || గ - లే - ను || ముం చి నీ కు - - || మొ క్క లే - ను ||

గ మ ప ద ని సా స ని || ద ని ప ద మ ప ||
క ది సి యు - - న్న - || పె - ద్ద రి క మే ||

ప మ గ మ గ రి గ మ || పా - - - - ||
చా - - - - లు రా - || - - - - - ||

గ మ పా ద ప || ద ని సా సా ||
పె ద వు ల - || ది ట్ట లే ను ||

స ని దా ని స రి స రి || గా ప మ గ రి సా ||
పెం - - చి - - పం త || మి య్యా - లే - ను ||

స గ రీ సా ని స || ద ని స రి నీ సా ||
అ - ద న నీ వు || న వ్వి - - - న ||

స ని స ద ని ప || ద మ ప మ గ రి గ మ ||
ఆ - పా - ఙే - || చా - లు - ర - - - || ||గుట్టు||

అవతారిక :

ఇందు చంద మామను అత్యంత మనోహరముగా వర్ణించుచు విరహార్తులగు వారికి కిట్టనిదియు, పాల సముద్రము నందు బుట్టి నదియు చుక్కల రాశికి భాగ్యమైనదియు, మన్మధుని అజ్ఞచే వలపను విత్తనములు చల్లెడి దియునై వెన్నెల విరాజిల్లు చున్నదని అయ్యవారు చెప్పుచున్నారు.

రామక్రియ—రూపకం

సందెకాడ బుట్టి నట్టి చాయల పంట యెంత
చంద మామ జూడ రమ్మ చందమామ పంట! ॥పల్లవి॥

మునుప బాల వెల్లి మొలచి పండిన పంట
నినువై దేవతలకు నిచ్చపంట
గొనకొని వారికన్ను గొన చూపుల పంట
విను వీధి నెగడిన వెన్నెలల పంట! ॥సందె॥

వలరాజు పంపున వలపు విత్తిన పంట
చలువై పున్నమనాటి బౌజర పంట
కలిమి కామిని తోడ కారుకమ్మిన పంట
మలయుచు దమలోని మట్టి మాని పంట! ॥సందె॥

విరహుల గుండెలకు వెక్కసమైన పంట
వరగ చుక్కల రాసి భాగ్యము పంట
అరుదై తూరుపు గొండ నారగ బండిన పంట
యిరవై శ్రీ వేంకటేశు నింటిలోని పంట! ॥సందె॥

అ: సంకీ. సం. 2—53

ప, ప ద పా ప మ || గ మ గా రి స || స రి స ని స రి || గా - - గ మ ||
సం దె కా డ - || పు ట్టి న - ట్టి || చా య ల - పం - || ట - - యెం త ||

ప ద ని స ని ద || ప ద ప మ గ రి ||
చం ద మా - మ - || చూ డ ర - మ్మ - ||

స రి గ ప మ గ రి || సా సా - - ||
చం ద మా - - మ - || పం ట - - || ||సందెకాడ||

చ. ప ప దా పా ప మ || ప ద ప ప ప మ ||
మ ను ప పా ల - || వె ల్లి మొ ల చి - ||

గా ప మ గ రి స రి || గ మ గ - - ||
పం డి - న - పం - || ట - - - - ||

గ మ ప ద ని స || ని ద ప మ గ రి || గా ప మ గ రి రీ || సా - - - - ||
ని ను పై - దే - || వ త ల - కు - || ని చ్చు - ల - పం || ట - - - - ||
గ మ పా దా || ని స ని ద ప మ || గ మ పా ద ప || ద ని సా - - ||
గొ న కొ ని || హా రి క - న్ను - || గొ న చూ పు ల || పం - ట - - ||

స ని స గ రి స ని | ద ప ప మ గ రి || స రి గ ప మ గ స | రి సా - - ||
వి ను వీ - - ధి - | నె గ డి - న - || వె న్నె ల - - ల - | పం ట - - ||
||సందెకాడ||

అవతారిక :

ఇందలి నాయిక ప్రౌఢ. జాణ తనములు నేర్చిన కోపిదురాలు. తనపై మక్కువ కలిగి వచ్చి ఏమియు నెఱుగని వానివలె నున్న నాయకునితో "అంగనలు సిగ్గుతో, మోవరాట ముతో నెట్లుండినను అమరికలే ఆయెను గాక, పురుషునితో సమముగా పెనగులాడుదురా ఎంత ప్రౌఢలైనను! నీకు బోదైన చోట తగిలి మాటడ వలదా! చెల్లుబడి గల చోట సిగ్గులు పడుదురా! నమ్మికలు తెలిసిన చోట తమకించి కూడ కుందురా? అట్లు చేయనిచో నీవు సరసుడవని అనుకొందురా? గోడ చేరువున బెట్టిన బొమ్మవో మనుజుని వలెనున్న ప్రూకువోయను కొనరా పోనిమ్ము రఘునాధుడవై నన్ను కూడితివి" అని ముద్దుగా తిట్ట వలసిన తిట్లెల్ల తిట్టి నాయకుడగు శ్రీ వేంకట నాధుని యేలుకొను చున్నది.

రామక్రియ—త్రిపుట

అంగన యెట్టుండినా నమరు గాక
సంగతే నీకు నాపె సాటికి పెనగను ! ॥పల్లవి॥

తనకు బోదైన చోట తగిలి మాటాడ కున్న
మనుజుడా వాడు పెద్ద మాను గాక
చనవున పెనగగా సమ్మతించ కుండి తేను
ఘనత యేది? చులక దనమే గాక ! ॥అంగన॥

చెల్లు బడి గల చోట సిగ్గులు విడువ కున్న
బల్లిదుడా వాడు కడు పంద గాక
వెల్లి విరి నవ్వగాను వీడు దోల్లాడ కున్న-
చల్లేటి వలపులేవి? నటలింతే కాక ! ॥అంగన॥

తారుకాణలైన చోట తమకించి కూడ కున్న
చేరగ జాణడా గోడ చేరువు గాక
యీ రీతి శ్రీ వేంకటేశ యిట్టె రఘునాధుడవై
కూరిమి గూడితివిది కొత్త లింతే కాక ! ॥అంగన॥

రేకు : 13—11

ప. - - ప | పా మా || పదమగ | రీ సా ||
- - అం | గ న || యె - ట్టుం | డి న ||

- - రి | స ని స రి || గా - | గ మ పా ||
- - అ | మ - రు - || గా - | - - క ||

- - గ మ | పా దా || ద ని సా | స ని దా పా ||
- - సం - | గ తే || నీ - కు | నా - - పె ||

- - ద ని | స రి ని స ద ని ప ద || మ ప ద పా మ | గ రి స రి || గ మ
- - సా - | టి - - - కి - - - || పె - - న - | గ - ను - || - -
||అంగన||

2. - - ప | పా మా || ద ని సా రి స ని స | ద ని ప ద మ ప గ మ || గ రి స
- - అం | గ న || యె - ట్టుం - - - | డి - - - న - - -

చ. - - రి గ | మ గ గా || గ మ ప మ గ రి | ప మ గ రి సా ||
- - త న | కు - బో || దై - - - న - | చో - - - ట ||

- - ని స | ధ ని సా || స రి గ రి | ప మ గ రి సా ||
- - త గి | లి - మా || టా - - డ | కు - - - న్న ||

- - స రి | గ రి గా || - - గ మ | ప ద మ గ రి ||
- - మ ను | జు - డా || - - వా - | డు - పె - - ||

స స్ని స రి గ | పా గ మ ప ద || ప మ గ రి గ మ || పా పా ||
ద్ద - మా - కు | - గా - - - || - - - - - - || కా - ||

- - గ మ | ప ద స ని దా || ప ద ని ద ప మ | ప గ మా పా ||
- - చ న | వు - - - న || పె - - న - - | గ - - గా ||

దా గ మ | పా - ద స ని దా || ప ద ని ద ప మ | ద సా - ని స ||
- స - | మ్మ - - తిం - - || చ - - కుం - - | డి తే - - ను ||

- - స రి | గ మ ప మ గ మ గ రి || స స స ని | స రి గ రి స ని ధా ||
- - ఘ న | త - - - యే - - - || ది చు ల - | క - - - ద - - ||

ప ద ని సా - | స రి ని ద ప || రి స రి ని స ద | ని ప ద మ ప గ మ ప || దా
న - - - - | మే - - - - || గా - - - - - - | క - - - - - - - || -

||అంగన||

అవతారిక :

"అనేక జన్మముల నెత్తిన నేను యెందరు సతులను, సుతులను బంధువులను పొందితినో, ఎందరికి నేను సతీసుత బాంధవులలో నొకడినైతినో ఎట్లు తెలియును ? ఐనను వాసనలు మాత్రము నన్ను వదలకున్నవి. ఎప్పటికప్పుడు మరపున పడెడి యీ అనుబంధములను త్రెంచుకొనుటకై శ్రీ వేంకటేశ్వరుని శరణువేడి ఆతని యందు మనసును లగ్నము చేసితిని' అయ్యవారు చెప్పు చున్నారు.

రామక్రియ — ఆది

ఎందరు సతులో యెందరు సుతులో
యిందు నందు నెల్లెరిగే నేను ! ॥పల్లవి॥

మలయుచు నాయభిమానములని నే
కెలన నిపుడు వెదకే నంటే
పలుయోనులలో పలుమా (మ) రు బొడమిన
చేమరి నా తొలి జన్మములను ! ॥ఎందరు॥

గరిమెల బాణి గ్రహణము సేసిన
సిరుల చెలుల గలసే నంటే
తరుణుల గురుతుల తలపున మరచితి
పరగిన బహు కల్పంబుల యందు ! ॥ఎందరు॥

శ్రీ వేంకటగిరి చెలువుని యాజ్ఞల
భావించియె కరి చైకొంటి
తావుల జూడగ తగిలిన కోర్కుల
భావరతుల బెంబడి మనసందు ! ॥ఎందరు॥

ప. పా ప మ గ రి గా । మ ద ప మ । గ రి సా ॥
ఎం ద రు స తు లో । ఎం - ద రు । సు తు లో ॥

సా రి సా ని సా । స రి గ రి । గ మ పా ॥
యిం దు నం దు నె । ల్లె రి గే - । నే - ను ॥ ॥ఎందరు॥

చ. ప ప ద ద ని ద ప మ । గ మ ప మ । గ రి రి స ॥
మ ల యు చు నా - య ఖి । మా - న ము । ల ని నే - ॥

స గ రి గ ప మ ప ద । ద ని సా ని ద । పా - - ॥
కె ల న ని పు డు వె ద । కే - - నం - । జే - - ॥

ప మ ప ద ని ని సా । గ రి గా ప మ । గ రి స స ॥
ప లు యో - ను ల లో । ప లు మా రు - । బొ డ మి న ॥

ద ని స ని స రి స ని । ద ప ప మ । గ రి సా ॥
చ ల మ రి నా - తొ లి । జ - న్మం - । బు ల ను ॥ ॥ఎందరు॥

అవతారిక :

ఇందు దక్షిణ నాయకుడగు శ్రీ వేంకటేశ్వరుని చేతలను చెప్పి పొడుచుచు "నీ గుణము లెరుగనా, చన విచ్చినచో నీవు అంటు బచ్చలి వలె వేళ్లు నాటు కొనుచు అలము కొందువు. అలనాడు గోపికలను పెండ్లాడ లేదా! ఇంకను అదృష్ట వంతులగు కామినులను ఎందరినో కామించి, నిన్నేమియు అన జాలని దాననగు నన్ను గలిసితివి. నేను నీ అలమేలు మంగను గానా" అని నాయిక అను చున్నది

రామక్రియ — ఝంపె

అవునయ్యా నీ సుద్దు లటు వంటివి
జవళితో నంటు బచ్చలి వంటి వాడవు ! ॥పల్లవి॥

చెలరేగి యెడ లేని చేతలెల్లా జేసివచ్చి
వెలయ నిప్పుడు నన్ను వేడుకొ నేవు
పలుమారు నీ చేత బాసలు గొన వెరతు
కలువ కంటుల యెడ కాత రీడ వనుచు ! ॥అవునయ్యా॥

వాడ వారిపై నెల్లా వలపులు చల్లి వచ్చి
యీడ నాతో నేడలేని యిచ్చలాడేవు
కోడె కాడ నీ వోజ కొనియాడ సిచ్చితయ్యా
జాడతో నింతుల యెడ చంచలుడ వనుచు ! ॥అవునయ్యా॥

పెక్కు గోపికల నెల్లా బెండ్లాడి యిట వచ్చి
గక్కన నా కౌగిట గలసితివి
నిక్కి శ్రీ వేంకటేశుడ నే నలమేల్మంగను
కక్కసించ నోప నీవు గబ్బి వాడవనుచు ! ॥అవునయ్యా॥

రేకు : 25–20

ప. పమగా రి ॥ సా రి గ రి స స ని ॥ స రి గా గ రి । గా - - - ॥
అవునయ్యా ॥ నీ - - సు - - ద్దు ॥ లటువంటి - । వి - - - ॥

మ గ మ ప దా । సా స ని సా ॥
జ - వ ళి తో । నం టు - బ ॥

స నిదపా పమ । గ ద ప మ గ రి స రి గ మ ॥
చ్చ - లి వంటి - । వా - - - డ - వు - - - ॥ ॥అవునయ్యా॥

చ. పదపా పమ । గ గ రి గా గ ॥ స రి గా ప మ । గ రి సా స ॥
చెల రేగి - । యెడ - లే ని ॥ చేత లెల్లా - । చేసి వచ్చి ॥

- స స రి సా - ని । స రి గ రి గ ॥ ప మ ప ద ని ద । ప మ పా - ॥
- వెలయని - - । ప్పుడున - న్ను ॥ వే - - డు - కో । నే - వు - ॥

- ప ద నీ ద । నీ స రి స ॥ - స రి గ గ ప మ । గ రి స స స ॥
- పలుమారు । నీ చే - త ॥ - బా - స లు - - । గొ న వెరతు ॥

- స స రి సా - ని । ద ప ద నీ ॥ - పా ద ని ద ప పా । ప మ గ రి గ మ ॥
- కలువకం - - । టులయెడ ॥ - కా త - రీ - - । డ - వనుచు - ॥

ప మ గా రి । సా రి గ రి స స ని ॥
అ వు న య్యా । నీ - - సు - - ద్దు ॥

అవతారిక :

"జీవులకు దక్కిన దైవమై వేంకటాద్రి యందు నెలకొని యున్న యీతనిని సేవించి తరించరాదా ! మానవుల నాశ్రయించి అందని వానికి అఱ్రులు చాచుచు, చంచలము లగు విభవముల నాశించుచు తిరుగుట బుద్ధిహీనతకాదా ! బల పరాక్రమములు, తెలివి తేటలు, అంద చందములు పొందినను శ్రీ వేంకటేశ్వరుని కటాక్షమును పొందిన సుఖసంతోషములు కలుగవు సుమా !" అని అయ్యవారు చెప్పుచున్నారు.

రామక్రియ—రూపకం

ఎంత లేదు చిత్తమా యీతలేల మోతలేల
వంతులకు బారనేల వగరించనేలా ! ॥పల్లవి॥

దక్కనివి గోరనేల తట్టుముట్టు పడనేల
చిక్కి నంతకే సంతసించ రాదా
ఒక్కమాటే వుప్పుదిని వుపచాప మంద నేల
చక్క జాడ దగినంతే చవి గొనరాదా ! ॥ఎంత॥

పారి పారి వేడ నేల బడలిక పడనేల
మీరి దైవ మిచ్చినంతే మెచ్చరాదా
వీరిదై పొడవెక్కి విరుగ బడగనేల
చేరి యుండినంతకే చేచాచరాదా ! ॥ఎంత॥

జీవుల గొలువనేల సిలుగుల బడనేల
శ్రీ వేంకటేశుడాత్మ జిక్కి వుండగా
దావతి పడగనేల దప్పుల బొరలనేల
కైవశమైనందుకే గతి గూడ రాదా ! ॥ఎంత॥

అ : 11—131

ప. పా । దపామ ॥ గా । రిగా - ॥ పా । మగారి ॥ సా । రిగామ ॥
ఎం । త లేదు ॥ చి । త్తమా - ॥ యా । త లేల ॥ మో । త లేల ॥

పద । సదనిసా ॥ నిద । నిదాప ॥
వం - । తు ఁ - కు ॥ బా- । ర నే ల ॥

పద । పదనిసస ॥ నిద । నిదపా ॥
వగ । రిం - - - చ ॥ నే - । - - ల ॥ ॥ఎంత॥

చ. పా । ద పపమ ॥ గప । మగరిరి ॥
ద । క్కనివి - ॥ గో - । ర నే - ల ॥

సా । రిగా మ ॥ గరి । సా సా ॥
త । ట్టుముట్టు ॥ పడ । నే ల ॥

సా । రి గామ ॥ పా । పపదప ॥ దనిస । ని దనిద ॥ పా । - - - - ॥
చి । క్కనం త ॥ కే । - సం - త ॥ సిం - - । చ రా - - ॥ దా । - - - - ॥

పా । ద పా ద ॥ దని స । సససరి ॥
ఒ । క్క మా టే ॥ వు - ప్పు । - తి ని - ॥

గరి । గగపమ ॥ గరి । రిసాస ॥
వు ప । తా - ప - ॥ మం - । ద నే ల ॥

సా । రిగారి । సరి । సనిదప ॥ పప । మగరి ॥ గా । మపా - ॥
చ । క్క జాడ । దగి । నం - తే - ॥ చవి । గొన - ॥ రా । - దా - ॥
॥ఎంత॥

అవతారిక :

"శ్రీ వేంకటేశ్వరుడా నీవు దేవుడవు. నేను మానిసిని, సామాన్యుడను, చపల చిత్తుడను, సంసార బద్ధుడను. జీవాత్మ పరమాత్మ అనునని తల్లి బిడ్డలవలె యెడబాయక దేహముల యందుండునని నీవు వెలయించిన విజ్ఞానము చాటుచున్నదే! నాయందే నీ వుండి నేను తప్పులు చేయుచుండినచో ఊరకుందువా! నన్ను హెచ్చరించి ఉద్ధరింపవలదా! నూతికట్టపైకి బిడ్డడు పోవ తల్లి చూచుచు నూరకుండునా? అట్లే నన్ను పాపముల నుండి రక్షించుట నీ పని గాదా" అని తన ఆరాధ్య దైవమగు వేంకటనాథుని అయ్యవారు దండించి యడుగుచున్నారు.

ఇది తాళ్ళపాక పెద తిరుమలాచార్యులవారి రచన.

రాగ లక్షణము :

బౌళి రామక్రియ అనునది ప్రాచీన రాగములలో నొకటిగా తోచుచున్నది. ఇందు ఇతర వాగ్గేయకారుల రచనలు కానరాకుండుట వలన ఇది ఇప్పుడు లుప్తమై పోయినట్లే భావించ వచ్చును. కాని బౌళి రామక్రియ అను పేరునందు సూచింపబడినట్లు ఆరోహణమున బౌళి, అవరోహణమున రామక్రియ నుంచి ప్రయత్నించినచో ఇది యొక అందమైన రెండు రాగముల మేళవింపు వలె స్ఫురించుచున్నది.

ఆరోహణ : స రి గ ప ద స

అవరోహణ : స ని స ద ప మ గ రి గ రి స

ఇందు సంచారములు, ప్రయోగములు పాడి, అనుభవ పూర్వకముగా తెలుసుకొన వలసి యుండును.

బౌళి రామక్రియ — ఆది

అనాథుల రక్షించేది అన్నిటా బుణ్యము గాదా
తానెనగి నూతి కట్టబిడ్డ బట్టవలదా! ||పల్లవి||

నావలె మత్తుడవా నానా భోగలోలుడవా
కావించి బుద్ధి యెఱుగని వాడవా
భావించ నే జీవుండను ప్రకృతి యుబ్బైతేనేమి
దేవుడవు నాలోనుండి తెలుపగ వలదా ! ॥అనాథుల॥

చంచల చిత్తుడవా సంసార బద్ధుడవా
పొంచి నా వలెనే నీ వకించనుడవా
ముంచి తెరువెఱుగని మూఢుడ నై తినేమి
యెంచి సంగడీడవు యెచ్చరించ వలదా ! ॥అనాథుల॥

యేమఱేటి వాడవా హీన గుణము వాడవా
పామరపు సేతల బాగు వాడవా
నే మానిసి నై తేనేమి నీవు శ్రీ వేంకటేశ్వర
దోమటి చుట్టమవు పొందుగా గావ వలదా ! ॥అనాథుల॥

అ : 21-366

ప. స సా రి గా పా । ప ద ద ప మ గ । పా - - ॥
అ నా థు ల ర । క్షిం - చే - - - । ది - - ॥

పా ద పా మ గ రి । గా ప మ గ రి । సా - - ॥
అ న్ని టా - పు - । ణ్య ము - గా - । దా - - ॥

గ ప ప ద ద స స ని । స ని ద ద ని । దా పా ॥
పె న గి - నూ - తి - । క - - ట్ట - । బి డ్డ ॥

ప గ పా ద ని ద ప ప మ । గ ప గ రి । సా - - ॥
బ - ట్ట - - - - వ్వ - । ల - - - । ద్దా - - ॥ ॥అనాథుల॥

చ. ప ద పా ప మ గ రి । గ ప గ రి । సా - - ॥
ఏ - మ రే - టి - । వా - డ - । వా - - ॥

ప గ పా దా సా । స ని దా । పా - - ॥
పా - మ ర వు । సే - త । ల - - ॥

పా ద ప గ రి గా । పా - - । - - - - ॥
ఇా గు - వా - డ । వా - - । - - - - ॥

ప మ గా పా దా । స రి గ రి । గా గా ॥
నే - మా ని సి । సై - తే - । నే మి ॥

గా ప మ గా రీ । సా రి గ రి స । - స ని దా ॥
నీ వు - (శ్రీ) వేం । క - - - శే । - శ్వ - రా ॥

ప ద సా సా రి గ రి స । సా స ని ద । ద ప దా ।
ధో - మ టి - - - - । చు ట్టు - - । మ - వు ॥

ప గ ప ద స ని ద ప । ప మ గ రి । సా - - ॥
పొం - దు - గా - కా - । న - వ ల । దా - - ॥ ॥అనాధుల॥

అవతారిక :

ఇందు స్వాధీన పతిక యగు నాయికను చెలులు "ఈమె పెనగులాడు చున్నది ప్రియునితో వాదులాడుచున్నది. ఇట్లు చేయవచ్చునా! నాయకుడగు శ్రీ వేంకటేశ్వరుడు తన వద్దికి రాగా మొక్కవలదా! ప్రియములు పలుక వలదా! అతని మనసు రంజింప చేయవలదా? ఈమెకు బుద్ధులు చెప్పవలెను రం"డని తమలో తాము హెచ్చరించు కొనుచున్నారు.

బౌళి రామక్రియ—చతురశ్ర ఏక

ఇద్దరు నొక్కటే యెప్పుడును
బుద్ధులు చెప్పరే పొలతుకలూ! ॥పల్లవి॥

చలమున నూరకే సాదించీ జెలి
తలపు దెలియకే తన పతిని
కలి ముదిసి మేడిదె గాక తొలుతనె
కలక దేరుచరే కామినులు! ॥ఇద్దరు॥

విచ్చన విడిగా వెంగెము లాడి
గచ్చుల యలుకల కాంతునిని
హెచ్చి గోరి రేక యేరుగా నెపుడే
మచ్చిక సేయరే మానినులు! ॥ఇద్దరు॥

పనివడి కూడుచు బంతము లాడి
ఘనుడగు శ్రీ వేంకట విభుని
ననలే విరులై నాటకమును పనె
పెనగి మొక్కించరే ప్రియ సఖులు! ॥ఇద్దరు॥

శృం : 18—530

ప. సా స రి | గా ప మ | గ మ గ రి | సా - - ||
ఇ ద్ద గు | నొ క్క చే | ఎ - ప్పు డు | ను - - ||

ప గ ప ద | స ని ద ద | ప ద ప మ | గ మ గ రి ||
బు - ద్ధు లు | చె - ప్ప రె | పొ ల తు క | లు - - - || ||ఇద్దరు||

చ. గ మ ప ద | ద ప ప ప | గ ప ప ద | ద ప పా ||
ప ని వ డి | కూ - డు చు | బం - త ము | లా - డి ||

స రి గ గ | ప మ గ రి | గ గ ప ద | పా - - ||
ఘ ను డ గు | (శ్రీ) - వేం - | క ట వి భు | ని - - ||

స రి గా - ప | గ రి సా | స రి గ ప | గ గ స స ||
న న తే - - | వి రు లై | నా - ట క | ము ను ప సె ||

ప ద సా | ని దా | ప ద ప మ | గ రి సా ||
పె న గి | మ్రొ క్కం | చ కే ప్రి య | స ఖు లు || ||ఇద్దరు||

అవతారిక :

ఇందలి నాయిక స్వాధీన పతిక. "ఇంక నీతో ఆనలు బెట్టనేల! అలుకలు పోవనేల, నీకు లోనైన దానను గనుక నన్ను జూచి నీవు ఏమైనను చేయుదువు. నవ్వెదవు, హేళన చేసెదవు నాపై బీరములు పలికెదవు, నీ గుణములను విమర్శింపక నీకులోనై తిని గదా! నీ సరసములకును చనవులకును కరగి నేను మువిగితిని, ఇంకేమున్నది?" అని ఈమె నాయకునితో చెప్పుకొని ఆతని కొంటె తనములకు వాపోవుచున్నది.

బౌళి రామక్రియ — తిశ్రఏక

అన నింకే మున్నది అలుగ నేమున్నది
కనుగొనలనే చూచి కరగుట గాక ! ॥అన॥

నవ్వు నవ్వా జెల్లును నాలి సేయు జెల్లు నీకు
రవ్వగా నే మోహించి రాపైన యందుకు
యెవ్వరితో దగవూ లిక నాడే నేను
జవ్వనాన నొంటి నేను జడియుట గాక ! ॥అన॥

బిగియూ నమరునూ బీరాలు నమరునూ
తగవు లెంచక నిన్ను దగ్గరిన యందుకు
జగడమూ జెల్లదూ సాదించ జెల్లదూ
మొగమోటమున నేనే ములుగుట గాక ! ॥అన॥

సరసము దక్కెనూ చనవెల్లా నెక్కెనూ
మరగి నీ కౌగిట నేను మఱచిన యందుకు
తెరయెత్త బనిలేను దిష్టము శ్రీ వేంకటేశ
నగుగ నీ రతికి జిక్కి నత మాట గాక ! ॥అన॥

శృం : 26–148

ప. స రి గా ప మ | గ మ గా రి స || స స రి ని స ధ ని | ధ ధ నీ సా ||
అ న నిం క - | నే - ము న్న ది || అ లు గ నే - ము - | స్న - - ది ||

ప మ గ ప దా | స ని ద రి సా || ని స ద ని ప ద | మ ప గ మ గ రి ||
క ను గొ న ల | నే - చూ - చి || క ర గు - ట - | గా - - - క - || అన||

చ. ప మ ప ద నీ దా | ప ద ద ప ప మ పా ||
న వ్వు న - - వ్వా | జె - ల్లు - - - ను ||

గ ప పా ద ప గా | గ ప మ గ రి సా ||
నా లి సే - - య | జె ల్లు - నీ - కు ||

స రి గ ప ద ప గ రి | స రి గా గ రి రీ సా ||
ర వ్వ గా - - - నే - | మో - - హిం - - చి ||

స రి గా పా | ప మ దా పా ||
రా - పై న | యం - దు కు ||

గ ప ప ద సా సా | స రి గా గా ప మ గ రి ||
యె వ్వ రి - - తో | త గ వూ లి - - క - ||

స రి స ని ద ని | ప ద సా సా ||
నా - డే - నే - | - - ను - ||

స స ని ప ద స ని ద ప | పా ప ను ప ద ప మ గా ||
జ వ్వ - - నా - - న - | నొం టి - నే - - - ను ||

గ ప ద సా ని | ద ని ప ద మ ప గ మ గ రి సా ||
జ డి యు ట - | గా - - - - - క - - - - || ||అన||

అవతారిక :

ఈ రచన యందు "దానవాంతకుడై, దుష్టశిక్షణ చేయువాడై, శిష్టులను రక్షించుటకు స్థిరమైన సంకల్పము కలవాడై తిరు వేంకటగిరి యందు వేంచేసి యున్న శ్రీపతిని పురుషోత్తముని, నరహరిని - అమరులు, శుక, శౌనకాది మునులు కొలిచి తరించిరి. ఇందుకు ప్రమాణము వేదములే. తరించెడి తలపు గల జీవులకు దిక్కు అతడే" అని అయ్యవారు పదే పదే ఆ స్వామి గుణములను గానము చేయు చున్నారు

బౌళి రామక్రియ — త్రిపుట

పలికెటి వేదమె ప్రమాణము
తలచిన వారికి తత్వము సుండి !

నరహరి యజాండ నాయకుడు
సురలితనినె సంస్తుతించిరి
పురుషోత్తముడిదె భూమికి యీ
హరి గొలువని వా రసురులు సుండి ! ॥పలికెటి॥

కమాలా రమణుడె ఘనుడు
అమరులె మ్రొక్కుదు రాతనికి
విమతుల దునిమె విష్ణుడు
తమి బూజించక తగు గతి లేదు ! ॥పలికెటి॥

భావజ జనకుడు బ్రహ్మము
సోవగ గొలిచిరి శుకాదులు
శ్రీ వేంకటపతి చెలువుడు
దైవ శిఖామణి దలచరో బుధులు ! ॥పలికెటి॥

అ : 10—210

ప. ప దా | స ని దా || ప మ ద | ప మ గ రి ||
ప లి | కె - టి || వే - - | ద - మె - ||

సా రి | గా గా || ప మ ద | పా ద గ ||
ప్ర - | మా ణ || ము - - | - - - ||

గ పా | ద ని ద ప || ప మ గ ద | ప మ గ రి ||
త ల | చి - న - || వా - - - | రి - కి - ||

ప రి | గా పా ద ప || ప మ గ రి | సా - - ||
త - | త్వ ము - - || సుం - - - | డి - - || ||పలికెటి||

చ. ప దా | దా దా || ప ద ని ద | ద ప పా ||
న ర | హ రి || య - - - | జాం - డ ||

ప మ గా | దా దా || పా - | - - - - ||
నా - - | య కు || డు - | - - - - ||

స రి | గా పా ద ప || గ రి | సా సా ||
సు ర | లి త - - || ని - | నె సం ||

ప దా | స రి గ రి || గా - | - - - - ||
స్తు తిం | - - - చి || రి - | - - - - ||

గ ప మ | ద ప దా || సా ని | రి రి ||
పు రు - | షో - త్త || ము - | డి దె ||

స రి | గ ప మ గ రి || గా - | - - - - ||
భూ - | మి - - కి - || యా - | - - - - ||

౩.౬

స రీ | రీ రీ || స సా | స ని ద ప ||
హా రి | కొ లు || వ ని | వా - - - ||

గ ప ద స ని | దా పా || ప మ గ ప గ రి | సా - - ||
ర సు - - - | రు లు || సు౦ - - - - - - | డీ - - || || .లి కెటి ||

అవతారిక :

ఈ పదము నందలి నాయిక స్వాధీనపతిక రూప గర్విత, ముగ్ధ. ఈమె చేష్టలను గమనించిన చెలి "ఏమమ్మా! కొంగువట్టి వెనుక వెనుక తిరుగు నాథునితో నిట్లు పెనగులాడుదురా? చెంతకు వచ్చిన యాతనికి నీ చేతులతో పిడెమియ్యరాదా? ఉయ్యాల మంచముపై నీ సరసన కూర్చుండ నీయరాదా? అతడు చేజాచి నిన్నందుకొనగా అనుమతిచ్చి అలముకొనరాదా? ఓయమ్మా! నీ యందు ఎంత భక్తిగల వాడే నీ నాథుడు. శ్రీ వేంకటరమణుడు అతనితో నేలనమ్మా యీ బిగువులు?'' అని అలమేలు మంగాదేవికి హితవులు చెప్పుచున్నది.

రాగలక్షణం :

మోహన అతి ప్రాచీనమగు రాగము. ఇది యిప్పటి 65వ మేళమగు కళ్యాణి జన్యము.

ఆరోహణ : స రి గ ప ద స

అవరోహణము : స ద ప గ రి స ।

వెంకట మఖి సంప్రదాయమున దీనిని భాషాంగమని చెప్పియున్నారు. నవీనులు 'స దా' అనునప్పుడు కించి త్కాకలి నిషాదమును, 'పా గా' అనునప్పుడు కించిత్ప్రతి మధ్యమమును 'గ ప దా' అను నప్పుడు దైవతమును కంపింప జేయుచు కైశికి నిషాద ఛాయలు పలుకు నట్లును, 'స రి గా' అనునప్పుడు గాంధారము నందలి కంపనములలో శుద్ధ మధ్యమపు ఛాయలు వినబడుచుండునట్లును పాడుచున్నారు. ఇది సంప్రదాయము కాదు.

మోహన (అమరసింధు)— రూపకం

ఎంత బత్తో నీ మీద నీ రమణుడు
చెంత నుండి ఇయ్యగదే చేతికి భాగాలు! ॥పల్లవి॥

పయ్యెద కొంగు వట్టి పతి నీతో బెనగిని
ఇయ్యకొని రాగదవే ఇంటికి నేడు
చెయ్యార నప్పటి నీ చెక్కు నొక్కి వేడుకొనీ
వుయ్యాల మంచముపై గూచుండ గద్దె సరుస! ॥ఎంత॥

నెట్టుకొన గాగిలించి నిన్ను నొడ బరచీని
అట్టెకానిమ్మన గదె అతని తోను
వొట్టుకొని పాదము నీ వొడి మీద జాచీని
గుట్టుతో నానతిచ్చి నూకొన గదె మాట ! ॥ఎంత॥

చెలరేగి మంతనాన శ్రీ వేంకటేశు డెనసె
అలమేలు మంగవు నీ వలమ గదె
పలు మారు నవ్వుతాను బాసికము గట్టీని
చలమెల్లా నీడేరె చల్లగదె సేస !

శ్రృం : 25-115

ప. సరిగసరి ॥ గా దపదపగరిస ॥
ఎంతబ - త్తో ॥ నీ - - - - - మీ - ద ॥

1. గపదసా - దపగ ॥ దపగరిసా - - ॥
నీ - - - - రమణు ॥ డు - - - - - - - ॥

2. గపదసరిగగరిసాసద ॥ రిసదపదపగరిగరిసా ॥
నీ - - - - - - ర - మణు - ॥ డు - - - - - - - - - - - - ॥

3. పదసరిగపగరిసాసద ॥ సరిసదపదపగరిసా ॥
నీ - - - - - - ర - మణు - ॥ డు - - - - - - - - - - ॥

4. పగదపదాసదరిసరి ॥ సారిగరిసదపపాదసదపగరి ॥
నీ - - - - ర - మ - ణు ॥ డు - - - - - - - - - - - - - - - ॥

1. సరిగప గరిగరిసా ॥ సధ పా ధ ధ సా ॥
చెం - త - న్నుం - - - - డి ॥ ఇ - య్యగద వే ॥

స రి గా రి గ పా గ ప దా || ప ద సా ద ప ద ప గ రి ||
చే - - తి - కి బా - - || గా - - లు - - - - - - || ||ఎంత||

2. స రి గ ప గ రి గ రి సా || గ ప ద స ద ప ద పా ||
చెం - త - నుం - - - - డి || ఇ - య్య - గ - ద వే ||

స రి గ ప గ రి గ రి సా || ద స ద ప ద ప రి గ రి స రి స ||
చే - - - తి - కి - శా || గా - - - - - - లు - - - - - || ||ఎంత||

చ. గ ప పా పా ద ప ప గ || ప ద సా ద ప గ రి రి స ||
ప య్యో ద కొం - - - || గు - - వ - - - టి - ||

గ గ ద ప ద ప గ రి || స రి గ ప గ రి గ రి సా ||
ప తి నీ - - - తో - || జె - న - గీ - - - ని ||

ధ స సా రి స ధ ధ దా || స రి గా రి గ ప ద పా ||
ఇ య్య కొ - - - - ని || రా - - గ - ద - వే ||

గ రి గా ప ద సా దా || పా - - - - ||
ఇం - టి కి - - నే || డు - - - - ||

సా సా రి స ద ప దా || స రి గ ప గ రి గ రి సా ||
చె య్యా - - - - ర || న - - - ప్ప - టి - నీ ||

దా స రి గ రి గ రి సా || ద స రి స ద ప దా ||
చె క్కు - నొ - - - కృ || వే - డు - కొ - నీ ||

స రి గా స రి సా || ప ద సా ప ద పా ||
వు - - య్యా - ల || మం - - చ ము పై ||

ప గ ద ప దా స ద రి స రి || సా రి గ రి స ద ప పా ద స ద ప గ రి ||
ఘా - ర్ఘుం - - ఢ - గ - ద || వే - - - - స - రు - - - - స - ||
||ఎంత||

అవతారిక :

ఈ పదము నందలి నాయిక విరహోత్కంఠిత, ముగ్ధ, స్వీయ. ఈమె తన నాథునికై ఎదురు చూచుచు, తాను అతని చెంత నుండిన వేళలలో తనకు గలిగిన అనుభవములు, ఆనందములు తలచుకొని వగచుచు, "చెలి నంపితిని, వలనగు నామె మాటలను విని వచ్చినో రాదో! నా యందు ప్రేమగల నా స్వామి తన వెనుకటి యనుభవములను తలచునో లేదో! కాని నాకు మాత్రము నా చెక్కులను నెపములతో నంటినచొప్పు, నా హారములను సవరించెడి చందము, మొలనూళ్లు దిద్దిన విధము, కౌగిళుల నలమిన రీతులు తలచుకొనినచో నా మనసు నిలువ కున్నది" అని తన కడకున్న ప్రియ సఖులకు చెప్పుకొనుచున్నది.

మోహన (అమరసింధు)—రూపకం

తలచిన దేహము నిలువదు తా నను దలచునో తలచడో
వలనుగ జెలి మాటలు విని వచ్చినో రాడో ! ॥పల్లవి॥

శిరసున నంటిన పునుగిటు చెక్కుల జారెడి ననుచును
ఉరవడి దివియుచు గొన గోరూదిన చందములు
మురిపెపు మొలనూళ్ళపై (ళులపై) మొగపుల సొబగులు చూచుచు
నరుదుగ గరమున నక్కడ నంటెడి యాసలును ! ॥తలచిన॥

చెనకుల వీడెపు రసమిదె సెలవుల జెదరెడి ననుచును
నునుపగు గోళ్ళ (ళుల) వాతెర నొక్కిన చందములు
పెనగొను ముత్యపు సరముల పెక్కువ దీర్చెద ననుచును
చనవున జనుగవపై జే చాచిన చందములు ! ॥తలచిన॥

వుద్దపు నడపుల లోపల నొయ్యన పాదము జారిన
నొద్దికతో నను గౌగిట నొరసిన చందములు
నిద్దపు దిరువేంకటగిరి నిలయుడు నను దన కౌగిట
నద్దిన కస్తురి చెమటల నలమిన చందములు ! ॥తలచిన॥

శ్రం : 12—8౬౪

ప. - గ పా ద సా ద ద || ప ప ప గ ద ప గ రి సా ||
- త ల చి న దే - || హా ము ని - లు - వ - దు ||

- స రీ గ సా రి రి || రి రి గా ద ప గ రి సా ||
- తా - న ను ద ల || చు కొ ద ల - చ - డో ||

౨. - గ పా ద సా స రి గా || రి స ద ప గ రి ||
- త ల చి న దే - - || హా ము ని లు వ దు ||

- స రీ గ సా రి రి || రి రి గా ద ప గ రి సా ||
- తా - న ను ద ల || చు కొ ద ల - చ - డో ||

- స దా స రీ గ రి || స రి గా రి గ పా గ ప దా ||
- వ ల ను గ చె లి || మా - - ట - లు వి - - ని ||

పా ద ప ప గ ప ద సా || - - ద ప ద ప గ రి గ రి || స రి
వ - - - - చ్చి - నో || - - రా - - - డో - - - || - - ||తలచిన||

చ. - స రి గ రీ సా రి స స ధ || స స ధ ధ ధ ధ ||
- శి ర సు న నం - - - - || టి న పు ను గి టు ||

సా ప స ధ ధ నా || ధ స రీ స రి గా రి గ పా ||
చె క్కు ల జా - - || రె - డి న - ను చు - - ||

- గ దా ప దా గ ప || రి గ స రి గ రి ||
- ఉ ర వి డి ది వి || యు చు కొ న గో - ||

- గ పా ద సా ద ప || ద గ పా - - ||
- రూ - ది న చం - || ద ము లు - - ||

- గ పా ద దా ప ద రి స || దా ప ద గా పా ||
- ము రి పె పు మొ - ల - || నూ - - ళ్ల పై ||

- ప దా స సా స రి గా || రి స రి ద స స ||
- మొ గ పు ల సొ - గ || సు లు చూ - చు చు ||

- స రి గ పా గ రి || స స రి ధ స స ||
- అ రు దు గ గ ర || ము న న - క్క డ ||

- ప గా ప దా సా || - - ద ప ద ప గ రి గ రి || స రి
- నం - ఞె డి యా || - - స - లు - ను - - - || - - ||తలచిన||

రాగముల పట్టిక

అనుబంధము

సంఖ్య	రాగము	మేళకర్త	ఆరోహణ	అవరోహణ
1.	సామరావళి	3	స రి మ ప ద ని స̇	స̇ ని ద ప మ గ రి స
2.	భూపాళం	8	స రి గ ప ద స̇	స̇ ద ప గ రి స
3.	ధన్యాసి	8	స గ మ ప ని స̇	స̇ ని ద ప మ గ రి స
4.	ఆహిరి	8	స రి స గ మ ప ద ని స̇	స̇ ని దా ప మ గ రి స.
5.	నాగవరాళి	8	స రి గ మ ప మ ద ని స̇	స ని ద మ ప గ మ గ రి స
6.	హెజ్జుజ్జి	13	స రి గ మ ప ద స̇	స̇ ని ద ప మ గ రి స
7.	మాయామాళవగౌళ	15	స రి గ మ ప ద ని స̇	స̇ ని ద ప మ గ రి స
8.	మంగళకైశిక	15	స రి గ మ ప మ ద ని స̇	స̇ ని ద ప మ గ రి స
9.	మలహరి	15	స రి మ ప ద స̇	స̇ ద ప మ గ రి స
10.	పాడి	15	స రి మ ప ద ప ని స̇	స̇ ని ప ద ప మ రి స
11.	బౌళి	15	స రి గ ప ద స̇	స̇ ని ద ప గ రి స
12.	మేచబౌళి	15	స రి గ ప ద స̇	స̇ ని ద ప గ రి స
13.	గుండక్రియ	15	స రి గ మ ప ద ని స̇	స̇ ద ని ప ద మ ప మ గ రి స
14.	సావేరి	15	స రి మ ప ద స̇	స ని ద ప మ గ రి స
15.	గౌళ	15	స రి గ మ రి మ ప ని స̇	స̇ ని ప మ రి గ మ రి స̇
16.	సాళంగనాట	15	స రి మ ప ద స̇	స̇ ని ప ద ప మ గ రి స
17.	లలిత	17	స గ మ ద ని స̇	స̇ ని ద మ గ రి స
18.	భైరవి	20	స గ రి గ మ ప ద ని స	స̇ ని ద ప మ గ రి స
19.	నాగగాంధారి	20	స రి మ గ మ ప ద ని స̇	స̇ ని ద ప మ గ రి స
20.	శ్రీ	22	స రి మ ప ని స̇	స̇ ని ప ద ని ప మ రి గ రి స
21.	కన్నడగౌళ	22	స రి గ మ ప ని స	స̇ ని ద ప మ గ స
22.	మనోహరి	22	స గ రి గ మ ప ద స̇	స̇ ద ప మ గ రి స
23.	సైంధవి	22	ని̣ స రి గ మ ప ద ని	ని ద ప మ గ రి స ని̣ ధ̣
24.	హిందోళ	22	స గ మ ద ని స̇	స̇ ని ద మ గ స
25.	రీతిగౌళ	22	స గ రి గ మ ని ని స̇	స̇ ని ద ప ద ని మ గ రి స
26.	మాళవశ్రీ	22	స గ గ మ ప ని ని స̇	స ని ద ప మ ప ని మ మ గ స
27.	పళమంజరం (పలమంజరి)	22	స గ మ ద స̇	స̇ ని ద ప మ గ మ రి స

28.	శుద్ధదేశి	22	స గ రి గ స రి గ మ ప మ ని ద ప ని స̇	స̇ ని ద ప మ రి మ గ రి స
29.	మధ్యమావతి	22	స రి మ ప ని స̇	స̇ ని ప మ రి స
30.	ముఖారి	22	స రి మ ప ద ని ద స̇	స̇ ని ద ప మ గ రి స
31.	వేళావళి	23	స రి గ మ ప ద స̇	స̇ ని ద ప మ గ రి స
32.	నట్టనారాయణి	28	స రి గ మ ద ని ద స̇	స̇ ని ద ప మ గ మ రి స
33.	నారాయణి	28	స రి మ ప ద స̇	స̇ ని ద మ రి స
34.	మాళవి	28	స రి గ మ ప మ ద ని స̇	స̇ ని ద ని ప మ గ మ రి స
35.	కాంభోజి	28	స రి గ మ ప ద స̇	స̇ ని ద ప మ గ రి స
36.	బలహంస	28	స రి మ ప ద స̇	స̇ ని ద ప మ రి మ గ స
37.	యదుకులకాంభోజి	28	స రి మ ప ద స̇	స̇ ని ద ప మ గ రి స
38.	కుంతలవరాళి	28	స మ ప ద ని ద స	స̇ ని ద ప మ స
39.	ఆందోళి	28	స గ మ ద ని ద స̇	స̇ ని ద ప మ గ రి స
40.	కేదారగౌళ	28	స రి మ ప ని స̇	స̇ ని ద ప మ గ రి స
41.	శంకరాభరణం	29	స రి గ మ ప ద ని స̇	స̇ ని ద ప మ గ రి స
42.	కురంజి	29	ని̣ స రి గ మ ప	ద ప మ గ రి స ని̣
43.	దేవక్రియ	29	స రి మ ప ద స̇	స̇ ద ప మ రి స
44.	బంగాళ	29	స రి గ మ ప ద ప స̇	స̇ ని ప మ గ మ రి స
45.	శుద్ధవసంతం	29	స̇ రి గ మ ప ద ని స̇	స̇ ని ద మ ప మ గ రి స
46.	ఆరభి	29	స రి మ ప ద స̇	స̇ ని ద ప మ గ రి స
47.	నీలాంబరి	29	స రి గ మ ప ద ప ని స̇	స̇ ని ద ని ప మ గ రి గ స
48.	సామ	29	స రి మ ప ద స̇	స̇ ద ప మ గ రి స
49.	బిలహరి	29	స రి గ ప ద స̇	స̇ ని ద ని ద ప మ గ రి స
50.	దేశాక్షి	29	స రి గ ప ద స̇	స̇ ని ద ప మ గ రి స
51.	దేవగాంధారి	29	స రి గ రి మ ప ద ని స̇	స̇ ని ద ని ద ప మ గ రి స
52.	ఆహిరినాట	29	స గ మ ప ని ద ని స̇	స̇ ని ప ద ని ప మ గ స
53.	సామంతం	30	స రి గ మ ప ని స̇	స̇ ని ద ని ప మ గ రి స
54.	ఛాయానట	34	స రి గ మ ప మ ప స̇	స̇ ని ద ని ప మ రి స
55.	నాట	36	స రి గ మ ప ద ని స̇	స̇ ని ప మ రి స
56	వరాళి	39	స గ రి గ మ ప ద ని స̇	స̇ ని ద ప మ గా రి స
57.	రామక్రియ	51	స గ రి గ మ ప ద ని స̇	స̇ ని ద ని ద ప మ గ రి గ రి స
58.	గౌళిరామక్రియ	51	స రి గ ప ద స̇	స̇ ని స̇ ద ప మ గ రి స రి గ
59.	మోహన	65	స రి గ ప ద స̇	స̇ ద ప గ రి స

అన్నమాచార్యులవారి

అధ్యాత్మ శృంగార సంకీర్తనలు

(స్వరసహితము)


తృతీయ సంపుటము




స్వరరచన : 'కళాప్రవీణ' మంచాళ జగన్నాథరావు

సంపాదకులు : వాద్రేవు పురుషోత్తం

తిరుమల తిరుపతి దేవస్థానములవారి ప్రచురణ



SRI PADMAVATHI AMMAVARU



SRI VENKATESWARA SWAMIVARU

తొలిపలుకు

శ్రీ వేంకటేశ్వరుని పరమ భక్తుడు, పదకవితా పితామహుడు తాళ్ళపాక అన్నమాచార్యుల వారి కీర్తనలను ధాతు మాతువులతో అందించే కృషిలో ఇదొక సరికొత్త ప్రయత్నం. సంకీర్తనాచార్యులుగా ముప్పది రెండువేలకు పైగా రచనలను రూపొందించి పాడిన వాగ్గేయకారుడు అన్నమయ్య. వారి సంగీతం 'యీ విధంగా వుండి వుంటుంది' అని ఊహించి సాధ్యమైనంతవరకూ వారు ఉదహరించిన రాగములలోనే సంగీతపు వరుసలను కూర్చి, ప్రతికీర్తనకు అవతారికతో బాటుగా రాగలక్షణములను కూడా చేర్చడం ఒక విశిష్టమైన పద్ధతి. ఈ పద్ధతి కష్టసాధ్యమైనది. విద్వాంసులకు, ప్రారంభకులకు, అందుబాటులో ఉండేలాగున, స్వర లిపిని రూపొందించి, ఒక సమగ్రతను ఈ గ్రంథానికి సంతరించారు మంచాళ సోదరులు.

తాళ్ళపాక వారి వంశం సంగీత సాహిత్యాలకు నిలయం. అదొక అమూల్యమైన నిధి. ఒక రత్నభాండారం. ఆ భాండారంలో అమూల్యాలైన రత్నరాసులెన్నో అసంఖ్యాకంగా ఉన్నాయి. వాని నుండి శ్రీ మంచాళవారు ఈ సంపుటిలోనికి కొన్నింటిని మాత్రమే ఎన్నుకొన్నారు. ఈ కీర్తనలకు సంగీతాన్ని సమకూర్చి మన కందించిన 'కళాప్రవీణ' మంచాళ వారు సరస సంగీత సాహిత్యప్రియుల అభినందనలను అందుకొన్నారు.

ముప్పదిరెండువేల కీర్తనలలో 'తన స్వామి' శ్రీ వేంకటేశ్వరుని 'మన స్వామి'గా భావించి, భజించి, అనిర్వచనీయమైన రసానుభూతిని అనుభవించిన అన్నమయ్య ప్రతిపలుకు, మధుర భక్తిభావ భరిత మనడంలో సందేహం లేదు.

తాళ్ళపాక వారి చరిత్ర సమగ్రంగా వ్రాసిన డాక్టర్ వేటూరి ఆనందమూర్తిగారికి, సంగీత ప్రశస్తిని వ్రాసిన సంగీత విద్యాసాగర, గానసాహిత్య శిరోమణి శ్రీ ఆర్. ఆర్. కేశవ మూర్తిగారికి, 'వాగ్గేయకారులలో అన్నమయ్య స్థానం' అన్న అంశాన్ని గురించి విపులంగా వివరించిన 'కళాప్రపూర్ణ' శ్రీ బాలాంత్రపు రజనీకాంతరావుగారికి మా ధన్యవాదాలు.

పరంపరగా వెలువడే ఈ సంగీత కావ్యకుసుమాలను ఎవరెంతగా ఆదరించగలిగితే మా ప్రయత్నాలు అంతగా సఫలీకృత మవుతాయని మనవి. సెలవు.

పి. వి. ఆర్. కె. ప్రసాద్, ఐ. ఏ. ఎస్.
కార్యనిర్వహణాధికారి,
తిరుమల తిరుపతి దేవస్థానములు.

తొలి పలుకు

(తృతీయ సంపుటము)

అన్నమాచార్యుల వారి కీర్తనలను ధాతు మాతువులతో అందించే కృషిలో తిరుమల తిరుపతి దేవస్థానముల వారి ప్రయత్నములలోని తృతీయ కుసుమ మిది.

ఈ సంపుటమున సంగీత ప్రశస్తిని వ్రాసి యిచ్చిన మహామహోపాధ్యాయ, ఆంధ్ర ప్రదేశ్ ఆస్థాన వైణిక విద్వాంసులు శ్రీ ఈమని శంకరశాస్త్రి గారికి (Chief Producer, All India Radio), 'ఒకమాట' వ్రాసిన 'కళా ప్రపూర్ణ' రావూరి భరద్వాజ గారికి మా ధన్య వాదములు.

సంగీత విద్వాంసులు, విద్యార్థులు, సంగీత రసికులు యీ సంగీత కావ్య కుసుమా లను ఎంత ఆదరించ గలిగితే మా ప్రయత్నాలు అంత సఫలీకృత మవుతాయని మనవి. సెలవు !

పి. వి. ఆర్. కె. ప్రసాద్, ఐ. ఏ. ఎస్.

కార్య నిర్వహణాధికారి

తిరుమల తిరుపతి దేవస్థానములు

తిరుపతి

తాళ్ళపాకకవుల చరిత్ర - సంప్రదాయము

అన్నమయ్య

పరమ పురుషుని ఆకృతికి ప్రకృతిగా తాళ్ళపాక కవులు ఎత్తి నిలిపిన సంకీర్తన కళా మందిరమునకు అచ్చమైన మతము పునాది సంస్కృతాంధ్రములు కట్టడపు శిలలు శతక వచన సంకీర్తనాది సాహితీ ప్రక్రియలు సోపానములు. అందలి యారాధ్య దైవము శ్రీ వేంకటేశ్వర స్వామియే. ధర్మార్థ కామ మోక్షములు చతుర్విధ ప్రాకారములు మధుర కవితలు ద్వార వాకిళ్లు సార్వజనీనము సార్వకాలికమునయిన ఉత్తమ భావసంపద తన్మందిర శ్రీ భండారము ఆ కవులు తామే అర్చకులు. భక్తియే భగవత్ప్రసాదము. నృత్యగానములే స్వామికంగ రంగ భోగములు రసిక వర్యులే యాత్రికులు ఇదియే వారి కవితాస్వరూపము.

గత పది వందలేండ్లలో వర్తిల్లిన ఆంధ్ర సాహిత్య చరిత్ర యొక్క గౌరవ భారము నత్యధికముగా తమ భుజస్కంధముల మీదనే మోసిన వారిలో పదునైదవ శతాబ్దిలో ప్రసిద్ధి కెక్కిన తాళ్ళపాక కవి పుంగవులే ప్రముఖులు. ఆనాడు వాఙ్మయ రంగమున వారు సాధించక వదలిన ప్రక్రియలేదు. సాధించని నవ్యత కానరాదు. చేయని ప్రయోగమును లేదు, చెందని ప్రయోజనమును లేదు. మార్గకవితను మన్నించుచునే దేశి కవితను తీర్చిదిద్దినారు. పద రచనా ప్రక్రియకు పరికల్పకులై భక్తికి పట్టాభిషేకము గావించి స్వామివారి కూడిగము చేసినారు. సాహిత్యమును ప్రజల కందుబాటు లోనికి దెచ్చి పరువును బరువును గల ప్రజాకవులై వాసి కెక్కినారు. సాహిత్య నృత్య సంగీత విద్యల కాశ్రయ స్థానముగా సంకీర్తన రచనా ప్రక్రియ నొక సమాహార కళా స్వరూపముగా ఆవిష్కరించినారు. తాము ఆడి, పాడి తరించినారు. కన్నవారిని, విన్నవారిని తరతరాలు తరింప జేసినారు 'నానాటి బతుకు నాటకమును' అన్ని కోణములందును తమ సంకీర్తన దర్పణమున బట్టి చూపి కానక కన్న కైవల్య శ్రీని ప్రతిఫలింప జేసినారు. తాళ్ళపాక వారు పెక్కురొక కుటుంబముగా మని ఒక్క భావసూత్రము మీదుగాచని, లోకము నకు మార్గదర్శకులైనారు. ఆ తాళ్ళపాక కవిపుంగవులలో ఆద్యుడు అన్నమాచార్యుడు. ప్రముఖులు తక్కిన పరివారము వారు.

'చిన్నన్న ద్విపద కెఱుగును
పన్నుగ పెద తిరుమలయ్య పదమున కెఱుగున్
మిన్నంది మొఱసె నరసిం
గన్న కవిత్వంబు పద్యగద్య శ్రేణిన్'

అని యీ పరివారనువారి ప్రతిభను తెనాలి రామకృష్ణ కవి ప్రస్తుతించినాడు. కాని పైయన్నిటి యందును అన్నమాచార్యునిదే అందె వేసిన చేయి. 'ప్రవిమల ద్విపద ప్రబంధ రూపమున నవముగా' ఆయన సంతరించిన రామాయణము, 'సురలకు నరులకు సొరిది విన విన నరుదు తాళ్ళపాకన్నమయ పదములు' అని మన్నన కెక్కిన రీతిగా 'సరసత్వమున దాళస ముఖముల్ గాగ పరమ తంత్రములు ముప్పది రెండువేలు' లెక్కకుదేలగా-పలికిన-పదములు; వినుతికెక్కు విధమున సకల భాషల యందును ఆయన చేసిన 'ప్రతిభలేనినానా ప్రబంధములు' తన పరివారము వారికి ఉద్బోధకములై విఖ్యాతిని చేకూర్చి పెట్టినవి అందుకే.

"శ్రుతులై శాస్త్రములై పురాణ కథలై సుజ్ఞాన సారంబులై
యతిలోకాగమ వీధులై విపుల మంత్రార్థంబులై నీతులై
కృతులై వేంకట శైల వల్లభ రతి క్రీడా రహస్యంబులై
నుతులై తాళమపాక అన్నమయవచోనూత్న క్రియల్ చెన్నగున్"

అనిన యలనాటి చిన తిరుమల భావముతో శ్రుతి గలిపి నేటికిని మనసుల్లో వాని నారాధించుట !

ఇప్పుడు తాళ్ళపాక కవులను గూర్చిన చారిత్రక విషయ మించుక స్మరింతము.

సంగమ రాజుల పాలనమునే ప్రాభవము నందిన సాళువ నరసింహరాయని కాలము మొదలుకొని, యారవీటి రాజుల పలుకుబడితో నేలుబడి సాగించుకొనిన తుళువ సదాశివరాయల యంతము వరకును గలనడిమి కాలమున తిరుపతి క్షేత్రము మహోచ్ఛ్రదశ ననుభవించినది. సరిగా ఆ దినములలోనే స్వామియను గ్రహమున తిరుపతిలో తాళ్ళపాక కుటుంబము వారు నెలకొని ఆ క్షేత్ర సౌభాగ్యమును పదివేల జిహ్వాలతో పాడియాడి లోకమునకు జాటినారు. తిరుపతి వేంకటేశ్వరస్వామివారి యనుగ్రహమున తాళ్ళపాకవారి పేరు ప్రఖ్యాతు లతిశయించినట్లె తాళ్ళపాకవారి మూలమునను తిరుమలస్వామికి ప్రశస్తి యెక్కువైనది. అవినాభా సంబంధమున వీరికి పరస్పరము కీర్తి హెచ్చినదనియే చెప్పవచ్చును. ఇంతవఱకు నెవ్వర ఏ క్షేత్రమునకును చేయని సేవను తాళ్ళపాకవారు తిరుపతికి చేసినారు. ఇంతసరకు నెచ్చటన నే కవి సంఘమును గాంచని ఖ్యాతిని వారు గాంచినారు. విజయనగరరాజులు వేంకటాచల క్షేత్రమునకు చేసిన సేవయంతయు నొకయెత్తు; తాళ్ళపాకవారు చేసిన దొక యెత్తు. సాళువ నరసింగరాయని సమకాలికుడుగా వర్తిల్లిన తాళ్ళపాక అన్నమాచార్యుడు మొదలుకొని సదాశివరాయల తరువాతి కాలమువఱకును విఖ్యాతితో వర్థిల్లిన యీ వంశమువారు ఆంధ్ర భాషా సాహిత్యములకు, సంగీతమునకును మాత్రమే కాదు మతమునకును, తిరుమల క్షేత్రమునకును గూడ విశేషమగు సేవగావించిరి. వారి సేవ నేటికిని అక్షర రూపమున తిరుపతి యాత్రికులకు దర్శనీయమగుచున్నది.

తాళ్ళపాకవారు నందవర వంశీకులు. వైదిక బ్రాహ్మణులు. ఋగ్వేదులు ఆశ్వలాయన సూత్రులు. భారద్వాజసగోత్రులు. పొత్తపినాటి సీమలోని తాళ్ళపాక గ్రామమున (తాళ్ళపాక నేటి కడపజిల్లా రాజంపేట తాలూకాలోనున్నది) వర్తిల్లినవారు. వీరి జన్మస్థానము తాళ్ళపాక గ్రామమే యైనప్పటికిని, ఈ వంశాంబుధికి చంద్రముడైన అన్నమాచార్యుని మొదలుకొని వీరందరును (క్రీ. శ 15, 16 శతాబ్దులలో) తిరుమల తిరుపతులందే స్వామి సన్నిధిని స్థిరనివాస మేర్పరచుకొని అక్కడే కాలము గడపిరి. దేశమంతయు దిరిగి వైష్ణవమత ప్రచారము గావించిరి. స్మార్త బ్రాహ్మణులయినప్పటికిని అదివణ్‌శఠగోపయతుల శిష్యులై మతము పుచ్చుకొని వీరు వైష్ణవులైనారు. వైష్ణవ మతమునకును వేంకటాచలం క్షేత్రమునకును ఎనలేని రీతిని కైంకర్య మొనర్చి ధన్యజీవనులయినారు. తాత్త్వికులై, వేంకటాద్రీశునకు పరమభక్తులై, సార్వజనీనమును, తాత్త్విక మతమును నగు విశిష్టాద్వైతమును లోకమును జాటుటకై దీక్షా కంకణులైనారు. తామనుభవించిన తన్మతానుభూతి వైశిష్ట్యమును పదిమందికి పంచిపెట్టుటకై తహతహలాడినారు. సంగీత సాహిత్యములను సాధనములుగా గొని తత్త్వదృష్టితో మత సాహిత్య సంగీతములకు మేలు కలయికను చేకూర్చి కళాలక్ష్మి కందాలు దిద్దినారు. ప్రాత నెఱిగి క్రొత్తను క్రొంగ్రొత్తగా నావిష్కరించినారు. అనుభవించి భూతమునందలి మాలిమిని తొలగించి లక్ష్యాలోకమున భావియందలి మేలిమిని వర్తమానమున మహనీయముగా సాధింప జాలినారు.

వీరశైవమత ప్రచారమునకై శక్తి సామర్థ్యముల నంకితము గావించుకొని సాహిత్యమునే సాధనముగా గొని క్రొంగ్రొత్త రీతులను వెలయించిన అలనాటి శైవకవుల నవ్యతయు, మతమన్నది నేత్రపట్టమై సాహితీ చంద్రాలోకనము గోల్పోయి అంధకారమున తడవులాడుకొనుచుండిన అక్షరాస్యులకు మహాకవిత్వ దీక్షావిధిబూని రసాలోకనము గల్పించిన తిక్కనగారి మనీషయు, తాళ్ళపాకవారిలో అతిరమ్యముగ మేళవించిన వనవచ్చును. ఆంధ్ర సాహిత్య గౌరవ భారమును వారు కలసి మోసినంత ఈ కుటుంబము వారొక్కరొక్కరే మోసినారు. అందుకే ఆంధ్ర వాఙ్మయ ప్రపంచమున తాళ్ళపాక వారికి విశిష్టమగు స్థానమున్న దనుట. తాళ్ళపాక వారొక్కరుకారు పలువురు. వారును భిన్నులుకారు. ఒక్క కుటుంబము వారు ఆ యొక్క కుటుంబమువారే పుత్రులు, పౌత్రులు, దౌహిత్రులు, పురుషులు, స్త్రీలు అందరు కలసి ఒక్క సంస్థగా చేరి కళారాధనము గావించుచు స్వామిసేవలో తరించినారు. క్రీ. శ. 15–16 శతాబ్దులలో వర్తిల్లి ప్రసిద్ధి జెందిన తాళ్ళపాకవారి వంశమున తాళ్ళపాక అన్నమాచార్యుడు (అన్నమయ్య. అన్నయాచార్యులు, అన్నయార్య మొ॥ నామాంతరములు) ఆయన భార్య తిమ్మక్క, ఇంకను, తాళ్ళపాక నరసింహకవి, తాళ్ళపాక పెదతిరుమలాచార్యులు, తాళ్ళపాక చిన తిరుమలయ్య, తాళ్ళపాక అన్నయ్య, తాళ్ళపాక పెదతిరువేంగళనాథుడు, తాళ్ళపాక చిన్నన్న, తాళ్ళపాక కోనేటి తిరువేంగళనాథయ్య, తాళ్ళపాక తిరువేంగళప్ప ముఖ్యులు,

సుప్రసిద్ధులగు నీ తాళ్ళపాక వారిలో వంశఖ్యాతికి మూలపురుషుడగు అన్నమాచార్యుడు క్రీ. శ. 1424లో జన్మించినట్లు తెలియుచున్నది. అటుపై నీ తాళ్ళపాక వారిలో సుప్రసిద్ధ రచయితలగు వారి కాలమితిని స్పష్టముగా నెఱుగుటకు దగిన శాసనాధారములు కొన్ని క్రీ. శ. 1553, 1559, 1564 సంవత్సరముల వఱకును కాననగుచున్నవి. ఆ మీద కూడ నీ వంశమువారు వర్ధిల్లి నేటికిని ఆంధ్రదేశమున విద్యా వివేకములతో వర్ధిల్లుచున్నారు. కాని రచయితలుగా విద్వాంసులుగా పేరుపొందిన తాళ్ళపాక వారిలో చినతిరుమలాచార్యుని తనయుడగు తిరువేంగళప్పయు, పెదతిరుమలాచార్యుని కుమారుడగు కోనేటి తిరువేంగళనాథుడును గడపటివారుగా గ్రహింపవచ్చును. క్రీ. శ. 1564 సంవత్సరము వఱకును వీరి శాసనములు కాననగు చుండుటచేత అప్పటికిని మఱి కొంతకాలము తరువాత వఱకును (శతాబ్ది యంతమువఱకు) గూడ స్వామిసేవయు సారస్వతారాధనము గావించుచు సంపదభివృద్ధులతో వారు వర్ధిల్లియుందు రనదగును.

అనగా దాదాపు ఒకటిన్నర శతాబ్ది కాలము విజయనగరరాజుల పరిపాలనా కాలమున వీరు విఖ్యాతితో వెలసి వైష్ణవ మతమునకు ఆంధ్రభాషకును సంగీతకళకును నిరుపమానమగు సేవ గావించినారన్నమాట! మన దేశ చరిత్రలో రాజకీయ మత సాంఘిక, భాషా సారస్వత రంగములలో స్వర్ణయుగమని ఖ్యాతిగాంచిన ఆ కాల ఖండముననే తాళ్ళపాకవారు వర్ధిల్లి ఆ గౌరవ భారము నెంతగానో తమ భుజస్కంధములపై మోసి యుందురనుట అతిశయోక్తి కాదు.

తాళ్ళపాకవారి సంకీర్తనపు రాగిరేకులలో ప్రారంభమున నీ శాసనాధారములు లిఖింపబడియున్నవి.

“స్వస్తి శ్రీ జయాభ్యుదయ శాలివాహన శక వరుషంబులు ౧౩౪౬ అగునేటి క్రోధి సంవత్సరమందు తాళ్ళపాక అన్నమాచార్యులు అవతరించిన పదారుయేండ్లకు తిరువేంగళనాథుండు ప్రత్యక్షమైతేను అది మొదలుగాను శాలివాహన శక వరుషంబులు ౧౪౨౪ అగునేటి దుందుభి సంవత్సర ఫాల్గుణ బహుళ ౧౨ నిరుధానకు తిరువేంగళనాథుని మీదను అంకితముగాను తాళ్ళపాక అన్నమాచార్యులు విన్నపము చేసిన శృంగార సంకీర్తనములు”

క్రీ. శ. 1424లో జన్మించిన అన్నమాచార్యులకు పదునారవయేట, అనగా క్రీ.శ. 1440లో, స్వామి ప్రత్యక్షమాయెను. అది మొదలుగా సంకీర్తన రచన గావించుకొనుచు ప్రఖ్యాతిగాంచిన అన్నమయ్యగారి మహిమ విని టంగుటూరి పరిపాలకుడుగా, దండనాథుడుగా నుండిన సాళువ నరసింహరాయడు బహుశః క్రీ.శ. 1450-60ల నడుమ వారి స్నేహమపేక్షించి యుండును. అన్నమాచార్యుని యాశీర్వాద బలమున నాతడు క్రమముగా విజయ పరంపర

అన్నమయ్య క్రీ.శ. 1503తో నిర్యాణమందెను. అంతకు బూర్వమే అతడు, మనుమడగు చిన తిరుమలాచార్యునకు బ్రహ్మోపదేశము కావించెను. ఈ బ్రహ్మోపదేశానంతరము తాతగారు కొంతకాలము జీవించియుండినట్లు మనుమని సంకీర్తనలను బట్టి తెలియవచ్చుచున్నది. 1496-98 ప్రాంతముల చిన తిరుమలయ్య యుపనయనము జరిగినదనుకొన్నచో నాతని జన్మము 1488-90 ప్రాంతమగును. అప్పటికి చిన తిరుమలయ్య తండ్రి పెద తిరుమలయ్యకు 30 పండ్లనుకొన్నను అతని జన్మము 1458-60 ప్రాంతమగును. అనగా అన్నమయ్యకు 30 పండ్ల వయస్సు దాటిన పిదప ద్వితీయ సంతానమగు పెద తిరుమలయ్య కలిగినాడన్నమాట.

అన్నమయ్య నిర్యాణ సంవత్సర మాస దినములు స్పష్టముగా నెరిగిన మనకు ఆతని జనన మాస నక్షత్రాదికమును గూర్చిన వివరములా రాగిరేకులందు లేకుండుట కొంత గొఱతయే గొల్పుచున్నది. అయినను ఆ లోపము ఇతర సాధనముల మూలమున తీరుచునేయున్నది. చిన్నన్న వ్రాసిన అన్నమాచార్య చరిత్ర మూలమున "చక్కని గ్రహము లుచ్చమున మూడలర. అనుపమ లగ్నంబునందు వైశాఖమున విశాఖను జగంబున నుల్లసిల్ల, జనియించె నన్నమాచార్యుండు–' అని యున్నది. వైశాఖమాసమున విశాఖా నక్షత్రమున అన్నమయ్యగారి జన్మ నక్షత్రోత్సవ కైంకర్యము జరుపబడుచుండినట్లు తిరుపతి శాసనము లందున్నది. వీనిని పరిశీలించి క్రీ.శ. 1424 క్రోధి వైశాఖమాసమున విశాఖా నక్షత్రమున అన్నమయ్య జన్మించినాడనవచ్చును. నిర్యాణము క్రీ.శ. 1503 దుందుభినామ వత్సర ఫాల్గున బహుళ ద్వాదశినాడు. కావున నితడు 79 పండ్లు జీవించినాడు. సాళ్వ నరసింహరాయనియు, తత్పుత్రుడు ఇమ్మడి నరసింహరాయునియు కాలమున వర్తిల్లినవాడు.

ఆలయ సంకీర్తనాచార్యులై పరమపదనివాసుని భక్తి శ్రద్ధలతో నర్చించినయట్టి తాళ్ళపాక వారిలో కొందరి శాసనములు మాత్రమే నేడు మనకు లభ్యములగుచున్నవి. ఈ వంశ విఖ్యాతికి మూలపురుషుడగు అన్నమాచార్యుని కుమారుడు పెద తిరుమలచార్యుని యొక్కయు, తద్వంశీకులు చిన తిరుమలాచార్య తిరువేంగళ నాథులయు శాసనములు దాదాపు పాతిక వరకు తిరుపతిలో నున్నవి. ఇక తాళ్ళపాక వారి ప్రస్తావన గల శాసనములు విజయనగర రాజుల కాలమునకు చెందినవి మఱికొన్ని యున్నవి. వీనిని బట్టి విజయనగర రాజుల కాలమున తాళ్ళపాక వారెట్టి ప్రాభవమున వర్తిల్లిరో, స్వామివారి కెన్ని విధముల కైంకర్య మొనర్చిరో తెలియనగును

వీరు కొన్ని కొన్ని గ్రామములను, కొంత సొమ్మును శ్రీభండారమున కనేక సందర్భములలో సమర్పించి, తన్మూలమున వివిధ కైంకర్యముల కేర్పాటులు గావించిరి కొన్ని నూతన నిర్మాణములను గావించిరి కొన్నిటిని పునరుద్ధరించిరి. కొన్ని నూతనోత్సవముల నారంభించిరి. సంకీర్తన పుష్పాలతో స్వామి నర్చించి "సంకీర్తన భండారము" నొకదానిని నెలకొల్పిరి. ఆ వ్యవస్థ నిర్విఘ్నముగా సాగుటకై తగిన జాగ్రత్త వహించిరి. ఆత్మశుద్ధితో, భక్తిశ్రద్ధలతో వర్తిల్లి ఆచార్యపురుషులై శిష్యులను, అనుయాయులను గూర్చుకొని సుప్రసిద్ధులగు వారి సమకాలికుల కెందరికో మార్గదర్శకులై మనిరి.

తాళ్ళపాకవారు తిరుపతి క్షేత్రమునకు చెందిన సంకీర్తనాచార్యులు. ఆంధ్రదేశమున శాస్త్రీయమగు సంకీర్తన సంప్రదాయ పద్ధతులకు మూలపురుషులు. విజయనగర ప్రభువుల మన్ననలంది సంకీర్తన వాక్పూజలతో స్వామినే అర్చించిన ఆచార్య పురుషులు. వారిలో క్రీ. శ. 1440 నుండి సంకీర్తన రచనకు బూనిన తాళ్ళపాక అన్నమాచార్యుడే ఆదిపురుషుడు. అతడు జన్మించిన పదునారవ యేట స్వామి ప్రత్యక్షమయితేను అది మొదలుగా క్రీ శ 1503 నకు సరియగు దుందుభిఫాల్గుణ బహుళ ద్వాదశి వరకును దినమున కొక్క కీర్తనకేని తక్కువ కాకుండ తిరువేంగళనాథుని మీదను అంకితముగా శృంగార వైరాగ్య కీర్తనలను విన్నవము గావించెను. ముప్పది రెండు వేలకు పైగా నాతడు సంకీర్తనలను రచించెనట! తదుపరి తత్పుత్రులునట్లే బహుళ సంఖ్యలో సంకీర్త రచన గావించిరి. తొలుత వీరు తమ రచనలన్నియు తాళపత్రములందే లిఖించుకొని యుండి నప్పటికిని చెక్కుచెదరకుండ వానిని శాశ్వతముగా నుంచి కాపాడుటకై తరువాతి కాలమున వానినెల్ల రాగిరేకులపై కెక్కించిరి. తిరుమల మీద స్వామివారి బంగారువాకిలికి సమీపమున నొక సంకీర్తన భండారమును నెలకొల్పి యందు వానిని సురక్షితముగా నుంచిరి. ఇట్లు అసంఖ్యాకములుగా నున్న వారి రచనలనెల్ల రాగి రేకులపై కెక్కించి, సంకీర్తన భాండాగార కార్య నిర్వహణమునకు వారొక చక్కని వ్యవస్థను కల్పించిన వివరములు మనకు తాళ్ళపాకవారి శాసనములలో క్రీ. శ. 1530 సం॥ననే తెలియనగుచున్నవి.

దాదాపు ఒకటిన్నర శతాబ్దికి పైగా తిరుపతిలో నెలకొని దీక్షా బద్ధకంకణులై యాంధ్రుల మత సాంస్కృతిక రంగములో నూతనోత్తేజమును గల్పించిన తాళ్ళపాక వంశీకు లందరును విద్యావిశారదులే ప్రాయికముగా నందరును కవి పండిత గాయకులే. వారిలో నొక్కొక్క రొకరిని మించి యొకరుగా బహు కృతులను రచించిరి. బహుళములగు సాహితీ ప్రక్రియలను సాధించిరి. తమకు బూర్వమున్న సాహితీ ప్రక్రియలన్నిటి నాకళించుకొని యనుసరించి కవితారంగమున నూతన ప్రయోగములను గావించిరి. పూర్వ సాహితీ మార్గముల యథేచ్ఛావిహారము గావించి నవ్యమార్గముల నావిష్కరించిరి. అలనాటి సాహిత్యాకాశమున నీ తాళ్ళపాక కవి చంద్రులకు గల స్థానమెట్టిదో తెలిసికొనుటకు బహుసాహితీప్రక్రియలలో రచితములైన వారి కృతి బాహుళ్యమును గూర్చి తెలియుటవసరమే. తెలియవచ్చినంతవరకు చూడగా 15, 16 శతాబ్దులలో వర్తిల్లిన తాళ్ళపాక వారివియు, వారి బంధుగులవియు రచనలు, సంకీర్తనములను వదలి, దాదాపు నలువది రెండు వరకు లెక్కకు తేలినవి. వానిలో నేటికి 20 కృతులకు పైగా ప్రకటితములు. మరికొన్ని కృతుల లభ్యములు. ఇక తాళ్లపాక వారి రచనలలో ప్రధానములైనవి, వారి సంకీర్తనములు. ఇవి అధ్యాత్మ శృంగార సంకీర్తనములని రెండు తెఱగులు. అన్నమాచార్యుడును, తత్పుత్రుడు పెద తిరుమలాచార్యుడును, తత్పుత్రుడు చిన తిరుమలాచార్యుడును మన మెరిగినంతలో సంకీర్తన రచయితలుగా గుర్తింపనగుచున్నారు. వీరిలో అన్నమాచార్యుడొక్కడే "పరమతంత్రములు ముప్పది రెండువేలు" యోగ వైరాగ్య శృంగార మార్గములననుసరించి వ్రాసినట్లు చిన్నన వ్రాసిన అన్నమాచార్య చరిత్రను బట్టి తెలియుచున్నది. అటుపై పెద చిన తిరుమలాచార్యులిక నెన్ని విరచించి యుండిరో ఆ వివరములు

తెలియరావు. కాని నేడు వానిలో కొన్ని మాత్రమే రాగి రేకులపై చెక్కబడి తిరుపతి దేవస్థానమున పదిల పరుపబడి కాననగుచున్నవి. మరి కొన్ని అహోబలము శ్రీ రంగాదులలో కూడ నున్నట్లు తెలియుచున్నది. వానిని కూడ తిరుపతి దేవస్థానమువారు సేకరించి క్రమముగ ప్రకటించుచున్నారు. ఏమైనను పై ముప్వురు రచయితలవి సంకీర్తనలు చెక్కబడిన రాగిరేకులే తిరుపతిలో నేడు మనకు 2600 వరకున్నవి. అనగా రేకున కాఱువంతున సంకీర్తనముల మొత్తము సంఖ్య దాదాపు పదునైదు పదునారు వేల నడుమనుండును. వానిలో దాదాపు మూడు వేలు ఆధ్యాత్మ కీర్తనలు మిగిలినవి శృంగార కీర్తనలు. వీనిని బట్టి చూడ తాళ్ళపాకవారు సాహితీ ప్రక్రియలలో వైవిధ్యము సాధించుట మాత్రమే కాదు, కృతి బాహుళ్యమునందును అవధులు దాటిపోయినారనవలసి యున్నది.

తాళ్ళపాక వంశ విఖ్యాతికి మూలపురుషుడు అన్నమాచార్యుడు సంగీత సాహిత్యములం దసాధారణ పాండిత్యమును, సంస్కృతాంధ్రములందనితర సాధ్యమగు కవితా శక్తియు గలవాడు. 'హరికీర్తనాచార్యుడు'. 'పదకవితాపితామహుడు' పంచమాంగ సార్వభౌముడు ద్రావిడ వేదమును తెనుగు చేసినవాడు. వైష్ణవకావ్యములను, శతకములను, క్షేత్రమహాత్మ్యములను మాత్రమేకాక తనమత ప్రచారమునకై నూతనముగా తెనుగున పదకవితకు దొడఁగిన వాడును. ముప్పది రెండువేలకు పైగా నీతడు తిరువేంగళనాథ దేవుని పేర శృంగారాధ్యాత్మ కీర్తనలను రచించినాడు. అవి యెల్ల వైష్ణవ తత్త్వము ముల్లె గట్టిన ముత్యాలమూటలు.

తాళ్ళపాకవారి చరిత్ర — సంప్రదాయము — సమన్వయము

తాళ్ళపాక కవులను గూర్చిన మన యెఱుకకు తిరుపతి శాసనములును రాగిరేకుల లోని వారి సంకీర్తనలును, వారి ఇతర కృతులును, ఇటీవల (1949లో) లభ్యమై ప్రకటింపబడిన అన్నమాచార్య చరిత్ర ద్విపదయు ప్రధాన సాధనములు. ఇక గ్రంథస్థములైన విషయములు కొన్ని అనుస్యూతముగా వినవచ్చుచున్న ఇతిహాసములు మరికొన్ని ఇతర సాధనములు.

సమీక్షించి సత్యమరయు నుద్దేశ్యముతో గొన్నింటినిట నుదాహరించుచున్నాను.

1. సంప్రదాయ కథనము

పుదుక్కోటలో నుండిన పుణ్యపురుషులు శ్రీ గోపాలకృష్ణ భాగవతారుగారి శిష్య కోటిలో నొకరగు శ్రీ పి. ఎల్. కృష్ణమూర్తి (హైదరాబాద్) గారు గురుముఖమున తాము విన్న వార్తలు వివరించుచు చెప్పిన విషయములలోని ముఖ్యాంశము లివి కొన్ని.

1.1. తాము అనుసరించుచున్న భజనసంప్రదాయ పద్ధతి తొలుత రూపు దిద్దుకొన్నది తాళ్ళపాక లోనే-తాళ్ళపాకవారి మూలముననే.

1.2. తాళ్ళపాకవారిలో అన్నమయ్య చిన్నమయ్య అని ఇరువురు ప్రసిద్ధులు వీరిలో చిన్నమయ్య అనువారే భజన పద్ధతికి మూలపురుషులు.

1.3. చిన్నమయ్యకు కడుపులో శూలబాధ యుండెడిది. అది యాతనికి తిరుమల మీద యాలయమున గరుడగంభమువద్ద పొర్లు దండము పెట్టుటతో తొలగిపోయినది. అతడు గొప్ప భక్తుడై సంకీర్తన రచన గావించెను.

శ్రీ గోపాలకృష్ణ భాగవతారుగారి కుమారులును, తండ్రిగారి వలెనే భక్తిమయ జీవతమును గడుపుచు సంప్రదాయము ననువర్తించి పోషించుచున్నవారును, పుదుక్కోట నివాసియునగు శ్రీ సంజీవి భాగవతారుగారి మూలమున విశదములైన విశేషములివి.

1.4. అన్నమయ్యగారు తన కీర్తనలలో శృంగారము నతిశయించి వర్ణించిన కారణమున అమ్మవారికి ఆగ్రహము కలిగినది. ఆ కారణమున శృంగారపద కవియగు అన్నమయ్యను

అనుగ్రహించుచున్న స్వామివారియెడ నమ్మవారు పరాఙ్ముఖి యాయెను. అప్పుడు స్వామివారు అమ్మవారికి ఆ భక్తుని తన్మయభావము నెరుక పఱచుటకై ఒక ఉపాయము పన్నిరి. అన్నమయ్య తిరుమల నధిరోహించు తరి మార్గమధ్యమున పండ్రెడడుగుల నిడివిగల పులి యొకటి అడ్డువచ్చి నిలిచినది. ఈ పులి యెవరోకాదు శ్రీనివాసుడే. శ్రీనివాసుని భక్తుడగు అన్నమయ్య తన్మయుడై యున్న కారణమున నాతనికా మూర్తిలో నొక క్రూరజంతువు కాక అనుగ్రహార్థము గైకొన్న దశావతార మూర్తులే దర్శనమొసగ పరవశమున అన్నమయ్య.

“వీడె నెలకొన్నాడు శ్రీ వేంకటగిరిమీద
అడుగో కొలువై యున్నాడు......” అను కీర్తనమును పాడిరి.

ఆ భక్తుని అలౌకిక భావనకు, తన్మయ జీవమునకు నచ్చెరువందిన అమ్మవారు అలుకతీరి' చేరవచ్చి భక్తుని దీవించినది

1.5. వంశపారంపర్యముగా తామనుసరించుచున్న భజన సంప్రదాయమున డోలోత్సవమున, పవళింపు సేవ సందర్భమున పాడునట్టి పాటలలో నధిక భాగము తాళ్ళపాకవారివే.

‘శరణాగత వత్సల’
‘గద్దెమీద వేంచేసి’
‘ఎంత లేదు వైభవం బిప్పుడు నీకు
చింతదీర పవ్వళించు శ్రీ వేంకటాద్రిరాయ’
‘దాచుకొన్నా డదిగో కాంతు డేకాంతముగ’

'నా మొఱాలకింపవే వేంకటరమణా' (రాగం—యదుకుల కాంబోజి)

'వీడె నెలకొన్నాడు శ్రీ వేంకటగిరి మీద'
మొదలైనవి ప్రచారములోనున్న వీరి కీర్తనలలో కొన్ని.

'దీని భావము నీకే తెలుసురా — ఓ వేంకటేశ' అని నిగూఢార్థముగల కీర్తన మొకటి కలదని కొన్ని పంక్తులుదాహరించిరి. అది వారి ఏల పదమగునని అందలి గతిని బట్టి గుర్తించితిని.

1.6. మే నెల 28—29 తేదులలో పుదుకోట్టలో జరుగు కల్యాణోత్సవ సందర్భమున తాళ్ళపాక వారి పవళింపు పాటలు 30 సంపూర్ణముగ గానము చేయుట జరుగును.

1.7. శ్రీ గోపాలకృష్ణ భాగవతారుగారు సంప్రదాయము ననుసరించి పాడు నీ పాటలన్నింటిని మధురలోని ఆచార్య యస్, రామనాథన్ అను వారు స్వరసహితముగ లిఖించి యున్నారు. (వానిని సేకరించి ప్రకటించు యత్నము చేయదగును)

1.8. శ్రీ గోపాలకృష్ణ భాగవతారుగారు ఉద్దవవారు. ములక నాటి తెలుగు బ్రాహ్మణులు. తల్లి వైపు వారు త్యాగరాజస్వామి వారి వంశము తోడి బాంధవ్యము గలవారు. వీరి మేనమామ వంశమువారు గొప్ప భాగవతులు శ్రీ వేంకటకృష్ణయ్య భాగవతారుగారు శ్రీ గోపాలకృష్ణ భాగవతారుగారి మేనబావ (మేనత్త కుమారుడు, అక్కగారి భర్తయు) గొప్ప భజనపరులు. వీరి పూర్వులు దాదాపు 150 సంవత్సరములకు పూర్వము గుంటూరు సీమ నుండి మేలట్టూరు చేరినట్లు వారి వంశ కథనము.

2. గ్రంథస్థ—చారిత్రక విషయము

2.1. శ్రీ సుబ్బరామ దీక్షితులవారు తమ సంగీత సంప్రదాయ ప్రదర్శినిలో తాళపాకము చిన్నయ్య గూర్చి యిట్లు వ్రాసిరి "ఇతడు తెలుగు బ్రాహ్మణుడు. వేంకటాచలపతి భక్తుడు, తిరుపతిలో నుండినవాడు. వెంకటరమణ విషయమై భాగవత సంప్రదాయముగా వాడుకలో గల ఉత్సవ పద్ధతి నేర్పరచిన పుణ్యపురుషుడు. దానిలో తోడయము, మంగళము, శరణు, హెచ్చరిక, కీర్తనములు ధూపదీపాలంకార నైవేద్యాద్యుపచారముల కీర్తనములు, పవ్వళింపు దివ్యనామ సంకీర్తనములు, వసంతోత్సవ కీర్తనములు, స్వామిని మేలుకొలుపుట్కై కీర్తనములు, ఇవి మొదలైనవి యణగి యున్నవి ఇవిగాక విడి కీర్తనములు గలవు. ఇతని భక్త్యతిశయము వలన మాటిమాటికి వెంకటరమణుడు ఇతనికి సాక్షాద్దర్శన మిచ్చి మాట్లాడినట్లు పెద్దలు జెప్పుచున్నారు. భజన పద్ధతికి యితడే మూల

2.2. ప్రథమాభ్యాస పుస్తకమున పుట 101లో శంకరాభరణము – అటతాళకీర్తన "శ్రీహరి పాద తీర్థమై చెడని ముందు" అను దానిని, సంగీత సంప్రదాయ ప్రదర్శిని అనుబంధము B పుట 57లో కాంభోజిరాగం ఝంప తాళమున 'నా మొరాలింపవే అయ్యా వేంకటరమణ' అను మరియొక కీర్తనమును తాళపాకం చిన్నయ్య రచనలుగా సుబ్బరామ దీక్షితులవారు వివరించిరి,

2.3. తాళ్లపాకవారి కీర్తనములందలి శృంగార మతిమనోజ్ఞమని మురిసి సాళ్వనరసింహరాయడు "కవులు విద్వాంసులు గాయకుల్ భూమిధవులు సామంతులు, దను జుట్టి కొలువనంగఁ గురు మీద నభినవంబైన శృంగారయుత పదశ్రేణి బాడించి" దనిసినాడట.

(చూ. అన్నమా. చ. ద్విపద. 36)

2.4. అన్నమాచార్యుని శృంగార భావనకు అమ్మవారు నొచ్చుకొన్నట్లును పిదప నాతని భక్తి తాత్పర్యములు నచ్చి మెచ్చుకొన్నట్లును, సంప్రదాయ కథనము కదా! ఇది యదార్థమే అనదగినట్లును, అమ్మవారి మాట ఎట్లున్నను సమకాలము వారలు కొందరు వీరి శృంగారము నీసడించినట్లు చారిత్రక గ్రంథస్థాధారములున్నవి.

గురురాజు చరిత్ర యందలి కథనమును మా సహోధ్యాయులు శ్రీ మహంతయ్యగారి తోడ్పాటుతో నిగ్గులెరిగితిని.

"లక్ష్మా భక్తుడు కంసాలి. ఆ వీరశైవుడు ఒక పర్యాయము శ్రీశైలమున కేగుచు గారలదిన్నెలో కమ్మరులతో వివాదమునకు దిగి, కాల్చిన యినుమును మూటగట్టి భుజాన వేసుకొని మహిమను ప్రదర్శించెను. రాచవట్టిగలోని వణిక్ శ్రేష్ఠులతో చర్చకు దిగి తన శక్తి నెరిగించెను. విల్లూరునందు గవిలింగమునకు నైవేద్యమొసగి శివభక్తులకు తన మహిమను చూపెను. శైవుడగు గంగాధరుడను రాజును వీరశైవునిగామార్చి, వాని శరీరము నుండి ప్రణవనాదమును వినిపింపజేసెను. పిదప నొక తావున తాళ్ళపాక అన్నమయ్యను, మఱికొందరు వైష్ణవులను చూచుట తటస్థించెను. తన గురువగు యాగంటీశ్వరుడే అత్యధికుడనియు నితరదైవము లనిత్యులనియు లక్ష్మప్ప సుందర గీతములను చెప్పుచుండగా పన్నగారిధ్వజాచార్యుడగు తాళ్ళపాకన్నమయ్య శివుడె దైవతములందు కడు వృద్ధుడని పొగడు లక్ష్మప్ప గీతములలో సన్నుతమైన శృంగారరసము కానరాదని పలుకగా మాతాపితరుల విట శృంగారమును రచ్చకెక్కించునాతడు సత్పుత్రుడు కాడని వెల్లడించి, తిరుపతి తిమ్మప్పని చేతనే సత్యము పలికింతునని చెప్పి, అచ్యుతిని గుడి యందట్లు శివుడధికుడని పలికించి, అచట కూడిన వైష్ణవుల కచ్చేరువు గొలిపి వారి మన్నన లందుకొనెను"

శ్రీ సం. శి. భూసనూర మఠ ఎం. ఏ. గారు గురురాజు చరిత్ర (1950) పీఠికలో "ఆ శేషపి శివవైష్ణవాచార్య కన్నమయ్యనిగె" అని అన్నమయను కన్నమయ్యగా పేర్కొనుట

ఈ లక్ష్మాంభక్తుడు శైవ సంకీర్తనములు చెప్పినట్లు తెలియుచున్నది. ఏగంటి పదాల కర్తగా ప్రస్తుతుడితడే యగుచో వీరికి గల స్పర్థను సూచించు నీ వృత్తాంతమును బట్టి తాళ్ళపాక వారు ఛాయా పహారుల నిసడించి చెప్పిన పదము వీరికే అన్వయించునేమో !

2.5. అన్నమయ్యయు, వయసున చిన్నవారైన పురందరదాసులును కలిసికొని పరస్పరము సంభావించుకొనిన చారిత్రక విషయమును చిన్నన్న అన్నమాచార్య చరిత్ర ద్విపదలో పేర్కొనెను. భక్తిమత ప్రచారమునకును, కర్ణాటక సంగీత పద్ధతి రూపుదిద్దుకొనుటకును తదుపరి దాసదాసరి కూటములవారు గావించిన సమన్వయ కృషినిగూర్చి విజ్ఞులెరిగినదే !

పురందరదాసుల రచనగా ప్రసిద్ధిపడసిన "కెరయనీరను కెరగెజల్లి" అను (మలహారి– త్రిపుట) ప్రారంభ గీతమును చదివి తాళ్ళపాకవారి "నీవే నేరపుకాని" అను కీర్తన చదువుడు.

దేశాక్షి : నీవే నేరవుగాని నిన్ను, బండించేము నేము
దైవమా నీ కంటె నీ దాసులే నేర్పరులు ॥
వట్టి భక్తి నీ మీద వలుకు వేసి నిన్ను
బట్టి తెచ్చి మదిలోన, బెట్టుకొంటిని
పుట్టెడు తులసి నీ పాదములపై బెట్టి
జట్టికొనిరి మోక్షము జాణలు నీ దాసులు ॥
నీవు నిర్మించినవి నీకె సమర్పణ సేసి
సోవల నీ కృపయెల్ల జూరగొంటిమి
భావించొక మ్రొక్కు మ్రొక్కి భారము నీపై వేసిరి
పావనపు నీ దాసులే పంతపు చతురులు ॥
చెరువుల నీళ్లుదెచ్చి చేరెడు నీపై జల్లి
వరము వడసితిమి వలసినట్టు
యిరవై శ్రీ వేంకటేశ యిటువంటి విద్యలనే
దరిచేరి మించిరి నీ దాసులే పో ఘనులు ॥
(అన్నమా. సం. 8-49)

మలహారి – త్రిపుట.

కెరయ (సరస్సు యొక్క). నీరను (నీటిని). కెరెగె (సరస్సులోనే), జల్లి (చల్లి), వరవ పడెదవ రంతె (వరములందిన వారివలె), కాణిరో (కానిపించండి), హరియ (శ్రీహరి యొక్క), కరుణదొళ (కరుణవల్ల) ఆదభాగ్యవ (కల్గిన భాగ్యమును), హరి సమర్పణె (ఆ హరికే సమర్పణ) మాడి (చేసి), బదుకిరో (బ్రతుకండి), నోడి బదుకిరో (చూచి బ్రతుకండి)

సమన్వయ దృక్పథము భజన పద్ధతిలోని జీవనముగా దోచుచున్నది. నేటికిని భజన గోష్ఠులలో పలుభాషలలోని కీర్తనలు పలువురి రచనలను కూర్చుకొని ఒక క్రమమున పాడుచుండుట పద్ధతిగా కానవచ్చుచున్నది. ఆనాటి సమన్వయ బీజమే నేటికిట్లంకురించి విస్తరిల్లినదని తలవ వచ్చును.

2.6. సంకీర్తన లక్షణమును ఆంధ్రీకరించిన వాడు చిన తిరుమలాచార్యుడు.

3. సంప్రదాయ ప్రదర్శనము

3.1. తిరుమల తిరుపతులందు కల్యాణోత్సవములను, జయంతి ఉత్సవము (నరసింహజయంతి ఉట్ల పండుగలు ప్రఖ్యాతములు) లను ఆరంభించి యినుమడింప జేసిన వారు తాళ్ళపాకవారే.

3.2. దక్షిణభారతమున ఇటు తెలుగునాడు మొదలుకొని అటు తిరువనంత పురము కొనదాకను ప్రచారమున నున్న భజన కూటముల వారి గోష్ఠి కలాపములలో నృసింహ కృష్ణ జయంతులు ఆంజనేయోత్సవములు రాధా కళ్యాణాదులు పలువురు భక్తుల నాకర్షించినవిగను, మన సంస్కృతిని సంగీత సాహిత్య నృత్య విశేషములను అవిష్కరించినవిగను తోచుచున్నవి. ఇచ్చట (హైదరాబాదులో) రాధాకళ్యాణ కథాగాన ప్రదర్శనమును శ్రీ ఏ. ఎల్. కృష్ణమూర్తిగారు నిర్వహింపగను, తిరువనంతపురమున ఆంజనేయోత్సవమును శ్రీ రామస్వామి అయ్యంగారు శ్రీ కళ్యాణకృష్ణన్‌గారలు నిర్వహింపగను దర్శించి యానందించితిని (పురందరపు గోపాలకృష్ణ భాగవతారుగారి శిష్యులే). అందు వారు జయదేవుని అష్టపదులతో పాటు తాళ్ళపాకవారి కీర్తలములను కూడ నాలపించినారు. భజన గోష్ఠులలో నిట్టి కల్యాణ కథా ప్రదర్శనమునకును తాళ్ళపాక వారే ఆద్యులనియు స్ఫూర్తినిచ్చిన వారనియు నాకు తోచినది. తిరుమల తిరుపతులందు తాళ్ళపాకవారే కల్యాణోత్సవము లారంభించి నిర్వహించిన వారనుట శాసనోక్తి, కల్యాణ కథా సంబంధము గల కీర్తనములను, మంజరులను వారెన్నో రచించిరి. అన్నమయ్యగారికి తిరుమల శ్రీనివాసుడు అల్లుని వరుస— నేటి భజన గోష్ఠులందలి సీతాకల్యాణ రాధాకల్యాణ శ్రీనివాస కల్యాణాది కథా ప్రదర్శనమునకును తాళ్ళపాక వారి కాలముననే బీజావాపము జరిగినట్లు తలతును.

4. సమన్వయము

4.1. తాళ్ళపాక పద కవిత్రయమున అన్నమయ్య ఆద్యుడు. సుప్రసిద్ధుడు. అటు పిదప పెద తిరుమలయ్యదే ఆస్థానము. అతడు రెండవవాడగుటయు. సంకీర్తన భండారము నెలకొల్పి రేకులను చెక్కించియు, తండ్రిగారి తరువాత బహుళ సంకీర్తన రచన గావించిన వాడీతడే అగుటయు నందుకు హేతువులు. క్రీ. శ. 1525—45 సం॥ల నడుమ రేకులను జెక్కించునాటికిని వీరిరువురే ప్రసిద్ధులు అందుకే 'అ. చా' — 'తి చా' సంకేతములు వారి

రేకులలో కానవచ్చినవి. చిన తిరుమలయ్య ర నలు క్రీ. శ. 1537 ప్రాంతములందు రేకుల కెక్కిన నాటికి ఈ తిరుమలాచార్యు లిరువురి రచనలను నేర్పరచి చూపుటకు "పె. తి. చా.," "చి తి. చా." సంకేతము లేర్పడినవి చిన తిరుమలాచార్యునిది రచనా బాహుళ్యమును బట్టియు, కాలమును బట్టియు తృతీయ స్థానమగును. ఇది యొక దృష్టి.

4.2. మఱియొక దృష్టి-అన్నమయ్య తర్వాత అతని కుమారుడగు పెద తిరుమలయ్యయు. మనుమడగు చిన తిరుమలయ్యయు బహుకాలము జీడించి సంకీర్తన ప్రచారము, మత ప్రచారము గావించినవారే. పెద తిరుమలయ్య (క్రీ. శ. 1454–1554) నిండుగా నూరేళ్లు జీవించి నట్లున్నాడు. చిన తిరుమలయ్యయు (క్రీ.శ. 1488–1562) దాదాపు 75 ఏండ్లు జీవించెను. క్రీ శ. 1553–54 ప్రాంతములందు పెద చిన తిరుమలయ్య లిరువురును చిన కంజీవరమున కొన్ని కైంకర్యములు జరపినట్లు తెలియుచున్నది.

4.3 కనుక తాళ్ళపాకవారిలో నాటి తండ్రి—కుమారులిరువురు (ఏదృష్టిలోనైనను) ప్రసిద్ధి గాంచిన వారని తెలియనగును. ఒక దృష్టిలో అన్నమయ్య 'పెద్దయ్య' కుమారుడగు పెద తిరుమలయ్య 'చిన్నయ' కానోపును మఱియొక దృష్టిలో తిరుమలయ్య లిరువురిలో తండ్రి 'పెద్దయ్య' కాగా కుమారుడు 'చిన్నయ్య' కానోపు.

4.4 అందుకేనేమో సంప్రదాయమున అన్నమయ్య, చిన్నమయ్య అని వాడుక కలిగి యుండుట లభించిన రాగిరేకుల మీది ముద్రలందును ఇరువురే కానవచ్చుచున్నారు.

వీరిలో 'చిన్నయ్య' యే, 'చిన్నమయ్య' యే దీక్షితులవారు పేర్కొన్న 'చిన్నయ్య' కాదగును. అనగా తిరుమలాచార్యు లిరువురిలో ఒకరు కాందగునన్నమాట. ఇప్పటి నా తలపు చిన్న తిరుమలయ్యయే 'చిన్నయ్య' అని :

5. చిన్నన్న—చిన్నయ్యలొక రగుదురా ?

పెద తిరుమలాచార్యుని కుమారులైదుగురిలో ద్విపదకవిగా ప్రసిద్ధివడసిన చిన తిరువేంగళనాథుడు చిన్నన్న నామకుడొకడు కలడుగాని పదకర్తగా నుదహరింపబడిన 'చిన్నయ్య' అతడు కాడేమో అనిపించుచున్నది. శ్రీప్రభాకరశాస్త్రిగారిట్లు వ్రాసిరి "చిన్నన్న గాయకుడనుట కిక్కడ రాగిరేకులందుగాని గ్రంథములలోగాని యాధారములు గానరావు. చిన్నన్నకు అన్న, తండ్రి, తాత గొప్ప గాయకులుగాన యిటీవలివారు గ్రంథములనుబట్టి చిన్నన్ననే యెఱిగినవారు గాన వారి యోగ్యత నీతనికి చేర్చి చెప్పియుండవచ్చును. కాక యితడును గాయకుడేమో" (చూ. అ చ పీఠిక – పుట 95)

పోతే – శ్రీ రాళ్ళపల్లి అనంత కృష్ణశర్మగారిట్లు వ్రాసిరి "చిన్నన్న సంకీర్తన రచన చేసినాడని నేను భావించుటకు అతనివని గాయక సంప్రదాయమున నిలచి నేటికి లభించు

రెండు కృతులాధారములని వెనుక సూచించితిని. (తాళ్ళపాక పాటలు : సం. పీఠిక, పు 2) అవి ఘూశతాబ్దిలో సుబ్బరామ దీక్షితులు రచించిన సంగీత సంప్రదాయ ప్రదర్శినియం దున్నితములైనవి శ్రీ హరిపాద తీర్థమే చెడని మందు 2 నా మొఱాలింపవే అయ్యా వెంకట రమణా. ఈ సందర్భమున తాళ్ళపాక వారి పదములు మరి రెండు నా దృష్టికందినవి. కర్త నిర్దేశములేదు చెన్నపురి వీణ రామానుజయ్యా అను పండితుడు 1912వ సంవత్సరమున రచించిన మద్రాసులో ప్రకటించిన సంగీత సర్వార్థసార సంగ్రహమునందు ఇవి కలవు. ఆ పుస్తక మిపుడు దుర్లభము గనుక ఆ పాటలు నశించి పోకుండుటకై యుద్ధరించుచున్నాను యథామూలముగ.

1. గౌళి పంతు రాగం అటచాపుతాళం తాళ్ళపాకవారి పదము, "ఏ రీతి బొంకేవురా నాసామి...... వేణంగిరాయా ! తారా ఏటికి సిగ్గులు నా సామి......"

2. కేదారగౌళ రాగము, ఝంపె తాళము
"భామ శృంగారించు భావమే యందము
కాముని రతిపాట కాంత కీలాగు ॥
పూవొకటి వికసించె పున్నమ చంద్రునివలె
పూమీద మరిరెండు పూలు బూసె
రెండు పూవుల నడుమ పూసె నొక పువ్వు
పూవుకింద ముప్పదిరెండు పూ మొగ్గలెత్తె"

3. 'ఎటువంటి రాజీకమే చెలియ నేడు
కటకటా యెందైన కంటిరా మీరు......

(ఈకృతులలో మొదటిది తాళ్ళపాక వారిది కాదేమో ! వేంకటేశ ముద్ర దానికి లేదు. వేణంగిని లయుని పేరున్నది. మరి తాళ్లపాక వారి పాటలలో గౌళిపంతురాగము కానరాదు. తక్కినవి రెండు తాళ్లపాక వారివి కావచ్చును)

6. సమాధానము

తాళ్లపాకవారందరును గాయకులనుటకు గ్రంథస్థాధారములును శిలా కుడ్య చిత్రములును సాక్ష్యమిచ్చుచున్నవి. కాని ద్విపదకవిగా ప్రసిద్ధుడగు 'చిన్నన్న' పదములు చెప్పెననుటకు తిరుపతిలో ఆధారము ౹ు లేవు. ఇక దీక్షితులవారు పేర్కొనిన 'చిన్నయ్య' విషయమందుమా— అది 'చిన్నన్న'కు గ క చిన తిరుమలాచార్యునికే అన్వయించునని నేనివుడు తలంచుచున్నాను

6.1. చిన తిరుమలయ్యయే 'చిన్నయ్య' అనుటకు హేతువులు 1. 2 4. 4., లలో

6.2. చిన తిరుమలయ్య మంగళగిరిలో సంకీర్తన 'అరుళప్పాడు'న కేర్పాటు చేసినాడు. గుంటూరు మండలములో నాతనికి సంబంధముండినది. ద్రవిడ దేశమునకు వలస వెళ్ళిన నేటి భాగవతులు పూర్వము గుంటూరు సీమకు చెందినవారే. (1.6.,)

కనుక గాయక సంప్రదాయమున చిన్నయ్య పేర నిలిచిన రెండు కీర్తనములును చిన తిరుమలయ్యవే కాదగునని నా తలంపు. అయితే నేడు లభించిన చిన తిరుమలాచార్యుని కీర్తనల (16వ సంపుటము)లో ఈ రెండు పాటలును కానరావు పోతే 'శ్రీహరి పాదతీర్థమే' అను కీర్తనము అన్నమయ్య రచనగా అ.చ. పీఠిక (పు. 34) యందుదాహృతము, పద కవిత్రయము వారి రచనలు పరస్పరము తారుమారుగా రేకులందే కానవచ్చుట మన మెరిగిన విషయమే. కనుక ఆ రెండు కీర్తనలును 16 సంపుటము 'చి.తి' కీర్తనలందు కానరానంత మాత్రమున అవి అతనివి కావని తలవనవసరములేదు.

6.3. 'శ్రీహరి పాద తీర్థమే చెడనిమందు' అను కీర్తనను బోలినదే మాళవి రాగమున "నూరవద్దు తాగవద్దు నోరు చేదుగావద్దు చేరువ నొకచోట సంజీవి వున్నదిదివో" (16-1-54) చిన తిరుమలాచార్యుని కీర్తనము గలదు.

6.4. ఇక గాయక సంప్రదాయమున నిలిచినవియు శ్రీ శర్మగారుదహరించినవియునగు కీర్తనలు రెండు కర్త నిర్దేశములేకున్నను చిన తిరుమలయ్య రచనలే అనిపించును. ఏలన రామాయణ భారత భాగవత కథా విషయముల నుపమించి సంకీర్తనలు రచించుటయు, సమస్యా పదములను. పొడుపు కథలను పొడుచుటయు చిన తిరుమలాచార్యుని రచనలలో గానవచ్చు నంశములే (చూ. 16-1-1 ,29, 43)

'కానీలేరా పొడుపుగతలు పొడవమని
ఆనవెట్టి నన్నేల అడ్డగించేవు
పూని నాకతలు నీకు బొందుగా దెలియకుంటే
పాని పట్టి నీవె నా బంట వయ్యేవా' (16–2–88)
చూ, మఱియు (16–2–11)

'భామ శృంగారించు' కీర్తనము కూడ నిట్టిదే. క్షేత్రజ్ఞులిట్టివి కొన్ని తర్వాతి కాలమున రచించినారు.

'ఎటువంటి రాజీక మే' అను కీర్తనము నేను 1958లో కాపీ చేయించి తెచ్చుకొన్న తంజావూరు తాళపత్రప్రతిలో నానా విధ పదములు (వేంకటేశ్వర పదములు) అను గ్రంథమున తాళ్ళపాకవారి రచనగా కలదు. కాని అది శ్రీరంగము ఝంపె తాళమున గలదు.

6.5. అన్నమయ్యగారి శృంగార కీర్తనమునందలి శృంగారమునను గూర్చిన చర్చ సమకాలమున జరిగినదనుటకు సాంప్రదాయిక చారిత్రకాధారములు సంవాదించుచున్నవి.

7, చర్చా సారము

7.1. తాళ్ళపాకం చిన్నయ్య-చిన తిరుమలాచార్యుడే.

7.2. అతడే ఉత్సవ పద్ధతికి జీవము పోసి భజన పద్ధతికి మూలపురుషుడైనాడు.

7 3. మంగళగిరిలో సంకీర్తన అరుళప్పాడునకు ఏర్పాటుచేసి కీర్తనల ప్రచారమునకు పాటుపడిన వాడితడే.

7.4. మంగాపురమున కల్యాణ వేంకటేశ్వరాలయమున జీర్ణోద్ధారణము గావించియు తాతగారి (అన్నమయ్య) విగ్రహమునచట ప్రతిష్ఠించియు జయంతుత్సవములను కల్యాణోత్సవములను పర్యవేక్షించి వానికి ప్రచారము గల్పించియు స్వరసహితమైన సంకీర్తన శిలాఫలకములను చెక్కించియు, సంకీర్తన లక్షణము నాంధ్రీకరించియు ఘనత వహించిన చిన తిరుమలాచార్యుడే గాయక సంప్రదాయమున చిరకీర్తి నార్జించుకొన్న 'తాళ్ళపాక చిన్నయ్య'

7.5. తండ్రి తాతలు పోషించిన సమన్వయ మార్గమునే చిన తిరుమలాచార్యుడును పోషించెను. తాళ్ళపాక వారి దృక్పథము సమన్వయ సామరస్య మార్గముల ననుగమించినది.

* * *

బ్రదుకును పసిడి వీణగా పలికించిన విమల గాంధర్వము నాటి ఆ తాళ్ళపాక కవిశేఖరులది. దానిని భద్రపరచిన యోర్మి తిరుమల తిరుపతి దేవస్థానము వారిది. శిలా కుడ్యములందును తామ్ర ఫలకమందును దాగి మూగవోయి యుండిన దాని యాకృతిని విస్పష్టముగా కనుల గట్టించి లయకు దెచ్చిన నేర్మి వేటూరి వారిది ఎడద కరగించి శ్రుతికింపు గూర్చిన పేర్మి రాళ్ళపల్లి వారిది. అంతటను భాసించుచున్న కూర్మి ఆ శ్రీనివాసునిది. నేటి కీరితి శ్రీ వేంకటేశ్వర వరప్రసాద లబ్ధమైన ప్రతిభా విశేషముతో నిట్లు స్వరపూజ కుద్యమించిన కీరితి మంచాళ వారిది. స్వీకరింతము గాక !

విధేయుడు
వేటూరి ఆనందమూర్తి
ఎం. ఎ. పి. హెచ్. డి.
రీడర్, తెలుగుశాఖ, ఉస్మానియా విశ్వవిద్యాలయము.
హైదరాబాద్.

'శ్రీనివాస్'
6/2 RT (New Vijayanagar Colony)
Hyderabad-500457

వాగ్గేయకారులలో అన్నమాచార్యుని స్థానము

తెలుగులో పద్యకవిత్వమునకు నన్నయభట్టారకుడు ఆద్యుడుగా ప్రశస్తిపొందినట్లే పదకవితకును, దానిగానమునకును ఆద్యుడుగా ప్రవర్తిల్లిన అన్నమాచార్యులకు పదకవితా పితామహుడనే ప్రశస్తి లభించినది.

నన్నయభట్టారకునికి ముందు తెలుగులో పద్యకవిత లేదా అని గాని, అన్నమాచార్యులకు ముందు తెలుగులో పద కవిత లేదా అనిగాని అడిగితే ప్రత్యుత్తరము (కవిసామ్రాట్టు విశ్వనాథవారిశైలిలో) ఉండినదియును లేదునుకూడ అని చెప్పవలెను. లేదంటే వారిద్దరు ఆరీతులను స్వకపోలమునుండి కల్పించి పుట్టించినారా అనీ, ఉన్నదంటే, ముందే ఉండినప్పుడు వీరి కాద్యులనే పొగడ్త ఏ విధముగా సమంజసమూ అనీ ప్రశ్నలు పుట్టుట సహజము. ఈ రెండు పద్ధతుల కవితలయందును ఈ యిద్దరి ఆచార్యత్వసిద్ధికి తోడ్పడిన చారిత్రక సామాజిక సాంస్కృతిక పరిస్థితులలో చాల సామ్యమున్నది. ఈ రెండు పద్ధతులకును నడుమ తమలో తమకు చాల ప్రసిద్ధమైన వైరభావమూ, పద్యకవులకును పద్యకవితాభిమానులకను పద కవితపై కొంత ఈసడింపును కూడ సామాజిక పరిణామముతో సంభవించినవేను. ఈ పరిణామములో భాషాసాహిత్య పరిణామ పరిశీలకుల పౌర్వాపర్యవిచక్షణలో ఏ భాషలోనైనా పదకవితయే ముందు పుట్టుననియు, పద్యకవిత దానికి తరువాతి తోబుట్టువనియు సిద్ధాంతీకరించిన వాస్తవము.

పదకవిత రాగముతో కూడినపాట. ఇందులో మొదటి దశలో చాలభాషలలో రాగాన్వితమైన గద్యమే తొలిపాట. తల్లి బిడ్డని ముద్దాడేటప్పుడు.

నా బంగారు కొండేడీ
నా వరాల పేరేడీ
నా మొహిరీల దండేడీ
నా పచ్చపూసల కుచ్చేడీ
నా అప్పుడు గాచిన వెన్నేదీ—ఇత్యాదిగా ముద్దులొలికే

గద్యఖండాలలో తల్లి రాగంతో కూడిన పాట (పదం) పుట్టుతోంది. ఇందులో లయ పాము మెలికలలాగ సాగును. అస్పష్టంగా ఆత్మీయుల కోసం శోకించేవారు, వారిగుణగణాలను వర్ణిస్తూ రాగాలుతీస్తూ, పద్యగణాలకు దొరకని గద్యఖండాలలో వాపోవడం గ్రామాలలో విని ఉంటాము. ఆ వాపోతలలోకూడా పాట (పదం) పుట్టుతోంది. ఇట్టి పదాలలోకూడా లయ్య అస్పష్టము రాగం ఉత్కటంగా ఉంటుంది.

పదకవితలో తొలిదశ అంతర్లీనమయిన లయతోగాని, లయ లేకుండాగాని పాడుకొనే గద్యప్రబంధం. ఇక్కడ ప్రబంధం అనే పదము తెలుగు సాహిత్య చరిత్రలోని వర్ణనలతోకూడిన పద్యకావ్యమని కాక, సంగీత శాస్త్రజ్ఞులు సంగీత చారిత్రకులు నిర్వచించు పాడుకొనుట కనువయిన సాహిత్యబంధముగా తెలిసికోవలెను. సంగీత ప్రబంధములను గూర్చి చెప్పిన లక్షణ గ్రంథములన్నీ దాదాపు సంస్కృతములోనే ఉండినవి. వాటి అన్నిటిలోను భరతుని నాట్య శాస్త్రము మొట్టమొదటిది. నాట్యశాస్త్రము ప్రధానముగా నాటకములను, (రూపకములను) రంగస్థలమును, నృత్యమును అభినయమును గురించి విపులముగా వివరించి ఒకటి రెండధ్యాయ ములు సంగీతమునుగూర్చి చెప్పినది. ప్రబంధాధ్యాయములో గద్యప్రబంధ ప్రశంస కలదు. చూర్ణము లేక గద్యము :—

"వృత్తబద్ధము కానిదియు అక్షరసంఖ్యా నియమముకాని, గురులఘు నివేశనియమము కాని లేనిదియు అర్థాపేక్షగల (రసములను అభివ్యక్తముచేసెడి) అక్షరములకూర్పు కలిగినదియును చూర్ణపద" మనబడును. అన్నమాచార్యులకు రెండువందలేండ్లకుముందు సింహాచలమున వెలసిన భక్తయోగి కృష్ణమాచార్యుడు ఈ చూర్ణపద లక్షణము ననుసరించే సింహగిరి నరహరి వచనములను సింహాచలస్వామి కంకితముగా రచించినాడు. ఈయన పాల్కురికి సోమనాథునికి సమకాలికుడు.

పదకవితలో మలిదశ లయాత్మకమై రాగబంధముతో కూడిన గేయము. ఇదికూడ పద్యకవితకంటె ముందరిదశయే! ఎందుకంటే పదకవితలోని భాషాబంధమునకు పాండిత్యమూ వ్యుత్పన్నతా ఆవశ్యకముకాదు. సామాన్య మానవుని సహజావేశమున పుట్టినది పదకవిత. సాహిత్య పరిణామములో ఛందః పరిపక్వము, అక్షరములలెక్క గణనకువచ్చిన దశలో పద్య కవిత బయలుదేరుతుంది. ద్విపదభారతమునకు తాము వ్రాసిన పీఠికలో శ్రీ పింగళి గురుపాదు లేమన్నారో చదవండి :

"ఏ వాఙ్మయములోనైనను ఈ పదకవిత్వమే పద్యకవిత్వము కంటె ముందుపుట్టి పెరుగును. కాని ఛందోవ్యాకరణాదినియమనిష్కర్షతయు, శైలీప్రౌఢియు, ఇతివృత్తో దారతయు, విజ్ఞానాధాయకతయులోనగు నితర కవితా మహాంగముల సంతరించుకొని, నాగరకమై పద్యకవిత్వము ప్రౌఢసాహిత్యమను పేర విద్వల్లోకమున స్థిరప్రతిష్ఠ సంపాదించు కొనును. పదకవిత్వము ఎంత నిసర్గమధురమయినను నిరాడంబరమయినను, ప్రౌఢవాఙ్మయమున స్థానమాసింపక, గాలిలోనేపుట్టి, గాలిలోనే సంచరించుచు పుట్టుకదార్ఢ్యమువలన కొంతకాలము సజీవమైయుండును. ఇదియే మనలో శుద్ధదేశికవిత్వ మనిపించుకొన్నశాఖ. దీనికిని సారస్వత ప్రతిష్ఠ సంపాదించి స్థిరత్వము నెలకొల్పుటకై పలు విధముల పాటుపడిన సంస్కర్తలే ద్విపద కావ్యకర్తలు.

... ... ఈ వాఙ్మయమునకు మూలపురుషుడు పాల్కురికి సోమనాథుడు. పద్యకావ్య పథము దిద్ది తీర్చుటలో నన్నయ యెట్టి ప్రథమాచార్యుడో ద్విపదకావ్యపథమును దిద్ది తీర్చుటలో సోమనాథు డట్టి యాచార్యుడు"

భాషాసారస్వతములు - దేశియను వ్యాసమున శ్రీ కోరాడ రామకృష్ణయ్యగారు "(సోమనాథాది) శివకవులు...... అవలంబించిన పద్ధతులు, వ్రాసిన వ్రాతలు పూర్వమునుండియు వచ్చుచుండిన ప్రాచీనాంధ్ర కవితారీతులను సంప్రదాయములనే కొంతవరకైన సూచించుచున్న వనక తప్పదు, ... సోమనాథుని రచనలనుబట్టి...... పురాణ కవితా మార్గమునుగాక సర్వసామాన్యమగు జానుదెనుగున దేశీయమగు ద్విపద కవితారచన ననుసరించిన వాడగుట చేతను నాతనిచే పేర్కొనబడిన కవితారీతులు కావ్యభేదములు మున్నగునవి నన్నయ్య కవితా పద్ధతికంటె ప్రాచీనములును భిన్నములునగు పురాతనాంధ్రదేశ కవితారీతులే యని మనము తలవవచ్చును."

పాల్కురికి సోమన తన పండితారాధ్య చరిత్రమున పండితారాధ్యుడు — పంచగద్దెలు' బసవగీతలు, శంకరగీతభాస్వత్ప్రదావళి, ఆనందగీతములు మున్నగు గీత రచనలతో శివుని స్తుతించెనని వ్రాసెను పాల్కురికి సోముడే బసవేశ్వరునిమీద నాలుగైదు రకములు గద్యలను రచించెను. ఇవి యన్నీ తాళగంధులు. అంటే కృష్ణమాచార్యుని గద్యలవలె చూర్ణములు కావన్నమాట.

పండితారాధ్యుడు వెలనాటి చోడు డనురాజు పిలుపున ఒక బౌద్ధగురువుతో వివాదమునకై రాజసభకు పోవునప్పుడతనివెంట శిష్యులూ భక్తులూ

> "పదములు తుమ్మెద పదములు ప్రభాత
> పదములు, శంకరపదముల్, నివాళి
> పదయులు, వెన్నెలపదములు, సంజ
> వర్ణన, మరిగణవర్ణన పదములు
> పాడుచు, నాడుచు" పోయిరట.

అంతేకాక, శ్రీశైలమున శివరాత్రికి మల్లికార్జున భక్తులు అరువత్తుమూవురు నాయనార్మరుల (శివభక్తుల) చరితములను 'ఏలలు' వెట్టుచు పాడిరట. ఇంకను యక్షవిద్యాధరాదుల వేషములు ధరించి బహురూపముల నాడేవారు. అట్టి పాటలతో కూడిన ఆటలే యక్షగానములైనవి. "ఇందలి (యక్షగానములందలి) దేశీయచ్ఛందో రచనా భేదము లనేకము లిప్పటికిని పామర జనులు, ముసలమ్మలు పాడుకొను పాటలలో నిలిచియుండుటచే నివి ప్రాఙ్నన్నపార్య యుగము నుండియు మనకు సంక్రమించిన దేశీయాంధ్ర కవితావైభవమే యని గ్రహింపవలసియున్నది. ఈ పదములు, పాటలు, గీతములు, మొదలగునవే ఆంధ్రభాషాసారస్వత మహావృక్షమునకు తల్లి వేళ్ళు!"

[కోరాడ]

అంతేకాక సోమనాథుడు కోలాటపు పాటలు, చాగుభళాలు, చప్పట్లుపెట్టి గునిసియాడు గొబ్బిపాటలు, 'జోసరచు' నప్పుడు పాడు జోలపాటలు ఇటువంటి పాటలను, వీధినాటకములు, బహురూపములు మున్నగు ఆటపాటలను వర్ణించడమే కాక సోమన తన కాలమునాటి ఆంధ్రదేశమున ప్రవర్తిల్లిన సంగీత శాస్త్రమునకు సంబంధించిన రాగములు శ్రుతులు, ఠాయములు, సాళగతాళగతులు, అళతులు మున్నగు దేశిసంగీత రీతులను వివరించినాడు.

సోమనాథున కించుక పూర్వుడైన నన్నిచోడుడు పేర్కొన్న దేశిగేయాలలో అంకమాలికలు, గౌడుగీతములు, దంపుడుపాటలు, ఊయలపాటలు, అళతులు ముఖ్యమైనవి.

దేశి కవితా మార్గదర్శులైన సోమనాథ నన్నెచోడుల నాటి దేశియ గేయసంపదను స్మరించిన వెనుక ఆదికవియై చాళుక్య చక్రవర్తి యానతి చొప్పున ఆంధ్రావళి మోదముం బొరయ భారతామ్నాయమును మన కందించిన నన్నయ భట్టారకునకు ఈ దేశియగేయ భాండారముపై ఎట్టి యాదరముండెనో తెలిసికొనుట అప్రస్తుతముకాదు. నన్నయకు ముందు చాళుక్యరాజుల శాసనములలో లభించిన సాక్ష్యమునుబట్టి 5వ శతాబ్ద శాసనమున ద్విపదయు, తరువోజయు, ఆరవశతాబ్ద శాసనమున ద్విరదగతిరగడ, 9వ శతాబ్దమున సీసపద్యము, ఆ వెంటనే యుద్ధమల్లుని శాసనమున మధ్యాక్కర – ఇవియన్నీ జాతీయములైన దేశి తెలుగు గేయచ్ఛందములే అని స్పష్టపడినది. నన్నయ భట్టారకుడు తనకాలమున రాజాస్థానము లందును పండిత పరిషత్తులందును గల సంస్కృత భాషాప్రాభవమును బట్టి తన భారతాంధ్రీ కరణమున గల సంస్కృత వృత్తములను శార్దూల మత్తేభ చంపకోత్పల మాలాదికములను తెలుగు పద్యములుగా అవతరింపజేసియు, సీసములను, తేటగీతి, అటవెలదులను, తరువోజలను అక్కరలను కందములను సందర్భానుసారముగా సంస్కృతచ్ఛందో రూపాలతోపాటు పడుగు పేకగా ప్రయోగించినాడు. ఈ తెలుగు దేశిచ్ఛందములన్నీ కూడా గేయములుగా పాడదగినవే అవిన్నీ, వాటికి నన్నయ భట్టారకుడు పద్యగౌరమునిచ్చి పండిత పరిషత్తులలో వాటికి స్థానము కల్పించి వాటి గేయత్వములోని సహజ లయను కొంతవరకు పరిమితము చేసినాడు. కర్ణాటకదేశమున నేటికిని సాగుచుండు గమక సంప్రదాయ కావ్యగానములు. మన దేశములోని పౌరాణిక సంప్రదాయకావ్య గానములు ఆనాటినుండి అనూచానముగా వస్తూండినవే కావడంచేత తెలుగు పద్యమునకు రాగయుక్తముగా పాడే సంప్రదాయం ఏర్పడింది. అయితే చాళుక్య రాజసభలో మంత్రి పురోహిత పండిత పౌరాణికులతోపాటు ప్రథమ పంక్తిలోగాక, వైణికగాయకులకు నర్తకులకు వంది మాగధులతో పాటును నటవిటాదులతోపాటును ఐదారుశ్రేణుల కవతలనే గౌరవస్థానము. పద్యకవితతో పోల్చినపుడు గేయకవిత గౌరవం కూడా ఆనాడు అంతమాత్రమే. ఈ విషయము నేనొక సభలో చెప్పినపుడు శ్రోతలలోనుండి ఆరుద్రగారు రాజరాజనరేంద్రుడు చెల్లవ్వ అనే గాయక నర్తకీ మణిని గౌరవించి యిచ్చిన దానశాసన మున్నట్లు చెప్పినారు. అయినా ఆమెకు నన్నయాదులతో ముందరి ఏక పంక్తి లేదనీ, నన్నయాదులను దర్శించినప్పటి మడి వేషముతో కాక రాజామెను వేరు శృంగారవేషముతో కలిసికొనియుండుననీ చెప్పినాను.

కాకతీయుల పాలనాకాలంలోను, రెడ్డిరాజుల పాలనాకాలంలోను ద్విపదకావ్యముల రూపమున దేశికవితోద్యమముతోపాటు దేశి సంగీత నృత్యరీతుల పునరుజ్జీవమునకు దోహదము జరిగినది. జాయపసేనాని గణపతిదేవుని కొలువులో గజసైన్యాధ్యక్షుడయ్యు నృత్తరత్నావళి, గీత రత్నావళి గ్రంథాలను సంస్కృతములో వ్రాసినను వానిలో దేశినృత్య సంగీతములకే విపులముగ లక్షణము చెప్పినాడు. ఆ తరువాత రెడ్డిరాజులలో కుమారగిరి, పెదకోమటి వేముడు, వెలమరాజులలో సర్వజ్ఞ సింగమనీడు ఆ దోహదమును తమలక్షణ గ్రంథములద్వారాను, భరత, శార్ఙ్గదేవుల ప్రాచీన లక్షణ గ్రంథాలకు వ్యాఖ్యానములద్వారాను ఇతోధికము చేసినారు.

క్రీ.శ॥ 5, 6 శతాబ్దులవరకు రాజాదరము, ప్రజాదరమునుపొందిన జైనబౌద్ధములు, కొన్ని నైతిక దౌర్బల్యములకు లోనయి ఆచార్యత్రయము (శంకర రామానుజ మధ్వాచార్యులు) వల్లభాచార్యులు మున్నగువారివల్ల శైవవైష్ణవ (ద్వైతాద్వైత) ప్రాదుర్భావరూపేణ వైదికోపనిషద్రూపమైన సనాతనధర్మము తిరిగి పాదుకొన నారంభించినది. ప్రాచీన దేవాలయముల పునరుద్ధరణము, నూతన దేవాలయ నిర్మాణములు కొనసాగినవి. రాజపోషణము, ప్రజల భక్తి శ్రద్ధలను చూరకొన్న ప్రసిద్ధక్షేత్రములలో శ్రీశైలము, దక్షారామము మున్నగు పంచారామ శైవక్షేత్రములు, తిరుపతి, మంగళగిరి, అహోబిలము, సింహాచలము, శ్రీకూర్మము మున్నగు వైష్ణవక్షేత్రములు శివ విష్ణు భక్తితత్వసిద్ధాంతముల ప్రచారమునకు పట్టుగొమ్మలయినవి.

ఈ యుగములో భారతదేశమును ముంచెత్తిన భక్తిప్రవాహపు మొదటితల్లి ద్రావిడ దేశమందలి ఆళ్వారులను వైష్ణవభక్తులయు, నాయన్మారులను శివభక్తులయు భక్తిగీతములద్వారా ప్రసరించినది. మద్రాసులోని మైలాపురమునందు కపాలీశ్వరుని కోవెలలో ఏటేటా జరుగు అరవత్తుమూవరతిరుణాళ్లు పాల్కురికి సోమన బసవపురాణమున చెప్పిన అరువదిమూవురు శివ భక్తులను గూర్చినదే. నమ్మాళ్వార్, పెరియాళ్వార్, తొండరడిప్పొడియాళ్వారు గోదాదేవి లేక ఆండాళ్ అను పన్నిద్దరాళ్వారుల వైష్ణవభక్తి ప్రవాహము రామానుజాచార్యుల చక్రాంకిత దిగ్విజయ యాత్రతోసహా మన ఆంధ్రదేశమునుకూడ ముంచెత్తినది. సింహగిరి నరహరి వచనములను పాడిన కృష్ణమాచార్యులు యతిరాజ రామానుజులకు ఇంచుమించు సమకాలికుడైన లేదా ఆప్రభావమునకు ఒకటి ఇన్నూరేండ్ల లోపున లోనయిన వాడిని సూచించు ఐతిహ్యము లుండినవి. ఆచార్యత్రయము తమ భక్తితత్త్వ ప్రచారమును ప్రధానముగా తమ సంస్కృత రచనల ద్వారాను, పైగా ద్రావిడప్రబంధముల (నాలాయిరం) ద్వారాను సాగించిరి.

పశ్చిమ చాళుక్యరాజులలో సోమేశ్వరుడు మున్నగువారు రాజకుమారుల విద్యా పరిణతికొరకు వ్రాసిన సంస్కృతగ్రంథాలలో, ఏలలు, ధవళములు, చర్చరులు (జాజరులు) చిందులు, ఏకతాళములు, శరభలీలలు మొదలగు దేశిరచనలను గూర్చి చెప్పినారు. అయితే వీర మాహేశ్వరులయిన బసవేశ్వరుడు, అక్కమహాదేవి, లోకసంగ్రహమునకు చెప్పి[illegible] భక్తి పారవశ్యముతో భగవంతునియెడల సతిపతిభావముతో చెప్పినవి అయిన వ[illegible]లు [illegible] ప్రచారముతోపాటు ఆంధ్రదేశభక్తకవులనుగూడ ప్రభావితము చేసినవి కన్నడ [illegible]యకారులలో

శివగేయ తత్పరుడైన నిజగుణ శివయోగి, మధ్వయోగియైన శ్రీపాదరాయలు మన అన్నమా చార్యులకు కించిత్పూర్వులు.

రాధాకృష్ణ ప్రేమతత్త్వమును సంగీత నృత్యముల కవలంబనీయమైన సంపూర్ణ గేయకావ్యముగా రచించి, పూరీజగన్నాథ దేవాలయము, శ్రీకూర్మవిష్ణ్వాలయములు కేంద్రములుగా ఉత్కల వంగ మిథిలదేశములనేకాక. దక్షిణమున ఆంధ్రమునుండి కేరళరాజ్యము వరకు ప్రభావితము చేసిన భక్తయోగి, నాయికానాయక భావవివిధానుభవముల అతిరమ్యచిత్రణకు అత్యంత ప్రామాణికుడుగా అలంకారికులచే మెప్పుగొన్న సంస్కృతకవి జయదేవుడు నన్నయ భట్టారకునకు ఇంచుమించు సమకాలికుడు. భాగవతపురాణమందలి కృష్ణగోపీ ప్రణయతత్త్వ ప్రచారము రామానుజాచార్యులతోగాని, కొంచమటో ఇటోగాని, తొలుత ఆంధ్రదేశీయుడే అయిన వల్లభాచార్యునిద్వారా ఉత్తరభారత దేశమును ప్రభావితముచేసి, మధుర, బృందావన, ద్వారకలకు పుణ్యక్షేత్రములుగా ప్రాముఖ్యమిచ్చినది. వ్రజభాషలో (హిందీ) కృష్ణభక్తి యాలంబనముగా కొన్నివందల కీర్తనములు రచించి, తన గేయములను గానము చేయునపుడు బాలకృష్ణుని దివ్యసుందర విగ్రహము నర్తించుచుండినట్లు ప్రసిద్ధిని పొందిన మహాభక్తుడు సూర్‌దాసునకు దీక్షనిచ్చిన గురువు వల్లభాచార్యులే ! ఈయన ప్రాయశః అన్నమాచార్యులకు అధమము ఏబది ఏండ్లు అద్యతనుడే ! జన్మతః ఆంధ్రదేశీయుడైన వల్లభాచార్యుడు ఉత్తరాదని అందును గుజరాతులో ఆచార్యపీఠము స్థాపించినాడు. ఈనాటికి ఈ పీఠమునకు చెందిన గురువులు తెలుగుదేశము నుండియే వధువుల నేరికొందురు. వారికి వివాహము వర్జితము కాదు. లీలాశుకుడుగాను బిల్వమంగళుడుగాను (ఆంధ్రదేశమున చింతామణి వేశ్యనుగూర్చిన నాటకములో) ప్రఖ్యాతుడైన భక్తయోగి కూడ ఉత్కల మహారాష్ట్రములను ఆంధ్ర కర్నాటకములను దక్షిణమున కేరళవరకును ఈ భక్తుడు మా దేశీయుడే అనిపించునంతటి మహిమాన్వితుడైనవాడు, ఆయన శ్లోకమొకటి :

యం శైవాస్సముపాసతే శివ ఇతి బ్రహ్మేతి వేదాంతినో
బౌద్ధాబుద్ధ ఇతి ప్రమాణపటవః కర్తేతి నైయాయికాః !
అర్హన్నిత్యథ జైనశాసనరతాః కర్మేతి మీమాంసకాః
సోఽయం నో విదధాతు వాంఛితఫలం శ్రీదేవకీనందనః ॥

క్రీస్తుశకాదిలోనో కించిత్పూర్వమో ప్రతిష్ఠాపన పొంది. ద్రావిడ దేశపు తొల్కాప్పియం, సంగమకాలకవుల స్తుతులనుపొంది పొయిగైయాళ్వారుచేతను, పేయాళ్వారు చేతను హరిహరమూర్తిగను, కొందరితర భక్తులచేత ఇళంగుమరగన్‌గాను కీర్తితుడై, విశిష్టా ద్వైతాచార్యుడైన రామానుజాచార్యులచేత శ్రీమహావిష్ణు ప్రతిమూర్తిగా ప్రకటితుడైన తిరుమల శ్రీనివాసు వేంకటేశ్వరుడుపై బిల్వమంగళసంస్తుతికి నాటినుండి నేటివరకును అక్షరాలా సాక్షీభూతుడు.

నారాయణసూరి అక్కమాంబలకు ఆ దేవుని వరప్రసాదమున జన్మించిన మన అన్నమయ్య కూడా తన పదునారవయేట తిరుమలను చేరుకొని స్వామికి సంకీర్తనల ద్వారా కైంకర్యముచేయ నారంభించిన తొలిదశలో చెప్పిన ఒక సంకీర్తనయందు ఇట్టి సంభావనమే కన్పించును.

ఎంతమాత్రమున నెవ్వరుదలిచిన నంతమాత్రమే నీవు
అంతరాంతరములెంచే చూడ పిండంతె నిప్పటియన్నట్లు ॥
కొలుతురు మిముపైష్ణవులు కూరిమితో విష్ణుండని
పలుకుదురు మిము వేదాంతులు పరబ్రహ్మమనుచు ॥
తలతురు మిము శైవులు తగిన భక్తులను శివుడనుచు
అలరి పొగడుదురు కాపాలికులాది భైరవుడనుచు ॥
సరినెన్నుదురు శాక్తేయులు శక్తిరూపు నీవనుచు
దరిసెనముల మిము నానా విధులను తలపులకొలదుల భరింతురు
శ్రీ వేంకటాపతి నీవైతే చేకొనిఉన్న దైవమని
ఈవలనే నీ శరణనియెద నిదియే పరతత్వముకు ॥

అన్నమాచార్యులకు సంస్కృతాంధ్రములలో పండితుడైన తండ్రి నారాయణసూరి నుండి ఉభయభాషలలోను తగినంత వాల్లభ్యము లభించెనని ఆయన రచించిన తొలి సంకీర్తనములే చాటగలవు. సంస్కృతములోనను, ఆంధ్రములోనను కావ్యములు ధారాళముగా చెప్పగల శక్తి కూడ ఆ వరప్రసాదికి కలిగినట్లు ఆయన కర్తృత్వమున వెలువడిన శతకములు-ఇత్యాది గ్రంథములనుబట్టి స్పష్టము. ఆయన సంకీర్తన రచనములే తన జీవితక్రియాకలాపముగా స్వీకరించుటకు పనిచేసిన కారణములను ఉద్బోధకములను తెలియవలెనంటే అతడు షోడశవర్ష వర్ధమానుడగుచుండునాటి సాహిత్యసంగీత వ్యాసంగములెట్టివో పరిశీలింపదగును.

ఆ నాటికి సంగమరాజులలో ఇమ్మడి దేవరాయల ఆస్థానము సంస్కృతాంధ్ర కర్నాటక ద్రావిడ కవిపండితులతోడను రాయబయకారులతోడను పాండిత్యస్పర్ధలతోను ప్రఖ్యాతమైయుండెను. రెడ్డిరాజుల విద్యాధికారియైన శ్రీనాథకవిరాజు కవితాపాండిత్య ప్రదర్శనముచేసి, అరుణగిరినాథడిండిముడను దాక్షిణాత్యసంస్కృత పండితునోడించి, కవిసార్వభౌమబిరుదమును, దీనారటంకాల కనకాభిషేకమును పొందినది అన్నమయ్య పదునారేండ్ల వయసుననుండగా! అంతకు ఒక దశాబ్దము ముందు జరిగిన గాథగా చెప్పుకొనదగినది. రాయబకారుడును, శార్ఙ్గదేవుని సంగీతరత్నాకరమునకు కళానిధియను వ్యాఖ్యానము రచించిన చతురకల్లినాథపండితుడు ఇమ్మడి దేవరాయని ఆస్థానవిద్వాంసుడే రాజసభలలో సంగీతవిద్యా ప్రదర్శనములలో రసహీనములు, రాజస్తుతులు అర్థహీనములైన తేనకపాటకములతో (తరానా తిల్లానాలవలె) కూడిన ధ్రువపదగానములలో (నేటి రాగం తానం పల్లవి వంటివి)

స్పర్ధలు జరుగుచుండెడివి. లక్షణగ్రంథములు సంస్కృతములోనే రచించిరి. వాటి లక్ష్యములు సంస్కృతభాషలో ఉండినవే గౌరవబహుమానపాత్రములు. తత్సమకాలికుడైన రాచకొండ వెలమరాజు సర్వజ్ఞసింగమనీడు రసార్ణవసుధాకరమను అలంకారగ్రంథమును శార్ఙ్గదేవుని సంగీత రత్నాకరమునకు సుధానిధియను వ్యాఖ్యానమును రత్నపాంచాలికయను నాటకమును సంస్కృతముననే రచించెను. శ్రీనాథుడారాజు సన్మానమునుకూడ పొందినవాడు. చాటువులలో ద్విపదకవితను ఒకచోట దూషించిన శ్రీనాథుడే రాజపోషణ కోల్పోయిన వెనుక పల్నాటి వీరచరిత ద్విపదలో వ్రాసి దేశీనాయకులకు గురువైనాడు. రెడ్డిరాజులుగాని, వెలమరాజులు గాని, విజయనగరరాజులుగాని వసంతోత్సవములు జరుపుచుండినట్లు వారి కంకితములైన ప్రబంధములలో మనకు కనబడును. వాటిలో పేరణి. గొండ్లి, కోలాటము, గొబ్బి, చిందువంటి దేశినృత్యగానములు ప్రదర్శితములయ్యేవి.

దైవక్షేత్రములలో బ్రహ్మోత్సవములు, వసంతోత్సవముల వంటివి, నిత్యోత్సవములు జరుగుట ఆనాడు నిత్యకృత్యముగానుండెను.

రాజాస్థానము లాధారముగా రాజనర్తకులు, దేవాలయములనంటిపెట్టుకొని దేవదాసీ నర్తకులు అక్కడా ఇక్కడా ఆయా ఉత్సవాలలో రాజులకు, పండితులకు ఆదరపాత్రము లయిన సంస్కృత రచనలతో రాజాస్థానములందును, ఊరును పేరునులేని దేశికవుల గేయ రచనలను దేవోత్సవాలందును, జాతరలందును ప్రదర్శించేవారు. రాజాస్థానములందలి రచనలలో అందరకు అర్థముకాని సంస్కృతమో లేదా, ఏ ఇతివృత్తమును లేక రాజస్తుతి బిరుదముతోకూడిన సలాము, పరాకుశబ్దములవంటి ధేంకీ, ఝంకొబడ, ప్రబంధములు ప్రదర్శించెడివారు. రాజనర్తకులను దేవదాసీలను వదలివేసి, తమ నటబృందము నిస్త్రీకముగా నుండవలెననియు, స్త్రీపాత్రములనుకూడ పురుషులే ధరింపవలెననియు నిర్దేశించి, యక్షగానముల ద్వారా శృంగార, భక్తిరసముల పోషించు ప్రదర్శనములద్వారా కృష్ణభక్తి ప్రచారము చేసిన వారిలో కూచిపూడివారి గురువైన సిద్ధేంద్రయోగియు, ఆయనకు గురువుకాని, శిష్యుడుగాని లేదా ఆయనతో అనన్యుడుగాని అయి ఉండునని నేను ఊహించిన కృష్ణ లీలాతరంగిణీ సంస్కృత యక్షగానకర్త శ్రీ శివనారాయణతీర్థులూ, ఆయన దక్షిణమున తంజావూరుకు వలసపోయిన వెనుక ఆయన మార్గమునే అనుసరించి తెలుగు యక్షగానములు రచించి ప్రదర్శించుచు నేటికిని వారసులనుగన్న మేలటూరి భాగవతులును అతి ముఖ్యులని చెప్పవలెను.

అమేయమూ అపూర్వమూ అయిన సర్జనశక్తీ, కళాశిల్పదృష్టీ, రసభావస్పందన కలిగిన మన అన్నమయ్య తల్లి ఉగ్గుపెట్టిననాడు బాలకునిగా తన్నలరించిన దేశిపాటలలోను తాళ్ళపాక, ఊరుటూరు, మండెముపల్లి మున్నగు గ్రామములలోని జాతరలలో పల్లెటూరి జనము ప్రదర్శించు బయలాటలలోను యక్షగానములలోను తాను విన్న దేశిగేయరీతులలోను ఎంతయో కొలలేని తీపి తోచినది. ఆ తీపి అక్షరబద్ధము చేయుటకే తాను వరప్రసాదియై జన్మించినట్లు చిన్ననాడే తనకే తెలియని ఒక ఆవేశము పూనియుండును. ఆ విధముగా తాను తన చుట్టూ

వినబడుచుండెడి రాగములలో తాళగతులలో ఆ దేశిగేయ రీతులలో పాటలను కూనిరాగములలో పాడుకొనమొదలిడినాడు. తల్లిదండ్రులును, అన్నవదినెలును తనకు పెత్తాయించిన ఇంటిపనులు పొలముపనులు ఆ కూనిరాగములకు ప్రతిబంధకములుగా ఉండేవి ఎందుకని? అవి వట్టి కూనిరాగములు కావు తమ ఇలవేలుపైన వేంకటేశ్వరునిపై (త్యాగయ్యకు వలెనే) తల్లిపూజా మందిర సన్నివేశములలోనే తనలో అంకురారోపణ జరిగిన భక్తి బీజములు నానాటికి దోహదము చెందినవి. ఒకనాడు ఇంటివారి పశువులను వదలిపెట్టి తిరుపతి కొండకు ఆయనను అశరీర శక్తివలె లాగుకొనిపోయినది. సెలయేరుగా ప్రారంభించిన సంకీర్తన రచన నదియై, మహా నదియై, వెల్లువత్తు విస్తృత జలపాతముగా వర్ధిల్లినది ఆయనను సంకీర్తన పితామహునిగా చేసినది.

ఇట్టి సంకీర్తనములు కోవెల తోటలోను, రాజు కొలువులోను ఇదివరకు ఎవ్వరూ పాడలేదు. ఇవి దేశీయులైన ప్రజల మాతృభాషలోనివి. పరసలలోను, తిరునాళ్ళలోను, వినబడే పాటలలో కనబడే శిల్పలోపముగాని, భాషా దౌర్బల్యముగాని చౌకబారుతనముగాని వీనిలో లేదు. ఇవి పల్లీజనమునకును, పట్టణవాసులకునుకూడా, కోవెల త్తైర్థికులకూ, రాజసభాసదులకు కూడ పండితపామరుల కిరువురకును తమ సొంత కాణాచియనే భావమును కలిగించి మెప్పు పొందవలెనంటే వీటికొక లక్షణము తయారుచేయవలెను. పండితులౌనని తలల నూపుటకును, తదితరులు ఆ విధమైన కళాసృష్టి ననుసరించుటకును లక్షణమును చేయవలెను. అది భరతుడు మొదలుకొని, మతంగుడు మున్నగు ఆయా యుగముల సంగీతలక్షణ కర్తలు పాట లేక పదము లేక గీతి ఏల అనుచానికి ఏ విధముగా లక్షణము చెప్పిరో అదే విధమున చెప్పవలెను. సంస్కృతముననైన, ప్రాకృతముననైన, దేశభాషనైన పదము రచింపవచ్చునని దానికి రాజాస్థానములలో సాహిత్య గౌరవమూ సంగీత సభామర్యాదా, ఆలయములలో, తిరునాళ్ళలో దైవపూజార్హతా సంకీర్తన ప్రశస్తి అప్పుడుగాని లభింపదు - అనితోచి అన్నమాచార్యుడు సంస్కృతమున సంకీర్తన లక్షణము రచించెను. ఇప్పుడు మనకు ఈ గ్రంథము లభింపకపోయినను ఆయన మనుమడు చినతిరుమలయ్య చేసిన ఆంధ్రీకరణముద్వారా ఆయన చెప్పినదంతయు మనకు దొరుకుచున్నది.

సాహిత్యపరులయిన ఛందో గ్రంథకర్తలు లక్షణము చెప్పిన రగడలు, ద్విపదలు, షట్పదులువంటి దేశి చ్ఛందోరీతులలోని మాత్రాగణముల లెక్కలతో కూర్పుతో అన్నమయ్య గేయముల ఛందో విశిష్టతను కొలవ యత్నించి లాభములేదు. తన నాటికి ప్రచారములో నుండిన (పామరజన వ్యవహారములోని) గేయ రీతులను, సాహిత్యపరుల ఛందోరీతులను మించి పోయిసాగినది — ఆయన గేయ ఫణితుల సృష్టి. పంక్తియంతయు అక్షరములతో నిండిన రగడల కంటె - అన్నమయ్య గేయములలోని గానానుకూలతయు శబ్దగుచ్ఛముల నడుమ రాగానుకూల

నాట్యశాలలో దేశిపద్ధతిని గానముచేసే 'మొగవరి' అను ఏకధాతు ప్రబంధమును గురించి అన్నమయ్య సంకీర్తన లక్షణమున చెప్పినాడు. పాటలో రెండు పంక్తులో నాలుగో ఎనిమిదో పంక్తుల సాహిత్యముండి, ఆ ఒక్కొక్క పంక్తినీ ఒకే రాగవరుసలో పాడే గేయం ఏకధాతు ప్రబంధం. అటులే ద్విధాతు ప్రబంధం రెండు పంక్తుల సాహిత్యంలో ఒక పంక్తిలో రాగం ఆరోహిగా సాగితే రెండో పంక్తిలో అవరోహిగా పూర్తి అవుతుంది. త్రిధాతు ప్రబంధములోని పల్లవిలోని ఒక విన్యాసముతోసాగి అనుపల్లవికి తద్భిన్నముగాను, చరణము అను మరి రెండు పంక్తుల సాహిత్యమునకు రాగవరుస ఆ రెండు విన్యాసముల కలగలుపుగాసాగి పల్లవితో తిరిగి తిరిగి ముగింప వీలుగానుండును. ధాతువులు-రాగవిన్యాస విభాగములు మూడే అయినను మాతు నిర్మాణములో చరణములుగా సాగునవి రెండు పంక్తుల విభాగములుగా గాని, నాలుగు పంక్తుల విభాగములుగాగాని సాగుట సామాన్యము.

సంకీర్తన లక్షణములో అన్నమయ్య తెలుగు దేశిగేయముల వివిధ రీతులను గూర్చి చెప్పుచు (చినతిరుమలయ్య అనువాదమున)

> "సరగున్ వృత్తము జాతియంతయు చతుష్పాదద్విపాదాకృతిన్
> వరసంకీర్తనముల్ తదాకృతులనే వర్తించు మానంబుతో
> దరువుల్, జక్కులరేకు, తేలలును, నిద్దంబైన గొబ్బిళ్ళు, భా
> సుర వాక్యంబులు, చందమామ పదముల్ శోభిల్లునందంబులై"

అని వ్రాసినాడు.

అంటే ఉత్సాహ, సుగంధి, మత్తకోకిల, పంచచామరము, కవిరాజ విరాజితము, క్రౌంచపదమువంటి గేయశుద్ధిగల లయాత్మక సంస్కృత వృత్తములును, కందములవంటి జాతిచ్ఛందస్సులూ సంకీర్తనముల కుపయోగ్యములనియు, అవికాక దేశితెలుగు గేయరీతులలో దరువులు, జక్కులరేకులు, ఏలలూ, గొబ్బిళ్ళూ, చందమామ పదములు మున్నగువానిని యక్షగానములలో ప్రయోగింపదగుననియు చెప్పినాడు. వీటికి రెండేసి పాదములుండవలెనని తరువాతి పద్యము చెప్పెను ;

> దరువు వ్యాకంబు, అర్ధచంద్రిక పదంబు
> ఏలపాటయు గొబ్బిళ్ళు నింపులైన
> చందమామ పదంబులు జగతి పాద
> యుగళముగ బహుజన సంప్రయుక్తి బరగు !

ఆ తరువాత ఈ గేయములలో ప్రయోగింపదగిన భాషను గురించి

పురుషోక్తి సంస్కృతంబును
తరుణీవాక్యమున ప్రాకృతము నీచవధూ
పరిభాష నితరభాషలు
పరగినక్రియ నుచితభాష పదముల చెల్లున్.

సంస్కృత నాటకాలలో పురుషులకు సంస్కృతము, స్త్రీలకు ప్రాకృతము నీచస్త్రీ పాత్రాదులకు అపభ్రంశము మొదలైన ఇతర ప్రాకృతములను వాడియుండునట్లు, యక్షగానముల లోని దరువులలోను శృంగారములలోను పురుషపాత్రలకు గ్రాంథికమును, స్త్రీపాత్రలకు మృదువైన గ్రామ్యభాషను, చెంచులు, ఎరుకులు, మొదలయిన ఆటవిక పాత్రలకు వారికి సహజ మైన మిశ్రితములయిన యాసభాషను వాడవలెనని శాసించెను. ఆయన పదాలలో పురుషు డెప్పుడూ శ్రీవేంకటేశ్వరుడే కనుక ఆయనకు గ్రాంధికమే వెంకన్నయినా తిమ్మన్నయినా కృష్ణుడైనా ఆయనయే. ఆయనతో సంవాదముచేసే గోపికలకు, చెంచెతలకు మిశ్రితమండలికాలు అలమేలుమంగా, లక్ష్మీమున్నగు స్వీయా, సామాన్య, పరకీయా నాయికలకు వారి వారి పాత్రలకుచితమైన యాసతోకూడిన జానుతెనుగు !

ఏలపదము లక్షణమిట్లు నిర్వచించెను :—

"నాయకాహ్వానపూర్వమై నయముగలిగి
మ్లేచ్ఛపరిభాషదగి రాగమిళితమైన
'యేలపాట' పదంబునా నిలజెలంగు
మహిత నాయకసంబుద్ధి మహితమగుచు''

ఇటీవల (మార్చి 78లో) శ్రీశ్రీనివాసులుశెట్టిగారి కూర్పుద్వారా ప్రకటితమయిన అన్నమయ్య సంకీర్తనల సంపుటిలోని ఒక ఏల :

మేడలెక్కి నిన్నుజూచి, కూడేననే యాసతోడ
వాడుదేరి ఉస్సురంటిరా (ఓ) వేంకటేశ
యాడనుంటివిరదాకానురా !
పిక్కటిల్లు చన్నులపై, చొక్కపు నీ వుంగరము
గక్కననేనద్దుకొందురా, (ఓ) వేంకటేశ
లక్కవలె ముద్రలంటెరా !

నే నెరిగిన యేలపాటలందచ్చుగా నిదే చందము నాయక సంబోధనమునకు 'ఓ' చేర్చినా పాటకు అందమే.

అన్నమయ్యకాని, ఆయన కుమారుడు పెదతిరుమలయ్యకాని, మనుమడు చిన తిరుమలయ్యకాని శృంగార సంకీర్తనములు, అధ్యాత్మ సంకీర్తనములతోపాటు ఇతర గ్రంథములు కూడా—పద్యకావ్యములను ద్విపదకావ్యములను రచించిరి. వీరి అధ్యాత్మపదములకు వైరాగ్య పదములను వ్యవహారముండినను వీరు జీవితమునుండి 'పోయిదొలగిపోయ్యే' వైరాగ్యమునూ సన్యాసమును స్వీకరింపలేదు. బోధింపనూలేదు. వీరి శృంగార సంకీర్తనములు కేవలూహాజనిత ములుగాగాని, అలంకారసూత్రలక్ష్యప్రాయములు మాత్రముగాగాని తీసికొనరాదు. అన్నమా చార్యునే తీసుకొని పరిశీలింతము. ఆయనకు పదునారేండ్లు దాటిన వెంటనే భక్తిలోను సంకీర్తన పరతలోను నితడే తోవపట్టిపోవునో అను భయముచేతనో యేమో అక్కలమ్మ, తిరుమలమ్మ అను ఇద్దరక్కచెల్లెండ్ర నొకేసారి పెండ్లిచేసి అయనను తోడ్తోనే దక్షిణనాయకుని చేసి వైచినారు తన తలిదండ్రులు, ఆయన సంకీర్తనపరత మొక్కవోలేదు. ఇతోధికదోహదమే జరిగినది. అధ్యాత్మ సంకీర్తనములకంటె శృంగార సంకీర్తనములే యిసుమిక్కిలిగా ఆయన రచించుట కిది కారణము కాదనడానికి వీలుకనిపించదు. నరపతిస్తుతి తాను చేయుటయందు పరాఙ్ముఖుడేకాని అయన తన సంకీర్తనములయెడలను, శ్రీ వేంకటేశ్వరభక్తి ప్రచారము నెడలను భక్తిగౌరవములతో తన్ను గురువుగా కొలచిన సందర్భమున నరపతులస్తుతి తాను కైకొనుటయదు పరాఙ్ముఖుడు కాలేదనుటకు మొదట టంగుటూరు పాలకుడయిన సాళ్వ నరసింగరాయని గౌరవమునకు పాత్రుడయి, ఆయన భక్తిగౌరవములు పొందుటయే తారుకాణ! ఆ తరువాత పెనుగొండ పాలకుడయిన శ్రీ నరసింగరాయలన్నమాచార్యులకు రాజగురుపీఠమే ఇచ్చుటయు, తన్ను నాయకునిగా చేసి కీర్తనల రచింపుమనగా నాయన తిరస్కరించుటయు, శృంఖలాబద్ధుడగుటయు, కారాగారమున అన్నమయ్యగారి సంకీర్తన మహిమచేతనే (సంకెలబెట్టినవేళ) ఆయన శృంఖలా విముక్తుడగుటయు ఈ గాథ అంతయు ఆయన చరిత్రమున ప్రసిద్ధమయినదే కదా! సరే! రాజుకొలు వాయనకు స్వాధీనము. తానున్నచోటను, తిరిగిన క్షేత్రములందును దేవళముల కొలువులన్నియును ఆయన సంకీర్తనములకు పరవశములే కదా! ఆనాడు రాజనర్తకులకేమి, దేవదాసినులకేమి కొదువలేదే! ఆయన శృంగారసంకీర్తనలకు, సంవాదగీతులకు, ఉత్సవ సంప్రదాయకీర్తనలకు, నిత్యసంకీర్తన సేవలకు, ప్రభాతసేవనుంచి ఏకాంతసేవ వరకు వారి పదములకు సాభినయముగా నర్తనముసేయని శిష్యురాండ్రెవరైనా మిగిలియుందురా అని తోచును. తామరాకుపై నీటిబిందువులై జీవితము నంటిపెట్టుకొని యుండుటలోని ఆయన వైరాగ్యతత్త్వము కాని అధ్యాత్మతత్త్వము కాని ఇదియే! తలిదండ్రుల శృంగారమును వర్ణింతురాయని ఏ లక్ష్మీభక్తుడో విమర్శించిన విమర్శించు గాక! కాళిదాసమహాకవి నాటినుండి ఏ కవిగాని, ఏ శిల్పిగాని, ఏ కళాజీవిగాని, భారతీయుడైనగాని సనాతన శిల్పసంప్రదాయమిదే కదా. దేవాలయ శిల్పముల మాట ఏమి! భారతీయ సనాతన శిల్ప కళాసాహిత్యప్రమాణిక సంప్రదాయముల ననుసరించి అశ్లీలదుశ్శీలముల నంటని హద్దు ఇదీ అని మా సిద్ధాంతము. (This is what I call the limit of ancient Indian Permissiveness in art and literature).

గార్లపాటి లక్ష్మన్నగారి యాగంటివారి ఏలలనే యాగంటీశ్వరపదములు అన్నమయ్య పదములకు పూర్వపువని శ్రీ పాదగోపాలకృష్ణమూర్తిగారును, శ్రీ యల్లంపల్లి శరభయ్యగారును అభిప్రాయపడినారు గాని, భాషాబంధమునుబట్టి అవి సమకాలికములో ఇటీవలివో కావలెనని మా ఆంధ్రవాగ్గేయకార చరిత్రమున మేము చెప్పిన దానినే సమర్థించి, శ్రీ వేటూరి ఆనంద మూర్తిగారు ఒక కన్నడ గ్రంథమున నీ యిరువురు సమకాలికులయినట్లును, శివవైష్ణవ పారమ్యమునుగూర్చి వివాదమునకు ఢీకొనినట్లును, అందు లక్ష్మీభక్తుడే (స్వర్ణకారుడైన లక్ష్మయగారే, శివపారమ్యమును స్థాపించినట్లును ఒక శైవగ్రంథమున వ్రాసియున్నట్లు తమ పరిశీలన గ్రంథము ద్వితీయ సంపుటిలో చెప్పినారు. ఈ విధముగ ఏకపక్షనిర్ణయ మెప్పుడును పక్షపాతరహితము కాదు. చివరికి ఆ పాటలను ఈ పాటలను పరిశీలించి చేసిన మా నిర్ణయమునే మా సోదరులు ఆనందులు సమర్థించినారు.

ఈ సంకీర్తనాచార్యుడు, పదకవితామార్గదర్శి, తమ తరువాతి సంగీతసాహిత్యపరులకు నాలుగుత్రోవలు దిద్దినట్లు మేము మా వ్యాసములలో పలుసార్లు చెప్పినాము. ఈయన శృంగార కీర్తనఫక్కి క్షేత్రయాది పదకర్తలకు మార్గమును చదునుచేసినాడు. ఈయన అధ్యాత్మ సంకీర్తన ధోరణి అధ్యాత్మరామాయణ కీర్తనలకు, భద్రాచల రామదాస సంకీర్తనలకు, దేశములోని అసంఖ్యాకములైన దేవాలయ మూలవిరాట్టులకు నిత్యకైంకర్యమునకు గాను సంకీర్తన రచయితలగు వాగ్గేయకారులకు దారితీసినవి. ఈయన దారిచూపిన వెనుకనే. కందుకూరి రుద్రయ్య తరువాతి కవులు, తంజావూరి కవులు వీధినాటకమాత్రముగా ప్రదర్శితమగుచుండిన యక్షగానములకు సాహిత్య గౌరవము కలుగునట్లు స్వీకరించి రచింపనారభించిరి. నాలుగవదారి లక్షణగ్రంథరచనము స్వరమేళకళానిధికర్త రామామాత్యులూ. సంగితసుధ రచించిన గోవింద దీక్షితులూ చతుర్దండిప్రకాశికా నిర్మాత వేంకటమఖి వీరెవ్వరూ ఆ దారిని స్మరింపలేదు. ఆయన వేంకటేశ్వరుడే నాయకుడుగా స్వామికే అంకితముగా కూర్చిన రచనలలో ఎన్నివిధముల ఇతివృత్తములు ? అలంకారశాస్త్రములో చెప్పిన నాయికానాయక భేదములన్నియు కలిపినా ఈయన చూపినన్ని నాయికానాయక భేదములను, అవస్థాభేదములను పూర్తిగా కప్పినట్లైనా ?

స్త్రీపాత్రములు పాడుకొనేవి, పురుష పాత్రములు పాడుకొనేవి, సంవాదగీతలు, శిశులీలాపదాలు (బాలకృష్ణలీలలు) స్వామివారి వేరు వేరు దైనందిన సేవకులకు బ్రహ్మోత్సవ గరుడోత్సవాదులకు, ఉత్సవానంతరం, విచ్చేసినవేల్పులకు వీడ్కోలుపులు, ఎన్నో తాత్త్విక కీర్తనలు. లౌకిక వ్యవహార చర్చలు, రాజకీయ సాంఘిక విమర్శలు నీతి నియమాలు, ఏలలు. జాజరలు. వెన్నెలపదాలు, లాలిపాటలు, శోభనాలు, మేలుకొలుపులు, దంపుళ్ళు, నలుగులు, కూగూగులు, చాంగుభళాలు, తందానలు, ఉల్లోనేరేళ్లు ఇత్యాదులుగా అన్నమయ్యనోట తెలుగుపాట విశ్వరూపము తాల్చినపుడు ఆయనను మహాకవి అనుటకు వితర్కమెందుకు ?

బహమనీ రాజ్యపుసుల్తానులు విజయనగర రాజులతో కయ్యములు వియ్యములు కూడ చేసిన ఘట్టములు చరిత్రలో నడచుచుండిన రోజులవి. అందొక యుద్ధమిమ్మడిదేవరాయలపై ఒక

సుల్తాను నడిపించిన కారణము కవ్వాలీ పాడే భక్తగాయక బృందమును విజయనగర చక్రవర్తి సరిగా గౌరవించక పోవడమే. అంతకుముందు గజనీ ఘోరీల దండయాత్రలో ఉత్తరభారత సంగీతములో కలిగిన మార్పులు దక్షిణభారతము నేమాత్రము కదపలేదని కొందరు సంగీత చరిత్ర కారులు ఊహించుకొనుటకద్దు. అల్లావుద్దీన్ ఖిల్జీసేనాని మాలిక్కాఫుర్, మహమ్మద్ బీన్ (పిచ్చి) తుగ్లకూ, ఆ లోపమును తీర్చి, దేవగిరి మొదలయిన దక్కను రాజ్యములను, హోయిసలులను నాశము చేసాసినారు. విజయనగర సామ్రాజ్యోద్భవమే ఆ తక్లునుండి తేరుకొనుట. ప్రతిష్ఠాపన యశస్సుపొందిన విద్యానాథుడు తన కాలమునాటి సంగీతమును జాతిమతవివక్షలేకుండా పరిశీలించి అప్పటికి ప్రయోగ సంగీతపద్ధతులనుబట్టియే తన సంగీతసారమను లక్షణ గ్రంథమును రచించెను. హెజ్జజ్జి యను పారశీక రాగము విద్యారణ్యులనాటినుండియు దక్షిణభారతమున ప్రచారముపొంది నట్టిది; అన్నమయ్యగారు వాడిన నూరు నూటయేబది రాగములలోను చేరినది.

పదకవితాపితామహుడైన అన్నమాచార్యులకు కర్నాటక సంగీత పితామహుడైన పురందరదాసులు సమకాలికుడును వయసులో కొంచెము పిన్నయును. వారిరువుర సమావేశమును గూర్చి మనుమడు తిరుమలాచార్యుడు తాను వ్రాసిన (తాతగారి) అన్నమాచార్య చరిత్రమున వర్ణించెను. ఈ తిరుమలాచార్యుడును, పురందరదాసును తోడ్పడగా అచ్యుత దేవరాయలు నేటి కర్నాటక సంగీత ప్రాథమికపాఠ సరళికి అంకురారోపణ చేసినట్లు సంగీత పరిణామ వేత్తలు ఊహింపవచ్చునని సోదరుడు ఆనందమూర్తి వ్రాసినారు.

మన సాహిత్య విమర్శకులు సామాన్యముగా గేయకవిని కవియనుటకే సంకోచింతురు. మహాకవియను టెక్కడిది. రవీంద్రనాథఠాకూరు మౌలికముగా వంగభాషలో గేయకవియే. గాయకుడు కూడను. ఆయన రచనలు కొన్ని మాత్రము ఎంచి ఆంగ్లీకరించి పంపగా వాటినిబట్టి ఆయనకు నోబెల్ బహుమతియిచ్చి విశ్వకవి పదమిచ్చినారు, ఆయన నేమాత్రము తగ్గించుటకు కాదుగాని, ఆయనకంటె ఎక్కుడుగా తెలుగుదేశపు జీవితమును, తెలుగు జీవితపు ఆట పాటలను సుఖదుఃఖాదికములను తెలుగు పడుచుల ఆశలను స్వప్నములను. వలపు ఒద్దికలను తెలుగు ప్రేమికుని శృంగార వీరత్వమును కూలంకషముగా ప్రదర్శించిన వాగ్గేయకారుడైన మహాకవీ మహాగేయకవీ అన్నమాచార్యుడు. అన్నమాచార్యుడు నారుపోయని తెలుగు గేయక్షేత్రమున క్షేత్రయ్య పదోద్యానముగాని, త్యాగరాజ కీర్తనాబృందావనముగాని ప్రభవించెడివికావు అంటే ఎంతమాత్రము అతిశయోక్తి కాదు.

మా సోదరుడు విఖ్యాత సంగీత విద్వాంసుడు కళాప్రవీణ మంచాళ జగన్నాథరావు గత ఇరవై ఐదు సంవత్సరాలుగా ఆకాశవాణి ప్రసారాలలో భక్తిరంజని, సంగీత రూపకాలు,

సంచికాకార్యక్రమాలు మొదలుకొని అనేక రకాలుగా అన్నమాచార్యులవారి ఆధ్యాత్మ, శృంగార సంకీర్తనలకు వరుస కట్టి ప్రచారంలోనికి తెచ్చిన కీర్తనలతోపాటు అప్పుడప్పుడు వెలువడుతున్న క్రొత్త సంపుటాలనుండి కొన్ని క్రొత్త కీర్తనలను ఏరి స్వరపరచి యివన్నీ యీ సంపుటిలో చేర్చి సర్వాంగ సుందరంగా అచ్చొత్తించగలగడం చేత అతడు అశేష సంగీతాభిమానుల, సంగీత విద్వాంసుల అమేయమైన కృతజ్ఞతకు పాత్రుడు కాగలుగుతున్నాడు అతనిని హృదయపూర్వకంగా ఆశీర్వదిస్తున్నాను.

బాలాంత్రపు రజనీకాంతరావు,
Special Officer,
SRI VENKATESWARA KALAPEETHAM
TIRUMALA TIRUPATHI DEVASTHANAM
TIRUPATHI

9, J. O. QUARTERS
TIRUPATI

ప్రస్తావన

శ్రీ వేంకటేశ్వరునికి ప్రియభక్తులైన తాళ్ళపాక వారిని గురించి సుమారు 30 ఏండ్ల క్రిందట తొలిసారిగా విని, వారి రచనలలో గల విశేషములను తెలుసుకొన ప్రయత్నించితిని. తిరుమల తిరుపతి దేవస్థానముల వారు, తాళ్ళపాక వారి రచనలను రాగిరేకుల నుండి ఉద్ధరించి గ్రంథములుగా వెలువరించుటకు పూనుకొనిరనియు, ఒకటి రెండు భాగములు అచ్చైనవనియు తెలిసినది. అప్పటి నుండి దేవస్థానములవారు ప్రకటించుచున్న గ్రంథముల యందలి గీతములు అనువగు రీతిని స్వరపరచి ఆయా సందర్భములలో ఆకాశవాణి నుండి ప్రసారము చేయుచు అన్నమయ్యవారి ప్రతిభావైభవముల నర్థము చేసుకొనుటకు ప్రయత్నములు చేయుచునే యుంటిని.

తొలిసారిగా అన్నమయ్యవారిని గురించి బ్రహ్మశ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రిగారు, శ్రీ విస్సా అప్పారావు పంతులుగారు చెప్పుకొనుచున్న విశేషములను విన్న తరువాత నాలో ఒక విచిత్రమైన భావము కలిగినది నేను మహానుభావులైన క్షేత్రజ్ఞుల వారి పదములు సుమారు 150 వరకు అధ్యయనము చేసి యుండుటచే అన్నమయ్యవారికి కొంచెము తరువాతి వారగు క్షేత్రజ్ఞులపై అన్నమయ్య సంగీత ప్రభావము తప్పక ప్రసరించి యుండునేమో నను భావము నాకు కలిగినది.

లోకపు వ్యవహారమును గమనించినచో విదితమగుచున్న ఒక విషయము యీ భావనకు పునాది యైనది. సంగీతము శ్రవ్య విద్య. ఇప్పటికిని పాతకాలపువారు సంగీతమును చెప్పుకొంటిమనియె యనుచుందురు. గురుముఖత వేదములను వల్లెవేయు విధముగనే సంగీతమును కూడ గురుశిష్య పరంపరలోనే అధ్యయనము చేయుట పరిపాటి. మహానుభావులైన వాగ్గేయకారులు అప్పుడప్పుడు ఉద్భవించుచుండుటయు, కొత్త కొత్త రచనలు రూపొందించుటయు, వాటిని వారి శిష్యులకు చెప్పుచుండుటయు సంప్రదాయముగా మనకు తెలియుచునే యున్నది.

అట్లే క్షేత్రజ్ఞులకు ముందు దేశము నందంతటా ప్రచారములోనున్న తాళ్ళపాక వారి రచనలు క్షేత్రజ్ఞులును అభ్యసించి యుండువచ్చుననియు, వారి సంగీత సాహిత్యముల ప్రభావము వీరిపైనను ప్రసరించి యుండుననియు, భావించుటతో, ఆక్షేపణము కనబడుటలేదు. రాగ స్వరూపములు రచనల యందు సుస్పష్టముగా నుండును. వాటిని విని గమక వరికాదులను, స్వర సందర్భములను తెలుసుకొని తరువాతి వారు ఆ రాగములయందు రచనలు చెప్పుట జరుగ వలెను గదా! దీనికి ఉదాహరణలు కోకొల్లలు. తెలుసుకొన కుతూహలము గలిగిన వారికవి యన్నియు తెలియుచునే యున్నవి.

సుమారు 800 ఏండ్లకు ముందు విద్వాంసులు సంగీతమును శాస్త్రముగా రూపొందించి, గుణములను స్థిరపరచి, రాగముల వ్యవస్థను తీర్చిదిద్దుటకు కొంత గట్టి ప్రయత్నమును చేసి యున్నారు దాని ఫలితమే 72 మేళకర్తల వ్యవస్థ. ఒక స్థాయి యందు గల 12 స్థానముల స్వరములను పూర్వాంగ ఉత్తరాంగములుగా విడదీసి వీనికి శుద్ధ వికృతి నామములను ఏర్పరచి, మేళకర్తలను సృష్టించినారు. ఇందు ఒక పవిత్రమైన, పోకడ వాశేల పోవలసివచ్చినది, అను విషయమును గమనించవలసియున్నది. అనాటికి శృతుల వ్యవస్థ కొంత ప్రచారములో నుండి, స్థూల స్వరూపములలోనికి ఒదగని గాంధార, ధైవతములు; రిషభ, నిషాదములు వాడుక యందుండుట వలన, చతుశ్శృతి రిషభమునకు శుద్ధ గాంధార స్థానము: సాధారణ గాంధారమునకు షట్శృతి రిషభస్థానము, అట్లే చతుశ్శృతి ధైవతమునకు శుద్ధ నిషాద స్థానము, కైశికి నిషాదమునకు షట్శృతి ధైవతస్థానము కల్పించి, 12 స్వరములకు పదునాఱు నామములు ఏర్పరచి, మేళకర్తలను రూపొందించి యుండవచ్చునని తోచుచున్నది.

లెక్కలను కట్టి చూచుకొనుటకిది యెంతో సులభముగా కనబడుచున్న పద్ధతియే యైనను, సూక్ష్మగ్రాహ్యములగు కొన్ని స్వరముల రూపములు మాసిపోయి అట్టి స్వరములు గల రాగములు అంతరించక తప్పలేదు. పన్నెండు స్వరముల యందు నిబంధించబడిన శృతి ప్రమాణములు గల కొన్ని స్వరములు వాటి రూపములను నిలుపుకొనజాలక మేళకర్త పద్ధతిలో పాడునపుడు వినుటకు ఇంపుసొంపులు లేక, అట్టి స్వరములు గల రాగములు లుప్తము లైనవి. ప్రచార బాహుళ్యమున నిలిచిన కొన్ని రాగములు యింకను మనకు వినబడుచునే యున్నవి. ఆహిరి, అసావేరి, తోడి, వరాళి, సైంధవి, హుసేని మొదలగు రాగములిట్టివే! వీనిని గ్రంథముల యందు పొందుపరచిన విజ్ఞులు "ఈ రాగములను గురుముఖతః అభ్యసించి తెలుసుకొనవలెనే గాని, వ్రాసిన దానిని చూచి పాడుకొన గూడదు." అని వ్రాయుచునే యున్నారు. ఇంకను 72 మేళకర్తల పరిధిలోనికి రాని రాగములను భాషాంగములని ఒక తరగతి యేర్పరచి శాస్త్రజ్ఞులు వీటికొక స్థానము కల్పించక తప్పలేదు. ఇట్టివే భైరవి, ముఖారి, ఆనంద భైరవి, ద్విజావంతి, మంగళకైశిక, దేవగాంధారి, కాంభోజి, బిలహరి, నీలాంబరి, అఠాణా మొదలైనవి. వీనిని కూడ గురుముఖతః తెలుసుకొనక తప్పుటలేదు.

మరి కొన్ని రాగములు అతి చిన్న సంచార భేదములు గలిగి యుండుట వలన వాని యందు బలమైనవి నిలిచి సూక్ష్మముగా గ్రహించి పాడుకొనవలసిన రాగములు కాలగర్భమున కలిసిపోవుచున్నవి. ఇట్టివే నిలాంబరి, సామంతం. నిలాంబరి యందు కైశికి నిషాదము భాషాంగ స్వరముగా వచ్చును, సామంతము నందదియే షట్శృతి ధైవతముగా వచ్చును గనుక సామంతము మరుగునపడి నిలాంబరి మనకు మిగిలినది. అట్లే దేశాక్షి బిలహరి రాగములు కూడ. దేశాక్షి యందు కాకలి నిషాదము మాత్రమే అవరోహణమున నున్నది. బిలహరి యందు దానికి తోడు 'ద ని ద పా' అన్న కైశికి నిషాదప్రయోగము భాషాంగ రూపమును కనబరచు

మధురాతి మధురములైన రాగములెన్నియో! వాటిని 15వ మేళకర్తయగు మాయామాళవ గౌళకు సంధానించుట వలన స్వస్వరూపములను నిలుపుకొనలేక ఏప్యమగుచున్నవి. నిజమునకు తోడి మనము పాడుచున్నాము, వినుచున్నాము. బలమైన సాంప్రదాయపు పినికి యుండుట వలననే ఈ రాగమును మనము నిలుపుకొన గలిగితిమి. ఆచార్యులిచ్చిన స్వరస్థానములలో తోడి పాడినచో ఎట్లుండును? పాపము, ఇట్లే అనేక రాగముల స్వరూపములు దిష్టిబొమ్మలవలె ఆరోహణావరోహణ మాత్రములుగానే నిలిచిపోయినవి దీనికి ఇంకొక బలవత్తరమగు కారణము గూడ కలదేమో! ఈ రాగముల యందు స్వరములు, స్వరసందర్భములు తెలుసుకొనదగు రచనాస్వరూపములు గూడ లుప్తములై పోయినవి. అది కూడ వీటి అంతర్ధానమునకు కారణము కావచ్చును.

క్షేత్రజ్ఞుల కాలము నాటికి ఎంతో చక్కటి స్వరూపములను దిద్దుకొన్న రాగములు భైరవి, శంకరాభరణము, శ్రీ, మధ్యమావతి, ఆనందభైరవి, వరాళి అఠాణా, నీలాంబరి, బిలహరి, సైంధవి, తోడి, ఆహిరి, సౌరాష్ట్రి, దేవగాంధారి, శహాన, వసంతభైరవి, హిందోళ, కాపి, అసావేరి,సావేరి, మోహన, కల్యాణి, పున్నాగవరాళి ఘంట, ధన్యాసి. కాంభోజి, నాదనామక్రియ, సురటి, కేదారగౌళ, కన్నడ, కానడ, కురంజి, నవరోజు, పంతువరాళి, సారంగ, బెగడ, యదుకుల కాంభోజి, ద్విజావంతి. బౌళి, ముఖారి మంగళకైశిక, ఫరజు, వంటివి నేటికిని అదే విధముగా పాడబడుచున్నవి. వాటి వాటి స్వరూపములను పోగొట్టుకొనకుండ దినదినము నూతన రచనాలంకారములను సంతరించుకొనుచు నిలిచియున్నవి. క్షేత్రజ్ఞులు పాడిన సింధూర తిలక, ఖండె, గౌరిపంతు, సామంతం, మారువ మొదలైన కొన్ని రాగములు అచ్చటచ్చట ఉండియు లేనట్లున్నవి. ఇవిగాక మహానుభావులైన త్యాగరాజస్వామివారు పాడి, సృష్టించిన అనేక రాగములు నేడు మనకు వాడుకలోనున్నవి. వీరందరికి పూర్వులైన అన్నమయ్యవారు వాడిన రాగములలో కొన్ని నేటికిని, సుబ్బరామ దీక్షితులవారు లక్షణములను పొందుపరచి, వారి సంగీత సంప్రదాయ ప్రదర్శినియందు భద్రపరచుటచే, వీని స్వరూపము లిట్లుండునని మనము తెలుసుకొనుటకు కొంత అవకాశము లభించుచున్నది. త్యాగరాజస్వామి, దీక్షితులవారు ఇట్టి వాటిలో కొన్ని రాగములయందు రచనలు వెలయించి అవి వాడుకనుండి తొలగకుండ కాపాడినారు. నిజమునకు శుద్ధవసంతము, పూర్వగౌళ మొదలగు శంకరాభరణ జన్యరాగములలో యిప్పటి లక్షణకారులు చెప్పిన విధమును పరిశీలించినచో అతి చిన్నిదాటు స్వరసంచార భేదములుతప్ప, ఇవన్నియు శంకరాభరణమువలెనే స్ఫురించుచున్నవి. ఇట్లె మాళవగౌళ జన్యములగు గుండక్రియ, సాళంగనాట, మొదలగువవి ప్రత్యేకములగు స్వరూపములు అంతగా విడమరచుకొనుటకు వలనుగాని స్థితియందున్నవి.

అన్నమయ్యవారు వాడిన తెలుగు కాంభోజి, కొండమలహరి, ద్రావిడభైరవి. దేశాళం, ఆహిరి, అమరసింధు, ముఖారిపంతు, రాయగౌళ, నారణి, శుద్ధరామక్రియ, సౌరాష్ట్రి గుజ్జరివంటి రాగముల స్వరూపములు, ఆరోహణావరోహణ మాత్రములుగానైనను గానవచ్చుట

లేదు. మోహన, కళ్యాణి, ఆనందభైరవి, హరికాంభోజి. ఖరహరప్రియ వంటిరాగములు అన్నమయ్య కాలమునందు వాడుకలో లేవా? ఉండియుండినచో వాటికి యింకేవైన పేర్లుండెడివేమో? ఇది యొక సమస్యగ నిలచియున్నది. కన్నడగౌళ, గౌళ, రీతిగౌళ, నాట, ఆరభి, లలిత, వసంత, ఫలమంజరి (పళవంజరం) హిందోళ వసంతం మొదలగు కొన్ని రాగములు ఇప్పటికినీ మనకు వాడుకయందు కనబడుచున్నవి. కాని యీ రాగములలో ప్రసిద్ధులగు వాగ్గేయకారుల రచనలు ఒకటి రెండు మాత్రమే అచ్చటచ్చట వినబడుచున్నవి. ఈ స్వరూపములు ఆనాడును ఇట్లే యున్నవా? ఇది నిర్ధారించుట సులభసాధ్యము కాదు.

ఈనాడు మనము వినుచున్న హిందోళ కొందరు చతుశ్శ్రుతి ధైవతముతో చెప్పియున్నారు. మరికొందరు శుద్ధధైవముతో చెప్పియున్నారు. సుబ్బరామ దీక్షితులవారు సంప్రదాయ ప్రదర్శిని యందు, పొందుపరచిన లక్షణములను ప్రచారములోనున్న కొన్ని రాగములు వాడుకలో మార్పులను సంతరించుకొనుచున్నవి. ఇవి యెప్పుడు, ఎట్లు, యెవరివలన జరిగినవో చెప్పుటకు ఆధారములు కానరావు. రీతిగౌళ నేడు 22వ మేళమగు ఖరహరప్రియ జన్యము. దీక్షితులవారి సంప్రదాయమున ఇది 20వ మేళమగు నారీ రీతిగౌళ. ఇట్లే ఖరహరప్రియ, హరి కాంభోజి అను రాగముల ప్రసక్తి వారి సంప్రదాయమున లేనేలేదు. వీటికి పూర్వస్వరూపముల నెవ్వరును, ఎచ్చటను చెప్పకుండుటయు, త్యాగరాజస్వామివారే యీ రాగములలో అనేకము లగు రచనలు చెప్పి, వీని జన్యములుగా ఎన్నో రాగములను పాడి యుండుటచే ఈ రెండు మేళకర్తలను వారే సృష్టించినారనియు, తరువాత తరములవారు భావించవలసి వచ్చుచున్నది.

పన్నెండు స్వరముల యందు అసంఖ్యాకములగు రాగములుద్భవించుటకవకాశము లెట్లున్నవో తెలియని, తెలుసుకొనలేనివారు కాదు గదా మన పూర్వులు! మనము నేడు పాడుకొనుచున్న అనేక రాగములు వారికిని తెలిసియే యుండవలెను. పేర్లు కాలక్రమమున మారిపోయి మనము గుర్తించుటకు వలనుగాకున్నదేమో! ప్రపంచము నందలి సంగీత పద్ధతులలో అతి ప్రాచీనముగా కనబడుచున్న మోహన, తాళ్లపాక వారి రచనలయందు కాన వచ్చుటలేదు. ఇది బహుశః ఆఖాలి, అమరసింధులో ఏదైన కావచ్చునేమో! అట్లే శంకరాభరణము ఎంతో విస్తృతముగా కనబడుచున్న తాళ్లపాకవారి రచనలలో కళ్యాణి కనబడుటలేదు దీనికిని వేరొక పేరేదైన నుండెడిదేమో! దేశాళమను పేరు గల రాగము దొరకుటలేదు. దీనిని సైంధవిగా ఊహించి అందమైన రచన లెన్నిటినో ఎంచుకొని స్వరపరచుట జరిగినది.

ఇట్లే బౌళిరామక్రియ యనునది ఆరోహణమునందు బౌళియు, అవరోహణమునదదు రామక్రియయు జతచేసి ఊహించుకొంటిని ఆహిరినాట అను రాగమునకు తచ్చూరు సింగరాచార్యులవారు ఆరోహణావరోహణములు, జనక రాగము చెప్పియున్నారు. దానిని అట్లే గ్రహించడమైనది. తెలుగు కాంభోజియే ఛాయల కాంభోజియనియు, ద్రావిడ భైరవియే

అనునవి భేదములేని ఒకే స్వరూపములాయని యోచింప వలసియున్నది సోమరాగమునకు తచ్ఛారువారు లక్షణములు చెప్పియున్నారు. కాని కొన్ని కీర్తనలను మాత్రము నేడు వాడుక యందున్న సామరాగమునందు స్వరపరచడమైనది.

దేశి యను రాగము నేటికిని ఉత్తరదేశమునందు ప్రచారమునందున్నది. ఈ రాగమున గల రచనలను అట్లే స్వరపరచితిని. దేశాక్షి, సామంతము అను రాగములలోని రచనలు అట్లే పొందుపరచితిని. ఆహిరి, సౌరాష్ట్రి, కాంభోజి, ముఖారి, నీలాంబరి మొదలగునవి నాటికీ, నేటికీ ఇంచుమించు ఒకే స్వరూపముతో నున్నట్లు నమ్ముటకు క్షేత్రజ్ఞుల వారి పదములే ఆధారములు. రచనల ఆధారములు అంతగా కనబడక పోయినను పాడి. గుండక్రియ, మలహరి, హెజ్జజ్జి, వేళావళి, సామనరాళి, గుజ్జరి, మంగళకైశిక మొదలగు రాగముల స్వరూపమును చేతనైనంతవరకు ఊహించి అయ్యవారి రచనలను స్వరపరచితిని

అన్నమయ్య వారి అసంఖ్యాకములైన రచనల యందు కొట్టవచ్చినట్లు కనబడుచున్న ఒక విషయమును చెప్పకొనక తప్పదు. కొన్ని రచనలు జానపద సంగీతపు పోకడలలోను, కొన్ని నేడు మనము వినుచున్న క్షేత్రజ్ఞుల పదములవలె విలంబకాలమునకు అనువైనవిగాను, కొన్ని కేవలము సుగమ, భక్తిసంగీత ఛాయలలో పాడుకొనుటకనువైనవి గాను, యింకను ఎన్నియో రచనా వైవిధ్యములతో కనబడుచున్నవి. వీని యందు ఆయా వర్గములకు సరియైన విధముగా సాహిత్యభావమునెరిగి స్వరపరచుట న్యాయమని నమ్ముచున్నాను, గనుక అట్లే చేయుటకు ప్రయత్నించితిని. రాగిరేకులపై గల యీ రచనలకు రాగములు వారే నిర్ణయించు కొన్నారు. తాళములను మాత్రము సూచించలేదు. కనుక సాహిత్యము నందలి మాటలను లాగుడు, పీకుడు లేకుండునట్లు తాళములనూహించి అమర్చుకున్నాను. రాగములను మాత్రము యథాతథముగ ఉంచుటకే ప్రయత్నములు జరిగినవి. ఏలననగా వాగ్గేయకారులు సూచించిన రాగములయందలి స్వరసందర్భములను కొన్నిటినైనను మనము పొందగలుగుదుమేమో యనునది నా యత్యాశయే కావచ్చును.

శుద్ధదేశి, నారాయణి, బలహంస, దేవక్రియ, ఫలమంజరి, మాళవి, ఛాయానాట, మాళవ (శ్రీ). నాగవరాళి, హిందోళ వసంతం, భూపాల, బంగాళ, కురంజి మొదలగు రాగముల లోని రచనలు ఇప్పుడు వాడుకయందున్న రాగలక్షణములను గమనించియు, పూర్వుల గ్రంథముల యందు వారు చెప్పిన లక్షణములు పరిశీలించియు, స్వరసందర్భములనేర్పరచి, వరుసలు కట్టుటకు ప్రయత్నించితిని ఇందు భూపాలము, నారాయణి, బలహంస అనునవి సకృత్తుగా నైనను మనము వినుచున్నాము. దేవక్రియ అను పేరుతో దీక్షితుల వారి సంప్రదాయమున వాడుకయందున్నదియు, శుద్ధసావేరి యని త్యాగరాజ స్వామివారి సంప్రదాయమునందున్న దియు ఒకే స్వరములు కలిగియుండుట వలన దేవక్రియను యట్లె గ్రహించితిని. ఇదే దేవక్రియకు ఇతర ఆచార్యులు వేరుగా లక్షణములు చెప్పియున్నారు. కాని, మనకు సుమారు రెండు మూడు వందల ఏండ్ల క్రిందటి సంప్రదాయమును నిర్ధారితముగా తెలియజేసిన దీక్షితులవారి

పద్ధతిని అనుసరించి దేవక్రియను తీసుకొనుట న్యాయమేమో యని తోచినది. భూపాళమనునది బౌళి స్వరములనే పాడి కొందరు చెప్పుచున్నారు. భూపాళము తోడి జన్యము. బౌళి మాయామాళవగౌళ జన్యము. ఇట్లు పాడుటయు సంప్రదాయజ్ఞులు చేయుచున్న పనియే గనుక ఇందలి రచనలను యిదే పద్ధతిన స్వరపరచితిని.

సుమారు 32 వేలకు పైగా రచనలు దొరికిన వని మనము వినుచున్న తాళ్ళపాక వారి రచనలు యిప్పటికే కొన్ని వేలకు పైగా గ్రంథ రూపమున కనబడుచున్నవి. ఈ మహా సముద్రమునందు నాకు దొరికినవి అతి స్వల్పములే కావచ్చును. భావనా బలముగలవారు ఇంకను తమకు దోచినన్ని గేయములను వరుసలు కట్టుకొని పాడుకొనవచ్చును గదా ! ఇచ్చట ఒక విషయము చెప్పుట భావ్యమని తోచుచున్నది. సంప్రదాయములను పరిరక్షించుకొనుచు మహానుభావుల రచనలను వాని యందే యిముడ్చుకొనుచు, మనవి యనుకొని గర్వింపదగు విషయములను, మన తరువాత తరముల వారికి అందించవలసిన గురుతర బాధ్యత మన యందే గలదు. అన్నమయ్యవారి రచనల యందు శృంగారము కొంచె మధికముగా నున్నట్లు ఈనాడు మనకు తోచవచ్చును. కనుక నేటి కాలమాన పరిస్థితులకు అనువుగా ఎవరైనను పాడుకొనుటకు, ఎట్టి సంకోచమును పడవలసిన అవుసరము కలుగని విధముగా పదములను ఎంచుకొనుట జరిగినది. నేడు మూడు, నాలుగు చరణములు గల పాటలను సాధారణముగా పాడుట లేదు. అట్టి పాటలలో ఒక్క చరణమును మాత్రమే పాడుకొని ముగించుచున్నాము. కనుక యీ స్వరపరచిన రచనల యందును ఒక చరణమును పాడుకొనుటకు ఎట్టి ఇబ్బందియు ఉండదని భావించుచున్నాను.

ధ్యాత్మ సంకీర్తనలలోని అన్ని చరణములును పాడుకొనవచ్చును గదా ! క్షేత్రజ్ఞుల వారి పదములయందలి సాహిత్యములు గమనించినచో అన్నమయ్యవారి భావ చిత్రములనేకములు యథాతథముగాను, చిన్న చిన్న మార్పులతోను మనకు కనబడుచుండుట గమనార్హము. అట్టి యెడ సంగీతపు పోకడలు మాత్రమేల యుండకూడదు ?

నేడు సంగీతమునకు పరమావధిసభ నాడు సంగీతమునకు పరమావధి ఆలయము. నేడు సంగీతమునందు సాహిత్యమునకు గల స్థానము అతితక్కువ యనియే చెప్పుకొనవలెను. నాడు సంగీతమునకు స్థానము తక్కువ సాహిత్యమునకు విలువలు హెచ్చు. అట్లుండనిచో అన్ని వేల రచనలు వచ్చియుండెడివి కావేమో ! నేటి సంగీతమునందు రచనకు ప్రాధాన్యత తక్కువై, అందు సంగతులు, నెరవు, స్వరకల్పన, ఆలాపనలు చేసుకొనుట ఎక్కువగానున్నది. ఇది తప్పు కాదు ఈనాటి యభిరుచి యిది. ఆనాడు భగవంతుని యెడగల తను మనోభావములను గాని, ఆ స్వామియందు తమకుగల భక్తిని గాని వ్యక్తముచేయుచు గానము చేయుటయే ప్రధానము. నేడు శ్రోతలకు కావలసినవిధముగా ఆటపాటలను చూపి మెప్పించవలసిన బాధ్యత కళాకారులకు

కొనుగోలు చేయుచున్నారు. నాడు భగవంతుని మెప్పించుటకు శాయశక్తుల భక్తుడైన కళాకారుడు ప్రయత్నించుట అతని బాధ్యత. అందుకుగాను అతడే రుసుమునూ ఆశించి యెరుగడు. కనుక నాటి సంగీతమును నేటి సంగీతముతో పోల్చుట భావ్యముగాదు. కాని యీనాటివారి యభిరుచులకు తగిన విధముగా కొంతయైనను మార్పులు, చేర్పులు చేసుకొని ప్రాచీనుల రచనలను ప్రచారము నందుంచుకొనుట న్యాయము. అన్నమయ్యవారి రచనలయందును అక్కడక్కడ నెరవులు, స్వరములు వేసుకొనుటకు చోట్లు దొరకకపోవు త్యాగరాజస్వామివారి రచనలు నేడు మనకు దొరికినవి సుమారు 650 వరకు నున్నవి. వీటిలో మనకు యీనాటి కళాకారులు వినిపించుచున్నవి. సుమారు ఒకటి రెండు వందలు మాత్రమే. అయ్యవారి రచనలలో గల దివ్యనామ సంకీర్తనలు, ఉత్సవ సంప్రదాయ కీర్తనలు, నౌకాచరిత్ర, ప్రహ్లాద భక్తవిజయము వంటి సంగీత రూపకముల యందలి కీర్తనలు మనకు అతి తక్కువగానే వినబడుచున్నవి. ఇందుకు కారణము యీ రచనలయందు నెరవులు, స్వరములు మొదలగు సాము, గరిడీలకు అంతగా తావులేక పోవుటయే.

అట్లే భద్రగిరి రామదాసులవారి రచనలు బొత్తిగా నేటి విద్వాంసులకు పనికివచ్చుట లేదు. ఇక నారాయణతీర్థులవారి తరంగములు సంగతియు, మునిపల్లె సుబ్రహ్మణ్యకవి అధ్యాత్మ రామాయణ కీర్తనల సంగతియు వేరుగ చెప్పవలెనా !

ఒకప్పుడు అభినయము, సంగీతము, సాహిత్యము త్రివేణివలె ప్రవహించుచుండెడివి. కనుకనే క్షేత్రజ్ఞుల వంటి పదకర్తలు పదములను వ్రాసి మధుర భక్తిభావముతో ఆడించి పాడించి ఆనందించెడివారు. ఆనాడు శ్రోతలలో కూడ కొంత పరిజ్ఞానము, రసజ్ఞతయుండియుండవలెను. లేనిచో అట్టిరచనలుద్భవించుటకును, ప్రచారమునందుండుటకును కొంచెము మాత్రముగానైనను యీనాడు మనకు దొరకుటకును, అవకాశమేలేదు అట్లే అన్నమయ్యరచనలను పాడి, ఆడి ఆనందించెడివారు నాడు లేకున్నచో వారి యీరచనా భండారమును రాగిరేకులపై వ్రాసి నిలబెట్టుకొనుటకు ప్రయత్నము జరిగియుండెడిదేకాదేమో ! భక్తిభావను మాత్రము శ్రోతల యందు చోటుచేసుకున్న రోజులలో నుద్భవించిన రామదాసు, నారాయణతీర్థులు, త్యాగరాజస్వామి మున్నగువారి రచనలు నేటికిని మనకు కొన్నియైన మిగిలియుండుట మన యదృష్టము ! ఇందుకు కారణము సంగీత తపస్వులగువారు శ్రోతల అభిరుచులతో పనిలేక తమకు తాము ఆనందించుచు పూర్వులైన మహానుభావుల రచనలు పాడుకొనుచుండుటయే కావచ్చును.

ఏ మతము నందైనను, ఏదేశము నందైనను ఏ భాషయందైనను తమ పూర్వులు సృష్టించి యిచ్చిన కళాసంపదల సంప్రదాయములను పోగొట్టుకొనుట జరుగదు. కనుక ఒకప్పుడు కొన్నివందల సంవత్సరములు తెలుగువారి భాష, సంస్కృతి, సంప్రదాయములు నిలిపి తీర్చిదిద్దిన ప్రాచీన వాగ్గేయకారుల రచనలు పోయినవి పోను మిగిలిన వాటినైనను కాపాడుకొని భావితరములవారి కందించుట మన కర్తవ్యము.

అన్నమయ్య, సంకీర్తన లక్షణములను 5, 6 వందల ఏండ్లకు పూర్వము చెప్పియున్నారు. ఆ లక్షణములలో ఏకధాతుకము, ద్విధాతుకము, త్రిధాతుకము, చతుర్ధాతుకము, పంచధాతుకము అనునవి కనబడుచున్నవి. యతిప్రాసలు భావవిస్తరణలు ఏ నియమములకు లోబడియుండవలెనను విషయములు నేటికిని దక్షిణాదిని గల అన్ని భాషలవారును పాటించుచున్నారు ఇంకను ఇతర ప్రాంతీయ భాషలలో వెదకి చూచిన అన్నమాచార్యులవారి ప్రభావము మనకు కనబడవచ్చునేమో అన్నమయ్యవారి సమకాలీనులైన పురందరదాసులవారి రచనలు కొన్నియైనను మనకు వినపడుచున్నవి. అట్లే తమిళ, మళయాళ భాషలయందు అయ్యవారి సమకాలీనులైన వాగ్గేయకారుల రచనలు ఎవరైన పరిశోధించినచో తాళ్ళపాకవారి రాగ రాగిణులు, సంగీతపు పోకడలు మొదలైనవి దొరుకునేమో !

తాళ్ళపాక పెద్ద తిరుమలాచార్యులు, చిన తిరుమలాచార్యులు (పెద్దన్న, చిన్నన్న గారలు) వారి కీర్తనలు కొన్ని అక్కడక్కడ అందమైనవి దొరకినప్పుడు స్వరపరచి యుంచుట జరిగినది. వానిని కూడ ఈ సంపుటములలో చేర్చి ప్రచురించడమైనది.

ఇందు పాడుకొనుటకు సులభముగా నుండునని తాళపు గుర్తులు ఏడు మాత్రలు గల త్రిపుట, మిశ్రచాపు వచ్చినప్పుడు విళంబముగా పాడుకొనుటకు వీలగు రచనలకు మూడు, నాలుగు (3 । 4 ॥) గాను, మధ్యమకాలము అంతకు కొంచెము దురితముగాను పాడుకొనదగిన రచనలకు ఏడుమాత్రలకు (7 ॥) ఒక ఆవర్తముగాను చూపడమైనది. ఇట్లే ఐదు క్రియల కురు ఝంపె లేక ఝంపె తాళమునకు కూడ 2 । 3 ॥ లేదా 5 ॥ గాను చూపడమైనది. చతురశ్ర జాతిరూపకమును, తిశ్రజాతి లఘువును చూపించవలసినచోట కాలప్రమాణము ననుసరించి (2 । 4 ॥) గాను (6 ॥)గాను చూపుట జరిగినది. ఆయా కాల ప్రమాణములనను సరించి లెక్కించుకొని అవుసరమైనచోట సర్దుబాటు చేసికొన ప్రార్థన.

తాళ్ళపాకవారి రచనలయందు పల్లవి వంటి దొకటియు, అనుపల్లవి లేక పల్లవినను సరించిన రెండవ ఖండమును కనబడుచున్నవి, సంగతులు కూర్చుకొనుటకును అవకాశములున్న చోట విద్వాంసులు, రాగభావమును సాహిత్యభావమును గుర్తించి సంగతులు వేసుకొనవచ్చును ఇట్టి యుద్గ్రంథములు ప్రచురించునప్పుడు స్థలాభావమును మనసునందుంచుకొనక తప్పదు. ఐనను కొన్ని రచనలయందు అక్కడక్కడ సంగతులు చూపుటయు, జరిగినది. అట్లే తమ తమ భావనాబలమునకు తగిన రీతిని సంగతులను గాయకులు సృష్టించుకొనుట తప్పుకాదుగదా !

ఈ సంపుటములలో అధ్యాత్మ శృంగార సంకీర్తనములు కలసియేయున్నవి. శృంగార సంకీర్తనముల సంఖ్య అధికముగనే యున్నది. అతి విలంబు కాలమున పాడబడుచున్న క్షేత్రజ్ఞులవారి పదములు నానాటికిని లుప్తములై పోవుచున్నవి. అన్నమయ్యవారి పదములు కొంచెము మధ్యమకాలమునుండి విలంబకాలమువైపు మొగ్గుచూపి యందముగా వుండుట వలన

కృతులు, కీర్తనలవలె పాడుకొనదగినవియై యున్నవి. వీనిని యథాశక్తిగానిందు కొన్నిటిని పొందుపరచితిని.

తాళ్ళపాకవారి సంకీర్తన భండారమును వివరముగా పరిశీలించుటకు వీలుపడని తొలి రోజులలో కొన్ని రచనలు జనరంజకముగా చేయుటకుగాను బిలాస్ ఖనీతోడి, దర్బారీకానడ దేశి మొదలైన రాగములలో పాడించుట జరిగినది. ఇట్టివి యిప్పటికిని ప్రచారమునందు వినబడుచు నా ప్రయత్న సాఫల్యానికి నిదర్శనములుగా నిలచియున్నవి. తరువాత అన్నమయ్య సూచించిన రాగములలోనే వారి రచనలు స్వరపరచుట న్యాయమని తోచినది. అప్పటినుండి యట్లె స్వరపరచుట జరిగినది. అన్నమయ్య కాలమునాటికి కర్నాటక సంగీతము హిందుస్తానీ సంగీతము అని మన మీనాడు చెప్పుకొనుచున్న పద్ధతులింత ప్రస్ఫుటముగా నేర్పడియుండక పోవచ్చునని భావించెడి వారిలో నేనొకడను. అందుచే తొలుత ప్రచారమునందు నిలబడిన రచనలకు మాత్రము ఫణతులు, రాగములు అట్లే యుంచితిని.

కీర్తనల క్రింద, అది ఏ సంపుటములోనిదో, ఎన్నవ సంఖ్యగల కీర్తనయో పునః పరిశీలనకు అనువుగా గుర్తించుట జరిగినది. ఇట్టి గుర్తులులేని రచనలు డా॥ వేటూరి ఆనంద మూర్తిగారు తంజావూరు సరస్వతీమహాల్ లైబ్రరీ నుండి సంపాదించినవిగా గుర్తించు కొందురుగాక.

ఇట్టి పనిని చేయుటకు తిరుమల తిరుపతి దేవస్థానములవారు, ప్రభుత్వ సంస్థలు పూనుకొనవలెనే కాని జీవనోపాధికై వేరు వేరు మార్గములలో పాటుపడుచుండెడి వ్యక్తులకు వలను కాదు. విషయమునందు గల భక్తి ప్రపత్తులకు లోనై కొంత కొంత, కొందరు చేసినను అది సమగ్రముగా రూపొందుటకు అవకాశములు తక్కువ.

ఇటువంటి ఉద్గ్రంథమును వ్రాయుటకు ఎన్నియో విధములగు సహాయములు చేకూర వలసి యుండును. అదియును నావంటి వానికి, ఇటువంటి సహాయములు అధికముగనే అవుసర మగును. వ్రాయుట, చదువుట చేయలేని వాడనగుటచే నాకు గ్రంథములు చదిని వినిపించుట యందు, అవసరమైన విషయములు వేర్పరచి వేరొక చోట వ్రాసియుంచుట, నేను పాడి చెప్పినవి చెప్పినట్లు వ్రాయుట, ఒకరు వ్రాసినవి వేరొకరు చదివి సరియగు పాఠమును రూపొందించుట మొదలగుపనులెన్నియో చేయవలసి వచ్చినది. ఇందుకొరకు అమూల్యమైన తమ సమయమును ఈ మహాత్కార్యమునకు వినియోగించుటకు సంకోచములేక యీ పనులను సమగ్రమగు దృష్టితో, దీక్షతో తీర్చిదిద్దుటకు పూనుకొనిన చిరంజీవులు అనేకులకు పద్మావతీ సహితుడగు శ్రీ వేంకటేశ్వరుడు ఆశీర్వదించి, ఆయురారోగ్య, సౌభాగ్యములను ప్రసాదించుగాక యని దీవించుచున్నాను.

నా గ్రంథములను నిజమునకు వ్రాయుట చదువుట యనునవి నేను స్వయముగా చేయగల సమర్థతను పోగొట్టుకొనిన పిదపనే రూపొందించవలసి వచ్చెను. ఈ పని యందు త్రికరణ శుద్ధిగా చిరంజీవులు సౌభాగ్యవతులగు విద్యార్థినులు ఎందరో ఎన్నియో విధముల సహాయములను చేసియున్నారు. వీరిని పద్మావతీ నాథుడగు శ్రీవేంకటరమణుడు సుఖసంతోషములతో నుంచును గాక, ముఖ్యముగా నేను సగర్వసంతోషములతో చెప్పుకొనవలసినవారు చి. సౌ. ముప్పవరపు శాంతకుమారి, చి.సౌ. నండూరి జోగులాంబ, భరణి (నా తమ్ముని కుమార్తెలు), చి.సౌ. గాదె సుబ్బలక్ష్మి (నా కుమార్తె) వీరు తాము నిత్యము వినుచున్న సంగీతమును కొంత వరకైన తరువాతి తరముల వారికి అందించుటకు మార్గము గ్రంథరూపమున నాచే స్వర రచన చేయించి మహానుభావులైన వాగ్గేయకారుల రచనారత్నములను వ్రాతయందు నిలుపవలెనని సంకల్పించి, మీరు వ్రాయజాలకున్నచో మాకు చెప్పి వ్రాయించుటకైనను పూనుకొనుడని బల వంతముగా నాచే వ్రాయించుటకు ప్రారంభించిన ఫలితముగా ఆంధ్రప్రదేశ్ సంగీతనాటక అకాడమీవారు ముద్రించిన 'క్షేత్రయ్యపదములు' (స్వరసహితముగా), 'రామదాసు కీర్తనలు' (స్వరసహితముగా) అను గ్రంథములు వెలుగుచూచినవి. తాళ్ళపాక వారి రచనలు సుమారు యిరు ముప్పది ఏండ్లనుండి స్వరపరచుచునే యున్నాను. అడిగిన వారికి పాఠము చెప్పుచునూ యున్నాను గనుక నావద్ద ఎన్నియో రచనలు స్వరసహితములుగా నుండియే యున్నవి. వానికి తోడు క్రొత్తగా వెలువడిన తి. తి దేవస్థానములవారి సాహిత్యసంకలనములు సంపాదించుకొని వానియందు దొరికిన కొత్తరచనలను రాగములను చదివించుకొని ఎంచుకొని ఈ గ్రంథముల యందు క్రమబద్ధముగా సంకలనము చేయుట జరిగినది. ఇట్లు సేయుటయందు తమ అమూల్య మగు కాలమును ఇట్టి మంచిపనికై వినియోగించి నాకు తోడ్పడిన చిరంజీవులలో చి. సౌ. కోటి శశిరేఖ, చి. సౌ. బి. కె. మల్లేశ్వరి, చి. సౌ. వి. హైమవతులను అమ్మవారగు అలమేలుమంగ, స్వామివారగు తిరుమలనాథుడు, అయ్యవారగు అన్నమాచార్యులవారు తమ కృపాదృష్టులతో దీవెనలతో ఎల్లప్పుడు సుఖసంతోషములతో నుంచుదురుగాక యని ప్రార్థించుచున్నాను. నిజము నకు యింతవరకు ముద్రింపబడిన యిరువదియేడు సంపుటముల యందలి అన్నమయ్యవారి రచనలు ఈ చిరంజీవులు నాకు చదివి వినిపించగా అందలి విషయ విమర్శనలను జరిపి ఎంచుకొనినవే ఈ సంపుటముల యందలి స్వరసహితములగు రచనలు. ఇట్లే ఈ బాలికలు యింకను ఎన్నియో యిట్టి సంపుటములుగా వెలువడవలసిన త్యాగరాజుస్వామి వారి కీర్తనలు, నారాయణ తీర్థులవారి తరంగములు, ఇతర వాగ్గేయకారుల భక్తిరచనలు మొదలగునవి ముద్రణకు కావలసినట్లు తీర్చిదిద్దుటలో తోడ్పడినారు. ఇవియు తిరువేంకటనాథుని అనుగ్రహము కలిగినచో అమ్మవారి కృపాకటాక్షమున్నదే గనుక వెలుగు చూడబోవుచున్నవి.

ప్రస్తావన వ్రాయుటకు తోడ్పడినది, కుమారి వల్లూరి వరలక్ష్మి. ఇందలి రచనలు అప్పుడప్పుడు పాడి వినిపించగా వినియు, ప్రచురితములై నాకు అందుబాటులో లేని తాళ్ళపాక వారి గ్రంథములనిచ్చియు, తమ అమూల్యాభిప్రాయములందించియు, కోరినంతనే తాళ్ళపాక

కవుల చరిత్ర సమగ్రముగా వ్రాసియిచ్చియు డాక్టరు వేటూరి ఆనందమూర్తిగారు సహాయపడిన నేను వ్రాసిన యవతారికలను సరిచూచి వానికి వన్నెను దిద్దుటలో తనయనుభవమును సమయమును వెచ్చించి 'ఒకమాట' వ్రాసి యిచ్చిన చిరంజీవి 'కళాప్రపూర్ణ' రావూరి భరద్వాజ (శతాధిక గ్రంథకర్త) సహాయపడినారు. కోరినంతనే నాయందవ్యాజకరుణతో సంగీతప్రశస్తిని వ్రాసి మహామహోపాధ్యాయ శ్రీ ఈమని శంకరశాస్త్రిగారు నన్ను ఉత్సాహపరచినారు, వారికి నా కృతజ్ఞతలు, నా భ్రాతృసమానులు తి. తి. దేవస్థానములవారి కళాపీఠమునకు ప్రత్యేకాధికారి అయిన 'కళాప్రపూర్ణ' శ్రీ బాలాంత్రపు రజనీకాంతరావుగారు 'వాగ్గేయకారులలో అన్నమాచార్యులవారి స్థానం' అన్నఅంశాన్ని గురించి విపులంగా వ్రాసి నన్ను ప్రోత్సహించినారు. వారికి నా హృదయపూర్వక నమస్కారములు.

బాల్యము నుండియు అన్ని విధముల నాకు సర్వస్వమై నా వ్యాపకముల యందు నీడవలెనుండి, వ్రాయుట, చదువుట నేర్పిని నాకు కన్నులు, చేతులు తానేయై, సర్వాంగ సుందరములుగా నా గ్రంథములు, రచనలు తీర్చిదిద్దుట యందు నిష్ణాతుడై యున్న నా సోదరుడు చిరంజీవి వాడ్రేవు పురుషోత్తమునిపై పద్మావతీ నాథుడగు శ్రీ వేంకటేశ్వరుని కరుణా కటాక్షములు ఎల్లప్పుడును ప్రసరింపవలెనని ఆశీర్వదించుచున్నాను.

సర్వాంగ సుందరముగ తాళ్ళపాక వారి రచనలు స్వరసహితముగ ముద్రించుటకు పూనుకొనిన నా సంకల్పమును నిజము చేయుటకు అభయహస్తమిచ్చిన తి. తి. దేవస్థానముల ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు శ్రీ పి.వి ఆర్.కె. ప్రసాద్ I. A. S. గారికి ; తి. తి. దే. సంపాదకులకు, P. R. O. గారికి ఈ గ్రంథమును ఎంతో ఆకర్షణీయముగ ముద్రించి అందించుట యందు శ్రద్ధాభక్తులు చూపియు, వ్యాపార సరళిలో అడ్డువచ్చెడి ఆలస్యములను రాకుండ అతి తక్కువ సమయములో ముద్రణాకార్యమును పూర్తిచేసిన నాట్యకళప్రెస్ వారికి ఇటువంటి మహత్కార్యములను శతాధికముగా జరిపించగల శక్తిని, పద్మావతీ సమేతుడగు శ్రీ వేంకటేశ్వరుడు ప్రసాదించుగాక !

నా శక్త్యానుసార మీ గ్రంథమును రూపొందించితిని. అక్కడక్కడ దొసగులు ఉండ వచ్చును. తద్జ్ఞులు వానిని నా కెరింగించినచో, మలిముద్రణమున సవరించుకొన గలనని మనవి చేయుచూ, మీ నుండి సెలవు తీసికొనుచున్నాను.

భవదీయ

మంచాళ జగన్నాథరావు

శాస్త్రీయ సంగీత కార్యక్రమ ప్రయోక్త

ఆకాశవాణి – హైదరాబాదు – 4

సంగీత ప్రశస్తి

15, 16 శతాబ్దులలో తిరుమల తిరుపతులందు స్వామి సన్నిధిని నివాస మేర్పరచుకొని దేశమంతయు తిరిగి వైష్ణవ మత ప్రచారము గావిస్తూ, సంగీత సాహిత్యములను సాధనములుగా గొని 32 వేలకు పైగా యోగ, వైరాగ్య, శృంగార సంకీర్తనలను వ్రాసిన తాళ్ళపాక వంశ ఖ్యాతికి మూలపురుషుడు అన్నమాచార్యులవారు. హరికీర్తనాచార్యుడు, పదకవితాపితామహుడు అయిన అన్నమాచార్యులవారు సంకీర్తనలను మాత్రమే కాక అనేక ఇతర గ్రంథాలను కూడా రచించినారు.

ఇన్ని వేల కీర్తనలను రచించి, పాడి, వాటిని రాగి రేకులపై వ్రాయించి భద్రపరచిన తాళ్ళపాక వారి కాలము నాటి సంగీత ఫణతులు, పాడే పద్ధతి, కనీసం ఆనాడు ప్రచారంలో వుండి వున్న రాగాల స్వరూపాలైనా మనకు ఈనాడు అందుబాటులో లేవంటే నిజంగా అది మన దురదృష్టమనే చెప్పుకోవాలి అట్లని "అన్నమయ్యవారి రచనలు సంగీత బద్ధములుకావు" అనగలమా ! ఈ సంకీర్తనాచార్యుడు, పదకవితా మార్గదర్శి. తమ తరువాతి సంగీత సాహిత్య పరులకు నాలుగు త్రోవలు దిద్దినట్లు విదితమవుతోంది. శృంగార సంకీర్తనల వరవడి క్షేత్రజ్ఞుల వంటి పదకర్తలకు మార్గదర్శకమైనది. ఈయన అధ్యాత్మ సంకీర్తనల సరళి అధ్యాత్మ రామాయణ కీర్తనలకు, భద్రాచల రామదాసు కీర్తనలకు మాత్రమేకాక అనేక సంగీత రచయితలగు వాగ్గేయకారులకు దారితీసినవి. ఈయన చూపిన మార్గముననే కందుకూరి రుద్రయ్యా తరువాతి కవులు వీధినాటకము మాత్రముగా చూపబడుచున్న యక్షగానములకు సాహిత్య గౌరవము కలుగునట్లు రూపొందించనారంభించిరి. అట్లే లక్షణగ్రంథములను వ్రాయుటకు రామామాత్యులు, గోవింద దీక్షితులు, వేంకట మఖి వంటి ప్రముఖ లక్షణకారులకు వీరు మార్గదర్శకులైనారు. తాళ్ళపాక వారందరును గాయకులనుటకు గ్రంథస్థాధారములు, శిలాకుడ్య చిత్రములు, సాక్ష్య మిచ్చుచున్నవి.

అన్నమాచార్యుల వారి కీర్తనల సంఖ్య వేలలో నుండగా రాగిరేకులపై సూచించ బడిన రాగాలు సుమారు 70 వరకు మాత్రమే కనిపిస్తున్నాయి. వీటిలో యీనాటికీ ప్రచారంలోవున్న భూపాళం, ధన్యాసి, ఆహిరి, మలహరి, వసంత, పాడి, బౌళి, నాదనామక్రియ, గుండక్రియ, సావేరి, గౌళ, సౌరాష్ట్రి, లలిత, భైరవి, వసంతవరాళి, నాగగాంధారి, హిందోళ వసంత, శ్రీ, కన్నడగౌళ, హిందోళ, రీతిగౌళ, మధ్యమావతి, ముఖారి, నారాయణి, కాంభోజి, శంకరాభరణం, కురంజి, అరభి, నీలాంబరి, సామ, బిలహరి, దేవగాంధారి, సామంతం, నాట, వరాళి, రామక్రియ వంటి రాగాలు చాలా వున్నాయి. ఇవికాక కొండమలహరి, తెలుగు కాంబోది, గుజ్జరి. పళవంజరం (బహుశః ఫలమంజరి కావచ్చు) శుద్ధదేశి, శుద్ధవసంతం, సామవరాళి, బౌళి రామక్రియ వంటి అపురూప రాగాలలో కూడా యెన్నో కీర్తనలున్నాయి,

'అంతటి మహానుభావులైన అన్నమాచార్యుల వారిని ప్రతిభావంతులైన వాగ్గేయ కారుల కోవకు చెందినవారుగా గుర్తించి వారి కీర్తనలను ప్రచారమునకు తీసుకు రావడానికి ఏ మార్గం అవలంభించాలి,' అన్నది యిప్పటి సమస్య. ఒక గొప్ప సుగుణం యేమిటంటే, అన్నివేల కీర్తనలను వ్రాసిన అన్నమాచార్యుల వారి రచనలలో వైవిధ్యం అపారం. ప్రచురితమైన సుమారు 14 వేల కీర్తనలను పరిశీలిస్తే, సామాన్యమైన సులభ సంగీత బాణీలను కూర్చుకొని, యిప్పుడు మనం వింటూన్న లలిత సంగీతంలాగ పాడుకోవడానికి అనువైనవీ, జానపద బాణీలలో స్వరపరచి పాడుకోడానికి అనువైనవీ, భజనకూటములలో బృందగానాలుగా పాడుకోడానికి అనువైనవీ, చిన్న చిన్న కీర్తనలుగా పాడుకోవడానికి వీలైనవీ, విలంబకాలములో తమ తమ సంగీత ప్రతిభను ప్రదర్శిస్తూ విశృంఖలంగా విన్యాసాలు చేస్తూ పాడుకోదగినవీ, పద సాంప్రదాయంలో విలంబంగా పాడుకోదగినవీ కోకొల్లలుగా ఉన్నాయి. అయితే సంగీత బాణీలు కూర్చేవారి సంగీతజ్ఞాన పరిపక్వతనుబట్టి ఆయా సంగీత రీతులకు అనువైన కీర్తనలను ఎంపిక చేసుకొని వరుసలు కట్టి పాడుకోవడం సమంజసం.

అన్నమాచార్యుల వారిని వాగ్గేయకారుల కోవలో గుర్తించడానికి, వారి కీర్తనలలో అనువైన సాహిత్యాలను ఎన్నుకొని, వాటికి ఉదాత్తమైన బాణీలను కూర్చి సంగీత విద్వాంసులకు, విద్యార్థులకు అందిస్తే ప్రచారంలోనికి తప్పకుండా వస్తాయి. క్షేత్రయ్య పదాలు, రామదాసు కీర్తనలు, ఆధ్యాత్మరామాయణ కీర్తనలు వంటి అమూల్యములైన గ్రంథాలను ఇదివరలో వెలువరించి, ఆనాడు ప్రచారంలోవున్న రాగ స్వరూపాలను, సంగీత పద్ధతులను క్షుణ్ణంగా పరిశోధించిన శ్రీ మంచాళ జగన్నాథరావుగారు యీ మహాత్కార్యానికి పూనుకొనడం శ్లాఘనీయమైనది. వారు స్వరపరచిన పద్ధతి సులభగ్రాహ్యము. ప్రతికీర్తనకు అవతారిక ద్వారా ఆ కీర్తనలోని ప్రధానాంశాన్ని, అంతరార్ధాన్ని చక్కగా వివరించడం పాడుకొనే వారికి యెంతో సహకరించే విధంగా వున్నది. రాగలక్షణాలను విపులంగా, నిష్కర్షగా చర్చించి సంగీత విద్యార్థులకు యెంతో మేలుకూర్చి, ఈ గ్రంథానికి ఒక విశిష్ట స్థానాన్ని ఆపాదించారు మంచాళవారు.

ఈ కీర్తనలను ప్రచారంచేయడానికి, ఇటువంటి అనేక గ్రంథాలను సంగీత ప్రపంచానికి అందించడానికీ, శ్రీ మంచాళ వారికి అవకాశం, ఆయురారోగ్యములు ప్రసాదించమని ఆ వేంకటేశ్వరస్వామిని ప్రార్థిస్తున్నాను.

ఈమని శంకరశాస్త్రి
MAHAMAHOPADHYAYA EMANI SANKARA SASTRY
Chief Producer, Music (Karnatic)
ALL INDIA RADIO

NEW DELHI
30-10-1980

ఒక మాట

మంచాళ వారితో నా పరిచయం రెండు దశాబ్దాల నాటిది. ఈ పరిచయం ఒకేచోట పనిచేయడం ద్వారా ఏర్పడింది కాదు. అంతకు మించిన అదృశ్య తంతువులేవో మమ్మల్ని ఆత్మీయులనుగా బంధించాయి. మంచాళ జగన్నాథరావుగారూ, వాడ్రేవు పురుషోత్తంగారూ, వరుసకు నాకు 'బావలు'. ఈ లెక్కన నేనూ హారుభయులకూ బావనే! ఆత్మవిశ్వాసమే తప్ప, అహంకారమూ, ఆడంబరమూ లేని వాళ్ళం గనకనే మా మధ్య ఈ బంధుత్వం ఏర్పడి ఇప్పటికీ నిలిచి ఉన్నదని నేననుకుంటూ వుంటాను. కాస్తంత వెసులు బాటు దొరికితే చాలు, ఏ సంగీత శాస్త్ర వేత్తను గురించో, సాహిత్య సమారాధకుణ్ని గురించో కబుర్లు, చర్చలు... వీటికి సమయ నిబంధనమంటూ లేదు. ఒక్కోసారి రాత్రి 2 గంటలు కూడా విని, మరి లేచేవాళ్ళం. చాలా సందర్భాలలో రాత్రి 10, 11 గంటలవడం మామూలైన మామూలు.

ఇదేదో ఒక రోజు, ఒకవారం, ఒకమాసం కాదు. దాదాపుగా 20 సంవత్సరాలపాటు అవిచ్ఛిన్నంగా జరిగింది- ఇప్పటికీ జరుగుతూనే ఉన్నది. ఈ చిన్నసైజు సాహిత్యగోష్ఠికి అప్పుడప్పుడూ, ఇతరులు కూడా హాజరవుతూ ఉండటం కద్దు !

ఓ రోజున—

"పద్యం మామూలుగా చదివి ఆనందించడం వేరు, ఛందస్సు క్షుణ్ణంగా తెలిసి ఆనందించడం వేరు'' అన్నానా సాయంత్రం మాటల సందర్భంగా.

''ఈ సూత్రం సంగీతానిక్కూడా వర్తిస్తుందే" అన్నారు మంచాళవారు. అవడమే కాదు-ఎలా వర్తిస్తుందో చెప్పారు. అంతకుముందు మద్రాసులో, వొకటి రెండు సార్లు అన్నమాచార్యుల కీర్తనలు విన్నా-అవి మనస్సులో ఎలాంటి ముద్రనూ వేయలేదు. ఆ కీర్తన—వారు పాడిన పద్ధతీ నన్ను ముగ్ధుణ్ని చేశాయి. అన్నమాచార్యుల కీర్తనలకు, మంచాళవారు సంగీతం సమకూరుస్తున్న సంగతి కూడా అప్పుడే తెలిసింది. 'అప్పుడే' అంటే 1964 వసంతకాలంలో నన్నమాట ! పదిహేను సంవత్సరాలు గడిచాయి. అన్నమయ్యవారి వేలాది రచనల్లోంచి ఎంపిక చేసిన కొన్నింటిని స్వరపరిచి మంచాళవారు వ్రాత ప్రతులు సిద్ధ పరచారు. వాటిని ముద్రించాలి. పదిమందికీ వాటిని అందజేయాలి.

నాకు తెలిసిన ప్రచురణకర్తలతో సంప్రదించాను. ''నవలలయితే పోతాయి. కవిత్వం అమ్ముడు పోదు. అందులోనూ స్వర సహితంగా అచ్చువేయాలంటున్నారు. లాభం లేదు-'' అన్నారు చాలామంది.

ఈ రకమైన ప్రయత్నాలతో ఒక సంవత్సరం గడచింది. శ్రమ తప్ప ఫలితమేమీ కనపడలేదు. స్వయంగా ముద్రించడం గురించి, ఆలోచించాం. ప్రెస్ నుంచి అంచనాలు అవీ తెప్పించాం. ఒక్కో సంపుటం వేయడానికి కనీసం, 30 వేల రూపాయలైనా కావాలి.

నాకు సన్నిహితులైన శాసన సభ్యులతోనూ, పార్లమెంటు సభ్యులతోనూ, మంత్రి వర్గ సభ్యులతోనూ, ఈ ప్రచురణను గురించి ప్రస్తావించినప్పుడు, అందరూ మాకృషిని అభినందించారు. కొంతమంది, ఆర్థికంగా కూడా సహాయ పడతామన్నారు. అయితే ఇలా చందాల మీద అన్నమాచార్యుల రచనలు స్వర సహితంగా అచ్చువేయడం ఆయనను అగౌరవ పరచినట్లవుతుందని, ఆ ప్రయత్నాన్ని విరమించాం.

కానీ - అన్నమయ్య ఊరుకోలేదు. ఆయన రచనలు నన్ను వెన్నాడుతూనే వున్నాయి. అనేక సందర్భాలలో ఆ మహాకవి చిత్రించిన వర్ణ చిత్రాలు, నన్ను స్థిమితంగా ఉండనీయడం లేదు. నావరకూ నేను వాటిని తనివితీరా చదువుకొన్నాను. కాని - నాచుట్టూ వున్నవారు కూడా ఆ రచనలు చదివి ఆనందించాలి గదా !

ఏమిటి చేయడం ?

1978 వ సంవత్సరంలో, ఖమ్మం జిల్లా వెళ్ళినప్పుడు, ఆ జిల్లా కలెక్టరును కలుసుకొన్నాను. శ్రీ పి. వి. ఆర్. కె ప్రసాద్‌గారు, నాకు మరీ క్రొత్తవారు కాదు. శ్రీ పి. వి. నరసింహారావుగారి వద్ద, అంతకు ముందే వారిని చూశాను. వారే ఖమ్మం జిల్లా కలెక్టరుగా ఉంటున్నారని అప్పటిదాకా నాకు తెలీదు. జిల్లాలో అమలు జరుగుతున్న కార్యక్రమాలను గురించి వారు వివరించారు.

ఆ ప్రసాద్‌గారు, తిరుమల తిరుపతి దేవస్థానాల కార్యనిర్వహణాధికారిగా ఉన్నారని తెలిసినప్పుడు - అన్నమాచార్యుల రచనలను, సంస్కరించి పుస్తకాలుగా ప్రచురిస్తున్న దేవస్థానం వారే, స్వర సహితమైన అన్నమయ్య రచనలను కూడా ప్రచురించడం సముచితంగా ఉంటుందని నాకు తోచింది.

అయితే 1979 మార్చి 4 వ తేదీదాకా, శ్రీ ప్రసాద్‌గారిని కలుసుకోవడమే సాధ్యం కాలేదు. ఆ రోజు ఆదివారం స్వామివారి దర్శనం చేసుకొని, కుటుంబ సభ్యులతో కింది తిరుపతికి వచ్చాం. శ్రీ ప్రసాద్‌గారిని ఇంటి వద్ద కలుసుకొన్నాను. పాత జ్ఞాపకాలతో కాసేపు కాలక్షేపం. ఆ తరువాత మంచాళ వారి కృషిని గురించి వివరించాను.

''డబ్బుమీద ఆపేక్ష లేదు. మాకు అవసరంలేదు కూడా. జగన్నాధరావుగారి కృషి అలా మూలపడి వుండటం మంచిది కాదు. అన్నమయ్య రచనలు మీరు ప్రచురిస్తూనే ఉన్నారు.

స్వరసహితంగా వేయడంవల్ల రాబోయే తరాలవారికి గొప్ప ఉపకారం చేసిన వారవుతారు." అన్నాను వారి జవాబు కోసం బిక్కు బిక్కుగా చూస్తూ.

ఒక్క నిముషం ఆలోచించి, ఓ నిశ్చయానికొచ్చిన వారిలాగా తలపంకించా రాయన.

"మంచిది భరద్వాజగారూ ! ఒక్కో సంపుటానికయ్యే ఖర్చులో కొంతభాగం సబ్సిడీగా ఇవ్వడమో, లేదా దేవస్థానం వారే అచ్చువేయడమో... ఏదో ఒకటి తప్పకుండా చేద్దాం," అని నాకు మాట ఇచ్చారు ప్రసాద్ గారు.

ఈ సంగతులన్నీ, జగన్నాధరావు గారికి, పురుషోత్తంగారికి చెప్పినప్పుడు వారు పరమానంద భరితులయ్యారు. సంపుటాలను సిద్ధం చేయడంలో, మిగిలివున్న చిన్న చిన్న పనులు కూడా పూర్తిచేసుకొన్నాం. ఈ సంపుటాలను తీసుకొని 1979 మార్చి 26వ తేదీ సోమవారం నాడు, తిరుపతిలో శ్రీ ప్రసాద్ గారిని మేము ముగ్గురమూ కలిశాం. వ్రాత ప్రతులను ప్రసాద్ గారికి చూపించాం. అరగంటసేపు అన్ని వివరాలు మాట్లాడుకొన్న తరువాత ముద్రణా బాధ్యతను దేవస్థానం వారే వహించడానికీ, అచ్చుపని మాత్రం హైదరాబాదులో జరపడానికి నిర్ణయం జరిగింది. అప్పటికప్పుడే అధికారులకు తగిన ఆదేశాలను, శ్రీ ప్రసాద్ గారు పంపించారు...

అప్పటిగ్గానీ ప్రాణం కుదుట పడ్డది కాదు. అన్నమాచార్యుల రచనలు, స్వర సహితంగా వెలువడాలని, ఎందుకనుకొన్నానో, ఎందుకంత తాపత్రయ పడ్డానో సంగ్రహంగా మనవి చేస్తాను.

సామాజిక జీవితం ఒక ప్రవాహం వంటిది. ఈ ప్రవాహ వేగం అన్ని దశల్లోనూ, ఒక్కలాగానే ఉండదు. ఒక దశలో కనులు మిరుమిట్లు గొలిపే ఉత్తుంగ తరంగాలతో, దరులొరసి పారుతూ ఉండవచ్చు. మరొక దశలో సుడులతో నురుగులతో, పరుగులిడుతూ ఉండవచ్చు. ఇంకొక దశలో కదులుతున్నా, కదలనట్లే కనిపించవచ్చు. వేరొక దశలో బొత్తిగా కదలికే లేకపోవచ్చు. కానీ కదులుతున్న భ్రమ మాత్రం మనకు కలగనూ వచ్చు. ఈ చివరిదశ ప్రమాదకరమైనదని సాంఘిక శాస్త్ర వేత్తల అభిప్రాయం.

"కదలిక" చైతన్యానికి ప్రతీక. చైతన్యం జీవలక్షణం. సామాజిక జీవిత వాహిని కదలికను కోల్పోయిందంటే, అది జీవ లక్షణాలను పోగొట్టుకొంటూ ఉన్నదన్నమాట. ఇలా పోగొట్టుకోవడం ఆరోగ్యకరమైన పరిణామం ఎంత మాత్రం కాదు.

అయితే ఈ పరిణామం ఎందుకొస్తుంది ? ఈ ప్రశ్నకు కాస్త వివరంగా సమాధానం చెప్పుకోవలసి ఉన్నది.

చైతన్యం జీవలక్షణ మనుకొన్నాం. ఈ జీవలక్షణం పరిణామశీలమయింది. ఈ పరి
ణామం, అన్నివేళలా మనకు కావలసినట్టుగానే ఉండదు. చాలా సందర్భాలలో మనకు అను
కూలంగా మలచుకోవడానికి ప్రయత్నిస్తాం. అది కష్ట సాధ్యమయినప్పుడు, మార్పుకు అను
గుణంగా మనల్ని మనం మలచుకోవడానికి ప్రయత్నిస్తాం. ఒక దశలో అదీ, ఇదీ కూడా సాధ్యం
కాకపోవచ్చు.

సామాజిక జీవితంలోని మరొక ఉత్తమ లక్షణమేమిటంటే, మార్పుకు అనుకూలంగా
తను మారడమే కాకుండా, ఆ మార్పును తనకు అనుకూలంగా మలుపుకొనేందుకు బృహత్త
మైన కృషి జరగడం. ఈ కృషి ఒక కొత్త ఊపును, తూగును, శక్తిని, వేగాన్ని సంఘజీవిత
నికి సంక్రమింప చేస్తుంది. 'ఇదంతా ఫలానా సమయంలో జరుగుతుంది' అని ఖచ్చితంగా చెప్ప
డం సాధ్యం కాదు. 'ఎప్పుడు అవసరమైతే అప్పుడు జరుగుతుంది' అని మాత్రం ఖచ్చితంగా
చెప్పుకోవచ్చు. ప్రపంచ చరిత్రను పరిశీలించి చూస్తే మహామహుల అవతరణ ఎప్పుడెప్పుడ
జరిగిందో ఎందువల్ల జరిగిందో సులువుగా తెలుస్తుంది.

ఒక కృష్ణుడు, ఒక బుద్ధుడు, ఒక ఏసుక్రీస్తు, ఒక శంకరాచార్యులు, రామాను
మధ్వాచార్యులు తగిన తరుణంలో ఆవిర్భవించారు. ఆవిర్భవించి, తమ బాధ్యతను నిర్వహి
చారు.

తాళ్ళపాక కవుల, ఆవిర్భావానికి కూడా ఇటువంటి చారిత్రకమైన కారణాలే క
పడతాయి. 16వ శతాబ్దినాటికి దేశమంతటా మహమ్మదీయుల పరిపాలన అలముకొన్న
ఒకటి రెండు చోట్ల 'స్వతంత్ర' ప్రభుత్వాలున్నా, ఆ స్వతంత్రం నామ మాత్రమయిందే! దే
ప్రజల మీద—మహమ్మదీయ, సంస్కృతీ సంప్రదాయాల ప్రభావం గాఢంగా ఆవరించి ఉన్నది
దీనికి తోడుగా కుక్షింభరులైన మత ప్రచారకుల కారణంగా నిరర్థకమైన, శుష్కమైన
ఆడంబరాలు, ఆచారాలు మాత్రమే మిగిలి, మతం నిర్దేశించిన ఉన్నతోన్నత సిద్ధాంతాల
మరుగున పడిపోయాయి. 'మమాత్మా సర్వభూతాత్మా' అన్న ఆర్యోక్తి ఒక 'ఉక్తి' గా ఒ
నినాద సదృశంగా మాత్రమే మిగిలిపోయింది 'సర్వే జనాస్సుఖినోభవంతు' అన్న మహదా
యం కుంచించుకొని, మరీ కుంచించుకొని, ఇంకా ఇంకా కుంచించుకొని చివరకు 'సర్వజనుల
అంటే, 'తనూ తన బంధు వర్గమూ' అన్న అధమస్థాయికి చేరుకొన్నది. అంటే — వే
ఋషులు, ఏ ఆశతో, ఏ ఆశయంతో, ఏ దూర దృష్టితో, ఏయే విషయాలను ప్రతిపాదించారో
ఏయే నియమ నిబంధనల్ని ఏర్పరచారో, అవన్నీ స్వార్థపరుల, సంఘ ద్రోహుల, కుక్షింభరు
దురహంకారుల, వికృతి నిర్వచనాలకు లొంగిపోయాయి. ప్రతిపాదకుల చిత్తశుద్ధినే శంకిం
వలసిన దుస్థితి కూడా సంభవించింది.

కులాల మధ్యా, మతాల మధ్యా అంతరాలు పెరిగిపోయాయి. మూఢనమ్మకాలు, అం
విశ్వాసాలు విస్తరిల్లాయి. 'లో బతుకు' స్వచ్ఛంగా శుద్ధంగా ఉండాలన్న ఆలోచన అడుగు
పడిపోయింది. స్వచ్ఛంగా శుద్ధంగా ఉన్నట్లు నటిస్తున్న వారికి గౌరవమూ ఆదరమూ లభి

న్నాయి. ఎన్ని పాపాలు, అన్యాయాలు, అధర్మాలు, అకృత్యాలు చేసినా, ఒక ఆరాధనతోనూ, అన్నదానంతోనూ, యజ్ఞంతోనూ, యాగంతోనూ, సమస్తపాపాల నుండి బయట పడవచ్చునన్న భ్రమను ఈ స్వార్థపరులు కల్పించారు. 'యజ్ఞం'–'యాగం' అన్న పదాలకు గల అర్థాలనే తమకు అనుకూలంగా మార్చివేశారు.

ఒక్కసారి - ఆనాటి సామాజిక వాతావరణాన్ని పరిశీలించుదాం. వేద ఋషులు ప్రతిపాదించిన 'సర్వమానవ సమానత్వ' సిద్ధాంతం, శుష్కించి, నినాద సదృశమయింది. 'దైవ చింతన'లో దైవమూ చింతనా కూడా లోపించి, అర్థరహితమైన ఆడంబరాలు, అట్టహాసాలూ మాత్రం మిగిలాయి. కులాల మధ్యా, మతాల మధ్యా అంతరాలు పెరిగిపోయాయి. మూఢ నమ్మకాల అంధ విశ్వాసాల ఊబిలో సమాజం కూరుకుపోయింది. ఈ ఊబిలోంచి, సమాజం వెలికి రావాలి. అలా వెలికి తీయవలసిన అవసరం ఉన్నది. ఉన్నది గనుకనే ఒక అన్నమయ్య, ఒక వీరబ్రహ్మేంద్రస్వామి ఆ తరుణంలో ఆవిర్భవించారు.

కొంచెం ఇంచుమించుగా ఈ ఉభయులూ 15–16 శతాబ్ది కాలంవారే. ఉభయుల లక్ష్యాలలో కన్నా - ఆ లక్ష్య సాధనకు వారు అవలంబించిన పద్ధతులలో మనకు పోలికలు, అగ్గలంగా అగపడుతాయి. ఉభయులకూ సామాజిక రుగ్మత ఏమిటో తుణ్ణంగానే తెలుసు.

వీర బ్రహ్మేంద్ర స్వామివారు, బోధించడమే కాదు; తమ బోధనలను, ఆచరించి మరీ చూపించారు. కుల మత, భేదాలను నిరసిస్తూ తమ తత్వాల ద్వారా ప్రచారం చేస్తున్న తరుణంలోనే, ఆ సిద్ధాంతాలను అక్షరాలా ఆయన పాటించారు. ఒక కక్కయ్యను, ఒక సిద్ధయ్యను మరెందరో వివిధ వర్గాల వారిని శిష్యులుగా స్వీకరించి, భగవదారాధనకు అందరూ అర్హులేనని రుజువు చేశారు. అంతవరకూ, సమాజం నడచిన తీరును, సమగ్రంగా పరిశీలించి, ఇక ముందు ముందు మానవ సంఘం ఏ రీతిగా ఉండబోతుందో గూడా ఆయన ఖచ్చితంగా అంచనా వేశారు.

విద్యావంతుల శాతం, బహు తక్కువగా వున్న రోజులవి. రాకపోకల సదుపాయాలు కూడా అంతంత మాత్రంగానే ఉండి ఉండాలి. తను చెప్పదలచుకొన్న విషయాలకు విస్తృత ప్రచారం కావాలి. కావాలంటే అవి అందరూ సులువుగా గుర్తుంచుకొనే భాషలోనే ఉండాలి. వీర బ్రహ్మేంద్ర స్వామివారు—సరిగ్గా ఈ పనే చేశారు. అప్పటి ప్రజలు వాడుకొనే భాషలో, సులభంగా పాడుకొనగల రీతిలో స్వామివారు. కాలజ్ఞాన తత్వాలను రచించారు. వాటిని ఆయన స్వయంగా గానం చేశారు. తన శిష్యులకు నేర్పారు. ఆ శిష్యులను, తెలుగు నేల నాలుగు చెరగులకూ పంపి ప్రచారం చేశారు. 'కావ్యభాష' స్వామి వారికి తెలియక కాదు. తాము చెప్పదలచుకొన్నది సామాన్య ప్రజలకు. ఆ ప్రజలేమో నిరక్షరాస్యులు. కనుక వారికి తెలిసే భాషలోనే చెప్పాలి. తెలిసే భాషలో, వారు అరిగించుకోగల భావాలనే చెప్పాలి. తమకు తెలిసినదంతా వారికి చెప్పడం ముఖ్యమే. అంతకన్నా ముఖ్యం వారు తెలుసుకోవలసిన

దాన్ని వారు తెలుసుకోగల భాషలో చెప్పడం. ఈ ముఖ్యాంశాన్ని విస్మరించి, ఏమి చెప్పినా, నిరర్థకమేనని, వీర బ్రహ్మేంద్ర స్వామి వారికి స్పష్టంగా తెలుసు. కాబట్టే స్వామి వారు ప్రజల కోసం, ప్రజల భాషలో రచనలు చేశారు. ఇలా చెయ్యడం ఉత్తమ కవుల లక్షణం.

అన్నమాచార్యుల వారిలోనూ మనకీ లక్షణమే కనబడుతుంది. అయితే వీర బ్రహ్మేంద్ర స్వామివారి లక్ష్యం వేరు. అన్నమయ్య లక్ష్యం వేరు. బ్రహ్మం గారి లక్ష్యం 'మానవులందరూ సమానమే' నన్న సర్వ సమతా వాదాన్ని ప్రచారం చేయడం. నిర్జీవమూ, నిరర్థకమూ, నిష్ప్రయోజనమూ అయిన బాహ్యాడంబరాలను పరిత్యజించమని, 'ఆత్మశుద్ధి'ని సాధించమని, స్వామివారు ఉద్బోధించారు. ఈ దృష్ట్యా వీర బ్రహ్మేంద్ర స్వామి వారిది సంస్కరణ మార్గం.

కాగా—

అన్నమయ్యది భక్తి మార్గం. ఆ భక్తిలోనూ శృంగార చ్ఛాయలు ముద్దినుసు రంగుల్లోనూ మసకలాడడం మనం గమనించవచ్చు. అర్థరహితమైన ఆచారాలను ఆచార్యుల వారు కూడా నిరసించారు. భగవంతుడు, ఏదో ఒకవర్గం వారి స్వంతం కాదని, ఏదో ఒక దేవాలయంలో మాత్రమే ఉండడని, అన్నమయ్యవారు మనసారా విశ్వసించారు. ఈ చరా చర జగత్తంతా భగవంతుని మయమే నని అన్నమయ్య గారి ప్రగాఢ విశ్వాసం.

"హరి నీ మయమే అంతాను" వంటి రచనలు ఇందుకు ఉదాహరణలు. "మానవులందరూ సమానమే" నని వీర బ్రహ్మేంద్ర స్వామి వారు చెప్పగా, అందరిలోనూ భగవంతుడున్నాడని అన్నమయ్యవారు చెప్పారు. ఉభయులూ, బాహ్యాడంబరాలను నిరసించిన వారే. ఉభయులూ ఆత్మశుద్ధికి అత్యధిక ప్రాముఖ్య మిచ్చిన వారే. ఉభయులూ తమ తమ లక్ష్యాలను సాధించడానికి, దాదాపుగా ఒకే తరహా మార్గాన్ని ఎన్నుకొన్నవారే.

ప్రస్తుతానికి అన్నమయ్య వారి రచనలను పరిశీలించుదాం-

సంగీత మథ సాహిత్యం సరస్వత్యాః స్తనద్వయమ్,
ఏక మాపాత మధురమ్, అన్య దాలోచనామృతమ్.

సంగీత సాహిత్యాలు రెండూ సరస్వతికి సహజాలంకారాలే! వినగానే వీనుల విందు చేసేది సంగీతమైతే ఆస్వాదించిన కొద్దీ అమృతాయమానమయ్యేది సాహిత్యం. అయితే రెంటికి చాలా భేదం వుంది. మొదట సంగీతాన్నే తీసుకొందాం. సంగీత మంటే సమ్యక్ గీతం — 'చక్కగా పాడబడింది' అని అర్థం. చక్కగా పాటడం అనేది ఏ కొందరికో సహజంగానే అబ్బినా సర్వసామాన్యంగా అది గురుశుశ్రూషతో రావలసిందే. అంతేకాదు సంగీతాన్నొక శాస్త్రంగా సాధించినా, సహజమూ, శ్రావ్యమూ ఐన కంఠస్వరం లేకపోతే ఆ సంగీతం రాణించదు. వాద్యాలతో కూడా సంగీతాన్ని సాధించవచ్చు. వాద్య సంగీతానికి కంఠస్వరం (గాత్రం)

ఎలా ఉందన్న ప్రసక్తే ఉండదు. అయినా వాద్య సంగీతం కూడా గాత్ర సంగీతపు అడుగ జాడల్లోనే నడుస్తుంది. కాబట్టి అదీ శాస్త్రోక్తంగా నేర్చుకోవలసిందే.

ఈ సంగీతాన్ని అధ్యయనం చేసి, శ్రావ్యంగా పాడినా వాద్యాలతో వినిపించినా జన తన్మయులౌతూ ఉంటారు. ఈ తన్మయత్వం అందరికీ అనుభవంలో ఉన్నా, అందులో శ్రోతల యోగ్యతలను బట్టి తారతమ్యం ఉండకతప్పదు. శ్రోత నాగరికుడై ఉండి, అతనిలో ఏమాత్రం సంస్కారం ఉన్నా సంగీతం అతడిని అలరించి తీరుతుంది. శ్రోతకూడా సంగీ విద్వాంసుడైతే ఇక సందేహమే లేదు.

ఇక సాహిత్యం సంగతి ఆలోచిద్దాం. ఇది రస స్ఫూర్తిని కలిగించే శబ్దార్థా సమ్మిశ్రణం. వివిధ ప్రబంధాల్లో వివిధ రసానుభవం మనకు (సహృదయులకు) కలుగుతు ఉంటుంది.

సంగీతాన్ని విన్నట్లు అందరూ సాహిత్యాన్ని వినలేరు. విని ప్రయోజనం లే కూడా. దానికి ఇంతో అంతో 'యోగ్యత' ఉండి తీరాల్సిందే! ఇంక రసాస్వాదం అన్నా దానికి శ్రోతలో ఎంతో అనుభవం సహృదయత కావాలి. ఇంక సాహిత్య రూపాలైన కా నాటకాలు రచించాలంటే దానికి వీటన్నిటికి తోడు ప్రతిభ కావాలి. ఆ విధంగా సాహి మార్గం కొంత జటిలమనే చెప్పాలి.

ఈ అభిప్రాయాన్నే నీలకంఠ దీక్షితుడు భంగ్యంతరంగా ఇలా చెబుతాడు.

"కర్ణం గతం శుష్యతి కర్ణ ఏవ
సంగీతకం సైకతవారి రీత్యా,
ఆనందయ త్యంత రనుప్రవిశ్య
సూక్తిః కవే రేవ సుధాసగంధా"

సంగీతం చెవిలో పడి పడగానే ఇసకలో నీరులా ఇంకి పోతుంది. అదే కవి సూ అయితే చెవిగుండా అంతఃకరణంలో ప్రవేశించి అమృతాయమానమై ఆనందింపజేస్తుంది.

ఆయనే మళ్ళీ ఇలా అంటాడు. —

"గాయంతి వీణా అపి వేణవోఽపి
జానంతి బాలాః పశవోఽపి చేదమ్
కావ్యాని కర్తుం చ పరీక్షితుం చ
ద్విత్రా భవేయు ర్నతు వా భవేయుః"

"అచేతనాలైన వీణ, మురళీ కూడా పాడగలవు. వివేకమే లేని శిశువులూ, పశువులూ కూడా పాటల్ని అర్థం చేసుకోగలవు. కాని కావ్యాలు రచించాలన్నా, అందులోని రసాన్ని ఆస్వాదించాలన్నా యోగ్యులిద్దరో ముగ్గురో ఉండవచ్చు. ఉండక పోవచ్చు'' అంటాడాయన.

అది నిజమే. సంగీతానికి సాహిత్యం అండ ఉండాలి. లేకపోతే ఆ సంగీతానికి జీవం ఉండదు. కాబట్టే ప్రముఖనాద బ్రహ్మలుగా పేరు పొందిన వారంతా తమ సంగీతానికి, భగవంతునిపై తమకు కల భక్తి ప్రవత్తులకూ వాగూ్ర్పాన్నిచ్చి, సరస్వతీ సమారాధకులైనారు. వారి సంగీతానికి ఆధారంగా నిలిచిన వారి సూక్తులు శ్రోతల హృదయాలపై చెరగని ముద్ర వేశాయి. వారిని తరింప జేశాయి!

ఈ దృష్టితో ఆలోచించినప్పుడు మనకు తాళ్ళపాక కవుల పద సాహిత్యం అటు శ్రోత్రపేయమైన సంగీతానికి, రసభరితమైన సాహిత్యానికి కూడా పెన్నిధి అనిపించకమానదు. అందునా అన్నమయ్య సాహిత్యం సంగతి సరేసరి. ఆయన తన కాలంలో జనులు మాటలాడు కొనే వాడుక భాషలోనే రచనలు చేశారు. అల్లాగని ఆయన సామాన్య జ్ఞానం కలవాడని మనం భ్రమ పడే పని కూడా లేదు. సంస్కృతంలో సైతం చాలా కీర్తనలు రచించాడు, సంస్కృతాంధ్రాల మేలికలయికతోనూ కోకొల్లలుగా కీర్తనలు వ్రాశాడాయన. పరిణతి నందిన అన్నమయ్య ప్రతిభ భక్తి భరితమై, ప్రజల భాషగా రూపొంది అభీష్ట దైవపు ఆరాధనంలో అంకితమైంది.

అన్నమయ్య జన్మస్థలం తాళ్లపాక. ఇది ఇప్పటి కడపజిల్లా రాజంపేట తాలూకాలో ఉంది. లక్కమాంబ ఈయన తల్లి, నారాయణ సూరి ఇతని తండ్రి.

కారణ గుణాలు కార్యానికి సంక్రమిస్తాయంటారు అన్నమయ్య బాల్యం నుంచీ ఏడుకొండలవాని భక్తుడే. కవిత్వ శక్తి కూడా ఇతనికి పూర్వ సుకృతం కొద్దీ బాల్యం లోనే కలిగింది. విద్యార్థిగా ఉన్నప్పుడే అతడు కవిత్వం కట్టి, పాట పాడితే జనం మెచ్చు కొనేవారు. అయితే ఈయన మనసెప్పుడూ భగవన్నిష్టమై ఉండేది. ఆయనకు వెంకటేశ్వరుడు ఆపద మొక్కులవాడు కాదు, ఆరాధ్య దైవం. ఈయన కూడా భగదనుగ్రహంతో తన కబ్బిన కవితను నరాంకితం చేసి వ్యర్థ పుచ్చక శ్రీనివాసుని సేవించి దానికీ, తనకూ కూడా సార్థకతను సంతరించుకొన్నాడు.

అన్నమయ్య వైష్ణవ మతావలంబి. ఈ విషయ మా యన కీర్తనలలో చాలా చోట్ల మనకు కనిపిస్తుంది. చూడండి—

1. సహజ వైష్ణవా చార వర్తనుల
సహ వాసమే మా సంధ్యా
మతి రామానుజ మతమే మాకును

చతురత మెరసిన సంధ్య'

అనే కీర్తనా,

2. ఆకాశ మడ్డమా అవ్వలయు నడ్డమా
శ్రీకాంతు భజియించు సేవకులకు
పరమ పద మడ్డమా బ్రహ్మాండధరుడైన
ధర వెంకటేశ్వరుని దాసులకును
ఇరవైన లోకముల నన్నిటా భోగించి
వరుసలను విహరించు వర వైష్ణవులకు.

అనేదీ,

3. ఈతని కరుణనేకా యిల వైష్ణవుల మైత్రి
మీ తని వల్లనే కదా మీ తిరుమణి
ఈతడే కా వుపదేశ మిచ్చె నష్టాక్షర మంత్ర
మితడే రామానుజులు ఇహ పరదైవము

అనేదీ,

4. నిత్యులు ముక్తులు నిర్మల చిత్తులు
నిగమాంత విదులు వైష్ణవులు

ఇత్యాదులు ఈయన వైష్ణవ మతస్థుడనేందుకు పరమ నిదర్శనాలు.

భక్తి అంటే అనురాగం. భగవంతునియం దమిత ప్రేమతో ఆయన స్వరూపాన్ని నిరంతరం ధ్యానం చేయటం భక్తి. వివేక చూడామణిలో—

మోక్ష సాధన సామగ్ర్యాం భక్తిరేవ గరీయసీ
స్వస్వ రూపాను సంధానం భక్తి రిత్యభి ధీయతే

"మోక్షాన్ని సంపాదించటానికి కావలసిన సామగ్రిలో భక్తియే గొప్పది. పరమాత్మ స్వరూపాన్ని అనుసంధించటం (ధ్యానం చేయటం) భక్తి" అని చెప్పబడింది. ప్రతి వ్యక్తీ తానాచరించ వలసిన కర్మల్ని ఏమరక ఆచరించాలి. దానివల్ల మనస్సు నిర్మలమై ఇహ మనిత్యమని, పరమే నిత్యమని నిత్యానిత్య వివేక రూపమైన జ్ఞానం కలుగుతుంది. అజ్ఞానం వల్ల తపస్సు, భగవద్ధ్యాన్నం, సంకీర్తనం మొదలైన పద్ధతులతో తన్మయీ భావం పొందటం భక్తి. ఈ భక్తిపైన చెప్పినట్లు కర్మజ్ఞానాలు రెండూ పూర్వాంగాలు సనకసనందనాదులు తపోధ్యానాదుల చేతా నంద గోపికాదులు సంతత భగవన్నామ సంకీర్తనం చేతా తన్మయీ భావాన్ని సాధిస్తే అన్నమయ్య

అన్నమయ్య సంకీర్తనలు ఆధ్యాత్మిక—శృంగార సంకీర్తనలని మనకు రెండు విధాలైనవి కనబడతాయి. భగవంతుని తాత్త్విక రూపాన్ని దర్శించి అన్నమయ్య చేసినవి అధ్యాత్మ సంకీర్తనలు. వీటిలో కొన్ని జీవుల సంసార క్లేశాలను, వాటిని గడిచే భగవంతుని రక్షకునిగా భావించటమనే ఉపాయాన్ని తెలియ జేస్తాయి.

ఉదాహరణకు :

ఇంతే ఇంతే ఇంకా ఎంత చూచినా
చింతల చిగురు లెక్క చేగదేరి నట్లు
x x x
ఆనిన సంసారమున నలయికలే పెక్కు
x x x
పూని హరి జేతులార బూజించు టొకటే
x x x
చనవై శ్రీ వెంకటేశు శరణను టొక్కటే
పని వడి చెరకున బండు పండినట్లు

కొన్ని సంకీర్తనలు స్వామి దివ్య స్వరూపాన్నిలా వర్ణిస్తాయి.

అరుదైన శంఖ చక్రాదు లిరుగడ గంటి
సరిలేసి యభయ హస్తము గంటిని
తిరు వేంకటా చలాధిపుని జూడగ గంటి
హరి గంటి, గురుగంటి, నంతట మేలుకంటి.

ఇది అన్నమయ్య కలలో దర్శించిన స్వామి రూపం. భగవంతుడెక్కడ వున్నదీ ఇదమిత్థమని తెలియక తికమకపడి చివరికి వెంకటాద్రిపై ఉన్నాడని తెలిసి సేవించి నాడట అన్నమయ్య.

ఇది కల్ల యనరాదు యిది నిశ్చయింపరాదు
పదిలాన గొలువగా ప్రత్యక్షమయ్యేవు
యెదలో నుండుదువని యివన్ని వేదాలు చెప్పగా
వెదకి ధ్యానము సేతు వెస గనుగొంటలేదు.
x x x
అంతటా నుందువని ప్రహ్లాదుడు చెప్పెననగా
చింతించి పట్టదలతు చేతికి చిక్కుట లేదు.
సంతత జ్ఞానాన నీ సాకారమున్నదందురు
మంతనాన బిల్తు నొక్క మాట వినబడదు.
x x x
యివల శ్రీ వేంకటాద్రి నిరవైనీ వున్నాడవు
తివిరి సేవించితిమి ద్రిష్టమాయ మాకు,

అన్నమయ్య భగవంతుని యందు నాయక భావాన్ని, తనయందు నాయికా భావాన్ని ఆరోపించుకొని చేసినవి శృంగార వర్ణనలు. ఇందులో వివిధ నాయికలు, వారికి — వెంకటేశునికీ కల ప్రేమ — ప్రణయకలహం మొదలైన శృంగారమంతా హృద్యంగా ముచ్చటించ బడింది.

ఆమె విరహోత్కంఠిత. స్వామి వచ్చునని వేచి వేసారినది. సమయానికి స్వామి రాలేదు. రాత్రి గడచి తెల్లవార నున్నది. అప్పటికి స్వామి వచ్చెనట.

ఉదయాద్రి తెలుపాయె నుడు రాజు కొలువీడె
అద నెరిగిరాడాయె నమ్మ నా విభుడు.
చన్నులపై ముత్యాల సరులెల్ల జల్లనాయె
కన్నులకు గహ్వాదవె గాంత నాకిపుడు
కన్నె కలువల జాతి కను మోడ్చినది మీద
వెన్నెల వేసంగి మొగ్గ వికసించేగదవె

X X X

పన్నీట జలకమార్చి పచ్చ కప్రము మెత్తి
చెన్నుగం గొప్పున విరులు చెరువం దురిమి
ఎన్నంగల తిరువేంకటేశుం డిదెననుం గూడె
కన్నుల మనసునుం దనియం గరుణించె గదవె

'ముగ్ధ' ఐన నాయిక యొకతె స్వామితో ఇట్లా అంటున్నది—

ఊరకుండనీరా మమ్ము నుడికించకా
గారవించె నీ నవ్వు గాలమువో నాకు
చిరుత నవ్వు నవ్వగా చెక్కు నొక్కి యెత్తి నన్ను
కరిచేవు మరికొంత కారింపేకాదా
తరి నీ మనసునను దలచినట్లుండు
గురిగా నదివో నాకు గుండెలోని అమ్మ.

మంచము పై నుండగాను మచ్చిక నా వొద్ద బండి
ముంచి చేయి వేసే వది మోపే కాదా
యెంచే నీకు జూడ నది యిచ్చక మైనట్లుండు
తెంచ రాని పొద్దు పొద్దు దిగులువో నాకు

భ్రమసి నేనేండగాను పట్టి నన్ను గౌగలించి
తమ కించే విది గొంత తగులే కాదా
అమర శ్రీ వేంకటేశ ఆదరించి కూడితివి
చెమటలు నీకుగాని సేసలు వో నాకు.

ఇట్లే ఒక ఖండిత నాయిక తన ప్రియుడు శ్రీ వెంకటేశ్వరుడు వచ్చుచుండగా తన చెలితో ఏమన్నదంటే—

ఆ మాట మీ రెరగ రాతడె కాని
తామసించినాడ నుండె తన కేలె వెరపు
విచ్చేయు మనవె విభుని నిక్కడికె
యిచ్చటనే విన్నవించె నేమి గల్లాను
ఘుచ్చట తీరదు తన మొగము చూచిన దాకా
తచ్చి వేసి నేనుండగ తన కేలే వెరపు
తప్పక చూడుమనవె తానిట్టె నా దిక్కు
యిప్పుడె మంచిది సేసె నేమి గల్లాను.
దప్పి వోదు నేడు నాకు తనతో మాటాడుదాకా
తప్పు లెల్లా వొప్పులయ్యా తన కేలె వెరపు
తలచు కొన్ముమనవె తన పొందు నా పొందు
యెలమి గాగిట దీర్చె నేమి గల్లాను
అలమె శ్రీ వెంకటేశు డందుకే మెచ్చినదాకా
తల వంచుకున్నాడు తన కేలే వెరపు.

మొదలైన శృంగార కీర్తనలు మధురంగా వుంటాయి.

ఈయన భాష చాల వరకు గ్రాంధిక–వ్యావహారిక భాషా సంకీర్ణం. సాధారణంగా గ్రంథాలలోని భాషకు, వ్యవహారభాషకు మధ్య చాలా భేదం ఉంటుంది. కాని ఆ అంతరానికి సదుమవారధిని నిర్మించాడన్నమయ్య! ఈతని కవిత్వంలో భక్తి పారవశ్యంతోబాటు, భాషా వైశిష్ట్యం కూడా మనకు కనిపిస్తుంది. ఈయన ప్రయోగాలు, సామెతలు నాటివ్యవహార భాషకు నిదర్శనాలు. ఉదాహరణకు -

చదురాలు, బాలులాల, తమ్ములాల, ఆయ, కూడుక, అప్పన, చింక, నిలచీను, ఓర్చీను, మొదలైనవి, దుర్భాషమాటలు, నిత్యకొత్తలు (ఇది ఇప్పుడు గోదావరి జిల్లాలో ప్రయోగంలో ఉండే సర్వకల్లవంటిది) వంటి పదాలు ప్రయోగాలు అన్నమయ్య కవితలో కోకొల్లలు. వు, వూ. వా. వోలతో మొదలయ్యే విధంగా వకార సంధి చేయటం ఈయన అలవాట్లు. ఇది కూడా ఉచ్చారణకు యథా తథమైన లిఖిత రూపమే.

ఇలాగే అన్నమయ్య సామెతలలో కూడా అందె వేసిన చేయి అని చెప్పవచ్చు. ఉదాహరణకు—

కోమలపు మగవాడు కోలదు లెరగునా
మరిగించి కలిసితే మరి చలి వాయదా
చివురు బలిసితేనే చేగలై నిలువనా
కూడు వండుట గంజి కొరకా

వంటివి చాలా ఉన్నాయి.

అన్నమయ్య వివిధాలాంకార రచనలో సిద్ధహస్తుడు. అతని ఉపమకు ఒక్క ఉదాహరణ—

ఏమిగల దిందు నెంతగాలంబైన
పామరపు భోగ మాపదవంటి దరయ
కొండవంటిది యాస గోడ వంటిది తెగులు
బెండువంటిది లోని పెద్దతనము
పుండువంటిది మేను, పోలించినను మేడి
పండు వంటిది సరసభావ మింతయును
కంచు వంటిది మనసు కలిమి గల దింతయును
మంచు వంటిది రతి భ్రమత వంటిది
మించువంటిది రూపు మేలింతయును ముట్టు
కెంచు వంటిది దీని ప్రియమేమి బ్రాతి

మొదలైనవి ఎన్నెన్నో ఉన్నాయి.

అన్నమయ్య తెలుగులో ఎంత సుందరంగా రచించగలడో అంత హృద్యంగానూ సంస్కృతంలో కూడా కవిత చెప్పగల దిట్ట.

ఒక ఉదాహరణ-

దేవ దేవం భజే దివ్య ప్రభావం
రావణాసుర వైర రఘుపుంగవం
రాజవర శేఖరం రవికుల సుధాకరం
ఆజానుబాహుం నీలాభ్రకాయం
రాజారి కోదండ రాజదీక్షా గురుం
రాజీవ లోచనం రామచంద్రం

నీల జీమూత సన్నిభ శరీరం ఘన వి
శాల వక్షసంవిమల జలజనాభం
కాలాహి నగహారం ధర్మ సంస్థాపనం
భూలలనాధిపం భోగ శయనం
పంకజా సన వినుత పరమ నారాయణం
శంకరార్జిత జనక చాప దళనం
లంకా విశోషణం లాలిత విభీషణం
వేంకటేశం సాధునిబుధ వినుతం

ఇలాంటి సంస్కృత కీర్తనలు ఈయన కృతుల్లో అనేకం ఉన్నాయి. అన్నమయ్య అంతటా భగవంతునే దర్శింప గలిగిన దార్శనికుడు ఆయన ఇలా అంటాడొకచోట–

హరి నీమయమే అంతాను
అరసి నీకు శరణనియెదము
X X X
యెవ్వరి బొగడిన యెక్కడ నుండిన
నివ్వటిల్లనది నీ రూపే
నెవ్వదీర నిదె నిను విశ్వరూపు
డెవ్వల నని శ్రుతు లెంచీ గాన

తన పద సాహిత్యంలో భగవత్పద పద్మాలను భజించి తన జీవితాన్ని ధన్యం చేసికొన్న మహనీయుడు అన్నమయ్య. ఆయన పద సాహిత్యంలో చాలా వరకు వెలుగొందినా వెలుగొందవలసిన నిధి తరగకుండా ఉండనే ఉన్నది.

నిజమే –

భూగర్భంలో నిక్షిప్తమై వున్న సంపదను వెలికి తీసి ప్రజలముందు ఉంచుతున్నాం. మంచిదే! ప్రజా జీవనం, సుఖసంతోషాలతో కలకల లాడవలసిందే. అలాగే మరుగు పడిన సాహిత్య సంపదను కూడా మనం వెలికి తీయాలి. తీసి – భావితరాల వారికోసం భద్రపరచాలి. తాళ్ళపాక కవుల రచనల్లో నిఘంటువుల కెక్కని పద సంపద చాలానే ఉన్నది. ఇప్పుడు బృహదాంధ్ర నిఘంటునిర్మాణం జరుగుతూ ఉన్నది గదా! అప్పుడీ పద సంచయాల్ని అందులోకి చేర్చాలి. అన్నమయ్యను గురించి ఇంకా జరగవలసింది చాలానే ఉన్నది. అందులో కొంత భాగాన్ని మా జగన్నాథరావుగారు విజయవంతంగా పూర్తిచేశారు. చేశారు గనుకనే వారిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను.

అన్నమాచార్యులవారి కీర్తనలు గాయనీ గాయకులకు చాలాకాలంగా తెలుసు. వారందరూ తమ తమ శక్త్యానుసారం ఆచార్యులవారి కీర్తనలను పాడుతున్నారు. రసహృదయులు ఆనందిస్తున్నారు.

కీ. శే. వేటూరి ప్రభాకరశాస్త్రిగారు అన్వేషించి, శోధించి, మారుమూలగా పడి వున్న అన్నమయ్య పదసంపదను వెలుగులోకి తీసుకొచ్చారు. ఆ కీర్తనలను సముచితంగా సంస్కరించి తిరుమల తిరుపతి దేవస్థానంవారు పుస్తకాలుగా ప్రకటిస్తున్నారు. కాని ఇవి 'స్వర'సహితం కావు.

ఒక కళలో విపులమైన ప్రవేశం వుండడం వేరు. ఆ కళకు సంబంధించిన 'శాస్త్రం' కూడా తెలిసిఉండడం వేరు. గొప్పగా కవిత్వం వ్రాసిన వారికి ఛందోవ్యాకరణాది శాస్త్రాలలో కూడా క్షుణ్ణమైన ప్రవేశం ఉంటుందని అనుకోనవసరం లేదు. అలాగే గొప్పపండితులైన వారు కమ్మని కవితను అల్లగలరని కూడా అనుకోనవసరం లేదు.

కానీ, కవులకు-అంతో యింతో పాండిత్యము, పండితులకు పద్యం వ్రాయగల నైపుణ్యము ఉండవచ్చు. అటు కవితారచనలోనూ, పాండిత్యంలోనూ, అసమానులనిపించు కొన్న వారి సంఖ్య స్వల్పం. ఇది సాహిత్యరంగానికే పరిమితం కావలసిన అవసరం లేదు. సంగీతం, చిత్రకళ, శిల్పకళ, వంటి వాటన్నిటికీ వర్తిస్తుంది. పరమాద్భుతంగా పాడేగాయకునికి, తను పాడుతున్న రాగంయొక్క అనుపానులన్నీ తెలుసుననలేము. కానీ తెలియడం మంచిదే! అయితే అలా తెలియ జెప్పగల వారిసంఖ్య రానురాను తగ్గిపోతున్నది. నిజానికి ఇలా జరగకూడదు. ఇలా జరగడం జాతికి మంచిదికాదు.

అన్నమయ్య కీర్తనలను-మరీ విశృంఖలంగా స్వరపరుస్తున్నారనడం అతిశయోక్తి అనిపిస్తే-ఒక క్రమ పద్ధతిలో, స్వరపరచడం లేదనైనా అనుకుందాం. ఎవరి స్థాయిని అనుసరించి వారు, ఎవరి అనుకూల్యాలను బట్టివారు, ఈ కీర్తనలను స్వరపరచి పాడుతున్నారని ఆ రంగానికి చెందిన పెద్దలంటున్నారు. దీన్ని క్రమపరచడం అవసరం! ఆ పనిని మంచాళవారు ప్రారంభించారు. అన్నమయ్యవారు సూచించిన అపురూపరాగాల నెన్నిటినో పరిశోధించి, వాటి స్వరూపాలను పునరుజ్జీవింపజేసి, ఆ రాగాలలోనే కీర్తనలను స్వరపరచారు. వ్రాతప్రతిని తయారు చేయించారు. ఒక్కొక్క కీర్తనను స్వరపరచడానికి, మూడు నాలుగు రోజులు మథనపడిన సందర్భాలున్నాయి. ఒకే రోజున రెండు మూడు కీర్తనలను స్వరపరచిన సందర్భాలూ ఉన్నాయి.

సంగీత సాహిత్యాలు, బహుజనామోదాలైన లలితకళలు. ఒక రంగంలో బాగా ప్రవేశమున్నవారికి రెండవరంగాన్ని గురించి ఎక్కువగా తెలిసే అవకాశం లేదు సరేకదా -

తక్కువగా తెలిసే అవకాశం కూడా తక్కువే! పరమరమణీయంగానూ పరమశాస్త్రోక్తంగానూ పాడుతున్న గాయకుడు ఆ పాటను, అసందర్భంగా విరిచి, ఘోరమైన ఉచ్చారణతో పాడినప్పుడు సాహిత్యారాధకుడు భరించలేడు.

శాస్త్రీయ సంగీతం విషయంలో ఇదే జరుగుతున్నది. గాయకుని గానంలో 'శాస్త్రీయ సంగీతం' ఉండవచ్చుగాక–సాహిత్యం చచ్చుబడి పోతున్నది. ఎందువల్లనంటే ఆ గాయకునికి, కీర్తనలలోని సాహిత్యంతో పరిచయంలేదు. కీర్తనకర్త, ఏ భావాన్ని అభివ్యక్తం చేయడానికి, ఏ పద సముచ్చయాన్ని వాడిందీ గాయకునికి పూర్తిగా తెలియాలి కానీ అలా తెలిసినవారు చాలా కొద్దిమందే!

ఆ కొద్ది మందిలో మంచాళ జగన్నాథరావుగారొకరు. సంగీతంలోనూ, సాహిత్యం లోనూ, వారికి గల చిరకాల 'పరిచయం' వల్ల, ఈ పనిని వారు సులభంగా నిర్వహించగలిగారు. 'పరిచయం' అని మర్యాదకోసం అనడమే. ఈ రెండు రంగాలలోనూ, వారు చేసిన కృషికి నిదర్శనాలు ఈ మూడు సంపుటాలు!

కీర్తనలోని కవి హృదయం, పఠితకు సులభంగా బోధపడడానికి అవతారికలు తోడ్పడతాయి. ఈ అవతారికలను రూపొందించడంలో సాధ్యమైనంతవరకూ కీర్తనలలోని పదాలనే ఉపయోగించడం మరో విశేషం! ఆ పదాలతో ఆనాటి వచనాశైలికి సన్నిహితంగా వుండే రీతిలో 'అవతారిక'లను కూర్చడానికి మంచాళవారు కృషి చేశారు.

రాగలక్షణం గురించి వివరించడం మరో ప్రత్యేకత. ఇలా వివరిస్తున్నప్పుడు సంప్రదాయంగా వస్తున్నపద్ధతులేవో, ఔత్తరాహులు ఇదే రాగాన్ని ఏ పేరుతో పిలుస్తారో, ఎలా ఆలపిస్తారో చెప్పడమే కాకుండా, ఆ రాగానికి సన్నిహితంగా ఉండే రాగాలనుకూడా తెలియచేయడంవల్ల, కొత్తవారు ముందు జాగ్రత్త పడడానికి వీలవుతుంది!

'పద్మాలయ'
159/2R.T.
విజయనగర్ కాలనీ
హైదరాబాద్-500457

డాక్టర్ రావూరి భరద్వా
తెలుగు ప్రసంగ కార్యక్రమ ప్రయో
ఆకాశవాణి–హైదరాబాద్-4

విషయసూచిక

అవతారిక :

ఈ పదము నందలి నాయిక స్వాధీన పతిక. నాధుడగు శ్రీ వేంకటేశ్వరుని కృప తనపై కలుగగా "ఏమయ్యా! మచ్చికతో మనము మాటలాడు కొనగా, ఇంకొకతె యెవరో తనలో తాను తిట్టు కొనినదట. ఆమెను వేడుకొని చన విచ్చి లాలించవయ్యా! ఆమె తన్నను కొనుట నిన్ననుట గాదా! మన మిద్దరమును ఏకాంతముగ నున్నప్పుడు చూచి ఆమె చెలులపై కోపగించు కొనుచున్నదట. ఆమెకు బుద్ధిచెప్పి చేరదీసి బుజ్జగించవయ్యా! ఆమె పెద్దరికమును గౌరవించి పలుకొను వాడవు నీవేగదా! ఓ శ్రీ వేంకటేశ్వరుడా! నిజము చూడబోయిన ఆమెయు, నేనును ఒకటే! నీవు నీవే" అని చెప్పు చున్నట్లుగా అయ్యవారు పాడుకొన్నారు.

ఈ పదము నందలి ధోరణి గమనించినచో 'మధుర భక్తి పరమావధిని అన్నమయ్య మూడవ చరణము నందలి ఆఖరి రెండు పంక్తులలోను సూచించినారా' అనిపించుచున్నది. ఆపె ఆపెయట, అతడాతడట. అనగా 'జీవాత్మలన్నియు నీయురము నందుండు అలమేల్మంగనగు నా రూపములే! పరమ పురుషుడవగు నీవు నీవేయని తెలుసు కొనుటయే చరితార్థత' అని అయ్యవారి యూహ కావచ్చు.

రాగ లక్షణము :

తోడి ప్రాచీన రక్తిరాగములలో నొకటి- కొందరు లక్షణకారులు దీనిని దేశీయరాగ మని చెప్పియున్నారు. కాని ఇది కొన్నివందల యేండ్లనుండి కర్ణాటక సంప్రదాయములలో ఇమిడిపోయి తనదేశీయ లక్షణములను పూర్తిగా వదలుకొనినట్లున్నది. మహాసముద్రమువంటి గంభీరసంచార సందర్భములు గల యీరాగమునందు తాళ్ళపాకవారినుండి నేటివరకు ఎందరో వాగ్గేయకారులు రచనలు చేసియున్నారు. ఇందలి గమక వరికాదులు, స్వరలిపి విధానములకు అతీతములై ఆహిరి, సైంధవి, హుసేని, నీలాంబరివంటి రాగములవలె, గురుముఖమున అభ్యసించ వలసి యున్నది. ఇందుముఖ్యముగా క్షేత్రజ్ఞుల వారి పదములయందుగల రాగభావములు ప్రాచీన ములై తాళ్ళపాకవారి రచనలయందలి ఛాయలు ఇంకను కలవని తోచుచున్నది. ఇది యిప్పటి వాడుకప్రకారము 72 మేళకర్తలలో ఎనిమిదవదిగా గుర్తింపబడుచున్నది. సంపూర్ణ సంపూర్ణము. దీనిని 'హనుమత్తోడి'యని వ్యవహరించుటయు కలదు.

తోడి—రూపకం

ఏల వూరకున్నాడవు ఇంకా నీవు
పాలించి మన లోనివే పంతాలు గావా ! ॥పల్లవి॥

మచ్చికతో నీవు నేను మాటలాడి నందుకే
తచ్చి యాపె దిట్టుకొనీ దానే తాను
విచ్చన విడి నందుకు వేడు కొనవయ్యా నీవు
నెచ్చెలి తన్నును కొంటే నిసు నంట గాదా ! ॥ఏల॥

ఇద్దరము నేక తాన ఇట్లనుండి నందుకే
కొద్దిమీర చెలులపై గోపగించీని
బుద్ధి చెప్పి చేయివట్టి బుజ్జగించవయ్యా నీవు
పెద్దరిక మాపెది నీ పేరే యింతాగాదా ॥ఏల॥

మక్కువ శ్రీ వేంకటేశ మనము గూడి నందుకే
కక్కసించి వూరకైనా గాతాళించీని
వొక్కటే ఆపె నేను వొరసి కూడితి విదె
నిక్కము దెలుసుకొంటే నీవు నివే కావా ! ॥ఏల॥

శృం : 26—455

ప. - ప ద ప మా మ || గా ప మ గ రి రి స ||
- - ఏ ల వూ ర || కు న్నా - - - డ వు ||

1. స స రి స ని ధ ని || సా - - - స రి ||
ఇం క - నీ - - - || వు - - - - - ||

2. గ మ ప ద ని స ని ద పా ప మ || గా ప మ గ రి రి స ||
- - ఏ - ల - వూ - - ర - || కు న్నా - - - డ వు ||

స స రి స ని ధ ని || సా - - - స రి || - గ మ దా ద మ || ద ప ద ని స స ||
ఇం ం క - నీ - - || వు - - - - - || - పా - లిం - చి || మ న లో - ని వే ||

- ద ని సా ం రి ని ద మ || ద ప ప మ గ గ రీ సా ||
- పం - తా - - లు - || గా - - - - - - - వా ||

- మ మ మ మా || ద ని ద మ గ మ గ రి స ||
- మ చ్చి క తో || నీ - - వు నే - - - సు ||

- స రి గ మ గ గ రి స || స ని ధా నీ సా ||
- మా - ట - లా - - డి || నం - - దు కే ||

- సాం ద ప ప ప మ గ మా || ని ని పా ద మ పా ||
- త చ్చి - యా - - - పె || తి - - ట్టు కొ నీ ||

- గ మ ప ద నీ ద మ || పా - - - - || - ద ప ద ని ద || స ద ని సా - |
- దా - నే - - తా - || ను - - - - || - వి చ్చ న వి డి || నం - దు కు - |

స రిం గ మ గ గ రీ సా || స ని దా నీ సా ||
వే - డు - కొ - న వ || య్యా - - సీ వు ||

- ని ని ని ద స రీ || స స ని ని ద ద ప దా ||
- నె చ్చె లి త - - || న్ను ను - కొం - - - ఛే ||

- గ మ ప ద ని స ని ద ప మ || ద ప ప మ గ గ రీ సా ||
- ని - ను - నం - - - ట - || గా - - - - - - - దా ||

- ప ద ప మా మ || గా ప మ గ రి రి స ||
- ఏ - ల వ్రా ర || కు న్నా - - - డ వు ||

అవతారిక :

ఈ కీర్తనమునందు "ప్రాణులు పొల్లకట్టు దంచి దంచి పోగులువేసుకొనునట్లు పనికి రాని పనులయందు పడి తిరుగుచుందురు. భగవంతుడైన హరిని భజించుటచే ముల్లును ముల్లుతోనే తీసినట్లు సుఖపడుదురుగదా ! ఆనిన సంసారమునందు యలయికలబడి అల్లాడుచుందురు. పూని హరిని గొలిచి పుణ్యములనార్జింపరాదా ! తన విజ్ఞానములను తానే తలచుకొనుటలో నేమున్నది? శ్రీవేంకటేశ్వరుని శరణమనిన జీవికి తియ్యనిదగు చెఱకున పండుపండినట్లై, ఆనందమును కలిగించును కదా!" అని అయ్యవారు బోధించుచున్నారు.

తోడి—రూపకం

ఇంతే యింతే యింకా నెంత చూచినా
చింతల జిగురు లెక్క చేగ దేరినట్లు. ॥పల్లవి॥

వుల్లములో నెంచ నెంచ నుద్యోగములే పెక్కు
పొల్లకట్టు వంచ దంచ బోగులైనట్టు
బల్లిదుని హరినాత్మ భావించుటొకటే
ముల్ల (ల్లు) ముంట దీసి సుఖమున నుండినట్లును. ॥ఇంతే॥

ఆనిన సంసారమున నలయికలే పెక్కు
చానిపి జవి వేడితే జప్పనైనట్టు
పూని హరి జేతులారా బూజించు టొకటే
నూనె గొలిచి కుంచము నుసికిలినట్లు. ॥ఇంతే॥

వెనక దలచుకొంటే విజ్ఞానములే పెక్కు
తిన దిన వేమెల్లా దీపైనట్టు
వనవై శ్రీ వేంకటేశు శర ణనుటొక్కటే
పని వడి చెఱకున బండు పండినట్లు. ॥ఇంతే॥

అ : 10–80

ప. ద ని సా స ని దా || ద ప ప మ పా - - ||
ఇం - తే యిం - తే || యిం - - - కా - - ||

ప ప మ గ గా - - || గ మ ప ద ని ద పా ||
నైం - - - త - - || చూ - - - - చి నా ||

మ ప ద ప మా - || మ ప ద ప మా మ ||
చిం - - భ ల - || జి - గురు లె క్క ||

రి స రి గ మ ప గ || మ ద ప ద ద మ ప ద నీ ||
చే - - గ దే - రి || న - - - ట్లు - - - - || ||ఇంతే||

చ. - ప ద ప మ మ ప || గ మ ప మ ప ద ప మ గ రి సా ||
- వె న క ద ల చు || కొం - - - - - - టే - - - - ||

- స సా స ని ధా || నీ సా సా ||
- వి జ్ఞా న - ము || లే పె క్కు ||

- స రి గ మ ప ద నీ || ద ప దా - - ||
- తి న ది న వే - - || మె - ల్లా - - ||

ద ని సా - ని ద ప ప మ పా || ప ప మా పా - - ||
తీ - - - - వై - - - - || న - - ట్టు - - ||

- ద ప దా దా || ద గ రి సా స ||
- చ న వై (శ్రీ) || వెం - క టే శు ||

- స రి గ మ గా || - రి సా - - ||
- శ ర ణ ను టొ || - క్క - - - ||

- ద ని స స రి స స ని || స ని ని ద ని ద ద మ పా ||
- ప ని వ డి చె - అ - || కు - న - పం - - - డు ||

రి స రి గ మ ప గ || మ ద ప ద గ మ ప ద నీ ||
వం - - డి న - - || ట్లు - - - - - - - - ||

||ఇం తే||

అవతారిక :

శ్రీ వేంకటేశ్వరుని దాసులకు చతుర్దశ భువనముల యందును పొందరానిది, దాటరానిది, అందరానిది యనునవి ఉండవనియు, హరిదాసులైన వారికి అన్నియును వశమగుననియు చెప్పుచు హరిభక్తియెంత గొప్పదో అయ్యవారు విశదీకరించుచున్నారు.

రాగ లక్షణం :

భూపాలం ప్రాచీనరక్తిరాగములలో నొకటి. ఇది యిప్పటి వాడుక ప్రకారము 8వ మేళమగు హనుమతోడి జన్యము.

ఆరోహణ : స రి గ ప ద స

అవరోహణ : స ద ప గ రి స ॥

దీనిని కొందరు మాయామాళవగౌళ జన్యము గాపాడుచుండుటయు కలదు. కాని రేవగుప్తి, బౌళి మొదలగు రాగములు 15 వ మేళజన్యముగా వాడుకయందుండుట వలన అట్లు పాడినచో భూపాళకు ప్రత్యేకించబడిన రాగస్వరూప మేర్పడదు. దీనిని లక్షణకారులందరు 8వ మేళజన్యమనియే చెప్పియున్నారు. ఇందు ప్రాచీన వాగ్గేయకారుల రచన లచ్చటచ్చట కానవచ్చుచున్నవి. సంప్రదాయము నెరిగిన విద్వాంసులు తోడి జన్యముగానే పాడుచున్నారు.

భూపాళం — తిశ్రఏక

ఆకాశ మడ్డమా అవ్వలయు నడ్డమా
శ్రీకాంతు భజియించు సేవకులకు. ॥పల్లవి॥

పాతాళ మడ్డమా బలిమధన దాసులకు
భూతలం బడ్డమా పుణ్యులకు
సేతు కైలాసములు చిర భూములిన్నియును
చే త్రోవలట పరమ భాగవతులకును. ॥ఆకాశ॥

అమరావతడ్డమూ హరి దాసులకు మహా
తిమిరంబు లడ్డమూ దివ్యులకును
కమలాసనుని లోకం బదియు నడ్డమూ
విమలాత్ములై వెలుగు విష్ణుదాసులకు. ||ఆకాశ||

పరమ పద మడ్డమూ బ్రహ్మాండ ధరుడైన
ధర వేంకటేశ్వరుని దాసులకును
యిరవైన లోకము లనిన్నిటా భోగించి
వరుసలను విహరించు వర వైష్ణవులకు. ||ఆకాశ||

అ : 5–191

ప. స రి గా పా | గా రి సా || స రి గా పా | గా రి సా - ||
ఆ - కా శ | మ డ్డ మూ || అ - వ్వలయు | న డ్డ మూ - ||

గా పా పా | ప ప ద ప పా || గా ప గ రి | సా - - - - ||
శ్రీ కాం తు | భ జి యిం - చు || సే వ కు ల | కు - - - - || ||ఆకాశ||

చ. ప గ గ ప పా | పా ద పా - || ప గ గ ప పా | పా ద ద పా ||
పా - తా - ళ | మ డ్డ మూ - || బ లి మ ధ న | దా సు ల కు ||

ప గ గ గ పా | పా ద ద పా || ప గ ప ప ప ద | పా - - - - ||
భూ - త లం - | బ డ్డ మూ - || పు - ణ్యు ల కు - | ను - - - - ||

ప గ ప ప దా | ద స స స సా || స స రి గ రి | సా స స సా ||
సే - తు కై - | లా - స ము లు || చి ర భూ - ము | లి న్ని యు ను ||

ప ద సా సా | ద ద ప ప పా || గ ప గ గ రి | గ రి సా - ||
పై - త్రో వ | ల ట ప ర మ || భా - గ వ తు | ల కు ను - || ||ఆకాశ||

అవతారిక :

త్రన కాలమునాటి తిరుమలనాథుని వైభవములు ఎట్లుండెడివో అన్నమయ్యవారు ఈ కీర్తనమున చెప్పుకున్నట్లు తోచుచున్నది. మణిమయ కాంతులతో ఆభరణములు, అలంకారములు, దీపములుగలిగి, కన్నులవైకుంఠముగా నుండియుండవచ్చును. హరి భక్తులటునిటు నడయాడుచుండగా సుస్వరయుక్తమగు వేదమంత్రాదులు వినవచ్చుచుండగా నిత్యోత్సవములతో వెలుగొందు స్వామివారిని, వారి వైభవమును తాను స్వప్నమునందు కనుగొనిన రీతిగా గీతరూపమున అయ్యవారు పాడుకొన్నదే యీరచన.

భూపాళం — ఝంపె

ఇప్పుడిటు కలగంటి నెల్లలోకములకు
నప్పడగు తిరువేంకటాద్రీశు గంటి. ॥పల్లవి॥

అతిశయంబైన శేషాద్రి శిఖరముగంటి
ప్రతిలేని గోపుర ప్రభలుగంటి
శతకోటి సూర్యతేజములు వెలుగగ గంటి
చతురాస్యు బొడగంటి జయ్యాన మేలుకంటి. ॥ఇప్పు॥

కనకరత్న కవాటకాంతు లిరుగడగంటి
ఘనమైన దీప సంఘములు గంటి
అనుపమ మణి మయమగు కిరీటము గంటి
కనకాంబరము గంటి గ్రక్కున మేలు కంటి. ॥ఇప్పు॥

అరుదైన శంఖ చక్రాదు లిరుగడ గంటి
సరిలేని యభయ హస్తము గంటిని
తిరు వేంకటాచలాధిపుని జూడగ గంటి
హరి గంటి గురు గంటి నంతట మేలు కంటి. ॥ఇప్పు॥

ప. స రి గా గ | గ ప పా ప || పా ద పా | గ గ రి సా ||
ఇ ప్పు డి టు | క ల గం టి || నె ల్లో లో | క ము ల కు ||

సా రి గ గ | గ ప గా రి || స రి గ ప గ | గ రి సా - ||
న ప్పు డ గు | తి రు వేం క || టా - ద్రీ - శు | గం - టి - || ||ఇప్పు||

చ. గ గ గ గ ప | ప ప ద ప ప || ప గ ప ప ద | ద సఁ సఁ సఁ సఁ ||
అ తి శ యం - | బై - న శే - || షా - ద్రి శి ఖ | ర ము గం - టి ||

ఠి సఁ రిఁ గఁ గఁ | గఁ రిఁ రిఁ సఁ సఁ || సఁ సఁ రిఁ రిఁ గఁ | గఁ గఁ గఁ గఁ గఁ ||
ప్ర తి లే - ని | గో - పు ర - || ప్ర భ లు క ను | గొం - టి - - ||

సఁ రిఁ రిఁ గఁ గఁ | గఁ గఁ గఁ గఁ గఁ || రిఁ రిఁ గఁ గఁ పఁ | గఁ గఁ రీఁ సఁ ||
శ త కో - టి | సూ - ర్య తే - || జ ము లు వె లు | గ గ గం టి ||

సఁ రిఁ రిఁ గఁ గఁ | గఁ రిఁ రిఁ సఁ స || సఁ సఁ నిఁ ద ద | ద ప గ రి స ||
చ తు రా - శ్య | పొ డ గం - టి || జ - య్యా న - | మే - ల్కాం - టి ||
||ఇప్పు||

అవతారిక :

ఇందలి నాయిక శాంతురాలు, చతుర, ప్రౌఢ. నాయకుని చేతలను చెప్పుచు "నీవు పిలచితివి గనుక నీ చెంతకు వచ్చి ప్రేమను చూపితిని. నీవలిగి యుంటే పలయలిగితివని అడిగితినా! నీవు నిలిచి ప్రేమతో చూచితివి గనుక నిన్ను నేను చూచితిని. నీవు తలవంచుకొని యుండినచో నే నేమైన అనియుందునా ? నీవు నన్ను చెనకితివి గనుక నేను చేబలిమి చూపవలసి వచ్చినది. నీవు మనసిచ్చి వచ్చితివి గనుక మారుగా నేనవ్వితిని. నీవు నన్ను పైకొంటివి గనుక మారుచేసితిని. నిన్నేమైనా మాయలుపన్ని వలలు వేసితినా పోనిమ్ము. ఇట్లే నా శ్రీవేంకటేశ్వరుడు నన్నేలుకొన్నాడు. జీవాత్మపరమాత్మలవలె మనమిద్దరమొకటైనప్పుడు నేరములు నెపములు ఎంచుట మనకేల"? అని తనమనోభావములను శ్రీవేంకటేశ్వరునకు చెప్పుకొని ఆనందించుచున్నది.

భూపాళం — త్రిశ్రఏక

మూలనున్న వారి నీవు ముంగిట వేసేవు గాక
గోలవై యూరకుండితే కొంగు వట్టేనా! ॥పల్లవి॥

పిలువగాబో నీతో ప్రేమమున నూకొంటి
అలిగినట్టే వుంటే నదేమనేనా
నిలిచి చూడగబోనే నిన్ను జూచితిని
తలవంచుకొనియుండే దడవబోయేనా! ॥మూల॥

చెనకగాబోనే జే బలిమి చూపితిని
కొనగొనలనే వుంటే గోర దీసేనా
మనసిచ్చి నవ్వగాబో మారుకొని నవ్వితిని
వెనకటివలె నుండే వేగిరించేనా! ॥మూల॥

పైనొరగగానే పో పంతానకే కూడితిని
మాని నీవూరకుండితే మాయ నేసేనా
యీ నెపాన శ్రీవేంకటేశ నన్ను నేలితివి
నేనే నీవైన మీద నేరమెంచేనా! ॥మూల॥

శృం: 27—504

ప. పా ద పా గ | రి గ రి స | ప ద స స స రి | గా రి సా స ||
మూ ల ను న్న | వా రి నీ వు | ముం - గి ట వే - | సే వు గా క ||

స రి గ పా - | ప ద సఁ ద ద ప | గ రి గ ప ప ద | పా - - - - ||
గో - ల వై - | యూ - ర కుం డి తే | కొం - గు వ ట్టే - | నా - - - - ||మూల||

చ. ప ద సఁ ప ద ప | గా రి సా | ధ ధ స స స రి | గ ప గ రి సా ||
పి లు వ గా - - | బో నీ తో | ప్రే - మ ము న - | నూ - కొం - టి ||

స ద ద ప దా | ద ప దా - - | ప ప గ ప ప ద | పా - - - - ||
అ లి గి న ట్టే | యుం - చే - - | న దే - మ నే - | నా - - - - ||

ప ద సా సఁ రిఁ | గఁ రిఁ గాఁ - - | రిఁ గఁ పఁ గాఁ రిఁ | సాఁ రిఁ సఁ సాఁ ||
ని లి చి చూ- | డ గ బో - - | నే - - ని న్ను | చూ చి తి ని ||

ప ద సఁ రిఁ గఁ గాఁ | గఁ రిఁ రిఁ సఁ సఁ సఁ | సాఁ రిఁ సఁ ద ప ద ప | గ ద పా - - ||
త ల వం - - చు | కొ ని యుం - చే - | త డ - వ - బో - | యే - నా - - ||
||మూల||

అవతారిక :

"జగత్తును కల్పించి వేరువేరు శక్తుల నొసగి, వివిధరూపములతో దేవతలను సృష్టించి, వారివారికి పనుల కల్పించి జీవులను పుట్టించి, పెంచి లయింప జేయుచు క్రీడించుచున్న నీవు పరమాత్ముడవై యుండియు, శత్రుసంహారమునకు కారణముగా నీభార్యనే పెట్టితివి నీకు బిడ్డల మైన మమ్ములను మృత్యుభయముతో నిత్యము బాధపడునట్లెల జేసితివి ?" అని అయ్యవారడుగు చున్నారు.

రాగ లక్షణం :

ధన్యాసిరాగము ప్రాచీనము. ఇప్పటి పద్ధతిప్రకారము ఇది 8వ మేళమగు **తోడి** జన్యము. వెంకటమఖి ఈ ధన్యాసి రాగము నారీరీతిగౌళ మేళజన్యముగాను, భాషాంగముగాను చెప్పియున్నారు. ఐనను సుబ్బరామ దీక్షితులవారు ఈధన్యాసియందు శుద్ధరిషభ ప్రయోగములే యుండుటవలన దీనిని **తోడి**జన్యముగనే పాడుట సంప్రదాయముగా నున్నదని చెప్పియున్నారు. ఇది రక్తిరాగము. పూర్వులరచనలు, భక్తిరసప్రధానములగు కీర్తనలు ఎన్నోయీరాగమున గలవు.

ఆరోహణ : స గ మ ప ని స !

అవరోహణ : స ని ద ప మ గ రి స !

ధన్యాసి — ఝంపె

ఏలయ్య పరమాత్మ యేలికవు మాకునై
నాలినే పెట్టితివి నాడూను
కాలునికి మమ్మునరిగాపులే కమ్మనుచు
నేలనే తిప్పేవునేడూను ! ॥పల్లవి॥

భారమగు నీటిలో బవళించి నీ వాది
నారాయణుడవైతి నాడూను
పైరుగా నిందరిని ప్రకృతి లోపలదెచ్చి
నారుగా బోసితివి నాడూను !

నారపేరిడి తండ్రి నందనుని బిలువ గరు
ణారసము నించితివి నాడూను
చేరికడు మమ్ము రక్షింప నోపక వట్టి
నేరములె యెన్నేవు నేడూను ! ॥ఏలయ్య॥

దట్టముగ జొచ్చి యిందరి దేహములలోన
నట్టనడు మెక్కితివి నాడూను
అట్టలుగ బ్రహ్మాండ మవియించి జంతువుల
నట్టేటముంచితివి నాడూను
ఒట్టి యిందరికి సరయూ (యువు) దరిని మోక్షంబు
నట్టు కొట్టితి గొంత నాడూను
పొట్టపొరుగున దెచ్చి భూతముల మెడగట్టి
నిట్టి (ట్ట) పిడి నేపేవు నేడూను ! ॥ఏలయ్య॥

పొలుపుగా మమ్మిట్లు బుట్టించు కొరకు నే
నలిన నాభుడవైతి నాడూను
పలువేలుపులకెల్ల పదవులన్నియు నొసగి
నలుగడల నునిచితివి నాడూను
చలముకొని దానవుల జక్కాడిదేవతల
నలకువలు దీర్చితివి నాడూను
చెలగి యిందరి గావ శ్రీవేంకటాద్రిపై
నెలకొనిటు నిలిచితివి నేడూను ! ॥ఏలయ్య॥

ప. స గ మా ప । ప ప పా మ ॥ పా ని ని స । ని ద ప పా ॥
ఏ - ల య్యా । ప ర మా త్మ ॥ ఏ లి క వు । మా - కు నై ॥

ప ని స స్థా రి స । ని స ని ద ప మ ॥ ప ని స రి ని । సా - - - ॥
ఆ - లి నే - - । పె - - ట్టి తి వి ॥ నా - డూ - - । ను - - - ॥

ప ని స స స । స గ రి స రి ॥ ని స సా రి స । ని స ని ద ప మ ॥
ఖా - లు ని కి । మ - మ్మ స రి ॥ గా పు తే - - । గ - - మ్మ ను చ ॥

ప ని స సా రి స | నీ స ని ద ప మ || ప మ గ రి | సా - - - ||
నే - ల నే - - | తి - - ప్పే - వు || నే - డూ - | ను - - - ||

చ. గా మ ప ప | గా రి సా || స గ రి స రి | రి ని సా స ||
భా ర మగు | నీ టిలో || ప వ ళిం - చి | నీ - వా ది ||

స గ మా మ | మ ప ప మ గ గ || గ మ పా - | పా - - - ||
నా - రా య | ణు డ వై - - తి || నా - డూ - | ను - - - ||

గా మ పా | ప ని ద ప మ || గ మ ప పా | ని ని సా స ||
పై రు గా | నిం - ద రి ని || ప్ర కృ తిలో | ప ల దె చ్చి ||

ప ని స స ని స ని | ద ప ప మ గ || రి స రి నీ | సా - - - ||
నా - రు గా - - - | పో - సి తి వి || నా - డూ - | ను - - - ||

ప ని ని ని ద | ప ప ప ప మ || ప ని ని ని ని | ని ద ప ప మ ||
నా - ర పే - | రి డి తం - డ్రి || నం - ద ను ని | పి లు వ గ రు ||

ప ని స స స | స గ రి ని || ని ద పా నీ - | సా - - - ||
ణా - ర స ము | నిం - చి తి వి || నా - - డూ - | ను - - - ||

ప ని స స గ | మ గ రి స ని || ప ని స స ని | ద ప నీ స ||
చే - రి క డు | మ - మ్ము ర - || ఊం - ప నో - | ప క వట్టి ||

ప ని స స ని | ద ప పా మ || గ రి స రి ని | సా - - - ||
నే - ర ను లె | యె - న్నె వు || నే - - డూ - | ను - - - || ||పల

అవతారిక :

ఇందు నాయిక విరహార్త. "మాచెలి విరహార్తయై మనసు నిలుపలేక మాటలాడ లేక నీ కొరకై ఎదురు చూచుచున్నది. ఈమెను లాలించి మన్నించి పలుకొనవయ్యా శ్రీ వేంకటేశ్వరుడా" అని చెలులు శ్రీ వేంకటేశ్వరునితో చెప్పుచున్నారు.

ధన్యాసి – రూపకం

చిత్తగింతువు రావయ్య చెలికడకు
పొత్తుల తలపోతల బోగించీని ॥పల్లవి॥

మనసు నిలువ రాక మాటలను బొద్దువోక
వొనరి విరహమున నున్నది చెలి
కొనలు సాగిన యాల కొప్పున బెట్టే సేస
దనివోక కూటమికి దమకించీని. ॥చిత్త॥

చెమటల దొప్పదోగి సిగ్గులనే కడుమాగి
అమరిన జవ్వనాన నలసీ జెలి
తిమురు వలపులను తియ్యని సొలపులను
జమళిపులకలతో జాజుకొనీని. ॥చిత్త॥

యెగురు చూపులు చూచి యిట్టె కౌగిటికి లాచి
ముదమున జేతులెత్తి మొక్కీ జెలి
అదన శ్రీవేంకటేశ అట్టె నీవు గూడగాను
వుదుటు గళలు రేగి వూరుపు లాగీని. ॥చిత్త॥

రేకు: 25-168

ప. సా రి స నీ - ద ప మ || ప ని స రి స రి ని స ||
చి త్త - గిం - - తు వు || రా - వ - - - - య్యా - ||

గ మ పా ని ప మా ప మ || గా ప మ గ రి సా ||
చె లి క - - డ - - || కు - - - - - - ||

- స మ మ మ మ || మా ప ప మ గా ||
- పొ త్తు ల త ల || పో త ల - - ||

- గ మ ప ని సా రి స || సా ని ద ప మ గ మ ప ని ||
- బో - గిం - చీ - - || ని - - - - - - - - - || ||చిత్త||

చ. - ప ప ప ప ప ప మ || గా ప మ గ రి సా ||
- మ న సు ని లు ప - || రా - - - - క ||

- ప ని స గ మా || మా ప మ గ మ పా ప ||
- మా - ట ల ను || ప్రో - - - ద్దు వో క ||

- గ మ పా ప ని || సా రి ని సా ని ద పా ||
- వొ న రి వి ర || హ - - ము న - - ||

ని ప మా ప మ గా ప మ గ రి || సా రి ని సా - - ||
ను - - న్న - - ది - - - || చె - - లి - - ||

- ప గ మా పా ప || ని స ని ద పా ప మ పా ||

- గ మ ప ని సఁ || సాఁ రిఁ ని సాఁ సాఁ ||
- కొ ప్పు న - బె || ట్టి న - సే స ||

- సఁ మఁ మఁ గఁ పఁ మఁ గాఁ || రిఁ సఁ రిఁ ని సాఁ ||
- త ని వో - క - - || కూ - ట మి కి ||

ప ని సఁ రిఁ సఁ ని దా పా || ని ప మా ప మ గా గ మ ప ని ||
త - మ కిం - - - || చీ - - ని - - - - - - ||

ప. సా రిఁ సఁ నీ - ద ప మ || ప ని సఁ రిఁ సఁ రిఁ ని సఁ ||
చి త్త - గిం - - తు వు || రా - వ - - - య్యా - ||

అవతారిక :

నాయిక రమణునితో "యెడ మాటలు మాని చిడిముడి చూపులు వదలి, నా భాగ్యము పండించి నా ముద్దు చెల్లించి నన్నేలుకొమ్మనవే! ఆతనితో పెనుగులాడుట నా వశమా? నేను ఆడుదానను కాదటవే! ఆతడు వేళ యెరిగి పిలిచెదనంటే అది నాకెట్లు తెలుసునే! ఇన్నిమాటలేల ఒక్కటే విన్నపము. వచ్చి నన్నేలుకొమ్మనవే" అని దూతికతో చెప్పి నాయకునకు మనవు లంపుచున్నది.

ధన్యాసి — త్రిపుట

ఒక్కటి విన్నపమే వున్నమాట లికనేల
యిక్కువతో రమణున కెరుగించ గదవే ! ॥పల్లవి॥

యెడమాటలాడే నంటే యెందాకా దిరుగవచ్చు
నడుమ దన చిత్తము నాభాగ్యము
తడయక చూచేనంటే తనివి యెంతటగల్లు
చిడి ముడి నా చనవు చెల్లించుమనగదే !! ॥ఒక్కటి॥

యెలమి పెనగేనంటే యెంతట దీరినాస
బలిమికాడు తాను భామను నేను
వెలయ బిలిచేనంటే వేళ యెట్టుగా దెలుసు
తలకొని నను నిట్టే దయజూడు మనుమీ !! ॥ఒక్కటి॥

వెస బెండ్లియాడేనంటే వేడుకకు విలువేది
వసమాయదా నాకు వలపు నాది
యెసగి శ్రీవేంకటేశుడేలె నన్ను దూరనేల
పొసగ నన్నికనిట్టే భోగించుమన (ని) వే ॥ఒక్కటి॥

శృం : 13-160

ప. - - ప ప ప మ గ గ రి రీ || సా స గ రి స రి ని సా ||

- - ఒక్క - - - - టి - - || వి - - న్న - ప - మే ||

- - ఫ ని సా గా || మ ప ప మ గ మ ప ని సా రి స ని ద ||

- - వు - న్న మా || ట లి క - నే - - - - - - - - ||

పా సా స ని ద ప నీ || సా - స మ గ గ రి రీ ||

ల యిక్కు - - - - వ || తో - ర మ - ణు - - ||

సా ప ని సా రి స ని ద పా ప మ || గ మ

ని కె రి గిం - - - - - చ గ - || ద వె ||ఒక్కటి||

చ. - - ప ప పా ని స ని ద || ప మ గా ప మ గ రి సా ||

- - యెడ మా ట - - - || లా - డే నం - - - జే ||

- - ఫ ని సా గా || మ పా ని స ని ద పా ||

- - యెం - దా కా || తి రు గ - - - వ ||

పా గ మ ప ని ద ప ప || ప మ గ రి సా - - ||

చ్చు న డు మ - - త న || చి - - త్త ము - - ||

- - స ప ప ప మ గ మా || పా - ని స ని ద పా ||

- - నా - ఖా - - - - || గ్య - ము - - - - ||

- - గ మ ప ని సా || సా మా ప మ గ రి రీ సా ||

- - త డ య - క || చూ సే - - నం - - జే ||

- - ప ని సా - గ రి స || స ని రి స ని ద పా ప మ ప ని ||

- - త ని వి - - యెం - || త - ట - - - క - - లు - ||

సా స స మా ప మ గా గ రి రీ || స గ రి స రీ సా స ని సా ||
గు చి డి ము - - - డి - నా || చ - న - - వు - - - ||

- - ప ని సా రి స స ని నీ స ని ని ప || పా ని ప ప మ గా ప మ గ రి సా - గ ||
- - చె - ల్లిం - - - - చు - - - - || మ - - న - - గ - - - దే - - ||

మా ప ప ప మ గ గ రి రీ ||
- ఒ క్క - - - టి - - ||

అవతారిక :

ఈ కీర్తనమున "పరమాత్ముడగు శ్రీ వేంకటేశ్వరుని యునికి నిజమా కల్లయా అని చెప్పుటకు వలను గాకున్నది. దేవదేవుని యునికిని ప్రత్యక్షముగా తెలుసుకొని అలౌకికానుభవము లను పొందుచునేయున్న జీవుడు, తన మాయామయమగు అవిద్యయందు మునిగి తెలియ జాల కున్నాడు" అని అయ్యవారు పాడుకొనుచున్నారు.

ధన్యాసి – త్రిపుట

ఇది కల్లయనరాదు యిది నిశ్చయింపరాదు
పదిలాన గొలువగా ప్రత్యక్షమయ్యేవు ! ॥పల్లవి॥

యెదలో నుండుదువని యివన్ని వేదాలు చెప్పగా
వెదకి ధ్యానము సేతు వెస గనుగొంటలేదు
చెదరకందే మరి జీవుడు నున్నాడందురు
పదిలముగా జూతు భావించరాదు !! ॥ఇది॥

అంతటా నుందువని ప్రహ్లాదుడు చెప్పెననగా
చింతించి పట్టదలతు చేతికి చిక్కుటలేదు
సంతతజ్ఞానాన నీ సాకార మున్నదందురు
మంతనాన బిల్తునొకమాట వినబడదు !! ॥ఇది॥

రవిలో నుందువని సురలు నిన్నుగొలువగా
తవిలి పూజించేనంటే దగ్గరి వచ్చుటలేదు
యివల శ్రీవేంకటాద్రి నిరవై నీ వున్నాడవు
తివిరి సేవించితిమి ద్రిష్టమాయ మాకు ॥ఇది॥

అ : 8–210

ప. - - ప ని | సా సా || ని స రి స ని స | ని ద పా ||
- - ఇ ది | క ల్ల || య - న - - - | రా - దు ||

- - గ మ | ప ని ద ప మా || మ గ ప మ గ రి | సా రి ని సా ||
- - ఇ ది | ని - - - శ్చ || యిం - ప - - - | రా - - దు ||

- - ప ని | సా సా || స గ రి స రి ని | సా సా ||
- - ప ది | లా నా || గో - లు - - - | వ గ ||

- - ప ని | సా రి స ని ద పా || మ గ మ పా మ | మ గ రీ సా ||
- - ప్ర - | త్య - - - - షు || మ - - - - | య్యే - - వు || |

చ. - - గ మ | పా మా || ని ప ప మ గా || గ రి రీ సా ||
- - యె ద | లో నుం || డు - దు - - || వ - - ని ||

- - ని ని | సా రి స ని స ని ధ ఫా || ని సా | గా మా ||
- - యి న్ని | వే - - - - దా - - || లు చె | ప్ప గా ||

- - గ మ | ప ని నీ || ని సా రి స ని స | ని ద పా ||
- - వె ద | కి - ధ్యా || న ము - - - - | సే - తు ||

ప మ గ మ | ప ని ద ప మా || గ మ పా - మ | ప మ గ రి సా ||
- - వె స | గ - - - ను || గొం - ట - - | లే - - - దు ||

- - ప ప | ప ని ప మ ప ని పా || ప ని స రి ని స | స గ రీ సా ||
- - చె ద | ర - - - కం - - || దే - - - - - | మ - - రి ||

- - స ప | ప మ గ రి గ రి సా || నీ సా రి స ని ధ | ప ని సా ||
- - దే - | పు - - - డు - - || ను న్నా - - - - | డం దు రు ||

- - స ని | గా గా || గ ప మ గ రీ | సా రి ని సా ||
- - ప ది | ల ము || గా - - - - | జూ - - తు ||

- - ప ని | స రి స ని ద ప మ గ || ప మ ని ప ప మ | గ గ రి సా ||
- - ఖా - | విం - - - చ - - - || రా - - - - - | దు - - - || ||ఇది||

అవతారిక :

ఈ కీర్తనమునందు "కన్నులకు కనబడుచున్న ఈ జగత్తంతయు ఓవిష్ణువా! నీ మహిమయే! ఐనను నాయంతరాత్మవై నీవుండుట వలన నాకు అదియే వైకుంఠము. ఇక అంతులేని నరకపుల వెరపు నాకేల ? నా తనువునందు అనవరతము నీ నామజపము నెలకొనియున్నది, నీవు కల్పించిన మాయామయమగు సంసారపు భయము నాకేల ? రేపన్నదానిలో యేమున్నదో, తెరమరుగు చేసిన ఓ దేవుడా! నాచుట్టునుండెడి వారందరును నాకు చుట్టములే! సద్గురుని యనుగ్రహమువలన నీమరుగు చొచ్చితిని. శ్రీవేంకటేశ్వరుడా! నీదాసుడనైన నేను పుట్టినట్లేయుండి నను నాయెంగిలు లెల్ల బాసినవి" అని అయ్యవారు ఆత్మసమర్పణము చేసికొనుచు స్వామియగు శ్రీవేంకటనాథుని కీర్తించుచున్నారు.

ధన్యాసి — ఝంపె

పుట్టినట్టె వున్నవాడ పోలేదు రాలేదు
యిట్టె నీదాసుడనైతే యెంగిలెల్ల బాసె ! ॥పల్లవి॥

వెలినున్న జగమెల్ల విష్ణుడ నీమహిమే
అలరి నాలోన నీవే అంతరాత్మవు
తెలిసి నేనున్న చోటే దివ్యవైకుంఠము
వెలలేని నరకముల వెరపెల్ల దీరె ! ॥పుట్టి॥

తనువుతో నుండేది నీ తలచిన తలపేనా
మనుపు సంసారము నీ మాయచేతిదే
పనుల నాకర్మము నీపంచినట్టి పనుపే
మనసులోపలి యనుమానమెల్ల బాసె ! ॥పుట్టి॥

తెరమరుగు దినాలు దేవుడ నీకల్పితమే
సొరిది యీసురలెల్ల చుట్టాలె నాకు
నిరతి శ్రీవేంకటేశ నీమరగు చొచ్చినేడు
గురునియానతి చేత గొంకులెల్ల బాసె ! ॥పుట్టి॥

ప. స స స ని దా పా । ప మ పా ప ప మ గ మా ॥
పు ట్టి న - ట్టె - । పు - న్న వా - - - డ ॥

గ మ ప ని ద ప మ గ । ప మ గ రి సా స ॥
పో - తే - - దు - - । రా - - - లే దు ॥

స మ మ మా । మ ప ప ప మ గ మా ॥
యి ట్టె నీ దా । సు డ నై - - - తే ॥

ప ని స గ రి స । సా రి ని సా ॥
యెం - గి లె ల్ల । బా - - నె ॥ ॥పుట్టి॥

చ. - ప ని నీ ని । రి స ని ద పా ప మ ॥
- వె లి ను న్న । జ - గ - మె ల్ల - ॥

- గ మ ప ని ద ప । ప మ గ ప మ గ రీ సా ॥
- వి ష్ణు డా - - - । నీ - - - మ హి - మే ॥

- స రి సా నీ । రి స ని ధ ఫా నీ సా ॥ - స మ మా ప మ గ । ప మ పా - ॥
- అ ల రి నా । లో - న - నీ - వే ॥ - అం త రా - - - । - త్మ వు - ॥

- ప ని నీ నీ - - । రి స ని ద పా మ ॥ - ప ని స గ తీ । సా రి ని సా ॥
- తె లి సి నే - - । ను - న్న - చో టె ॥ - ది వ్య నై - - । కుం ఠ - ము ॥

- ప ని స గ గ । గ ప మ గ రి సా - స ॥ ప ని స రి ని స ని ద ప మ ।
- వె ల లే - ని । న ర క ము - ల - - ॥ వె - ర - పె - - - ల్ల - ।

గ మ ప ని సా - ॥
ది - - - రే - ॥ ॥పుట్టి॥

ఈ పదమునందలి నాయిక రూపగర్విత. ఈమెకు సఖి "చెలీ నీ వెంత జేలవే, పేరవెట్టి పాలు తిరిగి కాచినచో విరిగిపోవా ? అల్లే చవిగొన్న వలపుతీపులు మెడమైతే కారముగాదా బంగారమువంటి దగు యౌవనమును యనుభవించవలెను గాని వ్యర్థముగా పోగొట్టుకొందురా అనుకూలుడగు నాయకుడు నిన్ను లాలించినచో లోనుగావలదా ! ఆతని నవకంపు చేతలను ఏల కొనవలదా ? శ్రీవేంకటేశ్వరుడగు నీపతి నిన్ను కూడిక లిమ్మనగా యీరాదటే ! వెనుకటి కోపములను తలచి తపించి మనసులు విరచుకొందురటే ! వేసవియెండలు వానకాలమునాటి దాచుకొనగలమా!" యని యెంతో మధురమైన యుపమానములతో చెప్పుకొనుచున్నదని అయ్య వారు లోకవృత్తమునందలి విషయములను కడు మనోజ్ఞముగా పాడుకొన్నారు.

ధన్యాసి — రూపకం

వేసవి యెండలుండునా వేరె వాన కాలానకు
పాసినకాకలు రతి పచరించవచ్చునా! ॥పల్లవి॥

పేరబెట్టితే వలపు పెరుగువంటిదెపో
కేరి కాచబోతే విరిగిపోవుగాని
గారవించే రమణుని కతలకులోగావే
దూరబొయ్యేవుగనక తుత్తుమురౌ మనసు ! ॥వేసవి॥

చవిగొంటే తమకను చక్కెరవంటిదె పో
కవవాసితే అట్టె కారమౌగాని
నవకపునాయకుని నవ్వులెల్లా జేకొనవే
తివిరేరుగనక పై తీగె సాగు చలము ! ॥వేసవి॥

పనిగొంటే జవ్వనము బంగారువంటిదెపో
దినము దొచ్చితే వన్నెదీసుగాని
యెనసెను శ్రీవెంకటేశుడు నిన్నింతలోనే
పెనగేవు గనక ముప్పిరి గొను బీరము ! ॥వేసవి॥

ప. స గ మ ప ని ప ప మ గ || రి స రి ని సా ||
వే - స వి - యెం - - - || డ లం - డు నా ||

గ మ ప ప ని స || రి స ని ద ప మ గ రి స రి ని ||
వే - రె వా - స || కా - - - లా - - - ని - కు ||

సా రి స ని ద పా - || ప మ గ మ ప ని స గ రి స ||
పా - - సి - న - || కా - - - క - లు - ర తి ||

ప ని స రి ని స ని ద పా || మ గ ప మ ని ప ప మ గ రి సా ||
ప చ రిం - - - - - చ || వ - - - చ్చు - - - నా - - || ||వేసవి||

చ. - గ మ పా ప || ని స ని ద ప మ పా ||
- పే ర బె ట్టి || తే - - - వ ల పు ||

- గ మ ప ని ద ప మ గ రీ || సా రి ని సా ||
- పె రు గు - వం - - - టి || దే - - పో ||

- రి స ని ధ ఫ ని స || స మ మా ప మ మ గ గా ||
- కే - రి - కా - చ || బో - తే - - - - - ||

- స గ మా పా ప || ని స ని ద పా - - ||
- వి రి గి పో వు || గా - - - ని - - ||

- స రి సా నీ - || రి స ని ద ప ని స స ||
- గా - ర విం - || చే - - - ర మ ణు ని ||

- ప స ని స మ గ గ రి రీ || సా రి ని సా ||
- క త - ల కు - లో - - || గా - - వే ||

- ప ని సా సా - || సా సఁ ని రిఁ సఁ ని ద పా ||
- దూ - ర బో - || ద్యే వు - గ - న - క ||

ని సఁ ని సఁ ని ప ప ని ప ని ప మ మ ప మ ప మ గ || ప మ ని ప మ గ రి సా ||
తు - - - - - త్తు - - - ము - లా - - - - - || మ - న - - - - సు ||

||వేసవి||

అవతారిక :

ఈమె విరహోత్కంఠిత. నాయకుడగు శ్రీవేంకటేశ్వరునికి నాయిక విరహమును వర్ణింపుచు "మా చెలి విరహావస్థలు జూచి ఆమెయందు నీకేల దయపుట్టదయ్యా" అని చెలులు శ్రీవేంకటేశ్వరుని వేడుకొనుచున్నారు.

రాగ లక్షణం :

ఆహిరిరాగము ప్రాచీనము. వెంకటమఖి సంప్రదాయమున **నారీరీతి గౌళ** జన్యముగాను, భాషాంగముగాను ప్రతిమధ్యమము తప్ప తక్కిన స్వరములన్నియు పలుకునదిగాను వివరించియున్నారు. కాని యిప్పటి వాడుక ప్రకారము వకుళాభరణ జన్యముగానుండి 'ని ద ని స' అను సందర్భమున చతుశ్రుతిధైవతమును, 'స గ స' అనునప్పుడు సాధారణ గాంధారమును పలుకుచు భాషాంగముగా యీరాగము ఒప్పుచున్నది. దీనిని పూర్వాచార్యులు 8వ మేళముగా చెప్పియున్నారు. ఇందలి గ మ క వ రి కాదులు గురుముఖమున అభ్యసించి పాడుకొనవలెను. ఇందు గల స్వరములయందు నొక్కు, జారు, కంపితము పలుకు విధము కొంత కష్టసాధ్యము. 'ని ద ని స' అను నప్పుడు మాత్రమే చతుశ్రుతి ధైవతము పలుకును. 'ద ని ద ప' అను నప్పుడు శుద్ధధైవతమే పలుకును. 'స గ మ ప' అను ప్రయోగము తరచుగా వచ్చును. 'స గ స ని' అనునప్పుడు సాధారణ గాంధారము ఛాయామాత్రముగా తోచును.

ఆరోహణ : స రి స గ మ ప ద ని స ।

అవరోహణ : స ని ద ని ద ప మ గా రి స ॥

ఆహిరి – ఝంపె

రమణి భాగ్యమునేడు రచ్చలకెక్కె
తమకపు వలపు నీతలకేల యెక్కదో ! ॥పల్లవి॥

చెలితలపులో చింత చెక్కిటి చేతికి వచ్చె
యెలమి నీచిత్తమింకా నేలరాదో
నిలువున కాకలెల్లా నిట్టూరుపుల బుట్టె

దట్టపు గోరికలెల్లా తనుపులకలదీరె
యిట్టెవిన్నపాల గతలేల తేరవో
చిట్టకపు విరహము చెమటలగాన వచ్చె
గట్టిగా నీమోహమేల కానరాదో ! ॥రమణి॥

నిక్కుగుచము లింతివి నీ కౌగిటనే మించె
యెక్కువనీ సిగ్గు లికనేల మించవో
ప్రక్కన శ్రీవేంకటేశ పడతిగూడితి విట్టె
తక్కించి మన్నించ నీకు దరియెట్టాయనో ! ॥రమణి॥

శృం : 26–96

ప. ప ద ప మా । గ మ ప ద ప మ గ రి సా ॥
ర మ ణి భా । గ్య - ము - నే - - - డు ॥

స ప ప ప మ గ మ । పా ద ని ద పా ॥ గ మ ప ద ని । స̣ స స ని సా ॥
ర - చ్చ - ల - - । కె - - క్కె - ॥ త మ క పు - । వ ల పు - నీ ॥

ని ద ని సా రి స నీ । ని ప ద ప పా ॥
త - ల కే - - ల । యె - - క్క దో ॥ ॥రమణి॥

చ. గ మ ప ద ద పా । ప ప మా గ మ గ రి సా ॥
చె లి త ల - పు । లో - - చిం - - - త ॥

స రి స నీ । స గ మ ప ద ప మ గ మా ॥
చె క్కి టి చే । తి - కి - వ - - - చ్చె ॥

స గ మ పా । ప ద ద ప ప మ మ ॥ ప ద ని సా - ని । ద ని ద పా - ॥
యె ల మి నీ । చి త్త మిం - - - కా ॥ యే - ల రా - - । - - - దో - ॥

సఁ రిఁ సఁ సఁ ని ద ని | సఁ రిఁ సఁ సఁ ని ద ని ||
ని లు - వు - - న | కా క - లె - - ల్లి ||

సా గ మ గ రి సా | రిఁ సఁ నీ సా సఁ ||
ని ట్టూ - - - రు | పు - ల బు ట్టె ||

ద ని సా రిఁ రిఁ సఁ ని ద ని | సఁ రిఁ సఁ ని ద ని ద ప ||
త లి రు బో - - - డి - | పై - - - నీ - - కు ||

మ ప ప ప మ గ మా | గ రి స గ మా ||
ద య యే - - - ల | పు - ట్ట దో - ||

||రమణి||

అవతారిక :

ఈపదమునందలి నాయిక ముగ్ధ. ఈమె భారములను, కష్ట నిష్ఠురములను ఎవరితో నైన చెప్పుకొనుటకు కూడ మొగమాట పడునట్టి స్వాభావిక–నాధుడగు శ్రీవేంకటేశ్వరుని సన్నిధిని "ఏకాంతము దొరికినంతనే విరహార్తనై ఇతరములేమియు లేకున్నను కనులార నిన్ను జూచుటకు వీలుకలుగకున్నది. కొలువుకూటమున మందిమేళమున నీవుండెదవు. అక్కడికైన నను వచ్చి దర్శింతమనగా పరాకులు చేయుచుందువు. నీ చెక్కులు నొక్కి హెచ్చరించెదనన్న అట్టి వారు వేవేలు నీచెంత నెప్పుడును వుందురు. నేను నెపము లెన్నువారికి వెరువను. అలమేలుమంగ నగు నాకు అందరును చుట్టములే! ఓ శ్రీ వేంకటేశ్వరుడా నీకృపాకటాక్షమునకు పాత్రురాల నైతిని అదియే పదివేలు" అని ప్రేమోత్కంఠితయై చెప్పుకొనుచున్నది.

ఆహిరి – రూపకం

ఏమిభాగ్యముననో యిటు విచ్చేసితిగాక
వోమి నీ యవసరము వొకరికి నబ్బునా ! ॥పల్లవి॥

కడువిరహినై నిన్ను గన్నుల చూచే మంటేను
వడదేరి కొలువు చావడినుందువు
తడవి అక్కడికైన దగ్గరేనంటే నిన్ను
యెడసి నావంటివారు ఎందరైనా వత్తురు ! ॥ఏమి॥

పక్కన నే నీకు విన్నపము సేసుకొనేనంటే
యెక్కడలేని పరాకు యెప్పుడు నీకు
చెక్కువట్టి తీసి నిన్ను చేతనెచ్చరించేనంటే
వెక్కసాన నట్టివారు వేవేలు గలరు ! ॥ఏమి॥

పారితెంచి నే నిన్ను బలిమి గూడేనంటే
నేరుతు రందుకు దగునెపము లెల్లా
కోరి శ్రీవేంకటేశుడ కూడితివి నన్నునిట్టె
యీరీతి నలమేల్మంగను యిందరు చుట్టాలే ! ॥ఏమి॥

శ్లో : 13–22

ప. - ప ద పా ప ప మ గ మా || గ మ ప ద ప మ గ రి సా సా ||
- ఏ - మి ఖా - - - గ్య || ము - న - నో - - - యిటు ||

రి స నీ సా స గ మా || పా ద ని ద పా ||
వి - - చ్చే సి - - || తి గా - - క ||

- ప ద నీ సా ఠి స స ని || ద ప ద ని సా ||
- వో - మి నీ - - - - || య వ స ర ము ||

- మ గ మా ప ద ని స ని ద || ప ద ద పా మ గ మ గ రి సా ||
- వొ - క రి - కీ - - - || న - బ్బు - - నా - - - - || ||ఏమి||

చ. - ని ద ని స నీ || ద ని దా పా మా ||
- క డు వి ర హి || నై - - ని న్ను ||

- గ మ ప పా ద ప ప మ | గ మ గ రి స ని ||
- క న్ను ల చూ - - - - | చే - మం తే - ను ||

- స స సా రి స స ని ధ ఫ || ధ ని సా రి స స ని || స గ మా పా ద ప ప మ ||
- యె డ దే - - - - రి - || కొ లు వు చా - - - || వ డి నుం దు - - - - ||

పా - - - - || - ప ప ద ప ప మ పా || ప ద నీ సా - ని సా ||
వు - - - - || - త డ వి - - - అ || క్క - డి కై - - నా ||

- ని ని ద ని సా స ని || ని స ఠి రి సా స ||
- ద గ్గ రే - - - - || నం - - తే ని న్ను ||

- స గ మ గ స రి స ని || ద ని స రి స ని ద ని స రి స ని ||
- యొ డ సి - - - నా - || వం - - - టి - వా - - - రు - ||

ద ప ద ని సా || - ని స నీ - ప ద ప ||
ఎం ద రై - నా || - వ - - - - త్తు రు || ||ఏమి||

అవతారిక :

ఇందలి నాయిక బాల, ముగ్ధ, స్వాధీనపతిక. వెన్నెల వెలుగులు మోమునకు, చిరునవ్వులు చిగురుమోవికి, పాలిండ్లమెరుగులు పయ్యెదకు, వయ్యారపువంపులు నడకలకు, యౌవనపుసొగసులు శరీరమునకు అందముల నిచ్చుచుండగా, ఈమె తిరువేంగళనాథుని పొంతలలో చింతలుడిగి సుఖించుచున్నదని అయ్యవారు చెప్పుచున్నారు.

ఆహిరి — ఝంపె

ఇన్నియును దగగలిగె నీయింతి కిదె యిపుడు
కన్నియల కిందరికి గలిగె మోహములూ ! ॥పల్లవి॥

నిగనిగని మెఱుగు వెన్నెల మోమునకు గలిగె
చిగురుమోవికి గలిగె జిఱునగవులు
పగటు గను గొనల బలపలని కెంపులు గలిగె
పొగరు చెమటలు గలిగె పొలతి చెక్కులను ! ॥ఇన్నియు॥

ఒయ్యారమగు నలపు లువిద మేనికి గలిగె
గయ్యాళి నడపులకు గలిగె మురిపెములు
తొయ్యలికి గలిగె సంతోషంబు బరవశము
పయ్యెదకు గలిగె బయిపైని నునుబూత ! ॥ఇన్నియు॥

వెలది కిప్పుడు గలిగె వెంకటేశ్వరుకరుణ
తలపులకు గలిగె చింతా వియోగంబు
పులకలకు గలిగె దలపులలోని జొంపములు
అలుకలకు గలిగె బాయని విలాసములు ! ॥ఇన్నియు॥

శృం : 4—87

ప. - ప ద ప ప మ | గ మ మ గ రి స ||
- ఇ న్ని - యు ను | ద గ గ - లి గె ||

రి స స ని సా గ | మ ప ప ప మ గ మా ||
నీ - - - యిం తి | కి దె యి - పు - డు ||

- ప ద నీ స స | రి స స ని స స స ని ||
- క - న్ని య ల | కిం - - - ద రి కి - ||

ద ని స రి స ని సా స నీ | ద ప ద ప ప మ గ మ ||
క - లి - గె - మో - - | హ ము లు - - - - - || ॥ఇన్నియు॥

చ. - మ మ మ మా | గ మ ప ద ప మ గ మ ||
- వె ల ది కి | ప్పు - డు - గ - లి గె ||

- స గ మా పా | ద ని దా ప ప మ ||
- వెం - క టే | శ్వ - రు క రు ణ ||

- గ గ మా మ గ సా | రి స స రి స స ని నీ ||
- త ల పు ల - కు | క - లి గె - చిం - - ||

స గ మ పా | ద ని దా పా - || - ప ద ప ద ని | స స స ని స స ||
తా - వి యో | గం - - బు - || - పు ల క ల కు | క లి గె - త ల ||

స గ మా మ గ రి స | రి స స ని స స స ||

- ప ద నీ సఁ సఁ | రిఁ సఁ సఁ ని సఁ సాఁ ||
- అ లు క ల సు | గ - లి - గె బా ||

ద ని సఁ రిఁ సఁ ని సాఁ సఁ ని | ద ప ద ప ప మ మ గ || మ
య - ని - వి - లా - - | స ము లు - - - - - || - ॥ఇన్ని యు॥

అవతారిక :

ఇందు శ్రీలక్ష్మీనారసింహులు సరసములను వర్ణించుచు "ఆమె కిన్నెర మీటి పాడు చుండగా, ఆపాటకు పరవశించి దూరమునందున్న నీవు వడివడిగా వచ్చి, సరసకూర్చుండి ఆమెను లాలించి ఆనందించితివి. మేడపై నుండి ఆమె ఎలుగెత్తి పాడుచు తామర పూవులను నీపై విసరగా ఆమె వద్ద చేరి వినోదించితివి. శ్రీవేంకటేశ్వరుడవై అలమేలుమంగయగు ఆమెను వేంకటాద్రిపై విహరించుచు ఏలితివి," అని చెలులు స్వామియగు శ్రీనివాసుని నుతించుచున్నారు.

ఆహిరి – త్రిపుట

ఎటువంటి వలపులో యిద్దరికిని
చిటుకంటే మెచ్చేవు శ్రీనరసింహా ! ॥పల్లవి॥

గిరులెక్కి లకిమమ్మ కిన్నెర వాయించుకొంటా
పరగ నీ మోము తప్పక చూడగా
సరుగన నీవు వచ్చి సంగడినే కూచుండి
సిరులతో బొగడేవు శ్రీనరసింహా ! ॥ఎటువంటి॥

యెదురు మేడపై నెక్కి యెలుగెత్తి పాడిపాడి
వుదుటున దామరపూవుల వేయగా
పొదిగి నీ వంతలోనే బుజముపై జేయివేసి
చెదరక చెక్కునొత్తేవు శ్రీనరసింహా ! ॥ఎటువంటి॥

పలుపుపై నీకె పరాకున జెలితోడ
అలిమిలి నిన్ను జూపేకాంత మాడగా
మెఱయ శ్రీవేంకటాద్రిమీద వచ్చి కూడితివి
చెఱగువట్టి చొక్కుతా శ్రీనరసింహా ! ॥ఎటువంటి॥

శృం : 25–161

ప. - - స ప ప ప మ గ మా ॥ ప పా ద ని దా పా ॥
- - ఎ టు వం - - - టి ॥ వ ల పు - - లో ॥

- - ప ప ప మ గ మా ॥ గ మ ప మ గ మ మ గ రి సా ॥
- - ఇ ద్ద - - - రి ॥ కి - - - - - - ని - - - ॥

రి స నీ స గ మా పా ॥ ప పా ద ని దా పా ॥
- - - చి టు కం చే ॥ మె చ్చే వు - - - ॥

- - ని స ని ద ప మ ॥ గ మ ప మా ప గ మ గ రి సా ॥
- - శ్రీ - నా - ర - ॥ సిం - - - - హ - - - - ॥ ॥ఎటువంటి॥

చ. - - ప ప ద ప ప మ పా ॥ పా ద ని స ని సా సా ॥
- - గి రు తె - - - క్కి ॥ ల కి - - - మ మ్మ ॥

- - స రి సా సా - ని ॥ ద ని సా - ని ని ద దా పా ॥
- - కె న్నె ర వా - - ॥ యిం - చు - - కొం - - టా ॥

- - ప ద పా ప మ ॥ గ మ ప ద ప మ గ మ గ రి సా ॥
- - ప ర గ నీ - ॥ మో - - - - - ము - - - - ॥

సా స ప ప మ గ మా ॥ ప ద నీ - ప ద ప పా ॥
త త్ప క - - - చూ ॥ డ - - - - గా - ను ॥

- - ప ప ప ప మ గ మా ॥ ప పా ద ని దా పా ॥
- - స ర గు - - - న ॥ నీ వు వ - - చ్చి ॥

- - ప ద నీ సా ॥ సా - రి స నీ సా ॥
- - సం గ డి నే ॥ కూ - ర్చుం - - డి ॥

- - స రి గ మ గ రి సా ॥ ని స ని ప ద ని సా ॥
- - సి రు ల - - - తో ॥ పొ - గ - డే - వు ॥

- - ని స ని ద ప మ ॥ గ మ ప మా ప గ మ గ రి సా ॥
- - శ్రీ - నా - ర - ॥ సిం - - - - హా - - - - ॥

- - స ప ప ప మ గ మా ॥
- - ఎ టు వం - - - టి ॥

అవతారిక :

దేవదేవోత్తముడగు శ్రీవేంకటేశ్వరుని నాయకునిగా పొందిన ఆమె అతని వైభవములను, చిలిపిమాటలను, చేతలను అన్యాపదేశముగా కొనియాడుచు 'నేను మోసపోయితి' నని చెప్పుచున్నది. ఈమెయందు నాయకుడు అనుకూలుడు. అనుమానముచే కోపించుకొని యున్న యీమెకు అతని చేతలన్నియు మర్మగర్భితముగా కనబడుట సహజమే కదా! "మాటలలో దాగి యున్న యీచమత్కారము నెరుగనైతి. నీ చూపులలో గల ఆశలను చూచి వాని వెనుక దాగి యున్న మాయలను గుర్తింపలేనైతి. నీవు నాకు ప్రియుడవగు శ్రీవేంకటేశ్వరునివని తలచినాను గాని, దేవదేవోత్తముడవని గుర్తింపనైతిని, నీ వైభవములను చూచి, పొందవలెనని ఆశించితినే గాని వానికతీతమగు ఆనందమును తెలియనైతిని" అని యీమె నాయకునితో చెప్పుకొనుచున్నది.

ఆహిరి — ఝంపె

ఆలాగు పొందులును నటువంటి కూటములు
నీలాగు తొలు నేడిదె చూడనయితి! ॥పల్లవి॥

అడియాస చూపులకు నాసగించితి గాని
వెడమాయలని లోను వెదకలేనైతి
కడువేడుకల దగిలి గాసి బొందితిగాని
యెడలేని పరితాప మెరుగలేనైతి! ॥ఆలాగు॥

చిఱునగవు మాటలకు జిత్తగించితి గాని
తరి తీపులని లోను దలపనైతి
వరుస మోహపు బిసల వలల జిక్కితిగాని
గరువంపు బొలయలుక గానలేనైతి! ॥ఆలాగు॥

శ్రీ వేంకటేశ్వరుని జింతచేసితి గాని
దేవోత్తమునిలాగు దెలియలేనైతి
ఈ వైభవముపై నిచ్చగించితిగాని
యీ వైభవానంద మిది పొందనైతి! ॥ఆలాగు॥

అ: 5—80

ప. నీ ద ప మ । పా మ గ మ ॥ గ మ పా ద । నీ ద ప మ ॥
ఆ లా - గు । పొం దు లు ను ॥ అ టు వం టి । కూ ట ము లు ॥

ప ద నీ స । సా ని సా ॥ ని ద ద ప మ । గ మ పా ద ॥
నీ - లా గు । తొ ట నే ॥ డీ దె చూ - డ । నై - తి - ॥ ॥ఆ॥

చ. స రి సా ని । ద ని స స ని ॥ స రి స స ని । ద ని స స ని ॥
అ డి యా స । చూ - పు ల కు ॥ నా - స గిం - । చి తి గా - ని ॥

ద ని స రి స । స ని స ని ద ప మ ॥ గ మ ప ద ని । ద ప పా - ।
వె డ మా - య । అ - ని - లో - ను ॥ వె ద క లే - । నై - తి -

స గ మ గ మ । మ ప ప ప మ ॥ ప ద ని ని ప । ద ప పా మ ॥
క డు వే - డు । క ల ద గి లి ॥ గా - సి పొం - । ది తి గా ని ॥

ప ద నీ స । రి స నీ ప ॥ ద ని స స ని । ద ప పా - ॥
యె డ తే ని । ప రి తా ప ॥ మె లు గ లే - । నై - తి - ॥ ॥ఆ॥

అవతారిక :

ఈ పదమునందలి నాయిక ధీర, ప్రౌఢ, స్వీయ. ఈమెపై నాధుడగు శ్రీ వేంకటేశ్వరుని యనుగ్రహాముగలిగి ఆతడురాగా ఈమె "నీతో నొత్తి విన్నవించుటకు వోపలేని దానను. విరహార్తనై యున్న నేను యెప్పుడేమౌదునో. ఇప్పుడైన నొకసారి నన్ను చేరదీయరాదా? అగ్గలమైన నీపై వలపుచే మాటలు తడబడుచున్నవి మరువక నాకడకొకసారి రాలేవా? నాకు వేవేలు పనులున్నవి ఈకాయమును నీవొకసారి కౌగలించుకొని నన్నొకసారి ఆనందింపజేయలేవా? నా యౌవనమును నీకు దవ్వుదవ్వుల నుండియే యింతవరకు జరిపితిని. ఇప్పుడైన నాకడ పవ్వళించి బాయకుండరాదా?" అని కడుదీనముగా శ్రీ వేంకటపతిని వేడుకొనుచున్నది.

ఆహిరి — రూపకం

పాయరాని పదివేలు పనులు నీకు యీ
కాయము నీవిప్పుడైన కౌగలించుమీ! ॥పల్లవి॥

చిత్తజ తాపముచేత చిక్కువడ్డ దానం గాన
వొత్తినీతో విన్నవించ నోపంగాని
యెత్తిన నీ విరహాన యేమౌదునో నన్ను
చిత్తగించ యెప్పుడైన జేరంగ రమ్మి! ॥పాయరాని॥

తరి నిన్నుంబాసి మాట తడబడే దానంగాన
నెరి నిన్నుం దూరనాడ నేరంగాని
యెరగొని తలచీర యెరంగకున్నప్పుడైన
కరగి మఱవక నాకడ చూడుమీ! ॥పాయరాని॥

దవ్వుల నిందాక నీకు తమకించే దానంగాన
జవ్వన మంటకు మనం జాలంగాని
రవ్వైన వేంకట రమణ నా వద్ద నిట్టే
పవ్వళించి నేడైనా బాయకుండుమీ! ॥పాయరాని॥

ప. ప ప ద ని స సా ॥ ని ప ద స దా పా ॥
పా య రా - - ని ॥ వ ది వే - - లు ॥

ప మ గ మ పా ద ని ద ప ॥ ప మ గ మ ప మ గ మ గ రి సా ॥
వ - ను - - లు - - - ॥ నీ - - - కు - - - యీ - - ॥

సా రి స స ని స ని సా ॥ స ప ప ప మ గ మా ॥
కా య - ము - - - నీ ॥ వి ప్పు డై - - - న ॥

గ మ ప ద పా ద ని సా స ని ॥ ద ని ద పా - ॥
కా - - - గ లిం - చు - - ॥ మీ - - - - ॥ ॥పాయ॥

చ. ప ప ద ప ప మ గా ॥ గ మ పా ద ని దా పా ॥
చి త్త జ - - - తా ॥ ప - ము చే - - త ॥

ప ద ని ని ప ద ప ॥ ప మ గ మ ప మ గ మా ॥
చి - క్కు వ - డ్డ - ॥ దా - నం - గా - - న ॥

పా ద ప ప మ గ మ మ గ రి ॥ స పా రి స స ని సా ॥
వా త్తి - నీ - - - తో - - ॥ వి న్న విం - - - చ ॥

స గ మా పా ద ని స ని ప ॥ ద ని దా పా - - ॥
నో - - పం గా - - - - ॥ - - - ని - - ॥

ప ద ని సా రి స స ని ॥ ని ద ని సా సా ॥
యె - త్తి న నీ - - - ॥ వి - ర హా న ॥

స రి గ మ మ గ రి సా స ని ॥ ని ద ని సా - - ॥

ని ని ద ని సఀ రిఀ సఀ ని ద ని ॥ ద ని సఀ రిఀ స ని ద ని ద ప ॥
చి త్త గిం - - - చి - - - ॥ యె - ప్పు - డై - - - న - ॥

ద ని సా సా - ని సీ - ప ॥ ద ని ద పా - - ॥
జే - రు గ - - ర - - ॥ - - - మీ్మ - - ॥ ॥పాయ॥

అవతారిక :

ఈ పదమునందలి నాయిక మానవతి. ప్రౌఢ. ఈమె చేతలకు నాయకుడు కోపగించుకున్నాడో లేక అతని చేతలకు ఈమె కోపగించుకొన్నదో తెలియని సఖులు "మీయిద్దరు పొలయలుకలలో ఎట్లు నడచుకొన్నారో తెలియుటలేదు. ఆమె బిగిసియున్నది. నీవేమి చేసితివో ? కోపగించుకొంటివేమో, ఆమె మ్రొక్కవలసి వచ్చినది. తీపులను తిట్టియుందువేమో, అందులకామె దీవించవలసివచ్చె, చూపులను నీవామెను జంకించితివేమో ! అందుకామె పెనగవలసివచ్చె- నీవామె చేపట్టి దిగిచితివో యేమో ఆమె తన చెక్కులనొక్కవలసి వచ్చె. నీవు బలిమిగా నవ్వుటచే ఆమె సిగ్గుపడవలసివచ్చె. అట్లేనీవు పైకొనగా ఆమె నీకు కైవశము గావలసివచ్చె. ఏమిచేసి కొంటివో శ్రీవేంకటేశ్వరుడా" అని గోముగా వారి పొలయలుకలు సర్ది చెప్పి వారినేకముచేయుటకు ప్రయత్నించుచున్నారు.

రాగ లక్షణము :

సోమ ప్రాచీనరాగము. 14వ మేళమగు వకుళాభరణ జన్యము. ఇదిప్రాచీనరాగమైనను ఇందు ఇతర వాగ్గేయకారుల రచనలు దొరకుటలేదు. దీనికి నామ సామ్యముగల సామ అను మరియొక రాగముగలదు. అదియు అంత ప్రచారమునందు కానవచ్చుటలేదు. కాని కొన్నియైనను రచనలు అందు వినబడుచున్నవి.

సోమయను రాగమునకు రచనల మాటయట్లుండ, రాగ స్వరూపమును చెప్పెడి యాధారములు కూడ దొరకుట కష్టముగనే యున్నది. అందమగు స్వరసంపుటితోనుండిన యిట్టి రాగములు వాడుకనుండి తొలగిపోవుట తిరిగి ప్రచారమునకు వచ్చుట విచిత్రముగా నున్నది.

ఆరోహణ : స రి మ ప ద ద ని స

అవరోహణ : స ని ద మ గ రి స

సోమ — త్రిపుట

బిగిసి యాపె నీకు బెట్టని కోట
యెగసక్కేలకు నీవు యేమి సేసుకొంటివి ? ॥పల్లవి॥

కోపగించుకోబోగా కొలిచి మొక్కవలసె
తీపుల దిట్టినందుకు దీవించవలసె
చూపుల జంకించగాను నూడుత పెనగ వలసె

చేపట్టి తియ్యగ బోగా చెక్కులు నొక్కవలసె
చేవమీర నవ్వగాను సిగ్గువడవలసె
కావరించి పై కొనగా కై వశము గావలదె
యే (యీా) విదాన నుండి వుండి యేమిసేసుకొంటివి ?   ॥బిగిసి॥

కాకలుసేయగబోగా గక్కన గూడవలసె
పోకముడి యంటగాను భోగించవలసె
వేకపు శ్రీ వేంకటేశ వెలది గలిసి తిట్టె
యేకట నీ యంత నీవు యేమి సేసు కొంటివి ?   ॥బిగిసి॥

శ్రుం : 27–889

ప. - - మ ప మా ద ని స̇ ని ॥ ద మా మ గ రీ సా ॥
- - బి గి సి యా - - - ॥ పె - నీ - - కు ॥

సా స స ని̣ ని̣ ధ̣ ధ̣ ని̣ స రి ॥ మ ప ప మ ద ని ద మ గ రి సా ॥
- బె ట్టి - - - ని - - - ॥ కో - - - ట - - - - - - ॥

- - స రి మ గ రీ మ ప ॥ మ దా ని ద నీ ॥
- - యొ గ స - - క్కే - ॥ ల కు నీ - - ॥

సా స̇ రి̇ స̇ ని సా ని స̇ నీ ॥ ద ని ద మ మ గ రీ సా ॥
వు యే - మి - - సే - - ॥ సు - కొం - టి - - వి ॥   ॥బిగిసి॥

చ. - - మ మా మ ప మ గ ॥ రి ప రి మ గ రి రి స నీ̣ సా ॥
- - కో ప గిం - - - ॥ చ - - గ - - బో - - గా ॥

- - ధ̣ ని̣ సా - రి మ గ రీ ॥ రి స రి మ ప మ ద ద మా ॥
- - కొ లి చి - - మొ - - ॥ క్కా - - వ - - ల - సె ॥

- - ద ని సాం సా - ని ॥ ద ని సా రి స ని ద ద మ మా ॥
- - తీ - పు ల - - ॥ తి - ట్టి - - - - నం - దు ॥

గా స రి మా - ప గా ॥ మ గ రి స రి మ పా - - ॥
కు దీ - విం - - చ ॥ వ - ల - - - సె - - ॥

- - స రి మ ప మా దా ॥ ద మా దా - నీ సా ॥
- - చూ - పు - - ల ॥ జం - కిం - చ గా ॥

సా స రి మా - ప గా ॥ మ గ రి స ని ద ని ని సా ॥
ను సూ - డు - - పె ॥ న - గ - - - వ ల సె ॥

- - స సా సా రి స ని ద ॥ ద మా దా - ని ద నీ ॥
- - యే పు న - - - - ॥ నెం - త - కు - నెం ॥

సా సా రి స ని స నీ ద ని దా ॥ మ గా మ గ రీ సా ॥
త యే - - మి - - సే - - ॥ సు కొం టి - - ౧ ॥ ॥భిగిసి॥

అవతారిక :

ఈ పదమునందలి నాయిక రూపగర్విత. కలహాంతరిత. ఈమె సౌందర్యాదులను నాయకుడగు శ్రీవేంకటేశ్వరునకు చెప్పుచు "మాచెలి నోరెత్తితే పగడాలు రాసులుగా పడగలవు. ఈమె కనులెత్తి చూచితే కెంపులే రాలేను సుమా! మాచెలి రత్నాలరాసులు కానుకలివ్వగా భండారమున దాచుకొనవా, సొమ్ములు చేయించుకొని అలంకరించుకొనవా, ముత్యాల సేరులు పెట్టి మాయమ్మవారిని పెండ్లాడితివి. ఇప్పుడేమైనది, ఏల అలిగియున్నావు" అని చెలులు విన్న వించుచున్నారు. ఇందు అయ్యవారు చిత్రించిన వాక్చిత్రము చమత్కారముగా నున్నది. అమ్మ వారు నోరువిప్పినచో అగ్నిగోళములవంటి పగడములు రాసులౌనట. స్వామివారిని ఆమె తిట్టి నను తప్పులేదట పైగా వెలలేని యీరత్నరాసులు ఆతడు భండారమున దాచుకొనవలెనట. సొమ్ములు చేయించుకొని బండారమున అలంకరించుకొనవలెనట. అహో! యేమి చమత్కార మాయ్యా నీది అన్నమయ్యా !

రాగ లక్షణం :

మాళవి గౌళ ప్రాచీనరాగము ఇది యిప్పటి వాడుకప్రకారము 15 వ మేళమగు మాయా మాళవ గౌళగా వ్యవహరింప బడుచున్నది. సంపూర్ణ-సంపూర్ణము. ఇందు యితర వాగ్గేయకారుల రచనలు అక్కడక్కడ కనబడుచున్నవి. సంగీత విద్యాప్రారంభకులకు యీ రాగమునందు సరళి, జంట, అలంకారములు మొదలగు ప్రారంభికరచనలు చెప్పుట పరిపాటి. ఇట్లు చెప్పెడి పద్ధతి ఎప్పటినుండి ప్రారంభమైనదో ఇదమిత్థముగా చెప్పుటకు వలను కాకున్నది. కాని అన్నమాచార్యులవారికి సమకాలికులగు పురందరదాసులవారు ఈ బోధనా పద్ధతిని ప్రవేశపెట్టిరని వినవచ్చుచున్నది.

మాళవిగౌళ – రూపకం

ఏమాయ నిందుకు నీ వెగ్గులేల పట్టేవు
కామిని నీ చెక్కు నొక్కి కైకొనవయ్యా ! ॥పల్లవి॥

పడతి నోరెత్తితేను పగడాలే రాసులయ్యా
యెడపు నిన్ను దిట్టితే నేవాయనయ్యా
కడలేని రత్నాలు గానుక వచ్చిన నీవు
తడవి భండార్రాన ధాచుకోవటయ్యా ! ॥ఏమయ॥

మగువ చూపులవంక మాణిక్యాలే రాలీని
తగ గోపించి చూచితే తప్పటవయ్యా
సొగిసి మఱులు దాచి సొమ్ములు నీకిచ్చితేను
జిగి మేన ధరియించి చెలగవటయ్యా ! ॥ఏమాయ॥

ముంచి చెలి నవ్వితేను ముత్తేలే రాలీని
యించుక గేలిసేసితే నేమాయనయ్యా
పెంచెపు శ్రీ వేంకటేశ పెండ్లి ముత్యాల సేస
వంచి కూడి చెలి మాన వచ్చు నటయ్యా ! ॥ఏమాయ॥

శృం : 26—167

ప. సా స ని దా పా ॥ ప మ గా మా ద ప దా ॥
ఏ మా - - య ॥ నిం - - దు కు - నీ ॥

ని స ని ద ప మ ప ద ప మ గ రి ॥ స రి గ మ పా గ మ ప ద నీ ॥
వె - - - గ్గు - తే - - - ల - ॥ ప - - - - ట్టే - - - వు ॥

స రి గ మ గ రి సా ॥ ని స రి స ని ద నీ స ॥
కా - మి - ని - నీ ॥ చె - - - క్కు - నొ క్కి ॥

స స ని ద ని ని ద ప ద ద ప మ ॥ ప మ గ రి గ మ ప ద నీ ॥
కై - - - కొ - - - న - - - ॥ వ - - - య్యా - - - - ॥ ॥ఏమాయ॥

చ. - స ద పా మ ప ద ప మ ప ॥ ప ప మ గ మా ద ప ద ॥
- ప డ తి నో - - - - - - ॥ రె - - - త్తి తే - ను ॥

- ప ద నీ సా ॥ స ని దా ప మ పా ప ॥
- ఫ గ డా లే ॥ రా - - సు - ల య్యా ॥

- గ మ ని ద పా ॥ ప ప మ గ మ ద ప మ గా ॥
- యె డ పు ని న్ను ॥ ది - - - ట్టి - తే - - ॥

- రి గ మా - ద ప మ గా ॥ ప మ గ రి సా - - ॥
- నే - మా - - - - య ॥ న - - - య్యా - - ॥

- ప ద ని స రి గ రి స రి ॥ గ మ ప మ గ రి సా స ॥
- క డ లే - - - - - ని ॥ ర - - - - - త్నా లు ॥

- స ని స రి సా స ॥ రి స ని ద నీ సా ॥
- కా - ను - క వ ॥ చ్చి - న - నీ వు ॥

- ప ద నీ సా ॥ స ని దా ప మ పా ॥
- త డ వి బం ॥ దా - - రా - న ॥

మ గ మ ద ప ద ని స ని ద ప మ ॥ ద మ గ రి స రి గ మ ప ద నీ ॥
దా - చు - - - కో - - - వ - ॥ ట - - - - - య్యా - - - - ॥

॥ఏమాయ॥

అవతారిక :

ఈ కీర్తనమునందు "జీవులు చేసెడి పాపములు ఎట్టివైనను, అవి అల్పాతి యల్పములు. అతి ఘనమగు మహిమాతిశయముగల నీ నామము కావలెనా వీనిని యణచుటకు ! ఇది పిచ్చుకపై బ్రహ్మాస్త్రము వేసినట్లు, ఒక పోకను గొనుటకు కొండంత బంగారమును వెల యిచ్చినట్లును, సముద్రము ఓడపై దాటి ఇనుమును తెచ్చుకున్నట్లును వున్నది. ఎట్టి తపంబులైనను, పుణ్యములైనను నీ నామఫలమునకు సాటియా? వెంకటాచలపతియగు శ్రీవేంకటేశ్వర నామస్మరణ మాత్రము జీవులను తరింపజేసెడి దివ్యప్రభావా! నీకు నమస్సులు" అని అయ్యవారు నారాయణ మంత్ర ఫలంబును కొనియాడుచు స్వామిని కీర్తించుచున్నారు.

మాళవగౌళ — ఆది

నారాయణ నీ నామ మహిమలకు
గోరబోవుటకు గొడ్డలి దగునా ! ॥పల్లవి॥

హరి యని నొడిగిన నణగెటి పాపము
సిరులనేను నుతిసేయగ గలనా
పరగిన పిచ్చుకపై బ్రహ్మాస్త్రము
దొరకొని వూరకె తొడిగిన యట్లు ! ॥నారా॥

అచ్చుతయనగా నందెటి సంపద
యిచ్చల నెంచిన నిలగలవా
కొచ్చికొచ్చి యొక కొండంత కనకము
వెచ్చపు బోకకు వెల యిడినట్లు ! ॥నారా॥

యెదుటనె శ్రీ వేంకటేశ్వర యనగా
బొదిగెటి తపముల పుణ్యము గలదా
కదిసి సముద్రము గడచి వోడలో
జిదిసి యినుము దెచ్చిన యట్లు ! ॥నారా॥

అ : 9–285

- గ మా పా - ప ద ప మ | గ మ ప మ మ గ | రి స రి గ ||
- నా - కా - య ణ నీ - | నా - - మ మ - | హి మ ల కు ||

- స రి గ మా ప ద పా ప మ | గ మ ప ద ప మ గ రి | స రి గ మ పా ||
- గో - ర బో వు - ట కు - | గొ - - - ద్ద - లి - | త - గు - నా ||

||నారా||

- ప దా ని సా స ని దా పా |
- నా - రా - య - ణ నీ |

- ద దా ద దా ప ద ప మ గ మ | ప ద ప మ గ మ గ రి | స రి గ మ ||
- హా రి య ని నొ - డి - గి న | న - ణ - గె - టి - | పా - ప ము ||

- స దా ప ప మ గ మ మ గ రీ | స రి గ మ | ప ద ప ద పా ||
- సి రు ల నే - - ను ను - తి | సే - య గ | గ - ల - నా ||

- ప దా ని సా స రి సా స ని దా | ప మ గ మ పా - ద | నీ స స ||
- ప ర గి న పి - - చ్ఛ - క | పై - - - బ్ర - - | హో త్ర ము ||

- స రీ గ మా మ గ రీ సా స ని | రి స ని ద స ని ద ప |
- దొ ర కొ ని వూ - - ర కె - | తొ - డి - గి - న - |

ని ద ప మ ద ప మ గ || మ గ మా పా - ప ద ప మ |
య - - - ట్లు - - - || - నా - రా - య ణ నీ - |

అవతారిక :

ఈ పదము నందలి నాయిక ముగ్ధ. నాయకుడకు శ్రీ వేంకటేశ్వరుని తమ చెలి కడకు గొనివచ్చిన చెలులు అతనితో "నీవు సర్వము నెరిగినవాడవు మా చెలియగు అలమేలు మంగాదేవి ముగ్ధ. మిమ్ముల నిద్దరును ఒకచో చేర్చుటయే మా పని. ఇక మీదటి పని నీది. చేతులతో మ్రొక్కి చిరునవ్వులు నవ్వుచు ఆమె అక్కడే నిలచియున్నది. నీకు మేము యింకేమి చెప్పవలెను. గుట్టుగా కన్నులెత్తి చూచి కానుకలు నీకిచ్చిన మా చెలితో పన్నుకొని సరసాలు నీవలె పంచుకోవలెగాని పలుకుటకు మాకేమి యున్నది. ఆమె వలపు నీపై నుంచి మనసు నీకే యిచ్చినది. ఇచ్చకముల నెరిగిన నీవే ఆపై పనులెరుగుదువు." అని మేలమాడుచు ఆది దంపతులగు నాయికా నాయకులను సన్నిహితుల జేసిరని అయ్యవారు చెప్పుచున్నారు.

రాగ లక్షణము :

మంగళకైశిక రాగము భాషాంగము. రెండు మధ్యమములు సందర్భానుసారముగ నిందువచ్చును. వెంకటమఖి సంప్రదాయమున చ్యుత మధ్యమము యీ రాగమున చెప్పినను పలనో దీనిని భాషాంగ మనలేదు మాయా మాళవగౌళ జన్యముగా ఇప్పుడు దీనిని పరిగణింప వలసియున్నది అతి ప్రాచీన రాగమగు యీ మంగళకైశిక 72 మేళకర్తల పద్ధతి రాకమునుపే ఎంతో ప్రచారముననున్నది.

స రి గ మ ప మ ద ని స - స ని ద ప మ గ రి స అను ఆరోహ ణావరోహణములు కలిగియున్నను 'గ మ మ² మా మ² గ రి సా - స ని రి గ మా - మ గ ద ప స ని రి స' అనునవి విశేష ప్రయోగములుగా గుర్తుంచుకొనవలయును. ఇచ్చట ఒక్క విషయము మనము చెప్పుకొనవలసియున్నది. మేళకర్తల పద్ధతికి పూర్వముండిన రాగములు చాలవరకు ఆరోహణావరోహణములపై గాక కొన్ని ముఖ్యమైన స్వర సందర్భములు గల రాగపు ఛాయలతోనే ఎక్కువగా గుర్తింపబడుచుండెడి వేమోనని అనుకొనవలసి యున్నది. ఇందుకు మంగళకైశిక, ఆహిరి, ఘంటా, సైంధవి, నవరోజు, మారువ, ద్విజావంతి, గౌరిపంతు మొదలగు రాగముల స్వరూపలే ఉదాహరణములు.

మంగళకైశిక — రూపకం

ఇందాకా మాపని యిక నీపని
కందువాయ వలపులు కపట మేమున్నది ? ॥పల్లవి॥

చేతులనె మొక్కి మొక్కి సెలవుల నవ్వు నవ్వి
ఆతలనె నిలుచున్న దదివో చెలి
కాతరాన యిక మీద గలిగిన పనులు నీ
చేతి వింతె యిక నీతో చెప్పనేమి వున్నది! ||ఇందాక||

కన్నులనె నిన్నుజూచి కానుక నీకంది యిచ్చి
అన్నిటా గుట్టున నున్నద దివో చెలి
సన్నలూను మీలోని సరసాలు నిట మీద
పన్నుకో నివె నేర్తువు పలుక నేమున్నది! ||ఇందాక||

మచ్చిక నీకు జేసి మనసు నీపై బెట్టి
యిచ్చట గాగిలించె నిదివో చెలి
అచ్చపు శ్రీ వేంకటేశ ఇట్టె నీవు గూడితివి
యిచ్చకము లిట మీద నిన్ని నెఱుగుదువు! ||ఇందాక||

శృం: 15-255

ప: సా - ని ద ద మా || మ గ మా ద ప దా - ||
ఇం - - దా - క || మా - - ప - ని - ||

మ మ గ మ మ మ గ మ మ మ || ద ప ద మ పా - - ||
యి క నీ - - - - - - - || - - ప - ని - - ||

గ మ మ మ మ గ రి స || స ని ధ ధ రి స రీ ||
కం - - దు వా - - య || వ - ల పు లు - - ||

స మ గ మా ద ప దా || స ని ద ని సా - ||
క ప - ట మే - - || ము - - న్న ది - || ||ఇందాక||

చ. - ద ద ద స ని దా || ద మ ప ప ప మ గ మ ||
- చే తు ల నె - - || మొ - క్కి మొ - - - క్కి ||

- రి గ మ మ గా మ మ మా మ ద || మ మ గ మ మ గ రి స ||
- సె ల వు ల నే - - - - - || న - - వ్వు న - - వ్వి ||

- రి స స ని స రి స || ని స రి స స ని ధా ధ ధ ||
- ఆ త ల నే - - - || ని - ల - చు - - న్న ది ||

రి స రి గ మా - మ ద || మ మ మా - - ||
అ ది వో - - - - - || - చె లి - - ||

- స రి గ మ ద ద || ప మ గ మ ద ప దా ||
- కా - త రా - న || యి - క - మీ - ద ||

గ మ ద ద ని ద || స ని ద ని సా - ||
క లి గి న - - || ప - ను లు నీ - ||

- స రి గ మ గ రి సా || ని స రి స స ని దా ని స రీ ||
- చే - తి - - - నిం || తె - - - యి - క నీ - - ||

స ని ద మ ప ప మ గ మ || స గ మా ద ప ద ని || సా - ని ద ద మా ||
తో - - - చె - - - ప్ప || నే - మి యు - న్న ది || ఇం - - దా - క ||

అవతారిక :

ఈ పదము నందలి నాయిక ముగ్ధ. నాయకుని చేతలకు ఆతనికడ నేమియు నన జాలని బేల. ఆతని సన్నలను, సంకేతములను, గుర్తించియు గుర్తించనియట్లు చెలులతో యలుక లేని యలుక కనబరచుచు "నాథుని గొప్పదనమును నాకడ చెప్పకొనకురే చెలులారా! కన్నుల చూచుటలు, కాకలుసేయుటలు, సన్నలు చేయుటలు, చవులూరించుటలు, నవ్వులు సేయుటలు, పువ్వులు వేయుటలు, బుజ్జగించుటలు, నెయ్యపు మాటలాడుటలో మునిగి, శ్రీవేంకటేశ్వరుడు పతియైతన యురమున జెట్టుకొన్న నన్ను దించుటయేమరచియున్నాడు" అని చెప్పుచున్నది.

అహో! అలమేలుమంగపతీ! నీ లీలలు అద్భుతములు. వానిని కనులారగని వర్ణించిన అన్నమయ్య రచన లింకను అద్భుతములు. ఇందలి నాయిక సౌందర్యరాశి. ఆమె సౌందర్యమును ఇనుమడింపజేసెడి చేతలతో నాయకుడానందించుచున్నాడని ఆమె తెలిసికొనియు తెలిసి కొననట్లు చెలులకు చెప్పుచున్నదని అయ్యవారు చమత్కారముగా ఈ పదము పాడుకొన్నారు.

రాగ లక్షణము :

మలహరి రాగము ప్రాచీనము. ఇది యిప్పటి వాడుక ప్రకారము 15వ మేళమగు మాయా మాళవగౌళ జన్యము. 'స రి మ ప ద స - స ద ప మ గ రి స' అనునవి ఆరోహ ణావరోహణములు మతభేదములు లేక లక్షణకారులందరును ఒకే విధముగా చెప్పిన రాగములలో నిది యొకటి మహానుభావులైన పురందరదాసులవారి పిళ్లెయారి గీతములు ఇప్పటికిని వాడుకయందున్నవి. ఇటీవలి వాగ్గేయకారులు యీ రాగమునందు రచనలు చేసినట్లు కాన వచ్చుటలేదు. ఈ రాగమునందు తాళ్ళపాకవారి రచనలనేకములు కనబడుచున్నవి. ముద్దుస్వామి దీక్షితులవారి రచన మాత్రము ఒకటి యిప్పుడు పాడుచున్నారు.

మలహరి — రూపకం

ఆయలేరే యేమిచెప్పే రాతని సుద్దులు నాకు
తాయి మక్కళాలేకాక దయగద్దా తనకు! ॥పల్లవి॥

కన్నుల జూడనే పట్టె కాకలు సేయనే పట్టె
యిన్నిటా తా నన్నుగూడే డెప్పుడోకాని
సన్నలు సేయనే పట్టె చవులు చూపనే పట్టె
వెన్నెల బాయిటికి రావేళలేదు తనకు! ॥ఆయ॥

నవ్వులు నవ్వనే పట్టె నాలి సేయనే పట్టె
యివ్వలనన్ను గూడేది యెన్నడే రామ
పువ్వులవేయనే పట్టె బుజ్జగించనే పట్టె
పవ్వళించ బొద్దులేదు పనులేలే తనకు ! ॥ఆయ॥

మాటలాడనే పట్టె మనసు చూడనే పట్టె
యీటున గాలుదొక్కేది యెన్నడే తాను
పాటించి శ్రీ వేంకటాద్రిపతి నన్ను నురముపై
తేటలుగా నెక్కించుక దించనెడ లేదు ! ॥ఆయ॥

శ్రృం : 23—303

(ఇది పెద తిరుమలాచార్యులవారి కీర్తన)

ప. - మ ప ద స ద ॥ మ ప దా ద ద ప పా మ ॥
- ఆ య లే - రే ॥ యే - - మి చె - - ప్పె ॥

మ గ రి స రి మా ॥ ప ద ద ప ప మ పా ॥
రా - - త ని సు ॥ ద్దు లు నా - - - కు ॥

- మ మ మా మ గ ॥ రి మ ప ద ప మ గ రి స ॥
- తా యి మ క్క - ॥ శా - - - లే - గా - క ॥

- మ ప దా సా ॥ ద ద ప మ గ రి స రి మ ప ద ప ॥
- ద య గ ద్దా ॥ త - న - - - కు - - - - - ॥ ॥ఆయ॥

చ. - స రి మ మ మా ॥ ప ద ప మ గ రి స రి గా ॥
- క - న్నుల జూ ॥ డ - నే - ప - - - ట్టె ॥

- స రి మ మ ప మ గ రి ॥ స ఫ ధా సా ॥
- కా - క లు సే - - - ॥ య నే ప ట్టె ॥

- స రి రి రీ || ద ద ప మ గ రి గ రి సా ||
- యి న్ని టా తా || న - న్న - గూ - - - డే ||

స రి మ మ ప ద ప ద || పా - - - - ||
దె - ప్పు డో కా - - - || ని - - - - ||

- ప ద స స రి మా || గ రి స రి గా ||
- స న్న లు సే - - || య నే ప - ట్టె ||

- స రి ప మ గా రి || స రి గా గ రి రీ సా ||
- చ వు లు - చూ - || ప - నే ప - - ట్టె ||

- ప ద స స రి గా || రి స రి సా - ||
- వె న్నె ల కా - - || యి టి కి రా - ||

- ద రి సా ద ప మ || ద ద ప మ గ రి స రి మ ప ద ప || ద
- వే - ళ తే - దు || త - న - - - కు - - - - - || - ॥ఆయ॥

అవతారిక :

సంకీర్తనమునందు శ్రీహరి నామమును జపించుటయు, శ్రీహరి పూజలను చేయుటయు ధృవవరదుడగు నాతనిని తలచుటయు, సూర్యచంద్రులే నేత్రములుగా గలిగిన ఆ పరమాత్ముని తెలుసుకొనుటకు ప్రయత్నించుటయు, సంకెలను బాపుకొనిన జాణలు సంకీర్తనమునందు లగ్నమనస్కులై చేయదగిన పనియని అట్లు చేసిన వారికి ఆత్మశాంతి, గృహశాంతి, గ్రహశాంతి, దేహశాంతి మొదలగు సౌకర్యములు కలుగునని అయ్యవారు చెప్పుచున్నారు.

మలహరి – ఆది

సంకెలేక తలచిన జాణలకు
సంకీర్తనమె పో సర్వశాంతి ! ॥పల్లవి॥

భవహరమగు శ్రీపతి నామమె
జవకట్టి తలచితే జన్మశాంతి
తవిలి హరిపూజ తాజేయుటె
కువలయమున నిదిగో గృహశాంతి ! ॥సంకె॥

అంది ధృవవరదుడ యనినదె
కందువైన సర్వగ్రహశాంతి
యిందు రవినయనుని నెరుగుటె
చందమైనదిదివో నక్షత్రశాంతి ! ॥సంకె॥

భావించి యనంతుని బలుకుటె
కావించిన దిదివో కాలశాంతి
శ్రీ వెంకటనాథుని చేరుటె
దేవ మానవులకును దేహశాంతి ! ॥సంకె॥

అ : 16 (1)–20

(ఇది చిన తిరుమలాచార్యుల వారి రచన)

. మ మ ప ద ప మ స స రి స | సా ఫ ధ | స రి మా ||
సం కె తే - - - క త ల చి | న జా - | ణ ల కు ||

ద ప ప మ పా ద స ద సా | రి స ద ప దా ద ప | మ గ రి సా ||
సం - - - కీ - ర్త న మె | పో - స - ర్వ - - | శాం - - తి || ॥సం కె॥

౮. పా ద ప ప మ ప మ మ గ రి మా | గ రి స రి గా | రి రి సా ||
భ వ - హా - ర - మ - గు శ్రీ | ప తి నా - - | - మ మె ||

ధ ఫ ధా సా రి స రి మ | పా ద ప ప మ | రి మ ప ద పా ||
జ - వ క ట్టి త ల చి | తే జ - న్మ - | శాం - - - తి ||

మ ప ద స స సా రి | స రి మా ప మ | గ రి సా ||
త వి లి హా రి పూ జ | తా - - చే - | - యు టె ||

స రి మ గ రి స స రి మ గ రి స | ద ప మ గ | రి స రి మ పా ||
కు - వ - ల య ము - న - ని ది | గో - గృ హా | శాం - - - తి ||

అవతారిక :

ఈ కీర్తనమునందు "చరాచర ప్రపంచమునకు మూలమైన ఈశ్వరుడు శ్రీ వేంకటేశ్వరుడొక్కడే, అతని మన్ననయను ప్రేమామృతము వలననే జీవులు మనుచున్నారు. కల్ల నిజములకు వ్యత్యాసము తెరుగని జీవులు మాయామగునది ఈ ప్రపంచమని యెరుగలేకయున్నారు. సంసారములయందలి సుఖదుఃఖముల యనుభవములకు తామే కర్తలమని యనుకొనెడి యల్పబుద్ధులు యీ జీవులు. అతి చంచలములగు పంచేంద్రియములకు వశులై యుండెడివారగు వీరు మతి చంచలములను మాన్పుకొనగలరా? శ్రీ వేంకటేశ్వరుని కృప జన్మ జన్మములకును సంచయము చేసికొని వీరు మనవలెను గదా!" అని అయ్యవారు వేంకట నాధునికి విన్నవించుకొనుచున్నారు

మలహరి – ఆది

ఇన్నిటికి మూలం బీశ్వరు డాతని
మన్నన కొలదినె మలయుట గాక ! ॥పల్లవి॥

మాయా మయమై మనియెడి జగమిది
చాయల నిందు నిజముగలదా
కాయము సుఖదుఃఖములకు బొత్తిది
రేయి బగలు నొక రీతే కలదా ! ॥ఇన్నిటి॥

దైవా ధీనము తగు సంసారము
వారిని జీవుల వశమవునా
ధావతి మనసిది తన కర్మమూలము
వేవేలైనా విడువగ వశమా ! ॥ఇన్నిటి॥

పంచేంద్రియముల బరగేటి బ్రదుకిది
చంచలంబు నిశ్చలమవునా
యెంచగ శ్రీ వెంకటేశ్వరు కృపతో
సంచయ మయితే సతమవుగాక ! ॥ఇన్నిటి॥

ప. - మా - ప దా సా సా | సా రి స ద ద | పా ద ప మ మ ||
- ఇ - న్నిటికి మూ లం | బీ - - శ్వరు | డా - - త ని ||

- రి మా ప దా ద ప ప మ మ గ గ రి | స రి గా రి గ | గ రి రీ సా ||
- మ - న్న న కొ - ల - ది - నె - | మ - ల యు ట | గా - - క ||

॥ఇన్నిటికి॥

చ. - మా మా మ మ మ | మ ప దా ద ప ప మ | గా గ రి స రి గా ||
- మా యా మ య మై | మ - ని యె - డి - | జ గ - మి - ది ||

- ధ సా రి రీ మా ప మ గ రి | సా స రి గా గ రి | గా - - ||
- చా - య ల నిం - - దు ని | జ ము - గ ల - | దా - - ||

- స రీ మ మా ప ద పా | ద మ ప ద | సా స స ||
- కా - య ము సు ఖ దుః | ఖ ము ల కు | పొ త్తి ది ||

- స రీ మ మా గ రి స రి | గ రి సా | ద ద పా ||
- రే - ఋ ప గ లు నొ క | రీ - తే | గ ల దా ||

- మా - ప ద ద సా సా |
- ఇ - న్ని టి కి మూ లం |

అవతారిక :

ఇది నాయిక ప్రౌఢ, జాణ, ఈమె "నీకు ఇష్టమున్నను లేకున్నను నేడు నా మగరువై నన్నేలుకోవలసి వచ్చెను. చిన్న నాడు బొమ్మ పెండ్లిండ్లు చేసుకొను వేళ, సఖులతో చెట్టాపట్టాలాడుకొను వేళ, నీవు నన్ను చూచి నవ్వితివి. అందుచేతనే నేనపుడు నీకిల్లాలినైతిని. నీవు కొంటె తనమునకే అట్టిచేష్టలు ఆనాడు చేసియుండవచ్చును. ఇప్పుడు నిన్ను చూచిన నాకు నవ్వు వచ్చుచున్నది." అని ఎక సెక్కెముగా నాయకుడగు శ్రీ వేంకటేశ్వరుని గోముగా హేళన చేయుచున్నది.

రాగ లక్షణము :

పాడి ప్రాచీన రాగము. ఇప్పటి వాడుక ప్రకారము ఇది 15వ మేళమగు మాయా మాళవ గౌళజన్యము.

ఆరోహణ : స రి మ ప ద ప ని స

అవరోహణ : స ని ప ద ప మ రి స।

ఇందు ఆధునికుల రచనలు కానవచ్చుట లేదు. తాళ్ళపాక వారి రచన లనేకములు గలవు ఒకప్పుడిది బహుళ ప్రచారమున గల రక్తి రాగములలో నొకటియేమో!

పాడి – త్రిపుట

అందుకు నిందుకు బతి ఆయ గదరా
నందక ధరుడు నేడు నవ్వువచ్చీ నాకు! ॥పల్లవి॥

పిన్న దాననై బొమ్మపెండ్లి నే జేయగాను
నన్ను జూచి నీవు నాడే నవ్వితివి గదరా
చెన్నుగ నాకిట్టె సన్న సేసి నీవు గూడ గాను
నన్ను నిన్ను జూచి నేడు నవ్వు వచ్చీ నాకు! ॥అందుకు॥

పడుచులు నేను చెట్టాపట్టాలు పట్టుకాడగా
నడుమనే నన్ను జూచి నవ్వితివి గదరా
చిడుముడి నీవు నన్ను జెట్టపట్టుకోగా నేడు

పొలసి గుజ్జన గూళ్ళు బువ్వాలాడే నన్ను జూచి
నలువంక నాడు నీవు నవ్వితివి గదరా
యెలమి శ్రీ వేంకటేశ యిటు నా మోవి బువ్వము
నలి నీ వంటి కూడగా నవ్వు వచ్చీ నాకు ! ॥అందుకు॥

శ్రృం : 26-45

- - ప దా పా ‖ మా - రీ సా ‖ స రీ సా నీ ‖ స రీ మా - - ‖
- - అం దు కు ‖ నిం - దు కు ‖ ప తి ఆ య ‖ గ ద రా - - ‖

- - ప దా పా ‖ ṡ ని స రీ సా ‖ సా ని ప ద పా ‖ మా రి స రి మా ‖
- - నం ద క ‖ ధ రు డు నే డు ‖ న - వ్వు - వ ‖ చ్చీ - నా - కు ‖
॥అందుకు॥

- - మ మా పా ‖ ద ప ద పా మా ‖ రీ స స రి స ని ‖ ధ ధ ధ నీ సా ‖
- - పి న్న దా ‖ న - - వై బొ ‖ మ్మ పెండ్లి - నే - ‖ సే - య గా ను ‖

రి స రి మా మా ‖ మ ప మ ద ప దా ‖ ప మ ప ప ని స ని ‖ ప దా పా - - ‖
న - న్ను జూ చి ‖ నీ - వు నా - దే ‖ న - వ్వి - తి వి - ‖ గ ద రా - - ‖

- - ప ప మ ప మ ‖ ṡ ṡ ని సా సా ‖ ṙ ṡ ṙ మా ప మ రీ ‖
- - చె న్ను గ నా - ‖ కి ట్టై - స న్న ‖ సే - సి గూ - - డ ‖

ṙ ṡ ని సా సా ‖
గా - - ను - ‖

సా ని సా రీ ‖ సా ని ప ద ప మ ‖ రి మ ప దా ప మ ‖ రి స రి మా - - ‖
న న్ను నీ వు ‖ చూ చి నే - ఘు - ‖ న - వ్వు వ చ్చే - ‖ నా - - కు - - ‖
॥అందుకు॥

అవతారిక :

ఈపదమునందు ఉపమానముగా పువ్వులను అయ్యవారు పేర్కొనుచు నారు. "శ్రీ వెంకటేశ్వరునకు నాయికపరముగా నీవు జాజిపూవువంటివాడివి. అతికోమలమగు దిరిశెనపూ వెట్లగుదువు? నీ జాడలు, నీచర్యలు నీవుమానేవా! సంపెంగపూవుల వాసనలు వాటికేయుండును. పరికించిచూచితే వేరుకంపులుకలుగునా! పొగడపూవులతావి, మాదకత వానియందు కలుగ కుండునా! నిగిడిన నీచేతలు ఇతరులకబ్బునా! నీకూటములకు చొక్కిన మాకు మీయందలి ఆశలు మానినా! నీగుణములు నీవును, మాగుణములు మేమును మానలేముగదా! ఇవికొందరికి యింపులు, మరికొందరికి కంపులు పుట్టించినచో పుట్టించు గాక!" అని దక్షిణనాయకుడగు స్వామికి విన్నవించుచున్నారు.

పాడి — త్రిపుట

జాజు జాజేకాక దిరిశపు బువ్వౌనా
నీ జాడెంతయిన నీవు మానేవా! ॥పల్లవి॥

సంపెంగ పూవులలోన సారెకుజూచిన తన
కంపేకాక తనకాక మానీనా
యింపులు గొందరికి యీరసాలుగొందరికి
జంపుల నీగుణముల జూడమానేవా! ॥జాజు॥

పొగడ పూవులలోన పొందుగ జూచిన తావి
తగుగాక తామదము మానీనా
నిగిడిన నీచేత నీబోట్లకే కాక
నుగిడి నీగుణములు మంచివయ్యీనా! ॥జాజు॥

కామించి కలువలు కన్నుల నద్దుకొనిన
కామునమ్ములు నేడు గాక మానీనా
దీమసపు వెంకటేశ తెమలనికూటముల
ఆమని మాకోరికల ఆసమానీనా! ॥జాజు॥

ప. - - ప ద | ప మ పా స ని స ప || ప ద ప మ ప ద | ప మ రీ సా ||
- - జా - | జు - - జా - - - || జే - - - - - | కా - - క ||

- - స ని | ఫ ధ ఫా ని స రి స || రి మ ప ద ప ద | ప మ రి స ని స రి మ ||
- - ది రి | శ - - న - - - || పు - - - - - | వ్యా - - నా - - - ||

పా ప మ | ప ని సా || స రి ప మ రీ | రి స ని సా ||
- నీ - | జా - డెం || తై - - - - | న - - - ||

- - రి మ | ప ని స రి స ని ప ద || ప మ దా | ప మ రి స ని స రి మ || పా
- - నీ - | వు - - - మూ - - - || నే - - | వా - - - - - - - - || -

||జాజు||

చ. - - స ప | ప మ పా దా || ప మ ప ద | పా - మ రి స ||
- - సం - | పెం - - గ || పూ - - వు | ల - - లో - ||

రీ స ని | ఫ ధ ఫా ని స రి స || స రి ప మ రి స | రి మ ప ద ||
న సా - | రె - - కు - - - || జూ - - - చి - | న - త న ||

పా ప మ | ప ని స రి స ని ప ద || ప మ ప ద ప మ | రి రి సా ||
- కం - | పే - - - గా - - - || క - - - - - | త - న ||

- - స ద | ప ద ప మ ప ద || ప మ రి స | రి మ ప ద పా ||
- - కా - | క - మా - - - || సి - - - | నా - - - - ||

- ద ద | ప మ పా స ని సా || రి రి స ని సా | ని స రి స రీ ||
- య్యి - | పు - - లు - - || కొం - - - - | ధ - రి - కి ||

సా స రి | మా ప మ రీ || రి స ని స రి స | స ని పా ని ని ||
- యీా - | ర - - సా || లు - - - - - | గాం - - ద రి ||

సా ప ని | స రి స ని ప ద ప మ || రి మ ప | స ని సా ||
కి జం - | పు - - - ల - - - || నీ - గు | ణ ము ల ||

- - రి రి | స ని ప ద ప మ ప ద || ప మ పా - మ | రి స ని స రి మ ||
- - జా - | డ - - - మా - - - || నే - - - - | వా - - - - - ||

అవతారిక :

"శ్రీహరి నామమే నాకు పిత్రార్జితము, నిలువుననిధి ఇదియే నాకు కలకాలము గాదెలలో దాచుకొన్న ధనము, శ్రీపతిని తలచుకొనుటయే మాయింటగల భాగ్యములు. వేంకటపతి సేవలు మాకుసంసార సుఖములు, సర్వభోగములు, అన్నియునవియే ! హరి నొల్లనివారికి ఇవి దొరకవు." అని అన్నయ్యవారు తమ విష్ణుభక్తిని యీకీర్తనమునందు చెప్పుకొనుచున్నారు.

పాడి _ఆది

నమ్మిన దిదివో నాపితురార్జిత
మిమ్మహిజూడరో యిది మీదిగాదు ! ॥పల్లవి॥

నలినదళాక్షుని నామాంకితమే
నిలువున బాతిన నిధానము
కలకాలమిదే గాదెలకొలుచులు
నలుగడ నిదియే నాలుకరుచులు ! ॥నమ్మిన॥

శ్రీపతిరూపమె చింతించు తలపె
పైపై మాయింట భాగ్యములు
పూపల మిత్రులు బుత్రాదులిది
వైపగు మాకిదె వ్యవసాయములు ! ॥నమ్మిన॥

శ్రీవేంకటపతి సేవిదియెకచే
భావించు నాయుష్య భౌష్యములు
కైవల్యపదవిదె కాయజసుఖమిదె
సావధానముల సంసారమిది (దే) ! ॥నమ్మిన॥

ప. పా ద ద ప ప ప మ | మా ప మ | మ రి రి స ||
న మ్మి న ది ది వో - | నా పి తు | రా - ర్జి త ||

స రి మ మ మ ప ప మ | ప ద ద ప | ప పా మ ||
మి - మ్మ హి జూ - డ రో | యి ది మీ - | ది గా దు || ||నమి

చ. ప ప ద ద పా ప మ | మ రి మా | ప ద పా ||
న లి న ద ళా క్షు ని | నా - మాం | కి త మే ||

ప ద ప ని సా స ని | స రి రి రి | సా - - ||
ని లు వు న జా తి న | ని ధా - న | ము - - ||

స రి మ మ రి రి స స | స ని స రి | రి స స స ||
క ల కా - ల మి దే - | గా - దె ల | కొ లు చు లు ||

స ని ప ద ప మ రి స | స రి మ మ | మ ప ప మ ||
న లు గ డ ని ది యే - | నా - లు క | రు చు లు - || ||న॥

అవతారిక :

ఇందు శ్రీనివాసుని వైభవములను వర్ణింపుచు "రంభాది అప్సరసలు నాట్యమాడుచును, గాన విశారదులగు సురకాంతలు కానుకలతోను వేచియున్నారు, నీవుపర్యంకమున పవ్వళించెదవో యీ విభవముల ననుభవించెదవో సెలవియ్యవయ్యా ! స్థిరముగా తిరువేంకటగిరిపై నెలకొన్న ఓ వేంకటనాథా" అని అయ్యవారు చెప్పుచున్నారు.

పాడి — ఆది

దేవరచిత్తం దివ్యనిధి
దేవ నిర్మిత విధి యవధానం ! ॥పల్లవి॥

అతివలు నాట్యంబాడెదమ నీవు
న్నతి మెఱయుచు నున్నారిదివో
ప్రతినలతో రంభయు, మేనకయును
దృతి కరుణాంబుధి దీయవధానం! ॥దేవర॥

గానవిద్య తమకంబున వినుమని
కానుకలివె సురకాంతలవి
కానుపించురో గంధర్వసతులను
దీనత పంపును దీయవధానం ! ॥దేవర॥

పరక్యంబునం బవళించెదవో
శిరుల విభవములం జెలంగెదవో
తిరువేంకటగిరి దేవయన్నిట
తిరమందితివిటు దీయవధానం ! ॥దేవర॥

ప. - ప మా ప దా ప మ రి రి | స రి మ మ | పా - - ||

- దే - వ ర చి - త్త ము | ది - వ్యా ని | ధి - - ||

- ప దా ప నీ సా స ని ప ద | ప మ ప ద | ప మ రీ స రి మ ప || ద

- దే - వ ని - ర్మి - త వి | ధి - య వ | ధా - - నం - - - || - ॥దే

చ. - మా - ప దా ప మ రి రి | - స నీ ప̣ ధా̣ | ప̣ ని సా ||

- ప - ర్యం - కం - బు న | - ప వ ళిం - | చె ద వో ||

- స రీ మ మా ప ద ప మ | ద ద ప మ రి స రి మ | పా - ద పా ||

- సి రు ల వి భ వ ము ల | జె - లం - గె - ద - | వో - - - ||

- ప దా ప నీ స̇ రి̇ స̇ ని | స̇ రి̇ మా̇ రి̇ రి̇ | స̇ ని సా̇ ||

- తి రు వేం - క ట గి రి | దే - - వ య | - న్ని ట ||

- స̇ రీ̇ స̇ నీ స̇ ని ప ద | ప మ ప ద | ప మ రీ స రి మ ప || ద

- తి ర మం - ది తి వి టు | ధీ - య వ | ధా - - నం - - - || - ॥ే

అవతారిక :

ఇందలి నాయిక చతుర, ప్రౌఢ, జాణ. ఈమె వ్యంగ్యముగా నాయకుని తప్పులను తెలియజెప్పుచు "నేను నీ గురించి పదుగురిలో నేమైన ఆడితినా, నీ వెంట తిరిగి నీ పనులను నాకు చెప్పుటకు వేగులను నియమించితినా, నాతులందరును గల సభలయందు నీపై వ్యంగ్యములాడి నవ్వితినా, నిన్ను చురుకు చూపులతో గుండెనాటునట్లు చూచితినా, నాకేమైనను కావలసినచో నీకు ఆనతివ్వగలదాననేగాని, ఆడుకొనేదాననా! అందుకే నామనసు కష్టపడుచున్నది. ఎవ్వరు నీ గుణములను బయలుపరచి నిన్నాడుకొని వ్యంగ్యముగా నవ్వుకొని హేళనచేయుచున్నారో తెలియకున్నది." అని నాయకునితో చెప్పుచు ఆతని నడతలను తెలిసియు తెలియని దానివలె నటించుచు ఈరూపగర్విత తనను ఆజ్ఞాపించు దానిగా చెప్పుచున్నది.

రాగ లక్షణము :

బౌళి రాగము ప్రాచీన రక్తిరాగములలో నొకటి. దీనిని పూర్వాచార్యులు ఘనరాగ ఉత్తరపంచకమున చేర్చియున్నారు. ఇది మాయామాళవగౌళజన్యముగా యిప్పటిగ్రంథకర్తలు పేర్కొనియున్నారు.

ఆరోహణ : స రి గ ప ద స

అవరోహణ : స ని ద ప మ గ రి స ।

అని యుండుటచే ఇది 51 వ మేళమయిన కామవర్ధని జన్యమనిదను అనవచ్చును. ఉత్తరదేశస్థులు ఇదే ఆరోహణావరోహణములు గలరాగమును 'త్రివేణి' యందురు. తాళ్లపాకవారి రచనలయందు యీరాగను కొంచెము అధికముగనే కనబడుచున్నది. దీనికి సన్నిహితములును మాయామాళవగౌళజన్యములును అగురాగములిప్పుడు వాడుకయందు లేనివి ఎన్నియో వీరిరచనలయందు కనబడుచున్నవి. మెంచబౌళి. మేచబౌళి, అనికూడ యీరాగమునకు పేర్లు ప్రచారమునగలవు.

బౌళి — రూపకం

కల్లసుమ్మీ రమణుడ కలగి నిందు కేమతి
తొల్లిటి నీగుణమెట్టు తోచెనో కాని ! ||పల్లవి||

ఆడజుమ్మీ నిన్ను నేను అంతచులుకనిమాట
వాడికె నీకెట్టు నిందవచ్చెనో కాని
తోడవేగువెట్టసుమ్మీ దొరవు నీమీదనేను
[illegible] సందేహించెనో కాని ! ||కల్ల||

నవ్వజుమ్మీనే నిన్ను నాతులయిూసభలోన
అవ్వల నీమీదనెట్టు అంటెనో కాని
యెవ్వరితో చెప్పజుమ్మీ యిట్టునట్టు అని నిన్ను
దవ్వులనీ కాక యెట్టు తగిలెనో కాని ! ॥కల్లి॥

చూడజుమ్మీ నిన్ను నేను చురుకన గుండెనాట
ఆడనే నీవెట్టు గుటియైతివో కాని
వేడుక శ్రీవేంకటేశ వెలయ నన్ను గూడితి
వాడుకో లిదే సుమ్మీ ఆనతిత్తుగాని ! ॥కల్లి॥

శృం : 26 — 81

ప. పదపాపా ॥ గప గరిసా ॥ సరిసాస నిధా ॥ సరి గరిగా ॥
కల్లజుమ్మీ ॥ రమణు - డ ॥ కలగీనిం - - ॥ దు కేమ - తి ॥

గపదాసా ॥ సనిదా నిదపా ॥ గపదపగరి ॥ సరిగా - - ॥
తొల్లిటినీ ॥ గు - ణమె - ట్టు ॥ తో - చె - నో - ॥ గా - ని - - ॥కల్లి॥

చ. సరిగా పాదప ॥ గప గరిసా ॥ సరిస నిధధ ॥ సరిగా - - ॥
ఆడజుమ్మీ - - ॥ నిన్ను నే - డు ॥ అంత చులక ని ॥ మా - ట - - ॥

గపదాసా ॥ సనిదా నిదపా ॥ గపద పగరి ॥ సా - - - - ॥
వాడికెనీ ॥ కె - ట్టు నిం - ద ॥ వచ్చెనో - గా - ॥ ని - - - - ॥

గపదాసా ॥ సరిగరిగా ॥ గపగారీ ॥ గరిసాసా ॥
తోడవేగు ॥ వెట్టసు - మ్మీ ॥ దొరవునీ ॥ మీద నేను ॥

సగరీసా సనిదా ॥ పనిదపా దగ ॥ గపదపగరి ॥ సా - - - - ॥
యే - డ నిన్నె - వ్వ ॥ తే - - సందే - ॥ హించెనో - కా- ॥ ని - - - - ॥
॥కల్లి॥

అవతారిక :

ఇందు హరిదాసుల పాదతీర్థముగొనుచు, వారిని సేవించుట యందు నిమగ్నులై, శరీరమునందు హరిముద్రలు ధరించి, శ్రీహరి పాదములను చింతించుచు, నామజపమును చేసికొను వారియందు ఆ స్వామి కటాక్షము అమృతమై, మోక్షమై అలరారునని అయ్యవారు వైష్ణవ సంప్రదాయములయందు తమకుగల నమ్మికను, స్వామియందు గల భక్తిని చెప్పుకొనుచున్నారు

బౌళి — తిశ్రఏక

తెలిసినవారికి తెరువిది మరి లేదు
నలినాక్షు బొగడెడి నామములో నున్నది ! ॥పల్లవి॥

ఆకసాన లేదు మోక్ష మటు పాతాళమున లే
దీకడ భూలోకమందు యెందులేదు
పైకొని ఆసలెల్ల పారదోలి వెదకితే
శ్రీకాంతు బొగడేటి చిత్తములో నున్నది ! ॥తెలిసిన॥

సురలవద్ద లేదు సోదించ వమృతము
సరిదిక్కులందు లేదు జలధిలో లేదు
శరణాగతుల పాతజలములు చేర్చికొనే
హరిదాసుల బూజించే అరచేతనున్నది ! ॥తెలిసిన॥

రాజసాన సుఖమేది రాసి కర్మమందు నేది
వోజతోడ నియతుడై వుండేవానిది
సాజాని శ్రీవేంకటేశు సరిముద్రలు ధరించే
తేజముతో విజ్ఞానదేహములో వున్నది ! ॥తెలిసిన॥

అ : 21—60

(ఇది పెద తిరుమలాచార్యులవారి రచన)

ప. స రి గ గ పా | ప ప ద ప గ గ || గ ప గ రి సా | - - - - - - ||
తెలిసిన వా | రి కి తెరు వి దె || మ రి లే - దు | - - - - - - ||

స ధ ధ స స స | స స రి స స రి || గ ప గ గ రీ | సా రి స సా ||
న లి నా - క్షు ని | బొ గ డె డి - - || నా - మ ము లో | ను న్న ది - ||తెలిసిన||

చ. గా ప గా రి | స స రి స స ధ || సా రి రి గ ప | గ గ రి రి స స ||
రా జ సా న | సు ఖ మే - ది - || రా సి క - ర్మ | మం - దు నే - ది ||

ప గ గ పా ప | ప ప ద ద ప ప || ప గ ప ప ప ద | పా పా - - ||
వో - జ తో డ | ని య తు డై - - || వుం - డే - వా - | ని ది - - ||

ప గ ప ప ప ద | ద సం సం సం సం సం || సం సం రిం రిం సం సం | సం సం రిం రిం సం సం ||
సా - జా ని శ్రీ - | వేం క ఠే - - శు || స రి ము - ద్ర లు | ధ రి యిం - చి - ||

సం స రిం గం రిం సం | సం ని ద ప ద ప || గ గ ప ప ద ప | గ గ రి స స స ||
తే - జ ము తో - | వి - జ్ఞా - న - || దే - హ ము లో - | ను - న్న ది - - ||
||తెలిసిన||

అవతారిక :

వస్తున్మధుని భ్రమయందు తగులుకున్న జీవుని గతి యెటువంటిదనగా, వెలికి దెలియక బాధించు రోగమువలెను, తడిపాతతో మెడకోయుటవలెను, నీడలోపలి యెండవలెను, తాడుపై తపసు చేయుట, పాడుపడిన యూరిలో కాపురముండుట వలెనుండునని చెప్పుచు, శ్రీవేంకటేశ్వరుని కొలువక, నీటియందు ప్రయాణించువారు ఓడనువదలి కేకలిడుటవంటిదని అన్నమయ్యవారు చెప్పుచున్నారు.

జీవునికి సహజములగు భ్రమ ప్రమాదములను చిన్న చిన్న ఉదాహరణలతో చెప్పుచు తనయందే నిలచియున్న పరమాత్ముడగు శ్రీవేంకటేశ్వరుని తెలిసికొనలేక సన్నిహితుని వలె భ్రమియింప జేయు సూనాస్త్రిని వలలయందు తగులుకొనుచున్నారని చింతించుచున్నారు.

బౌళి — త్రిపుట

ఎట్టు చేసిన చేసె నేమిసేయగ వచ్చు
చుట్టపు విరోధంబు సూనాస్త్రి చెలిమి ! ॥పల్లవి॥

ఒడలిలోపలి రోగమొనర బరితాపంబు
కడుపులోపలిపుండు కడలేనియాస
తడిపాతమెడ గోత తలపు విషయాసక్తి
గుడిగొది తరువు అలకులము (అలగులము) ప్రాణులకు ! ॥ఎట్టు॥

నీడలోపల యెండ నెలకొన్న బంధంబు
గోడపై సున్నంబు కొదలేని యెఱుక
పాడూరిలో బ్రదుకు పాపకర్మపుబుద్ధి
తాడుపై తపసు తమధనము ప్రాణులకు ! ॥ఎట్టు॥

మంట జేసిన బొమ్మమనికి సంసారంబు
రెంటికిని గాని పిరిడి కొలువు బ్రదుకు
ఇంటివేలుపు వేంకటేశు గొలువకపరుల
వెంటదిరుగుట వోడవిడిచి వదరిడుట ! ॥ఎట్టు॥

ప. - - గ । పా పా ॥ ప దా । దా పా ॥ - - గ । పా ద ప ॥ ప పా । గ రి గా ॥
- - ఎ । ట్టు జే ॥ సి న । జే సె ॥ - - నే । మి సే - ॥ యగ । వ - చ్చు ॥

- - స రి । గా గ రి ॥ గ పా ద ప । గ రి సా ॥ - - స రి । సా స ని ॥ ప దా ।
- - చు - । ట్ట పు - ॥ వి రో - - । ధం - బు ॥ - - సూ - । నా స్తు్రి - ॥ చె లి ।

స రి గా - ॥
మి- - - ॥ ॥ఎట్టు॥

చ. - - ప ద । సా సం ని ॥ ద నీ । దా పా ॥ - - ప గ । పా ప ద ॥
- - ఒ డ । లి లో - ॥ ప ని । రో గ ॥ - - మొ న । ర ప రి ॥

ప దా । సా సా ॥ - - సం రిం । గం గం ॥ గం గం । గం రిం రీం ॥
తా - । పం బు ॥ - - క డు । పు లో ॥ ప లి । పుం - డు ॥

- - సం రిం । గం పం గం రిం ॥ రీం - । సా - - ॥ - - ప ద । సా - రిం గం రిం ॥
- - క డ । లే - ని - ॥ యా - । స - - ॥ - - త డి । పా - - - త ॥

సం సా । సం ని పా దా ॥ - - ప ద । పా వ గ ॥ పా ద । సా సా ॥
మె డ । గో - - త ॥ - - త ల । పు వి ష ॥ యా - । స క్తి ॥

- - గ గ । పా - ద సా ॥ సం ని దా । పా ద ప ॥ ప గా । పా ద ప ॥
- - గు డి । మీ - - ది ॥ త - రు । వు అ ల ॥ కు ల । ము ప్రా - ॥

గ రీ । స రి గా - ॥ గ రి
ణు ల । కు - - - ॥ - - ॥ఎట్టు॥

అవతారిక :

"శ్రీకలిదప్పులకు లోనై అలమటించుట దేహధారులకు తప్పవుగదా ! యౌవన వార్ధక్యములయందలి వికారములను యెవరు తప్పించుకొనగలరు ! సంసారము నీమాయాకల్పిత మని తెలిసినను, దానిని పోద్రోయుటకు వశముగాకున్నది. సృష్టియందంతయు నిండియున్న నీ కరుణ మాయందొకింత కలిగించవే !" అని శ్రీవేంకటేశ్వరుని అన్నమయ్యవారు వేడుకొను చున్నారు.

గౌళ — ఆది

ఎందును బోరాదీ సంసారము
కందువ నీమాయ గడవగ వశమా ! ॥పల్లవి॥

కలిమే చిత్తవికార హేతువది
అలరలేమి దైన్యహేతువు
పలులంపటములు బంధహేతువులు
తలగిన నడవదు తను పోషణము ! ॥ఎందు॥

మదవికారమిదె మహితయౌవనము
తుదవార్ధకమే దురంతము
ఇదె యర్థార్జన యాతాయాతన
అదియుమానితే నాకలిఘనము ! ॥ఎందు॥

ఎన్నిగడియించే వెన్నిటముంచే
విన్నిట శ్రీవేంకటేశ్వరుడ
అన్నిట నంతర్యామివి నీవే
కన్నుదనియ నను గావగదే ! ॥ఎందు॥

అ : 11 (1)–169

ప.　ప గ ప ద సా̇ ని ద ప | ప గ పా | గ రి రి స ||
ఎం - కు ను బో - రా - | దీ - నం | సా - ర ము ||

సా రి గ రీ - సా - రి | గ ప ద ని | ద ప ద గ ||
కం దు వ నీ - మా - య | గ డ వ గ | వ శ మా - ||　　॥ఎందును॥

చ.　రీ రి రి రీ రీ | రి స రి రి | గ రి రి స ||
ఎ న్ని గ డిం చే | వె - న్ని ట | ముం - చే - ||

సా రి గ పా ప ప | దా ని ద | పా - - ||
వి న్ని ట శ్రీ వేంక | టే శ్వ రు | డా - - ||

స ద సా̇ సా̇ రి̇ రి̇ రి̇ రి̇ | సా̇ రి̇ గ̇ | గ̇ రి̇ రి̇ రి̇ ||
అ - న్ని ట నం - త - | ర్యా మి వి | ని - వే - ||

సా̇ సా̇ రి̇ సా̇ సా̇ ని ద ప | ప గ ప ప | ప ద గా ||
క న్ను ల ని య - న ను | గా - వ గ | దే - - ||　　॥ఎందును॥

అవతారిక :

ఇందు జీవునకు అనేక జన్మములనుండి వచ్చుచున్న కర్మానుబంధములగు అనుభవములను జ్ఞాపకము చేయుచు, ఇంత అసహ్యామగు బ్రదుకులను బ్రతికియు, పుట్టుట గిట్టుట యను సమయములయందు కలిగెడి రోతలను, బాధలను మరచి సంసారమునే కోరుచున్న జీవునికి తిరు వేంకటనాథుని కృపావిశేషమును సంపాదించుకొని బాధలనన్నిటిని తొలగింపజేసుకొనుమని అన్నమయ్యవారు బోధించుచున్నారు.

బౌళి – ఆది

ఎప్పటిజీవుడె యెప్పటి జగమే యెంతగాలమును నీరితే
కప్పుక వచ్చితి వనాదినుండియు కర్మమ యింకా వేసరవా ! ॥పల్లవి॥

మఱచితివా తొలుజన్మంబుల మరణకాలముల దుఃఖపుబాట్లు
మఱచితివా యమకింకరులయి మర్దించిన బహుతాడనలు
మఱచితివా నరకకూపముల మాటికి మాటికి బరచిన బాధలు
మఱియును సుఖమని భవమే కోరెడు మనసా ముందరగానవుగా ! ॥ఎప్పటి॥

తలచవుగా జననకాలమున దనువిదియేయిటుపుట్టిన రోతలు
తలచవుగా బాల్యంబున తల్లిదండ్రుల శిక్షలు వ్యాధులును
తలచవుగా సంసారమునకును దైన్యంబున యాచించెటి యలమట
తలపుననిదియే వలెనని వోమెదు తనువాయింకా రోయవుగా ! ॥ఎప్పటి॥

కంటివిగా మలమూత్రాదులు కడుగగదీరని దినదినగండము
కంటివిగా కనురెప్పలనే కాలముగడచెటి కడత్రోవ
కంటివిగా శ్రీవేంకటపతి కరుణచేత నీవివేకభావము
అంటి యిటువలెనె సార్వకాలమును అంతరాత్మ నినుదలచవుగా ! ॥ఎప్పటి॥

అ : 11 (1)–142

ప. సా రి గ గ రి రి స | సా రి గ | గ రి రి స ||
ఎ ప్పు టి జీ - వు డె | యె ప్పు టి | జ గ మే - ||

సా రి గ గ ప ప ప | పా ద ప | పా - - ||
యెం త కా - ల ము ను | నీ రీ - | తే - - ||

పా ద ప ప ప ప గ | ప ప ద ప | పా ప గ ||
క ప్పు క వ - చ్చి తి | వ నా - ది | నుం డి యు ||

గ ప ప ప ద ప ప గ | గ ప గ రి | సా - - ||
క - ర్మ మ యిం - కా - | వే - స ర | వా - - || ॥ఎప్పటి॥

చ. స రి గ గ గా - - | గ ప గ రి | రి స స రి ||
మ ఱ చి తి వా - - | తొ లి జ - | న్మం - బు ల ||

స స రి స స ని̣ ధ̣ ధ̣ | ధా̣ స స | రి స సా ||
మ ర ణ కా - ల ము ల | దుః ఖ ఫు | బా - ట్లు ||

స రి క గ పా - - | గ ప ప ప | ప ద ద ప ||
మ ఱ చి తి వా - - | య మ కిం - | క రు లై - ||

గ ప ప ద ద ప ప గ | గ ప ప ద | పా - - ||
మ - ర్దిం - చి న ప హు | తా - డ న | లు - - ||

గ ప ప ద ద సా - | స̇ రి̇ రి̇ రి̇ | రి̇ రి̇ రి̇ రి̇ ||
మ ఱ చి తి వా - - | న ర క కూ | - ప ము లు ||

స̇ రి̇ రి̇ రి̇ రి̇ స̇ స̇ స̇ | స̇ రి̇ రి̇ రి̇ | రి̇ స̇ స̇ స̇ ||
మా - టి కి మా - టి కి | ప ర చి న | బా - ధ లు ||

స̇ రి̇ రి̇ గ̇ గ̇ గ̇ గ̇ రి̇ | స̇ రి̇ రి̇ గ̇ | గ̇ రి̇ రి̇ రి̇ ||
మ రి యు ను సు ఖ మ ని | భ వ మే - | కో - రె దు ||

ప ద సా ని ద ద ప | ప గ గ రి | సా - - ||

అవతారిక :

ఈ కీర్తనమునందు సకల కల్యాణగుణ సంపన్నుడును, భక్తజనులపాలిటి కల్పతరువును, బలివంశ సంరక్షకుడును, భవరోగధన్వంతరియు, నగు ప్రహ్లాదవరదుని కీర్తిని పొగడుచు, అచ్యుతుడవు, అనంతుడవు, నీవే. ఈ వేంకటగిరియందు వెలసిన శ్రీ వేంకటేశ్వరుడవును నీవేయని అయ్యవారు కొనియాడుచున్నారు.

ధనుర్మాసమునందలి తొలిఝాములలో గంభీరమైన గౌళగాత్రముతో ఒకచేత కరతాళములును, వేరొకచేత తంబురయు ధరించి వేంకటనాథుని సన్నిధికి కాలిబాటవెంట నడచుచు గిరికంధరములు ప్రతిధ్వనించునట్లు యిట్టిగీతములను ఆలపించుచు పోవుచున్న ఒక వైష్ణవాచార్యుడు, ఈగీతమునకు స్వరరచన చేయుచున్నప్పుడు మనోనేత్రముల యెదుట గోచరించుచున్నారు.

బౌళి — ఝంపె

ఆనందనిలయ ప్రహ్లాదవరదా
భాను శశినేత్ర జయప్రహ్లాదవరదా ! ॥పల్లవి॥

పరమపురుష నిత్యప్రహ్లాదవరదా
హరియచ్చుతానంత ప్రహ్లాదవరదా
పరిపూర్ణగోవింద ప్రహ్లాదవరదా
భరిత కల్యాణగుణ ప్రహ్లాదవరదా ! ॥ఆనంద॥

భవరోగ సంహరణ ప్రహ్లాదవరదా
అవిరళ కేశవ ప్రహ్లాదవరదా
పవమాననుతకీర్తి ప్రహ్లాదవరదా
భవపితామహవంద్య ప్రహ్లాదవరదా ! ॥ఆనంద॥

బలయుక్తనరశింహ ప్రహ్లాదవరదా
లలిత శ్రీ వెంకటాద్రి ప్రహ్లాదవరదా
ఫలితకరుణారస ప్రహ్లాదవరదా
బలివంశకారణ ప్రహ్లాదవరదా ! ॥ఆనంద॥

అ : 9–213

ప. సరిగా గ | పదపా - || పదసా ని | దదపా - ||
ఆ - నంద | నిలయ - || ప్ర - హ్లా ద | వరదా - ||

పదసఁ సఁ సఁ | నీదప ప || గగప దప | గరిసా - ||
భా - నుశశి | నేత్రజయ || ప్ర - హ్లా - ద | వరదా - || ॥ఆనం॥

చ. దదదదద | దా దా ద || గదపా గ | పదపా - ||
వరమపురు | ష నిత్య || ప్ర - హ్లా ద | వరదా - ||

పగపా ద | సా నీ ద || పగపా ద | సఁ సఁ సా - ||
హా రియచ్యు | తా నంత || ప్ర - హ్లా ద | వరదా - ||

సఁ రిఁ గాఁ రిఁ | సఁ రిఁ గాఁ రిఁ || సఁ రిఁ గాఁ పఁ | గఁ రిఁ సా - ||
ప రిపూ ర్ణ | గో - విం ద || ప్ర - హ్లా ద | వరదా - ||

సఁ రిఁ సఁ సఁ ని | దా ద ప ప || పగ ప దప | గరిసా - ||
భ రి తక - | ల్యా ణ గు ణ || ప్ర - హ్లా - ద | వరదా - || ॥ఆనం॥

అవతారిక :

ఈ కీర్తనమునందు అన్నమయ్యావారు భగవంతుడగు శ్రీ వేంకటేశ్వరుని కీర్తించుచూ "నీవు కమలాపతివి. కమలనాభుడవు. కమలదళముల వంటి కన్నులు కలవాడవు. కమలజునికి తండ్రివి.అనియు, జలనిధిని బంధించినవాడవు, జలధి నయనుడవు, జలధికన్యకా రమణుడవు, జలనిధి గంభీరుడవు అనియు, ఘన నీల వర్ణుడవు, ఘనమగు దివ్యరూపము కలవాడవు, ఘన గంభీరుడవునై యొప్పుచున్నావు ఓ శ్రీ వేంకటేశ్వరుడా ! నీవు అనేకములగు అవతారముల నెత్తిన వాడవు–నీకు యివే నా నమస్సులు." అని చెప్పుకొనుచున్నారు.

ఇందు గల మూడు చరణములయందును ఒక్కొక్క అందమగు పదమును గైకొని చిత్రవిచిత్రములుగా శ్రీనివాసునకు అన్వయించు నట్లు అయ్యావారు మాటలను అల్లుకొన్నారు. ఇది యొక సౌందర్యపూర్ణమగు కవితారీతి.

బౌళి – చతురశ్రఏక

గరుడ గమన గరుడధ్వజ
నరహరి నమోనమో నమో ॥పల్లవి॥

కమలాపతి కమలనాభా
కమలజ జన్మకారణిక
కమలనయన కమలాప్తకుల
నమోనమో హరి నమో నమో ॥గరుడ॥

జలధి బంధన జలధిశయన
జలనిధి మధ్య జంతుకల
జలధిజామాత జలధిగంభీర
హలధర నమో హరి నమో ! ॥గరుడ॥

ఘనదివ్యరూప ఘనమహిమాంక
ఘనఘనా ఘనకాయ వర్ణ
అనఘ శ్రీ వెంకటాధిప తేహం
నమో నమోహరి నమో నమో ! ॥గరుడ॥

ప. స రి గ గ | ప ప ప ప || ద ప గ రి | స రి గ ప ||
గ రు డ గ | మ న గ రు || డ - ధ్వ జ | న ర హ రి ||

గ రీ రి | సా - - || పా ద ప | ద ప గ రి || గ ప గ రి | - రి సా ||
న మో న | మో - - || శ్రీ - - | - - - - || హ రి న మో | - న మో ||
||గరుడ||

చ. స రి గా | ప ప ప ప || ప ప ద ద | పా పా ||
క మ లా | - - ప తి || క మ ల నా | - భా ||

గ ప ప ద | దా ని ద || ద ప ప గ | గ రి సా ||
క మ ల - | జ - న్మ || కా - - - | ర ణి కా ||

గ ప ప ప | ద ద ద సఁ || సఁ రిఁ రిఁ గఁ | రిఁ రిఁ రిఁ సఁ ||
క మ ల న | యన క మ || లా - - - | - స్త కు ల ||

రిఁ సాఁ రిఁ | సాఁ ద ప || ద పా ద | పా గ రి || రి సా రి | సా - - ||
న మో న | మో హ రి || న మో న | మో హ రి || న మో న | మో - - ||
||గరుడ||

అవతారిక :

ఈకీర్తనమునందు పరమాత్ముడగు శ్రీవేంకటేశ్వరుని మహిమలను కొనియాడుచు "విష్ణువని, శివుడని, ఆది భైరవుడని, శక్తిస్వరూపివని, అయామతముల వారు తమ బుద్ధికితోచిన విధముగా పిలుచుకొని పూజించుకొందురు. వేదాంతుల మనోవీధియందు నీవు పరబ్రహ్మస్వరూపుడవు. అల్పబుద్ధులు నినుకొలిచి, వారికి ప్రాప్తించినంతయే పొందుదురు. ఘనులగువారు నిన్ను ఘనముగాదలచి, ఘనమగు ఫలమునే పొందుదురు. ఇదియెట్లున్నదనగా భాగీరధీతీరమున తీసిన బావులన్నిటియందును, ఆగంగయేవూటగా వూరినయట్లున్నదసుమా!" అని సర్వమత సామరస్యమును తెలియజేయుచు, ఏ పేరుతో పిలిచినను బ్రహ్మపదార్థమొక్కటేయని అయ్యవారు చెప్పుచున్నారు.

ఈకీర్తనము బౌళిరాగమునందు చెప్పియున్నారు. ఇది ఆదితాళమునకు వొదిగించుకున్నను, మాటలను వచనగానమునకు అనువగు విధముగా కూర్చియున్నారో యేమో ననిపించుచున్నది!

బౌళి — ఆది

ఎంతమాత్రమున నెవ్వరు దలచిన అంతమాత్రమేనీవు
అంతరాంతరములెంచిచూడ పిండంతేనిప్పటియన్నట్లు ! ॥పల్లవి॥

కొలుతురు మిము వైష్ణవులు కూరిమితో విష్ణుడని
పలుకుదురు మిము వేదాంతులు పరబ్రహ్మంబనుచు
తలతురు మిము శైవులు తగినభక్తులను శివుడనుచు
అలరి పొగడుదురు కాపాలికులు ఆదిభైరవుడనుచు ! ॥ఎంత॥

సరినెన్నుదురు శాక్తేయులు శక్తిరూపు నీ వనుచు
దరిశనములు మిము నానావిధులను తలపుల కొలదుల భజింతురు
సిరులమిమ్మునే యల్పబుద్ది దలచిన వారికి నల్పంబవుదువు
గరిమల మిమునే ఘనమని తలచిన ఘనబుద్ధులకు ఘనుడవు ! ॥ఎంత॥

నీవలన గొరతేలేదు మరి నీరుకొలది తామెరవు
ఆవల భాగీరథిదరి బావుల ఆజలమేవూరినయట్లు
శ్రీవేంకటపతి నీవైతే మము జేకొని వున్నదైవమని
యీవలనే నీశరణని యెదను యిదియే పరతత్వమునాకు ! ॥ఎంత॥

ప. గా గ పా ప ద ప | గా ప ప | దా ప ప ||
ఎం త మా త్ర ము న | ఎ వ్వ రు | దల చి న ||

గా ప ప ద ప గ రి | స రి స రి | గా - రి ||
అం త మా - త్ర మే - | నీ - - - | వు - - ||

సా రి సా ధ ధ ధ | సా రి గ | - రి స రి ||
అం త రాం త ర ము | లెం చి చూ | - డ బిం - ||

గా ప గ పా గ రి | గ ప గ రి | సా - - ||
డం తే - ని ప్ప టి | య న్న - - | ట్లు - - || ||ఎంత||

చ. రి రి రి రీ రి రీ | స రి గ ప | గ రి రీ ||
కో లు తు రు మి మ్ము | వై - ష్ణ వు | లు - - ||

స రి గ ప దా - - | పా ద గ | పా - - ||
కూ - రి మి తో - - | వి ష్ణు డ | ని - - ||

ద ద ద ద దా - - | ప ద ప గ | పా ద ద ||
ప లు కు దు రు - - | మి ము వే - | దాం తు లు ||

ప దా సా రి గ రి | సా - - | - - - - ||
ప ర బ్ర హ్మ మ ను | చు - - | - - - - ||

స రి స రి స రి స | రీ గా | రీ స రి ||
త ల తు రు శై - వు | లు మి | మ్ము త గి ||

గ ప గ రి రి స స రి | స ద సా | - - - - ||
న భ - క్తు ల ను శి వు | డ ను చు | - - - - ||

ప ద స రి గ రి స ద | ప ద ప గ | ప ప దా ||
అ ల రి పొ గ డు దు రు | కా - పా - | లి కు లు ||

గ ప ప ప ద ప గ రి | స రి సా | - - - - ||
ఆ - ది భై - ర వుం - | డ ను చు | - - - - ||

అవతారిక :

ఈ పదమునందలి నాయిక విరహార్త. ఈమెను చూచి 'ఓ చెలీ మేఘశ్యాముని యందు లగ్నమయి యున్న నీ మనసు తెలియుచునేయున్నది. చెంపను చెయ్యిబెట్టుకొని నీవు విచారించెడి వేడుకయు నాకు తెలిసినది. నీ వక్షమునందుగల చంద్రరేఖలు తెలియుచునే యున్నవి. శ్రీ వేంకటేశ్వరుని కృపాకటాక్షమును పొందినదానవుగదా'' అని అలమేలు మంగాదేవిని చెలి మేలమాడుచున్నది.

రాగ లక్షణము :

నాదనామ క్రియ రాగము ప్రాచీనము.

ఆరోహణ : ని స రి గ మ ప దా

అవరోహణ : ద ప మ గ రి స నీ ।

ఆరోహణావరోహణములు లిట్లుండినను మధ్యస్థాయి యందలి నిషాదము కొంచెముగా సోకెడి సంగతులు గలిగియున్నది. 'ప ని దా పా' అను ప్రయోగమున కొంచెముగా కైశికి నిషాదము కూడ చేర్చుకొనుట వైణికుల సంప్రదాయము గనుక దీనిని భాషాంగమనియే చెప్పుకొనవలెను. ఇది యిప్పటి మాయా మాళవగౌళ మేళజన్యము. వెంకటమఖి సంప్రదాయమున యీ రాగమును సంపూర్ణ సంపూర్ణముగా చేర్కొని మాయా మాళవగౌళ మేళమునకును, దీనికిని అంతగా భేదము లేదేమో ననిపించునట్లుగా చెప్పియున్నారు.

నాదనామక్రియ – ఆది

సకలం హేసఖి జానామి తత ।
ప్రకట విలాసం పరమం దధసే ॥ ॥పల్లవి॥

అలిక మృగమద మయమపి. కలనో ।
జ్వలతాం హేసఖి జానామి ।
లలితం తవ పల్లవిత మనసి ని ।
శ్చలతర మేఘశ్యామం దధసే ॥ ॥సకలం॥

చారుకపోల స్థల కరాంచితవి ।
చారం హేసఖి జానామి ।
నారాయణ మహినాయక శయనం ।
శ్రీరమణం తవ చిత్తే దధసే ॥ ॥సకలం॥

ఘన కుచ శైలాగ్రస్థిత విధుమణి ।
జననం హేసఖి జానామి ।
కనదురసా వేంకటగిరిపతే ।
విన్నుత భోగ సుఖవిభవం దధసే ॥ ॥సకలం॥

శృం : 3–22

ప. స రి ప మ గా రి రి । స ని స రి । సా స ని ॥
స క లం - హే స ఖి । జా - నా - । మి త త ॥

స రి మ మ మా మా । గ మ ప ద । ప మ పా ॥
ప్ర క ట వి లా సం । ప ర మం - । ద ధ సే ॥ ॥సకలం॥

చ. ద ద ద ద దా దా । ప ద ని ని । ద ద ప ప ॥
ఘ న కు చ శై లా । గ్ర - స్థి త । వి ధు మ ణి ॥

మ మ మా మా గ మ । ప ద ప మ । పా - - ॥
జ న నం హే స ఖి । జా - నా - । మి - - ॥

గ గ గ గ గా మా । ప ద ప మ । ప ప ప మ ॥
ఘ న త ర యా వేం । క ట గి రి । ప తి యే - ॥

గ గ మ మ ద ద ప మ । గ మ ప మ । గ రి సా ॥
వి ను త భో - గ సు ఖ । వి భ వం - । ద ధ సే ॥ ॥సకలం॥

అవతారిక :

ఇందలినాయిక స్వీయ. ఉత్తమనాయికయగు అలమేలుమంగయే ఈమె. గనుకనే నాయకుడగు శ్రీవేంకటేశ్వరునితో "నీమోహమెల్లనా మ్రొక్కులలో కానవచ్చుటలేదా ? ఇంకను అద్దమువంటి నామనసునేల శోధించేవు ! మొగమిచ్చకపుపనులుచేసి నిన్ను భ్రమియింప వలెనా ? అట్టి టక్కరితనములు నాకు తెలియవు. నేను నీకు సమర్పించిన కానుకలే యీనిజమును చెప్పుచుండుటలేదా ! ఇంకను నాగుణమును ఏమివిమర్శించుకొనుచున్నావు ? నీదాననగు నన్నిట్లు రవ్వసేయదగునా ? మచ్చరములకు నేరనిదానను. మన్నింపవయ్యా ! నాగుణములు మన కూటముల యందే నీవెఱిగితివిగదా ! నేను నీఅలమేల్మంగను నన్ను పాలించుకోవయ్యా!" అని స్వామి వారికి పొలయలుకలు తీర్చి తనను ప్రసన్నునిగా అమ్మవారు చేసుకొనుచున్నారు.

నాదనామక్రియ — రూపకం

కల్లగాదు యిది నీవు గన్నపనే
చెల్లునీకే యన్నియును చిత్తగించరాదా ! ॥పల్లవి॥

మొక్కిన నామొక్కులలోనే మోహమెల్లా గానరాదా
చొక్కపు నామనసేమి సోదించేవు
యిక్కడనే భ్రమయించ యిదిగొంత వలెనా
తక్కరితనము నేర దయ జూడు మికను ! ॥కల్ల॥

యిచ్చిన కానుకలోనే యితవెల్లాదెలియదా
తచ్చి మాగుణములేమి తలపోసేవు
రచ్చబెట్టి నీవింత రవ్వసేయవలెనా
మచ్చరమెఱగ నన్ను మన్నించుమికను ! ॥కల్ల॥

కూడిన నాకూటమిలో గుణమెల్ల గానరాదా
తోడనే మమ్మెంత నీవు తొరలించేవు
వేడుక మించితివి శ్రీవేంకటేశ నన్నునిట్టె
జాడ నలమేల్మంగను చనవులిమ్మికను ! ॥కల్ల॥

ప. - ప ప ప ప మ గ మా ॥ ద ప ద మా ప ప ॥
- క ల్ల గా - - - దు ॥ యి - - నీ - వు ॥

గ మ ప ద ప మ గ మ ప మ గ రి ॥ స రి స రి గ రి గా ॥
క - - - న్న - - - ప - - - ॥ నే - - - - - - - ॥

- గ మ ప ద ని ద ॥ ప మ ప గ మా ॥
- చె ల్లు నీ - - కే ॥ య - న్ని యు ను ॥

- గ రి గా మా ద ద పా ॥ ప ప మా గ మ గ రి సా ॥
- చి - త్త గిం - - చ ॥ రా - - - - - - దా ॥ ॥కల్ల॥

చ. - ప ప ద ప ప ప మా ॥ గ మ ప ద పా గ మ ప ద ప మ ॥
- మ్రొ క్క - న నా - - ॥ మ్రొ - క్కు - - లో - నే - - - ॥

గ మ ప ద ని ని దా పా ॥ ద ప ప మ గా ప మ గ రి సా ॥
మో - హా - మె - - ల్ల ॥ గా - - - న రా - - - దా ॥

- స రి స రి స నీ ॥ స రి స రి గ రి గా ॥
- చొ క్క పు నా - - ॥ మ - న - సే - మి ॥

గ మ ప ద ప మ గ మ ప మ గ రి ॥ సా - - - - ॥
సో - - - దిం - చే - - - - - ॥ వు - - - - ॥

- స ప ప ప ప మ గ ॥ గ మ ద ప ద ప ద ప దా ॥
- ఇ క్క డ నే - - - ॥ భ్ర - మ - - - యిం - చ ॥

- మ మ మా ప మ గ రి ॥ స రి స రి గ రి గా ॥
- ఇ ది కొం త - - - ॥ వ - లె - నా - - ॥

- గ మ ప ద ని ని దా ॥ ప మ ప ద ప మ గ మ ॥
- త క్క రి - - - - ॥ త న ము - - - నే ర ॥

గ మ ద ద ప మ ప ప మ గ ॥ మ మ గ రి స రి స రి గా ॥
ద య జూ - - - డు - - - ॥ మి - - - - - క - ను ॥

ప ప ప ప మ గ మా ॥ ద ప ద మా ప ప ॥
క ల్ల గా - - - దు ॥ ఇ - ది నీ - వు ॥

అవతారిక :

"జగన్నాటకసూత్రధారి నిర్మించిన యీప్రపంచమునందు అసహ్యించుకొన దగిన వేవియులేవట ! మాయామోహితమైన మనసునకు వేరెట్లుతోచును? కాంతలపొందులు, పుట్టుట గిట్టుటలు, తినుట త్రాగుటలు, చూచుటలు మొదలగునవి వారివారికి ఏర్పరుపబడి మనసునకు ఇష్టములైనచో అన్నిటియందును ఇంపేతోచును. పనులు, చేతలు, జాతులు, నీతులు, సొగసులు ఎవరివివారికి ఇంపుగాకుండునా ! ఇదియంతయు నీకల్పితమేకదా !" అని శ్రీవేంకటేశ్వరునికి అయ్యవారు విన్నవించుకొనుచున్నారు.

రాగ లక్షణము :

గుజ్జరి ప్రాచీనరాగములలో నొకటి. ఇది యిప్పటి వాడుకప్రకారము 15 వ మేళ మగు మాయామాళవగౌళ జన్యముగా చెప్పుకొనవలెను. కాని యీరాగస్వరూపమును గమనించినచో మాళవగౌళకు పూర్వమే ఇది అత్యంతప్రధానరాగములలో నొకటిగా నున్నట్లు తోచుచున్నది. సంపూర్ణ సంపూర్ణములుగా నుండినను కొన్నివక్రసంచార ప్రయోగముల కారణముగా రాగములు వేరు వేరు పేర్లతో గుర్తింప బడుచున్నట్లు ప్రాచీనుల గ్రంధములవలన విశదమగుచున్నది.

ఆరోహణ : స రి గ మ ప ద ని స, అవరోహణ : స ద ని ప మ గ రి స అని ఒకరును అవరోహణము స ని స ద ని ప ద మ ప గ రి స అనియొకరును, ఇందుగల గీతకీర్తనాదులను గమనించి ఆరోహణావరోహణములు తెలుసుకొనవలెనని వేరొకరు చెప్పియుండుటచే ఈ రాగమును అధ్యయనము చేయుట కొంత కష్టతరమగుచున్నది. ఐనను, మనకు దగ్గరివారగు త్యాగరాజస్వామివారి కీర్తనలు గమనించినచో రాగస్వరూపము కొంత విశదమగును.

గుజ్జరి — రూపకం

హేయమేమీలేదు జగమంతా రుచికరమే
మాయావికారమిది మలసెట్టురోసును ! ॥పల్లవి॥

కాయధారణములింపు కాంతల భోగములింపు
ఆయతమై వారి వారి యాహారాలింపు
సోయగపు గన్నులను చూచేటి వేడుకలింపు
ఛాయ మనసొడబడి సమ్మతించితేను ! ॥హేయ॥

పలుకులెల్లానింపు భావములెల్లా నింపు
చెలరేగి తమ తమ చేతలింపు
జలమల సంగతుల సహజములవి యింపు
వొలిసి తమ మనసు వొడబడితేను ! ॥హేయ॥

తగిన జన్మములింపు తమచక్కదనాలింపు
జగతివారికి వారి జాతులింపు
నిగిడి శ్రీవేంకటేశ నీమహిమలుతేయవి
ఒగరులేక మనసొడబడివుంటేను ! ॥హేయ॥

అ : 11 (1)–178

ప గా మ పా మ । గ మ గ రీ - ॥ స రి సా నీ । స రి గ రి గా ॥
హే య మే మి । లే - - దు - ॥ జ గ మం తా । రు చి క ర మే ॥

మా పా - ప । పా ద ప మా ॥ మ మ పా దా । పా ను గా - ॥
మా యా - వి । కా ర మి దీ ॥ మ న సె ట్టు । రో సు నో - ॥ ॥హేయ॥

చ. పా ద ద స ని । స స సా సా ॥ స రి ని స ద ని । ప ద మా పా ॥
కా య ధా - ర । ణ ము లిం పు ॥ కాం - త ల భో - । గ ము లిం పు ॥

మా ప ద స ని । సా రి సా ని ॥ సా రి రి స ని । ని స సా - - ॥
ఆ య త మై - । వా రి వా రి ॥ యా హా - ర ము । లిం - పు - - ॥

సా రి గ మా । గా రి రి సా ॥ సా రి స స ని । ద ని ప ద మ ప ॥
సో య గ పు । క న్ను ల ను ॥ చూ చే టి వే - । డు క లిం - పు - ॥

సా ని స దా । ని పా ద పా ॥ మ గ మ పా ప । గా రి సా - ॥
ఛా య మ్మ న । సొ డ బ డి ॥ స - మ్మ తిం చి । తే - ను - ॥ ॥హేయ॥

చేసె నొక రాగంబు చెలియెదుట గన్నులనె
మూసె నొక రాగంబు ముదిత మతినె
పూసె నొక రాగంబు పొలితి పులకలమేన
వ్రాసె నొక రాగంబు వనిత నిను బాసి! ॥మెచ్చె॥

పట్టె నొక రాగంబు ప్రాణములపై నలిగి
తిట్టె నొక రాగంబు తిరిగి తిరిగి
పుట్టె నొక రాగంబు పొలతి డెందమునకును
మెట్టె నొక రాగంబు మెరయుచునె కదలి! ॥మెచ్చె॥

కురిసె నొక రాగంబు కొప్పు పువ్వులనె సతి
మురిసె నొక రాగంబు మించిమేన
తిరువేంకటేశ్వరుడ తెలుసు కోనిక బొంది
పొరసె నొక రాగంబు పొలతి కుచములనె! ॥మెచ్చె॥

శ్రృం : 12-862

- ప ద ప మ | గా రి స స || - ప ద సా స రి ప మ | గా రి సా ||
- మె చ్చె నొ క | రా గం - బు || - మీ - ద మీ - - - | ద క డు ||

- రి మ ప ప | ద ప ప మ ద ప ద || ప ద స ని ద ప ప |
- ఇ చ్చె నొ క | రా - - - గం - బు || ఝుం - - - తు ల కు |

ద ద ప మ గ రి గ రి స ||
నె - - - ల్ల - - - - - || ॥మెచ్చె॥

- ప ద ప మ | ద ద ప మ గ రి గ రి సా || - స రి మ మ మ |
- చే సె నొ క | రా - - - గం - - - బు || - చె లి యె దు ట |

పా ద ప ప మ ద ప ద ||

- ప మ ప ద స | సా రి స ని ప దా ద || స రి మ ప ద | సా - - - ||
- మూ - సె నొ క | రా - - - - గం బు || ము ది త మ తి | నే - - - ||

- ప ద స స స | స రి గా రి స రి || - స రి ప మ గ గ రీ |
- పూ - సె నొ క | రా - - గం - బు || - పొ ల తి - పు - ల |

స రి గా గ రి రీ సా ||
క - ల మే - - న ||

- ప ద స స | సా రి స ని ప ద ప మ || - రి మ ప ద ప | మ గ రి సా ||
- వ్రా సె నొ క | రా - - - - గం - బు || - వ ని త ని ను | బా - - సి ||

॥మెచ్చె॥

అవతారిక :

ఈపదమునందలి నాయిక స్వీయ, ప్రౌఢ, ధీర, ప్రేమగర్విత. ఈమెకు కోపము వచ్చి నను నాయకుడగు శ్రీవేంకటేశ్వరుడు శాంత మూర్తియై, ఆమెను, నవ్వును మందలించి, బుజ్జగించి యేలుకొనవలెనట ! ఈమె "ఏమయ్యా ! బీరములాడే వారికి బిరుదులుండవచ్చునా ? తెగువ గలవారికి తిమ్మిరితనములు రేగవచ్చు, వాసులువట్టువారికి వట్టిజోలి మించినను మించ వచ్చును. నేరుపుగలవాడవు, తగవరివైనవాడవు. పూనెవట్టి నీకు బుద్ధి చెప్పవలదా ?" అని తప్పం తయు ఆతనిదే ఐనట్లు గద్దించి దండించుచున్నది,

సావేరి — రూపకం

నేనెంత కోపినైన నీకేల చలము
పూనిపట్టి నాకు నీవు బుద్ధి చెప్పరాదా ! ॥పల్లవి॥

బీరము లాడేవారికి బిరుదులే యెక్కగాక
వోరుపు గలవారికి వోరటున్నదా
నేరుపు గలవాడవు నేనేమనిన నీవు
ఆరితేరి చుట్టమవై అండనే వుండరాదా ! ॥నేనెంత॥

తెగువ గలవారికి దిమ్ముమ్మల్లటై రేగుగాక
మొగమోడే వారికి మోసమున్నదా
తగవరివట నీవు తత్తరించి నే మీరితే
నగుతా నన్ను బోదించి నమ్మించరాదా ! ॥నేనెంత॥

వాసులు వట్టేవారికి వట్టి జోలి మించుగాక
సేసవెట్టిన వారికి సిగ్గులున్నవా
ఆసతో శ్రీవేంకటేశ ఆయములు నే నంటితే
యీసులేక కూడితివి యిక మెచ్చరాదా ! ॥నేనెంత॥

శ్లో౦ : 26—591

సా స ని దా పా || ప మ ప ద ధ ప ప మ ||
నే నెం - - త || కో - - పి నై - న - ||

పా ప మ గా రి || స రి ప మ మ ద ని దా ||
నీ కే - - ల || చ - ల - ము - - - ||

స రి గ రి స ని దా ప || మ ప ద రి స ని ద ద ప మ గ రి ||
నే - - - నెం - - త || కో - - - పి - నై - - - న - ||

స రి పా - మ గ రి || స రి ప మ మ ద పా దా ||
నీ - కే - - ల - || చ - ల - ము - - - ||

పా ప మ గా రి స || స ని పా ధ సా రి ||
పూ - ని ప ట్టి - || బు - - ద్ధి చె ప్ప ||

మ ప దా ద ప ప మ పా || - ప మ గ రి స రి మ ప దా ||
రా - - - - - - - || - దా - - - - - - - - - ||

॥నేనెంత॥

- ప ప ప మ గ గ రి || స రి ప మ గా రి స ||
- ఖీ ర ము - లా - - || డే - - - వా రి కి ||

స ని పా ధ సా రి || మ ప దా ప మ గ గ రి స ||
ఖి - రు దు లే - || యె - - కు - గా - - క ||

.. స రి మ మ మ మ || పా - మ ద ప ద ద ||
- వో - రు పు గ ల || వా - - - - రి కి ||

మ ప ద రి స ని ద రి పా ప మ || పా - - - - ||
వో - ర - టు - - - - న్న - || దా - - - - ||

ప ద స స స స || స రి గా రి స రీ ||
నే - రు పు గ ల || వా - - డ - వు ||

రి ప మ గా రి రి || స రి ప మ గ గ రి స ||
- - - నే మ - || ని - న - నీ - వు - ||

ప ద స రి గ రి స || సా రి గ రి స స ని దా ||
ఆ - రి - తే - రి || చు - - ట్ట - మ - వై ||

ప ద గ గ రీ స || సా స రి మ ప దా || సా స ని దా పా ||
అం డ నే - వుం డ || రా దా - - - - || నే నెం - - త ||

అవతారిక :

ఈ పదము నందు నాయికానాయకుల పొలయలుకలు గమనించి చెలులు చతురుడగు స్వామివారిని ఉద్దేశించి 'ఏమయ్యా పంతము లాడుకోరా ! తమలో తాము బలిమిచేసుకోరా ! గబ్బితనములు చూపుకొనరా ? గర్వములు చేసికొనరా ? కన్నులనదలించుకొనరా ? కౌగిళుల నలముకొనరా ? యౌవనవంతులైన యువిదలకు మనసులు వింతలై యుండవా ? మీదొంతరవలపులు మీతోనే యున్నవిగదా ! నిండుజవ్వనియగు మాస్వామినికి తమకము లుండవా? నిబ్బరపు టాళ లుండవా? సన్నపు మోవితీపుల చవులుండవా! మాయింతి వింతలేని మనసుగలది సుమా ! శ్రీవేంకటేశ్వరుడా ! ఆమె చేతలను మన్నించుకొనవయ్యా ! అలవోకగా నాడిన సుద్దులకే యింత రాద్ధాంతములా" అని ముగ్ధయగు అమ్మవారిని గురించి నాయకుడగు శ్రీవేంకటరమణునికి నచ్చచెప్పుచున్నారు,

రాగ లక్షణము :

గౌళ ఘనరాగ పూర్వపంచకమునందు రెండవది. ఇది ప్రాచీన రాగములలో నొకటి ఇందలి స్వరసముదాయము శృంగార పదములకు ఒదుగునట్లు నప్పించుట అతికష్టము. మధ్యమకాల, దురితకాలములలో తప్ప ఈ రాగమును ఇప్పుడు మనము వినుచుండుటలేదు. అభినయ ప్రధానములగు పదములు ఇందు విలంబకాలములో పాడినచో ఎట్లుండునో? ఇట్టి రససృష్టిచేసిన తాళ్ళపాకవారికి జేజేలు !

స రి గ మ రి మ ప ని స !

స ని ప మ రి గ మ రి స ! అనునవి ఆరోహణావరోహణములు. ఇది యిప్పటి వాడుకప్రకారము 15 వ మేళకర్త మాయామాళవగౌళ జన్యము.

గౌళ — రూపకం

వద్దు వద్దు కిలోన వట్టివాదులు
సుద్దుల మాటలకే సూడువట్టేరా ! ॥పల్లవి॥

పంతములాడితేనేమి బలిమిచేసితేనేమి
వింతలేని మనసుల వెలదులకు
దొంతర వలపులెల్ల తోడుతనే వెంటరాగా
యింతమాత్రపు వలపులివి చెల్లవా ! ॥వద్దు॥

గబ్బితనమైన నేమి గర్వము చూపిననేమి
వుబ్బేటి జవ్వనముల వువిదలకు
నిబ్బరపు టాసలెల్ల నిండుకొని వుండగాను
అబ్బురపు దమకములవి మానీనా ! ॥వద్దు॥

కన్నుల చొక్కిన నేమి కౌగిలించుకొన్న నేమి
నిన్నుగూడి వుండినట్టి నెలతలకు
మన్నించు (శ్రీ) వేంకటేశ మరి నీ యూనవుండగా
సన్నపు మోవితీపుల చవులెక్కవా ॥వద్దు॥

శ్రృం. 14–54

- స స ని పా ప మ ॥ ప మ గ మ రీ సా ॥
- వ ద్దు - వ ద్దు - ॥ మీ - - - లో న ॥

- స ని ఫా సీ స ॥ ప మ గ మ రి స రి మ పా ॥
- వ - ట్టి వా డు ॥ లు - - - - - - - - ॥

- రి మ ప నీ ॥ స స ని స రి స రీ ॥
- సు ద్దు ల మా ॥ ట ల కే - - - - ॥

ప మ గ మ రి గ రి స రి ప మా ॥ ప మ గ మ రి స ని స రి మ పా ॥
సూ - - - డు - వ - - - - ॥ ట్టే - - - - - రా - - - - ॥వద్దు॥

- రి మ ప నీ ॥ ప మ ప మ గ మ రీ ॥ - ఫ ని పా రీ రి ॥
- పం త ము లా ॥ డి తే నే - - - మి ॥ - బ లి మి చే సి ॥

ప మ గ మ రీ సా ॥
తే - - - నే మి ॥

- స రి సా స ॥ స ని ఫా ని స రి స రీ ॥ మ రి మా ప ః స ప మ గ మ ॥
- వింత లేని ॥ మ - న సు - - - ల ॥ వె - లదుల - కు - - - ॥

రి స రి మ పా - - ॥
- - - - - - - ॥

- రి మ పా స ని ॥ ప ప ని స రి స రీ ॥
- దొంత ర వ - ॥ ల పు - - - - ల్లి ॥

రి గ మా రి రి సా ॥ రి స ని ప ని సా స ॥
తో - - డు త నే ॥ వెం - - - ట రా గా ॥

- ప ని సా స ॥ ని స రి స రి రి రీ ॥
- యింత మా త్ర ॥ పు - - - వ ల పు ॥

ప మ గ మ రి స రి స ని ప మా ॥ ప మ గ మ రి స ని స రి మ పా ॥
లి - వి - - - చె - - - ల్లి ॥ పా - - - - - - - - - - - ॥వద్దు

అవతారిక :

ఈ సంకీర్తన యందు 'వటపత్రశాయివై మహార్ణవమున పవ్వళించిన వాడవు, భూమిపై ధర్మము నశించెడి సమయములలో నీవు అవతారముల నెత్తి శిష్టులను ఆదరించి, దుష్టులను శిక్షించెడివాడవు. సకల భూతముల యందును నిండియున్నవాడవు. భక్తులకు వరము లిచ్చెడి దాతవు. వేద వేదాంగముల వలన సూచింపబడుచున్నావు. శ్రీవేంకటగిరి యందు స్థిరముగా నెలకొనియున్నవాడవు, నీవు వైకుంఠపతియైన ఆదినారాయణుడవు'' అని అయ్యవారు వేంకటనాథుని వినుతించుచున్నారు

రాగ లక్షణము :

సాళంగనాట ప్రాచీన ఘన రాగములలో నొకటి. ఇందు శృంగారరస ప్రధానములగు పదములు చెప్పిన ఘనత తాళ్ళపాకవారిదే. ఘనరాగములు గంభీరములగు నడకలతో నుండి స్వర సంచారములయందు మహావేగముగా పరుగులిడు సెలయేళ్ళవలె నుండుట సహజము. అట్లే పెద్దలును చెప్పియున్నారు. ఇందు లలితములగు మనో భావములను వ్యక్తపరచుట కొంత కష్ట సాధ్యమగు పనియే. సాళంగనాట 15వ మేళమగు మాయా మాళవగౌళ జన్యము.

ఆరోహణ : స రి మ ప ద స

అవరోహణ : స ని ప ద ప మ గ రి స ।

సావేరి మొదలగు సన్నిహితములగు రాగములనుండి దీనిని వేరుపరచుకొను గమక వరికాదుల ప్రయోగములు అధ్యయనము చేయవలసియుండుట వలననేమో ఇందు తరువాతి వాగ్గేయకారులు రచనలు చేసినట్లు కనబడుటలేదు.

సాళంగనాట _ ఝంపె

అయమేవ అయమేవ ఆదిపురుషో
జయకరం తమహం శరణం భజామి ! ॥పల్లవి॥

అయమేవ ఖలుపురా అవనిధరస్తుసో
ప్యయమేవ వటదళాగ్రాదిశయనః
అయమేవ దశవిధైరవతార రూపైశ్చ
నయమార్గ భువిరక్షణంకరోతి ! ॥అయ॥

అయమేవ సతతం శ్రియఃపతిదేవేషు
అయమేవ దుష్టదైత్యాంతకస్తు
అయమేవ సకళ భూతాంతరేష్టుక్రమ్యా
ప్రియభక్తపోషణం పిదృత్పనోతు ! ॥అయ॥

అయమేవ శ్రీవెంకటాద్రి విరాజితే
అయమేవ వరదోప్యాచకానా
అయమేవ వేద వేదాంతశ్చ సూచితో
అయమేవ వైకుంఠాధీశ్వరస్తు ! ॥అయ॥

అ : 11 (1)–17

ప. స రి మా మ | ప మ గా స || రి స ని స రి | సా - - - ||
అ య మే వ | అ య మే వ || ఆ - ది పు రు | ష - - - ||

స రి మ ప మ | ప ద సా - || స ని ప ద ప | మ గ రి సా ||
జ య క రం - | త మ హం - || శ ర ణం - భ | జా - మి - || ॥అయ॥

చ. మ మ పా ద | పా పా మ || గా గ రి రి | సా రి సా ||
అ య మే వ | శ్రీ వేం క || టా ద్రి - వి | రా జి తే ||

స రి మా మ | రి మ పా మ || ప ద ప స ని | సా - - - ||
అ య మే వ | వ ర దో పి || యా - చ కా - | నాం - - - ||

స రి మా మ | గా రి స ని || స రి మా మ | గా రి సా ||
అ య మే వ | వే ద వే - || దాం - త శ్చ | సూ చి తో ||

స ని స రి స | ద ప దా - || ప మ గా రి | సా సా - ||
అ య మే - వ | వై - కుం - || ఠా - ధీ శ్వ | ర స్తు - || ॥అయ॥

అవతారిక :

ఈ కీర్తనమున "వేడినవారికి వరములిచ్చెడి ఓ తిరువేంగళ నాథా! నీ నామజపమును చేసిన వారిని భవసాగరమును దాటించ గలవాడవు. ఇట్టి సర్వజ్ఞుడవగు పరమాత్ముడవు నీవు. నిన్ను యేమి వరంబు కోరుకొందు. జీవులకు కలిగిన వన్నియు నీ విచ్చినవే. ఇంకను నిన్నేమి కోరుకొందును." అని అన్నమయ్యవారు జీవుల అల్పత్వమును, పరమాత్ముని అనంతత్వమును గానము చేయుచున్నారు.

సాళంగ నాట — ఆది

ఒసగితి విన్నియు నొకమాటే
వెసనిక జేసే విన్నపమేది ! ॥పల్లవి॥

నారాయణ నీనామము దలచిన
నీరానివరము లిచ్చితివి
చేరినిన్ను నిటు సేవించిననిక
గోరి పడయనిక గోరికలేవి ! ॥ఒసగితి॥

హరి నీకొకమరి యటుశరణంటే
గరిమల నన్నిటు గాచితివి
నిరతముగా నికనిను నుతియింపుచు
అరగొరతని నిను నడిగేదేదో ! ॥ఒసగితి॥

శ్రీవేంకటేశ్వర చేయెత్తిమొక్కిన
భావమె నీవై పరగితివి
యీవరుసల నీవింతటిదాతవు
ఆవలనిను గొనియాడెడి దేమి ! ॥ఒసగితి॥

ప. స రి మ మ ప ద ప మ | ద ప సఁ ని | సా - - ||
ఒ న గి తి వి - న్ని యు | నొ క మా - | చే - - ||

సఁ రిఁ ని సఁ ప ద ప మ | ప ద ప మ | గ స రి స ||
వె స ని క జే - సే - | వి - న్న వ | మే - ది - || ॥ఒనగితి॥

చ. మా ప ద ప మ గ స | రి స ని స | స రి మ మ ||
నా రా - య ణ నీ - | నా - మ ము | త ల చి న ||

మా ప ద ప మ గ రి | మా ప ద | పా - - ||
యీ రా - ని వ ర ము | లి చ్చి తి | వి - - ||

పా ప ప స ని రిఁ స | సఁ రిఁ మ గఁ | రిఁ సఁ సఁ ని ||
చే రి ని - న్ను ని టు | సే - విం - | చి న ని క ||

సఁ రిఁ ని స ప ద ప మ | ప ద ప మ | గ స రి స ||
కో - రి ప డ య ని వి | కో - రి క | తే - వి - || ॥ఒనగితి॥

అవతారిక :

ఇందు వేంకటాచలపతిని కొనియాడుచు "ఈతడు నరకాసురుని వధించి పదియారు వేల మంది కన్నియలను పెండ్లాడిన నాటి కృష్ణావతారుడే! శిశుపాలునికిచ్చి పెండ్లి చేయుటకు తనకు ఇష్టము లేకున్నను, అన్నయగు రుక్మి బలవంతము చేయుచుండగా ప్రార్థించిన రుక్మిణిని, విందులారగించిన చందము అలవోకగా గొనివచ్చి పెండ్లాడిన ఆ మదన గోపాలుడే యితడు! దేవదానవులు అమృతమునకై క్షీరసాగరమును మథియించు సమయమున వెలికివచ్చిన శ్రీ మహాలక్ష్మిని పెండ్లాడిన వైకుంఠ నాథుడితడే! ఇతనికి సమస్త శుభములును కలుగు గాక!" అని అయ్యవారు తిరువేంకటనాధునే ప్రార్థించుచున్నారు.

రాగ లక్షణము :

సౌరాష్ట్రరాగము ప్రాచీనము. ఇందు రెండు నిషాదములు వచ్చుచుండుటవలన ఇది భాషాంగము. 'ని సా ని' అనునప్పుడు కాకలి నిషాదము 'ద నీ ద పా' అనునప్పుడు కైశికి నిషాదమును పలికించుట సంప్రదాయము. ఇందుగల ధైవతములన్నియు చతుశ్రుతి ధైవతములే గనుక దీనిని వాడుకలో చక్రవాక జన్యమని చెప్పుట ఉచితము. వెంకటమఖి సంప్రదాయమున దీనిని మాయా మాళవగౌళ జన్యముగానే చెప్పియున్నారు.

ఆరోహణ : స రి గ మ ప మ ద ని స

అవరోహణ : స ని ద ని ద ప మ గ రి స ।

ఇది రక్తిరాగము. నిజమునకు సూర్యకాంతము (17) జన్యమా, చక్రవాకము (16) జన్యమా అనునది వివాదాస్పదమగు విషయము. మాయా మాళవగౌళ జన్యమనుటకు అవకాశమే ఇప్పుడు కనబడుచున్నది. ఏలననగా ఇందు చతుశ్రుతి ధైవతము మాత్రమే పలుకుచున్నది. రెండు నిషాదములు సమనుగానే వచ్చుచున్నవి. గనుకదీనిని 16, 17 మేళకర్తలలో దేని జన్యమన్నను అనవచ్చును.

సౌరాష్ట్ర – ఆది

శోభనమే శోభనమే
వైభవముల పావనమూర్తికి ! ॥పల్లవి॥

అరుదుగ మును నరకాసురుడు
శిరులతో జీరలు దెచ్చిన సతులా
పరువపు వయసులం బదారువేలను
సొరిది పెండ్లాడిన సుముఖునికి ! ॥శోభ॥

చెందిన వేడుక శిశుపాలుండు
అకదిపెండ్లాడంగ నవగళించి
విందువలెనె తావిచ్చేసి రుక్మిణి
సందడిం బెండ్లాడిన సరసునికి ! ॥శోభ॥

దేవదానవులు ధీరతను
దావతి పడి వార్ధిన్ దరువంగను
శ్రీవనితామణిం జెలంగి పెండ్లాడిన
శ్రీ వేంకటగిరి శ్రీనిధికి ॥శోభ॥

శ్రృం : 3-18

ప. ద ని స రి సా - ని | ద ని ద ద | పా - మ ||
శో - భ న మే - - | శో - భ న | మే - - ||

గ మ ద ప ద ద ప మ | గ మ గ స | రి రి సా ||
వై - భ వ ము ల పా - | వ న మూ - | - ర్తి కి || ॥శోభ॥

చ. మా మ గా రి స రి | స ని ధ ని | సా - - ||
దే వ దా న వు లు | ధీ - ర త | ను - - ||

స రి గ మ ప మ గ మ | ప మ ద ప | దా దా ||
దా - వ తి ప డి వా - | ర్ధి త రు వం | గ ను ||

స రి గ మ గా రి రి | స ని ద ద | స ని రి స ||
శ్రీ - వ ని తా మ ణి | చె ల గి పెం | డ్లా - డి న ||

సా స ని ద ద ప మ | గ మ మ గ రి | స రి గ మ ||
శ్రీ వెం - క ట గి రి | శ్రీ - ని - - | ధి - కి - || ॥శోభ॥

అవతారిక :

ఇందలి నాయిక ఖండిత. ఈమె నాయకుని దండించి అడుగుటయందు సందేహము లేదు. "చిన్నవి పెద్దవి అయిన విషయములను నేనేమైన ఆడినచో నీవు తిట్టితినని అందరికి చెప్పుకొందువా? నీకు క్షేమముతో పూవులచెండిచ్చిగా నిన్ను నేనొకటి వేసితినని ఆడుకొందువా! పాదములను ఒత్తుటకు నేను సేవింపగా నిన్ను కొట్టితినని యితరులకు చెప్పుదువా, పోనిమ్ము. ఇప్పటికైనను నన్ను కలిసితివి ఇట్టి చెప్పుకొనుటలే నీకు ఇష్టములైనచో కానిమ్ము. మంచిదాయ ; దానికేమి, మాట లేమైనా పోట్లవురా" అని ఎగసెక్కెముగా దెప్పిపొడుచుచున్నది.

సౌరాష్ట్రి — త్రిశ్రఏక

మంచిదాయ దానికేమి మాటలు పోట్లయ్యీనా
పెంచి యెంత సేసినా నీ పెద్దరికి మింతేకా ! పల్లవి॥

మెల్లనే మాటాడితే మించి ఇందరితోడాను
తెల్లమిగా నాడేవు తిట్టితినంటా
బల్లిదుడ వౌదువయ్యు పని ఇందే కానవచ్చె
కల్లలాడేవా నీవు కలుగగబోలును ! ॥మంచి॥

పూవుల చెండిచ్చితేను పూచి ఇందరితోడాను
వేవేలుగా చెప్పేవు వేసితినంటా
దేవరవుగావా నీవు తెలిసె నిన్నియు మాకు
నీవల్ల నేరమున్నదా నిజముగా బోలును ! ॥మంచి॥

పాదాలు సేవసేసితే పైపై నిందరితోడాను
గోదాన జెప్పేవు బెట్టి గుద్దితినంటా
యీదెస శ్రీవేంకటేశ యెనసితి విక మీర
పాదవుగావా ఇవే చవులు గాబోలును ! ॥మంచి॥

ప. సా రి సా ని | దా ని దా ప | గ మ ద ప ప మ | గ స రి సా - ||
మం చి దా య | దా ని కే మి | మా - ట లు పో - | ట్ల య్యా - నా - ||

ధ ని స రి స రి | మ గ మ ద ద ప | మ గ మ మ ద ప | ద ద ని సా
పెం - చి యెం - త | చే - సి నా - నీ | పె - ద్ద రి - క | మిం తే - గా
||మం

చ. పా ప ప ప మ | గ మ ద ప ప మ మ గ రి |
మె ల్ల న నే - | మా - టా - డి - తే - - |

సా రి స ని ధ ధ | ని స రి సా - రీ - ||
మిం చి ఇం - ద రి | తో - - డ - ను - ||

గా మ మ ప మ | గ మ గ రి స రి |
తె ల్ల మి గా - | నా - - డే - వు |

గ మ ద ప ద ని స రి స ని | ద ని దా పా - ||
తి - ట్టి తి నం - - - - - - | - - - టా - ||

స ని దా ద ని స రీ | గ మ గ రి స రి |
బ - - ల్లి - దు డ | వౌ - దు వ - య్యా |

స ని సా రి గ రి స సా | స ని ద ద ని ద పా ప ||
ప ని యిం- - దే - - | కా - - న - - వ చ్చె ||

మా మ గ మ ద ప | ప దా ద ప ప ||
క ల్ల లా - డే - | వా - నీ - వు ||

గ మ ప ద ని ద ప మ గ మ గ రి | గ మ పా ప మ దా ని ||

అవతారిక :

ఇందు మన్మథుని లీలలను, చతురతలను చెప్పుచు ఆతని కుసుమశర పరిధులలోనికి వచ్చినవారి చేష్టలను అతిమధురముగా వర్ణించుచు మన్మథావిష్టలగు యువతుల ముద్దుమాటలు, వయ్యారపు నడతలు, భావగర్భితమగు చిరునవ్వులు, యివన్నియు శ్రీవేంకటేశ్వరునకు వేడుకలని తరుణుల చేష్టవైభవములను అయ్యవారు వర్ణించుచున్నారు.

సౌరాష్ట్ర – త్రిపుట

ఎట్టు గడియించె నమ్మ యీవలపు
పుట్టించి నటువంటి పూటకాపుమరుండు ! ॥పల్లవి॥

తడబాటు నాలికకు తలకు మానంబునకు
నొడదాటు మఱపులకు నుదుటు దలపులకు
కడువేడుకలు కోరికలకు భయ మానలకు
జెడిదంపు గోపంబు బిత్తరి చూపులకు ! ॥ఎట్టు॥

అతి ముదము చింతకును అలపు గర్వంబునకు
మితిలేని తాపంబు మెత్తని తనువునకు
రతి గమ్మ చెమటలకు రచన విరహంబునకు
ధృతి లేమి మనసునకు గతి గమనమునకు ! ॥ఎట్టు॥

కురులు నెన్నుదుటికిని గుఱుతు లధరంబునకు
మురిపెంపు జిఱునగవు ముద్దు మోవునకు
దిరమైన వేడుకలు తిరువేంకటేశునకు
బరిణాపు మాటలివి పడతు లిందఱికి ! ॥ఎట్టు॥

శృం : 4–23

ప. - - స | దా ద ప || ప మ గ మా - | మ గ రి సా ||
- - ఎ | ట్లు గ || డి - - - - | ఘుం - - చె ||

స ని ధా | ని స రి స రి || - - గ మ | పా - మ మ గ రీ ||
న - - | - - - - మ్మా || - - యీ - | - - - వ - ల ||

సా ద ద | సా సా || ని స రి స రీ | రి స సా సా ||
పు పు - | ట్టిం చి || న - టు - - | వం - - టి ||

- - ద ని | సా స ని దా || ని ద పా - మ | మ గ ప మ మ గ రీ ||
- - పూ ట | కా పు - - || మ - రుం - - | డు - - - - - - || ||

చ. - - ప ప | ద ని ద ప పా - మ || గ మ పా - మ || మ గ రీ సా ||
- - కు రు | లు - - - నె - - || న్నూ - దు - - || టి - కి ని ||

- - స రి | సా-ని ధ ఫ || ధా - ధ స ని | స రి రి స ||
- - గు ఱు | తు - ల ధ || రం - - - - | బు - న కు ||

- - స రి | గా మా || - - ప | పా ద ప ప మ ద ప ||
- - ము రి | పెం పు || - - చి | రు - - - - న గ ||

దా ద ని | సా రి స ని స స ని దా || ద ద నీ ద | పా - - ||
వు ము - | ద్దు - - - - మో - - || ము న - - | కు - - ||

- - గ మ | ద ప దా || ద ని సా - ని | రి స రీ ||
- - ది ర | మై - న || వే - - - - | డు క లు ||

రీ స రి | గ మ గ రి సా ||

సా రి స స ని దా | సా ः ని సా || - - ద ని | సా స ని దా ||
శే - - - - - | ఘ న - ఘ || - - బ రి | ణా పు - - ||

ని స రి స రీ | రి స సా స || - - ద ని | సా స ని దా ||
మా - ట - - | లి - - వి || - - ప డ | తు లిం - - ||

ని ద పా - మ | మ గ ప మ మ గ రీ || సా
ద - ఊి - - | కి - - - - - - || -

||ఎట్టు||

అవతారిక :

అక్షర స్వరూపుడును, నాదమయుడును, సర్వాంతర్యామియు నగు హరిని శ్రీ వేంకటేశ్వరుని కొనియాడుచు వినునవన్నియు నీనామములే, కనినవన్నియు నీరూపములే, సృష్టికి లోపలను వెలుపలను నిండియున్నావని వేదములు ఘోషించు చున్నవని అయ్యవారు వేంకటగిరినాథుని స్తుతించుచున్నారు.

రాగ లక్షణము :

లలిత ప్రాచీనములగు రాగములలో నొకటి. దీనిని 17వ మేళమగు సూర్యకాంతమునకు జన్యముగా పాడుట వాడుకలోనున్న పద్ధతి. ఒకేవిధమగు ఆరోహణావరోహణములు కలిగి యుండుటవలన వసంత రాగమునుకూడ యీ 17వ మేళ జన్యముగానే చెప్పెడివారును కలరు. కాని శుద్ధధైవతముతో స్వతంత్రముగా ఒప్పుచుండెడి వసంత చతుశ్రుతి ధైవతముతో ప్రత్యేకముగా కనబడుచున్న లలితరాగములను వేరువేరుగా పాడుకొని ఆనందించెడు యవకాశము పోగొట్టుకొనవలసిన యవుసరము కానరాదు. ఈ రెండింటికిని ప్రాచీనసంప్రదాయము లుండనే యున్నవి. లలితకు ఆరోహణావరోహణములు స గ మ ద ని స । స ని ద మ గ రి స ఇప్పుడు వాడుకయందుగల 72 మేళములలో 17వది యగు సూర్యకాంతమునకిది జన్యము. ఇట్లే స గ మ ద ని స । స ని ద మ గ రి స అను ఆరోహణావరోహణములు గలిగి 15 వ మేళమగు మాయామాళవజన్యముగా వసంతయు నేడు ప్రచారము నందున్నది. అన్నమయ్యవారి రచనలు 17 వ మేళమగు సూర్యకాంతజన్యముగా నుండెడి లలితయందే స్వరపరుపబడినవి.

లలిత — ఆది

హరి నీమయమే అంతాను
అరసి నీకు శరణని యెదను ! ॥పల్లవి॥

యెదుట నెవ్వరిక నేమాటాడిన
అది నీ ఘన నామాంకితమే
అదివో సకలశబ్దాఖ్యుడవని నిన్ను
పొదలి చదువులు పొగిడీగాన ! ॥హరి॥

యెవ్వరి బొగడని యెక్కడనుండిన
నివ్వటిల్లనది నీరూపే
నెవ్వదీర నిదెనిను విశ్వరూపు
డెవ్వల ననిశ్రుతులెంచీ గాన ! ॥హరి॥

భావన యిది నీ బ్రహ్మాత్మక మే
శ్రీ వేంకటేశ నాచింత యిదే
ఆవల నిను సర్వాంతర్యామని
దేవ శాస్త్రములు తెలిపి గాన ॥హరి॥

అ : 11 (1)–123

ప. - గ మా ద మా మ గ సా రి స | స ని ధా ధ సా ని | సా - - ||
- హ రి నీ - నా - - మ మె | అం - - తా - - | ను - - ||

- స మా గ మా ద మ ద ని | స రి స ని ద ని ద మ | గ మ గ రి సా ||
- అ ర సి నీ - కు శ ర | ణ - ని - యె - ద - | ను - - - - ||హరి||

చ. - దా - ద దా ద మ మ మ | మ గ సా రి స | మ గ మ మ ||
- భా - వ న యి ది నీ - | బ్ర - - హ్మా - | త్మ క మే శ్రీ ||

మ గ మా ధ మ ద ని ద మ | గ మ ద ని | సా - - ||
వేం - క టే - శ - నా - | చిం - త యి | దే - - ||

- స మా గ రీ స ని సా | ద ని స రి సా - ని | ద ని ద మ ||
- ఆ - వ ల ని ను స | ర్వాం - - - త - - | ర్యా - మ ని ||

- సా - ని దా ని ద మ | గ మ ద ని స ని ధ మ | గ మ గ రి సా ||
- దే - వ శా స్త్ర ము లు | తె - లి - పి - - - | గా - - - న ||హరి||

అవతారిక :

ఇందు నూతన దంపతులవలె నొప్పుచున్న శ్రీ వేంకటేశ్వరుని, అమ్మవారగు అలమేలు మంగను చూచి, ఆనందించుచున్న చెలిమికత్తెలు "ఓ దేవా ! చూపులతో కానుకలుబెట్టి, నవ్వులను తెరలువేసి, తరితీపుమాటలతో తలంబ్రాలుపోసి గొప్పవైన వలపులతో కొంగుముడులువేసి, కెమ్మోవితో బువ్వపువిందుబెట్టి అలమేలుమంగను ఆదరించితివి. మాచెలియు, నీవును శోభనములను పొందుదురుగాక !" అని పొగడుచున్నారు.

లలిత — ఝంపె

సోబాన బాడేము మేము సుదతులము
యీబుద్దులు మీకు చెల్లు నిద్దరికి నయ్యా ! ॥పల్లవి॥

చూపులనే వుంకువలు సుదతికి బెట్టితివి
పూపనవ్వులు మించే కప్పురవిడేలు
యేపుమీరి నవ్వులనే యెదురుతెర వేసితి
వీ పొద్దే పెండ్లాయను మీకిద్దరికి నయ్యా ॥సోబా॥

తరితీపుమాటలనే తలబాలు వోసితి
గరిమ సరసములే కంకణాలు
గొరబైనవలవుల కొంగులు ముళ్ళువేసితి—
విరవాయ వేడుకలు ఇద్దరికి నయ్యా ! ॥సోబా॥

పొంచిన కెమ్మోవినే బువ్వపు విందు వెట్టితి
మంచముపై కాగిలే మంచిచవికె
అంచల శ్రీవేంకటేశ అలమేలుమంగ నీవు
యెంచి కూడితిరి తగు నిద్దరికినయ్యా ! ॥సోబా॥

శృం : 27—40

ప. స నిదా మ | గ మ గ గ రి || సా రి స ని | ధ ని సా ||
సో - భా న | భా - డే - ము || మే ము సు ద | తు ల ము ||

సా స మ గ | మ మ దా మ || దా ద స ని | స రి సా ||
యీ బు ద్ధు లు | మీ కు చె ల్లు || ఇ ద్ద రి కి | న - య్యా || ||సో భా||

చ. మ మ గా రి | స రి స స ని || స ధ ని స ని | స రి స స స ||
చూ పు ల నె | వుం - కు వ లు || సు ద తి కి - | వె - ట్టి తి వి ||

స స స మ గ | మా ద ద మ || ద ని సా ని | ద ద మా ||
పూ ప న వ్వు లు | మిం చే క - || ప్పు ర పు వి | డే - లు ||

గ మ దా మ | ద ని స స ని || స మ గ రి రి | స ని స సా ||
యే పు మీ ర | న - వ్వు ల నె || యె దు రు తె ర | వే - సి తి ||

స రి స నీ | ని స ని దా || మ ద మ గా | రీ సా - ||
వీ పొ ద్దె పెం | డ్లా యె ను మీ || కి ద్ద రి కి | న య్యా - || ||సో భా||

అవతారిక :

ఈ పదమునందు అమ్మవారగు అలమేలుమంగ ఖండితనాయికవలె నుండియు, శాంత స్వభావమును కనబరచుచు నాయకుడగు శ్రీ వేంకటేశ్వరునితో 'నిన్ను గిలిగింతలు పెట్టి నవ్వింప నేరని దాననని కొనుచుంటివా ? నీమాటలను తలపోసికొనుచు చెక్కునచేయిడుకొని యున్న దాననేగాని దగ్గరకువచ్చి మచ్చు వలలు వేసి నిన్ను కైవసము చేసుకొనజాలని దాననని కొంటివా? నీకనులలో సారె సారెకు కానవచ్చుచున్న జాడలకు తారుకాణలవు దీయుటకు నాకు తడవుపట్టునను కొనుచున్నావా ? గౌరవముగల నీమోహమును కనుగొన గోరి వేచితిని గాని బీరములాడి నీతో పెనగుటకు చాలని దాన ననుకొంటివా ? నీచేతలకు నిండిన ఆశ్చర్యముతో నిలువబడియుంటిని గాని నీ వలపులు తెలిసికొన చాలని దాన ననుచుంటివా? అలమేరు మంగనగు నన్నుగూడితివి. చాలు చాలు శ్రీ వేంకటేశ్వరా నేను నేరనిదానను గాను !' అని స్వామివారి వివరములన్నియు చెప్పి, దెప్పి తిరిగి లాలించి ఆనందించుచున్నదని అన్నమయ్యవారు చెప్పుచున్నారు.

లలిత — రూపకం

ఆయనాయ చాలు జాలు అంతసేయకు
నాయముల బెట్టి నిన్ను నవ్వించజాలనా ! ||పల్లవి||

సిగ్గున నూరక చెక్కు చేతితో నుంటిగాక
దగ్గరి మాటాడ నిన్ను దడవా నాకు
వెగ్గళించి నీమాట వేలుచుకొనుచుంటిగాక
యెగ్గులెంచి వొలవేయ నెంతకైనా నేరనా ! ||ఆయ||

సారె సారె గన్నుల నీ సరిత చూచితిగాక
తారుకాణలకు దియ్య దడవా నాకు
గారవపు నీమోహము కన్న దాకా నుంటిగాక
బీరమాడి నీతో నింత పెనగ నోపనా ! ||ఆయ||

నిలుచుండి నీచేతకు నివ్వెరగందితి గాక
తలపెల్ల దెలియగ దడవా నాకు
బలిమి శ్రీ వేంకటేశ పాయకిట్టె కూడితివి
అలమేలు మంగను నేనంత నేరనా ! ||ఆయ||

ప. దని సా సని దని దమ || గమ దా మగ మగ రి స ||
ఆ - - య - నా - - య || చా - - లు జా - - - లు ||

ని స గ రి సా స ని ధ ని || సా - - - - ||
అం - - - త సే - - య || కు - - - - - ||

గ మ ద ద ద మ మ || దా ని సా స ||
నా - - య ము ల ను || బె ట్టి ని న్ను ||

స గ మ గ రీ స ని ద ని || స రి స ని స ని ద ని ద మ ద మ ||
న - - - - వ్విం - - చ || జా - - - - - ల - నా - - - || ॥ఆయ॥

చ. - గ మ ద మ గా || మ గ రి స ని ధా ని ||
- సి - గ్గు న నూ || ర - క చె - - కు్క ||

స మ గ మ ద మ || ద ని సా స ని ద మ మ ||
చే - తి తో - - || నుం - - టి - గా - క ||

- మ మ మ మ గ రీ || స ని ధా ని సా స ||
- ద గ్గ రి మా - - || టా - - డ ని న్ను ||

ప మ గ మ ద మ ద ని స రి స రి || ద ని ద మ మా ||
ద - డ - - - వా - - - - - || నా - - - కు ||

- గ మ దా ని || స ని ద మ ద ని సా ||
- వె గ్గ ళిం చి || నీ - - - మా - ట ||

స మ గ మ గ రి || స ని దా ని సా స ||

స రి సా స ని || ద ని స రి స ని ద ని స రి స ని ||
యెగ్గు లెం చి - || వో - ల - - - వే - - - య - ||

ద ని ధా మ గ మ గా రి || స మ గ మ ద ని సా ||
క్లెం - - త కై - - న || నే - - ర వా - - || ॥అం

అవతారిక :

ఈ కీర్తనమునందు 'చలిమి బలిమి గలిగి జననీ జనకుడై మా పాలిట వెలసిన శ్రీ వేంకటనాథుడు దేవదేవుడు, ఆదిపురుషుడు, కలిదోషములను హరించువాడు, నిజబంధువుడై అంతర్యామియై, నిగమమూర్తియై యున్నవాడు. ఈతని యీవి ఒరులకియ్యవశమా ? దాతయగు యీ వేంకటనాథుని గాక యొరులను మేమడుగము' అని అయ్యవారు త్రికరణశుద్ధిగా స్వామి వారిని కీర్తించుచున్నారు.

లలిత — ఆది

ఇతరుల నడుగము యితడే మా దాత
యితని యీవి వొరులియ్యగ గలరా ! ॥పల్లవి॥

దేవదేవుడాదిమ పురుషుడు హరి
శ్రీవత్సాంకుడు చిన్మయుడు
యీవల నావల యిలువేలుపతడు
భావజగురుడు మా పాలిటివాడు ! ॥ఇతరుల॥

జగదేక గురుడు శాశ్వతుడచ్యుతు
డగజకు వరదుడు అనంతుడు
తగి మము నేలినదైవము యేలిక
నిగమమూర్తి మా నిజబంధువుడు ! ॥ఇతరుల॥

కలిదోష హరుడు కైవల్యవిభుడు
అలరిన శ్రీ వేంకటాధిపుడు
చలిమి బలిమి మా జననియు జనకుడు
అలమి యితడు మాయంతర్యామి ! ॥ఇతరులకు॥

ప. - గ మా ద మా మ గ రీ స స | - ని సా ని ధా | ధా స ని సా ||
- ఇ త రు ల న - డు గ ము | - యి త డే మా | దా - - త ||

- గ మా ద దా మ మ ద ని | స రి స ని ద ని ద మ | గ మ గ రి సా ||
- యి త ని యీా - వి వో రు | లి - - - య్యా - గ - | గ - ల - రా || ॥ఇత॥

చ. - సా - రి సా ని స మ గ మ | గ రి స మ | గ మ ద మ ||
- దే - వ దే వు డా - - - | ది మ వు రు | షు డు హా రి ||

- ద నీ స సా స రి స ని ద మ దా | ద సా ని స గ రీ | సా - - ||
- శ్రీ - వ - త్సాం - - - కు - డు | చి - - న్మ - యు | డు - - ||

- స రీ గ రీ సా - ని ద ని | గ మ ద ని | స రి సా ||
- యీా - వ ల నా - - వ ల | యి ల వే లు | ప త డు ||

- స గా రి సా ని రి స ని ద ని ద మ |
- భా - వ జ గు - రు - డు - మా - |

ద ని స రి స ని ద మ | గ మ గ రి సా ||
పా - - - లి - టి - | వా - - - డు || ॥ఇత॥

అవతారిక :

ఇందలి నాయిక రూపగర్విత, స్వాధీనపతిక, ప్రౌఢ. ఈమె నాధునితో "తెలిసిన పనులకు తెగనాడుకోరాదుగాని నిన్నుచూచి నవ్వుకోరాదా? నేను నీతో జగడాలు వద్దుగాని సగము చూపులతో చూచి జంకించరాదా. నేను, అనవసరపుమాటలతో నిన్ను నొప్పింపరాదు గాని యూరకుండరాదా నేను, నీవునాపై ప్రేమతో ఒట్లుపెట్టుకొనుటకు ప్రారంభింపగా అంతేసవొట్లు వద్దని అనరాదా నేను ? నీవు నన్ను కూడబోతే అడ్డుకొనగరాదుగాని నేనే నీపై మనసుతో పైకొనరాదా ! ఏమైననేమి సరసుడవగు నీవు నన్నేలితివి. ఇంకా తప్పులు పట్టుట ఏలనయ్యా, కూటములున్నచోట గుట్టుగా నుండుట తప్పుకాదుగదా'' అని లాలించి ఆనందించుచున్నది. ఇందలి ప్రణయకలహాము అయ్యవారు మనోజ్ఞముగా తెలిపియున్నారు.

రాగ లక్షణము :

భైరవి రాగము అతి ప్రాచీనము. భాషాంగము. రక్తిరాగము. 'ప ద ని సా' అమనప్పుడు శుద్ధధైవతము పలుకును. ఇది సంపూర్ణసంపూర్ణము. వెంకటముఖి సంప్రదాయమున గల భైరవికిని, క్షేత్రజ్ఞుల వారి పదములలో గల భైరవికిని పెద్దతేడాలు లేవు. గంభీరప్రకృతిగల యీ రాగము, ప్రాచీనుల కాలమునుండి నేటి వరకు ఇంచుమించు ఒకేవిధముగా కనబడుచున్న రాగములలో నొకటి

భైరవి — త్రిపుట

ఏటికి నెగ్గులు పట్టే విందుకు నీవు
కూటను గలగుచోట గుట్టు మేలుగదా ! ॥పల్లవి॥

తెగనాడరాదు గాక తెలిసిన పనులకు
నగరాదా నిన్ను జూచి నాకు గొంతైనా
జగడించవద్దుగాక చనవు గలుగు చోట
సగముచూపులు చూచి సాదించరాదా ! ॥ఏటి॥

పదరగరాదు గాక పాయరాని చోటికి
వొదిగి నివ్వెరగుతో నుండగరాదా
అదలించవద్దుగాక ఆనలెల్ల బెట్టుకోగ
వదలక అంతేశాల వద్దనగరాదా ! ॥ఏటి॥

గుఱిసేయరాదుగాక కూడిన కూటములకు
చెఱగువట్టి బలిమిసేయగరాదా
యెఱిగి శ్రీవేంకటేశ యెనసితి విటు నన్ను
తఱి దూరవద్దు గాక తలపించరాదా ! ॥ఏటి॥

శృం : 27-171

ప. - - ద ని సా సా ॥ స స స ని రి స ని ని దా ॥
- - ఏ - టి కి ॥ నె గ్గు లు - వ - - - ట్టే ॥

పా ప స ని దా పా ॥ ద ప మ గ రీ సా - - ॥ రి గ మ ప
విం - దు - - కు ॥ నీ - - - - వు - - ॥ - - - -

2. - - ద ని సా రి స రీ గ రి ॥ స ని రి స గ రి రి స ని ని దా ॥
- - ఏ - టి - - కి - - ॥ నె - గ్గు - లు - వ - - - ట్టే ॥

పా ప స ని దా పా ॥ ప ప మ గ రీ సా - - ॥
విం - దు - - కు ॥ నీ - - - - వు - - ॥

సా స స ని ని ద నీ ॥ స రి స రి గ రి గ రీ ॥
- కూ ట - - - ము ॥ గ లు గు చో - - - ట ॥

రి స రి గ మ ప ద ని సా ॥ పా రి స ని ని దా పా ద మ పా ॥
- - గు - ట్టు - - - - - ॥ మే - - - - - లు గ - - దా ॥ ॥ఏటికి॥

చ. - - ని ని దా పా ॥ ప మ పా ద ప ప మ గ రీ ॥
- - తె గ నా 'డ ॥ రా - దు - - గా - - క ॥

సా రి గ మా పా ॥ ప మ ని ని దా దా పా ॥
- తె లి సి న ॥ వ - ను - - ల కు ॥

- - రి గ రీ సా ॥ సా సా రి స ని ధ నీ సా ॥
- - న గ రా దా ॥ ని న్న - - - - జూ చి ॥

- - ప గ రి రి స సా ॥ రి గ మ ప దా పా - - ॥
- - నా కు - - - గొం ॥ త్రై - - - - నా - - ॥

- - ప ద పా పా ॥ ద నీ సాం సాం ॥
- - జ గ డిం చ ॥ వ ద్దు గా క ॥

- - ప ప గం రిం రిం సం రీం ॥ గం రీం సాం సాం ॥
- - చ న వు - - - గ ॥ లు గు చో ట ॥

- - ద ని సాం రీం ॥ రిం గం మం రిం గాం సాం సాం ॥
- - స గ ము చూ ॥ పు - - లు - చూ చి ॥

- - ద ని సాం రిం సం ని ని ద ప ॥ ద ప మ గ రీ సా - - ॥ రి గ మ ప
- - సా - దిం - - - - చ - ॥ రా - - - - దా - - ॥ - - - - ॥పల్లవి॥

అవతారిక :

ఈ పదమునందలి నాయిక ముగ్ధ, బాల, ఈమెకు చెలులు "ఏమమ్మా నీ మొగము చూచి అతడు గుర్తించునంతదాక నీవు మొక్కులు మొక్కకుమీ నీ పేరనతడు గోముగా పిలిచిన దాక నీవేమియు మాటలాడవలదు సుమీ! అతడు కేలుచాచి నిన్ను దగ్గరకు తీసుకొనువరకు నీవు నవ్వులు ఒలికించుకుమీ తమకమున నతడు కూడిన రాక నీవు తొందరలు చూపకుమీ. నీకు సరసపు టాసలు, వీరపుతమకములు, నెయ్యపుటసుగుసురులు ఉండవచ్చును. వానిని దాచుకొని నాధుని మన్ననలు పొందవలెను సుమీ" అని హెచ్చరించి నాధునికడ నడచుకొను విధములను నచ్చజెప్పుచున్నారు.

భైరవి - రూపకం

మామాట వినవె కొంత మన్నించి నీవు
నీమనసు కోరికల నేరుపులలోనా ! ॥పల్లవి॥

మొక్కకువె నిన్నతడు మొగము చూచినదాక
గుక్కుచు నింతుల పెద్దకొలువులోన
పెక్కుమాట లాడకువె పేర బిలిచినదాక
అక్కరైన సరసపుటాసలలోన ! ॥మామాట॥

కేరినవ్వకువె తానె కేలు పయిచాచినదాక
సారమైన వలపుల సందడిలోన
అరసి చూడకువె నిన్నాయము లంటినదాక
వీరపు తమకముల పెనగులలోన ! ॥మామాట॥

కొసరకువె యాతడు గొబ్బున గూడినదాక
ముసగసల యాకతముల మీలోన
యెసగి శ్రీవేంకటేశు డిదివో నిన్ను గలసె
అసురుసురుగాకు నెయ్యములలోన ! ॥మామాట॥

శృం : 15-260

ప. - రి సా సా || స స స ని రి స ని ధ ఫా ||
- మ్మా మా ట || వి న వె - కొం - - - త ||

- ఫ ధ ని స రి గ రీ || రి స నీ సా - ||
- మ - న్నిం - - - చ || నీ - - వు - ||

- రి గ పా ప మ పా || ప ద ని స రి గ రి స స ||
- నీ - మ న - సు || కో - - - - - రి క ల ||

మ ప ద ని స ని ద ప మ || మ గ రీ సా - - ||
నే - - - - - రు పు ల || లో - - న - - || ॥మామాట॥

చ. - రి రి రి రీ || గ రి రి స రి గ రి స ||
- మొ క్క కు వె || ని - - - - న్న త డు ||

రి గ మ ప ద ప స ని ద ప మ గ || రి స గ రి ని సా ||
మొ - గ - ము - చూ - - - చి - || న - దా - - క ||

- రి స స రి స ని ధ || ని స రీ గ రి రి స ||
- గు క్కు చు నిం - - - || తు ల పె ద్ద - - - ||

స గ రి గ మ ప ద ప మ || ని ని దా పా - - ||
కొ లు వు తో - - - - - || - - - న - - ||

- ప ద పా ప మ || నీ ని ద పా ||
- పె క్కు మా ట - || లా డ కు వే ||

- పా ప మ ని ద ని || సా - ని ని ద దా పా ||
- పే ర - పి లి చి || న - - దా - - క ||

- ప ద నీ స || రి రి గ రి రి స రి ||
- అ క్క రై న || స ర స - - - పు ||

స ని రి స గ రి రి స ని ద పా || మ గ ప మ ద ప మ గ రి స ||
టా - - - - - స - ల - - || లో - - - - - న - - - || ॥మామా

అవతారిక :

ఈ పదమునందలి నాయిక ముగ్ధ, బాల. ఈమె నాథునితో తనకు కలిగిన అనుభవములను చెలులకు చెప్పుకొనుచు "చెక్కుచేత నుంచుకొని సిగ్గుపడుచు కూర్చున్న నాపై చేతులు వేసెనే! ఇందరిలోను నా వద్దకువచ్చి ఎంతో ప్రియముగా వేడుకొని ఆదరించెనే! మగువలకు సహజమగు మౌనమున నేనుండగా నన్నానుకొని కూర్చుండి ఎప్పటెప్పటివో కధ లడుగసాగెనే! పానుపుపై మౌనముగా నేనుండగా ఎన్నెన్నో మేలములాడెనే! శ్రీ వేంకటేశ్వరునకు ఎంతో ప్రేమ పాత్రురాలనగు అలమేల్మంగనుగదా! నాయందు కరుణతో పలుకున్నాడమ్మా విభుడు!" అనుచు గోముగా చెప్పుచున్నది.

రాగ లక్షణము :

వసంవరాళి ప్రాచీన రాగములలో నొకటి. ఇందు తాళ్ళపాకవారి రచనల తరువాత తిరిగి ఇతర వాగ్గేయకారులు రచనలు చేసినట్లు కనబడదు. ఇది యిప్పటి వాడుక ప్రకారము 20వ మేళమగు నటభైరవి జన్యము గనుక ఆరోహణమునందు చతుశ్శృతి ధైవతము, అవరోహణము నందు శుద్ధధైవతము కలిగి యిది భాషాంగముగా రూపొందుచున్నది.

ఆరోహణ : స రి మ ప ద స

అవరోహణ స ని ద ప గ రి స

ఇందు కొన్ని తాళ్ళపాకవారి రచనలు పాడి చూచి రాగస్వరూపమును గుర్తెరుగ వలసియుండును.

వసంతవరాళి – రూపకం

ఎంత వేగిరకాడమ్మ ఇదివో తాను
పొంత నావద్ద గూచుండి బోధించీ దాను ! ॥పల్లవి॥

సిగ్గువడి చెక్కుచేత చింతించుకుండగాను
వెగ్గళించి నాపై జేయివేసీ తాను
దగ్గరి ఇందరిలోన తలవంచుకుండగాను
అగ్గలము వేడుకొని ఆదరించీ తాను ! ॥ఎంత॥

మా నాపతితనాన మాటలాడకుండగాను
అనుకొని యాడోకత లడిగీ దాను
పానుపుపై గూచుండి పంతముతో నుండగాను
మేను ముట్టి సారె సారె మేలమాడీతాను ! ॥ఎంత॥

ఇయ్యకొని తన కౌగిలిచ్చగించి వుండగాను
పయ్యదంటుచును వొడబరచీ దాను
నెయ్యపు అలమేల్మంగ నేను తా శ్రీవేంకటేశు–
డియ్యెడ గరుణ గూడె ఇన్నిటా దాను ! ॥ఎంత॥

శృం : 26–466

ప. రి మ ప ద మ ప || గ రి రి స రి సా ||
ఎం త వే - గి ర || కా - డ - - మ్మా ||

స ని ధా ధ ఫ ధా సా || స రి గ రి రి గ స సా ||
ఇ - ది వో - - తా || ను - - - - - - - ||

రి మ ప ద ని ద స స || రి స ని ద పా ప ద మ ప ||
పొం త నా - - - వ ద్ద || గూ - - - చుం - - - డి ||

గ రి స రి మా ప ద ప || గ రి సా - - ||
బో - - - - ధిం - చీ || దా - ను - - ||

చ. మా మ మ మా || ప ద ని ద రి స స ని ద ప ||
సి గ్గు వ డి || చె - - - కు - చే - - త ||

గ రి స రి గ రి మా || రి మ ప ద నీ ని ద ద ప ||

- రి మ స ద ప || మ ప ద ప స ని దా పా ||
- వె గ్గ ళిం - చి || నా - పై - చే - - యి ||

గ రి స రి మా ప ద ప మ || పా - - - - ||
వే - - - సీ తా - - - || ను - - - - ||

- ప ద సా స ని ద || ద ప దా స రి గ రి రి గ స ||
- ద గ్గ రి ఇం - - || ద - రి లో - - - న - - ||

స రి గ రి రీ మ ప గ రి || రి స ని ద ప ద సా స ||
త - ల - వం - - చ - || కుం - - - డ - గా ను ||

- స ద గ రి సా || స ని దా ప ప ద పా ||
- అ - గ్గ ల ము || వే - - డు కొ - ని ||

మ ప ద ప స ని ద ప ద ప || గ రి సా - - ||
ఆ - - - ద - రిం - చీ - || తా - ను - - || ॥ఎంత॥

అవతారిక :

ఇందలి నాయిక ముగ్ధ, మనోహారి, కోమలి. ఈమె నాథుని చేతలకు మారుసే ముడుచుకొని యున్నదట అది తెలిసి చెలికత్తె "ఏమమ్మా ఎవరికి తెలియవు యీ పను ఆతడు పరమపురుషుడు వాని భోగము పొందుటయే పరమార్థము. చనవులు సవంచు పంతములాడక, కాతాళింపక నీ స్వామిని అలరించుట నీకే ఆనందమును కలిగించునుగదే, యలుకల హద్దులు తెలుసుకోనవలదా" అని మందలించుచున్నది. ఇందు అయ్యవారు సుందరముగా పరమపురుషుని ఆధిక్యతను చెప్పుచు జీవాత్మలమగు మన మందరమును అనురాగమునకు పాత్రులము గావలెనేగాని, కాని బిగువులకు పోరాదని హెచ్చరించుచునా

రాగ లక్షణము :

హిందోళ వసంతం ఇప్పటి వాడుక ప్రకారము 20వ మేళమగు నటభైరవి జన్య ఇది ప్రాచీన ప్రసిద్ధములగు రక్తిరాగములలో నొకటి. ఇందు క్షేత్రజ్ఞులును, ఇటీవలి వా త్యాగరాజస్వామి, ముద్దుస్వామి దీక్షితులు మున్నగు వాగ్గేయకారులును రచనలను యున్నారు. ఇందు 'ద ని ద స,' 'మ ప ద ని స' అను ప్రయోగములును వచ్చుచుండుట క్షేత్రజ్ఞుని పదములయందు ఇట్టి ప్రయోగములు గలవు

ఆరోహణ : స. గ. మ. ప ద. ని స ।

అవరోహణ : స ని ద మ ప మ గ స ।

హిందోళవసంతం — త్రిపుట

ఏమనేవే యీతగవులిందరూ నెఱుగరా
కోమలపు మగవాడు కోలదు లెఱుగునా ! ॥పల్లవి॥

వరుసలంతా సరే వలపే యెక్కుడు గాని
గరిమెల నీవేల కాతాళించేవే
పురుషుడు నాతడే భోగించేవారి భాగ్యము
మరిగించి కలిసితే మఱి చలివాయదా ! ॥ఏమనేవే॥

సవతులంతా సరే చనవే యెక్కుడు గాని
వివరించుకోనకేలే వేగిరింపులు
కవగూడి వాడొకడే కలిస్తే వారి నేరుపు

కళలూనంతా సరే కరగే దెక్కుడు గాని
పలుమారు నీవేల పంతమాడేవే
అలమె (శ్రీ)వేంకటేశుడంటిన మావోడబాటు
తొలుత మీనవ్వులెల్లా దొంతులకు నెక్కవా ! ॥ఏమనేవే॥

ఋం : 13–41

ప. - - గ మ పా మా || గా - ప మ గా సా స ని ||
- - ఏ - మ నే || వే - యీా - - త గ - ||

సా ని స ని ధ నీ || స సా గా మా ||
పు లిం - ద - రూ || నె అ గ రా ||

- - ప ద నీ ద ని స ని || ద మా ప గ మా ||
- - కో - మ ల - - - || పు - మ గ వా ||

మా గ మ ప ప ద మా || గ మ గ గ స ని స ని ధ ని స గ గ || మా
డు కో ల దు - - లె || రు - - - - - గు - - - న - - - || - ఏమనే॥

చ. - - స గ మా గ మ ప ద || మ ప మ గ స గ గ స ని ని ధ నీ ||
- - వ రు స లం - - - || తా - - - - - స - - - రే - - ||

సా ధ ని సా సా గ స ని ధ || ని సా మ గ మా ||
- వ ల పే యె - - - - - || క్కు డు గా - ని ||

మా స గ మా మా - || మా ప మ గా మా మా ||
- గ రి మె ల - || నీ - - - వే ల ||

- - గ మ ప ద ని స ని ద నీ || ద మా పా - - ||

- - గ మ దా ద మ || పా గ మా - ద మ దా ||
- - పు రు షు ఁడు - || నా - - - త - డే ||

- - ద ని సా సా || స గ స సా ని స ని ద ని - ||
- - భో - గిం చే || వా - - రి - భా - - గ్య - ||

పా ద ని స గ మా గా || గ మ గ గ ప మ గా సా స ని సా ||
ము మ రి గిం - - చి || క - లి - - - - సి - - తే ||

- - స స గ గ స ని స స ని ద || దా ని స ని ద మా ష ప మ గ ప గ |
- - మ ఱి చ - - - లి - - - || వా - - - - - య - - - దా - |

||ప[illegible]

అవతారిక :

ఈ పదమునందలి నాయిక విరహోత్కంఠిత. సౌందర్య రాశి యగు ఈమె విరహమును గని చెలులు జవ్వాది, దానిపై సంపెంగలు అలంకరించినారు. ఇవి యీమె తాపమును పెంచు చున్నవిగదే ! చల్లని గొజ్జంగి నీట కడిగి మెత్తని పనిటచెంగుతో తుడువరమ్మా ! అతివేడి వస్తు వగు మృగమదమును తలకు అంటుకొన్నదీమె. విరహప్రలాపము యింకను హెచ్చుగాదా ! తట్టు పునుగున యీమెతలనంటరమ్మా ! ఈమెకు విరహతాపము పైపైని పెరుగుచున్నది. ఈ లలి తాంగి యౌవనము, లావణ్యముల ప్రోవు, తిరువేంకటాధిపుని దయగలిగి ననేగాని ఈమెకు తాప ములు దీరి ఆనందములు కలుగవు" అని తమలోతాము ముచ్చటించుకొనుచున్నట్లు అయ్య వారు పాడుకొన్నారు.

హిందోళవసంతం — ఝంపె

లలితాంగి యౌవనము లావణ్యముల ప్రోవు
అలరి యిటువలె జేసెనమ్మా ! ॥పల్లవి॥

జవ్వాది మిగుల నుష్ణము మీద సంపంగి
పువ్వు గట్టినది గన పొదలె దాపంబు
నివ్వటిల్లు గొజ్జంగి నీట నొయ్యన కడిగి
దువ్వటపు బయ్యెదను దుడువరమ్మా ? ॥లలి॥

మృగమదము గడు వేడి మెలుత తలపట్టునకు
అగలు గూడగ వేద నగ్గలంబాయ
బిగువైన కస్తూరి బేట్లొయ్యనగోర
నగలించి తట్టుపును గంటరమ్మా ! ॥లలి॥

విరహతాపంబునకు వేరెండు గతిలేదు
పొరసి వేగించినా బోదు
తిరువేంకటాచలాధిపుని మన్నన గాని
అరిది మోహము దీరదమ్మా ! ॥లలి॥

ప. - గ మ ద ని స ని ద మ || ప మ గ మ గ గ స ||
- ల లి తాం - - - గి - || యా - - - వ న ము ||

- గ స ని̣ ధ ని స || మా ప మ గ మా మ ||
- లా - వ - - ణ్య || ము - - ల ప్రో వు ||

- ద ని స స స || స గ మా గ మ గ స ||
- అ ల రి యి టు || వ - లె జే - - సె ||

గ స స ని ద ని సా - ని || ద ని ద మ పా మ ||
న - - - - - - - - - || మ్మా - - - - - ||

చ. - మ మా మ || గ మ ప మ మా ప మ గ స ||
- జ వ్వా ది || మి - గు ల ను - - - - ||

గ స ని̣ ధ ని̣ స గ స || గ మ ద మ దా ద ||
ష్ణ - ము - మీ - - ద || సం - - - వం గి ||

- ద ని స సా - ని || ద ని స ని ద మ ప మ ||
- పు - వ్వు గ - - || ట్టి - న - ది - గా న ||

గ మ ద ని ద మ గ స || మ గ మ పా ప ||
పొ - ద - లె - తా - || పు - - ఖు - ||

- గ మ ద ని స స || సా గ స ని ద నీ స ||
- ని - వ్వ - టి లు || గో - - - - జ్జం గి ||

- సం గం మం గం సాం - ని || గం సం ని ద ని సం సం ||
- నీ - ట - నో - - || య్యా - న - క డి గి ||

- సం సం గం గం సం ని || సం సం ని ద ని ని ద మ ద ద ||
- దు వ్వ ట - పు - || వ - - - య్యా - ద - ను - ||

- గ మ ప మ మా ప మ || గ ప ద మ దా - ||
- దు - డు వ ర - - || మ్మా - - - - - || ॥౬౮॥

అవతారిక :

ఈ పదమునందు స్వాధీన పతికయు రూపగర్వితయు నగు స్వీయ నాయిక అలమేలుమంగా వేంకట నాథుల శృంగార లీలలను రాత్రియంతయు దర్శించి ఆనందించిన చెలులు తమతాము "ఆతడు గలగల నవ్వుచున్నాడు. ఆమె గుట్టుగా ముసుముసులాడుచున్నది. మొమాతని పాలు మురిపెములీమె పాలు. అతడు చేతులు చాచగా ఈమె సిగ్గున నుండుచు మంతనములు, మాటలాడుటలు, పంతములు, పందెములు బాగున్నవి. అమ్మవారాకడ, వారికడ ఇద్దరును జాణలేయని మేమనగలము" అని మధుర భక్తిభావముతో చెప్పుచున్నారు.

హిందోళ వసంతం – రూపకం

అమ్మవారు నయ్యవారు నండనె కూచున్నవారు
యిమ్ముల నిద్దరూ జాణ లే మందమే ! ॥పల్లవి॥

కొల్లున నవ్వీనతడు గుట్టున నున్నది యాకె
తెల్లవారుదాకా మాటదిద్దనె పట్టె
పల్లద మాతని వంక పంతము లీ చెలివంక
యిల్లిదె యిద్దరూసరె యేమందమే ! ॥అమ్మ॥

తొక్కుబాదము లతడు తొరలి పెనగు నీకె
చెక్కుల నొక్కి బుద్దులు చెప్పనె పట్టె
మొక్కల మాతనిపాలు మురిపె మీ సతిపాలు
యెక్కెజల మిద్దరికి నేమందమే ! ॥అమ్మ॥

చేతులు చాచు నతడు సిగ్గు ననుండు నీకె
యీతల విడె లిద్దరి కియ్యనె పట్టె
ఆతడు శ్రీ వేంకటేశు డలమేలు మంగయింతి
యేతుల నిద్దరూ గూడి రేమందమే ! ॥అమ్మ॥

15 - 298

స గ మా పా మా || మ గ ప మ గా సా ||
అ - మ్మ వా రు || న - య్యా - వా రు ||

స ని సా స గ మా పా - మ || ద ని స ని ద మ పా ||
నం - - డ - నె కూ - - || చు - న్న - వా - రు ||

మ ద నీ సా || గ మ గ గ సా - ని సా ||
యి మ్ముల ని || ద్ద - రూ - జా - - ణ ||

ద ని సా - ని గ స ని ద మా || గ మ పా - మ ప మ గ స నీ ||
తే - - - - మం - - - ద || మే - - - - - - - - - - || ॥అమ్మ॥

ద ద దా ద ని సా || స ని ద ని ద మ ప మ గ ||
కొ ల్లు న న - - || వీ - - - - - - న త డు ||

స ని సా గా మా || గ మ పా ప మ గా సా ||
గు - ట్టు న ను || న్న - ది యా - - తె ||

ధ ని సా స ని ధ ని స || గ స గా మా ||
తె - ల్ల వా - - రు దా || - క మా ట ||

మ ని ద ని స ని ద మ || పా - - - - || స గ మ ద దా || ద మ ద ని సా స ||
ది ద్ద నె - - - ప - || ట్టి - - - - || ప ల్లె ద - మా || - - త ని వం క ||

ని స గ మ ప మ గా || ప మ గ మ గా సా ||
ఘం త ము - - - లీ || చె - లి - వం క ||

గ మ గ స నిస నిదని || సా స ని సా స స ||
యి - - ల్లి దె - - - - - || యి ద్ద - రూ స రె ||

ద ని సా - ని ద ని సా - ని || ద ని ద మ పా - - || స గ మా పా మ
ఘే - - - - మం - - - ద || మే - - - - - - || అ - మ్మ వా ర

అవతారిక :

ఈ పదమునందలి నాయిక స్వీయ ప్రేమోత్కంఠిత, ఈమె నాథునియెడ తనకు గల మక్కువను ఆతని సన్నిధియందు 'నా వలపు దెలిసి నన్ను నీ వేలుకొనవలెనే గాని పిలిపించుకొనుట నా వశమా! నీవు పెద్దదేవుడవు గదా, నా తలపులు దెలిసి నీవు చనవుగా మాటలాడవలెనే గాని నాచే పలికింపనేర్తువా. నీ పంతములు నాకు తెలుసును గదా! ఉన్నతుడవైన నీవు నా వోడబాటు నెఱిగి యేలుకొనవలె గాని నిన్నడుగుటకు నే నెంతటిదానను. నీకు సేవలు చేయునపుడు నాయందనుగ్రహము గలిగి సేసలువెట్టితివి. దేవుడవైన నీకు వావులు చెప్పుకొనగలిగినంతటి దాననా! శ్రీ వేంకటేశ్వరుడా, నీవు నన్ను చేపట్టి పెండ్లాడితివి. నా యంతరము నే నెఱుగుదును నీతో పంతములాడుటకు చాలుదునా' అని అమ్మవారగు అలమేలుమంగాదేవి శ్రీ వేంకటేశ్వరునకు విన్నవించుకొనుచున్నది.

రాగ లక్షణము :

అతి ప్రాచీనమయిన ఆనందభైరవి రాగమున కాలక్రమమున కొన్ని మార్పులు వచ్చియుండవచ్చునని తోచుచున్నది. క్షేత్రజ్ఞుని పదములయందు సందర్భానుసారముగా రెండు గాంధారములు, రెండు ధైవతములు, రెండు నిషాదములు పలుకుచున్నవి వెంకటమఖి సంప్రదాయమున శుద్ధధైవతము, సాధారణ గాంధారము, కైశికినిషాదము మాత్రమే పలుకుచున్నట్లు చెప్పబడినను 'సంగీత సాంప్రదాయ ప్రదర్శిని' గ్రంథకర్త సుబ్బరామ దీక్షితులవారు అచ్చటచ్చట పంచశ్రుతి ధైవత ప్రయోగము కలదని వ్రాసినారు. క్షేత్రజ్ఞుని పదములలో గల అంతర గాంధార కాకలినిషాద ప్రయోగములను పరిహరించి పాడిచూచినచో భావశూన్యముగా, ఆనందభైరవి రాగము కనబడుచున్నది. గనుక నా పాఠమును యథాతథముగానే పొందుపరచియున్నాను. 'మ గ గ రి గా మ ప మా' అనునప్పుడు అంతర గాంధారమును, 'పా ద ప' అనునప్పుడు శుద్ధధైవతమును, 'స ని ని ద నీ స రి' అనునప్పుడు కాకలినిషాదమును, పలుకుట మా పద్ధతి. 'ప ద ని ద ని సా' అనునది విశేషప్రయోగము ఈ రాగమును ఇప్పటి వాడుకలో గల 20వ మేళమగు నటభైరవి జన్యముగా చెప్పుకొనవలెను. 'ప ని సా' అను ప్రయోగము కూడ తరచుగా కనబడుచున్నది.

ద్రావిడ భైరవి యని అయ్యవారి కాలమునందు వాడుకలో నుండిన ఒక రాగమునకు యిప్పుడు ఎచ్చటను ఆరోహణావరోహణములు గాని, ఇతర లక్షణములు గాని కానవచ్చుట లేదు. కనుక యిది ఆనందభైరవి కానవచ్చునేమో నని భావించి అందమగు యీ రాగములోని కొన్ని పదములు ఆనందభైరవి యందు స్వరపరచుట జరిగినది.

అరోహణ ; స గ రి గ మ ప ని ప సా

ఆనందభైరవి (ద్రావిడభైరవి) – రూపకం

యేడకేడ నాగుణ మెఱగని వాడవా
యీడువెట్టుకొనే నంటే నెంతదాన నేను ! ||పల్లవి||

వలపెఱిగి నీవేవచ్చి నన్నేలఁట గాక
పిలిపించగల నా పెన దొరవు
తలప దెలిసి మాట తగ నీ వాడుట గాక
పలికించ నోపుదునా పంతగాడవూ ! ||యేడ||

వొడబాటు దలచుక వొగి నన్నేలుదుగాక
వొడి వట్టవచ్చునా వున్నతుడవు
బడలిక జూచి నీవే పైకొని కూడుదుగాక
అడుగదగవా కౌగి లప్పుడె నిన్నును ! ||యేడ||

సేయసేయగా జూచి సేసలు వెట్టేవుగాక
వావి చెప్పుకో వసమా దేవుడవూ
శ్రీ వేంకటేశ నీవే చేకొని పెండ్లాడితివి
భావించ నాకు దరమా పంతగాడవు ! ||యేడ||

శృం : 18–191

ప. ప ని సా సా ఠీ స ని ద పా ॥ మా పా ని ప మా ప మ గ రి గ రి ॥
1. యే - డ కే - - - - - డ ॥ నా - - - - - - - - - గు ణ ॥

స ని సా మ గ రీ గా ॥ మ గ గ ప మ ప పా ॥
మె - ఱ గ - ని వా ॥ - - డ - వా - - ॥

2 ప ని సా స రి గ రి ని స రి స ని ద పా ॥ ప ద ని ప ని ప మ రి గ రి ॥
యే - డ కే - - - - - - - - - - డ ॥ నా - - - - - - - - - గు ణ ॥

స ని సా మ గ రీ గా ॥ మ గ గ ప మ ప పా ॥
మె - ఱ గ - ని వా ॥ - - డ - వా - - ॥

స గ మా పా ని ప మ ప ॥ మ గ గ రి గా మా ॥
యీ - డు వె - - ట్టు కొ ॥ నే - - - నం టే ॥

గ మ పా ని ప మా ప మ గ రి సా ॥ సా - - గ రి గ మ ॥
నెం - త - - దా - - - - - న ॥ నే - - ను - - - ॥ ॥యేడ॥

చ. స గ రీ స స సా ॥ సా రి స ని సా - - ॥
వ - ల పె రి గి ॥ నీ - - - వే - - ॥

ధ ని సా సా మా - ప ॥ మ గ రీ గా మా ॥
వ - చ్చి న న్నే - - ॥ లు - ట గా క ॥

ప స స స ని ద పా ॥ పా ని ప ప మ గ రి గ మ ॥
పి లి పిం - - - చ ॥ గ ల - నా - - - పె ను ॥

ప ప మ మ గ రీ రి గా రి ॥ సా - - - - ॥
ద్వా ర - వు - - - - - ॥ - - - - - ॥

ప ప పా ని ప మ ప ప ॥ పా స ని సా సా ॥
త ల ప - - - దె లి ॥ సి - - మా ట ॥

ని స మా ప మ గ రి గా ॥ ప మ గ రి రి గ రి స సా ॥
త గ నీ - - - - వా ॥ డు - ట - గా - - - క ॥

పా ప ని స రి సా ॥ స ని ని ద ని ని సా ॥
ప లి - కిం - చ ॥ నో - - - పు దు నా ॥

ప స ని ద పా ని ప మా ॥ ప మ గ రి స ని స గ రి గ మ ॥
పం - త - గా - - - ॥ డ - - - - వు - - - - - ॥ ॥యేడ॥

అవతారిక :

ఈ పదమునందలి నాయిక ప్రేమోత్కంఠిత, మధ్య, స్వీయ. ఉత్తమనాయిక యగు యీమె నాథుని కడకు దూతికనుబంప నెంచినది. "ఆతడే గతియని నమ్మి తన దయనే కోరుచున్నానని చెప్పుము. ఆతనికి దగ్గరిదానను. మానవతిని, నాకు పతియగు వానిని ఎంతో సన్మానముతో ఎంచెడిదానను. ఇదియే నా విన్నపములని చెప్పుము. ఆతనిని మోహించి అనుక్షణము మ్రొక్కులిడుచున్నదానను. తన రూపును చింతించుచు చెక్కిట చేయిడుకొని యున్నదానను. ఎదురుచూచుటయందు నా యోరిమిని నేనే పరీక్షించుకొనుచున్నాను. అంతులేని ఆశతో ఆతనినే నమ్మియున్నదాన. వేయేల! యెడమాటలనెన్ని యాడించగలను? అని దూతికకు చెప్పుచుండగా స్వామియగు శ్రీ వేంకటనాథుడే స్వయముగా వచ్చి తన నాయికయగు అలమేలుమంగాదేవికి స్వాధీనుడై యానందింపజేసెనని అయ్యవారు చెప్పుచున్నారు.

ఆనందభైరవి (ద్రావిడభైరవి) — త్రిపుట

యెడమాట లాడించే నెందాకాను
వుడివోని మచ్చికతో నున్నదాన ననవే! ॥పల్లవి॥

తానేగతి యనేదాన దయ గోరుకున్నదాన
వీనుల దనకతలే వింటా నున్నదాన
మానరాని పొందుదాన మానాపతి దానను
నానావిధముల విన్నపమిదే యనవే! ॥యెడ॥

మొక్కుతానే వున్నదాన మోహించి యున్నదాన
చెక్కుచేత దన రూపు చింతించేదాన
యిక్కువనే వున్నదాన యెదురు చూచేదానను
మిక్కిల యాసతోడ నమ్మి యున్నదాన ననవే! ॥యెడ॥

తగుల మిగులదాన తమకించి యున్నదాన
మగటిమితో దన మన్నన దాన
బిగినింతలో దావచ్చి శ్రీ వేంకటేశుడు గూడె
జగములో దనకునే జనవరి ననవే! ॥యెడ॥

శ్రృం : 18–245

ప. - ని స స గ రీ సా ॥ ని స మ గ రీ గా మా ॥
- యె డ మా - - ట ॥ లా - - - - డిం చే ॥

1. మా ప గ మా ని ప ప మ గ రి ॥ రి గ రీ - సా సా ॥
- నెం - దా - - - - కా - ॥ ను - - - - - ॥

2. మా ప స స స ని ద ద ని ద ప ॥ పా ప మ గ రి గా ప మ గ రి సా ॥
- నెం - దా - - - - - క - ॥ ను - - - - - - - - - - - ॥

3. మా ప ని స రీ స స స ని ద ॥ పా ప మ గ రి గా ప మ గ రి సా ॥
- నెం - దా - - - - - క - ॥ ను - - - - - - - - - - - ॥

- - ప ప ప మ గ రి సా ॥ ప సా స ని ద ని సా ॥
- - వు డి వో - - - ని ॥ మ చ్చి క - - - తో ॥

- - ప పా ద ని ద ని సా ॥ పా ని ప మా ప మ గ రి ప మ గ రి సా ॥
- - ను న్న - - - - - ॥ దా - - - - - న - న - న - వే ॥యెడ॥

చ. - - ప ద ని ద ని ప ప ప ॥ ప ని ప మ ప మ మ గ రి గ మా ॥
- - తా - నె - - - గ తి ॥ య - - నే - - దా - - - న ॥

మా ప స ని ద నీ పా ॥ ప ని ప మ మా మ గ రి గ మా ॥
- ద య గో - - రు ॥ కు - - న్న - దా - - - న ॥

- - గ మ పా ని ప ప మ గ రి ॥ ని స మ గ రీ గా మా ॥
- - వీ ను ల - - ద - న - ॥ క - - - - లే - ॥

గ రి గ మ పా ని ప ప మ గ రి ॥ ని స మ గ రీ రి గ రీ సా ॥
- - విం - టా - - ను - - - ॥ న్న - - - - దా - - న ॥

సా మ ప సా సా ꠰ రి సీ ని ॥ స మ గ రి గ రి స ని ద ని సా ॥
- మా న రా ని - - - ॥ పొం - దు - - - దా న - - న ॥

సాం ప ని స రి సా ॥ స ని ని ద ని సా - - ॥
- మా నా ప - తి ॥ దా - - - న ను - - ॥

పా ప సా స స ॥ సా - ని రి స ని ద పా పా ॥
- నా నా వి ధ ॥ ము - - ల - - - వి న్న ॥

పా ద ని ద ని సా పా పా ॥ పా ని ప మా ప మ గ రి ప మ గ రి సా ॥
ప - - - - - మి దే ॥ య - - న - - - - వే - - - - ॥యెడ॥

అవతారిక :

ఈ పదము నందలి నాయిక స్వీయ, ప్రేమోత్కంఠిత, మధ్య. ఈమె తన నాథుని మక్కువకులలితముగా చిత్రించుచున్నది. "మన తొలినాటి కలయికలను తలచుకొనుచూ నీ రాకకై ఎదురు చూచుటయే మనసున కెంతయో యానందమును యిచ్చుచున్నది. నిన్ను చూచినప్పుడు నాయందలి తమకము వశము తప్పుచున్నది. మనసున నిన్ను తలచునప్పుడు మహదానందమగుచున్నది. తనువులు కలసినప్పుడు పరవశమై నా మనసు మఱపులను పెంచుచున్నది. నా ప్రియమైన దూతికలు నీ కడ కరుదెంచి యప్పటి నీ విషయములను తిరిగివచ్చి చెప్పునప్పుడు గలిగెడి యానందము వర్ణనాతీతము. ఓ శ్రీ వేంకటేశ్వరా! నీకు ప్రియమైన అలమేల్మంగను. నా యందు యిట్టి వలపులను ఎట్లు కలిగించితివో! ఏమియు నెఱుగనిదానను సుమా నేను. ఇప్పుడు నా ప్రియము పట్టరానిదై యున్నది" అని శ్రీ వేంకటేశ్వరునికి చెప్పుకొనుచున్నది.

ఆనందభైరవి (ద్రావిడభైరవి) — త్రిపుట

ఎట్టు వలపించితివి యేమీ నెఱుగని నన్ను
పట్టరాదు ప్రాయమిది పైపై నున్నదిరా! ॥పల్లవి॥

వినుకలి విరహమే వేడుక తోచెగాని
కనుగొంటే దమకము కడుబెట్టురా
మనసున దలచితే మంచిదయి వుండీగాని
తనువు గాగిలించితే తతిగొని మఱపు! ॥ఎట్టు॥

తెమ్మలై తొంటికూటమి దిష్టమై వుండీగాని
కమ్మిమీదటి కోరిక గాసిబెట్టీరా
చిమ్ముచు నీ కెదురు చూచినదే యింపాయగాని
కమ్మర నంటితే గోరు కడువాడిరా! ॥ఎట్టు॥

మంచి దూతికలయెడ మాటలే చవాయగాని
కంచము పొత్తిచ్చితేనే కళదాకెరా
అంచల శ్రీ వేంకటేశ అలమేలు మంగనేను
యెంచి కూడితివి యిన్ని నియ్యకోలే యికను! ॥ఎట్టు॥

ప. - - స గ రి గ మ || పా ని ప ప మ గ రి రి స ||
- - ఎ ట్టు - వ ల || పిం - - చి - తి - వి - ||

సా ని స గ రి సా స స || స ని ని ధ ని సా సా ||
- యే - మీ - - - నె ఱ || గ - ని - - - న న్ను ||

సా స గ రి గ మ || ప పా పా ని ప ప మ వ మ ||
- ప ట్ట - రా - || దు ప్రా య - - మి - - - ||

పా ప ని సా రి స ని ద పా || మ మా ప మ గ రి గా ప మ గ రి ||
ది పై - పై - - - - - ను || - న్న - - ది - రా - - - - - ||

రి స స గ రి గ మ ||
- - ఎ ట్టు - వ ల ||

చ. - - ప ప పా పా || ప ద ని ద ని ప ని ప ప మ మ గ గా ||
- - వి ను క లి || వి - ర - - - హా - - - మీ - ||

మా రి గ మా పా ని ప || ప మ గ రి గా ప మ గ రి రి గ రి ||
- వే - డు క - - || లై - - - తో చె - - - గా - - ||

సా స ని ని ధ ని సా || స మా ప మ గ రి గా మా ||
ని క ను గొం - - చే || త మ - - - - క ము ||

మ గ రి గ మ పా ప గ మా || పా - - - - - ||
- - - - క డు బె - - ట్టు || రా - - - - - ||

- - ప ప పా ని ప ప మ ప మ || ప సా సా రి స ని సా ||
- - మ న సు - - న - - - || ద ల చు - - - చే ||

సా ని స గ రి గా || ప మ గ రి గ రి సా సా ||
- మం - చి - దై || వుం - - - డీ - గా ని ||

- - స స స ప ప ని స రి || స సా స ని ని ద ద ని ద ప ||
- - త ను వు - గా - - - || గి లిం చి - - - తే - - - ||

పా ప స ని ద ని ప ని ప ప మ || గ మ పా ని ప మా ప మ మ గ రి రి గ రి స ||
- త తి గొ - - - నీ - - - || మ - - - - అ - - పు - - - - - - ||

సా స గ రి గ మ ||
- ఎ ట్టు - వ ల ||

అవతారిక :

ఇందు గల ఉపమానములన్నియు అతి సులభముగా తెలుసుకొనుటకు తగిన పదములను అన్నమయ్యవారు ప్రయోగించినారు. పోలికలు గమనించినచో మనము వ్యామోహపడు విషయముల విలువలు యెంతటివో తెలియనగును. 'కంచువంటిది మనసు' అనుటలో వారి చాతుర్యము తెలియుచున్నది. విరిగినచో అతుకుబెట్టుట అసాధ్యము. మంచువలె కరగి మాయమగు రతిభావమును అట్టిదే. పామరపు భోగములు ఆపదలవంటివి గాక వేరేమి యగును ? తిరువేంకటేశ్వరుని సేవించుట నిజమగు సౌఖ్యములకు గనివంటిది అని అయ్యవారనుచున్నారు.

రాగ లక్షణము :

శ్రీరాగము పూర్వ ప్రసిద్ధములగు ఘన రాగములలో నొకటి. దీనిని వెంకటమఖి సంప్రదాయమున 22వ మేళముగా చెప్పుచున్నారు. ఇప్పటి 22వ మేళమగు ఖరహరప్రియ జన్యముగా దీనిని చెప్పుకొనవలసియున్నది. 'ప ద నీ' అను ప్రయోగము అక్కడక్కడ వచ్చునని పూర్వాచార్యుల మతము.

శ్రీ — త్రిపుట

ఏమిగల దిందు నెంత గాలంబైన
పామరపు భోగ మాపదవంటి దరయ ॥పల్లవి॥

కొండవంటిది యాస గోడ వంటిది తగులు
బెండువంటిది లోని పెద్దతనము
పుండు వంటిది మేను పోలించినను మేడి
పండు వంటిది సరస భావమింతయును ! ॥ఏమి॥

కంచువంటిది మనసు కలిమి గల దింతయును
మంచువంటిది రతి భ్రమత వంటిది
మించువంటిది రూపు మేలింతయును ముట్టు
పెంచువంటిది దీని ప్రియమేమి బ్రాతి ! ॥ఏమి॥

ఆక వంటిదిజన్మ మడవి వంటిది చింత
పాకువంటిది కర్మ బంధమెల్ల
యేకటను దిరువేంకటేశు దలచిన కోర్కి
కాక సౌఖ్యములున్న గని వంటి దరయ ! ॥ఏమి॥

అ : 11(3)—46

ప. - - రి మ | పా పా || ప నీ | పా పా ||
- - ఏ - | మి గ || ల - | దిం దు ||

- - రి మ | పా ప మ || రి గా | రీ సా ||
- - ఎం - | త కా - || లం - | బై న ||

- - ధ̣ ని̣ | స రి రీ || రి గ రి | రి స సా ||
- - పా - | మ ర పు || భో - - | గ - మా ||

రి మా | మా ప ని పా || ప ప మ | పా - - ||
ప ద | వం టి - - || ద ర - | య - - ||

చ: - - ప ని | సా రీ || రి̇ రీ | రీ రీ ||
- - కొం - | డ వం || టి దీ | యా స ||

- - ని స | రీ రి̇ మ || రి̇ రి̇ గ | రి̇ రి̇ సా ||
- - గో - | డ వం - || టి ది - | త గు ఖ ||

- - ప గ | రీ స ని || స ని రీ | స ని పా ప మ ||
- - బెం - | డు వం - || టి - ది | లో - - ని - ||

- - ప ప | నీ స ని || సా - | - - - - ||
- - పె - | ద్ద త న || ము - | - - - - ||

- - ప గ | రీ సా || స నీ | ని ప నీ ||
- - పుం - | డు వం || టి ది | మే - ను ||

- - ప ని | సా నీ || ప ప ని | పా మా ||
- - పో - | లిం చి || న ను - | మే డి ||

- - రి | మా మా || ప ని ని | ప ప మా ||
- - పం | డు వం || టి ది - | స ర ప ||

రీ గ | రీ సా || రి రి ని | సా - - ||
భా - | వ మిం || త యు - | ను - - || ||ఏమి||

అవతారిక :

ఈ పదమునందు విరహోత్కంఠితయగు నాయికను అయ్యవారు అతి మనోజ్ఞముగా చిత్రించియున్నారు. ఇందలి వర్ణనలు అతి మనోజ్ఞములై అయ్యవారు చెప్పుచున్న దృశ్యమును అట్లే కన్నులముందు నిలుపుచున్నవా యనునట్లున్నవి. ఈమె రాత్రియంతయు నాధుని రాకకై ఎదురు చూచినది. కనుకనే తన చెలితో 'ఉదయాద్రి తెలుపాయె, వుడురాజు కోలు వీడె, రాత్రి యంతయు నవ్వల ఎవ్వతె పసల కలరున్నవాడో గదవే! వేడియైన నాయురముపై ముత్యాల సరములు చల్లినాయె గదవే! శుక పికముల రొదలు తుమ్మెదగముల తరుముటలు మొదలాయె, నా కన్నులు మూతలు పడుచున్నవి. అడుగో పన్నీటి జలకములాడి, పచ్చ కప్పురము వొడలిపైనలదుకొని, కొప్పున విరులు దురిమి శ్రీ వేంకటేశ్వరుడు వేంచేయుచున్నాడు. ఇంక నా కన్నులు, మనసు చల్లబడగలవు గదె' అని చెప్పుకొనుచున్నది.

పున్నమి చంద్రుడు పశ్చిమ దిశ యందును, ఉదయభానుడు తూర్పు దిశ యందును కానవచ్చుచుండగా అయ్యవారు వెంకటాద్రి యందు ఎచటనో తాను విరహోత్కంఠిత నాయికయై దర్శించిన దృశ్యమే యీ సంకీర్తనమునందు కావచ్చును. చంద్రుడు, నక్షత్రములు, శుక పికములు, తుమ్మెదగములు, ముకుళించుచున్న కలువలు, వికసించుచున్న వెన్నెల, వేసంగి మొగ్గలు యివి యన్నియు వెంకటాద్రి యందలి వైభవములు అయ్యవారికి కవితా వస్తువులు. శ్రీ వేంకటేశ్వరునికి సమర్పితములైన కైంకర్యములును దర్శించగలవారికి అన్నమయ్య కవితా సౌందర్యము దివ్యమైనది. దానిరుచి, మధుర మధురము!

శ్రీ – ఝంపె

ఉదయాద్రి తెలుపాయె నుడు రాజు కోలు వీడె
అద నెఱిగి రాడాయె నమ్మ నా విభుడు ! ॥పల్లవి॥

చన్నులపై ముత్యాల సరులెల్ల జల్లనాయె
కన్నులకు గప్పొదవె గాంత నా కిపుడు
కన్నె కలువల జాతి కనుమోడ్చినది మీద
వెన్నెల వేసంగి మొగ్గ వికసించె గదవె ! ॥ఉద॥

పువ్వుల లోపలి కురులు బుగులు కొనగా నెఱసె
దవ్వుల దుమ్మెదగములు తరమి డాయగను
రవ్వసేయ శుక పికము రాయడి కోర్వగ రాదు
అవ్వలనెవ్వతె పసల కలరున్నవాడో ! ||ఉద||

పన్నీట జలక మార్చి పచ్చకప్రము మెత్తి
చెన్ను గంగొప్పున విరులు చెరువందురిమి
ఎన్నంగల తిరువేంకటేశుం డిదె ననుంగూడె
కన్నుల మనసునుం దనియం గరుణించెం గదవే ! ||ఉద||

శ్రృం : 4–147

ప. - రి మ పా ప || ని ని ప మ పా ప ||
- ఉ ద యా ద్రి || తె - లు - పా యె ||

- ప ని స రి గా రి || సా స ని సా స ||
- ను డు రా - - జు || కొ లు - వీ డె ||

1. - ప గ రి స స || స ని ని రి స ని పా ప మ ||
- అ ద నె ఱి గి || రా - - - డా - - యె - ||

పా ద ని ప || స ని ప మ రి గ రి ||
న మ్మా - - || నా - - - - వి భు డు ||

2. స ప గ రి స స || స ని ఢా నీ స || రి గ గ రి సా - || స ని ప మ రి గ రి || స
అ ధ - నె ఱి గి || రా - - డా యె || న - - - మ్మా - || నా - - - వి భుడు || -

||ఉద||

చ. - రి మా ప || ని ని ప మ రి గ రి || - స రీ గ రి సా || స ని ఫా నీ స ||
- ప న్ని ట || జ ల క - మా - ర్చి || - ప చ్చ - - క || ప్ర - ము మె త్తి ||

- ఫ ని స రీ || గ రి రీ రి సా || - రి గ రి స రి మ || పా స ని ప మ పా ||
- చె - న్ను గం || గో - - ప్పు న || - వి రు లు - చె రు || వం దు - రి - మి ||

- ప ని ః రి రి || రి రి రీ రి || స రి గా రి స స || స ని పా నీ స ||
- ఎ - న్నం గ ల || తి రు వేం క || ఛే - - ళుం డి దె || న - నుం గూ డె ||

- ప గ రి సా || స ని పా ని సా || ప ని స రి గ రి స ని పా ||
- క - న్ను లు || మ - న సు నుం || ద - ని - యం గ - - రు ||

ప మ రీ గ రి స || - రి మ పా ప ||
ణిం - చెం గ ద వే || - ఉ ద యా ద్రి ||

అవతారిక :

ఇందు జీవి రకరకములగు వేరు వేరు వర్ణములు, పొడవు, పొట్టి, సన్నము, లావు పరిమాణములు గలిగి వేర్వేరు విధములుగా వస్త్రములను కప్పుకొని సంచరించుచున్నదేగాని శ్రీ వేంకటేశ్వరుని ధ్యానించి తరించుటకు ప్రయత్నించక కర్మమును చేనుగా పుణ్యపాపములను జల్లుకొని ఫలమును అనుభవించుచు కామక్రోధము లనుచుట్టములకు దాస్యము చేయుచు తిరుగుటయందు గల బాధలను పోగొట్టుకొను తెలివిలేనిదై యున్నదని అన్నమయ్యావారు చెప్పుచున్నారు

శ్రీ — ఆది

ఎవ్వరి దలపడు ఎవ్వరి నొల్లడు
నవ్వుల తెరువులె నడచీ బ్రాణి ! ॥పల్లవి॥

కలుషము బుణ్యము కర్మపుజేనను
వెలయగ జీవుడు విత్తుచును
కలిగిన సుఖదుఃఖములను గాదెల
కొలుచులు నించుక కుడిచీ బ్రాణి ! ॥ఎవ్వరి॥

చెడని ప్రపంచము శెశెదిదిలో ?
నిడుపు గురుచలుగ నేసినది
వడి దేహములను వన్నెల వన్నెల
గడనల చీరలె కట్టీ బ్రాణి ! ॥ఎవ్వరి॥

కూరిమి గామ క్రోధాదులు మతి
చూరల గొనియెడి చుట్టములే
గారవముల వేంకటపతి గొలువక
చేరి కాపురము నేసీ బ్రాణి ! ॥ఎవ్వరి॥

ప. రీ మ మ ప ప ప మ | రి మ ప మ | మ రి గ రి ||
ఎ వ్వ రి త ల ప డు | ఎ - వ్వ రి | నో - ల్ల డు ||

ని̣ స రి గ రి రి స స | స ని̣ ని̣ ధ̣ | నీ̣ సా ||
న - వ్వు ల తె రు వు ల | న డ చీ - | ప్రా ణి || ॥ఎవ్వరి॥

2. రీ మ మ ప ని స̇ ని ప ప | మ ప ని ప ప మ రీ | గ రి రి స ||
ఎ వ్వ రి త - ల - ప డు | ఎ - - - వ్వ - రి | నో - ల్ల డు ||

ని̣ స రి గ రి రి స స | స ని̣ ని̣ ధ̣ | నీ̣ సా ||
న - వ్వు ల తె రు వు ల | న డ చీ - | ప్రా ణి || ॥ఎవ్వరి॥

చ. మ మ ప ప ని ని ప ప | మ మ ప ప | ని ని ప మ ||
క లు ష ము పు - ణ్యా ము | క - ర్మ పు | చే - న ను ||

రి మ ప ని ప మ రి గ రి స | రి రి మ మ | పా - - ||
వె ల య - గ - జీ - వు డు | వి - త్తు చు | ను - - ||

ప ని సా రి̇ గ̇ రి̇ రి̇ స̇ స̇ | ని ని స̇ ని | ని ప ప మ ||
క - లి గి న సు ఖ దుః - | ఖ ము ల ను | గా - దె ల ||

ప ప రి̇ స̇ స̇ ని ప మ | ప మ రి గ | రి రి స స ||
కొ లు చు క నిం - చు క | కు డి చీ - | ప్రా - ణీ - || ॥ఎవ్వరి॥

అవతారిక :

"నీవు రసికుడవు. రచనలు చేయ నేర్చినవాడవు. నీకు ఉపమానములు చెప్పెడి యంతటివారమా! మా చెలి సోయగములు వర్ణించుటకు అర్హత కలవారమా! చిలుక పలుకులు, కోవిలపాటలు, జక్కవల బిగువులు, తుమ్మెదల గుంపులు, హంసల నడకలు, చాతకముల సొగసులు, ఇవి యన్నియు మా చెలియందు నిండియున్నవి. ఓ తిరువేంకటేశ్వరా ! ఈ పరివారముతో ఆమె నీపైకి యుద్ధమునకు వచ్చునని భయపడకుము" అని చెలులు తమ నెచ్చెలి సౌందర్యమును స్వామికి వర్ణించి చెప్పుచున్నారు.

శ్రీ – ఆది

రచనల నిన్నిట రసికుడవు
యిచట విన్నపంబిదె సేసెదను ! ॥పల్లవి॥

పలుకుల చిలుకల పాట కోవిలల
పిలుచులుగా చెలి పెంచెనదే
[illegible]గకుమీ నీ వందుకు రమణుడ
క[illegible] సహాజ[illegible] యిది కసరులు గావు ! ॥రచన॥

చనుజక్కవలను సతి నెరుల యలుల
ఘనముగ మూకలు గట్టించె
మొనలు చూపె మోపు గట్టెనని
ననిచి వేసరకు నాథుడవు ! ॥రచన॥

నడపుల హంసల నయన చాతకముల
పడతి శ్రీ వేంకటపతి పొదిగె
నిడువుల గూడుచు నిన్ను సోకించెనని
జడియకుమీ నీ చనవులె మెరసి ! ॥రచన॥

శ్లోం : 14–7

ప. ప ప గ రి సా ని ప | మ ప ని ని | సా - - ||
రచనల నిన్నిట | రసికుడ | వు - - ||

ప ని స స ని ప ప మ | ప ని ప మ | రి గ రి స ||
యి చ ట వి - న్న వం - | బి దె సే - | సె ద - ను || ||రచన||

చ. రి మ మ మ ప ని ప మ | రి మ ప ని ప మ రి | గ రి రి స ||
ప లు కు ల చి లు క ల | పా - - - ట - కో | - వి ల ల ||

స ని ఫ ఫ ని స స రి గా రి స | రి మ ప మ | పా - - ||
పి - లు చు - లు గా - - చె లి | పెం - చె న | దే - - ||

మ ప ని ని సా రి స ని | స రి గ రి స | రి ని స స ||
అ లు గ కు మీ నీ - - | వం - - దు కు | ర మ ణు డ ||

ప స ని ప ప ని మ ప | రి మ ప ని ప మ రీ | గ రి సా ||
క ల స హా జ మె యి ది | క - స - రు - లు | గా - వు || ||రచన||

అవతారిక :

ఇందు మహారౌద్రము భయంకరమునగు నరసింహస్వామి రూపమును వర్ణించుచు, సౌందర్యమంతయు రూపుగా నిలచినదా యనుసట్లున్న అమ్మవారిని ఆ స్వామి సన్నిధిని నిలిపి, యిరువురకును వేరు వేరు సామ్యములున్నను, విడ్డూరముగా నున్నవారి పొత్తును మహాభక్తు లగు అన్నమయ్య చూచి, రాక్షస సంహారము చేసి అట్లే వచ్చిన నీ భయంకర రూపమును, అప్పటి నీ యట్టహాసమును గని నా తల్లి బెదరినదో యేమో! లేక ఆమె మనసు నొప్పించు పలుకులేవైన నీ వాడితివో యేమోనని నృసింహుడగు వేంకటనాథుని అవతారమును కొని యాడుచున్నారు. ఈ రచనను మధ్యమకాలమున పాడిన అందముగా నుండును.

శ్రీ – ఆది

వెరపు దెలుపు నీ వేగిరమే నీ
వెఱిగియు నెఱుగక యే మంటివో ! ॥పల్లవి॥

గోరపు రుధిరము గురియు గోళ్ళ నీ
తోరమైన యా తొడ మీద
గోరంటగోళ్ల కోమలి నిలువగ
ఈ రసమందక యేమంటివో ! ॥వెరపు॥

నెత్తురు బెదవుల నీ మొక మలరగ
బిత్తరి పీడెపు బెదవులతో
మత్తకరి గమన మాటలాడగా
ఎత్తిన మదమున నేమంటివో ! ॥వెరపు॥

ఆనన రౌద్రము నట్టహాసమున
పూనిన నిను గని బొమ ముడితో
తే నగవుల నదలించెడి సిరితో
హీనాధికముల నేమంటివో ! ॥వెరపు॥

పెద పెద యూర్పుల పేగుల జందెపు
టుదరముతో నీవుండుచును
చెదరిన పయ్యెద చెరగు జారుసతి
యెదురెదురను నీవేమంటి వో ! ॥వెరపు॥

చింపి నెరుల నీశిరసు నుడుచుకొని
కంపముడిగి వేంకటపతివై
లంపట మందుచు లక్ష్మి సతితో
ఇంపులు నెరపుచు నేమంటివో ! ॥వెరపు॥

అ : 11 (2)–2

ప. ప ప మ ప ప ని సా | ని స రి గ | రి రి సా ||
వె ర పు దె లు పు నీ | వే - గి ర | మే - నీ ||

ని ని స స ని ని ప మ | మ రి మా | - ని పా ||
వె టి గి యు నె అ గ క | ఏ - మం | - టి వో || ॥వెరపు॥

చ. మా ని ని ప ప ని ని | మ మ ప ని | ని ప ప మ ||
గో ర పు రు ధి ర ము | గు రి య గో | - ళ్ల నీ - ||

రి ప ప ప మ రి గ రి | రి స రి మ | పా - - ||
తో - ర మై - న యా - | తొ డ మీ - | ద - - ||

మా పా ని సా స | ని స రి గ | రి రి స స ||
గో రం ట గో ళ్ల | కో - మ లి | ని లు వ గ ||

ని ని స స ని ని ప ప | మ రి మా | - ని పా ||
యూ - ర స మం - ద క | నే - మం | - టి వో || ॥వెరపు॥

అవతారిక :

ఈ కీర్తనమునందు ఉదయాస్తమయయములు వుడుగక జరుగుచున్నట్లే, నిద్రలు మేల్కొనుటలు మొదలగు దినచర్యలు కూడ జరుగుచున్నవి. భూమిపై సస్యములు అనునిత్యము పుట్టుచున్నట్లే దేహికి రోగములు పుట్టుచున్నవి. జీవులకు త్రిప్పటలతో గూడిన పనిపాట్లకు ఎట్లు అంతులేదో అట్లే ఆశలు, కోరికలు వీటికి కూడ అంతు లేకున్నది. వెలుపలను, ఆత్మలోపలను వెలుగుచున్న శ్రీవేంకట విభుని శరణమును పొందిననే బ్రతుకులకు ఫలము, శాంతి, సుఖసంపదలు కలుగుచున్నవి. ఈ బ్రహ్మాండము నందంతటను గల జీవకోటి ఇది తెలుసుకొనుట యెన్నడో''- నని అయ్యవారు ఆర్తితో చెప్పుచున్నారు.

శ్రీ – ఆది

అది బ్రహ్మాండం బిది పిండాండం
బిదుటు జీవులము వున్నారమిదివో ! ॥పల్లవి॥

ఉదయాస్తమయము లొనరిన వలెనే
నిదురలు మేల్కను నియమములు
కదిసి త్రిసంధ్యా కాలంబులవలె
గుదిగొను దేహికి గుణత్రయములు ! ॥అది॥

పుడమి సస్యములు పొదలిన వలెనే
వొడలి రోగములున్నవివే
ఉడుగని వెలుపటి వుద్యోగమువలె
కొడిసాగెడి మితి కోరికలు ! ॥అది॥

వెలుపలగల శ్రీవేంకటవిభుడే
కల డాతుమలో ఘనుడితడే
చలమున నీతని శరణాగతియే
ఫలమును భాగ్యము బహుసంపదలు ! ॥అది॥

ప.   మ మ ప మ రి గ రి స | ని స ని ధ | ని ని సా ||
అ ది బ్ర - హ్మాం - డం - | బి ది పిం - | డాం - డం ||

ధ ని స రి స రి రి రి | మా పా | మ ని ప ని ||
బు దు టు జీ - వు ల ము | వు న్నా | ర మి ది వో || ||అది||

చ.   మ మ మా ప మ ప మ | రి మ ప మ | రి గ రి స ||
ఉ ద యా స్త మ య ము | లొా న రి న | వ లె నే - ||

ని ధ ని స రి గ రి స | రి మ ప ని | పా - - ||
ని దు ర లు మే - ల్కా ను | ని య మ ము | లు - - ||

మ మ ప ప ని ప నీ | ని స రి గ | రి రి స స ||
క ది సి త్రి సం - ధ్యా | కా - లం - | బు ల వ లె ||

ని ని స స ని ని ప ప | ని ప మ రి | గ రి సా ||
గు ది గొా ను దే - హి కి | గు ణ - త్ర | య ము లు || ||అది||

అవతారిక :

జీవులకు కోపమువచ్చి అణగిన వెనుకనే శాంతము కలుగుచున్నది. ఆహారము తినిన తరువాత రుచులయందు విముఖత, సురతాంతమునందు వైరాగ్యము, ధనమును వ్యయపరుప వలసినప్పుడు లోభత్వమును, వయసుమీరిన తరువాత వచ్చు విసుగు, సంసారమునందు బరువులు మోయుచున్నప్పుడు ఆశలు, పుట్టుచున్నవి. అన్నిటికి మూలమైన భగవంతుడగు శ్రీవేంకటేశ్వరుని యందు నమ్మిక కలిగియుండిన నాడు జీవుల కష్టములను భ్రమలను తొలగించి ఆతడే ఘన బ్రహ్మానందమగు ముక్తిని ప్రసాదించును గదా-యని అయ్యవారు చెప్పుచున్నారు.

రాగ లక్షణము :

కన్నడ గౌళ ప్రాచీనరాగము. ఇప్పటి వాడుక ప్రకారము 22 వ మేళమగు ఖరహరప్రియజన్యము. మేళకర్తల పుట్టు పూర్వోత్తరమునకు ముందే ప్రచారమునకు వచ్చియున్న రక్తి రాగములలో కన్నడ గౌళ యొకటి. మేళకర్తలు యేర్పడిన పిదప ఇట్టి రాగములకు జనక రాగములు నిర్ణయింపబడినట్లు తోచుచున్నది. ఇటీవలి వాగ్గేయకారులు కూడ యీరాగమునందు రచనలు చేసియున్నారు.

కన్నడగౌళ – రూపకం

అప్పటప్పటి వేళల నన్నియు వివేకించి
తప్పకుండా దైవమునే తలంచవోయి జీవుండా ! ॥పల్లవి॥

తక్కిన యాహారము తరువాతనే నిద్ర
వచ్చు సురతాంతమున వైరాగ్యము
గచ్చుల కర్మాంతమున గానవచ్చు నలుపెల్ల
మెచ్చుల సత్యము కొనమించివుండు ధర్మము ! ॥అప్పటప్పటి॥

పసిడి వెచ్చించు నాడే పట్టును లోభముల్లెల్ల
ముసలితనాన వచ్చు విసుగెల్లను
వెస సంసారపువేళనె యాసలు పుట్టు
పొసంగి యిట్టె జ్ఞానమును పొంతనుండు సుఖము ! ॥అప్పటప్పటి॥

కోపముదీరిన మీదకూడ వచ్చుశాంతము
చేపట్టి భక్తిగలిగి చేరు మోక్షము
యెప్రొద్దు శ్రీవేంకటేశు నెడయక శరణంటె
కాపాడి యతండె యిచ్చు ఘనబ్రహ్మానందము ! ॥అప్పటప్పటి

అ : 2-241

ప. స స పా మ గ ॥ రి గ మ గ మ గా ॥ సా రి గ మ ప మ ॥ గ సా రి గ
అ ప్ప ట ప్ప టి ॥ వే - ళ ల - - ॥ న న్ని యు - - వి ॥ వే - కిం -

రి గ మా పా ॥ ని ప ని ని సా ॥ ని ద ప మా గ ॥ రి గ మ గ గ సా
త ప్ప కుం డా ॥ దై - వ ము నే ॥ త లం చ వో యి ॥ జీ - - వు డా -
॥అప్పట॥

చ. ప ప పా మా ॥ గ స రి గ మా ॥ ని స రి గ మా ప మ ॥ గ స రి గ
కో ప ము తీ ॥ రి న మీ - ద ॥ కూ - డ వ చ్చు - - ॥ శాం - - త

స స సా ని ధ ॥ ని ధ ని ని సా ॥ సా రి గ మా పా ॥ ప ని స ని ద మ ప
చే ప ట్టి భ - ॥ క్తి క లి గి - ॥ చే రు - - మో ॥ - - - - - క్ష మ

ని ప ని ని సా ॥ ని స రి గ మా గ స ॥
యే - ప్రొ ద్దు శ్రీ ॥ వేం క టే - - - శు ॥

ని స రి గ మా గ స ॥ స ని ని ద ద ప ని సా ॥
నె డ య - క శ ర ॥ ణం - - - - - - టె ॥

ప ని స రి గా స ని ॥ స ని ద ప పా ॥
కా - పా - - డి య ॥ త డె యి - చ్చు ॥

ప ని స ని ని ద ద ప ప మ మ గ ॥ రి గ మా గ గ సా ॥
ఘ - న - బ్ర - - - హ్మా - - - ॥ నం - - - - ద ము ॥ ॥అప్పట

సతారిక :

ఈ పదమునందలి నాయిక విరహోత్కంఠిత, ముగ్ధ! ఈమె తన విరహతాపంబును
ఎలకును చెప్పుకొనజాలనంతటి బేల. ఈమె యవస్థలను చూచి "ఈమెకు విరహతాపంబు
దావాగ్నివలె నధికముగానున్నది. జారుచున్న స్వేదబిందువులు ముత్యపుహారములవలె బరువు
కే యున్నవి. మన కరపద్మములతో తుడిచి పుష్పబాణుని బాణములకు మనము మరికొంత
హాదము చేయుచున్నామేమో! ఈమెకు విభునితోడి యనుభవపు జ్ఞాపకములను కొంత తెలియ
ప్పిన నుల్లాసముగా నుండగలదో యేమో! నిట్టూర్పుల వేడిమిని చల్లార్చుటకు కలువపూవుల
డలను కట్టరమ్మా. ఈ మగువను మేల్కొల్పి వేదనను హెచ్చించుటకన్న మగతనిదురలో
ంచిననే మేలుగదా!" అని అలమేలు మంగాదేవికి పరిచర్యలు చేయుచు సఖులు తమలో తాము
ప్పుకొనుచున్నారు.

కన్నడ గౌళ – ఝంపె

మఱపైన నొకకొంత మాటు గాదా
తెలవ నూరక యేల తెలిపేరు సతులూ ! ॥పల్లవి॥

తరుణికిని విరహ సంతాపంబు దావాగ్ని
ధరియించ చెమటైన దండ గాదా
మరుని కార్ముక బాణమహిమ గడు నెఱిగించె
దుర దురన చేతులనె తుడిచేరు సతులు ! ॥మఱ॥

పొలతి కిపుడొక యింత పొద్దువోకలు సేయ
తలపోతయైన దరిదాపు గాదా
వెలలేని సోయగపు విభుని చల్లనిరూపు
వెలచ మాటలనే మరపించేరు సతులు ! ॥మఱ॥

అలివేణి మేని విరహాగ్ని లొయ్యన పూడ
నలరు నిట్టూర్పైన యాస గాదా
వలపెరిగి వేంకటేశ్వరుడు గరుణించెనిదె
కలువపూవుల బంతి గట్టేరు సతులు ! ॥మఱ॥

శృం : 4-171

ప. - ప ప పా ప మ । పా సఁ ని ని ద ద ప మా ॥
- మ అ పై - - । నొ క - కొం - - - త ॥

- రి గ మా గ మ గ గ । సా - - - ॥
- మా - టు గా - - - । దా - - - ॥

- ని ధ ఫా నీ । స స రి గ మ మ ॥
- తె అ వ నూ । ర క యే - - ల ॥

ప ని సఁ ని ని ద ద ప మ । గ మ గ గ సా - ॥
తె - లి - పే - - - రు । స - తు - లు - ॥ ॥మఅ॥

చ. - రి గ మ మ మ । గ మ ప మ గ స ॥
- త రు ణి కి ని । వి - ర హా సం - ॥

ని స రి గ మ గ స । ని ధ ఫా నీ స ॥
తా - - - పం - బు । దా - - వా గ్ని ॥

- రి గ మా మ । పా సఁ ని ని ద ద ప మ ॥
- ధ రి యిం చ । చె మ - లై - - - న ॥

రి గ మ ప మ గ స స । రి గ మా పా - ॥
దం - - - - - - డ । గా - - దా - ॥

- ని ద స మ ప ని । సఁ సఁ రిఁ గ మ గ సఁ ॥
- మ రు ని - కా - । ర్మ క బా - - - ణ ॥

ని స రి గ మ । గ గ సా స ॥
మ హి మ గ డు । నె ఱు గిం చె ॥

- రి గ మ ప మ గ సా । ని ద పా ని స స ॥
- దు ర దు - ర - న । జే - - తు ల నె ॥

స ని ని ద ద ప ప మ మ గ । రి గ మ గ గ సా ॥
తు - డి - చే - - - రు - । స - తు - లు - ॥ ॥మఱ॥

అవతారిక :

ఈ పదమునందలి నాయిక ఖండిత, స్వీయ! మానవతియగు ఈమె నాథుడగు శ్రీ వేంకటేశ్వరుని చేతలు తెలిసియు ఎంతో ఓరిమిని చూపుచు "స్వామీ! తమరు చేయుపనులు వారు, వీరు చెప్పుటలు వినుటగాక తమ చేతలను నేను మానుపగలనా! నా కన్నులతో చూచినవిఖైనను కాదని మిమ్మడుగగలనా! పచ్చిగా మీరు చేయుపనులు నచ్చినను నచ్చకున్నను మిమ్ము కనుబొమల జంకించగలనా! తమరు నావద్ద చూపు నయగారములకు నేనేమనుకొనినను మిమ్ములను మెచ్చకుండ నుండగలనా! తమరు దయతో నన్ను కౌగిలించి నప్పుడు ఆనందించుటగాక ఏమి చేయగలను?'' అని అలమేలు మంగాదేవి శ్రీ వేంకటేశ్వరునకు విన్నవించుకొనుచున్నది.

రాగ లక్షణము :

ఈ రాగము 22వ మేళమగు ఖరహరప్రియజన్యము. ని స గ మ పా । దా ప మ గ రి స ని అనునవి ఆరోహణావరోహణములు. స గ మ ప ని స । స ని ద ప మ గ రి స అను ఆరోహణావరోహణములతో అభేరియను రాగము వేరొకటికలదు. ఈ రాగస్వరముల యందలి కర్నాటక యానను మార్చి పాడినచో హిందుస్థానీ సంగీత పద్ధతి యందలి భీంప్లాసి యగుచున్నది.

కర్నాటక దేవగాంధారి — ఝంపె

అతి రాజసపు దొరవైన నిన్నును
సతమైన నేనిట్టె సాధించవచ్చునా! ॥పల్లవి॥

వెడగు నీ సుద్దులెల్ల వీనుల వినుటగాక
నొడిగి నిన్నవి నే మానుపవచ్చునా
కడగిన చేతలెల్ల కన్నుల జూచుటగాక
అడచి నీతో నౌ గా దనవచ్చునా! ॥అతి॥

పచ్చినీ గుణములకు పరిణామించుటగాక
కెచ్చురేగి బొమ్మల జంకించవచ్చునా
తచ్చిన నీ యెమ్మెలకు దలవంచు కొంటగాక
వొచ్చమని నిన్ను మెచ్చకుండ వచ్చునా! ॥అతి॥

దక్కిన నీ కాగిటను తనివి నొందుటగాక
చక్కని నిన్నునే గొసరవచ్చునా
అక్కున (శ్రీ)వేంకటేశ అలమేలు మంగనేను
యెక్కువ నీరతులివి యెంచవచ్చునా ! ॥అతి॥

శృం : 15–15

ప - గ రి సా రి స | ని ధ ఫా ని సా || - స గ రీ సా - ని | స గ మా - ||
- అ తి రా జ - | స - పు దొ ర || - వై - న ని - - | న్ను - ను - ||

- గ మ పా ప | ని ద ద ప మా మ || - గ మ పా మ | గ రి స నీ ||
- స త మై న | నే - - - ని ట్టై || - సా - దిం చ | వ - చ్చు నా || ॥అతి॥

చ. - మ మ మ మా | గ రి సా ని || - ని ఫ ని స స | గ గ మా మ ||
- వె డ గు నీ | సు ద్దు లె ల్ల || - వీ - ను ల వి | ను టె గా క ||

- గ రి స నీ | స గ మా - || - ప ని సా స ని నీ | ని ద ద ప ప మ పా ||
- నొ డ గి ని | న్న వి నే - || - మా - ను ప - - | వ - - - చ్చు - నా ||

- ప ని స గా | మా మ గ గ రి రీ సా ||
- క డ గి న | చే త - లె - - ల్లి ||

- స ని సా గ రి రి స | స ని రి స ని ద దా ప ||
- క న్ను ల జూ - - - | చు - ట - గా - - క ||

- ప ని సా ని స రీ | ని స గ రి రి స స ని ని ద ||
- అ డ చి నీ - - | తో - - - నౌ - - - - - ||

ప ని సా స ని ని ద ద ప | ప మ మ గ మా గ రి రి స ||

అవతారిక :

ఈ కీర్తనమునందు "వెలుగునకు తగినంతే చీకటి కనబడుచున్నది. దేహధారులకు ఔషధములకు తగినంత యపథ్యములే కనబడుచున్నవి. చాకిరిచేసెడి జీవుల చాకిరులకు వారి జీతములకుసరి. కర్మములు వాని యనుభవములు. పుట్టుటలు గిట్టుటలు యివి యన్నియు నొక దానికొకటి సరిగానే యున్నవి. ఈ మాయా మోహములన్నియు ఓ అచ్యుతుడా! నీ కల్పితములు, ఇవి యెట్లు మాన్పుకొనవచ్చును. ఇలవైకుంఠమగు వెంకటగిరియందు వెలసిన శ్రీ వేంకటేశ్వరా, నీ కృప గలిగిన మాకివియన్నియు నుండవుగదా!" అని అయ్యవారు శ్రీవేంకటరమణునితో ముచ్చటించుకొనుచున్నారు.

కర్ణాటక దేవగాంధారి – ఆది

మాయా మోహము మానదిది
శ్రీ యచ్యుత నీ చిత్తమే కలది ! ॥పల్లవి॥

యెంత వెలుగునకు నంతే చీకటి
యెంత సంపదకు నంతాపద
అంతటా నౌషధ మపథ్యమును సరి
వింతే మిగిలెను వేసటే కలది ! ॥మాయా॥

చేసిన కూలికి జీతమునకు సరి
పూసిన కర్మభోగము సరి
వాసుల జన్మము వడి మరణము సరి
ఆసల మిగిలిన దలపే కలది ! ॥మాయా॥

మొలచిన దేహము ముదియుటకును సరి
తలచిన దైవము తనలోను
యిలలో శ్రీవేంకటేశ నీ కరుణ
గలిగిన మాకెల్ల ఘనతే కలది ! ॥మాయా॥

అ : 9–277

ప. - గ మా పా - మ ని ప మ గ రి | ని స మ గ గ రి రీ | సా - - ||
- మా - యా - మో - - - హా ము | మా - - - న - ది | దీ - - ||

- ప నీ సా - రి స ని ద పా | స ని ని ద ద ప ప మ |
- శ్రీ - య - చ్యు - త - నీ | చి - - - త్త - మే - |

మ గ గ రి రి స స ని ||
క - ల - ది - - - || ॥మాయా॥

చ. - స సా స సా రి స ని ధ ఫ | - ప నీ స గా | గ మ పా మ మ ||
- ఎం త వె లు గు - న కు - | - నం - తే - | చీ - - క టి ||

- ప ప పా ప ప మ | ప ని స రి ని సా ని | ని ద దా పా ||
- యెం త సం ప ద కు | అం - - - తా - - | - - ప ద ||

- ప నీ స గా మా గ రి | ని సా రి స | ని ద పా ని స ||
- అం - త టా నౌ ష ధ | మ ప థ్య - | ము - ను స రి ||

- ని సా గ రీ రి స రి స స ని స ని |
- విం - తే - మి - గి - తె - ను - |

ని ద ని ద ద ప ద ప | ప మ ప మ మ గ గ రి ||
ఫ్లే - - - స - శే - | క - ల - ది - - - || ॥మాయా॥

అవతారిక :

ఈ కీర్తనమునందు "కొండలవంటి పాపములను, సముద్రములవంటి జనన మర లను పోగొట్టి జీవులకు శాశ్వతానంద సౌఖ్యములను ప్రసాదించునది హరినామ స్మర కలియుగ వైకుంఠమగు తిరుమల యందు వెలసిన శ్రీ వేంకటనాథుని నమ్ముము. వ ధృవాదులు యీ హరిని నమ్మి మోక్షపద మందినారు సుమా" అని అయ్యవారు ఆత్మ చేసికొనుచు పాడుకొనుచున్నారు.

కర్ణాటక దేవగాంధారి — ఆది

ఇందుకు ధృవాదు లిటు సాక్షి
చెంది నమ్మవో జీవుడ నీవు ! ॥పల్లవి॥

కొండలవంటివి ఘోరపాపములు
ఖండించును హరి ఘన నామజపము
నిండించును మతి నిత్యానందము
పండించునపుడె పరమ పదంబు ! ॥ఇందు॥

జలధులవంటివి జనన బంధములు
తొలగించును హరిమీరిన భక్తిది
వెలిగించును ఘన విజ్ఞానంబులు
చెలగించును బహు సిరిసంపదలు ! ॥ఇందు॥

తోవరాని బహు దుఃఖము లణచును
శ్రీవేంకటపతి జేరిన శరణము
పావనంబుగా బచరించు గుణము
కైవసమగు లోకము లెల్లాను ! ॥ఇందు॥

ప మ ప ప ని దా ప | మ గ మా | పా - - ||
ఇం - దు కు ధృ వా దు | లి టు సా | త్రీ - - ||

మా గ గ రి రి రి స | స ని̣ స స | గ గ మా ||
చెం ది న - మ్మ వో - | జీ - వు డ | నీ - వు || ॥ఇందు॥

ప మ ప ని ని ద ద ప | ప మ ప ప | ని ద ద ప ||
కొం - డ ల వం - టి వి | ఘో - ర పా | - ప ము లు ||

ప మ ప ప ని ని స̇ స̇ | ని స̇ స̇ గ̇ | రి̇ రి̇ స̇ స̇ ||
ఖం - డిం - చు ను హ రి | ఘ న నా - | మ జ ప ము ||

స̇ ని స̇ స̇ గ̇ గ̇ మ̇ మ̇ | మ̇ గ̇ మ̇ గ̇ | రి̇ స̇ స̇ స̇ ||
నిం - డిం - చు ను మ తి | ని - త్యా - | నం - ద ము ||

ని ని స̇ ని ని ద ద ప ¡ ప మ ప మ | మ గ మా ||
వం - డిం - చ న పు డె | ప ర మ ప | దం - బు || ॥ఇందు॥

అవతారిక :

ఇందు ఆయా స్థలములయందు సుగంధ పరిమళ భరితములైన పునుగు, జవ్వాది, కుంకుమ, కస్తూరి, కర్పూరము, పూవులు, పన్నీరు, గంధము మొదలగువానితో జలకము లాడుచు దివ్యదంపతులగు శ్రీ వేంకటేశ్వరుడు అలమేలు మంగలు వసంతకాలమున నెట్లు క్రీడించుచున్నారో అయ్యవారు మనోజ్ఞముగా వర్ణించుచున్నారు.

రాగ లక్షణము :

హిందోళ ప్రాచీనరాగము. కావ్యప్రసిద్ధము. ఈ రాగమును చతుశ్శ్రుతి ధైవతముతో పాడుట క్షేత్రజ్ఞుని పదమునందు గోచరించును. వెంకటమఖి సంప్రదాయమున దీనిని శుద్ధ ధైవతముతోనే చెప్పియున్నారు. కాని చతుశ్శ్రుతి ధైవతముతో పాడెడి ప్రాచీన పద్ధతి ఇంకను అక్కడక్కడ వాడుక యందున్నది. ఇందుకు ఉదాహరణ శ్రీ త్యాగరాజస్వామివారి మనసు లోని మర్మము అను కీర్తన. అన్నమయ్యవారి కీర్తనలను కూడ చతుశ్శ్రుతి ధైవతముతో కూడిన హిందోళయందే స్వరపరచడమైనది. ఇది యిప్పటి వాడుక ప్రకారము 20వ మేళమగు భైరవి జన్యముగానున్నది. కాని కొందరు 22వ మేళమగు ఖరహర ప్రియజన్యముగా కూడ పాడుచుందురు.

ఆరోహణ : స గ మ ద ని స

అవరోహణ : స ని ద మ గ స ।

హిందోళ — ఆది

వనితకు బతికెదె వసంతము
దిన దినము నమరె తిరుమల మీద ! ॥పల్లవి॥

పుష్పాడి వసంతము పొసగె రమణునికి
కప్పుర వసంతము కాంతకును
కొప్పెరల నెదురుగ గుంకుమ పన్నీరు నించి
కుప్పెల జల్లు లాడేరు కోనేటికాడ ! ॥వనిత॥

జవ్వాది వసంతము చతురుడు గైకొనె
పువ్వుల వసంతము పొలతికిదె
రవ్వగా బండ్లపై రాసులు వోసుక
నవ్వుతా వేట్కులాడేరు నడిమిచింద్దాడ ! ॥వనిత॥

గంధపు వసంతము గడు శ్రీ వేంకటపతి
అందె కస్తూరి వసంత మలమేల్మంగ
చిందుచు దట్టు పుణుగు చిమ్ముచు గూడాడేరు
సందడి సమరతుల సంపెంగ కాడ ! ॥వనిత॥

శృం : 26–49

ప. స ం ని ద ని ని ద మ | గ మా గ | సా - - ||
వ ని త కు ప తి కి దె | వ సం త | ము - - ||

ని స ని ధ ని స స ని | స మ గ మ | మ ని ద ని ||
ది న ది న ము న మ రె | తి రు మ ల | మీ - ద - || ॥వనిత॥

చ. దా ని ద మ మా మ | గా మ గ స గ | మా - - ||
పు ష్పా డి వ సం త | ము - - - - | - - - ||

గ మ ద గ మ గ సా | నీ స ని ధ ని | సా - - ||
పొ స గె ర మ ణు ని | కీ - - - - | - - - ||

ధా ని ధ ని సా ని | స గ స గ | మా - - ||
క ప్పు ర వ సం త | ము - - - | - - - ||

గ మ ద ని స ని ద మ | గ మ గ గ | సా - - ||
కాం - - త కు - - - | ను - - - | - - - ||

మ గ మ ద మ ద ని ద | ని స ని ద ని | సా - - ||
కొ - ప్పె ర ల నె దు రు | గా - - - - | - - - ||

స గ మ గ గా స ని | స గ మ గ | గా సా ||

సా గ ॅ స ని స ని | దా ని ద | మా - - ||
కు ప్పె ల జ ల్లు - | లా డే - | రు - - ||

గ మ గా - ప గా | మా - - | గ మ ద ని ||
కో - నే - టి కా | డా - - | - - - - || ॥వనిత॥

అవతారిక :

"అల్పులగు ప్రాణులు నిన్నెఱుగక అటమటించుచున్నారు వీరికి నిను పొందెడి గతి బోధింపవే. వీరు కలలో పొందిన సుఖముల వంటివే యిలలో పొందుచున్నామని తెలివిలేక యున్నారు. తినుట, త్రాగుట, తిరుగుట యందలి మమకారముచే సత్యమును మఱచుచున్నారు. నిన్నటి ఆహారపురుచుల అనుభవముల తీపులుగాక నేటి ఆహారమునందును అనుభవమునందును క్రొత్తయేమి కలుగును? అది తెలుసుకొనలేరు. ఇట్టి యీ జీవులకు తెలివి దెలిపి యుద్ధరింపవే" అని పరమాత్ముడగు శ్రీ వేంకటేశ్వరుని అన్నమయ్యవారు ప్రార్థించుచున్నారు.

హిందోళ — ఆది

కరుణించవె నిజగతి బోధించవె
హరినిన్ను గొలువక యలసీ బ్రాణి ! ॥పల్లవి॥

కలలో నింతులు గలసి నట్లనే
వెలిగాంతల తోడి వేడుకలు
లలి నిందుకుగా లంపటములబడి
పలుమారు నూరక బడలీ బ్రాణి ! ॥కరు॥

నిన్నటి యాహార నిజరుచి వలెనే
అన్నువ నిప్పటి యాహారము
యెన్న నిందుకే యిడుమల బొరలుచు
కన్న గతుల గడు గలగీ బ్రాణి ! ॥కరు॥

పరుసము సోకిన బంగారమువలె
పరమ భాగవత పట్టములు
అరయగ శ్రీ వేంకటాధిప నీ కృప
యిరవుగ గని తుదకెక్కీ బ్రాణి ! ॥కరు॥

అ: 11 (1)–86

ప. నిని సా ని నిదద | మమ దా | మా మగ ||
కరుణించ వెనిజ | గతి బో | ధిం చ వె ||

గగమ మ గగ సప | గగమా | దమ దా ||
హరి నిన్ను గొలువక | యల సీ | ప్రా - ణీ || ॥కరుణించవె॥

చ. దని నీ నిద ద ద | మమ దమ | - గ మా ||
కలలో నిం - తుల | గలసిన | - ట్లనే ||

గగమా గగ పని | నిసగగ | మా - - ||
వెలిగాంతలతో - | వే - డుక | లు - - ||

మగమా దదమా | దమదద | ని నిసస ||
లలి నిందుకుగా | లం - పట | ములసడి ||

నిస గ సగా సస | నినిదద | నీ సా ||
పలుమారు నూరక | బడలీ - | ప్రా ణి || ॥కరుణించవె॥

అవతారిక :

ఈ పదమునందు నాయిక ముగ్ధ. ఈమెకు చెలి "ఏమమ్మా, వివరించి చెప్పరాని వెన్నియో విషయములు సతీపతుల మధ్య నడచుచుండును. వీనిని రచ్చల కెక్కునట్లు రవ్వ చేసుకొందురా ? పలుకులాడుకొనుచున్నచో ప్రియములు పుట్టును. వలపులున్నచోటనే యాసలు పుట్టును. నవ్వులలోనే సిగ్గులు నిలుచును. పిలుపులు కలిగిననే ప్రియములు నిండును. నీ కులుకులతో పతిని కొసరరాదు. చనవులున్నచోటనే సరసములు నిండియుండును. వయసుల లోనివే వింత సుఖములు, మనసులలోనే మచ్చికలు నిండియుండును. నమ్మికలు వున్ననే వొడ బాట్ల విధములు ఇంక పతిని యేల వొరపులు పెట్టేవే! నెమ్మదిని నీ స్వామి నిన్నుగూడె. ఆతనిని గోళ్ళ చిమ్మకువే" అని బుజ్జగించి ఆమెకు బుద్ధులు చెప్పుచున్నది.

రాగ లక్షణము :

రీతిగౌళ ఒకప్పుడు 20వ మేళకర్తగా భావింపబడుచుండెడిది. కాని వక్ర సంపూర్ణమగు దీనిని తరువాతి కాలమున మేళముగా భావింపక 22వ మేళమగు ఖరహర ప్రియజన్యములలో నొకటిగా వాడుకయందు ప్రచారమునకు తెచ్చియున్నారు. ఘనరాగ ఉత్తర పంచకమునందు గల రాగములలోనిది యొకటి. ఇది సకృత్తుగా శుద్ధ ధైవతమును పలికించెడి సంప్రదాయ మున్నదటగాని ఇప్పుడు వాడుక యందిది కనబడదు. తాళ్ళపాకవారే యీ రాగమునందు శృంగారపదములు చెప్పియున్నారు. తరువాతి పదకర్తలెవ్వరును యీ రాగమునందు పదములు చెప్పినట్లులేదు.

ఆరోహణ : స గ రి గ మ ని ని స

అవరోహణ : స ని ద ప ద ని ద మ గ రి స ।

రీతిగౌళ — త్రిపుట

విచ్చి చెప్పరాదు వింతలు యీ భావాలు
రచ్చల కెక్కను అంత రవ్వసేయ నేటికి ! ॥పల్లవి॥

వలపులలోనివే వడిగొన్న యాసలెల్ల
నెలవులలోనివే సిగ్గులెల్లాను
పిలుపులలోనివే ప్రియములు గలవెల్లా

చనవులలోనివే సరసములెల్లాను
ననుపులలోనివే నయములెల్లా
మననులలోనివే మచ్చికలు గలవెల్లా
వొనర నింకా నేలే వొరసేవు పతిని ! ॥విచ్చి॥

నమ్మికలలోనివే నానాటి వొడబాటు (ట్లు)
వుమ్మడి వయసులోనే వొద్దికలెల్లా
నెమ్మది గూడె నతడు నిన్ను నిట్టె బుజ్జగించి
చిమ్మకువే గోళ్ళను శ్రీ వేంకటపతిని ! ॥విచ్చి॥

రేం : 27–103

ప. - - ప పా ని ద మ ॥ గ రీ సా సా ॥ - - ని̣ సా రి స ని̣ ధ̣ పా ॥
1. - - వి చ్చి చె - - ॥ ప్ప - రా దు ॥ - - విం త - - లు - - ॥

నీ - సా గా ॥ మా
ఈ - భా వా ॥ లు

2. - - ద ని సా రి స ని ద మా ॥ గ మ ప మ మ గ రీ సా ॥
- - వి - చ్చి - - - - చె ॥ ప్ప - - - రా - - దు ॥

- - ని̣ స గ రి సా ని̣ ధ̣ పా̣ ॥
- - విం - త - - లు - - ॥

నీ - సా గా ॥ మా ని̣ సా గా ॥ మా మ గ మా ప మ గ రి ॥
ఈ - భా వా ॥ లు ర చ్చ ల ॥ కె క్కె - ను అం - - - ॥

గా ద ని సా సా ॥
త ర - వ్వ సే ॥

సా రి స ని ద మా మా ప మ గ రి గా ॥ మా
య - - - - - నే - - - - టి ॥ కి ॥విచ్చి॥

చ. - - స స సా సా ॥ ని ని ధ నీ సా ॥ - - ని స గా మా ॥ మ గ రి గ రి సా ॥
- - వ ల పు ల ॥ లో - - ని వే ॥ - - వ డి గొ న్న ॥ యా - స లె - ల్ల ॥

- - స స గ రి గా ॥ మ పా ప మ గ రి గా ॥
- - సె ల వు ల - ॥ లో - ని - - - వే ॥

- - గ మ ప మ గ రి ॥ సా స ని సా - - ॥
- - సి - గ్గ - లె - ॥ ల్లా - - ను - - ॥

- - ని ద ని ద మ మా ప మ గ రి ॥ ని స మ గ రి గా మా ॥
- - పి లు పు - - ల - - - - - ॥ లో - - - - ని వే ॥

- - ని ప నీ సా ॥
- - ప్రి య ము లు ॥

ని ద మా ప మ గ రి గ మ ని ని సా ॥ - - ని స గ రి గా ప మ ॥
గ - ల - - - - - వె - - - ల్లా ॥ - - కు లి కి - కు లి - ॥

గ రి గ రి సా సా ॥
కి - - - యే లే ॥

- - ద ని సా రి స ని ద మా ॥ గ రి ని స గ రి గా మా ॥
- - కొ స రే - - - - వు ॥ ప - తి - - - - ని ॥ ॥విచ్చి॥

అవతారిక :

ఈ పదమునందలి నాయిక రూపగర్విత స్వాధీనపతిక. ఈమె చేతలకు పొలయలుకలు నటించుచున్న నాయకుడగు శ్రీ వేంకటరమణునితో చెలులు "చంద్రునియందు మచ్చకలదు గాని వెన్నెలలయందు అది కానరాదుగదా, కొలని యందలి కలువల రేకులు కొనలుదేరి యుండును గాని తావులయందు కొనలు లేవుగదా. నారికేళపు కాయ పైన యెంత కఠినముగా నుండినను లోన నట్లుండదుగదా! అట్లే ప్రవహించుచున్న నీటిని రెండుగా దునుముటకు ఎవరి కైన వశమా. ఆశలమోమున కోపములు రేగిన మా చెలిని గొంకక పలుకోవయ్యా! ఆమెకు మనసునందు కోపములేదు. ఆమె చూపులు వాడిగానుండినను కలువల పరిమళమువలె చల్లనై నవ్వులు చిందుచున్నవిసుమా! మెత్తనిదగు మా చెలి గుణము కఠినము గాదుసుమా!" అని నచ్చచెప్పుచు లాలించు చున్నట్లు అయ్యవారు చెప్పుచున్నారు.

రీతిగౌళ – త్రిపుట

నీటి నడు మడచితే నేడు రెండౌనా
యేటికింక గొంకేవు యింతి జేకోవయ్యా! ॥పల్లవి॥

వాసుల జందురులోనె వడిగందు గద్దుగాక
కాసే వెన్నెలలోన గందు గలదా
ఆసల మోమున గోపమటు నీపై జల్లెగాక
యీ సతికి మతిగోప మింతయిన నున్నదా! ॥నీటి॥

కొలనిలో కలువల కొట్టగొన వాడివాక
అలరు బరిమళము లవియూ వాడె
సొలసి చూచిన యింతి చూపులె వాడిగాక
నలువంక గన్నులలో నవ్వులూవాడా! ॥నీటి॥

అంది నారికేళపు గాయకు బైనె గట్టి గాక
కందువలోనూ నట్టె గట్టియయ్యీనా
పొందిన శ్రీ వేంకటేశ పొలతిపై గుట్టుగాక
గొందినె కూడిన యింతి గుణము కఠినమా! ॥నీటి॥

శ్రృం : 15–75

ప. - - ప ని సా ని ద || మ గ మా ప మ మ గ రీ సా ||
- - నీ - టి న డు || మ - డ - - చి - - తే ||

- - స గ రి గ మ || పా ని ప మా ప మ గ రి రి గ రీ సా ||
- - నే డు - రెం - || డొ - - - - - - - న - - - ||

- - ని ఫ నీ సా || ని స గ రి గా మా ||
- - ఏ - టి కిం || క - - - గొం కే ||

మా ద ని సా రి స ని ద మా ప మ గ రి || సా రి స ని స గ రి గ మ || పా -
వు యిం - తి - - - - చే - - - - || కో - - - - వ - - - || య్యా -
॥నీటి॥

చ: - - ప పా పా || ని స ని ద మా మా గ రి ||
- - వా సు ల || చం - దు - - రు లో - ||

గా ని స గ రి గా || గ మ పా ని ప మా ప మ మ గ రీ రి స ||
నె వ డి గం - దు || గ - ద్దు - - - - - గా - - క - ||

సా ని ఫ నీ సా || ని స గ రి గ గ మా ||
- కా - సే వె || న్నె - ల - లో - న ||

- - గ మ ద ని సా రి స ని ద ని ద || మా ప మ గ రి గ మ పా - - ||
- - కం - దు - - - - గ - - - || ల - - - - - - - దా - - ||

- - స స స ని ద మా || ని పా నీ - సా సా ||

- - ని స గ రి గా || ప మ గ రి గ రి సా సా ||
- - మ టు నీ - పై || జ - ల్లె - - - - గా క ||

- - ని స గ రి సా || ని స ని ప ని ని సా ||
- - యూ - స తి కి || మ - తి - కో - వ ||

- - ద ని సా రి స ని ద మా ప మ గ రి || ని స గ రి గా మా ||
- - మిం - త యి - - - న - - - - || ను - న్న - దా - || ॥నీటి॥

అవతారిక :

ఈ పదము నందలి నాయిక ప్రౌఢ, స్వాధీన పతిక. రూపగర్విత, ఈమె చేతలను చూచి 'నీ చింత లన్నియును తీరినవి. ఇంకను పంతపు మాటలాడి యాతనిని జడిపించెద వేల ? ఇంత చనవు నాతనికి యిచ్చి యిప్పుడు కన్నులెఱ్ఱ జేసి చూచెదలేల ? నీవు అన్నిటనతనికిలోనై యిప్పుడు అడ్డగింప జూచెదవేల ? ఉసురు నిట్టూర్పులు విడువకుము. శ్రీ వేంకటేశ్వరుడు విడువక నిన్ను గూడినప్పుడు నీ జన్మ పావనమైనది. చాలునమ్మా ! ఇట్టిపనులు కట్టిపెట్టి నిన్నేలిన వానిని ఆనందింప జేయుము. ఆతడు నీ యింటికి వచ్చియున్నాడు' అని చెలులు అమ్మ వారిని మందలించు చున్నట్లు అన్నమయ్య వారు చెప్పుచున్నారు. కనులతో మాట్లాడ గల్గిన కాంతయేమో యీామె !

రీతిగౌళ — ఆది

చాలునమ్మ యికనేమి సంగతి గాదు
యేలిన వాడిదె వచ్చి యిలటనున్న మీదను ! ॥పల్లవి॥

పంతపు నీ మాటలకు పని లేదు ఆతనితో
చింత దీర కడు వలచిన మీద
కొంత గొంత కన్నులనే కోపగించ బనిలేదు
ఇంతేసి చనవు నీవిచ్చి నందు మీదను ! ॥చాలు॥

కన్నుల దప్పక చూచి కాతాళించ బనిలేదు
అన్నిటా నాతనికి లోనైన మీద
సన్నల జంకిచాతని సాధించ బనిలేదు
యిన్నేసి నోములు నోమి ఇయ్యకొన్నమీదను ! ॥చాలు॥

వుడుకు నిట్టూరుపుల నుస్సురన బనిలేదు
బడి బడి నాతనితో బైకొన్న మీద
యెడయక శ్రీ వేంకటేశుడితడే కూడె
జడియగ బనిలేదు సతమైన మీదను ! ॥చాలు॥

శృం : 22—379

ప.   - ప పా ని ద ద మ | మ గ గ రి | గా మా ||
1.   - చా లు న - మ్మ - | యి - క - | నే మి ||

- గ మ పా మా గ రి | రి గా రి సా | గ రి గ మ ||
- సం - గ తి గా - | - - - డు | - - - - ||

- స సా సా సా | ని ధా | ని సా ||
- యే లి న వా | డి దె | వ చ్చి ||

- స ని సా గ రి గా | మా ప మ మ గ రి | గా మా ||
- యిం - ట ను - న్న | మీ - - - - - | ద ను || ॥చాలు॥

2.   - ని ని సా ని ద ద మ | గ మ ప ని | దా మా ||
- చా - లు న - మ్మ - | యి - క - | నే మి ||

చ.   - మ మ మా గ రి రి గా రి | స ని ని ధ | ని సా ||
- వు డు కు ని - - - - | ట్టూ - - - | రు ప్ల ల ||

- ని సా సా గ రి స ని | సా గ రి | మా మా ||
- వు స్సు ర - - న - | బ ని - | లే దు ||

- ప ప పా ని ద ద మ గ మ | పా ప మ | గ రి రి స ||
- ప డి ప - - డి - నా - | త ని - | తో - - - ||

- ని సా గ రి గ మ | పా - - | - - - - ||
- పై కొ న్న - మీ - | ద - - | - - - - ||

- ప ని దా మా ని ని | సా ని ప | నీ సా ||
- ఎ ఢ్ఢ య క శ్రీ - | - వేం - | - క ||

- ని సా గ రి సా | ని ప నీ | సా - - ||
- ఛే ళు డి త డే | కూ - - | డె - - ||

- స ని సా గ రి సా ని ని నీ | పా ని ని | సా - - ||
- జ డి యు - - గ ప - - | ని తే - | దు - - ||

- స స ని ద ప ద ని ద | మా గ రి | గా మా ||
- స త మై - న - మీ - | ద ను - | - - || ॥చాలు॥

అవతారిక :

ఈ కీర్తనము నందు "కన్నులు, దృశ్యముల యందలి మంచి చెడ్డలను గమనించకయే చూచు చున్నవి. మనసు మంచి చెడ్డల నెఱుగకయే విషయ సుఖముల వెంట పరుగు లిడు చున్నది. కాయపు సుఖములు కలుగుచునే యున్నవి. చరా చరమయిన ప్రపంచ మంతయు నీవే యని నేజేయు సర్వ కర్మల శుభా శుభ ఫలంబులు నీకే యర్పితములను భావము నియ్యగదే! ఓహరీ, శ్రీ వేంకటనాథా!" అని అయ్యవారు స్వామికి విన్నవించు చున్నారు.

రాగ లక్షణము :

దేశి ఉత్తర భారతీయ సంగీతము నందు ఇప్పటికిని వాడుక యందు కలదు. ఇది దక్షిణ భారతీయ సంగీతము నందు లుప్తమై పోయినట్లు కనబడు చున్నది. హిందూస్తానీ పద్ధతి యందు దేశి, దేష్ అను రెండు రాగములు విభిన్న ప్రకృతులతో నేటికిని వాడుక యందున్నవి. ఇందు దేశి అనునది 22వ మేళమగు ఖరహర ప్రియ జన్యముగా చెప్పుకొన వలసి యున్నది.

ఆరోహణ : స రి మ ప ని మ ప స

అవరోహణ : స ని స మ ప గా రి స

ఇందు స్వరముల జార్పుతో స్వాభావికములైన స్థానముల యందే పలికించుచు పాడినచో రాగ స్వరూపము స్పష్టమగును. గమకములు కర్నాటక సంగీత పద్ధతి యందు వలె ప్రయోగించినచో రాగ స్వరూపము యేర్పడదు. ఇందు ఆరోహణావరోహణములు నామ మాత్రమే గాని రాగ సందర్భముల యందు స్వరముల కూర్పులు గమనించి పాడు కొనవలసి యుండును. ఇట్టి రాగములు కర్నాటక సంగీతము నందు అఠాణా, ఆహిరి వంటివి ప్రాచీన స్వరూపములతో మనకు కనబడుచునే యున్నవి.

దేశి – ఆది

హరి నీవే సర్వాత్మకుడవు
యిరవగు భావన యియ్యగదే! ॥పల్లవి॥

చూడక మానవు చూచేటి కన్నులు
యేడనేవైనా యితరములు
నీడల నింతా నీరూపము లని
యీడువడని తెలివియ్యగదే! ॥హరి॥

పారక మానదు పాపపు మనసిది
యీ రసములతో నెంతైనా
నీరజాక్ష యిది నీ మయమే యని
యీ రీతుల తెలపియ్యగదే! ॥హరి॥

కలుగక మానవు కాయపు సుఖములు
యిల లోపల గల వెన్నైనా
అలరిన శ్రీ వేంకటాధిప నీకే
యిలనర్పితమను యిహ మియ్యగదే! ॥హరి॥

అ : 11 (1)–146

స. స రి రి ప మ గ గా | రి స రి ని | స స స స ||
హ రి నీ - వే - - | స ర్వా - - | త్మ కు డ వు ||

మ ప స స స రి ని స | ప ద ప మ | మ గ మ గ రి ||
యి ర వ గు బా - వ న | యి - య్య గ | దే - - - - || ॥హరి॥

చ. పా ద ద ద మ ప మ | మ రి గ గ | రి స ని రి ||
చూ డ క మా - న వు | చూ - చే టి | క - న్ను లు ||

స రి మ ప ద మ పా | మ గ రి మ మ | పా ప ప ||
ఏ - డ నే - - వై | నా - - యి త | ర ము లు ||

మ ప స స స రి ని స | రి మ గ గ | రి రి స స ||
నీ - డ ల నిం - తా - | నీ - రూ - | ప ము ల ని ||

స రి ని స ప ద మ ప | ద ప మ ప ద ప మ గ | రి సా ||
ఘూ - డు వ డ ని తె లి | వి - - - య్యా - గ - | దే - || ॥హరి॥

అవతారిక :

ఇందలి నాయిక ముగ్ధ. ఈమె తనయందు నాథుడు చూపుచున్న ప్రేమకలాప మంతయు నిజమో కాదో తెలుసుకొనలేనంత బేల. "నీవు చెప్పెడి పలుకులు నిజములో కాదో తెలియకున్నవి. నీవిచ్చెడి చనవులు నిజములని యెప్పటికిని నమ్మవచ్చునా. నాయిలవేల్పువగు శ్రీ వేంకటేశ్వరుడా, మురిపెముతో నీ వాడినవి చేసినవి నమ్మి నీకు మ్రొక్కుకొందునా!" యనుచున్నది

దేశి – రూపకం

ఆఅడి బెట్టక మాతో నానతీవయ్యా
మీఅగాదు ఇచ్చకపు మీవారమే నేము ! ॥పల్లవి॥

చుట్టరికము సేసుక సుద్దులెల్ల జెప్పేవు
నెట్టన నీరచనలు నిజమా యిది
చెట్టాపట్టాలు పట్టుక సిగ్గులు విడిపించేవు
నట్టనడుమ నివెల్లా నమ్మవచ్చునా ! ॥ఆఅడి॥

సారెసారె నియ్యరాని చనవులెల్లా నిచ్చేవు
కోరి యివెల్లా నియ్యకో లవునా
పేరడిగా ననుపులే పెనచేవు నాతోను
సారెకు నిటువలెనే సతములయ్యేవా ! ॥ఆఅడి॥

పరపుపై బవళించి బాసలెల్లా జేసేవు
అరసే నింకొక్కమాటు అవునా యిది
యిరవై శ్రీవేంకటేశ యేలితివి నన్ను నిట్టె
మురిపెముతోడుతను మొక్కుదునా యిందుకు ! ॥ఆఅడి॥

శ్లం : 27–175

ప. రి మ ప ద మ ప గా ॥ గ రి మా పా ॥ ద మ ప సా రి ॥ ని స ప ద మ ప ॥
ఆ - - - అ డి బె ॥ ట్ట క మా తో ॥ నా - న తీ - ॥ వ - - - య్యా- ॥

- రి గ రి స రి ॥ నీ స స సా ॥
- మీ అ రా - దు ॥ ఇ చ్చ క పు ॥

ని స రి మ ప ద మ పా ॥ స రి ని స ప ద మ ప గ రి ॥
మీ - - - - - - - వా ॥ ర - మే - నే - - - ము - ॥ ॥ఆఅడి॥

చ. - ప ప ప ప ప ॥ ద మ ప గ రి ॥ - స రి నీ స ॥ రి మ ప గ రి ॥
- చు ట్ట రి క ము ॥ సే - - సు క ॥ - సు ద్దు లె ల్ల ॥ జె ప్పే - వు - ॥

- ని స రి మ ప ॥ ద మ పా సా ॥ స రి ని స ప ద మ ప ॥ గ రి సా - - ॥
- నె ట్ట న నీ - ॥ ర చ న లు ॥ ని - జ - మా - - - ॥ ఇ - ది - - ॥

- ప ద మ పా ॥ సా - ని సా స స ॥
- చె ట్టా ప ట్టా ॥ లు - - ప ట్టు క ॥

ని స రి మ ప మ గ రి స । రి ని సా సా ॥
సి - - - గ్గు - లు వి డి । పిం - చే వు ॥

- ప స స రి ని ॥ స ప ద మ పా ॥ ని స రి మ ప ద మ ప గ ॥ రీ సా - - ॥
- న ట్ట న డు ము ॥ ని - వె - ల్లా ॥ న - - - మ్మ - వ - చ్చు ॥ నా - - - ॥
॥ఆఅడి॥

అవతారిక :

ఈ పదమునందు స్వాధీన పతిక రూపగర్విత యగు అలమేలు మంగ నాయిక. ఆమె ప్రేమలీలలను దర్శించిన ద్రష్టలగు అయ్యవారు "అమ్మా! నీవు నాధుని చూచి నవ్వుచు ఏమేమో ముద్దు మాటలు చెలులమగు మాతో చెప్పుచున్నావు. ఆకుమడు పాతడు యిమ్మనగా వేచి వినయముతో అలవోకగా పవ్వళించి యుండియే యిచ్చుచున్నావు. నిడుద కన్నులతో కాటుక నీటుల దిద్దుకొనుచు ఘనుడగు వెంకటనాధునితో పలుకుచున్నావు. అతడు నల్లనివాడని కాబోలు నీఎకసెక్కెము. దోమతెర చాటుల మీ కలయికలోని యడియాలాలు మాకేల చెప్పెదవు. మీ యిద్దరిలో సమ్మతములు వుండినను నీవిట్లు చేయకూడదు సుమా! మీ యిరువురి యంతరముల తలపులు నీ వెలుగవలదా తల్లీ!" అని చెలిచేత చెప్పించుచున్నారు.

రాగ లక్షణము :

మధ్యమావతి ప్రాచీన రక్తి రాగములలో నొకటి. దీనిని భాషాంగమని కొందరు లక్షణ కారులు చెప్పుకొన్నారు. కాని భాషాంగ లక్షణము లిప్పుడీ రాగమున కానవచ్చుట లేదు. ఇది 22వ మేళజన్యముగా కనబచుచున్నది. 'స రి మ ప ని స । స ని ప మ రి స' అనునవి ఆరోహణావరోహణములు. ఇందు ప్రాచీన వాగ్గేయకారుల రచన లనేకములు గలవు. సుమారు మూడు నాలుగు వందల యేండ్ల క్రిందటివగు రచనల యందును ఈ రాగస్వరూపము ఇప్పుడున్నట్లే కనబడుచున్నది. దీనిని 'మధుమాతి సారంగ్' అని ఉత్తరాది సంగీతమునందు చెప్పుదురు.

మధ్యమావతి – రూపకం

అతని మన్ననే చూచే వప్పుడె నీవు
యితవై మీ యిద్దరిలో యెంత సమ్మతములో! ॥పల్లవి॥

చెలువుని మోము చూచి సెలవుల బారనవ్వి
చెలితో మాటలాడేవు చెల్లబోనీవు
అలవోక బవళించి యాకు మడి చిచ్చేవు
అలవెలగవు పతినౌనే నీవు! ॥అతని॥

కొటుక దీరుచుకొంటా ఘనునితో బలికేవు
నేటివలెనుండునట్లు నేరవు నీవు
నీటున నొయ్యారి బాగై నిలుచుండి మొక్కేవు
వోటలేదు దొరపెత్తా లోకరీతి నుండునా! ॥అతని॥

తొడమీద దొడవేసి దొరతనమే చూపేవు
నడుమ శ్రీ వేంకటేశునంటున నీవు
జడికొని దోమతెరచాటున గూడి మాకు
నడియాలాలు చూపేవు అంతలో నీవు! ॥అతని॥

శృం: 26–235

ప. ప ని స ని పా ప మ ॥ రి మ ప మ రీ రి స ॥
1. అ - త - ని మ - ॥ న్న - నే - చూ చే - ॥

ని స రి మ రి స ని ధ నీ ॥ సా - - - - ।
వ - - - ప్పు - డె - నీ ॥ వు - - - - ॥

మ మ రి స రి మ పా ని ని పా ॥ ప ని సా రి మ రి మ స రి స ॥
యి - త - వై - - మీ - - ॥ యి - - ద్ద - రి - లో - - ॥

ని స రి స ని రి స ని పా ॥ ని ని ప మ రి మ రి సా ॥
యెం - - త స - - - మ్మ ॥ త - ము - - - - లో ॥ ॥అతని॥

2. రి మ ప ని సా - ని పా - మ ॥ రి మ ప మ రీ రి స ॥
అ - త - ని - - మ - - ॥ న్న - నే - చూ చే - ॥

చ. మ మ ప ని ప మ రీ ॥ ని స రి మ స రి సా ॥
చె లు వు - - - ని ॥ మో - ము - చూ - చి ॥

స ని ని ఫ ని స రి గ రీ ॥ రి మ ప ని ప మ రి సా ॥
సె - ల - వు - - - ల ॥ జా - ర - న - - వ్వి ॥

ని స రి మ రి స ॥ రి మ పా ని ప ప మ ప మ ॥
చె లి తో - మా ట ॥ లా - డే - - వు - - - ॥

ప ప ని సా - ని పా - మ ॥ పా - - - - ॥
చె ల్ల - బో - - నీ - - ॥ వు - - - - ॥

ని ని స రి స ని ప ని ప మ ॥ రి మ పా నీ సా ॥
అ ల వో - - - క - - - ॥ ప - వ ళిం చి ॥

ప ని సా రి మ ప మ రీ - స ॥ రి స ని ప నీ సా ॥
ఆ - కు మ - డి - చి - - ॥ చ్చే - - - - వు ॥

ని స రి మ రి స ని రి స ని ప మ ॥ ప మ రి మ రి స రి మ ప ని స రి ॥
అ - ల - - - వె - అ - - - ॥ గ - వు - - - ప - తి - - - ॥

స ని ప ని సా - - ॥ స రి ప మ రి మ రి సా ॥
నా - - - నే - - ॥ నీ - - - - - - వు ॥ ॥అతని॥

అవతారిక :

ఈ పదమునందలి నాయిక ఖండిత. దక్షిణ నాయకుడగు శ్రీ వేంకటేశ్వరుని రాకను గమనించి చెలులతో "రమ్మనవే స్వామిని నా వద్దకు, యెదుటనే చెప్పవలసినవి చెప్పెదను. ఆతని మొగము చూడక నా ముచ్చట తీరదుగదా! చూడుమనవే కన్ను లెత్తి నా మొగమును కలిగినవన్నియు చెప్పి ఆతనికి మంచినే చేసెదను. ఆతనితో మాటాడుటకై దప్పికొనియున్నాను. అతని తప్పులు ఒప్పులుగనే తలచుకొందునులే" అనుచున్నారు.

మధ్యమావతి – ఝంపె

ఆ మాట మీ రెరగ రాతడె కాని
తామసించినాడ నుండె తనకేలె వెలపు ! ||పల్లవి||

విచ్చేయుమనవె విభుని నిక్కడికె
యిచ్చటనె విన్నవించే నేమి గల్లాను
ముచ్చట దీరదు తన మొగము చూచినదాకా
తచ్చివేసి నేనుండగ తనకేలే వెలపు ! ||ఆ మాట||

తప్పక చూడు మనవె తానిట్టె నా దిక్కు
యిప్పుడె మంచిది సేసే నేమి గల్లాను
దప్పివోదు నేడు నాకు తనతో మాటాడుదాకా
తప్పులెల్ల వొప్పులయ్యీ తనకేలె వెలపు ! ||ఆ మాట||

తలచుకొమ్మనవె తనపొందు నా పొందు
యెలమి గాగిట దీర్చేనేమి గల్లాను
అలమె శ్రీ వేంకటేశు డందుకే మెచ్చినదాకా
తలవంచుకున్నాడు తనకేలె వెలపు ! ||ఆ మాట||

శ్రృం : 15–150

ప. - రి మ పా ని ప ప మ | రి మ ప మ రి రి స ||
- ఆ - మా - - ట - | మీ - - - రె ర గ ||

ని స రి మ రి స ని ధ | ని స రి మ రీ - ||
రా - - - త - డే - | గా - - - ని - ||

- ప ని సా స | ని రి స ని పా ప మ ||
- తా మ సిం చి | నా - డ - నుం డె - ||

- రి మ పా ని ని ప మ | రి మ ప ని స ని ప మ రి స ||
- త న కే - - లె - | వె - ర - పు - - - - - || ||ఆమాట||

చ. - ప పా ప మ | రి మ ప మ రి రి స ||
- వి చ్చే యు - | మ - న - వె - - ||

- ని స రి మ రి స ని ధ | ని స రి మ రీ - ||
- వి భు ని - ని - - - | క్క - డి - కె - ||

- మ మ మ మ | రి మ ప పా ||
- ఇ చ్చ ట నె | వి న్న విం చే ||

ని ని ప మ పా ప మ రి స | ని స రి మ పా - ||
నే - - - మి గ ల్లా - - | - - - - ను - ||

- ప ని స రి | రి స నీ స రి రి || - ని స రి రి మ | మ రి రీ సా స ||
- ము చ్చ ట - | తీ - ర దు త న || - మొ గ ము చూ - | చి - న దా క ||

- ప రి సా రి | ని స ని పా || రి మ ప ని ని | స ని ప ని ప మ రి మ రి స ||
- త చ్చి వే సి | నే నుం డ గా || త న కే - లె | వె - అ - - - పు - - - ||
||ఆమాట||

అవతారిక :

ఇందు నాయిక గడుసరి. జాణ, స్వాధీనపతిక. ఈమెకు మౌనమను మహా విద్య తెలుసునట. నాయకుడేమన్నను పెదవి విప్పి వినునట. ప్రేమతో అతడాడిన వన్నియు దీవెనలే నట. కోపమున రెచ్చి అతడేమి చేసినను మధ్య తనకు నవ్వు వచ్చునట. ఇష్టమైనవాడు ఎంత అలయించినా యింపే అగునట శ్రీ వేంకటేశ్వరుడగు నాయకుడు తన చేతిలోని వాడట. అతడు చెనకి యెంత మీరినా ఘాతలు కావట, ఘనమే యౌనట. ఇవి యన్నియు మొగ మాటము లేక అతనికే చెప్పుచున్న యీమె జాణ తనము. ఆహా! ఏమనవచ్చును! అయ్యవారు ఇందు చూపిన చమత్కారము వర్ణనాతీతము. ఊరకున్న ఊరోపదన్న సామెతను పల్లవిగా చేసి వారు పాడుకొన్న యీ పదము వేంకటేశ్వరునికే గిలిగింతలు పెట్టియుండును. మానవుల మనోభావములను మంచి అద్దము నందు ముఖమువలె చూపించుట మహానుభావులైన యీ మనీషికే చెల్లినదేమో!

రాగ లక్షణము :

ఈ ముఖారి రాగము అతి ప్రాచీనము. భాషాంగము. ఇప్పటి వాడుక ప్రకారము 22వ మేళమగు ఖరహరప్రియ జన్యముగా చెప్పుకొనవచ్చును. ఆరోహణమున చతుశ్శ్రుతి ధైవతమును అవరోహణమున శుద్ధధైవతమును వచ్చుట పరిపాటి. 'స ని ద మా'–'ప ని ద మా' అను సందర్భములలో అవరోహణమేయైనను చతుశ్శ్రుతి ధైవతమే పలుకును. వెంకటమఖి సంప్రదాయమున చెప్పిన ముఖారియు, క్షేత్రజ్ఞుని పదములయందలి ముఖారియు ఇంచుమించు ఒకటిగనే యున్నవి. భాషాంగ స్వరము చతుశ్శ్రుతి ధైవతమైనచో నటభైరవి జన్యముగను, భాషాంగ స్వరము శుద్ధధైవతమైనచో ఖరహరప్రియ జన్యముగను చెప్పుకొనుటకవకాశము కలుగుచున్నది. వెంకటమఖి సంప్రదాయమున యీ రాగము నారీ రీతిగౌళ జన్యము. కొందరితర గ్రంధ కర్తల మతమునదిది ఖరహరప్రియ జన్యము. ఇటువంటి రాగములకు జనక రాగములు నిర్ణయించుటకై పాటింపదగిన ఒక నియమము మా గురువుల వలన వినియుంటిని, సకృత్తుగావచ్చి, భాషాంగ స్వరూపమును నిర్ణయించుటకు మాత్రము తోడ్పడు స్వరమును వదలి అన్య స్వరములను గమనించి, జనక రాగమును నిర్ణయించవలెను. ఈ నియమము చెప్పుటకు సులభముగానే యున్నది. కాని నిర్ణయము చేయుటకు దిగినప్పుడు మాత్రము కష్టముగనేయున్నది. కారణము ముఖారి రాగము నందలి రెండు ధైవతములును ప్రత్యేకములైన బరువులు, ఒదుగులు కలిగి రాగ స్వరూపమును నిర్ణయించునవిగాను, ఇది ఎక్కువ, ఇది తక్కువ అని చెప్పుటకు వీలులేకుండగనుండుట వలన వెంకటమఖియు, ఆధునికులును కూడ సరిగానే చెప్పినారనక తప్పదు. కాని ఇంకొక సంప్రదాయమున్నది. ఇటువంటివేగాక ఔడవ, షాడవములైన కొన్ని రాగములకు జనక నిర్ణయము చేయునప్పుడు 72 మేళకర్తలలో ఒకటినుండి ప్రారంభించి ముందుగా యే మేళకర్తకు యీ రాగము అన్వయించుటకు వీలుగలదో ఆ మేళకర్తజన్యమని చెప్పవచ్చునన్నది యీ మతము. ఏది యెట్లున్నను ముఖారి చతుశ్శ్రుతి ధైవతముతో ఎక్కువ రాగ స్వరూపమును వ్యక్తము చేయుచున్నది.

ముఖారి — ఆది

ఊరకున్నవారి తోడ నూరోప దన్న మాట
నేరుచుకొంటి నేను నీవేమి సేసేవే! ॥పల్లవి॥

చుట్టములయిన వారు సొలసి సొలసి యంత
తిట్టినా యెగ్గులౌనా తేజమే గాక
వొట్టి నీవు కోపగించి వూరకే యేమనినాను
నట్ట నడుమను నాకు నవ్వు వచ్చినే! ॥ఊరకున్న॥

చేతికి లోనైనవారు చెనకి యంత మీరినా
ఘాతలను హీన మౌనా ఘనతే కాక
పోతరించి నీవు నన్ను పూచి యేమి సేసినాను
జాతి నా మనసన్నిటా సమ్మతించీనే! ॥ఊరకున్న॥

కాగిట గూడిన వారు కడు దమకించి నాను
మూగివేసట పుట్టునా మదమే కాక
యేగివచ్చి శ్రీ వేంకటేశుడ కూడితి నన్ను
వీగని నీ రతులెల్ల విందు లయ్యీనే! ॥ఊరకున్న॥

శృం : 17–229

ప. - ప పా మా ప మ గ రి | రి స రీ | ప మ గ రి రీ గ స ||
- ఊ ర కు - - న్న - | వా - రి | తో - - - డ - - ||

- స సా ని ధ ఫ ధ | సా రీ | మా మా ||
- వూ రు వో - ప - | ద న్న | మా ట ||

- రి మా పా స ని ద మ | పా స ని ని ద దా | సా - - ||
- నే రు చు - - కొం - | టి - - నే - - | ను - - ||

- ప ద స రి గ రి స ని ద ప | మా పా ద ప | మా గ రి || స
- నీ - వే - - - - - మి - | సే - - - | సే వే - || - ॥ఊరకున్న॥

చ. - ద దా ని ద దా ని ద దా ని ద | స ని ద రి సా - ద | ని ద పా ||

- చు ట్టు - - ము - - లై - - | న - - - - - - - | వా - రు ||

- ప ద పా ప మ ప మ గ రి | రి స రీ | మా పా ||

- సో ల సి సో - - - ల - | సి - - | యం త ||

- ద దా ని ద దా ని ద దా ని ద | స ని ద రి సా - ద | ని ద పా ||

- తి ట్టి - - నా - - - - - | యె - - - గ్గ - - | లౌ - నా ||

- ప ద పా ప మ ప మ గ రి | రి స రీ | మా పా ||

- తే - జ మే - - - గా - | - - - | కా - ||

- ని ద సా రీ రీ | రి స రీ | ప మ గ రి రి స ||

- వో - ట్టి నీ వు | కో - ప | గిం - - - చి - ||

- ప ద సా రీ గ రి సా | ని ద మా పా స ని | ని ద దా సా ||

- ఊ - ర కే - - యే | మ - - ని - - | నా - - ను ||

- ద సా స ని ద రి సా - ని | ని ద పా | ప ద మా పా ||

- న ట్ట న - డు - మ - - | ను - - | నా - - కు ||

- రి మ పా స ని ద పా | మ ప ద ప స ని ద ప | మ గ రీ సా ||

- న - వ్వు వ - - చ్చి | ని - - - - - - - - | - - - - || ॥ఊరకున్న॥

అవతారిక :

చరాచరమయమగు సృష్టియందు పరమాత్ముడగు శ్రీ వెంకటేశ్వరుడు నిండి యున్నాడనియు, అతనిని దక్కవేరేదియు కనగోరము, వినగోరము అనుచు ఎచటనుండి జీవులు శరీరములను పొందుచున్నవి, వేరువేరు విధములగు జీవిత నాటకములను ఆడుచు ఎచటికి పరమ పదించుచున్నవి యనెడి చింతయు, దైవభేదములును, మాకక్కరలేదని తిరువేంకటేశ్వరునిపై భారముంచిన అయ్యవారు చెప్పుచున్నారు.

ముఖారి — ఆది

ఎందు బోడమితిమో యెఱగము — మా
కందువ శ్రీహరి కరుణే కాక ! ॥పల్లవి॥

ఏటి జన్మమో యెఱగము - పర
మేటిదో నే మెఱగము
గాటపు కమలజుగాంచిన యీ
నాటకుడే మానమ్మిన విభుడు ! ॥ఎందు॥

ఎవ్వారు వేల్పులో యెఱగము - సుర
లెవ్వరో నే మెఱగము
రవ్వగు శ్రీసతి రమణుడు మా
కవ్వన జోదరుడంతరి యామి ! ॥ఎందు॥

ఇంకా నేటిదో యెఱగము - యీ
యంకెల బాముల నలయము
జంకెల దనుజుల జదిపిన తిరు
వేంకటేశుడు మా విడవని విభుడు ! ॥ఎందు॥

ప. రీ రిం గం రిం సం సం సం | ని ద ద మ | పా - - ||
ఎం దు బో డ మి తి మొ | ఎ అ గ ము | మా - - ||

మా ప ప ప సం ని ని ద ద | సం రిం గం రిం రీ గం సం | సా సా ||
కం దు వ (శ్రీ) - - హా - రి | క - రు - ణే - - | కా క || ॥ఎందు॥

చ. పా ప ప ప ప ద ప | మ మ ప మ | గ రి గ స ||
యిం కా - నే - టి దో | యె అ గ ము | యీ - - - ||

సా రి మ గ రి రి స | స స స స | సా - - ||
అం కె ల బా - ము ల | న ల య - | ము - - ||

రి మ ప ప ప ద ని ద | ప ద సం ద | సా సా ||
జం - కె ల ద ను జు ల | జ ది పి న | తి రు ||

సం రిం గం రిం రిం సం సా | ని ద మ మ | ప ద సా ||
వేం క టే - శు డు మా | వి డు వ ని | వి భు డు || ॥ఎందు॥

అవతారిక :

ఈ పదమునందలి నాయిక ముగ్ధ. స్వాధీనపతిక. తన పంతములు చెల్లి తన కడకు స్వామి రాగా సిగ్గుల భరిణెయగు యీమె చేసెడి పనులను గమనించిన చెలులు "ఏమమ్మా ! నీ కాంతుడు వచ్చి కన్నులెదుటనుండగా యింకను చింతించుచున్నట్లున్నావు. ఏకాంతముగా నాకు చేరికనున్న స్వామితో నీవు పలుకులాడుకొనవలదా ? ఇంకను వంతులు వాసులు ఎంచుకొనవచ్చునా! నీపై మక్కువతో మనసిచ్చిన స్వామి సన్నిధిని ఈ మౌనములేలనమ్మా! లక్కవలె కరిగిన యాతనికి నీ లాగులెల్ల జూపి యానందింపజేయవలదా ? శ్రీ వేంకటేశ్వరుడగు స్వామియే నీ యందు వావి వరుసలను కలుపుకొని నిన్ను కూడియుండగా యింకను తలవంచుకొనెదవేలనమ్మా? ఈ కథలన్నిటిని కట్టిపెట్టి విభుడైనవాని కృపకు పాత్రురాలవై సంతోషమున నుండవే. నీ విధము చూడ కప్పురము తిన్న నోటికి కారమువలె నున్నది". అని వ్యంగ్యముగా అమ్మవారగు అలమేలు మంగకు సిగ్గులుడుపుచున్నారని అయ్యవారు చెప్పుచున్నారు.

ముఖారి — ఆది

కప్పురము దిన్ననోట గార మేలే
యిప్పుడే కంటిమి వేసాలిక నేలే ! ||పల్లవి||

కాంతుడు వద్దికి వచ్చి కన్నులెదుట నున్నాడు
చింతలెల్ల దీరినాను సిగ్గులేలే
మంతనాన మాటాడగా మరగులే పెట్టేవు
వంతువరుసలు వచ్చె వాసులేలే ! ||కప్పు||

మక్కువ చల్లి యాతడు మనసెల్ల నిచ్చినాడు
మొక్కలము దీరినాను మోనమేలే
లక్కవలె గరగీ నీలాగులెల్లా జూచి చూచి
చక్కనాయ బనులెల్లా జాగులేలే ! ||కప్పు||

శ్రీ వేంకటేశ్వరుడు చేరి నిన్ను గూడినాను
వావులు గలసె తలవంచ నేలే
వేవేలు వచ్చె నీకు విభుడాతడైనాడు
కైవశమైన మీద కతలేలే ! ||కప్పు||

ప. - ప పా మా గ రి | రి స రీ గ రి | స స సా ||
- క ప్పు ర ము - | ది - న్న - - | నో - ట ||

- ని ధ సా రీ మా | పా - - | ప మ గ రి ||
- కా - ర మే లే | - - - | - - - - ||

- ప దా సా ఠీ గ రి | సా ని ద | ద మా - ||
- యి ప్పు డే కం - - | టి మి - | - - - ||

ప పా ద ప మా ప మ గ రి | రి స స ని ధా | సా - రి మా ||
వే సా - - లి - - క - | నే - - - - | లే - - - ||

చ. - రి మ పా ద ప ప మ | గ రి రి స | రి ప మ గ రి సా ||
- (శ్రీ) - వేం - క శే - | శ్వ రు డు - | ని - - - - న్ను ||

- ని ద సా రీ మా | ప మ గ రి స రి | మా పా ||
- చే - రి ని న్ను | కూ - - - డి - | నా ను ||

- ప ద సా రీ గ రి సా | స స ని ద ద మ | పా ని ద ద ప ||
- వా - వు లు - - గ | ల - - - సె - | త - - ల - ||

- మ పా ద ప ప మ ప మ గ రి | స రి గ రి ప మ గ రి | సా - - ||
- వం చ - - నే - - - - - | - - - - - - - - - | లే - - ||

- ప ద సా రి స రీ | మ ప మ గ రి సా | సా - - ||
- వే - వే లు - వ | చ్చె - - - - ని | కు - - ||

- స స సా - ని ని ద ద మ | ప స ని ని ద దా | సా - - ||
- వి భు డా - - త - డై - | - - - నా - - | డు - - ||

- ప ద పా రి గ రి సా | స స ని ద ద ప | పా ని ద ద ప ||
- కై - వ శ - - మై | న - - - మీ - | ద - - - - ||

- మ పా ద ప ప మ ప మ గ ౧ | ౧ రి గ రి ప మ గ రి | సా - - ||
- క త - - - - - - తే - | తే - - - - - - - | - - - ||

అవతారిక :

ఈ పదమునందలి నాయిక సామాన్య. ఈమె నాధుడగు శ్రీ వేంకటేశ్వరుని "స్వామీ ! మీపరాకులుమాని నేను పిలచినప్పుడైన నాతో పలుకలాడరాదా ! పిలిచి పిలిచి యలసిన నాపెదవులు బెండువారినవి. నిలువున నివ్వెరగై యున్న నన్ను నీ చేతులతో చేరదీసి సంతోషింప చేయరాదా ! ననొక్కసారి చలముమాని చక్కగ జూడరాదా ! నీకు మ్రొక్కి మ్రొక్కి నాచేతులు మొనలు వారుచున్నవి మక్కువతో నొకపరి న మాటలువిని మన్నన లీయ రాదా ! నీ వెంట వెంట తిరుగుచు వేసట పడుచుంటినే, నాయింటికి రారాదా!" అని కరుణ రసము చిప్పిలునట్లు ప్రార్థించుచున్నది

రాగ లక్షణము :

వేళావళి ప్రాచీనరక్తిరాగములలో నొకటి. ఇప్పటి వాడుకప్రకారము 23 వ మేళ మగు గౌరీ మనోహారి జన్యము.

ఆరోహణ : స రి గ మ ప ద స
అవరోహణ : స ని ద ప మ గ రి స

ఇందు ప్రాచీన వాగ్గేయకారుల రచనలు అచ్చటచ్చట కనబడుచున్నవి.

వేళావళి — రూపకం

ఎందాకా నీ చలమేమి గట్టు కొంటివి
యిందు వంకనే దొర విన్నిటా నీవై తివి ! ॥పల్లవి॥

పలుకరాదా కొంత పరాకు మానరాదా
పిలిచి పిలిచి పెదవులెల్లా బెండుపడెను
నెలవుల నవ్వరాదా చేతలదగ్గరరాదా
నిలువు నివ్వెరగాయ నీకు గానే ప్రేమను ! ॥ఎందా॥

చక్కగా జూడగ రాదా చలము మానగరాదా
మొక్కిమొక్కి చేతులెల్లా మొనలాయను
మక్కువతో వినరాదా మన్ననలియ్యగరాదా

యింటికిట్టె రారాదా యిటునన్ను గూడరాదా
వెంట వెంట దిరిగాడి వేసటాయను
అంటి ముట్టి శ్రీ వేంకటాద్రీశ యేలితివి
నటున నీ తోడి రతి సౌభాగ్యమాయను ! ॥ఎందా॥

శృం : 26-119

ప. ధా ని స రి గ రీ || గ మ పా - మ గ రి స ||
ఎం దా - - - క || నీ - - - - చ - ల ||

రి గ మా ప ద ని సా స ని || ద ప మ పా - మ గ రి స ||
మే - - మి గ - - ట్టు - || కొం - - - - టి - వి - ||

రి గ మా పా ద ప ప మ || పా - - ప ద నీ ||
యిం - దు వం క - - - || నే - - డొ - ర ||

సా స ని ద ని స ని ద ప || ద ప ప మ గ రి గ రి రి స స ని ||
పి న్ని - టా - - - నీ - || వై - - - - - - తి - - - వి - || ॥ఎందా॥

చ. రి గ మా రి మ గ రీ || - - - - రి గ మా ||
పలు క రా - - దా || - - - - కొం - త ||

ప ద ని స ని ద పా మ గ రి || గ రి రి సా - - ||
ప - రా - - - కు మా - న || రా - - దా - - ||

గ రి స ని ధ ని స రీ || రి గ మా పా మా ||
పి లి చి - పి - లి చి || పె ద వు లె ల్ల ||

ప ద ని స దా మ || పా - - - - ||
ఛెం - ధు వ ఢే - || ను - - - - ||

ద ని సా రీ గ రి రి స || రి గ మా రి మ గా రీ ||
సె ల వు ల న - - - || వ్వా - - రా - - దా ||

ద ని సా రి గ మ ప మ గ రీ || గ రి స ని స ద ని సా ||
చే - త ల - - - ద - - || గ్గ - ర - రా - - దా ||

ద ని స రి గ రి స ని ద ని స రి || గ రి స ని ద ని స ని ద ప ||
ని లు వు - ని - - - వ్వో - ర - || గా - - - - - - - య - ||

ని స ని ద ద ని ద ప ద ద ప మ || గ మ ప ద ప మ గ రి సా ||
నీ - కు - గా - - - నే - - - || ప్రే - - - మ - - - ను || ||ఎందా||

అవతారిక :

ఇందలి నాయిక ఖండిత. ఈమె నాయకుని చేతను మొగ మెదుటనే ఖండించును. "నీవు నిజమగు ప్రవర్తన కలవాడవని నమ్మితిని. తెగువరులగు భామలను నీవు కలయుచునే యుంటివి. పుక్కిట విడెముతో ఒక భామకు నీవాడనని చెప్పుచున్నది నేవింటిని. నిలువ చెమటలతో వేరొక భామను ఏలితివి, నేనెరుగుదును వనితల పొందే వలదని నీవనుటయు నేనెరుగుదును. ఇప్పుడు వచ్చి నన్ను చేపట్టితివి. ఇంత వడి నేను భ్రమసియున్నాను గాని నిజ మెరుగని దాననా !" అని చెప్పుచు తనకోపమును తెలియ జేయుచున్నది.

వేళావళి — రూపకం

నిజమరివి నీవని నేనుందుదును
గజరులు చెలి యదే కదిసీ నిన్నును ! ॥పల్లవి॥

పగటుల నడుపుల బకపక నగుచును
- సం ని సం రిం సం ని || సం రిం గం సం రీం ||
- గు టి గ న ది వో || నా - - - కు ||

- గం మ గా రిం గం రీం సం ని || గం రిం సం ని ద ని సం రిం సం ని ద ప ||
- గుం ం డె లో - - ని - || అ - - - - - - - - ము్మ - - - || ||ఊ౭ర||

అవతారిక :

చెలులు నాయకుడగు శ్రీ వేంకటేశ్వరునితో అలమేలుమంగను పెండ్లాడమని ఆమె అనురాగమును వర్ణించుచు గోముగా విన్నవించుచున్నారు ఇందు ముగ్ధయగు అలమేలుమంగ చేతలును చెలులు చెప్పుచున్న చేతలును అత్యంత మనోహరములై శృంగార రసమునకు మధురమగు రూపమును తీర్చిదిద్దుచున్నవి.

శంకరాభరణం — ఆది

అలివేణిని పెండ్లాడవయా
చెలుల విన్నపను చేకొనవయ్యా ! ॥పల్లవి॥

పొలపుల దొలి తొలి చూపులు
కొలదిమీర నుంకువలాయ
చెలగి చేతులను సేసిన సన్నలు
తలపగ నలుగడ దలబాలాయ ! ॥అలి॥

ననుపున సెలవుల నవ్విన నవ్వులు
గొనకొనగ బాలకూళ్ళాయ
అనువుగ ప్రియమున నాడిన మాటలు
మనసిజ తంత్రపు మంత్రములాయ ! ॥అలి॥

వేడుక కౌగిటి వినయపు సేతలు
కూడిన కూటపు గురులాయ
యీడనె శ్రీ వేంకటేశ యేలితివి
తో డలమేల్మంగ దోమట్లాయ ! ॥అలి॥

శృం : 25—18

ప. - సని ద ప ప మ గ రి | గా - మ ప మ | పా - - ||
- అ లి వే - ణి ని పెం - | డ్లా - - డ వ | యా - - ||

- గ మా ప ప ద ని స ని | మ ప ద ని స ని ద ప | ప మ గ రి సా ||
- చె లు ల వి - న్న ప ము | చే - - - కొ - న - | వ - - - య్యా || అలి ||

చ. - మ దా ప మా గ ప మ గ | రి మ గ రి | స ధ నీ స స ||
- సొ ల పు ల దొ లి తొ లి | చూ - చి న | చూ - - పు లు ||

- స సా ప ప ప మ గ మా రీ | మ గ మ ప దా | పా - - ||
- కొ ల ది మీ - ర - - నుం | కు వ లా - - | య - - ||

- ప సా ని సా రి రి రి స | స రి గ మ గ రి సా | స ద నీ స స ||
- చె ల గి చే - తు ల ను | సే - - - సి - న | స - - న్న లు ||

- ప సా ద నీ సా స ని ద ప | మ ప గ మ రి గ స రి | ప మ గ రి సా ||
- త ల ప గా న లు - గ డ | ద - ల - ఁచా - - - | లా - - - యె ||

- స ని ద ప ప మ గ రి |
- అ లి వే - ణి ని పెం - |

వ్యాఖ్యారిక :

ఈ కీర్తనమునందు పరమాత్ముడు, "అనాది పురుషుడు అయిన హరి-సురలకు, నరు
క సులభుడగు ఆరాధ్యదైవము. ఈతని కోపముతో నెవ్వరి వరములును సరికావు.
దముల పొగడెడి విష్ణువే రామ, కృష్ణాద్యవతారములనెత్తిన వాడు. ఇట్టి హరి కృప
'గమటకు తరమా ! సామాన్యులైనవారిని పొగడి సంపాదించుకొనెడి కొండలవంటి పుణ్య
ంలు వారిని తిట్టినను వచ్చిన పుణ్యమునకు సరికావు. ఇందిరా రమణుడగు శ్రీ వేంకటేశ్వరుడే
ఓ చుటకు శిక్షించుటకు సమర్థుడు. ఈ విషయమును దనుజులు తెలిసికొనినట్లున్నారు. నిజము
క పూర దైవములు ఈతనికి సాటియా ?" అని శ్రీ వేంకటనాథుని కటాక్ష వైభవములను
న్నమయ్యవారు కొనియాడుచున్నారు.

శంకరాభరణం — ఆది

దనుజులు గనిరి తత్వమిది
వనజాక్షుని కృప వసించనేలా ! ॥పల్లవి॥

హరి పరమాత్ము డనాది పురుషుడు
సురలకు నరులకు సులభుడు
హరి కోపముతో నన్యుల వరములు
సరిగా వెంచగ జగములలోన ! ॥దను॥

వేదాంత విదుడు విష్ణుడు కృష్ణుడు
శ్రీదేవికి బతి శేఖరుడు
పోది బరస్తుతి పుణ్యముకంటే
పాదుగ హరి దిట్టే పాపము మేలు ! ॥దను॥

నారాయణు డున్నతు డచ్యుతు డుప
కారుడు శ్రీ వెంకటవిభుడు
చేరి యీతడే శిక్షించ రక్షించ
వూరదయివములు వొగి నితని సరా ! ॥దను॥

అ : 9–240

ప. - స నీ ద పా ద ని సా | మ ప ద ని స ని ద ప | మ గ మ ప ద ని స రి ||
- ద ను జు లు గ ని రి | త - - - త్వ - మి - | ది - - - - - - - ||

స స నీ ద పా పా ప మ గా గ రి | స పా మ | గ రి గ మ ప ద నీ ||
- వ న జా - క్షు ని - కృ ప - | వ సిం చ | నే - - - లా - - || ||దను||

2. స స గ రి స స ని ద ప మ ప ద ని సా |
- ద ను - జు లు - గ - ని - రి - - |

చ. - ద దా ద దా ప ద న స ద ప | ప మ దా పా ప మ | గ మ పా ||
- హ రి ప ర మా - - - త్మ డు | నా - - ది పు - | రు షు డు ||

- రి గా మ పా ప ని దా పా ప మ | గా గ రి ప మ గ రి | సా - - ||
- సు ర ల కు న రు - ల కు - | సు ల - భు - - - | డు - - ||

- రి గా మ పా ప ద నీ సా - - | స రి గ మ గా గ రి | ప మ గ రి స స ||
- హ రి కో - ప - ము తో - - | న - న్యు ల వ ర - | ము - - - - లు ||

- స రీ గ సా స గ రీ సా స ని | ద ప ప మ గా | రి గ మ ప ద ని స రి ||
- స రి గా - నెం - - చ గ - | జ గ ము - ల | లో - - - న - - - ||

- స నీ ద పా ద ని సా |
- ద ను జు లు గ ని రి |

అవతారిక :

ఈ పదమునందలి నాయిక ముగ్ధ– బాల. ఈమె చేష్టలను గమనించి చెలి "నటనలు చేయుచున్నావు. వింత వింత చేష్టలను చేయుచున్నావు. ఆర్తితో కరగుచున్నావు. అంతలో సిగ్గులు పడుచున్నావు. కురులన్నియు చెదరి యున్నవి. ఇటువంటి చేష్టలన్నియు నీకేలనమ్మా ! నీస్వామియగు శ్రీవేంకటేశ్వరుడు నీకు దక్కెనుగదా ! ఇకనైనను నీవు వాడిన పూవువలెనుండి నీడలు చూచుకొనుట మానవే, ఓయమ్మా !" అనుచు తన చెలిని వూరడించుచున్నది

శంకరాభరణం – ఆది

నీడల చూపులు నీకేలే యీ
వాడక వాడెడి వడ నీకేలె ! ॥పల్లవి॥

నిలువుల నటనలు నీకేలే యీ
నిలుగుల నడపులు నీకేలే
నెలవుల కరగులు నీకేలే యీ
కులికెటి నునుసిగ్గులు నీకేలే ! ॥నీడల॥

నెఱుల చెదరులివి నీకేలే యీ
నెఱవగు చదురులు నీకేలే
నెఱతనపు సరులు నీకేలే యిదె
చెఱగున మూసెదు చెలి నీకేలే ! ॥నీడల॥

నిక్కపు బోకులు నీకేలే యిదె
నిక్కలగంటివి నీకేలే
నిక్కుటి వొరపుల నీకేలే యిదె
దక్కె వేంకటోత్తముడు నీకేలే ! ॥నీడల॥

శృం : 4–66

ప. గ మ ప మ గ మ గ రి । గ మ ప మ । పా పా ॥
నీ - డ ల చూ - పు లు । నీ - కే - । తే - ॥

ద ని స రి స ని ద ప । మ ద ప మ । గ రి స రి ॥
వా - డ క వా - డె డి । వ డ నీ - । కే - లె - ॥

ద ని స రి గ మ గ రి స ని దా ప । మ ప ద ని స ని ద ప ।
వా - డ - క - వా - డె - - డి । వ - డ - నీ - - - ।

మ ద ప మ గ రి స రి ॥
కే - - - లె - - - ॥ ॥నీడల॥

చ. స ప ప మ గా రి మ గ రి స స । గ రి స ని స ధ నీ । స రి రి స ॥
ని లు వు - ల న - ట - న లు । నీ - - - కే - - । తే - యీ - ॥

స రి గ మ ప ద ద ప । మా ద ప మ గ మా । పా - మ పా ॥
ని లు గు ల న డ ప్పు లు । నీ - - - - కే । తే - - - ॥

ప ద నీ సా స రి స రి రి స । స రి గ మ గ రి మ గ । సా సా ॥
నె - ల వు - ల క ర గు లు । నీ - - - కే - - - । తే యీ ॥

గ మ పా ప ద నీ స గ రీ సా - ని । ద ప ప మ మ ద । పా - మ గా మ రి ॥
కు - లి కె - టి ను - ను ని - - । గ్గు లు నీ - - - । కే - - తే - - ॥
॥నీడల॥

అవతారిక :

ఈ కీర్తనమునందు "పట్టపుదేవివైయైన అలమేలు మంగాధిపా ! నీ భావములను తెలుసుకొనుట నావశమా, పలుకు పలుకులాడు నీ నోటిని నీపలుకులకే అంకితముచేయుట, పలువిషయములను చూచు కన్నులను, నీ రూపు చూచుటకే నియమించుకొనుట, వీనులవిందగు నీ కథలను వినుటకే చోటిచ్చుట, దేహమును నీపనులకై నియమించుట మొదలగునవి చేయగలిగినచో చాలదా! నేనెంతటివాడను? ఇట్టి భావములను నాయందు ప్రేరేపించుటకు నీదే భారము. అదియే నాభాగ్యము." అని అయ్యవారు మనోవాక్కాయ కర్మలచే పరమాత్ముడగు శ్రీవేంకటేశ్వరుని, పద్మావతీరమణుని, తాము ఎట్లు కొలుచుకొనుచున్నారో చెప్పుకొనుచున్నారు.

శంకరాభరణం – రూపకం

నీ చిత్తము నాభాగ్యము నేనెంతటి వాడను
యేచినీవు రక్షించేదే యెక్కుడు పుణ్యమింతే ! ॥పల్లవి॥

పాటించి నీ భావము పట్టవశమా తలచి
మేటి నామనసు నీకు మీదెత్తుటింతే
నూటికైన నీనామము నుడుగగ వశమా
మాటలు నీసెలవుగా మట్టు పెట్టుటింతే ! ॥నీచి॥

వేవేలైన నీకథలు వినగ నాతరమా
సోవగా వీనులు తావు చూపుట యింతే
దేవ నీ సాకారము ద్రిష్టించ నావశమా
పావనముగా నందులో బని గొను టింతే ! ॥నీచి॥

గట్టిగా నిన్ను బూజించ గమ్మటి నావశమా
నెట్టన నామేను నీకు నేమించు టింతే
పట్టపలమేల్మంగపతివి శ్రీవెంకటేశ
జట్టిగొను కొరకు నీశరణను టింతే ! ॥నీచి॥

ప. సా - ని ద ప ప మ || మ ద పా ప మ గా గ మ రి ||
నీ - - చి - త్త ము || నా - - భా - - గ్య - ము ||

సా స రి గా గ మ ప ప || ప మ పా ప ద నీ సా ||
నే - - నెం - - త టి || వా - - - - డ ను || ||నీ చి త్త ము||

2. స రి గ మ గ రి స ని ద ప || మ ప ద ని స ని ద ప ప మ గ రి ||
నీ - - - చి - - - త్త ము || నా - - - భా - - - గ్య - ము - ||

స రి గ మ పా గ మా రి గా || ప మ పా ప ద నీ సా ||
నే - - - - నెం - త టి || వా - - - - డ ను ||

స ని సా రీ రి || స రి గ మ రి గ సా స ||
ఏ - చి నీ వు || ర - క్షిం - - - చే దే ||

స రి నీ ని స దా ద ని పా || ద ప మ గ మ ప ద ని ||
యె - - క్కు - డు పు - - || ణ్య - ము - గా - క - ||

చ. - స సా సా || స ధ నీ స రి రి రి || - స రీ గ మ || పా - గ మ రి స ||
- పా టిం చి || నీ - - భా - వ ము || - ప ట్ట వ ళ || మా - త - ల చి ||

- స పా ప ప మ గ || గ ప మ గ మ రి గ ||
- మే టి నా - - - || మ - న - సు నీ కు ||

- మ గ మా పా || ద ప మా పా - - ||
- మీ - దె త్తు || టిం - - తే - - ||

- మ గ మా పా ప || ద ప మ గ మ ప ప ద నీ ||
- నూ - టి కై న || నీ - - - నా - మ - ము ||

సా గ రి సా స ని స ద నీ || సా - - - ||
ను డు - వ గ - వ - శ || మా - - - ||

- స ని స రీ రి || స రి గ మ రి గ సా స ||
- మా - ట లు నీ || నె - ల - పు - గా క ||

స రి ని ని స దా ద ని పా || ద ప మ గ మ ప ద ని ||
మ - - ట్టు - పె - - ట్టు || టిం - - - తే - - - ||

॥నీ చిత్తము॥

అవతారిక :

మనోవాక్కాయ కర్మములచే ఎవ్వరు తమ్ము తాము నీకు సమర్పించు కొను చున్నారో వారికి గాక యెవరికి ముక్తి యలవడునని ప్రశ్నించుచు మానవ జన్మకు సాఫల్యము లగు జ్ఞానము, దానము, దయ, శాంతము, ప్రియవాక్కులు, భగవత్ చింతన, ధర్మపరాయణత్వము కలిగి నిన్ను దర్శించుట యను ఫలమును పొందుట తప్ప వేరేమియున్నవి ? ఇట్లు జీవులు సాధించుటకును నీదయాదృష్టియే కారణముగదా!" అని అన్నమయ్యవారు యీకీర్తన మున ఆధ్యాత్మిక చింతనము చేయుచున్నారు.

రాగ లక్షణము :

ప్రాచీన రాగములకు ఆరోహణావరోహణములు అంతనిర్దుష్టముగా కనబడవు. అట్టి రాగములలో శుద్ధవసంతమొకటి. దీనిని యిప్పటి వాడుక యందుగల మేళకర్తలలో 29 వ దగు శంకరాభరణ జన్యముగా చెప్పియున్నారు. కాని శంకరాభరణమునుండి దీనిని వేరు చేయుట కొంచెను కష్టసాధ్యమే ! ఇతరుల రచనలు యీరాగమున కానవచ్చుటలేదు. బహుశః శంకరాభరణము నుండి దీనిని విడదీయుట అనావశ్యము, అసాధ్యము అని యితర వాగ్గేయకారులు తలచి యుండవచ్చునని తోచుచున్నది. వక్రములగు కొన్ని దాటు స్వరప్రయోగములను గమనించి రాగ భావమును పోషించుకొనవలెను.

ఆరోహణ : స రి గ మ ప ద ని స

అవరోహణ : స ని ద మ ప మ గ రి స ।

శుద్ధవసంతం — ఝుంపె

అంతరంగమెల్లా శ్రీహరి కొప్పించ కుండితే
వింతవింత విధముల వీడునా బంధములు ! ॥పల్లవి॥

మనుజుడై ఫలమేది మఱి జ్ఞానియౌదాకా
తనువెత్తి ఫలమేది దయ గలుగుదాకా
ధనికుడై ఫలమేది ధర్మము సేయుదాకా
పనిమాలి ముదిసితే పాసేనా భవము ! ॥అంత॥

చదివియు ఫలమేది శాంతము గలుగుదాకా
పెదవెత్తి ఫలమేది ప్రియ మాడుదాకను
మదిగల్గి ఫలమేది మాధవు దలచుదాకా
యెదుటతా రాజైతే నేలేనా పరము ! ॥అంత॥

పావనుడై ఫలము భక్తి గలిగినదాకా
జీవించేటి ఫలమేది చింత దీరు దాకను
వేవేల ఫలమేది శ్రీ వేంకటేశు గన్నదాకా
భావించి తా దేవుడైతే ప్రత్యక్షమవునా ! ॥అంత॥

అ : 5–262

ప. గ మ ప పా । ద ని సా స ॥ స గ రి స ని । ద మ పా మ ॥
అం - త రం । గ - మె ల్ల ॥ శ్రీ - హ రి - । కొ - ప్పిం చ ॥

గా రి గా । మ గ రి స రీ - ॥ గా మ పా । ద ద మ గ రి ॥
కుం డి తే । - - - - - - - ॥ విం త విం । త వి ధ ము ల ॥

గ మ ద మ ప । గ మ రి సా ॥
బం - ధ ము లు । వీ - డు నా ॥ ॥అంత॥

చ. రి గ మ గ రి । స ని సా స ॥ రి గ మ ప ద । మ గ మ ప ప ॥
మ ను జు డై - । ఫ ల మే ది ॥ మ రి జ్ఞా - ని । యౌ - దా - క ॥

గ మ పా ప । ద ద దా ద ॥ ప ద ని స ని । ద మ పా ప ॥
త ను వె త్తి । ఫ ల మే ది ॥ ద య క లు గు । దా - కా - ॥

ద ని స రీ । గ రి స స ని ॥ స రి గ మ గ । రి రి సా స ॥
ధ ని కు డై । ఫ ల మే - ది ॥ ధ - ర్మం - బు । సే యు దా క ॥

ప ద ద ద ద । ప ద ని స ని ॥ ద మ పా మ । గ రి సా - ॥
ఘ న్ని ఘా - లి । ఘు ద్ది సి తే - ॥ పా - సే న । భ వ ము - ॥ ॥అంత॥

అవతారిక :

ఇందు నాయిక సౌందర్యమును సౌకుమార్యమును ఆమెతోడి పొందులయందలి ఆనందమును శ్రీవేంకటేశ్వరునకు చెప్పుచున్నారు. "ఆమె కొప్పునుండి విరులు రాలుట వసంతమనియు ఆమె తనువల్లరియందలి తావులవలన కలుగు వేడి వేసవియనియు, ఆమె కౌగిళులయందు నీపై వ్రాలెడి స్వేదబిందువులు తొలకరి జల్లులనియు, ఆమె చూపుల జల్లులు శరత్కాలపు వెన్నెలలనియు, ఆమెరతులయందు నింపెడి పులకలే హేమంతకాలమనియు, ఆమె వలపుల వంపులే శిశిర కాలమనియు" సఖి తన చెలియందు నిండియున్న ఋతు సంపదలను చెప్పుచు ఆతనికి ఆమెపై మోహాము రెట్టించునట్లు చేయుచున్నది.

ఇందు అయ్యవారు ఉపమానములను చెప్పుటయందు తమకుగల నైపుణ్యమును అతి సున్నితముగా కనబరచుచున్నారేమో ననిపించుచున్నది.

శుద్ధవసంతం — ఆది

కాలములారును గలిగి నీకు నిదె
బాలకి యందే పైపై నీకు ! ॥పల్లవి॥

సతి కొప్పు విరులు జల జల రాలిన
లతల వసంతకాలము నీకు
కతగా దన మైకాకలు చూపిన
అతి వేసవికాల మప్పుడేనీకు ! ॥కాలము॥

కాగిటి చెమటల కడునిను దడిపిన
కాగల తొలకరి కాలమది
వీగని చూపుల వెన్నెల చల్లిన
రాగిన మతికి శరత్కాలంబు ! ॥కాలము॥

లంచపు బులకల లలన నీరతుల
కంచపు హేమంత కాలమది
యెంచగ శ్రీ వేంకటేశ వలపుసతి
పంచ శిశిరకాల వైభవ మాయ ! ॥కాలము॥

శ్లో : 26—88

ప. స నిదమ పమగరి । సగ రిస । ని̣సధ ని̣ ॥
కా - లము లా - రును । కలిగెనీ । - కు నిదె ॥

స రిగమ గ రిగా । మపదని । సని సా ॥
బా - ల కి యం - దే । పై - పై - । నీ - కు ॥ ॥కాలము॥

చ. స స దమప గమరి । పమగరి । సని̣సస ॥
స తి కో - ప్పు వి రు లు । జ ల జ ల । రా - లి న ॥

దని̣ సరి సని̣ సధ । ని̣ సరి స । రిమగా ॥
ల త ల వ సం - - త । కా - ల ము । నీ - కు ॥

గ మ పా దమ పా । మపద ని । స నిసస ॥
క త గా ద న మై । కా - క లు । చూ - పి న ॥

స గ రి గ గ రి సా । నిద మ ప । దని సా ॥
అ తి వే - స వి కా । ల మ ప్పు డే । నీ - కు ॥ ॥కాలము॥

అవతారిక :

ఇందలి నాయిక స్వాధీనపతిక. ఈమె తన నాధునితో ప్రణయకలహములాడగా వారు ఇరువురు యెడమొగము పెడమొగములు కాగా అది చూచిన సఖులు "ఈమెయు నాతడును నవ్వుకొనుటలు, వారి సిగ్గులకే మూలములు, వారి కలికితనములు కాయపు కాకలను పెంపొందించుటకే మూలము'' అనుచున్నారు.

రాగ లక్షణము :

పూర్వగౌళ ప్రాచీనరాగములలో నొకటి. కాని శంకరాభరణ జన్యమైనను, సంచార సందర్భములలో ఇతర రాగములలో కలిసి పోవుచుండుట వలననేమో ఇది ప్రచారమునుండి తొలగిపోయినదని తోచుచున్నది. ఇట్లే ప్రాచీనరాగములయందు రసవంతములగు రచనలు రాగ స్వరూపమును కనబరచుటకును లేకుండుట వలన ఆరాగములిప్పుడు వాడుకయందు లేకుండ పోయినవి. ఇది యిప్పటి వాడుక ప్రకారము 29 వ మేళమగు శంకరాభరణ జన్యము.

ఆరోహణ : స గ రి గ స రి మ ప ద ని స

అవరోహణ : స ని ధ ప మ గ రి స

పూర్వగౌళ — రూపకం

ఇద్దరూ నెదిరించిరి ఇన్నిటికి మూలము
పొద్దు వొద్దుకు మనము బుద్ధి చెప్ప నేటికే ! ॥పల్లవి॥

నెలవి నవ్విన నవ్వు సిగ్గులకు మూలము
కలికి తనము కాకల మూలము
పలుకులు లోలోనె పై కొనుటకు మూలము
వెలసె నన్నిపనులు వేగిరించ నేటికే ! ॥ఇద్దరూ॥

కొనగోరి చెనకులు కోరికలకు మూలము
పెనగులాటలు కడు ప్రియమూలము
తనివోని కొసరులు తమకముల మూలము
యెనసె దనంతటనె యెచ్చరించ నేటికే ! ॥ఇద్దరూ॥

మొగమొగాలు చూచుట మొక్కులకు మూలము
తగవులు కూటమికి దానెమూలము
నిగిడి (శ్రీ) వేంకటాద్రి నిలయుడు సతినేతె
పగటున నిక వేరే బాసదుగ నేటికే ! ||ఇద్దరూ||

శృం : 27–375

ప. - స రి మ గ ప ప || ప మ గ గ రి రీ సా ||
- ఇ - ద్ద రూ నె ది || రిం - - - - - చి రి ||

ప మ గా ప ద ప ద ని స || రి స ని ద పా ప మ గ రి సా ||
ఇ - - న్ని టి కి - - - || మూ - - - - ల - - - ము ||

- గ ప పా ప || ద ప మ గ మ రి గ పా ||
- పొ ద్దు వొ ద్దు || కు - - - మ - న ము ||

- ద ద ప ద ని స ని ద || పా - గ మ పా - ||
- బు ద్ధి చె - - - ప్పె - || నే - - టి కే - || ||ఇద్దరూ||

చ. - ప ద ని స రీ ని స రీ || స రి మ గ గ మ రీ సా ||
- సె ల వి - - - న - || వ్వి - న - న - - వ్వు ||

- ని రి స ని స ద స ని ద ప || ద ప మ గ ప ద నీ సా ||
- సి - గ్గు - ల - కు - - - || మూ - - - - - - ల ము ||

- ని స రి స రీ || రి మ గా గ మ రీ రి గ సా ||
- క లి కి - త || - - - న - - ము - - ||

స రి ప మ గ రి మ గ సా || నీ రి స ని స స ద నీ సా ||
కా - - - క - ల - కు || మూ - - - - - - - ల ము ||

- స స స సా - || ని స గ రి స ని ద ని సా ||
- ప లు కు లు - || లో - - - లో - - - నె ||

- స రి ని స ద ని || ప ద ని స రి స ని ద పా ||
- పై - కొను టకు || మూ - - - - - ల - ము ||

- ప ద ని ప ద ప || ప గ మా ప ద మ ప గ మ రి గ ||
- వెల సె - న - || న్ని - - ప - ను - లు - - - ||

స రి రి రి మ గ మ || ప ద ని స ని ద ప మ గ రి సా ||
వే - గి రిం - - చ || నే - - - - - టి - కే - - || ||ఇద్దరూ||

అవతారిక :

ఈ పదమునందలి నాయిక స్వాధీనపతిక, ప్రౌఢ. నాయకుడగు శ్రీ వేంకటేశ్వరుని కృపాకటాక్షమునకు మురిసిపోవుచు " నీ సోయగము, నీ మోవితీపులు, నీగోటి మదనరేఖలు, నీ చెట్టాపట్టాలు, నీచేసేటి సేతలు, ఎడమెరుగని నీ కౌగిళులు, నీ మోహాములు, నీ సరసములు, నామనసునకు తనువునకు పరవశమును కలిగించుచున్నవి. నీవు నాతో నాడిన మాటలు గురిగా నెల్లప్పుడును తలచుకొనుట తప్ప నాకేమియు వలదు." అని ప్రియునికి చెప్పుకొనుచు అమ్మవారగు అలమేలుమంగాదేవి ఆనందించుచున్నది.

రాగ లక్షణము :

నీలాంబరి ప్రాచీనరక్తిరాగములలో నొకటి. ఇది యిప్పటి వాడుక ప్రకారము ఇరవై తొమ్మిదవ మేళమగు ధీరశంకరాభరణజన్యము. 'ప ని ద ని ప' అను ప్రయోగమున కైశికి నిషాదము పలుకుచున్నది. అదియే భాషాంగస్వభము. కొందరు లక్షణకారులు దీనిని 28వ మేళమగు హరి కాంభోజి జన్యమనియూ, చెప్పియున్నారు. ఇదిన్యాయముకాదు. ఇందుకాకలి నిషాద ప్రయోగము ప్రధానముగానుండి సకృత్తుగా కైశికి నిషాదము పలుకుచుండుట వలన ఇది 29 వ మేళకర్త జన్యమనుటయే యుచితముగా తోచుచున్నది. విలంబకాలమున దీర్ఘములగు స్వరములను వొడుగులతో పలికించుకొనుచు ప్రస్తరించునప్పుడే యీ రాగచ్ఛాయలు ఒప్పి నిండుదనము నిచ్చును.

ఆరోహణ : స రి గ మ ప ద ప ని స

అవరోహణ : స ని ద ని ప మ గ రి గ స ।

కొన్ని ప్రాచీనరాగములు ఆరోహణావరోహణములపైనను, జనకరాగములపైనను అంతగా ఆధారపడక కొన్నిస్వతంత్రములగు సంచార సందర్భములు గలిగి శోభించు చుండుట కర్నాటక సంగీతమునందు పరిపాటి. బేగడ, నీలాంబరి, ఆనందభైరవి, అఠాణా, దేవగాంధారి, మొదలగు రాగములిటువంటి కోవకు చెందినవి.

నీలాంబరి — రూపకం

ఉన్నవేమి గుఱిగావు వొద్దనుండి నీవునాతో
అన్నమాటలే గుఱుతు అప్పటికప్పటికి ! ॥పల్లవి॥

చూపులకు గుఱుతు నీసోయగమైన మేను
తీపులకు గురి నీ తేనెమోవి
కోపములకు గుఱి నీగోరి మదన రేకలే
చేపట్లకు గుఱి నీ చెట్టాపట్టాలే ! ||ఉన్న||

చిత్తమునకు గుఱుతు సేసేటి నీచేతలే
హత్తి నాయాసకు గురి అంటుగాగిలి
మొత్తపు నవ్వుకు గురి ముంచిన నీసుద్దులే
గుత్తపు వలపులకు గురి నీమోహములు ! ||ఉన్న||

పంతముల కెల్లా గురి పరచిన పానుపే
సంత సములకు గురి సరసములే
ఇంతలో (శ్రీ) వేంకటేశ ఇట్టె నన్ను గూడితివి
మంతనాల కెల్లా గురి మతి పరవశమే ! ||ఉన్న||

శృం: 26–302

ప. సాం స ని ద ని స ని పా || ని ప ప మ మ గ రి ప మా ||
ఉ న్న - వే - - - మి || గు - ఱి - గా - - - వు ||

గ రి గా మ ప ద ప మ గ || రి గ మ ప మ గ గ రి గ స ||
వొ - ద్ద నుం - డి - - - || నీ - వు - నా - - - తో - ||

స ప ప ప మ గ మ మ || రి గ మ ప మ గ మ గ మా ||
అన్న మా - - - ట లే || గు - ఱు - తు - - - - ||

మ గ మా పా స ని సా రి గ || గ స సా - - ||
అ - ప్ప టి క - ప్ప టి - || కి - - - - || ||ఉన్న||

చ. ప ప పా ని ప ప ప మ గ || రి ప ప గ మా - - ||
చూ పు ల - - కు - - - || గు ఱు తు - నీ - - ||

రి గ మ ప ని ని̣ ద ప మ గ రి గ || మ ప మ గ సా - - ||
సో - య - గ - - - మై - న - || మే - - - ను - - ||

స స స ని̣ ధ ని̣ సా || స ప ప ప మ గ మా ||
తీ పు ల - - - కు || గు రి నీ - - - - ||

మ గ రి గ మ ప మ గ రి గ మ ప || మ గ గ రి గా సా ||
తే - - - నె - - - - - - - - || మో - - - - వి ||

మ గ మా ప ప ద ప మా || ప స̇ స̇ ని ద ని పా ||
కో - ప ము ల కు - - || గు ఱి నీ - - - - ||

స ని సా రి̇ రి̇ గ̇ స̇ || స̇ ని ద ని స̇ రి̇ స̇ ని పా ||
గో - రి మ ద న - || రే - - - క - - - తే ||

మ గ మా పా ద ని ద ని స̇ ద || ప ప ప ప మ గ మా ||
చే - - ప - - - - ట్ల కు || గు ఱి నీ - - - - ||

రి గ మ ప ద ప రి గ మ ప ద ప || మ గ గ రి గా సా ||
చె - ట్టా - - - ప - ట్టా - - - || లే - - - - - ||

||ఉన్న||

అవతారిక :

పద్మావతీ దేవిని తలచుకొనుచు విరహార్తుడైన శ్రీనివాసుడు ఆమె సౌందర్యమును ఊహించుకొనుచు తన చేతలయందు ఆమెకు వెగటు కలిగినదాయనియు, తన్ను విడచి యిప్పుడేడనున్నదో, యెట్లున్నదో యనియు పరితపించుచున్నాడని అయ్యవారు యీ పదమునందు నాయకుని విరహమును వర్ణించుచున్నారు.

రాగ లక్షణము :

దేశాక్షి ప్రాచీనములగు ప్రసిద్ధరాగములలో నొకటి. ఇప్పటి వాడుక ప్రకారముగా ఇది 29 వ మేళమగు శంకరాభరణ జన్యము.

ఆరోహణ : స రి గ ప ద స

అవరోహణ : స ని ద ప మ గ రి స ।

ప్రాచీనరాగములలో కొన్ని కాలక్రమమున మరుగునపడి వాటికి సన్నిహితములుగా నుండిన కొన్ని యితరరాగములు ప్రచారమునకు ఎక్కువగా వచ్చుట జరుగుచున్న ఒక సత్యము. ఉదాహరణకు స ని ద ని ద ప అను నప్పుడు కైశికి నిషాద ప్రయోగము గలిగి బిలహరి యను పేరుతో భాషాంగముగా నుండిన రాగము దేశాక్షిని ప్రక్కకు నెట్టినది. ఇట్లే సామంతమును కేదారము, యీ కేదారమును నీలాంబరి ప్రక్కకు నెట్టివేయుట జరిగినది. ఇటువంటిరాగములు కర్నాటక సంగీతమునందెన్నియో గలవు. ఇప్పటికిని దేశాక్షి రాగస్వరూపమును తెలియజేయుటకు మహానుభావులైన పురందరదాసులవారి గీతమొకటి ఆధారముగానున్నది. ఇంకను కొన్ని గ్రంథములయందు శైలదేశాక్షి నారాయణదేశాక్షి మొదలగు రాగములు కనబడుచున్నవి. కాని దేశాక్షికిని, వీటికిని అంతగా సంబంధము కనబడుటలేదు.

దేశాక్షి — ఆది

యేడనున్నదో యీతరుణి
చూడక చూచిన చూపులలోన ! ॥పల్లవి॥

మేతల మరిగిన మీల పిల్లలకు
నింతలు నేరిపె యీతరుణి
కాంతాళించిన కన్నులనీళ్ళ
చెంతల నిండిన చెరువులలోన ! ॥యేడ॥

ముత్తెపు నవ్వుల మురిపెంబువ్వుల
యెత్తులేకట్టి యీతరుణి
లత్తిక మోవికి లంచముగాపై
మెత్తిన దంతపు మెరుగులలోన ! ||యేడ||

పసని చీకట్ల పలుమరుంద్రవ్వి
యిసుక పాతరలె యీతరుణి
కసిగాట్ల వేంకటపతి కౌంగిట
రసములొలుక నేరము లెన్నుచును ! ||యేడ||

శృం : 3-560

ప. సా రి గా ప మ గ | రి స రి గ | పా - - ||
యే డ ను న్న గో - | యీ - త రు | ణి - - ||

పా ద రి స ని ద ప | ప ద ద ప | మ గ రి స ||
చూ డ క చూం - చి న | చూ - పు ల | లో - న - || ||యేడ||

చ. ద రి స ని ద ద ద ప | ద రి స ని | ద ద ద ప ||
మే - త ల మ ర గి న | మీ - ల పి | - ల్ల ల కు ||

ద రి స ని దా ద ప | దా స స | సా - - ||
నిం - త లు నే రి పె | యీ త రు | ణి - - ||

ప ద స రి గ మ గ రి | సా గ రి | స ని ద ప ||
కా - తా - ళిం - చి న | క న్ను ల | నీ - - ళ్ల ||

ప ద ద రి స ని ద ప | ప ప ద ప | మ గ రి స ||
చెం - త ల నిం - డి న | చె రు వు ల | లో - న - || ||యేడ||

అవతారిక :

ఈ కీర్తనమునందు "అనేక జన్మముల నెత్తిన జీవునకు యీ దేహమెంతో ప్రియమగుచున్నది ! వాని వరుసల నెన్నుకొనుచు భోగముల ననుభవింపుచు ఆశలకు లోనగుచు, తిరువేంకటనాధుని కృపను గెలువక పంచేంద్రియములను గెలుచుట అసాధ్యమని యీదేహి తెలియకున్నాడు" అని అయ్యవారు చెప్పుచున్నారు.

దేశాక్షి – ఆది

ఎవ్వరివాడో ఈ దేహి
యివ్వల నెవ్వల నీ దేహి ! ||పల్లవి||

కామించు నూరకే కలవియు లేనివి
యేమిగట్టుకొనె నీదేహి
వాములాయ నిరువదియొక వావులు
యేమని తెలిసెనో యీదేహి ! ||ఎవ్వరి||

కందువ నిజములు గల్లలునడపి
యెందుకు నెక్కెనో యీదేహి
ముందర నున్నవి మొగిదనపాట్లు
యిందె భ్రమసీ నీదేహి ! ||ఎవ్వరి||

పంచేంద్రియముల పాలాయ జన్మము
యించుక యెఱగడు యీదేహి
అంచెల శ్రీ వేంకటాధీశ నీకృప
వంచగ గెలిచెను వడి నీ దేహి ! ||ఎవ్వరి||

అ : 5–244

ప. దా సఁ ని దా పా | మ గ ప ద | సా - - ||
ఎ వ్వ రి వా డో | యీా - డే - | హి - - ||

దా గఁ రిఁ సఁ ని ద ప | ద ప మ గ | రి గ పా ||
య వ్వ ల న - వ్వ ల | నీ - దే - | హి - - || ||ఎవ్వరి||

చ. గ ప ద ద ద ప మ గ గ రి | స రి గ ప మ గ మ రి | గ స రి గ పా ||
కా - మిం చు నూ - - - ర కే | క - ల - వి - యు - | తే - - ని వి ||

- గ పా ద సా సఁ ని ద ప | ప మ గా ప ద | సా - - ||
- యే - మి గ ట్టు - కో నె | నీ - - దే - | హి - - ||

- స రి గ ప మ గ గ రి సఁ ని ద ప | ద ప మ గ గ రి గా | ప ద స ని ద ప ||
- వా - ము - లా - - - య - ని రు | వ - ది - యొ - క | వా - - - వు లు ||

- గ పా ద రీ సా సఁ ని ద ప | ద ప మ గ రి స రి గ | పా - - ||
- యే - మ ని తె లి - సె నో | యీా - - - దే - - - | హి - - || ఎవ్వరి||

అవతారిక :

జీవుడు వేరు వేరు జన్మముల నెత్తుచు ఆయాజన్మలయందు తనచుట్టునుండెడి ఇతరులతో తనయునిగా, తల్లిగా, తండ్రిగా, భార్యగా నుండుచు వేర్వేరు భాషలను మాట్లాడుచు అస్వతంత్రుడై యుండియు స్వతంత్రునివలె సంచరించుచు ఆపదలను పైనవేసికొని యెప్పటికో అప్పటికి కొండలరాయడగు తిరువేంకటనాథుని సన్నిధికి చేరవలెనని తన పుణ్యవశమున భావించుచున్నాడని అయ్యవారు గానము చేయుచున్నారు.

రాగ లక్షణము :

దేవగాంధారి ప్రాచీనరక్తిరాగము. భాషాంగము. ఈ రాగమునందు ని సా ని అనునప్పుడు కాకలి నిషాదము, ద నీ ద అనునప్పుడు కైశికి నిషాదమును పలుకుచుండుటచేనిది 28వ మేళజన్యమా ? 29 వ మేళజన్యమా ? అను సందేహము లక్షణకారులకు కలుగుచునే యున్నది. ఇందు తరచుగా కాకలి నిషాదనే పలుకుచుండుటవలన ధీరశంకరాభరణ జన్యముగా చెప్పి కైశికి నిషాదమును భాషాంగస్వరముగా నిర్ణయించుట న్యాయము. వెంకటమఖి సంప్రదాయమునను ఈ విధముగనే చెప్పియున్నారు.

ఆరోహణ : స రి గ రి మ ప ద ని స

అవరోహణ : స ని ద నీ ద ప మ గ రి స

దేవగాంధారి – ఝంపె

ఈ జీవునకు నేది గడపల తనకు
నేజాతియును లేక యిట్లున్నవాడు ! ॥పల్లవి॥

బహుదేహ కవచముల బారవేసినవాడు
బహుస్వతంత్రముల నాపదనొందినాడు
బహుకాలముల మింగి పరవశంబైనాడు
బహు యోనికూపములబడి వెడలినాడు ! ॥ఈ జీవునకు॥

పెక్కుబాసలు నేర్చి పెంపుమిగిలినవాడు
పెక్కునామములచే బిలువబడినాడు
పెక్కుకాంతలతోడ పెక్కుపురుషులతోడ
పెక్కులాగుల బెనగి చెందుపడినాడు ! ॥ఈ జీవునకు॥

ఉండనెన్నడు దనకు ఊరటున్నడులేక
యెండలను నీడలకు యెడతాకినాడు
కొండ(ల)లో నెలకొన్న కోనేటిరాయని
యండ జేరెదననుచు నాసపడినాడు ! ||ఈజీవునకు||

అ : 11(2)–56

ప. ని ద పా ప || మ గ రీ రి || రి స రి రి మ || గ రి రీ – ||
ఈ – జీ వు || న కు నే ది || గ డ ప ల – || త న కు – ||

మ ప దా ని || స ని దా ద || ని ద పా మ గ || రి మ పా – ||
నే – జూ తి || యు ను లే క || ని – ట్టు న్న – || వా – డు – || ||ఈ జీవు||

చ. రి రి రి రి రి || రి మ గ రి రి || రి స రి గ స || రి స సా స ||
బ హు దే – హా || క వ చ ము లు || బా – ర వే – || సి న వా డు ||

స ని ధ ధ ధ || ని స రి రి రి || రి స రి మ మ || గ రి రీ రి ||
బ హు స్వ తం – || త్ర ము ల నా – || ప ద నొం – – || ది న నా డు ||

మ గ రీ రి || మ ప ద ద ద || మ ప ద స స || స ని ద ద ద ||
బ హు కా ల || ము ల బ్రిం – గి || ప ర వ శం – || బై – నా – డు ||

ని స రి స రి || రి మ గ రి రి || రి స స రి గ ||
బ హు యో – ని || కూ – ప ము ల || బ డి వె డ లి ||

సా రి గ రి గ రి స సా ||
నా – – – – డు – – || ||ఈ జీవు||

అవతారిక :

ఇందు గురువుల ఆజ్ఞమేరకు నడువుమని, తత్వజ్ఞానము మరువవలదని. శాంతగుణము వీడవలదని, వైరాగ్యంబున నుండుమని, తపస్సుచేయమని, గోవిందునితప్ప వేరొకరిని భజింపవలదని, దుర్జన సాంగత్యము చేయవలదని, తమ మనస్సునే అన్నమయ్యవారు వేడుకొనుచున్నారు.

సంప్రదాయసిద్ధమైన యిట్టి భావములు తాళ్ళపాకవారికి పూర్వులు యెవరైన గేయ రూపమున చెప్పినారో లేదోగాని అన్నమయ్యవారి యిట్టి రచనలు చూచినచో ద్రష్టలు తప్ప వేరొకరు చెప్పజాలరని తోచుచున్నది.

దేవగాంధారి – ఆది

నమ్మితి జుమ్మీ వో మనసా నాకే హితవయి మెలంగుమీ
ముమ్మాటికి నేజెప్పితి జుమ్మీ మురహరు నామమె జపించుమీ ! ॥పల్లవి॥

తలచకుమీ యితర ధర్మములు తత్త్వజ్ఞానము మఱవకుమీ
కలగకుమీ యేపనికైనను కడు శాంతంబున నుండుమీ
వలవకుమీ వనితల కెప్పుడు వైరాగ్యంబున నుండుమీ
కొలువకుమీ యితర దైవముల గోవిందునినే భజించుమీ ! ॥నమ్మి॥

కోరకుమీ దేహ భోగములు గొనకొని తపమే చేకొనుమీ
మీరకుమీ గురువుల యానతి మెఱయ బురాణములే వినుమీ
చేరకుమీ దుర్జన సంగతి జితేంద్రియుడవై నిలువుమీ
దూరకుమీ కర్మ ఫలంబును ధ్రువవరదునినే నుతించుమీ ! ॥నమ్మి॥

వెఱవకుమీ పుట్టుగులకు మరి వివేకించి ధీరుడవగుమీ
మఱవకుమీ యలమేల్మంగకు మగడగు శ్రీ వేంకటపతిని
కెఱలకుమీ మాయారతులను కేవల సాత్వికుడవు గమ్మీ
తొఱలకుమీ నేరములను సింధు రక్షకునినె సేవించుమీ ! ॥నమ్మి॥

అ : 11 (1)–192

ప. రీ ఠి రి రీ ఠి స | రీ మ గ | గ రి రీ ||
న మ్మి తి జు మీ్మి - | ఓ మ న | సా - - ||

రి మ పా ద ని సఁ ని | ద ద ని ద | ద ప పా ||
నా - కే హి త వ యి | మె లం - గు | మీ - - ||

దా ని సాఁ ని ద ద ద ప | పా - మ పా ద ప | మ గ గ రి ||
ము మ్మా - - టి కి నే - | చె - - ప్పి తి - | జు - మీ్మి - ||

రి రి రి స రి మ గ రి | రి సా రి గ | రి స సా - ||
ము ర హా రి నా - మ మె | జ పిం చు - | మీ - - - || ||నమ్మితి||

చ. రి రి రి రి గ మ గ రి | రి స రి గ | స రి స స ||
త ల చ కు మీ - - - | యి త ర ధ | - ర్మ ము లు ||

స ని̣ ధ̣ ధ̣ ని̣ స రి స | రి రి రి రి | గ మ గ రి ||
త - త్త్వ - జ్ఞా - న ము | మ అ వ కు | మీ - - - ||

మ గ గ రి మ ప దా | మ ప ద ద | ద నిఁ ద ప ప ||
క ల గ కు మీ - - | యే - ప ని | కై - - న ను ||

మ గ గ రి రి స రి రి | గ మ గ రి | రీ - - ||
క డు శాం - తం - బు న | నుం - - డు | మీ - - ||

మ గ ద ద ని సఁ ద ని | ని సఁ రిఁ సఁ | రిఁ రిఁ రిఁ రిఁ ||
వ ల వ కు మీ - - - | వ ని త ల | కె - ప్పు డు ||

రిఁ సఁ రిఁ రిఁ గఁ మఁ గఁ రిఁ | సఁ రిఁ గాఁ సఁ రిఁ | సాఁ - - ||
వై - రా - గ్యం - బు న | నుం - - - డు | మీ - - ||

ద ని సఁ స సఁ నిఁ ధాఁ ని ద పా | మ ప ప మ | మ గ రి రి ||
కొ లు వ కు మీ - - - - - | యి త ర దై | - వ ము ల ||

రి స రి రి రి రి గ మ | గ గ గ రి | సా - - ||
గో - విం - దు ని నే - | భ జిం - చు | మీ - - || ||నమ్మితి||

అవతారిక :

అనుభవములు, ఆలోచనలు, పుట్టుటలు,గిట్టుటలు, చదువుటలు, మొదలగునవన్నియు పరమాత్ముడగు శ్రీ వేంకటేశ్వరుని చేరుటకొరకు, తెలియుటకొరకు జీవులుచేయు ప్రయత్నములే నని అయ్యవారు ఈకీర్తనమునందు చెప్పుచున్నారు.

దేవగాంధారి — త్రిపుట

తలచినవన్నియుం దనకొరకే వెలిం
దెలియుట దనలో దెలియుట కొరకే ! ॥పల్లవి॥

ఉదయ మందుట భయముడుగుట కొరకే
చదువుట మేలు విచారించుట కొరకే
బ్రతుకుట పురుషార్థ పరుండౌట కొరకే
మొదిరింగనుట తన్నెరుంగుట కొరకే ! ॥తలచిన॥

తగులుట విడివడి దలంచుట కొరకే
నొగులుట కర్మమనుభవించుటకొరకే
చిగురౌట కొమ్మయి చెలంగుటకొరకే
బెగడుట దురితంబెడబాయుట కొరకే ! ॥తలచిన॥

యీవలంజేరుట ఆవలికొరకే
ఆవలినుండుట యీవలికొరకే
ఈవలనావల నెనయందిరుగుటెల్ల
శ్రీ వేంకటేశ్వరుం జేరుటకొరకే ! ॥తలచిన॥

అ : 2–71

ప. ప పా | దా ని ద పా || మ మ గ | గ రి రీ || రి రి స | రి మ గ రి ||
త ల | చి - - న || వ - - | న్ని - యు || త న - | కో - ర - ||

రీ - | రీ సా || స స ని | ధా ధా || ని సా | రి స రీ ||
కే - | వెలిం || తెలి - | యు ట || త న | లో - - ||

రి రి మ | గ రి రి స || రి రి మ | పా - - ||
తెలి - | యు - ట - || కో ర - | కే - - || ||తలచిన||

చ. ప ప మ | దా దా || ని సా | స ని దా దా ||
ఉ ద - | య మం || దు ట | భ - - య ||

ద ని సా | రి స రీ || రి మ గ | గ రి రీ ||
ము - డు | గు - ట || కో ర - | కే - - ||

ద ద ని | సా స ని || ద ని ద | ద ప ప ప ||
చ దు - | వు ట - || మే - - | లు - వి - ||

పా ద ప | మ గ రి స || రి మ గ | రీ రీ ||
చా - - | రిం - మ ట || కో ర - | కే - ||

స స స ని | దా దా || ని సా | రి స రీ ||
బ్రతు - - | కు ట || పు రు | షా - ర్థ ||

రి మ పా | దా ని ద పా || మ మ గ | గ రి రీ ||
ప - రుం | డౌ - - ట || కో ర - | కే - - ||

ద దా | గ రి స స || స సా - ని | ద ని ద పా ||
యె ది | రిం - గ ను || ట - - - | త - - - ||

ప ద ని ద | పా మ గ || రి రి స | రీ - మ పా ||
న్నె రుం - - | గు ట - || కో ర - | కే - - - || ||తలచిన||

అవతారిక :

జీవునికి జన్మసార్థకతను కలిగించునవి యేవి? బరువగు తనువును మోయుచు, ఉ గల చైతన్యమును తెలిసికొనుట, "అయ్యో! జీవితమంతయు వృథాయైనదే" యని విలపించక పరమాత్మని యెరుంగుట యొక ఫలము. తిరువేంకటనాథుడు దేవదేవోత్తముడని తెలుసు ఆదేవుని ఆరాధించుట యొకఫలమని సులభశైలిలో అన్నమయ్యవారు ఈ కీర్తన చెప్పుచున్నారు.

దేవగాంధారి – ఆది

కలిగి(న)మతి వృథాగాకుండా
అలరుటె పుణ్యంబగుఫలము ! పల్లవి॥

ఒనరిన ఈ భవ మును రనకుండ
ఘనుడే జీవుడు గల ఫ(లము)
తనువుమోచి చైతన్యాత్ముని మతి
గనుటే వివేకముగల ఫలము ! ॥కలిగి॥

చేసిన పుణ్యము చెడిపోకుండ
(శ్రీ) సంపద మెరసిన ఫలము
ఈసుల రేసుల యితర దూషణల
బాసుటె అపురూపపు ఫలము ! ॥కలిగి॥

హరి గొలిచియు మిథ్యగాకుండ
విరసముడిచి చదివిన ఫలము
తిరువేంకటగిరి దేవుని సరిగా
ఘరుల గొలువనిదె బహుఫలము ! ॥కలిగి॥

అ : 11(2)–71

ప. మ ప ద ని సఁ సఁ సఁ ని | దా ద నీ ద | పా - - ||
క లి గి న మ తి వృ థా | గా కుం - - | డ - - ||

మ గ రి రి రి స రి రి | గ స రి స | సా - - ||
అ ల రు చె వు - ణ్యాం - | బ గు ఫ ల | ము - - || ||కలిగిన||

చ. సఁ ని ద ద ని సఁ రిఁ సఁ | రిఁ మఁ గఁ రిఁ | రీఁ రీఁ ||
ఒ న రి న యీా - భ వ | ము సు ర న | కుం డ ||

రిఁ సఁ రిఁ గఁ సఁ రిఁ సఁ ని | ద ద స ని | సా - - ||
ఘ ను డీ - జీ - వు డు | గ ల ఫ ల | ము - - ||

ద ని స ని ద ని ద ప | ప మ పా | మ గ గ రి ||
త ను వు మో - చి చై - | త - న్యా | త్మ ని మి తి ||

రి రి రి రి గ మ గ రి | స రి గ స | రి స సా ||
గ ను చె వి వే - క ము | గ ల ఫ ల | ము - - || ||కలిగిన||

అవతారిక :

ఈ కీర్తనమునందు చరాచర ప్రపంచము నందలి పరమాత్మని లీలలు అయ్యవారు ద్రష్టలు గనుక తాము దర్శించినది చెప్పుచున్నారు. "పాపములుకొన్ని, పుణ్యములుకొన్ని యని చెప్పుచున్నారు. ఇవి స్వర్గనరకములయందు జీవులకు కష్టసుఖములనిచ్చునట. దేహముల నెత్తుచున్న జీవుడు సుఖములకు పోతరించి కష్టములకు అంగలార్చుచు పొరలాడు చున్నాడుకదా! జీవులను కొందరిని స్త్రీలుగను కొందరిని పురుషులుగను సృష్టించి చీకటి వెలుగులయందు వారికి అనుభవములను ఏర్పరచుచున్నావు. ఘనమగు సంసారపు టిరకాటములలో బడి కలవరించుటలు కొంత. జీవులకు యిట్టి సుఖ దుఃఖములలో పొరలాడుటకే పట్టుచున్నదిగదా సమయము. జ్ఞానము, కర్మము అనునవి యింకను విచిత్రముగా నున్నవి నీకు శరణని మ్రొక్కి నీ దాసులై వెలసిన వారికి యీ పొరలాటము లేవియును ఉండవట. పట్టి చూచితే ఒక్కటియు నిజముగాదు జీవులు మాయామయములగు బ్రతుకులయందు పొరలుచున్నారు అను పరమసత్యములను అన్నమయ్య చిన్నచిన్న మాటలతో సామాన్యులకు సహితము అర్థమగు రీతిని చెప్పుచున్నారు.

దేవగాంధారి_ఝంపె

ఒరసి చూడబోతే నొకటీ నిజము లేదు
పొరల మేను ధరించి పొరలగ బట్టెను ! ॥పల్లవి॥

పాతకములటకొన్ని బలు పుణ్యాలట కొన్ని
యీతల స్వర్గనరకాలిచ్చేనట
యేతుల నందుగొన్నాళ్ళు యిందు గొన్నాళ్ళు దేహికి
పోతరించి కాతరించి పొరలనే పట్టెను ! ॥ఒరసి॥

పొలతులట కొందరు పురుషులట కొందరు
వెలుగును జీకట్లు విహారమట
కలవరింతలుగొంత ఘన సంసారము గొంత
పొలసి జీవులు రెంటా బొరలగ బట్టెను ! ॥ఒరసి॥

ఒక్కవంక జ్ఞానమట వొక్కవంక గర్మమట
మొక్కి యిహపరాలకు మూల మిదట
తక్కక శ్రీ వెంకటేశు దాసులై గెలిచిరట
పుక్కిట నిన్నాళ్ళు రెంటా బొరలగ బట్టెను ! ॥ఒరసి॥

అ : 8_106

ప. - ద ని సా స ని దా | ని ద పా ద ప మ గ రి ||
- ఒ ర సి చూ - - | డ - - బో - - - తె ||

- స ని ధా ని స రి స | రి మ ప ద ప ద ||
- ఒ క టి ని - జ - | ము తే - - - దు ||

- స ని దా ని స రి స | రి రి గ మ గ రి రి ||
- పొ ర ల మే - - - | ను ధ రిం - - - చి ||

రి స రి గా సా రి గ రి గ || రి స సా స ని ద ని ద ప ||
- పొ ర ల గ - - - - - || బ - - ట్టై - ను - - - || ||ఒరసి||

చ. - ప ప పా ప | ద ప మ గ రి రి రి ||
- ఒ క్క వం క | జ్ఞా - - - న మ ట ||

- మ ప ద ని ద ప పా | ద ప మ గ రి రి స ||
- ఒ క్క వం - - - క | క - - - ర్మ మ ట ||

- సా స ని ధ ధ | ని స రి స రి రి || - స రి గా స రి | సా - - - ||
- మొ క్కి - యి హా | ప - రా - ల కు || - మూ - ల మి ద | ట - - - ||

ప ప ప పా | ద ప మ గ రి రి || రి మ ప దా ని ద ప మ | ద ద ని స స ||
త క్క క శ్రీ | వెం - క - టే శు || దా - సు లై - - - - | గె లి చి ర ట ||

రి రి రి గ మ | గ రి రి రి రి || స రి గ స రి స | స ని ద ద ని ద ప ||
పు క్కి ట ని - | న్నా ళ్లు రెం - టా || బో - ర ల గా - | బ - - ట్టై ను - - ||
||ఒరసి||

అవతారిక :

ఈ పదమునందలి నాయిక స్వీయ. నాయకుడగు శ్రీ వేంకటేశ్వరుని కృప తనపై కలుగగా "స్వామీ! నేను నీ పాదములే నమ్మియున్నదానను. ఎక్కువ తక్కువ మాటలాడెడు దాననుగాను. నీవు చెప్పినట్లు ఎల్లప్పుడును చేసెడిదానను. నా కడ దాపరికములు నీ కేలా! నీ కౌగిటియందు అనవరతము అమరియువ్న దానను. ఇఁకను జాగులేల చేసెదవు? చెక్కులు నొక్కిన పరవశించెడి దానను. నీ సన్నలలో మసలెడి దానను. చిత్తగించి నాపై దయ యుంచుము. నా యందు ప్రేమగలవాడవు. యింత పచ్చి సేయనేలా?" అని అతనితో విన్న వించు కొనుచున్నది,

దేవగాంధారి_రూపకం

చిత్తగించి మాపై దయసేతువుగాక
బత్తిగలవాడవింత పచ్చిసేయనేల ! ॥పల్లవి॥

మక్కువ నీ పాదాలు మరిగిన దాన నేను
యెక్కువ తక్కువ మాట లికనేలా
చెక్కులు నీవు నొక్కగా సేద దేరినట్టిదాన
పక్కన నంతేసి వేరే పరాకులేలా ! ॥చిత్త॥

చేరి నీకు నే పొద్దు చెప్పినట్టు సేసేదాన
కూరిమినీలో వట్టి గుట్టేలా
మేరతో నీ సన్నలతో మెలగేటి యట్టిదాన
గారవించితివి నన్ను కడమ మరేలా ! ॥చిత్త॥

కందువ నీ కౌగిటికి గలిగిన యట్టిదాన
చందాలు సేసుక వట్టి జాగులేలా
యిందుకే శ్రీ వేంకటేశ యిట్టె నన్ను గూడితివి
చెందెను నీ దయ నాపై చింత లికనేలా ! ॥చిత్త॥

శృం : 26_337

ప. - ప ని సా స || స ని ని ద ద ప ప మ మ మ ||
- చి త్త గిం చి || మా - - - పై - - - ద య ||

గ మ పా ని ద ద ప ప మ మ గ || గ రి రీ సా - - || - ని స ని ధ ఫా ||
సే - - తు - - - వు - - - || గా - - క - - || - బ త్తి గ - ల ||

నీ స గా మ || ప ని సా స స ని ని ద ద ప || ప మ మ గ గ రి రి సా ||
వా డ విం త || ప - - చ్చి సే - - - య - || నే - - - - - - - ల ||చిత్త||

చ. - స స స పా || ని స మ గ గ రి రి స నీ || ని ధ ఫా ని సా - ||
- మ క్కు వ నీ || పా - - - దా - - - లు || మ - రి గి న - ||

స ని సా గ మా ప || - మ గ మా ప పా || ని ద ద ప ప మ మ గ గ రి రి స ||
దా - - న నే ను || - ఎ - క్కు వ శ ||క్కు - వ - మా - - - ట - - - ||

గ మ ప ని సా ని ద ద ప ప మ || పా - - - - || - ప ని స సా ||
లి - క - - నే - - - - - - || లా - - - - || - చె క్కు లు నీ ||

ని స మ గ గ రి రి సా || - ని స సా రి స స ని నీ || ని ద ద ద పా ప ||
వు - న్నొ - - - క్క గా || - సేద దే - - - - - రి || న - - ట్టి దా న ||

- ని స గా మ || మ గ గా గా గ రి రీ స ||
- వ క్క న నం || తే - - సి వే - - రే ||

- ప ని స రి ని స ని || ని ద ద ప ప మ మ గ మా ||
- ప - రా - - - కు || లే - - - - - - - - లా || ||చిత్త||

అవతారిక :

ఈ కీర్తనమునందు "చక్రాయుధుడవగు నీవు మాకు కలవు. ఈరసపు పగలు లేవు. మా కెదురునూ లేదు. నీనామము మానాలుకలయందు నిలిచియున్నది. పరులను వేడుటకు యిక చోటేది ? నీభక్తిగల మాయాత్మలయందు ఇహపరములు రెండింటికిని మమ్ముల నతీతులజేయగల తిరు మంత్రము మాకడనే యున్నదిగదా! మాకు కలిమిగాక గడముఎట్లు కలుగును? ఓ తిరు వేంకటనాథా ! నీశరణాగతులమగు మాకు విచ్చిన విరివంటిదిగాక వేరువిధమగు భవమెట్లు గలుగును?" అని అయ్యవారు హరి సంకీర్తనామహాత్మ్యమును గానముచేయుచున్నారు.

దేవగాంధారి — ఝంపె

కలదు తిరుమంత్రము కలదిహాము బరము
కలిమి గలుగు మాకు గడమే లేదు ! ॥పల్లవి॥

కమలాక్ష నీవు మాకు గలిగియుండగ భూమి
నమరలేని దొకటి నవ్వలలేదు
నెమకి నాలుకమీద నీనామము మెలగగ
తమితో బరుల వేడ దా జోటులేదు ! ॥కలదు॥

శౌరి నీ చక్రము నాభుజము మీదనుండగాను
ఈరసపు బగ లేదు యెదురూ లేదు
చేరువ నీ సేవ నాచేతులపై నుండగాను
తీరని కర్మపు వెట్టిదినమూ లేదు ! ॥కలదు॥

అచ్చుత నీపై భక్తియాతుమలో నుండగాను
రచ్చల బుట్టిన యపరాధిమూ లేదు
నిచ్చలు శ్రీ వెంకటేశ నీశరణాగతుండగా
విచ్చిన విడే కాని విచారమే లేదు ! ॥కలదు॥

ప. దరిససని | దా ద పా || మపదసదపమగ | రిరిసా - ||
కలదుతిరు | మంత్రము || కలది-హా-ము- | పరము - ||

సనిధధరిస | రీ గ మగరిరి ||
క-లిమిగలు | గుమా - - -కు ||

మపదనిదప | దపమగరీమపదా ||
గడమే- - - | తే - - - - -దు- - || ||కలదు||

2. నిసరిగగరిసాసని | దాద పా ||
క-ల-దు-తి రు- | మంత్రము ||

మపదరిసనిదపమగ | రిరి సా - ||
క-ల-ది-హా-ము- | పరము - ||

చ -మగ రీ రి | రినిద పా ప || -పమపాపా దప | మగ రీ రి ||
- కమలాక్షు | నీ-వుమాకు || -గలిగియుం- - | డగభూమి ||

-సరిగాసరి | సాసనిధధ || ధనిసారీ- | గమగరి రీ- ||
-నమరలే- | నిదొ-కటి || న - వ్వల- | లే - - - దు- ||

-దనిదాపా | పదనిదమపదపమగ || రిమప దప | దనిససా ||
-నెమకినా | లు-క-మీ- - - -ద- || నీ-నామము | మెలగగ ||

రిరి రీరి | గమగరిరి || సరిగాసరిస | సనిదపమగరిమపద ||
తమితోప | రుల వే-డ || తా- -చో-టు | తే - - - - - -దు- - - ||

దరిససని | దా ద పా ||
కలదుతిరు | మంత్రము ||

అవతారిక :

సంధ్యావందనములు జరుపుకొనుచు, యజ్ఞయాగాదులను చేసికొనుచు, డాంబికులైన బహిరానను లయ్యవారిని "నియమరహితులై శ్రీ వేంకటేశ్వరునిపై పాటలు పాడుకొనుచు తిరుగుచున్నారు. బ్రాహ్మణ్యమును చెడగొట్టినారు'' అని విమర్శించిరో యేమో, వైష్ణవాచార్యులను సేవించుట, విష్ణుభక్తులను పూజించుట. వారితో సహవాసములనుండుట, సర్వకాల సర్వావస్థలయందును తిరుమంత్రమును జపించుట, కంతుగురుడగు వేంకటనాథుని సంతర్పణల యందు కాలముగడపుట, మొదలగు పనులే మాకు నిత్యవిధులు. రామానుజగురువుల మతమే యిది" యని అయ్యవారు ఈకీర్తనమునందు నిజమగు వైష్ణవులు నడచుకొను విధమును స్పష్టముగా వివరించియున్నారు.

ఇంతవరకు దొరకిన అన్నమాచార్యులవారి రచనలయందు కేదార రాగము కనబడుట లేదు. తాళ్ళపాకవారి కాలమునకు కేదారము కూడా బహుళ ప్రచారమున నుండియుండవలెను. ఏలననగా ఘనరాగ పూర్వపంచకమునందుగల నాట, ఆరభి, వరాళి, శ్రీరాగములను అతివిస్తృతముగా వీరు ఉపయోగించియున్నారు. ఇందు ఆరభి, గౌళ, కొంచెము సకృత్తుగా కనబడుచున్నను వాని యందు అధ్యాత్మ, శృంగార రచనలు కనబడుచున్నవి. అశ్లేఘనరాగ ఉత్తర పంచకమునగల సాళంగనాట, రీతిగౌళ, మేచబౌళి, నారాయణగౌళ, కేదార యీ రాగముల యందును రచనలుండియుండును. ఇందు సాళంగనాట, మేచబౌళి, రీతిగౌళల యందు రచన లెక్కువగానున్నను నారాయణగౌళ యందు మాత్రము పూర్వపంచకమునందలి ఆరభి వలెనే సకృత్తుగానున్నవి. కేదార దొరకనేలేదు. కనుక యీ కీర్తనమును కేదారయందు స్వరపరచు ప్రయత్నము జరిగినది. ఇంకను వెలుగు చూడవలసిన తాళ్ళపాకవారి రచనల యందెచటనైనను యీరాగముండునేమో వేచి చూడవలసియున్నది.

రాగ లక్షణము :

ఇది ఘనరాగ ఉత్తరపంచకమునందలి రాగము.

ఆరోహణ : స మ గ మ ప ని స

అవరోహణ : స ని ప మ గ రి స ।

ఇది యిప్పటి వాడుకప్రకారము 29వ మేళమగు శంకరాభరణ జన్యము. గ మ ద ప మ గ రి స అనుప్రయోగము పూర్వాచార్యుల రచనలయందక్కడక్కడ కనబడుచున్నది. దీనిని నిజమునకు

సామంతమునుండి వేరు చేయుట కొంత కష్టమే. సామంతమునందుగల షట్ఛ్రుతిధైవతము కైశికి నిషాదముగా పరిణమించి నీలాంబరి అవతరించినది. ఈ రెండురాగములకు బహుసన్నిహితముగా నుండెడి కేదార తాళ్ళపాకవారి కాలమునకే లుప్తమైపోయినదా యను సందేహము కలుగుచున్నది. కాని త్యాగరాజస్వామి మొదలగు తరువాతి వాగ్గేయకారులు కేదారయందు రచనలు చెప్పియుండుట వలన రాగస్వరూపము నేటికిని మనకు నిలిచియున్నది.

కేదార — ఆది

సహజ వైష్ణవాచార వర్తనుల
సహవాసమె మా సంధ్య ! ॥పల్లవి॥

అతిశయమగు శ్రీహరి సంకీర్తన
సతతంబును మా సంధ్య
మతి రామానుజ మతమే మాకును
చతురత మెఱసెన సంధ్య ! ॥సహజ॥

పరమ భాగవత పదసేవనమే
సరవి నెన్న మా సంధ్య
సిరివరు మహిమలు చెలువొందగ వే
సరక వినుటె మా సంధ్య ! ॥సహజ॥

మంతుకెక్క తిరుమంత్ర పఠనమే
సంతతమును మా సంధ్య
కంతుగురుడు వేంకటగిరి రాయని
సంతర్పణమే మా సంధ్య ! ॥సహజ॥

అ : 5-10

ప. స స ని సా ప ప మ । గా గ రి । స స స ని ॥
స హ జ వై ష్ణ వా - । చా ర వ । - ర్త ను ల ॥

స మ గ రి స రి రి గ । గ స సా । - - - - ॥
స హ వా - స మె మా - । సం - ధ్యా । - - - - ॥ ॥సహజ॥

చ. గ మ ప మ గ రి సా । ని స ని ధ । నీ స స ॥
అ తి శ య మ గు శ్రీ । హ రి సం - । కీ ర్త న ॥

స మ గ మ ప ని స ని । ప మ పా । - - - - ॥
స త తం - బు ను మా - । సం - ధ్యా । - - - - ॥

ప మ గ మ ప స స ని । స మ గ రి । స ని స స ॥
మ తి రా - మా - సు జ । మ త మే - । నా - కు ను ॥

ప స స ని ప ప ప మ । గ రి స ని । సా - - ॥
చ తు ర త మె అ సి న । సం - - - । ధ్యా - - ॥ ॥సహజ॥

అవతారిక :

ఈ రచనయందు అయ్యవారు అహోబలేశ్వరుని కీర్తించుచు "ఏమయ్యా పరస్పరము విరుద్ధముగా నున్నవి కదా నీచర్యలు ! హిరణ్యకశిపుని యురము చీల్చెడి వేళ ప్రహ్లాదుడెదుటనే యున్నాడుగదా ! తనువిచ్చిన తండ్రికన్న జగత్పితవు నీవే తనకెక్కువని ఆపరమభక్తుడు భావించినాడా ! దేవతలందరికి పూజనీయుడగు రుద్రునితో యుద్ధముచేసి జయించితివి. తమ దేవునిపై శత్రుత్వమునుచూపిన నిన్ను ఆదేవతలెట్లు కొలుచుచున్నారో కదా ! ఇట్లే నీవు ఏనుగునకు శత్రువైన సింహము రూపము ధరించితివి. ఆర్తియందున్న గజరాజునురక్షించితివి. ఇది యెట్లు పొసగినదయ్యా! మనుజులు నివసించెడి గృహములంయదుడెండి స్తంభమునుండి ఆవిర్భవించి ఇందు గలడందు లేడను సందేహమువలదు అను వాక్యమును రూఢిచేసితివి. పూజాగృహములందు నిన్ను పూజించి దూరముగా తొలగి నీదృష్టికి చాటుగానున్నామని దుష్కృత్యములు చేయు మానవులకు అంతటను నీవున్నావను భీతిని కలిగించిన నిన్నెవరుపూజింతురు? వెంకటగిరియందు వెలసి శృంగారమూర్తివై అమ్మవారగు ఆదిలక్ష్మిని అహోబలేశ్వరమున వెలసిన వోనరసింహా అమ్మవారగు శ్రీమహాలక్ష్మిని తొడపై కూర్చుండబెట్టుకొని యున్నావు. చిత్రముగానున్నవి సుమా నీ లీలలు" అని కొనియాడుచున్నారు.

రాగ లక్షణము :

అహిరినాట 29వ మేళమగు ధీర శంకరాభరణ జన్యము. వక్రషాడవము. ఇందు పూర్వుల రచనలు కానవచ్చుటలేదు. తాళ్ళపాకవారి కాలమున ప్రసిద్ధమై యుండవచ్చును.

ఆరోహణ : స మ గ మ ప ద ని స

అవరోహణ : స ని ప ద ని ప మ గ స

ఇందు స్వరములు సందర్భములు ఆరోహణావరోహణములను దృష్టియందుచుకొని ప్రస్తరించుకొనినచో, ఇదియు సొంపగు శంకరాభరణ జన్యరాగములలో నొకటిగా చేరును.

ఆహిరినాట – ఆది

అరు దరుదిగతి యహోబలేశ్వర
పొరిఁచొరిఁ ధాసులు పొగడుట యెట్లు ! ॥పల్లవి॥

యెదుట జింతించితివి హిరణ్యకశిపుని
అదె ప్రహ్లాదుకు బంటగుటెట్లు
కదిసిన రుద్రుని గర్వమడచితివి
గుదిగొని దివిజులు కొలుచుట యెట్టు ! ॥అరు॥

ఘనసింహాకృతి గైకొని వుంటివి
యెనయగ గరి గాచినదెట్లు
పవివడి కంబము పగుల వెడలితివి
మనుజులు పూజించి మరుగుట యెట్లు ! ॥అరు॥

సరవితో వీర రసమున మించితివి
అరయగ శృంగారి వౌటెట్టు
సిరివుర మెక్కెను శ్రీ వెంకటాద్రిని
యిరవుగ నీతోడ యెక్కుట యెట్టు ! ॥అరు॥

అ: 8_236

ప. స మ గ మ ప మ గ మ । ప ప స ని । ప మ గ మ ॥
అ రు ద రు దీ - గ తి । అ హో - బ । లే - శ్వ ర ॥

ప ద ని స స ని ప మ । గ మ ప మ । గ మ గ స ॥
పొ రి బొ రి దా - సు లు । పొ గ డు ట । యె - ట్టు - ॥ ॥అరు॥

చ. ప ద ని పా ద ప మ । ప ప స ని । ద ని స స ॥
యె దు ట చిం చి తి వి । హి ర - ణ్య । క శి పు ని ॥

స మ గ మ ప మ గ మ । ప ద ని ని । ని ప పా ॥
అ దె ప్ర - హ్లా - దు డు । బం - ట గు । టె - ట్లు ॥

మ గ మ ప స ని స స । స మ గ మ । గ గ స స ॥
క ద సి న రు - ద్రు ని । గ - ర్వ మ । డ చి తి వి ॥

స స స ని ద ని స ని । ప ద ని ప । ద ప మ గ ॥
గు ది గొ ని ధి వి జు లు । కొ లు చు ట । యె - ట్లు - ॥ ॥అరు॥

అవతారిక :

ఈ పదమునందలి నాయిక జాణ, ప్రౌఢ. ఈమె తన చిడిముడులు చెలిమిక త్తెలకు చెప్పుకొనగా వారిలో ఒకతె "ఏమయ్యా ! సతీపతుల నడుమ పొలయలుకలు కలుగవా ? మచ్చికలు చల్లుచు యాపె నీతో మాటాడ లేదా? ఆటువంటి యాపెను నీవిట్లనవచ్చునా ? నీకు వీడెమిచ్చి నీతో వేడుకలు నెరపలేదా ? ఆపెనే తిట్టవలెనా ? నీకౌగిళ్ళయందు కరగిన యాచెలిని యింత ఆగడముచేసి యిప్పుడు మాకే వంకలు దిద్దుచున్నావా? ఓ శ్రీవేంకటేశ్వరుడా ! మా యింతిని కాదనక యేలుకొనుమయ్యా !" అని స్వామికి మనవిచేయు చున్నది.

అహిరినాట — రూపకం

నీవేల లేదనేవు నీ సతితోను
కావరించి పడుగాక కాదనకు మికను ! ॥పల్లవి॥

మచ్చికలు చల్లుచు నీతో మాటలాడి నీకు నేడు
ఇచ్చకము నెరపదా ఇందాకను
అచ్చమైన ఆపెనే పో అన్న సుద్దులెల్లా నేను
ముచ్చటగా మరియేల మూసి దాచే విపుడు ! ॥నీవేల॥

వీడెమిచ్చి నీతోను వేసాలు వేసుకొంటా
యీడ నిట్టే వుండదా యిందాకను
యేడనైనా గాని యాపె నిన్నిటా నే దిట్టితిబో
ఆడని (నీ) వాదు లేటికి అణచేవు యిపుడు ! ॥నీవేల॥

సరి నిన్ను గాగిలించి సరసములాడు కొంటా
యిరవుకొని వుండదా ఇందాకను
అరిది శ్రీవేంకటేశ ఆపెనే పో కొసరితి
గరిమ మమ్మేల వొక్కటిసేసే విపుడు ! ॥నీవేల॥

రేకు : 26–501

ప. సా స ని నీ పా || గ మ ప ద ప ప మ గ మా ||
నీ వే - - ల || లే - ద - నే - - - వు ||

గ మ పా - మ గ గ స || స ని స మ గ మ ప మ గ మ పా ||
నీ - - - - - స తి || తో - - - - - - - - - - - ను ||

మ గ మా ప ద నీ పా || ప స నీ స మ గా సా ||
కా - వ రిం - - చి || ప - డు గా - - క ||

స ని ప ద నీ ప పా ప మ || ప మ మ గ గ స స మ గ మ పా ||
కా - - - ద న కు - - || మి - - - క - - - - - ను || ||నీవేల||

చ. ప మ మ గ గా గ స || స నీ ప ధ నీ ప నీ ||
మ చ్చి క - లు - చ || ల్లు - చు - సీ - తో ||

స ని సా స మ గా || గ మ ప మ మ గ గా సా ||
మా - ట లా - డి || నీ - కు - నే - - డు ||

స ప ప ప మ గ మా || గ మ ప ద ని ప ||
ఇ చ్చ క - - - ము || నె ర ప దా - - ||

ప స స ని నీ పా - మ || పా - - - - ||
ఇం - దా - - క - - || ను - - - - ||

గ మ పా పా స ని సా || స మ గ మ ప మ మ గ గ స ||
అ - చ్చ మై - - న || ఆ - పె - నే - - - పో - ||

స మ గా గా గ స || స ని ప ద నీ పా ప ||
ఆ - న్న సు - ద్ధు || లె - ల్లా - - నే న్ను ||

ప సఁ సా సా || ని సఁ నీ ప ద నీ పా ||
ము చ్చ ట గా || మ - రి యే - - ల ||

మ గ మా పా ద ప ప మ మా || మ గ స మ గ మ పా - ||
మూ - సి దా - - చే - - || వి - పు - - - డు - ||

సా స ని నీ పా || గ మ ప ద ప ప మ గ మా ||
నీ వే - - ల || లే - ద - నే- - - వు ||

అవతారిక :

'వేద వేదాంతములు నిన్ను విశ్వమున కధిపతివని చెప్పుచుండగా, క్షుద్ర దేవతలతో పాటు నిన్నూహించి కొలుచుట తెలివి లేని తనము కాదా! ఎందు చూచినను నీ చందము విశ్వాతీతమని, అవాఙ్మానసగోచరమని వినబడుచునే యున్నది. అట్టి నిన్నెరుంగక యుండెడి తెలివి యేటి తెలివి ? ఇది యెట్లున్నదనగా బంధమోక్షములను ఒక కాడికి కట్టి జూచెడి బుద్ధిహీనుని తలపువలె నున్నది. పాడైన యెరుకగాక యిదియేమి ?" అని అన్నయ్యవారు శ్రీ వేంకటగిరినాధునితో చెప్పుకొనుచున్నారు.

రాగ లక్షణము :

అతిప్రాచీనరాగములలో సామంతం ఒకటి. ఇప్పటి వాడుక ప్రకారము ఇది30వ మేళమగు నాగాభరణ జన్యము.

ఆరోహణ : స రి గ మ ప ని స

అవరోహణ : స ని ద ని ప మ గ రి స ।

ఐనను 'ప ద ని స' అను ప్రయోగము అచ్చటచ్చట కానవచ్చుచున్నది. షట్‌శ్రుతి ధైవతమును చతుశ్శృతి ధైవతమునందు అదిమిపట్టి పలుకుట వైణికుల సంప్రదాయము. నీలాంబరి రాగమునుండి దీనిని వేరుచేయుట కొంతకష్టమే. రచనయందలి సంచారములు గమనించి రాగస్వరూపమును తెలుసుకొనవలసి యున్నది. ఈసామంతము, కొండమలహారి, గుమ్మకాంభోజి, దేశాక్షి మొదలగు కొన్ని రాగములతోపాటు 16వ శతాబ్ది తరువాత మరుగు పడిపోయినట్లే తోచుచున్నది. పదకవితా పితామహులు తాళ్ళపాక అన్నమయ్యవారి రచనలు యీ రాగమున దెన్నియో కలవు.

సామంతం – ఝంపె

పాడైన యెరుకతో బంధమోక్షములొక్క
గాడి గట్టుట తెలివి గానకే కాదా ! ॥పల్లవి॥

భావించి నిను బరబ్రహ్మమని వేదములు
వేవేలు విధుల మొరవెట్టగాను
కేవలపు నిన్ను దక్కిన దైవములగూర్చి
సేవింపుటిది తప్పుసేయుటే కాదా ! ॥పాడైన॥

సరిలేని నిను నుపనిషద్వాక్యము లెపరా
త్పరుడవని నలుగడల బలుకగాను
వరుసతో వెక్కుదైవములు సంగడినిన్ను
తొరల గొలుచుట మహాద్రోహమే కాదా ! ||పాడైన||

ఎందుజూచిన పురాణేతి హాసములు నీ
చందమే యధికమని చాటగాను
కందర్పజనక వేంకటగిరి స్వామి నీ
కందువెఱుగనిది యజ్ఞానమే కాదా ! ||పాడైన||

11 (2)–16

ప. గ మ పా మ | ప స ని పా || గా మ ప ద ప | మ గ గ రి స ||
పా - డై న | యె రు క తో || బం ధ మో - - | క్ష ము లొ - క్క ||

ధ స ని సా | ప మ గ గ రి || గా మ ప మ | మ ద పా - ||
గా - డి గొ | ట్టు ట తె లి వి || గా న కే - | కా - దా - || ||పాడైన||

చ. గ మ పా మ | గ గ రి సా || సా ని స ప | ప మ గ మ రి రి ||
భా - విం చి | ని ను ప ర || బ్ర హ్మ మ ని | వే - - ద ము లు ||

గ మ పా మ | ప స ని ద ని || సా ని ద ని | సా - - - ||
వే - వే లు | వి ధు ల మొ ర || వె ట్ట గా - | ను - - - ||

స ని స రి గ | మ గ రి సా || స ని సా ని | ద ని సా స ||
కే - వ ల పు | ని - న్ను ద || క్కి న దై వ | ము ల గూ ర్చి ||

ప స సా ని | ద ని ని ప ప || పా మ గ రి | మ గ రి గ గ సా ||
సే - విం పు | టి ది త - ప్పు || సే యు చే - | కా - - - దా - ||పాడైన||

అవతారిక :

ఈ కీర్తనమునందు అన్నమయ్యావారు భగవంతుడగు శ్రీ వేంకటేశ్వరుని కొని యాడుచు "నీవు ఇందుగలవు, అందులేవు అని సందేహామే లేదు. అన్నిటియందును, అందరి యందును నిన్ను కనుగొనెడి వారికి వారి ఆత్మలయందే నీవున్నావని తెలుసుకొనగలిగిన జ్ఞాన మును నీవొసగి జీవులను నడిపించుచున్నావు. ఇట్టివారే నిన్ను తెలుసుకొని అనుసరించి నీ యందు తాదాత్మ్యతను పొందగలుగుచున్నారు," అని జ్ఞానహీనులై తిరుగు జనుల నుద్బోధించు చున్నారు.

సామంతం — ఝంపె

నీవనగ నొక చోట నిలిచి వుండుటలేదు
నీవనుచు గనుగొన్న నిజమెల్ల నీవే ! ॥పల్లవి॥

తనయాత్మవలెనె భూతముల యాతుమ లెల్ల
ననయంబు గనుగొన్న యతడే నీవు
తనుగన్న తల్లిగా తగ నితర కాంతలను
అనఘుడై మది జూచు నతడే నీవు ! ॥నీవనగ॥

సతత సత్యవ్రతాచార సంపన్నుడై
అతిశయంబుగ మెలగునతడే నీవు
ధృతి దూలి ద్రవ్యంబు తృణముగా భావించు
హతకాముకుడైన యతడే నీవు ! ॥నీవనగ॥

మోదమున సుఖదుఃఖములు నొక్కరీతిగా
నాదరింపుచు నున్న యతడే నీవు
వేదోక్తమతియైన వేంకటాచలనాథ
ఆదియును నంత్యంబునంతయును నీవే ! ॥నీవనగ॥

అ : 5–135

ప. - ద ద ప ప మ | గ మ ప మ గ మ మ ||
- నీ - న న గ | నొ - క - చో - ట ||

- రి గ మ పా | ని ప ప మ మ గ గ రి స ||
- ని లి చి వుం | డు - ట - లే - - - డు ||

- గ మ ప ద ప | ప ద నీ సా స ||
- నీ - వ ను చు | క - ను గొ న్న ||

స ని ద ని స ని పా ప మ | మ గ రి గ గా మ గ మ ||
ని - జ - మె - ల్ల - - | నీ - - - వే - - - || ||నీవనగ||

చ. - స స స స ని | స ధ నీ సా స || స ప ప ప మ గ మా | రీ గ మా ||
- మో ద ము న - | సు - ఖ దుః ఖ || ము లు నొ - - - క్క | రీ తి గా ||

- రి గ మ సా | ద ద పా ద ద ప ప || ని స ని ప ద | పా - - - ||
- నా - ద రిం | పు - చు ను - - న్న || యత దే నీ - | వు - - - ||

- గ మ ప ద ప | స ని ద ని సా స || - స ని సా రి గ | మ గ గ రి స ||
- వే - దో - క్త | మ - తి - యై న || - వెం - క టా - | చ ల నా - థ ||

- స స స స ని | ద ని స రి స ని ని ప ||
- ఆ ది యు ను - | అం - - - త్యం - - బు ||

- మ గ మా పా ద ప | ప ప మ గ రి గ మ ప మ గ || మ
- నం - త యు ను - | నీ - - - వే - - - - - || - ||నీవనగ||

అవతారిక :

స్వాధీన పతిక యగు ప్రౌఢ నాయిక, అలమేలు మంగను స్వామి పలిన విధమును వర్ణింపుచు దంపతుల నెయ్యపుకయ్యపు విధములు, ఒకరి పై కొనునప్పటి యావేళపు టానవాళ్లు అన్నమయ్య యీ రచన యందు వర్ణించు చున్నారు.

సామంతం – ఆది

పొదలిన వీడెపుం బుక్కిళ్లో తమ
చొదుకుల చెమటల చొక్కిళ్లో! ॥పల్లవి॥

ఆముకొనిన యధరామృత వేళల
మోముల మోముల మొక్కిళ్లో
కామినుల మకరికా పత్రమ్ముల
చిమక దొంతరల చెక్కిళ్లో! ॥పొదలిన॥

కయ్యపు గౌగిట కలికి రచనలను
నెయ్యపు బులకల నిక్కిళ్లో
ముయ్యాని మోహపు ముచ్చట మురిపెపు
తొయ్యలి పాదపు దొక్కిళ్లో! ॥పొదలిన॥

మొలక లే నగవు మోముల గోళ్ల
సులిమెటి వదనపు నుక్కిళ్లో
అలమేల్ మంగకు నా వేంకటపతి
తలపు లొసంగిన దక్కిళ్లో! ॥పొదలిన॥

శృం : 3–31

ప. గ మ ప ని స ని ప మ | గ మ ప మ | గ రి స ని ||
పొ ద లి న పీ - డె పు | బు - క్క - - | శ్లో - త మ ||

స రి గ మ ప మ గ రి | స ని ధ ని | సా - - ||
చొ దు కు ల చె మ ట ల | చె - క్క - - | శ్లో - - || ||పొదలిన||

చ. గ మ ప పా ద ప మ గ మ | ప స స ని | ద ద ని ప ||
మొ ల క లే - - న గ వు | మో - ము ల | గో - - ళ్ల ||

గ మ ప ప ప స స ని | ద ని స ని | సా - - ||
ను లి మె టి వ ద న పు | ను - క్క - | శ్లో - - ||

స ని స రి గ మ గ రి | సా ని ద | ని ని ప ప ||
అ ల మే - ల్మం - గ కు | ఆ వేం - | క ట ప తి ||

గ మ ప ప పా స ని ప మ | గ రి స ని | సా - - ||
త ల పు లో సం - - గి న | ద - క్క - | శ్లో - - || ||పొదలిన||

అవతారిక :

నాయిక విరహోత్కంఠిత, ఈమెకు అగ్నియందు నీళ్ళు జనియించి నట్లు, విరహపు వేడిగల మేన చెమటలు పుట్టుచున్నవట. అనలమునకు తోడు గాలి యుండునట్లు ఈమెకు విరహాగ్నితో పాటు నిట్టూర్పులు యెక్కువైనవి. ఎండ నీడలు కూడినట్లు వేంకట విభుని కూడిన యీామె సొబగు నేమన వచ్చునని చెలులు చెప్పుకొను చున్నారు.

ఇచ్చట నల్లని వాడగు స్వామియు, బంగారు కాంతిగల అమ్మవారును కలిసినప్పుడు ఎండ నీడల నుపమానములుగా చెప్పుటలో అన్నయమ్య వారి సౌందర్యోపాసన యందలి ఔన్నత్యము 'ఆహా !' అనిపించుచున్నది.

సామంతం — ఝంపె

ఎరవు గడు సతమాయె నిదియె కదవె
అరవిడుచే సొబగు లాయె దురమునకు ! ॥పల్లవి॥

నిక్కముగ ననలమున నీరు జనియించె నను
టిక్కడనె పొడగంటి మిదియు గదవె
పొక్కుచును విరహాగ్ని బోరలగా జెలి మేన
జక్కనై పై బొడమె జవ్వాది చెమట ! ॥ఎరవు॥

కలుగు ననలంబు కడ గాలి యనగా నదియ
నెలమి నిచ్చట కలిగె నిదియె కదవె
చెలగేటి చెలిమేన జిత్తజాగ్నికి దోడు
నిలువ నియ్యక కలిగె నిట్టూర్పు గాలి ! ॥ఎరవు॥

నీడలు నెండలును నెయ్యమలరగ గూడు
టీడనే పొడగంటి మిదియు గదవె
వేడుకలరంగ దిరు వేంకటేశ్వరు గూడి
వాడు దేరగ గలిగె వనిత పరవశము ! ॥ఎరవు॥

శృం : 14–77

ప. - స ప మ గ రి | స స రి గ స || - స స నీ̣ ఫ̣ ధ̣ నీ̣ | సా - - - ||
- ఎ ర వు గ డు | స త మా - యె || - ని ది యె క - ద | వే - - - ||

- గ మ పా ప మ | ప సం ని సం సం సం || ద ని సం ని ప మ గ | రి గ గ సా ||
- అ ర వీ డు - | చే - - సొ బ గు || లా - - - యె దు రు | ము న కు - ||
||ఎరవు||

చ. - ప ప ప మ గ | రి గ మ ప మ గ గ రి గా ||
- ని క్క ము గ - | న - న - ల - ము - న ||

స స స స స ని̣ | స ధ̣ నీ̣ స స స ||
- నీ రు జ ని - | యిం - - చె న ను ||

- స స సా స ని̣ | స ప ప ప మ గ మా ||
- టి క్క డ నె - | పొ డ గం - - - టి ||

గ రి గ మ ప మ | పా - - - || - ప ని ప మ గ మా | ప ప ని సా సం ||
మి ది యు గ ద - | వే - - - || - పొ క్కు - చు - ను | వి ర - హా గ్ని ||

- సం ని స రీం | గం సం సా సం | - ప సం సం ని ద ని | స రిం సం ని ప ప మ ||
- పొ ర ల గా | చె లి మే న | - జ క్క పై - - - | పై - - - పొ డ మె ||

గ మ ప ద ద ప పా ప మ | గ రి గా గ సా ||
జ - - - వ్వా - - ది - | చె - మ ట - || ||ఎరవు||

అవతారిక :

ఇందు చెలికత్తె నాధునిపై నేరములు చెప్పుకొనుచున్న నాయికతో "వెన్నచేత పట్టుకొని నేయికై పోవువారి వలెనున్నావు. నాయకుడు నీ కనుసన్నల మెలగువాడై యుండగా అతనిని గంప బోర్లించి కుక్కుటములు పట్టినట్టు పట్టక యేమేమో చెప్పుచున్నావేలనమ్మా! నీ యురమునందలి హారమువలెనుండగా నాతని చేయి పట్టుకొని బాసలడిగేవిదెక్కడి వెఱ్ఱితనమమ్మా! అని ముగ్ధయగు ఆమెకు బుద్ధులు చెప్పుచున్నది.

సామంతం – రూపకం

వెన్నచేత బట్టుకొని వేడనేలే నేతికి
కన్నుచూపులనతని గంతగమ్మనేరవా ! ॥పల్లవి॥

చేరి చేయిచేత బట్టి సిగ్గున బాసడిగేవు
పోరచి నీ విభుడెందు వోయీనేయింక
సారెకు నీ పయ్యెదలో చన్నులు దాచినట్లు
తారసిల్లి రమణుని దాచనేరవా ! ॥వెన్న॥

వొంటి జిక్కించుక నీవు వొట్టుపెట్టుకొమ్మనేవు
దంటయై వేరొకతెను తగిలీనట్టే
గంటువేసి పోకముడి గట్టిగా గట్టినయట్టు
వొంటిగాకుండా నాతని వొడిగట్టనేరవా ! ॥వెన్న॥

మొక్కలాన గాగిలించి మోవిముద్రలు వెట్టేవు
వెక్కసా శ్రీ వేంకటగోవిందుడు నీకు
వొక్కమాటే కంతహార మురమున గట్టినట్టు
చక్కని నీ మేని తోడ జంటసేయనేరవా ! ॥వెన్న॥

శృం : 14–97

ప. రి మ గ సా స || స ని స ధ నీ || స రి గ మ పా || ద ద ప మ గ మ ||
వె - న్న చే త || బ - ట్టు కొ ని || వే డ నే - లే || నే - తి కి - - ||

మ గ మ పా ప || స ని ద ని సా || ప స ని ప ద ప || మ ప మ గ రి గ ||
క - న్ను చూ పు || ల - న త ని || గం - ప గ - మ్మ || నే - ర వా - - ||
||వెన్న||

చ. ప ప పా ద ప మా || గ రి గా మా ||
మొ క్క లా - - న || కౌ గి లిం చి ||

రి గ మా పా ద ప || మ గ గ రి సా ||
మో వి ము ద్ర లు - || వె - ట్టే - వు ||

స స స ని ధా || ధ ధ స ని సా || స రి గ మ ప మ || పా - - - ||
వె క్క సా - (శ్రీ) || వేం - క ట గో || విం - దు డు నీ - || కు - - - ||

ప ప పా ద ప మా || గ రి గ మ ప ప ||
వొ క్క మా - - చే || కం ఠ హా - ర ము ||

గ మ ప ప ద ప || స ని సా సా ||
ఉ ర ము న గ - || ట్టి న ట్టు - ||

స ని స రి గ మ గ || రి రి గ ప మ గ సా ||
చ క్క ని - - నీ - || మే ని తో - - - డ ||

స ని పా ద ప మా || ప మ మ గ గ రి సా ||
జం ట సే - - య || నే ర వా - - - - || ||వెన్న||

అవతారిక :

ఈ పదమునందలి నాయిక సౌందర్యాతిశయమును వర్ణించుచు "యీమె వక్షములు తామర మొగ్గలవలెనున్నవి. అదివిచ్చి కమలములగునోయను భయముచేత నఖచంద్రికలుంచెను. ఈమె పున్నమచంద్రునివంటి వదనము వినువీధికి ఎగురునను భయమున నొత్తగుధమ్మిల్లమను రాహువును అమర్చియుంచెను. ఈమె తనులత వలపులవేడికి వాడునోయను భయమున ఘనుడగు శ్రీ వేంకటపతి కౌగిటియందుంచెను. ఇట్టి సౌభాగ్యము వలదనుటకు ఒరులకు వశమా? ఈమె తలచినట్లె దైవ మమర్చెను గదవే!" అని అమ్మవారి చెలికత్తె ముచ్చట లాడుచున్నట్లు అన్నమయ్యవారు వర్ణించుచున్నారు.

సామంతం – ఆది

వలదన నొరులకు వసమటవే
తలచినట్ల నిది దైవమె చేసె ! ॥పల్లవి॥

తరుణి కుచములను తామర మొగుడలు
విరిసెనోయని వెరపునను
సరగున బతి నఖచంద్ర శకలములు
దరులగలుగ నివి దైవమె చేసె ! ॥వల॥

పొలితి వదనమును పున్నమ చంద్రుడు
బలిమి నెగయునని భయమునను
మెలుత చికుర ధమ్మిల్లపు రాహువు
తల జెదరగనిది దైవమెసేసె ! ॥వల॥

వనితకు వాడునొ వలపు తాపమున
తనులతికయనుచు దమకమున
ఘన వేంకటపతి కౌగిట చెమటల
దనివి దీర్చనిది దైవమె సేసె ! ॥వల॥

శృం: 4–17

ప. - స రీ గ మా గ రి ప మ గ రి సా | - స నీ ధ నీ | సా స రి గ మ ||
- వ ల ద న నొ - రు - ల - కు | - వ స మ ట | వే - - - - ||

ప స సా ని సా రి రి స | స రి గ మ గ రి స ని | ద ని స ని ప మ మ గ ||
- త ల చి న ట్ల ని ది | దై - - - వ - ము - | చే - - - సె - - - ||
||వల||

చ. - గ మా ప దా ద ప ప మ | - గ మా ప ప | ద ప ప మ ||
- వ ని త కు వా - డు నొ | - వ ల పు తా | - పము న ||

- గ రి గ మా పా ద ప ప మ మ గ | రి గ మ ప మ గ గ రి | గా సా ||
- త ను ల తి క య - ను - చు - | త - మ - క - ము - | న - ||

- గ మా ప ద ప పా స ని స స | స రి గ మ గ రి సా | స ద నీ స స ||
- ఘ న వేం - - క ట - ప తి | కా - - - గి - ట | చె - మ ట ల ||

- స సా ని స రి రి రి స | స రి గ మ గ రి స ని | ద ని స ని ప మ మ గ ||
- త ని వి దీ - ర్చ ని ది | దై - - - వ - మె - | సే - - - సె - - - ||
||వల||

అవతారిక :

ఈ పదము నందలి నాయికస్వీయ ప్రౌఢ, చతుర. ఈమెకు తన నాధుడు దక్షిణ నాయకుడని తెలుసు తనయందు అతనికి గల మక్కువను యినుమడింప జేసికొనుటకు అతనితో "యౌవన వతులు మురిపెములను నేర్చినవారు. అంగన లెందరో నీ చుట్టు నుండిన నేమాయె? యుప్పాలికి యినుమడాయినట్లును, పాలునీరేకమైనట్లును, చిగురు తంగేటి జున్ను చేరినట్లును మన యిద్దరి అనురాగమును, ఆనందమును, పెంపొందుచున్నది. ఇది యెట్లున్నదనగా తీయనిదగు చెఱకునకు పంట పండినట్లున్నది." అని తననాధునితో చెప్పుకొని ఆనందించుచున్నది.

సామంతం – రూపకం

ఇన్నిటా జాణవైతే నేమాయను
పన్ని చెఱకున బందు వండినట్టె ఆయను ! ॥పల్లవి॥

అందరును మనవారె అంగనలు నీకు నేడు
యెందరు చుట్టాల ఇన నేమాయను
అందుకుగా నిజాలేల అమర జెప్పగ నేల
ఇందులోనే వుప్పాలికి ఇనుమడి ఆయను ! ॥ఇన్నిటా॥

పనికి వచ్చిన వారె పాయపు వారెల్ల నీకు
యెనతురు గాక అందు కేమాయను
వెనక ముందెంచనేల వెఱపులు మరియేల
ఘనముగ బాలు నీరు గలసి నట్టాయను ! ॥ఇన్నిటా॥

తగినట్టి మేన వారే దండనున్న వారెల్ల
యెగ సక్కె లిందుకేల యేమాయను
నగుతా శ్రీ వేంకటేశ నన్ను గూడితి విప్పుడు
చిగురు తంగేటి జున్ను చేరినట్టె ఆయను ! ॥ఇన్నిటా॥

రేకు : 26–561

ప. పా ప మ మా గ గ ర స రి గా మ గ || స స స ని ధ ని సా ||
ఇ న్ని - టా - - - జా - - - - - || ఱ - వై - - - తే ||

స రి గ స రి రి || గ మ పా మ ప దా పా ||
నే - - - మా యె || ను - - - - - - - ||

సా స ని ద ని స రి స ని ద స || రి స స ద ని స స ప ప ||
ప న్ని - చె - అ - కు - - - || న - - - - - - - - పం డు ||

ద ప ప ప మ గ ప మ మ మ గ రి || మ గ గ ర స ని స ర గ మ పా ||
వం - డి - - - - న - ట్టా - - - || యె - - - - - - ను - - - - || ఇన్నిటా ||

చ ప ప ద ని స ని ప ప || ద ప ప మ మ గ రి గ మ గ మా ||
అం ద రు - ను - మ న || వా - - - - - - రె - - - - ||

ప ప ద ని స ని పా || ద ప ప మ మ గ రి గ మ గ మా ||
అం గ న - - - లు || నీ - కు - - - - నే - - - డు ||

రి గ మా రి గ మ గ మా || రి గ మా రి గ మ గ మా ||
ఎం - ద రు - - - చు || ట్టా - - ల - యి - న ||

రి గ మ ప ద ప ప మ మ గ గ రి || గ సా - - ||
నే - - - మా - - - య - - - || ను - - - ||

స స స ని ద ని సా || స స స ని ద ని సా ||
అం దు కు - - - గా || ని జా తే - - - ల ||

స మ గా గ రి గ రి స స || స ని ద ని సా - - ||
అ మ్మ ర జె - - - ప్ప గ || నే - - - ల - - ||

సా స ని ద ని స రి స ని ద ని || స రి స ని ద ని స ని ని ప ||
ఇం - దు లో - - - నే - - - || వు - - - పొ - ళి - కి - ||

ద ప ప మ మ గ ప మ మ మ గ రి || మ గ గ రి స ని స రి గ మ పా ||
ఇ - ను - - - మ - డి - ఆ - || య - - - - - ను - - - - ||

పా ప మ మ గ గ రి స రి గా మ గ || స
ఇ న్ని - టా - - - జా - - - - || ణ

అవతారిక :

"మనసులో మనకు ఇష్టములు కలిగితే మన చేతలన్నియును ఇంపుగానే యుండును. తాళిమి గలిగితే తమకములు హెచ్చి కూటములు తనువుల కింపుసేయును. ఒకరికొకరు ఎడ మొగము పెడమొగము పెట్టుకొన్నచో తగవులు హెచ్చునే కాని తగ్గవు గదా! కనుక నాయకుడగు శ్రీ వెంకటేశ్వరునకు ఈ తార్మాణములు తెలియవా, రానీవే అతడు వచ్చినచో అన్నియు చక్కబడును." అని నాయిక చెలికత్తెతో చెప్పుచున్నది.

రాగ లక్షణము :

భోగచ్ఛాయానాట అనునది ప్రాచీన రాగము. దీనిని ఛాయానాట అనుటయు కలదు. ఇది షాడవ వక్ర సంపూర్ణము. ఇప్పటి వాడుక ప్రకారము 34వ మేళమగు వాగధీశ్వరి జన్యము.

ఆరోహణ : స రి గ మ ప ని సఁ

అవరోహణ : సఁ ని ద ని ప మ రి స

'ప సఁ ని ప' అనునది విశేష ప్రయోగము. ఈ రాగమునందు ఒకటి రెండు త్యాగరాజస్వామివారి రచనలు తప్ప మరి యెవ్వరి రచనలు కానవచ్చుట లేదు నిజమునకు చాలా రాగములకు చిన్న చిన్న మార్పులతో క్రొత్తక్రొత్త స్వరూపములేర్పడి అంతకు ముందున్న రాగములు నామావిశిష్టములై పోయినవేమోనని యనిపించుచున్నది. నీలాంబరి, సామంతు, కేదారయీమూడింటి యందును గల వ్యత్యాసమును వ్రాతయందు చూపుట అంత సులభము కాదు అట్లే దేశాక్షి బిలహరియును, రక్తి భాగమును పరిశీలించినచో రాగమునందు విహరించుట తెలియకనో యేమో మనకు కొన్ని రాగములు రక్తినివ్వవు. అంత మాత్రమున ఒకప్పుడెంతో ప్రచారములో నుండిన ఆ రాగములు రక్తిహీనము లనజాముగదా!

ఛాయానట — రూపకం

తానెరగడటవే యీ తారుకాణలెల్లాను
రానీవే కాదనేనా రమణుని నీడకు ! ॥పల్లవి॥

తలపు సమ్మతించితే తనువు సమ్మతించును
వలపు గలిగితేనే వాడికె గలుగును
చలము విడువకున్న సాదించవచ్చు బనులు
పలుకులు మంచివైతే పంతమును మంచిదే ! ॥తానె॥

తగులు తప్పకుండితే తమకము తప్పదు
తెగువలు పుట్టితేను తెరకువా బుట్టును
నగవులు నిండితేను నయము దోడన నిండు
తగవులు నిలిపితే తాలిములు నిలుచు ! ॥తానె॥

చెనకలు మొనపితే సిగ్గులును మొనపును
ననుపులు మిగిలితే నమ్మికలు మిగులును
యెనసి శ్రీ వేంకటేశుడీడకే తావిచ్చేసీ
చనవు సతమై తేనే సరసమూ సతము ! ॥తానె॥

శృం : 19—59

ప. - సా సఁ ని ద ని పా || మా మ రి ప మ రీ సా ||
- తా నె - ర - గ || డ ట - వే - - యీ ||

- గ మ పా ని ప ప మ గ మ || ప మ రి స రి గ మా ప ని ||
- తా - రు - - కా - - - || నా - - - లె - - ల్లా - ||

ప సా సఁ ని ద ని పా || ని సఁ రీఁ గా ||
ను రా నీ - - - వే || కా ద నే నా ||

మఁ మఁ మఁ రిఁ రీఁ రిఁ సఁ || సాఁ - ని ద ని పా || ని సాఁ సఁ ని ద ని పా ||
ర మ ణు - - ని - || నీ - - - డ కు || - తా నె - రు - గ ||

చ. - గ మ ప పా మ || రీ ప మ రీ స || - స స స స ని ధ ని || ధా ని సా - ||
- త ల పు స మ్మ || తిం చి - తే - || - త ను వు స - - మ్మ || తిం చు ను - ||

- ధ ని స రి రి స || ని స రి స రీ గా || - గ మ ప ప ని సఁ ని ద ని ||
- వ ల పు గ లి గి || తే - - - నే - || - వా - డి కె - - - - - ||

ప ప ప మ పా - ||
గ ల్గు గు - ను - ||

గమ పప నిప || సనిద నిపని సా || సనిస రి రి స ||
- చ లము వి డువ || కు - - న్న - - - || సా - దిం - చ - ||

సిస నిసదనీ సా ||
వచ్చు - ప - ను లు ||

- పనిసస రీ || రిసరీ గా || మూ మ రి రి రి స || సా - నిదని పా ||
- పలుకులు మం || చి - వై తే || పం త - ము ను - || మం - - చి - దే ||

సిసా సనిదని పా ||
- తా నె - ర - గ ||

అవతారిక :

"వెనుకటి జన్మములయందు ఎందరికి యెన్ని విధములగు చుట్టరికములతో గడిపినదో యీ జీవుడు - కొందరికి తోబుట్టువుగను, మరి కొందరికి సతీసుతులుగను, సుఖదుఃఖములు కలిగించు అశాశ్వతములగు రకరకముల దేహములను మోయుచు తిరిగిన యీజీవుడు ఎచటనుండి ఇచటికి వచ్చెనో, ఇచ్చట నుండి ఎచటకు పోవునో తిరువేంకటేశ్వరుని మాయలలో దగిలిన వీనికి పదవులు కలుగుచునే యుండును గదా" అని శ్రీ వెంకటేశ్వరుని సన్నిధిని అయ్యవారు చెప్పు కొను చున్నారు.

రాగ లక్షణము :

నాట రాగము ప్రాచీనము. ఇప్పటి వాడుక ప్రకారము 36వ మేళకర్త ఆదినాట అంత్యసురటి 'యనులోకోక్తి యెప్పటి నుండి వాడుకయైనదో తెలియదుగాని ప్రాచీనమగు యీ రాగామునందు రచనలు, ఈ రాగప్రశంస 5.6 శతాబ్దములనుండియు కానవచ్చు చున్నది.

పెద్దనామత్యుని మను చరిత్ర యందు నాట, దేశాక్షి రాగముల ప్రసక్తి కనబడు చున్నది. ఇట్లే ఘనరాగములలో నొకటెయగు నాట అన్నమాచార్యుల వారి కాలమున గూడ ఇప్పుడు వాడుక యందున్నట్లే యుండి యుండవచ్చునని భావించ వచ్చును, అంతర గాంధార కాకలినిషాదములు, షట్శ్రుతిరిషభ ధైవతములు కలిగి ప్రతి స్వరమునకు సర్వ సందర్భముల ఆవర్తి కలిగి గంభీర ప్రకృతితో శోభించు రక్తి రాగములలో ఇది యొకటి.

నాట — ఝంపె

యెవ్వరెవ్వరి వాడో యీ జీవుండుచూడ
నెవ్వరికి నేమౌనో యీజీవుండు ! ॥పల్లవి॥

ఎందరికిం గొడుకుగా దీజీవుండు వెను
కెందరికి దోబుట్టుండీ జీవుండు
యెందరిని భ్రమయించండీ జీవుండు దుఃఖ
మెందరికి గావింపండీ జీవుండు ! ॥ఎవ్వ॥

యెక్కడెక్కడ దిరుగండీ జీవుండు వెను
కెక్కడో తన జన్మమీ జీవుండు
యెక్కడి చుట్టము దనకు నీజీవుండు యెప్పు
డెక్కడికి నేగునో యీ జీవుండు ! ॥ఎవ్వ॥

యెన్నడునుం జేటులేని జీవుండు వెను
కెన్నిదనువులు మోవండీ జీవుండు
యెన్నంగల తిరువేంకటేశు మాయలం దగిలి
యెన్నిపదములంబొందండీ జీవుండు ! ॥ఎవ్వ॥

ఆ : 2–97

ప. గా మ పా | ప ప పా మ || గ మ పా మ | రీ సా స ||
యె వ్వ రె | వ్వ రి వా డో || యీ - జీ వుం | డు చూ డ ||

నీ స స స | రీ సా స || ని స రీ రి | సా - - - ||
ఎ వ్వ రి కి | ఏ మౌ నో || ఈ - జీ వుం | డు - - - || ||ఎవ్వ||

చ. మా మ మ మ | రి రి స సా || సా రీ గ | మా మ మ మ ||
ఎం ద రి కి | కొ డు కు గా || దీ జీ వుం | డు వె ను క ||

గా మ మ మ | పా పా ప || మా మ ద ద | పా - - - ||
నెం ద రి కి | తో బు ట్టు || డీ జీ - వుం | డు - - - ||

నీ స స స | రి రి సా స || నీ సా స | రీ స స స ||
ఎం ద రి ని | భ్ర మ యిం చం || డీ జీ వుం | డు దుః - ఖ ||

నీ స స ని | దా పా మ || గ మ పా మ | రీ సా స ||

అవతారిక :

ఈ కీర్తనము నందు "హరిని నమ్మని వారు అసురులై చెడుచున్నారు. తొల్లి నరకాసురుడు తానే దైవమనుకొని చెడినాడు. అట్లే హరి నామస్మరణమే పాపమన తప్పని తానే దైవము నని యనుకొని విర్రవీగిన హిరణ్యకశిపుడు చెడినాడు. సురలు, శుకుడాది గాగల మునులు వైష్ణవోత్తములై శ్రీ వెంకటగిరి యందు నెలసిన శ్రీనివాసుని కొలిచి, అతని కరుణ వలన కైవల్యము నందుచున్నారు. చిత్ర మేమనగా యిప్పటికిని హరినామము నొల్లని యసురులు కొందరు ఇంకను కనబడుచునే యున్నారు." అని అయ్యవారు హరి యవతారమగు శ్రీ వెంకట నాథుని కొనియాడుచు అతని మహిమలను పొగడుచు, హరికి శత్రువులైన యసురులను తలచి జాలి నొందు చున్నారు.

నాట — ఝంపె

దాసోహమను బుద్ధి దలచరు దానవులు
యీసులకే పెనగేరు యిప్పుడూ గొందరు ! ॥పల్లవి॥

హరి చక్రము దూషించే యట్టివారే యసురలు
అరయదామె దైవమన్న వారు నసురలే
ధర నరకాసురుడు తానే దైవమని చెడె
యిరవై యిది మానరు యిప్పుడూ గొందరు ! ॥దాసో॥

పురుషోత్తముని పూజ పొంతబోరు అసురలు
సరవి విష్ణుని జపించని వారు నసురలే
హిరణ్యకశిపుడు యీతని నొల్లక చెడె
యిరవై యీతని నొల్లరిప్పుడూ గొందరు ! ॥దాసో॥

సురలును మునులును శుకాది యోగులును
పరమము శ్రీ వెంకటపతి యనుచు
శరణని బ్రదికేరు సరినేడు వైష్ణవులు
యెర పరికాన బొర్యేరిప్పుడూ గొందరు ! ॥దాసో॥

ప. గ మ పా మ | రి రి సా స || ని స ని ధా | ధ ని సా స ||
దా - సో హ | మ ను బు ద్ధి || ద ల చ రు | దా న వు లు ||

గ మ ప ద ప | స ని పా మ || గ మ ప ద ప ప మ | గ మ ప మ రి సా ||
1. యీా - సు ల కే | పె న గే రు || యి - ప్పు డు - - - | గో ం - - - ద రు ||

2. ,, ,, || గ మ పా ద ప ప మ | గ మ గ మ రి రి స ||
|| యి - ప్పు డు - - - | గో ం - - - ద రు - ||
||దాసో||

చ. మ మ మ మ రి | రి స సా స || స ని ధా ధ | స ని సా స ||
హ రి చ క్ర ము | దూ - షిం చే || య ట్టి వా రే | య సు ర లు ||

రి గ మ రి గ | మా గా మ || గ మ పా ద ప | మ రి రి సా ||
అ ర య దా - | మె దై వ || మ న్న వా రు - | న సు ర లే ||

ద ప మ గ మ | ప ని స రి స || గ మ రి రి | స స ని సా ||
ధ ర న క - | కా - సు రు డు || తా నె దై వ | మ ని చె డే ||

ప ని స స స | స ని ప ప ప మ || గ మ ప ద ప ప మ | గ మ ప మ రి స ||
యి ర వై యి ది | మా - న రూ - - || యి - ప్పు డు - - - | గో ం - ద - రు - ||
||దాసో||

అవతారిక :

ఈ పదము నందలి నాయిక ప్రేమ గర్వితీ, రూప గర్వితీ, స్వాధీన పతిక. ఈమె తనకు నాథుని యందుగల చనవుచే అలుగుటలు, జంకించుటలు, చెలులపై కసరులు విసరులు బోవుటలు చేయుచున్నది ఈమెకు అత్యంత సన్నిహితురాలగు చెలి "నీవు పంతములకుపోయి వంతులకుపోయి వాదులు పెంచుకొను చుంటివి, నవ్వులాడుచు మొగము ముడుచు కొనుచు ఎగ దిగి పోతలకు పోవుచుంటివి. సిగ్గులు పోయెదవు. నీ స్వామిని కూడెదవు ఎక్కువ తక్కువ మాటలు మాతో నాడెదవు, స్వాధీనుడైన పతికి నీ సర్వసమూ సమర్పించుకొని సుఖమున నుండ వలె గాని యిట్టి వేషములు వేసి మా ప్రాణములు తీయుట తగునా! నేనేమి చేతునోయమ్మా!" అని అమ్మవారగు అలమేలు మంగా దేవికి బుద్ధులు చెప్పుచున్నదని అన్నమయ్యవారు పాడు చున్నారు.

నాట — రూపకం

అందుకే పోనీ చేత నగడైతిమి
యిందరిని మొఱగేవు యేడ చొచ్చేదే ! ॥పల్లవి॥

పంతమే కావలె నొండె పతితో నిప్పటి వేళ
సంతమే కావలె గాక సటలేటిదే
వంతులకు బెనగేవు వాదూలకు వచ్చేవు
యింతలో రెడ్డూనైతే యేడ చొచ్చేదే ! ॥అందు॥

నగవే కావలె నొండె నడుమ నీతని తోడి
తెగువ గావలెగాక తిట్టులేటిదే
మొగమును జూచేవు మోనాన తలవంచేవు
యెగదిగ పోతలైతే నేడ చొచ్చేదే ! ॥అందు॥

సిగ్గులే కావలె నొండె శ్రీ వేంకటేశు నిట్టె
దగ్గరి కూడుటే కాక తచ్చ నేటిదే
అగ్గమై కూడితివి అన్నిమాట లాడితివి
యెగ్గులు నెమ్మెలునైతే నేడ చొచ్చేదే ! ॥అందు॥

శ్రీం : 26–271

ప. స గ మా పా ద ప ప మ మా || గ మ పా - మ రి రి స ||
అం - దు కే - - పో - . || నీ - - - - - చే - త ||

గ మ పా ద ప స ని సా || స ని ప మ గ మ ప మ రీ - స ||
న - గ - - దై - - || తి - - - - - - - - - మి - - ||

ప ని స రీ - || గ మ ప ద ప ప మ గ మా ||
యిం ద రి ని - || మొ - అ - గే - - - వు ||

గ మ ప ద పా ద ని సా || స ని ప మ గ మ ప మ రి రి సా ||
యే - - - డ చా - - || చ్చే - - - - - - - - - దే - - || ||అందు||

చ. మా మ గ మా పా || ద ద ప మ ప ప మ గ మా ||
పం త - మే కా || వ - లె - నొం - - - డె ||

మ గ మా పా ద ప ప మ ప మ || మ గ రి గ మా రి స ||
ప - తి తో - - ని - - - || ప్ప - టి - - వే ళ ||

స ప ప ప మ గ మా || గ మ పా ద ప ప మ రి రి స ||
సంత మే - - - కా || వ - లె - - గా - - క - ||

స ని ఫా ని స రి స రి రి || రి స సా - - ||
స - ట తే - - - - టి || దే - - - - ||

పా ద ప ప ప మ గ మా || గ మ ప ద పా ద ని స స ||
వం తు - ల - - - కు || పె - న - - గే - - వు ||

ప ని సా రీ గా || గ మ ప మ గ మ రీ సా
వా - దు ల కు || వ - - - - - - చ్చే వు ||

ప ని సా రీ ṙ సṁ || స ని ద ని స ని ప ద ప ||
ఝుం - - లో రెం - || డూ - - - - - - నై - తే ||

గ మ ప ని స ṙ ని సా ని పా || ద పా మ గ మ రీ సా ||
యే - డ - - - చొ - - - || చ్చే - - - - దే - || ||అందు||

అవతారిక :

వేంకటాచలపతియగు శ్రీనివాసుని దిగువ తిరుపతి యందలి గోవింద రాజస్వామిని చూచి వారి వైభవములను, అలంకారములను కొనియాడుచు "మీరిద్దరు ఒకటియా లేక వేరు వేరా చెప్పుడు'' అని అయ్యవారు భక్తి పారవశ్యముతో ప్రార్థించుచున్నారు. ఇందు వరద రాజ స్వామి సవ్వళించి యుండుటయు, వెంకటాచలపతి నిలువబడి యుండుటయు, వారి వారి ఆభరణములను అయ్యవారు వర్ణించుటయు గమనార్హము.

రాగ లక్షణం :

వరాళి రాగము ప్రాచీనము ఘనరాగము. ఇప్పటి వాడుకలోగల మేళకర్తలయందు 39వ మేళముగా చెప్పియున్నారు. ఇందలి సర్వ సంచారములు గమనించినచో ఇది ప్రాచీన కాలమున నుండిన ఒక భాషాంగ రాగమని తోచుచున్నది. ఏలననగా 'స గ రి గ మ ప' అనునప్పుడు చతుశ్శృతిరిషభము పలుకుచున్నది తిరిగి అవరోహణము నందు 'ప మ గా రి స' అనునప్పుడు శుద్ధగాంధారముగా చతుశ్రుతిఋషభ స్థానమునందు కంపితముతో సాధారణ గాంధారమును స్పృశించుచు దిగుచున్నది అనుభవజ్ఞులైన చాలమంది పెద్దలకిది తెలియజేసినప్పుడు వారును ఇటువలెనే అభిప్రాయపడినారు. వెంకటమఖి సంప్రదాయమున చెప్పిన ధాలివరాళి రాగలక్షణములలో 'స గ రి గ మ పా', 'ప మ గా రి స'-అను ప్రయోగములు ముఖ్యములని చెప్పియున్నారు.

ఆరోహణ : స గ రి గ మ ప ద ని స

అవరోహణ : స ని ద ప మ గా రి స

వరాళి — ఆది

వేంకటగిరి గోవిందుడా
యింకా నొకరో యిద్దరో మీరు ! ॥పల్లవి॥

పచ్చలు దాచిన బాహుపురులతో
అచ్చపు గరముల అందముతో
అచ్చలు నిచ్చలు నలను(రు)దురిదివో
నిచ్చలు నీవో నీవో కానీ ! ॥వేంకట॥

నిలుచుండుటయును నెరి బవళింపుచు
నలరుటయును మీరటునిటును
జలజాతులు దొడ చరచగ నొరపుల
వెలయగ నిద్రో విభవమిదో ! ॥వేంకట॥

తిరువేంకటగిరి దిగువ తిరుపతిని
పరమానందపు బహుసిరులు
అరుదుగ బొందుచు అధికము అందుచు
ఉరగశయనుడవో వొడయడవో ! ॥వేంకట॥

అ : 11(2)–28

ప. ప మ ని ని ద ద ప మ | గా – రి | సా – – ||
వెం – క ట గి రి గో – | విం – దు | డా – – ||

స ని స గ రి గ మ ప | ప ద ని స | రి స ని ద ప మ ||
యిం – కా – నొ క రో – | యి – ద్ద రో | మీ – – – రు – || ||వెంకట||

చ. గ రి స గ మా మ మ || మ ద ప మ | మ ప గ మ ||
ప – చ్చ లు దా చి న || బా – హు పు | రు ల తో – ||

గా మ మ ని ని ద ద | పా మ గ | మా – – ||
అ చ్చ పు క ర ము ల | అం ద ము | తో – – ||

ని ని ద ద ని ని ద ద | ప ప మ గ | మ మ గా ||
ఆ – చ్చ లు ని – చ్చ లు | న ల రు దు | రి ది వో ||

స గ రి గ మా ని ద పా | ద ప మ గ మా | గ గ రి స గా ||
ని – చ్చ లు పీ – – వో | నీ – – – వో | కా – – – నీ || ||వెంకట||

అవతారిక :

ఇంద్రియముల యొక్క గుణములను తెలుసుకొని భగవంతుని యందు మనసును లగ్నము చేసి, అన్యవ్యాపారముల యందు చరించుట నిలువవలెను. అటుల ఆపుకొనని జీవుడు నీరు ప్రవహించిన వెనుక అడ్డకట్ట కట్టిన తీరున చింతించ వలసి యుండును. నిప్పును చూచినచో మిడతలు తమకు పని లేకున్నను దగ్గరకు పోయి అందు పడి భస్మమగు చున్నట్లే బలవత్తరమగు మాయ క్రమ్మిన వలన స్త్రీ పురుషులు ఒకరి యందొకరు లగ్నములగు మనసులను పొందు చున్నారు. స్త్రీలను, ధనములను, భోగములను దూరముగా నుంచుకొని తనను తాను రక్షించు కొనవలెనే గాని, దగ్గరగా జరిగినచో అట్టివి త్యజించుట యింకను కష్టము గనుక హరిదాసులను సేవించి వారితో కలిసి యుండుట వలన శ్రీ వేంకటేశ్వరుని కృపా కటాక్షములను పొంది జీవులు సుఖింతురు" అని అయ్యవారు చెప్పుచున్నారు.

ఇది యెట్లున్నదనగా ముత్యపు చిప్పల యందు సామాన్యమగు నీటి బిందువు పడి నను, అది వెలగల ముత్యముగా కూరుట మనము గమనించుచునే యున్నాముగదా !

రాగ లక్షణము :

రామక్రియ ప్రాచీనములగు రక్తిరాగములలో నొకటి. మేళకర్తల యవతరణకు పూర్వము నుండి ప్రసిద్ధముగా నుండిన యీ రామక్రియను లాక్షణికులు 51వ మేళమునకు జన్యముగాను, కొందరు కాశి రామక్రియ అను పేరుతో 51వ మేళముగను చెప్పియున్నారు. సంపూర్ణమగు కామవర్ధని మేళమునకు జన్యముగా అప్పుడు దీనిని గుర్తించి వక్రసంపూర్ణముగా పాడుట ప్రచారములో నున్నది. 'స గ రి గ మ ప ద ని స | స ని ద ని ద ప మ గ రి స' అని ఆరోహణావరోహణము లిట్లున్నను, దీనియందు సంపూర్ణ సంచారములు వచ్చుటయు కలదని కొందరు పెద్దల మతము. దీనిని కాశిరామక్రియ యని 51వ మేళముగా చెప్పియున్నను ఇందు గల వక్రసంచార దాటుస్వర ప్రయోగములను విశేషప్రయోగములుగాను రక్తిగల స్వర సందర్భములుగాను చెప్పియుండుట వలన ప్రాచీన రాగమగు రామక్రియనే కాశిరామక్రియగా చెప్పుకొన్నారేమోనని తోచుచున్నది. దీనినే కామవర్ధని, పంతువరాళి అను పేర్లతో పిలు చుటయు కలదు.

రామక్రియ — ఏక

ముందే తొలగవలె మోసపోక సంగమెల్ల
కందువ బోయిన నీళ్లు కట్టగట్ట వచ్చునా ! ॥పల్లవి॥

అనలము బొడగంటే నందునున్న మిడుతలు
పనిలేకున్నా నందు బడ కుండీనా
పొనిగి చెలుల గంటే పురుషుల చూపులెల్లా
ననిశము నందు మీద నంట జారకుండునా ! ॥ముందే॥

గాలపు పెట్టెల గంటే కమ్మి నీటిలో మీలు
జాలి నా పసల జిక్కి చావకుండీనా
అలరి బంగారు గంటే నందరి మనసులూను
పోలిమి నాపస జిక్కి పుంగుడుగా కుండునా ! ॥ముందే॥

చేరి ముత్యపు జిప్పల చినుకులు నిలిచితే
మేర తేట ముత్యములై మించకుండీనా
ధారుణి శ్రీ వెంకటేశ దాసుల సంగతి నుంటే
పోరచి నే జీవులైన బుణ్యులు గాకుందురా ! ॥ముందే॥

అ : 10—66

ప ద ద సా - - | ని ని ద ద పా || పా గ పా మ | పా ద పా మ ||
ముం - దే - - | తొ ల గ వ లె || మో స పో క | సం గ మె ల్ల ||

ప మ గా మ ప దా | ద ని సా సా || సా రి సా ని | దా ప ని ద ప ||
కం - - దు వ పో | యి న నీ ళ్ళు || క ట్ట గ ట్ట | వ చ్చు నా - - ||ముందే||

చ. గ మ పా ప మ గ రి | గా గా గా || గ మ ప పా ప మ | గ రి గ గా - ||
అ న ల ము - తో డ | గం టే - || అం - డ ను న్న - | మి డ త లు - ||

గ ప పా ద ని | సా ని ద పా || గ ప ప ద ని స ని ద | పా - - - - ||
ప ని లే కు - | న్నా నం - దు || ప డ కుం - డీ - - - | నా - - - - ||

ప ద ప ద ని స | స రి స రి గ గ గ రి ||
పా ని గి చె లు ల | కం - - - టే - - - ||

స రి గ మ ప మ గ రి | స ని స స స స ||
పు రు షు - ల - చూ - | పు - లె - ల్ల - ||

ద ప ద ని సా | స ని ద ని దా ప ||
న ని శ ము నం | దు - మీ - - ద ||

ప మ గ మ ప ద ప | ని ద ప మ గ రి గ మ పా ||
నం - ట - భా - ర | కుం - - - డు - - - నా || ||ముందే||

ప. పా ప మ గ మ ప మ గ రి || సా రి స నీ స రి స రి గా ||
ఇం త - ట - - - - ని ట్టై || పి - - - చ్చే - - - సి ||

గ మ పా ద ప ద ని || స ని ద ని ని ం పా - ||
ఇం త గూ - - డి తే || గ - న - - - క - ||

ప గ మా పా ద ప ద ని సా || స గ రి సా సా స ని ||
వం - తు కు - - ని - ను || జా - ణ దే వ ర - ||

ద రి స ని ద ని పా ద || ప మ గ మ మ రి గ మ పా ||
వ - న - - - వ - || చ్చు - - - - - - ను - - || ||ఇంత||

చ. పా ప మ గ మ గ రి సా || సా స ని స రి గ రి గా ||
త న - లో - - - నె || త ల - పో - - - సి ||

స రి గ మ ప మ గ రి || ప మ గ మ గ రి సా స ||
త ప్ప క - - - చూ - || చే - - - - - వే ళ ||

స ని ప ద ప ద || నీ స రి గా ||
వ ని తను దే వ || క న్య య న ||

మ ప ద ని సా - ని ద ద || పా - - - - ||
వ - - - - - - - - చ్చు || ను - - - - ||

స ని దా ని స రి స రీ || స రి గ మ ప మ గ రి సా ||
ఘ ని ఘి ని - - న్ను || త - ల - - - - - చి ||

ద ని స రి గ రి రి స ని || స రి గ రి స రి గాం గ ||
పా ట లు - - - పా - - || డే - - - - - వే శ ||

స రి సా స ని దా నీ || సా స ని దా పా ||
అ ను గు గం - - ధ || ర్వ కాం - - త ||

ప ద ని స రి స ని ద పా || ప ద ప మ గ రి ప మ గ ర సా ||
య - న - - - - - - || వ - - - - - చ్చు - - - ను || ||ఇంత||

అవతారిక :

ఈ కీర్తనము నందు "పంచ భూతములకును, బ్రహ్మాదుల పుట్టుకలకును, సమస్త జీవుల యునికి మనుకులకును, వేదములకును, యజ్ఞయాగాదులకును, మునుల తపంబులకును, దేవతల యమృతత్వమునకును అన్నిటికి మూలంబగు వెన్నుడే శ్రీ వేంకటేశ్వరుడై యిచట వెంకటగిరి యందు వెలసి యున్నారు. ఈతని తత్వ మెరిగి సేవింపుడు. ఊర్ధ్వ లోకములకు నాదుడు యితడే సుమీ" అని అయ్యవారు తిరుపతి స్వామిని కీర్తించుచున్నారు.

ఈ కీర్తనమును చదువుచున్నప్పుడు పోతనగారి శ్రీమద్భాగవతము నందలి గజేంద్ర మోక్షము నందు గల కొన్ని పద్యములు మనకు గుర్తునకు వచ్చును.

రామక్రియ — ఆది

అన్నిటికి మూలం బతడు
వెన్నుని కంటెను వేల్పులు లేరు ! ||పల్లవి||

పంచ భూతముల ప్రపంచ మూలము
ముంచిన బ్రహ్మకు మూలము
పొంచిన జీవుల పుట్టుగు మూలము
యెంచగ దైవము యితడే కాడా ! ||అన్ని||

వెనుకొని పొగడెటి వేదాల మూలము
మునుల తపములకు మూలము
ఘన యజ్ఞాదుల కర్మపు మూలము
యెనలేని దైవమితడే కాడా ! ||అన్ని||

అగపడి సురలకు నమృత మూలము
ముగురు మూర్తులకు మూలము
నగు శ్రీ వెంకట నాథుడె మూలము
తెగువ లోకపతి యితడే కాడా ! ||అన్ని||

అ : 9–202

ప. - పా - ప మా గ మ ప మ గ రి | స రి స రి గా | గ రి గ మ పా ||
1. - అ - న్ని టి కి - మూ - లం - | బ - త - డు | - - - - - - ||

- ప దా ని సా స ని దా పా ప మ | పా ద ని ద ప ప మ |
- వె - న్ను ని కం - - ౼ెను - | వే - - ల్పు - లు - |

గ మ ప మ గ రి గ మ ||
తే - - - రు - - - || ||అన్ని||

2. - సా ని ద ప పా మ గ మ గ రి |
- అ న్ని టి కి మూ - - - లం - | - - - - - - -

చ. - ప ద పా ప మ గ రి గా | రి గ మ ప మ గ రి | ప మ గ రి స స ||
- పం చ భూ త - ము - లు | ప్రపం చ - - - - | మూ - - - ల ము ||

- స ని ధ ధ గ రి గ గ | గ మ ప ద స ని దా | పా - - ||
- ముం - చి న బ్ర - హ్మ కు | మూ - - - - - - ల | ము - - ||

- ప దా స నీ స రీ స రి గ గ | గ రి స రి గా ప మ |
- పొం - చి న జీ - - - వు ల | పు - - - ట్టు గు - |

గ రి గ రి స స ||
మూ - - - ల ము ||

- స రీ ని సా ద ని ప ద | ప మ గా సా - ని | ద పా మ గ రి గ మ ||
- యెం - చ గ దై - వ ము | యి - త డే - - | కా - - డా - - - ||అన్ని||

అవతారిక :

ఈమె నాయకుడగు శ్రీ వేంకటేశ్వరునిపై అలిగి ముంగోపమున కాని వొట్టుపెట్టు కొన్నదట. అందుచే తానే యాతని కడకు పోజాలదట. నాయకుడు చెలులచే లేఖలనంపి నాకు తాను మ్రొక్కితినని కబురంపినాడు. తానే ఇచ్చటికి రావచ్చునుకదా! నిజముగ వలపులు కలిగినచో ఏదిచేసినను చెల్లునుగదా యని, స్వామియందలి మోహమును చెప్పుకొను చున్నది.

రాగ లక్షణము :

బౌళి రామక్రియ అనునది ప్రాచీన రాగములలో నొకటిగా తోచుచున్నది. ఇందు ఇతర వాగ్గేయకారుల రచనలు కాన రాకుండుట వలన ఇది యిప్పుడు లుప్తమై పోయినట్లే భావించవచ్చును కాని బౌళిరామక్రియ అను పేరునందు సూచింప బడినట్లు ఆరోహణమున బౌళి, అవరోహణమున రామక్రియ వుంచి ప్రయత్నించినచో ఇవి యొక అందమైన రెండు రాగముల మేళవింపువలె స్ఫురించుచున్నది.

ఆరోహణ : స రి గ ప ద స

అవరోహణ : స ని స ద ప మ గ రి గ రి స

ఇది 51వ మేళమగు కామవర్ధని జన్యముగా తీసికొనుట జరిగినది.

బౌళి రామక్రియ – రూపకం

అన్నిటా ఘనుడు దాను అందుకేటిదే
వున్నట్టె చెప్పగదరే వూరకుండనేలా! ॥పల్లవి॥

చెలుల దా నంపినాడు చెంత నే రాకుండగాను
అలిగి వుందాన దొల్లె అందుకేటిదే
కలగి ముంగోపమున కాని వొట్టువెట్టుకొంటి
పిలిపించరాదు నాకు పిన్నదాననేను! ॥అన్నిటా॥

ముంచి లేక లంపినాడు మొక్కితి నే నన్నాడు
యెంచితే నెంతయిన గద్దు యేమందునే
పంచుక యిందరిలోన బంతమెల్ల నాడుకొంటి
అంచల నాకు రారాదు ఆటదాననేను! ॥అన్నిటా॥

సంగడి గూచున్నాడు చనవెల్ల నిచ్చినాడు
యెంగిలి మోవడిగిని యేమఃదునే
సంగతై (శ్రీ) వెకంటేశ్వరుడిట్టె నన్నుగూడె
చెంగట మెచ్చగరాదు సిగ్గుతోడి నేను ! ॥అన్నిటా॥

శ్రృం : 17–232

ప - గ పా దా ॥ ప మ గ రి స రి ॥ - గ ప ద సా స ని దా ॥
- అ న్ని టా ॥ ఘ ను డు తా - ను ॥ - అం దు - - కే - - ॥

ద ని దా పా - - ॥
- - టి దే - - ॥

- ప ద సా సా ॥ స ని ప ద ప ప మ ॥ గా ప ద స ని ద ॥
- వు - న్న ట్టె ॥ చె - - ప్ప గ ద రే ॥ వూ ర కుం - - డ ॥

ప మ గ ప గ రి సా ॥
నే - - - - - లా ॥ ॥అన్ని॥

చ. - ప ద పా ద ప ద ప ద ప ॥ ప మ గా ప మ గ రి రి స ॥
- చె లు ల తా - - - - - ॥ నం - - - - నా - - డు ॥

- స రి స ని ధ ధ ॥ స రి గ రి గా గ ॥
- చెం త నే - రా - ॥ కుం - డ - గా ను ॥

- గ ప పా దా ॥ ప ద స స స ని ప ద ॥ - గ ప ద ని ద ద ॥ పా - - - - ॥
- అ లి గి వుం ॥ దా - - న తో - - ల్లి ॥ - అం దు కే - - టి ॥ దే - - - - ॥

- ప ద సా స రి || గ రి స రి గా || - గ ప మ గ రి రి స ||
- క ల గి నుం - || గో - ప ము న || కా ని - వొ - - ట్టు ||

స ని ప ద సా సా ||
వె - - ట్టు కొం టి ||

- స రి సా సా || స ని ప ద పా మ || - గ ప ద స ని ద ||
- పి లి పిం చ || రా - దు - నా థు || - పి న్న దా - - న ||

ప మ గ మ గ రి సా ||
నే - - - - - ను ||

||అని||

అవతారిక :

ఈ కీర్తనము నందు నరసింహ దేవుని కీర్తించుచు "భక్తులకు భవములు బాపెడి వాడవు పాపములను పోగొట్టెడి వాడవునగు ఓ దేవా! నీవే వెంకటగిరి యందు వెలసి శంఖ చక్రాయుధములను ధరించి యున్నవాడవు. నిన్ను శరణు జొచ్చిన ప్రాణులకు అభయ మిచ్చు చున్నావు." అని అయ్యవారు వినుతించు చున్నారు.

బౌళి రామక్రియ – ఆది

అభయ దాయకుడ వదె నీవే గతి
యిభ రక్షక నను నిపుడు గావవే! ॥పల్లవి॥

భయహర దైతేయ భంజన కేశవ
జయ జయ నృసింహ సర్వేశ్వరా
నియతము మాకిదె నీ పాదములె గతి
క్రియగా మమ్మేలి కింక లుడుపవే! ॥అభ॥

బంధ విమోచన పాప వినాశన
సింధుర వరదాశ్రితరక్షా
కంధర వర్ణుడ గతి నీ నామమె
అంధ కారముల నణచి మనుపవే! ॥అభ॥

దైవ శిఖామణి తత చక్రాయుధ
శ్రీ వెంకటగిరి శ్రీ రమణా
సావధాన నీ శరణ్యమే గతి
వేవేలకు నా విన్నప మిదియే! ॥అభ॥

అ : 9–131

ప. - స రీ గ పా ప ప మ గా | ప ద ప ద సా | స ని దా ద ప ||
- అ భ య దా య కు - డ | వ దె ని - - | వే - - గ తి ||

- ప దా సా - స ని దా ద ప | ప మ గ గ ద ద | ప మ గ ర గ ర సా ||
1. - ఇ భ ర - ఘు - క న ను | ని - పు డు ఽ - | - - వ - వే - - ||అభ||

2. - ప దా స రి గ రి స స ని దా | ప ద స ర స స ని ద ప | మ గ ప మ గ ర సా ||
- ఇ భ ర - - ఘు క న - ను | ని - వు - డు - ఽ - | - - వ - వే - - ||
||అభ||

చ. - గ రి స సా స ని ధా ప ధ | సా - ర గ రి | గా గ గ ||
- భ వ హ ర దై - - తే య | భం - - జ న | కే శ వ ||

- గ పా ద సా స ని దా ప | పా ద ప ప మ గ ర | స ర గా సా ||
- జ య జ య నృ - సిం హ | స - - ర్వే - - - | శ్వ - - రా ||

- ప దా స సా స రి గా గ రి సా | స రి గ మ గ గ | రి రి స స ||
- ని య త ము మా - - కి - దె | ని - - - పా ద | ము లె గ తి ||

- ప దా స ని స రి గ రి స | స ని ద రి స స ద ప | ప మ గ ర సా ||
- క్రి య గా - మ - న్మో - లి | కిం - - - క - లు - | డు - వ - వే ||

- స రీ గ పా ప ప మ గా |
- అ భ య దా య కు - డ |

అవతారిక :

ఇందు పూర్వకర్మములను మోపులుగా మోచుకొనుచు వచ్చినవాడైన జీవుడు ఈ దేహమును మోయుచు సంసారమను రొచ్చునందు పొరలాడుచు పాములపుట్టవంటి బ్రతుకుల యందు చిక్కుచు భవబంధములయందు కట్టువడి మసలుచునుండుటను అయ్యవారు వ్యంగ్యముగా చెప్పుచు శ్రీ వేంకటేశ్వరుని కృపాకటాక్షమును పొందితరింపనిచో యిట్లే పుట్టుట గిట్టుటలు జరుగుచు జీవులు కష్టపడుచుందురుగదా ! గనుక మాయలయందు తగిలి వ్యర్థ చెందకుడని బోధించుచున్నారు.

రాగ లక్షణము :

సారంగ రాగము ప్రాచీనము, భాషాంగము.

ఆరోహణ : స రి మ ప ద ని స

అవరోహణ : స ని ద ప మ రి గ మ రి స।

ఇది యిప్పటి ౬౫వ మేళమగు కల్యాణి జన్యము. 'ప మ రి గ మ' అను నప్పుడు మొదట ప్రతి మధ్యమమును, కడపట శుద్ధ మధ్యమమును వచ్చుచున్నవి. వెంకటమఖి సంప్రదాయమున ఆరోహణావరోహణములు వేరు విధముగా నున్నను తక్కిన లక్షణములు ఇంచు మించు యిదే విధముగా నున్నవి.

సారంగ (సాళంగం) — ఝంపె

తోలు బాప పుణ్యాలతోడ బుట్టితినట
బలువైన భవముల బడలేనా ! ॥పల్లవి॥

గాములయింటనే కాపనయితినట
పాము పుట్టనుండి యైన బతుకలేనా
గోమున పేయుపుగుండ కూడు నించితినట
గామిడి నే గారే తిత్తిగా నోపనా ! ॥తోలు॥

కల్లైన గుణములచే కట్టువడితినట
చుట్టపు బంధాల రొచ్చుకు నోపనా
దట్టపు టాసలనే దాల్చితినట నా
వెట్టకాయము మోవ వెఱచేనా ! ॥తోలు॥

నిగిడిన లోపల నీవుండుదువట
పగవారికినే బగిలేనా
తగు వెంకటేశ నీ దయ వాడనట యీ
వగల నన్నిట గెలువగ లేనా ? ||తొలు||

అ : 5-111

ప. మ ప ద ప మ | రి గ మ రి రి || ని స రి స - | ప ప మ పా ||
తొ లు పా - ప | పు - ణ్యా - ల || తో - డ బు - | ట్టి తి న ట ||

మ ప ద ప ప | ద ని స దా || ప మ రి గ | మా రి స - ||
బ లు వై - న | భ వ ము ల || బ డ లే - | నా - - - || ||తొలు||

చ. రి గ మ రి | ని స రి సా || ప మ రి గ మ | - రి స స ||
ని గి డి న | లో - ప ల || నీ - వుం - దు | - వ ట - ||

ని స రి స రి | ప మా పా || ద ని స రి స | ని దా పా ||
ప గ వా - - | కి నే - || బ గి లే - - | - నా - ||

మ ప ద ప ప | ప ద ని స సా || స గ రి సా స ని | స ద నీ సా ||
త గు వెం - క | టే - - శ నీ || ద - య వా డ - | న ట యీ - ||

ద ని స గ రి | స ని ద పా || మ ప ద ని స ని దా - ప | ప మ రి గ మా రీ సా ||
వ గ ల నన్ని | ట - గె లు || వ - గ - లే - - - - | నా - - - - - - ||
||తొలు||

అవతారిక :

ఈ కీర్తనము నందు "పురుషుల కెల్ల పురుషోత్తముడై సురేంద్రాది దేవతలకు హరుడు, అజుడు మొదలగు వారికిని, నవ్వల యుండెడి యా తొలి దేవుడగు ఈశ్వరుండు శ్రీ వేంకటేశ్వరుడై భక్తుల పాలిట కల్ప తరువుగా నిలిచి యున్నాడు. ఈతనిని కొలిచెడి త్రోవయే నిజమని వేద వేదాంగములు ఘోషించుచున్నవి, తెలుసు కొను" డని అయ్యవారు పరమ భక్తితో కీర్తించుచున్నారు.

సారంగ (సాళంగం) – ఆది

ఒక్కడే దైవం బున్నతు డితడు
తక్కిన తలపులు తప్పు దెరువులు ! ॥పల్లవి॥

పురుషుల కెల్లా బురుషోత్తముడు
సురేంద్రాదులకు సురేంద్రుడు
హరునికి నజునికి నవ్వలి మూరితి
హరి యితడే పర మాత్ముడు ! ॥ఒక్క॥

వేదాంతంబుల వేద్యుడితడు
ఆదికి నాదియు నన నితడే
మేదిని నరులకు మేది నీశ్వరుడు
యేదెస జూచిన నీశ్వరు డితడే ! ॥ఒక్క॥

యెక్కువలకెల్ల నెక్కువ యీతడు
మక్కువ మరునికి మరుడితడు
యిక్కడ శ్రీ వేంకటేశుడై మిగుల
పక్కన నిదివో ప్రత్యక్షమితడు ! ॥ఒక్క॥

అ : 9–274

ప. - స రి స పా పా | ప మ పా ప ద ని | సీ స సా ||
1. - ఒ క్క దే దై వం | బు - - న్న - తు | ది త డు ||

- ని రి సా స ని దా ద ప ప | పా ప మ రి గ | మా రి స ||
- త - క్కి న - త ల పు లు | త ప్పు - దె - | రు వు లు ||

2. - స రి స ద ద ప మ రి గ మ ప | ద ని స రి సా స ని | ద ద పా ||
- ఒ క్క దే దై - - - వం - - - | బు - - - న్న తు - | డి త డు ||ఒక్కదే||

చ. - ప దా ప ప మ రి గ మా రీ | స ని సా రి స | రి మ పా ||
- పు రు షు ల - కె - - ల్లా | పు - రు షో - | త్త ము డు ||

- మ పా - ద ప ప ద నీ స | స ని దా ప మ | పా - - ||
- సు రేం - ద్రా - డు - ల కు | సు - రేం ద్రు - | డు - - ||

- మ పా ద పా ప ద నీ స స | ని స రి గ మా రి | సా స స ||
- హా రు ని కి న - జు ని కి | న - - - వ్వ లి | మూ రి తి ||

- నీ రి స స ని దా ప మ పా | ని ద ప మ రి గ మా | రీ సా ||
- హా రి యి - త దే ప - ర | మా - - - త్మ - - | డు - ||ఒక్కదే||

అవతారిక :

ఈ పదమునందలి నాయిక స్వీయ. ముగ్ధ. అలమేలుమంగాదేవియగు ఈమె చెలులు నాయకుడగు శ్రీ వేంకటేశ్వరునకు అమ్మవారి గుణగణములను వివరించుచు "నీ చిత్తమునకు నచ్చునటులు ఆమె సేవలు చేయగలదు. నీ పొత్తునుండి నిన్ను పొగడి ఆనందింప జేయగలదు. నీ యిచ్చవచ్చిన రీతిని మెలగుచు నీతో నవ్వులాడుచు నుండగల నేర్పరి మాచెలి. అలమేలు మంగాదేవి యింటికి వచ్చి ఆమెతో సుఖముగా నుండరాదా "అని చెప్పుచున్నారని అయ్యవారు పాడుచున్నారు.

రాగ లక్షణము :

మోహన అతిప్రాచీనమగు రాగము ఇది యిప్పటి 65వ మేళమగు కల్యాణి జన్యము.

ఆరోహణ : స రి గ ప ద స

అవరోహణ : స ద ప గ రి స

వెంకటమఖి సంప్రదాయమున దీనిని భాషాంగమని చెప్పియున్నారు. నవీనులు 'దా' అనునప్పుడు కించిత్కాకలి నిషాదమును, 'పా గా' అనునప్పుడు కించిత్ప్రతి మధ్యమమును, 'గ ప దా' అనునప్పుడు ధైవతమును కంపింప జేయుచు కైశికి నిషాదచ్ఛాయలు పలుకునట్లును, 'స రి గా' అనునప్పుడు గాంధారమునందలి కంపనములలో శుద్ధమధ్యమపు ఛాయలు వినబడుచుండునట్లును పాడుచున్నారు. ఇది సంప్రదాయము కాదు.

మోహన (అమరసింధు) – రూపకం

విన్నపము సేయుమనె వేడుకతో నీకు మమ్ము
చెన్ను మీరి నట్టాయింతి చెలులము సుమ్మీ ! ॥పల్లవి॥

చిత్తమురా నీకు నాకె సేవలు సేయనేరుచు
మొత్తముగా బాదాలకు మొక్కనేరుచు
పొత్తుకు దీసి నిన్ను పొగడగ నేరుచు
ఇత్తలనేమి సేసేవు ఇంటికి రారాధా ! ॥విన్న॥

ఇచ్చకము సేసి నిన్ను నియ్యకొలుప నేరుచు
నచ్చుదీర నీతోను నవ్వనేరుచు
వచ్చిసేతలను నిన్ను వనిగొన నేరుచు
ఇచ్చితివి చనవులు యింటికి రారాదా ! ॥విన్న॥

అలమేలు మంగ యీకె అంకె గూడగ నేరుచు
పొలతి శ్రీ వేంకటేశ భోగించ నేర్చు
అలరితి రింతలోనె ఆకె నీవు నిద్దరును
యెలమితో నిట్లానే యింటికి రారాదా ! ॥విన్న॥

శృం : 24–541

ప. ప ద సం సం సా ॥ ప ద సా ద ద దా ॥
1. వి – న్న ప ము ॥ సే – – యు మ నే ॥

గ రి స రి గ ప గ రి ॥ స రి గ రి స ధ సా స ॥
వే – డు – క – తో – ॥ నీ – – – కు – మ మ్మొ ॥

2. ప ద సం రి గా సా ॥ సా రి సం సం ద రిం సం ద ప ॥
వి – న్న – ప ము ॥ సే – – – – యు మ నే – ॥

ప గ ద ప సం ద రిం సం ద ప ॥ గం రిం సం ద సా ద ప గ రి గా ॥
వే – – – డు – క – తో – ॥ నీ – – – కు మ – – – మ్మొ ॥

ప ద సం దా ప ॥ గ ప పా ద సం ద ప గ రి ॥
1. చె – న్ను మీ రి ॥ న – ట్టా – – – – యింతి ॥

స రి గా రి గ పా ॥ గ ప దా ప ద సా ॥
ఛె – లు ల – ము ॥ సు – – మ్మీ – – ॥

2. ప ద స రి గా రి గ రి స ద ప || ప గ ప ద సా పా ద స ద ప గ రి ||
చె - - - న్ను మీ - - - రి - || న - ట్టా - - యిం - - - - - తి - ||

స ధ గ రి గా ప గ ద ప దా || స ద గ రి గా రి స ద ప ||
చె - లు - - ల - ము - - || సు - - - - మ్మి - - - || ||విన్న||

చ. ప ద సా సా || ప ద సా సా రి స ద పా ||
చి త్త ము రా || నీ - కు నా - - - కె ||

ప ద సా ద స దా ప ద పా || గ ప గా రి గ రీ స ప ||
సే - వ లు - - - - - || సే - య నే - - రు చు ||

పా స ధ గ రి గా || పా ప గ ద ప దా ||
మొ త్త - ము - గా || పా దా - - ల కు ||

స రి గా రి గ పా గ ప ద స || ద ద పా - - ||
మ్రొ - క్క నే - - - - - - - || - రు చు - - ||

ప ద స రి గా గ రి || గ ప పా రి రి సా ||
పొ త్తు కు - - - - || దీ - ని ని - న్న ||

స రి గా సా సా || రి ద సా - - ||
పొ గ డ గ నే || - రు చు - - ||

ప ద సా రి గ రి గ రి స || గా పా ద స ద స ద ప ||
ఇ త్త ల - - - - నే మి || సే సే - - - - - వు ||

ప ద స రి గ రి స ద పా || ద స ద ప గ రి స రి గా ||
ఇం - టి - కి - - - రా || రా - - - - - - - దా || ||విన్న||

అవతారిక :

ఈ కీర్తనమునందు ధూర్తుడగు నాయకునితో, ఖండిత, ప్రౌఢ, రూపగర్విత యగు నాయిక, రోషకషాయితయై "నేను, మునుపటివలె నిన్ననుసరించి వచ్చెద ననుకున్నావా ! నీ వెన్నియోసార్లు నన్ను వదలి అన్య భామినులపై మక్కువతో వెంబడించుటలు నే నెరుగుదును. ఒక్కొక్కసారి నిన్ను కఠినములగు మాటలతో మందలించుటయు కద్దు. చర్వితచర్వణములగు నామాటలవలన ఉపయోగమేమున్నది. నీవు స్థిరుడవైనను నీ స్వభావము చంచలము. ఇంక నీ ప్రలాపములను కట్టిపెట్టుము. నీపలుకులెట్లున్నవనగా ఇంటిగోడలు మాసినవని తిరిగి తిరిగి కడిగినవిధముగా నున్నది. ఓ శ్రీ వేంకటేశ్వరుడా ! నీ విట్టిలీలలను యెప్పుడును చేయుచునే యుందువు" అని కోపోద్రిక్తయై నాయికయగు అమ్మవారు నాయకుడగు శ్రీ వేంకటేశ్వరుని ధూర్తత్వమును మందలించుచున్నది.

అన్నమయ్య సంస్కృత రచనలు చేయలేదని, కొందరు తెలియక పలుకుట పరిపాటియైనది. ఈ పదమునందలి సాహిత్యమును గమనించినచో మృదుమధుర మగు కవితారీతి, భావసౌందర్యము గోచరించుచు, జయదేవుని "యాహి మాధవ, యాహి కేశవ, మావద కైతవ వాదం" అను అష్టపదిని జ్ఞాపకము చేయుచున్నది. అందలి నాయికయు ఖండితయే. ఈమెయు ఖండితయే! ఐనను వీరిరువురి ధోరణియు పలికెడి తీరులు భావములు ఒకటైనను భిన్నములై స్వతంత్రములుగా కనబడుచున్నవి. ఇట్టి సంస్కృతరచనలు ఇంతవరకు వెలువడిన సంపుటముల యందే దొరకుచున్నవి.

మోహన (శుద్ధ వసంతం) – ఆది

ప్రలపనవచనైః ఫలమిహాకిం
చల చల కుడ్య క్షాళనయాకిం ! ॥పల్లవి॥

ఇతర వధూమోహితం త్వాం ప్రతి
హితవచనైరిహ ఫలమివాకిం
సతతం తవానుసరణ మిదం మమ
గతజల సేతుకరణ మిదానీం ! ॥ప్రల॥

వికల వినయ దుర్విటం త్వా ప్రతి
సుకుమారార్ద్రస్తుత్యాకిం
ప్రకట బహాల కోపనం మమతే
[illegible]

శిరసానత సుస్థిరం త్వాంప్రతి
విరసాలాపన విధి నాకిలం
తిరువేంకటగిరి దేవత్వదీయ
విరహా విలసనం వృథా చరణం! ॥ప్రల॥

శృం: 8–39

ప. ప ద స ద ప ద ప గ | ప ద స ద | సా - - ||
ప్ర ల వ న వ చ నైః - | ఫ ల మి హా | కిం - - ||

ద ద గ రి సా ద ప | గ రి స రి | గా పా ||
చ ల చ ల కు డ్య - | ఙా - శ న | యా కిం || ||ప్రల||

చ. గ గ దా ద ద ద స | ద పా - | ద ప గ రి ||
శి ర సా న త సు - | స్థి రం - | త్వాం - ప్ర తి ||

గ గ ద ప ద ప గ రి | స ధ గ రి | సా - - ||
వి ర సా - లా - ప న | వి ధి నా - | కిం - - ||

గ ప ద స స రి ద ద | ద ద గ రి | స రి ద ద ||
తి రు వేం - క ట గి రి | దే - - వ | త్వ దీ - య ||

ద ద గ రి స రి స ద | ప ద పా | గ గ పా ||
వి ర హా వి ల స నం - | వృ థా - | చ ర ణం || ||ప్రల||

అవతారిక :

ఈ కీర్తనమునందు "పరమాత్ముడగు శ్రీ వేంకటనాథుని నామములను తలచుకొనుచు ఆ పరమేశ్వరుని లీలా విలాసములను కొనియాడుచు వేంకటగిరి శిఖరమున వెలసిన ఆ మహానుభావుని నాదస్వరూపుని గాను, భక్తవత్సలునిగాను, ధృవ పాంచాలీ స్తుతిపాత్రునిగాను అయ్యవారు కీర్తించుచున్నారు.

రాగ లక్షణము :

అసావేరి దక్షిణ భారతమున ఎనిమిదవ మేళమగు తోడిజన్యముగా పాడుట సంప్రదాయము. ఇది మేళకర్తల ఆవిర్భావమునకు పూర్వమే వాడుకయందున్న భాషాంగరాగము. కాని అసావేరి పేరుతో ఉత్తరభారతమున వేరొక రాగము కనబడుచున్నది. దానిని కర్నాటక సంగీత పద్ధతిప్రకారము 20వ మేళమగు భైరవి జన్యముగా చెప్పుకొనవచ్చును.

ఆరోహణ : స రి మ ప ద స

అవరోహణ : స ని ద ప మ గ రి గ స

ఈ రాగము మనోజ్ఞములగు స్వరసందర్భములు కలిగి యుండుటవలన సుమారు 25 సంవత్సరముల క్రిందట యీకీర్తనమును ఇందు స్వరపరచి పాడించుట జరిగినది. నిజమునకు కొద్ది మార్పులతో, అనగా స రి మ ప ద ప స–స ని ద ప మ గ రి స అను ఆరోహణావరోహణములు గల జింగ్లా రాగమునకును, దీనికిని పెద్ద తేడాలేదు. జింగ్లారాగమున త్యాగరాజస్వామి వారి కీర్తనకలదు. గాయకుల మన్నన సులువుగా పొందగలదని ఇట్లు చేయుట జరిగినది. అయ్యవారు దీనిని భూపాళ రాగమున చెప్పియున్నారు.

అసావేరి – ఆది

నందకధర నంద గోపనందన
కందర్ప జనక కరుణాత్మక ! ॥పల్లవి॥

ముకుంద కేశవ మురహర
సకలాధిప పరమేశ్వర దేవేశ
శుకవరద సవితృ సుధాంశులోచన
ప్రకట విభవ నమో పరమాత్మన్ ! ॥నంద॥

ధృవపాంచాలీ స్తుతివత్సల మా
ధవ మధుసూదన ధరణీధరా
భువనత్రయ పరిపోషణ తత్పర
నవనీతప్రియ నాదాత్మన్ ! ॥నంద॥

శ్రీమన్ వేంకట శిఖరనివాస మ
హామహిమన్ నిఖిలాండపతే
కామిత ఫల భోగప్రదతే నమో
స్వామిఽ భూమన్ సర్వాత్మన్ ! ||నంద||

అ: 11 (2)–66

ప. మ ప ద స స స స రి | స రి ని స | స ని ద ప ||
నం - ద క ధ ర నం - | ద గో - ప | నం - ద న ||

మ రి మా మ ప ప మ | ప స ని ద | పా - - ||
కం - ద ర్ప జ న క | క రు ణా - | త్మ్మ - - || ||నంద||

చ. స రీ మ గ గ రి రి | మ మ ప ని | దా ప ప ||
ము కుం ద మా - ధ వ | ము ర హా ర | స క లా ||

ద మ ప మ గ రి గ స | రి రి మ మ | ప ప ద మ ||
ధి ప ప ర మే - శ్వ ర | దే - వే - | శా - - - ||

పా ద ద స స రి రి | స రి మ గ | రి రి స స ||
శు క వ ర ద స వి తృ | సు ధాం - శు | లో - చ న ||

ని ని స స రి ని స ని | ద ప ద మ | పా - - ||
ప్ర క ట వి భ వ న మొ | ప ర మా - | త్మ్మ - - || ||నంద||

అవతారిక :

ఈ కీర్తనమునందు పరమ పురుషుడగు శ్రీహరి నామములను పేర్కొనుచు భగవంతుని దశావతారములను కొనియాడుచు అయ్యవారు స్తుతించుచున్నారు.

రాగ లక్షణము :

సాళంగరాగము లభ్యముకానందున దీనిని బైరాగీ భైరవ్ అను రాగమున స్వరపరచి పాడించుట జరిగినది. బైరాగీ భైరవ్ ఉత్తరాది సంగీతము నందలి రాగము. 16 వ మేళమగు చక్రవాకజన్యముగా దీనిని మనము గుర్తింప వచ్చును. స రి మ ప ని స । స ని ప మ రి స అనునవి ఆరోహణావరోహణములు. ఇందు గాంధారధైవతములు లేనందున దీనిని యింకను కొన్ని ఇతరమేళకర్తల జన్యముగా కూడ చెప్పుకొనవచ్చును ఇందుగల శుద్ధ ఋషభ, శుద్ధ మధ్యమ, కైశికి నిషాదములను వాటి వాటి స్థానములయందు పట్టుటయే ఉత్తరాది వారి సాంప్రదాయము. దీనికే రేవతి యని యొక నామమును, ఆధునికులు చెప్పుచున్నారు.

బైరాగీ భైరవ్ – ఝంపె

మాధవా భూధవ మదన జనక
సాధురక్షణ చతుర శరణు శరణు ! ॥పల్లవి॥

నారాయణాచ్యుతానంత గోవింద శ్రీ
నారసింహా కృష్ణ నాగశయన
వారాహా వామన వాసుదేవ మురారి
శౌరీ జయజయతు శరణు శరణు ! ॥మాధ॥

పుండరీకేక్షణ భువన పూర్ణగుణ
అండజగమన నిత్యహరి ముకుంద
పండరి రమణ రామ బలరామ పరమ పురుష
చండభార్గవ రామ శరణు శరణు ! ॥మాధ॥

దేవదేవోత్తమ దివ్యావతార నిజ
భావ భావనా తీత పద్మనాభ
శ్రీవేంకటాచల శృంగారమూర్తి నవ
సావయవ సారూప్య శరణు శరణు ! ॥మాధ॥

ప. పా । ని సా ॥ రీ । రి సా ॥ ని స । ని ప ని ॥ సా । - - - ॥
మా । ధ వా ॥ భూ । ధ వా ॥ మ ద । న జ న ॥ కా । - - - ॥

నీ । స నీ ॥ ప ప । మ మ రి ॥ ని ని । స రి రి ॥ సా - రి । మా - ॥
సా । ధు ర ॥ గు ణ । చ తు ర ॥ శే ర । ఖ శే ర ॥ ఖ - - । - - ॥మాద॥

చ. స రి । మా మ ॥ మా । మ మా ॥ మా । మ మా ॥
నా - । రా య ॥ ణా । చ్యు తా ॥ నం । త గో ॥

మ ప । ప నీ ॥ నీ । స రీ ॥ స రి స । నీ ప ॥ నీ । స రి రి ॥ సా । - - - ॥
విం - । ద (శ్రీ) ॥ నా । ర సిం ॥ హా - - । కృ ష్ణ ॥ నా । గ శ య ॥ నా । - - - ॥

నీ । స రి స ॥ నీ । స నీ ॥ పా । ని పా ॥ ప ప । మా మ ॥
వా । రా - హ ॥ వా । మ నా ॥ వా । సు దే ॥ వ ము । రా రి ॥

రీ । మ ప ని ॥ ప ప । మ రీ ॥ ని ని । స రి రి ॥ సా - రి । మా - ॥
శౌ । రి జ య ॥ తు జ । య తు ॥ శే ర । ఖ శే ర ॥ ఖ - - । - - ॥మాధ॥

అవతారిక :

శ్రీ కర్తనముర శ్రీవేంకటపతియగు నీదేవుడు వ్రేపల్లెయందు కృష్ణావతారుడై వెలసినప్పుడు గోపికలు బృందావనము నందలి ఇతరులు యీతని లీలలను మధురములగు పాటలుగా శృతి గూర్చిన కంఠములతో పాలు పిదుకుచు, పెరుగు చిలుకుచు, వెన్నలను కాచుచు, ఆల మందలను మేపుచు పాడుచుండెడి వారని అయ్యవారు బాలకృష్ణుని చేతలను శ్రీవేంకట రమణుని యాదు తలచుచు పాడు కొనుచున్నారు.

బైరాగి భైరవ్ (పాడి) – ఆది

ఘుమ్మనియెడి శ్రుతి గూడగను
కమ్మని నేతులు కాగగ జెలగె! ॥పల్లవి॥

నీల వర్ణుడని నీరజాక్షుడని
బాలుని నతివలు పాడేరో
పాలు పిదుకుచును బానల కాగుల
సోలి పెరుగు త్రచ్చుచు చెలరేగి! ॥ఘుమ్మని॥

మందర ధరుడని మాధవుడని గో
విందుని బాడేరు వెలదు లిదె
నందవ్రజమున నలుగడ నావుల
మందల బేయల మంచి రవముల! ॥ఘుమ్మని॥

వెంకటపతి యని వేద నిలయుడని
పంకజ నాభుని బాడేరో
అంకుల చేతను నలరు రవంబుల
బింకపు మాటల బృందావనమున! ॥ఘుమ్మని॥

శృం: 4–81

ప.   ప ని సఀ రిఀ సఀ ని ప మ । పా ని ని । సా - - ॥
ఝు - మ్మని యె డి శ్రృ తి । గూ డ గ । ను - - ॥

ప ని సఀ రిఀ సఀ ని ప మ । రి రి స స । రి మ ప మ ॥
క - మ్మని నే - తు లు । కా - గ గ । చె ల గే - ॥   ॥ఘుమ్మని॥

చ. మ మ ప ప ని ప ప మ । మ మ ప ప । ని ప ప మ ॥
నీ - ల వ - ర్ణు డ ని । నీ - ర జా । - క్షు డ ని ॥

ని ప ని ని స సఀ రిఀ సఀ । ని ప ని ని । స స - - ॥
జా - లు ని అ తి వ లు । పా - డే - । రో - - - ॥

స రిఀ రిఀ మఀ రిఀ రిఀ సఀ సఀ । ని ని ప ప । ని ని సఀ సఀ ॥
పా - లు పి దు కు చు ను । జా - న ల । కా - గు చు ॥

ప ని సఀ రిఀ సఀ ని పా । మ మ రి స । రి మ పా ॥
సో - లి పె రు గు త్ర । చ్చు చు చె ల । రే - గీ ॥   ॥ఘుమ్మని॥

అవతారిక :

ఈ కీర్తనము నందు "ఆజాను బాహుడు, నీలాభ్ర శరీరుడు, రావణాసురవైరి, ధర్మ సంస్థాపకుడు, రవికుల సుధాకరుడు, శివధనుర్భంగము చేసినవాడు, బ్రహ్మాది దేవతలచే నుతింప బడినవాడు, విభీషణుని లాలించిన వాడగు శ్రీరామ చంద్రుడే వేంకటగిరి యందు వెలసిన శ్రీ వేంకటేశ్వరుడు దేవ దేవుడు. ఈతనిని భజించుచు, వీని దివ్య ప్రభావమును కీర్తించెదను" అని అయ్యవారు శ్రీ వేంకటేశ్వరుని రామావతారము నాటి ప్రతాపమును, సౌందర్యమును కొని యాడుచున్నారు.

సుమారు 25 ఏండ్లకు పూర్వము తాళ్లపాక వారి సంస్కృత రచనలు ఉత్తర దేశమున ప్రచారము చేయు సంకల్పముతో హిందుస్తానీ రాగములలో స్వర పరచి పాడించుట జరిగినది. అట్టి వాటిలో యీ కీర్తనమును భీంప్లాసి రాగమున స్వరపరచుట జరిగినది.

రాగ లక్షణము :

భీంప్లాసి అను నీ రాగము కర్నాటక సంప్రదాయము నందలి మేళకర్తలలో 22వది యగు ఖరహర ప్రియ జన్యము.

ఆరోహణ : స గ మ ప ని స

అవరోహణ : స ని ద ప మ గ రి స।

స్వరముల యందలి ఉత్తరాది యాసను మార్చి పాడినచో ఆభేరి యగుచున్నది. ఇట్లే దీనికి కర్నాటక దేవ గాంధారి యను ప్రాచీన నామమున్నట్లు తెలియుచున్నది. పేర్లు వేరు వేరుగా చెప్పుచున్నను ఇప్పటి వాడుక యందు రాగ స్వరూపమొక్కటి గానే కనబడుచున్నది. గమక వరికాదుల యందును రెండు సంగీత పద్ధతుల యందును విడబరచుటకు కూడ అంత తావులేదు. 'ని స మ' అను ప్రయోగ మొక్కటి మాత్రము సకృత్తుగా కనబడుచున్నది.

భీంప్లాసి (ధన్యాసి) – ఝంపె

దేవ దేవం భజే దివ్య ప్రభావం
రావణాసురవైరి రఘు పుంగవం ! ॥పల్లవి॥

రాజవర శేఖరం రవికుల సుధాకరం
ఆజాను బాహుం నీలాభ్ర కాయం
రాజారి కోదండ రాజదీక్షా గురుం
రాజీవ లోచనం రామచంద్రం ! ॥దేవ॥

నీల జీమూత సన్నిభ శరీరం ఘన వి
శాల వక్షసంవిమల జలజ నాభం
కాలాహి నగ హారం ధర్మ సంస్థాపనం
భూ లలనాధిపం భోగ శయనం ! ॥దేవ॥

పంకజాసన వినుత పరమ నారాయణం
శంకరార్జిత జనక చాప దళనం
లంకా విశోషణం లాలిత విభీషణం
వేంకటేశం సాధు విబుధ వినుతం ! ॥దేవ॥

అ : 2-౨౯౯

ప. ని ప । ని సా ॥ స ని స ని । స గ రి ॥ సా । ని ద ప ॥
దే - । వ దే ॥ వం - - - । భ జే - ॥ ది । వ్య - ప్ర ॥

నీ । సా స ॥ సా । ప ప మ ॥ ప ని ద । పా మ ॥
బా । వం - ॥ రా । వ ణా - ॥ సు - ర । వై రి ॥

గ మ । పా మ ॥ గ రి । సా - ॥
ర ఘు । పుం గ ॥ వం - । - - ॥ ॥దేవ॥

చ. పా । మ గ రి ॥ సా । ని సా ॥ ని ధ । ని స ని ॥ స గ । రి సా ॥
రా । జ వ ర ॥ శే । ఖ రం ॥ ర వి । కు ల సు ॥ ధా - । క రం ॥

స మ । మా గ ॥ మ ప । ప ద ప మ ॥ మ ప ని । స ని ద ప ॥ పా । - - - ॥
ఆ - । జా ను ॥ బా - । హు నీ - - ॥ లా - - । భ్ర - కా - ॥ యం । - - - ॥

మా । ప ని ప ॥ ని సఀ । సా స ॥ ని ప । ని స ని ॥ స గఀ । రి సా ॥
రా । జా - రి ॥ కో - । దం డ ॥ రా - । జ దీ - ॥ జా - । గు రుం ॥

ప ని । సా ని ॥ ద ప । ద ప మ గ ॥
రా - । జీ వ ॥ లో - । చ - నం - ॥

గ మ ప । మ మ గ మ గ ॥ రి స । సా - ॥
రా - - । మ చం - - - ॥ ద్రం - । - - ॥ ॥దేవ॥

అవతారిక :

ఈ కీర్తనము నందు నరసింహదేవుని ప్రభావములు, పరాక్రమములు కొని యాడుచు "అతడే శ్రీ వేంకటగిరి యందు శాంతమూర్తియై, శ్రీ వేంకటేశ్వరుడై, భక్తుల పాలిట కల్పతరువై విరాజిల్లు చున్నాడు." అని అయ్యవారు అహోబల నారసింహస్వామిని తలచుకొనుచు శ్రీ వేంకటేశ్వర స్వామికిని ఆ దేవునకును భేదము లేదని చెప్పు కొనుచున్నారు.

రాగ లక్షణము :

మాళవశ్రీ ఇప్పటి వాడుక ప్రకారము 22వ మేళమగు ఖరహరప్రియ జన్యము. ప్రాచీన రాగము ఇందు ముద్దుస్వామి దీక్షితులవారు, త్యాగరాజ స్వామివారు చేసిన రచనలు ఒకటి రెండు కానవచ్చు చున్నవి. దీక్షితుల వారి రచనయందు గల రాగస్వరూపము నిశ్చితమై మనోజ్ఞముగా కనబడుచున్నది. దీనిని ఆధారముగా నుంచుకొని తాళ్ళపాక వారి రచనల నూహించుటకు ప్రయత్నము జరిగినది. ఇంత మనోజ్ఞమగు రాగమునందు ఇతరులెవ్వరును రచన లేల చెప్పలేదు ? లేక చెప్పినను లభింపకుండుట ఆశ్చర్యమే !

ఆరోహణ : స గ గ మ ప ని ని స

అవరోహణ : ని ని ద ప మ ప ని ద మ మ గ స

ఐనను ఈ రాగమును మధ్యస్థాయి గాంధారము, తారస్థాయి పంచమము వరకు పాడుట పద్ధతి యని తోచు చున్నది. అనగా దీనిని కురంజి, పున్నాగ వరాళి మొదలగు రాగములవలె మధ్యమ శృతియందు పాడుకొన వలసి యుండును.

మాళవశ్రీ (సాళంగ నాట) – ఆది

నమామ్యహం మానవ సింహం
ప్రమదాంక మహోబల నరసింహం ! ॥పల్లవి॥

దానవ దైత్య విదారణ సింహం
నానాయుధ కర నరసింహం
భూ నభోంత రాపూరిత సింహం
ఆనన వహ్ని లయాంతక సింహం ! ॥నమా॥

ప్రళయ నృసింహాం బహుముఖ సింహాం
సలలిత గరుడాచల సింహాం
కులిశ నఖర ముఖ ఘోషిత సింహాం
తిలకిత బహుఠవి దీపిత సింహాం ! ॥నమా॥

శాంత నృసింహాం శౌర్య నృసింహాం
సంతత కరుణా జయ సింహాం
కాంత శ్రీ వేంకట గిరి సింహాం
చింతిత ఘన సంసిద్ధి నృసింహాం! ॥నమా॥

ఆ : 2–166

ప. స గా మ పా - - | మ గ స స | ని ధ ని ప ||
న మా మ్యా హాం - - | మా - న వ | సిం - హాం - ||

మ మ పా ని ధ నీ | స స గ గ | మ మ పా ||
ప్ర మ దాం క మ హో | బ ల న ర | సిం - హాం || ||నమా||

చ. స గ గ గ మ ప ప ప | మ గ మ గ | స ని ధా ||
దా - న వ దై - త్య వి | దా - ర ణ | సిం - హాం ||

ని ధ ని ప ధ మ ప ప | ప ని ధ ని | సా - - ||
నా - నా - యు ధ క ర | న ర సిం - | హాం - - ||

ని స స స గ గ గ మ | మ ప ప గ | మా పా ||
భూ - న భోం - త రా - | పూ - రి త | సిం హాం ||

పా మ గ మా గ స | గా స ని | ధ ని పా ||
ఆ న న వ హ్ని ల | యాం త క | సిం - హాం || ||నమా||

అవతారిక :

ఈ కీర్తనమునందు "ఇందీవరదళ శ్యాముడును, సీతా వల్లభుడును, కౌసల్యా సుపుత్రుడును, జగదేకవీరుడును, భీతమౌని జనరక్షకుడును, విభీషణ పాలకుడును, అగు శ్రీరామ చంద్రుడే కలియుగమున వేంకటగిరియందు శ్రీ వేంకటేశ్వరుడై వెలసియున్నాడు. సద్భక్తులైన వారందరును యీతని భజింపరండు'' అని అయ్యవారు బోధించుచున్నారు.

రాగ లక్షణము :

మణిరంగు యిప్పటి వాడుక ప్రకారము 22వ మేళమగు ఖరహరప్రియజన్యము.

ఆరోహణ : స రి మ ప ని స

అవరోహణ : స ని ప మ గ రి స

ఇందు త్యాగరాజస్వామి, దీక్షితులవారు, భద్రాచల రామదాసులవారు రచించినవి మాత్రము మూడు రచనలు కనబడుచున్నవి. మనోజ్ఞమైన స్వర సందర్భములుగల యీ రాగమునందు ఇతర వాగ్గేయకారులేల రచనలు చేయలేదో తెలియకున్నది. అన్నమయ్యవారి యీ రచన ఎంతో ఒప్పియుండుటవలన 25 సంవత్సరముల క్రిందట యీ రాగమున దీనిని స్వరపరచుట జరిగినది.

మణిరంగు (బౌళి) – చాపు

రామ మిందీవర శ్యామం పరాత్పర
ధామం సుర సార్వభౌమం భజే ! ॥పల్లవి॥

సీతావనితా సమేతం
పీత (స్ఫీత) వానర బలవ్రాతం
పూత కౌసల్యా సంజాతం
వీత భీత మౌని విద్యోతం ! ॥రామ॥

వీరం రణరంగ ధీరం
సారకులోద్ధారం
క్రూర దానవ సంహారం
శూరాధారాచార సుగుణోద్ధారం ! ॥రామ॥

పావనం భక్త సేవనం
దైవిక విహాగపధావనం
రావణానుజ సంజీవనం
(శ్రీ) వేంకట పరిచిత భావనం ! ॥రామ॥

అ: 11(1)–157

ప. రి ప మ । గ రి గ స ॥ రి సా । ని ధ నీ ॥ ని సా । రి మ గ రి ॥
రా - మ । మిం - దీ - ॥ వ ర । శ్యా - మం ॥ ప రా । త్ప ర ధా - ॥

గ పా । - - రి మ ॥ ప ని ప । మా గ రి ॥ రి సా । - - - - ॥
మం - । - - సు ర ॥ సా - ర్వ । భౌ - మం ॥ భ జే । - - - - ॥ ॥రామ॥

చ. నీ ని । పా ప మ ॥ పా ని । సా సా ॥ నీ స । రి మ గ రి ॥
సీ - । తా వ ని ॥ తా స । మే తం ॥ స్ఫీ త । వా - న ర ॥

గ సా । రి ని సా ॥ సా స । సా సా ॥ నీ స । నీ పా ॥
బ లం । ప్రా - తం ॥ పూ త । కౌ శ ॥ ల్యా సం । జా తం ॥

మా ప । ప ని ప ప ॥ మా ప । ప మ గ రి ॥ సా - । సా - - ॥
పీ త । భీ - - త ॥ మౌ ని । వి - ద్యో - ॥ తం - । - - - ॥ ॥రామ॥

అవతారిక :

ఈ కీర్తనము నందు సుఖములను, సంతోషమును, శాంతిని పొందుటకు తమకు అర్హతకలదా యనునది యోచించకే జీవులు త్రిప్పట పడుచున్నారను విషయమును చెప్పుచున్నారు. "తాను ఏకాంత సౌఖ్యములను పొందుచున్నానని భ్రమపడెడి జీవునకు ఆ సుఖములను వెన్నంటి వచ్చెడి దుఃఖముల సంగతి తెలియదు గదా! తాము జన్మ జన్మల నుండి చేయుచున్న దురితముల యొక్క ఫలములు యీ జన్మమున ననుభవించుచు ఆ యనుభవముల రాశిని పెంచుకొనుచు తిరుగుచున్న జీవులకు పుణ్యములు గలుగుట కొంత యరుదు గదా! జీవునకు నిజమగు హితవు కలిగించెడిది యగు మమకారము పరమాత్మని యందు నిలిపినదే కదా! అది లేనినాడు అర్ధ విహీనమగు విరహ తాపములతో చింతనొందక తప్పదు తనకు వేడుకలు కావలెనను చింత తప్ప పరమాత్మని కృపవలన కలిగిన వాటికి స తసించెడి తత్వమును జీవుడెరుగడు గదా! కర్మబంధ ముల నుండి విడివడి దైవకృపను సంపాదించుటకు యత్నించినచో, జన్మాంతరములనుండి వెంట దగిలి వచ్చుచున్న బంధములు తప్పదైవకృప కలుగునా? వేదనలతో వెన్నంటి యున్న కూడు గాక మానవులకు వెదకి చూచినను సుఖములున్నవా? తిరువేంకటేశ్వరుని కృపను స్థిరముగా సంపాదించుకొనక యున్నచో భవబంధములనుండి జీవులు విముక్తిని పొందలేరుకదా! ఎచ్చట వెదకినను, ఎందుచూచినను యిదియే పరమసత్యమై తోచుచున్నది" అని అయ్యవారు తిరు వేంకటనాధుని కృపా కటాక్షములకు పాత్రులు గాక మానవులు కర్మబంధముల మధ్యకొట్టు మిట్టాడు చున్నారని చింతించు చున్నారు.

అయ్యవారి కీర్తనముల యందలి సాహిత్య భావములపై మక్కువచే వానిని పాడించి వినిపింపవలెనను నుత్సాహముతో 25 ఏండ్ల క్రిందట ఈ రచనను మణిరంగు రాగమునందు స్వరపరచి పాడించుట జరిగినది.

మణిరంగు — ఝంపె

ఏది చూచిన తమకు యిన్నియును నిటువలెనె
వేదు విడిచిన కూడు వెదకినను లేదు! ॥పల్లవి॥

ఏకాంత సౌఖ్యములు ఎక్కడివి ప్రాణులకు
పై కొన్న దుఃఖముల పాలుబడి గాకా
ఏకమగు పుణ్యంబు లేడగల విందరికి
గై కొన్న దురితములు కలఫాటి గాక! ॥ఏది॥

హితవైన మమకార మెందుగల దిందరికి
ప్రతిలేని విరహ తాపము కొలది గాక
మతిలోని వేడుకలు మరియేవి మనుజులకు
జితమైన దైవ మిచ్చిన పాటిగాక ! ॥పది॥

యిరవైన దైవ కృప ఏల దొరకును తమకు
పరమైన కర్మంబు పరిపాటి గాక
ఎరవైన పెను బంధమేల వీడును నాత్మ
తిరు వేంకటేశు కృప తిరమైన గాక ! ॥పది॥

ప. పా | మ గ రి || స స | ని ని ప || ని స | రి మ మ ||
ఏ | ది చూ - || చి న | త మ కు || యి - | న్ని యు ను ||

గ రి | స రి మ || పా | మ గ రి || స రి | మా ప ||
ని టు | వ లె నె || వే | డు వి డి || చి న | కూ డు ||

ని ని | ప మ గ || రీ | సా - ||
వె ద | కి న ను || లే | దు - || ||పది||

చ. ప ప | నీ సీ || రీ | గ రి స || ని స | రి గ రి ||
యి ర | వై న || దై | వ కృ ప || ఏ - | ల దొ ర ||

సి సి | స ని ని || ప ని | సా సి || ని రి | స ని ప ||
కు ను | త మ కు || ప ర | మై న || క - | ర్మం - బు ||

ప మ | ప ప ని || సా | సా - || ప మ | ప ని ని ||
ప రి | పా - టి || గా | కా - || ఎ ర | వై - న ||

ప ప | పా మ || పా | ని సి ని || ప ప | మ మ మ ||
పె ను | బం ధ || మే | ల వీ - || డు ను | నా - త్మ ||

ప ప | మా గ || రి రి | స స స || ని స | రి మ గ || రీ | సా - ||
తి రు | వేం క || టే - | శు కృ ప || తి ర | మై - న || గా | క - || ||పది||

అవతారిక :

ఈ కీర్తనము నందు జీవులకు కలుగుచున్న బాధలు ఎట్లు కలుగుచున్నవి, ఏలకల్గుచున్నవి, వీనినుండి ముక్తిని సాధించుట యెట్లు? అను విషయములను వివరించుచున్నారు "దేహము నందుగల జీవునికి తానున్నంతకాలము దేహమునందు గలిగెడి దైన్యములు, లంపటములు, కోపతాపములతో కూడిన చిత్తపు వికారములు, హెచ్చు తగ్గులతో కూడిన దురవస్థలు ఆశలతో కూడిన దాహములు దేహమును అంటి పెట్టుకొని యున్నంతవరకు తప్పవు. చూపుల వలన గలుగు ఆకర్షణలు, వానిని పొందుటకై పడియెడి ఆరాటములు, అనుభవములకై ఆశించుచు చేసెడి తగవులు, నగవులు వానిని పొందిన వెనుక కలిగెడి సుఖములు చంచలములగు నవి తొలగిన వెనుక పొందెడి దుఃఖములు, అందలివే యగు పొలయలుకలు, చెలుములు, యెడబాట్లు, చనవులు తమ తమ ఘనతలు మొదలగున వన్నియు జీవునకు తప్పించు కొనరాని వలయములు. ప్రాణులు తమ బలమును, జ్ఞానమును, భావ పరంపరలను, తాము తెలిసికొనుటలు, దైవ శిఖామణి యగు తిరు వేంకటేశ్వరుని కృపయని తలంచి ఆతనికి సర్వస్వము నర్పించెడి యనుభవము నందు తలపు లగ్నము చేసి కడకు తానే యాతడుగా నగు వరకు తప్పవు మనసు వికారములు ప్రాణులకు తప్పదు కొంత దైవ కృతము, కొంత కర్మవశమునై త్రిప్పటలు పడుచుందురు జీవులు" అని అయ్యవారు నిశ్చలమైన మనసుతో సర్వోన్నతుడగు తిరు వేంకటనాథుని యందు లీనమగుటకు ప్రయత్నించెడి వారికి కలిగెడి మానసిక చాంచల్యములను ఇందు చిన్న చిన్న మాటలతో వివరించుచు శ్రీ వేంకటనాథునికి నివేదించు చున్నారు.

మణిరంగు (కన్నడ గౌళ) — రూపకం

తన కర్మవశం బించుక దైవకృతం బొక యించుక
మనసు వికారం బించుక మానదు ప్రాణులకు ! ॥పల్లవి॥

ఈ దైన్యము లీ హైన్యము లీ చిత్తవికారంబులు
ఈ దురవస్థలు గతులును నీలంపటములును
ఈ దాహము లీ దేహము లీ యను బంధంబులు మఱి
ఈ దేహము గల కాలము నెడయవు ప్రాణులకు ! ॥తన॥

ఈ చూపులు నీ తీపులు నీ నగవులు నీ తగవులు
నీ చొక్కులు నీ పొక్కులు నీ వెడయలుకలును
ఈ చెలుములు నీ బలువులు నీ చనవులు నీ ఘనతలు
నీ చిత్తము గలకాలము నెడయవు ప్రాణులకు ! ॥తన॥

